
# భారత రాజ్యాంగం

గ్రాన్‌విల్ ఆస్టిన్

# Indian Constitution

Granville Austin

తెలుగు : ప్రభాకర్ మందార



Poor Students Book - Free Cost Education

## విషయసూచిక

ఆక్స్‌ఫర్డ్ ఇండియా (1999) ముద్రణకు ముందుమాట ........ 8
భారతీయ ముద్రణకు ముందుమాట ......................... 12
ఉపోద్ఘాతం................................................. 14
వివరణ........................................................ 18
**1. రాజ్యాంగ నిర్ణయ సభ - ఆచరణలో సూక్ష్మ ప్రపంచం ... 21**
రాజ్యాంగ నిర్ణయ సభ మూలాలూ, ఆవిర్భావం............ 23
భారతదేశం సూక్ష్మ రూపంలో.............................. 31
1. ప్రతినిధిసభ, కాంగ్రెస్, దేశం ......................... 31
2. నాయకత్వం - నిర్ణయాధికారం......................... 43
**2. సామాజిక విప్లవానికి ఏది దారి?......................... 53**
ప్రత్యామ్నాయాలు............................................. 55
అనుసరించిన మార్గం........................................ 61
ఈ ఎంపికకు కారణాలు....................................... 70
1. కాంగ్రెస్ ఎప్పుడూ గాంధేయవాది కాదు ............. 70
2. సామ్యవాద నిబద్ధత....................................... 73
3. తక్షణ కారణాలు ......................................... 76
4. వయోజన ఓటు హక్కు ఆవశ్యకత .................... 79
**3. రాజ్యాంగపు మనస్సాక్షి - ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు-1 84**
అరవై ఏళ్ల అభివృద్ధి ........................................ 87
1947 నాటి వాతావరణం ................................. 93
ప్రాథమిక హక్కులను సభ రూపొందిస్తుంది................. 98
హక్కులను పరిమితంచేయడం ............................ 107
రాజ్యాంగ నిర్ణయ సభ - ఆదేశిక సూత్రాలు .............. 116
**4. ప్రాథమిక హక్కులు - 2.................................. 127**
సంఘ సంస్కరణ, దేశ భద్రత-తగిన చట్ట ప్రక్రియ (డ్యూ ప్రాసెస్) 127
1. తగిన ప్రక్రియ - ఆస్తి.................................. 131
2. ఆస్తికి సబంధించిన అధికరణాన్ని సవరించడం......... 147
3. తగిన ప్రక్రియ - వ్యక్తిగత స్వేచ్ఛ....................... 149
4. 1950 నుంచీ ప్రివెంటివ్ డిటెన్షన్ ...................... 163

Poor Students Book - Free Cost Education

ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు : ఒక సమీక్ష ..... 165
**5. కార్యనిర్వహణ శాఖ - ప్రజాస్వామ్యంతో కూడిన శక్తి ....... 167**
ఏ రకం కార్యనిర్వహణ వర్గం కావాలి?...................... 169
కార్యనిర్వహణ వర్గం - అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలు 178
కార్యనిర్వహణ అధికారాన్ని పరిమితం చేయడం ............. 180
1. రాష్ట్రపతి, మంత్రి మండలి, పర్యవేక్షణ మండళ్లు ........ 182
2. లిఖిత నిబంధనలు - అప్రకటిత సంప్రదాయాలు....... 188
1950 నుండి కార్యనిర్వహణాధికారులు ..................... 197
**6. శాసన సభ - ప్రజా ప్రభుత్వం ద్వారా ఐక్యత .............. 203**
విభజనకు వ్యతిరేకంగా పోరాటం ........................... 205
రెండు సభల సమస్య ...................................... 218
**7. న్యాయ శాఖ - సామాజిక విప్లవం ......................... 227**
సుప్రీంకోర్టు ............................................. 231
స్వతంత్ర న్యాయ వ్యవస్థ .................................. 241
పదేపదే చర్చకు వచ్చిన అంశం ఐక్యత ...................... 252
**8. సమాఖ్యవిధానం-1 ఆమోదయోగ్యమైన యూనియన్ ...... 254**
అధికారాల పంపిణీ ........................................ 264
1. శాసనసంబంధ జాబితాల్లో అధికారాల విభజన ........ 265
2. కేంద్ర కార్యనిర్వహణ అధికార వర్గం-అధికారాల విభజన 276
కేంద్ర కబంధ హస్తాలు : అత్యవసరపరిస్థితి నిబంధనలు ... 280
**9. సమాఖ్య విధానం-2 ........................................ 293**
రెవెన్యూ పంపిణీ .......................................... 293
1. భారత సమాఖ్య ఆర్థిక వ్యవస్థ నేపథ్యం ................ 297
2. ఆర్థిక నిబంధనల రూపకల్పన .......................... 303
**10. సమాఖ్య విధానం-3 ...................................... 315**
జాతీయ ప్రణాళిక ........................................... 315
భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య - రాజ్యాంగం ............ 317
సంస్థానాలకు రాజ్యాంగాన్ని విస్తరించడం .................... 325
**11. సవరణ - సరళమైన సమాఖ్య ............................... 340**
**12. భాష - రాజ్యాంగం - అర్ధాంగీకారంతో రాజీ .............. 353**
గాంధీ రాక నుంచి రాజ్యాంగ నిర్ణయ సభ వరకు ........... 359

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభలో తొలి గొడవలు ........................ 365
1. ముసాయిదా రాజ్యాంగ రూపకల్పనలో..................... 365
2. 1948 నాటి సంఘటనలు................................ 370
జాతీయ భాష............................................ 371
3. 1949 నాటి సంఘటనలు, జనవరి నుండి ఆగస్ట్ వరకు... 378
పోరు మొదలయింది........................................ 386
ఉపసంహారం............................................... 405
**13. ముగింపు - విజయవంతమైన రాజ్యాంగంపై అభిప్రాయాలు 408**
భారతదేశపు మౌలిక రచన.................................. 411
1. ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవడం.................. 411
2. సర్దుబాటు సూత్రం......................................... 420
ఎంపిక, మార్పులు చేసే నైపుణ్యం............................. 425
రాజ్యాంగంపై విమర్శలు..................................... 430
ఈ ఘనత భారతీయులదే..................................... 434

**అనుబంధం 1 : ది కాబినెట్ మిషన్ ప్లాన్........................... 437**
**అనుబంధం 2 : అతిముఖ్యమైన రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీల సభ్యులు.............................................. 440**
**అనుబంధం 3 : అ) సంక్షిప్త జీవిత చిత్రణలు....................... 445**
**ఆ) రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల జాబితా....... 457**
**ఉపయుక్త గ్రంథ సూచిక Bibliography ............................ 466**
**ఆంగ్ల పదాలు - తెలుగు సమానార్థకాలు ........................... 482**

Poor Students Book - Free Cost Education

# ఆక్స్‌ఫర్డ్ ఇండియా (1999) ముద్రణకు ముందుమాట

నవ భారత నిర్మాతలు  జాతి లక్ష్యాలనూ– వాటిని సాధించేందుకు అవసరమైన వ్యవస్థలనూ, ప్రక్రియలనూ రెండింటినీ రాజ్యాంగంలో పొందుపరిచారు. జాతీయ సమైక్యత, సమగ్రత, ప్రజాస్వామిక సమసమాజం అనేవి జాతి లక్ష్యాలు.  ప్రజాస్వామిక స్ఫూర్తితో – రాజ్యాంగ, ప్రజాస్వామిక వ్యవస్థలను వినియోగించుకుంటూ సామాజిక, ఆర్థిక విప్లవం ద్వారా నూతన సమాజాన్ని నిర్మించవలసి వుండింది. కాలక్రమంలో నాకేమనిపించిందంటే సమైక్యత, సామాజిక విప్లవం, ప్రజాస్వామ్యం... ఈ మూడింటికీ అవినాభావ సంబంధం వుంది. వీటిలో ఏ ఒక్క లక్ష్యాన్ని ఎంచుకోలేం లేక దేనినీ వ్యస్తంగా సాధించలేం. అవి పరస్పరం ఆధారపడి ఉన్నాయి కాబట్టి వాటిని ఉమ్మడిగానే సాధించాల్సి వుంటుంది అని రాజ్యాంగ రచయితలు భావించారు.

ఈమధ్య రాజ్యాంగ రచయితలనీ, రాజ్యాంగాన్నీ అవహేళన చేయడం కొందరికి సరదాగా మారింది. 1950 నుంచీ ఇప్పటివరకూ భారతదేశంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాలు వారిని నిరాశపరిచినట్టున్నాయి. అందువల్లనే వారు రాజ్యాంగాన్ని మార్చాలనీ, అది సరిగా పనిచేయడంలేదనీ విమర్శిస్తున్నారు. నా దృష్టిలో ఇవన్నీ దారితప్పిన ఆలోచనలు. ఎందుకంటే రాజ్యాంగాలు వాటికవిగా పని చేయవు. అవి అచేతనమైనవి. వాటిచేత పౌరులు, ఎన్నికైన, నియమితులైన నేతలు పనిచేయించవలసి వుంటుంది.

ఒకసారి వెనుదిరిగి యాభై ఏళ్ల గతాన్ని పరిశీలించినప్పుడు– జాతి లక్ష్యాలను నిర్దేశించడంలో, వాటికి కావలసిన పాలనా వ్యవస్థలను అందించడంలో రాజ్యాంగ రచయితలు సాధించిన విజయం ఆశ్చర్యం కలిగిస్తుంది. రాజ్యాంగం భారత జాతికి అద్భుతమైన సేవచేసింది. జరుగబోయే ప్రతీ సంఘటనను రాజ్యాంగ రచయితలు ముందే ఊహించి వుండకపోవచ్చు. వాస్తవానికి వాళ్లు అట్లా ఊహించాలని ఆశించడం కూడా సమంజసం కాదు. రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న కాలంలోని ఆదర్శవాదం, ఆనాడు దేశం ఎదుర్కొంటున్న రకరకాల సమస్యల కారణంగానే వారు కొన్ని భవిష్యత్ పరిణామాలను అంచనా వేయలేకపోయారని నేను భావిస్తున్నాను. అదేవిధంగా కొన్ని ఇతర పరిణామాలను ఊహించినప్పటికీ వాటిని వారు రాజ్యాంగంలో పొందుపరచలేకపోయారు. నిజానికి ప్రతి సమస్యకూ పరిష్కారమార్గం ఏ రాజ్యాంగంలోనూ లభించదు. తమ కెదురయ్యే సమస్యలకు రాజ్యాంగ సూత్రాల పరిధిలో, తమదైన పద్ధతిలో పరిష్కార మార్గాలను కనుగొనాల్సిన బాధ్యత భావి నేతలమీదే వుంటుంది. ప్రధాన న్యాయమూర్తి జాన్ మార్షల్ ఇలా అన్నారు: 'రాజ్యాంగ మనేది భావి తరాలకోసం రూపొందించబడుతుంది, కానీ 'దాని నిర్దిష్ట క్రమం ఎప్పుడూ ఒడిదొడుకులు లేకుండా వుండదు.' [1]

---

1. *1959–1985 మధ్య జరిగిన రాజ్యాంగ పరిణామాల చరిత్ర కోసం ఇదే రచయిత రాసిన "వర్కింగ్ ఎ డెమాక్రాటిక్ కాన్‌స్టిట్యూషన్: ది ఇండియన్ ఎక్స్‌పీరియన్స్, ఆక్స్‌ఫర్డ్ యునివర్సిటీ ప్రెస్, న్యూ ఢిల్లీ, 1999" చూడండి.*

**Poor Students Book - Free Cost Education**

రాజ్యాంగ రచయితల దూరదృష్టిలో ప్రధానాంశాలు: రాజ్యాంగం పకడ్బందీగా అతుకులు లేకుండా వుండాలన్న అభిలాష, జాతి మూడు ప్రధాన లక్ష్యాలు పరస్పర ఆధారితాలన్న అవగాహన, వాటిని సాధించేందుకు కావలసిన వ్యవస్థలనూ, ప్రక్రియలనూ రాజ్యాంగంలో పొందుపరచడం.

రాజ్యాంగపు అత్యంత కేంద్రీకృత సమాఖ్యవాదం జాతీయ సమైక్యతకూ, సమగ్రతకూ దోహదపడాలి. ఆ సమాఖ్యవాదాన్ని వివిధ ఇతర అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వ అధిక ఆదాయ పంపిణీ, జాతీయ అభివృద్ధి ప్రణాళికా విధానం, వారసత్వంగా వచ్చిన కేంద్ర పౌర సేవల కొనసాగింపు, రాష్ట్రపతిచేత నియమించబడే రాష్ట్ర గవర్నర్లు, అత్యయిక పరిస్థితి నిబంధనలు, వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ యంత్రాంగాలు మొదలైనవి నిర్దేశిస్తాయి. వీటిలోని ప్రతి ఒక్కటీ కాంగ్రెస్ పార్టీ సామూహిక వ్యక్తిత్వం నుంచీ, పార్టీ అధిష్ఠానపు సమాఖ్య నిర్మాణం నుంచీ లబ్ధిపొందాయి. రాజ్యాంగం ఆవిష్కరించబడ్డ రెండు దశాబ్దాల తర్వాత నుంచీ ఈ కేంద్రీకరణ అనుత్పాదక అతి కేంద్రీకరణగా మారడమనేది వేరే విషయం. ఈ అంశాన్ని రాజ్యాంగ రచయితలు అప్పుడే ఊహించి వుండాలనడం సమంజసం కాదు. పైగా 1946 నుంచి 1950 వరకూ జాతీయాభివృద్ధి సాధనకు భారతదేశాన్ని సంఘటితపరచాలన్నది అప్పటి ప్రభుత్వానికీ, రాజ్యాంగ రచయితలకూ అత్యంత ప్రాధాన్యతాంశంగా వుండింది.

దేశాన్ని సంఘటితం చేయడం ఎంత క్లిష్టమైన అంశమో, రాజ్యాంగంలో ప్రజాస్వామిక లక్షణాలు పొందుపరచడం కూడా అంతే సంక్లిష్టమైన అంశం. వయోజన ఓటు హక్కుతో కూడిన ప్రాతినిధ్య ప్రభుత్వం, చట్టం ముందు అందరికీ సమానత్వాన్ని కల్పించే హక్కులు, వ్యక్తి స్వేచ్ఛ, స్వతంత్ర న్యాయ వ్యవస్థ అనేవి నూతన సమాజానికి తాత్విక, వ్యవస్థాపర పునాదిని ఏర్పరుస్తాయి. సాంప్రదాయిక హెచ్చుతగ్గుల అధిక్రమాన్నీ, దాని అణచివేత పద్ధతులనూ అవి నిర్మూలిస్తాయి. ఇతర రాజ్యాంగపరమైన నిబంధనలు– అల్పసంఖ్యాక వర్గాల హక్కులను కాపాడేందుకూ, పెంపొందించేందుకూ; బడుగువర్గాలు తమ పరిస్థితిని మెరుగు పరచుకునేందుకూ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగలవారిపై సాగే దారుణమైన అణచివేతను నిర్మూలించేందుకూ తద్వారా ప్రజాస్వామ్యాన్ని విస్తరించేందుకూ ఉద్దేశించబడ్డాయి. ఈ నిబంధనలను సమాజ ప్రధాన స్రవంతిలోకి లేదా సమీపానికి తీసుకుని వచ్చారు. లేకుంటే వ్యక్తులూ, బృందాలూ సమాజంలో అట్టడుగునే వుండాల్సివచ్చేది.

రాజ్యాంగం దానికదే ఒక సామాజిక విప్లవ ప్రకటన అని చెప్పవచ్చు. అది సమాజాన్ని ఆధునీకరించే ఒక శక్తి. సామాజిక విప్లవం, ప్రజాస్వామ్యం అనేవి పరస్పర సంబంధం కలిగిన ఒకే నాణెపు రెండు ముఖాలు. ప్రజాస్వామ్యం, ప్రాతినిధ్య ప్రభుత్వం, వ్యక్తి స్వేచ్ఛ, చట్టం ముందు సమానత్వం అనేవి సమాజానికి విప్లవాత్మకమైన అంశాలు. ప్రభుత్వ విధానపు ఆదేశిక సూత్రాలలో పేర్కొన్న సామాజిక, ఆర్థిక సమానత కూడా అంతే విప్లవాత్మకమైనది. జమీందారీ విధానాన్ని రద్దు చేసేందుకూ, ఆస్తి సంబంధాలను సవరించేందుకూ; బడుగువర్గాల పౌరులకు విద్య, ఉపాధి రంగాలలో రిజర్వేషన్లను కల్పించేందుకూ రాజ్యాంగంలోని అధికరణాలు వీలు కల్పించాయి.

Poor Students Book - Free Cost Education

ఈ లక్ష్యాల సాధనకు రాజ్యాంగంలో వున్న అనేక, వివరమైనపాలనా నిబంధనలు, వాటితోపాటే వున్న, బహుశా సంక్లిష్టమైన, అధికార వర్గమూ సహకరించాయి. 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ద్వారా సంక్రమించిన వారసత్వంతో రాజ్యాంగ రచయితలు కేవలం సాధారణ సూత్రాలతో కూడిన ఒక రాజ్యాంగం కింద కొత్త పరిపాలనా వ్యవస్థను నిర్మించేందుకు ఆ చట్టంలోని అంశాలను రాజ్యాంగంలో చేర్చారు.

అయితే రాజ్యాంగ రచయితల ముందుచూపు పటిష్టంగా లేదు. వారు భవిష్యత్ ప్రభుత్వాలు ఎదుర్కోబోయే సమస్యలను వాస్తవికరీతిలో అంచనావేసి, వాటిని ముసాయిదా ప్రక్రియలో చేర్చివుండవలసింది. కొన్ని అంశాలను రాజ్యాంగంలో పొందుపరచకుండా ప్రభుత్వంలోని తమ వారసులకు ఉద్దేశపూర్వకంగా వదిలిపెట్టారు. మరికొన్ని ఇతర పరిణామాలైతే వారి ఊహకు కూడా అందివుండకపోవచ్చు.

పైవాటిలో మొదటి తరగతి కిందకు వచ్చే పరిస్థితులే తొలి రాజ్యాంగ సవరణలకు దారితీశాయి. ఉదాహరణకు చట్టం ముందు అందరూ సమానమని చాటే ప్రాథమిక హక్కుల నిబంధనలకూ – వెనుకబడిన తరగతుల వారికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలనే వాదనలకూ మధ్య వైరుధ్యం వుంటుందని వాళ్లు గమనించలేదు. అదేవిధంగా ఆస్తికి సంబంధించిన అధికరణాల్లో వాడిన 'నష్టపరిహారం' విషయం గురించి రాజ్యాంగ రచయితలు ముందుగా ఊహించి వుండాల్సింది. జమీందారీ వ్యవస్థ నిర్మూలన, ఆస్తుల స్వాధీనం కేసుల్లో న్యాయస్థానాలు ఆ పదానికి సాంప్రదాయిక అర్థాన్ని పరిగణనలోకి తీసుకున్నాయి. (భూసంస్కరణ ప్రయత్నాలకు చాలావరకు వ్యతిరేకత ఎదురవుతున్నది కోర్టులనుంచి కాదనీ, ఆయా రాష్ట్రాలలోని తమ సొంత పార్టీ సభ్యులనుంచేననీ ఎప్పటినుంచో కాంగ్రెస్ పార్టీలో వుంటున్నవారు గ్రహించకపోవడాన్ని లేదా ఒప్పుకునేందుకు ఇష్టపడకపోవడాన్ని అర్థం చేసుకోవడం కష్టమే).

రాజ్యాంగ రచయితలు ఊహించలేకపోయిన పరిణామాల్లో ముఖ్యమైనవి– రాష్ట్రపతి పాలన దుర్వినియోగం కావడం. అలాగే ఒక ప్రధాన మంత్రి తన వ్యక్తిగత ప్రయోజనాలకోసం జాతీయ అత్యయిక పరిస్థితి ప్రకటించి అధికార దుర్వినియోగానికి పాల్పడడం. వీటిని ఊహిస్తే రాజ్యాంగంలో అత్యయిక పరిస్థితి నిబంధనను అసలు చేర్చి వుండేవారు కాదు. ఒకవేళ చేర్చినా 44వ రాజ్యాంగ సవరణలో మాదిరిగానే దానికి తగిన పరిమితులు ఏర్పరచి వుండేవారు. కాగా, వారు కొన్ని పరిణామాలను ముందుగా ఊహించగలిగారు. అలాంటి వాటిలో ఆదేశిక సూత్రాలలోని సమసమాజ అమలుచేస్తే కలిగే నష్టం, అంటే దానివల్ల అవినీతి పెరిగిపోవచ్చునీ, దేశానికి ప్రైవేటురంగ వాణిజ్యపు ఆర్థికశక్తి దూరమై జాతీయాభివృద్ధికి హానికలిగించవచ్చునీ వారు గ్రహించారు. ప్రైవేటురంగ వాణిజ్యం వెర్రితలలు వేస్తే అదుపు చేయడం పెద్దకష్టమేమీ కాదు. ఇక వయోజన వోటు హక్కు శాసన సభ ప్రాతినిధ్యంలో ఎంత గొప్ప మార్పు తీసుకురాబోతున్నదో ఎవరూ ఊహించలేక పోయారు. అయితే, ఇవాళ ప్రజా జీవితంలో అనేకమంది నేతలు ఎంత స్వార్థపూరితంగా ప్రవర్తిస్తున్నారో గమనిస్తే రాజ్యాంగ రచయితలు బాధపడివుండేవారు.

సాంప్రదాయిక సమాజాన్ని బద్దలుకొట్టేందుకు రాజ్యాంగ రచయితలు వయోజన వోటు హక్కును కల్పించారు. అయితే, సామాజిక విప్లవంవల్ల కొత్త వర్గాలకు సాధికారికత

Poor Students Book - Free Cost Education

లభించినప్పుడు– సాంప్రదాయిక సమాజంలో మాదిరిగానే ఆ కొత్త వర్గాలు ఇతర వర్గాలను అణిచివేసినట్టు గతచరిత్రలో అనేక ఉదాహరణలున్నాయి. అయినా రాజ్యాంగ నిర్మాతలు దానిని గ్రహించలేకపోయారు. కేవలం సామాజిక విప్లవానికి బీజం వేసి అంతా మంచే జరుగుతుందని ఆశించారు. భవిష్యత్ పరిస్థితులను అంచనావేయలేదు. తమ వారసులు ఆ పరిస్థితులను ఎదుర్కొంటారని భావించారు.

రాజ్యాంగ రచయితలు ఊహించి కూడా రాజ్యాంగంలో పొందుపరచని అంశాల్లో ఒకటి – భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి ప్రజాదరణ తగ్గి, శాసనసభల్లో ప్రత్యేకించి పార్లమెంటులో దాని ప్రాతినిధ్యం పడిపోతే ఏర్పడే పరిణామాలు. దానివల్ల కాంగ్రెస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వంలో కేవలం ఒక భాగస్వామిగా వుండాల్సి రావచ్చు లేదా ఇతర పార్టీలతో ఏర్పడే సంకీర్ణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని గద్దెదించవచ్చు. కాగా, పందొమ్మిదివందల నలభైల చివరిలో ఈ పరిణామాలను ఊహించడం కష్టమే కానీ అసాధ్యం మాత్రం కాదు. బహుశా రాజ్యాంగ రచయితలు ఈ అంశాన్ని విడిగా చర్చించినా పార్లమెంటరీ వ్యవస్థలో అలాజరగడం అసాధారణం కాదని భావించి వుండవచ్చు. అట్లాంటి సందర్భంలో ఉత్పన్నమయ్యే రాజకీయ సమస్యలను వారు ముందే అంచనావేసి రాజ్యాంగంలో పొందుపరచలేక పోయారు.

చట్ట సభల్లో భావి నేతల రాజకీయ ప్రవర్తనను నిర్దేశించకపోవడమనేది రాజ్యాంగ రచయితలు విస్మరించిన మరో అంశం. తమ సమావేశాల సమయంలో ఎంత గందరగోళం ఏర్పడుతోందో రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రత్యక్షంగా తెలిసినా వారాపనిచేయలేదు. ఉదాహరణకు రాష్ట్రపతి అధికారాల మీద వివాదం వున్నప్పటికీ వారు ఆ అంశం చుట్టూ వున్న సమస్యలను రాజ్యాంగంలో పొందుపరచలేదు. అదేవిధంగా చర్చ జరిపినప్పటికీ రాజ్యాంగంలో గవర్నర్లకు సంబంధించి నిబంధనావళిని చేర్చలేదు. మునుముందు జరిగే అనేక రాజ్యాంగ ఉల్లంఘనలనూ, రాష్ట్రపతి అధికారాలు, అత్యయిక పరిస్థితి ప్రకటన మొదలైన విషయాల్లో పార్లమెంటు చేయబోయే సవరణలనూ రాజ్యాంగ నిర్ణయ సభ అంచనావేసినట్టు కనిపించదు.

ఇవన్నీ పొరపాట్లని అనుకుంటే చాలా చిన్నవి. రాజ్యాంగ రచయితలు రాజ్యాంగం ద్వారా సాధించిన విజయాల ముందు ఇవి లెక్కలోకి రావు. కాశ్మీరులో కొన్ని సమస్యలున్నప్పటికీ భారతదేశంలో జాతీయ సమైక్యతకు రాజ్యాంగం భరోసానిచ్చింది. కొన్ని తప్పులు జరిగినా, పౌరుల మధ్య ఇంకా అసమానతలున్నా భారతదేశంలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది. సామాజిక, ఆర్థిక విప్లవం ఇప్పటికే దేశ ముఖచిత్రాన్ని మార్చేసింది. అయితే సాధించాల్సింది ఇంకా ఎంతో వుంది. రాజ్యాంగ స్వప్నం పూర్తిగా నెరవేరలేదు. కానీ దాని ద్వారా భారతదేశం ఇప్పటికే ఒక గొప్ప దేశంగా ఎదిగింది.

రాజ్యాంగ రచయితలు విశాల దృక్పథంతో, ఆచరణాత్మకతతో, కాంగ్రెస్ పార్టీ ఆకాంక్షలతో, ఆదర్శాలతో, విశ్వాసంతో నూతన భారతదేశానికి ఒక మూలస్తంభాన్ని ప్రతిష్టించారు. వారు ఆ పనిని ఎలా సాధించగలిగారో వివరించేందుకు చేసిన ప్రయత్నమే ఈ పుస్తకం.

**Poor Students Book - Free Cost Education**

# భారతీయ ముద్రణకు ముందుమాట

భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇప్పటికి ఇరవై సంవత్సరాలపైనే అయింది. వివిధ పరిణామాలపై ఇప్పటికే కొన్ని పుస్తకాలు వచ్చినప్పటికీ రాజ్యాంగం పనితీరుపై మరింత లోతుగా చేసే అధ్యయనాన్ని తప్పక స్వాగతించాలి. ఈ ముద్రణ సందర్భంగా నా అభిప్రాయాలు కొన్ని క్లుప్తంగా ప్రస్తావించాలనుకుంటున్నాను.

భారత రాజ్యాంగం ఏవిధంగా పనిచేయాలని దాని రచయితలు ఆశించారో అది చాలావరకు అట్లాగే పనిచేసిందని నేను భావిస్తున్నాను. రాజ్యాంగ రచయితల ఆకాంక్షలన్నీ పూర్తిగా నెరవేరి వుండకపోవచ్చు. అలాగే వారి ముందుచూపు కూడా అంత నిర్దిష్టంగా లేకపోవచ్చు. కానీ, ఏ రాజ్యాంగమైనా, ఎంత పకడ్బందీగా రూపొందించిందైనా ఆయా వ్యవస్థలను కేవలం కాగితం మీద మాత్రమే పెట్టగలుగుతుంది. ఆ తరువాతి తరం నేతలే వాటికి జవజీవాలను అందించాల్సి వుంటుంది. భారత దేశంలో రాజ్యాంగం రూపుదిద్దిన పార్లమెంటరీ రాజకీయ వ్యవస్థలను పటిష్టం చేసేందుకూ, వాటిని మరింత అభివృద్ధి పరిచేందుకూ కావలసిన ప్రేరణను కూడా రాజ్యాంగమే అందించింది. ఆ వ్యవస్థలను భారత ప్రజలు ఆమోదించి, అనుసరించారు. వామపక్ష తీవ్రవాద దాడులు జరిగినా, కొన్ని రాష్ట్రాలలో అప్పుడప్పుడు ప్రభుత్వాలు కుప్పకూలినా భారతప్రభుత్వం రాజ్యాంగం నీడలోనే ముందుకు సాగింది. ముఖ్యంగా ప్రొఫెసర్ మోరిస్ జోన్స్ మాటల్లో చెప్పాలంటే భారత రాజ్యాంగం నెలకొల్పిన వ్యవస్థలు భారత రాజకీయాల తాలూకు 'భాషలు'.

గొప్ప సామాజిక, ఆర్థిక మార్పు చోటు చేసుకుంటున్నప్పుడు రాజ్యాంగం ఒక స్థిరమైన చట్రాన్ని ప్రభుత్వానికి అందించిందా లేదా అన్నదే దాని పనితీరుకు ఒక కొలమానం. భారత రాజ్యాంగం అలాంటి నిర్మాణాన్ని అందించిందనే చెప్పాలి. అంతేకాదు భారత రాజ్యాంగ రచయితలు రాజ్యాంగం స్వయంగా దేశాన్ని ఆధునికీకరించే శక్తిగా వుండాలని కూడా ఆకాంక్షించారు. చాలా సందర్భాలలో అది వాస్తవమని రుజువయింది. పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థలు భారతీయ సామాజిక వ్యవస్థ మీద ఎంతో ప్రభావాన్ని చూపాయి. సాంప్రదాయికమైన వాటి స్థానంలో ఆధునిక రాజకీయ పద్ధతులనూ, లక్ష్యాలనూ నిలబెట్టాయి. రెండోది, రాజ్యాంగంలోని కొన్ని ప్రత్యేక భాగాలు భారతదేశంలో సామాజిక విప్లవాన్ని తీసుకురావడంలో కీలక పాత్రను పోషించాయి. వాటిలో ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, వయోజన ఓటు హక్కులను ప్రత్యేకంగా పేర్కొనవచ్చు.

సామాన్య మానవులకు కావలసిన పౌర హక్కులను పెంపొందించడానికి ప్రాథమిక హక్కులు అవకాశమిచ్చాయి. అయితే అవి రాసి వున్నంతమేరకు మాత్రమే మార్పు తీసుకునిరాగలవు. ప్రభుత్వం – ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం హక్కుల లక్ష్యం పూర్తిగా నెరవేరేందుకూ, వాటిని అర్థవంతం చేసేందుకూ ప్రాథమిక స్వేచ్ఛలపట్ల మరింత ఆచరణాత్మకంగా వ్యవహరించాలి. (ఉదాహరణకి గ్రామాల్లో అగ్రవర్ణాలు లేదా అగ్ర వర్గాలు ఇతర వర్గాలకు కొన్ని రకాల స్వేచ్ఛలను ఇవ్వడానికి ఇంకా నిరాకరిస్తున్నాయి).

ఆదేశిక సూత్రాలకు కూడా ఇది వర్తిస్తుంది. రాజ్యాంగ రచయితలు రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను చేర్చడంలోని ముఖ్యోద్దేశం వ్యక్తులు స్వేచ్ఛగా వుండగలిగేలా సామాజిక పరిస్థితులను తీర్చిదిద్దడం. అయితే భారత ప్రభుత్వం ఈ లక్ష్య సాధనకు కృషి చేయడంమీద

Poor Students Book - Free Cost Education

కంటే ఒకోసారి తనకు మద్దతునిచ్చే శక్తుల ప్రయోజనాల పట్లనే ఎక్కువ ఆసక్తి చూపిస్తున్నట్టు అనిపిస్తుంది. అంతమాత్రాన ఈ లక్ష్యం విస్మరించబడలేదు. రాజకీయ అధికార పునాదుల్లో వచ్చే మార్పులే ఈ ఆదేశిక సూత్రాల స్ఫూర్తిని అమలు చేయాలని ప్రభుత్వాలకు ఆసక్తిని కల్పించవచ్చు.

వయోజన ఓటు హక్కు ఓటర్ల జీవితంలో కొత్త మార్పును తీసుకొస్తుందనీ, రాజకీయ పార్టీలు ఇబ్బడి ముబ్బడిగా పుట్టుకరావడాన్ని నిరోధిస్తుందనీ రాజ్యాంగ రచయితలు ఆశించారు. అది చాలా వరకు నెరవేరింది. సామాజిక మార్పునకు వయోజన ఓటు హక్కు కచ్చితంగా ఒక వనరు, ఒక మూలాధారం. అయితే, రాజకీయ నిచ్చెనలో కింది స్థాయిలో వున్నవారిపై దీని ప్రభావం ఇంకా పడాల్సివుంది. పార్లమెంటు మూలాలు వయోజన ఓటుహక్కులోనే వున్నాయి కాబట్టి ఆ ప్రభావమే భారతదేశంలో ప్రజాస్వామ్యం వర్ధిల్లేందుకు దోహదం చేస్తోంది. కొత్త పార్టీలు రాష్ట్రాల స్థాయిలోనే ఎక్కువగా ఆవిర్భవించాయి. 1971లో ఇందిరా కాంగ్రెస్ సాధించిన భారీ విజయం వంటి–పార్టీల మీద ప్రభావం చూపే పరిస్థితులు లేకపోయినా కొత్త పార్టీల సంఖ్య పెరగకపోవడం చూస్తే ఒక సమతుల స్థితికి చేరినట్టు అనిపిస్తోంది.

ప్రాథమిక హక్కుల విషయంలో రాజ్యాంగ సవరణల ప్రక్రియ చాలా వివాదాస్పదంగా మారింది. మూడింట రెండు వంతుల మెజారిటీ వున్న ఏ ప్రభుత్వమైనా తన ఇష్టాను సారం రాజ్యాంగాన్ని సవరించవచ్చన్న భయాందోళనలు వ్యక్త మవుతున్నాయి. కానీ ఈవిషయంలో రాజ్యాంగంలో బలమైన నిబంధనలున్నాయన్న సంగతిని విస్మరిస్తున్నారు. గోలక్ నాథ్ కేసులో సర్వోన్నత న్యాయస్థానం యిచ్చిన మెజారిటీ తీర్పులో ఈ భయం స్పష్టంగా వ్యక్తమయింది. రాజ్యాంగ రచయితల లక్ష్యాలలో సరళత్వం కూడా ఒకటి కావచ్చు. అయితే భవిష్యత్ ప్రభుత్వాలు ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

రాజ్యాంగ నిర్ణయ సభలో కేంద్రీకరణవాదులకూ సమాఖ్య వాదులకూ మధ్య తలెత్తిన ఘర్షణ ఇప్పటికీ కొనసాగుతుండటం పెద్ద ఆశ్చర్యాన్ని కలిగించదు. ఆరోగ్యకరమైన రాజకీయ పరిణామాలకు దారితీసే ఇట్లాంటి పోటీకి రాజ్యాంగమే వీలు కల్పించింది. తత్ఫలితంగానే భారతదేశం అంతకంతకూ ఎక్కువ సమాఖ్య రూపాన్ని సంతరించు కుంటోంది. రాష్ట్రపతి పాలన నిబంధన ఎంత ప్రయోజనకరమో రుజువయింది. ఈ నిబంధనని కేంద్ర ప్రభుత్వం చాలా అరుదుగా దుర్వినియోగపరచింది. విచిత్రం ఏమిటంటే ఈ పార్లమెంటరీయేతర పనిముట్టు కొన్ని రాష్ట్రాల్లో పార్లమెంటరీ వ్యవస్థను కాపాడేందుకు ఉపయోగపడింది. ఇక 1962 నుంచి అత్యయిక పరిస్థితి నిబంధనలను వాడడం సమాఖ్య వ్యవస్థను ప్రభావితం చేసింది. అయితే పార్లమెంటరీ, న్యాయ వ్యవస్థలతో పోలిస్తే కేంద్ర ప్రభుత్వం తన అధికారాన్ని పెంచుకునేందుకు ఎక్కువగా మోజుపడిందనడంలో సందేహం లేదు. అత్యయిక పరిస్థితి అంత త్వరగా ఏమీ సమసిపోలేదు.

భాషా సమస్య ఇంకా అపరిష్కృతంగానే వుంది. ఈ సమస్యపై వచ్చిన వాదనలూ, మాట్లాడిన శక్తులూ భవిష్యత్తులో నిజమయ్యాయి. తను పరిష్కరించలేకపోయిన సమస్యను సభ పార్లమెంటుకు వదిలేసింది. ప్రత్యేకించి ఇంగ్లీషు వాడకం అంశాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇంగ్లీషు వినియోగాన్ని ఏ అంశంలోనైనా కొనసాగించే స్వేచ్ఛ పార్లమెంటుకు వుంది అధికరణం 343 (3). భాషా సమస్యను కేవలం కాలమే పరిష్కరించాలి. బహుశా భారత ప్రజల మానసిక పరిపక్వతకు ఇదొక పెద్ద పరీక్ష అవుతుంది.

Poor Students Book - Free Cost Education

# ఉపోద్ఘాతం

భారత ప్రజల సంకల్పం వల్లనే రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడింది. చివరి అంకంలో 1946 డిసెంబర్ – 1949 డిసెంబర్‌ల మధ్య కాలంలో బ్రిటిష్ సహకారంతో సభ ఓ ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందించింది. నూటాయాభై ఏళ్లలో భారతీయులు మొట్టమొదటిసారిగా రాజ్యాంగ నిర్ణయ సభద్వారా తమ పాలనకు తావే బాధ్యతవహించారు. తమ భవిష్యత్తును తామే తీర్చిదిద్దు కునే, తమ చిరకాల లక్ష్యాలనూ, ఆకాంక్షలనూ సాకారం చేసుకునే, అందుకు అవసరమైన జాతీయ వ్యవస్థలను రూపొందించుకునే సంపూర్ణ స్వేచ్ఛ వారికి లభించింది. స్వాతంత్ర్య పోరాటంతో పుట్టిన అపూర్వ శక్తిద్వారా ఒక గొప్ప ఆదర్శవాదంతో ఈ లక్ష్యాలను చేరుకోవాలనుకున్నారు. కేవలం రాజ్యాంగం ఒక్కటే నూతన భారతదేశాన్ని నిర్మించలేదని సభ సభ్యులు తెలుసుకున్నారు. అయితే రాజ్యాంగం మార్గనిర్దేశనం చేయాలని వారు ఆకాంక్షించారు.

వివిధ లక్ష్యాలను సాధించేందుకు రాజ్యాంగం ఉపయోగపడాలి. వాటిలో సామాజిక విప్లవం అన్నింటికంటే ముఖ్యమైనది. దాని ద్వారా సగటు మనిషి కనీసావసరాలు తీరుతాయనీ, సుదీర్ఘ, సుసంపన్న సాంస్కృతిక వారసత్వం కలిగిన భారత సమాజంలో అది మౌలికమైన మార్పులను తీసుకొస్తుందనీ వారు ఆశించారు. సమాజాన్ని శక్తివంతం చేయాల్సిన, హేతువాదాన్ని పెంపొందించాల్సిన అవసరం వుందని నమ్మారు. సామాజిక విప్లవ భావన రాజ్యాంగ నిర్ణయ సభ కార్యక్రమాల్లో, దస్తావేజుల్లో అన్నింటిలోనూ కనిపిస్తుంది. పార్లమెంటరీ ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు, ప్రత్యక్ష ఎన్నికలకు, ప్రాథమిక హక్కులకు, ప్రభుత్వ విధానపు ఆదేశిక సూత్రాలకు, రాజ్యాంగంలోని శాసన, న్యాయ నిబంధనలకు సంబంధించిన అనేక అంశాలకు ఇదే ప్రాతిపదిక అయింది.

జాతీయ సమైక్యత, సుస్థిరత లక్ష్యాలు ప్రాధాన్యత రీత్యా సామాజిక విప్లవంతో పోటీపడేవే. ఈ లక్ష్యాలు వాటికవిగానే వాంఛనీయమైనవి అయినప్పటికీ అవి సామాజిక పునరుజ్జీవనానికి అత్యవసరమైన భూమికగా పరిగణించవచ్చు. రాజ్యాంగంలో సమాఖ్యకూ, భాషకూ సంబంధించిన నియమాలను రూపొందించే, శాసనపర నిబంధనల ముసాయిదాను తయారు చేసే సమయంలో సమైక్యతే కేంద్ర బిందువుగా వుంది. ఇక సమాఖ్య వ్యవస్థను రూపుదిద్దడం మీదా, ప్రత్యేకించి అత్యయిక పరిస్థితి నిబంధనలను రాజ్యాంగంలో పొందుపరచడంమీదా సుస్థిరత ఎంతో ప్రభావం చూపింది. వీటితో పాటు అల్పసంఖ్యాక వర్గాల రక్షణ, సమర్థవంతమైన ప్రభుత్వ పాలనా వ్యవస్థల ఏర్పాటు, జాతీయ

Poor Students Book - Free Cost Education

భద్రత వంటివి కూడా రాజ్యాంగ రూపకల్పనపై తీవ్ర ప్రభావాన్ని చూపించాయి. ఈ లక్ష్యాలన్నీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో రాజ్యాంగంలో వ్యక్తమయ్యాయి. ఈ లక్ష్యాల సాధనకు రాజ్యాంగంలో పొందుపరచిన ఆయా వ్యవస్థలు తోడ్పడతాయని సభ్యులు ఆశించారు.

భారత రాజ్యాంగం సాధారణ సూత్రాలకు, మానవీయ భావోద్వేగాలకు సంబంధించిన నిబంధనలున్న దస్తావేజు. ఆచరణసాధ్యమైన ఔన్నత్యాన్నీ, పాలనాపరమైన అంశాలనూ ఏకం చేసినప్పుడే వాటి ప్రయోజనం నెరవేరుతుంది. భారత రాజ్యాంగంలో విస్తృతంగా కనిపించే ఆదర్శవాదం స్వాతంత్ర్యోద్యమంలోని సామాజికాంశంలోంచి వచ్చింది. భారత ప్రజల స్థితిగతుల పట్ల వున్న అవగాహనలోంచే ఆ ఉద్యమం రూపుదిద్దుకుంది. కాబట్టి ఇందులోని ఆచరణాత్మకమైన నిబంధనలు చాలావరకు ప్రభుత్వ వ్యవహారాలలో రాజ్యాంగ నిర్ణయసభ సభ్యుల అనుభవాల, అనాటి అవసరాల ఫలితంగా ఏర్పడ్డాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులేమీ శూన్యంలో పనిచేయలేదు. 1947 ఆగస్టు నుంచి 1950 జనవరి చివరివరకూ వాళ్లలో చాలా మంది దేశ పార్లమెంటును నిర్వహించడం మాత్రమే కాదు కేంద్ర ప్రభుత్వంలో, ప్రొవిన్షియల్ ప్రభుత్వాల్లో భాగస్వాములుగా పనిచేసినవాళ్లు. అందువల్లనే ఆహార కొరత, మత కల్లోలాలు, కమ్యూనిస్టు తిరుగుబాటు మొదలైన దేశకాల పరిస్థితులు రాజ్యాంగంలోని వస్తువు మీద ప్రభావం చూపాయి. విదేశీ సంఘటనల నుంచి కూడా రాజ్యాంగ రచయితలు కొన్ని పాఠాలు తీసుకున్నారు. కొత్త ఢిల్లీ నుంచి వెలువడే హిందూస్థాన్ టైమ్స్ అనే ప్రముఖ వార్తా పత్రిక 1948 సెప్టెంబర్‌లో– అంటే ముసాయిదా రాజ్యాంగం పై సభ్యులు చర్చించడానికి కొద్ది వారాల ముందు– ప్రచురించిన వార్తలను పరిశీలిస్తే సభ ఎలాంటి వాతావరణంలో పనిచేసిందో అర్థమవుతుంది.

ఆ పత్రిక 1948 సెప్టెంబర్ 1నాటి సంచికలో మహాత్మాగాంధీ హంతకుడైన నాథూరాం గాడ్సే కేసు విచారణ వార్త వుంది. కాన్పూర్‌లో వరదల వల్ల ఇరవై వేల మంది నిరాశ్రయులవడం, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ వివాదాస్పద హిందూ కోడ్ బిల్లును వాయిదా వేయాలని సూచించడం, కాశ్మీర్‌లోని పూంచ్ ప్రాంతంలో పాకిస్థాన్ భారీ చొరబాటు ప్రయత్నాన్ని తిప్పికొట్టడం మొదలైన వార్తలు పతాక శీర్షికలతో వున్నాయి. సెప్టెంబర్ 4 నాటి సంచికలో ద్రవ్యోల్బణ సంక్షోభంపై పార్లమెంటులో జరిగిన చర్చ, రూపాయి విలువను తగ్గించేదిలేదంటూ సభలో నెహ్రూ చేసిన ప్రకటన తదితర వార్తలు కనిపిస్తాయి. బరోడా గైక్వాడ్ తన సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినందుకు సర్దార్ వల్లభభాయి పటేల్ అభినందించారు. కాశ్మీర్‌లో జరిగిన వివిధ సంఘటనలు సెప్టెంబర్ 6నాటి సంచికలో ప్రముఖంగా వచ్చాయి. రష్యా బెర్లిన్‌ను దిగ్బంధించిన వార్తలైతే దాదాపు ప్రతిరోజూ వచ్చాయి. హొనాన్‌లోని చాంగ్ కై షెక్

Poor Students Book - Free Cost Education

స్థావరాల్లోకి చైనా ఎర్ర సైన్యం చొచ్చుకుపోయిన వార్త కూడా వుంది. ఒక పత్రికా సమావేశంలో ముసాయిదా రాజ్యాంగపు హిందీ అనువాదాన్ని విడుదలచేస్తూ ఇంగ్లీషు ప్రతితో పాటు హిందీ ప్రతికి కూడా చట్టబద్ధత కల్పించాలని జి.ఎస్.గుప్తా కోరారు. సెప్టెంబర్ 12నాటి పత్రికల్లో పాకిస్థాన్ వ్యవస్థాపకుడైన జిన్నా మరణ వార్త పతాక శీర్షికతో ప్రత్యేకంగా కనిపిస్తుంది. ఆతరువాత రెండు రోజులకు హైదరాబాద్ సంస్థానంలోకి యూనియన్ బలగాలు ప్రవేశించాయన్న వార్త మొదటి పేజీలో ప్రముఖంగా వచ్చింది. సెప్టెంబర్ 18న నిజాం లొంగిపోయాడు. అదేరోజు పాలస్తీనా నుంచి బెర్నాడాట్‌ను స్టెర్న్ గాంగ్ హత్యచేసినట్టు వార్త వచ్చింది. ఆ నెల చివరి పదిరోజుల్లో ప్రావిన్సుల ఆహార వ్యవసాయ మంత్రులు ఆహార నియంత్రలను పునర్వ్యవస్థీకరించబోతున్నట్టు, ఢిల్లీలో బట్టల రేషనింగ్‌కోసం ఒక ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్టు, తూర్పు జావాలో కమ్యూనిస్టు తిరుగుబాటు జరిగినట్టు వివిధ వార్తలు వచ్చాయి. మిగతా ప్రపంచంతో ఏమాత్రం తీసిపోకుండా అప్పుడు భారత దేశంలో కూడా ఆందోళనలు వెల్లువెత్తాయి. రోజూ అట్లాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భారతదేశ భవితకు పునాదులు వేశారు.

భారత రాజ్యాంగంలోని అనేక అధికరణలకు పదాల రీత్యా లేదా భావం రీత్యా విదేశీ రాజ్యాంగాల మూలాలున్నాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఇతర దేశాల అనుభవాలను తీసుకోకూడదన్న పట్టింపు ఏమీ లేదు. భారత దేశ అవసరాలకు అనువైన విధంగా ఆయా రాజ్యాంగాలలోని పూర్వ ప్రమాణాలను వారు స్వేచ్ఛగా స్వీకరించారు. ఒక దశలో రాజ్యాంగం విజయవంతంగా పనిచేసేందుకు తన వకాల్తాదార్లు రూపొందించిన నియమాలను దాదాపు అన్నింటినీ తిరస్కరించినప్పటికి కూడా అది బాగా పనిచేసింది. ఈ ఘనతలో కొంత భాగం భారత దేశానికి తమతో పాటు భవిష్యదృష్టినీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నీ తీసుకొచ్చిన బ్రిటిష్‌కూ మరికొంత యాదృచ్ఛిక పరిస్థితులకూ దక్కుతుంది. కాగా మిగతా ఘనత మొత్తం భారతీయులకే చెందుతుంది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పే రాజ్యాంగం కోసం భారతీయులు అనేక సంవత్సరాలుగా డిమాండ్ చేస్తూ వచ్చారు. అవకాశం లభించగానే వారు స్వయంగా రాజ్యాంగాన్ని రూపొందించుకున్నారు. గత పదిహేను సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని పనిచేయించగల సామర్థ్యం తమకుందని రుజువు చేస్తున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మధ్య వున్న అసాధారణమైన ఐకమత్య భావన వల్లనే సామాజిక లక్ష్య ప్రకటనగా, సంక్లిష్ట పరిపాలనాపరమైన భవిష్యత్ చిత్రపటంగా వున్న ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందించగలిగింది. అనేక అంశాలు విభేదాలకు తావిచ్చేవి అయినప్పటికీ సభ్యులు తాము ఎంచుకున్న లక్ష్యాల విషయంలో అరుదుగా, వాటిని సాధించే పద్ధతుల విషయంలో స్వల్పంగా విభేదించారు. సభ లోని వాతావరణం

Poor Students Book - Free Cost Education

నాయకత్వం మీద విశ్వాసంతో, సభ్యుల మధ్య పరస్పర సర్దుబాటు ధోరణితో వుండేది. సభ ఆకాంక్షించినట్టే అన్ని నిర్ణయాలనూ ఏకాభిప్రాయంతో తీసుకున్నారు. భవిష్యత్ రాజ్యాంగంలోని నిబంధనలన్నింటిపై అరమరికలు లేకుండా జరిపిన సుదీర్ఘ చర్చలు, ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు సర్దుబాటు ధోరణితో, చిత్తశుద్ధితో చేసిన ప్రయత్నాల మూలంగానే భారత రాజ్యాంగం అంత శక్తిమంతంగా తయారయింది.

ఈ పుస్తకం రాజ్యాంగ రూపకల్పన తాలూకు ఒక రాజకీయ చరిత్ర. గతం-వర్తమానం, లక్ష్యాలూ-సంఘటనలూ, ఆదర్శాలూ-వ్యక్తిత్వాలూ వంటివి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులను ఏవిధంగా ఈ రాజ్యాంగ రచనకు పురికొల్పాయో ఈ పుస్తకం వివరిస్తుంది. దీనిని రాజకీయ చరిత్ర అని ఎందుకు అంటున్నామంటే పూర్తిగా న్యాయశాస్త్రపరమైన కోణంలోంచి వెలువడిన ఇతర పుస్తకాలనుంచి వేరుచేసి చూపడానికే. అనేక పుస్తకాలు ఈ రంగానికి విశిష్టమైన సేవలు అందించాయి. కానీ అవి రెండో ప్రపంచ యుద్ధ కాలంలో భారతదేశం గురించిన మన అవగాహనను విస్తృతంచేసేందుకు మాత్రం దోహదపడలేదు. కొంతమేరకైనా ఆ పనిచేయాలని ఈ పుస్తక రచయిత సంకల్పించాడు. సాధారణ పాఠకుడు భారతీయ జీవనం తాలూకు రాజకీయ మూలాలు, ప్రేరణలు అర్థం చేసుకునేందుకు ఈ పుస్తకం తోడ్పడుతుందనీ, అదేసమయంలో భారతీయ వ్యవహారాలను అధ్యయనం చేసే విద్యార్థికి రాజ్యాంగ నిర్ణయ సభ పనితీరు గురించి ఆనాటి రాత ప్రతులపై ఆధారపడిన ప్రాథమిక సమాచారాన్ని అందిస్తుందనీ ఆశిస్తున్నాము.

Poor Students Book - Free Cost Education

# వివరణ

మూలగ్రంథానికీ, పాదసూచికలకూ సంబంధించిన వివిధ సాంకేతిక అంశాలను పొందుపరిస్తే పాఠకుడికి ఉపయోగకరంగా వుండొచ్చునేదే ఈ వివరణ ఉద్దేశం..

స్వాతంత్ర్యానికి పూర్వం భారతదేశం రెండు రాజకీయ విభాగాలుగా చీలి వుండేది. అవి: 'బ్రిటిష్ ఇండియా', 'సంస్థానాలు'. అవి ఇప్పుడు లేవు. కొన్ని కేంద్ర పాలిత ప్రాంతాలను మినహాయిస్తే భారతదేశంలోని ప్రధాన రాజకీయ ప్రాంతాలన్నింటినీ రాష్ట్రాలుగానే వ్యవహరిస్తున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రావిన్సులనూ, రాష్ట్రాలనూ కలిపి ప్రావిన్సులుగానే సంబోధించేవారు. ఈ పుస్తకంలో 'రాష్ట్రాలు', 'ప్రావిన్సులు' అన్న పదాలు సమానార్థంలో మారుతూ కనిపిస్తాయి. అయితే సాధ్యమైనంతవరకు 1950కి ముందరి ప్రస్తావన వచ్చినప్పుడు 'ప్రావిన్సులు' అన్న పదాన్నీ, రాజ్యాంగం అమలులోకి వచ్చిన తర్వాతి కాలంలో 'రాష్ట్రాలు' అన్న పదాన్నీ వాడడం జరిగింది. 'భారత రాష్ట్రాలు' అనే పదాన్ని మొత్తం పుస్తకంలో 'రాష్ట్రాలు' లేదా 'సంస్థానాలు' అనే అర్థంలో పేర్కొన్నాను. భూస్వామ్య పాలనలోవున్న రాష్ట్రాలలో భారతీయత మిగతా రాష్ట్రాల కంటే తక్కువేమీ లేదని నా ఉద్దేశం.

న్యూ ఢిల్లీ లోని భారత ప్రభుత్వాన్ని ఆయా సందర్భాలను బట్టి కేంద్రం, కేంద్ర ప్రభుత్వం, ఫెడరల్ ప్రభుత్వం, యూనియన్ ప్రభుత్వం అని పేర్కొనడం జరిగింది. 1947 ఆగస్టులో స్వాతంత్ర్యం వచ్చాక భారత ప్రభుత్వం అధినివేశ ప్రభుత్వం (డొమినియన్)గా మారి 26 జనవరి 1950లో రాజ్యాంగం అమలులోకి వచ్చేంతవరకూ ఆ పదజాలాన్నే వాడేవారు. ఆ తరువాత నుంచీ మాత్రం భారత ప్రభుత్వాన్ని సరైన పదంతో– అంటే కేంద్ర ప్రభుత్వం అని వ్యవహరిస్తున్నారు. అయితే ఈ పుస్తకంలో గందరగోళానికి తావులేకుండా వుండేందుకు స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచీ భారత ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం అనే పదాన్నే ఉపయోగించడం జరిగింది.

రాజ్యాంగం అమలు లోకి రాకముందు అత్యున్నత న్యాయ స్థానాన్ని ఫెడరల్ కోర్టు అనేవారు. స్వాతంత్ర్యానికి ముందు ఆ కోర్టు నుంచి అప్పీళ్లు లండన్‌లోని ప్రివీ కౌన్సిల్‌కు వెళ్తుండేవి. అయితే, అది వేరే విషయం. 1950 జనవరి నుంచి ఫెడరల్ కోర్టు సుప్రీం కోర్టుగా మారింది. ఈ పుస్తకంలో ఆ పదాన్నే ఉపయోగించడం జరిగింది.

ఇవాళ 'ముఖ్యమంత్రి' అనే పదాన్ని రాష్ట్రాల మంత్రివర్గ అధినేతకు వాడుతున్నారు. అయితే, కొన్ని మినహాయింపులతో ఆనాడు ప్రతినిధుల సభ అధినేతలను 'ప్రధాన మంత్రులు', 'ప్రీమియర్స్' అని వ్యవహరించేవారు. ఈ పుస్తకంలో కూడా అదే పద్ధతి అనుసరించబడింది.

Poor Students Book - Free Cost Education

పాదసూచికల్లో తరచుగా సిఏడి (కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ డిబేట్) ప్రస్తావన కనిపిస్తుంది. రాజ్యాంగ నిర్ణయ సభ కార్యకలాపాలపై ప్రచురితమైన పత్రాలే ఇందుకు ఆధారం. సంపుటి సంఖ్య, తత్సంబంధ సమావేశం ముందుగా వచ్చేవిధంగా వీటిని పేర్కొనడం జరిగింది. రోజువారీ సమావేశ తీర్మానాలకు సంబంధించిన అంశం రెండో స్థానంలో, పేజీ సంఖ్య మూడో స్థానంలో పొందుపరచబడ్డాయి. ఉదాహరణకి సిఏడి II, 3, పే. 35 అంటే ... రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల రెండో సంపుటి, రెండో సమావేశం, మూడో రోజు, ఆ మాటలను సేకరించిన పేజి అని అర్థం చేసుకోవాలి. రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల మొదటి సంపుటిని రాజ్యాంగం రూపొందుతున్న కాలంలోనే ప్రచురించారు. రెండో సంపుటిని 1956లో ప్రచురించారు. ఆయా రోజుల తీర్మానాలను అనేక పర్యాయాలు పునర్ముద్రించారు. ఈ పునర్ముద్రణలూ తదితర సాంకేతిక ఇబ్బందుల కారణంగా సంపుటాల్లోని పేజీల సంఖ్యలో ఒకటి నుంచి నాలుగు పేజీల మేర తేడాలు రావచ్చు. అందువల్ల పాదసూచికలోని ఏదైనా ఉదాహరణని లేదా అంశాన్ని మరింత లోతుగా పరిశీలించాలనుకునే పాఠకుడు పేర్కొన్న పేజీ సంఖ్యకు ముందూ వెనకా మరిన్ని పేజీలను తిరగేయాల్సివుంటుంది.

ఈ పుస్తకం చివరల్లో గ్రంథ పట్టిక, ఒక సూచిక, మూడు అనుబంధాలు వున్నాయి. మొదటి అనుబంధంలో రాజ్యాంగ నిర్ణయ సభ దేనిద్వారానైతే ఏర్పడిందో ఆ క్యాబినెట్ మిషన్ ప్లాన్ భాగాలున్నాయి. రెండో అనుబంధంలో ప్రతినిధుల సభకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన కమిటీలూ, వాటి సభ్యుల వివరాలూ వున్నాయి. మూడో అనుబంధం ప్రధానంగా జీవితచరిత్రలకు సంబంధించినది. ఇది రెండు భాగాలుగా వుంది. మొదటి భాగం (అ) లో రాజ్యాంగ నిర్ణయ సభతో సన్నిహితంగా వ్యవహరించిన ఇరవైఒక్కమంది వ్యక్తుల సంక్షిప్త జీవిత వివరాలున్నాయి. రెండో భాగం (ఆ) లో ఈ పుస్తకంలో ప్రస్తావించబడ్డ ప్రతి సభ్యుడి వివరాలు, అంటే అతను ప్రాతినిధ్యం వహించే రాష్ట్రం, పార్టీ, రాజ్యాంగ నిర్ణయ సభలో అతని వర్గీకరణ (ముస్లిం, సిక్కు, లేదా జనరల్ అంటే హిందువులు ఇతరులందరూ లేదా సంస్థానాలు), అతని వర్గం (హిందూ, క్రైస్తవుడు, పార్శీ మొ.), అతని కులం వంటి వివరాలు వున్నాయి. కులం గురించిన సమాచారంలో ఆయా సందర్భాలను బట్టి కులం స్థానంలో వర్ణాన్ని పేర్కొనడం జరిగింది. దీనివెనక సాధారణ ఆసక్తే తప్ప రాజకీయ ప్రాధాన్యత ఏమీలేదు. రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మీద కులం ప్రభావం ఏమైనా వున్నా అది నామమాత్రమనే చెప్పాలి.

సాధారణంగా పుస్తక రచన ఒంటి చేత్తో చేసే పని కాదు. ఈ పుస్తక రచనకు ఎంతో మంది దోహదపడ్డారు, వారందరికీ రచయిత ఎంతగానో రుణపడివున్నాడు. ఈ సందర్భంగా వారిలో కొందరికైనా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. ఈ జాబితాలో ముందుగా చెప్పుకోవాల్సినవారు ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో కామన్‌వెల్త్ గవర్నమెంట్ ఉపన్యాసకులు స్వర్గీయ ఫ్రాన్సిస్ కార్నెల్. ఆయన ఎప్పుడంటే అప్పుడు నాకు ఓపిగ్గా సహాయపడకపోతే ఈ పుస్తకం రాయగలిగేవాణ్నే కాదు. ఆక్స్‌ఫర్డ్ లో ఆయన

Poor Students Book - Free Cost Education

తరువాత చెప్పుకోవాల్సిన పేరు డా. సి.సి. డేవీస్, మాజీ రీడర్ ఇండియన్ హిస్టరీ. వీరు నన్ను నిరంతరం వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఆ తరువాత దుర్హమ్ యునివర్సిటీకి చెందిన డా. కె.సి.వేర్, ప్రొ.మాక్స్ బెలోఫ్, డబ్ల్యు.హెచ్. మోరిస్ జోన్స్ , ఇంకా మిస్టర్ గై అందించిన సహకారానికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. అదేవిధంగా ఆక్స్‌ఫర్డ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్, లైబ్రేరియన్లు ఎప్పుడంటే అప్పుడు తమ సమయాన్ని వెచ్చిస్తూ చేసిన సాయం వల్ల ఈ పుస్తక రచయిత ఎంతగానో లబ్ధిపొందాడు.

ఇక భారతదేశంలో నాకు సహాయం చేసిన, నేను కృతజ్ఞతలు చెప్పుకోవలసిన వ్యక్తుల జాబితా చాలా పెద్దది. ముఖ్యంగా అప్పటి రాష్ట్రపతి స్వర్గీయ రాజేంద్రప్రసాద్, కె.ఎం.మున్షీ ఇరువురూ తమ అమూల్య సమయాన్ని వెచ్చించి తమ వద్ద వున్న పత్రాలను నాకు అందించారు. అత్యంత విలువైన ఆ డాక్యుమెంట్లను ఆక్స్‌ఫర్డ్‌కి వెళ్లి తీరికగా అధ్యయనం చేసేందుకు వీలుగా ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్ వారు (ప్రత్యేకించి వి.సి.జోషి) మైక్రోఫిల్మ్‌లుగామార్చి యిచ్చి వాటి విలువను మరింత పెంచారు. కొన్ని డాక్యుమెంట్లను సమీకరించుకునేందుకు అప్పటి ప్రధాన మంత్రి స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ కూడా సాయం చేశారు. బి.ఎన్.రావు పత్రాలనూ, తన సొంత డాక్యుమెంట్లనూ ఉపయోగించుకునేందుకు అనుమతించడమేగాక, అనేక సూచనలు చేసిన బి.శివరావుకు రచయిత ఎంతగానో రుణపడివున్నాడు. శివరావుగారి రీసెర్చ్ అసిస్టెంట్లు సర్వశ్రీ కశ్యప్, తివారి, అయ్యంగార్‌లకు కూడా కృతజ్ఞతలు చెప్పుకోవాలి. వారు ఆ సమయంలో ఎంతో విలువైన రాజ్యాంగ డాక్యుమెంట్ల సంకలనాన్ని ముద్రిస్తున్నారు. కొన్ని డాక్యుమెంట్లను వెలికి తీయడంలో భారత ప్రభుత్వ న్యాయ శాఖకు చెందిన ఆర్.సి.ఎస్.సర్కార్ సహాయం చేశారు. దయాగుణం భారతీయుల విశిష్ట లక్షణం. ఈ పుస్తక రచనకు కావలసిన ముడిసరుకును సేకరిస్తున్నప్పుడు ఆ సహృదయత వల్ల నేను ఎంతో లబ్ధిపొందాను. అదేవిధంగా నేను ఇంటర్వ్యూ అడగగానే ఎందరో ప్రముఖులు తమ అమూల్య సమయాన్ని కేటాయించారు.

డా. గోపాల కృష్ణ ఈ మొత్తం చిత్తుప్రతిని చదివి లోతైన వ్యాఖ్యానాలు చేశారు. మరికొందరు ఆయా భాగాలను చదివి తమ అభిప్రాయాలనూ, సూచనలనూ తెలియజేశారు. డా.రాల్ఫ్ రెజ్‌లాఫ్ గురించి ఇక్కడ ప్రత్యేకంగా పేర్కొనాలి. అనేక డాక్యుమెంట్లు లభించేందుకు దారి చూపి ఆయన ఈ పుస్తక రచనను సుసాధ్యం చేశారు. చివరగా టైపింగ్, ఎడిటింగ్, ప్రూఫ్ రీడింగ్ వంటి పనుల్లో ఆక్స్‌ఫర్డ్‌లోనూ, భారతదేశంలోనూ ఎంతో మంది నాకు సుదీర్ఘకాలం సహాయ సహకారాలు అందించారు. వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

కొత్త ఢిల్లీ

నవంబర్, 1964

Poor Students Book - Free Cost Education

# 1. రాజ్యాంగ నిర్ణయ సభ

## ఆచరణలో సూక్ష్మ ప్రపంచం

*'అత్యంత తెలివైన న్యాయవాదులు కలసి ఒకచోట కూచున్నంత మాత్రాన ఈ పని అవదు; చిన్న చిన్న కమిటీలు కలిసి ప్రయోజనాల మధ్య సమతౌల్యం చేయడానికి ప్రయత్నిస్తూ అదే రాజ్యాంగ రచన అన్నా ఈ పని అవదు; విదేశీ అధికారపు నీడలో పనిచేస్తే ఈ పని అస్సలు అవదు. రాజకీయ, మానసిక పరిస్థితులు సానుకూలంగావుండి, ప్రజల నుంచి బలమైన ప్రేరణ, ఆశీస్సులు వున్నప్పుడే ఈ పని సమర్థవంతంగా పూర్తవుతుంది.'*

– జవహర్‌లాల్ నెహ్రూ

భారతీయులు తమ గమ్యాన్ని తామే నిర్ణయించుకోవాలి, భారతదేశం భారతీయుల చేతుల్లోనే తన సొంత గుర్తింపును పొందుతుంది, స్వరాజ్యం బ్రిటిష్ వాళ్లిచ్చే బిక్ష కాదు, అది భారత ప్రజల ఆకాంక్షల మేరకు, వారు స్వేచ్ఛగా ఎంచుకున్న ప్రతినిధుల ద్వారా ఆవిర్భవించాలి అని మొట్టమొదటిసారిగా మహాత్మా గాంధీ 1922లో అన్నారు.[1] ఇరవై నాలుగు సంవత్సరాల తర్వాత రాజ్యాంగ నిర్ణయ సభ ప్రారంభ సమావేశంలో ఆ మాటలను తిరిగి ఇలా గుర్తుచేసుకున్నారు: రాజ్యాంగ నిర్ణయ సభకు ఈ మాటలే మూలం, వాటికి ఔచిత్యం వుందని అందరూ అంగీకరిస్తారు.

భారత జాతీయ కాంగ్రెస్ 1934 నాటి తన అధికారిక విధానంలో భాగంగా రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. 1933 నాటి శ్వేత పత్రం[2] భారత ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేదని తిరస్కరించింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఇలా పేర్కొంది:

"రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందించే రాజ్యాంగమే శ్వేతపత్రానికి ఏకైక ప్రత్యామ్నాయం. రాజ్యాంగ నిర్ణయ సభను వయోజన ఓటు హక్కు ప్రాతిపదికత లేదా దాదాపు అలాంటి పద్ధతితో ఎన్నుకోవాలి. అవసరమైతే ముఖ్యమైన అల్పసంఖ్యాక వర్గాలకు

---

*1. గాంధీ దృష్టిలో స్వరాజ్యం అంటే బ్రిటిష్‌నుంచి స్వాతంత్ర్యం పొందడం ఒక్కటే కాదు అంతకంటే ఎక్కువ. స్వరాజ్యం అంటే జాతీ, వ్యక్తీ (యావత్ భారతీయులు) తనను తాను తెలుసుకోవడం; స్వరాజ్యం అంటే భారతీయులు విదేశీ పద్ధతులనూ, విదేశీ పాలననూ కూలద్రోసి తమకు తామే యజమానులు కావడం, తమ రాజకీయ భవితకు తామే కర్తలు కావడం.*

*2. 'ది ప్రపోజల్స్ ఫర్ ఇండియన్ కాన్స్టిట్యూషనల్ రిఫార్మ్', 1933; సిఎండి (కాన్స్టిట్యుయెంట్ అసెంబ్లీ డిబేట్స్) 4268. ఇది 1935 చట్టానికి ఒక రాజ్యాంగపరమైన ప్రాతిపదిక.*

Poor Students Book - Free Cost Education

చెందిన ఓటర్లు ప్రత్యేకంగా ఎన్నుకున్న తమ ప్రతినిధులకు ఆ సభలో అధికారిక స్థానం కల్పించాలి."[3]

ఆ తరువాత కాంగ్రెస్ అనేక ప్రొవిన్షియల్ శాసన సభల్లోనూ; 1937లో కేంద్ర శాసన సభలోనూ; ఫైజ్‌పూర్, హరిపురా, త్రిపుర సదస్సుల్లోనూ; 1945 సిమ్లా సదస్సులోనూ 'భారత దేశం ఎలాంటి విదేశీ అధికారుల ప్రమేయం లేకుండా, కేవలం భారతీయులు రూపొందించిన రాజ్యాంగాన్ని మాత్రమే ఆమోదిస్తుంది' అని పునరుద్ఘాటించింది.[4]

భారత ప్రజల భావోద్వేగం, ఆత్మాభిమానం, తమ భవితను తమ చేతుల్లోకి తీసుకోవాలన్న తపన రెండో ప్రపంచ యుద్ధ కాలంలో మరింత పెరిగింది. ఒక పరిశీలకుడు పేర్కొన్నట్టు స్వాతంత్ర్యం వచ్చేనాటికి భారతీయులలో జాతీయత పట్లా, జాతి గౌరవంపట్లా విస్తృతమైన చైతన్యం వుంది. భారత ప్రజానీకం తమకు తాము సుదృఢమైన, పరిణతి చెందినవారిగా భావించుకున్నారు. స్వాతంత్ర్యం ఒక ఆదర్శం, ఒక ప్రగాఢ ఆకాంక్ష. ఇప్పుడది ఒక ప్రజా జీవన సిద్ధాంతం.[5] ఇట్లాంటి భావోద్వేగాల మధ్య భారతీయులు సహజంగానే గతంలో కంటే ఎక్కువగా తాము రూపొందించుకున్న రాజ్యాంగాన్నే ఆమోదిస్తారు.

తత్ఫలితంగానే 1946 డిసెంబర్‌లో ప్రజల ద్వారా అన్ని అధికారాలతో[6] కూడిన రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడింది.[6] చివరకది భారతీయులకు భారతదేశంలో తయారైన రాజ్యాంగాన్ని అందించింది. రాజ్యాంగం విజయవంతం కావడానికి ప్రధాన కారణం దాని స్వదేశీ స్వభావమే. భారత రాజ్యాంగం తామే స్వయంగా సృష్టించుకున్నది గనుకా, తామే రాసుకుని తమ అవసరాలను తీర్చేదిగా ఉన్నది గనుకా, భారతీయులు దాన్ని తప్పు పట్టడానికన్నా ఎక్కువగా గర్వకారణంగా భావించే స్థితి ఉండింది.[7]

రాజ్యాంగ నిర్ణయ సభ ఏం చేసిందో తెలుసుకునేముందు, అసలు అది ఎలా ఏర్పడింది, ఎలా పనిచేసింది, అది ఎంత అసాధారణమైన సభ అనే అంశాలను పరిశీలించడం అవసరం. నిజం చెప్పాలంటే భారత జాతీయ కాంగ్రెస్ అనే జాతీయ పార్టీ చెప్పుచేతల్లో రాజ్యాంగ నిర్ణయ సభ ఏకపక్ష సభగా పనిచేసింది. అయినా అది

---

3. *పి. చక్రవర్తి, సి. భట్టాచార్య, 'కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్', పే.30. ఈ ప్రకటనలో స్వరాజ్ పార్టీ తెరవెనుక భూమిక కోసం చూడండి: టెండూల్కర్, మహాత్మ, III, 335, 338-9, సిఎండి I, 1, 5.*
4. *త్రిపుర కాంగ్రెస్ తీర్మానం, చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్, 2వభాగం, పే. 35.*
5. *'పెర్సివల్ స్పియర్', ఇండియా, పే. 407*
6. *సభ ఆమోదించిన లక్ష్యాల తీర్మానం; సిఎడి I, 5, 59.*
7. *సామ్రాజ్యవాద అధికారపు నీడలో, వలసవాద కార్యాలయంలో తయారైన, బ్రిటిష్ ప్రభుత్వ ఆమోదం పొందిన రాజ్యాంగం బదులు స్వయంగా రాసుకున్న రాజ్యాంగం కావాలన్న ఆకాంక్షను కె.సి.వేర్ 'రాజ్యాంగపరమైన దేశీయ విధానం' లేదా తమదేశంలో తయారైన రాజ్యాంగం కావాలన్న ప్రగాఢ వాంఛగా పేర్కొన్నారు. చూ. కె.సి.వేర్, 'కాన్‌స్టిట్యూషనల్ స్ట్రక్చర్ ఆఫ్ ది కామన్‌వెల్త్', పే.89.*

Poor Students Book - Free Cost Education

మొత్తం భారత దేశానికి ప్రాతినిధ్యం వహించింది. ఆ పార్టీ అంతర్గత నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలన్నీ ప్రజాసామ్యబద్ధంగానే వున్నాయి. కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వంలో, రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రముఖులు, అపారమైన ప్రజాభిమానం కలిగిన వాళ్లు కాబట్టి వారికి అపరిమిత అధికారం వుండేది. అయితే ఆలోచనపరంగానూ, ఆచరణపరంగానూ వారికి సభ్యులు మద్దతు ఇచ్చేవారు. ఒకోసారి వారిని నియంత్రించేవారు. ఈ మొదటి అధ్యాయం రాజ్యాంగ నిర్ణయ సభ మూలాలనూ, భారతదేశ భవితను తీర్చిదిద్దేందుకు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు అనుసరించిన పద్ధతులనూ విశ్లేషిస్తుంది.

## రాజ్యాంగ నిర్ణయ సభ మూలాలూ, ఆవిర్భావం

రెండో ప్రపంచ యుద్ధం ముగిసేనాటికి భారతదేశం రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పాటుకు సంసిద్ధంగా వున్నట్టు, దేశ నాయకులు దానికోసం గట్టిగా పట్టుబడ్తున్నట్టూ మనం ఇంతకు ముందే గమనించాం.[8] రాజ్యాంగ నిర్ణయ సభ పట్ల 1934 నాటి తన సందేహ దృష్టిని మహాత్మా గాంధీ మార్చుకున్నారు. సభ పట్ల అంతకంతకూ సానుకూలతను వ్యక్తం చేశారు.[9] ఎన్నుకోబడిన భారతీయ సభ్యుల బృందం తమ రాజ్యాంగాన్ని తామే రూపొందించుకునేందుకు సర్ స్టాఫోర్డ్ క్రిప్స్ ద్వారా బ్రిటన్ తన అనుమతిని తెలియజేసింది.[10]

అప్పటికే విపరీతంగా పెరిగిన స్వయం నిర్ణయాధికార వాంఛకు యుద్ధం వల్ల సమకూడిన శక్తి మరింత బలాన్ని చేకూర్చింది. భారతదేశపు పరిశ్రమలు విస్తరించాయి. చాలామంది భారతీయులు సుశిక్షితులుగా తయారయ్యారు, సాయుధులయ్యారు. ప్రజల్లో కొత్తగా ఒకవిధమైన సంఘటిత భావన పెరిగింది. దానికి తోడు భారతదేశంలో బ్రిటన్ బలగాలు తగ్గాయి. అంతర్జాతీయంగా పాలస్తీనా తదితర సమస్యలు బ్రిటన్‌ను

---

*8. రెండో ప్రపంచ యుద్ధం జరుగుతున్న సమయంలో రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పాటును కోరుతూ అనేక పుస్తకాలు వెలువడ్డాయి. డా. బి.ఆర్.అంబేడ్కర్, మహమ్మద్ అలీ జిన్నాలు మాత్రం ఈ ధోరణికి మినహాయింపు. అంబేద్కర్ తాను అధ్యక్షత వహిస్తున్న షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్‌లో రాజ్యాంగ నిర్మాణ సభ అవసరం లేదనీ, 1935 చట్టం సరిపోతుందనీ చెప్పారు. స్పీచ్ టు ఎస్‌సిఎఫ్, 6 మే 1945, ఐఎఆర్ (ఇండియన్ యాన్యువల్ రిజిస్టర్) 1946, I, పిపి 321-4. ఇక జిన్నా కారణాలను మునుముందు పరిశీలిద్దాం.*

*9. 'ది ఓన్లీ వే' శీర్షికతో 12 నవంబర్ 1939 నాటి హరిజన్ పత్రికలో ప్రచురించబడ్డ ఒక వ్యాసంలో. గాంధీ, కొంతమంది ఇతర నేతలూ మత సమస్యను పరిష్కరించేందుకు సంవిధాన సభ సర్వోత్తమ మార్గం అని భావించారు.*

*10. 1942లో తన ప్రతినిధి బృందంతో భారతదేశానికి వచ్చినప్పుడు క్రిప్స్ చేసిన ప్రతిపాదనలు అనేక కారణాల వల్ల ఆమోదం పొందలేదు. అయితే, భారతీయులు తమ రాజ్యాంగాన్ని తామే రాసుకుంటారన్న విషయాన్ని మొట్టమొదట ప్రకటించింది ఆయనే.*

Poor Students Book - Free Cost Education

చుట్టుముట్టాయి. యుద్ధం వల్ల బ్రిటన్‌లో నిస్తేజపూరిత వాతావరణం ఏర్పడింది. ఈ నేపథ్యంలో కొత్తగా ఎన్నికైన లేబర్ పార్టీ ప్రభుత్వం 1945 సెప్టెంబర్‌లో భారతదేశంలో రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నట్టు ప్రకటించింది. అందుకు గాను ఆ శీతాకాలంలో జాతీయ స్థాయి ఎన్నికలు నిర్వహించాలనీ, తద్వారా తాజాగా ఎన్నికైన ప్రొవిన్షియల్ శాసనసభలు రాజ్యాంగ నిర్ణయ సభకు ఎన్నికైన ప్రతినిధులుగా వ్యవహరిస్తాయనీ ఆదేశాలు జారీ చేసింది.[11] 1946 జనవరిలో లండన్ ప్రభుత్వం ఈ మేరకు ఒక పార్లమెంటరీ ప్రతినిధి బృందాన్ని భారతదేశానికి పంపించింది. ఆ బృందం భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నట్టు ప్రభుత్వానికి నివేదించింది. దాంతో అదే సంవత్సరం మార్చి నెలలో 'కేబినెట్ లెవెల్ మిషన్'ను (మంత్రివర్గ ప్రతినిధి బృందాన్ని) పంపించింది.

బ్రిటిష్ కేబినెట్ మిషన్ రెండు ప్రకటిత లక్ష్యాలతో కొత్త ఢిల్లీలో అడుగుపెట్టింది. ఒకటి, భారతీయులు తమ సొంత రాజ్యాంగాన్ని రూపొందించుకునేందుకు కావలసిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడంలో వైస్‌రాయ్‌కి సహాయపడటం. రెండు, కాంగ్రెస్ పార్టీకీ-ముస్లిం లీగ్‌కీ మధ్య సయోధ్యను కుదిర్చి భారతదేశంలో ఆయా వర్గాలు రాజ్యాంగపరంగా సమైక్యంగా వుండేందుకు దోహదం చేసే ఒక మధ్యే మార్గాన్ని కనుగొనడం.[12] భారతీయేతరులు ఎప్పుడూ ప్రయత్నించకూడని, ఖచ్చితంగా విఫలమయ్యే కార్యం అది. ముస్లింలకూ ఇతర భారతీయులకూ- ప్రత్యేకించి హిందువులకూ మధ్య ప్రయోజనాలపరంగా ఘర్షణ ఎప్పుడూ వుంటూ వచ్చింది. 1920వ దశాబ్ది చివరిలో, 1930లలో అవి పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. అంతవరకూ దారీతెన్నూలేని ముస్లింల అసంతృప్తికి మహమ్మద్ అలీ జిన్నా రూపంలో ఒక నాయకుడు దొరికాడు. ఆయన ముస్లింల వాస్తవిక, ఊహాత్మక హక్కుల కోసం పోరాడుతూ, ముస్లిం రాజకీయాలలో అరవై ఏళ్లుగా ప్రాచుర్యంలో వున్న రెండు జాతుల సిద్ధాంతాన్ని ప్రేరేపిస్తూ - శైశవ దశలోని ముస్లింలీగ్‌ని తన అధికార సోపానంగా మలచుకున్నారు. ఆ రెండు జాతుల సిద్ధాంతం ప్రకారం ముస్లింలు హిందువులుకానీ, భారతీయులు కానీ కారనీ,

---

*11. జరుగబోయే ఎన్నికల విధానాన్నీ, సాధారణ తేదీలనూ అప్పటి వైస్‌రాయ్ లార్డ్ వేవెల్ 19 సెప్టెంబర్ 1945నాడు ఢిల్లీ రేడియో ద్వారా ప్రకటించారు. ఐఎఆర్ 1945, II, 148. ప్రొవిన్షియల్ శాసనసభలు ఎన్నికలకు సంబంధించిన ముఖ్య అంగాలుగా పరోక్షపద్ధతి ఎన్నికల ద్వారా రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేయడం అన్నది క్రిప్స్ ప్రతిపాదనల కొనసాగింపే. ఆ ప్రతిపాదనలు కనీసం బ్రిటిష్ ప్రభుత్వానికి సంబంధించినంతవరకైనా భారతదేశంలో సంప్రదింపులకు ప్రాతిపదికగా సజీవంగా వున్నాయి,*

*12. లార్డ్ పెథిక్-లారెన్స్, సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఫర్ ఇండియా, సీనియర్ మెంబర్ ఆఫ్ ది కేబినెట్ మిషన్, 16 మే 1946న ఢిల్లీ రేడియో నుంచి చేసిన ప్రసంగం నుంచి. ఐఎఆర్ (ఇండియన్ ఏన్యువల్ రిజిస్టర్) 1946, I, 152.*

Poor Students Book - Free Cost Education

సాంస్కృతికంగా, మతపరంగా పరస్పరం భిన్నమైన వారనీ, తమ ఆకాంక్షలు తమ సొంత దేశంలోనే నెరవేరుతాయని వారు విశ్వసించారు.[13]

హిందువుల మీద అపనమ్మకంతో ముస్లింలీగ్ భారత జాతీయ కాంగ్రెస్‌ను వ్యతిరేకించింది. దానిని అత్యధికశాతం హిందువులకు చెందిన (అనేక మంది ముస్లింలూ, ఇతర భారతీయులు కూడా వున్న) పార్టీగా పరిగణించింది. కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పాటునూ, భారతీయ స్వయం నిర్ణయాధికారాన్నీ కోరితే, జిన్నా ముస్లిం లీగ్ ఆ ఆలోచనను అవహేళనచేస్తూ హిందూ పెత్తనానికి ప్రతీక అయిన కాంగ్రెస్‌ను ప్రతిఘటించేందుకు భారతదేశంలో బ్రిటిష్ ఉనికి అలాగే కొనసాగాలని కోరింది. రాజ్యాంగ నిర్ణయ సభకు మద్దతు ఇవ్వడానికి బదులుగా స్వాతంత్ర్య ప్రకటనకంటే ముందు ముస్లింలకు స్వయం ప్రతిపత్తిగల ప్రాంతాలకు హామీ ఇవ్వాలని ముస్లింలీగ్ 1940లో డిమాండ్ చేసింది.[14] 1945లో జిన్నా ఈ వాదనను మరింత ముందుకు తీసుకెళ్లారు: హిందూస్థాన్‌కు ఒకటి, పాకిస్థాన్‌కు ఒకటి చొప్పున భారతదేశంలో రెండు రాజ్యాంగ నిర్ణయ సభలు కావాలన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ముస్లింలకు న్యాయం జరిగేలా చూడాలనీ, రాజ్యాంగాలు తయారై, రెండు దేశాలు ఏర్పడ్డ తర్వాతే స్వాతంత్ర్యం ఇవ్వాలనీ కోరారు.

అయితే, కాంగ్రెస్ దృక్పథం ముస్లింలీగ్ దృక్పథానికి పూర్తి విరుద్ధంగా వుంది. భారతదేశంలో నివసించేవాళ్లంతా భారతీయులేననీ; ఎవరి మతం ఏదైనా అందరిదీ ఒకే జాతి అనీ, బ్రిటిష్‌వాళ్లు వెళ్లిపోయాక స్వతంత్ర భారతీయులంతా ఏకమవుతారనీ, తమ మధ్య వున్న విభేదాలను తామే పరిష్కరించుకుంటారనీ, తమ భవితను తామే తీర్చిదిద్దుకుంటారనీ కాంగ్రెస్ భావించింది. భారతదేశం ఒకే రాజ్యాంగం కింద ఒకే దేశంగా వుండాలని కాంగ్రెస్ కోరుకుంది. అన్ని వర్గాల హక్కులకు రాజ్యాంగం రక్షణను కల్పించి, సాధ్యమైనంత స్వయం ప్రతిపత్తిని ఇచ్చినప్పటికీ – భారతదేశం మనుగడకు అవసరమైన సామాజిక విప్లవాన్ని తీసుకురావాలంటే ప్రభుత్వం శక్తిమంతంగా వుండాలి అన్నది కాంగ్రెస్ భావన.

ఒక రాజీ ప్రణాళికతో సయోధ్య కుదర్చాలని ప్రయత్నించిన కేబినెట్ మిషన్‌లోని ముగ్గురు సభ్యుల అభిప్రాయాలు ఇలా వున్నాయి:[15] 'భారత దేశం ఒకటిగానే వుంటుంది,

---

*13. 1930ల మొదట్లో కొంతమంది ముస్లింలు తమ రాజకీయ వ్యక్తీకరణకు ఒక సాధనంగా ముస్లింలీగ్‌ను చూశారు. 1937 ఎన్నికలలో ముస్లిం లీగ్ కొంత బలాన్ని పుంజుకుంది. కాగా, 482 సీట్లకు గాను 424 సీట్లను కాంగ్రేసతర ముస్లింలే గెలుచుకున్నారు. అయితే 1945 ఎన్నికల ఫలితాల ప్రాతిపదికగా 1946 కల్లా ముస్లిం లీగ్ తను భారతీయ ముస్లింల కోసం మాట్లాడుతున్నట్టు న్యాయంగానే చెప్పుకుంది. అయితే, ముస్లిం లీగ్ శక్తి ఈవిధంగా పెరిగినంత మాత్రాన అది చెప్పినట్టు కాంగ్రెస్ పార్టీ హిందూ మత సంస్థ అవదు.*

*14. సుప్రసిద్ధ లాహోర్ తీర్మానం.*

*15. కేబినెట్ మిషన్ ప్లాన్ సమాచారం కోసం చూ. ఎం. గ్వైర్, ఎ. అప్పాదొరైల 'స్పీచెస్ అండ్ డాక్యుమెంట్స్ ఆన్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్', పిపి. 577–84. కేవలం ఈ ప్రణాళిక సారాంశాన్ని మాత్రమే ఇక్కడ పేర్కొనడం జరిగింది.*

Poor Students Book - Free Cost Education

కానీ కేంద్ర ప్రభుత్వ అధికారాలు విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు, రక్షణ శాఖలకు మాత్రమే పరిమితమవుతాయి. ప్రావిన్సులు భౌగోళికంగా మూడు రకాలుగా వుంటాయి. ఒకటి ముస్లింల ప్రాబల్యం అధికంగా వున్న ప్రదేశం, మరొకటి హిందువుల ప్రాబల్యం అధికంగా వున్న ప్రదేశం, మూడోది ఈ ఇరువర్గాల జనాభా దాదాపు సరిసమానంగా వున్న ప్రదేశం. అఖిల భారత రాజ్యాంగ నిర్ణయ సభలోని ప్రావిన్సుల ప్రతినిధులు ప్రాథమిక సమావేశం అనంతరం – తమ ప్రావిన్సులకు, కావాలనుకుంటే తమ బృందాలకు విడిగా రాజ్యాంగాలను రూపొందించుకునేందుకు మూడు రాజ్యాంగ నిర్ణయ సభ బృందాలుగా ఏర్పడతారు. మిషన్ ప్లాన్ నిర్దిష్టంగా పేర్కొనని రీతిలో ఆ రాజ్యాంగాలలో కేంద్ర ప్రభుత్వానికి కేటాయించిన మూడు శాఖలను మినహాయించి మిగతా ప్రభుత్వ కార్యకలాపాలను పొందుపరుస్తారు. ఇదంతా పూర్తయిన తరువాత ప్రతినిధులంతా జాతీయ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు తమ రాజ్యాంగ నిర్ణయ సభల బృందాలనుంచి అఖిల భారత రాజ్యాంగ నిర్ణయ సభకు వస్తారు'.

కేబినెట్ మిషన్ తమ ఈ ప్రణాళికను 16 మే 1946లో బహిరంగంగా ప్రకటించింది. అనేక సుదీర్ఘ చర్చల తరువాత జూన్ నెలాఖరులో ముస్లిం లీగ్, కాంగ్రెస్ పార్టీలు రెండూ ఈ ప్రతిపాదనను అంగీకరించాయి. అయితే రెండు పార్టీలూ కొన్ని అభ్యంతరాలను బహిరంగంగానూ, రహస్యంగానూ వ్యక్తం చేశాయి. 'ఈ తప్పనిసరి గ్రూపింగ్‌లో స్వతస్సిద్ధంగా పాకిస్థాన్ ఏర్పాటుకు మూలాలు వున్నాయి కాబట్టి, చిట్టచివరకు ఇది స్వతంత్ర పాకిస్థాన్ ఆవిర్భావానికి దారితీస్తుందన్న నమ్మకం తమకి వుంది కాబట్టి' మహమ్మద్ అలీ జిన్నా కేబినెట్ మిషన్ ప్లాన్‌ని ఆమోదించారు.[16] ఇక కొన్ని నిబంధనల విషయంలో తన అభిప్రాయాలను బ్రిటిష్‌వారూ, ముస్లిం లీగూ ఆమోదించాలన్న షరతుతో కాంగ్రెస్ పార్టీ కూడా ఆ ప్రణాళికను అంగీకరించింది.

ఈ సామరస్యం జులై నెలంతా వుంది. కేబినెట్ మిషన్ ప్లాన్‌లోని నిబంధనల మేరకు రాజ్యాంగ నిర్ణయ సభ ఎన్నికయ్యేందుకు ఆ మాత్రం సమయం సరిపోతుంది.[17] వయోజన ఓటు హక్కు విధానం సంక్లిష్టమైనదీ, చాలా నెమ్మదిగా సాగేదీ కాబట్టి ప్రావిన్షియల్ శాసన సభ్యులే సభను ఎనుకోవాలని మిషన్ ప్లాన్ సూచించింది. వయోజన ఓటు హక్కు ద్వారానే రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేయాలని ఎంతోకాలంగా చేస్తున్న తన డిమాండ్‌ను కాంగ్రెస్ పార్టీ వదులుకొని ఆ ప్రతిపాదనను ఒప్పుకుంది.[18] సభలో

---

16. *మిషన్ ప్లాన్‌ను ఆమోదిస్తూ ముస్లిం లీగ్ 6 జూన్ 1946న చేసిన తీర్మానం: ఐఎఆర్ 1946, I, 183.*
17. *18వ పేరా, ఈ పేరాలోని విషయం కోసం చూ. అనుబంధం I, గ్వాయర్ అండ్ అప్పాదొరై, ఒపి, సిట్, పే.581–3.*
18. *సాధారణ ఎన్నికల సన్నాహాలు ప్రతినిధి సభ ఏర్పాటును చాలా ఆలస్యం చేస్తాయని భావించి కాంగ్రెస్ పార్టీ ఇలా చేసింది.*

Poor Students Book - Free Cost Education

దాదాపు పది లక్షల జనాభాకు ఒక సభ్యుని చొప్పున ప్రావిన్సులకు ప్రాతినిధ్యం వుంటుంది. శాసన సభల్లోని ముస్లిం, సిక్కు జనరల్ (హిందూ తదితర) మతాల సభ్యులను ప్రావిన్సుల జనాభాలో వారి శాతాన్ని బట్టి, ప్రావిన్సుల ప్రతినిధివర్గంలో వారి నిష్పత్తిని బట్టి విడిగా ఎన్నుకుంటారు. మిషన్ ప్లాన్ ప్రకారం సంస్థానాలకు తొంభై ముగ్గురు ప్రతినిధులు వుండాలి. అయితే వారిని ఎన్నుకునే విధానాన్ని సభ, రాష్ట్రాల పాలకులు పరస్పర చర్చల ద్వారా నిర్ణయిస్తారు.[19]

సభ ఎన్నుకోబడినప్పటికీ సమావేశాలకు దూరంగా వుంది. ఈ కేబినెట్ మిషన్ ప్లాన్‌ను మహమ్మద్ అలీ జిన్నా అంతగా ఇష్టపడలేదు. కాంగ్రెస్ పార్టీ షరతులతో అంగీకరించినా అదీ అంతంతమాత్రంగానే. 'బృందాలుగా ఏర్పడటం' గురించి నెహ్రూ అజాగ్రత్తగా, వ్యూహం లేకుండా చేసిన కొన్ని వ్యాఖ్యలను,[20] సభలో కాంగ్రెస్ పార్టీ అభిప్రాయాలనూ సాకుగా చూపిస్తూ మహమ్మద్ అలీ జిన్నా తన మద్దతును ఉపసంహరించుకున్నారు. తన ప్రతినిధులకు సభను బహిష్కరించి వచ్చేయమని ఆదేశించారు.[21] ముస్లిం లీగ్ ఆ బహిష్కరణను తిరిగి ఎత్తివేయలేదు. దేశ విభజన తరువాత భారతదేశంలోనే వుండిపోయిన కొద్ది మంది ముస్లింలీగ్ సభ్యులు మాత్రమే రాజ్యాంగ నిర్ణయ సభకు హాజరయ్యారు. మొత్తం మీద కేబినెట్ మిషన్ విఫలమయింది. కాంగ్రెస్, ముస్లిం లీగ్ రెండు పార్టీలూ రాజీకి విముఖంగా వుండటం వల్లనే అలా జరిగింది. బ్రిటన్ తృతీయ పక్షంగా వున్నంతకాలం ఈ పార్టీల మధ్య రాజీ కుదిరే ప్రశ్నే లేదు. రెండు పార్టీలూ పరస్పరం ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ, బ్రిటిష్‌కు అప్పీలు చేసుకుంటూనే వుంటాయి. కేబినెట్ మిషన్ ప్లాన్ లోని ముగ్గురు సభ్యులు, ముస్లిం – ముస్లిమేతర భారత దేశాన్ని కలిపి వుంచలేక పోయారు.[22] అయితే భారతీయులు పూనుకోవడం వల్లనే మిషన్ ప్లాన్ ప్రయత్నాలు కొంతమేరకైనా భారత రాజ్యాంగ నిర్ణయ సభలో సజీవంగా వున్నాయి.

---

19. *రాజ్యాంగ నిర్ణయ సభ రాష్ట్రాల కమిటీకీ – రాజుల ప్రతినిధులకూ మధ్య జరిగిన చర్చల ఫలితంగా ప్రతినిధి సభకు రాష్ట్రాల ప్రతినిధుల్లో కనీసం 50 శాతం మంది అయినా ఎన్నుకోబడి వుండాలనీ, మిగతా యాభై శాతం మందిని రాజులు నామినేట్ చేయవచ్చుననీ, అయితే ఎంత ఎక్కువ మంది ఎన్నుకోబడిన వారైతే అంత మంచిదనీ అంగీకారం కుదిరింది. రాష్ట్రాలతో సంప్రదింపులు జరిపేందుకు నియమించిన స్టేట్స్ నెగోషియేటింగ్ కమిటీ నివేదిక, 28 ఏప్రిల్ 1947; సంవిధాన సభ, రిపోర్ట్స్ ఆఫ్ కమిటీస్, ఫస్ట్ సిరీస్, పే.9.*
20. *10 జులై బొంబాయి పత్రికా విలేఖర్ల సమావేశం; ఐఎఆర్1946, II, 145–7*
21. *జులై 29, 1947.*
22. *భారతదేశంలోని ముస్లిం జనాభా దాదాపు పది కోట్లు, అందులో సుమారు ఆరున్నర కోట్లమంది పాకిస్తానీలుగా మారారన్న విషయాన్ని ఇక్కడ గుర్తుపెట్టుకోవాలి. 1951 నాటి రెండు దేశాల జనాభా లెక్కలను బట్టి భారతదేశంలో మూడున్నర కోట్లమంది ముస్లింలు వున్నారు, పాకిస్తాన్‌లో ఆరున్నర కోట్లమంది ముస్లింలున్నారు.*

Poor Students Book - Free Cost Education

1946 ఆగస్టు నాటికి ఇదంతా ఇంకా భవిష్యత్తు కిందే వుంది. భారతదేశం స్వాతంత్ర్యం వైపు ముందడుగు వేస్తోంది. కేబినెట్ మిషన్ ప్లాన్‌లో ఊహించినట్టు కాంగ్రెస్, ముస్లిం లీగ్ పార్టీలను రాజ్యాంగ నిర్ణయ సభలో కలిపి వుంచడం, ఆ రెండు పార్టీల సహకారంతో మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎలాగా అన్నదే సమస్య. వైస్‌రాయ్ వేవెల్ ఈ భిన్నాభిప్రాయాల మధ్య రాజీ కుదర్చడం, కేబినెట్ మిషన్ ఎదుర్కొన్న అనుమానాలను నివృత్తిచేయడం అనే అసాధ్యమైన కార్యక్రమాల్లో 1946లో దాదాపు సంవత్సరంపాటు తలమున్కలై వున్నారు. కేబినెట్ మిషన్ జులైలో ఇంగ్లండ్‌కు తిరిగి వెళ్లిపోయిన తరువాత ఆ సమస్యలు మరింత ఎక్కువయ్యాయి. ఈ లోగా కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక హక్కుల ముసాయిదాను తయారుచేసేందుకు ఒక నిపుణుల కమిటీని నియమిస్తూ, ముందస్తుగా సదస్సులను నిర్వహిస్తూ రాజ్యాంగ నిర్ణయ సభ కోసం తన సొంత ప్రణాళికతో ముందుకెళ్లింది.[23] వైస్‌రాయ్ ఆహ్వానం మీద కాంగ్రెస్ పార్టీ మధ్యంతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. నెహ్రూ దానికి నాయకుడిగా అంటే వైస్‌రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు ఉపాధ్యక్షుడిగా, డిఫాక్టో ప్రధాన మంత్రిగా వున్నారు. ముస్లిం లీగ్ మాత్రం ఇంకా రాజ్యాంగ నిర్ణయ సభను వ్యతిరేకిస్తూనే వుంది. మధ్యంతర ప్రభుత్వంలో చేరేందుకు ఆ పార్టీ ఒప్పుకోలేదు. అయితే ఆ తరువాత మనసు మార్చుకుని మధ్యంతర ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేయాలన్న ప్రకటిత లక్ష్యంతో అందులో చేరింది.

వేవెల్‌కు రెండు వైపుల నుంచీ ఎలాంటి సహకారమూ లభించలేదు. లభించి వుంటే భారతదేశంలో శాంతినీ, ఐక్యతను కాపాడేందుకు – మరీముఖ్యంగా రాజ్యాంగ నిర్ణయ సభను ఏర్పాటు చేసేందుకు వీలయ్యేది. ఒక దశలో మధ్యంతర ప్రభుత్వం రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం నిర్వహించాలని అనుకుంది కానీ ఆ తరువాత సదరు తొలి సమావేశాన్ని సెప్టెంబర్ చివర్లో లేదా అక్టోబర్ మొదట్లో నిర్వహించడం మంచిది కాదనీ; అది కాంగ్రెస్–ముస్లింలీగ్‌ల సయోధ్య పై ప్రభావం చూపుతుందనీ భావించింది. కాగా, చివరకు డిసెంబర్ 9న రాజ్యాంగ నిర్ణయ సభ జరుగుతుందని వేవెల్ నవంబర్ 20న ప్రకటించారు. ఆమేరకు ఎన్నికైన వారికి ఆహ్వానాలను పంపించారు.[24]

రాజ్యాంగ నిర్ణయ సభను బహిష్కరించాలన్న ముస్లిం లీగ్ నిర్ణయం ఇంకా అలాగే వుంది. అట్లీ ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చేందుకు చేసిన చివరి ప్రయత్నాలు

---

*23. నిపుణుల కమిటీ 1946 జులై, ఆగస్ట్ మాసాల్లో సమావేశమయింది. నెహ్రూ ఆ కమిటీకి చైర్మన్‌గా వున్నారు. ఈ కమిటీ గురించిన మరింత సమాచారం కొరకు ముఖ్యంగా 2వ, 3వ అధ్యాయాలు చూడండి.*

*24. ఒక దశలో రాజ్యాంగ నిర్ణయ సభ 1946 ఆగస్ట్‌లో ఏర్పాటవుతుందని ఆశించారు. చూ. 15 జూన్ 1946న వేవెల్ ప్రైవేట్ సెక్రటరీ జి.ఇ.బి. అబెల్‌కు బి.ఎన్. రావు రాసిన లేఖ– బి శివరావు 'ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్స్టిట్యూషన్ : సెలెక్ట్ డాక్యుమెంట్స్, I లో. ఆ తరువాత నెహ్రూ సెప్టెంబర్ మధ్యలో ప్రతినిధి సభ సమావేశానికి పిలుపునిచ్చారు. చూ. జిఇబి ఎబెల్, బిఎన్ రావు, 17–18 ఆగస్ట్ 1946, పైదానిలోనే. అప్పుడు అక్టోబర్ చివర్లో సమావేశం*

Poor Students Book - Free Cost Education

విఫలమయ్యాయి. నెహ్రూ, జిన్నా, బలదేవ్ సింగ్ (శిక్కుల ప్రతినిధి) ఐక్యత కోసం చివరి ప్రయత్నంగా డిసెంబర్ తొలిరోజుల్లో లండన్ వెళ్లినప్పటికీ లాభం లేకపోయింది. రాజ్యాంగ నిర్ణయ సభ తన మూడేళ్ల నిర్ణీత కృషిని డిసెంబర్ 9న ప్రారంభించినప్పుడు భారత దేశంలోని పది కోట్లమంది ముస్లింల ప్రతినిధులెవరూ హాజరుకాలేదు. ఇతర మతాల వారందరూ సభలో వున్నారు.[25]

బ్రిటిష్ ప్రభుత్వ అనుమతితోనే సమావేశమైన, దేశ జనాభాలో నాలుగో వంతుకు చర్చలలో ప్రాతినిధ్యంలేని రాజ్యాంగ నిర్ణయ సభ అనే చెదిరిన కల మీద నూతన భారతదేశ ఆవిర్భావం ఆధారపడి వుంది. అలాంటి సభకు విలువ, అధికారం వుంటాయా? అది భారతదేశం తరపున మాట్లాడగలదా, వ్యవహరించగలదా? అది సర్వసత్తాకమైనదేనా? కాదు అనే గాంధీ భావించారు 'ఎవరో సృష్టించిన దానిని' సర్వ సర్వసత్తాకమైనదిగా ప్రకటించడం వల్ల ఉపయోగంలేదు, అయినప్పటికీ అన్ని పార్టీలూ సభలో పాల్గొని అది పనిచేసేలా ప్రయత్నించాలి అన్నారు.[26] మౌలానా ఆజాద్, నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ (సభ రెండో సమావేశంలో దానికి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు) మాత్రం సభ కార్యకలాపాలకు కేబినెట్ మిషన్ ప్లాన్ కొన్ని పరిమితులు విధించిన విషయాన్ని గుర్తించినప్పటికీ రాజ్యాంగ నిర్ణయ సభకు అధికారాలు భారత ప్రజలవల్ల లభించాయి కాబట్టి అది సర్వసత్తాకమైనదనే భావించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ ఈ ప్రశ్నలన్నింటికీ తన నియమ నిబంధనలతో సమాధానమిచ్చింది. తనను తాను నియంత్రించుకునే అధికారాన్ని వర్తింపజేసుకుంటూ ఇలా తీర్మానించింది: 'రాజ్యాంగ నిర్ణయ సభలోని మొత్తం సభ్యులలో మూడింట రెండువంతుల మంది ఒక తీర్మానం ద్వారా ఆమోదిస్తే తప్ప, సభను రద్దు చేయడానికి వీలులేదు'.[27] రాజ్యాంగ నిర్ణయ సభ ప్రజలది. నెహ్రూ చెప్పినట్టు ఇప్పుడిక బ్రిటిష్ ప్రభుత్వం ఆ సభను రద్దు చేయాలంటే బలప్రయోగం ద్వారా మాత్రమే చేయాల్సి

---

*ఏర్పాటు చేయాలని అనుకున్నారు. చివరగా, ముస్లింలీగ్‌తో మరిన్ని సంప్రదింపులు జరిపేందుకు వీలుగా, మత సామరస్యం కొనసాగే విధంగా కేంద్ర సంవిధాన సభ సమావేశానికి తగిన సమయం వుండేందుకు 9 డిసెంబర్‌ను నిర్ణయించారు. చూ. జవహర్‌లాల్ నెహ్రూ బి.ఎన్.రావుకు రాసిన లేఖ 16 సెప్టెంబర్1946, ఇంకా వారి మధ్య 7, 8 సెప్టెంబర్ తేదీల్లో జరిగిన ఇతర ఉత్తర ప్రత్యుత్తరాలు; పైదానిలోనే.*

25. *పలువురు సిక్కు సభ్యులు కూడా ఒక దశలో ప్రతినిధి సభను బహిష్కరించారు. అయితే ఆగస్ట్‌లో కాంగ్రెస్ పార్టీ మీద తమ విశ్వాసాన్ని, ప్రతినిధి సభలో చేరాలన్న ఆకాంక్షని వ్యక్తం చేశారు.*
26. *జులై 22, 1946న లూయిస్ ఫిషర్‌కు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో. చూ. టెండుల్కర్, ఒపి. సిట్., వాల్యూమ్ VII, పే.189–90.*
27. *కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ, రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ అండ్ స్టాండింగ్ ఆర్డర్స్, రూల్ 7, అధ్యాయం 3. నెహ్రూ 1946 జులైలో ఈ సభ తన సొంత ఓటు ద్వారా రద్దవాలని సూచించారు. చూ. మినిట్స్ ఆఫ్ ఎక్స్‌పర్ట్ కమిటీ మీటింగ్, 20 జులై 1946; ప్రసాద్ పేపర్స్, 35–సి/47.*

Poor Students Book - Free Cost Education

వుంటుంది. 'మేము చీకటి లోయలోంచి నడిచాం. నిజమైన స్వాతంత్ర్యం కోసం అవసరమైతే మళ్లీ అదేదారిపడతాం' అన్నారు నెహ్రూ.[28]

ముస్లిం లీగ్ తన సభ్యులను రాజ్యాంగ నిర్ణయ సభకు వెళ్లమని చెబుతుందేమోనని నెహ్రూ తదితర నాయకులు డిసెంబర్ నెలంతా ఆశిస్తూనే వున్నారు. సభ లోపలా వెలుపలా కాంగ్రెస్ పార్టీ ఆ మేరకు తనవైఖరిని మార్చుకుంది లేదా తన విధానాలను సవరించుకుంది. ఆశించింది తక్కువే అయినా ఆ ప్రయత్నాలు ఫలించలేదు. 1947 జనవరి చివరిలో రాజ్యాంగ నిర్ణయ సభ రెండో సమావేశం నాటికి ముస్లిం లీగ్ ఇక సభకు తిరిగిరాదని తేలిపోయింది. సభ తనకు తానుగా ప్రాథమిక కార్యకలాపాలకు– అంటే లక్ష్యాల తీర్మానం రూపొందించడం, ప్రాథమిక హక్కుల ముసాయిదా రాయడాన్ని ప్రారంభించడం, ఒక సమాఖ్య వ్యవస్థను నెలకొల్పేందుకూ, సంస్థానాలతో సంప్రదింపులు మొదలుపెట్టేందుకూ కమిటీలను ఎన్నుకోవడం వంటి పనులకు మాత్రమే పరిమితం చేసుకుంది.

ఏప్రిల్ నెలాఖరులో సభ మూడోసారి సమావేశమయ్యేనాటికి దేశ విభజన వార్తలు వెల్లువెత్తుతున్నాయి.[29] ఈ కారణంగానే ప్రాథమిక సమాఖ్య నిబంధనల చర్చను సభ వాయిదావేసింది. రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీలు గత ఆరునెలలుగా చేస్తున్నట్టే మే నెలంతా కేబినెట్ మిషన్ ప్లాన్ పరిధిలో పనిచేస్తూనే వున్నాయి.[30] సభ ఇంకా కసరత్తు చేస్తూనే వుంది.

3 జూన్ 1947 నిర్ణయం తీసుకునే రోజు. మార్చి నుంచీ వైస్‌రాయ్‌గా వున్న లార్డ్ మౌంట్ బాటన్ భారత ఉపఖండంలో రెండు స్వతంత్ర రాజ్యాలను అంటే భారత, పాకిస్థాన్‌ల ఉనికిని 15 ఆగస్ట్ (1947)న ఇంగ్లాండ్ గుర్తిస్తుందని ప్రకటించారు.[31] భారతదేశమూ, జిన్నా నేతృత్వంలో భారతదేశంలోవున్న సగం ముస్లిం జనాభా రెండు విభిన్న మార్గాల్లో ప్రయాణం సాగిస్తాయి. బ్రిటిష్ పార్లమెంటులో ఆమోదించబడిన ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ 15 ఆగస్ట్ 1947న అమలులోకి వచ్చింది. రాజ్యాంగ

---

*28. ఢిల్లీలో 5 జనవరి 1947న జరిగిన ఎఐసిసి సమావేశంలో నెహ్రూ. –ఎ.సి.బెనర్జీ, కాన్‌స్టిట్యూషనల్ డాక్యుమెంట్స్, పే.284–మరియు ప్రతినిధుల సభలో; సిఎడి I, 6, 70.*

*29. గ్వాలియర్‌లో ఏప్రిల్ 19న అఖిల భారత రాష్ట్రాల ప్రజా సదస్సులో నెహ్రూ 'పంజాబ్, బెంగాల్ రాష్ట్రాలు విభజించబడతాయని' చెప్పారు. చూ. హిందుస్థాన్ టైమ్స్, 20 ఏప్రిల్ 1947.*

*30. 21 ఏప్రిల్ 1947న సలహామండలి సమావేశంలో వల్లభ్‌భాయ్ పటేల్ సభ కేబినెట్ మిషన్ ప్లాన్ ప్రాతిపదికన నడవాలనీ, వాళ్లు (ముస్లిం లీగ్) తిరిగి రావడాన్ని ఆటంకపరిచే ఏ నిర్ణయమూ తీసుకోవద్దనీ చెప్పారు. బి.శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్, II లోని మీటింగ్ ప్రొసీడింగ్స్ నుంచి.*

*31. చాలా కాలం అనిశ్చితంగా వున్న భారత దేశం నుంచి బ్రిటన్ వైదొలిగే తేదీని జూన్ 1948గా పేర్కొంటూ ప్రధాన మంత్రి అట్లీ 20 ఫిబ్రవరి 1947న లండన్‌లో ఒక సమావేశంలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు. అయితే, లార్డ్ మౌంట్ బాటన్ అంతకంటే ముందే వైదొలగడం మంచిదని బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఒప్పించారు.*

Poor Students Book - Free Cost Education

నిర్ణయ సభకు అది ఆవిర్భవించిన నాటినుంచీ చట్టబద్ధమైన హోదా కల్పించడం జరిగింది.[32] కేబినెట్ మిషన్ ప్లాన్ కాలగర్భంలో కలిసిపోయింది. స్వతంత్ర భారత రాజ్యాంగ ముసాయిదా రూపకల్పనకు రాజ్యాంగ నిర్ణయ సభ సిద్ధమయింది.[33]

# భారతదేశం సూక్ష్మరూపంలో

## 1. ప్రతినిధిసభ, కాంగ్రెస్, దేశం

రాజ్యాంగ నిర్ణయ సభ ప్రధానంగా ఒకే పార్టీ వున్న దేశంలో ఒకే పార్టీకి చెందిన వ్యవస్థగా వుండింది. రాజ్యాంగ నిర్ణయ సభ అంటే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటే భారతదేశం.[34] ఈ పటిష్టమైన త్రికోణాన్ని పూర్తి చేసిన మరో అంశం ప్రభుత్వం (అంటే ప్రాంతీయంగా, జాతీయంగా రెండు రకాలుగా ఎన్నికైన ప్రభుత్వ యంత్రాంగాలు) కాంగ్రెస్ అంటే ప్రభుత్వం కూడా. రాజ్యాంగ నిర్ణయ సభ, కాంగ్రెస్, ప్రభుత్వం... త్రికోణంలో మూడు కోణాలైన వీటికి ప్రత్యేక అస్తిత్వాలున్నాయి. అయితే ఉమ్మడి సభ్యత్వంతో (ఒకనేత కాంగ్రెస్ పార్టీలో, సభలో, ప్రభుత్వంలో– మూడింటిలో లేదా రెండింటిలో సభ్యత్వం కలిగి వుండటం) కలగలిపి వున్న ఈ స్వరూపం భారతదేశానికి సముచితమైనదిగా భావించారు.

---

*32. ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ ప్రకారం 'కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ (లెజిస్లేటివ్) ది డొమినియన్ పార్లమెంట్'గా మారింది. అందువల్ల ప్రతినిధి సభ ఒకసారి శాసనాధికార సంఘం (కాన్‌స్టిట్యుయెంట్ బాడీ)గా, ఒకసారి జాతీయ శాసన నిర్మాణ వర్గం (నేషనల్ లెజిస్లేచర్)గా ఆయా కాలాల్లో మారింది. 1945లో ప్రాదేశిక శాసన సభల ఎన్నిక జరిగినప్పుడే కేంద్ర శాసన మండలి కూడా ఎన్నుకోబడింది. 1945 ఆగస్టునుంచి అది పనిచేయడం ఆగిపోయింది. కొత్త రాజ్యాంగం పూర్తయ్యేంత వరకు భారత ప్రభుత్వానికి 1935 చట్టమే ప్రాతిపదికగా వుంటుందని ఐ.ఐ. యాక్ట్ కూడా పేర్కొంది. ఇతర విషయాలతో పాటు 1935 చట్టం భారత దేశంలోని పార్లమెంటరీ వ్యవస్థకు ఉపయోగపడింది.*

*33. ప్రతినిధి సభ జులైలో సమావేశమయింది. జూన్ 3 నాటి ప్రణాళిక ప్రకారం విభజన నేపథ్యంలో, స్వాతంత్ర్య దినం ముందుకు జరిగిన నేపథ్యంలో రాజ్యాంగ రూపకల్పన అప్పటికే ప్రారంభమయింది.*

*34. దేశ విభజన తరువాత భారతదేశంలో వుండిపోయిన ముస్లింలలో కొందరు కాంగ్రెస్ సభ్యులు, మద్దతుదార్లు. అంతకు ముందు ముస్లిం లీగ్ సభ్యులుగా వున్నవాళ్లు తమలో తాము విడిపోయారు, వాళ్లకి సరైన రాజకీయ సంస్థ లేకుండా పోయింది, ముస్లిం లీగ్ పేరు భారత దేశంలో అనుమానంగా చూడబడుతుంటే, పాకిస్థాన్‌లో అదొక వాస్తవికత. ముస్లిం లీగ్ భారత దేశంలో ప్రజలను ప్రేరేపించే శక్తిని కోల్పోయింది. ముస్లిం హక్కుల విషయంలో కాకుండా కొందరు లీగ్ సభ్యులు కాంగ్రెస్ విధానాలపై పోరాడారు. విభజన తరువాత చాలామంది కాంగ్రెస్ పక్షం వహించారు. అయితే ఇప్పటికీ అనేకమంది ముస్లింలు హిందూ ఆధిపత్యం పట్ల భయపడుతుంటారు. వాళ్లిప్పుడు తమ ప్రయోజనాలను రక్షించుకునేందుకు నెహ్రూ పటేల్, కాంగ్రెస్ నాయకత్వం వైపు తిరిగారు.*

Poor Students Book - Free Cost Education

ఇతర దేశాల్లో ఏక పార్టీ వ్యవస్థల గురించిన అవగాహన వున్నవాళ్లెవరైనా భారత దేశంలో కాంగ్రెస్ పార్టీ మొండిగా, సంకుచిత ధోరణితో వుంటుందనీ, దాని బలమైన నాయకత్వం అసమ్మతిని అణిచివేస్తుంటుందనీ, విధానాలూ, నిర్ణయాలూ కొద్ది మంది చేతుల్లోనే కేంద్రీకృతమై వుంటాయనీ భావించవచ్చు. కానీ భారతదేశంలో పరిస్థితి అందుకు పూర్తి విరుద్ధం. సంవిధాన సభలోనూ, బయటా వున్న కాంగ్రెస్ పార్టీ సభ్యుల్లో విభిన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ దృక్పథాలుంటాయి. వాటిలో ప్రతికూలమైనవి మొదలుకుని విప్లవాత్మకమైనవి కూడా వుంటాయి. తమతమ భావాలను వ్యక్తీకరించడానికి వాళ్లు ఏమాత్రం వెనుకాడరు. రాజ్యాంగ నిర్ణయ సభలోని నాయకులు కాంగ్రెస్ పార్టీలోనూ, యూనియన్ ప్రభుత్వంలో కీలక పాత్రను పోషించిన జాతీయ నేతలు. వారికి అపరిమిత అధికారాలుండేవి. అయినప్పటికీ సభలో నిర్ణయాలు మాత్రం ప్రజాస్వామిక పద్ధతిలోనే జరిగేవి. భారత రాజ్యాంగం కొద్ది మంది అవసరాలను కాకుండా అశేష ప్రజల సంకల్పాన్ని ప్రతిబింబించింది.

డిసెంబర్ 1945లో జరిగిన ప్రొవిన్షియల్ శాసనసభల ఎన్నికలూ, దేశ విభజన కారణంగా రాజ్యాంగ నిర్ణయ సభలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీ సమకూరింది. రాజ్యాంగ నిర్ణయ సభలో లభించే స్థానాలు కీలకం అవుతాయన్న ఉద్దేశంతో 1945లో కాంగ్రెస్, ముస్లిం లీగ్ రెండు పార్టీలూ పోటా పోటీగా ప్రచారం చేశాయి. మునుముందు సంప్రదింపుల్లో ఎక్కువ సభ్యులతో, సాధ్యమైనంత ఎక్కువ బలాన్ని పుంజుకుని పైచేయి సాధించాలని అవి ప్రయత్నించాయి. ఆ ఎన్నికల్లో ముస్లింలీగ్‌కు అన్ని ప్రావిన్సులలో అత్యధిక ముస్లిం సీట్లు, కొన్ని ప్రావిన్సులలో మొత్తం ముస్లిం సీట్లు లభించాయి. ప్రొవిన్షియల్‌శాసన సభల్లో మొత్తం 1,585 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ 925 స్థానాలను అంటే 58 శాతం ఓట్లను సొంతం చేసుకుంది. ముస్లిమేతర సీట్లలో కాంగ్రెస్ పార్టీ 85 శాతం సీట్లను గెలుచుకుంది. కేబినెట్ మిషన్ ప్లాన్‌లోని[35] పరోక్ష ఎన్నికల పథకం వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ ప్రాదేశిక శాసన సభలను ప్రతిబింబించింది. 1946 జులైలో జరిగిన ఎన్నికలలో ముస్లిం లీగ్ సభ్యులు ముస్లింలకు కేటాయించిన సీట్లలో ఏడింటిని తప్ప మిగతా అన్ని స్థానాలనూ గెలుచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ 212 కు గాను మొత్తం 203 జనరల్ సీట్లను గెలుచుకుంది. (ఇందులో సిక్కు, ముస్లిం తప్ప ఇతర అన్ని వర్గాలూ వున్నాయి). వీటికి తోడు ప్రొవిన్షియల్ శాసన సభలు నలుగురు ముస్లిం, ఒక సిక్కు సభ్యులను ఎన్నుకున్నాయి. దీంతో మే 16 ప్రణాళిక ప్రకారం ప్రావిన్సులకు కేటాయించిన 296 స్థానాలకు గాను కాంగ్రెస్‌కు మొత్తం 208 సీట్లు లభించినట్టయింది. మిగిలిన 16 స్థానాలూ చిన్న చిన్న గ్రూపులకు వెళ్లాయి.[36] ఆవిధంగా కాంగ్రెస్ పార్టీ రాజ్యాంగ నిర్ణయ సభలో

---

*35. పైన పేజీలు 8-9లను, అనుబంధం I ని చూడండి.*

*36. ఈ గ్రూపులు: అకాలీ సిక్కులు, యూనియనిస్టులు- ఈ రెండూ పంజాబీ పార్టీలే. వాటికి చెరో మూడు సీట్లున్నాయి; కమ్యూనిస్టులకూ, షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్ (డా.అంబేద్కర్) పార్టీలకు చెరో సీటు వున్నాయి. ఎనిమిది మంది స్వతంత్ర సభ్యులున్నారు.*

Poor Students Book - Free Cost Education

69 శాతం మెజారిటీని సొంతం చేసుకుంది. దేశ విభజన తరువాత ముస్లిం లీగ్ సభ్యుల సంఖ్య ఇరవై ఎనిమిదికి పడిపోవడంతో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ 82 శాతానికి పెరిగింది.[37]

ఈ సంఖ్యాబలానికి తోడు కాంగ్రెస్ పార్టీకి సీనియర్ సభ్యుల కీర్తిప్రతిష్టలు కూడా తోడయ్యాయి. రాజ్యాంగ నిర్ణయ సభలో తాజా లేదా మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆరుగురు, ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పధ్నాలుగు మంది సభ్యులుగా వున్నారు. 1949లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీలోని 18 మందిలో సభ్యుల్లో 14 మంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులుగా వున్నారు. వీరిలో జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, మౌలానా ఆజాద్, రాజేంద్ర ప్రసాద్ వంటి కాంగ్రెస్ అగ్రనేతలున్నారు.

1946 జులైలో జరిగిన ఎన్నికల ఫలితంగా రాజ్యాంగ నిర్ణయ సభలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఆవిర్భవించినప్పటికీ పార్టీ విధానం ప్రకారం సభ సభ్యులు యావత్ దేశానికి ప్రాతినిధ్యం వహించారు. సామాజికంగా, సైద్ధాంతికంగా కాంగ్రెస్ పార్టీ విభిన్నంగా వుండాలన్న; వివిధ అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ప్రతినిధులు, వివిధ దృక్పథాలు సభలో కనిపించాలన్న అలిఖిత, తిరుగులేని విధానాన్ని పార్టీ అనుసరించడం వల్లనే ఇది సాధ్యమయింది. కేవలం నియోజకవర్గ ప్రక్రియ మాత్రమే ప్రాతినిధ్య సంస్థను సృష్టించగలిగేది కాదు. ఎందుకంటే అది 1935 చట్టం లోని ఆరో షెడ్యూల్ పేర్కొన్న పరిమిత వోటుహక్కు మీద ఆధారపడివుంది. ఆ చట్టం రైతులకూ, అత్యధిక చిన్న తరహా దుకాణదార్లకూ, వర్తకులకూ ఇంకా మరెంతో మందికి ఓటు హక్కును కల్పించలేదు. పన్నులు, ఆస్తి, విద్యార్హతల పేరిట వారిని ఓటు హక్కుకు దూరంగా వుంచింది. 1946 ప్రారంభంలో జరిగిన ప్రాదేశిక శాసన సభల ఎన్నికలలో అక్కడి మొత్తం వయోజన జనాభాలో కేవలం 28.5 శాతం మంది మాత్రమే ఓటు వేయగలిగారు.[38] అయితే,

---

*37. గత సంస్థానాలకు చెందిన ప్రతినిధులు చివరకు కాంగ్రెస్ పార్టీ మెజారిటీని పెంచేందుకే దోహదపడ్డారు.*

*38. విపి మీనన్ నుండి గిల్‌క్రిస్ట్ (సెక్రటరీ ఆఫ్ స్టేట్స్ ఆఫీస్) కు వచ్చిన రిఫార్మ్స్ టెలిగ్రామ్ 2189 జి. రిఫార్మ్స్ ఆఫీస్ ఫైల్ 94/4/45–ఆర్, ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్ (ఐఎన్ఎ). వయోజన జనాభా అంటే 20 సంవత్సరాల వయసు దాటినవాళ్లు. ఈ రచయిత సొంత లెక్కల ప్రకారం ఈ సంఖ్య దాదాపు 28 శాతం వరకు వుంటుంది. ఇది ఒక సగటు అంకె. ఓటు హక్కు వున్నవాళ్లతో వయోజన జనాభా నిష్పత్తి సింధ్‌లో 43.5 శాతం మొదలుకుని బీహార్‌లో 14.8 శాతం వరకూ వుంటుంది. అదే ఫైలు. ఆర్థికంగా, 1935 చట్టం ప్రకారం సామాజికంగా వెనుకబడిన వారు ఓటు తదితర హక్కులను కోల్పోయారు. ఉదాహరణకి ఈ రచయిత లెక్కల ప్రకారం మద్రాస్‌లో 10 శాతం షెడ్యూల్డ్ కులాల వయోజనులు ఓటు హక్కు కలిగివున్నారు. అదే యునైటెడ్ ప్రావిన్సులలో కేవలం 2.5 శాతం మందికే ఓటు హక్కు వుంది. యునైటెడ్ ప్రావిన్సులో ఈ నిష్పత్తి సాధారణంగా 25 శాతం వరకు వుంటుంది. 1946 జనవరి నుంచి మార్చ్ వరకు జరిగిన ప్రాదేశిక శాసనసభల ఎన్నికల ఓటర్ల జాబితా 1941 ప్రాతిపదికన తయారైంది. 1945లో తాజాగా సవరించారు. 1941నాటి ఓటర్ల జాబితాలో లేని వ్యక్తులు 1945 నాటికి అర్హత లభించి వుంటే ఓటర్లుగా నమోదు చేసుకోడానికి వారినుంచి దరఖాస్తులు స్వీకరించారు. మరింత సమాచారం కొరకు చూ. రిఫార్మ్స్ ఆఫీస్ ఫైల్ 101/45–ఆర్–పార్ట్ I; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్ పార్టీ, దాని అభ్యర్థులు విశాల సైద్ధాంతిక దృక్పథాన్ని కలిగివుండటం వల్ల శాసన సభలకు ఎన్నికైన వాళ్లు ఓటర్లకూ, ఓటర్లు కాని వాళ్లకూ సంబంధించిన విభిన్న దృక్పథాలకు ప్రతినిధ్యం వహించగలిగారు.

కాంగ్రెస్ నాయకులు తమ పార్టీ దేశం పక్షాన మాట్లాడాలని ఎప్పటినుంచో ఆకాంక్షిస్తున్నారు. నెహ్రూ 1939లో ఇలా రాశారు:

"కాంగ్రెస్‌లో అంతర్గతంగా అనేక గ్రూపులున్నాయి. వాటి దృక్పథాల్లో, సిద్ధాంతాల్లో అనేక వైరుధ్యాలున్నాయి. కాంగ్రెస్ పార్టీ యావద్దేశానికి అద్దం పట్టాలంటే ఇది అనివార్యమూ, సహజమూ కూడా."[39]

రెండో ప్రపంచ యుద్ధ కాలంలో కాంగ్రెస్ పార్టీ పునాది మరింత విస్తృతమయింది. జాతీయోద్యమంలో విభిన్న శక్తులను కలుపుకుపోవాల్సిరావడం వల్ల కాంగ్రెస్ అంతకంతకూ జాతీయ ఐక్యసంఘటన స్వభావాన్ని సంతరించుకుంది. యుద్ధానంతర కాలంలో కూడా ఇదే పద్ధతిని అనుసరించాలంటే దేశంలోని నూతన క్రియాశీలతకు ప్రాతినిధ్యం వహించే సమర్థులైన వ్యక్తులను తప్పనిసరిగా ముందుకు తీసుకురావాల్సి వుంటుంది.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీలు ఈ పనిని 1945 సెప్టెంబర్-నవంబర్ మధ్య చేపట్టాయి. ఈ బాధ్యత ప్రధానంగా ప్రొవిన్షియల్ కాంగ్రెస్‌ల మీద పడింది. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసిసి) ఏర్పాటు చేసిన కేంద్ర ఎన్నికల కమిటీ జోక్యం పెద్దగా లేకుండా అవి ప్రొవిన్షియల్ శాసన సభలకు అభ్యర్థులను ఎంపిక చేశాయి.[40]

అభ్యర్థులకు తప్పనిసరిగా ఉండాల్సిన ప్రాథమిక అర్హతలలో ఒకటి అతను భారత స్వాతంత్ర్యోద్యమంలో క్రియాశీలంగా పనిచేసివుండటం. ఈ అర్హతే పరిణిత సామర్థ్యం, స్థిర సంకల్పం కలిగిన వ్యక్తుల బృందాన్ని తయారుచేసింది. రెండు కారణాల రీత్యా ఆ వ్యక్తుల దృక్పథాలు విభిన్నంగా వుండేవి: ఒకటి ఇంతకు ముందే చెప్పుకున్నట్టు కాంగ్రెస్ పార్టీ సదా వైవిధ్యాన్ని కోరుకోవడం. రెండు ఈ అర్హత పార్టీ మనుగడకు ఆటంకం కాకపోవడం. అదేవిధంగా అభ్యర్థుల ఎంపికలో కేంద్ర మార్గదర్శకత్వం లేకపోతే సైద్ధాంతిక ఏకత్వం సాధ్యం కాదు.

ప్రొవిన్షియల్ శాసన సభలద్వారా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులను ఎన్నుకునే సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధిష్ఠానం చాలావరకు ఇదే విధానాన్ని అంటే

---

*39. జవహర్ లాల్ నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా, పే.139.*

*40. ఏఐసిసి తాలూకు ఎన్నికల సంఘం సెంట్రల్ అసెంబ్లీకి అభ్యర్థులను ఎంపికకు చేయడానికి సంబంధించినది. అందులో ఆజాద్, పటేల్, రాజేంద్రప్రసాద్, అసఫ్ అలీ, పట్టాభి సీతారామయ్య, శంకర్రావు దేవ్, యునైటెడ్ ప్రావిన్సులకు చెందిన పండిత్ పంత్‌లు సభ్యులు. జాతీయస్థాయి హోదా కలిగిన ఒక కాంగ్రెస్‌వాది రాజేంద్ర ప్రసాద్‌కు ఇలా రాశారు: 'ప్రొవిన్షియల్ సీట్ల ఎంపికలు తప్పనిసరిగా ప్రొవిన్షియల్ బోర్డులు చేయాలి'; మా తరఫు జోక్యం 'చాలా అరుదు'. లేఖ తేది 15 నవంబర్ 1945; ప్రసాద్ పత్రాలు, ఫైల్ 14- పే/45-6.*

Poor Students Book - Free Cost Education

ప్రొవిన్షియల్ యంత్రాంగమే స్వయంగా తన సొంత సభ్యులను ఎన్నుకోవాలి అనే విధానాన్ని అనుసరించింది. దీనివల్ల ప్రొవిన్షియల్ శాసనసభల్లో అప్పటికే వున్న వైవిధ్యం కొనసాగడమే కాకుండా ఒకవిధంగా మరింత మెరుగుపడింది. రాజ్యాంగ నిర్ణయ సభ యూనియన్ ప్రభుత్వానికీ, ప్రావిన్సులకూ మధ్య అధికారాల పంపిణీని నిర్ధారించడం, ప్రావిన్సుల హక్కులను పరిగణనలోకి తీసుకోవడం చేస్తుంది కాబట్టి ప్రతి ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ తన ప్రయోజనాలను నెరవేర్చుకునేందుకు వీలుగా సంవిధాన సభలో తన ప్రతినిధి బృందం లేదా తన సభ్యుల సంఖ్య వీలైనంత ఎక్కువగా వుండేలా చూసుకుంది. ఈ ముందు జాగ్రత్త రాజ్యాంగ నిర్ణయ సభ చర్చను మరింత విశాలమయ్యేట్టు, రాజ్యాంగంలోని ఫెడరల్ నిబంధనలు చిరకాలం వుండేట్టు చేసింది.

అయితే, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం – అసాధారణ సామర్థ్యం కలిగిన వ్యక్తులకు రాజ్యాంగ నిర్ణయ సభలో చోటు లభించేలా, అలాగే అల్పసంఖ్యాక వర్గాలవారికి న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా – ప్రొవిన్షియల్ కాంగ్రెస్‌లలో జోక్యం చేసుకుంటూ, విధానపరంగా పైన పేర్కొన్న సాధారణ నియమానికి కొన్ని మినహాయింపులను నిర్దేశించింది. కేబినెట్ మిషన్ ప్లాన్ రాజ్యాంగ నిర్ణయ సభలో కేవలం ముస్లిం, సిక్కు సీట్లకు మాత్రమే హామీనిచ్చింది. మిగతా అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు అందులో లేవు. కానీ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం చొరవ వల్లనే రాజ్యాంగ నిర్ణయ సభలో పార్శీ, ఆంగ్లో ఇండియన్, భారతీయ క్రైస్తవ, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల సభ్యులు, చివరికి మహిళలు కూడా జనరల్ కేటగిరీలో సభ్యులు కాగలిగారు. 1946 జులై 11–22 తేదీల మధ్య రాజ్యాంగ నిర్ణయ సభ ఎన్నికలు జరపాలని నిశ్చయించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అదే నెల మొదటి నుంచే ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీలకు అభ్యర్థుల ఎంపిక విషయమై నిర్దేశాలను జారీచేయడం ప్రారంభించింది. 1946 జులై 6న విస్పష్టమైన సిఫారసులతో కీలక సమాచారాన్ని పంపించింది. ఉదాహరణకి ఆ సిఫారసుల్లో యునైటెడ్ ప్రొవిన్సెస్‌కు చెందిన పీసీసీ తన కోటా కింద ప్రొవిన్షియల్ అసెంబ్లీకి ఎన్నుకోవలసిన అభ్యర్థుల జాబితాలో నెహ్రూ, పండిత్ పంత్, ఆచార్య కృపలానీ, సర్ తేజ్ బహదూర్ సప్రూ, హెచ్‌ఎన్ కుంజ్రూలను చేర్చాలన్న ఆదేశం కూడా వుంది.[41] అదేవిధంగా బీహార్ పిసిసి ఇతరులతో పాటు సరోజినీ నాయుడు, రాజేంద్ర ప్రసాద్, జయప్రకాష్ నారాయణ్‌లను నామినేట్ చేయాలని వుంది. మద్రాస్ పిసిసికి పట్టాభి సీతారామయ్య, రాజగోపాలాచారి, ఎకె అయ్యర్, ఎన్‌జి అయ్యంగార్, కె. సంతానం, బి.శివరావులను కేటాయించింది.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిఫారసుల్లో మద్రాస్ పిసిసి ఇద్దరు క్రైస్తవులను, బీహార్ పిసిసి ఒక క్రైస్తవుణ్ని నామినేట్ చేయాలని కూడా వుంది. బీహార్, ఒరిస్సా, అస్సాం

---

*41. హిందూస్థాన్ టైమ్స్, 7 జులై 1946 చూడండి. ఆ నెల ఎన్నికల కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం కోసం ఈ వార్తాపత్రికను చూడండి.*

**Poor Students Book - Free Cost Education**

ఒక్కొక్క ఆదివాసీని కచ్చితంగా నామినేట్ చేయాలని, మిగతా ప్రావిన్సులు తమ తమ ప్రావిన్సులలోని అల్పసంఖ్యాక వర్గాల సభ్యత్వానికి తగిన నిష్పత్తిలో షెడ్యూల్డ్ కులాల వారిని నామినేట్ చేయాలని సూచించింది. అనేకమంది మహిళలను కూడా నామినేట్ చేయాలంటూ సిఫారసు చేసింది. వారిలో హంస మెహతా, రాజకుమారి అమృత్ కౌర్ వంటివారు వున్నారు.[42] అత్యధిక ప్రావిన్షియల్ అసెంబ్లీల్లో కాంగ్రెస్‌దే మెజారిటీ కాబట్టి అధిష్ఠానం సూచించిన వారు ఎన్నుకోబడడం కచ్చితంగా జరిగేది. అధిష్ఠానం పేర్కొన్న ఈ పేర్లు మినహా మిగతా వారిని తమ ఇష్టప్రకారం ఎన్నుకునే స్వేచ్ఛ పిసిసిలకు ఎలాగూ వుండేది. అయితే అప్పటికవి లెజిస్లేచర్ కోసం అభ్యర్థుల జాబితాను రూపొందించలేదు. ఉదాహరణకు బీహార్‌లోని ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీకి రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షులుగా, ఎంపిక కమిటీ నాయకుడిగా వున్నారు. అయినా కమిటీ సూచించిన అనేకమంది అభ్యర్థులను లెజిస్లేచర్ ఎన్నుకోలేదు. పండిత్ పంత్ ప్రధాన మంత్రిగా, పిసిసి అధ్యక్షుడిగా, ఎంపిక కమిటీ నేతగా వున్న యునైటెడ్ ప్రావిన్సులలో తన కోటాకింద సంవిధాన సభలో 47 జనరల్ సీట్లు మాత్రమే వున్నప్పటికీ 156 మందిని నామినేట్ చేశారు.[43]

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిఫారసు చేసిన వ్యక్తులలో నెహ్రూ, పంత్, రాజగోపాలాచారి వంటి కాంగ్రెస్ అగ్రనేతలున్నారు. అయితే, డజనుకు పైగా కాంగ్రెస్ పార్టీకి చెందనివాళ్లు కూడా వున్నారు. అలాంటి వారిని ఎన్నుకోవడం అంటే పరిపాలన, న్యాయం, రాజ్యాంగం మొదలైన రంగాలలోని మేధస్సునీ, జాతీయ వ్యవహారాలలోని అనుభవాన్నీ రాజ్యాంగ నిర్ణయ సభకు అందుబాటులో వుండేట్టు చూడటమే నని వర్కింగ్ కమిటీ భావించింది. ఆవిధంగా ఎన్నుకోబడ్డవారిలో ఎ.కె.అయ్యర్, హెచ్.ఎన్.కుంజ్రు, ఎన్.జి.అయ్యంగార్, డా.బి.ఆర్.అంబేద్కర్,[44] కె.సంతానం, యం.ఆర్.జయకర్,

---

*42. ఓ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సర్క్యులర్ ద్వారా ప్రావిన్షియల్ ప్రధాన మంత్రులకు నిర్దిష్టమైన మహిళా అభ్యర్థుల గురించిన సూచనలు జారీచేయడం జరిగింది. 4 జులై 1946 నాటి హిందూ స్థాన్ టైమ్స్ చూడండి. పీసీసీలు, వాటి ఎన్నికల కమిటీలు ఎంపిక చేసిన అభ్యర్థులు 'రాజ్యాంగ నిర్ణయ సభ చేయబోయే పనికి ఉపయోగపడేలా వుండాలి' అని కూడా సర్క్యులర్‌లో పేర్కొనడం జరిగింది.*

*43. పైదానిలోనే.*

*44. నిజానికి డా.అంబేద్కర్ మొదట రాజ్యాంగ నిర్ణయ సభకు షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. కానీ బెంగాల్ విభజన వల్ల ఆ సీటును కోల్పోయారు. కాంగ్రెస్ అధిష్ఠానం కోరిక మేరకు బొంబాయి కాంగ్రెస్ ఆయనను తిరిగి ఎన్నుకుంది. రాజేంద్ర ప్రసాద్ బొంబాయి ప్రధాన మంత్రి బి.జి. ఖేర్‌కు 30 జూన్ 1947న రాసిన లేఖ చూడండి. ప్రసాద్ పత్రాలు. ఆ తరువాత సభ జీవితకాలంలో అధిష్ఠానం అప్పుడప్పుడూ పీసీసీలను ఓ కాబినెట్ మంత్రికి సభలో స్థానం కల్పించాలని ఆదేశిస్తూ వుంది. సభలో సభ్యుడు కాకుండా, మంత్రివర్గంలో అతని స్థానాన్ని నిలపాల్సిన అవసరం వున్న వ్యక్తుల విషయంలో ఇలా చేయడం జరిగేది.*

Poor Students Book - Free Cost Education

సచ్చిదానంద సిన్హా, కాంగ్రెస్ అంటే పడని కె.ఎం.మున్షీ వంటి వారు వున్నారు.[45] ఈవిధంగా ప్రతిపాదించబడిన వారిలో ప్రఖ్యాత రాజనీతిజ్ఞుడు సర్ తేజ్ బహదూర్ సప్రూ కూడా వున్నారు కానీ, అనారోగ్య కారణాలరీత్యా ఆయన అందుకు నిరాకరించారు. అయినప్పటికీ ఆయన ప్రభావం రాజ్యాంగ నిర్ణయ సభమీద ఎంతో వున్నట్లు తెలుస్తోంది.[46]

కాంగ్రెస్ పార్టీ విధానం మూలంగా అల్పసంఖ్యాక వర్గాల వారు తమ సభ్యులను తామే ఎన్నుకుంటూ రాజ్యాంగ నిర్ణయ సభలో పూర్తిస్థాయి ప్రాతినిధ్యాన్ని పొందగలిగారు. భారత క్రైస్తవులకు రాజ్యాంగ నిర్ణయ సభలో ఏడుగురు ప్రతినిధులు వుండేవారు. ఇంకా ఆంగ్లో ఇండియన్లకు ముగ్గురు (వీరిని ఆ సామాజిక వర్గానికి చెందిన జాతీయ నాయకులు ఎంపికచేశారు), పార్శీలకు ముగ్గురు (వీరు కూడా అదే పద్ధతిలో ఎంపికచేయబడ్డారు) చొప్పున సభ్యులుండేవారు. ఇదేపద్ధతిలో ఇతరులకు కూడా సభలో ప్రాతినిధ్యం లభించింది. దేశ విభజన తరువాత రాజ్యాంగ నిర్ణయ సభలో సంస్థానాలు మినహా, మిగతా ప్రాతినిధ్యం ఏవిధంగా వుండాలన్న సమస్య పరిష్కారమైపోయింది. ప్రావిన్సులకు కేటాయించిన 235 సీట్లలో అల్పసంఖ్యాక వర్గాల వారికి 88 సీట్లు అంటే ప్రొవిన్షియల్ సభ్యత్వంలో 37 శాతం మేరకు లభించాయి.[47] దీనికి తోడు ఇంతకు ముందే వివరించినట్టు కాంగ్రెసేతర 'నిపుణు'లను సభలో చేర్చుకోవడం వల్లా, స్వయంగా కాంగ్రెస్ పార్టీలోని వైవిధ్య

---

*45. ఏం జరిగింది అనే దానికి సంబంధించిన ఒక అభిప్రాయాన్ని మద్రాసు నుంచి వెలువడే ది హిందూ దినపత్రికకు చెందిన ప్రముఖ పత్రికా విలేఖరీ, సంవిధాన సభ సభ్యుడూ అయిన బి. శివరావు చెప్పారు. ఆయన చాలాకాలంగా ప్రభుత్వ వ్యవహారాలలో వున్న వ్యక్తి. 1946 జూన్‌లో తాను పదిహేను మంది సుప్రసిద్ధ భారతీయులతో కూడిన జాబితాను గాంధీకి ఇచ్చాననీ, అందులో తన పేరు కూడా వుందనీ, అందరినీ సభకు ఎన్నుకోవాలని తాను సూచించాననీ శివరావు ఈ రచయితకు చెప్పారు. ఆ ఆలోచనతో గాంధీ ఏకీభవించి ఆ పేర్లను నెహ్రూ, పటేల్‌లకు పంపించారు. వారు ఆ జాబితాలోని వ్యక్తులనందరినీ అభ్యర్థులుగా వుండేట్టు ఏర్పాటు చేశారు.*

*46. ఈ అంశంపై 10 జనవరి 1947న యం.ఆర్.జయకర్ సప్రూకు రాసిన లేఖను చూడండి. లేఖ నెం.జె.199, సప్రూ పత్రాలు. సప్రూ గురించి మరింత సమాచారం కోసం ప్రత్యేకంగా 3వ అధ్యాయం చూడండి.*

*47. అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం ఇలా వుంది: నేపాలీలు ఒకరు (బెంగాల్ నుంచి ఎన్నికయ్యారు), సిక్కులు ఐదుగురు (కేబినెట్ మిషన్ ప్లాన్‌లో పొందుపరిచిన వారికంటే ఒకరు ఎక్కువ), పార్శీలు ముగ్గురు, క్రైస్తవులు ఏడుగురు, ఆంగ్లో ఇండియన్‌లు ముగ్గురు, వెనుకబడిన ఆదివాసీలు ఐదుగురు, ముస్లింలు 31 మంది (మిషన్ ప్లాన్‌లో పేర్కొన్న సంఖ్యకంటే ముగ్గురు ఎక్కువ), షెడ్యూల్డ్ కులాల వారు 33 మంది. 1946 డిసెంబర్‌లో మొదటి సమావేశమప్పుడు సభలో సభ్యుల మిశ్రమం ఏవిధంగా వుందో సభ అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. విన్‌స్టన్ చర్చిల్, విస్కౌంట్ సైమన్ లండన్ పార్లమెంట్‌లో చేసిన విమర్శలకు ప్రతిస్పందనగా ఆయన ఈ వివరాలు ఇచ్చారు. చూడండి సిఎడి II, 1, 267. సభ సభ్యుల మిశ్రమం 1947 ఆగస్ట్‌లో ఎలా వుండేదో సభ కొనసాగినంత కాలం అలాగే వుంది. ఎందుకంటే సభకు జరిగిన ఉపఎన్నికలు కూడా అసలు మిశ్రమాన్ని సమతులంగా వుంచేందుకు ప్రత్యేక నియోజకవర్గాల ప్రాతిపదికన జరిగేవి.*

Poor Students Book - Free Cost Education

వాతావరణం వల్లా రాజ్యాంగ నిర్ణయ సభ సైద్ధాంతిక పరిధి మరింత విస్తృతమయింది. కె.సంతానం మాటల్లో చెప్పాలంటే 'సభలో ప్రాతినిధ్యంలేని ప్రజాభిప్రాయం దాదాపు మచ్చుకు కూడా లేదు."[48] ప్రతినిధులంతా పరోక్షంగా ఎన్నికైనప్పటికీ, తత్ఫలితంగా వారు భారత ప్రజానీకానికి నేరుగా జవాబుదారీ కానప్పటికీ రాజ్యాంగ నిర్ణయ సభ విశాల ప్రాతినిధ్యం కలిగిన వ్యవస్థగా వుండేది.[49]

రాజ్యాంగ నిర్ణయ సభలో మూడు రాజకీయ పార్టీలకు అంటే కమ్యూనిస్టు పార్టీ, సోషలిస్టు పార్టీ, హిందూ మహాసభలకు ప్రాతినిధ్యం లేకపోయినా పైన చెప్పిన మాట వాస్తవం. అయితే, బెంగాల్‌లోని కమ్యూనిస్టులు రాజ్యాంగ నిర్ణయ సభకు ఒక సభ్యున్ని ఎన్నుకున్నారు. కానీ ఆయన అంబేద్కర్ వంటి వారిలాగానే దేశ విభజన వల్ల తన స్థానాన్ని కోల్పోవాల్సి వచ్చింది. మళ్లీ ఆయన ఎన్నుకోబడలేదు. కేవలం సభ తొలి మూడు సమావేశాలకు మాత్రమే హాజరయ్యారు. రాజ్యాంగ నిర్ణయ సభలో మార్క్సిస్టు, కమ్యూనిస్టు బృందం నుంచి విడిపోయిన ఫార్వర్డ్ బ్లాక్ మద్దతుదార్ల ప్రతినిధులు వుండేవారు.

ఇక సోషలిస్టులు 1935 ప్రాంతంలో ఒక వర్గంగా ఏర్పడినప్పటినుంచీ 1948లో కాంగ్రెస్ పార్టీ నుండి విడిపోయి ప్రత్యేక పార్టీగా రూపుదిద్దుకునే వరకూ కాంగ్రెస్ సోషలిస్టులుగానే పరిగణించబడ్డారు. 1946 వేసవిలో ఈ బృందంవాళ్లు కేబినెట్ మిషన్ ప్లాన్ ప్రాతిపదికన రాజ్యాంగ నిర్ణయ సభలో చేరకూడదని నిర్ణయించుకున్నారు. ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారత దేశాన్ని మోసపూరిత మార్గంలో తీసుకెళ్తుందని ఆ బృందం సీనియర్ సభ్యులు భావించారు. వాళ్ల నిర్ణయం వల్ల కనీసం అరడజను మంది సమర్థులైన వ్యక్తులు సభకు దూరంగా వుండిపోవాల్సి వచ్చింది. ఒక సంవత్సరం తరువాత ఆ బృందం నాయకుడు జయప్రకాశ్ నారాయణ రాజ్యాంగ నిర్ణయ సభ విలువనూ, ప్రాముఖ్యతనూ గుర్తించి తన అభిప్రాయాన్ని మార్చుకుని 'మారిన పరిస్థితుల రీత్యా' తిరిగి ఆహ్వానిస్తే సోషలిస్టు సభ్యులు సభలో చేరతారంటూ నెహ్రూకు లేఖ రాశారు.[50] తను 'ఇతర పనుల్లో తలమున్కలై వున్నందువల్ల' తన పేరును మాత్రం అందులో చేర్చవద్దనీ, తమ బృందంలోని నరేంద్రదేవ్, అరుణా అసఫ్ అలీ, రామమనోహర్ లోహియా, పురుషోత్తం త్రికమ్‌దాస్, కమలాదేవి, రావు పట్వర్ధన్, అశోక్ మెహతాలను తీసుకోవాలనీ ఆయన కోరారు. జయప్రకాశ్ నారాయణ కోరికను మన్నిస్తూ నెహ్రూ 'మీరు సూచించిన వ్యక్తులను ఆహ్వానిస్తామనీ, వారికి చోటు కల్పించేందుకు ప్రయత్నిస్తామనీ' సమాధానమిచ్చారు. అయితే సభకు అభ్యర్థులను ఎన్నుకోవడమనేది ప్రధానంగా ప్రావిన్సులకు సంబంధించిన

---

48. *ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూలో. చాలామంది ఇతరులను ఇంటర్వ్యూ చేసినప్పుడు కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.*
49. *సామాజిక స్పృహ పెరుగుతున్నప్పటికీ రాజకీయ చైతన్యం తక్కువగా వున్న ప్రజల్లో కొరవడిన అధునాతనత్వం సభలో ప్రతిబింబించిందని ఎవరూ అనలేరు.*
50. *జయప్రకాశ్ నారాయణ్ 3 జులై 1947న నెహ్రూకు రాసిన లేఖ. ప్రసాద్ పత్రాలు, ప్రత్యేక ఫైలు.*

Poor Students Book - Free Cost Education

వ్యవహారం కాబట్టి సీట్లకు గట్టి పోటీ వుందని వివరించారు.[51] ఈ అంశం చివరకు ఎక్కడిదక్కడే వుండిపోయింది. రాజ్యాంగ నిర్ణయ సభలో చేరే విషయంలో అభిప్రాయ భేదాలవల్ల సోషలిస్టులు తమలో తాము విడిపోయారు. వారికి కావలసినన్ని సీట్లను సృష్టించడం కాంగ్రెస్ పార్టీకి కూడా కష్టంగా మారింది.[52] 1948 మే నాటికి సోషలిస్టు పార్టీలో సహాయనిరాకరణ వర్గం వాళ్లది పైచేయి అయింది. దాంతో రాజ్యాంగ నిర్ణయ సభకు తన ప్రతినిధులను పంపేందుకు సోషలిస్టు పార్టీ నిరాకరించడమే కాకుండా సభను రద్దు చేసి వయోజన ఓటు హక్కు ద్వారా తిరిగి ఎన్నికలు జరపాలని ఆ పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానం కూడా చేసింది.[53] అయితే సభలో ఈ సంప్రదాయిక సోషలిస్టులు లేని వెలితి స్వల్పమనే చెప్పాలి. ఎందుకంటే చాలామంది సభ్యులు తమను తాము సోషలిస్టులమనే భావించేవారు. వారిలో కొందరు తప్ప మిగతా వాళ్లంతా భారతదేశం సామాజిక, ఆర్థిక లక్ష్యాలను సాధించాలంటే ప్రభుత్వం చొరవతో పరిశ్రమలనూ, వాణిజ్యాన్నీ నియంత్రించడం ఒక్కటే మార్గమని నమ్మేవారు.

ఇక హిందూ మహాసభ అని ముద్రవేసుకున్న రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)కు లేదా ఇతర హిందూ మతతత్వ గ్రూపులకు సభలో ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల కలిగిన వెలితి కూడా నామమాత్రమనే చెప్పాలి. ఎందుకంటే రాజ్యాంగానికి సంబంధించి వ్యవస్థాపర అంశాలపై వారి భావాలు కాంగ్రెస్ పార్టీ భావాల కంటే పెద్దగా భిన్నమైనవేం కాదు. మతతత్వ తీవ్రవాద భావాలు సభపై పెద్దగా ప్రభావం చూపగలిగేవి కావు. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీలోనే పురుషోత్తం దాస్ టాండన్ వంటి హిందూ సాంప్రదాయవాదులు వున్నారు. పైగా హిందూ మహాసభ సభ్యులు ఇతరుల మద్దతుతో సభలో అప్పటికే చోటుసంపాదించుకున్నారు. మొత్తం మీద ముగ్గురు హిందూ మహాసభ మాజీ అధ్యక్షులు రాజ్యాంగ నిర్ణయ సభలో సభ్యులుగా వున్నారు. వారిలో ఇద్దరు – యం.ఆర్. జయకర్, శ్యాం ప్రసాద్ ముఖర్జీ (సభలో చేరినప్పుడు వాస్తవానికి ఆయన హిందూ మహాసభ ఉపాధ్యక్షులుగా వున్నారు) కాంగ్రెస్ టికెట్‌పై సభలో సభ్యులయ్యారు. శ్యాం ప్రసాద్‌ను నెహ్రూ తన మంత్రివర్గంలో సభ్యుడిగా చేర్చుకున్న తరువాతే ఆయన రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశించారు.[54]

---

*51. నెహ్రూ 5 జులై 1947న జయప్రకాశ్ నారాయణ్‌కు రాసిన లేఖ; పైవాటిలోనే.*

*52. ఈ రచయితకిచ్చిన ఇంటర్వ్యూలో అశోక్ మెహతా.*

*53. 'రెజల్యూషన్స్ ఆఫ్ ది నేషనల్ ఎగ్జిక్యూటివ్ ఎట్ బెల్గాం, 24–26 మే 1948' శీర్షికతో వెలువడిన సోషలిస్ట్ పార్టీ కరపత్రం చూడండి. అదేవిధంగా, ఇవే భావోద్వేగాలను వ్యక్తం చేస్తూ జయప్రకాశ్ నారాయణ్ 30 మే 1948న రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖను కూడా చూడండి. ప్రసాద్ పత్రాలు, ఫైల్ 13–సి/48.*

*54. రాజేంద్ర ప్రసాద్‌కూ– బెంగాల్ ప్రధాన మంత్రి బి.సి. రాయ్‌కూ మధ్య ముఖర్జీ ఎన్నిక విషయమై విస్తృతంగా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగాయి.*
*ఎన్.బి.ఖారే సంవిధాన సభలో మూడో మహాసభ సభ్యుడు. ఆయన ఒకప్పుడు కాంగ్రెస్ వాది. గత సంస్థానం అల్వార్ నుంచి ప్రతినిధిగా ఆయన సభలో ప్రవేశించారు. మతతత్వవాది అనే ముద్ర కారణంగా 1948లో గాంధీ హత్య జరిగిన అనంతరం ఆయన తన సీటును కోల్పోయారు.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగ నిర్ణయ సభ, ప్రభుత్వం అనే ముక్కోణంలో మొదటి రెండూ పునాదిగా వుంటే మూడోదైన ప్రభుత్వం అగ్రభాగాన వుండేది. యూనియన్ ప్రభుత్వానికీ, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకూ చెందిన సభ్యులుండటం వల్ల పరిపూర్ణమైన ద్వంద్వ సభ్యత్వ వ్యవస్థతో రాజ్యాంగ నిర్ణయ సభ ఇంకా బ్రిటిష్ పాలన నాటిలాగే పనిచేసేది. 1946 జులై నాటి ఎన్నికలలో ప్రొవిన్షియల్ శాసన సభలు పాక్షికంగా తమ సొంత సభ్యుల్లోంచి రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రతినిధులను ఎన్నుకున్నాయి. అందువల్ల సభ నియమాలు ద్వంద్వ సభ్యత్వాన్ని అనుమతించాయి. దాంతో 1948లో సభలో 106 మంది ప్రొవిన్షియల్ శాసన సభల సభ్యులుండేవారు. అందులో దేశంలోని తొమ్మిది మంది ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకు గాను ఆరుగురు ప్రధానమంత్రులు, అదేవిధంగా దాదాపు ఒక డజను మంది ప్రొవిన్షియల్ మంత్రులు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులుగా వుండేవారు. వాళ్లంతా 1935 చట్టం ప్రకారం ఏర్పడ్డ పార్లమెంటరీ ప్రభుత్వం ద్వారా స్థానిక శాసన సభలకు సభ్యులైనవారు.[55]

రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) అంటే భారత పార్లమెంటని మనం ఇంతకు ముందే గ్రహించాం. నిజానికి రాజ్యాంగ నిర్ణయ సభ ప్రభుత్వంలో అంతర్భాగం. సభలో 300కు పైగా వున్న సభ్యుల్లో ద్వంద్వ పాత్రను పోషించే దాదాపు యాభై మంది సభ్యులు తమ పార్లమెంటరీ కమిటీల బాధ్యతల ద్వారా యూనియన్ ప్రభుత్వ మంత్రిత్వశాఖల పనులను పర్యవేక్షిస్తూ ప్రభుత్వ వ్యవహారాల్లో చురుకుగా పాల్గొనేవారు. యూనియన్ ప్రభుత్వంలోని మంత్రులు రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) సభ్యులుగా వుండాలి కాబట్టి వారు రాజ్యాంగ నిర్మాతలుగా కూడా పాల్గొన్నారు. నెహ్రూ, పటేల్, ఆజాద్ వంటి యూనియన్ ప్రభుత్వ భాగస్వాముల్లోని కొందరు ప్రముఖులు మంత్రులు కాకముందే ఈ సభకు సభ్యులుగా ఎన్నికయ్యారు. ఎస్.పి.ముఖర్జీ వంటి వారు మంత్రి మండలిలో నియమించబడినందువల్ల రాజ్యాంగ నిర్ణయ సభకు వచ్చారు.[56] సభలో మొత్తం పధ్నాలుగుమంది యూనియన్ ప్రభుత్వ మంత్రులు, ముగ్గురు సహాయక మంత్రులు, ఒక డిప్యూటీ మంత్రి వుండేవారు. కేవలం ఇద్దరికి మాత్రమే ఈ ద్వంద్వ సభ్యత్వం లేదు.

---

*55. రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులను దూరంగా వుంచాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎగ్జిక్యూటివ్ కమిటీ 1948లో నిశ్చయించింది. ప్రాదేశిక మంత్రులను కూడా సంవిధాన సభ నుంచి రాజీనామా చేయాలని ఒత్తిడి చేసింది. 1948 ఫిబ్రవరి నాటి ఎగ్జిక్యూటివ్ కమిటీ తీర్మానాన్ని చూడండి. దీనిని ఎగ్జిక్యూటివ్ కమిటీ సెక్రటరీ మోహన్‌లాల్ సక్సేనా రాజేంద్ర ప్రసాద్‌కు అందజేశారు. ప్రసాద్ పత్రాలు, స్పెషల్ ఫైల్. ఈ నిర్ణయం అమలు కాలేదు. ఒక ఏడాది తర్వాత ప్రాదేశిక మంత్రులు సభలో చురుకుగా పాల్గొన్నారు.*

*56. రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశాలకు హాజరయ్యేందుకు, వాటిలో పాల్గొనేందుకు భారత ప్రభుత్వంలోని మంత్రులను అనుమతించేవారు కానీ వారు సభకు ఎన్నికయ్యే వరకూ ఓటు వేసే అవకాశం వుండేది కాదు. 23 జనవరి 1948 నాటి స్టీరింగ్ కమిటీ మీటింగ్ మినిట్స్‌ని చూడండి. సిఎ ఫైల్, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

Poor Students Book - Free Cost Education

వాళ్లు రాజేంద్ర ప్రసాద్, జి.వి.మౌలాంకర్. రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ నిర్ణయ సభ అధ్యక్షుడిగా రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) వ్యవహారాల్లో పాల్గొనలేదు. మౌలాంకర్ అందుకు విరుద్ధంగా రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ)కు స్పీకర్‌గా వ్యవహరించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ పూర్తిగా కాంగ్రెస్ కార్యకర్తలతో ఏర్పడినప్పటికీ జాతీయ పార్టీ యంత్రాంగానికీ, సభలోని కాంగ్రెస్‌వాదులకీ మధ్య పరస్పర ప్రభావాలు చాలా తక్కువ. ప్రభుత్వంలో భాగస్వాములుగా వుండటం వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు వృత్తినైపుణ్యంతో కూడిన సమిష్టి భావన అలవడి వారిని కాంగ్రెస్ పార్టీనుంచి వేరుచేసింది. సభ తొలినాళ్ల సమావేశాల రూపకల్పనలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పాలు పంచుకుంది. ఆ తరువాత భాష, భాషాప్రయుక్త రాష్ట్రాలు వంటి కొన్ని ప్రత్యేక ప్రాధాన్యత కలిగిన సమస్యలను వర్కింగ్ కమిటీ చేపట్టింది. సాధారణంగా రాజ్యాంగ నిర్ణయ సభ తాలూకు సమస్యలను సభ నాయకులే పరిష్కరించేవారు. పార్టీ లోని కింది స్థాయి నేతలను రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహారాల్లో పాలుపంచుకోకుండా మినహాయించడం ఇందుకో తిరుగులేని ఉదాహరణ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలను ఈ రచయిత పరిశీలిస్తున్నప్పుడు కేంద్ర కాంగ్రెస్ సంస్థకూ– ప్రొవిన్షియల్, జిల్లా కాంగ్రెస్ కమిటీలకూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలున్న లావుపాటి దస్తావేజుల్లో ఒక్క లేఖలోనూ రాజ్యాంగానికి సంబంధించిన విషయాలు కనిపించలేదు. ముసాయిదా రాజ్యాంగాన్ని దేశం ముందు పెట్టిన ఏడాది తరువాత –1948 డిసెంబర్‌లో జైపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ సమావేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల అంశాన్ని తప్ప రాజ్యాంగానికి సంబంధించిన ఏ ఇతర అంశాన్నీ వాటిలో కనీసం ప్రస్తావించడం కూడా జరుగలేదు.

ఇందుకు రెండు ప్రధానమైన కారణాలున్నాయి. ఒకటి, కాంగ్రెస్ పాలనా వ్యవహారాలను చూసే ఎగువ, దిగువ శ్రేణి నాయకులంతా తమ సొంత పనుల్లో, ముఖ్యంగా సాధారణ ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేసే పునర్ నిర్మాణ కార్యక్రమాల్లో తలమునకలైవుండడం. రెండు, యూనియన్ ప్రభుత్వ పగ్గాలను చేపట్టిన కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ వ్యవహారాల్లో పార్టీ జోక్యాన్ని తిరస్కరించడం. ప్రభుత్వంలో పాలుపంచుకుంటున్న కాంగ్రెస్ విభాగం అంతకు ముందే పార్టీలో తన ఆధిపత్యాన్ని నెలకొల్పుకుంది. నెహ్రూ చనిపోయేనాటి వరకూ ఇదే పరిస్థితి కొనసాగింది. అధికార కేంద్రంలో వచ్చిన ఈ మార్పు ఆచార్య కృపలానీ కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా చేయడానికి దారితీసింది.[57] పార్టీలోని ప్రభుత్వ విభాగం పార్టీలోని జనాభిప్రాయానికీ,

*57. వర్కింగ్ కమిటీ పాత్ర సమస్య 1947 వేసవి నాటికి ఇబ్బందికరంగా మారింది. కృపలానీ, గాంధీ, రాజేంద్ర ప్రసాద్, పటేల్, సి. రాజగోపాలాచారిలకోసం నెహ్రూ ఒక రహస్య నివేదికను తయారుచేశారు. అందులో ఆయన ప్రభుత్వం సత్వర చర్యకోసం, ఒకోసారి గోప్యత కోసం వర్కింగ్ కమిటీతో చర్చించే సంప్రదయాన్ని పక్కనపెడ్తుందన్నారు. 'ఇది ప్రభుత్వ స్వేచ్ఛకు సంబంధించిన ప్రశ్న. కాంగ్రెస్ తీర్మానాల్లోని సాధారణ విధానాల విస్తృత పరిధిలో విధానాలను రూపొందించే, విధానాలకు అనుగుణంగా నడచుకునే స్వేచ్ఛ ప్రభుత్వానికి వుంటుంది. అన్ని*

Poor Students Book - Free Cost Education

పార్టీ సిద్ధాంతకర్తల భావాలకూ, వర్కింగ్ కమిటీ కౌన్సిల్‌కూ స్పందిస్తూనే వుండేది. అయితే, రాజ్యాంగాన్ని రచించింది మాత్రం కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రభుత్వంలోని విభాగమే తప్ప ప్రజల కాంగ్రెస్ పార్టీ మాత్రం కాదు.

రాజ్యాంగ రచనకు బాధ్యత వహించిందీ, దేశ పరిపాలనా బాధ్యతలను నిర్వహించిందీ ఒకే వ్యక్తులు కాబట్టి రాజ్యాంగ రచనలో వున్న సమస్యలపట్ల రాజ్యాంగ నిర్ణయ సభకు తక్షణ అవగాహన కలిగేందుకు వీలయింది. ప్రధాన సమస్యలు, రోజువారీ ప్రభుత్వ వ్యవహారాలు మొదలైనవాటిలో సభ్యుల అనుభవాలు రాజ్యాంగంలోని అంశాలపై గణనీయమైన ప్రభావాన్ని చూపించాయి. రాజ్యాంగ నిర్ణయ సభకు సంబంధించినంత వరకూ ఇదొక అసాధారణ విషయం. గతంలో చాలావరకు స్వతంత్ర ప్రాంతాలకు చెందిన ప్రతినిధులు ఒక ఉమ్మడి, సాధారణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం కోసం రాజ్యాంగాలను రాసుకున్నారు. స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా దేశాలు ఇందుకు ఉదాహరణ. స్వతంత్ర ప్రజలు అంటే 1936లో రష్యన్లు, 1873లో ఫ్రెంచివాళ్లు లేదా వైమార్‌లో జర్మన్లు పూర్తిగా సార్వభౌమాధికారం తమ చేతుల్లో వున్న దశలో రాజ్యాంగాలను రూపొందించుకున్నారు. నైజీరియా వంటి అనేక వలస దేశాలు తమ మీద పరాయి పాలన సాగుతున్న సమయంలోనే రాజ్యాంగాలను తయారుచేసుకున్నాయి. భారతదేశానిది మాత్రం ఇందుకు పూర్తిగా భిన్నమైన పరిస్థితి. గతంలో వలసవాద ప్రాంతంగా వున్న భారతదేశం అందులోంచి బయటపడ్డ తర్వాత రాజ్యాంగ నిర్ణయ సభ ద్వారా సర్వ స్వతంత్ర వ్యక్తులు భారత రాజ్యాంగాన్ని రచించారు. అదేసమయంలో స్వాతంత్ర్యానికి పూర్వం వున్న సమాఖ్య ప్రభుత్వాన్ని, 1935 చట్టం సమాఖ్య వ్యవస్థను తీర్చిదిద్దుకున్నారు. బర్మా, పాకిస్థాన్‌ల పరిస్థితి ఇందుకు విరుద్ధం. బర్మాలో ఒక చిన్న బృందం రాజ్యాంగ నిర్ణయ సభ ద్వారా నిబంధనల గురించి పెద్దగా ఆలోచించకుండా రాజ్యాంగాన్ని హడావిడిగా రూపొందించుకుంది. 1935 చట్టం కింద బర్మా సమాఖ్యగా లేదు.[58] ఇక పాకిస్థాన్‌లో అయితే 1960 వరకూ రాజ్యాంగ నిర్ణయ సభలూ, వాటి రాజ్యాంగాలూ విజయవంతం

---

*అంశాలనూ (ప్రభుత్వ సమస్యల జాబితాను ఆయన పొందుపరిచారు) సవివరంగా పరిశీలించడం లేదా అన్ని విషయాల్లో నిర్దేశాలు జారీ చేయడం వర్కింగ్ కమిటీకి సాధ్యంకాదని రాశారు. 15 జులై 1947 నాటి నివేదిక. ప్రసాద్ పత్రాలు, ఫైల్ 16-పి/45-6-7. మరోపక్క వర్కింగ్ కమిటీకి కేబినెట్‌తో సమాన స్థాయి లేదా అంతకంటే ఎక్కువ స్థాయి వుండాలని కృపలానీ కోరుకున్నారు. 'కేంద్రంలో వున్నది కాంగ్రెస్ ప్రభుత్వమని కేబినెట్ నాయకులు భావించడంలేదనీ, ఆగస్టు 15 (1947) తర్వాత నుంచీ వాళ్లు కాంగ్రెస్‌కూ జాతీయ ప్రభుత్వానికీ మధ్య భేదం చూపిస్తున్నట్టు వుందనీ ఆయన ఫిర్యాదు చేశారు. రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖల్లోంచి, తేదీ 21 డిసెంబర్ 1947, వ్యక్తిగతం, రహస్యం అని మార్క్ చేసిన లేఖ; అదే ఫైలు. ఈ భేదం అలాగే కొనసాగిన కారణంగా కృపలానీ కాంగ్రెస్ అధ్యక్షపదవికి రాజీనామా చేశారు.*

*58. చూ. మాంగ్ మాంగ్, బర్మా రాజ్యాంగం.*

Poor Students Book - Free Cost Education

కాలేదు. పాకిస్థాన్‌లో రాజ్యాంగ నిర్ణయ సభకు ఏక కాలంలో దేశాన్ని పరిపాలిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించుకోవడం వీలుకాలేదు.[59]

## 2. నాయకత్వం - నిర్ణయాధికారం

రాజ్యాంగ నిర్ణయ సభ నాయకత్వ స్వరూప, స్వభావాలు ప్రభుత్వానికి, ప్రత్యేకించి యూనియన్ ప్రభుత్వానికీ – సంవిధాన సభకూ మధ్యనుండే అంతర్గత సంబంధాలపై, అదేవిధంగా ఆ రెండింటికీ కాంగ్రెస్ పార్టీతో వున్న అనుబంధంపై ఆధారపడి రూపుదిద్దుకున్నాయి. ముఖ్యంగా రాజ్యాంగ నిర్ణయ సభలోని నలుగురు ప్రధాన నేతలు– జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్, రాజేంద్రప్రసాద్, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌లు స్వాతంత్ర్యోద్యమంలో అగ్రనేతలుగా వున్నారు. రాజ్యాంగ రచనా కాలంలో కూడా కాంగ్రెస్‌లో వారి ఆధిపత్యం స్వాతంత్ర్యానికి పూర్వంలాగే కొనసాగింది. వాళ్లు పార్టీ అత్యున్నత స్థాయి కౌన్సిల్‌లో, వర్కింగ్ కమిటీలో సభ్యులు. నెహ్రూ, పటేల్‌లు అత్యంత ప్రభావశీలురైన సభ్యులు. 1948లో రాజేంద్ర ప్రసాద్ కాంగ్రెస్ అధ్యక్షులుగా వున్నారు. అదేసమయంలో నెహ్రూ, పటేల్‌లు యూనియన్ ప్రభుత్వంలో ప్రధాన మంత్రి, ఉప ప్రధాన మంత్రి హోదాల్లో వున్నారు.[60] మౌలానా ఆజాద్, రాజేంద్ర ప్రసాద్‌లు కూడా మంత్రులుగా వున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ అధ్యక్షుడిగా తన విధులకు ఆటంక మనిపించడంతో రాజేంద్రప్రసాద్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారు.[61] కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో తమకున్న అపారమైన పరపతి, అధికారంతో వాళ్లు సభా వ్యవహారాలను నియంత్రించేవారు. కాంగ్రెస్ సభాపక్షం మీదా, సభా కమిటీ వ్యవస్థ మీదా వున్న పట్టు వల్లనే వారు సభను ఆవిధంగా నియంత్రించగలిగారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రధానమైన కమిటీలు/సంఘాలు ఎనిమిది వున్నాయి.[62] అవి: నియమాల సంఘం (రూల్స్ కమిటీ), సారథ్య సంఘం (స్టీరింగ్ కమిటీ), సలహాల సంఘం (అడ్వైజరీ కమిటీ), ముసాయిదా రచన సంఘం (డ్రాఫ్టింగ్ కమిటీ), కేంద్ర వ్యవహారాల సంఘం (యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ), కేంద్ర రాజ్యాంగ సంఘం

59. చూ. కైత్ కాల్లార్డ్, పాకిస్థాన్, ప్రత్యేకించి పే.83. నైజీరియా, ఘనా, మలయా లకు కూడా భారతదేశానికున్న రాజ్యాంగ అనుభవం లేదు. ఈ మూడు దేశాల రాజ్యాంగాలూ బ్రిటిష్ వలస కార్యాలయ అధికార్లతో కలసి కూచుని రూపొందించారు. అయితే ఘనా, టంగాన్యిక (టాంజానియా) ప్రభుత్వాలు స్వాతంత్ర్యానంతరం బ్రిటిష్‌వాళ్లు ప్రసాదించిన రాజ్యాంగాలను విసర్జించిన వైనాన్ని గుర్తుపెట్టుకోవాలి.

60. పటేల్ హోం మంత్రి కూడా.

61. రాజేంద్ర ప్రసాద్ ఆహార, వ్యవసాయ శాఖ మంత్రి, ఆజాద్ విద్యా శాఖ మంత్రి.

62. సభలో పదిహేను కంటే ఎక్కువ కమిటీలున్నాయి. వాటిలో 80కి పైగా సభ్యులున్నారు. 'హౌజ్ అండ్ స్టాఫ్ కమిటీ' వంటి ఏడు స్వల్ప స్థాయి కమిటీలు కూడా వాటిలో వున్నాయి. అధిక ప్రాధాన్యత కలిగిన కమిటీల సభ్యుల వివరాల కోసం అనుబంధం–2 చూడండి..

Poor Students Book - Free Cost Education

(యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ), ప్రాదేశిక రాజ్యాంగ సంఘం (ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ), రాజ్యాల సంఘం (స్టేట్స్ కమిటీ). వీటిలో మొత్తం సభ్యుల సంఖ్య మూడు డజన్ల వరకు వుంటుంది.[63] ప్రతి కమిటీకి నెహ్రూ, సర్దార్ పటేల్ లేదా రాజేంద్ర ప్రసాద్‌లలో ఎవరో ఒకరు అధ్యక్షత వహించేవారు. ఆ సమావేశాలకు ఇతర ఇద్దరు లేదా మౌలానా ఆజాద్ కూడా హాజరయ్యేవారు. మరో ఏడుగురు ఇతర రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులతో కలసి ఈ నేతలు సభా కమిటీలలో అంతర్గత బృందంగా ఏర్పడి మూడు వ్యవస్థల (ప్రభుత్వం, రాజ్యాంగ నిర్ణయ సభ, కాంగ్రెస్‌పార్టీ) మధ్య అనుసంధానకర్తలుగా కూడా వ్యవహరించేవాళ్లు. ఒక్కరు మినహా అందరూ కాంగ్రెస్ పార్టీలో లేదా యూనియన్ ప్రభుత్వంలో సభ్యులుగా కూడా వుండేవారు. ఈ అంతర్గత బృందంలోని నేతలు, ఒక్కొక్కరు ఎన్ని కమిటీలకు సేవలందించారు, కాంగ్రెస్ పార్టీలో ప్రభుత్వంలో వారి స్థాయి ఏమిటి వంటి వివరాల జాబితాను దిగువన పొందుపరచడం జరిగింది.

ఈ జాబితాకు మనం మరో తొమ్మిది పేర్లను కలిపితే కొద్ది మంది కింది స్థాయికమిటీ సభ్యులనూ, మొత్తం ముసాయిదా కమిటీ సభ్యులనూ, కొంతమంది ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ ప్రముఖులనూ చేర్చినట్టు అవుతుంది.[64]

| పేరు | కమిటీల సంఖ్య | కాంగ్రెస్‌లో స్థాయి | ప్రభుత్వంలో పదవి |
|---|---|---|---|
| రాజేంద్ర ప్రసాద్ | 2 | వర్కింగ్ కమిటీ | రా.నిర్ణయ సభ అధ్యక్షుడు |
| మౌలానా ఆజాద్ | 4 | వర్కింగ్ కమిటీ | మంత్రి |
| వల్లభ్‌భాయ్ పటేల్ | 4 | వర్కింగ్ కమిటీ | డిప్యూటీ ప్రధాన మంత్రి |
| జవహర్‌లాల్ నెహ్రూ | 3 | వర్కింగ్ కమిటీ | ప్రధాన మంత్రి |
| గోవింద వల్లభ్ పంత్ | 3 | వర్కింగ్ కమిటీ | యు.పి. ప్రధాన మంత్రి |
| పట్టాభి సీతారామయ్య | 4 | వర్కింగ్ కమిటీ | – |
| ఎ.కె. అయ్యర్ | 5 | – | – |
| ఎన్.జి. అయ్యంగార్ | 5 | – | మంత్రి |
| కె.ఎం.మున్షీ | 6 | సభ్యులు | – |

*63. అడ్వైజరీ కమిటీలో 64మంది సభ్యులున్నారు. వారిలో చాలామంది ఈ ఒక్క కమిటీలోనే సభ్యులు, వారికి ప్రాధాన్యత తక్కువ. ఈ కమిటీకి రెండు ఉప కమిటీలు– ప్రాథమిక హక్కులు, అల్పసంఖ్యాక వర్గాలు అనేవి వున్నాయి. వాటి కీలకమైన పని గురించి 3, 4, 6 అధ్యాయాల్లో వివరించడం జరిగింది.*

*64. వారి పేర్లు: యం.ఎ.అయ్యంగార్, జైరామ్‌దాస్ దౌలత్‌రామ్, శంకర్ రావు దేవ్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, ఆచార్య కృపలానీ, టి.టి.కృష్ణమాచారి, హెచ్.సి.ముఖర్జీ, ఎన్.ఎం.రావు, మహమ్మద్ సాదుల్లా. వీరి సమాచారం కొరకు అనుబంధం–3 చూడండి.*

Poor Students Book - Free Cost Education

| | | | |
|---|---|---|---|
| బి.ఆర్.అంబేద్కర్ | 3 | – | మంత్రి |
| సత్యనారాయణ సిన్హా | 2 | సభ్యులు | మంత్రి, చీఫ్ విప్ [65] |

మొత్తం ఇరవై మంది వ్యక్తులూ రాజ్యాంగ నిర్ణయ సభలో అత్యంత పలుకుబడి కలిగిన సభ్యులు. రాజ్యాంగ రూపకల్పనకు విభిన్న నేపథ్యాలనూ, వ్యక్తిత్వాలనూ, అర్హతలనూ సమకూర్చినవాళ్లు. అందరూ పట్టభద్రులే. వారిలో నలుగురు (నెహ్రూ, పటేల్, ఆజాద్, అంబేద్కర్) విదేశీ విశ్వవిద్యాలయాల్లో శిక్షణ పొందినవాళ్లు లేదా తత్సమానమైన విద్యార్హతలున్నవారు. పన్నెండు మంది న్యాయవాదులు లేదా న్యాయ శాస్త్ర పట్టభద్రులు, ఒకరు వైద్య శాస్త్ర పట్టభద్రులు, ఇద్దరు ఉపాధ్యాయులు, ముగ్గురు పౌర ప్రభుత్వంలో అత్యున్నత స్థాయి అధికారులు, ఒకరు వ్యాపారవేత్త. వీరిలో ఇద్దరు ముస్లిం మతానికీ, ఒకరు క్రైస్తవ మతానికీ చెందినవారు కాగా మిగతా వారంతా హిందువులు. హిందువులలో అంబేద్కర్ హరిజన (ఎస్.సి.) కులానికి చెందిన వారైతే, తొమ్మిది మంది బ్రాహ్మణులు, ఏడుగురు అగ్ర కులాలకు చెందని ఇతరులు. వీరిలో సగం మంది మాత్రమే స్వాతంత్ర్యోద్యమంలో చురుకైన పాత్ర పోషించారు లేదా వారికి కాంగ్రెస్ పార్టీతో సన్నిహిత సంబంధాలున్నాయి. అందులో తొమ్మిది మంది కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ స్థాయిలో పనిచేశారు. ఆరుగురు అంతకు ముందు గానీ రాజ్యాంగ నిర్ణయ సభ కాలంలో గానీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా వున్నారు. ఈ ఇరవై మందిలో ఐదుగురు మాత్రం ఎప్పుడూ కాంగ్రెస్ పార్టీలో సభ్యులుగా లేరు. వారిలో ఇద్దరు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులు కూడా. ఒకరు ప్రత్యేకించి అంబేద్కర్ కాగా మరొకరు ముస్లింలీగ్ సభ్యుడైన సాదుల్లా.

అంబేద్కర్‌కు ప్రత్యేకించి హరిజన (ఎస్.సి.) సమస్యలపై అప్పటికి ఇరవై ఏళ్ల కంటే ఎక్కువ కాలం నుంచే కాంగ్రెస్‌తో, గాంధీతో వివాదం వుంది. అయినాసరే నెహ్రూ ఆయనను తన మంత్రివర్గంలోకి వ్యక్తిగతంగా ఆహ్వానించారు.[66] అంబేద్కర్ తన వంతుగా ప్రభుత్వంలో చేరారు. ఎందుకంటే ఆయనకు ప్రతిపక్షం కోసం ప్రతిపక్షంలో వుండటం మీద నమ్మకం లేదు. పైగా (1) ఆ ఆహ్వానంలో ఎలాంటి షరతులు లేవు, (2) ప్రభుత్వం బయట వుండడం కంటే ప్రభుత్వం లోపల వుండడం ద్వారానే షెడ్యూల్డ్ కులాల వారి ప్రయోజనాలను నెరవేర్చడం సులువవుతుంది.[67] తన సహకారం వల్లనే 'ముసాయిదా

---

*65. సంస్థల్లోని ద్వంద్వ సభ్యత్వాల గురించి నొక్కి చెప్పాల్సి వస్తే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలోని మొత్తం 18 మంది సభ్యుల్లో 14 మంది సంవిధాన సభలో వున్నారు. అలాగే మొత్తం కాబినెట్ మంత్రులంతా సభలో వున్నారు. ఐదుగురు వర్కింగ్ కమిటీ సభ్యులు కేబినెట్‌లో మంత్రులుగా వున్నారు.*

*66. నెహ్రూ 29 ఏప్రిల్ 1948న అంబేద్కర్‌కు రాసిన లేఖ. ప్రసాద్ పత్రాలు, ఫైల్ 14–సి/48. ఈ లేఖను రహస్యం, వ్యక్తిగతం అని మార్క్ చేశారు; చూ. 67వ ఫుట్ నోట్.*

*67. అంబేద్కర్ 28 ఏప్రిల్ 1948న నెహ్రూకు రాసిన లేఖ. ఇది కూడా రహస్యం, వ్యక్తిగతం అని గుర్తుపెట్టారు. ఈ ఉత్తర ప్రత్యుత్తరాలు 25 ఏప్రిల్ 1948న లక్నోలో షెడ్యూల్డ్ కులాల సమాఖ్యలో అంబేద్కర్ చేసిన ప్రసంగంతో మొదలయ్యాయి. ఆ ప్రసంగాన్ని ఖండిస్తూ ఏప్రిల్ 27న నెహ్రూ అంబేద్కర్‌కు లేఖ రాశారు. దానికి అంబేద్కర్ ఇచ్చిన సమాధానాన్నే ఇక్కడ పేర్కొనడం జరిగింది.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగంలో హరిజనులకు (షెడ్యూల్డ్ కులాలవారికి) రక్షణలు లభించాయని, లేకుంటే అవి లభించేవి కావనీ' అంబేడ్కర్ భావించారు.[68] సభ తమ ప్రయోజనాలకు భంగం కలిగించే రీతిలో చట్టాలనూ, రాజ్యాంగాన్నీ రూపొందిస్తుందేమోనని షెడ్యూల్డ్ కులాలవారు భయపడాల్సిన పనిలేదని అంబేడ్కర్ విశ్వసించారు: "షెడ్యూల్డ్ కులాలవారు భయపడాల్సింది చెడు పరిపాలన గురించి... షెడ్యూల్డ్ కులాలకు చెందిన వాళ్లు పరిపాలనలో లేకపోవడమే ఆ చెడుకు కారణం." పరిపాలనా వ్యవస్థ పూర్తిగా అగ్రకులాల పట్ల పక్షపాతం చూపే అధికారులతో నిండి వుండడం వల్ల పరిపాలనకు హరిజనుల పట్ల సానుభూతి లేకుండాపోయిందనీ, అందుకే అది నిరంకుశ, అణచివేత ధోరణిని అనుసరిస్తోందనీ' అంబేడ్కర్ ఆరోపించేవారు.[69] ఈ పరిస్థితికి ఉత్తమ పరిష్కారం 'భారతదేశంలోని వివిధ ప్రభుత్వాలలో హరిజనులు భాగస్వాములు కావాలి, సివిల్ సర్వీసుల్లో కూడా హరిజనులు చేరాలి' అనేది అంబేడ్కర్ భావన.

రాజ్యాంగ రచనలో పాలుపంచుకున్న వారిలో మరో ప్రముఖ వ్యక్తి బి.ఎన్.రావు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు కాకపోయినా, రాజ్యాంగ సలహాదారుగా ఆయన ఇచ్చే సూచనలను సభ అంతర్గత కౌన్సిళ్లు వినేవి. నిబద్ధత కలిగిన శాసనకర్తగా, సుప్రసిద్ధ న్యాయవాదిగా, న్యాయమూర్తిగా, రాజ్యాంగ చరిత్ర విద్యార్థిగా, సమర్థుడైన ముసాయిదా తయారుచేసే వ్యక్తిగా, ఐరోపా తరహా ఆలోచనలుకలిగిన మేధావుల్లో ఒకరిగా ఆయనకు మంచి పేరుంది. బి.ఎన్.రావు బహుశా ఇతర సభ్యులందరికంటే ఎక్కువగా భారత రాజ్యాంగంలో ఉపయోగించుకోదగ్గ సాధనాలకోసం ఐరోపా, అమెరికా రాజ్యాంగాలను పరిశీలించారు. జాయింట్ సెలెక్ట్ కమిటీకి సాక్ష్యాలను సమర్పించేందుకు ఆయన 1933లో లండన్‌కు కూడా వెళ్లారు. అయితే, 1935 చట్టాన్ని రూపొందించడంలో ఆయన పాత్ర అంతగా లేదు. కాకపోతే, భారత ప్రభుత్వ రిఫార్మ్స్ ఆఫీసు సభ్యుడిగా 1935-36 సంవత్సరాలలో ఆ చట్టం అమలు విషయంలో ఆయనకు చాలా సన్నిహిత సంబంధముండేది.[70]

ఈ అంతర్గత బృందానికి చెందిన ఇద్దరు నేతలు, రాజ్యాంగ నిర్ణయ సభలోని మరికొందరు ఇతర సభ్యులూ రౌండ్ టేబుల్ సదస్సు ద్వారా, జాయింట్ సెలెక్ట్ కమిటీ కార్యకలాపాల ద్వారా 1935 చట్టం రూపొందించడంలో చురుకైన పాత్రను పోషించారు. అలాంటి వారిలో లండన్‌లోనూ, రాజ్యాంగ నిర్ణయ సభలోనూ ప్రముఖంగా ప్రస్తావించదగ్గవాళ్లు: బి.ఆర్.అంబేడ్కర్, ఎన్.ఎం.రావు, టి.టి. కృష్ణమాచారి, కె.ఎం.

*68. 67వ ఫుట్ నోట్ విధంగానే.*

*69. 67వ ఫుట్ నోట్ విధంగానే.*

*70. రావు గురించిన మరింత సమాచారం కొరకు అనుబంధం-3 చూడండి. రావుకూ, అంబేడ్కర్‌కూ సహాయకుడిగా, సభకు ముసాయిదా అధికారిగా వున్న ఉత్సాహవంతుడైన బెంగాలీ వ్యక్తి ఎస్.ఎన్. ముఖర్జీ. రాజ్యాంగంలో అత్యంత జాగ్రత్తగా పొందు పరచిన పదజాలానికి చాలావరకు ఈయనే కారకుడని అంబేడ్కర్ పేర్కొన్నారు.*

Poor Students Book - Free Cost Education

పణిక్కర్, కె.టి.షా. వీరు కూడా లండన్‌లో వుండి ఆ తర్వాత రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహారాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఈ ఇరవైఒక్కమందీ మంచి విద్యావంతులు. ఆజాద్, అంబేడ్కర్– అలాగే కొంతమేరకు మున్షీ, రాజేంద్రప్రసాద్‌లు గొప్ప మేధావులు. మానవీయ విలువలున్న, రాజకీయ సిద్ధాంతాన్ని విస్తృతంగా అధ్యయనం చేసిన నెహ్రూ రాజ్యాంగ నిర్ణయ సభకు ఆ విలువలనూ సిద్ధాంతాన్నీ సమకూర్చారు. ఆయన రాజ్యాంగ నిర్ణయ సభలో ఆదర్శవాది. నెహ్రూ, ఆజాద్‌లు ఇద్దరూ భావుకత వున్నవారు. సమస్యలను నెహ్రూ సైద్ధాంతిక మూలాల్లోంచి చూసేవారు. ఆ సిద్ధాంతాలు వాస్తవిక పరీక్షను ఎదుర్కోవాలని ఆశించేవారు. వాస్తవ పరిస్థితులను గుర్తించకుండా సిద్ధాంతాలను ఏకరువు పెట్టే వ్యక్తి కాదాయన.[71] ఎ.కె.అయ్యర్‌కు న్యాయవాదిగా, ఎన్.జి.అయ్యంగార్‌కు పరిపాలకుడిగా అపారమైన ప్రతిభ, అనుభవం వుండేవి. ఇక పటేల్ అయితే ఉక్కు పిడికిలి బిగించిన రాజనీతిజ్ఞుడు. ఆయన అప్పటి సంస్థానాలతో విజయవంతంగా వ్యవహరించిన తీరే ఇందుకు నిదర్శనం. అల్పసంఖ్యాక వర్గాలతో ఆయన అనుసరించిన పద్ధతి సానుకూలంగా, వారి కష్టసుఖాలను పట్టించుకునేదిగా వుండేది. పంత్, మున్షీలు తనను అనుసరిస్తుండగా ఆయన మధ్యేమార్గాన్ని ఇష్టపడేవారు. నాయకులందరిలోనూ పటేల్ ఒక్కరే అత్యంత క్రియాశీలంగా వుండేవారు.

అయినప్పటికీ, వీళ్లంతా రాజ్యాంగ రచనలో సిద్ధాంతపరమైన మార్గంకంటే ఆచరణాత్మకమైన మార్గాన్నే ఎక్కువగా అనుసరించారు. భారత రాజ్యాంగం సంస్కరణకూ, భారతీయ సమాజ పునర్వికాసానికీ దోహదం చేయాలనీ, అందులో జాతీయ లక్ష్యాలూ, వాటి సాధనకు తోడ్పడే పద్ధతులూ వుండాలనీ వారికి తెలుసు. వీళ్లంతా ఏది సాధ్యమో దానిని ఒక కళగా ఆచరించే రాజకీయవేత్తలు. తమ లక్ష్యానికి అంకితమైనవాళ్లు. అయితే ఆ అంకితభావం వాస్తవాన్ని చూడకుండాచేయడాన్ని వాళ్లు అనుమతించరు. అమెరికన్ జాతి నిర్మాతల్లాగే వీళ్లు కూడా తమ మనసుల్ని జాతీయ లక్ష్యం మీద కేంద్రీకరించారు.

కాంగ్రెస్ పార్టీలో లేదా ప్రభుత్వంలో జాతీయ సమస్యలలో అనుభవం; మద్రాసీ, బీహారీ అనే ప్రాంతీయ భావనలకంటే నేను భారతీయుణ్ని అనే స్పృహ ఈ విశిష్ట బృందం వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దాయి. వీళ్లు హఠాత్తుగా కొత్త ఢిల్లీకి రప్పించబడ్డ ప్రాదేశిక రాజకీయవేత్తలు కాదు. వీరిలో చాలామందికి స్వాతంత్ర్యానికి పూర్వమే జాతీయ నాయకులుగా మంచి పేరుప్రతిష్టలున్నాయి. అంతేకాకుండా కొత్త ప్రభుత్వంలోనూ వీళ్లు కీలక బాధ్యతలను నిర్వహించేవారు. అత్యంత భిన్నత్వం కలిగిన దేశానికి ప్రాతినిధ్యంవహించే రాజ్యాంగ నిర్ణయ సభకు వీళ్లు సమైక్యతా స్ఫూర్తినీ, జాతీయ చేతననూ సమకూర్చారు. వీరికి, ముఖ్యంగా నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్, మౌలానా ఆజాద్ అనే నలుగురు ప్రధాన

---

*71. ప్రభుత్వ సిద్ధాంతాలను వాటి పనితీరుద్వారా పరీక్షించే వైఖరి నెహ్రూ వ్యక్తిత్వంలో ఒక భాగమైపోయింది. ఆయన ఉపన్యాసాల్లో, రచనల్లో ఈ ధోరణిని గమనించవచ్చు. అధ్యాయం 2 కూడా చూడండి.*

**Poor Students Book - Free Cost Education**

నేతలకు వాస్తవిక అనుభవం, వ్యక్తిగత ప్రతిష్ట, మేధో సామర్థ్యం, సభను ప్రభావితం చేయగల రాజకీయ అధికారం అపారంగా వున్నాయి. వారి ఆలోచనలకు రాజ్యాంగ నిర్ణయ సభ సులువుగా వశమయ్యే పరిస్థితి వల్ల తాము కోరుకున్న రీతిలో నూతన భారత దేశాన్ని ఆవిష్కరించేందుకు వీలైన రాజ్యాంగాన్ని రూపొందించే పని సులువయింది.

నెహ్రూ, పటేల్, రాజేంద్రప్రసాద్, మౌలానా ఆజాద్‌లు నిజానికి ఒక ప్రత్యేక పాలకవర్గం (ఆలిగార్కీ) మాదిరిగా వుండేవారు.[72] వారి ఔన్నత్యం తిరుగులేనిది, వారి జ్ఞానం అపరిమితమైనది. వాళ్లు దేవుడిలాంటి తమ హోదాకు తామే భయపడివుంటారనిపిస్తుంది. ఏదిఏమైనా వాళ్లు అందరిచేతా ఎంతో ప్రేమించబడ్డారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడొకరు వీరి గురించి తన సహచరులు ఏమనుకుంటున్నారో చెబుతూ ఇలా అన్నారు: "ప్రజలకు ఏమాత్రం హాని చేయలేనివాళ్ల చేతుల్లో ప్రభుత్వం వుంది." ఆ మాటలో ఏమాత్రం అతిశయోక్తిలేదు.[73] ఆ నలుగురు నేతల ప్రభావం ఎంత తిరుగులేనిదైనప్పటికీ రాజ్యాంగ నిర్ణయ సభలో ఆయా అంశాలపై సముచితంగా చర్చించిన తరువాతనే ప్రజాస్వామ్యబద్ధంగా నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుండేది. సభలో దృఢమైన మనస్తత్వం కలిగిన వాళ్లు వుండటమే అందుకు కారణం. సభలోని నాయకులంతా స్వయంగా బాధ్యతాయుతంగా వుండేవారు.

'కాంగ్రెస్ శాసన సభా పక్షం' ఒక అనధికారికమైన ప్రైవేటు ఫోరం. రాజ్యాంగంలోని ప్రతి అంశం గురించీ ఆ ఫోరం చర్చించేది. చాలా అంశాలు సభకు చేరుకోకముందే వాటి మంచిచెడ్డలను నిర్ణయించేది. కాంగ్రెస్ టికెట్‌తో సభకు ఎన్నికైన ప్రతి ఒక్కరూ– అతను పార్టీ సభ్యుడైనా కాకపోయినా లేదా పార్టీకి కనీసం సన్నిహితుడు కాకపోయినాసరే ఈ ఫోరం సమావేశాలకు హాజరయ్యే అవకాశం వుండేది. దీనివల్ల రాజ్యాంగ నిర్ణయ సభలో అనేకమంది నిపుణులను చేర్చేందుకు కాంగ్రెస్ పార్టీకి వీలయింది. ఆవిధంగా వచ్చిన వారిలో ఎ.కె.అయ్యర్, ఎన్.జి.అయ్యంగార్, బి.ఆర్.అంబేడ్కర్‌లూ, అదేవిధంగా ఎప్పుడూ కాంగ్రెస్‌వాదికాని జాన్ మత్తయ్ వంటి కేబినెట్ మంత్రులూ, అప్పటికింకా హిందూ మహాసభ సభ్యుడిగానే వున్న ఎస్.పి.ముఖర్జీ మొదలైనవారు వున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభలోని సంస్థానాల ప్రతినిధులు కూడా ఒకవేళ వారు ఆల్ ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్ (సంస్థానాలలోని కాంగ్రెస్ సంస్థ)లో సభ్యులైవుంటే లేదా రాష్ట్రం నుంచి సభకు నామినేట్ చేయబడినవాళ్లు కాకుండా ఎన్నుకోబడిన వాళ్లైవుంటే వాళ్లు కూడా కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశాల్లో పాల్గొనే అవకాశం వుండేది. ఈవిధంగా మొత్తం

---

72. *యావద్దేశానికి, యావత్ ప్రభుత్వ యంత్రాగానికి సంబంధించినంతవరకు వాళ్లు ప్రత్యేక పాలకవర్గంగా వుండవచ్చు. అయితే ఈ సంక్లిష్ట అంశాన్ని అది నేరుగా సభా వ్యవహారాలకు వర్తించినప్పుడు మాత్రమే ఇందులో ప్రస్తావించడం జరిగింది. పైగా సభలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియ కేబినెట్ ప్రక్రియకు భిన్నంగా వుండేది. ఉదాహరణకి నిర్ణయాలు తీసుకునే ప్రక్రియను సభ బయటకు విస్తరించడం ప్రమాదకరమవుతుందని తర్వాతి పేజీల్లో వివరించడం జరిగింది. పటేల్, ఆజాద్‌ల మరణం, ఇతర మార్పులవల్ల తదనంతరకాలంలో ఈ ప్రమాదం మరింత పెరిగింది.*

73. *సిఎడి VII, 18,760–61; బ్రిజేశ్వర్ ప్రసాద్.*

Poor Students Book - Free Cost Education

మీద 300 మందికి పైగా వున్న రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో కాంగ్రెస్ సభా పక్షం మీటింగ్‌లో పాల్గొనే అర్హత లేని వారి సంఖ్య 80కి మించి వుండేది కాదు.

కాంగ్రెస్ సభా పక్షం, రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) లో పార్టీ గ్రూప్ అయిన కాంగ్రెస్ పార్లమెంటరీ పక్షం – ఈ రెండూ ఒకేరకం సభ్యత్వాన్ని పంచుకున్నప్పటికీ వాటి పనితీరు వేరువేరుగా వుండేది.[74] అలాంటి బృందం ఎలా పనిచేయాలని ఆశిస్తామో పార్లమెంటరీ పార్టీ అలాగే పనిచేసేది.[75] దానికి పార్టీ నాయకులతో కూడిన ఒక ఎగ్జిక్యూటివ్ కమిటీ వుండేది. ఆ కమిటీ సమావేశాలకు ప్రధాన మంత్రి లేదా ఉప ప్రధాన మంత్రి అధ్యక్షత వహించడం ఆనవాయితీగా వుండేది. కాంగ్రెస్ శాసన సభా పక్షానికి మాత్రం ఎలాంటి ఎగ్జిక్యూటివ్ కమిటీ లేదు. దాని సమావేశాలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే అధ్యక్షత వహించేవారు. ప్రభుత్వ నేతలకు ఆ సమావేశాల్లో సాధారణ సభ్యత్వాన్ని మించి ఎలాంటి అధికారిక హోదా వుండేది కాదు. శాసనసభా పక్షం లక్ష్యం ఒక రాజకీయ పార్టీ తాలూకు శాసనపరమైన కార్యక్రమానికి హామీని ఇవ్వడం కాదు. రహస్య ఫోరంగా, నిర్ణయం తీసుకునే అంగంగా సేవలు అందించడం దాని ధ్యేయం. తత్ఫలితంగానే మొత్తం జాతి అవసరాలనూ, ఆకాంక్షలనూ నెరవేర్చే రాజ్యాంగంలో జాతీయ ఐక్యత, ఉద్దేశం వ్యక్తమయ్యాయి.

ప్రత్యేక పాలకవర్గం ప్రభావం శాసన సభాపక్షం మీద వుండేది కానీ అది ఆధిపత్యం చెలాయించేది కాదు. చర్చలు కర్జన్ రోడ్‌లోని కాన్‌స్టిట్యూషన్ హౌస్‌లో చాలావరకు మధ్యాహ్నం పూట జరిగేవి. రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చలు పూర్తి స్థాయిలో, నిర్మొహమాటంగా ఒకోసారి వాడిగా వేడిగా సాగేవి. ప్రజాసేవల వంటి అంశాలపై; ఆస్తి, వ్యక్తి స్వేచ్ఛ, ఫెడరల్ నియమాలు, భాష వంటి శాసన సంబంధ విషయాలపై కాంగ్రెస్ పార్టీ పరిధిలోనే అభిప్రాయ బేధాలు స్పష్టంగా కనిపించేవి. ఎ.కె.అయ్యర్, ఎన్.జి.అయ్యంగార్ వంటి కాంగ్రెసేతరులు తమ మనసులోని మాటని స్వేచ్ఛగా చెప్పేవారు. న్యాయపరమైన విషయాల గురించి, విధానపరమైన అంశాలు కాకుండా ముసాయిదా రచన గురించీ అంబేద్కర్ సలహాలను తీసుకునేవారు. మొదట్లో ఈ బయటి వ్యక్తులపట్ల సీనియర్ కాంగ్రెస్‌వాదులు కొందరు అసహనం వ్యక్తంచేసేవారు. పండిత్

---

74. *ఇక్కడో మినహాయింపు: సంస్థానాలు డొమినియన్ అధికారాన్ని ఒప్పుకున్న అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు సంస్థానాల ప్రతినిధులకు రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) సమావేశంలో పాల్గొనే హక్కు వుండేది. కానీ వాళ్లు ఎప్పుడో తప్ప ఈ సమావేశాల్లో పాల్గొనలేదు. చూడండి: రిపోర్ట్ ఆఫ్ ద కమిటీ ఆన్ ది ఫంక్షన్స్ వయా ది కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ, పారా 6, సి.ఎ., రిపోర్ట్స్ ఆఫ్ కమిటీస్, సెకండ్ సిరీస్, పేజి 43. దీనివల్లనే రాష్ట్రాల ప్రతినిధులు పార్లమెంటరీ పార్టీ సమావేశాల్లో అరుదుగా పాల్గొనేవారు.*

75. *కాంగ్రెస్ పార్లమెంటరీ పక్షం పనితీరుపై జరిగిన సమగ్ర చర్చ గురించి, స్వాతంత్ర్యానికి ముందు సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ దాని మంచి చెడుల గురించి తెలుసుకునేందుకు చూడండి: డబ్ల్యు. హెచ్. మోరిస్ జోన్స్, 'పార్లమెంట్ ఇన్ ఇండియా'.*

Poor Students Book - Free Cost Education

కుంబ్రు ఇలా అన్నారు: 'మీరు గనక కఠినంగా, పట్టువదలకుండా వుంటే వాళ్లే దారికొస్తారు.'[76] చర్చనీయాంశం – ముసాయిదా రాజ్యాంగంలోని ఓ క్లాజుకు, దాని సవరణకు సంబంధించిందిగానీ లేక ఓ సభా కమిటీ నివేదిక గానీ అయివుండవచ్చు. కేబినెట్ స్వయంగా ప్రతిపాదించిన అంశం లేదా దానిపై చేసిన వ్యాఖ్యానం అయివుండవచ్చు. వివిధ ఇతర కమిటీలు సిఫారసులు చేసి వుండవచ్చు. అదేవిధంగా కోరిన, కోరని అంశాలపై మంత్రిత్వ శాఖల సాంకేతిక, విధానపర సలహాలూ, సమాఖ్య సమస్యలపై ప్రత్యేకించి ప్రొవిన్షియల్ ప్రధానమంత్రులు, ఆర్థిక మంత్రుల వంటి అర్హులైన రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులూ అందుబాటులో వుండేవారు. కలకత్తా బార్ అసోసియేషన్ వంటి బయటి సంస్థలు కూడా సిఫారసులు చేస్తుండేవి. ఇక ప్రత్యేక పాలకవర్గం ఆలోచనలు, వాళ్ల ఏకీభావం లేదా భిన్నాభిప్రాయం ఎలాగూ స్పష్టంగా వుండేవి. అయితే, అవి ఎంత ముఖ్యమైనవైనా లేదా ఆ నియమం ఎంత సున్నితమైన పదజాలంతో కూడుకుని వున్నదైనా అసెంబ్లీ పార్టీ చర్చించి నిర్ణయం తీసుకోవలసివుండేది. ప్రతి సవరణ, సూచించబడ్డ ప్రతి నియమం కాంగ్రెస్ పార్టీ ముందు పెట్టడం జరిగేది. చివరగా సభ దానిని చర్చించి సవరణతో గానీ, యధాతధంగా గానీ ఆమోదించేది. ఆ అంశంపై ఇక అదే తుది నిర్ణయంగా వుండేది.[77] "ఈ సభలో ఆమోదం పొందేందుకు అంతిమ ఆదేశం ఇవ్వగలిగినది శాసనసభాపక్షం మాత్రమే."[78]

సభలో వెల్లువెత్తే అనేక రకాల అభిప్రాయాలకూ, పార్టీలోని అంతర్గత ప్రతిపక్షానికీ ప్రత్యేక పాలక వర్గం వివిధ కారణాలవల్ల ప్రతిస్పందించేది. ప్రత్యేక పాలకవర్గం నేతలు స్వేచ్ఛాయుత, ప్రజాస్వామిక భారత దేశం కోసం తమ జీవితాన్ని ధారపోయడమేకాదు వాళ్లు ఆచరణాత్మక ప్రజాస్వామిక వాదులు.[79] ఉదాహరణకు పటేల్‌కు ప్రత్యేక పాలక వర్గంలో దేనికీ లొంగని స్థిర చిత్తుడనే పేరుంది. కానీ, సలహా సంఘంలో ఆయన అల్పసంఖ్యాక వర్గాల సమస్య పట్ల వ్యవహరించిన తీరు, వారి భయాలను ఓపికగా

---

*76. ఈ రచయిత కిచ్చిన ఇంటర్వ్యూలో.*

*77. ఎస్.ఎన్.ముఖర్జీ 19 డిసెంబర్ 1949న వి.పి.మీనన్‌కి రాసిన లేఖలో; న్యాయ మంత్రిత్వ శాఖ పురాతన పత్రాలు.*

*78. సిఎడి IX, 7,733, మహమ్మద్ సాదుల్లా. సాదుల్లా ముసాయిదా కమిటీ సభ్యుడు. ముస్లింలీగ్ సభ్యుడు. దేశ విభజన అనంతరం ఈయన రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశించారు. కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై సభలో ప్రవేశించిన కాంగ్రెసేతర లేదా కాంగ్రెస్ వ్యతిరేక సభ్యులకు విరుద్ధంగా ఆయన అసలు సభా పక్షం సభ్యుడు కాదు. సభపై అసెంబ్లీ పార్టీ నియంత్రణ ఆయనకు వెగటుగా వుండేది. సభపై అసెంబ్లీ పార్టీ నియంత్రణ గురించిన అంబేద్కర్ అభిప్రాయాల కోసం బ్రెచర్ రాసిన 'నెహ్రూ : ఎ పొలిటికల్ బయాగ్రఫీ'ని, పేజి 423 కూడా చూడండి.*

*79. సభ సభ్యుడు మహావీర్ త్యాగి దీనితో ఏకీభవించలేదు. ప్రభుత్వ వైఖరి అహంకారపూరితంగా వుందని భావించారు: 'ఇక్కడ ఈ సభలో కూడా ఎలాంటి ప్రతిపక్షం కనిపించడం లేదు. విదేశాలలో ప్రతిపక్ష పార్టీలతో వ్యవహరిస్తున్నంత ఉదారతతో కూడా ఇక్కడి ప్రతిపక్షాన్ని చూడటంలేదు.' సిఎడి IX, 5, 195.*

Poor Students Book - Free Cost Education

వినడం ప్రశంసలందుకుంది. అసలు ఈ ప్రత్యేక పాలకవర్గం అంతర్గత సంఘర్షణల వల్ల ఒక ఐక్య కూటమిగా వ్యవహరించేది కాదు. నెహ్రూ, పటేల్‌లు ఒక అంశంపై విభేదించినప్పుడు– ఉదాహరణకి ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న ఆస్తికి నష్టపరిహారం చెల్లించడం వంటి అంశాలపై వారు సభలో తమకు మద్దతు కూడగట్టుకునేందుకు ప్రయత్నించేవారే తప్ప ఇష్టారాజ్య పరిష్కారాలకు ఆస్కారం వుండేది కాదు.[80]

ప్రత్యేక పాలక వర్గ ప్రతిస్పందన అత్యంత ఆచరణాత్మకంగా లేదా అత్యున్నత నైతిక ప్రమాణాలతో వుండటం స్పష్టంగా గమనించవచ్చు. అత్యధికుల ఆమోదంతో రూపొందే రాజ్యాంగం బాగా పనిచేస్తుందనీ, నూతన భారత దేశానికి అది స్థిరమైన పునాదులు వేస్తుందనీ నమ్మేవారు. అందుకే సాధ్యమైనంతవరకూ ఏకాభిప్రాయాన్ని సాధించేందుకు ప్రయత్నించేవారు.[81] నిర్ణయాలను ఏకగ్రీవంగా తీసుకోవాలని నెహ్రూ రాజ్యాంగ నిర్ణయ సభకు సూచిస్తుండేవారు. ఏకాభిప్రాయానికిరాని సమస్యకు బయట పరిష్కారం కనుగొనేందుకు వీలుగా రాజేంద్ర ప్రసాద్ అప్పుడప్పుడు సభను వాయిదా వేస్తుండేవారు. 'ఓటు ఒకోసారి ఎవరూ వాంఛించని పరిణామానికి దారితీస్తుంది' అన్నారాయన ఒక సందర్భంలో.[82] 'సభ ఏకాభిప్రాయానికి రాలేకపోయినప్పుడు' పండిత్ పంత్ సభలో ఒక ప్రత్యేక నిబంధన ద్వారా దానిని వాయిదాను ప్రతిపాదించేవారు.[83]

ఈ ప్రత్యేక పాలకవర్గం ఏకాభిప్రాయ సాధనకోసం తన తిరుగులేని పరపతిని తప్పకుండా ఉపయోగించేది. అయితే బలప్రయోగం మీద కంటే– సంప్రదింపులతో ఒప్పించడం మీద ఆధారపడి ప్రత్యేక పాలక వర్గ సభ్యులు ఆయా ప్రశ్నలకూ, సభలోని ప్రతిపక్షానికీ వివరణ యిచ్చేవారు. తద్వారా తమ శక్తినీ, పలుకుబడినీ సంఘటితం చేసుకుంటూ హేమా హేమీ ప్రత్యర్థుల మీద సైతం దాదాపు ప్రతిసారీ విజయం సాధించేవారు. అయితే, జటిలమైన సమస్యలు తలెత్తినప్పుడు, ఆచరణసాధ్యమైన పరిష్కారం కోసం, శాశ్వత ఒప్పందంకోసం సభ మానసిక స్థితికి అనుగుణంగా వాళ్లు వెనక్కి తగ్గేవారు.

ప్రత్యేక పాలక వర్గానికి తీవ్ర వ్యతిరేకత ఎదురైనప్పుడు లేదా తన సభ్యుల్లో చీలిక వచ్చి ఎవరికి వారు మద్దతు కూడగట్టుకునేటప్పుడు పార్టీ సమావేశంలో ఓటింగ్ జరిగేది. ఆ ఓటింగ్‌లో ఏ పక్షానికి ఆధిక్యత లభిస్తే దానినే పార్టీ నిర్ణయంగా పరిగణించేవారు.

---

*80. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు వంటి కొన్ని అంశాలను ప్రత్యేక పాలక వర్గం అంగీకరించింది (ఇక్కడ ఈ కేసులో మాత్రం వారు వ్యతిరేకం). కానీ వర్కింగ్ కమిటీ, కాంగ్రెస్‌లు మాత్రం ఈ విషయంపై నిలువునా చీలిపోయాయి. ఏ గ్రూపూ తన సంకల్పాన్ని కనబరచలేకపోయింది. అందుకే 1953 వరకూ ఏ నిర్ణయం తీసుకోలేదు. 1956 లోనే పూర్తి స్థాయిలోముందుకు వచ్చింది.*

*81. ఏకాభిప్రాయం గురించిన మరింత వివరణకోసం, ప్రత్యేకించి రాజ్యాంగ నిర్మాణానికి భారతదేశం అనుసరించిన విధానంకోసం ముగింపు అధ్యాయాన్ని చూడండి.*

*82. సిఎడి VIII, 20, 821.*

*83. సిఎడి VII, 7, 431*

Poor Students Book - Free Cost Education

పార్టీ క్రమశిక్షణను కాపాడటం కోసం విప్ జారీ చేసేవారు.[84] ఒకవేళ ఓటింగ్ పోటాపోటీగా వుండి సమస్య తేలనప్పుడు, రెండు పక్షాలూ మొండిగా వున్నప్పుడు విప్ వుండేది కాదు. సంప్రదింపులను కొనసాగించేవారు లేక సభలో స్వేచ్ఛా ఓటింగ్ ద్వారా సమస్యను పరిష్కరించేవారు. భాషా సమస్య లేదా న్యాయపరమైన ప్రక్రియలకు సంబంధించిన వివాదాల వంటి ఎంతో ముఖ్యమైన విషయాలలో లేదా అంతరాత్మ ప్రబోధం తప్పనిసరి అయిన సందర్భాలలో అరుదుగా విప్ జారీ చేసేవారు. ఏకాభిప్రాయం ద్వారా ఒక అంగీకారానికి వచ్చేంతవరకూ ఆ సమస్య సాధారణంగా శాసన సభా పక్షం సమావేశ పరిధిలోనే వుండేది. చిన్న చిన్న అంశాలపై, రొటీన్ విషయాలపై ముఖ్యంగా ప్రతిపాదించబడ్డ అనేక నియమాలు పార్టీ సమావేశ ఆమోదం పొందినట్టు చూపించడానికి విప్‌ను జారీ చేసేవారు.[85]

కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సభ్యులు ప్రజాస్వామిక పద్ధతిలో నిర్ణయాలు తీసుకోవడం వలన, తమకే తెలివీ అధికారం వున్నాయన్న అహాన్ని దగ్గరకు రానీయకపోవడం వలన అందరూ ఆమోదించే రాజ్యాంగం రూపొందేందుకు వీలయింది. ఒకవేళ రాజ్యాంగ నిర్ణయ సభలో తక్కువ మెజారిటీతో, అత్యధికుల వ్యతిరేకతతో రాజ్యాంగం ఆమోదం పొందివుంటే – అది పనికిరానిదనీ, దానికి మద్దతు లేదనీ, దేశ ప్రయోజనాలకు విరుద్ధమైనదనీ అనేవారు. కొందరు సభ్యుల సందేహాలు వున్నప్పటికీ, అందరి ప్రశంసలతో రాజ్యాంగ నిర్ణయ సభ రాజ్యాంగాన్ని ఆమోదించింది. నెహ్రూ మౌలిక లక్ష్యపు సాకారంగా ఈ రాజ్యాంగాన్ని జాతికి సమర్పించవచ్చు: "నలభై కోట్ల మంది భారతీయుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రాయబడిన రాజ్యాంగమిది."[86]

---

*84. సభా పక్షం విప్‌లు దాదాపు ఎప్పుడూ సాధారణ మెజారిటీ కంటే ఎక్కువ మంది సమర్థింపును కూడగట్టే బలమైన సాధనాలు. పండిత్ పంత్ వంటి ప్రముఖుల నోరు మూయించడానికి అదొక బలమైన ఆయుధంగా ఉపయోగపడేది. పంత్ కోసం చూ. సిఎడి IV, 8, 808 ఎఫ్ఎఫ్. 'సభ్యులు అనేకుల సమిష్టి జ్ఞానంతో నడిపించబడాలి' అన్న ఉద్దేశంతో ఆయన పార్టీ నిర్ణయానికి కట్టుబడి వుండేవారు. అయితే విప్ ప్రతి సభ్యుడి నోరూ మూయించలేకపోయేది. ఎస్.ఎల్.సక్సేనా దానిని గట్టిగా వ్యతిరేకిస్తూ మాట్లాడేవారు. ఆ తప్పుకు ఆయనను ఎప్పుడూ శిక్షించలేదు. కుంజ్రూ వంటి కాంగ్రెస్ టికెట్‌పై సభలో ప్రవేశించిన స్వతంత్రులు (ఇండిపెండెంట్లు) కూడా విప్‌ను ఎప్పుడూ పాటించేవారు కాదు.*

*85. అనేక డాక్యుమెంటరీ సాక్ష్యాలపై, డజను కంటే ఎక్కువ మంది సభ మాజీ సభ్యులతో, సచివాలయ సిబ్బందితో జరిపిన ఇంటర్వ్యూలపై ఆధారపడి ఈ నిర్ణయం తీసుకునే ప్రక్రియ గురించిన వివరాలు రాయడం జరిగింది. అసెంబ్లీలో నిర్ణయాలు తీసుకునే ప్రక్రియపై మరింత చర్చ కోసం అధ్యాయం 13 చూడండి.*

*86. సిఎడి I, 5, 60*

Poor Students Book - Free Cost Education

# 2 సామాజిక విప్లవానికి ఏది దారి?

"భారతదేశానికి సేవ చేయడమంటే కోట్లాది బాధితులకు సేవచేయడమే. దానర్థం దారిద్ర్యాన్నీ, అజ్ఞాన్నీ, అనారోగ్యాన్నీ, అవకాశాలలో అసమానతలనూ నిర్మూలించడం. ప్రతి కంటిలోని, ప్రతీ కన్నీటి బొట్టునూ తుడవాలనేది ఈ తరం మహాత్ముడి ప్రగాఢ కోరిక. అది మన చేతిలో లేకపోవచ్చు. కానీ, కన్నీళ్లూ, కష్టాలూ వున్నంతవరకూ మన పని పూర్తికాదు."

– *జవహర్ లాల్ నెహ్రూ*

మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిననాటి నుండి భారతదేశంలో జాతీయ విప్లవం, సామాజిక విప్లవం రెండూ సమాంతరంగా సాగుతూవస్తున్నాయి.[1] స్వాతంత్ర్య సాధనతో జాతీయ విప్లవం పూర్తవుతుంది కానీ, సామాజిక విప్లవం మాత్రం తప్పనిసరిగా అలాగే కొనసాగాల్సి వుంటుంది. స్వాతంత్ర్యం అంటే దానికదే లక్ష్యం కాదు. 'లక్ష్యానికి అదొక సాధనం' మాత్రమే అన్నారు నెహ్రూ. 'ప్రజలు ఉన్నత స్థితికి ఎదిగేలా చేయడం, తద్వారా మానవత్వాన్ని పెంపొందించడమే ఆ లక్ష్యం' అన్నారు.[2]

రాజ్యాంగ నిర్ణయ సభ తొలి కర్తవ్యం (సభ సభ్యులకు నెహ్రూ చెప్పారు) "నూతన రాజ్యాంగం ద్వారా భారతదేశాన్ని విముక్తి చేయడం, తిండి లేనివాళ్లకి తిండిపెట్టడం, బట్టలు లేనివాళ్లకి బట్టల్ని సమకూర్చడం, ప్రతి భారతీయుడికీ తనలోని శక్తి సామర్థ్యాలకు దీటుగా అభివృద్ధిచెందేందుకు వీలుగా అన్నివిధాలా అవకాశాలను కల్పించడం."[3]

రాజ్యాంగ నిర్ణయ సభలో దక్షిణ భారతదేశానికి చెందిన ప్రముఖ సభ్యుడూ, ఒక పెద్ద వార్తాపత్రిక సంపాదకుడూ అయిన కె. సంతానం ఆనాటి పరిస్థితిని మూడు విప్లవాల రూపంలో అభివర్ణించారు. మొదటిది రాజకీయ విప్లవం. అది 'స్వాతంత్ర్య సాధనతో ముగిసిపోతుంది'. రెండోది సామాజిక విప్లవం అంటే 'పుట్టుక, కులం, మతం, సంప్రదాయలపై ఆధారపడిన మధ్యయుగాలపద్ధతి నుంచి భారత దేశాన్ని బయటకు తెచ్చి – చట్టం, వ్యక్తిగత ప్రతిభ, లౌకికవిద్య అనే ఆధునిక పునాదుల మీద సామాజిక వ్యవస్థను పునర్నిర్మించడం'. ఇక మూడవ విప్లవం ఆర్థికపరమైనది: 'ఆదిమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, శాస్త్రీయ, ప్రణాళికాబద్ధ వ్యవసాయిక, పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థగా

---

1. *ఈ సందర్భంగా మనకు అంటరానితనానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటం, 1931 నాటి కరాచీ తీర్మానంలోని అంశాలూ, 1945 నాటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళిక గుర్తుకు రావచ్చు. ఈ రెండు విప్లవాలకు సమాంతరమైన ఇతర అంశాల కోసం ఆచార్య నరేంద్ర దేవ్ రాసిన 'సోషలిజం అండ్ ది నేషనల్ రివల్యూషన్' పే.4ని, ఈ పుస్తకంలోని 3వ అధ్యాయాన్ని చూడండి.*
2. *జవహర్‌లాల్ నెహ్రూ, 'యూనిటీ ఆఫ్ ఇండియా', పే.11, 1938 నాటి రచన.*
3. *సి.ఎ.డి.II, 3, 316*

Poor Students Book - Free Cost Education

తీర్చిదిద్దడం.'[4] సర్వేపల్లి రాధాకృష్ణ (ఈ పుస్తకం వెలువడేనాటికి రాష్ట్రపతి అయ్యారు) ఇలా అన్నారు: "భారత దేశానికి సామాజిక, ఆర్థిక విప్లవం తప్పనిసరిగా కావాలి. సామాన్య మానవుడి ప్రాథమిక అవసరాలను తీరుస్తూ సహజమైన సంతృప్తిని అందించడం కోసమే కాకుండా అంతకంటే లోతుగా భారతీయ సామాజిక వ్యవస్థలో మౌలికమైన మార్పును తీసుకొచ్చేవిధంగా దానిని రూపుదిద్దాలి."[5]

ఈ మహత్తరమైన సామాజిక మార్పును సాధించడం మీదనే భారతదేశ మనుగడ ఆధారపడి వుంది. "ఒకవేళ ఈ సమస్యను మనం త్వరగా పరిష్కరించలేకపోతే కాగితం మీద రాసుకున్న మన రాజ్యాంగాలన్నీ పనికిరానివీ, అర్థంలేనివీ అవుతాయి... భారతదేశం దిగజారితే అందరూ దిగజారుతారు. భారతదేశం అభివృద్ధి చెందితే అందరూ అభివృద్ధి చెందుతారు. భారతదేశం జీవిస్తే అందరూ జీవిస్తారు"[6] అంటూ జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులను హెచ్చరించారు. ఈనాటి ఆధునిక సమాచార వ్యవస్థల, కమ్యూనిస్టు విప్లవాల యుగంలో భారత దేశం సమయాన్ని వృథా చేయజాలదు. తన అస్తిత్వాన్ని కాపాడుకునేందుకు భారతదేశం తప్పనిసరిగా స్వతంత్రంగా, కమ్యూనిస్టేతర దేశంగా వుండాలని భారతీయులు భావిస్తారు. "ఇవాళ దేశం సత్వర పరిణామమో– హింసాత్మక విప్లవమో ఏదో ఒకదానిని ఎంచుకోవాలి. ఎందుకంటే భారత ప్రజానీకం తమ కనీసావసరాలు నెరవేరేందుకు ఎంతో కాలం వేచిచూస్తూ వుండలేరు." అన్నారు సంతానం.[7]

రాజ్యాంగ నిర్ణయ సభ కర్తవ్యం దేశ అంతిమ లక్ష్యమైన సామాజిక విప్లవాన్నీ, జాతీయ పునరుజ్జీవనాన్నీ సాధించేందుకు దోహదపడే రాజ్యాంగాన్ని రూపొందించడం. అయితే, ఇది ప్రాథమిక హక్కులను రాయడం లేదా పీఠికలో నైతిక సూత్రాలను పొందుపరచడం కంటే ఎంతో కష్టమైన పని. అసలు ఎలాంటి రాజకీయ వ్యవస్థలు సామాజిక విప్లవాన్ని ప్రోత్సహిస్తాయి లేదా కనీసం అనుమతిస్తాయి? దేశంలో అనువైన పరిస్థితులు లేకపోతే సామాజిక ప్రగతి గురించిన ఆలోచన అర్థంలేని భావోద్వేగంగా మాత్రమే మిగిలిపోతుంది. దేశం సమైక్యంగా వుండకపోతే, ప్రభుత్వం సుస్థిరంగా లేకపోతే,

---

*4. కె. సంతానం న్యూ ఢిల్లీ హిందూస్థాన్ టైమ్స్ (దానికి ఆయన సంయుక్త సంపాదకులు) విభాగంలో 8 సెప్టెంబర్ 1946లో రాసిన వ్యాసం.*

*5. సి.ఎ.డి.II, 1, 269–73. రాజ్యాంగ నిర్ణయ సభలో చాలామంది సభ్యులకు ఇలాంటి అభిప్రాయాలు వుండేవి. రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ దేశానికి హామీ యిస్తూ దేశంలో చక్కని జీవన పరిస్థితులను నెలకొల్పేందుకు దారిద్ర్యాన్నీ, కుళ్ళునీ, దోపిడీనీ రూపు మాపడమే రాజ్యాంగ నిర్ణయ సభ, ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. సిఎడి V, 1, 2,. 'ఆకలిని నిర్మూలించి ప్రతి పౌరుడికీ సామాజిక న్యాయం అందించడం ప్రభుత్వ ధర్మం' అన్నారు; బి. దాస్. సిఎడి V, 11, 367.*

*6. సిఎడి II, 1,317–18.*

*7. ది హిందూస్థాన్ టైమ్స్, 17 ఆగస్ట్ 1947.*

Poor Students Book - Free Cost Education

ఆ ప్రభుత్వానికి ప్రజల సహకారమూ, అభిమానమూ కొరవడితే ఆర్థిక ప్రగతి సాధ్యం కాదు. ఆ ప్రభుత్వం సామాజిక మార్పుకోసం కృషి చేయజాలదు. మరి, ఈ ఉపలక్ష్యాలను సాధించేందుకు ఎలాంటి రాజకీయ వ్యవస్థలు దోహదం చేస్తాయి? తద్వారా సామాజిక మార్పు మరింత సులభంగా జరిగేందుకు అనువైన పరిస్థితులను అవి ఎలా కల్పిస్తాయి? రాజ్యాంగం కేంద్రీకృతంగా, సమాఖ్య పద్ధతిలో వుండాలా? లేక పూర్తిగా వికేంద్రీకరించ బడాలా? ప్రభుత్వం నెహ్రూ, పటేల్, ఆజాద్, రాజేంద్రప్రసాద్‌ల వంటి మంచి నిరంకుశ నేతల అదుపాజ్ఞలతో నడిచేదిగా వుండాలా? లేక ప్రజాస్వామిక కార్యనిర్వహణాధికార వర్గం, శాసన, న్యాయ వ్యవస్థలతో, సర్వసాధారణంగా ఆమోదించబడిన అధిక్రమంతో కూడిన ప్రభుత్వ పరిపాలనగా వుండాలా? వీటన్నింటికంటే రాజ్యాంగ నిర్ణయ సభ రాజ్యాంగ విధానం కోసం ఏ రాజకీయ సంప్రదాయాన్ని – అంటే ఐరోపా పద్ధతినా లేక భారతీయ పద్ధతినా... దేనిని అనుసరించాలి అన్నది మరింత ప్రాథమికమైన అంశం. వీటిలో ఏ మార్గం ద్వారా భారతదేశం తన సామాజిక విప్లవ లక్ష్యాన్ని సాధించగలుగుతుంది?

## ప్రత్యామ్నాయాలు

ఐరోపా–అమెరికా రాజ్యాంగ సంప్రదాయాన్ని ఆదర్శంగా తీసుకోవడమంటే భారతదేశం వలసవాద కాలంలో ఏ దిశలో వెళ్లిందో సరిగ్గా ఆ దిశలోనే కొనసాగడం అవుతుంది. అలాకాకుండా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు దేశ అవసరాలకు తగిన దేశవాళీ వ్యవస్థలకోసం సుసంపన్నమైన జాతీయ వారసత్వాన్ని ఆదర్శంగా తీసుకుంటే అప్పుడు రాజ్యాంగం చాలావరకు గ్రామం, గ్రామపంచాయితీలపై ఆధారపడి, వాటిపై గాంధేయ పద్ధతిలో పరోక్ష, వికేంద్రీకృత ప్రభుత్వాన్ని నిర్మించివుండేది. ఈ రెండు రకాల పద్ధతులలోనూ రాజ్యాంగం తప్పనిసరిగా ప్రజాస్వామికంగా వుండాల్సిందే తప్ప గతంలో భారతదేశంలో వున్నట్టు నిరంకుశ రాచరిక వ్యవస్థ మాదిరిగాగానీ, ఐరోపాలోని నియంతృత్వ, సోవియట్ వ్యవస్థల మాదిరిగాగానీ వుండేందుకు వీలులేదు.[8] రాజ్యాంగ నిర్ణయ సభ తీసుకున్న నిర్ణయం గురించీ, అది పార్లమెంటరీ రాజ్యాంగాన్ని ఎన్నుకోడానికి గల కారణాల గురించీ మునుముందు చర్చిద్దాం.

రాజ్యాంగ నిర్ణయ సభ ముందున్న ప్రత్యామ్నాయాల్లో గ్రామంపై ఆధారపడిన వ్యవస్థ గురించి లోతుగా పరిశీలించాల్సిన అవసరం వుంది. నిజమైన భారత దేశానికి ప్రతీక గ్రామమేనని అటు కొంతమంది ఆంగ్లేయులూ, ఇటు భారతీయులూ ఒకేలా అభిప్రాయపడతారు.[9] ఈ ఆధునిక కాలంలో కూడా భారతీయ ప్రాచీన జీవన విధానానికీ,

---

*8. లక్ష్యాల ప్రకటన భారతదేశం తప్పనిసరిగా గణతంత్రంగా వుండాలనీ, అధికారాలన్నీ 'ప్రజల నుంచే సమకూరాలనీ' పేర్కొంది, సిఎడి I, 5, 59.*

*9. ఆంగ్లేయుల్లో ప్రత్యేకించి మెట్‌కాఫ్, బాడెన్ పోవెల్‌ల, భారతీయుల్లో కె.ఎస్. షేల్‌వాస్కర్, కె.టి.షాల రచనలు చూడాలి.*

Poor Students Book - Free Cost Education

ఆలోచనకూ గ్రామమే ప్రతినిధిగా వుంది. ఇప్పటికీ విదేశీ సాంస్కృతిక ప్రభావానికి గురికాకుండా, ఏమాత్రం చెక్కుచెదరకుండా నిలిచింది గ్రామమేనని ఆ వ్యవస్థకు ప్రతినిధి అయిన మహాత్మా గాంధీ కనుగొన్నారు. అయితే భారతీయ గ్రామాల్లోని జీవితం ఆదర్శప్రాయమైనదని భావించలేదు; వైద్యపరంగా, ఆర్థికంగా, సామాజికంగా గ్రామీణ జీవితాన్ని సంస్కరించవచ్చనేది ఆయన విశ్వాసం. గ్రామీణ జీవితంలోని నిరాడంబరత, పట్టణ ప్రాంతంలోని మోసాలూ, విలువలులేని పారిశ్రామిక సమాజ వాతావరణం – మనిషి నైతికంగా జీవించేందుకూ, విధినిర్వహణా పథంలో నడిచేందుకూ, సరైన ప్రవర్తనను అలవరచుకునేందుకూ దోహదం చేస్తాయనీ, నిజమైన నాగరికతకు అర్థం ఇదేనని గాంధీ అభిప్రాయం.[10] అందువల్లనే సామాజిక వ్యవస్థలో గాంధీకి సంబంధించినంతవరకూ గ్రామం ఒక కీలకమైన ప్రమాణం. గ్రామంలోని పంచాయితీ, అక్కడి కుటీర పరిశ్రమలు ప్రభుత్వాన్నీ, నిత్యావసర వస్తువులనీ అందిస్తాయి; అక్కడి పొలాలు ఆహారాన్ని అందిస్తాయి. ఈ గ్రామ పునాదిపై ఆధారపడి రాజ్యరహిత, వర్గరహిత సమాజాన్ని నిర్మించవచ్చు. దానికి ప్రధాన మంత్రుల, ప్రభుత్వాల అవసరం వుండదు.[11] ప్రభుత్వం గురించి ఇంకా సంపూర్ణంగా రూపొందని గాంధీ ఆలోచనలు రెండు రకాలుగా వ్యక్తమయ్యాయి. ఒకటి, గాంధీ స్వయంగా సూచించినట్టు కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రూపొందించడం. రెండు ఆయన శిష్యుల ఆకాంక్షమేరకు రాజ్యాంగ నిర్ణయ సభలో వారికి చోటు కల్పించడం.

కాంగ్రెస్ రాజ్యాంగాన్ని సవరించేందుకు ఏర్పడ్డ కమిటీకి గాంధీ రెండు ప్రణాళికలను – 1946 జనవరిలో ఒకటి, 1948 జనవరిలో మరొకటి యిచ్చారు.[12] రెండోది సరిగ్గా ఆయన హత్యకు గురైన రోజే యిచ్చారు. దానిని గాంధీ వీలునామాగా పరిగణిస్తున్నారు. అది చాలా సమగ్రంగా కూడా వుంది. కాంగ్రెస్ పార్టీని ఒక ప్రచార సాధనంగా, పార్లమెంటరీ యంత్రంగా కాకుండా దేశ వ్యాప్తంగా వున్న పంచాయితీలపై ఆధారపడి పనిచేసే ఒక సామాజిక సేవా సంస్థగా తీర్చిదిద్దడం ఆ ప్రతిపాదన ఉద్దేశం.[13] గాంధీ ప్రతిపాదన ప్రకారం ప్రతి గ్రామం ఒక యూనిట్‌గా వుంటుంది. రెండు పంచాయితీలు కలిసి ఒక ఎన్నికైన నాయకుడితో పనిచేసే పక్షంగా ఏర్పడుతుంది. అలాంటి యాభైమంది నాయకులు కలిసి ఒక ద్వితీయ శ్రేణి నేతను ఎన్నుకుంటారు. అతను వాళ్లందరి కృషిని సమన్వయం చేయడంతో పాటు జాతీయస్థాయి సేవకు అందుబాటులో వుంటాడు. ద్వితీయ

---

*10. గాంధీ, హింద్ స్వరాజ్, పే.61–63; అక్టోబర్ 1945లో గాంధీ నెహ్రూకు రాసిన లేఖలు, 'ఎ బంచ్ ఆఫ్ ఓల్డ్ లెటర్స్, పే.505–12 చూడండి.*

*11. 'గాంధీయన్ కాన్‌సెప్ట్ ఆఫ్ స్టేట్' లో ఎన్.సి.భట్టాచార్య, ఎడిటర్ బి.బి.మజుందార్, పే.30–31.*

*12. ఈ రెండు ప్రణాళికలూ ఎన్.వి.రాజ్‌కుమార్ ఇంగ్లీషు అనువాదం 'డెవలప్‌మెంట్ ఆఫ్ ది కాంగ్రెస్ కాన్‌స్టిట్యూషన్' చూడవచ్చు.*

*13. జనవరి 1948 ప్రణాళిక, అదే పుస్తకం., పే.145.*

Poor Students Book - Free Cost Education

శ్రేణి నాయకులంతా కలిసి అన్ని బృందాలను క్రమబద్ధీకరించేందుకు, నియంత్రించేందుకు జాతీయ స్థాయిలో ఒక నాయకుడిని ఎన్నుకుంటారు.[14]

కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ ప్రభావం కారణంగా పార్టీ రాజ్యాంగ కమిటీ గాంధీ సలహాలను ఆమోదించలేదు. తన రాజకీయ పాత్రను వదులుకునేందుకు గానీ, వికేంద్రీకరించబడేందుకు గానీ కాంగ్రెస్ పార్టీ ఒప్పుకోలేదు.[15] అయితే, ఆ కమిటీ నూతన రాజ్యాంగం మాత్రం మొట్టమొదటిసారిగా గ్రామాల్లో లేదా గ్రామ సముదాయాల్లో 'ప్రాథమిక కాంగ్రెస్ పంచాయితీ'లను కాంగ్రెస్ పార్టీ తాలూకు నిర్వహణాపరమైన ప్రాథమిక యూనిట్‌లుగా ఏర్పాటుచేసింది.[16] కొంతమేరకు అధిక్రమంతో కూడిన నేతలను పరోక్ష పద్ధతిలో ఎన్నుకోవడం కూడా జరిగింది. పంచాయితీ సభ్యులు వార్షిక కాంగ్రెస్‌కు ప్రతినిధులను ఎన్నుకున్నారు. ప్రతి ప్రావిన్స్‌లో ఆ ప్రతినిధులు ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీగా ఏర్పడ్డారు. వాళ్లు తిరిగి అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఎఐసిసి)ని ఎన్నుకున్నారు. వికేంద్రీకరణ కేవలం ఈ మేరకే జరిగింది. పార్టీ వ్యవహారాలపై పార్టీ అధిష్ఠానం ఆధిపత్యం ఎప్పటిలాగే కొనసాగింది. శక్తివంతమైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని పార్టీ అధ్యక్షుడు ఎంపిక చేస్తాడు. ఆ అధ్యక్షుడిని ఎఐసిసి వంటి చిన్న అంగం కాకుండా మొత్తం పార్టీ ప్రతినిధులంతా కలిసి ఎన్నుకుంటారు. పార్టీలోని ఇతర ఏ విభాగమైనా సరే పార్టీ అధ్యక్షుడిని గానీ, వర్కింగ్ కమిటీని గానీ సవాలు చేయడం చాలా కష్టం. కాంగ్రెస్ పార్టీ తన సంఘటితశక్తినీ, కేంద్రీకృత ఆధిపత్య వ్యవస్థనూ కాపాడుకోవాలని నిర్ణయించుకోవడం వెనక - ఎన్నికలలో గెలవడం, తద్వారా అధికార పీఠాన్ని కాపాడుకోవడం వంటి తన కారణాలు తనకున్నాయి. అయితే, పార్టీ నాయకత్వం మాత్రం పార్టీ లాభం కోసం కంటే జాతి మనుగడ కోసమే ఎక్కువగా పాటుపడింది. జాతి ఐక్యతకూ, సామాజిక ప్రగతికీ బలమైన, సుసంఘటితమైన కాంగ్రెస్ పార్టీ అవసరమని పార్టీ నాయకత్వం భావించింది. 1947 వేసవిలో జారీ చేసిన పార్టీ లేఖలో ఈ విధానం స్పష్టంగా వ్యక్తమయింది. కాంగ్రెస్ పార్టీని రద్దు చేయాలన్న వాదనను తిప్పికొడుతూ లేఖలో ఇలా పేర్కొన్నారు:

'...భారత దేశ లక్ష్యం నెరవేరాలన్నా, ప్రపంచ దేశాల్లో తన స్థానాన్ని తిరిగి పొందాలన్నా దేశం సమైక్యంగా వుండటం తప్పనిసరి. ఈ సంక్లిష్టమైన లక్ష్యాన్ని కాంగ్రెస్ తప్ప మరొక పార్టీ సాధించలేదు.... భారతదేశం ఒక క్రమపద్ధతిలో రాజకీయంగా,

*14. అదేపుస్తకం, పే145-6.*

*15. కాంగ్రెస్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ సభ్యులు: పట్టాభి సీతారామయ్య, పురుషోత్తం దాస్ టాండన్, నరేంద్రదేవ్, ఆర్.ఆర్.దివాకర్, ఎస్.కె.పాటిల్, ఎస్.ఎం.ఘోష్, జుగల్ కిషోర్ (కన్వీనర్). వీరిలో నరేంద్రదేవ్ తప్ప మిగతావారంతా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు. ఈ కాన్‌స్టిట్యూషన్ కమిటీ సమర్పించిన నివేదికను ఎఐసిసి 1948 ఏప్రిల్‌లో ఆమోదించింది; అదే సంవత్సరం డిసెంబర్‌లో జయపూర్‌లో వార్షిక కాంగ్రెస్ రాజ్యాంగాన్ని ఆమోదించింది.*

*16. భారత జాతీయ కాంగ్రెస్ రాజ్యాగం 1948, పే.1*

Poor Students Book - Free Cost Education

సామాజికంగా, ఆర్థికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందాలంటే– సుస్థిర ప్రభుత్వానికి హామీ ఇచ్చే, ప్రజలపై పట్టును కలిగివుండే, వారిని ప్రభావితం చేయగలిగే ఒక పెద్ద రాజకీయ పార్టీ తప్పనిసరిగా కావాలి. సామాజిక న్యాయం, అన్ని రకాల దోపిడీలను నిర్మూలించడం లక్ష్యంగా సమాజంలో సమూల మార్పును తీసుకురావాలన్న నిబద్ధత ఆ పార్టీకి తప్పనిసరిగా వుండాలి.'[17]

దానివల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు తలెత్తిన ప్రశ్న ఏమంటే 'జాతికి ఒక కేంద్రీకృత నియంత్రణ జరిగే ప్రజా పార్టీ అవసరమైనప్పుడు, కేంద్రీకృత రాజ్యాంగం మాత్రం అవసరం లేదా?'

తన ఊహా ఆదర్శాలను కాంగ్రెస్ పార్టీ అనుసరించాలని గాంధీచేసే ప్రయత్నాన్ని ఆయన శిష్యుల్లో ఒకరైన శ్రీమన్నారాయణ్ అగర్వాల్ మరింత ముందుకు తీసుకెళ్లారు. సంఘటిత ప్రభుత్వం తన లక్ష్యాలకు సరిపోనిదే అయినప్పటికీ అది గ్రామాల మీద ఆధారపడినట్టయితే గాంధీ మద్దతు ఇస్తారని అగర్వాల్ అన్నారు.[18] "స్వేచ్ఛా భారతదేశానికి గాంధేయ రాజ్యాంగం" ముసాయిదాను అగర్వాల్ తయారుచేశారు. ఆ ముసాయిదాలో తననుంచి వైదొలిగిన అంశాలుగానీ, తను ప్రవచించే అంశాలతో 'విభేదించే'వి గానీ లేవని గాంధీకి అనిపించింది.[19] ఆ ముసాయిదా మహాత్ముడి భావాలకు ప్రతీక అని భావించవచ్చు.[20]

"హింస కేంద్రీకరణకు దారితీస్తుంది. అహింస సారాంశం వికేంద్రీకరణ అన్న సుప్రసిద్ధ గాంధీ సూత్రం మీద ఆధారపడి అగర్వాల్ ఆ ముసాయిదాను రూపొందించారు.[21] ఆర్థిక, రాజకీయ వికేంద్రీకరణ వల్ల స్వయం సమృద్ధితో, స్వపరిపాలనతో కూడిన గ్రామీణ

---

*17. ఎఐసిసి, కాంగ్రెస్ బులెటిన్, నెం.5, 7 నవంబర్ 1947, పే.17.*

*18. దీనికంటే ముందు గాంధీ 1939 ఔంధ్ రాష్ట్ర రాజ్యాంగ చట్టం నెం.1 ముసాయిదాను తయారు చేయడానికి సాయపడటమో లేక దానిని ప్రభావితం చేయడమో చేశారట. ఆ రాజ్యాంగం పరోక్ష పద్ధతితో ఎన్నుకునే ప్రభుత్వపరమైన అధిక్రమంతో అంటే పంచాయితీతో మొదలై వారసత్వ రాజు వరకు కింది నుంచి పైకి వుంటుంది. ఎఐసిసి రాజ్యాంగ సభా కమిటీ విభాగంవారు దాని ప్రతులను 1947 జూన్‌లో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులందరికీ పంచారు. ఔంధ్ బొంబాయికి ఆగ్నేయంగా వున్న ఓ చిన్న సంస్థానం.*

*19. అగర్వాల్ 'గాంధియన్ కాన్‌స్టిట్యూషన్'కు గాంధీ రాసిన ముందుమాట. తను అగర్వాల్ రాసిన ప్రతి పదాన్నీ పరీక్షించలేదనీ, తన అభ్యర్ధనపై ఆయన కొన్ని సవరణలు చేశారని గాంధీ చెప్పారు.*

*20. వార్ధా గాంధీ బృంద సభ్యుడు కె.జి.మష్రువాలా (అగర్వాల్ కూడా వార్ధాకు చెందిన వారే) స్వతంత్ర భారత రాజ్యాంగానికి కొన్ని ప్రత్యేకమైన సూచనలు అనే పేరిట ఒక నివేదికను తయారుచేసి రాజేంద్ర ప్రసాద్‌కు పంపించారు. అందులోని ఆలోచనలు గాంధేయమైనవి కావనీ అయితే గాంధేయ వ్యవస్థకు అవి పునాదులు వేయడానికి దోహదపడతాయనీ ఆయన పేర్కొన్నారు. ఆ సలహాల్లో ఒకటి ఆదాయ వర్గాల ప్రకారం ప్రాతినిధ్యం (ప్రత్యక్ష లేదా పరోక్ష) వుండాలనేది. ఉదాహరణకి 'ఏడాదికి 300 రూపాయల కంటే తక్కువ ఆదాయం వున్న వ్యక్తులకు 44 శాతం సీట్లు కేటాయించాలి.'*

*21. ఎస్.ఎన్.అగర్వాల్, గాంధియన్ కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఫ్రీ ఇండియా, పే.38.*

Poor Students Book - Free Cost Education

సమాజాలూ, అహింసా వ్యవస్థను ప్రతిబింబించే నమూనాలూ ఏర్పడతాయన్నది అగర్వాల్ విశ్వాసం.[22] ఆయన రూపొందించిన ముసాయిదా రాజ్యాంగంలో గ్రామ పంచాయితీయే ప్రాథమిక రాజకీయ యూనిట్‌గా వుంది. దాని సభ్యులను గ్రామంలోని వయోజనులు ఎన్నుకుంటారు. ఆ పంచాయితీ చౌకీదార్లనూ పట్వారీలనూ పోలీసులనూ పాఠశాలలనూ నియంత్రిస్తుంది. భూమిపై వచ్చే ఆదాయాన్ని అంచనావేస్తూ భూమి శిస్తును వసూలు చేస్తుంది. సహకార వ్యవసాయాన్నీ, నీటిపారుదలనూ, వడ్డీ రేట్లనూ అదేవిధంగా ఖాదీ పరిశ్రమనూ, ఇతర కుటీర పరిశ్రమలనూ పర్యవేక్షిస్తుంది.

గ్రామ పంచాయితీకి పైన పరోక్షంగా ఎన్నికయ్యే సంస్థలు వుంటాయి. ఆ అధిక్రమంలో ముందుగా తాలూకా పంచాయితీలు, జిల్లా పంచాయితీలు వస్తాయి. అన్ని పంచాయితీలకు సర్పంచ్‌లు వుంటారు. తమ కింది స్థాయి పంచాయితీలకు సలహాలు యిచ్చే అధికారాలు మాత్రమే వారికి వుంటాయి. జిల్లా, మున్సిపల్ పంచాయితీల సభ్యులు కలసి ప్రొవిన్షియల్ పంచాయితీగా ఏర్పడతారు. ఆ పంచాయితీలు ప్రొవిన్షియల్ ప్రభుత్వానికి అధినేతగా పనిచేసేందుకు గాను ఒక అధ్యక్షుడిని ఎన్నుకుంటాయి. ప్రొవిన్షియల్ పంచాయితీల అధ్యక్షులంతా కలసి అఖిల భారత పంచాయతీగా ఏర్పడతారు. దాని అధ్యక్షుడు రాష్ట్రానికీ, ప్రభుత్వానికీ అధినేతగా వుంటారు. ఆ ప్రభుత్వానికి మంత్రిత్వ రూపం వుంటుంది. ప్రాదేశిక పంచాయితీలు నిర్వర్తించే బాధ్యతల్లో రవాణా, నీటిపారుదల, సహజ వనరులు, సహకార బ్యాంకులు వంటివి వుంటాయి. రక్షణ, ద్రవ్య, సుంకాలు, జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రధాన పరిశ్రమల నిర్వహణ, ప్రాదేశిక ఆర్థికాభివృద్ధి ప్రణాళికలను సమన్వయ పరచడం వంటి బాధ్యతలను జాతీయ పంచాయితీ నిర్వహిస్తుంది.

ఒక ఉమ్మడి ప్రయత్నంగా సామాజిక న్యాయ సాధన ప్రతి వ్యక్తిని సంస్కరించడం ద్వారా మొదలు కావాలనీ, ప్రతి భారతీయుడి మనసూ, హృదయం మొదలుకుని సమాజం వరకు అది విస్తరించాలని గాంధీ భావించారు. ఆ సంస్కరణకు ప్రేరణ ప్రభుత్వం నుంచి దిగువకు (ప్రజలకు) రావడం అనేది వుండదు, అసలు సంస్కరించబడ్డ సమాజాన్ని నిర్దేశించేందుకు, నియంత్రించేందుకు ప్రభుత్వమే అవసరంలేదు. అయినప్పటికీ గాంధేయవాదులు రాజ్యాంగ రచననూ, ప్రభుత్వ సృష్టినీ ఆమోదించారంటే వారు పై ఆదర్శాన్ని కొంతమేరకు త్యాగం చేసినట్టే. అయితే ఆ త్యాగాన్ని పరిమితం చేసేందుకు, తద్వారా సాధ్యమైనంత వరకు తమ ఆదర్శాన్ని నిలబెట్టుకునేందుకు అగర్వాల్ వంటి గాంధేయవాదులు 'రాజ్యం' ఎంత నామమాత్రంగా వుంటే అంతమంచిదని సూచిస్తూ రాజీపడ్డారు. 'తక్కువగా పరిపాలించేదే ఉత్తమమైన ప్రభుత్వం, ప్రభుత్వాన్ని కనిష్ట స్థాయిలో వుంచండి, కావలసింది అధికార వికేంద్రీకరణ' అని చెప్పారు.[23] 'ఈ కనిష్ట స్థాయిలో వుండే ప్రభుత్వం వల్ల కలిగే ప్రయోజనం ఏమిటంటే తమ సొంత సంక్షేమం విషయంలో వ్యక్తుల బాధ్యతను అది మరింత పెంచుతుంది' అన్నారు అగర్వాల్ తన రాజ్యాంగంలో.

*22. పై పుస్తకంలోనే పే.39.*

*23. ఈ భావనలు హింద్ స్వరాజ్‌లోని 5వ, 13వ అధ్యాయాల లోనివి.*

Poor Students Book - Free Cost Education

ఇతర గాంధేయ వాదుల్లాగే అగర్వాల్ కూడా గాంధేయ రాజ్యాంగం ఆధునిక సమాజాల పాలిటి దుష్టశక్తులు అనదగిన రాజకీయ పార్టీల అవసరం లేకుండా చేస్తుందని ఆశించారు. 'బలమైన స్థానిక స్వపరిపాలన వల్ల కరడుగట్టిన, సాధారణ రాజకీయ పార్టీల పెరుగుదలకు వీలుండదు' అని అగర్వాల్ తన రాజ్యాంగంలో పేర్కొన్నారు.[24] బహుశా 'వికేంద్రీకరణ వల్ల అరలు అరలుగా మారిన సమాజంలో జాతీయ రాజకీయ పార్టీలకు చోటు వుండదనీ, వాటి ఉనికికి ఊతమిచ్చే అఖిల భారత స్థాయి సమస్యలేవీ ఆ సమాజంలో వుండవనీ' ఆయన ఉద్దేశం కావచ్చు. గాంధేయ రాజ్యాంగం భారత దేశాన్ని తిరిగి వ్యవసాయరంగంపై ఆధారపడ్డ ప్రాథమిక గ్రామీణ సమాజం వైపు తీసుకెళ్తుంది. దేశానికి తప్పనిసరైన పారిశ్రామికీకరణను తప్ప మిగతా పరిశ్రమలను అది వదిలేస్తుంది. దీనివల్ల భారతీయులలో నైతికత పెరుగుతుందని గాంధీ, ఆయన అనుచరుల విశ్వాసం. ఒకవేళ భారతదేశం ఐరోపా, అమెరికా తరహా నాగరికతను గనక అనుసరిస్తే (మనిషిని మనిషి దోచుకునే పట్టణ, యాంత్రిక, అతి రాజకీయాలతో కూడిన వ్యవస్థ) అనైతికత పెరిగిపోతుందనేది వారి భావన.[25]

ప్రయోజనకరమైన పంచాయితీలతో, వికేంద్రీకరించిన ప్రభుత్వంతో పునరుద్ధరించబడ్డ ఆదర్శ గ్రామీణ జీవితం ప్రజాస్వామ్యాన్ని కిందివరకూ విస్తరింపజేస్తుందన్న ఆలోచన రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులను ఆకట్టుకుంది. అయితే ఈ రాజకీయ సాంప్రదాయాన్ని రాజ్యాంగంలో చేర్చాలనుకున్నప్పుడు గాంధేయ ప్రత్యామ్నాయం గురించి వారు విధిగా తమకు తాము కొన్ని ప్రశ్నలు వేసుకున్నారు: 1) మనిషి స్వభావం పట్టణ సమాజంలో కంటే గ్రామీణ సమాజంలో భిన్నంగా వుంటుందా? ఒక సమాజంలో మనిషి నీతిమంతుడుగా వుండి, మరో సమాజంలో అలా వుండకుండాపోతాడా? 2) 1947లో భారతదేశాన్ని తిరిగి ప్రాథమిక వ్యవసాయ, గ్రామీణ దేశంగా మార్చడం సాధ్యమయ్యే పనేనా? 3) తన పౌరుల సంక్షేమం బాధ్యత రాజ్యం తీసుకుంటుందా? తీసుకుంటే వికేంద్రీకరించబడిన రాజ్యాంగంలో అది ఆ బాధ్యతను నిర్వర్తించగలదా? 4) వికేంద్రీకరించబడిన రాజ్యాంగం, పరోక్ష ప్రభుత్వంలో ఉన్నట్టుగా గ్రామీణ ప్రజలకు తమ జీవన విధానాన్ని పునర్ నిర్మించుకునే చొరవ వుంటుందా?

రాజ్యాంగ నిర్ణయ సభ వద్ద గాంధేయ రాజ్యాంగానికున్న ప్రత్యామ్నాయం - మనం ఇంతకు ముందే చెప్పుకున్నట్టు విభిన్నమైన సూత్రాలతో కూడుకున్న ఐరోపా, అమెరికా సాంప్రదాయిక రాజ్యాంగం. ఐరోపా, అమెరికా రాజ్యాంగాలు ప్రత్యక్షంగా ఎన్నుకునే ప్రభుత్వాలను అందుబాటులోకి తెచ్చాయి. అమెరికా వంటి అతిపెద్ద సమాఖ్యల్లో

---

*24. అగర్వాల్, హింద్ స్వరాజ్, పే. 95. పంచాయితీ వ్యవస్థలో రాజకీయ పార్టీలు పాల్గొనాలా పాల్గొనకూడదా అన్న చర్చ ఇప్పటికీ భారతదేశంలో కొనసాగుతూనే వుంది; చూ. ఈ పుస్తకంలోని పే. 48*

*25. హింద్ స్వరాజ్, పే. 63. అలాగే చూ. పే. 61-62.*

Poor Students Book - Free Cost Education

కూడా ఈ రాజ్యాంగాలు అధికార కేంద్రీకరణ వైపే మొగ్గు చూపాయి. వాటిని రూపొందించినప్పుడు ఆర్థిక రంగాలలో ప్రభుత్వ జోక్యం లేని స్వేచ్ఛా విధానాన్ని అనుసరించినప్పటికీ క్రమంగా అవి తమ పౌరుల సంక్షేమం విషయంలో ఎక్కువ బాధ్యతలను స్వీకరిస్తూ వచ్చాయి. తత్ఫలితంగా ఆధునిక ప్రభుత్వ పరిధి క్రమంగా విశాలమయిందే తప్ప కుంచించుకుపోలేదు. ఏ ఐరోపా, అమెరికా రాజ్యాంగం కూడా అగర్వాల్ ప్రతిపాదించిన మాదిరిగా తమ దేశంలో ఏకైక ఆర్థిక వ్యవస్థను దృష్టిలో పెట్టుకుని రూపొందలేదు.

సంప్రదాయ, సంప్రదాయేతర వ్యవస్థలలో దేనిని ఎంచుకోవాలి; ఏది భారతసమాజ మౌలిక రూపురేఖల్ని మార్చి, సామాజిక విప్లవానికి దోహదం చేస్తుంది అన్న సమస్య రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఎదురయింది. అట్లాంటి మార్పునకు వీలుకల్పించేలా ఏ రకం రాజ్యాంగం భారత దేశాన్ని ఐక్యంగా, సుస్థిరంగా వుంచగలుగుతుందో వారు నిర్ణయించాలి. ఈ రెండు నిర్ణయాలలోని ప్రధానాంశం – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఎంపికచేసే రాజ్యాంగం – పైనపేర్కొన్న లక్ష్యాలను సాధించడంతోపాటు, తాము ప్రాతినిధ్యం వహిస్తున్న 40 కోట్ల భారత ప్రజానీకానికి ఆమోదయోగ్యం కావాలి.

## అనుసరించిన మార్గం

భారతదేశానికి పార్లమెంటరీ, సమాఖ్య రాజ్యాంగాన్ని అందించాలన్న నిర్ణయం రాజ్యాంగ నిర్ణయ సభ ఒక్కరోజులో తీసుకున్నదికాదు. 1946 జులైలో కాంగ్రెస్ నిపుణుల కమిటీ రాజ్యాంగ నిర్ణయ సభ గురించి నిర్వహించిన మొట్టమొదటి సమావేశం మొదలుకుని 1948 నవంబర్‌లో ముసాయిదా రాజ్యాంగంపై జరిగిన చర్చవరకూ ఈ ప్రక్రియకు రెండున్నర సంవత్సరాల సమయం పట్టింది. ఆనాటి చర్చలో పంచాయితీలను ఆదేశిక సూత్రాలకు పరిమితం చేయడంతో పరోక్ష ఎన్నికల అంశం సమసిపోయింది. పై నిర్ణయానికి ఇంత సుదీర్ఘ సమయం పట్టిందంటే అర్థం రెండు ప్రధాన ప్రత్యామ్నాయాల మధ్య హోరాహోరీ పోటీ వుందని కాదు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో అత్యధికులు– ఆమాటకొస్తే అందరూ గ్రామ పంచాయితీలకు అధిక బాధ్యతలు కేటాయించే అంశంతోపాటు గ్రామీణ జీవన ప్రగతివైపే ఎక్కువ మొగ్గు చూపారు. పరోక్ష, వికేంద్రీకృత, పూర్తి స్థాయి ప్రభుత్వ వ్యవస్థకు దాదాపు ఎవరూ మద్దతునివ్వలేదు. మొదటి నుంచీ భారతదేశానికి కేంద్రీకృత పార్లమెంటరీ రాజ్యాంగమే వుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతూ వచ్చింది. రాజ్యాంగ నిర్ణయ సభ కొనసాగిన కాలంలో చోటుచేసుకున్న వివిధ సంఘటనలు ఈ అభిప్రాయం మరింత బలపడేందుకు దోహదం చేశాయి.

కాంగ్రెస్ నిపుణుల కమిటీయే ప్రస్తుత భారత రాజ్యాంగానికి బాటలు వేసింది. దానికి జవహర్‌లాల్ నెహ్రూ అధ్యక్షులుగా వున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభకు కావలసిన వసతులను సమకూర్చేందుకుగాను ఆ నిపుణుల కమిటీని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీయే

Poor Students Book - Free Cost Education

ఏర్పాటుచేసింది. అందులోని మొత్తం ఎనిమిది మంది సభ్యుల్లో ఆరుగురు కొత్తగా ఎన్నుకోబడ్డవారే.[26] నిపుణుల కమిటీలో సభ్యుడు కాకపోయినా వల్లభ్‌భాయ్ పటేల్ అనేక కమిటీ సమావేశాలకు హాజరయ్యారు.[27] నిపుణుల కమిటీ సమావేశాలు 1946 జులైలో నాలుగు రోజుల సమావేశాలతో ప్రారంభమయ్యాయి. ఆతరువాత నెలకు నాలుగు రోజుల చొప్పున సమావేశాలు జరుగుతుండేవి. కమిటీ సభ్యులు కేబినెట్ మిషన్ పథకం పరిధిలో పనిచేస్తూ స్వయం ప్రతిపత్తికి సంబంధించిన అంశాలు, ప్రొవిన్షియల్, కేంద్ర ప్రభుత్వాల అధికారాలు, సంస్థానాలు సవరించే అధికారం మొదలైన వాటి గురించి సాధారణ సలహాలు యిచ్చేవారు. వాళ్లు ఆ సంవత్సరం డిసెంబర్‌లో లక్ష్య ప్రకటనలాంటి ఒక తీర్మానాన్ని కూడా రూపొందించారు. ఆ అధికారం తమకు ప్రజల నుంచి లభించిందని చెపుతూ దానిని రాజ్యాంగ సామాజిక లక్ష్యాలు పేరిట ప్రకటించారు.[28] భారత దేశం 1935 చట్టంను ఆదర్శంగా తీసుకుంటుందని కేబినెట్ మిషన్ ప్లాన్ నమ్మకంతో వున్నప్పటికీ కాంగ్రెస్ నిపుణుల కమిటీ ఆ ప్లాన్ పరిధిలోనే పరోక్ష, పంచాయితీ ప్రభుత్వ వ్యవస్థను రాజ్యాంగ నిర్మాణ సభకు సిఫారసు చేయడానికి అప్పటికింకా అవకాశం వుండింది. కానీ నిపుణుల కమిటీ గాంధేయ విధానాన్ని పట్టించుకోలేదు. కాకపోతే, పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటూ స్థూలంగా భారత రాజ్యాంగం సరళ సమాఖ్యగా వుండాలని సిఫారసు చేసింది.[29]

రాజ్యాంగ నిర్ణయ సభ 1946 డిసెంబర్ 9న సమావేశమయింది. కానీ ఆ సమావేశాన్ని ముస్లింలీగ్ బహిష్కరించడంతో సున్నితమైన ఫెడరలిజం సమస్యను సభ చేపట్టలేకపోయింది. అలాగే ఏ రకం రాజ్యాంగాన్ని అనుసరించాలనే అంశాన్ని కూడా సవివరంగా చర్చించలేకపోయింది. అయితే జవహర్ లాల్ నెహ్రూ స్వయంగా

---

*26. వర్కింగ్ కమిటీ 1946 జులై 8న నిపుణుల కమిటీని ఏర్పాటు చేసింది. అందులోని సభ్యులు: నెహ్రూ, అసఫ్ అలీ, మున్షీ, ఎన్.జి. అయ్యంగార్, కె.టి.షా, కె.సంతానం (వీళ్లంతా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులే) హుమాయున్ కబీర్, డి.ఆర్.గాడ్గిల్. చూ.చాణక్య, ఇండియన్ కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ, నోట్, పే.27. కాంగ్రెస్‌లో నెహ్రూ ప్రముఖ రాజ్యాంగ మేధావిగా గుర్తింపు వుంది కాబట్టి ఆయనను కమిటీ చైర్మన్‌గా నియమించడంలో వర్కింగ్ కమిటీకి ఎలాంటి ఇబ్బంది ఎదురుకాలేదు. బహుశా నెహ్రూయే కమిటీ ఏర్పాటును ప్రతిపాదించి దానికి నాయకత్వం వహించేందుకు ముందుకు వచ్చివుంటారు. మొత్తం ఎనిమిది మంది సభ్యుల్లో కేవలం నలుగురికే కాంగ్రెస్ పార్టీతో దీర్ఘకాలిక అనుబంధం వుందన్న సంగతిని ఇక్కడ గుర్తుంచుకోవాలి.*

*27. వి.కె.కృష్ణమీనన్ అప్పుడప్పుడు అతిథిగా పాల్గొనేవారు. డా.అప్పదొరై, మృదులా సారాభాయ్, రాజా హుతీసింగ్‌లు కూడా అంతే. చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలలో నిపుణుల కమిటీ సమావేశాల మినిట్స్, నోట్స్, ఫైల్ 35-సి/47.*

*28. పై పత్రాలే.*

*29. పై పత్రాలే. డి.ఆర్.గాడ్గిల్ ఈ రచయితకిచ్చిన ఇంటర్వ్యూలో గాంధీ దృక్పథం తిరస్కరించడం నిజమేనని ధృవీకరించారు.*

Poor Students Book - Free Cost Education

రూపొందించినట్టు భావించబడే లక్ష్య ప్రకటన గురించి మాత్రం చర్చించింది. నిపుణుల కమిటీ పరిశీలించిన ఆ ప్రకటనను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రాజ్యాంగ నిర్ణయ సభ తొలి సమావేశపు ముందు రోజు రాత్రే ఆమోదించింది.[30] కొత్త రాజ్యాంగం సామాజిక విప్లవ లక్ష్యానికి అంకితం కావాలని ఆ తీర్మానం పేర్కొంది. కానీ, ఆ లక్ష్యాలను ఏవిధంగా సాధించాలో మాత్రం నిర్దిష్టంగా చెప్పలేదు. పంచాయితీని గానీ, పరోక్ష ప్రభుత్వాన్ని గానీ అది ప్రస్తావించలేదు. కేబినెట్ మిషన్ ప్లాన్‌కు అనుకూలంగా వికేంద్రీకరణ గురించి పరోక్షంగా పేర్కొంది.[31] ఏది ఏమైనా రాజ్యాంగ నిర్ణయ సభ నాయకత్వం గాంధేయ రాజ్యాంగాన్ని గురించి ఆలోచించడం లేదని స్పష్టమయింది. ఆ ప్రకటనపై జరిగిన చర్చలో పంచాయితీ ప్రభుత్వాన్ని విస్మరించారనిగానీ, ఆ అంశాన్ని ప్రస్తావించలేదని గానీ విమర్శలు రాలేదు. సభ్యులంతా ప్రజాస్వామ్యం, సామ్యవాదం, శాసన సభల బాధ్యతల గురించే తప్ప 'భారతీయ తరహా ప్రభుత్వ' ఆవశ్యకత గురించి మాట్లాడలేదు.

ఆ తరువాత ఏడు నెలల్లో అంటే రాజ్యాంగ నిర్ణయ సభ ముస్లింలీగ్–కాంగ్రెస్ పార్టీల సమస్య పరిష్కారంకోసం ఎదురుచూస్తున్న సమయంలో రాజ్యాంగం ఏ సూత్రాలపై ఆధారపడాలి అన్న అంశం గురించి రెండు సభా కమిటీలు చర్చించాయి. యూనియన్ ప్రభుత్వానికీ, ఇతర ప్రావిన్సులకు వేరువేరుగా రెండు నమూనా రాజ్యాంగాలను అవి రూపొందించాయి.[32] మూడో కమిటీ కేంద్రప్రభుత్వానికీ, ప్రావిన్షియల్ ప్రభుత్వాలకు ఏయే విభాగాలను కేటాయించాలో అధ్యయనం చేసింది. అయితే దేశ విభజన ప్రకటన వెలువడటంతో యూనియన్, ప్రావిన్షియల్ కాన్‌స్టిటూషన్ కమిటీల[33] పాత నివేదికలు రెండింటినీ సవరించి – ప్రత్యక్ష, పార్లమెంటరీ, సమాఖ్య రాజ్యాంగాన్ని సిఫారసు చేయడం జరిగింది. ఆ కమిటీలు మొదట్లో తప్పని సరి అనుకుని విభేదించినప్పటికీ ఆతరువాత 1935 చట్టం నుంచి పలు అంశాలను స్వేచ్ఛగా స్వీకరించాయి. ఆ కమిటీ సమావేశ వివరాల్లో గాంధేయ రాజ్యాంగం గురించి గానీ, పంచాయితీ లేదా పరోక్ష ప్రభుత్వం గురించి గానీ ఎలాంటి ప్రస్తావనా లేదు.[34] వికేంద్రీకరణ అనే అంశాన్ని ఐరోపా, అమెరికా రాజ్యాంగాలను ఉదాహరణగా తీసుకుంటూ ఏకకేంద్రక ప్రభుత్వానికీ – సమాఖ్య ప్రభుత్వానికీ లేదా పటిష్టమైన సమాఖ్యకీ – సరళమైన సమాఖ్యకీ మధ్య వుండే తేడాలను

*30. వర్కింగ్ కమిటీ సమావేశ ఎజెండా, తేదీ 8 డిసెంబర్ 1948; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 16–పే/45–6–7.*

*31. తీర్మానం, పేరా 3; సి.ఎ.డి. I, 5, 59.*

*32. ఈ రచయితకిచ్చిన ఇంటర్వ్యూలో బి.శివరావు చెప్పినట్టు సర్ తేజ్ బహదూర్ సప్రూ సూచన మేరకు రాజ్యాంగపరమైన సూత్రాలను పరిశీలించేందుకు ఈ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.*

*33. రాజ్యాంగ నిర్ణయ సభ, కమిటీల నివేదికలు, తొలి సిరీస్.*

*34. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్స్ 3–సి/47, 4–పి/47, ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్‌లోని రికార్డులు.*

Poor Students Book - Free Cost Education

సమీక్షించేటప్పుడు చర్చించారు. గాంధేయ రాజ్యాంగం గురించి ఎక్కడా నామ మాత్రంగా కూడా ఆలోచించినట్టు కనిపించలేదు.[35]

1947 జులై, ఆగస్ట్ మాసాల్లో జరిగిన రాజ్యాంగ నిర్ణయ సభ నాలుగవ, ఐదవ సమావేశాల్లో ఈ రెండు కమిటీ నివేదికలపై చర్చించినప్పుడు ఆ నివేదికల్లో పంచాయితీల అంశం లేకపోవడం గురించి కేవలం కొద్ది మంది సభ్యులు మాత్రమే ప్రస్తావించారు. అందులో ఒక్క స్వరమే సాధికారిక గాంధేయ వాదిది. "ప్రభుత్వం తాలూకు ప్రాథమిక అంగాలను గ్రామాల్లో నెలకొల్పాలనీ, అధికారం అనేది ఎక్కువగా గ్రామ రిపబ్లిక్‌లలోనే వుండాలనీ, ఆతరువాత ప్రావిన్సులకూ, కేంద్రానికీ అధికారాలివ్వాలనీ" రామ్‌నారాయణ్ సింగ్ కోరారు.[36]

పార్లమెంటరీ సూత్రాలపై రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోద ముద్ర వేసిన తరువాత ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యతను సభ తన ముసాయిదా రచన కమిటీకి రాజ్యాంగ సలహాదారు బి.ఎన్.రావుకు అప్పగించింది. ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ దాదాపు సంవత్సరం పాటు వాయిదా పడింది. బి.ఎన్.రావు తన నివేదికను ఒక్క నెలలోపలే సమర్పించారు. ఆ నివేదికను ముసాయిదా రాజ్యాంగంగా రూపుదిద్దడానికి ముసాయిదా రచన కమిటీ 1947 అక్టోబర్ నుంచి 1948 ఫిబ్రవరి వరకూ నిర్విరామంగా శ్రమించింది. ప్రధానంగా బ్రిటిష్, అమెరికా రాజ్యాంగాల నుంచీ, 1935 భారత ప్రభుత్వ చట్టం నుంచీ ఆ కమిటీలు స్వీకరించిన, సవరించిన అంశాలు ఎన్నో వున్నాయి. అయితే ముసాయిదా రాజ్యాంగంలో పంచాయితీ అనే పదం ఒక్కసారి కూడా ఎక్కడా ప్రస్తావించలేదు.[37]

కొద్ది నెలల వ్యవధిలోనే ముసాయిదాను ఆమోదించే క్రమంలో ఈ విస్మరణ గురించి విమర్శ వచ్చింది. ఆవిమర్శ చేసిన వారిలో రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ ముఖ్యులు. 1948 మే 10న ఆయన ముసాయిదా రాజ్యాంగంలో మార్పులు చేయాలంటూ తనకు అందిన ఒక వ్యాసాన్ని ఉటంకిస్తూ బి.ఎన్.రావుకు లేఖ రాశారు. ముసాయిదాను మార్చడంలో వున్న ఇబ్బంది తనకు తెలుసుననీ, అయినా ఏదో ఒకటి చేస్తారని ఆశిస్తున్నాననీ ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు. 'మన రాజ్యాంగం గ్రామంతో మొదలై కేంద్రం వైపు వెళ్లాలన్న ప్రతిపాదన నాకు నచ్చింది. మన దేశంలో అప్పుడూ ఇప్పుడూ

*35. సభలో యుసిసి, పిసిసి సభ్యుల ప్రసంగాల రికార్డులు, ఇతర డాక్యుమెంట్ల ఆధారంగా ఈ నిర్ణయానికి రావడం జరిగింది. ఈ కమిటీల సభ్యుల్లో ఏ ఒక్కరూ పరోక్ష, వికేంద్రీకృత ప్రభుత్వాన్ని గానీ, గాంధీ ఆదర్శాన్ని గానీ ప్రతిపాదించలేదు. ఈ కమిటీల సభ్యత్వం కోసం చూ. అనుబంధం – 2.*

*36. సి.ఎ.డి. V, 4, 92.*

*37. ముసాయిదా రచన కమిటీ కూడా తన సమావేశాల్లో ప్రత్యామ్నాయ గాంధేయ విధానాల గురించి, పార్లమెంటరీ రాజ్యాంగం గురించి చర్చించలేదు. (ఈ రచయిత పరిశీలించిన సమావేశాల మినిట్స్ ప్రకారం, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్స్ I–డి/47, 1 (2)–డి/47, మున్షీ పత్రాలు). ముసాయిదా రాజ్యాంగం 1948 ఫిబ్రవరి 26 ప్రచురించబడింది.*

Poor Students Book - Free Cost Education

గ్రామమే కీలకంగా వుంటోంది' అన్నారు.[38] ప్రొవిన్షియల్ ప్రభుత్వ, కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలను దాదాపు యథాతథంగా వుంచుతూనే అవసరమైన అధికరణాలను తిరగరాయాలని ఆయన కోరుకున్నారు. 'ఇది మొత్తం విషయాన్ని సరైన దృక్పథంతో వుండేట్టు చేస్తుంది. వయోజన ఓటు హక్కును కేవలం గ్రామ పంచాయితీలకే వినియోగించాలన్న ఆలోచననూ, అలాగే ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు, కేంద్ర ప్రభుత్వానికి ప్రతినిధులను ఎన్నుకునేందుకు గ్రామ పంచాయితీలను నియోజక గణాలుగా చేయడాన్నీ నేను గట్టిగా సమర్ధిస్తున్నాను' అన్నారు.[39] అంతకు నెల రోజుల క్రితం ఎఐసిసి ఆమోదించిన పంచాయితీ ప్రాతిపదికగా రూపొందించబడ్డ కాంగ్రెస్ రాజ్యాంగాన్ని పరిశీలించాలని కూడా రాజేంద్ర ప్రసాద్ బి.ఎన్.రావుకు సూచించారు.

అయితే రాజేంద్ర ప్రసాద్ సలహాను బి.ఎన్.రావు సున్నితంగానే అయినా కచ్చితంగా తిరస్కరించారు. తన సమాధానంలో ఆయన రాజ్యాంగ నిర్ణయ సభ ఇప్పటికే కేంద్రంలోనూ, ప్రావిన్సులలోనూ వున్న దిగువ సభలకు ప్రత్యక్ష పద్ధతి ఎన్నికలపై నిర్ణయం తీసుకుందనీ దానిని మార్చలేమనీ అన్నారు. దీనినిబట్టి పార్లమెంటరీ రాజ్యాంగానికి ప్రజాదరణ ఉందని ఈ మాట సూచిస్తుంది. సమాఖ్యలలో, యూనియన్లలో దిగువ సభలను ప్రత్యక్షంగా ఎన్నుకోవడమనేది ఒక సంప్రదాయంగా మారిందనే అంశాన్ని ఆయన నొక్కి చెప్పారు. స్థానిక ప్రభుత్వం గురించిన అన్ని వివరాలూ రాజ్యాంగంలో పొందుపరచడం అసాధ్యమనీ దానివల్ల రాజ్యాంగ రచనలో అసాధారణ జాప్యం జరుగుతుందనీ, అలాంటి వాటిని అనుబంధ చట్టాలకు వదిలివేయాలనీ అన్నారు. అయితే, ఓటర్లు స్వయంగా ఎంచుకున్న ప్రతినిధుల ద్వారా లేదా ఓటర్లు ఎన్నుకున్న వ్యక్తుల ద్వారా వివిధ అధికరణాలను తిరగరాసేందుకు బహుశ వీలుండొచ్చని కూడా అన్నారు.[40]

38. *రాజేంద్రప్రసాద్ బి.ఎన్.రావుకు 1948 మే 10న రాసిన లేఖ. కె.ఎస్. వెంకటరమణి రాసిన ఆ వ్యాసం 1948 ఏప్రిల్ 24నాటి స్వతంత్రలో ప్రచురించబడింది. ఆ వ్యాస ప్రతికోసం, లేఖ కోసం చూ. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/21/కాన్స్/48.II. లేఖలోని అంశాలు అసంపూర్ణ రూపంలో రాజేంద్ర ప్రసాద్ పత్రాలలో కూడా చూడవచ్చు, ఫైల్ 5-ఎ/48.*

39. *పైవిధంగా. రాజేంద్ర ప్రసాద్ తన లేఖను ముగిస్తూ కాంగ్రెస్ రాజ్యాంగంలో మాదిరిగానే కార్యాలయ నిర్వాహకులకు ఉన్నత అర్హతలు నిర్ణయించే అవకాశాన్ని పరిశీలించాలని వ్యాఖ్యానించారు. ఇది కష్టసాధ్యమైన అంశమని గుర్తిస్తూనే ఆయన దీనివలన చట్టసభలకు మంచి శక్తిసామర్థ్యాలున్న వ్యక్తులు వచ్చేందుకు వీలవుతుందని పేర్కొన్నారు. ఆతరువాత ఆయన అసెంబ్లీ పార్టీ సమావేశంలో ఇదే ప్రతిపాదనను పెట్టేందుకు విఫల ప్రయత్నం చేశారు. 1949లో ఆయనకూ ఆర్.ఆర్. దివాకర్‌కూ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను చూడండి. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, రాండమ్ లెటర్స్ ఫైల్.*

40. *సిమ్లా నుంచి రావు 1948 మే 31న రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖ; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 27-సి/48. కొన్ని అంతగా ప్రాధాన్యత లేని అంశాలు మినహాయించి ఈ లేఖ బి.ఎన్. రావు రాసిన, బి. శివరావు ఎడిట్ చేసిన 'ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ ఇన్ ది మేకింగ్'లో వుంది. పిపి. 331-3. అలాగే 38వ ఫుట్‌నోట్ కోసం లా మినిస్ట్రీ ఆర్కైవ్స్ చూడండి. ఆధారాలు లేకపోయినా బహుశా రావు స్వయంగా ఈ అంశాన్ని ముసాయిదా కమిటీ దృష్టికి తీసుకెళ్లడం ఆ ఆలోచన తిరస్కరించబడటం జరిగిందని భావిస్తున్నారు.*

Poor Students Book - Free Cost Education

1948 చివరిలో రాజ్యాంగ నిర్ణయ సభ తిరిగి సమావేశమైనప్పుడు పంచాయితీల అభివృద్ధి విషయమై ముసాయిదా రాజ్యాంగానికి ఇతర సభ్యులు కొన్ని సవరణలు ప్రతిపాదించారు.[41] పంచాయితీలను స్థానిక స్వపరిపాలనకు నమూనాలుగా, ప్రజాస్వామ్యానికీ గ్రామీణ ప్రగతికీ సాధనాలుగా అభివృద్ధిపరచాలని ఆ సవరణలు ఆకాంక్షించాయి. గ్రామాలకు కొంతమేరకు ఆర్థిక వనరులనూ, స్వయంప్రతిపత్తినీ ఇవ్వాలని సూచించాయి. అయితే వాటిలో ఏ ఒక్కటీ పంచాయితీలను పరోక్ష ప్రభుత్వ వ్యవస్థకు పునాదిగా మార్చటానికి గానీ, గాంధీయన్ రాజ్యాంగ వికేంద్రీకరణను సమర్థించేందుకు గానీ ప్రయత్నించలేదు.[42] మరీ ముఖ్యంగా ఆ సవరణలు ప్రభుత్వ విధానం న్యాయవ్యవస్థ కిందకు రాని ఆదేశిక సూత్రాలకు సంబంధించినవి. వాటి ఉద్దేశం ప్రధానంగా స్ఫూర్తినివ్వడం మాత్రమే. అవేవీ కూడా ముసాయిదా నెలకొల్పిన కేంద్రీకృత, పార్లమెంటరీ వ్యవస్థను సవరించేవి కావు. ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు దిగువ స్థాయిలో వున్న పంచాయితీలను అభివృద్ధిపరచడం కోసం, గ్రామీణ జీవితాన్ని సంస్కరించడం ప్రభుత్వ బాధ్యత అని నిర్దేశించడంకోసం ఉద్దేశించినవి.

రాజ్యాంగ నిర్ణయ సభలో ముసాయిదా రాజ్యాంగంపై 1948 నవంబర్‌లో జరిగిన చర్చ పంచాయితీలకున్న ప్రజాదరణను ధృవీకరించింది. అయితే పంచాయితీలను సమర్థించడమంటే పార్లమెంటరీ ప్రభుత్వాన్ని లేదా భారత సమాఖ్యను తిరస్కరించడం కాదని కూడా సభ స్పష్టం చేసింది. పంచాయితీలు భారత దేశ ప్రాచీన వ్యవస్థలు, అవి మనలో జీర్ణించుకుపోయి వున్నాయని అన్నారు సభ్యులు.[43] భారత దేశం పంచాయితీ రాజ్ వ్యవస్థ ద్వారానే పరిపాలించబడాలనీ, స్థానిక పరిపాలనా వ్యవస్థలే భారతదేశ ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తాయని గాంధీ ఎప్పుడూ చెప్పే మాటల్ని మరికొందరు సభ్యులు గుర్తుచేశారు. 'పంచాయితీలకు నూతనోత్తేజాన్నిస్తే అవి దేశాన్ని సమైక్యంగా వుంచే బలమైన శక్తులుగా తయారవుతాయనీ, దేశాన్ని రామరాజ్యం వైపు నడిపిస్తాయనీ' ఎస్.ఎల్.సక్సేనా అభిప్రాయపడ్డారు.[44] అట్టడుగుస్థాయి నుంచి ప్రభుత్వాన్ని వ్యక్తీకరించే విధానమే

---

41. *చూ. 'నోటీస్ ఆఫ్ అమెండ్‌మెంట్స్ టు ది డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా' –ఇక మీదట దీనిని అమెండ్‌మెంట్ బుక్ అనడం జరుగుతుంది– సవరణలు 868, 870, 924, 925, 989–91. స్థాని ప్రభుత్వం కోసం ఆర్.కె. సిధ్వా పథకం గురించి తెలుసుకునేందుకు సవరణ 2986 కూడా చూడండి, అమెండ్‌మెంట్ బుక్–2,*
42. *ఎం.ఎ.అయ్యంగార్, ఎన్.జి.రంగా ప్రతిపాదించిన సవరణలు అన్నింటికన్నా బలమైనది. అందులో ఇలా వుంది: 'గ్రామీణ ప్రజలకు ప్రజాస్వామ్యం గురించిన శిక్షణ ఇచ్చేందుకు, రాజకీయ ఆర్థిక అధికారాన్ని సమర్థవంతంగా వికేంద్రీకరించేందుకు గాను ప్రతి గ్రామానికీ లేదా ప్రతి గ్రామ సమూహానికీ స్వయం పాలనను నెలకొల్పుకునేలా కావలసిన అధికారాలను, నిధులను రాజ్యం సమకూర్చాలి.' సవరణ 924, పై పుస్తకంలోనే.*
43. *సి.ఎ.డి. VII, 4, 316; గోకుల్ భాయ్ భట్.*
44. *సి.ఎ.డి. VII, 3, 285;*

Poor Students Book - Free Cost Education

పంచాయితీలు అని వాటి మద్దతుదార్లు వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని పైనుంచి రుద్దే ముసాయిదా రాజ్యాంగం తప్పు అని వారు భావించారు. ఈ అతికేంద్రీకరణ అప్రజాస్వామికమైనదనీ, అది నియంతృత్వానికి దారితీసే ప్రమాదం వుందనీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యమనేది విశాల ప్రాతిపదికతతో, వికేంద్రీకరించబడి వుండాలని గాంధీ ప్రవచించారు. ప్రభుత్వంలో వున్నవాళ్లకి గ్రామ పంచాయితీలు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం వుందని ఎం.ఎ.అయ్యంగార్ భావించారు. ఒక ఉమ్మడి లక్ష్యం కోసం కొందరిని 'ఎప్పుడో ఒకసారి ఒక చోటుకి తెచ్చి వాళ్లు ఎవరినో ఒకరిని శాసన సభకు ఎన్నుకుని ఎక్కడి వాళ్లక్కడికి వెళ్లిపోతే ఆ ప్రజాస్వామ్యానికి అర్థమేలేదు' అన్నారు.[45]

ఈ విమర్శలన్నీ సామాజిక విప్లవపు గ్రామ పునరుద్ధరణ అంశాన్ని తక్షణమే చేపట్టేందుకు, భారతదేశానికి గుండెకాయ అయిన గ్రామం గురించి ముసాయిదా రాజ్యాంగంలో ఏ ప్రస్తావనా లేకపోవడంపట్ల విచారం వ్యక్తం చేసేందుకు ఉద్దేశించినవి. కేంద్ర ప్రభుత్వానికి అపరిమితంగా కేటాయించిన అధికారం పట్ల ఇవి కొంతమేరకు అయిష్టతను వ్యక్తం చేశాయి. అదేవిధంగా విస్తృతమైన వికేంద్రీకరణను ఆమోదింపయ జేయడం కంటే అతి కేంద్రీకరణ పట్ల తమ భయాలను వ్యక్తం చేసేందుకే ఉద్దేశించబడ్డాయి.

ఈ ఉపన్యాసాలన్నీ పంచాయితీ అనుకూలమైనవే అయినప్పటికీ అవి గాంధేయ రాజ్యాంగానికి అనుకూలంగా పార్లమెంటరీ ప్రభుత్వాన్ని తిరస్కరించలేదు. ఉదాహరణకి ఈ విమర్శకుల్లో ముసాయిదా రాజ్యాంగంపై లోతుగా విమర్శించడం గానీ, ప్రత్యామ్నాయ పథకాలను ప్రతిపాదించడం గానీ ఎవరూ చేయలేదు. ఒక్క సభ్యుడు మాత్రం యధాలాపంగా అగర్వాల్ రాసిన 'గాంధియన్ కాన్‌స్టిట్యూషన్' గురించి ప్రస్తావించారు. మరోపక్క ఇదే విమర్శకులు ముసాయిదా రాజ్యాంగంలోని గాంధేయ ప్రభుత్వ వ్యవస్థకు వ్యతిరేకమైన కేంద్రీకృత ప్రణాళికలు, భారతదేశాన్ని బలోపేతం చేసే ఆస్తులను స్వాధీనం చేసుకోవడం, భారీ పరిశ్రమల అభివృద్ధిపరచడం వంటి అంశాలను సమర్థించారు. పంచాయితీలను గట్టిగా నమ్మే ఎస్.ఎల్. సక్సేనా కూడా వాటిని అమెరికా అధ్యక్షతరహా వ్యవస్థలో ఎన్నికల నియోజకవర్గాల వంటివిగా పేర్కొన్నారు.[46] ఎస్.సి.మజుందార్ గ్రామాలను తిరిగి బలోపేతం చేయడంమీదే భారతదేశ శక్తి ఆధారపడి వుందని భావించారు. అయితే ఆయన కూడా దేశాన్ని సమైక్యంగా వుంచే 'బలమైన' కేంద్ర ప్రభుత్వం ద్వారానే నిజమైన ప్రగతి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. 'ప్రొవిన్షియల్ స్వయంపాలన' వాదానికి స్వస్తిపలికే సమయం ఆసన్నమైందని కూడా ఆయన అన్నారు.[47]

ఒకవైపు పంచాయితీలను సమర్థించినప్పటికీ, మరోవైపు పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలపై విశ్వసనీయత, విశ్వజనీన వయోజన ఓటు హక్కు పట్ల సానుకూలత

---

*45. సి.ఎ.డి. VII, 5, 352.*

*46. సి.ఎ.డి. VII, 3, 285.*

*47. సి.ఎ.డి. VII, 5, 377-8.*

Poor Students Book - Free Cost Education

వ్యక్తమవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. బహుశా భారత స్వాతంత్ర్యోద్యమ కాలంలో ప్రత్యక్ష ఎన్నికల విధానం అమలవడంవల్లనే ఈ భావన ఏర్పడివుంటుంది. వయోజన ఓటు హక్కును ఆమోదించడమంటే పార్లమెంటరీ రాజ్యాంగాన్ని ఆమోదించడం మాత్రమేకాదు, భారత రాజకీయ వ్యవస్థలో గ్రామ పంచాయితీని ఒక యూనిట్‌గా పరిగణించే విధానాన్ని వ్యతిరేకించడం కూడా అవుతుందని ఎం.ఎ. అయ్యంగార్ విస్పష్టంగా చెప్పారు. భారతదేశంలో వయోజన ఓటు హక్కు విజయం సాధించడంపట్ల తనకు కొన్ని సందేహాలు ఉన్నాయని ఆయన అన్నారు. "నా విషయానికి వస్తే గ్రామం ఒక యూనిట్‌గా పరిగణించబడాలనే కోరుకుంటాను. అయితే ఈ కాలానికి అనుగుణంగా మనం వయోజన ఓటు హక్కును ఎంచుకున్నాం" అన్నారు.[48]

ఏ సభ్యులైతే పంచాయితీలకు తగిన స్థానం కల్పించలేదని ముసాయిదాను విమర్శించారో వాళ్లు ఒక ప్రత్యామ్నాయాన్ని గానీ, గాంధేయ రాజ్యాంగ తాత్వికతనుగానీ ప్రతిపాదించలేదు. వాళ్ల కోరిక పరిపాలనాపరమైనదే తప్ప రాజకీయపరమైనది కాదు. దానిని రాజకీయంతో నిమిత్తం లేకుండా పరిపాలనాపరంగానే తీర్చవచ్చు. ఈ కారణంగానే పంచాయితీల సమస్యను రెండంచెల్లో చూశారు. ఒకటి ప్రొవిన్షియల్ ప్రభుత్వాల కంటే కింది స్థాయిలో పరిపాలనాపరమైన వికేంద్రీకరణ ద్వారా గ్రామాభివృద్ధి, గ్రామీణ పునర్వికాస సమస్యను పరిష్కరించడం. రెండు రాజకీయంగా ప్రాదేశిక ప్రభుత్వాలకు ఎగువన భారత సహకార సమాఖ్యను అమలు పరచడం. ఈవిధంగా భారతదేశం అటు పంచాయితీలనూ, ఇటు ప్రత్యక్ష పార్లమెంటరీ రాజ్యాంగాన్నీ రెండింటినీ కలిగి వుంటుంది. అందులో గ్రామీణుడు ఎన్నికల ప్రక్రియద్వారా ప్రొవిన్షియల్ ప్రభుత్వంతోనూ, జాతీయ ప్రభుత్వంతోనూ సంబంధం కలిగివుంటాడు.[49] ఈ రెండింటినీ పరిపాలనాపరమైన, రాజకీయపరమైన అంశాలుగా పరిగణిస్తూ పరస్పర విరుద్ధమైన అధికార కేంద్రీకరణ లక్ష్యాలకూ- అధికార వికేంద్రీకరణ లక్ష్యాలకూ; అదేవిధంగా పంచాయితీల పునరుజ్జీవనానికీ- కేంద్రీకృత ప్రత్యక్ష పరిపాలనకూ చోటు కల్పించవచ్చు. పంచాయితీల అభివృద్ధి రాష్ట్రం బాధ్యత అని రాజ్యాంగ నిర్ణయ సభ ఆదేశిక సూత్రాలలో లిఖించింది. కాగా, ప్రత్యేక పాలకవర్గంతో పాటు సభ లోని అంతర్గత నాయకులు తాము ఈ దేశానికి అవసరమని నమ్మిన కేంద్రీకృత, ప్రత్యక్ష రాజ్యాంగాన్ని ఆమోదింపజేయగలిగారు.

అయినప్పటికీ, రాజ్యాంగ నిర్ణయ సభ నేతలు రాజ్యాంగంలో పంచాయితీల గురించిన ప్రస్తావనలు లేకుండా చేయాలనే చూసినట్టు, పెద్ద ఎత్తున ఒత్తిడి రావడంవల్ల

---

*48. సి.ఎ.డి. XI, 5, 663. ఉపన్యాసంలో కొంత గందరగోళం వున్నప్పటికీ అయ్యంగార్ ఉద్దేశం స్పష్టమే. ఆతరువాతి కాలంలో ఆయన లోకసభ స్పీకర్ అయ్యారు. ఈ భావాలను వ్యక్తం చేసినప్పుడు ఆయన రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ)కు డిప్యూటీ స్పీకర్‌గా వున్నారు. ఈ అంశంపై ఎ.కె.అయ్యర్ ఆలోచనలకోసం తదుపరి పేజిల్లో చూడండి.*

*49. పంచాయితీలకు రాజకీయపరమైన పాత్రపోషణకు కాకుండా పరిపాలనాపరమైన పాత్ర పోషణకే మద్దతు ఇవ్వాలని ఈనాటి భారతదేశ ప్రముఖ పంచాయితీల నిపుణుడు ఎస్.కె.దే తన 'పంచాయతీ రాజ్'లో సూచించారు, చూ. ప్రత్యేకించి పే. 84, 88-96.*

Poor Students Book - Free Cost Education

అసహనంతో పంచాయితీలకు సంబంధించిన ఒక అధికరణాన్ని ఆదేశిక సూత్రాల్లో పొందుపరిచేందుకు అంగీకరించినట్టు కనిపిస్తుంది. పార్టీ సాధికారిక సవరణను నవంబర్ 22, 1948న కె.సంతానం సభ ముందుంచారు. దానిని సభ ఆమోదించడం, తద్వారా 40వ అధికరణాన్ని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.[50] సవరణను ఆమోదించిన తరువాత సభ తాత్కాలిక అధ్యక్షుడైన హెచ్.సి.ముఖర్జీ ఒకింత ఆశాపూర్వకంగానే "సంతానం గారు ప్రవేశపెట్టిన ప్రతిపాదనను వ్యతిరేకించిన వారు ఒక్కరూ నాకు కనిపించలేదు" అన్నారు.[51] దీనితో రాజ్యాంగానికి సంబంధించినంతవరకు పంచాయితీ సమస్య పరిష్కరించడం, భారతదేశం కచ్చితంగా ప్రత్యక్ష, పార్లమెంటరీ ప్రభుత్వానికి కట్టుబడడం జరిగింది.

రాజ్యాంగంలో 40వ అధికరణాన్ని చేర్చడం అనేది కాల్పనిక భావోద్వేగానికి తలొగ్గిన చర్యగా కంటే – ఒక వాస్తవిక దృక్పథాన్ని గౌరవించిన చర్యగా స్పష్టమయింది. భారత దేశం అభివృద్ధి చెందాలంటే గ్రామీణ జీవితాన్ని పునరుత్తేజపరచాలి అన్న అందరూ ఆమోదించిన అంశమే ఈ అధికరణం ఉద్దేశం. రాజ్యాంగం కింద పంచాయితీలను అభివృద్ధిపరచడంలో మూడు ప్రధాన లక్ష్యాలున్నాయి: ఒకటి, దేశవ్యాప్తంగా ప్రజాస్వామిక ప్రభుత్వ ప్రక్రియల్లో వ్యక్తుల ప్రమేయాన్ని పెంపొందించడం. రెండు, గ్రామ స్థాయి నుంచి పైస్థాయి వరకూ గ్రామీణులు జాతీయాభివృద్ధిలో భాగస్వాములయ్యేట్టు చూడటం (దీనివల్ల వ్యవసాయోత్పత్తీ, గ్రామీణ పరిశ్రమల ఉత్పత్తులూ పెరిగి తద్వారా గ్రామాలలోని పరిస్థితులు మెరుగవుతాయనే భావన వుంది). మూడు, వికేంద్రీకరణ ద్వారా ప్రభుత్వ పరిపాలనపై భారాన్ని తగ్గించడం.[52]

పంచాయితీలనూ, గ్రామీణ జీవితాన్నీ మెరుగుపరిచే కార్యక్రమాన్ని 1952 నుంచీ రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వంలోని సామాజికాభివృద్ధి మంత్రిత్వ శాఖ సమన్వయకర్తగా వుంటూ, ఇందుకు కావలసిన నిధులను సమకూరుస్తూ ప్రోత్సహిస్తోంది.[53] దేశంలోని పరిపాలనాపరమైన పంచాయితీల సమూహాన్ని సమన్వయం చేస్తూ తద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థను సాధించడమే ఈ ప్రణాళిక ఉద్దేశం. అయితే, పంచాయితీ రాజ్‌లో, సామాజికాభివృద్ధిలో అనేక సమస్యలున్నాయి. పెద్దఎత్తున చేపట్టే కొత్త

---

*50. 40వ అధికరణం ఇలా చెబుతుంది: 'పంచాయితీలను సంఘటిత పరిచేందుకు, అవి స్వయం పాలక వ్యవస్థలుగా పనిచేసేందుకు అవసరమైన శక్తినీ, అధికారాలనూ సమకూర్చేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు తీసుకోవాలి', సంతానం ప్రవేశపెట్టిన తీర్మానం కొరకు చూ. సిఎడి VII, 10, 520.*

*51. పైదానిలోనే పే. 527. పంచాయితీలకు ప్రాధాన్యత కొరవడినందుకు ముఖర్జీ కొంత అసంతృప్తితో వున్నారు, మూడో రీడింగ్ జరిగేటప్పుడు విమర్శ చేశారు.*

*52. జర్నల్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్ ఓవర్సీస్ అక్టోబర్ 1962 సంచిక పే. 204–5లో 'పంచాయితీ రాజ్' లో హెన్రీ మాడిక్.*

*53. కచ్చితంగా చెప్పాలంటే, రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్ లోని రాష్ట్ర జాబితా (2)లో ఐటమ్ 5 ప్రకారం స్థానిక ప్రభుత్వం అనేది రాజ్యం బాధ్యత.*

Poor Students Book - Free Cost Education

కార్యక్రమంలో ఇటువంటి సమస్యలుండటం ఆశ్చర్యం కాదు. ఇలాంటివి విజయవంతం కావాలంటే సంశయాత్మక గ్రామీణులు మొదలుకొని సరైన శిక్షణ లేని సామాజికాభివృద్ధి కార్యకర్తల వరకూ సమాజంలోని అనేక వర్గాల ప్రజల సహకారం కావాలి. 1957లో 10 శాతం కంటే తక్కువ పంచాయితీలే సమర్ధవంతంగా పనిచేస్తున్నాయని తేలింది.[54] ఆతరువాత పరిస్థితి చాలా మెరుగుపడింది. కొన్ని ప్రాంతాలలో పంచాయితీలు తమపై వుంచిన నమ్మకానికి మించి పనిచేస్తున్నట్టు స్పష్టమయింది. ఒక అధికారి అంచనా ప్రకారం: 'పంచాయితీ వ్యవస్థ పటిష్టంగా వుంది. దానిని బాగా పనిచేయించాలన్న పట్టుదల అందరిలో పెరిగింది'. భారత ప్రభుత్వాన్ని, పరిపాలనా వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేందుకు ఇది ఎంతగానో దోహదం చేస్తుంది. 'ప్రజాస్వామిక వికేంద్రీకరణకు ప్రపంచానికే ఉదాహరణగా నిలుస్తుంది.'[55]

## ఈ ఎంపికకు కారణాలు

## 1. కాంగ్రెస్ ఎప్పుడూ గాంధేయవాది కాదు

హింద్ స్వరాజ్‌లో వివరించిన గాంధేయ సామాజిక దృక్పథాన్ని కాంగ్రెస్ ఏనాడూ పరిగణనలోకి తీసుకోలేదనీ, ఆచరించలేదనీ నెహ్రూ అభిప్రాయం.[56] 'గాంధీ ప్రభావం చాలా ఎక్కువగా వుండవచ్చు, భారతదేశానికి గ్రామాన్నీ, రైతునీ కేంద్రబిందువులుగా చేయడంలో ఆయన పాత్ర కీలకమైనది కావచ్చు, కానీ భారతీయులు ఎలా జీవించాలి, తమను తాము ఎలా పరిపాలించుకోవాలి అనే విషయంలో తన దృక్పథానికి అనుకూలంగా దేశాన్నీ, తన సొంత పార్టీనీ మలచలేకపోయారు. గాంధీ భావనలనే ఆమోదించని కాంగ్రెస్ పార్టీకి ఇక వాటిమీద ఆధారపడ్డ వ్యవస్థలను నిర్మించాల్సిన అవసరమే లేదు.

స్వాతంత్ర్యం సమీపిస్తున్న కొద్దీ ఈ వివాదం ఇంకా ఎక్కువయింది. 1945 అక్టోబర్‌లో గాంధీ నెహ్రూల మధ్య నడచిన ఉత్తర ప్రత్యుత్తరాల్లో ఇది మరింత స్పష్టంగా బయటపడింది.[57] అయితే వారి మధ్య అభిప్రాయభేదాలు కొత్తేం కాదు. హింద్ స్వరాజ్‌లో[58]

---

*54. ది బల్వంతరాయ్ రిపోర్ట్; పే.30; హ్యూ టింకర్ రాసిన 'అథారిటీ అండ్ కమ్యూనిటీ ఇన్ విలేజ్ ఇండియా'లో పేర్కొనబడింది, పసిఫిక్ అఫైర్స్, డిసెంబర్ 1959, పే.361.*

*55. మాడిక్, చూ. పాద సూచిక 52, పే. 212.*

*56. గాంధీ కూడా అంతకు ముందు ఎప్పుడూ పార్టీ తన దృక్పథాన్ని అనుసరించాలని అడగలేదు, ఏవో కొన్ని అందుకు సంబంధించిన అప్రధానమైన అంశాల గురించి తప్ప'. నెహ్రూ గాంధీకి రాసిన లేఖ, తేది 9 అక్టోబర్ 1945; చూ. ఎ బంచ్ ఆఫ్ ఓల్డ్ లెటర్స్, పే.509.*

*57. ఎ బంచ్ ఆఫ్ ఓల్డ్ లెటర్స్, పే.505–12; నోట్స్ 9, పై పాద సూచిక 56.*

*58. గాంధీ నెహ్రూకు రాసిన లేఖ తేది 5 అక్టోబర్ 1945, పైదానిలోనే, పే. 505: 'నేను హింద్ స్వరాజ్‌లో పేర్కొన్న ప్రభుత్వ వ్యవస్థకే ఇప్పటికీ కట్టుబడి వున్నానని చెప్పాను. అవి ఉత్తమాటలు కావు. 1908 నుంచీ నేను పొందిన మొత్తం అనుభవ సారం. ఆ పుస్తకం రాసినప్పుడు నా నమ్మకంలోని వాస్తవం స్పష్టమయింది'.*

Poor Students Book - Free Cost Education

వ్యక్తం చేస్తూవచ్చిన భావాలకే గాంధీ చాలాకాలంగా గట్టిగా కట్టుబడి వున్నారు. కాంగ్రెస్ పార్టీ, ఇతర భారతీయ నాయకులు మాత్రం పార్లమెంటరీ ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణమైన స్వాతంత్ర్యం కోసం డిమాండ్ చేస్తూ వచ్చారు. వారిలో అనేకమంది బ్రిటిష్ వాళ్లు ప్రవేశపెట్టిన సవరించిన ప్రాతినిధ్య ప్రభుత్వ వ్యవస్థల్లో పాల్గొన్నారు. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్[59], పందొమ్మిదివందల ఇరవైలలో నెహ్రూ నివేదిక, రెండూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థ వుండాలని ప్రతిపాదించాయి. 1945లో సప్రూ నివేదిక కూడా దీనినే సూచించింది. వయోజన ఓటు హక్కు ద్వారా ఏర్పడ్డ రాజ్యాంగ నిర్ణయ సభే రాజ్యాంగాన్ని రూపొందించాలని పందొమ్మిదివందల ముప్ఫైలలో కాంగ్రెస్ పార్టీ పదేపదే కోరడం కూడా నెహ్రూ నివేదికలోని అంశాలపై పార్టీకి ఎంత విశ్వాసం వుందో సూచిస్తోంది. పందొమ్మిదివందల ముప్ఫైలలో జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా తన భావాలను స్పష్టంగా వ్యక్తం చేశారు. 1945 నవంబర్‌లో బి.ఎన్.రావుకు వాటిని మరింత వివరంగా చెప్పారు: 'ప్రణాళిక, పారిశ్రామిక అభివృద్ధి, నిరుద్యోగ నిర్మూలన, ప్రధాన పరిశ్రమల జాతీయీకరణ వంటి రాజ్యం చేయాల్సిన కార్యక్రమాలకు కొత్త రాజ్యాంగం అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటున్నాను' అన్నారు.[60]

నిజానికి, పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థమీద వున్న నమ్మకం విశ్వజనీనమైనది. మార్క్సిస్ట్, ఎం.ఎన్.రాయ్, సోషలిస్ట్ పార్టీ, మతతత్వ హిందూ మహాసభ వంటి వామపక్ష, మధ్యేవాద, మితవాద బృందాలు ప్రచురించిన రాజ్యాంగ ముసాయిదాలు కూడా పార్లమెంటరీ, కేంద్రీకృత రాజ్యాంగాలే.[61] 1940 నుంచి 1945 మధ్య 'ఇండియన్ జర్నల్ ఆఫ్ పొలిటికల్ సైన్స్'లో భారత దేశ భవిష్యత్ రాజ్యాంగంపై వచ్చిన అసంఖ్యాక వ్యాసాల్లో ప్రతి ఒక్కరూ ఐరోపా, అమెరికా రాజ్యాంగ సంప్రదాయ సూత్రాల ఆధారంగానే పలు సూచనలు చేశారు.

తన సందేశం దేశాన్ని ఆకట్టుకోవడంలో విఫలమైందన్న సంగతి గాంధీకి తెలుసు. అయినప్పటికీ ఆయన తన భావాలనే ప్రస్తావిస్తూ, వాటికోసం పట్టుబడుతూ వచ్చారు.

*59. బ్రిటిష్ సామ్రాజ్యం పరిధిలో భారత కామన్‌వెల్త్‌ను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన బిల్లు., 16 జిఇఒ. 5- దీనినే అనీబిసెంట్ బిల్లు అని కూడా అంటారు. అనీబిసెంట్ నేతృత్వంలో బి. శివరావుతో సహా ఒక భారతీయుల బృందం దీనిని రూపొందించింది. దీనిని జార్జి లాన్స్‌బరీ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఇతర లేబర్ పార్టీ సభ్యులు బిల్లును సమర్థించారు. వయోజన ఓటు హక్కు చాలా పరిమితులతో కూడుకుని వున్నప్పటికీ ఇది పార్లమెంటరీ ప్రభుత్వ విధానాన్ని పేర్కొంది. ఇందులో ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకంటే కింది స్థాయిలోని పంచాయితీల నిర్వహణకు సవివరమైన నిబంధనలున్నాయి.*

*60. వేవెల్ అభ్యర్థనపై బి.ఎన్.రావు జవహర్‌లాల్ నెహ్రూతో జరిపిన ఇంటర్వ్యూ, తేది 21 నవంబర్ 1945. రావు, ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, పే. XXXIV.*

*61. ఎం.ఎన్.రాయ్, కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఫ్రీ ఇండియా, 1944; హిందూ మహాసభ, కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ హిందుస్థాన్ ఫ్రీ స్టేట్, 1944; సోషలిస్ట్ పార్టీ (కాంగ్రెస్ నుంచి విడిపోయిన తరువాత), డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియన్ రిపబ్లిక్, 1948.*

Poor Students Book - Free Cost Education

1946 జులైలో హరిజన్ పత్రికలో రాస్తూ రాజ్యాంగ నిర్ణయ సభ తన లక్ష్యాలను సాకారంచేయగల స్థితిలో వుంది, కానీ అది ఆ పనిచేయదు అని ఊహించారు. అందులో ఆయన ఇలా రాశారు:

"స్వాతంత్ర్యానికి సంబంధించిన అంశాల్లో కూడా కాంగ్రెస్‌వాదులకు ఒకే అభిప్రాయం లేదు. వారిలో ఎంత మంది అహింసకు, చరఖాకు కట్టుబడి వుంటారో, ఎంతమంది వికేంద్రీకరణను విశ్వసిస్తారో, గ్రామాన్ని కేంద్ర బిందువుగా ఎంత మంది గౌరవిస్తారో నాకు తెలియదు. కానీ, భారతదేశం ఒక అగ్రశ్రేణి సైనిక శక్తిగా ఎదగాలనీ, భారతదేశానికి ఒక బలమైన కేంద్రం, దాని చుట్టూ మొత్తం వ్యవస్థను నిర్మించాలనీ చాలామంది కోరుకుంటున్నారని మాత్రం తెలుసు".[62]

ప్రాతినిధ్య ప్రభుత్వంలో సుదీర్ఘమైన, అదే సమయంలో (వలసవాద మాటల్లో) విజయవంతమైన అనుభవం కారణంగా భారతీయులకు పార్లమెంటరీ రాజ్యాంగం మీద మక్కువ ఏర్పడడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. పందొమ్మిదో శతాబ్ది చివరి నుంచీ భారతీయులు స్థానిక స్వపరిపాలనతో మమేకమై వున్నారు. 1909 నుంచీ ముఖ్యంగా 1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్, 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌ల వల్ల ప్రాదేశిక, కేంద్ర ప్రభుత్వాల్లో – అటు పరిపాలనా విభాగాల్లోనూ, ఇటు చట్టసభల్లోనూ భారతీయులు మరింత చురుగ్గా పాల్గొంటూ వచ్చారు. వారి సంఖ్య కొన్ని వేలకు మించి వుండకపోవచ్చు కానీ వారి ప్రభావం మాత్రం విస్తృతంగా వుంది. తమకు తుది నిర్ణయాధికారం లేకపోయినప్పటికీ వ్యవస్థలో ఎలా పనిచేయాలో వారు నేర్చుకున్నారు, దానిని ఎంతగానో ఇష్టపడ్డారు. భారతదేశంలో వంద సంవత్సరాలుగా వుంటున్న పార్లమెంటరీ ప్రభుత్వ సంప్రదాయాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఎందుకు తిరస్కరించాలి అని కె.ఎం.మున్షీ ప్రశ్నించారు.[63] 1935 చట్టం ప్రకారం మొత్తం వోటర్ల సంఖ్య 1937లో ఎన్ని పరిమితులతోనైనా దాదాపు మూడు కోట్ల వరకు వుండేది. అది 1946లో నాలుగు కోట్లకు పెరిగింది. దీనివల్ల దేశంలో ఎక్కువమంది ప్రజలకు ప్రాతినిధ్య ప్రభుత్వ ప్రక్రియల్లో కొంత అనుభవం వచ్చింది.[64]

వలసవాద భారతదేశంలో ఉదార ప్రజాస్వామ్య సంప్రదాయం పూర్తిగా అనుభంలోకి రాకపోయినా అనేక మంది భారతీయులు తమ పర్యటనల, చదువుల మూలంగా మేధోపరంగానూ, భావోద్వేగంతోనూ దానికి నిబద్ధులయ్యారు. బహుశా ప్రజాస్వామ్య వ్యవస్థలు నాజీలమీదా, ఫాసిస్టులమీదా విజయం సాధించడంతో ప్రజాస్వామ్యం పట్ల

---

*62. హరిజన్, 28 జులై 1946.*

*63. సిఏడి VII, 24, 984–5. అందులోనే అలాంటి అయ్యర్ ఆలోచనలకోసం చూ. పే 985–6.*

*64. మరింత అర్థ వివరణ కోసం, భారతదేశంలో శాసనసభ నడిచిన తీరుతెన్నులు తెలుసుకునేందుకు చూ. మోరిస్–జోన్స్ డబ్ల్యు. హెచ్., పార్లమెంట్ ఇన్ ఇండియా, పే.43–73; ప్రత్యేకించి పే.57. జవహర్‌లాల్ నెహ్రూ 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో పే. 369–85 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

వారి నిబద్ధత మరింత పెరిగి వుంటుంది; ఇటు ప్రాతినిధ్య ప్రభుత్వం కూడా చాలామంది ఇతర భారతీయులపై సానుకూల ప్రభావం చూపించి వుంటుంది. 1945 తర్వాత ప్రాతినిధ్య ప్రజాస్వామ్యం, ప్రత్యేకించి బ్రిటన్, అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని ప్రజాస్వామ్యం మునుపటి కంటే మరింత ఔన్నత్యాన్ని సంతరించుకుంది.

## 2. సామ్యవాద నిబద్ధత

రాజ్యాంగ నిర్ణయ సభకు పార్లమెంటరీ ప్రభుత్వంపై విశ్వాసం పెరగడానికి సభ సభ్యుల్లో అనేకమందికి సామ్యవాదం పట్ల మేధోపరంగానో భావోద్వేగపరంగానో వున్న నిబద్ధతే ప్రధాన కారణం. సభ్యుల్లో మార్క్సిస్టులు మొదలుకుని గాంధేయ సోషలిస్టులు, సాంప్రదాయ పెట్టుబడిదార్లవరకూ పలురకాల వాళ్లున్నప్పటికీ సామ్యవాదానికి ఎవరి భాష్యం వారు చెప్పుకుంటూ దాదాపు అందరూ ఫేబియన్, లాస్కియైట్‌లలాగా సామాజిక పునరుజ్జీవనానికి సామ్యవాదమే నిత్య రాజకీయ సూత్రమనీ,[65] ప్రజాస్వామిక రాజ్యాంగాలు అనివార్యంగా ఆర్థిక సమానత్వం వైపు ముందడుగు వేస్తాయనీ విశ్వసించారు.[66] లక్ష్య ప్రకటనలోనూ, దానిపై జరిగిన చర్చలోనూ రాజ్యాంగ నిర్ణయ సభ - రాజ్యాంగం తప్పనిసరిగా ఏదో ఒక రూపంలోని సామ్యవాదానికీ, భారత సామాజిక పునరుజ్జీవనానికీ అంకితంకావాలని స్పష్టం చేశారు. 'ప్రజాస్వామ్యం లేకుండా సామ్యవాదం వుండదు అంటూ కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ 1947లో చేసిన తీర్మానాన్ని ఒక్క కమ్యూనిస్టులు తప్ప ఇతరులెవరూ వ్యతిరేకించివుండేవారు కాదు.[67] భారత రాజ్యాంగ నిర్ణయ సభ లోని మేధోపరమైన వాతావరణం ఇలా వుండడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. సభ ఏర్పడే నాటికే ఈ భావాలు ప్రపంచ వ్యాప్తంగా సామాజిక, రాజకీయ రంగాలకు విస్తరించాయి. అవి భారత దేశాన్ని మరింత ఆకట్టుకునేందుకు బహుశా దేశ సామాజిక అవసరాలు, భారతీయ సామాజిక ఆలోచనపై నెహ్రూ ప్రభావం కారణం కావచ్చు.

నెహ్రూ కేంబ్రిడ్జిలో వున్నప్పుడు ఫేబియనిజం పట్ల ఆసక్తి చూపారు. 1926-27లో రష్యాతో సహా ఐరోపా దేశాల పర్యటనలు, మార్క్సిస్టు అధ్యయనాలు ఆయనను తీవ్రంగా ప్రభావితం చేశాయి.[68] అసలు సిసలు ఫేబియన్, థియోసాఫిస్టు అయిన శ్రీమతి అనీబిసెంట్‌కు నెహ్రూ కుటుంబంతో సన్నిహిత స్నేహసంబంధాలుండేవి. అయినప్పటికీ

---

*65. ఫేబియన్ సోషలిజం గురించి ఎం.బీర్ తన 'ఎ హిస్టరీ ఆఫ్ బ్రిటిష్ సోషలిజం, పార్ట్ IV, ఛాప్టర్ XIV, పే. 281లో యిచ్చిన వివరణ.*

*66. హెచ్.జె.లాస్కీ, 'ఎ గ్రామర్ ఆఫ్ పాలిటిక్స్' 3వ ముద్రణకు లాస్కీ ముందుమాట. సభపై లాస్కీ, వెబ్స్‌ల ప్రభావం గురించి మరింత సమాచారం కోసం చూ. 3వ అధ్యాయం.*

*67. 28 ఫిబ్రవరి 1947న కాన్పూరు సదస్సులో చేసిన తీర్మానం. ప్రజా సోషలిస్టు పార్టీ, 'పిఎస్‌పి ఎ బ్రీఫ్ ఇంట్రొడక్షన్', పే. 99; సాల్ రోజ్ 'సోషలిజం ఇన్ సదరన్ ఏషియా'లో పేర్కొనబడింది. పే. 29. నరేంద్రదేవ్ 'సోషలిజం' పే. 95 కూడా చూడండి.*

*68. బ్రెచర్ 'నెహ్రూ' పే. 48; నెహ్రూ 'డిస్కవరీ ఆఫ్ ఇండియా' పే. 15 ఎఫ్ఎఫ్.*

Poor Students Book - Free Cost Education

కాలక్రమేణా రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడే నాటికి నెహ్రూ మార్క్సిస్టు లేదా లాస్కియిస్టు సోషలిస్టు నుంచి ఎంపిరికల్ గ్రాడ్యువలిస్టు (అనుభవవాద క్రమపరిణామవాదంలో విశ్వాసి)గా మారిపోయారు.[69] దీనర్థం నెహ్రూ సోషలిస్టు భావాలను వదిలేశారని కాదు. ఆయన తన ఆలోచనల్లో తక్కువ పిడివాదంతో, ఎక్కువ అనుభవవాదంతో ప్రవర్తించారని మాత్రమే. 1945 నాటికి 'వ్యక్తిగత, సామాజిక జీవనానికి' సంబంధించిన సమస్యలే నెహ్రూ దృష్టిలో అసలు సమస్యలుగా మారాయి. సిద్ధాంతపరమైన కీలకాంశాలకు ఆయనకు సమయం లేకుండాపోయింది.[70] "ఆయన తనను తాను సోషలిస్టునని చెప్పుకున్నప్పటికీ, ఆయన కార్యకలాపాలను మాత్రం చాలావరకు ప్రజాస్వామ్య ఆదర్శాలూ, ప్రజల ఆర్థిక అభివృద్ధే నిర్దేశించాయి" అని నెహ్రూ సన్నిహిత సహచరుడొకరు 1946లో రాశారు.[71] భారతీయ అవసరాలకు సంబంధించి ఈవిధమైన ఆచరణాత్మక, లౌకిక విధానం చాలామంది భారతీయులకు – బహుశా వారికి తెలియకుండానే వారి వైఖరిగా మారిపోయింది. రాజ్యాంగ నిర్ణయ సభలో కింది నుంచి పైవరకు వున్న అన్ని స్థాయిల వారిదీ, అలాగే కొంత తక్కువ మోతాదులో అయినా ప్రత్యేక పాలక వర్గానిదీ కూడా ఇదే వైఖరి. రాజేంద్ర ప్రసాద్, పటేల్‌లు, వారికంటే తక్కువ సాంప్రదాయకవాది అయిన ఆజాద్ సైతం నెహ్రూ లాగే ప్రజా జీవితాన్ని మెరుగుపరచడం మీదనే భారత దేశ మనుగడ ఆధారపడి వుంటుందని భావించారు. 'సోషలిస్టు అంశాలపై'[72] నెహ్రూతో ఒకదశలో విభేదించినప్పటికీ ఆర్థిక స్థితిగతుల మెరుగుదలకోసం జరిగిన రైతాంగ సత్యాగ్రహానికి– రాజేంద్రప్రసాద్ చంపారన్‌లో, వల్లభ్‌భాయ్ పటేల్ బార్డోలీలో నాయకత్వం వహించి ప్రజాభిమానం చూరగొన్నారు.

వల్లభ్‌భాయ్ పటేల్ మితవాద ప్రభావం వల్లనే భారత రాజ్యాంగంలో సామ్యవాద భావాలు ఉండవలసినంత స్థాయిలో లేవని ఎవరైనా భావించవచ్చు. బహుశా అందువల్లే

---

*69. ఈ పదబంధం ప్రొఫెసర్ డబ్ల్యు. హెచ్. మోరిస్–జోన్స్‌ది. చూ. ఆయన రాసిన 'ది ఎక్స్‌ప్లోరేషన్ ఆఫ్ ఇండియన్ పొలిటికల్ లైఫ్', పసిఫిక్ ఎఫైర్స్, డిసెంబర్ 1959, పే.415.*

*70. నెహ్రూ, డిస్కవరీ ఆఫ్ ఇండియా', పే.17.*

*71. నరేంద్ర దేవ్, 'సోషలిజం', పే.205. దీనికి కొనసాగింపుగా నరేంద్ర దేవ్ ఇలా అన్నారు: "ఆయన (నెహ్రూ) ఏ ప్రత్యేక ఇజానికీ అంకితమైనవ్యక్తి కాదు. ఏ ప్రత్యేక గ్రూపునకూ నాయకుడు కాదు. ఆయన కొన్ని శాస్త్రీయ సామ్యవాద ప్రాథమిక సూత్రాలను నమ్ముతారు. మార్క్స్, లెనిన్‌లు బోధించిన ప్రతిదాన్నీ అనుసరించేందుకు ఆయన సిద్ధంగా లేరు. ఏ కరడు గట్టిన సిద్ధాంతానికీ ఆయన లొంగలేదు. సామాజిక ప్రయోజనాలకు తోడ్పడే ప్రతీ భావజాలాన్నీ పరిశీలించే స్వేచ్ఛ తనకుందని భావించేవారు. కొత్తగా లభించే అనుభవాల వెలుగులో తన ఆలోచనలను ఎప్పటికప్పుడు సవరించుకునేవారు". పై పుస్తకంలోనే పే.206.*

*72. ప్రత్యేకించి 1936లో వర్కింగ్ కమిటీ సభ్యుల సమ్మిశ్రమం మీద. పార్టీ కార్యక్రమం మీద. చూ. బ్రెచర్, 'నెహ్రూ', పే.223–6, 391. దిగువ 4వ అధ్యాయంలో నష్టపరిహారం అంశాన్ని కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

నెహ్రూ తన అభీష్టానికి వ్యతిరేకంగా లక్ష్య ప్రకటన నుంచి సామ్యవాదం అన్న పదాన్ని ఉపసంహరించుకుని వుంటారు. వల్లభ్‌భాయ్ పటేల్ ప్రభావం నెహ్రూ మీద ఒకమోస్తరుగా వుండవచ్చు కానీ అందుకు రాజ్యాంగ రచనా కాలంలో ఎక్కడా ఆధారాలు కనిపించవు.[73] నెహ్రూకు భారత దేశ సామాజిక, రాజకీయ వాస్తవికతలు కూలంకషంగా తెలుసు. అయితే, తను సుదీర్ఘకాలం ఏలబోయే భారత ప్రభుత్వాన్ని – రాజ్యాంగం ఏదో ఒక దారిలో వెళ్లేట్టు చేయాలని ఆయన అనుకుని వుండరు. నెహ్రూకీ ప్రత్యేక పాలకవర్గంలోని ఇతర ముగ్గురు నేతలకూ మధ్య భేదాలేమైనా వున్నాయంటే అవి దృష్టికోణంలోనే తప్ప ప్రాథమిక విశ్వాసాల్లో మాత్రం కాదు. నెహ్రూ భావోద్వేగపరంగా, మేధోపరమైన బాధ్యతతో భారత దేశంలోని సామాజిక సమస్యలను ఒక్కపెట్టున పరిష్కరించాలనుకుంటారు. నెహ్రూ కంటే ఎక్కువ సంప్రదాయికవాదులైన వల్లభ్ భాయ్ పటేల్, రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్‌లు మాత్రం సమర్థవంతమైన ప్రభుత్వానికి మాత్రమే నిబద్ధులై వుంటారు. అయినప్పటికీ ఆ నలుగురు నేతల వ్యవహార శైలి మానవీయ దృక్పథంతో వుండేది. ఎక్కువమందికి మేలు చేసే కార్యంకోసం కొద్ది మందిని త్యాగం చేయాల్సి వస్తే – ఉదాహరణకి జమీందారీ వ్యవస్థ నిర్మూలన వంటిదానికి వాళ్లు వెనకాడరు.

కాబట్టి, వాస్తవికవాదైన వల్లభ్‌భాయ్ పటేల్ – చొరవగల సామ్యవాది అయిన నెహ్రూను వెనక్కిలాగేవారని విస్తృతంగా ప్రచారంలో వున్న అభిప్రాయంకంటే– రాజ్యాంగ నిర్ణయ సభే ప్రభుత్వ నిర్వహణలో ప్రత్యక్ష అనుభవం వున్న ఇతర సభ్యుల సహకారంతో నెహ్రూ, పటేల్‌లను పర్యవేక్షించేదనీ; ప్రజాస్వామిక ప్రక్రియలూ వాటి సామర్థ్యం మీద కంటే రాజ్య నియంత్రణమీదా, తక్షణ సమూల సంస్కరణలమీదా ఎక్కువ ఆసక్తి చూపే లాస్కియైట్ భావాలున్న సభ్యుల అత్యుత్సాహాన్ని సభే కొంత తగ్గించి వుంటుందనీ అనడమే సబబు.

ఏదేమైనా, చాలామంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు రాజ్యాంగంలో సామ్యవాదాన్ని చేర్చడం కంటే సామ్యవాద భావాలతో కూడిన ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రూపొందించడమే అత్యంత ప్రాధాన్యాతాంశం. అది భవిష్యత్తులో పౌరులు కోరుకున్నప్పుడు లేదా పరిస్థితులు నిర్దేశించినప్పుడు భారతదేశం సామ్యవాద దేశంగా మారేందుకు వీలు కల్పిస్తుందనేది వారి ఉద్దేశం. వివిధ లక్ష్యాలతో, మానవీయ వాదనలతో, సామ్యవాద ప్రజాస్వామిక ఆలోచన తాలూకు కొన్ని సాంకేతిక ప్రక్రియలతో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఈ రాజ్యాంగాన్ని రూపొందించారు.

---

*73. పటేల్ రాజకీయంగా, సామాజికంగా సాంప్రదాయవాది కావచ్చు కానీ అది ఎప్పుడూ ఊహాగానాల రూపంలోనే వ్యక్తమయ్యేది. ఆయన రాజకీయ దృక్పథ మూలాల గురించి అధ్యయనం జరుగలేదు. జమీందారీ వ్యవస్థ రద్దుకు సంబంధించిన ఆయన అభిప్రాయాలు కొన్నింటి కోసం 4వ అధ్యాయం చూడండి.*

Poor Students Book - Free Cost Education

## 3. తక్షణ కారణాలు

సామాజిక రుగ్మతల గురించి గాంధీ చేసిన రోగ నిర్ధారణను తిరస్కరించడం, ఆయన సూచించిన పరిష్కారాన్ని అనుమానించడం, అనేక సంవత్సరాలుగా పార్లమెంటరీ ప్రభుత్వ సంస్థల పట్ల అభిమానం పెరగడం – ఈ మౌలిక కారణాలతో రాజ్యాంగ నిర్ణయ సభ ప్రత్యక్ష, కేంద్రీకృత రాజ్యాంగాన్ని రూపొందించింది. ఇవికాక మరికొన్ని తక్షణ కారణాలు కూడా వున్నాయి. పూర్వపు రోజుల్లో అయితే గాంధేయ రాజ్యాంగం పనిచేయగలిగేదేమో కానీ ఇరవైయవ శతాబ్దం మధ్యన అది కచ్చితంగా పనిచేయదు. పైగా "ఈ ప్రశ్నలను పరిగణనలోకి తీసుకునేటప్పుడు ఈనాటి వాస్తవికతలనూ, శక్తులనూ, మానవ స్థితిగతులనూ విధిగా దృష్టిలోపెట్టుకోవాలి, లేకుంటే అది నేల విడిచిన సామే అవుతుంది" అని నెహ్రూ భావిస్తున్నప్పుడు అది మరీ అసాధ్యం.[74]

ఈ వాస్తవికతల్లో కొన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలున్నాయి. ఉదాహరణకి 1946 సెప్టెంబర్‌లో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడినప్పుడు మద్రాస్‌లోని కొన్ని ప్రాంతాల్లో దాదాపు కరువు పరిస్థితులు నెలకొన్నాయి. జాతీయ స్థాయిలో ఆహార ధరలు పెరిగాయి. ధాన్యం నిల్వలు తగ్గాయి. మిగులు వున్న ప్రావిన్సులకూ – కొరతను ఎదుర్కొంటున్న ప్రావిన్సులకూ మధ్య ఏర్పడ్డ ఘర్షణ వాతావరణం నాటి మధ్యంతర ప్రభుత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది.[75] గత అనేక శతాబ్దాలుగా ఆహార కొరత ఏర్పడినప్పుడల్లా జాతీయ ప్రభుత్వం ధాన్యం సరఫరాలను, ధరలను, పంపిణీలను నియంత్రించాలన్న డిమాండ్ ముందుకొచ్చేది.

ఆగస్టులో కాంగ్రెస్ నిపుణుల కమిటీ సమావేశాల సమయంలో జిన్నా యిచ్చిన ప్రత్యక్ష కార్యాచరణ దినం పిలుపు కలకత్తాలో భారీహత్యాకాండకూ, ఉత్తర భారతదేశమంతటా మతకల్లోలం చెలరేగడానికీ దారితీసింది. నెహ్రూ, రాజేంద్రప్రసాద్,

---

*74. నెహ్రూ గాంధీకి రాసిన లేఖ తేది 9 అక్టోబర్ 1945, 'బంచ్ ఆఫ్ లెటర్స్'.*

*75. ఈ పరిస్థితికి, కార్యాచరణకు సంబంధించిన వివరణ "ఇంపార్టెంట్ టాస్క్స్ ఫేసింగ్ ది ఇంటరిమ్ గవర్నమెంట్' అనే 19 ఆగస్ట్ 1946 నాటి మెమొరాండమ్‌లో కనిపించింది. దీనిని ఎవరు రాశారో తెలియదు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ I-I/46–7. రాజ్యాంగ నిర్ణయ సభపై వేసిన నిపుణుల కమిటీలో సభ్యుడైన డి.ఆర్.గాడ్గిల్ ఆ కమిటీ కోసం తయారు చేసిన ఒక నివేదికలో– ప్రత్యేకించి ఆహార పంపిణీ విషయంలో యుద్ధం జరిగేటప్పుడు కేంద్రీకృత ప్రభుత్వం సైతం ఎంతటి ఇబ్బందిని ఎదుర్కొంటుందో వివరించారు. నివేదిక తేది 15 ఆగస్ట్ 1946; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 35–సి/47. మధ్యంతర ప్రభుత్వం (అదీ స్వతంత్ర భారతదేశానిది) ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఉత్పత్తిని పెంచేలా పరిశ్రమలను ప్రోత్సహించడం, వాటిని కాపాడడం వంటి సమస్యలనెన్నింటినో ఎదుర్కొంది. చూ. 'ఇంపార్టెంట్ టాస్క్స్' మెమోరాండం. ప్రభుత్వ నియంత్రణను ఎత్తివేయగానే 1947 సెప్టెంబర్‌లో జౌళి ధరలు విపరీతంగా పెరిగిన వైనం గురించి మరింత తెలుసుకునేందుకు చూడండి బ్రెచర్ రాసిన 'నెహ్రూ', పే.381 ఎఫ్ఎఫ్.*

Poor Students Book - Free Cost Education

ఇతర మధ్యంతర ప్రభుత్వ ప్రతినిధులు నవంబర్‌లో ఆ ఆందోళనను ఆపేందుకు బీహార్, బెంగాల్‌లలో పర్యటించారు. ఢిల్లీకి ఇరవై కిలోమీటర్ల పరిధిలోనే ప్రయాణికుల రైళ్లు దాడులకు గురయ్యాయి. ఆ దాడుల్లో యాభై మంది బలయ్యారు. మరికొన్ని హత్యలైతే కొత్త ఢిల్లీలో రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం కాబోతున్న స్థలానికి కేవలం మైలు దూరంలో జరిగాయి. ఆ మతోన్మాద హత్యాకాండ ఏడాదికి పైగా కొనసాగి 1947 శరత్కాలంలో తగ్గుముఖం పట్టింది. దేశ విభజన కారణంగా స్వతంత్ర భారతదేశ పరిపాలనా వ్యవస్థ పెద్దఎత్తున సర్దుబాట్లను చేసుకోవలసి వచ్చింది. ఉత్తర భారతదేశాన్ని అరవై లక్షలమంది శరణార్థులు ముంచెత్తారు. వారిలో ఎక్కువ మంది పాత ఢిల్లీలోని శిబిరాల్లో తలదాచుకున్నారు. కొత్త ఢిల్లీలో రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశ మందిరానికి కూతవేటు దూరంలో అనేకమంది శరణార్థులు కూరగాయల దుకాణాలను నెలకొల్పుకున్నారు. శరణార్థుల కారణంగా కొత్త ఢిల్లీ అంతటా ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. 1947 ఆగస్టులో దొమ్మీలు, రక్తపాతం మొదలయ్యాయి. రాజ్యాంగ సభ సమావేశానికి రావాలంటే సభ్యులు ప్రత్యేక కర్ఫ్యూ పాస్‌లు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.[76] నవంబర్ చివర్లో రాజ్యాంగ నిర్ణయ సభలోని ముస్లిం సభ్యులు కొత్త ఢిల్లీలో వున్నప్పుడు తమకు ప్రత్యేక రక్షణ కల్పించాలని అభ్యర్థించారు.[77] ఆ హింసాకాండ దేశానికి అనేక గుణపాఠాలను నేర్పింది. చట్టాన్ని అమలు చేసే స్థానిక వ్యవస్థలు, చివరికి ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు కూడా పెద్ద ఎత్తున కల్లోలం చెలరేగినప్పుడు విఫలమవుతాయనీ, పరిస్థితిని చక్కదిద్దేందుకూ, ప్రభుత్వ ప్రక్రియలన్నీ సజావుగా సాగేలా చేసేందుకూ కేంద్రానికి కచ్చితంగా అధికారం వుండాలని రుజువుచేసింది.

ఆ మతకల్లోలాలకు తోడు రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న కాలంలో భారతదేశ అంతర్గత భద్రతకు మరో రెండు ప్రమాదాలు సంస్థానాల రూపంలో, 1948 తెలంగాణ కమ్యూనిస్టు తిరుగుబాటు రూపంలో ముంచుకొచ్చాయి. కేంద్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం సంస్థానాలకు నచ్చజెప్పి, పరోక్షంగా బెదిరించి; తెలంగాణా ప్రజా తిరుగుబాటును సాయుధ బలగాలతో అణిచివేసి ఆ రెండు సమస్యలను పరిష్కరించింది. 1947 వసంత రుతువు మొదలుకుని 1948 తొలినాళ్ల వరకూ రాష్ట్రాల అంశం తీవ్ర చర్చనీయాంశంగా వుండింది. ఆ నెలల్లోనే రాజ్యాంగం మూలసూత్రాలను నిర్ణయించి,

---

*76. ఈ కాలానికి సంబంధించిన సమాచారంకోసం చూ. వి.పి.మీనన్ రాసిన 'ది ట్రాన్స్‌ఫర్ ఆఫ్ పవర్ ఇన్ ఇండియా' పే.421–33. 1947 ఏప్రిల్ చివరలో కర్ఫ్యూ రాజ్యాంగ నిర్ణయ సభ కార్యకలాపాలను కూడా ఆటంకపరిచింది.*

*77. బేగమ్ రసూల్, మహమ్మద్ సాదుల్లా మరికొందరు ఇతరులు రక్షణ కోసం అభ్యర్థించారు. సాదుల్లా అయితే సాయుధ గార్డులు ఎయిర్‌పోర్ట్ నుంచి ఎస్కార్ట్‌గా రావడమే కాదు ఇంటివద్ద కాపలాగా వున్నా తనకు ముప్పుందని అన్నారు. 6 నవంబర్ 1947న రాజేంద్ర ప్రసాద్ నెహ్రూకి రాసిన లేఖలో. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ I–హెచ్/47–8–9.*

Poor Students Book - Free Cost Education

పటిష్టమైన రూపంతో ముసాయిదా రాజ్యాంగాన్ని[78] తయారు చేయాలని భావించారు. అయితే, 1948 నవంబర్‌లో పంచాయితీల చర్చ మొదలుకాకముందే తెలంగాణా ప్రజల తిరుగుబాటు మొదలయింది.

కొత్త రాజ్యాంగంలో అధికారాన్ని ఏమేరకు కేంద్రీకరించాలో నిర్ధారించేటప్పుడు దేశభద్రతకు బయటినుంచి వచ్చే ముప్పును కూడా రాజ్యాంగ నిర్ణయ సభ పరిగణనలోకి తీసుకోవలసి వచ్చింది. భారతదేశానికి సమస్యలు బ్రిటిష్ నుంచి వారసత్వంగా కూడా సంక్రమించాయి. ఉదాహరణకు ఈశాన్య సరిహద్దు ప్రాంత రక్షణ గురించి పేర్కొనవచ్చు. దీనిపై రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చలు జరిగాయి. 1947 అక్టోబర్‌లో పాకిస్థాన్ ప్రమేయంతో కాశ్మీర్‌పై జరిగిన దురాక్రమణ ప్రభుత్వ తక్షణ బాధ్యత గురించిన చర్చను సభ్యుల ముందుకు తెచ్చింది. గ్రామీణ సమాజంతో, వికేంద్రీకరించబడిన రాజ్యాంగంతో భారతదేశం విదేశీ దండయాత్రలనుంచి తనను తాను రక్షించుకోగలిగేదా అని నెహ్రూ సందేహం వ్యక్తం చేశారు.[79] రాజ్యాంగ నిర్ణయ సభ కూడా ఆయన అభిప్రాయంతో ఏకీభవించింది. నిజానికి ప్రత్యేక పాలకవర్గం నేతలూ, రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులూ ఎదుర్కొన్న ప్రతీ అంశం అంతకు ముందు వారు కాంగ్రెస్‌వాదులుగానో, కొత్తగా ఏర్పడ్డ స్వతంత్ర దేశ పరిపాలకులుగానో లేదా 1937–39 మధ్యకాలంలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాల్లో మంత్రులుగా వున్నప్పుడో ఎదుర్కొన్నదే. 'కేంద్రం పరిధి పరిమితం కావచ్చు కానీ అది అనివార్యంగా పెరుగుతుంది, లేకపోతే దేశం మనుగడ సాగించలేదు'[80] అన్న నెహ్రూ నిర్ణయాన్ని సభ ధృవీకరించింది. ముస్లిం లీగ్ పాకిస్థాన్‌కు తరలిపోవడంతో బలమైన కేంద్ర ప్రభుత్వానికి వున్న ఆఖరు అతిపెద్ద అడ్డంకి తొలిగినట్టయింది.

రాజ్యాంగ నిర్ణయ సభకు ముందరి కాలంలోనూ, అది కొనసాగిన కాలంలోనూ సామాజిక విప్లవానికి అవసరమైన సుస్థిరత, ఐకమత్యం నెలకొనాలంటే భారత దేశానికి కేంద్రీకృత రాజ్యాంగం తప్పనిసరి అని అనేక సంఘటనలు చాటి చెప్పాయి. కేంద్రీకృత అధికారం, కేంద్ర ప్రణాళికలు వున్నప్పుడే, అలాగే ఆధునిక వ్యవసాయ పద్ధతులు, రవాణా, సమాచార వ్యవస్థలు, భారీ పరిశ్రమలు, చిన్నతరహా పరిశ్రమలు, విద్యుచ్ఛక్తి, సాంకేతిక పద్ధతులు మొదలైనవాటిని అభివృద్ధి పరిచినప్పుడే దేశానికి అత్యవసరమైన ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించారు. సాంకేతిక ప్రగతికే కాకుండా సాంస్కృతిక అభివృద్ధికి కూడా శాస్త్రీయ పరిశోధన చాలా అవసరం. "మన అవసరాలను తీర్చుకోవాలంటే మనం తప్పనిసరిగా ఆధునిక ప్రపంచంలోని

---

*78. సంస్థానాలు ఎదుర్కొంటున్న సమస్యలపై మరింత సమాచారం కోసం 10వ అధ్యాయం చూడండి.*

*79. నెహ్రూ గాంధీకి 9 అక్టోబర్ 1945 రాసిన లేఖ, బంచ్ ఆఫ్ లెటర్స్.*

*80. నెహ్రూ బృందాలుగా ఏర్పడడాన్ని నిరసిస్తూ 10 జులై 1946న చేసిన ప్రసంగంలో; ఐఎఆర్ 1946, II, 147. భారత సమాఖ్య వ్యవస్థలో కేంద్ర ప్రభుత్వ అధికార పరిధి కోసం 8వ, 9వ అధ్యాయాలు చూడండి.*

Poor Students Book - Free Cost Education

అన్నింటినీ అనుసరించాల్సిందే" అన్నారు సభలోని ఒక సభ్యుడు.[81] "కేవలం గ్రామీణ సమాజం ద్వారా అలాంటి ప్రగతి సాధ్యమవుతుందా" అని ప్రశ్నించారు నెహ్రూ.[82] సర్దార్ పటేల్ ఇలా అన్నారు: "ఏ వర్ధమాన దేశానికైనా ముందుగా కావలసింది అంతర్గత భద్రత, బాహ్య భద్రత. అందుకే నేను దేశ సమగ్రత గురించి ఆలోచించడం మొదలుపెట్టాను... ముందుగా దేశంలో పరిస్థితులను చక్కదిద్దకపోతే అభివృద్ధిని సాధించడం అసాధ్యం."[83]

## 4. వయోజన ఓటు హక్కు ఆవశ్యకత

ప్రజలకు మంచి ఆహారం, బట్టలు, ఇళ్లు అందుబాటులోకి తెచ్చే ఆర్థిక ప్రగతి సాధన సామాజిక విప్లవ లక్ష్యాల్లో ఒకటి. ప్రజలు భౌతికంగా అభివృద్ధి చెందేందుకు ఇదొక సాధనం కూడా. వందలాది సంవత్సరాల మానసిక, భావోద్వేగపరమైన స్తబ్దతనుంచీ, అచేతనత్వం నుంచీ జనబాహుళ్యాన్ని విముక్తుల్ని చేసేందుకు ఇది దోహదం చేస్తుంది. కేంద్రీకృత రాజ్యాంగమే దీనిని సుసాధ్యం చేయగలుగుతుంది. అయితే ఇదొక దీర్ఘకాలిక ప్రక్రియ. భౌతిక లబ్ధి, జాతీయ సమైక్యత, ప్రభుత్వ సుస్థిరత్వం వాటికవే భారత సమాజ స్వరూపంలో[84] మౌలికమైన మార్పులు తీసుకొస్తాయా? ప్రజల్ని చైతన్యపరచే లేదా నిద్రిస్తున్న భారతదేశాన్ని తట్టిలేపే నగారా ఏదైనా వుందా?

వుంది. అదే వయోజన ఓటుహక్కుతో కూడిన ప్రత్యక్ష ఎన్నికలు.

సామాన్య మానవుడి మీదా, ప్రజాస్వామిక పాలన అంతిమ విజయం మీదా వున్న గట్టి నమ్మకంతోనే రాజ్యాంగ నిర్ణయ సభ (అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ చెప్పినట్టు) వయోజన ఓటుహక్కు సూత్రాన్ని స్వీకరించింది. వయోజన ఓటు హక్కు ప్రాతిపదికన ఏర్పడే ప్రజాస్వామిక ప్రభుత్వం ప్రజల్ని చైతన్యపరుస్తుందనీ, సామాన్య మానవుడి క్షేమాన్నీ, జీవన ప్రమాణాన్నీ, సౌకర్యాలనీ, స్థితిగతులనీ మెరుగుపరుస్తుందనీ సభ సంపూర్ణంగా విశ్వసించింది.[85]

పందొమ్మిది వందల ఇరవైల నుంచీ కాంగ్రెస్ పార్టీ భారత ప్రజలకు వయోజన ఓటు హక్కును కల్పించాలని డిమాండ్ చేస్తూ వచ్చింది. భారత స్వాతంత్ర్యానికి అదొక

*81. సిఎడి XI, 4, 611; సేఠ్ గోవింద్ దాస్ ఒక సాంప్రదాయక హిందువు, పాశ్చాత్యీకరణకు గురైనవారు కాదు.*

*82. నెహ్రూ 9 అక్టోబర్ 1945న గాంధీకి రాసిన లేఖలో, బంచ్ ఆఫ్ లెటర్స్.*

*83. 26 మే 1945న కాంగ్రెస్ ప్రణాళికా సదస్సులో నెహ్రూ చేసిన ప్రసంగం. చూ. ఎఐసిసి, 'అవర్ ఇమిడియట్ ప్రోగ్రామ్', 1950, పే. 25.*

*84. చూ. పైదానిలోనే పే. 27.*

*85. సిఎడి XI, 9, 835. అయ్యర్ ఇంకా ఇలా అన్నారు: "వయోజన ఓటు హక్కుకు వున్న ఏకైక ప్రత్యామ్నాయం గ్రామ సమాజం లేదా స్థానిక సంస్థలపై ఆధారపడి ఏర్పాటు చేసిన నియోజక గణాల (ఎలక్టోరల్ కాలేజీల) ద్వారా పరోక్ష ఎన్నికలలాంటివి జరుపడం. కానీ ఇది ఆచరణ సాధ్యం కాదు".*

Poor Students Book - Free Cost Education

ముందస్తు షరతుగా మారింది. దీనితో ఎవరూ విభేదించలేదు. వయోజనుల భాగస్వామ్యాన్ని పంచాయితీల ఏర్పాటుకు మాత్రమే పరిమితం చేయడం రాజకీయంగా ప్రమాదకరమని చాలామంది భావించారు.[86] నెహ్రూ దృష్టిలో ప్రత్యక్ష ఎన్నికలనేవి సామాజిక విప్లవానికి మూలస్తంభం లాంటివి. అందుకే ఆయన "ఆవిధంగా ఎన్నుకోబడ్డ (ఎన్నుకోబడే) శాసన సభ ప్రజలందరికీ ప్రాతినిధ్యం వహిస్తుంది; ముఖ్యంగా ఆ ప్రభుత్వం కొద్దిపాటి సమూహాలపై ప్రభావం చూపే చిన్న చిన్న కులపర సమస్యలను కాకుండా సమస్త ప్రజల ఆర్థిక, సామాజిక సమస్యలను ఎక్కువగా పట్టించుకొంటుంది" అన్నారు.[87]

ప్రజాస్వామ్య భావనను పరిపూర్ణంగా ఆమోదించిన వయోజన ఓటు హక్కే రాజ్యాంగంలోని అత్యంత ప్రధానాంశం అని కె.ఎం.పణిక్కర్ భావించారు. "నిజానికి నూతన సూత్రాలపై ఆధారపడి శాసనసభ సమాజాన్ని సంస్కరించేందుకు, పునర్నిర్మించేందుకు సాధ్యమైన అన్ని చర్యలు తీసుకుంటుందని యిచ్చే హామీయే రాజ్యాంగం అని చెప్పవచ్చని" ఆయన అన్నారు.[88]

వయోజన ఓటు హక్కు లక్షలాది మందికి ఒక గొంతుకనీ, అధికారాన్నీ యిచ్చింది. ఇన్నాళ్ళుగా వాళ్లంతా తమ చిన్న చిన్న ప్రయోజనాలకు సైతం ఇతరుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడుతూ వచ్చారు. ప్రత్యక్ష ఎన్నికలు గ్రామీణ ప్రజల్లో జాతీయ జీవనవిధానాన్ని, చైతన్యాన్ని పెంపొందించాయి లేదా పెంపొందిస్తాయి. ఒక వినూత్న పరస్పర సమాచార వ్యవస్థ ద్వారా వచ్చిన ఈ కొత్త చైతన్యం ప్రజల్లో స్థానిక అంశాలకు బదులుగా జాతీయ అంశాలతో సంబంధాలు పెరిగేందుకు దోహదం చేస్తుంది. జాతీయ సమైక్యతకు అవరోధాలుగా వున్న కులపరమైన, ఇతరత్రా స్థానికపరమైన విధేయతలకు ప్రత్యామ్నాయాలను అది రూపొందించింది. ఒక స్థానిక విధేయత స్థానంలో మరొకటి చోటుచేసుకునే ప్రత్యక్ష ఎన్నికల ఫలితంగా గ్రామీణ సమాజంలో కనీసం ఒక కొత్త ఉత్తేజం వస్తుంది. పరోక్ష ఎన్నికల ఫలితంగా ఇదంతా సాధ్యమవుతుందా అన్నది అనుమానమే.

... వయోజన ఓటు హక్కుకు దాని రాజకీయ ప్రాధాన్యతకు అతీతంగా సామాజిక ప్రభావాలున్నాయి (అన్నారు ఫణిక్కర్) ... అనేక సామాజిక సమూహాలకు గతంలో తమ శక్తి ఏమిటో తెలిసేది కాదు. రాజకీయ మార్పులు చోటుచేసుకున్నా అవి వారివరకూ

---

*86. ఈ అభిప్రాయాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ గత సభ్యులను ఇంటర్వ్యూ చేసినప్పుడు ఈ రచయిత ముందు వ్యక్తం చేశారు.*

*87. నెహ్రూ రాసిన 'యూనిటీ ఆఫ్ ఇండియా', పే. 23. రాజ్యాంగ నిర్ణయ సభ గురించిన ఈ మాటలను నెహ్రూ 1938లో రాశారు. అయితే శాసన నిర్మాణ వర్గానికి ఆ మాటలు ఎంతో వర్తిస్తాయి.*

*88. కె.ఎం.పణిక్కర్ రాసిన "హిందూ సొసైటీ ఎట్ క్రాస్‌రోడ్స్"లో, పే. 63-64. పణిక్కర్ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు. అంతకు ముందు నుంచీ, ఆనాటి నుంచి ప్రజా జీవితంలో ప్రముఖులుగా వున్నారు.*

Poor Students Book - Free Cost Education

చేరేవి కాదు. అధికారాన్ని శాసించగలిగే స్థితిలో తామున్నామన్న అవగాహన ఇప్పుడు వాళ్లకు హఠాత్తుగా ఏర్పడింది.[89]

ప్రత్యక్ష ఎన్నికలు, రాజకీయ పార్టీల పెరుగుదల కుల స్పృహను ప్రేరేపిస్తాయని తత్ఫలితంగా రాజ్యాంగం దేనిని నిర్మూలించాలని ఆశించిందో దానినే ప్రోత్సహించి నట్టవుతుందని ఎవరైనా అనవచ్చు. తరచుగా అభ్యర్థుల ఎంపికా, ఎన్నికల ఫలితాలూ కులపరంగా జరుగుతాయన్నది నిజమే. సామాజిక ప్రగతికీ, జాతీయ సమైక్యతకూ రెండింటికీ అది హాని కూడా కలిగించవచ్చు. అయితే, గ్రామ పరిధి దాటితే జిల్లా స్థాయిలో, ప్రొవిన్షియల్ స్థాయిలో రాజకీయాల్లో కనిపించే కులసమూహాలు దాదాపుగా ఏ వర్ధమాన ప్రజాస్వామిక సమాజంలోనైనా కనిపించే వృత్తిపర, ఇతర సంఘటిత ఓటర్ల సమూహాలనే పోలివున్నాయి. అదే పరోక్ష ఎన్నికలైతే గ్రామ స్థాయిలో కచ్చితంగా కులపరమైన అగాధాలను మరింత పెంచుతాయి. అధికారం సాంప్రదాయిక అగ్రకులాల గుప్పిట్లో లేదా ఆర్థికంగా బలవంతులైన కొద్ది మంది వ్యక్తుల చేతుల్లో కేంద్రీకరించబడి వుండేట్టు చేస్తాయి. పరోక్ష ఎన్నికలు సైతం పూర్తిగా స్థానిక సమస్యలపైనే జరుగుతాయి. మద్రాస్‌లో ద్రవిడ మున్నేట్ర కజగం పార్టీ లాగే అవి స్థానిక సమూహాల ప్రభావానికి ఎక్కువగా గురవుతాయి.[90] ఎన్నికల్లో జాతీయ సమస్యలే ప్రాధాన్యత వహించేట్టు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించినా మారుమూల గ్రామీణ ప్రాంతాలలో రైతులు వయోజన ఓటుహక్కు కింద సైతం వాటికి ప్రాధాన్యత ఇవ్వడం అనుమానమే. ఇక పరోక్ష ఎన్నికలతోనైతే అట్లాంటి జాతీయ చైతన్యం తీసుకురావడం ఏమాత్రం సాధ్యంకాదు. జాతీయ సమస్యలతో వ్యవహరించే ప్రతినిధులకూ సాధారణ ఓటర్లకూ మధ్య పెద్ద అగాధం వుంటుంది.

విభేదాలతో చీలిపోయివున్న గ్రామీణ సమాజాన్ని ముఠాకక్షల పెరుగుదల నుంచి రక్షించేందుకు ప్రత్యక్ష ఎన్నికలు తోడ్పడతాయని రాజ్యాంగ నిర్ణయ సభలో తీవ్ర స్థాయిలో వాదనలు జరిగాయి.[91] రాజ్యాంగాన్ని రచిస్తున్న కాలంలో భారతదేశంలో కాంగ్రెస్ పార్టీ, సోషలిస్టు పార్టీ, హిందూ మహాసభ, కమ్యూనిస్టు పార్టీలు, ఇంకా అనేక ప్రాంతీయ

*89. అదేపుస్తకం., పే.64. పణిక్కర్ ఈ అద్భుత ఆలోచనాత్మక, ప్రశంసనీయమైన పుస్తకంలో 'కులం, సమిష్టి కుటుంబం వంటి హిందూమతానికి సంబంధించిన సామాజిక, మతేతర వైపరీత్యాలను సమూలంగా నిర్మూలించగలిగినప్పుడే భారతదేశం సమైక్య దేశంగా వుండగలుగుతుంది' అని కూడా అన్నారు. 'రాజ్యాంగం ద్వారా సర్వాధికారాలు సంక్రమించిన ప్రభుత్వం సామాజిక కార్యాచరణతో సామాజిక అన్యాయాలను సరిదిద్దడం తన హక్కుగా, తన కర్తవ్యంగా విస్పష్టంగా ప్రకటించుకోవాలి'. అదే పుస్తకం., పే.4-5. ఈ లౌకికవాద భావన భారతదేశాన్ని లౌకిక రాజ్యంగా మలచాలన్న రాజ్యాంగ నిర్ణయ సభ ఆదర్శానికి కొత్త ఊపునిచ్చింది.*

*90. ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) తమిళ జాతీయవాదుల పార్టీ. తమిళం మాట్లాడే ప్రాంతాలకు స్వాతంత్ర్యం కాకపోయినా స్వయంప్రతిపత్తి కావాలని అది కోరుతుంది. 1962 ఎన్నికలలో డిఎంకెకు మద్రాస్ శాసన సభలో అనూహ్యమైన విజయాలు కలిగాయి.*

*91. ఈ అభిప్రాయానికి ఆసక్తికరమైన నిదర్శనం కోసం చూ. హ్యూ టింకర్ రాసిన 'అథారిటీ అండ్ కమ్యూనిటీ ఇన్ విలేజ్ ఇండియా', పే. 360 ఎఫ్ఎఫ్. దానితో పాటు హెన్రీ మాడిక్ రాసిన 'పంచాయితీ రాజ్', ఓపి, సిట్., అక్టోబర్ 1962, పే.208.*

Poor Students Book - Free Cost Education

పార్టీలు[92] వుండేవి. కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద పార్టీ అయినా అందులో ఎన్నో బృందాలూ, అనేక ధోరణులూ వుండేవి. రాజ్యాంగ నిర్ణయ సభ ఏ రకమైన రాజ్యాంగాన్ని స్వీకరించినా ఈ పార్టీలన్నీ అంతరించేవా, కొత్త పార్టీలు పుట్టడం ఆగిపోయేదా అన్నది సందేహమే. ఈ ఆధునిక యుగంలో నిరంకుశత్వ ప్రభుత్వం తప్ప ఇతర ప్రభుత్వాలన్నీ రాజకీయ లక్ష్యాలతో బృందాలను ఉత్పత్తి చేస్తూనే వుంటాయి.

అందువల్ల, భారతదేశానికి గాంధేయ రాజ్యాంగం వున్నా పంచాయితీలన్నీ అనివార్యంగా పార్టీ రాజకీయాలలోనే కూరుకుపోయేవి. "ప్రత్యర్థి రాజకీయ పార్టీలు గ్రామాల్లోని విభేదాలను వాడుకోవాలని అనుకోకపోయినా స్థానిక అవసరాలకోసం వివిధ బృందాలు వాటిని తప్పక వినియోగించుకుంటాయి."[93] ఈ కారణంగానే పంచాయితీలను రాజకీయాలకు అతీతంగా వుంచాలనీ, వాటిని కేవలం పరిపాలనా కార్యక్రమాలకే పరిమితం చేయాలనీ ప్రత్యక్ష, పార్లమెంటరీ రాజ్యాంగాన్ని రచిస్తున్నప్పుడు వాదనలు జరిగాయి. పంచాయితీలను విధిగా ప్రోత్సహించాల్సిందే (ఆదేశిక సూత్రాలలోని 40 అధికరణం లక్ష్యం ఇదే) కానీ పంచాయితీలనూ, ఎన్నికల వ్యవస్థనూ వేరువేరుగా వుంచాలి. "పార్టీ రాజకీయాల సుడిగుండంలోకి గ్రామ పంచాయితీలను తోసేయడమంటే గ్రామ పాలనా వ్యవస్థలుగా వాటి ప్రయోజనాత్మకతను శాశ్వతంగా నాశనం చేయడమే" అన్నారు ఎం.ఎన్.రావు.[94]

భారతదేశ సమస్యలన్నింటికీ పార్టీ ప్రజాస్వామ్యం సర్వరోగ నివారిణిగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఏమీ కనిపించలేదు. కానీ సభలోని కొందరు విమర్శకులకు అంటే గాంధేయవాది రామ్‌నారాయణ్ సింగ్‌కూ, ముస్లింలకూ మాత్రం సాధారణ ఆధిక్యం అనే సూత్రం తమ కొంప ముంచుతుందన్న భయం వుండేది. అయితే భారతీయుల చిరకాల సర్వమానవ సమానత్వ ఆకాంక్షకు పార్లమెంటరీ ప్రభుత్వం ఒక ప్రతీక.

---

*92. 1951–52లో రాష్ట్ర అసెంబ్లీలకు జరిగిన సాధారణ ఎన్నికలలో ఈ పార్టీలు గెలుచుకున్న సీట్లు ఇలా వున్నాయి: మొత్తం సీట్లు: 3,370: కాంగ్రెస్: 2,293; సోషలిస్టులు: 126; ఇతర పార్టీలు: 457.*

*93. అశోక్ మెహతా, ది అపోజిషన్ ఇన్ న్యూ స్టేట్స్, పే.5. రోడెస్, గ్రీస్‌లో 1958 అక్టోబర్‌లో 'కొత్త రాజ్యాల్లో ప్రాతినిధ్య ప్రభుత్వం, ప్రజా స్వేచ్ఛ' అనే అంశంపై జరిగిన అంతర్జాతీయ సదస్సులో చదివిన పత్రమిది. కొత్త రాజ్యాలలో సాధారణ పార్టీల స్థితిపై మెహతా మాట్లాడారు. నిర్దిష్టంగా ప్రత్యక్ష లేదా పరోక్ష ఎన్నికలను ఆయన దృష్టిలోపెట్టుకోలేదు.*

*94. సిఎడి VII, 5, 386. ప్రత్యక్ష ఎన్నికల వ్యవస్థతో గ్రామ పంచాయితీలు పరిపాలనాపరంగా కూడా విజయవంతంగా సహజీవనాన్ని సాగించడం అసాధ్యమని జయప్రకాష్ నారాయణ్ భావించారు. ఎందుకంటే పార్లమెంటరీ సమాజపు విచ్ఛిన్నతత్వం, వ్యక్తిగతమైన, పార్టీపరమైన పోటీపై దానికుండే ప్రాధాన్యత సమాజాన్ని చెడగొడతాయి, అందువల్ల పంచాయితీలు అందరూ ఆకాంక్షించినట్టు పూర్తి స్థాయిలో పనిచేయలేవు అన్నారు. చూ. జయప్రకాష్ నారాయణ్ రాసిన 'ఎ ప్లీ ఫర్ ది రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఇండియన్ పాలిటీ', పే.68. ఈ అభిప్రాయంతో ఎస్.కె.దే విభేదించారు. 'ప్రతిపక్షమే జీవధాతువైనప్పుడు గ్రామాలలో కృత్రిమ ఐక్యతను రుద్దడం తెలివితక్కువతనం' అని గట్టిగా వాదించారు. ఆయన అభిప్రాయం ప్రకారం మొదటగా పంచాయితీలను స్తబ్దతనుంచి బయటకు తీసుకురావాలి, ప్రజల శక్తియుక్తులను పంచాయితీల ద్వారా నిర్మాణాత్మక కృషివైపు మళ్లించాలి. చూ. దే రాసిన 'పంచాయితీ రాజ్', పే.113.*

Poor Students Book - Free Cost Education

కొద్దిమందికి ప్రత్యేక అధికారాలు కల్పించిన, ఎంతోమందికి జన్మతహా అసమానతలను సంక్రమింపజేసిన సామాజిక వ్యవస్థలను బద్దలుకొట్టడానికి ఇదొక సాధనంగా భావించారు.[95]

వికేంద్రీకరించబడిన, పరోక్ష రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించడం అంటే 'భారతదేశం నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు గ్రామాల్లో నివసించాలి తప్ప పట్టణాల్లో కాదు, గుడిసెల్లో వుండాలి తప్ప భవనాల్లో కాదు అని చెప్పే గాంధేయ దృక్పథాన్ని తిరస్కరించడమే'.[96] సామాజిక విప్లవ లక్ష్యాన్ని సాధించాలంటే భారతదేశం తప్పనిసరిగా ఆధునిక రాజ్యంగా ఎదగాలని సభ్యులు భావించడం వల్లనే రాజ్యాంగ నిర్ణయ సభ ప్రజాస్వామిక, కేంద్రీకృత, పార్లమెంటరీ రాజ్యాంగాన్ని ఎంచుకుంది. అయినప్పటికీ, భారతీయ సమాజాన్ని ఆధునికీకరించే కార్యక్రమంలో పంచాయితీలూ, ఆదర్శవంతమైన సామాజిక జీవనమూ కేంద్ర బిందువులుగా వున్నాయి. ఈ భారతీయ వ్యవస్థ అభివృద్ధీ, పారిశ్రామికీకరించబడిన ఆర్థిక వ్యవస్థతో కూడిన ఆధునిక రాజ్యాన్ని సృష్టించడమూ పరస్పర విరుద్ధమైన అంశాలు కావు. అవి రెండూ పరస్పరం సహకరించుకుంటూ సమాంతరంగా సాగించవలసినవి.

అనేక వందల సంవత్సరాలనుంచి భారతదేశం ఏం చేసిందో ఇప్పుడూ అదే చేస్తుంది: ఇతర సంస్కృతుల నుంచి తనకు కావలసిన వాటిని స్వీకరించడం, వాటిని తన అవసరాలకు అనుకూలంగా మలచుకోవడం.

పూర్వంనుంచీ భారత దేశం (నెహ్రూ చెప్పినట్టు) గతాన్నీ వర్తమానాన్నీ, పాతనూ కొత్తనూ కలగలిపేందుకు ప్రయత్నిస్తోంది. అప్రతిహతంగా పురోగమిస్తున్న నూతన పారిశ్రామిక నాగరికతను భారతదేశం గమనిస్తోంది. కొంతమేరకు దానిపట్ల అయిష్టత, అపనమ్మకం, అది పాతను పూర్తిగా వ్యతిరేకిస్తుందనే, పాతపై పెద్ద ఎత్తున దాడిచేస్తుందనే అనుమానం వున్నప్పటికీ పారిశ్రామిక నాగరికత అనేది అనివార్య పరిణామమని భారతదేశమే ఆమోదించింది. తన మౌలిక భావనలు దెబ్బతినకుండా దేశం పారిశ్రామిక నాగరికతతో సయోధ్యను కోరుకుంటోంది. లోపలి మనిషికీ, బయటి వాతావరణానికీ మధ్య సుహృద్భావ సంబంధం నెలకొల్పేందుకు ప్రయత్నిస్తోంది.[97]

సంస్కృతుల మధ్య సయోధ్యను సాధించగల తరతరాల సామర్థ్యం కారణంగా భారతదేశం ఆధునికీకరణ చెందుతూనే తన భారతీయతను కాపాడుకుంటుందని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించారు. భారతదేశం సామాజిక విప్లవం కొనసాగిస్తూనే తన గుర్తింపును నిలుపుకుంటుంది. 'ప్రపంచంలో తన న్యాయమైన, గౌరవప్రదమైన స్థానాన్ని దక్కించుకుంటుంది; ప్రపంచ శాంతికీ, మానవాళి సంక్షేమానికీ తనవంతు కృషి చేస్తుంది.'[98]

---

*95. పణిక్కర్, హిందూ సొసైటీ, పే.83.*

*96. గాంధీ నెహ్రూకు రాసిన లేఖ, తేదీ. 5 అక్టోబర్ 1945. ఎ బంచ్ ఆఫ్ లెటర్స్, పే.506.*

*97. నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా, పే.26.; 98. లక్ష్యాల తీర్మానం, పేరా (8).*

*98. ది ఆబ్జెక్టివ్స్ రెసొల్యూషన్... పేరా (8).*

Poor Students Book - Free Cost Education

# 3 రాజ్యాంగపు మనస్సాక్షి

## ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు-1

*...మానవ శక్తిసామర్థ్యాలను స్వేచ్ఛగా వినియోగించేందుకు వీలైన పరిస్థితులను నెలకొల్పడం రాజ్యం బాధ్యత.*

– టి. హెచ్. గ్రీన్

భారత రాజ్యాంగం మొట్టమొదటి, అగ్రశ్రేణి సామాజిక డాక్యుమెంటు. ఇందులోని అత్యధిక నిబంధనలు ప్రత్యక్షంగా సామాజిక విప్లవ లక్ష్యాలను దృష్టిలో పెట్టుకునో, వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకో, సామాజిక విప్లవాన్ని సాధించేందుకు అవసరమైన పరిస్థితులను కల్పించేందుకో ఉద్దేశించబడ్డాయి. మొత్తం రాజ్యాంగమంతా జాతీయ పునరుజ్జీవనాన్ని లక్ష్యంగా చేసుకున్నప్పటికీ– ప్రధానమైన సామాజిక విప్లవ నిబద్ధత 3వ, 4వ విభాగాల్లో అంటే ప్రాథమిక హక్కుల్లో, ఆదేశిక సూత్రాల్లో వుంది. ఇదే భారత రాజ్యాంగపు మనస్సాక్షి.

ప్రాథమిక హక్కుల, ఆదేశిక సూత్రాల మూలాలు స్వాతంత్ర్య పోరాటంలో వున్నాయి. భారతదేశంలో ఏదో ఒక రోజు స్వేచ్ఛా బీజం మొలకెత్తుతుందన్న నమ్మకంతో వాటిని రాజ్యాంగంలో పొందుపరిచారు. ఈవిధంగా హక్కులూ, సూత్రాలూ భారత దేశ భవిష్యత్తునూ, వర్తమానాన్నీ, గతాన్నీ ఏకం చేశాయి. రాజ్యాంగంలో చేర్చడం వల్ల వాటి ప్రాధాన్యత ఎంతో పెరిగింది. అవి భారతదేశంలో సామాజిక విప్లవాన్ని కొనసాగించేందుకు కావలసిన శక్తినిస్తాయి. ఈ అధ్యాయంలో మనం ప్రాథమిక హక్కుల, ఆదేశిక సూత్రాల మూలాలనూ, అభివృద్ధినీ పరిశీలిద్దాం. సామాజిక విప్లవం పట్ల రాజ్యం ప్రతికూల బాధ్యతల, సానుకూల బాధ్యతల తీరు – రాజ్యాంగ నిర్మాణ సభ ఏర్పడక ముందు, ఏర్పడిన తరువాత సభ పరిధిలో ఎలా వున్నాయో విశ్లేషిద్దాం.

ఈ నిర్ణీత ప్రక్రియ స్వేచ్ఛమీదా, ఆస్తిమీదా ఎంతో ప్రభావం చూపుతుంది కాబట్టి రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహరించిన తీరుపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సి వుంటుంది. స్వేచ్ఛ, సామాజిక విప్లవం అనే అంశాల పట్ల సభ్యుల అంతర్‌దృష్టి, ప్రజల సామూహిక ప్రయోజనాలను[1] పెంపొందిస్తూనే వ్యక్తి స్వేచ్ఛను ఎలా కాపాడాలన్న సందిగ్ధావస్థ ఇక్కడే స్పష్టమవుతాయి.

రాజ్యాగంలో ప్రాథమిక హక్కులు అంటే సాధారణంగా పౌర హక్కులు లేదా వ్యక్తి స్వాతంత్ర్యంలో జోక్యం చేసుకోకుండా వుండే ప్రభుత్వ ప్రతికూల బాధ్యతలు[2]. పద్దెనిమిదవ

1. *ఈ అధ్యాయంలో స్వాతంత్ర్యం (ఫ్రీడమ్), స్వేచ్ఛ (లిబర్టీ) పదాలు సమానార్థకాలుగా ఉపయోగించడం జరిగింది.*
2. *ప్రతికూల స్వాతంత్ర్యం (నెగెటివ్ ఫ్రీడమ్) భావన సర్ ఐసయా బెర్లిన్ రాసిన 'టూ కాన్‌సెప్ట్స్ ఆఫ్ లిబర్టీ'లోనిది, చూ. పే. 7, పిపి 7–16.*

Poor Students Book - Free Cost Education

శతాబ్దం చివరి నుంచీ, ముఖ్యంగా అమెరికన్ రాజ్యాంగం తాలూకు హక్కుల బిల్లు రూపొందినప్పటి నుంచీ ఇవి ఏంతో ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఈ ఉదారవాద సాంప్రదాయానికి ఇతర దేశాల ప్రజానీకంతో సమంగా భారతీయులూ వారసులుగా మారారు. భారత రాజ్యాంగంలో ఈ హక్కులను ఏడు భాగాలుగా విభజించారు: 1) సమానత్వ హక్కు, 2) స్వేచ్ఛా హక్కు, 3) దోపిడీకి గురికాకుండా వుండే హక్కు, 4) మత స్వేచ్ఛా హక్కు, 5) సాంస్కృతిక, విద్యా హక్కులు, 6) ఆస్తి హక్కు, 7) రాజ్యాంగపర పరిష్కారాల హక్కు. చట్టం ముందు అందరూ సమానులే అన్న నియమాన్ని ప్రభుత్వం నిరాకరించకూడదని ఈ హక్కులు చాటుతున్నాయి. పౌరులందరికీ మత స్వేచ్ఛ, సమావేశాలను జరుపుకునే, సంఘాలనూ ఉద్యమాలనూ నిర్వహించుకునే హక్కులు వుంటాయి. చట్టం నిర్దేశిస్తే తప్ప ఏ వ్యక్తి జీవితానికీ, స్వేచ్ఛకూ, ఆస్తికీ భంగం కలిగించకూడదు. అల్పసంఖ్యాక వర్గాల వారికి తమ భాషనూ, రచనలనూ, సంస్కృతినీ కాపాడుకునేందుకు అనుమతించడం జరిగింది. ప్రాథమిక హక్కుల అమలు విషయంలో పౌరులు సుప్రీంకోర్టును, ఇతర న్యాయస్థానాలను ఆశ్రయించేందుకు వీలుగా వివిధ అవకాశాలు కల్పించబడ్డాయి.

ప్రాథమిక హక్కులు ప్రధానంగా నిరంకుశత్వం, పక్షపాతం, రాజ్యం చర్యల నుండి వ్యక్తులనూ, అల్పసంఖ్యాక వర్గాలనూ రక్షిస్తాయి. అయితే వ్యక్తులను– ఇతర ప్రైవేటు వ్యక్తుల నుంచి కాపాడేందుకు రాజ్యాంగంలో మూడు అధికరణాలను (ఆర్టికిల్స్) పొందుపరిచారు. 17వ అధికరణం అస్పృశ్యతను నిషేధించింది. 15 (2)వ అధికరణం దుకాణాలు, భోజనశాలలు, నీటి బావులు, రహదారులు, ఇతర బహిరంగ స్థలాలు మొదలైనవాటిని ఒక వ్యక్తి తాలూకు మతం, జాతి, కులం, లింగభేదం, పుట్టిన స్థలం పేరిట వాటిని వినియోగించుకునే అవకాశం లేకుండా చేయకూడదని నిర్దేశిస్తోంది. 23వ అధికరణం వెట్టి చాకిరీని – రాజ్యం దానిని తరతరాలుగా పాటిస్తున్నా సరే, భూస్వామికీ రైతుకీ మధ్య అదో రివాజుగా కొనసాగుతున్నా సరే – నిషేధించింది. ఈవిధంగా ప్రభుత్వం రాజ్యాంగం నిర్దేశించిన ప్రతికూల ఆదేశాలను అంటే ప్రజల స్వేచ్ఛలో జోక్యం చేసుకోకూడదు అన్న ఆదేశాలను పాటిస్తూనే ప్రజల హక్కులను సమాజం హరించకుండా చూసే సానుకూల బాధ్యతను కూడా విధిగా నిర్వర్తిస్తుంది. ప్రాథమిక హక్కులు– పౌరులపై రాజ్యం నుంచి, ప్రైవేటు వ్యవస్థనుంచి ఎలాంటి బలవంతాలూ, ఆంక్షలూ లేనటువంటి సర్వమానవ సమానత్వ సమాజాన్ని సృష్టించి సామాజిక విప్లవాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు దోహదం చేస్తాయి. స్వేచ్ఛ అనేది ఇక ఎంత మాత్రమూ కొద్దిమంది సొత్తు కాదు.

ఆదేశిక సూత్రాలలో సామాజిక విప్లవానికి సంబంధించిన మరింత విస్పష్ట వివరణ కనిపిస్తుంది. ఇవి భారత ప్రజలు స్వతంత్రంగా, సానుకూల దృక్పథంలో వుండేట్టు చేయడానికి; అనేక శతాబ్దాలుగా సమాజపరమైన, ప్రకృతిపరమైన వివక్ష కారణంగా

Poor Students Book - Free Cost Education

ఏర్పడ్డ స్తబ్దతను ఛేదించడానికి; తమ అవసరాలను అడ్డుకుంటున్న అత్యంత హేయమైన భౌతిక పరిస్థితులను నిర్మూలించేందుకు ఉద్దేశించినవి.[3]

ఇదంతా చేయాలంటే ప్రభుత్వం చట్టాలను రూపొందించేటప్పుడు ఆదేశిక సూత్రాలలో పేర్కొన్న ధర్మాలను పాటించాల్సి వుంటుంది. ఆదేశిక సూత్రాల అమలుపై కోర్టుకు వెళ్లడానికి వీలుండదు. న్యాయ స్థానాలు వీటిని అమలు చేయలేవు. కానీ 'దేశ పరిపాలనలో ఇవి ప్రాథమికమైనవి' గా వుంటాయి.[4] ఆదేశిక సూత్రాల సారం 38వ అధికరణం పీఠికలో వుంది:

"...జాతీయ జీవనంలోని అన్ని రంగాలకూ న్యాయం, సామాజిక, ఆర్థిక, రాజకీయ అవకాశాలు వర్తించే సామాజిక వ్యవస్థను సాధించి, సాధ్యమైనంతవరకూ దానిని సమర్థవంతంగా సంరక్షిస్తూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పటుపడాలి".

ఈ లక్ష్యాన్ని సాధించేందుకుగాను ప్రభుత్వం – పౌరులకు సమృద్ధిగా జీవనోపాధి అవకాశాలు వుండేలా; దేశ ఆర్థిక వ్యవస్థ నిర్వహణ, దేశంలోని భౌతిక వనరుల నియంత్రణ అందరికీ మేలు చేకూర్చేవిధంగా; పిల్లలతో సహా కార్మికుల ఆరోగ్యం బాగుండేలా, గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక సదుపాయాలు లభించేలా – ఆదేశిక సూత్రాలలో పొందుపరచిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలి. వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి చెందిన కార్మికులందరికీ విశ్రాంతి, సామాజిక సాంస్కృతిక అవకాశాలు అనుభవించగలిగే జీవన ప్రమాణాలుండాలి. ప్రభుత్వ ప్రాథమిక బాధ్యతలలో ప్రజల పోషకాహార స్థాయిని, సాధారణ జీవన ప్రమాణాలని మెరుగుపరచడం కూడా వుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చిన పది సంవత్సరాలలోపల దేశంలోని పద్నాలుగేళ్ల లోపు పిల్లలందరికీ నిర్బంధ ప్రాథమిక విద్య అందుబాటులోకి రావాలని ఈ ఆదేశిక సూత్రాలు నిర్దేశిస్తున్నాయి. వ్యవసాయం, సాగు యాజమాన్యం, కుటీర పరిశ్రమలు మొదలైన వాటిలో సాంకేతిక పద్ధతులను మెరుగుపరచడం ద్వారా భారతీయ సమాజాన్ని పునరుద్ధరించాలని కూడా ఆదేశిక సూత్రాలలోని ఇతర నిబంధనలు సూచిస్తున్నాయి.

ఈ సానుకూల విధులను ప్రభుత్వానికి కేటాయించడం ద్వారా రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు భవిష్యత్ భారత ప్రభుత్వాలపై గురుతరమైన బాధ్యతనుంచారు. 'ఉమ్మడి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ శక్తులను వెచ్చించేవిధంగా' వ్యక్తిగత స్వేచ్ఛకూ ప్రజల మేలుకూ మధ్య, అదేవిధంగా ఆస్తిని దాచుకోడానికీ, కొద్ది మంది ప్రయోజనానికీ

---

*3. బెర్లిన్ అభివర్ణించిన సానుకూల స్వాతంత్ర్యం తాలూకు ఒక అంశమిది. పై పుస్తకంలోనే, పే.16, ఆయన ఇలా రాశారు: స్వేచ్ఛ అనే పదంలోని సానుకూల భావన వ్యక్తి తనకు తానే యజమాని అనే ఆకాంక్షలోంచి వచ్చింది. 'నా జీవితం, నా నిర్ణయాలు నా ఆలోచనలమీదే ఆధారపడి వుండాలని కోరుకుంటున్నాను. బయటి శక్తులు అవి ఎలాంటి వైనా సరే వాటికి ఇందులో జోక్యం వుండకూడదు.'*

*4. 37వ అధికరణం.*

Poor Students Book - Free Cost Education

– అనేకమందికి మేలుకూ మధ్య ఒక మధ్యే మార్గాన్ని ప్రభుత్వాలు కనుగొనాల్సి వుంటుంది.[5]

## అరవై ఏళ్ల అభివృద్ధి

ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు భారత రాజ్యాంగంలో విలక్షణమైనవిగా కనిపిస్తున్నప్పటికీ రాజ్యాంగ నిర్మాణ సభే వాటిని వేరుచేసి చూపింది; స్వాతంత్ర్యోద్యమ నాయకులు మాత్రం ప్రభుత్వ సానుకూల, ప్రతికూల బాధ్యతల మధ్య ఎలాంటి తేడానూ కనబరచలేదు. ఈ రెండు రకాల హక్కులూ జాతీయ, సామాజిక విప్లవాల నుంచి వచ్చిన ఉమ్మడి డిమాండ్లు లేదా ఫలితాలు. అవి వేరుచేయడానికి వీలులేనంతగా కలగలిసి వున్నాయి. భారత రాజకీయాల స్వభావంతో పెనవేసుకుపోయాయి.

భారతీయుల పౌరహక్కుల ఆకాంక్ష మూలాలు పందొమ్మిదోశతాబ్దంలో వున్నాయి. 1885లో భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావం రూపంలో అది సూచనప్రాయంగా వ్యక్తమయింది. భారత దేశంలో బ్రిటిష్ వాళ్లకి ఏ హక్కులూ, సౌకర్యాలైతే వున్నాయో అవి తమకూ వర్తించాలని భారతీయులు కోరుకున్నారు. ఇంగ్లాండ్‌లోని ప్రజలు ఏ హక్కులను అనుభవిస్తున్నారో అవి తమకూ కావాలనీ, వలసవాద పాలనలో స్వతస్సిద్ధంగా కొనసాగుతున్న వివక్షకు చరమగీతం పాడాలనీ భారతీయులు ఆకాంక్షించారు. బహుశా ప్రాథమిక హక్కుల కోరిక మొట్టమొదటిసారిగా 1895 నాటి 'ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా బిల్'లో స్పష్టంగా వ్యక్తమయింది. ఆ బిల్లులోని 16వ అధికరణంలో భావ ప్రకటనా స్వేచ్ఛ, కేవలం సమర్థ అధికారి ద్వారా మాత్రమే జైలుశిక్షలు విధించడం, ఉచిత ప్రభుత్వ విద్య వంటి హక్కులతో పాటు విభిన్నమైన అనేక హక్కులను పేర్కొనడం జరిగింది.[6] కాంగ్రెస్ పార్టీ 1917 – 1919 మధ్య కాలంలో చేసిన వరుస తీర్మానాల్లో పౌర హక్కుల డిమాండు, ఇంగ్లీషువాళ్లతో సమాన హోదా డిమాండు వున్నాయి. ఆయుధాలను ధరించడంలో ఒకేరకమైన నియమ నిబంధనలు వుండాలని ఆ తీర్మానాల్లో పిలుపునిచ్చారు.[7] జ్యూరీ విచారణా విధానాన్ని విస్తృత ప్రాతిపదికన అమలుచేయాలనీ, జ్యూరీ సభ్యుల్లో సగం మంది తమ దేశీయులుండాలనీ, అది భారతీయుల హక్కనీ అవి పేర్కొన్నాయి.[8] మరో తీర్మానంలో బ్రిటన్ రాజుగారి భారతీయ పాలితుల పౌర హక్కుల హోదాకు చట్టపరమైన హామీనిచ్చేందుకు పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని విస్పష్టంగా పేర్కొన్నారు. చట్టం ముందు అందరూ సమానులే అన్న నిబంధన, పత్రికా స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛ మొదలైనవాటిని ఆ బిల్లులో పొందుపరచాలని కోరారు. బ్రిటిష్

---

5. *టి. హెచ్. గ్రీన్, 'లిబరల్ లెజిస్లేషన్ అండ్ ఫ్రీడమ్ ఆఫ్ కాంట్రాక్ట్', చూ. టి. హెచ్. గ్రీన్, ఎడిటెడ్ బై ఆర్.ఎల్.నెటిల్‌షిప్, వాల్యూమ్ III, పే. 372.*
6. *భారత రాజ్యాంగం, 1895, రచయిత పేరు తెలియదు: శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్,I.*
7. *1917నాటి తీర్మానం, చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్, 1940, పే. 19.*
8. *1917 నాటి తీర్మానం, పై పుస్తకంలోనే.*

Poor Students Book - Free Cost Education

సామ్రాజ్యంలో ఏ ఇతర ప్రజలకైనా లేక దేశాలకైనా వున్నట్టే భారత ప్రజలకు కూడా రాజకీయాధికారం వుండేలా ఆ చట్టంలో లిఖించాలని కూడా డిమాండ్ చేశారు.[9]

సమాన హక్కులు, స్వయం పాలన డిమాండ్లు ప్రతికూల స్వేచ్ఛ పట్ల వున్న ఆకాంక్షను మాత్రమే కాకుండా సానుకూల స్వేచ్ఛను కూడా వ్యక్తం చేశాయని ఇది సామూహిక సానుకూల స్వేచ్ఛ పట్ల వున్న ఆకాంక్ష అనీ సర్ ఐసయా బెర్లిన్ అన్నారు.[10] నాకు ఏదైనా చేసే స్వేచ్ఛ వుందా అన్న ప్రశ్నకు కాకుండా నేను ఎవరిచే పరిపాలించ బడుతున్నాను లేదా నేను ఎవరిని, ఎవరిని కాను లేదా నేను ఏం చేయకూడదు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు గనక మనం ప్రయత్నిస్తే స్వేచ్ఛలోని సానుకూలత బయటపడుతుంది.[11] ఈ ప్రత్యేక సానుకూల స్వేచ్ఛకు, అట్లాగే ప్రతికూల స్వేచ్ఛకు సంబంధించిన డిమాండు తార్కికంగా స్వాతంత్ర్య సాధనతో, తద్వారా వయోజన ఓటు హక్కు, రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులతో నెరవేరతాయి.

పందొమ్మిది వందల ఇరవైల మధ్య నాటికి కాంగ్రెస్, కాంగ్రెసేతర నేతలు తమ భారతీయతపట్ల, తమ దేశ ప్రజల అవసరాలపట్ల ఒక కొత్త చైతన్యాన్ని, ఉత్తేజాన్ని పొందారు. అందుకు ప్రధానంగా మొదటి ప్రపంచ యుద్ధ అనుభవం, మాంటేగ్ ఛేమ్స్‌ఫర్డ్ సంస్కరణల వైఫల్యం, స్వయం నిర్ణయాధికారానికి వుడ్రో విల్సన్ మద్దతు పలకడం, గాంధీ రంగప్రవేశం చేయడం వంటి సంఘటనలు దోహదం చేశాయి. వీటి ప్రభావాలు పౌర హక్కుల డిమాండ్ స్వరంలో, స్వరూపంలో ప్రతిబింబించాయి. ఇంగ్లీషు వాళ్లతో సమంగా భారతీయులకు హక్కులు సాధించాలన్న లక్ష్యం స్వాతంత్ర్యంతో ఎలాగూ సిద్ధిస్తుంది. అయితే ఇప్పుడు భారతీయుల స్వేచ్ఛే ధ్యేయంగా వుండాలి. హక్కులకోసం చేసే డిమాండ్‌లో ఇంకా వలసవాద అనుభవం ప్రతిబింబిస్తూనే వుంది. ఒక గొప్ప అమెరికన్ జడ్జి "అలాంటి రాజ్యాంగపరమైన పరిమితులు రాజ్యాంగ రచయితలు అనుభవించిన వాస్తవిక లేదా కాల్పనిక ఇబ్బందులనుంచి ఆవిర్భవిస్తాయి. వాటి మూలాలు లోతైనవీ, గాఢమైనవీ కాబట్టి తర్కానికి అందవు" అన్నారు[12]

ఆ తర్వాత మరో పెద్ద పరిణామం 1925 నాటి అనీబిసెంట్ 'కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లు'. అందులో వ్యక్తిగత స్వేచ్ఛ, అంతరంగిక స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ, సమావేశాలు జరుపుకునే స్వేచ్ఛ, చట్టం ముందు సమానత్వం వుండాలని పేర్కొన్నారు. 'కేవలం లింగభేదం కారణంగా అనర్హత లేదా అవకాశం లేకపోవడం అనేది వుండకూడదు.'[13] అందులోని మరో రెండు నిబంధనల ప్రకారం కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియాలోని వ్యక్తులందరికీ ఉచిత ప్రాథమిక విద్యా హక్కు (విద్యా సౌకర్యాల ఏర్పాటు

---

*9. పైపుస్తకంలోనే పే. 26.*

*10. బెర్లిన్, టూ కాన్‌సెప్ట్స్), పే. 47–48,*

*11. పైవిధంగానే. పే. 15; పే16, పే41–57 కూడా చూడండి.*

*12. జడ్జి లెర్నెడ్ హాండ్. చూ. హాండ్, 'ది స్పిరిట్ ఆఫ్ లిబర్టీ, ఎడిటెడ్ బై అర్వింగ్ డిల్లర్డ్, పే. XVIII*

*13. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్, క్లాజ్ 8 (జి).*

Poor Students Book - Free Cost Education

పూర్తవగానే అమలులోకి వచ్చే హక్కు), అట్లాగే రహదార్లు, న్యాయస్థానాలు, అన్ని ఇతర వాణిజ్య ప్రదేశాలు లేదా ప్రజా సౌకర్యం కోసం అంకితమైన స్థలాలను వ్యక్తులంతా సమంగా వినియోగించుకునే హక్కు కూడా వుండాలి.[14] ఈవిధంగా భవిష్యత్ ప్రాథమిక హక్కులను, ఆదేశిక సూత్రాలలోని పలు నిబంధనలను అవి సూచించాయి.

అనీబిసెంట్ బిల్లు ప్రచురించబడ్డ రెండు సంవత్సరాల లోపలే భారతదేశంలో సాధ్యమైన రాజ్యాంగ సంస్కరణలను అధ్యయనం చేసే కార్యక్రమాన్ని సైమన్ కమిషన్ చేపడుతున్నట్టు ప్రకటన వెలువడింది. అందుకు ప్రతిస్పందనగా 1927లో మద్రాస్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ నలభైమూడవ వార్షిక సదస్సులో 'భారతదేశానికి హక్కుల ప్రాతిపదికన స్వరాజ్ కాన్‌స్టిట్యూష‌న్‌ను రూపొందించేందుకు' ఒక కమిటీని వేసే బాధ్యతను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి అప్పగిస్తూ తీర్మానం చేశారు.[15] ఈవిధంగా ఒక హక్కుల ప్రకటన ఇంతటి ప్రాధాన్యతను సంతరించుకోవడం ఆశ్చర్యమేమీ కలిగించదు. ఎందుకంటే భారతదేశం వివిధ సమాజాలతో, అల్పసంఖ్యాకవర్గాలతో, జాతులతో, మతాలతో, భాషలతో, సామాజిక వర్గాలతో, కులాలతో కూడుకునివున్న దేశం.[16] భారతదేశం ఒక రాజ్యంగా ఏర్పడాలంటే ఈ అల్పసంఖ్యాక వర్గాలవారు – కేంద్రంలో, ప్రావిన్సులలో తమ తోటి భారతీయులచే అంటే మరో అల్పసంఖ్యాక వర్గ సభ్యులచేత పరిపాలించబడాలి తప్ప –మూడో మధ్యవర్తిత్వ శక్తి అయిన బ్రిటన్‌తో కాదు అని అంగీకరించాల్సి వుంటుంది. అందువల్లనే మానసికంగా, రాజకీయంగా లిఖిత హక్కుల డిమాండుకు – హక్కులనేవి దోపిడీ నివారణకు దోహదం చేస్తాయి, విశేష రక్షణలు కల్పిస్తాయి కాబట్టి – ఇంతటి ప్రాధాన్యత ఏర్పడింది. 'సమాజమనేది ఒక విధంగా సమాఖ్య ప్రక్రియ' అంటాడు లాస్కీ.[17] భారతీయులు తమ 'అల్పసంఖ్యాక వర్గాల సమాఖ్య'లో హక్కుల ప్రకటనకు ఆనాడు అమెరికన్లు తొలి సమాఖ్య రాజ్యాంగాన్ని రూపొందించుకున్నప్పుడు ఎంతటి ప్రాధాన్యత వుందో అంత అవసరం వుందని భావిస్తారు.[18]

మద్రాస్ కాంగ్రెస్ తీర్మానం ప్రకారం 1928 మే లో కమిటీ ఏర్పడింది. జవహర్‌లాల్ నెహ్రూ తండ్రి మోతీలాల్ నెహ్రూ దానికి అధ్యక్షులుగా వున్నారు. సభ్యుల్లో ముస్లింలు, హిందూ సంప్రదాయవాదులు, బ్రాహ్మణేతరులు, శ్రామికులు, ఉదారవాదులు

---

*14. పైదానిలోనే, క్లాజు 8(డి), (ఇ).*

*15. చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఎవల్యూషన్, పే. 27*

*16. హిందూ సమాజం అతి పెద్ద సమాజం. కానీ వాస్తవానికి అది కులం పేరిట, భాషల పేరిట తనలో తనే చీలికలై వుంది. ఒకవిధంగా దీనిని పలు అల్పసంఖ్యాక వర్గాల సమీకరణంగా చూడడం మంచిది.*

*17. ది గ్రామర్ ఆఫ్ పాలిటిక్స్, పే. 97.*

*18. మొత్తం పదమూడు రాష్ట్రాలలో చాలా వాటికి ఇప్పటికే తమ రాజ్యాంగాలలో హక్కుల బిల్లులు వున్నప్పటికీ, సమాఖ్య రాజ్యాంగంలో హక్కుల జాబితాను చేర్చాలన్నది రాష్ట్రాల సాధారణ డిమాండు అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. దానివల్ల మొదటి పది సవరణలు చోటుచేసుకున్నాయి.*

Poor Students Book - Free Cost Education

వున్నారు. నెహ్రూ రిపోర్ట్‌గా పిలవబడే ఆ కమిటీ నివేదికలో తన ముసాయిదా రాజ్యాంగం గురించిన వివరణ వుంది.

'భారతీయులకు నిరాకరిస్తూ వచ్చిన ప్రాథమిక హక్కులను సాధించడమే తమ తొలి ప్రాధాన్యం'గా ఆ నివేదిక ప్రకటించింది. రాజ్యాంగాన్ని రచిస్తూ ఆ నివేదిక ఇంకా ఇలా పేర్కొంది:

'మనం ముందుగా పొందాల్సింది మన ప్రాథమిక హక్కులను. ఎలాంటి పరిస్థితులలోనైనా ఉపసంహరించుకునేందుకు వీలులేని విధంగా వాటికి హామీ వుండాలి. హక్కుల ప్రకటనకు ఇంత ప్రాధాన్యత లభించడానికి మరో కారణం దేశంలో దురదృష్టకరమైన మతపర విభేదాలు నెలకొని వుండటమే. ఒకరిపై మరొకరికి అపనమ్మకం, అనుమానం వున్నప్పుడు వారిలో ఒక భద్రతా భావాన్ని నెలకొల్పాలంటే కొన్ని రక్షణలు తప్పనిసరిగా అవసరం. రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలలో చేర్చడం ద్వారా తప్ప మరో విధంగా మతపరమైన, కమ్యూనల్‌పరమైన హక్కులను పూర్తిస్థాయిలో అనుభవించేట్టు చేయడం సాధ్యం కాదు.[19]

నెహ్రూ రిపోర్టులోని ప్రాథమిక హక్కులు[20] అమెరికన్ రాజ్యాంగంలోని అంశాలనూ, యుద్ధానంతర ఐరోపా రాజ్యాంగాలలోని అంశాలనూ గుర్తుచేస్తాయి. మరికొన్నిహక్కుల్ని కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లులోంచి యధాతథంగా తీసుకున్నారు. అయితే అనేక క్లాజులు ముఖ్యంగా "సేవల ఒప్పందాన్ని ఉల్లంఘించినా, అందుకు ప్రోత్సహించినా క్రిమినల్ నేరంగా పరిగణించడం జరుగదు' అంటూ ప్రత్యక్షంగా వెట్టికి సంబంధించిన క్లాజులకు భారతీయ మూలాలున్నాయి. నెహ్రూ రిపోర్టు లోని హక్కులు ఆ తదనంతరపు రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులకు మార్గదర్శిలాంటివి. మొత్తం పందొమ్మిది సబ్ క్లాజులకు గాను పది సబ్ క్లాజులు, వాటితో పాటు నెహ్రూ హక్కులలోని మూడు హక్కులు వస్తుపరంగా ఏమాత్రం మార్పులులేకుండా రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో చేర్చబడ్డాయి. హక్కుల తాలూకు మొదటి సబ్ క్లాజ్ (ప్రభుత్వానికి బలమూ, అధికారమూ ప్రజల నుంచే సంక్రమించాయి) లక్ష్యాల తీర్మానంలో పేర్కొన్నట్టు రాజ్యాంగ నిర్ణయ సభ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోంది. ఇతర నిబంధనల్లో కూడా రూపం కాకపోయినా వస్తువు అయితే రాజ్యాంగంలో చోటుచేసుకుంది. ఉదాహరణకి భాషపై వున్న సబ్ క్లాజు భాషపై పార్ట్ XVII గా కనిపిస్తుంది.

నెహ్రూ రిపోర్ట్‌లో అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ కల్పించాలన్న ఆకాంక్ష ప్రత్యేకంగానూ, ప్రముఖంగానూ కనిపిస్తుంది. ఉదాహరణకి మత విశ్వాసాలను కలిగివుండే

---

*19. అన్ని పార్టీల సదస్సు, రిపోర్ట్ ఆఫ్ ఎ కమిటీ టు డిటర్‌మైన్ ప్రిన్సిపిల్స్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఇండియా, ది నెహ్రూ రిపోర్ట్, పే. 89–90.*

*20. క్లాజ్ 4లోని పందొమ్మిది సబ్ క్లాజుల్లో హక్కుల జాబితాను పొందుపరిచారు, చూ. నెహ్రూ రిపోర్ట్‌లోనే, పే.101–3.*

Poor Students Book - Free Cost Education

హక్కు. ఎవరైనా ఏ మతాన్నైనా స్వీకరించవచ్చు, ఆచరించవచ్చు అనేది ఒక వర్గం మరోవర్గం మీద ఆధిపత్యం చెలాయించకుండా వుండేందుకు చేర్చబడింది.[21] అల్పసంఖ్యాక వర్గాల వారి ప్రాథమిక విద్య కోసం కూడా ప్రత్యేక నిబంధనను పొందుపరిచారు. రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడిన తొలి రోజుల్లో ఇలాంటి హక్కులను అ్పసంఖ్యాక వర్గాల హక్కులు అనేవారు. ఇవి రాజ్యాంగంలో మత, సాంస్కృతిక, విద్యా హక్కులుగానూ, భాషకు సంబంధించిన పార్టు XVII లోనూ కనిపిస్తాయి.

రాజ్యాంగపరమైన హక్కుల డిమాండ్‌కు 1931లో ఒక కొత్త కోణం తోడయింది. అప్పటివరకు ఆ డిమాండు రాజ్యం ప్రతికూల బాధ్యతలకే పరిమితమైంది. కానీ ఆసంవత్సరం నుంచీ ప్రజల ఆర్థిక సామాజిక పరిస్థితుల మెరుగుపరిచేందుకు రాజ్యం సానుకూల బాధ్యతలను కూడా సమంగా డిమాండ్ చేయడం మొదలయింది. అలా చేసినప్పుడే ప్రతికూల హక్కుల అసలు ఉద్దేశం నెరవేరుతుందని భావించారు. 1931 మార్చిలో కరాచీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ సదస్సు ప్రాథమిక హక్కులు, ఆర్థిక సామాజిక మార్పుపై ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఒకవిధంగా అది హక్కుల ప్రకటన, మరోవిధంగా మానవీయ సామ్యవాద మానిఫెస్టో కూడా. కరాచీ తీర్మానంగా వ్యవహరించబడే ఆ తీర్మానం భారతదేశ భవిష్యత్ రాజ్యాంగాన్ని తీర్చిదిద్దడంలో సామాజిక విప్లవానికి ముఖ్యమైన పాత్ర వుంటుందని చెప్పేందుకు ఉద్దేశించబడింది. అందులోని అంశాలు కొన్నైతే ఆదేశిక సూత్రాలకు ప్రత్యక్షంగా, పూర్వచరిత్రలాంటివి.

కరాచీ తీర్మానం 'ప్రజలపై జరిగే దోపిడీని అంతం చేసేందుకు, రాజకీయ స్వాతంత్ర్యంలో ఆకలితో అలమటిస్తున్న లక్షలాది మంది ప్రజల వాస్తవిక ఆర్థిక స్వాతంత్ర్యాన్ని చేర్చాలి' అని పేర్కొంది.[22] రాజ్యం 'పారిశ్రామిక కార్మికుల ప్రయోజనాలకు రక్షణ కల్పించాలి'; 'సరైన శాసనం ద్వారా వారికి జీవన భృతి, ఆరోగ్యకరమైన పరిస్థితులు, పరిమిత పనిగంటలు, వృద్ధాప్య ఆర్థిక సమస్యలనుంచీ, అనారోగ్యం నిరుద్యోగం నుంచీ రక్షణ ఇవ్వాలి.'[23] స్త్రీలకూ, పిల్లలకూ కూడా వివిధ పద్ధతుల ద్వారా రక్షణ కల్పించాలి. వారికి ప్రత్యేక ప్రయోజనాలను సమకూర్చాలి. ప్రభుత్వం కీలక పరిశ్రమలు, సేవలు, ఖనిజ వనరులు, రైల్వేలు, జల మార్గాలు, ఓడరవాణా తదితర ప్రజారవాణా వంటివాటిని స్వాధీనం చేసుకోవాలి లేదా నియంత్రించాలి.[24] భూమి కౌలు, ఆదాయం, అద్దె వంటి వ్యవస్థలను సంస్కరించాలని మరో అంశంలో పేర్కొన్నారు.

---

*21. నెహ్రూ రిపోర్ట్‌లోనే, పే. 29.*

*22. చక్రవర్తి, భట్టాచార్య పే. 28. నిజానికి చక్రవర్తి, భట్టాచార్యలు యిచ్చింది సవరించిన కరాచీ తీర్మానం. దానిని ఎఐసిసి 1931 లో బొంబాయిలో ఆమోదించింది. అయితే ఆ రెండింటిమధ్య పెద్ద తేడా ఏమీ లేదు. కరాచీ తీర్మానం అసలు ప్రతిని 45వ భారత జాతీయ కాంగ్రెస్ నివేదిక, 1931లో చూడవచ్చు. పే. 139–41.*

*23. పై నివేదికలోనే*

*24. పై నివేదికలోనే, పే. 29.*

Poor Students Book - Free Cost Education

వివిధ క్లాజులు కాంగ్రెస్ పార్టీలోని గాంధేయ పార్శ్వాన్ని ప్రతిబింబించాయి. ఉదాహరణకు మిలిటరీ ఖర్చులను గణనీయంగా తగ్గించాలి, ప్రభుత్వోద్యోగుల జీతాలపై నెలకు రూ.500 దాటకుండా సీలింగ్ విధించాలి, ఉప్పుపై పన్ను వేయకూడదు, మద్యపానాన్ని నిషేధించాలి, విదేశీ వస్త్రాల నుంచి రక్షణ కల్పించాలి వంటి డిమాండ్లను పేర్కొనవచ్చు. ఉప్పు పన్ను, మద్యపాన నిషేధం, స్వదేశీ వస్త్రాల రక్షణ మొదలైనవి స్వాతంత్ర్యోద్యమం తాలూకు వ్యూహాత్మక కార్యక్రమాల ప్రతిధ్వనులు. నిజానికి ఇవి అంతకు ముందరి సంవత్సరంలో శాసనోల్లంఘన ప్రచారానికి కీలకమైన అంశాలు. వాటిలో కేవలం మద్యపాన నిషేధమే రాజ్యాంగం వరకూ వచ్చింది.

కరాచీ తీర్మానంలోని ప్రతికూల హక్కులను నెహ్రూ రిపోర్టులో నుంచి తీసుకున్నారు. అయితే వాటికి నాలుగు కొత్త నిబంధనలను జతపరిచారు: ప్రభుత్వం బిరుదులను ఇవ్వకూడదు; ఓటుహక్కు అనేది వయోజన ఓటు హక్కు ప్రాతిపదికన వుండాలి; ఉరిశిక్షలు ఉండకూడదు; పౌరులకు దేశంలో ఎక్కడైనా తిరిగే స్వేచ్ఛ వుండాలి.

కరాచీ తీర్మానం ముసాయిదాను రాసిన ఘనత జవహర్‌లాల్ నెహ్రూకే దక్కింది. అందులో గాంధేయ నిబంధనలు ఆయన రాసినవిగా అనిపించకపోవచ్చు, అట్లాగే ప్రతికూల హక్కుల జాబితాను ఎవరైనా తయారు చేయవచ్చుకదా అనిపించవచ్చు.[25] అయితే, కార్మికుల, ప్రజల సంక్షేమానికి సంబంధించిన మానవీయ కోణంలోని నిబంధనలు, సాంఘిక సంస్కరణ బాధ్యతను ప్రభుత్వం మీద పెట్టడం, శాసన పరమైన విధానానికి ప్రాధాన్యతనివ్వడం వంటివి నెహ్రూ భావాలను ప్రతిబింబిస్తూ కచ్చితంగా ఆయనే రాసినట్టు స్పష్టం చేస్తున్నాయి. ఈ భావోద్వేగాలన్నీ సదస్సులో సాధారణ ఆమోదం పొందినవే ననడంలో సందేహం లేదు. ఎందుకంటే వీటిని ఆమోదించేప్పుడు కరాచీ సభకు కాంగ్రెస్ అధ్యక్షుడిగా పటేల్ అధ్యక్ష స్థానంలో వున్నారు. ఆరోజు నుంచీ ఇప్పటివరకూ వాటిని సామాజిక విప్లవం విషయంలో కాంగ్రెస్ పార్టీ అనుసరించే విధానంగా పరిగణిస్తున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడక ముందరి కాలంలో హక్కులపై వచ్చిన మరో ముఖ్యమైన డాక్యుమెంటు సప్రూ నివేదిక. ఇది 1945 చివరిలో ప్రచురించబడింది. ఇది భారతదేశానికి రాజ్యాంగపరమైన పథకాన్ని సూచించింది. ఇందులో ప్రాథమిక హక్కులకు సంబంధించిన భాగాల్లో సామాజిక విప్లవం గురించి నొక్కి చెప్పినప్పటికీ ఇది ప్రధానంగా అల్పసంఖ్యాక వర్గాల వారి భయాలను తగ్గించే అంశాలపైనే ఎక్కువ దృష్టిని

*25. నరేంద్రదేవ్, 'సోషలిజం', పే. 203; బ్రెకర్, 'నెహ్రూ', పే.175. ముసాయిదా తయారీపై ఎం.ఎన్.రాయ్ ప్రభావం వుండొచ్చని పేర్కొన్న ఒక బ్రిటిష్ భారత ప్రభుత్వ రహస్య నివేదిక గురించి కూడా బ్రెకర్ పేర్కొన్నారు. తనే తీర్మానాన్ని తయారుచేసినట్టు అందులో అనేక గాంధీ సూచనలను చేర్చినట్టు నెహ్రూ స్వయంగా చెప్పారు. పైపుస్తకంలోనే, పే.176. అసంపూర్తిగా వున్నప్పటికీ కరాచీ తీర్మానం సాధారణ నేపథ్యాన్ని నెహ్రూ స్వయంగా వివరించారు. చూ. నెహ్రూ, ఏన్ ఆటోబయాగ్రఫీ, 1958, పే.265-7.*

Poor Students Book - Free Cost Education

కేంద్రీకరించింది. అప్పుడు అల్పసంఖ్యాక వర్గాల వారి భయాలు రాజకీయ రంగంమీద నీలినీడలను కమ్ముతున్నాయి. స్వాతంత్ర్యం సమీపిస్తున్న సమయంలో అల్పసంఖ్యాక వార్గాలవారు కలసి మెలసి జీవించేందుకు, ప్రభుత్వాన్ని ఏర్పరిచేందుకు ముందుకు రావలసిన అవసరం వుండింది.

సప్రూ నివేదిక ఇలా పేర్కొంది:

కొత్త రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులు ఒక 'స్థాయీ హెచ్చరిక' లాంటివి. రాజ్యాంగం డిమాండ్ చేస్తున్నదీ, ఆశిస్తున్నదీ సమాజంలో ఒక వర్గం వారికీ మరో వర్గం వారికీ మధ్య రాజకీయ రంగంలో, పౌరహక్కుల్లో, స్వేచ్ఛలో కచ్చితమై సమానత్వం; అలాగే మతపరంగా, ఆరాధనాపరంగా, సాధారణ జీవితానికి సంబంధించిన అన్ని అంశాలపరంగా స్వేచ్ఛను అనుభవించేందుకు వీలైన భద్రత.[26]

ఈ హక్కులు అల్పసంఖ్యాక వర్గాలను రక్షించడం మాత్రమే కాకుండా 'చట్టసభలకూ, ప్రభుత్వానికీ, న్యాయస్థానాలకూ ఒక ప్రామాణిక ప్రవర్తనావళిని నిర్దేశించాలి' అని నివేదిక పేర్కొంది.

హక్కుల విషయంలో సప్రూ నివేదిక అనుసరించిన విధానం ఎంతో విశిష్టమైనది. న్యాయస్థానాలలో విచారణకు వీలైన, విచారించడానికి వీలుకాని హక్కుల మధ్య వున్న తేడాని చూపించడం సప్రూ నివేదిక ప్రత్యేకత. రాజ్యాంగంలో మాదిరిగా సానుకూల హక్కులు, ప్రతికూల హక్కుల మధ్య తేడాను పేర్కొనలేదు కానీ అల్పసంఖ్యాక వర్గాల హక్కుల విషయంలో మాత్రం ఆ పనిచేసింది. అల్పసంఖ్యాక వర్గాల వారికి యిచ్చిన హామీలనూ, పూచీలనూ ఇలా విభజించేందుకు వీలవుతుందా, కొన్ని హక్కుల ఉల్లంఘనలను న్యాయస్థానాల ద్వారా, ఇతర ఉల్లంఘనలను న్యాయస్థానాలతో నిమిత్తం లేకుండా సరిదిద్దేందుకు వీలవుతుందా అని నిపుణులైన న్యాయవాదులు పరిశీలించాలని సూచించింది.[27] ఆ తర్వాత ఒక సంవత్సరం కొన్ని నెలలు గడిచాక రాజ్యాంగ నిర్మాణ సభ ప్రాథమిక హక్కులనూ, ప్రభుత్వ విధానం తాలూకు ఆదేశిక సూత్రాలనూ రూపొందించడం మొదలుపెట్టింది.

## 1947 నాటి వాతావరణం

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యకు చాలా సులువుగానే సమాధానం లభించింది. ప్రశ్న: రాజ్యాంగంలో హక్కుల జాబితాను పొందుపరచాలా? సమాధానం: అవును. రాజ్యాంగంలో హక్కులను పొందుపరచడం

*26. సర్ తేజ్ బహదూర్ సప్రూ తదితరులు, 'కాన్‌స్టిట్యూషనల్ ప్రపోజల్స్ ఆఫ్ ది సప్రూ కమిటీ, ది సప్రూ రిపోర్ట్, పే.260. సప్రూ కమిటీ స్వయంగా న్యాయబద్ధమైనదిగా, సంప్రదింపుల కమిటీగా పేర్కొంది. బహుశాఈకారణంగానే తన నివేదికకు సంబంధంలేకపోయినా ఆర్థిక హక్కులను పరిగణనలోకి తీసుకోలేదు.*

*27. పై రిపోర్ట్‌లోనే పే.259. దీనితో పాటు పే.258 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

వల్ల 'నామమాత్రంగా వున్న హక్కుల కంటే పెద్దగా భద్రత లభించదు'[28] అంటూ హక్కుల గురించి డైసీ చేసిన వ్యాఖ్యలనూ, బ్రిటిష్ ప్రభుత్వంతో సహా దానికి ఇతరుల సమర్ధననూ, హక్కుల పట్ల బ్రిటిష్ దృక్పథాన్నీ భారతీయులు 1895 నుంచీ[29] హక్కులకు సంబంధించిన ప్రతి పత్రంలోనూ ఎండగడుతూనే వస్తున్నారు. 1935 చట్టంలో[30] హక్కుల జాబితాను పొందుపరచాలన్న భారతీయుల అభ్యర్ధనను జాయింట్ పార్లమెంటరీ కమిటీ 1934లో తిరస్కరించినప్పుడు బ్రిటన్ భారతదేశానికి పై దృక్పథాన్నే వర్తింపజేసింది. కేవలం 1946లో మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం భారతీయ దృక్పథంలోని ఔచిత్యాన్ని అంతర్గతంగా గుర్తించింది. అప్పుడు రాజ్యాంగపరమైన నిబంధనలను సిఫారసు చేసేందుకు ప్రాథమిక హక్కులు, అల్పసంఖ్యాక వర్గాల హక్కులపై రాజ్యాంగ నిర్ణయ సభ ఒక అడ్వైజరీ కమిటీని నియమించాలంటూ క్యాబినెట్ మిషన్ ప్లాన్ సూచించింది.

హక్కుల విషయంలో బ్రిటిష్ దృక్పథాన్ని భారతీయులు అనేక కారణాలవల్ల తిరస్కరించారు. అందులో అన్నింటికంటే ముఖ్యమైనది స్వాతంత్ర్యం అంటే స్వేచ్ఛ అన్న నమ్మకం, స్వేచ్ఛను వ్యక్తం చేసే హక్కులు తమ సానుకూల, ప్రతికూల రూపాల్లో తప్పనిసరిగా రాజ్యాంగంలో నమోదైవుండాలన్న భావన. వలస పాలన కారణంగా

---

28. *డైసీ, 'లా ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్', పే.207. ఇదే అభిప్రాయం కలిగిన ఇతర రాజ్యాంగవేత్తలు ప్రొఫెసర్‌వేర్, ఐవర్ జెన్నింగ్స్. చూ. వేర్, మాడర్న్ కాన్‌స్టిట్యూషన్, పే.54-57, జెన్నింగ్స్, సమ్ కారెక్టరిస్టిక్స్ ఆఫ్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, పే.49-50,54. లాస్కీ, గ్రామర్ ఆఫ్ పాలిటిక్స్, పే.104 కూడా చూడవచ్చు. 'ఇది పౌరుల విశిష్ట స్ఫూర్తి, తమ హక్కులకు నిజమైన హామీ తప్ప చట్టం కాదు.*
29. *హక్కుల డిమాండ్ లోని విశ్వజనీనతను నెహ్రూ రిపోర్టులో చూడవచ్చు. సప్రూ నివేదికలోని 'ది ప్రొసీడింగ్స్ అండ్ రిపోర్ట్స్ ఆఫ్ ది రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్,, ముఖ్యంగా దాని అనుబంధాల్లో, 1920లలో, 1930లలో, 1940లలో అల్పసంఖ్యాక వర్గాల వారి ప్రకటనల్లో, వీటికి ఇండియన్ యాన్యువల్ రిజిస్టర్ ఒక అద్భుతమైన వనరు. ఈ అధ్యాయంలోని తరువాతి పేజీలను కూడా చూడండి.*
30. *రిపోర్ట్ ఆఫ్ ది జాయింట్ పార్లమెంటరీ కమిటీ, 1934, హెచ్.సి.5 (I పార్ట్ I), పే.215-16. లిఖిత హక్కులను చేర్చకపోవడంపై కమిటీ పేర్కొన్న కారణం వాటిని అమలు చేసే పట్టుదల లేనప్పుడు సంగ్రహంగా హక్కులను ప్రకటించడం వల్ల ఫలితం వుండదని. అలాగే లిఖిత హక్కులు శాసన నిర్మాణ వర్గానికి ఇబ్బందికరమైన పరిస్థితిని కల్పిస్తాయని. సంబంధిత వివరణ ఇలా వుంది: 'చట్టబద్ధ కమిషన్ ఈ అంశంలో గమనించిందేమిటంటే: "అనేక రాజ్యాంగాలలో, ప్రత్యేకించి యుద్ధం తరువాత రూపొందిన ఐరోపా రాజ్యాంగాలలో ఇలాంటి నిబంధనలను చేర్చిన విషయాన్ని మేం గమనించాం. అయితే ఆచరణాత్మకంగా వాటికి పెద్దగా విలువేమీ లేదని అనుభవాలు చెబుతున్నాయి. సరైన సంకల్పమూ, వాటిని సమర్థవంతంగా పనిచేయించే సాధనాలూ లేనప్పుడు సంగ్రహ ప్రకటనలు శుద్ధ దండగ." ఈ పరిశీలనలతో మేం పూర్తిగా ఏకీభవిస్తున్నాం... కానీ ప్రతిపాదనకు వ్యతిరేకంగా గట్టి వాదనలున్నాయి. అవి అయోమయానికి గురిచేస్తున్నాయి. ఎందుకంటే, సంగ్రహంగా వున్న హక్కుల ప్రకటనకు ఎలాంటి చట్టబద్ధను కల్పించలేం. అది శాసన నిర్మాణ వర్గ అధికారాలకు ఇబ్బందికరమైన ప్రతిబంధకాలను కల్పిస్తుంది. అసంబద్ధత వల్ల లేదా ఒకదానికీ మరో దానికి పొంతన లేకపోవడం వల్ల అనేక శాసనాలు న్యాయస్థానాల్లో పనికిరానివిగా ప్రకటించబడతాయి*

Poor Students Book - Free Cost Education

ప్రభుత్వంపై అనుమానాలు తలెత్తి లిఖిత హక్కుల ఆకాంక్ష మరింత బలపడింది. అలాంటి హక్కులను సామ్రాజ్యవాద ప్రభుత్వం అవహేళన చేయడం వల్ల ఆ అనుమానాలు మరింత పెరిగాయి. వివిధ అల్పసంఖ్యాక వర్గాలవారు కూడా తమ హక్కులకూ, తమదైన వ్యక్తిత్వానికీ రక్షణ కల్పించే చర్యలు చేపట్టి వాటిని రాజ్యాంగంలో పొందుపరిచినప్పుడే తమ భద్రతకు భరోసా వుంటుందని భావించారు. కాంగ్రెస్ ఆ పని చేస్తుందా లేదా అన్న అనుమానాలు వారికున్నాయి. స్వాతంత్ర్యం వాస్తవంగా కాకుండా ఇంకా ఒక ఆశగా మాత్రమే వున్న కాలంలో లిఖిత హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎలుగెత్తి నినదించేది. స్వాతంత్ర్యమూ, ప్రభుత్వ పగ్గాలు కాంగ్రెస్ పార్టీ దక్కడమూ దగ్గరపడుతున్నాకొద్దీ ఆ లిఖిత హక్కులను తిరస్కరించి వుంటే కాంగ్రెస్ నాయకుల పట్లా వారి ఉద్దేశాల పట్లా అనుమానాలు రేకెత్తేవి. పార్టీ నాయకత్వం అది గుర్తించి తన ఉన్నత ఉద్దేశాలను చాటుకోవాలని తహతహలాడింది.

దీనికితోడు బ్రిటన్ కూడా మొదటి నుంచీ అల్పసంఖ్యాక వర్గాల రక్షణ తన ప్రత్యేకమైన బాధ్యత అంటూ చెప్పుకునేది. భారతీయులకు భారతీయుల ద్వారా న్యాయం జరుగదని ప్రకటించేది. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, ప్రత్యేకించి కాంగ్రెస్ పార్టీ నాయకత్వం దానిని తీవ్రంగా ఖండించాలనుకున్నారు. సలహా సంఘం తొలి సమావేశంలో సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

'అదొక తప్పుడు ప్రచారమనీ, అసత్య ప్రచారమనీ మనం రుజువు చేయాలి. భారతదేశంలో అల్పసంఖ్యాక వర్గాలవారి రక్షణ విషయంలో మనకంటే మరెవ్వరికీ ఎక్కువ శ్రద్ధాసక్తులు వుండవు. ప్రతి ఒక్కరినీ సంతృప్తిపరచడమే మన ధ్యేయం. కనీసం మనల్ని మనం పరిపాలించుకోగలమనీ, ఇతర్లను పరిపాలించే కోరిక మనకు లేదనీ చాటుకోవాలి.'[31]

1940వ దశాబ్దాన్ని మానవ హక్కులపై ఆసక్తి పెరిగిన దశాబ్దంగా చెప్పుకోవచ్చు. జర్మనీ, రష్యా దేశాల నిరంకుశ ప్రభుత్వాలు స్వేచ్ఛలను నిరాకరించడం, అది అట్లాంటిక్ చార్టర్, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు, ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కమిషన్‌కు దారితీయడం జరిగింది. రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులకు ఈ పరిణామాలపై స్పందించారు. తత్ఫలితంగానే లిఖిత హక్కుల విలువ, వాటిపట్ల నమ్మకం మరింత బలపడ్డాయి.

లిఖిత హక్కులతోపాటే రాజ్యాంగంలో సానుకూల హక్కులు, ప్రతికూల హక్కుల రక్షణచర్యలను పొందుపరచడం కూడా దాదాపు నిశ్చయమైపోయింది. ప్రతికూల హక్కులను చేర్చడానికి ప్రధానంగా జాతీయ విప్లవం, అల్పసంఖ్యాక వర్గాల పరిస్థితే కారణం. కాగా ప్రభుత్వ సానుకూల బాధ్యతలను కూడా చేర్చాలనేందుకు ఎక్కువగా సామాజిక విప్లవం నుంచి మద్దతు లభించింది. అది ఇరవైయ్యవ శతాబ్దంలో ఇంటా బయటా పెల్లుబికిన సామాజిక చైతన్య ప్రభావం ఫలితమే.

---

*31. అడ్వైజరీ కమిటీ ప్రొసీడింగ్స్,27 ఫిబ్రవరి 1947; శివరావు, 'సెలెక్ట్ డాక్యుమెంట్స్' II. ఇక్కడ అనుసరించిన అసెంబ్లీ పదజాలం ప్రకారం ప్రొసీడింగ్స్ అంటే జరిగిన సమావేశ తాలూకు పూర్తి నివేదిక, మినిట్స్ అంటే సంక్షిప్తం చేసిన నివేదిక.*

Poor Students Book - Free Cost Education

1947 నాటికి ప్రజల సంక్షేమం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అన్న విషయం సర్వజనామోదం పొందింది. సామాజిక, రాజకీయ ఆలోచనా రీతులను, కారల్ మార్క్స్, టి.హెచ్.గ్రీన్, లాస్కీ, వెబ్స్, ఇంకా అనేకమందినీ, సామాజిక, రాజకీయ ఆలోచనా రీతులనూ నెహ్రూ, ఇతర భారతీయ సామ్యవాదులు భారతదేశానికి తీసుకొచ్చారు.[32] పందొమ్మిదో శతాబ్దం ముగియక ముందే ఆ భావాలు, స్వామి వివేకానందుడి భావాలు వ్యాప్తిచెందడం మొదలయింది. ఆర్.సి.దత్, యం.విశ్వేశరయ్య తదితరులతో అవి ఇంకా కొనసాగాయి.[33]

వాస్తవిక ఆర్థిక సమానత్వం లేకుండా రాజకీయ సమానత్వం సాధ్యంకాదనీ,[34] ఆర్థిక భద్రత, స్వాతంత్ర్యం లేకుండా నిజమైన వ్యక్తిగత స్వేచ్ఛ మనుగడ సాగించలేదనే ఇతర మానవతావాదుల, సామ్యవాదుల అభిప్రాయాలను రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు ఎలాంటి సంకోచాలు లేకుండా ఆమోదించేవాళ్లు. 'అవసరాలతో కొట్టుమిట్టాడేవారు స్వేచ్ఛా జీవులు కాలేరు'[35] 'వారినలా వదిలేసినా లేదా నామమాత్రపు ప్రయోజనాలు కల్పించినా దయనీయ స్థితిలో వున్నవారి జనాభా దానంతటదే పెరిగిపోతూ వుంటుంది'[36] భారతదేశంలో రాజకీయ తత్వవేత్తల ఈ భావోద్వేగాలు– గతంలో అవి ఎంతో ప్రభావశీలమైనవీ, ఎందరినో ప్రభావితం చేసిన మాట నిజమే అయినా– అవి కుంచించుకుపోయాయి. కోట్లాది భారతీయుల అవసరాలలో కొట్టుకుపోయాయి.

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సిద్ధాంతానికి కట్టుబడి వున్నప్పటికీ తమ చుట్టూ వున్న పరిస్థితుల ప్రభావానికి గురయ్యారు. చాలామంది సభ్యులు భారతదేశానికి ఏ తరహా సామ్యవాదం కావాలో నిర్ణయించాల్సింది తాము కాదనీ లేదా ఆ అంశం తమ పరిధిలో లేదనీ విశ్వసించారు. (ఆ సమస్య ఇంకా పరిష్కరించబడనేలేదు). అయితే ప్రభుత్వ ప్రయోజకత్వాన్ని అది సామాన్యమానవుడి సంక్షేమంపై చూపిన ప్రభావాన్ని బట్టి నిర్ణయించవచ్చని సభ్యులకు

---

*32. సర్ ఐవర్ జెన్నింగ్స్ సులువుగా చెప్పేందుకు ప్రయత్నిస్తూ 'సిడ్నీ, బియాట్రిక్ వెబ్‌ల ఆత్మలు ఆదేశిక సూత్రాలలోని అంశాలను ఆవరించి వున్నాయి' అన్నారు. చూ. సమ్ కారెక్టరిస్టిక్స్ ఆఫ్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, 1953, పే. 31.*

*33. వివేకానందుడి సుభాషితాలకోసం కె.ఆర్.కరుణాకరన్ సంపాదకత్వం వహించిన మాడర్న్ ఇండియన్ పొలిటికల్ ట్రెడిషన్, పే.720 చూడండి. ఆర్.సి.దత్, ఇండియా ఇన్ ది విక్టోరియన్ ఏజ్, ఎం.విశ్వేశ్వరయ్య, రికన్‌స్ట్రక్టింగ్ ఇండియా కూడా చూడండి.*

*34. లాస్కి, గ్రామర్, పే.162.*

*35. కె.టి.షా రాజేంద్ర ప్రసాద్‌కు 15 ఫిబ్రవరి 1947న రాసిన లేఖలో ఫ్రాంక్లిన్ డి. రూస్‌వెల్ట్‌కు ఆపాదించిన కొటేషన్. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4–సి/47. ఆర్థిక, సామాజిక హక్కులను రాజ్యాంగంలో చేర్చడాన్ని సమర్థించారు.*

*36. గ్రీన్, లిబరల్ లెజిస్లేషన్ అండ్ ఫ్రీడమ్ ఆఫ్ కాంట్రాక్ట్, 1885, పే.376.*

Poor Students Book - Free Cost Education

స్పష్టమయింది.[37] అదేవిధంగా రాజ్యాంగం ప్రభుత్వ బాధ్యతలను నిర్దేశించాలనడంలో కూడా సందేహం లేదు.[38] ఆదేశిక సూత్రాల లక్ష్యం కూడా ఇదే.

ఆదేశిక సూత్రాలలోని విషయం కొంతవరకూ వలసవాద వ్యతిరేక విప్లవ ప్రభావం ఫలితమే. సామ్రాజ్యవాద పాలనలో అనుభవంలోకి వచ్చిన రాజకీయ లొంగుబాటుతనం ఫలితంగా ప్రతికూల హక్కులు పౌర స్వేచ్ఛ పట్ల ఆకాంక్షను వ్యక్తం చేశాయి. అదేవిధంగా వలసవాద హోదా తాలూకు ఆర్థిక న్యూనతాభావాన్ని వదిలించుకోవాలనేది సానుకూల హక్కుల అభిలాష. ఇరవైయవ శతాబ్దం మధ్య– వలసవాద లేదా ఇటీవలి మాజీ వలసవాద ప్రజల మనసుల్లో వలసవాదం పెట్టుబడిదారీ విధానంతో కుమ్మక్కయిందన్న అభిప్రాయం వుంది. వలసవాద ప్రభుత్వ వత్తాసుతో, తమ ఆస్తులను సంరక్షించు కునేందుకు,తమ ప్రయోజనాలను పెంచుకునేందుకు స్వదేశీ పెట్టుబడిదార్లు అందిస్తున్న సహకారంతో – దేశ ఆర్థిక జీవనం మీద విదేశీ పెట్టుబడిదార్లు పెత్తనం చేస్తున్నారనే భావన కూడా వుంది. కొత్తగా స్వతంత్రులైన ప్రజలు రాజకీయ స్వాతంత్ర్యాన్ని సామ్యవాదంతో కాకపోయినా కనీసం తమ సొంత దేశం పరిధిలో వ్యక్తిగత ఆస్తి పరిస్థితిని నిర్ణయించుకునే స్వేచ్ఛతో, తమ దేశ ఆర్థిక వ్యవస్థ ధోరణితో ముడిపెడతారు. ఇదీ భారతదేశంలోని పరిస్థితి. కాంగ్రెస్ పార్టీకి సహకరించిన భారతీయ పెట్టుబడిదార్ల సంఖ్యతో నిమిత్తంలేకుండా, బ్రిటిష్ పెట్టుబడిదార్లు భారత ప్రజలను దోచుకుంటున్నారనీ, తమ స్వీయ ప్రయోజనాలకోసం, స్వీయ రక్షణకోసం భారత ధనిక వర్గాలు బ్రిటిష్‌వారికి కొమ్ముకాస్తున్నాయనీ అభిప్రాయం వుంది. ఇది వాస్తవం.[39]

ఆదేశిక సూత్రాలు అంటే ఒకవిధంగా ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకోవడం. వలసవాద అధికారానికి కాలం చెల్లినట్టు చాటిచెప్పడం. భారత ప్రజలు (రాజ్యాంగం తాలూకు ప్రజాస్వామిక వ్యవస్థల ద్వారా) దేశంపై ఆర్థిక, రాజకీయ నియంత్రణను సాధించామనీ, భారత పెట్టుబడిదార్లు ఇకనుంచీ బ్రిటిష్ వలసవాద సామ్రాజ్యానికి వారసులుకావద్దనీ ప్రకటించడం.[40]

---

*37. సి.ఎ.డి.VII, 2, 221; హెచ్.వి. కామత్.*

*38. సభలో సిధ్వా ఉపన్యాసాలను కూడా చూడండి, సి.ఎ.డి.II 1, 259; నెహ్రూ, సి.ఎ.డి., 5, 60; విజయలక్ష్మి పండిట్, సి.ఎ.డి.II, 1, 261; అంబేద్కర్, సి.ఎ.డి.I, 7, 98; బెనర్జీ, సి.ఎ.డి.III, 5, 509.*

*39. భారత ఆర్థిక వ్యవస్థ ప్రధానంగా బ్రిటన్ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకుని నిర్వహించబడింది. బ్రిటిష్ వ్యాపార ప్రయోజనాలకు భారతదేశంలో అగ్రస్థానం వుండేదన్న సంగతి కూడా అందరికీ తెలిసిందే. భారత ధనిక వర్గ ప్రయోజనాలకు ముఖ్యంగా భూస్వాములకు–వలసవాద పాలనకు మధ్య వున్న సంబంధం కూడా స్పష్టంగా వ్యక్తమయింది. అది రిపోర్ట్ ఆఫ్ ది జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో వివరంగా వుంది, పే.217–18.*

*40. భారత ఆర్థిక వ్యవస్థలో ప్రైవేటు రంగం నిర్విరామంగా విస్తరించింది. 1956 జాతీయ అభివృద్ధి మండలి తీర్మానంలో ప్రైవేటు రంగం కృషికి వున్న ప్రాధాన్యతను గుర్తించారు. ప్రణాళికాబద్ధ భారత ఆర్థిక వ్యవస్థ లక్ష్యం 'సామ్యవాద తరహా సమాజం. అందులో ప్రవేటు ఎంటర్‌ప్రైజ్*

Poor Students Book - Free Cost Education

## ప్రాథమిక హక్కులను సభ రూపొందిస్తుంది

క్యాబినెట్ మిషన్ తన 16 మే ప్రణాళికలో రాజ్యాంగ నిర్ణయ సభకు అడ్వైజరీ కమిటీ వుండాలని తీర్మానించింది. ఆ కమిటీ విధి ఈ కింది అంశాలపై సభకు నివేదికనివ్వడం:

ప్రాథమిక హక్కుల జాబితా, అల్పసంఖ్యాక వర్గాల వారి రక్షణకోసం కొన్ని క్లాజులు, ఆదివాసీలు, ఇతర విస్మృత అంశాల నిర్వహణ కొరకు ఒక పథకం. వీటితోపాటు ప్రొవిన్షియల్, గ్రూపు, యూనియన్ రాజ్యాంగాలలో ఈ హక్కులను వేటిలో చేర్చాలి, లేదా చేర్చకూడదు అన్న అంశంపై సలహాను కూడా ఇవ్వాలి.[41]

క్యాబినెట్ మిషన్ సిఫారసులూ, కాంగ్రెస్ పార్టీ అభిమతాలూ ఒకటే అయ్యాయి: కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం జరగడానికి ఒక రోజు ముందు 8 డిసెంబర్1946న[42] జరిగిన సమావేశంలో అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేస్తూ ఒక తీర్మానాన్ని చేసింది. దానిని తొలి సెషన్ తొలి రోజుల్లోనే ప్రవేశపెట్టాల్సి వుండె. కానీ ముస్లిం లీగ్ రాజ్యాంగ నిర్మాణ సభకు వస్తుందేమోనన్న ఆశతో ఒక నెల ఆలస్యంచేసింది.[43] అయితే సభకు 24 జనవరి 1947 నాటి వరకూ సలహా సంఘాన్ని ఏర్పాటు చేయడానికి వీలుకాలేదు. వాస్తవానికి ఆ కమిటీని సభలోనే ఎన్నుకోవాలి. కానీ అందుకు బదులు కాంగ్రెస్ నాయకత్వం సభ వెలుపలి సమావేశాల ద్వారా సభ్యులను ఎంపిక చేసింది. ఆ సమావేశాలు సభ నాయకులకూ అన్ని అల్పసంఖ్యాక వర్గాల నాయకులకూ మధ్య జరిగాయి. దీనివల్ల వివిధ మతపర అల్పసంఖ్యాకవర్గాలకూ, షెడ్యూల్డ్ కులాలకూ, వెనుకబడిన ఆదివాసీలకూ దామాషా ప్రకారం ఆ కమిటీలో ప్రాతినిధ్యం లభించింది. కమిటీని ఏర్పాటు చేసేటప్పుడు అల్పసంఖ్యాక వర్గాలన్నింటినీ సంప్రదించడం వల్లనే ఇది జరిగింది. వారు తమ సొంత ప్రతినిధులను తామే ఎంచుకున్నారు.[44] మరో వర్కింగ్ కమిటీ నిర్ణయం ప్రకారం పన్నెండు మంది సుప్రసిద్ధ, ప్రభావశీలురైన

---

*కూడా వుంది. అది సమాజ అవసరాలను నెరవేరుస్తుంది. ప్రైవేట్ ఎంటర్‌ప్రైజ్, స్వేచ్ఛగా ధరలు నిర్ణయించడం, ప్రైవేట్ యాజమాన్యం అన్నీ నిజమైన సామాజిక అవసరాలను తీర్చే పరికరాలు. సామాజిక ఫలితాల ద్వారా మాత్రమే వాటి మంచి చెడ్డలను నిర్ణయించవచ్చు. సెకండ్ ఫైవ్ ఇయర్ ప్లాన్, పే.22-23*

41. *కేబినెట్ మిషన్ ప్లాన్, పారా 20, గ్వయర్ అండ్ అప్పాదొరై, స్పీచెస్ అండ్ డాక్యుమెంట్స్ ఆన్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, 1957, పే.263. అందులోనే పేరా 19 (IV) కూడా చూడండి.*
42. *మినిట్స్ అఫ్ ది మీటింగ్, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 16-పి/45-6-7.*
43. *సి.ఎ.డి.II, 4, 308-9; పండిట్ పంత్.*
44. *సి.ఎ.డి.II, 4, పే.324. సభలో ప్రవేశపెట్టిన వెంటనే సాధారణ ఒప్పందంతో ఆమోదం పొందిన ప్రతిపాదన ద్వారా అడ్వైజరీ కమిటీ ఏర్పాటుచేయబడింది. కమిటీ తాలూకు వివరాలు, సభ్యుల ఎంపిక తీరు కోసం పైదానిలోనే పే.308-25 చూడండి. ముందుగా నిర్ణయించినట్టు అడ్వైజరీ కమిటీలో డెబ్భై రెండు మంది సభ్యులు వుండాల్సి వున్నా మొత్తం సభ్యత్వ సంఖ్య అరవై నాలుగుకు పరిమితమయింది.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్‌వాదులు (ఇద్దరు స్త్రీలతో పాటు) జనరల్ కాటగిరీకింద కమిటీకి ప్రాతినిధ్యం వహించారు. వారిలో వల్లభ్‌భాయ్ పటేల్ కూడా వున్నారు. ఆయన అడ్వైజరీ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరించారు. అలాగే ఆచార్య కృపలానీ ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి అధ్యక్షులయ్యారు. ఈ బృందానికే చెందిన మరో ఐదుగురు హక్కుల సబ్ కమిటీలో సభ్యులుగా వున్నారు.[45]

ప్రాథమిక హక్కుల కమిటీనీ, ఇతర సబ్ కమిటీలనూ అంటే మొత్తం అడ్వైజరీ కమిటీ సభ్యత్వాన్ని అల్పసంఖ్యాక వర్గాల నాయకులతో సంప్రదింపులు జరిపి కాంగ్రెస్ నాయకత్వం నిర్ణయించింది. హక్కుల ఉపసంఘంలోని సభ్యులు: ఇద్దరు మహిళలు: రాజకుమారి అమృత్ కౌర్, హంసా మెహతా; ఆచార్య కృపలానీ, మినూ మసానీ, కె.టి.షా, ఎ.కె.అయ్యర్, కె.ఎం.మున్షీ, సర్దార్ హర్నామ్ సింగ్, మౌలానా ఆజాద్, బి.ఆర్.అంబేడ్కర్, జె.దౌలత్‌రామ్, కె.ఎం.పణిక్కర్– ఈయన సంస్థానాలకు ప్రాతినిధ్యం వహించేందుకు రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ద్వారా నియమితులయ్యారు. కానీ 14 ఏప్రిల్ తర్వాత నుంచే కమిటీలో పాల్గొంటూవచ్చారు. ముగ్గురు సభ్యులకు గతంలోనే హక్కులకు సంబంధించిన అంశాలపట్ల గణనీయమైన అనుభవం వుంది. కె.టి.షా, కె.ఎం.మున్షీ కాంగ్రెస్ నిపుణుల కమిటీ సభ్యులు. ఆ కమిటీ రాజ్యాంగ నిర్ణయ సభ కు మార్గదర్శకంగా వుండేందుకు హక్కుల జాబితాను రూపొందించియిచ్చింది.[46] అంబేడ్కర్ రౌండ్ టేబుల్ సదస్సుకు హాజరయ్యారు. హక్కుల విషయంలో ప్రత్యేక ఆసక్తిని కనబరిచారు. సబ్ కమిటీ మొదటి సమావేశంలో సభ్యులు కృపలానీని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

27 ఫిబ్రవరి 1947న ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ తొలి సమావేశం జరిగినప్పుడు బి.ఎన్.రావు,[47] షా, మున్షీ, అంబేడ్కర్, హర్నామ్ సింగ్, కాంగ్రెస్ నిపుణుల కమిటీ సభ్యులు హక్కుల జాబితాలను రూపొందించడానికి ముందు, నానావిషయాల వివరణ, హక్కుల తాలూకు వివిధ అంశాలపై పత్రం చర్చకు వచ్చాయి. ఈ జాబితాలతో

*45. అడ్వైజరీ కమిటీలో మూడు సబ్ కమిటీలు వున్నాయి. అవి ప్రాథమిక హక్కుల మీద, అల్పసంఖ్యాక వర్గాల మీద, ఆదివాసీ, ఇతర మినహాయించబడ్డ అంశాలమీద. చివరి సబ్ కమిటీకి ఎంపికచేయబడిన ప్రాంతాలలో ఆదివాసీల పరిస్థితులను పరిశీలించేందుకు సహాయక కమిటీలు వున్నాయి.*

*46. అధ్యాయం 2, 26వ పాదసూచిక చూడండి. భారతదేశ సంస్థానాదీశులకు సలహాదారుగా షా కూడా 1930లో రౌండ్ టేబుల్ సదస్సుకు హాజరయ్యారు. హక్కుల అంశాలు ఆయన ప్రస్తావించి వుంటారు. నిపుణుల కమిటీ హక్కుల జాబితా నిజ ప్రతిని కె. సంతానం తయారుచేశారు. వివిధ ప్రపంచ రాజ్యాంగాల నుంచి హక్కుల క్లాజులను క్రోడీకరించి సప్రూ కమిటీ రూపొందించిన నివేదికకు ఆయన ఉపోద్ఘాతాన్ని కూడా రాశారు. కె. సంతానం ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూలో; సప్రూ నివేదిక పేరా 364 కూడా చూడండి.*

*47. రావు రూపొందించిన ముసాయిదా హక్కులు అంతకు ముందు ఆయన రాసిన కాన్‌స్టిట్యూషనల్ ప్రిసిడెన్ట్స్ లోని విస్తృతమైన వివరాలకు అదనం. చూ. ప్రిసిడెంట్స్, ఫస్ట్ సిరీస్, పార్ట్స్ 8–12; థర్డ్ సిరీస్, పార్ట్స్ II-V. హక్కులపై థర్డ్ సిరీస్‌లో పే.10–24, రావు రాసిన 'ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ ఇన్ ది మేకింగ్' లో అధ్యాయం 13గా చోటుచేసుకుంది.*

Poor Students Book - Free Cost Education

పాటు ఒకోసారి వివరణాత్మక పత్రాలు జతపరచబడి వుండేవి. అవి సుదీర్ఘంగా, సవివరంగా, విదేశీ రాజ్యాంగాలనుంచి, పూర్వం పరిగణనలోకి తీసుకున్న భారతీయ డాక్యుమెంట్లనుంచి సేకరించిన సానుకూల, ప్రతికూల హక్కులతో కూడుకుని వున్నాయి.[48]

వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని హక్కుల సబ్ కమిటీ 1947 మార్చి-ఏప్రిల్ మాసాల్లో జరిగిన పది సమావేశాల్లో హక్కుల ముసాయిదాను తయారుచేసింది. ఏప్రిల్ మొదట్లో తన తాత్కాలిక తీర్మానాలను తదుపరి సూచనలకోసం అడ్వైజరీ కమిటీ తాలూకు అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీకి సమర్పించింది. ఆ తర్వాత ఏప్రిల్ 4న ముసాయిదా నివేదికను పూర్తి చేసింది. అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ యిచ్చిన సిఫారసులనూ, తన సొంత ముసాయిదా నివేదికలోని అంశాలను పున:పరిశీలించి హక్కుల సబ్ కమిటీ సభ్యులు అడ్వైజరీ కమిటీకి ఏప్రిల్ 16న పరిపూర్ణ నివేదికను సమర్పించారు. అడ్వైజరీ కమిటీ ఐదురోజుల తర్వాత సమావేశమై నివేదికలో కొన్ని మార్పులూ చేర్పులూ చేసింది. కమిటీ అధ్యక్షుడిగా వల్లభ్‌భాయ్ పటేల్ ప్రాథమిక హక్కుల అంశంపై అడ్వైజరీ కమిటీ మధ్యంతర నివేదికను 29 ఏప్రిల్ 1947న రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించారు.[49] దీనిపై రాజ్యాంగ నిర్ణయ సభ తన మూడో సమావేశం చివర్లో చర్చించింది. 1948 నవంబర్‌లో ముసాయిదా రాజ్యాంగంపై చర్చ జరిగినప్పుడు ఆ హక్కులను మరోసారి చర్చించింది. 1948 డిసెంబర్ మధ్యనాటికి కొన్ని వివాదాస్పద అంశాలను మినహాయించి హక్కుల ముసాయి పూర్తయింది.

---

*48. ప్రాథమిక హక్కులు (మరియు ఆదేశిక సూత్రాలు) రూపొందించడంలో ఐరోపా, అమెరికా రాజ్యాంగ పూర్వాధారాల ప్రాధాన్యత ఇదివరకే స్పష్టమయింది, అది ఇంకా స్పష్టమవుతుంది. ఇందుకు ఉదాహరణగా రావు 'కాన్‌స్టిట్యూషనల్ ప్రిసిడెంట్స్'ను చూడవచ్చు. మునుముందు మనం పరిశీలించబోయే ఐర్లాండ్‌కూ భారతదేశానికీ మధ్య వున్న పోలిక అనేక ప్రత్యేక ఫలితాలనిచ్చింది. అడ్వైజరీ కమిటీకి సమర్పించిన అముద్రిత ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ నివేదిక తాలూకు అనుబంధం-II సైతం ప్రతి హక్కు తాలూకు విదేశీ రాజ్యాంగ మూలాలను పేర్కొంది. క్లాజు, ఉదా. క్లాజు 4ను వీమర్ 109 (1) నుంచి, సెకండ్ పార్ట్‌ని అమెరికా అమెండ్‌మెంట్ 14, సెక్షన్ 1 నుంచి స్వీకరించారు.*

*రావు హక్కుల రెండో హక్కుల జాబితా పూర్తి స్థాయిలో అందుబాటులో లేదు. షా జాబితా ఫైల్ 4-సి/47లో వుంది, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు. మున్షీ జాబితా మున్షీ పత్రాలలో రెండు రూపాల్లో వుంది. ముసాయిదా హక్కులు తేది 15 మార్చ్ 1947 ప్రత్యేక జాబితా, అసంపూర్తి ముసాయిదా రాజ్యాంగంలో భాగంగా మరో జాబితా. అంబేద్కర్ హక్కుల జాబితా అంబేద్కర్ రాసిన 'స్టేట్ అండ్ మైనారిటీస్, వాట్ ఆర్ దైర్ రైట్స్ అండ్ హౌ టు సెక్యూర్ దెమ్ ఇన్ ఫ్రీ ఇండియా' పే.27లో, హెచ్. హర్నామ్ సింగ్ హక్కుల జాబితా న్యాయ మంత్రిత్వశాఖ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/43/కామ్/47లో చూడవచ్చు. ఇక కాంగ్రెస్ నిపుణుల కమిటీ రూపొందించిన హక్కుల ముసాయిదా రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 16-పి/45-6-7లో చూడవచ్చు.*

*49. ప్రాథమిక హక్కులపై అడ్వైజరీ కమిటీ మధ్యంతర నివేదిక, కమిటీల రిపోర్టులు, ఫస్ట్ సిరీస్, పే.20-34.*

Poor Students Book - Free Cost Education

సబ్ కమిటీ 1947 మార్చిలో హక్కుల ముసాయిదాను తయారుచేస్తున్నప్పుడు కేవలం కొన్ని సాంకేతిక అంశాల్లో అభిప్రాయభేదాలున్నాయి తప్ప సూత్రాల్లో లేనట్టు సభ్యులు కనుగొన్నారు. అయితే సభ్యులు చేయాల్సిన పనిలో అధిక భాగాన్ని చరిత్రే పూర్తి చేసింది. అభిప్రాయభేదాలు ప్రధానంగా ప్రభుత్వ సుస్థిరతను, ప్రజల శాంతిని కాపాడేందుకు ఏ వ్యక్తిగత స్వేచ్ఛను నియంత్రించాలి, హక్కుల ప్రకటనలో షరతులు ఎలా వుండాలి అనే విషయాల్లోనే వున్నాయి. సబ్ కమిటీ సభ్యులు వెంటనే ప్రాథమిక హక్కులను న్యాయస్థానాలలో విచారణాయోగ్యమైనవిగా చేయాలని, వాటిని రాజ్యాంగంలో చేర్చాలని నిర్ణయించారు. ఆ హక్కులు ఏ రూపంలో వుండాలో కూడా వారు నిర్ణయించారు. సంఘాలు ఏర్పరుచుకునే, వాటిలో చేరే హక్కుకు కొన్ని మినహాయింపుల పదజాలాన్ని క్లుప్తంగా వివరిస్తూ స్వేచ్ఛా హక్కులను రూపొందించారు. అదేవిధంగా రెట్టింపు అపాయాలు, పూర్వవర్తి శాసనాలు మొదలైన వాటికి వ్యతిరేకంగా రక్షణలు కల్పిస్తూ అదే ఉత్సాహంతో అంటరానితనాన్ని నిషేధించే నిబంధనను కూడా పొందుపరిచారు.[50]

ప్రాథమిక హక్కులు వ్యక్తి స్వాతంత్ర్యాన్ని కాపాడుతాయి, కానీ సామాజిక విప్లవ ప్రయోజనాలకోసం రాజ్యం జోక్యం చేసుకోవడాన్ని నిరోధించలేవని వివిధ హక్కుల నిబంధనలను బట్టి స్పష్టమవుతుంది. ఉదాహరణకి ఇష్టమైన విశ్వాసాలను కలిగివుండే స్వాతంత్ర్యం, ఇష్టమైన వృత్తినీ, మతాన్నీ ఆచరించే స్వాతంత్ర్యం రాజ్యాంగంలో వుంటుందనేది ఎప్పటినుంచో సుస్పష్టం. అయినప్పటికీ, సబ్ కమిటీ సమావేశాల్లో యధేచ్ఛగా మతాచారాలను పాటించే స్వేచ్ఛని అనుమతించకూడదంటూ అమృత్ కౌర్ వ్యతిరేకించారు. అది దేవదాసీ, పరదా, సతీ సహగమనం వంటి సంఘ వ్యతిరేక ఆచారాలకు ఊపునిస్తుందనీ, వితంతు పునర్వివాహ చట్టం[51] వంటి లౌకిక ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుందని అన్నారు. ఆమె అభిప్రాయాన్ని అయ్యర్ బలపరిచారు. అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ వాడిన ఆచరణ అన్న పదం అర్థం మరీ విస్తృతమైనదని అన్నారు.[52] ఇందుకు ఉదాహరణగా 1935 చట్టాన్ని ఉటంకిస్తూ, బ్రిటిష్ పార్లమెంటు 'సంఘ సంస్కరణలో జోక్యం చేసుకునే ఎలాంటి నిబంధననూ అనుమతించలేం' అన్న విషయాన్ని పేర్కొన్నారు.[53] వారి నిరసన ప్రభావంతో సలహా సంఘం సబ్ కమిటీ నిబంధనలను సవరించింది. మతాచారాలని స్వేచ్ఛగా పాటించే హక్కు రాజ్యం సంఘ సంక్షేమం కోసం,

---

*50. ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ మీటింగ్ మినిట్స్, 29 మార్చి 1947. ఫైల్ 4-ఎఫ్/47, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, షరతుల రూపంలో హక్కులకున్న పరిమితులు ఒకోసారి ఎంత వివాదాస్పదమయ్యాయో మనం మునుముందు పరిశీలిద్దాం.*

*51. 20 ఏప్రిల్ 1947నాటి ఒక నోట్‌లో. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47. అందులోనే 26 మార్చి 1947 నాటి సబ్ కమిటీ మినిట్స్ కూడా చూడండి. ఫైల్ 4-ఎఫ్/47. పై పత్రాలు.*

*52. 20 ఏప్రిల్ 1947 నాటి ఒక నోట్‌లో. అయ్యర్ పత్రాలు.*

*53. తేది 4 ఏప్రిల్ 1947న అయ్యర్ బి.ఎన్.రావుకు రాసిన లేఖలోంచి ఎత్తి చూపారు; అయ్యర్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

సంస్కరణ కోసం చట్టాలు చేయకుండా నిరోధించలేదంటూ ఆ మేరకు రాజ్యాంగంలో నిబంధనను పొందుపరిచారు.[54]

చట్టం ముందు సమానత్వం అన్న మరో చట్టం కూడా ఇలాగే మినహాయింపులకు వీలులేనిదని అనుకోవచ్చు. అయితే ఇది సంస్కరణను దెబ్బతీసే ప్రమాదం వుందని అయ్యర్ అభిప్రాయపడ్డారు. స్త్రీ పురుష కర్మాగార కార్మికులను వేరుగా చూసే పద్ధతిని ఇది అడ్డుకుంటుంది. తత్ఫలితంగా స్త్రీలకు ప్రత్యేక రక్షణలు తిరస్కరించబడతాయి. అదేవిధంగా క్రిమినల్ న్యాయస్థానాల్లో పిల్లలకూ, పెద్దలకూ మధ్య ఎలాంటి తేడాను చూపించడానికి వీల్లేకుండా అడ్డుకోవచ్చు. చట్టం ముందు సమానత్వం అనేది ఇంగ్లీషు న్యాయశాస్త్రంలో గొప్ప సూత్రమే కావచ్చు కానీ రాజ్యాంగంలో పొందుపరిస్తే మాత్రం అది తనను తానే ఓడించుకుంటుంది అన్నారు అయ్యర్. కాబట్టి 'ఏ వ్యక్తికీ చట్టం నుంచి సమాన రక్షణను నిరాకరంచకూడదు' అన్న పదాలను వాడితే బాగుంటుందని ఆయన సూచించారు.[55] అయ్యర్ సూచనను సలహా సంఘం ఆమోదించింది. నెహ్రూ రిపోర్ట్‌లో, ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ రిపోర్ట్‌లో పేర్కొన్న దానికి భిన్నంగా 'చట్టం ముందు ఏ వ్యక్తికీ సమానత్వాన్ని నిరాకరించకూడదు' అని పేర్కొంటూ అడ్వైజరీ కమిటీ తన మధ్యంతర నివేదికలో ఒక క్లాజును చేర్చింది. అవే పదాలు రాజ్యాంగంలో పొందుపరచబడ్డాయి.[56]

వెట్టిచాకిరీకి సంబంధించిన నిబంధనలో కూడా వ్యక్తి స్వాతంత్ర్యానికీ రాజ్యం బాధ్యతకీ మధ్య వైరుధ్యం కనిపించింది. నెహ్రూ రిపోర్ట్‌లో దీనిని తొలగించే లక్ష్యంతో అస్పష్టంగా వున్న క్లాజునొకటి చేర్చారు.[57] ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ వెట్టి చాకిరీని, మానవ అక్రమరవాణాను ( ముఖ్యంగా వ్యభిచారాన్ని) నిషేధించే విషయంలో తనకు ఎలాంటి అభ్యంతరం లేదనీ, అయితే నిర్బంధ మిలిటరీ సేవల లేదా నిర్బంధ సామాజిక సేవల విషయంలో మాత్రం ఏకీభవించలేమనీ పేర్కొంది.

మహిళా సభ్యులు హంసా మెహతా, అమృత్ కౌర్‌లు బలవంతంగా సైన్యంలో చేర్చుకోవడాన్ని కూడా వ్యతిరేకించారు. బలవంతం అనేది ఏ రూపంలో వున్నా వ్యతిరేకిస్తామని అమృత్ కౌర్ అన్నారు.[58] కె.టి.షా సామాజిక సేవను బలవంతంగా

---

*54. మధ్యంతర నివేదిక, క్లాజ్ 13, వివరణ 3, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.25.*

*55. ఈ అంశంపై ఆయన ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి యిచ్చిన నోట్స్ చూడండి, తేది 10, 20 ఏప్రిల్ 1947, అయ్యర్ పత్రాలు.*

*56. రాజ్యాంగంలోని 14వ అధికరణం, మధ్యంతర నివేదికలోని 9వ క్లాజు చూడండి, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 25.*

*57. నెహ్రూ రిపోర్ట్, క్లాజ్ 4(XVI), పే.103; 'సేవా ఒప్పందం ఉల్లంఘన లేదా అందుకు ప్రేరణఇవ్వడం క్రిమినల్ నేరంగా చూడడం జరుగదు.'*

*58. చూ. వాటి భిన్నాభిప్రాయ ప్రకటన (మినట్ ఆఫ్ డిసెంట్) తేదీ లేదు (ఏప్రిల్ 1947); రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47.*

Poor Students Book - Free Cost Education

చేయించడాన్ని సమర్థించారు. మిలిటరీ సేవల విషయంలో కూడా అభ్యంతరం లేదని అన్నారు.[59] బలవంతపు సైనిక సేవలను నిషేధిస్తూ రాజ్యాంగంలో ఒక క్లాజును చేర్చడాన్ని అంబేద్కర్, మున్షీ, అయ్యర్‌లు వ్యతిరేకించారు. అలాంటి క్లాజు వల్ల యుద్ధ సమయంలో ప్రమాదం వుంటుందని మున్షీ అన్నారు. భారతదేశం ఎలాంటి బలవంతపు శ్రమలను ఎంచుకోకపోయినా దానిని పూర్తిగా నిషేధించడం సబబు కాదని అల్లాడి కృష్ణస్వామి సబ్ కమిటీకి సూచించారు. భారతదేశంలో ప్రాథమిక హక్కులు భారత జాతీయ భద్రతా పునాది మీద ఆధారపడివున్నాయని అయ్యర్ పేర్కొన్నారు.[60]

నిర్బంధ సేవను నిషేధించే క్లాజును ఎవరు ప్రవేశపెట్టారో లేక ఎవరు వెలుగులోకి తెచ్చారో స్పష్టంగా తెలియదు కానీ సబ్ కమిటీ మాత్రం 27 మార్చి 1947 నాటి సమావేశంలో దానిని ఆమోదించింది. దానిని వ్యతిరేకించిన సభ్యులు మరుసటి రోజు సమావేశంలో మరోసారి ఓటింగ్‌ను నిర్వహించాలని కోరారు. అప్పుడు ఐదుగురిలో ముగ్గురు సభ్యులు నిర్బంధ సైనిక సేవను వ్యతిరేకించారు. డా.అంబద్కేర్ అభ్యర్థనపై కేవలం నిర్బంధ మిలిటరీ శిక్షణ విషయమై రెండోసారి ఓటింగ్ నిర్వహించగా ఐదుగురిలో నలుగురు వ్యతిరేకించారు. ఓటింగ్‌లో పాల్గొన్న ఆ ఐదుగురు మసాని, కృపలాని, కౌర్, మెహతా, జైరాందాస్ దౌలత్‌రామ్‌లని తెలుస్తోంది.[61] సబ్ కమిటీ 16 ఏప్రిల్ నాటి నివేదిక 'ఏ సాధారణ విద్యా పథకం కిందనైనా నిర్బంధ సేవ (కంపల్‌సరీ సర్వీస్)ను అనుమతించింది.' సలహా సంఘం నిర్బంధ సైనిక సేవను నిషేధిస్తూ ఉపయోగించిన పదజాలం పట్ల సంతృప్తి చెందలేదు. ఆ అంశాన్ని సమీక్షించేందుకు పలు సబ్ కమిటీలను నియమించింది. పంత్, రాజగోపాలాచారి, మున్షీ, అంబేద్కర్‌లతో కూడిన ఒక సబ్ కమిటీ అంతకు ముందరి సబ్ కమిటీ పెట్టిన నిబంధనను మార్చేస్తూ దానిని తిరగ రాసింది. కొత్తగా పొందుపరచిన నిబంధన ప్రకారం నిర్బంధ శ్రమ క్లాజులో 'ప్రజా ప్రయోజనాల కోసం ప్రభుత్వం నిర్బంధ శ్రమను అమలుపరచడాన్ని ఏదీ నిరోధించదు'[62] అన్నారు– రాజ్యాంగంలో ఈ నిబంధన ఇదే పద్ధతిలో కనిపించింది.

అల్పసంఖ్యాక వార్గాల రక్షణ రెండు రూపాలలో వ్యక్తమయింది. ఒకటి మత స్వేచ్ఛలోని ప్రాథమిక హక్కుల్లో, రెండోది రాజ్యాంగంలోని సాంస్కృతిక, విద్యా హక్కుల్లో.

*59. ఒక భిన్నాభిప్రాయ ప్రకటన తేది20 ఏప్రిల్ 1947, పై పత్రాల్లోనే.*

*60. చూ. అయ్యర్ నివేదిక తేది 17 ఏప్రిల్ 1947; పై పత్రాల్లోనే.*

*61. సమావేశ మినిట్స్ తేది 28 మార్చి 1947, పై పత్రాల్లోనే.*

*62. చూ. తేది 21 ఏప్రిల్ 1947 నాటి అడ్వైజరీ కమిటీ ప్రొసీడింగ్స్. రావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్,II, మినిట్స్ ఆఫ్ స్పెషల్ సబ్ కమిటీ సమావేశ ప్రొసీడింగ్స్, 22 ఏప్రిల్ 1947; మున్షీ పత్రాలు. ఇంటరీమ్ రిపోర్ట్, క్లాజ్ II, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.25 కూడా. ఎస్. వరదాచారియార్ అధ్యక్షులుగా ఏడుగురు సభ్యులతో కూడిన ఆ తదనంతరపు సబ్ కమిటీ పదజాలం నిర్బంధ సైనిక సేవను నిరోధించేవిధంగా వుంది కాబట్టి ఈ షరతును అలాగే వుంచాలని సిఫారసు చేసింది. రిపోర్ట్ ఆఫ్ ది అడ్ హాక్ కమిటీ ఆన్ క్లాజ్ II ఆఫ్ ది ఇంటరీమ్ రిపోర్ట్ ఆఫ్ ది అడ్వైజరీ కమిటీ; శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్,II.*

Poor Students Book - Free Cost Education

ఇందులో అల్పసంఖ్యాక వర్గాల రచనలు, సంస్కృతిని రక్షించేందుకు, తమ విద్యాసంస్థలను తామే నిర్వహించుకునేందుకు వంటి ఇతర నిబంధనలు, ప్రత్యేక నిబంధనలు వున్నాయి. ఇలాంటి రక్షణలు ఎంతోకాలంగా హక్కుల డిమాండ్‌లో వుంటూ వస్తున్న సంగతి మనకు తెలిసిందే. 1947లో కూడా అదే కొనసాగింది. బౌద్ధులు, జైనులు, క్రైస్తవులు, సనాతనులు, షియా ముస్లింలు, హరిజనులు, కుమావొనీలు, భాషాపరమైన గ్రూపులు తదితర అల్పసంఖ్యాకవర్గాల వారంతా తమ సమస్యలను ప్రత్యేకంగా పరిగణించాలని, తమ ప్రయోజనాలకు రక్షణ కల్పించాలని కోరుతూ రాజ్యాంగ నిర్ణయ సభకు లేఖలు రాశారు. సలహా సంఘం, సబ్ కమిటీలు ఈ భావోద్వేగాలనన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాయి. అయితే అల్పసంఖ్యాక వర్గాల భావాలు అప్పటికే సభ సభ్యుల దృష్టికి వచ్చాయని గ్రహించారు. 1947 మార్చిలో హక్కుల సబ్ కమిటీ మున్షీ రూపొందించిన ఒక ప్రశ్నావళిని అల్పసంఖ్యాక వర్గాల నాయకులకు పంపిణీ చేసింది. అందులో వారు ఏవిధమైన రాజకీయ, ఆర్థిక, మత, సాంస్కృతిక రక్షణలను రాజ్యాంగంలో చేర్చాలని ఆశిస్తున్నారో తెలుసుకోగోరింది. వచ్చిన సమాధానాలనూ, మున్షీ రూపొందించిన ముసాయిదా హక్కుల నమూనానూ ఆధారం చేసుకుని సబ్ కమిటీ అల్పసంఖ్యాక వర్గాల హక్కుల జాబితాను రూపొందించి, వాటిని తన నివేదికలో చేర్చి ఏప్రిల్ మొదటివారంలో సలహా సంఘానికి సమర్పించింది. ఏప్రిల్ 17, 18, 19 తేదీల్లో అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ హెచ్.సి.ముఖర్జీ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఆ నిబంధనలను పరిశీలించింది. హక్కుల సబ్ కమిటీ సిఫారసులలో స్వల్పంగా మార్పులు చేసి ఏప్రిల్ 19న తన సొంత నివేదికను సలహా సంఘానికి సమర్పించింది.[63] సబ్ కమిటీ సూచించిన మార్పులను సలహా సంఘం నివేదికలో చేర్చింది. రాజ్యాంగంలో హక్కులూ సలహా సంఘం మధ్యంతర నివేదికలోని హక్కులూ అనివార్యంగా ఒకే రూపంలో వున్నాయి.[64] ఇందులో ఒక ముఖ్యమైన మినహాయింపు భాషకు సంబంధించిన అంశం. మొదట్లో దీనిని ప్రాథమిక హక్కుల్లో చేర్చాలనుకున్నారు. అయితే, సలహా సంఘం ఈ అంశాన్ని హక్కుల తాలూకు మధ్యంతర నివేదికనుంచి మినహాయించింది. చివరికి దీనిని ప్రత్యేక విభాగంగా రాజ్యాంగంలో చేర్చారు.[65]

అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలకు రెండో రకం రక్షణ వాటిని రాజ్యాంగంలో చేర్చడం. అయితే అది ప్రాథమిక హక్కుల్లో కాకుండా అల్పసంఖ్యాక వర్గాల వారికి చట్టసభల్లో, ప్రభుత్వోద్యోగాల్లో తగినంతగా ప్రాతినిధ్యం కల్పించేలా, ఇతర ప్రత్యేక అవకాశాలు కల్పించేవిధంగా వున్నాయి. ఈ నిబంధనలు మతపర, సాంస్కృతికపర హక్కుల రక్షణ అంశం కంటే ఎక్కువ వివాదాస్పదమైనవైనా పెద్దగా భేదాభిప్రాయాలు

---

*63. 28 సభ్యుల అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ జాబితా కోసం చూ. అనుబంధం-2.*

*64. రిపోర్ట్స్ ఫస్ట్ సిరీస్, పే.26..*

*65. చూ. ఈ పుస్తకంలోని అధ్యాయం 12.*

Poor Students Book - Free Cost Education

లేవు. రిజర్వేషన్, ప్రాతినిధ్యం, నియోజకవర్గాలు మొదలైన వాటికి సంబంధించిన విషయం అల్పసంఖ్యాక వర్గాలకు ప్రియమైనది. ఇందులో రాజ్యాంగపరమైన, సామాజిక తాత్వికపరమైన కీలక ప్రశ్నలు ముడిపడివున్నాయి. అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ ఈ అంశాలను 1947 జులైలో హక్కుల అంశాల తో కాకుండా విడిగా చేపట్టింది. వాటిని తరువాతి అధ్యాయాలలో పరిశీలిద్దాం.[66]

ఇంతకుముందే పేర్కొన్నట్టు స్వాతంత్ర్యం కోసం చేసిన సానుకూల స్వేచ్ఛా డిమాండ్ ఫలితమే వయోజన ఓటు హక్కు లేదా విశ్వజనీన ఓటు హక్కు. ప్రజలకు ఓటు హక్కు కల్పించడం పట్ల కొంతమంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు కొన్ని సందేహాలు ఉన్నప్పటికీ మొత్తం మీద ఓటు హక్కును మౌలికమైనదిగా పరిగణించారు. ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ ఏకగ్రీవంగా విశ్వజనీన ఓటు హక్కు, రహస్య బ్యాలెట్ పద్ధతి, క్రమబద్ధమైన ఎన్నికలు వుండాల్సిందేనని తీర్మానించింది.[67] సబ్ కమిటీ నివేదికలోని ఈ నిబంధనని సలహా సంఘం పరిశీలించి ఆ సూత్రాన్ని ఆమోదిస్తూనే ఈ నిబంధనలు రాజ్యాంగంలో మరోచోట పొందుపరచాలని సిఫారసు చేసింది.[68] రాజ్యాంగ నిర్ణయ సభ ఆ సూచనను అంగీకరించి వయోజన ఓటు హక్కును ఎన్నికలపై పార్ట్ 15 లోని అధికరణం 326లో చేర్చింది.

ప్రాథమిక హక్కులను న్యాయపరిధిలో విచారణ జరుపదగినవిగా చేసిన తరువాత సబ్ కమిటీ వాటికి రక్షణ కల్పించేందుకు వీలుగా హక్కులలోనే లీగల్ పద్ధతులను చేర్చింది. ఇందుకు గాను ఇంగ్లీషువారి విశేషాధికార రిట్ లేక రిట్‌ల రూపంలో ఇచ్చే నిర్దేశాల పద్ధతిని అనుసరించారు. మున్షీ, అంబేద్కర్, అయ్యర్‌లు హక్కులను రాజ్యాంగబద్ధ ప్రత్యుపాయాల్లో చేర్చడాన్ని గట్టిగా సమర్థించారు. సబ్ కమిటీలోని ఇతర సభ్యులు వారితో ఏకీభవించారు. మున్షీ తన ముసాయిదా రాజ్యాంగంలో విశేషాధికార రిట్‌లకు సబంధించి రెండు క్లాజులను చేర్చారు. ఒకటి ప్రతి పౌరుడికీ హక్కులకు సంబంధించి రిట్ వేసే అధికారం వుంటుందని; రెండోది ఈ హక్కులను హెబియస్ కార్పస్ (ఒక వ్యక్తిని తన ఎదుట హాజరుపరచవలసిందిగా న్యాయస్థానం జారీ చేసే ఉత్తర్వులు), మాండమస్ (హైకోర్టు నుంచి వచ్చే ఉత్తర్వులు), ప్రొహిబిషన్ (నిషేధ ఉత్తర్వులు) సెర్టియోరరీ (దావా నివేదికలను సమర్పించాలని కింది కోర్టుకు పైకోర్టు జారీ చేసే ఉత్తర్వులు)గా పేర్కొన్నారు.[69]

*66. చూ. ప్రత్యేకంగా లెజిస్లేచర్‌పై ఈ పుస్తకంలోని అధ్యాయం 6.*

*67. 29మార్చి1947 మీటింగ్ మినిట్స్, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47*

*68. అడ్వైజరీ కమిటీ, ఇంటరీమ్ రిపోర్ట్, రిపోర్ట్స్‌లో ఫస్ట్ సిరీస్, పే. 22. ఏప్రిల్ 21, 1947న అడ్వైజరీ కమిటీ సమావేశంలో ఇది నిర్ణయించబడింది. చూ. ప్రొసీడింగ్స్ ఆఫ్ ది మీటింగ్ ఆఫ్ అడ్వైజరీ కమిటీ, శివరావు, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్; సెలెక్ట్ డాక్యుమెంట్స్, 1965-66.*

*69. మున్షీ కూడా రిట్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ చేర్చాలని సూచించారు; చూ. ముసాయిదా హక్కులు పార్ట్ XVIII, మున్షీ పత్రాలు. మున్షీ సబ్ కమిటీకి ఇంగ్లాండ్‌లో విశేషాధికార (ప్రెరొగేటివ్) రిట్స్ శక్తివంతమైన సాధనంగా పనిచేస్తున్నాయని వివరించారు. వాటిని జడ్జ్ ఇంపే భారతదేశం*

Poor Students Book - Free Cost Education

అయ్యర్ రిట్స్ విధానానికి అనుకూలమే అయినప్పటికీ వాటి స్థానంలో రిట్స్ స్వభావం కలిగిన నిర్దేశాలు చేర్చితే సబబుగా వుంటుందని సూచించారు. ఇంగ్లాండ్‌లో హక్కుల పరిరక్షణలో అట్లాంటి నిర్దేశాలు సమర్థవంతంగా పనిచేస్తున్నట్టు పేర్కొన్నారు.[70] సబ్ కమిటీ 29 మార్చి 1947న జరిగిన సమావేశంలో రాజ్యాంగంలో విశేషాధికార రిట్‌లను చేరుస్తూ నిర్ణయం తీసుకుంది. ఆ సమయంలో అయ్యర్ హెబియస్ కార్పస్ ఉత్తర్వులు జారీ చేసే అధికారం అన్ని హైకోర్టులకు, సుప్రీంకోర్టుకు వుండాలని ప్రతిపాదించారు. చివరకు దానిని 'గతంలో సుప్రీంకోర్టు, కొన్ని హైకోర్టులు ఏవిధంగా రిట్‌లను జారీ చేసేవో ఆవిధంగానే భారత దేశంలోని ఏ న్యాయస్థానమైనా జారీ చేసే అధికారాలను పార్లమెంటు ఇవ్వొచ్చుంటూ రాజ్యాంగంలో ఒక నిబంధనను చేర్చారు.[71]

హక్కుల రక్షణకు సాధారణ పరిష్కార మార్గాలు వున్నప్పటికీ ఈ విశేషాధికార రిట్‌లు ప్రాథమిక హక్కుల నిబంధనలకు మరింత బలాన్నిచ్చాయి. ఈ రిట్‌లు 'స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు మూలస్తంభాలవంటివి' గా పేరుగాంచాయి.[72] హక్కులు సామాజిక విప్లవ సాధనకు ఈ నమ్మకం చాలా తోడ్పడింది.

---

*తీసుకొచ్చారని చెప్పారు. వాటి ముసాయిదాను తయారుచేసేటప్పుడు ఆయనే ఇంగ్లాండ్‌లోని కింగ్స్ బెంచ్ అధికారాలను కలకత్తా సుప్రీం కోర్టుకు దఖలుపరిచారని అన్నారు. నోటు తేది 17 మార్చి 1947, మున్షీ పత్రాలు.*

70. *మార్చి 17, 1947 నాటి ఒక నోటులో. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు. ఫైల్ 1-ఎఫ్/47. అయ్యర్ తరచూ హక్కులు అమలుపరచేందుకు వీలుగా వుండాలని చెప్పేవారు.*

71. *అధికరణం 32(3). ఇవాళ సుప్రీం కోర్టే కాకుండా అన్ని హైకోర్టులూ, అనేక కింది కోర్టులూ ఈ హక్కులు కలిగివున్నాయి. హైకోర్టు ఈ అధికారాన్ని రాజ్యాంగంలోని 226వ అధికరణం ద్వారా ఉపయోగిస్తోంది. ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ ఈ హక్కులను రూపొందించేసమయంలో కేవలం మద్రాస్, కలకత్తా, బొంబాయి హైకోర్టులకు మాత్రమే ఈవిధమైన రిట్‌లను జారీ చేసే అధికారం వుండేది.*
*సలహా సంఘం తన నివేదికను 23 ఏప్రిల్ 1947న సమర్పించిన తరువాత అలాంటి చట్టాలను చేసే అధికారాన్ని పార్లమెంటుకు ఇస్తూ నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టుఈ నాలుగు రకాల రిట్స్ ఇవ్వొచ్చనీ, దీనివల్ల ప్రస్తుతం కింది కోర్టులకు వున్న ఇలాంటి రిట్‌లను జారీ చేసే అధికారాలకు భంగం ఏమీ వాటిల్లదనీ నివేదిక పేర్కొంది. ఇంటరీమ్ రిపోర్ట్, క్లాజ్ 22 (2). రాజ్యాంగం తుది రూపంలో ఐదో రిట్ 'కో వారంటో'ను చేర్చారు. హైకోర్టులకు ఈ అధికారాన్ని దఖలు పరచడంలోని ఘనత తనకూ కొంత దక్కుతుందని, తనే సభలోని ఒక సభ్యునికి ఈ సూచన చేశానని సర్ తేజ్ బహదూర్ సప్రూ చెప్పారు, ది హిందూస్థాన్ టైమ్స్, 19 ఆగస్ట్ 1947.*

72. *అలెగ్జాండ్రోవిక్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే.38. 1975 వరకు ఈ రిట్‌ల వినియోగం గురించిన విస్తృత వివరణకోసం ఇందులోనే చూడండి, పే. 35-45. ఎన్.జి.రంగా అమితోత్సాహంతో చేసిన ఆకర్షణీయమైన సూచనను ఆమోదించి వుంటే ఈ రిట్‌లకు మరింత విస్తృతమైన పేరుప్రఖ్యాతులు లభించి వుండేవి. 'సుప్రీం కోర్టును ఆశ్రయించలేని నిరుపేదలైన పౌరులకు సరైన రక్షణలను కల్పించేందుకుగాను ఏ ప్రాథమిక హక్కుల విషయంలోనైనా ప్రభుత్వ ఖర్చులతో సుప్రీంకోర్టును ఆశ్రయించే అవకాశం కల్పించాలి' అని రంగా సూచించారు. సి.ఎ.డి.III, 2, 389. దీనిపై లెక్కలు వేసి ఇది పరిపాలనా పరంగా సాధ్యం కాదనీ, ఖర్చులు విపరీతంగా వుంటాయనీ తేల్చారు.*

Poor Students Book - Free Cost Education

అడ్వైజరీ కమిటీ అధ్యక్షులు సర్దార్ పటేల్ 29 ఏప్రిల్ 1947న, మూడో సమావేశపు రెండో రోజున రాజ్యాంగ నిర్ణయ సభకు హక్కులపై మధ్యంతర నివేదికను సమర్పించారు.[73] ఆ నివేదికను సభ హర్షించింది. ఒకటి రెండు మూలసూత్రాలపై, వివిధ వివరాలపై మాత్రం వాడిగా వేడిగా చర్చ సాగింది. అయితే హక్కుల నిబంధనల్లో 189 సవరణలను ఆమోదించివున్నా హక్కులపై పెద్దగా తేడా కనిపించేది కాదు. అవి హక్కుల మూల సూత్రాలను ఏమాత్రం సవాలు చేయలేదు.[74]

## హక్కులను పరిమితంచేయడం

రాజ్యాంగంలో పొందుపరిచే హక్కులు ప్రాథమికమైనవీ, న్యాయస్థానాల్లో విచారణా యోగ్యమైనవీ అయినప్పటికీ అవి తిరుగులేనివిగా కొనసాగలేవని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు గ్రహించారు. ఆ హక్కులను ఏ మేరకు, ఏ పద్ధతిలో పరిమితం చేయాలన్నది సమస్య. నిర్దిష్టమైన హక్కుకు షరతులను విధించడం, ప్రత్యేక పరిస్థితుల్లో హక్కులను నిలిపివేసేందుకు వీలు కల్పించడం వంటివి హక్కులను పరిమితం చేయడానికి ఉత్తమ మార్గాలని భావించారు. ఈవిధంగా హక్కులకు లిఖిత షరతులను జోడించడాన్ని రాజ్యాంగ నిర్ణయసభ సభ్యులు విదేశీ రాజ్యాంగాల నుంచే కాకుండా భారతదేశపు గత హక్కుల డాక్యుమెంట్ల నుంచి సంగ్రహించారు. ఉదాహరణకు కరాచీ తీర్మానంలో భావ ప్రకటనా స్వేచ్ఛ – చట్టాన్ని లేదా నైతికతను ఉల్లంఘించ కూడదని పేర్కొన్నారు. అమెరికా రాజ్యాంగం పౌర హక్కులను సాధారణ రీతిలో పేర్కొందని, అమెరికా సుప్రీంకోర్టు హక్కుల పరిధిని కుదిస్తూ, విస్తరిస్తూ వివిధ తీర్పులు చెప్పిందన్న అంశాన్ని ఎ.కె.అయ్యర్ హక్కుల సబ్ కమిటీకి వివరించారు. ఆ తదనంతరం వచ్చిన రాజ్యాంగాలు, ముఖ్యంగా మొదటి ప్రపంచ యుద్ధం తరువాత వచ్చిన రాజ్యాంగాలు హక్కులను విస్తరించేందుకు ప్రయత్నించాయి. అమెరికన్ నిర్ణయాల ప్రభావాలను సంక్షిప్తంగా పేర్కొంటూ మరింత స్పష్టమైన షరతుల ద్వారా వాటిని స్పష్టంగా నిర్వచించాయి. కాబట్టి ఆ రెండు రకాల పద్ధతులలోని సూత్రాలకూ సాంకేతిక పద్ధతులకూ మధ్యస్థంగా సభ షరతులను ఎంపిక చేయాలని ఆయన చెప్పారు.[75] తాత్కాలిక నిలుపుదల ద్వారా ఆ హక్కులకు పరిమితులు విధించే పద్ధతికి రాజ్యాంగ నిర్ణయ సభలో క్రమేణా మద్దతు పెరగడాన్ని మనం గమనించవచ్చు.

---

*73. వల్లభ్‌భాయ్ పటేల్ ఈ నివేదికను రాజ్యాంగ నిర్ణయ సభకు పంపిస్తూ రాసిన లేఖలో ఇలా అన్నారు: "రాజ్యాంగంలో ఈ హక్కులకు న్యాయ పరిధిలో విచారణాయోగ్యమైనవిగా చేయడమనేది ఎంతో ముఖ్యమైన అంశంగా మేము భావిస్తున్నాము. కొన్ని విషయాల్లో పౌరుల హక్కును పరిరక్షించడమనేది అమెరికన్ రాజ్యాంగంలోనూ, ఇటీవలి ప్రజాస్వామిక రాజ్యాంగాలలోనూ కనిపించే ప్రత్యేక లక్షణం." ఇంటరీమ్ రిపోర్ట్, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.21.*

*74. ఈ సవరణల వివరాలకోసం చూ. ఆర్డర్స్ ఆఫ్ ది డే, ఆఫ్ ది కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ, వాల్యూమ్ 1, ఆర్డర్స్ ఫర్ 28 ఏప్రిల్ 1947 థ్రూ 2 మే 1947, ఐఎన్ఎ. హక్కులపై చర్చకోసం, చూ. సి.ఎ.డి. III, 1–5.*

*75. హక్కుల సబ్ కమిటీకి సమర్పించిన ఒక నోట్‌లో అయ్యర్, తేదీ లేదు కానీ 5 మార్చి 1947న సబ్ కమిటీలో పంచారు; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/43/కామ్/47.*

Poor Students Book - Free Cost Education

హక్కులు రెండు రకాలుగా అర్హతలను కలిగి వుండాలని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు గుర్తించారు. వివిధ సామాజిక ప్రయోజనాలకోసం వ్యక్తిగత స్వేచ్ఛలో రాజ్యం జోక్యం చేసుకునేందుకు అనుమతినిస్తూ, ఆ స్వేచ్ఛకు పరిమితిని ఏర్పరచాల్సిన ఆవశ్యకతపై పెద్దగా వ్యతిరేకత రాలేదు. స్త్రీల, పిల్లల రక్షణకోసం ప్రత్యేక చట్టాలను రూపొందించకుండా సమానత్వ హక్కు ప్రభుత్వాన్ని అడ్డుకోకూడదు.[76] అదేవిధంగా మనం ఇంతకు ముందే చూసినట్టు మత స్వేచ్ఛ హక్కు ప్రభుత్వం సంఘ సంస్కరణ చట్టాలను రూపొందించకుండా అడ్డుకోకూడదు.

ప్రాథమిక స్వేచ్ఛలను అంటే భావప్రకటన, సమావేశమవడం, సంఘాలను ఏర్పరచుకోవడం, కదలికలు మొదలైన వాటికి సంబంధించిన హక్కులకు షరతులు వుండాలన్న వాదనకు అంత సులువుగా అంగీకారం లభించలేదు. ఎందుకంటే సమస్య అతి సున్నితమైనది. వ్యక్తి స్వాతంత్ర్యానికీ దేశ భద్రతకూ మధ్య, అలాగే కొంత తక్కువ స్థాయిలోనైనా స్వేచ్ఛకూ వ్యక్తిగత ప్రవర్తనకిచ్చే లైసెన్సుకూ మధ్య నున్న తేడా తీవ్రమైనది. సబ్ కమిటీలో హక్కులకు పరిమితులుండాలని వాదించే ఇద్దరు శక్తివంతులైన న్యాయవాదులు ఎ.కె.అయ్యర్, కె.ఎం.మున్షీలకు వాళ్ల సహచరులంతా ఒకటి రెండు మినహాయింపులతో మద్దతు పలికారు. 25 మార్చి 1947 నాటి సమావేశంలో రాజ్యాంగం తాలూకు స్వేచ్ఛా హక్కుల ముసాయిదాను సబ్ కమిటీ రూపొందించింది. 'ప్రతి హక్కూ ప్రజల భద్రతకూ, నైతికతకూ[77] లోబడి వుండాలన్న' షరతుతో వాటిని ఆమోదించింది. సమావేశ స్వేచ్ఛా హక్కుకు ఐరిష్ రాజ్యాంగంలోని షరతులతో కూడిన నిబంధనలను జోడించారు.[78] వ్యక్తుల తరగతిని బట్టి హక్కులకు పరిమితులు విధించాలని కూడా సభ్యులు ఆ సమావేశంలో నిర్ణయించారు. కొన్ని హక్కులను భారతదేశంలోని వ్యక్తులందరికీ విస్తరించారు. మరికొన్నింటిని కేవలం భారత పౌరులకు మాత్రమే వర్తింపజేశారు. ఉదాహరణకు సంఘాలు ఏర్పరచుకునే స్వేచ్ఛ, సమావేశమయ్యే స్వేచ్ఛ, ఆయుధాలు కలిగివుండే స్వేచ్ఛ, ఉత్తర ప్రత్యుత్తరాలలో గోప్యత వంటివి కేవలం భారత పౌరులకు మాత్రమే పరిమితం చేశారు. చట్టపరమైన విధానంతో తప్ప నివాసాలలో జొరబడకూడదు, జీవించే స్వేచ్ఛనూ వ్యక్తి స్వాతంత్ర్యాన్నీ హరించకూడదు అనే హక్కులు అందరికీ వర్తింపజేశారు.[79] అయితే కొద్ది రోజుల్లోనే స్వేచ్ఛకు సంబంధించిన అన్ని హక్కులనూ

---

*76. చూ.క్లాజ్ 4, ఇంటరీమ్ రిపోర్ట్, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.23, రాజ్యాంగంలోని అధికరణం 15.*

*77. సమావేశ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47.*

*78. పై దానిలోనే. ఈ నిబంధన ఐరిష్ రాజ్యాంగంలోని అధికరణం 40 (6) (1), (2) ఇది సాధారణ ప్రజానీకానికి ప్రమాదకరంగా, చికాకుగా వుండే, పార్లమెంటు భవనాలకు సమీపంలో జరిగే సమేవేశాలను నిరోధించేందుకు, నియంత్రించేందుకు వీలుకలిపిస్తోంది. 'ప్రజల శాంతి, నైతికత' అనేవి ముఖ్యమైనవాళ్లందరికీ వర్తిస్తుంది కాబట్టి ఇది అనవసరం అని అయ్యర్ అభిప్రాయపడ్డారు.*

*79. పైదానిలోనే. ఆయుధాలు కలిగివుండే హక్కును కొద్ది వారాల తర్వాత అడ్వైజరీ కమిటీ తొలగించింది. అలాగే ఉత్తరప్రత్యుత్తరాల గోప్యతను కూడా తొలగించింది. నిబంధనల ప్రక్రియ('డ్యూ ప్రాసెస్')కూడా సవరించింది. దిగువ పాదసూచిక చూడండి.*

Poor Students Book - Free Cost Education

పౌరులకు మాత్రమే పరిమితం చేశారు. కాకపోతే జీవించే హక్కును, స్వేచ్ఛలను ఎప్పటిలాగే బయటివారికి కూడా వర్తింపజేశారు. ఈ మేరకు రాజ్యాంగంలో నిబంధనను పొందుపరిచారు. ఈ సమయంలో, ముఖ్యంగా సభలోని సంస్థానాల ప్రతినిధి కె.ఎం.పణిక్కర్ హక్కులను రెండు జాబితాలుగా విభజించాలన్నారు. ఒకటి సాధారణ హక్కులను కేంద్రానికి; కొంత తక్కువ పరిణామపూర్వకమైన హక్కులతో కూడిన రెండో జాబితా రాష్ట్రాలకు కూడా వర్తించేవిధంగా వుండాలని సబ్‌కమిటీపై అనేకసార్లు ఒత్తిడి తెచ్చారు. అయితే సబ్ కమిటీ మాత్రం హక్కులనేవి సమంగా వర్తించేవిధంగా వుండాలంటూ ఆ ప్రతిపాదనను తిరస్కరించింది.

కొద్ది రోజుల తరువాత మున్షీ ఈ స్వేచ్ఛా హక్కులను అత్యవసర పరిస్థితుల్లో తాత్కాలికంగా నిలిపివేసే అధికారాలను ప్రాదేశిక ప్రభుత్వాలకూ, కేంద్ర ప్రభుత్వానికీ ఇవ్వాలని సూచించారు. అయితే సబ్ కమిటీలో మెజారిటీ సభ్యులు అందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. దానివల్ల హక్కులన్నీ ఒక మిథ్యగా మారిపోతాయంటూ ఆ షరతును ఏప్రిల్ 3 నాటి ముసాయిదా హక్కుల్లో చేర్చడానికి నిరాకరించారు.[80] ఆ నిర్ణయం అయ్యర్‌ను తీవ్రంగా కలవరపరిచింది. హక్కుల సబ్ కమిటీ సమావేశాలకు రాజ్యాంగ సలహాదారుగా హాజరయ్యే బి.ఎన్.రావుకు ఆయన ఒక లేఖ రాశారు. అందులో అస్సాం, బెంగాల్‌లలో నెలకొన్న అశాంతిని; పంజాబ్‌లోనూ, వాయవ్య సరిహద్దు ప్రాంత సంస్థానాల్లో చెలరేగిన మతకల్లోలాన్ని ప్రస్తావిస్తూ ఇటీవల భారత దేశంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన సంఘటనల రీత్యా – రాజ్యాంగం హామీ యిచ్చిన అన్ని ప్రాథమిక హక్కులను ప్రజల సంక్షేమం, భద్రత, రక్షణలతో ముడిపెట్టాలని నేను ఇదివరకటికంటే గట్టిగా అభిప్రాయ పడుతున్నాను. దానివల్ల రాజ్యాంగం హామీ యిచ్చిన హక్కుల ప్రభావం కొంతమేరకు పలచబడ్డా వెనుకాడకూడదు' అని రాశారు.[81] ఆ లేఖకు ఒక నోటును కూడా జతపరచి అయ్యర్ సబ్ కమిటీ సభ్యులందరికీ యిస్తూ అత్యవసర పరిస్థితుల్లో హక్కులను తాత్కాలికంగా నిలిపివేసే నిబంధనను పొందుపరచలేకపోతే ఇప్పటికే వున్న షరతుకు 'భద్రత, రాజ్యం రక్షణ లేదా జాతీయ భద్రత' అనే పదాలను చేర్చాలని సూచించారు.[82]

ఏప్రిల్ 14న జరిగిన సబ్ కమిటీ సమావేశంలో తన వాదనలను వినిపిస్తూ అయ్యర్ అత్యవసర పరిస్థితిలో హక్కులకు పరిమితి విధించాల్సిన అవసరం వుందని మళ్లీ నొక్కి చెప్పారు. అప్పుడు సభ్యులు ఆయన సూచనను, మున్షీ సలహానూ స్వీకరించారు. స్వేచ్ఛా హక్కుల క్లాజు పీఠికలో జాతీయ భద్రతకు, ప్రాదేశిక ప్రభుత్వ భద్రతకు ముప్పు

---

*80. ఏప్రిల్ 10, 1947 నాటి అయ్యర్ నోట్‌లో ప్రస్తావించబడింది, మున్షీ పత్రాలు, అడ్వైజరీ కమిటీ ఫైల్. మున్షీ తన ముసాయిదా హక్కుల్లో చేర్చారు. హక్కులు ఇతర అంశాలతో పాటు జాతీయ భద్రతకు లోబడి అమలవుతాయి.*

*81. ఏప్రిల్ 4, 1947 నాటి లేఖ; అయ్యర్ పత్రాలు.*

*82. ఏప్రిల్ 10 నాటి నోటు; చూ. పాద సూచిక 80.*

Poor Students Book - Free Cost Education

ఏర్పడిన అత్యవసర పరిస్థితి సమయాల్లో ఈ హక్కులను తాత్కాలికంగా నిలిపివేసే షరతుపై' అన్న పదాలను పొందుపరిచారు.[83]

రెండు సబ్ కమిటీల నివేదికలను పరిశీలించేందుకు సలహా సంఘం సభ్యులంతా ఏప్రిల్ 21,22 తేదీల్లో సమావేశమయ్యారు. ఢిల్లీలో, భారతదేశమంతటా పరిస్థితి హింసాత్మకంగా వుండటంతో సమావేశాలు కూడా గంభీరంగా, విశ్లేషణాత్మకంగా జరిగాయి. కొన్ని ముఖ్య సంస్థానాలు వారం రోజుల్లో జరుగబోయే రాజ్యాంగ నిర్మాణ సభ సమావేశాలకు తమ ప్రతినిధులను పంపిస్తున్నప్పటికీ రాష్ట్రాలలో నెలకొన్న పరిస్థితుల వల్ల నెహ్రూ, ఆయన సహచరులు తీవ్రంగా కలత చెందసాగారు. ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్ ఛాన్సలర్ కూడా అయిన భోపాల్ నవాబు రాజ్యాంగ నిర్ణయ సభకు సంస్థానాల ప్రతినిధులు హాజరు కాకుండా అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడు. అటు ట్రావెంకూరు సంస్థానం దివాన్ సి.పి.రామస్వామి అయ్యర్ అసమ్మతి రాగం అందుకున్నారు. మరికొద్ది రోజుల్లో ముస్లిం లీగ్ పార్టీ రాజ్యాంగ నిర్ణయ సభలో చేరడమా, భారతదేశం వదిలి వెళ్లడమా అనే విషయంలో తన తుది నిర్ణయం ప్రకటించనుంది. నెలరోజులుగా పంజాబ్ ఆగి ఆగి అట్టుడుకుతోంది. కోట్లాది రూపాయల ఆస్తి నష్టం జరిగింది. దారుణ హతమార్చబడ్డవాళ్ల శవాలు కాలువల్లో, మురికినీటి గొట్టాల్లో దర్శనమిస్తున్నాయి.[84] ఢిల్లీలో వారం రోజులకు పైగా రాత్రి కర్ఫ్యూ కొనసాగుతోంది. ఆందోళనలకూ, హింసకూ పాల్పడవద్దనీ ప్రశాంతంగా వుండాలనీ గాంధీ, జిన్నాలు ఉమ్మడిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ప్రాథమిక తప్పుల మారణహోమం నేపథ్యంలో ప్రాథమిక హక్కులను రూపొందించాల్సిన పరిస్థితి.

ఈ సంఘటనల ప్రభావం ఊహించినంత కాకపోయినా తక్కువ స్థాయిలోనైనా సలహా సంఘం సభ్యుల మీద వుంది. అయితే ముఖ్యమైన నిర్ణయం ఏమిటంటే వ్యక్తి స్వేచ్ఛను కాపాడే ఉద్దేశంతో తగిన చట్టపరమైన చర్యల నిబంధనను తొలగించారు. ఈ విషయాన్ని తరువాత సవివరంగా పరిశీలించి సబ్ కమిటీ జాబితాలోని ఆయుధాలు కలిగివుండే హక్కును కూడా తొలగించారు. దానిని అలాగే వుంచాలని ఎస్.పి.ముఖర్జీ వాదించినప్పటికీ కమిటీ అధ్యక్షుడూ, హోం మంత్రికూడా అయిన వల్లభ్‌భాయ్ పటేల్ దానిని వ్యతిరేకిస్తూ ప్రస్తుతం మన సమాజంలో నెలకొన్న పరిస్థితులరీత్యా ఈ హక్కు చాలా ప్రమాదకరమన్నారు.[85] ఈ హక్కును సమాఖ్యలోని ఆయా యూనిట్ల ఇష్టానికి వదిలేయాలని వచ్చిన సూచనపై అంబేద్కర్ సంస్థానాల అత్యుత్సాహాన్ని దృష్టిలో పెట్టుకుని 'ఒక యూనిట్ లోని జనానికి వ్యతిరేకంగా మరో యూనిట్‌లోని జనాన్ని సాయుధం చేయడాన్ని నివారించేందుకు వీలుగా చట్టం అందరికీ సమానంగా వర్తించేలా వుండాలి'

---

*83. మీటింగ్ మినిట్స్; మున్షీ పత్రాలు, అడ్వైజరీ కమిటీ ఫైలు. ప్రాథమిక హక్కులపై 16 ఏప్రిల్ 1947 నాటి సబ్ కమిటీ నివేదిక కూడా చూడండి.*

*84. ది హిందూస్థాన్ టైమ్స్, 13 మార్చి 1947.*

*85. మీటింగ్ ప్రొసీడింగ్స్, 21 ఏప్రిల్ 1947; శివరావు, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్; సెలెక్ట్ డాక్యుమెంట్స్ 1965-66.*

Poor Students Book - Free Cost Education

అన్నారు.[86] భావ ప్రకటనా స్వేచ్ఛ తదితర స్వేచ్ఛల క్లాజులో 'అది వర్గ ద్వేషాన్ని రెచ్చగొట్టకూడదు' అనే షరతును చేర్చాలని అయ్యర్ భావించారు.[87] మరికొందరు 'వర్గ లేదా మత ద్వేషాలను రెచ్చగొట్టకూడదు' అని వుండాలని సూచించారు. రాజగోపాలాచారి ఆ అభిప్రాయాన్ని స్వీకరించి ఆ తదనంతరం సభలో ఒక సవరణను ప్రవేశపెట్టారు. కానీ రెండు కారణాల వల్ల కమిటీ సభ్యులు ఆ సిఫారసులను తిరస్కరించారు. మొదటిది మత ద్వేషాన్ని రెచ్చగొట్టడాన్ని ప్రస్తుతం అమలులో వున్న శిక్షా స్మృతితో నిరోధించవచ్చు. రెండోది వర్గద్వేషాన్ని ప్రబోధించడం అనే మాటని రాజ్యాంగంలో నిషేధించడం వీలుకాదు. ఎందుకంటే ఆ నిబంధనను కోర్టులు ఈ సామ్యవాద యుగంలో ఎవరైనా మన సమాజంలో వర్గ బేదాలు వుండకూడదు, సామాజిక వ్యవస్థను సంస్కరించాలి అని ప్రబోధించినా వారిపై చర్యలు తీసుకునే అవకాశం వుంటుంది. అయితే దానికి బదులుగా రాజద్రోహం, అశ్లీలత, నిందాపూర్వక మాటలు శిక్షార్హమైనవిగా కమిటీ ఒక షరతుల క్లాజును చేర్చింది.

సబ్ కమిటీ సమర్పించిన జాబితా లోంచి రెండు ఇతర హక్కులను కూడా సలహా సంఘం తొలగించింది. ఆనాటి పరిస్థితులతో వాటికి ఎలాంటి సంబంధం లేదు. వాటి తొలగింపు వల్ల ఎలాంటి గొడవలూ తలెత్తలేదు. అయితే రెండు సంవత్సరాలకు పైగా గడచిన తరువాత రాజ్యాంగ నిర్ణయ సభలోని సభ్యులు వాటిని సరళీకృతం చేయడానికి నాయకత్వం తొలగించిన ఈ హక్కులను వాడుకున్నారు. ఏప్రిల్ సమావేశాల్లో తొలగించిన క్లాజులు ఉత్తర ప్రత్యుత్తరాలలో గోప్యత, వ్యక్తుల భద్రత, అసమంజసమైన నివాస గృహాల సోదాలు, ఆస్తుల స్వాధీనం, వారంట్‌లేని సోదాలు మొదలైనవాటి నివారణకు సంబంధించినవి. పణిక్కర్, అయ్యర్, పంత్, బక్షీ టేక్‌చంద్, బి.ఎన్.రావు, రాజగోపాలాచారి, వల్లభ్‌భాయ్ పటేల్‌లు ఈ క్లాజుల మీద విరుచుకుపడ్డారు. ఉత్తరప్రత్యుత్తరాల గోప్యత గూఢచారులకు, నేరస్థులకు ఉపయోగపడవచ్చని, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ 1892ను నిర్వీర్యం చేస్తాయనీ అన్నారు. ఇక రెండో నిబంధన విషయానికి వస్తే క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సరిపోతుందని పేర్కొన్నారు. దూరభారం, మారుమూల ప్రాంతాల్లో రవాణా సౌకర్యాల కొరత వంటి భారతీయ పరిస్థితుల వల్ల తక్షణ సోదా జరపాల్సి వచ్చినప్పుడు వెంటనే వారంట్‌లు పొందేందుకు వీలుకాదని అయ్యర్ వాదించారు. పోలీసులు వారంట్‌ను సమర్పించాల్సి వస్తే మొత్తం కేసే దెబ్బతింటుందన్నారు వల్లభ్‌భాయ్ పటేల్. 'మీరు సూచించి చాలా ప్రమాదకరమైన అంశం' అన్నారు.[88] అట్లాంటి క్లాజులు న్యాయవాదులకు తప్ప మరెవరికీ

---

*86, పైదానిలోనే. /*

*87. పైదానిలోనే.*

*88. పైదానిలోనే. అలాగే హక్కుల సబ్ కమిటీ నివేదికపై పణిక్కర్ అసమ్మతి పత్రాన్ని కూడా చూడండి, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47. అయ్యర్, రావుల అభిప్రాయాలకోసం అయ్యర్ పటేల్‌కు రాసిన లేఖ తేది 18 ఏప్రిల్ 1947, న్యాయ మంత్రిత్వ శాఖ పాత దస్తావేజులు చూడండి, ఫైల్ సిఎ/43/కామ్/47, అయ్యర్ ఈ అంశంపై రాసిన నోటు, 17 ఏప్రిల్ 1947, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47. పై నోటులోనే అయ్యర్ అతిగా అదుపుచేయడం, క్రూరత్వం, శిక్షల్లో అసాధారణతలను నిషేధించే నిబంధనను కూడా వ్యతిరేకించారు.*

Poor Students Book - Free Cost Education

ఉపయోగపడవని ఒక ఒక న్యాయవాది, మాజీ హైకోర్టు న్యాయమూర్తి చెప్పారు. 1790 నాటి అమెరికాకు 1947 నాటి భారతదేశానికి మధ్య ఎంతో తేడా వుందని మరో న్యాయవాది అన్నారు.

ఒక వారం తరువాత రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ నిబంధనలపై మిశ్రమ స్పందన వ్యక్తమయింది. వాటి సమర్థకులు ఆ నిబంధనలు అవాంఛనీయ శక్తులు హక్కును దుర్వినియోగం చేయకుండా కాపాడతాయని, అవి న్యాయశాస్త్రం గతంలో నెలకొల్పిన ప్రమాణాలకు అతీతమైనవి కాదని వివరించారు. హద్దులు ఏర్పరిచే షరతుల వల్ల హక్కులకు అర్థం లేకుండా పోతుందన్నది సభలో వ్యక్తమయిన సర్వసాధారణ అభిప్రాయం. 'ఈ హక్కులను ఒక పోలీసు కానిస్టేబుల్ దృక్పథంలోంచి రూపొందించినట్టుందని' మరో సభ్యుడు వ్యాఖ్యానించారు.[89] సభలో మొదటి రెండు రోజుల సమావేశాల్లో షరతుల పట్ల వ్యక్తమైన ప్రతిఘటన ఏప్రిల్ 29 సాయంత్రం జరిగిన కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశాన్ని కుదిపివేసింది. ఆరోజు ఢిల్లీ నగరంలో పరిస్థితి అత్యంత భయానకంగా వుంది; వీధులూ, బజార్లూ అన్నీ నిర్మానుష్యంగా మారిపోయివున్నాయి. హోటళ్లన్నీ ఖాళీగా వున్నాయి. ఇళ్లల్లో ఆడవాళ్లు తమ భర్తలు డ్యూటీ నుంచి తిరిగి వచ్చినా తలుపులు తెరవడానికి బెదిరిపోతున్నారు.[90] అయినప్పటికీ సలహా సంఘం సభ్యులు స్వేచ్ఛా హక్కుల తాలూకు షరతులనన్నింటినీ తొలగించాలనే నిర్ణయించారు. తీవ్రమైన అత్యయిక పరిస్థితిలో మినహా ప్రజా భద్రతను, నైతికతను బట్టి హక్కుల చెల్లుబాటు, వినియోగం వుంటుందని పేర్కొన్నారు.[91]

1947 చివరలో, 1948లో ముసాయిదా కమిటీ చర్చలు జరిపినప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సంకల్పాన్ని తిప్పికొట్టడమేకాక భావ ప్రకటనకు, సమావేశమయ్యేందుకు, సంఘాలు స్థాపించుకునేందుకు, కదలికలకు సంబంధించిన హక్కులను ప్రజా భద్రత, నైతికత, ఆరోగ్యం, సభ్యత, ప్రజా ప్రయోజనం వంటి పరిమితులకు లోబడివుండే మరింత సంక్లిష్టమైన షరతులను చేర్చింది. అంతేకాకుండా భావ ప్రకటనా స్వేచ్ఛకింద వ్యక్తీకరించే భావాలు ధిక్కరించేవిధంగా, అభాండాలు వేసేవిధంగా లేదా ప్రభుత్వ అధికారాన్ని చులకన చేసేలా వుండకూడదన్న నిబంధన కూడా విధించింది.[92] అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా నిలిపివేసే నిబంధనని మరింత విస్తరించింది. ముసాయిదా

---

*89. సి.ఎ.డి.III, 2, 384; సోమనాథ్ లాహిరి. పండిట్ కుంజ్రు కూడా ఆవిధంగానే ఆలోచించారు. చూ. పైదానిలోనే, పే.38.*

*90. హిందుస్థాన్ టైమ్స్ నివేదికల నుండి, 30 ఏప్రిల్ 1947.*

*91. పైదానిలోనే. ఆదివాసీల ప్రయోజనాలకోసం ప్రత్యేకించి నివాసాలు, అధికారపూర్వక ఆస్తుల స్వాధీనం విషయమై హక్కులలో మరో మినహాయింపును వివిధ నిబంధనలను చేరుస్తూ సభ నిర్ణయం తీసుకుంది. ఆదివాసీల రక్షణనిమిత్తం జైపాల్ సింగ్ చేసిన బలమైన వాదనల కోసం చూ. అడ్వైజరీ కమిటీ ప్రొసీడింగ్స్, 21 ఏప్రిల్ 1947.*

*92. ముసాయిదా రాజ్యాంగంలోని 13వ అధికరణం.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగం పార్ట్ XI లోని అత్యయికపరిస్థితి నిబంధనల ప్రకారం 13వ అధికరణం లోని స్వేచ్ఛల తాలూకు హక్కులను పట్టించుకోకుండా కార్యనిర్వహణా చర్యలు చేపట్టవచ్చని, అత్యయిక పరిస్థితి సమయంలోనూ ఆతరువాత అదనంగా మరో ఆరునెలల పాటు రాష్ట్రపతి రాజ్యాంగపరమైన పరిష్కారాల హక్కును తాత్కాలికంగా రద్దు చేసే అధికారాన్ని కూడా యిచ్చింది.[93]

ఈ మార్పులు, వాటిని ఏకపక్షంగా చేసినతీరు రాజ్యాంగ నిర్ణయ సభకు ఆగ్రహం కలిగించాయి. 1948 శరత్కాలంలో ముసాయిదా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా సభ్యులు వాటిపై తీవ్రంగా దాడి చేశారు. అందుకు సమాధానంగా అంబేడ్కర్ ఆ మినహాయింపు నిబంధనలకు రక్షణగా శాస్త్రీయ వివరణ యిచ్చారు: అమెరికా రాజ్యాంగంలోని హక్కులు తిరుగులేనివి కావని చెప్పారు. 'ముసాయిదా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల్లో ప్రతీ మినహాయింపునకు మద్దతుగా అమెరికన్ సుప్రీంకోర్టు యిచ్చిన ఒక్క తీర్పునైనా సూచించవచ్చు' అన్నారు. 'ఈ మినహాయింపు నిబంధనల లక్ష్యం అంతులేని కోర్టుకేసులనూ, పార్లమెంటుకు మద్దతుగా సుప్రీంకోర్టు నిలవాల్సిన పరిస్థితినీ నివారించడం' అని కూడా వివరించారు. 'ఈ మినహాయింపు నిబంధనవల్ల రాజ్యం ప్రాథమిక హక్కులను పరిమితం చేస్తూ నేరుగా చర్యలు తీసుకోగలుగుతుంది. నిజానికి దీనివల్ల ఫలితంలో ఎలాంటి తేడా వుండదు' అన్నారు.[94] అయినా దాడులు అలాగే కొనసాగాయి. రాజ్యాగం నిర్ణయ సభ సభ్యులు మరోసారి మొహం చూపడానికి వీలులేకుండా పోయింది. ఠాకూర్ దాస్ భార్గవ చివరి దాడి చేస్తూ వివిధ మినహాయింపు నిబంధనలలోని 'పరిమితులు' (రిస్ట్రిక్షన్స్) అన్న పదం ముందు 'సముచిత' (రీజనబుల్) అన్న పదాన్ని చేర్చి 13వ అధికరణంకు తిరిగి ప్రాణంపోసే సవరణను ప్రతిపాదించారు.[95] రాజ్యాంగ నిర్ణయ సభ మీదా, అసెంబ్లీ పార్టీ మీదా ఎంతగా ఒత్తిడి పెరిగిందంటే చివరికి నాయకత్వం తలొగ్గక తప్పలేదు. ప్రత్యేక పాలకవర్గం

---

*93. ముసాయిదా రాజ్యాంగంలోని 279, 280 అధికరణాలు. ముసాయిదా కమిటీ (ఒక పాదసూచికలో, డ్రాఫ్ట్, పే.132) ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకూ, గవర్నర్లకూ ఈ హక్కును స్పష్టంగా నిరాకరించింది. ఆ తరువాత ప్రొవిన్షియల్ గవర్నర్ల నుంచి అన్ని అత్యవసర అధికారాలను తీసేసి వాటిని కేంద్రానికి (యూనియన్‌కు) దఖలు పరుస్తూ నిర్ణయం తీసుకుంది. (8వ అధ్యాయం చూడండి) దాంతో ఈ చర్చ అర్థరహితంగా అయింది..*

*94. సిఎడి VII, 1, 40-41. సిఎడి7 2,3,4లన ప్రత్యేకించి 7,17, 18లను కూడా చూడండి. అయ్యర్ కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. 28 జులై 1948న ఇండియన్ ఎక్స్‌ప్రెస్, మద్రాస్ సంపాదకుడికి ఒక లేఖ రాస్తూ ఆయన 'ముసాయిదా రాజ్యాంగం అవసరమైన పరిమితులను, మినహాయింపులను (హక్కులకు) చూసే బాధ్యత కోర్టులకు వదిలేయడానికి బదులు ఆ పరిమితులను, మినహాయింపులను సంక్షిప్త రూపంలో వ్యక్తంచేయాలని చూసింది' అని వివరణ యిచ్చారు. అయ్యర్ పత్రాలు. చూ. ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, బి.ఎన్.రావు, ది హిందూ తేది 15 ఆగస్టు 1948 నాటి పునర్ముద్రణ రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.363-64.*

*95. సిఎడి VII, 17, 735-40; ఠాకూర్ దాస్ భార్గవ.*

Poor Students Book - Free Cost Education

సవరణను అనుమతించింది. భార్గవ సభలో ప్రతిపాదన పెట్టారు. అప్పుడు డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షులుగా వున్న అంబేద్కర్ దానిని అనుమతించడం, సభ ఆమోదించడం జరిగింది.[96] గరిష్ట స్థాయి భద్రతను ఆశించిన అధికారవర్గం మీద స్వేచ్ఛ విజయం సాధించింది. ఈవిధంగా శాసనాధికారంపై రాజ్యాంగం భారీగా పరిమితులను విధించింది. హక్కులకు సంబంధించిన పరిమితుల మంచి చెడ్డలను సమీక్షించే అధికారం న్యాయమూర్తులకుంది. సాధారణంగా 'తగిన న్యాయప్రక్రియ' (డ్యూ ప్రాసెస్ ఆఫ్ లా) క్లాజు కింద అమెరికన్ జడ్జీలకు ఏ అధికారాలైతే వున్నాయో అవే అధికారాలను అవసరమైన మార్పులతో రాజ్యాంగంలోని అధికరణం 19 కింద (ముసాయిదా రాజ్యాంగంలో 13వ అధికరణం) భారత న్యాయమూర్తులు కలిగివుంటారు.[97]

కొన్ని అనివార్య కారణాల వల్ల షరతులలో పరిమితులను పొందుపరిచేటప్పుడు భావ ప్రకటనా స్వేచ్ఛ విషయంలో 'సమంజసమైన' అన్న పదాన్ని వాడలేదు. ఆ పొరపాటును – అది పొరపాటే అయితే– ఒక సంవత్సరం తరువాత మొదటి రాజ్యాంగ సవరణ జరిగేటప్పుడు సరిదిద్దారు. భావ ప్రకటనా స్వేచ్ఛ ఇతరవాటితో పాటు రాజ్యం ఏ చట్టాన్నైనా చేయడాన్ని అడ్డుకోకూడదని పేర్కొన్నారు. సబ్ క్లాజు ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించి దేశ భద్రత, విదేశాలతో స్నేహ సంబంధాలు, ప్రజా భద్రత మొదలైన వాటికోసం అలాంటి చట్టాల ద్వారా రాజ్యం సమంజసమైన పరిమితులను విధించవచ్చు అన్నారు.[98]

రాజ్యాంగ నిర్ణయ సభ తరువాతి లక్ష్యం ప్రాథమిక హక్కులు; అత్యవసర పరిస్థితులప్పుడు వాటిని నిలిపివేసే అంశాన్ని పున:పరిశీలించడం. అత్యవసర పరిస్థితి నిబంధనలపై ప్రధాన చర్చ జరిగినప్పుడే 1949 ఆగస్టులో ఇందుకు సంబంధించి ముసాయిదా రాజ్యాంగంలోని రెండు అధికరణాల కూడా చర్చ జరిగింది. అత్యవసర పరిస్థితిని ప్రకటన అమలులో వున్నప్పుడు ఏడు ప్రాథమిక హక్కుల అధికరణంలోని ఏదీ కూడా ప్రభుత్వ చర్యను అడ్డుకోవద్దనే రెండు నిబంధనల్లో మొదటిదాన్ని స్వల్ప మార్పుతో

---

*96. ఆ మరుసటి రోజు రాజ్యాంగ నిర్ణయ సభ మార్పులుచేసిన భావ ప్రకటనా స్వేచ్ఛ తాలూకు షరతులను ఆమోదించింది. రాజ్య భద్రతకు భంగం కలిగించే లేదా ప్రభుత్వాన్ని కూలదోసేందుకు దోహదం చేసే మాటలకు ఆస్కారం వుండకూడదని ఇంకా భావించినప్పటికీ కొత్త దానిలో 'రాజద్రోహం' అన్న పదాన్ని తొలగించారు. రాజద్రోహం అనే మాటకి విస్తృతమైన అర్థం వుందని మున్షీ పట్టుపట్టడంవల్లనే ఈ మార్పు చేసినట్టు తెలుస్తోంది.*

*97. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే.46.*

*98. ది కాన్‌స్టిట్యూషన్ (ఫస్ట్ అమెండ్‌మెంట్) యాక్ట్ 1951, పేరా3 (ఎ). ఈ రాజ్యాంగ సవరణ ఈ మినహాయింపు ఫలితం కాదు. భావ ప్రకటనా స్వేచ్ఛపై కోర్టు వ్యాఖ్యానాలకు సంబంధించిన ఇతర కారణాల వల్ల ఈ సవరణ వచ్చింది. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం అలెగ్జాండ్రోవిచ్ కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే.37–49. ప్రాథమిక హక్కులూ వాటి షరతులపై జరిగిన విస్తృత చర్చ కోసం చూ. అలెగ్జాండ్రోవిచ్ పై పుస్తకం, పే.46–64, అధ్యాయం 3.*

**Poor Students Book - Free Cost Education**

ఆమోదించారు. కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే ఇందుకు అసమ్మతిని వ్యక్తం చేశారు.[99] హక్కుల విషయంలో ఇప్పటికే తగినన్ని పరిమితులు వున్నాయన్నదే ఆ విమర్శకుల వాదన. ఇందుకు సమాధానం చెబుతూ అంబేద్కర్ 'ఈ అధికరణం హక్కులను నిలిపివేయదనీ, కేవలం కొన్ని చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి అనుమతిని మాత్రమే ఇస్తుందనీ' అన్నారు.[1]

అత్యవసర పరిస్థితి అమలులో వున్నకాలంలోనే కాకుండా ఆతర్వాత మరో ఆరునెలలపాటు హెబియస్ కార్పస్‌తో సహా ప్రాథమిక హక్కుల పరిరక్షణ తరుణోపాయాల హక్కును నిలిపివేసేందుకు అనుమతించిన అధికరణం 280పై తీవ్రస్థాయిలో అభ్యంతరాలు వెల్లువెత్తడంతో చర్చ మొదలైన గంటలోపే అంబేద్కర్ ఆ చర్చను ఆపి ఈ అధికరణాన్ని మరింత లోతైన పరిశీలనకోసం ముసాయిదా కమిటీకి పంపుతున్నట్టు ప్రకటించారు. పదహారు రోజుల తర్వాత ఈ అధికరణాన్ని తిరిగి ప్రవేశపెట్టినప్పుడు ఆయా విమర్శలకు అనుగుణంగా అనేక మార్పులను చేశారు. కొత్త నిబంధనలో ప్రాథమిక హక్కుల పరిరక్షణ తరుణోపాయాల హక్కును యధేచ్ఛగా నిలిపివేసేందుకు అనుమతినివ్వలేదు. కానీ, అత్యవసర పరిస్థితి ప్రకటన పేరిట రాష్ట్రపతి జారీ చేసే ఉత్తర్వుల్లో ప్రత్యేకంగా పేర్కొనే ఏ హక్కు విషయంలోనైనా కోర్టును ఆశ్రయించే అవకాశాన్ని మాత్రమే నిలిపివేశారు. అంతేకాకుండా, ఆ ఉత్తర్వులు ప్రకటిత అత్యవసర పరిస్థితి కాలానికి లేదా స్వల్ప కాలానికి మాత్రమే వర్తిస్తాయనీ, వాటిని దేశంలో కొన్ని ప్రాంతాలలో లేదా యావద్దేశంలో అమలు జరుపవచ్చనీ, అలాగే ఈ అధికరణ కింద జారీ చేసే ప్రతీ రాష్ట్రపతి ఉత్తర్వులో 'వీలైనంత త్వరగా' పార్లమెంటు ముందుంచాలనీ పేర్కొన్నారు.[2] ఈ కొత్త పాఠానికి అంతకు ముందు దీనిని విమర్శించిన వారిలో కొంతమంది నుంచి మద్దతు లభించినట్టుంది.[3] కానీ ఎ.కె.అయ్యర్ ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్రపతి 'విధ్వంసపూరితం'గా వ్యవహరించరని ఎంత హామీ యిచ్చినా, అలాగే ఈ అధికరణానికి సరిసమానమైనది లేకపోయినా దీనికి మూలాలు తప్పకుండా వున్నాయనీ, అమెరికా కాంగ్రెస్‌కు హెబియస్ కార్పస్‌ను నిలిపివేసే అధికారం వుందనీ, అమెరికా అధ్యక్షుడికి తాత్కాలికంగా అలాంటి చర్య తీసుకునే అధికారం వుందనీ పేర్కొంటూ అంబేద్కర్ తదితరులు ఎంతగా వాదించినా

---

*99. ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 279. అత్యవసరపరిస్థితి కాలంలో చేసిన ఏదైనా చట్టం అధికరణం 19 (ముసాయిదా అధికరణం13)లోని స్వేచ్ఛలకు ప్రతికూలంగా వుంటే అది అత్యవసరపరిస్థితి ముగిసిన తరువాత చెల్లదని ఈ మార్పు (చూ.రాజ్యాంగంలోని అధికరణం 358) స్పష్టం చేస్తోంది.*

*1. సి.ఎ.డి.IX, 5, 180–6, ప్రత్యేకంగా 185.*

*2. రాజ్యాంగంలోని అధికరణం 359.*

*3. ఈ నిబంధనపై చర్చ కోసం చూ. సిఎడి IX, 5, 186–96, సిఎడి 9, 14, 523–4. తుది ప్రతి నిమిత్తం చూ. ప్రత్యేకించి హెచ్.ఎన్.కుంజ్రు (సిఎడి IX, 5, 192–93)*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో అందరి మద్దతు దీనికి లభించలేదు.[4] ఈ నిబంధన పట్ల పదిహేను సంవత్సరాల తరువాత కూడా వారు తమ అయిష్టతనూ, భయాన్నీ వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ అధికరణం ద్వారా ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేసిందనేందుకు ఆధారాలు లేవు.

## రాజ్యాంగ నిర్ణయ సభ - ఆదేశిక సూత్రాలు

ఆదేశిక సూత్రాలు భారత సామాజిక విప్లవానికి ఏనాటినుంచో లక్ష్యాలుగా వుంటూ వస్తున్న సామ్యవాద ధర్మ సూత్రాలను ఆవిష్కరించాయి. రాజ్యాంగ నిర్ణయ సభలో వీటిని వ్యతిరేకించిన వారు దాదాపు ఎవరూ లేరనే చెప్పాలి. లక్ష్యాల తీర్మానానికి కొనసాగింపుగా రూపుదిద్దుకున్న ఆదేశిక సూత్రాలకు సర్వత్రా విశేషమైన మద్దతు లభించింది. చెదురుమదురుగా ఏమైనా విమర్శలు వచ్చాయంటే అవి కేవలం ఆదేశిక సూత్రాలలోని నిబంధనలను పటిష్టంగా అమలుపరిచేందుకుగాను వాటికి న్యాయస్థానాల్లో విచారణా యోగ్యతను కల్పించాలని భావించే వారి నుంచి మాత్రమే. అదేవిధంగా కేవలం ఆదేశిక సూత్రాల పరిధిలో ప్రత్యేకించి ఒకటి రెండు నిబంధనల విషయంలో కొందరు సభ్యులు వాదించుకున్నారు. 'ఆదేశిక సూత్రాలు ఒక భావోద్వేగాల చెత్తబుట్ట వంటివి. ఏ సభ్యుడైనా తన ఆశల గుర్రం ఎక్కి విహరించేందుకు వీలుగా ఇది ఒదిగిపోతుంది' అన్న టి.టి.కృష్ణమాచారి ఆకర్షణీయమైన అభివర్ణనకు ఎవరి మద్దతూ లభించలేదు.[5]

ఆదేశిక సూత్రాల మూలాలు 1931 కరాచీ తీర్మానంలో కనిపిస్తాయి. ఇంకా అంతకంటే ముందు భారతదేశంలో 1920ల చివరలో వెల్లువెత్తిన సామ్యావాద, జాతీయవాద భావోద్వేగాలలో కనిపిస్తాయి. ప్రజల బాగోగుల బాధ్యత రాజ్యందే అనే భావజాలం భారత దేశ చరిత్రలో తరతరాలుగా వుంది. చిన్నపాటి రాజు మొదలుకుని, మొఘల్ చక్రవర్తి లేదా బ్రిటిష్ సామ్రాజ్యం వరకూ ఏ హయాంలోనైనా ప్రజల సంక్షేమం బాధ్యత ప్రభుత్వానిదే. సాధారణంగా ప్రభుత్వం చేయని పని లేదా చేసేవిధంగా చూడనిపని ఇక ఎప్పటికీ జరగనట్టే. మామూలుగా చెప్పాలంటే ప్రజలు మంచికీ చెడుకీ ప్రభుత్వంవైపే వేలెత్తి చూపుతారు. ఈ సాంప్రదాయానికి అనుగుణంగానే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సామాజిక విప్లవానికి ప్రేరణ నివ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే వుందని భావించారు.

ఈవిధమైన ప్రక్రియకు సంబంధించిన సమకాలీన ఉదాహరణలు ఎన్నో వున్నాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు, ప్రత్యేకించి చిన్న బృందమైన ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి అమెరికాలో సమాఖ్య, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సామాజిక, ఆర్థిక జీవన

---

*4. సిఎడి IX, 14, 549. ఈ నిబంధనపై చర్చ కోసం చూ. అలెగ్జాండ్రోవిచ్ కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే.29-30.*

*5. సిఎడి VII, 12, 583. ఈ ఉపన్యాసమిచ్చిన సుమారు రెండ్నెళ్ల తరువాత కృష్ణమాచారి డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులయ్యారు. ముసాయిదా నిబంధనలపై ఆయన చేసిన విమర్శల్లోని పదును తగ్గిపోయింది.*

Poor Students Book - Free Cost Education

అభివృద్ధికిపాటుపడటమనేది రాజ్యాంగపరమైన అంశంగా వుందన్న విషయం తెలుసు. ఐరోపా రాజ్యాంగాలు, ప్రత్యేకించి మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఏర్పడ్డ జర్మనీ, తూర్పు ఐరోపా దేశాల రాజ్యాంగాల గురించిన అవగాహన వల్ల 'పౌరుల సామాజిక సంక్షేమం, భద్రత కొరకు; దేశ పారిశ్రామిక ప్రగతి కొరకు కృషి చేయడం ప్రభుత్వ ముఖ్య విధుల్లో ఒకటి' అని నూతన రాజ్యాంగాలు ప్రత్యేకంగా పేర్కొంటున్న వైనం వారికి తెలుసు.[6]

ఐరిష్ జాతీయోద్యమంతో[7] కాంగ్రెస్ పార్టీకి చిరకాలంగా వున్న స్నేహసంబంధాల వల్ల ఐరిష్ ఆదేశిక సూత్రాలలో కనిపించే రాజ్యాంగపరమైన సామ్యవాద భావనలు రాజ్యాంగ నిర్ణయ సభలోని అత్యధిక సభ్యులను విశేషంగా ఆకర్షించాయి. ఐరోపా తరహా లౌకిక సామ్యవాద ఆదర్శం కూడా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ సభ్యులను విపరీతంగా ఆకట్టుకుంది. వారి సంఖ్య స్వల్పమే అయినప్పటికీ సభలో వారి ప్రభావం అపరిమితమైనది. హిందూమత దృక్పథం, గాంధేయవాదం సభలో కొనసాగినప్పటికీ, అది ఏ దశలోనూ ఆదేశిక సూత్రాలలోని సామ్యవాద అంశంతో దాదాపు కాల్పనిక గతంలోంచి రూపుదిద్దుకున్న మతపరమైన నైతికవిలువలను జోడించేందుకు ప్రయత్నించలేదు. నెహ్రూ మరికొందరు ఇతర సభ్యులు అప్పుడప్పుడు ప్రాచీన భారతదేశ సామ్యవాద మూలాల గురించి ప్రస్తావించారు. అయితే, సామ్యవాద రూపాన్ని వివరించేందుకే తప్ప చారిత్రక నిర్ధారణకోసం వారు వాటిని పేర్కొనలేదు.[8]

హక్కుల సబ్ కమిటీలో ఆదేశిక సూత్రాల రూపకల్పనకు విస్తృతమైన ఆమోదం లభించింది. అటు ధర్మసూత్రాల పరంగానూ, వాటి పనితీరు ప్రశ్నార్థకం అనుకున్నప్పుడు ఇటు వాటి వెనకున్న భావోద్వేగాల పరంగానూ ఆ మద్దతు పటిష్టంగా వుంది. బి.ఎన్.రావు, అయ్యర్‌లు ఆతర్వాత అంబేద్కర్, కె.టి.షాలు వాటిని గట్టిగా సమర్థించారు. వారి సలహాలు ఉదారవాద దృక్పథాన్ని అందించాయి. ఆ నలుగురిలో బి.ఎన్.రావు అత్యంత ప్రభావశీలురు. ఆయన సప్రూ, అయ్యర్‌ల మాదిరిగా, మరెందరో బ్రిటిష్ శిక్షణ పొందిన లాయర్ల మాదిరిగా కాకుండా ప్రాథమిక హక్కులను స్పష్టమైన సందేహదృక్పథంతో

---

6. *ఎగ్నెస్ హెడ్‌లామ్-మోర్లే, ది న్యూ డెమాక్రటిక్ కాన్‌స్టిట్యూషన్స్ ఆఫ్ యూరోప్, పే. 264.*
7. *ఐరిష్‌కూ, కాంగ్రెస్‌కూ మధ్య పందొమ్మిదో శతాబ్దం నుంచీ సంబంధాలున్నాయి. ప్రాథమిక హక్కుల అంశాన్ని చర్చించేటప్పుడు నెహ్రూ రిపోర్ట్ రచయితలు ఐర్లాండ్ గురించి మాట్లాడుతూ భారతదేశంలోని పరిస్థితులకు అతి దగ్గరగా వున్న ఏకైక దేశం ఐర్లండే అన్నారు. ఐరిష్ వారికీ, భారతీయులకూ ప్రథమ ప్రాధాన్యతాంశం ఇన్నాళ్లుగా 'తమకు నిరాకరిస్తూ వచ్చిన ప్రాథమిక హక్కులను సాధించుకోవడం' అని నెహ్రూ రిపోర్ట్‌లో పేర్కొన్నారు. చూ. నెహ్రూ రిపోర్ట్, పే. 89.*
8. *భారతీయ సామ్యవాద మూలాలు హిందూ పునాదిలో వున్నాయని భావించే వ్యక్తులు భారతదేశంలో అనేకమంది వున్నారు. ఈ అంశంపై వచ్చిన పుస్తకాల్లో రెండు పుస్తకాలు: ఎ.ఆర్.దేశాయ్, సోషల్ బాక్‌గ్రౌండ్ ఆఫ్ ఇండియన్ నేషనలిజమ్. రెండోది ఇటీవలే వచ్చింది: సంపూర్ణానంద్, ఇండియన్ సోషలిజమ్.*

Poor Students Book - Free Cost Education

పరిశీలించారు. ప్రతికూల హక్కులను నిర్వచించడంలో వున్న ఇబ్బందిని, ఆతర్వాత వాటిని సమర్థవంతంగా పరిరక్షించాల్సిరావడంవల్ల 'వివాదాస్పద స్థితి'ని తప్పించుకున్నారు.[9] 'సానుకూల హక్కులను సంబంధిత అధికార్లకు కేవలం నైతిక ధర్మసూత్రాలుగా నిర్దేశించడాన్ని, సాధారణ కోర్టుల్లో వాటిని విచారణాయోగ్యత లేకుండా చేయడాన్ని' ...[10] ఆయన ఎంచుకున్నారు. ఈ నమ్మకం వల్లనే ఆయన తన 'కాన్‌స్టిట్యూషనల్ ప్రిసీడెంట్స్'లో కోర్టుల్లో విచారణా యోగ్యత వున్న హక్కులనూ, లేని హక్కులనూ వేరు చేసి చూపే ఐరిష్ ఉదాహరణను ఆదర్శంగా తీసుకున్నారు. కోర్టుల్లో విచారణా యోగ్యత వున్న హక్కుల కంటే నైతిక ధర్మసూత్రాలపైనే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించారు. ఆదేశిక సూత్రాలను రూపొందించేటప్పుడు ఆయన పేర్కొన్న పూర్వోదాహరణలు మొత్తం పన్నెండు నిబంధనల్లో కనీసం ఐదు నిబంధనలకు, ఆదేశిక సూత్రాల పీఠికకు కావలసిన ముడిసరుకును సభ్యులకు అందించాయి.[11]

ఆతదనంతరం బి.ఎన్.రావు ఆదేశిక సూత్రాలను బాహాటంగా సమర్థించారు. 1948 ఆగస్టులో ది హిందూలో రాస్తూ "...అనేక ఆధునిక రాజ్యాంగాలలో ఈ రకమైన నైతిక ధర్మసూత్రాలు వున్నాయి. వాటికి జనాన్ని చైతన్య పరిచే విలువ వుంటుందనడాన్ని కాదనలేం" అన్నారు.[12] ఆయన ఆదేశిక సూత్రాలను నైతిక ధర్మ సూత్రాలకంటే ఉన్నతమైనవిగా పేర్కొన్నారు. ఒకోసారి దేశ ప్రామాణిక ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే తన ప్రాథమిక బాధ్యతను నిర్వహించడంలో భాగంగా రాజ్యం వ్యక్తిగత హక్కులలో జోక్యం చేసుకోవలసి వస్తుంది అని విశ్వసించారు. కానీ, ప్రాథమిక హక్కులకు న్యాయస్థానాల రక్షణ వుండి, ఆదేశిక సూత్రాలకు లేకపోవడం వల్ల ప్రజా సంక్షేమాన్ని వ్యక్తిగత హక్కులు వెనక్కి నెట్టివేస్తాయి. అందువల్ల ఈ అంశాన్ని చాలా జాగ్రత్తగా పరిణనలోకి తీసుకోవాలని పేర్కొంటూ "రాజ్యం తన విధి నిర్వహణలో భాగంగా పార్ట్ 3 లోని అధ్యాయం 3 కింద (ఆదేశిక సూత్రాల ప్రకారం) తీసుకొచ్చే ఏ చట్టమూ, ఏ చర్యా కేవలం అధ్యాయం 2లోని (ప్రాథమిక హక్కుల) నిబంధనలకు విరుద్ధంగా వుందన్న కారణంగా చెల్లదని రాజ్యాంగం ఎక్కడా స్పష్టంగా చెప్పలేదు' అన్నారు.[13]

---

*9. బి.ఎన్.రావు, కాన్‌స్టిట్యూషనల్ ప్రిసీడెంట్స్, థర్డ్ సిరీస్, పే. 22.*

*10. పై పుస్తకంలోనే పే. 11. చూ. పే. 10–24. దీనికి సంబంధించిన అత్యధిక భాగం బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, అధ్యాయం 13లో వుంది.*

*11. పై పుస్తకంలోని పే. 21–22లను ఆదేశిక సూత్రాలలోని అంశంతో పోల్చి చూడండి. ఈ ఆదేశిక సూత్రాలు మొదట 1947 ఆగస్టులో రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించబడ్డాయి; సప్లమెంటరీ రిపోర్ట్ ఆఫ్ ది అడ్వైజరీ కమిటీ ఆన్ ఫండమెంటల్ రైట్స్, రిపోర్ట్స్, సెకండ్ సిరీస్, పే 48–49. తన కాన్‌స్టిట్యూషనల్ ప్రిసీడెంట్స్ థర్డ్ సిరీస్‌లో బి.ఎన్.రావు ఇందులోని కొన్ని నిబంధనల మూలాలను స్పష్టంగా పేర్కొన్నారు; చూ. పే. 21–23.*

*12. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పునర్ముద్రణ, పే 364–5.*

*13. బి.ఎన్.రావు, నోట్స్ ఆన్ సర్టెన్ క్లాజెస్, (7 అక్టోబర్ 1947 నాటి ఆయన ముసాయిదా రాజ్యాంగంనుంచి); శివరావు, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, వాల్యూమ్ II.*

Poor Students Book - Free Cost Education

ఈ విషయంలో మున్షీ, అంబేద్కర్, షాలు బి.ఎన్.రావు కంటే మరింత ముందుకెళ్లి వుంటారు. ఆదేశిక సూత్రాలను, లేదా ఒక నిర్దిష్ట సామాజిక కార్యక్రమాన్ని కోర్టుల్లో విచారణా యోగ్యమైనవిగా చేసివుంటారు. కేవల నైతిక ధర్మసూత్రాల వల్ల లాభంలేదని వారు భావించివుంటారు. కానీ చిట్టచివరకు అసలు ఏమీ లేనిదానికంటే సగం రొట్టె ముక్క వున్నా మంచిదే కదా అని వారు ఆదేశికసూత్రాలకు మద్దతు తెలిపారు. మున్షీ తన ముసాయిదా హక్కుల జాబితాలో 'కార్మికుల హక్కులను', 'సామాజిక హక్కులను' చేర్చారు. వాటిలో స్త్రీల, పిల్లల రక్షణకు సబంధించిన నిబంధనలు, ఉపాధికీ, మంచి వేతనాలకూ, మంచి ప్రామాణిక జీవనానికీ హామీ వంటివి వున్నాయి. ఆ జాబితాను సభ సచివాలయానికి అందజేస్తూ రాసిన లేఖలో 'సామ్యవాద మేధావులకూ, కొన్ని ప్రాంతాలలోని భూస్వామ్య విధానానికీ మధ్య ఆలోచనావిధానంలో వున్న తేడా కారణంగా భారతదేశంలో ప్రత్యేక సామాజిక సమస్యలు వున్నాయని' పేర్కొన్నారు.[14] ఆతరువాత ఆయన ఆదేశిక సూత్రాలను గట్టిగా సమర్థించారు. ఏకపక్ష చట్టాలకు నిరసన తెలిపేందుకైనా సరే కోర్టుల్లో విచారణా యోగ్యం కాని హక్కులను కూడా ప్రకటించాలి. సిద్ధాంతానికి ప్రతిరూపాలైన అవి ప్రజాభిప్రాయాన్ని కూడగడతాయి" అన్నారు.[15]

రాజ్యాంగ నిర్ణయ సభకు అంబేద్కర్ ఒక సుదీర్ఘమైన (వ్యామోహంతో కూర్చిన సవివరమైన అనికూడా అనొచ్చు) ప్రాథమిక హక్కుల జాబితాను సమర్పించారు. అందులో అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేకించి షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన న్యాయమైన హక్కులు, నిబంధనలు, పదేళ్లలో అమలులోకి వచ్చే ఒక సామాజిక పథకం వున్నాయి. ఆ పథకంలో అనేక ఇతర అంశాలతో పాటు అన్ని ప్రధాన పరిశ్రమలు ప్రభుత్వం చేతుల్లోనే వుండాలి, వాటిని ప్రభుత్వమే నిర్వహించాలి, మొత్తం భూమినంతా జాతీయం చేయాలి, గ్రామీణులు సమిష్టి ప్లాట్లను ఏర్పాటు చేసుకునేట్టు చేసి వ్యవసాయాన్ని రాష్ట్ర పరిశ్రమగా నిర్వహించాలి, బీమాపై ప్రభుత్వ గుత్తాధిపత్యం వుండాలి, అమెరికాలో సామాజిక భద్రత (సోషల్ సెక్యూరిటీ)[16] మాదిరిగా ప్రతి వయోజన భారతీయుడికి జీవిత భీమా వుండాలి వంటి అంశాలున్నాయి. అయితే ఆయన ప్రతిపాదించిన సామాజిక పథకాన్ని,

---

*14. మున్షీ 15 మార్చి 1947న అసెంబ్లీ కార్యదర్శి హెచ్.వి.ఆర్.అయ్యెంగార్‌కు రాసిన లేఖ; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/43/కామ్/47. 15 మార్చి 1947 నాటి హక్కుల జాబితా.*

*15. మున్షీ, నోట్స్ ఆన్ ఎ కాన్‌స్టిట్యూషన్, తేదీ లేదు. 1947లో రాసివుంటారు, మున్షీ పత్రాలు.*

*16. అంబేద్కర్, స్టేట్స్ అండ్ మైనారిటీస్, సెక్షన్ 2, క్లాజ్ 4. ఇక్కడ అంబేద్కర్ భావాలు చాలావరకు టి. హెచ్.గ్రీన్ భావాలను పోలివున్నట్టనిపిస్తాయి. స్వేచ్ఛకూ ఆర్థిక వ్యవస్థ రూపురేఖలకు మధ్య సంబంధం వుంది కాబట్టి తన ముసాయిదా నిబంధనలు ప్రాథమిక హక్కుల పరిధిని మించి వెళ్లలేవని అంబేద్కర్ భావించారు. చాలామంది బతికి బట్టకట్టాలంటే తమ ప్రాథమిక హక్కులను త్యాగం చేయాల్సి వుంటుంది అన్నారాయన. 'మరోవిధంగా చెప్పాలంటే ప్రభుత్వ అధీనంలో వుండే స్వేచ్ఛ ప్రైవేటు యజమాని నియంతృత్వానికి మరోపేరు మాత్రమే.' చూ. ఇదే పుస్తకం, ఎక్స్‌ప్లనేటరీ నోట్, పే. 31–32.*

Poor Students Book - Free Cost Education

వివిధ నియమాలను రాజ్యాంగంలో పొందుపరచలేమంటూ, వాటిని చట్టాలకే వదిలివేయాలంటూ[17] రాజ్యాంగ నిర్ణయ సభ పలుసందర్భాల్లో తిరస్కరించింది. ఈ స్థితిలోనే అంబేద్కర్ ఆదేశిక సూత్రాలకు మద్దతును తెలియజేశారు. 'అధికారంలో వున్న పార్టీ ఎన్నికల సమయంలో ఈ ఆదేశిక సూత్రాల విషయంలో తప్పనిసరిగా ప్రజలకు జవాబు చెప్పుకోవాల్సి వుంటుంది' అని ఆయన అన్నారు.[18]

లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్‌లో పట్టభద్రుడూ, ఒకప్పటి గ్రేస్ ఇన్ సభ్యుడూ, 1914 నుంచి బొంబే న్యాయవాదీ అయిన కె.టి.షా రాజ్యాంగ నిర్ణయ సభలో బహుశ అందరికంటే ఎక్కువ స్థాయిలో సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రస్తావించారు. పై అంశాలపై ఆయన అంబేద్కర్‌కు మద్దతు పలికారు. ఆదేశిక సూత్రాలన్నింటికీ నిర్దిష్ట కాలపరిమితిలోపల కోర్టులో విచారణ యోగ్యత కల్పించాలన్నది ఆయన భావన. అలా చేయకపోతే ఆదేశిక సూత్రాలు కేవలం భగవదాశీస్సులుగా, సామాజిక విప్లవానికి ఒక బాహ్యాలంకరణగా వుంటాయనేది ఆయన నమ్మకం.[19] రాజ్యాంగ నిర్ణయ సభలో కె.టి.షా అనేకసార్లు అన్ని సహజ వనరులను, ప్రధానమైన పరిశ్రమలను, ఆర్థిక వ్యవస్థలోని కీలకమైన అంశాలను ప్రభుత్వ ఆస్తిగా పరిగణించాలన్నది తన అభిప్రాయంగా పేర్కొన్నారు.

అల్లాడి కృష్ణస్వామి అయ్యర్‌కు ఆదేశిక సూత్రాల మీద అనేక అనుమానాలుండేవి. హక్కుల సబ్ కమిటీకి సమర్పించిన ఒక నోట్‌లో ఆయన సమాఖ్య రాజ్యాంగంలో ఇలాంటి ధర్మసూత్రాల ప్రభావం పట్ల సందేహం వ్యక్తం చేశారు. అయినప్పటికీ వాటిని రాజ్యాంగంలో పొందుపరచడాన్ని సమర్థించారు.[20] దేశ విభజన జరగడం వల్ల, బలమైన కేంద్రీకృత సమాఖ్య రాజ్యాంగం ఏర్పడటం వల్ల ఆయన అభిప్రాయంలో మార్పు వచ్చివుంటుంది. 1948 నవంబర్ నాటికి ముసాయిదా రాజ్యాంగంలో సామ్యవాదం లోపించడం పట్ల అసహనంతో వున్న రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులతో అంబేద్కర్ స్వేచ్ఛగా ఎన్నికైన ఏ సభ అయినా ఆదేశిక సూత్రాలను పట్టించుకోకపోవచ్చునడం అర్థంలేదని అవి ఇంకా ఇలాంటి ఆదేశాలను జారీ చేస్తాయని అన్నారు.[21]

---

*17. చూ. కృపలానీ, పటేల్, రాజ్యాంగ నిర్ణయ సభ స్టీరింగ్ కమిటీలతో జరిపిన ఉత్తరప్రత్యుత్తరాలు. దానితో పాటు 28 ఏప్రిల్ 1947 నాటి స్టీరింగ్ కమిటీ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2-ఎస్/48.*

*18. సిఏడి VII, 1, 41-42.*

*19. కె.టి.షా మినిట్, తేది 20 ఏప్రిల్ 1947. రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47. అలాగే ఆయన 10 ఏప్రిల్ 1947న సబ్ కమిటీకి రాసిన లేఖ కూడా; శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్ 2; షా అంబేద్కర్‌కు మద్దతు తెలియజేయడానికి సంబంధించి ఆయన 23 ఏప్రిల్ 1947న రాజేంద్రప్రసాద్‌కు రాసిన లేఖ చూడండి, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 2-ఎస్/48. రాజ్యాంగంలో ఒక ఆర్థిక మండిలిని ఏర్పాటుచేయాలన్న షా పథకం గురించి చూ. రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 88.*

*20. హక్కుల సబ్ కమిటీకి అయ్యర్ సమర్పించిన నోటు తేది 22 లేదా 25 మార్చి 1947; అయ్యర్ పత్రాలు.*

*21. సిఏడి, VII, 4, 336.*

Poor Students Book - Free Cost Education

హక్కుల సబ్ కమిటీ సభ్యులకు మొదట్లో బహుశా బి.ఎన్.రావు తదితరులకంటే ఎక్కువగా సానుకూల బాధ్యతలకూ ప్రతికూల స్వేచ్ఛలకూ మధ్య ఎలాంటి తేడా చూపించకూడదన్న అభిప్రాయమే వుండేది. అవి రెండూ ఎంతో కాలం నుంచీ జాతీయ ఆకాంక్షలో భాగంగా వుంటూ వస్తున్నాయి. వాటిని ఇప్పుడు ఎందుకు వేరుచేయాలి? అయితే, సభ్యులు ప్రతికూల హక్కులను రూపొందించినప్పుడు కొన్ని హక్కులు కోర్టులు అమలు చేస్తాయాలేదా అనేవిషంలో ఎక్కువ సందేహాలు వ్యక్తమయ్యాయి. దాంతో కోర్టులలో విచారణా యోగ్యతలేని హక్కులకోసం ఒక విభాగం గురించి చర్చించడం మొదలుపెట్టారు. ఉదాహరణకి ఉచిత ప్రాథమిక విద్య హక్కును మొదట కోర్టులో విచారణా యోగ్యమైన హక్కుల్లో చేర్చారు. ఆ తరువాత అందులోంచి తొలగించారు. చట్టంముందు సమానత్వ హక్కును ఆదేశిక సూత్రాల నుంచి తప్పించి కోర్టుల్లో విచారణా యోగ్యమైన హక్కుల జాబితాలో చేర్చారు.

1947 మార్చి 30న జరిగిన సమావేశంలో సబ్ కమిటీ సానుకూల హక్కులపై పూర్తిస్థాయిలో దృష్టిని సారించింది. బి.ఎన్.రావు ముసాయిదాను, ఆయన సేకరించిన పూర్వోదాహరణలను[22], ప్రత్యేకించి ఐరిష్ రాజ్యాంగాన్ని వినియోగించుకుని సభ్యులు సత్వరమే నిబంధనలను విజయవంతంగా రూపొందించారు. ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించాలి; పౌరులందరికీ ప్రభుత్వమే సరైన జీవన భద్రతను కల్పించాలి; ఉమ్మడి ప్రయోజనాలకోసం జాతీయ ఆర్థి వ్యవస్థను భౌతిక వనరులను ప్రభుత్వమే నియంత్రించాలి; సమాన పనికి సమాన వేతనం వంటి ఇతర అనేక నిబందనలను ప్రభుత్వం అమలు చేయాలని వాటిలో సూచించారు.[23] వివాహాలనేవి పరస్పర సమ్మతితో జరగాలనే క్లాజును కూడా ప్రవేశపెట్టారు. కానీ దానిని ఆతరువాత ఉపసంహరించుకున్నారు.[24]

ఆ మరుసటి రోజు సమావేశంలో సబ్ కమిటీ ప్రభుత్వానికి సాధారణ మార్గదర్శకత్వం కోసం ఒక పీఠికతో సహా ఏ కోర్టులోనూ విచారణా యోగ్యతకు వీలులేని ఆదేశిక సూత్రాలను ప్రవేశపెట్టాలని నిశ్చయించుకుంది. దాంతో ప్రాథమిక హక్కులతో వీటిని విడదీసినట్టయింది. బి.ఎన్.రావు ముసాయిదాను ఆధారంగా చేసుకుని ప్రభుత్వం ప్రజల పోషకాహార స్థాయిని, జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనీ, అంతర్జాతీయ శాంతికి, దేశాల మధ్య సత్సంబంధాలకీ కృషి చేయాలని సభ్యులు రకరకాల నిబంధనలను

---

*22. బి.ఎన్.రావు, ప్రిసీడెంట్స్, థర్డ్ సిరీస్, పే. 21–22. సభ్యులు కూడా మున్షీ ముసాయిదా ప్రాథమిక హక్కుల పైన, లౌటర్ పాఖ్ట్ రాసిన ఇంటర్నేషనల్ బిల్ ఆఫ్ రైట్స్ ఆఫ్ మాన్ పైన ఆధారపడి ముసాయిదా నిబంధనలను రూపొందించారు. చూ. సమావేశ మినిట్స్, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47.*

*23. ఆమోదించిన నిబంధనలు ఆ తరువాత సప్లమెంటరీ రిపోర్ట్ ఆన్ రైట్స్‌లో క్లాజులు 2–7గా పొందుపరచబడ్డాయి, రిపోర్ట్, సెకండ్ సిరీస్, పే.48, చూ. పై మీటింగ్ మినిట్స్.*

*24. ఒక నిబంధనను 1946 జపాన్ రాజ్యాంగం (ఆర్టికిల్ XXIV) నుంచి అరువుతెచ్చుకున్నారు. పైదానిలోనే.*

Poor Students Book - Free Cost Education

చేరుస్తూ పోయారు.[25] ఆ తరువాతి వారాల్లో వాటిలో అనేక మార్పులూ చేర్పులూ జరిగాయి. మొత్తం మీద ఆవిధంగా తొలిదశ ఆదేశిక సూత్రాల ముసాయిదా పూర్తయింది.

ఉమ్మడి పౌర స్మృతి నిబంధనలను రూపొందించడమనేది సబ్ కమిటీ చేసిన మొత్తం కృషిలో ఒక ఆసక్తికరమైన ఘట్టం. బ్రిటిష్ హయాంలో భారతదేశంలో 1947లో పర్సనల్ లాకు ఎంత భంగం వాటిల్లినా సివిల్, క్రిమినల్ ఏ కేసుల్లోనూ లౌకిక చట్టం ప్రజల జీవితాలలోకి చొరబడలేదు. అందుకే ఉమ్మడి పౌర స్మృతి అనగానే హిందూ, ముస్లిం, శిక్కు సాంప్రదాయవాదులంతా తీవ్ర ఆందోళతో ఉడికిపోయారు. ఆదేశిక సూత్రాలను కోర్టుల్లో విచారణా యోగ్యమైనవిగా చేయాలనుకుంటున్న రోజుల్లో ఒక సబ్ కమిటీ సమావేశంలో మినూ మసానీ 'ఉక్కిరి బిక్కిరి చేస్తున్న' ఈ అంశం నుంచి బయటపడేందుకు గాను ఉమ్మడి స్మృతిని ఏర్పాటుచేయడం ప్రభుత్వ బాధ్యతగా చేయాలని ప్రతిపాదించారు.[26] అది సబ్ కమిటీ పరిధిలో లేని విషయం అంటూ ఐదుగురిలో నలుగురు సభ్యులు ఆ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఓటు వేశారు.[27] అయితే రెండు రోజుల తర్వాత సభ్యులు ఆ నిబంధనను ఆమోదించారు. కాకపోతే కోర్టులో విచారణా యోగ్యంకాని హక్కుల విభాగాన్ని ఏర్పాటు చేసి అందులో ఆ క్లాజునుంచాలని తీర్మానించారు. హిందూ సాంప్రదాయికవాదులతో ఘర్షణను నివారించేందుకే అలాంటి నిర్ణయం తీసుకున్నారని పైకి అనిపించవచ్చు కానీ ప్రత్యేకించి నెహ్రూ దృష్టిలో సున్నితమైన సమస్య కావడం, ముస్లింల,శిక్కుల భయాందోళనల వల్లనే ఆ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిబంధనను ఆదేశిక సూత్రాలలో కాకుండా హక్కుల జాబితాలో చేరిస్తే కోర్టుల్లో విచారణా యోగ్యతతో అన్ని వర్గాల ప్రజలకూ సమంగా వర్తించివుండేది. ఆదేశిక సూత్రాల ప్రకారం ఒక వర్గంపై చర్య తీసుకోవడమనేది – కొన్ని సంవత్సరాల తరువాత హిందూ కోడ్ బిల్లు విషయంలో జరిగినట్టు – పార్లమెంట్ ఇష్టాన్ని బట్టి జరుగుతుంది. ముస్లింల భయాలను తొలగించేందుకే సబ్ కమిటీ ఈ క్లాజును కోర్టులో విచారణా యోగ్యమైన హక్కుల లో చేర్చలేదని మనకి 1947లో మినూ మసానీ, అమృత్ కౌర్, మెహతాలు సలహా సంఘం అధ్యక్షుడైన వల్లభ్‌భాయ్ పటేల్‌కు రాసిన లేఖను బట్టి స్పష్టంగా అర్థమవుతుంది. అంతకు ముందు మార్చి నెలలోనే అమృత్ కౌర్, మెహతాలు మసానీ చొరవకు తమ మద్దతును తెలియజేశారు. ఆ లేఖలో ఉమ్మడి పౌర స్మృతికోసం గతంలో చేసిన తమ ప్రయత్నాలు విఫలమైన విషయాన్ని ప్రస్తావిస్తూ ప్రస్తుతం మారిన పరిస్థితుల రీత్యా (అంటే కచ్చితంగా దేశ విభజన జరిగిన రీత్యా అనే), మరింత దేశవాళీ న్యాయాన్నీ, దేశ సమగ్రతనీ దృష్టిలో

---

*25. సప్లమెంటరీ రిపోర్ట్‌లో క్లాజులు 9, 10, 12.*

*26. మీటింగ్ మినిట్స్, 28 ఏప్రిల్ 1947; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47. సబ్ కమిటీ ముసాయిదా హక్కులకు మసానీ అసమ్మతి మినిట్‌ను కూడా చూడండి, తేదీ లేదు, పైదానిలోనే.*

*27. కోర్టుల్లో విచారణాయోగ్యమైన కోడ్‌కు అనుకూలంగా ఓటు వేసిన వారు: మసానీ, మెహతా, అమృత్ కౌర్, అంబేద్కర్; వ్యతిరేకంగా ఓటు వేసిన వారు: కృపలానీ, దౌలత్‌రామ్, షా, మున్షీ, అయ్యర్. చూ. మీటింగ్ మినిట్స్ 30 మార్చి 1947, పైదానిలోనే.*

Poor Students Book - Free Cost Education

పెట్టుకుని సలహా సంఘం ఈ అంశాన్ని జులై 28న జరుగబోయే సమావేశంలో తిరిగి పరిశీలించాలని కోరింది.[28] కానీ వారి ప్రయత్నాలు ఫలించలేదు. ఆ క్లాజు ఆదేశిక సూత్రాల్లో ఒకటిగానే ఉండిపోయింది.

ఆదేశిక సూత్రాల రూపకల్పన రెండో దశ కార్యక్రమం 1948 నవంబర్–డిసెంబర్ మాసాల్లో రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక మీద ముసాయిదా రాజ్యాంగంపై జరిగిన చర్చ సందర్భంగా మొదలయింది. అంతకుముందు 1947 ఆగస్ట్‌లో వల్లభ్ భాయ్ పటేల్ సలహా సంఘం అనుబంధ నివేదిక సమర్పించేసమయంలో చర్చ జరిగింది కానీ దానికంత ప్రాధాన్యత లేదు.[29]

ముసాయిదా ఆదేశిక సూత్రాలపై రాజ్యాంగ నిర్ణయ సభ ప్రతిస్పందన ప్రధానంగా రెండు రకాలుగా వ్యక్తమయింది. ఒకటి: ఆదేశిక సూత్రాలు సామ్యవాద రాజ్య స్థాపన దిశలో వెళ్లాల్సినంత లోతుగా వెళ్లలేదు. రెండు: కొన్ని వ్యవస్థలపట్లా, సూత్రాల పట్లా– ముఖ్యంగా గాంధీ బోధనలు కీర్తించిన అంశాల పట్లా అధిక ప్రాధాన్యతను కనబరిచి వుండాల్సింది. 1948 మార్చి నుంచి ముసాయిదా రాజ్యాంగంలో అనేక సవవరణలు రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయాన్ని ముంచెత్తడంతో ఈ రెండు రకాల ప్రతిస్పందనలు మరింత స్పష్టమయ్యాయి. 1948 నవంబర్ నాటికి ఆదేశిక సూత్రాలలో ఎన్నో సవరణలు చోటుచేసుకున్నాయి.[30]

వీటిలో అత్యధిక సవరణలు గ్రామీణ జీవితాన్ని, ఆర్థిక వ్యవస్థను, పంచాయితీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు దోహదం చేశాయని మనం ఇంతకు ముందే గమనించాం. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో కొందరు కుటీర పరిశ్రమలను ప్రభుత్వ బాధ్యతగా చేయాలనీ, గోవధను నిషేధించాలనీ, పశుపోషణా వ్యవసాయాభివృద్ధి ప్రభుత్వ విధుల్లో చేర్చాలనీ ప్రతిపాదించారు. అదే బృందానికి చెందిన మరికొందరు గాంధేయ కఠోర నైతికతావాదం స్ఫూర్తితో, సామాజికంగా భౌతికంగా అణగారిన పారిశ్రామిక కార్మికులను దృష్టిలో పెట్టుకుని హానికరమైన మత్తుపదార్థాలనూ మద్యపానీయాలనూ నిషేధించాలని కూడా సూచించారు.

గాంధీ కుటీర పరిశ్రమలను ప్రత్యేకించి నూలు వడకడాన్ని ఆర్థిక కారణాలతో కాకపోయినా నైతిక కారణాలతోనైనా స్వాతంత్ర్యోద్యమానికి కేంద్రబిందువును చేశారు. గాంధీకి రెండు ఆర్థిక లక్ష్యాలుండేవి. ఒకటి: గ్రామీణ పేదరికాన్ని నిర్మూలించడం. రెండు: తాము ద్వేషించే విదేశీ వస్త్రాలకు ప్రత్యామ్నాయ దుస్తులను సరఫరా చేయడం. రాజ్యాంగ నిర్ణయ సభలో చాలామంది కుటీర పరిశ్రమలకు ప్రభుత్వ చేయూత వుండాలని

---

*28. లేఖ తేది 25 జులై 1947; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/24/కామ్/47–III.*

*29. చూ. సిఎడి V, II, 333–75. ముసాయిదా రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలకు ఉపయోగించిన పదజాలం నిజానికి సప్లమెంటరీ రిపోర్ట్ లోనిదే.*

*30. ఈ సవరణల వివరాల కోసం చూ. అమెండ్‌మెంట్ బుక్ I, పే. 87–106.*

Poor Students Book - Free Cost Education

అభిప్రాయపడుతున్నట్టు అంబేద్కర్ కూడా అంగీకరించారు.[31] ఈ భావోద్వేగమే ఆయన డ్రాఫ్టింగ్ కమిటీ ప్రతినిధిగా ఆదేశిక సూత్రాలలో కుటీర పరిశ్రమలను ప్రోత్సహించే సవరణను ప్రవేశపెట్టేట్టు చేసింది.[32] రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఈ నిబంధనకు మద్దతు పలకడానికి స్పష్టమైన దృక్పథం కంటే భావోద్వేగమే ప్రధాన కారణమని, ఆచరణాత్మకత కంటే సదుద్దేశమే ఎక్కువని చెప్పవచ్చు. మంచికో చెడుకో గానీ 1950 తర్వాత కుటీరపరిశ్రమల కార్యక్రమానికి – ఆదేశిక సూత్రాలలో పేర్కొన్న వాటి కంటే సమాఖ్య నుంచీ, రాష్ట్ర ప్రభుత్వాల నుంచీ లభించిన మద్దతు చాలా తక్కువ. ఉదాహరణకు పంచాయితీల నిర్మాణం, వ్యవసాయాభివృద్ధి కార్యకమానికి కంటే కూడా చాలా తక్కువ.

వివిధ కారణాల వల్ల వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ సాంకేతిక పరిజ్ఞానం, గోవధ నిషేధం మొదలైన వాటిని ఆదేశిక సూత్రాలలో చేర్చారు. వ్యవసాయాభివృద్ధి ప్రాధాన్యత తెలిసిందే. కాగా పశువుల సంరక్షణ– ప్రత్యేకించి ఆవుల సంరక్షణ హిందూ భావనలోని ప్రాముఖ్యత రీత్యా చోటుచేసుకున్నాయి. గోసంరక్షణ అనే మతపరమైన అంశం ఎంతో కాలంగా రాజకీయాలపై ప్రభావం చూపుతూ వస్తోంది. భారతీయ ముస్లింలు ఆహారం కోసం, మతపరమైన కార్యక్రమాలకోసం ఆవులను వధిస్తుంటారు.[33] సహజంగానే హిందువులు దానిని వ్యతిరేకించారు. రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడడానికంటే అరవై ఏళ్ల ముందు నుంచీ గోసంరక్షణ సంఘాలు వున్నాయి. ప్రధాన రాజకీయ సమస్యకు మత విభేదాలే– అదీ నిజమైన విశ్వాసులవల్లా, అవకాశవాదుల వల్లా ఒకేరకంగా – కారణమవుతున్నాయి. బ్రిటిష్ హయాంలో చాలా మంది హిందూ మతోద్ధారకులు స్వాతంత్ర్యం రాగానే దేశంలో గోవధ ఆగిపోతుందని తమకు తామే భరోసా ఇచ్చుకున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభలో వున్న అలాంటి వాళ్లంతా గోవధ నిషేధానికి సమయం ఆసన్నమైందని భావించారు. దీనివల్లే కాంగ్రెస్ శాసనసభా పక్ష సమావేశంలో[34] ఎలాంటి వ్యతిరేకత లేకుండా ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలి అంటే ఎవరూ అభ్యంతరం చెప్పరు కానీ గోవధ నిషేధం మాత్రం చాలామందికి సబబైనదిగా అనిపించకపోవచ్చు. దానిని ఒప్పుకోలేదనేందుకు నెహ్రూయే మంచి ఉదాహరణ.[35] అయితే, హిందూ భావోద్వేగం తీవ్ర స్థాయిలో వుండింది. గోవధ నిషేధాన్ని

---

*31. సిఎడి VII, 2, 535.*

*32. చూ. రాజ్యాంగంలోని 43వ అధికరణం. అంబేద్కర్ ఆమోదించిన సవరణను ప్రతిపాదించినది ఐ.ఎ.ఆర్.చెట్టియార్. చూ. పైదానిలోనే, పే. 532.*

*33. నిజానికి ముస్లింల కంటే హిందువులే ఎక్కువ సంఖ్యలో పశువులను వధిస్తుంటారన్న వాస్తవాన్ని రాజ్యాంగ నిర్ణయ సభలో గోవధ నిషేధ మద్దతుదారుడైన ఠాకూర్ దాస్ భార్గవ ఒప్పుకున్నారు. చూ. సిఎడి VII, 12, 578–80.*

*34. సిఎడి VII, 12, 568.*

*35. చూ. నెహ్రూ 7 ఆగస్ట్ 1947న రాజేంద్రప్రసాద్‌కు రాసిన లేఖ; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్, ఇంపార్టెంట్ లెటర్స్, వివిధ ఫైళ్ల నుంచి.*

Poor Students Book - Free Cost Education

వ్యతిరేకించేవాళ్లు సైతం ఆ ఉద్వేగానికి తలొగ్గక తప్పలేదు. దానికి వ్యతిరేకంగా కఠినమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం లేదని వారు భావించారు. ఐరిష్ రాజ్యాంగంలోని వివిధ నిబంధనలు ఐర్లాండ్‌ను రోమన్ కాథలిక్ దేశంగా చాటుతున్నాయి. అదేవిధంగా అధికరణం 48 కూడా రాజ్యాంగ నిర్ణయ సభలో హిందూ భావోద్వేగాలు ప్రబలంగా వున్నట్టు చాటుతోంది.

మద్యపాన నిషేధం అనేది భిన్నమైన అంశం. గాంధీ బోధనలపై ఆధారపడిన హిందువులూ, ఖురాన్ నుంచి ప్రేరణ పొందే ముస్లింలూ ఇరుపక్షాలూ మద్యపాన వ్యసనాన్ని వ్యతిరేకించవచ్చు. పైగా భారతదేశ మధ్యతరగతి ప్రజలకు మద్యపానం సర్వసాధారణమైన విషయం ఏమీ కాదు. మద్యపాన నిషేధం గురించిన వాదనలు అసమంజసమైనవి కూడా కాదు. అనేక పారిశ్రామిక ప్రాంతాల్లో, (ఉదాహరణకు బీహార్, బెంగాల్ ఉక్కుఫాక్టరీల చుట్టుపక్కల), ప్రత్యేకించి మాల మాదిగ వాడల్లో నిరాశా నిస్పృహలతో, అర్థాకలితో కొట్టుమిట్టాడే కార్మికులు తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి మరీ మద్యపానంతో ఉపశమనం పొందుతుంటారు. మద్యపాన నిషేధాన్ని ప్రబోధించే వారికి సామాజిక కారణాలు, సిద్ధాంతపర కారణాలు రెండూ వున్నాయి. వారికి పదేళ్లుగా మద్యపాన నిషేధానికి అంకితమైన కాంగ్రెస్ పార్టీ మద్దతు వుంది.[36] అయితే ఈ సాంప్రదాయిక దృక్పథానికి రాజ్యాంగ నిర్ణయ సభలో ఎక్కువగా ఉదారవాదులనుంచి చుక్కెదురయింది. అమెరికా ఈ విషయంలో ఎదుర్కొన్న వినాశకరమైన అనుభవాన్ని వాళ్లు ఎత్తి చూపారు. ఇక ప్రాదేశిక ప్రభుత్వాల ప్రతినిధులకు మద్యపానం వల్ల ఎక్సైజ్ రూపంలో లభించే భారీస్థాయి ఆదాయం ఎంత ఉపయోగకరమో బాగా తెలుసు.[37] దాంతో రాజ్యాంగ నిర్ణయ సభ ఒక ముస్లిమూ, ఒక హిందువూ ప్రతిపాదించిన పునర్లిఖిత సవరణను ఆమోదించింది.[38] మద్యపాన నిషేధం, మత్తుపదార్థాల (ఉదాహరణకు మత్తుమందు) నిషేధం పరిపాలనా విధానానికి ఒక ప్రాథమిక ధర్మసూత్రంగా తయారైంది. ఇవాళ భారతదేశంలోని దాదాపు ప్రతి రాష్ట్రంలో మత్తుపానీయాల అమ్మకాలపై రకరకాల స్థాయిల్లో ప్రతిబంధకాలు కొనసాగుతున్నాయి.

ముసాయిదా ఆదేశిక సూత్రాలను రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టినప్పుడు ఎదురైన రెండో ముఖ్యమైన విమర్శ అవి సామ్యవాద సమాజాన్ని తగినంతగా

*36. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పడినప్పుడు పార్టీ అధిష్ఠానం మద్యపాన నిషేధాన్ని మూడ్రెళ్లలో అమలు చేయాలని, ఆదాయం ఎంత కోల్పోయినా లెక్కచేయవద్దనీ ఆదేశించింది. ఆర్ కూప్‌లాండ్, ది ఇండియన్ ప్రాబ్లమ్, వాల్యూమ్ II, పే.141.*

*37. 1936–37 ఆర్థిక సంవత్సరంలో మద్యపానంపై, మత్తుపదార్థాలపై ఎక్సైజ్ పన్ను మొత్తం ప్రావిన్షియల్ ఆదాయంలో సగటున 17 శాతం మేర లభించింది (బొంబాయిలో 26 శాతం, మద్రాస్‌లో 25 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 13 శాతం); మద్యపాన నిషేధాన్ని కఠినంగా అమలు చేయడం వల్ల ప్రభుత్వం దాదాపు 2 కోట్ల రోపాయల ఆదాయాన్ని కోల్పోయింది. చూ. పైపుస్తకం. అయినా సరే బొంబాయి ప్రధాన మంత్రి బి.జి.ఖేర్ శాసన సభలో మద్యపాన నిషేధాన్ని సమర్థించారు; సిఎడి VII, 12, 561.*

*38. కె.ఎస్.కరీముద్దీన్, యం.త్యాగి; చూ. సిఎడి VII, 9, 500, సిఎడి VII, 10,12.*

Poor Students Book - Free Cost Education

ప్రోత్సహించేవిధంగా లేవని. ఈ క్రమంలో ప్రతిపాదించిన అనేక డజన్లకొద్దీ సవరణల్లో వివిధ పరిశ్రమలను జాతీయం చేయాలని సూచించారు. వాటిలో సామ్యవాద వ్యవస్థ, సామ్యవాద ఆర్థిక వ్యవస్థ వంటి పదాలను విరివిగా వాడారు. ఒక సవరణ ప్రతిపాదనలో 'మునుముందు ఉత్పత్తిలో క్రమంగా లాభాలు అన్న లక్ష్యాన్ని పూర్తిగా తొలగించాలి' అని వుంది.[39] మరో ప్రతిపాదనలో వ్యవసాయ క్షేత్రాల్లో, కర్మాగారాల్లో పనిచేసే కార్మికులకు ప్రభుత్వ పరిపాలనా యంత్రాంగం మీద సమర్థవంతమైన నియంత్రణను కల్పించాలన్నారు.[40] ఇలాంటి సవరణ ప్రతిపాదనల్లో చాలా వాటిని రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించడమో లేక వాటిని ప్రతిపాదించిన వాళ్లే ఉపసంహరించుకోవడమో జరిగింది. మెజారిటీ సభ్యులు ప్రత్యేక పాలకవర్గం పక్షాన వుండటం వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక ముందుకు వచ్చిన అనుబంధ సవరణలు ఆమోదం పొందలేకపోయాయి. వాళ్లు ఆదేశిక సూత్రాలు మామూలుగానే వుండాలనీ, ఆర్థిక స్వాతంత్ర్యం అనే లక్ష్యాన్ని చేరుకునేందుకు వీలుగా వివిధ ఆలోచనా విధానాలున్న ప్రజలకు అవి తగిన చోటు కల్పించాలనీ భావించారు.[41]

---

*39. సవరణ 894, వి.డి.త్రిపాఠీ సమర్పణ, అమెండ్‌మెంట్ బుక్1, పే.92.*

*40. సవరణ 866, ఎ.ఆర్.శాస్త్రి, పైపుస్తకంలోనే, పే.90.*

*41. సిఏడి VII, 9, 494–5; అంబేద్కర్.*

Poor Students Book - Free Cost Education

# 4. ప్రాథమిక హక్కులు - 2

## సంఘ సంస్కరణ, దేశ భద్రత - తగిన చట్ట ప్రక్రియ

తగిన చట్ట ప్రక్రియకు అమెరికన్ రాజ్యాంగంలోని ఐదవ సవరణ ఒక మంచి ఉదాహరణ: 'ఏ వ్యక్తి జీవితానికీ, స్వేచ్ఛకూ లేదా ఆస్తికీ తగిన చట్ట ప్రక్రియతో ప్రమేయం లేకుండా భంగం కలిగించకూడదు; అదేవిధంగా న్యాయమైన నష్టపరిహారం చెల్లించకుండా ప్రజోపయోగం కోసం వ్యక్తిగత ఆస్తిని స్వాధీనం చేసుకోకూడదు.' 1787 (ఫ్రెంచి విప్లవం) తరువాత నుంచీ ఒక లిఖిత రాజ్యాంగం కావాలనుకునేవారు తప్పనిసరిగా జీవితం, స్వేచ్ఛ, ఆస్తి విషయంలో పౌరుల హక్కులేమిటో తేల్చాల్సిన... అలాగే సమాజ సంక్షేమం కోసం ఆ హక్కులకు స్వీయ లక్ష్యాల, అనుభవాల పరిధిలో ఏమేరకు, ఎలాంటి పరిమితులను విధించవచ్చో నిర్ణయించాల్సిన అనివార్యత ఏర్పడింది. ఇందులో భారతదేశానికి మినహాయింపేమీ లేదు. 'తగిన చట్ట ప్రక్రియ' సమస్యను భారత రాజ్యాంగ నిర్ణయ సభ ఎలా పరిష్కరించిందనేది విస్తృత అధ్యయనానికి ఎంతో అనువైన అంశం. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సమిష్టి సంక్షేమాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు గాను ఒక పక్క సంగ్రహ న్యాయ సూత్రాలకూ- న్యాయంగా, నిష్పక్షపాతంగా వుండాలన్న సుజనుల ఆకాంక్షకూ మధ్య వున్న ఘర్షణతో; అలాగే మరోపక్క సంఘ సంస్కరణకూ, దేశ భద్రతకూ (సంస్కరణకు ముందస్తుగా కావలసింది సుస్థిరత) సంబంధించిన తీవ్రమైన సమస్యలను పరిష్కరించాల్సిన అవసరంతో ఎలా వ్యవహరించారో ఆ అధ్యయనం విశదపరుస్తుంది.

మొదట్లో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో చాలామంది తగిన చట్ట ప్రక్రియను ఆషామాషీగా తీసుకున్నప్పటికీ రాజ్యాంగ రచన చేస్తున్నప్పుడు అనుభవక్రమంలో అది రెండు అత్యంత ముఖ్యమైన సమస్యలతో ముడిపడి వున్న విషయం బోధపడింది. అవి: ఒకటి ఆస్తి స్వాధీనం, దానికి నష్టపరిహారం చెల్లింపు; రెండు, ప్రివెంటివ్ డిటెన్షన్ అంటే ముందు జాగ్రత్త చర్యగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం. రాజ్యాంగంలో ఈ రెండు సమస్యలను పరిష్కరించేందుకు వాళ్లకి దాదాపు మూడేళ్ల సమయం పట్టింది.

ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ తగిన ప్రక్రియ అంశాన్ని చేపట్టినప్పుడు దీనికి సంబంధించిన క్లాజును సాంప్రదాయిక రూపంలో రాజ్యాగంలో చేర్చేందుకు గాను ఐదుగురు సభ్యులు అనుకూలంగా ఇద్దరు సభ్యులు ప్రతికూలంగా ఓటువేశారు. కాగా మరో ఇద్దరు సభ్యులు గైర్‌హాజరయ్యారు.[1] రెండ్రోజుల తర్వాత ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ సభ్యులు - 'స్వాధీనం చేసుకున్న ఆస్తికి లోగడ నిర్దేశించబడిన సూత్రాల ప్రకారం న్యాయమైన నష్టపరిహారం చెల్లించినట్టు'[2] చట్టం నిరాదరిస్తే తప్ప ప్రజాప్రయోజనం కోసం ఏ వ్యక్తిగత

1. *26 మార్చి 1947 నాటి సమావేశ వివరాలు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్1-ఎఫ్/47.*
2. *28 మార్చి 1947 నాటి సమావేశ వివరాలు; పైదానిలోనే.*

Poor Students Book - Free Cost Education

ఆస్తినీ స్వాధీనం చేసుకోకూడదు – అన్న తమ పాత నిర్ణయానికే కట్టుబడివుండాలని నిర్ణయించుకున్నారు. ఈ అంశం ఆ రూపంలోనే సలహా సంఘం ముందుకు వెళ్లింది.

1947 ఏప్రిల్ 21న సలహా సంఘం పూర్తిస్థాయిలో సమావేశమై తగిన ప్రక్రియ క్లాజును చేపట్టింది. ఆ సమావేశం ఎంత కీలకమైనదో సభ్యుల వైఖరిపై పడ్డ ప్రభావాన్నిబట్టి, వాళ్లు తీసుకున్న నిర్ణయాన్నిబట్టి తెలుస్తుంది.[3] పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ చర్చ ప్రారంభంలో 'తగిన ప్రక్రియ అంశాన్ని కేవలం విధానపరమైన దృష్టితో అర్థం చేసుకోవలసి వుంటుంది' అన్నారు. ఆ వెంటనే అయ్యర్ లేచి దానిని ఖండించారు. దాంతో పంత్ ఆగ్రహంగా పలు ప్రశ్నలు సంధించారు: 'ఒక శాసన సభ ఈ క్లాజు కింద ఒక వ్యక్తిని ఎలాంటి విచారణా లేకుండా ఆరునెలలపాటు నిర్బంధించే అధికారాన్ని కార్యనిర్వహణాధికారికి ఇవ్వవచ్చా?' అని అడిగారు. 'ఒక శాసన సభ ప్రజా ప్రయోజనం పేరిట మార్కెట్లో ముప్ఫై రెట్ల అద్దె విలువ వున్న ఆస్తిని కేవలం పదిరెట్ల అద్దెవిలువను చెల్లించి స్వాధీనం చేసుకునేవిధంగా చట్టాన్ని తయారుచేయవచ్చా? ఒక కిరాయిదారుని అతని అభీష్టంతో నిమిత్తంలేకుండా నివాసం నుంచి ఖాళీ చేయించవచ్చా?' ఈ ప్రశ్నలకు అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ సమాధానం చెప్పారు. ముందుగా ఆయన 'తగిన ప్రక్రియ లక్ష్యం చట్టసభలకు సంబంధించిన అధికారాలను పరిమితం చేయడమే' అన్నారు. ఈ క్లాజు ఆస్తి, కౌలుదారీ ఇతర చట్టానికి ముప్పు కలిగించవచ్చునీ, న్యాయమూర్తుల భావాలూ, భాష్యాల మీద ఇది ఎక్కువగా ఆధారపడుతుందనీ ఆయన గుర్తించారు. అయినప్పటికీ, ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కూడా ఈ క్లాజును అట్లాగే వుంచాలని నిర్ణయించింది.[4] 'నేను వ్యక్తిగతంగా ఈ క్లాజు కొనసాగాలనే భావిస్తున్నాను' అన్నారు అయ్యర్. 'నష్టపరిహారం చాలా తక్కువ కాబట్టి, కౌలుదార్లను కచ్చితంగా ఖాళీ చేయిస్తుందని చెప్పలేం కాబట్టి తన ఉద్దేశం ప్రకారం ఆస్తి స్వాధీనం తగిన ప్రక్రియ కిందకు రాదు' అని ఆయన పంత్‌తో అన్నారు. విచారణ లేకుండా నిర్బంధించడమనేది తగిన ప్రక్రియ కింద జరుగదని రాజగోపాలాచారి పంత్‌కు చెప్పారు.

'అంటే ఈ దేశ భవిష్యత్తు ప్రజా ప్రతినిధుల సమష్టి చైతన్యం మీద కాకుండా న్యాయ వ్యవస్థలోని కొందరు పెద్దల ఆదేశాలమీద ఆధారపడాలని మీరు చెప్తున్నట్టుగా వుంది' అన్నారు పంత్. 'మనం న్యాయమూర్తుల ఇష్టాయిష్టాలపై, కోర్టుల విభిన్న తీర్పులపై ఆధారపడలేం, తప్పుచేసిన వాళ్లని జైల్లో పెట్టకపోతే మతకల్లోలాలకు అంతమనేది వుండదు' అన్నారు. 'చట్టసభల విచక్షణపై ఆంక్షలు విధించడమంటే అరాచకానికి బాటలు వేయడమే' అని ఆయన వ్యాఖ్యానించారు.

---

*3. ఈ సమావేశం తాలూకు ఉదాహరణలన్నింటినీ శివరావు ప్రొసీడింగ్స్ నుంచి తీసుకోవడం జరిగింది. ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ వాల్యూమ్–2.*

*4. 25 మార్చి 1947 నాటి సబ్ కమిటీ సమావేశంలోనూ ఒక తేదీ లేని నోటులోనూ అయ్యర్ ఈ భావాలను వ్యక్తం చేశారు. ఆ నోటును బహుశా ఏప్రిల్ నెల మధ్యన రాసివుంటారు.; చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47.*

Poor Students Book - Free Cost Education

అంబేడ్కర్, మున్షీలు పంత్ అభిప్రాయంతో విభేదించారు. అంబేడ్కర్ మాట్లాడుతూ 'పంత్ ఉద్దేశం నాకు అర్థమైంది. కానీ, తను ప్రధానిగా వున్న యునైటెడ్ ప్రావిన్సులో ప్రతిపక్షనాయకుడిని ఎలాంటి విచారణా లేకుండా ఆర్నెళ్లపాటు జైల్లో బంధించడాన్ని ఆయన అంగీకరిస్తారనుకోను' అన్నారు. 'ఎవరినైనా అంత సులువుగా జైల్లో నిర్బంధించే సంపూర్ణాధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వాల్సిన అవసరం లేదు' అన్నారు అంబేడ్కర్. 'హెబియస్ కార్పస్‌తో సహా ప్రాథమిక హక్కులను అత్యవసర పరిస్థితి సమయంలో తాత్కాలికంగా నిలిపివేయవచ్చు. నిర్బంధానికి ఈ ప్రాతిపదికత సరిపోతుంది. ఆస్తి, కౌలుదారీ చట్టం విషయంలో తగిన ప్రక్రియ కౌలుదారీకి హానికలిగించకూడదు. అట్లాగే ప్రత్యేక షరతుతో ఆస్తి హక్కు చట్టాన్ని కోర్టు విచారణకు అతీతంగా వుంచవచ్చు' అని వివరించారు అంబేడ్కర్. మున్షీ పంత్‌కు సమాధానం చెబుతూ 'ప్రభుత్వ చర్యను అడ్డుకునేవిధంగా ఈ క్లాజులో నిర్బంధాన్ని నిషేధిస్తూ ఎలాంటి నిబంధనా చేర్చలేదనీ, అయితే తగిన ప్రక్రియ చట్టసభల విశృంఖలతని నిరోధించిందనీ, న్యాయమూర్తులు చట్టసభల స్థానాన్ని ఆక్రమిస్తారేమోనన్న భయాలు అప్రస్తుతం' అనీ అన్నారు.[5]

ఈ దశలో పణిక్కర్ కల్పించుకుంటూ 'హక్కులలో జీవితం, స్వేచ్ఛలకు సంబంధించిన హక్కులను ఆస్తిహక్కు నుంచి వేరు చేయాలి. కోర్టులు మన జీవితాన్నీ, స్వేచ్ఛనూ కాపాడాలి, నిర్బంధమనేది వుండకూడదు' అన్నారు. 'అయితే ఆస్తికి సంబంధించిన అంశం మాత్రం చట్టానికి లోబడి వుండేట్టు చేయాలి' అని సూచించారు.[6] అంతవరకూ పెద్దగా పట్టించుకోని వల్లభ్‌భాయ్ పటేల్ జోక్యంచేసుకుంటూ 'ఆస్తి విషయాన్ని విడిగా పరిష్కరిస్తే మంచిది' అన్నారు. ఆ తర్వాత కొద్ది నిమిషాలకే ఆయన ఆమేరకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. కమిటీ దానిని ఆమోదించింది. పంత్ 'నేను దీనిని ఒప్పుకోను... అడ్డుకోను (మౌనంగా వుండిపోతాను)' అనడం కొసమెరుపు. రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించిన కమిటీ మధ్యంతర నివేదికలో ఏ వ్యక్తి జీవితానికీ లేదా స్వేచ్ఛకూ తగిన చట్ట ప్రక్రియ ప్రమేయం లేకుండా భంగం కలిగించకూడదు అని చేర్చారు. కొద్ది రోజుల తర్వాత రాజ్యాంగ నిర్ణయ సభ కూడా ఎలాంటి చర్చ లేకుండానే ఈ నిబంధనను ఆమోదించింది.[7] ఆస్తికి సంబంధించిన ప్రస్తావనను వేరేచోట పొందుపరిచారు.

---

5. *తమ తమ ముసాయిదా హక్కుల జాబితాలో; మున్షీ, అంబేడ్కర్‌లు తమ జాబితాలో తగిన ప్రక్రియను జీవితం, స్వేచ్ఛ, ఆస్తి హక్కులకు ఒక రక్షణగా చేర్చారు. శివరావు, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్.*

6. *హక్కుల సబ్ కమిటీకి పణిక్కర్ ఇలా వివరించారు: 'న్యాయ వ్యవస్థ ఈ వ్యక్తిగత హక్కులకు గార్డియన్‌గా, వాటిని నిలబెట్టేదిగా, చాంపియన్‌గా వుండాలి (కాని) కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధ అధికారాలను హద్దుల్లోపెట్టే అధికారాన్ని – తీవ్రమైన అనివార్య పరిస్థితిలో, అదైనా వ్యక్తిగత స్వేచ్ఛలో రాజ్యం జోక్యం చేసుకుంటున్న సందర్భంలో తప్ప న్యాయవ్యవస్థకు ఇవ్వకూడదు.' హక్కుల సబ్ కమిటీ నివేదికకు అసమ్మతి మినిట్, తేది ఏప్రిల్ (మధ్య) 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47. పణిక్కర్ సబ్ కమిటీలో రాష్ట్రాల ప్రతినిధిగా వున్నారు. 1947 ఏప్రిల్ 14ననే కమిటీలో చేరారు.*

7. *సిఏడి III, 3, 468. ఈ దశలోని నిబంధన వివరాలకోసం చూ. ఇంటరీమ్ రిపోర్ట్, క్లాజు 9; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.25.*

Poor Students Book - Free Cost Education

కమిటీ తీసుకున్న నిర్ణయానికి భారత రాజ్యాంగపర పూర్వోదాహరణలతో సంబంధం ఏమీ లేదు. నెహ్రూ రిపోర్ట్‌లో గానీ, కరాచీ తీర్మానంలో గానీ తగిన ప్రక్రియ వంటి పదజాలాన్ని వాడలేదు. కాకపోతే అలాంటి ఇతర పదజాలాన్ని వాటిలో చూపించవచ్చు.[8] గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ 1935లో వ్యక్తిగత స్వేచ్ఛ గురించిన ప్రస్తావన లేదు కానీ న్యాయాధికారి ఆదేశాలతో తప్ప ఏ వ్యక్తి ఆస్తికీ భంగం కలిగించకూడదనీ; నష్టపరిహారం చెల్లించకుండా, నష్టపరిహార మొత్తాన్ని నిర్ధారించకుండా లేక ఏ సూత్రాల ప్రకారం నష్టపరిహారం చెల్లిస్తారో చెప్పకుండా ఏ చట్టసభా ఆస్తిని స్వాధీనం చేసుకునే ఆదేశాలు జారీచేయకూడదనీ వుంది.[9] 1946 వేసవిలో కాంగ్రెస్ నిపుణుల కమిటీ రూపొందించిన ముసాయిదా హక్కులలో కూడా తగిన ప్రక్రియ, వ్యక్తిగత స్వేచ్ఛల ప్రస్తావన లేదు. న్యాయశాస్త్రం నిర్ణయించిన నష్టపరిహారం చెల్లించకుండా ఏ ఆస్తినీ స్వాధీనం చేసుకునేందుకు వీలులేదని మాత్రమే వుంది.[10]

తగిన ప్రక్రియ అనే అంశాన్ని మొత్తంగా వదిలేయడం మంచిదని బి.ఎన్.రావు రాజ్యాంగ నిర్ణయ సభకూ, కమిటీలకూ సూచించారు. తన పూర్వోదాహరణల పరంపరలో ఆయన అమెరికా రాజ్యాంగంలోని ఐదవ, పద్నాల్గవ సవరణలు న్యాయ కార్య పద్ధతికి పరిమితి విధించేందుకే ఉద్దేశించబడ్డాయనీ, కానీ ఆతర్వాత వాటిని స్థిరమైన అంశాలకు కూడా వర్తింపజేశారనీ వివరించారు. ఆయన రాజ్యాంగ నిర్ణయ సభను ఇలా హెచ్చరించారు:

*'కోర్టులు తొలగించడానికి వీలులేని న్యాయ నిర్ణయాధికారులతో నిర్వహించబడుతుంటాయి. సామాజిక లేదా ఆర్థిక రంగాలలో ప్రజల అవసరాల పట్ల (చట్టసభలకు నిర్ణీత కాలవ్యవధి ప్రకారం ఎన్నికయ్యే) ప్రజా ప్రతినిధులు స్పందించినట్టు స్పందించవు. అందుకే అవి ఎప్పుడైనా, ఏ కేసు సందర్భాన్ని పురస్కరించుకునైనా అమలు చేయాల్సిన చట్టాన్ని కొట్టిపడేయగలవు (వీటో).'*[11]

ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ తన నివేదికలో తగిన ప్రక్రియ క్లాజును చేర్చి దానిని సలహా సంఘానికి సమర్పించినప్పుడు కూడా బి.ఎన్.రావు మళ్లీ ఇదేవిధంగా హెచ్చరించారు. గత యాభై ఏళ్లల్లో అమెరికా సుప్రీంకోర్టు ముందుకొచ్చిన కేసుల్లో నలభై

---

*8. నెహ్రూ రిపోర్టు, కరాచీ తీర్మానం రెండింటిలోనూ స్వేచ్ఛ, ఆస్తి అనేవి వ్యక్తికి సంబంధించినవి, న్యాయం ప్రకారం వాటిని కాపాడాలి' అనే ఒకేరకమైన పదజాలాన్ని వాడాయి. ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభలో చట్టం ప్రకారం వాటిని కాపాడాలి అనే మాట సహజ న్యాయానికి చెందింది కాబట్టి న్యాయ సమీక్షకు అది అనుమతిస్తుందన్నారు. చట్టం పేర్కొన్న విధానం ప్రకారం అనే మాట వాడితే అది ఆ న్యాయ సమీక్షను అడ్డుకునేదని ఎందుకంటే దానర్థం శాసన సభ నిర్మించిన చట్టం కాబట్టి. చూ.తరువాతి పేజీలు 105,113.*

*9. 1935 చట్టం, సెక్షన్ 299, ఇక ముందు దీనికి సంబంధించిన సూచికలు తరచూ వస్తుంటాయి.*

*10. చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 16-పి/45-6-7.*

*11. రావు, ప్రిసిడెంట్స్, థర్డ్ సిరీస్, ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ ఇన్ ది మేకింగ్, 1960, పే.17-18*

Poor Students Book - Free Cost Education

శాతం కేసులు తగిన ప్రక్రియనే కేంద్రంగా చేసుకున్నాయనీ, తగిన ప్రక్రియ అంటే కోర్టులు ఏం చెబితే అదేఅని అర్థమనీ అన్నారు. దానిని రాజ్యాంగంలో చేర్చడం వల్ల వ్యాజ్య వారసత్వానికీ, ఆస్తి చట్టాలకూ, రుణాల, వడ్డీవ్యాపారుల, కనీస వేతనాల చట్టాలకూ దారులు వేసినట్టవుతుందనీ'[12] కూడా అన్నారు. క్లాజులనేవి ఇతర చట్టాలకు హానికలిగించే శాసనాలనుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించినవని ఒప్పుకోవాల్సిందే, కానీ అవి ప్రయోజనకరమైన సామాజిక చట్టాలకు కూడా ఆటంకాలు కల్పించవచ్చని' అన్నారు.[13] కాబట్టి మధ్యేమార్గం అనుసరించడం ఉత్తమమని, ఇందుకు సామాజిక న్యాయ సూత్రాలతో క్రమబద్ధీకరించబడ్డ ఐరిష్ రాజ్యాంగంలోని విధానం సముచితమైనదని చెప్పారు.[14]

రాజ్యాంగ నిర్ణయ సభ ఆస్తి సమస్యను ఎలా పరిష్కరించిందో ఈ కింది ఉప శీర్షికలో పరిశీలిద్దాం. అలాగే 3వ ఉప శీర్షికలో ప్రజా జీవితానికీ, స్వేచ్ఛకూ తగిన ప్రక్రియ వర్తించే తీరుపై రాజ్యాంగ నిర్ణయ సభలో జరిగిన చర్చను పరిశీలిద్దాం.

## 1. తగిన ప్రక్రియ - ఆస్తి

వ్యక్తిగత ఆస్తికి తగిన ప్రక్రియ రక్షణను తీసేయాలని సలహా సంఘం నిర్ణయించడంతో న్యాయ వ్యవస్థకూ, సంగ్రహ న్యాయానికీ నష్టంకలిగించి చట్టసభ లాభపడింది. ఈ ధోరణి మనకు ఇంకా కొన్ని చోట్ల కనిపిస్తుంది. అడ్వైజరీ కమిటీ ఈ చర్య తీసుకున్న మరుసటి రోజున ఆస్తి చట్టన్ని న్యాయపరంగా సమీక్షించే కోర్టుల అధికారాన్ని మరింత పరిమితం చేసేందుకు పూనుకుంది.

1947 ఏప్రిల్ 22న తగిన నష్టపరిహారం చెల్లించిన తరువాతే ప్రజా ప్రయోజనం కోసం ఆస్తిని సేకరించాలన్న హక్కుల సబ్ కమిటీ ముసాయిదా సలహా సంఘం క్లాజును పరిశీలించింది. ఇందులో 'తగిన' అన్న పదం కచ్చితంగా న్యాయ సమీక్షకు అవకాశం కల్పిస్తుంది. సమావేశాన్ని ప్రారంభిస్తూ పంత్ 'ప్రజోపయోగం' అంటే కౌలుదారీ చట్టమా' అని ప్రశ్నించారు. దానికి అయ్యర్ కాదని సమాధానం చెప్పారు. ఆతర్వాత వల్లభ్ భాయ్ పటేల్ ఈ క్లాజుపై ఓటింగ్ జరిపించారు. క్లాజుకు అనుకూలంగా పద్దెనిమిది మంది

---

*12. తగిన ప్రక్రియ అంటే అయిష్టత వున్న రావు, ఆ తర్వాత అయ్యర్ ఆ శతాబ్దపు తొలి భాగంలో అమెరికా సుప్రీంకోర్టు నిర్ణయాల ఆసరా తీసుకునేందుకు ప్రయత్నించినట్టు కనిపిస్తుంది. అప్పుడు తగిన ప్రక్రియను ఉల్లంఘించారనే కారణంతో వేతనాలు, పనిగంటల చట్టం చెల్లదని అమెరికన్ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే 1930, 40లలో ఆ తీర్పులను తిప్పికొట్టిన విషయాలను వారు పరిశీలించకూడదనుకున్నారు. కేవలం నష్టపరిహారం, ఆస్తికి సంబంధించిన కేసుల్లో మాత్రమే వారు ఇటీవలి తీర్పులలోని అభిప్రాయాలు పేర్కొన్నారు. ఈ కేసుల్లో సేకరించిన ఆస్తికి చెల్లించిన నష్టపరిహారం తగినంతగా లేదని కోర్టు ప్రకటించింది.*

*13. రావు, ఎక్స్‌ప్లనేటరీ నోట్స్ ఆన్ క్లాజెస్, అనుబంధం 2, ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ రిపోర్ట్, ఏప్రిల్ 1947; ఇండియన్ కాన్‌స్టిట్యూషన్ ఇన్ ది మేకింగ్, 1960.*

*14. పైదానిలోనే, రావు 43 (2)వ అధికరణాన్ని 1937 ఐరిష్ కాన్‌స్టిట్యూషన్ తాలూకు 1, 2 నిబంధనలను ప్రస్తావించారు. .*

Poor Students Book - Free Cost Education

ఓటు చేశారు కనుక ఆ క్లాజును వుండనిస్తున్నట్టు ప్రకటించారు.[15] అంబేద్కర్ ఈ అంశం విషయంలో చాలా అప్రమత్తంగా వున్నారు. అసలు 'ప్రజోపయోగం' అంటే అర్థమేమిటని అడిగారు. పంత్ మాట్లాడుతూ 'ఉదాహరణకి ప్రభుత్వం జమీందారీ హక్కులను స్వాధీనం చేసుకుని తర్వాత వాటిని రద్దు చేయడం - లేదంటే కొత్త ఢిల్లీలోని అత్యంత వాణిజ్య ప్రాంతమైన కన్నాట్ ప్లేస్‌ని స్వాధీనం చేసుకుని అక్కడి భవనాలను తిరిగి అద్దెదార్లకు పంపిణీ చేయడమా? ఇందులో స్వాధీనం చేసుకోవడమనేది మొదటి దశ. అది ఈ క్లాజు కిందకు వస్తుందా? అని అడిగారు. అయ్యర్ కచ్చితంగా వస్తుందని చెప్పారు. అప్పుడు 'దాని అర్థం తను చెల్లించాల్సిన నష్టపరిహారాన్ని నిర్ధారించే స్వేచ్ఛ ప్రభుత్వానికి లేదనడమే అయితే తాను ఈ క్లాజును వ్యతిరేకిస్తున్నానని' పంత్ అన్నారు. స్వాధీనానికి సంబంధించిన అన్ని కేసులూ ఈ క్లాజు పరిధిలోకి వచ్చినట్టయితే నష్టపరిహారంలో సముచితమైన అన్న మాట కోర్టుల విచారణ పరిధిలోకి వెళ్తుంది. దాంతో ప్రభుత్వ పనితీరు స్తంభించిపోతుంది'అని రాజగోపాలాచారి అన్నారు.

'ఈ క్లాజులోని పదజాలం 1935 చట్టంలోని సెక్షన్ 299కి చాలా దగ్గరగా వుందనీ, ఆస్తి స్వాధీనం విషయంలో ఆ సెక్షన్ ఎప్పుడూ జోక్యం చేసుకోలేదనీ' అయ్యర్ చెప్పారు. 'ఇక్కడ నష్టపరిహారం అన్న మాటలోనే న్యాయమైన నష్టపరిహారం అన్న భావన ఇమిడి వుంది కాబట్టే ఆ పదాన్ని ఉపయోగించడం జరిగిందని' కూడా ఆయన వివరించారు. సెక్షన్ 299[16] లోని పదజాలం ప్రభావం ఉత్తరప్రదేశ్‌లోని పంత్ ప్రభుత్వ జమిందారీ రద్దు బిల్లు వంటి కార్యక్రమాలపై పడొచ్చని' అంబేద్కర్ అన్నారు. పణిక్కర్ మాట్లాడుతూ న్యాయమైన అన్న పదాన్ని తొలగిస్తే ఇక న్యాయ సమీక్షకు వీలుండదని సూచించారు. అసలు ఆస్తి స్వాధీనం అన్నది సామాజిక ప్రయోజనాలకోసమే గనక అయినట్టయితే నేను నష్టపరిహారం చెల్లింపు తప్పనిసరి అనికూడా చెప్పను అన్నారు. చర్చను ముగిస్తూ వల్లభ్‌భాయ్ పటేల్ 'న్యాయమైన అన్న పదాన్ని గనక అట్లాగే వుంచితే ప్రతి కేసూ ఫెడరల్ కోర్టుకు వెళ్తుందని అందరం భావిస్తున్నాం కాబట్టి ఆ పదాన్ని ఉపసంహరిస్తున్నటు' ప్రకటించారు.[17] అయినా అంతటితో ఈ సమస్య ఏమీ పరిష్కారమైపోలేదు. ఈ నిబంధన ముసాయిదాను పూర్తిచేయడానికి రాజ్యాంగ నిర్ణయ సభకు రెండు సంవత్సరాలకాలం పట్టింది.

---

*15. ఇక్కడ పేర్కొన్న ఉల్లఖనాలన్నీ 22 ఏప్రిల్ 1947 సమావేశ ప్రొసీడింగ్స్ నుంచి పేర్కొనడం జరిగింది, శివరావు, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ వాల్యూమ్-2.*

*16. చట్టబద్ధ అధికారం ద్వారా తప్ప ఎవరూ ఆస్తిని కోల్పోడానికి వీలులేదని సెక్షన్ 299 పేర్కొంది. ప్రావిన్సులలోని చట్టసభ అయినా, కొత్త ఢిల్లీలోని చట్టసభ అయినా సరే సేకరించే ఆస్తికి నష్టపరిహారం మొత్తాన్ని నిర్ణయించకుండా లేదా ఏ సూత్రాల ప్రకారం ఆ నష్టపరిహారం చెల్లిస్తారో చెప్పకుండా నిర్బంధంగా ఎలాంటి ఆస్తి స్వాధీనానికి అధికారమివ్వలేదు. అయితే ఈ సెక్షన్‌లో ఆస్తి రక్షణకు వీలు కల్పించేది క్లాజు 3. అది ఏం చెబుతుందంటే ఆస్తిని లేదా భూమి ఆదాయంపై వున్న హక్కులను స్వాధీనం చేసుకునే చట్టాన్ని గవర్నర్ జనరల్ లేదా ఆ ప్రావిన్సు గవర్నర్ ముందస్తు అనుమతి లేకుండా ఏ శాసన సభా రూపొందించకూడదు.*

*17. ప్రొసీడింగ్స్, ది ఫ్రేమింగ్ ఆఫ్ ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ వాల్యూమ్-2.*

Poor Students Book - Free Cost Education

కమిటీ చర్యలను రాజ్యాంగ నిర్ణయ సభ అభినందించింది. 'న్యాయమైన' నష్టపరిహారం అన్న పదం లేదన్న మిషతో కేవలం ఇద్దరు సభ్యులు మాత్రమే ఈ క్లాజును వ్యతిరేకించారు. మరికొందరు ప్రజాభిమానానికి ఆస్కారం లేని ఈ అంశానికి బహిరంగంగా మద్దతును తెలియజేయడం కంటే తమకు అంతర్గతంగా అసంతృప్తివున్నప్పటికీ మౌనంగా వుండిపోయారు.[18] స్వాధీనం చేసుకునే భూమిని దున్నుతున్న రైతుల రక్షణకు సానుకూలమైన చర్యలు తీసుకోవాలనీ, భూస్వామ్య, పెట్టుబడిదారీ విధానాలను నిషేధించాలనీ వక్తలు డిమాండ్ చేశారు. జప్తుకు గురైన జమీందారుకు ఏమైనా నష్టపరిహారం చెల్లించాల్సి వస్తే కేవలం వ్యవసాయ భూమికి మాత్రమే అదీ నామమాత్రంగా అంటే అతనికీ, అతని కుటుంబానికీ కొన్ని సంవత్సరాల పాటు పోషణకు సరిపడేంత మేరకే చెల్లించాలనీ వాదించారు.[19] జమీందార్ల పట్ల అంత తీవ్ర వ్యతిరేకత వుండటానికి వాళ్లు బ్రిటిష్ రాజ్యానికి తొత్తులుగా వ్యవహరించడం ఒక కారణమైతే (నిజానికి ఇందుకు కొంతమేరకు సమర్థనీయతవుంది)[20]; వాళ్లు ఏనాడూ భూమిని అభివృద్ధి పరిచేందుకు ప్రయత్నించకపోవడం, తరతరాలుగా కౌలుదార్లను పీక్కుతినడం మరొక కారణం. కొన్ని ప్రాంతల్లో జమీందారీ వ్యతిరేకతకు మతపరమైన కారణాలు కూడా వున్నాయి. ఉదాహరణకి బీహార్, యునైటెడ్ ప్రావిన్సులలోని కొన్ని ప్రదేశాలలో అనేకమంది హిందూ రైతులపై ముస్లింలు జమీందార్లుగా వున్నారు. ముఖ్యంగా ఆనాటి పరిస్థితుల్లో ఇది సులువుగా రాజకీయ చిచ్చు రేగేందుకు ఎంతో అనువైన పరిస్థితి.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ భూస్వాములకు శ్రద్ధాంజలి ఘటిస్తున్న పద్ధతిలో ప్రసంగం చేసి చర్చను ముగించారు. భూములనూ, మరెన్నో ఇతర ఆస్తులనూ స్వాధీనం చేసుకోవాల్సిన అవసరం వున్నప్పటికీ ఈ క్లాజు ప్రధానంగా జమీందార్లకు వ్యతిరేకంగా ఉద్దేశించింది కాదని ఆయన అన్నారు.[21] స్వాధీనం చేసుకున్న ఆస్తికి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందనీ, ఇతర్ల హక్కును నష్టపరిహారం చెల్లించకుండా స్వాధీనంచేసుకోవడమనేది వుండదనీ చెప్పారు. జమీందార్లు రాజ్యాంగ నిర్ణయ సభలో ఉపన్యాసాలద్వారా తమ స్వప్రయోజనాలను కాపాడుకోలేరనీ, రాజ్యాంగం అమలులోకి రాకముందే జమీందారీ హక్కులు చాలావరకు పోతాయంటూ ముగించారు. అనేక ప్రావిన్సులలో 'న్యాయమైన నష్టపరిహారం చెల్లించి లేదా సమృద్ధిగా నష్టపరిహారం చెల్లించి లేదా చట్టసభలు ఏది ఉచితమని భావిస్తే ఆ మేరకు జమీందారీలను నిర్మూలించేందుకు

---

18. ఆ ఇద్దరు సభ్యులు జగన్నాథ్ బక్ష్ సింగ్, శ్యామందన్ సహాయ; సిఎడి III, 5,506; 515-16
19. ఈ చర్చ కోసం చూ. సిఎడి III, 506-18.
20. ఉదాహరణకి సంయుక్త పార్లమెంటరీ కమిటీ నివేదిక పే. 217-18 1935 చట్టం జాగిర్దార్ల, తాలూక్దార్ల (ప్రత్యేకించి అవధ్‌కు చెందినవారి) భూమి హక్కుల పట్ల మొఘల్, సిక్కు రాజుల కాలం నుంచీ వున్న హక్కులు, చేసిన సేవలకు ప్రతిఫలంగా బ్రిటిష్ వాళ్లు యిచ్చిన హక్కులన్నింటిపై 'ప్రత్యేక శ్రద్ధ' పెట్టాలని సూచించింది.
21. సిఎడి III, 5; 518.

Poor Students Book - Free Cost Education

అప్పటికే చట్టాలు రూపొందుతున్నాయి.[22] భూస్వామ్య విధానం అంతమైందనీ, ప్రస్తుతం జరుగుతున్న చర్చకు భూస్వామ్యవిధానంతో ఎలాంటి సంబంధం లేదనీ పటేల్ హామీలిచ్చినప్పటికీ సభ్యులు మాత్రం ప్రధానంగా చర్చ భూస్వామ్య విధానంపైనే జరుగుతున్నట్టు భావించారు.

1948 నవంబర్, డిసెంబర్ మాసాల్లో ముసాయిదా రాజ్యాంగంపై సంవత్సరం పాటు చర్చ సాగినప్పుడు ఆస్తి నిబంధనలు సభలో చర్చకు వచ్చాయి. ఆమోదించిన రెండు నిబంధనల్లో మొదటిది ఆస్తిని స్వాధీనం చేసుకునే, కలిగివుండే, అమ్మే/పంచే హక్కు. సలహా సంఘం మధ్యంతర నివేదిక సమర్పించేనాటి నుంచే ఈ నిబంధన వుంది. పెద్ద చర్చ ఏమీ లేకుండానే రాజ్యాంగ నిర్ణయ సభ దీనిని ఆమోదించింది. బహుళ ప్రయోజనాలతో కూడిన స్వేచ్ఛలకు సంబంధించిన హక్కులతో పాటు ఈ అధికరణం భార్గవ ప్రతిపాదించిన సవరణతో సరళంగా మారింది. ఒకవేళ దానికి పరిమితులు విధించాల్సి వచ్చినా కేవలం ప్రజా ప్రయోజనాలు లేదా షెడ్యూల్డ్ తెగల ప్రయోజనాలను బట్టి మాత్రమే విధించాల్సి వుంటుంది.[23]

రాజ్యాంగంలో హామీ ఇచ్చిన ఆస్తిని కలిగివుండే హక్కుతోపాటు సామాజిక న్యాయం పేరిట తిరిగి ఆస్తిని స్వాధీనం చేసుకునే అధికారం ఎంతమేరకు వుండాలని రాజ్యాంగ నిర్ణయ సభ ఆలోచించింది. ముసాయిదా రాజ్యాంగంలోని 24వ అధికరణం 1935 చట్టంలోని సెక్షన్ 299 కంటే భిన్నంగా లేదు. అందుకే 1947 మేలో అట్లాంటి నిబంధననే సభ ఆమోదించింది. ఆస్తి చట్టానికి సంబంధించిన గవర్నర్ జనరల్ అధికారాన్ని, గవర్నర్ల అధికారాన్ని తొలగించకుండానే ముసాయిదా కమిటీ కొత్త క్లాజును చేర్చడం ఆశ్చర్యం కలిగించదు. ఆ క్లాజు ప్రకారం అధికరణంలో ఏమి పేర్కొనివున్నా ప్రజారోగ్యాన్ని పెంపొందించడం కోసం లేదా ప్రజా జీవితానికీ లేదా ఆస్తికీ ముప్పును నివారించడంకోసం చట్టం చేయకుండా ప్రభుత్వాన్ని ఏదీ అడ్డుకోలేదు. ఈ తదుపరి క్లాజే ఆస్తికి సంబంధించిన విషయాల్లో ప్రభుత్వం తాలూకు పోలీసు అధికారానికి పునాది వేసినట్టు మనం గమనించవచ్చు.

---

*22. పైదానిలోనే. ఉత్తర్ ప్రదేశ్, మధ్య ప్రదేశ్ శాసన సభల్లో జమీందారీల రద్దుకు అనుకూలంగా 1946లోనే తీర్మానాలు చేశారు. 1948 చివరి భాగంలో బీహార్, మధ్యప్రదేశ్, అస్సాం శాసన సభలు జమీందారీ రద్దు బిల్లులు లేదా లాండ్ టెన్యూర్ (కౌలు గడువు) చట్టాలను ప్రవేశపెట్టడమో, అమలులోకి తేవడమో జరిగింది. వివిధ లాండ్ టెన్యూర్ చట్టాలను బొంబాయి 1949లో చేసింది. ఇతర ప్రావిన్సులు 1952కు ముందే ఈ చట్టాలను చేశాయి. ఈ రాష్ట్రాలు జమీందారీని వ్యతిరేకించకపోయినా బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల శక్తివంతమైన ప్రభావం రాజ్యాంగ నిర్ణయ సభ మీద ఇదే స్థాయిలో వుండేది.*

*23. రాజ్యాంగంలోని 19 (5)వ అధికరణం. ఉదారపూర్వక సవరణ వివరం కోసం అందులోనే పేజి 73 కూడా చూడండి. రాజ్యాంగ నిర్ణయ సభలో జరిగిన ఈ చర్చ కోసం సిఏడి VII, 18, 790 పేజీలు చూడండి.*

Poor Students Book - Free Cost Education

అయితే, 24వ అధికరణం 1948 డిసెంబర్ 9న చర్చ నిమిత్తం సభా వేదికకు వచ్చినప్పుడు సభ్యులు పెద్ద ఎత్తున సమర్పించిన వివిధ సంక్లిష్ట సవరణలను డ్రాఫ్టింగ్ కమిటీ చూడాలని భావించి రాజ్యాంగ నిర్ణయ సభ ఆ చర్చను తాత్కాలికంగా నిలిపివేసింది. కానీ, అలా చర్చను నిలిపివేయడం వెనకున్న అసలు కారణం ఈ అధికరణంలోని పదజాలం పట్ల డ్రాఫ్టింగ్ కమిటీ సభ్యులకు ఏకీభావం లేకపోవడమే. అసెంబ్లీ పార్టీ సైతం ఈ విషయంలో చీలిపోయింది. 1947 నుంచీ ఈ అభిప్రాయ భేదాలు నిరంతరం పెరుగుతూ వచ్చాయి. ప్రధానంగా అవి రెండు అంశాలకు పరిమితమయ్యాయి: ఒకటి, ఎలాంటి నష్టపరిహారం ఆర్థికంగా సాధ్యమై, నైతికంగా సబబుగావుంటుంది? రెండు, ప్రావిన్షియల్ ప్రభుత్వాలు తీసుకునే ఆస్తి స్వాధీనానికి సంబంధించిన చర్యల్లో కేంద్ర ప్రభుత్వం ఎంత మేరకు జోక్యం చేసుకోవచ్చు?

ఈ అంశంలో కేంద్ర ప్రభుత్వ విధానం స్పష్టంగా లేదు. 1945 నాటి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో రైతాంగానికీ ప్రభుత్వానికీ మధ్య మధ్యవర్తులను లేకుండా చేసేందుకు వివిధ పరిశ్రమలనూ, సేవలనూ పెద్ద ఎత్తున ప్రభుత్వమే నిర్వహించాలనీ లేదా సొంతం చేసుకోవాలనీ పిలుపునిచ్చారు. న్యాయోచితమైన నష్టపరిహారం చెల్లించి మధ్యవర్తుల హక్కులను ప్రభుత్వమే స్వాధీనంచేసుకోవాలని ఎన్నికల ప్రణాళిక పేర్కొంది.[24] నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ తదితరులు జమీందారీ వ్యతిరేకులుగా పేరుపొందారు. పరిశ్రమల్లో ప్రభుత్వ రంగమే ఎక్కువగా వుండాలనేది నెహ్రూ ఆశయం. దానిని నూతన ప్రభుత్వ రంగ సంస్థలను పెద్ద ఎత్తున సృష్టించడం ద్వారా తప్ప ఇప్పుడున్న వాటిని స్వాధీనం చేసుకోవడం ద్వారా ఆపని చేయనవసరం లేదని నెహ్రూ భావించారు. 1948 మొదట్లో కేంద్ర మంత్రివర్గం పారిశ్రామిక విధానంపై చేసిన ఒక విస్తృత తీర్మానంలో పరిశ్రమలను స్వాధీనం చేసుకునే ప్రభుత్వ స్వతసిద్ధ హక్కును ప్రస్తావిస్తూ అలా చేసేటప్పుడు రాజ్యాంగం హామీ యిచ్చిన ప్రాథమిక హక్కులకు అనుగుణంగా ప్రభుత్వం ధర్మబద్ధమైన, న్యాయోచితమైన నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని పేర్కొన్నారు.[25] అంతేకాకుండా ఈ విషయంలో వృత్తిపరమైన సలహాలను అందిస్తామని రెండు మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. 24వ అధికరణంలో నష్టపరిహారం పదం ముందు ధర్మమైన, సబబైన లేదా న్యాయోచితమైన అన్న మాటని చేర్చాలని పనులు, గనులు, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ డ్రాఫ్టింగ్ కమిటీకి సూచించింది.[26] సముచిత నష్టపరిహారం అన్న మాటని

---

*24. ఎఐసిసి, కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక, 1945.*

*25. పారిశ్రామిక విధానంపై భారత ప్రభుత్వ తీర్మానం, నెం. 1(3)–44(13)/48, తేది 6 ఏప్రిల్ 1948. ఈ తీర్మానం గురించిన మరిన్ని వివరాలకోసం చూ. అధ్యాయం–8.*

*26. పనులు, గనులు, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ మెమొరాండమ్ తేది 15 అక్టోబర్ 1948; రాజ్యాంగ నిర్ణయ సభలో చేర్చబడింది. ముసాయిదా రాజ్యాంగంపై వివిధ మంత్రుల వ్యాఖ్యానాలు, ఇక నుంచీ దీనిని 'కామెంట్స్ వాల్యూమ్'గా సంబోధించడం జరుగుతుంది. ఆ సమయంలో పై శాఖకు ఎస్.పి.ముఖర్జీ మంత్రిగా వున్నారు.*

Poor Students Book - Free Cost Education

పొందుపరచాలని పరిశ్రమలూ సరఫరాల మంత్రిత్వ శాఖ సిఫారసు చేసింది.[27] అయినప్పటికీ ఆ సూచనలకు విరుద్ధంగా వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వంలోని సలహా సంఘం తగిన న్యాయ ప్రక్రియ, న్యాయమైన వంటిని పదాలని తీసేసింది. న్యాయ శాఖ మంత్రి అంబేడ్కర్ అధ్యక్షతలో ముసాయిదా కమిటీ వాటిని ముసాయిదా రాజ్యాంగంలో పొందుపరచకూడని నిర్ణయించింది. ఈ గందరగోళానికి తోడు కొన్ని నెలల తర్వాత సమధర్మ అన్న పదం అర్థం విషయంలో అయోమయం తలెత్తింది. సమధర్మం అనేది ఎవరితో – ఆస్తి యజమానితోనా, ప్రజలతోనా? రాజ్యాంగ సలహాదారు బి.ఎన్.రావు కూడా నష్టపరిహారం అనే పదం ముందు న్యాయమైన వంటి విశేషణాన్ని చేర్చాల్సిన అవసరం లేదని, నష్టపరిహారం అన్న నామవాచకంలోనే సమానమైన అనే భావన కూడా వుందని అన్నారు.[28]

ప్రత్యేకించి జమీందార్లకు సంబంధించినంతవరకు నష్టపరిహారాన్ని కోర్టులకు దూరంగా వుంచాలన్న ప్రజామోద భావన అట్లాగే వుంది. రాజ్యాంగ నిర్ణయ సభలో ఎనిమిదిమంది సభ్యులు సముచిత నష్టపరిహారం ఇవ్వాలంటూ ముసాయిదా రాజ్యాంగంలో సవరణలను ప్రతిపాదించినప్పటికీ ఎక్కువమంది సభ్యులు మాత్రం దామోదర్ స్వరూప్ సేథ్ ఆలోచననే అనుసరించారు. 'ఏ కేసులో ఏ మేరకు యజమానికి నష్టపరిహారాన్ని ఇవ్వాలో చట్టమే నిర్ణయిస్తుందని' ఆయన ప్రతిపాదించిన సవరణ స్పష్టం చేసింది.[29] ఇతర సవరణలు మాత్రం కటువుగా వున్నాయి. ఒక సవరణ గత రాజవంశాలకు చెందిన వారి లేదా విదేశీ అధికారవర్గాల నుంచి నజరానాగాపొందిన భారీ ఎస్టేట్లకు అసలు నష్టపరిహారాన్నే చెల్లించవద్దంది. హిందువులు, ముస్లింలు, బ్రిటిష్‌వాళ్లలో కొన్ని వర్గాలను లక్ష్యంగా చేసుకున్న నిబంధన అది.[30] పండిట్ పంత్ ప్రతిపాదించిన సవరణ మరింత వివాదాస్పదంగా వుంది: 'నష్టపరిహారాన్ని చెల్లించే పద్ధతిని, ప్రక్రియను సబంధిత

---

*27. పరిశ్రమలు, సరఫరాల మంత్రిత్వ శాఖ మెమొరాండం తేదీ 5 అక్టోబర్ 1948; పైదానిలోనే, అప్పుడు ఈ శాఖకు ఎన్.వి.గాడ్గిల్ మంత్రిగా వున్నారు.*

*28. పరిశ్రమలు సరఫరాల మంత్రిత్వ శాఖ సూచనకు జతపరిచిన బి.ఎన్.రావు నోటు, పైదానిలోనే. రావు తన దృక్పథానికి సమర్థింపుగా మొనోగహేలా నావిగేషన్ కంపెనీ వర్సెస్ యునైటెడ్ స్టేట్స్ అనే అమెరికా కేసును ప్రస్తావించారు. 148 లాయర్స్ ఎడిషన్ 37, మరియు రాజ్యాంగ నిర్ణయ సభలో శ్యామందన్ సహాయ చేసిన ప్రసంగం– సిఎడి–III, 5, 515–16.*

*29. అమెండ్‌మెండ్ బుక్ I, సవరణ 720, పే.76. సేథ్ కాంగ్రెస్ సోషలిస్టు, కానీ సోషలిస్టుపార్టీ ఏర్పాటుచేసినప్పుడు ఆయన ఇతర్లలాగా కాంగ్రెస్ పార్టీని వదిలివెళ్లలేదు. జయప్రకాష్ నారాయణ కోసం సేథ్ ఈ సవరణను ప్రతిపాదించారు. జయప్రకాష్ నారాయణ రాజ్యాంగ నిర్ణయ సభలో చేరేందుకు నిరాకరించిన సంగతి తెలిసిందే. ఆయన 1948 మొదట్లో ముసాయిదా కమిటీకి ఇట్లాంటి సూచనే చేశారు. చూ. రాజేంద్రప్రసాద్ పత్రాలు, ముసాయిదా రాజ్యాంగం సవరణలకోసం సమర్పించిన సూచనల ఫైలు.*

*30. అమెండ్‌మెంట్ బుక్ I, సవరణ 779, పే.82, ఇది ఆర్.ఎస్.చౌదరి చేసినది.*

Poor Students Book - Free Cost Education

శాసనసభల విచక్షణకు వదిలిపెట్టాలి' అన్నారాయన.[31] ఆ సవరణ నష్టపరిహారంలో సముచిత అన్న అంశాన్నే కాకుండా సమాఖ్య అంశాన్ని కూడా ప్రశ్నార్థకం చేసింది. 'నూతన భారతదేశంలో అన్ని రకాల ఆస్తుల స్వాధీనానికి రాష్ట్రాలకు ఎలాంటి ప్రతిబంధకాలు లేని విచక్షణాధికారం వుండాలా? అలాంటప్పుడు ఆస్తి హక్కును ప్రాథమిక హక్కుల్లో చేర్చడంలో అర్థముందా?'

పంత్ ప్రతిపాదించిన సవరణతో కలవరపాటుకు గురైన ఎ.కె.అయ్యర్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు లేఖ రాశారు. 'తను విన్న పంత్ సవరణ నిజమే అయితే అది పెట్టుబడిని కుంచించుకుపోయేట్టు, పరిశ్రమలనుంచి తరలిపోయేట్టు చేస్తుంది' అన్నారాయన.[32] రెండు రోజుల తర్వాత జరిగే శాసనసభా పక్షం సమావేశం దృష్టికి పటేల్ ఈ అంశాన్ని తీసుకెళ్లాలని ఆయన సూచించారు. పంత్ ప్రతిపాదించిన సవరణ పరిశ్రమలను ఉద్దేశించిందా అనేది సందేహాస్పదమే అయినా అది అయ్యర్ భయపడ్డ ప్రభావమే చూపవచ్చు. పంత్ జమీందార్లను లక్ష్యంగా పెట్టుకున్నారు. ముఖ్యంగా యునైటెడ్ ప్రావిన్సుల శాసన సభలో తను రూపొందించిన జమీందారీ వ్యతిరేక బిల్లును కేంద్ర ప్రభుత్వం చెడగొట్టకుండా వుండే పరిస్థితులను కల్పించే ఉద్దేశంతోనైనా ఆయన ఈ ప్రయత్నం చేసివుండవచ్చు. భారీ వ్యాపారానికి రాజ్యాంగ నిర్ణయ సభలో పెద్దగా జనాదరణలేకపోయినా మామూలుగా సభ్యులంతా తమ ఆగ్రహాన్ని ప్రత్యేకంగా జమీందార్ల మీదనే ఎక్కుపెట్టారు.

ఆస్తి స్వాధీనానికి సంబంచిన సమాఖ్య దృక్పథం కొంత మేరకు ముసాయిదా రాజ్యాంగంలో అప్పటికే వ్యక్తమయింది. ముసాయిదాలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితా ప్రకారం ఏ సూత్రాలపై ఆధారపడి నష్టపరిహారం చెల్లింపు జరపాలి అనే విషయంలో ప్రావిన్సులూ, కేంద్ర ప్రభుత్వమూ రెండూ చట్టాలను రూపొందించవచ్చు.[33] నష్టపరిహారానికి సబంధించిన సూత్రాలపై ఒకేరకమైన ప్రయోజనాల కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణ వుంటుందని ముసాయిదా కమిటీ ప్రకటించింది.[34] ఇలాంటి చట్టంపై కేంద్ర నియంత్రణను మరింత పెంచేందుకు అయ్యర్ పటేల్‌కు రాసిన రోజే టి.టి.కృష్ణమాచారి 'రాష్ట్రపతి ముందస్తు అనుమతి లేకుండా ఏ ప్రాదేశిక శాసన సభ లేదా కేంద్ర పార్లమెంటు ఎలాంటి ఆస్తుల స్వాధీనం బిల్లులనూ, వాటిలో భాగంగా వివిధ రకాల కౌలుదారీ, అద్దె నియంత్రణా బిల్లులనూ ప్రవేశపెట్టడానికి వీలులేదంటూ' 1935 చట్టం, సెక్షన్ 299లోని 3వ క్లాజునే తిరిగి ప్రతిపాదించారు.[35]

---

*31. ది హిందూ, 10 డిసెంబర్ 1948. పంత్ చేసిన సవరణ అందుబాటులో లేదు కానీ ఇతర నివేదికలు ఈ అంశాన్ని ధృవీకరిస్తున్నాయి.*

*32. అయ్యర్ పటేల్‌కు రాసిన లేఖ, తేది 5 డిసెంబర్ 1948; అయ్యర్ పత్రాలు.*

*33. ముసాయిదా రాజ్యాంగం, జాబితా III, అంశం 35; జాబితా I, అంశం 43; జాబితా II, అంశం 9.*

*34. ముసాయిదా రాజ్యాంగం, పేరా 14 (సి), పే.10.*

*35. ఆర్డర్స్ ఆఫ్ ది డే, సవరణ 42, 5 డిసెంబర్ 1948 నాటి జాబితా I. 28 నవంబర్ నాడు బి. దాస్ ఇలాంటి సవరణనే సమర్పించారు. అది ఈ అధికారాన్ని ప్రధాన న్యాయమూర్తికి ఇచ్చివుండేది; పైదానిలోనే., 28 నవంబర్ 1948, సవరణ 74, జాబితా I.*

Poor Students Book - Free Cost Education

ఇంతటి పరస్పర సంఘర్షణాపూర్వక అభిప్రాయాలను కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ 1948 డిసెంబర్ 7న జరిగిన సమావేశంలో రాజీపరచలేకపోయింది. ఈ సమస్యకు తెరవెనుక వున్న శాసనసభా కమిటీలలో, శాసనసభా పక్షంలో ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు వీలుగా తగిన సమయం కోసం రాజ్యాంగ నిర్ణయ సభ 24వ అధికరణం ఆమోదాన్ని వాయిదా వేసింది.

ఈ సమస్య పరిష్కారంకోసం ఏడు నెలల తరువాత సభలో మళ్లీ ప్రయత్నాలు మొదలై ఆమోదయోగ్యమైన సూత్రాన్ని కనుగొనేవరకూ అవి కొనసాగాయి. ప్రాథమిక సూత్రాలతో చర్చను తిరిగి ప్రారంభించారు. న్యాయ పరిధిలో విచారణకు వీలైన నష్టపరిహారంలోని మంచి చెడ్డల గురించి, నష్టపరిహారాన్ని ఏ పద్ధతిలో చెల్లించాలి అనే అంశం గురించి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాదోపవాదాలు జరిగాయి. కేవలం జమీందారీ ఆస్తిని స్వాధీనం చేసుకోవడం ఎంతవరకు సబబు అని సభ్యులు చర్చించారు. ఈ అభిప్రాయాల వెల్లువలో సమాఖ్య అంశం మరుగునపడి చర్చ ముగుస్తుండగా క్లుప్తంగా ప్రస్తావనకు వచ్చింది. చర్చ నష్టపరిహారం న్యాయపరిధిలో విచారణ జరిపేందుకు వీలుగా వుండాలా అనే వైపునకు కాకుండా ఆస్తి సేకరణ చట్టాలను సమీక్షించే కోర్టుల హక్కు అంటే ఏ సూత్రాలపై ఆధారపడి నష్టపరిహారం చెల్లించాలి వైపునకు మళ్లింది. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రాజకీయ అధికారం, వ్యక్తిగత అనుభవం వల్లనే ఈ మార్పు చోటుచేసుకుంది.

అందరూ అనుకుంటున్నట్టు వల్లభ్ భాయ్ పటేల్ కరడుగట్టిన మనిషి కాదు. ముఖ్యంగా నెహ్రూ, పంత్‌ల ఒత్తిడితో ఆయన ఈ అంశంలో కొంతమేరకు రాజీపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో, ప్రభుత్వంలో, రాజ్యాంగ నిర్ణయ సభలో ఆయన పట్టు ఎంతటిదంటే ఆయన అనుమతిలేకుండా ఏ నిర్ణయమూ తీసుకునే అకాశమే లేదు. ఏ అధికరణం విషయంలోనైనా ఇది వాస్తవం. ప్రత్యేకించి 24వ అధికరణం విషయంలో అయితే ఆయనకు నష్టపరిహారం చెల్లింపుపై కచ్చితమైన అభిప్రాయాలున్నాయి.[36] జమీందారీ వ్యవస్థ నిర్మూలనను ఆయన సమర్థించడం మనం ఇంతకు ముందే గమనించాం. రాజ్యాంగ నిర్ణయ సభలో, సలహా సంఘంలో ఆస్తికి సంబంధించిన విషయమై తగిన ప్రక్రియనూ, నష్టపరిహారాన్నీ నిర్ణయించేందుకు ప్రతీ కేసూ సుప్రీంకోర్టుకు వెళ్లకుండా న్యాయమైన అన్న పదాన్నీ తొలగించడానికి సానుకూలతను వ్యక్తం చేయడం కూడా చూశాం. అనేక సంవత్సరాలుగా ఆయన జమీందారీ వ్యవస్థ రద్దుకు అనుకూలంగా వున్నారు. ఆయన అధ్యక్షతన 1935లో అలహాబాద్‌లో జరిగిన కిసాన్ సదస్సు జమీందార్ లేదా తాలుక్‌దార్ జోక్యంలేని రైతాంగ యాజమాన్య వ్యవస్థ కోసం పిలుపు నిచ్చింది. కాకపోతే స్వాధీనం చేసుకునే జమీందార్ల ఆస్తికి సమంజసమైన నష్టపరిహారం చెల్లించాలని తీర్మానించింది.[37]

*36. ఈ రచయిత చాలామందిని చేసిన ఇంటర్వ్యూల ఆధారంగా.*

*37. హెచ్.డి.మాలవ్య, లాండ్ రిఫార్మ్స్ ఇన్ ఇండియా, పే.58–59.*

Poor Students Book - Free Cost Education

దౌర్జన్యపూరితమైన ఆస్తి స్వాధీనం దొంగతనంతో, బందిపోటు చర్యతో సమానం అని వల్లభ్‌భాయ్ పటేల్ అభివర్ణించారు.[38]

అంతేకాకుండా 1935 చట్టంలోని సెక్షన్ 299 కింద ఆమోదించబడిన భూసేకరణ చట్టంతో వల్లభ్‌భాయ్ పటేల్‌కు వ్యక్తిగత అనుబంధం వుంది. ఆ చట్టం ప్రజాప్రయోజనాల కోసం ఆస్తిని సేకరించేటప్పుడు చెల్లించే నష్టపరిహారాన్ని స్పష్టంగా పేర్కొనాలని లేదా ఏ సూత్రాలపై ఆధారపడి నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందో చెప్పాలని పేర్కొంది. 1938లో వల్లభ్ భాయ్ పటేల్ కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు అధ్యక్షులుగా వున్నారు. బొంబాయి ప్రాంత వ్యవహారాలపై ఆ బోర్డుకు ప్రత్యేక బాధ్యత వుండేది. 1937-39 మధ్యకాలంలో ప్రొవిన్షియల్ కాంగ్రెస్ మంత్రివర్గాల మీద పార్లమెంటరీ బోర్డుకు నియంత్రణ కూడా వుండేది. మంత్రివర్గం ప్రతిపాదించే కొన్ని రకాల శాసనాలను ప్రొవిన్షియల్ శాసన సభలో సమర్పించే ముందే పార్లమెంటరీ బోర్డు పరిశీలించేది. ఆస్తి సేకరణ బిల్లులు ఈ తరగతికిందకే వచ్చేవి. ఈ క్రమంలోనే ఆనాటి పార్లమెంటరీ బోర్డు, ప్రత్యేకించి వల్లభ్ భాయ్ పటేల్ ది బాంబే ఫోర్‌ఫీటెడ్ లాండ్స్ రెస్టోరేషన్ యాక్ట్, 1938ని ఆమోదించడం జరిగింది. ఈ చట్టం బార్డోలీలో కూడా వర్తించేది కాబట్టి పటేల్‌కు ఈ విషయాలతో మరింత అనుబంధం వుండేది. ఎందుకంటే అంతకుముందు పదేళ్ల క్రితమే ఆయన గుజరాత్‌లోని బార్డోలీ ప్రాంతంలో పెంచిన భూమి శిస్తుకు వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసివున్నారు. ఆ సందర్భంలోనే ఆయనకు సర్దార్ అనే బిరుదు వచ్చింది.

కాంగ్రెస్ ప్రొవిన్షియల్ ప్రభుత్వం ఏర్పడకముందు సహాయ నిరాకరణోద్యమం సందర్భంగా భూమి శిస్తు చెల్లించడానికి నిరాకరించినందున రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది. అలాంటి భూములను స్వతందార్లకు తిరిగి ఇచ్చేందుకు గాను భూముల స్వాధీనానికి ది బాంబే ఫోర్‌ఫీటెడ్ లాండ్స్ రెస్టోరేషన్ యాక్ట్, 1938 ప్రొవిన్షియల్ ప్రభుత్వానికి వీలు కల్పించింది. లోగడ జప్తు చేసుకున్న భూములను అప్పటి ప్రభుత్వం చవకగా అమ్మివేసింది. అట్లా వాటిని కొన్నవాళ్లు తమ తోటి భారతీయుల జాతీయవాద నిబద్ధతవల్ల లబ్ధిని పొందారు. వారి నుంచి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది. ఆ భూములపై నిజమైన సొంతదార్ల హక్కును పునరుద్ధరించడాన్ని ప్రజా ప్రయోజనంగానూ, ఆ ప్రజా ప్రయోజనం కోసమే భూ సేకరణ జరుపుతున్నట్టుగానూ చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారు. సదరు చట్టం కింద ఈ కింది సూత్రాల ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని నిశ్చయించారు: భూమి కొనుగోలుకు ప్రొవిన్షియల్ ప్రభుత్వానికి చెల్లించిన ధర, ఆ భూమిని అభివృద్ధిపరిచేందుకు పెట్టిన ఖర్చు, తమ స్వాధీనంలో వున్న కాలానికి ఆ భూమికి చెల్లించిన శిస్తు, ఈ మొత్తాలన్నింటిపై 4 శాతం వడ్డీ. అయితే ఈ మొత్తం నుంచి సదరు భూమిపై పొందిన లాభాన్ని లేదా ఆ

*38. వి.పి.మేనన్, ది ఇంటిగ్రేషన్ ఆఫ్ ది ఇండియన్ స్టేట్స్, పే.489. మరిన్ని పటేల్ అభిప్రాయాల కోసం చూ. కె.ఎల్.పంజాబీ రాసిన పుస్తకం, ది ఇండామిటబుల్ సర్దార్, పే.145-7, 208-10.*

Poor Students Book - Free Cost Education

భూమికి జరిగిన నష్టం మొత్తాన్ని మినహాయించడం జరుగుతుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించే నష్టపరిహారం మొత్తం ఆ భూమికి చెల్లించిన ధర, ఆ భూమి అభివృద్ధికోసం పెట్టిన ఖర్చు మొత్తానికంటే తగ్గకూడదు.[39] ఈవిధంగా 1935 చట్టం నిర్దేశించిన ప్రకారం నష్టపరిహార సూత్రాలను నిర్ధారించారు. అయితే ఇలా లెక్కించి నిర్ణయించిన నష్టపరిహారం మొత్తం కూడా ఆ ఆస్తికి మార్కెట్‌లో వున్న విలువ కంటే ఎంతో తక్కువగానే వుంటుంది.

అందుకే పటేల్ రాజ్యాంగ నిర్ణయ సభ సందిగ్ధావస్థకు ఒక పరిష్కార మార్గంగా సెక్షన్ 299లోని పదజాలాన్ని ప్రస్తావించినట్టున్నారు. దీనివల్ల అటు చట్టసభ అధికారాన్నీ, ఇటు కోర్టు అధికారాన్నీ పరిమితం చేసినట్టవుతుంది. సముచితమైన సూత్రాలను రూపొందిస్తే కోర్టులు భూ సంస్కరణనూ, ఇతర ఆస్తుల స్వాధీన చట్టాలనూ చెల్లకుండా చేయలేవు. అట్లాగే చట్ట సభలు కూడా నష్టపరిహారం చెల్లించకుండా ఆస్తుల సేకరణను జరపడానికి వీలుండదు. దాంతో న్యాయం, సామాజిక సంస్కరణ రెండూ నెరవేరుతాయి. పటేల్ స్థానాన్ని దృష్టిలో ఉంచుకుని ఆయన అభిప్రాయాన్ని అనుసరించడానికి దారితీసిన సంఘటలను మనం మళ్లీ పరిశీలిద్దాం.

అధికరణం 24 మీద తిరిగి చర్చను 1949 జులై 24న అంటే మునాయిదా కమిటీ ప్రావిన్సుల ప్రధాన మంత్రులతో, ఆర్థిక మంత్రులతో, కేంద్ర ప్రభుత్వ మంత్రులతో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరుపుతున్న సందర్భంలో తిరిగి మొదలుపెట్టారు. ఆనాటి సమావేశంలో 'కేవలం శాసన సభకి మాత్రమే ఇలాంటి నష్టపరిహారాన్ని చెల్లించే అధికారం వుండాలన్న' తన అభిప్రాయాన్ని పంత్ పునరుద్ఘాటించారు. 'ఆ నష్టపరిహారం సముచితమైనదిగానే కాక మార్కెట్ విలువ రీత్యా కూడా సమంజసమైనదిగా పరిగణించబడాలి; పరిస్థితులనూ, రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపు సామర్థ్యాన్నీ, ఆ ఆస్తి స్వాధీనం వెనకున్న లక్ష్యాలనూ అది పరిగణనలోకి తీసుకోవాలి'[40] అన్నారాయన. అందుకు అయ్యర్ సమాధానం చెబుతూ 'అలాంటప్పుడు ఇక ప్రాథమిక హక్కుకు ఆస్కారమే వుండదేమో' అన్నారు. అధికరణం 24 వంటి నిబంధనే గనక లేకపోతే ఇక విదేశీ పెట్టుబడి భారతదేశానికి రాకపోవచ్చున్న భయాన్ని టి.టి.కృష్ణమాచారి వ్యక్తంచేశారు. ఆ అభిప్రాయంతో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఏకీభవించలేదు. విదేశీ పెట్టుబడి ప్రత్యేక నియమాలతో, ఒప్పందం ద్వారా నిర్ధారించబడుతుందని అన్నారాయన.[41] స్వాధీనం

---

39. *ది బాంబే ఫోర్‌ఫీటెడ్ లాండ్స్ రెస్టోరేషన్ యాక్ట్ XXII, 1938, బాంబే ఆక్ట్ నెం.22, 1938; బాంబే కోడ్, వాల్యూమ్ II, 1921-49, పే.2085-8.* చట్టం ప్రాముఖ్యతను ప్రారంభదశలోనే *పటేల్‌కు సూచించినందుకు కె.ఎం.మున్షీ ఈ రచయిత కృతజ్ఞుడు.*

40. *24 జులై 1949 నాటి మీటింగ్ ప్రొసీడింగ్స్; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఈ సమావేశానికి సంబంధించి పేర్కొన్న అన్ని వివరాలూ ఇందులోంచి తీసుకున్నవే.*

41. *నెహ్రూ 1949 ఏప్రిల్‌లో రాజ్యాంగ నిర్మాణ సభ (శాసన సభ)లో ఈ అంశంపై ప్రసంగించారు. అప్పుడాయన "ఒకవేళ ఎప్పుడైనా విదేశీ వ్యాపారసంస్థలు తప్పనిసరిగా భూసేకరణ జరిపినప్పుడు*

Poor Students Book - Free Cost Education

చేసుకున్న ఆస్తికి నష్టపరిహారం చెల్లించాల్సిందే కానీ అది ఎక్కువగా లేదా మొత్తంగా బాండ్‌ల రూపంలో జరగాలి అన్నారు. తగినంత నగదే లేనప్పుడు డబ్బు చెల్లింపు గురించి మాట్లాడటం అర్థంలేదనీ అన్నారు.

నష్టపరిహారం చెల్లింపును కోర్టుకు అతీతంగా వుంచితే ఆ చెల్లింపును వందేళ్ల వరకూ పొడిగించవచ్చు అన్నారు కె.ఎం.మున్షీ. నష్టపరిహారం మొత్తాన్ని నిర్ణయించే అధికారాన్ని పూర్తిగా శాసన సభలకు వదిలేయడం మంచిది కాదనీ, కొన్ని శాసన సభలు అంత న్యాయబద్ధంగా వ్యవహరించకపోవచ్చని కూడా ఆయన భావించారు. అయినప్పటికీ (ఈ అధికరణం కింద రక్షణ కల్పించడం నుంచి) జమీందారీని మినహాయించడానికి అంగీకారం తెలుపుతూ మిగతా వాటిని అట్లాగే వుంచాలని అన్నారు. జమీందార్ల ఆస్తి స్వాధీనానికీ, ఇతర ఆస్తుల స్వాధీనానికీ వేరు వేరుగా నియమాలను వర్తింపజేసే ఆలోచనను ఆ తరువాత చాలామంది సూచించారు. జులై 24న జరిగిన సమావేశంలో వల్లభ్‌భాయ్ పటేల్ మాట్లాడుతూ ఇవేవీ తన అభిప్రాయాలకు అనుగుణంగా లేవని అన్నారు. ఆర్థిక మంత్రి జాన్ మత్తయ్ నాటి సమావేశానికి హాజరు కాలేదు. ఆయన అధికారిక కార్యక్రమంపై లండన్ వెళ్లి ఆ మరుసటి రోజు అమ్మకం పన్నును ఆమోదిస్తున్న సమయానికి తిరిగి వచ్చారు. కచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోవడంతో ఆ సమస్య అట్లాగే వుండిపోయింది.

ఆ మరుసటి నెలలో ప్రత్యేకించి జమీందార్లకు వ్యతిరేకంగా నిర్విరామ ప్రచారం కొనసాగింది. బి.ఎన్.రావు నిష్పక్షపాత సలహాదారుగా, ముసాయిదా రచయితగా తన పాత్రను పోషిస్తూ పంత్ కోసం భూ చట్టాన్ని కోర్టులు అడ్డుకోడానికి వీలు లేని విధంగా 24వ అధికరణానికి వేరే ముసాయిదాను తయారుచేశారు. అందులో ఒక కొత్త క్లాజును పొందుపరిచారు. దాని ప్రకారం 31వ అధికరణం కింద రాష్ట్ర విధుల నిర్వహణలో భాగంగా చేసే చట్టాలను ఈ అధికరణంలోని అంశాలేవీ ప్రభావితం చేయలేవు. ఆదేశిక సూత్రాలలోని ఒక విస్తృత నిబంధన ఇతర విషయాలతోపాటు భౌతిక వనరుల యాజమాన్యమూ, నియంత్రణా తప్పనిసరిగా సమిష్టి సంక్షేమ లక్ష్యానికి అనుగుణంగా వుండాలనీ, సంపదంతా ఒక చోట కేంద్రీకృతమయ్యేందుకు వీలులేని రీతిలో ఆర్థిక వ్యవస్థ నిర్వహణ వుండాలని పేర్కొంది.[42] కొన్ని రోజుల తర్వాత బి.ఎన్.రావు మరో

---

*ఇదివరకే ప్రభుత్వ విధాన ప్రకటనలో చెప్పినట్టు నష్టపరిహారాన్ని నిష్పక్షపాతంగా, న్యాయమైన (ఈక్విటబుల్) ప్రాతిపదికనచెల్లించడం జరుగుతుంది" అని పేర్కొన్నారు. (పారిశ్రామిక విధానంపై తీర్మానం). కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ ఆఫ్ ఇండియా (లెజిస్లేటివ్) డిబేట్స్, వాల్యూమ్ IV, నెం.1, పే.2386 తేది6 ఏప్రిల్ 1949. ఇక్కడ పేర్కొన్న న్యాయమైన నష్టపరిహారం అన్న మాటని ఆ తరువాత జమీందారీ ఆస్తులతో సహా దేశవాళీ ఆస్తులకు కూడా వర్తింపజేస్తూ తరచూ పొరపాటుగా ప్రస్తావించడం కనిపిస్తుంది.*

*42. బి.ఎన్.రావు జి.బి.పంత్‌కు రాసిన లేఖ తేది 24 జులై 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/19(5)/కాన్స్/49. రావు తరచుగా తన ఆఫీసు వ్యవహారాలలో భాగంగా నిబంధనలను*

Poor Students Book - Free Cost Education

ముసాయిదాను సమర్పించారు. అందులో నష్టపరిహారం అనేది తప్పనిసరి విధిగా వుండాలని, నష్టపరిహారాన్ని నగదు రూపంలో లేదా సెక్యూరిటీల రూపంలో చెల్లించవచ్చనీ, నష్టపరిహారం తగినంత లేదనో, న్యాయంగా లేదనో కోర్టులో సవాలుచేయకూడదని పేర్కొనాలన్నారు. అదే రోజు ఆయన నష్టపరిహారమంటే తన ఉద్దేశంలో న్యాయమైన నష్టపరిహారమని అంటూ ఒక నోటు తయారుచేశారు.[43] కొన్నాళ్ల క్రితం పంత్, అయ్యర్, ఎన్.గోపాలస్వామి అయ్యంగార్‌లు రూపొందించిన ముసాయిదా సవరణలను కూడా ఆ రోజు ఆగస్ట్ 2న సభ్యులకు పంపిణీ చేశారు. వాటిలో అయ్యంగార్ సవరణ మాత్రమే చట్టం నిర్ణయించిన నష్టపరిహారమే సమృద్ధిఅయినదిగా భావించాలని నిష్కర్షగా పేర్కొన్నారు. ఆ రోజు ఉదయమే ఈ సవరణలన్నింటినీ అసెంబ్లీ పార్టీ చర్చించింది కానీ ఏ నిర్ణయానికీ రాలేకపోయింది. ఆ రోజు మధ్యాహ్నం మున్షీ, అంబేద్కర్, అయ్యర్‌లు ఒక సవరణను ప్రతిపాదించారు. అందులో నష్టపరిహారం చాలావరకు అధికరణం 24 లోని పద్ధతిలోనే చెల్లించడం జరుగుతుందనే హామీ వుంది. దానికి పెద్దగా ప్రతిస్పందన వచ్చినట్టులేదు.

ఆగస్ట్ 4న జరిగే పార్టీ మీటింగ్ కోసం ముసాయిదా కమిటీ ఒక కొత్త ఫార్ములాను రూపొందించింది. దాని ప్రకారం ప్రజా ప్రయోజనం కోసం సేకరించే అన్ని రకాల ఆస్తులకు తప్పనిసరిగా నష్టపరిహారం చెల్లించాలి, అయితే విభిన్న ప్రయోజనాలకోసం

---

*రూపొందించేవారు. తనకు నచ్చని వాటిని కూడా రాయాల్సి వచ్చేది. ఆయన ప్రైవేటు హక్కులకన్నా సాధారణ సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిచ్చేవారు. ఈ కారణంగానే ఆయన పంత్‌కోసం రాసిన ఈ ముసాయిదా నిబంధనను ఆమోదించి వుంటారు. ఇలా భావించడానికి 'ఈమాన్ ద వలేరా' బి.ఎన్.రావుకు ఇచ్చిన సూచనే ఆధారం. ఆయన అభిప్రాయాలకు రావు ఎంతో విలువనిచ్చేవారు. ద వలేరా 'చట్టాలు కచ్చితంగా సాధారణ సంక్షేమాన్ని దృష్టిలోపెట్టుకుని రూపొందించినప్పుడే రాజ్యాంగంలో హామీ యిచ్చిన ఆస్తి హక్కుకు అర్థముంటుంది' అన్నారు. చూ. బి.ఎన్.రావు 'ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్', పే.310. 1948 జనవరి 20న ఇలాంటి నిబంధననే ముసాయిదా కమిటీ సమావేశంలో ప్రతిపాదించారు. కానీ ఆ మరుసటి రోజే దానిని ఉపసంహరించారు. ఆ సమావేశానికి కేవలం బి.ఎన్.రావు, ఎన్.ఎం.రావు, అంబేద్కర్ మరికొంత మంది సిబ్బంది మాత్రమే హాజరయ్యారు. చూ. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్, 20–21 జనవరి 1948; మున్షీ పత్రాలు.*

*43. తేదీలేని నోటు, బహుశా 26 జులై 1949న రాసివుండవచ్చు; పైదానిలోనే. ఇక్కడ రావు ఉద్దేశం ఏమిటో గ్రహించడం కష్టం. నష్టపరిహారం అనే మాటకు న్యాయమైన లేదా స్వాధీనం చేసుకున్న ఆస్తికి సమానమైన అని ఆయన ఉద్దేశం కావచ్చు. కానీ ఇదే అర్థం సెక్షన్ 299 విషయంలో వర్తిస్తుందా? కొంత మంది అధికారులు వర్తిస్తుందని భావించినప్పటకీ 'ది బాంబే ఫోర్‌ఫీటెడ్ లాండ్స్ రెస్టోరేషన్ ఆక్ట్' అనుభవం మాత్రం అందుకు విరుద్ధంగా వుంది. నిజానికి కొత్త సుప్రీంకోర్టు ఈ నిబంధన ఉద్దేశాన్ని పరీక్షించేవరకూ కోర్టుల దృష్టిలో ఇందులో పేర్కొన్న ఏ పదజాలం అర్థమైనా ఏమిటనేది ఎవరూ స్పష్టంగా చెప్పలేరు. అయినప్పటికీ నష్టపరిహారం నిర్వచనంపై పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు ప్రముఖ పాత్ర వహించాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు నష్టపరిహారం న్యాయ సమీక్షకు వీలుగా వుండాలా లేదా అన్నదానిపై తమ తమ అభిప్రాయాలనుబట్టి 24వ అధికరణంకు సంబంధించి వివిధ ప్రతిపాదనలను వ్యతిరేకించడమో, సమర్థించడమో చేశారు.*

Poor Students Book - Free Cost Education

సేకరించే ఆస్తికి నష్టపరిహారం చెల్లింపునకు విభిన్న సూత్రాలను చట్టం నిర్దేశించవచ్చు అన్నారు.[44] ఆ సమావేశంలో నష్టపరిహారాన్ని నగదు రూపంలో లేదా బాండ్ల రూపంలో చెల్లించవచ్చున్నంత మేరకే కమిటీ అంగీకారానికి రాగలిగింది. ఇతర అంశాలపై ఏ నిర్ణయమూ తీసుకోలేకపోయింది. చట్టసభే సర్వోన్నతమైనదిగా వుండాలని భావించే నెహ్రూ-పంత్ బృందం మత్తయి నాయకత్వంలోని బృందానికి వ్యతిరేకంగా పోరాడింది. మత్తయి మాటల్లో 'దేశ పరపతిని కాపాడుకోవాలంటే నిర్దిష్టంగా, సమృద్ధిగా నష్టపరిహారాన్ని చెల్లించాలి' అని ఆ గ్రూపు భావిస్తుంది.[45] ఆ సమావేశంలో ప్రభుత్వం సేకరించే అన్ని రకాల ఆస్తులకు నష్టపరిహారం చెల్లించేందుకుగాను ఒక సూత్రాన్ని రూపొందించినట్టు తెలుస్తోంది. అయితే, వ్యవసాయదారునికీ, రాష్ట్ర ప్రభుత్వానికీ మధ్య భూమి విషయంలో – భూ ఆదాయ హక్కులూ, సౌకర్యాలతో సహా ప్రభుత్వ యాజమాన్య హక్కు బదిలీ లేదా రద్దు లేదా సవరణ జరిగేటప్పుడు చట్టసభ నిర్ణయించిన మేరకు నష్టపరిహార చెల్లింపు జరగాలనీ, అదే న్యాయమైన, పరిపూర్ణమైన నష్టపరిహారంగా పరిగణించబడాలనే సూత్రాన్ని కమిటీలో రూపొందించారు.[46]

ఆ మరుసటి రోజు పార్టీ సమావేశంలో సభ్యుల మధ్య సూత్రాల విషయంపై మరోవిడత వాడిగా వేడిగా చర్చ జరిగింది. ముసాయిదా కమిటీ మరో కొత్త ముసాయిదాను రూపొందించింది. అందులో తిరిగి జమీందార్లను లక్ష్యంగా పెట్టుకుని మరో ప్రత్యేక నిబంధనను చేర్చారు. అయితే 'ఇంత ప్రమాదకరమైన నిబంధనను ఒప్పుకోవడం కంటే మంత్రివర్గం నుంచి తప్పుకోవడం మంచిదని' ఒక క్యాబినెట్ మంత్రి (మత్తయ్) వ్యాఖ్యానించినట్టు ఓ పత్రికలో వార్తవచ్చింది.[47] వల్లభ్‌భాయ్ పటేల్ రాసిన లేఖను మున్షీ సభకు చదివివినిపించారు. పటేల్ ఆ లేఖలో న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తామని కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం దేశంలో నెలకొన్న ఆర్థిక క్లిష్ట పరిస్థితుల వల్లనే కాంగ్రెస్ పార్టీ ఈ అంశంపై కచ్చితమైన నిర్ణయం తీసుకోలేకపోయినట్టు చెప్పారు. 'చట్టం దృష్టిలో ఎవరిపట్లా వివక్ష చూపిస్తున్న అభిప్రాయం కలగకూడదనీ, అన్ని కేసుల్లో నష్టపరిహారాన్ని న్యాయ పరిధిలో విచారణా యోగ్యమైనదిగా చేయాలనీ' పటేల్ రాసినట్టు పేర్కొన్నారు.[48] ఆ సమావేశం కూడా ఏ నిర్ణయానికీ రాలేకపోయింది.

---

*44. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/19(5)/కోన్స్/49.*

*45. ది హిందూ, 6 ఆగస్ట్ 1949, డిస్పాచ్ తేది 4 ఆగస్ట్.*

*46. ది హిందూస్థాన్ టైమ్స్, 5 ఆగస్ట్ 1949. ది హిందూ 7 ఆగస్ట్ 1949 కూడా చూడండి. ఈ సంఘటనలు జరిగిన తేదీల విషయంలో ఏదో ఒక పత్రిక పొరపాటుచేసింది. లేదంటే ఈ ఫార్ములాను రూపొందించిన రోజే హిందూస్థాన్ టైమ్స్ రిపోర్ట్ చేస్తే, ఆ ఫార్ములాపై చర్చ జరిగిన రోజున ది హిందూ రిపోర్ట్ చేసివుంటుంది. తరచుగా మద్రాస్ నుంచి వెలువడే ది హిందూలో ఉత్తర భారత దేశానికి సంబంధించిన వార్తలు ఒక రోజు ఆలస్యంగా వస్తుండేవి.*

*47. ది హిందూ, 7 ఆగస్ట్ 1949.*

*48. ది హిందుస్థాన్ టైమ్స్, 6 ఆగస్ట్ 1949. ఇందులోని అన్ని సంబంధిత అంశాలు ఆగస్ట్ 7 నాటి ది హిందూలో కనిపించాయి.*

Poor Students Book - Free Cost Education

ఆ తరువాత మూడు వారాలపాటు వివిధ అధికారిక, అనధికారిక బృందాలూ, వ్యక్తులూ కొత్త నిబంధనలను అనేకమార్లు తిరగరాస్తూ వుండిపోయారు. ఒక దశలో అసెబ్లీ పార్టీ సభ్యులు జమీందార్ల అంశాన్ని పూర్తిగా చట్టం దయాదాక్షిణ్యాలకు వదిలేసి– వాణిజ్య, పారిశ్రామిక ఆస్తులకు చెల్లించే నష్టపరిహారాన్ని న్యాయ పరిధిలో విచారణా యోగ్యమైనదిగా చేయాలని భావించారు. ఇందుకు అనుకూలంగా 57 మంది, ప్రతికూలంగా 52 మంది ఓటు వేశారు.[49] అయినప్పటికీ ఈ అంశం పరిష్కారం కాలేదు. ఇంత ముఖ్యమైన విషయంమీద కేవలం ఐదు ఓట్ల మెజారిటీతో కాకుండా ఏకాభిప్రాయ సాధనతోనే నిర్ణయం తీసుకోవాలని సభ అభిప్రాయపడటం ఇందుకు ఒక కారణం. కాగా వల్లభ్‌భాయ్ పటేల్ ఈ నిబంధనని వ్యతిరేకించడం మరొక కారణం.

ఆగస్ట్ నెలంతా తెరవెనుక చర్చలద్వారా చాలావరకు సెక్షన్ 299ని పోలిన నిబంధనలను రూపొందించారు. పత్రికా వార్తలను బట్టి బొంబాయిలోని అనేకమంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులతో వల్లభ్ భాయ్ పటేల్ జరిపిన సంప్రదింపుల ఫలితమే ఇదని తెలుస్తోంది.[50] మొత్తంమీద ఆగస్టు నెలాఖరుకల్లా ఒక ఆమోదయోగ్యమైన ఫార్ములాను కనుగొన్నారు. అది చాలావరకు సెక్షన్ 299ని పోలివుంది. పెండింగ్‌లో వున్న పాత జమీందారీ వ్యవస్థ రద్దు చట్టాన్ని కాపాడేందుకే అది ఉద్దేశించబడింది. అసెంబ్లీ పార్టీ 56–34 ఓట్ల తేడాతో దానిని ఆమోదించింది.[51] వారం రోజుల తర్వాత నెహ్రూ, పంత్, మున్షీ, అయ్యర్, ఎన్.జి.అయ్యంగార్‌ల ఫార్ములాను ముసాయిదా రాజ్యాంగానికి ఒక సవరణగా సభలో ప్రవేశపెట్టారు.[52] చట్టం ద్వారా తప్ప ఏ ఒక్కరూ తన ఆస్తిని కోల్పోకూడదనీ, ఆ చట్టమైనా నష్టపరిహారాన్ని లేదా నష్టపరిహార చెల్లింపు విధానాన్ని తప్పనిసరిగా పేర్కోవాలని అది ప్రతిపాదించింది. మూడో క్లాజు ఆస్తి సేకరణ బిల్లులు చట్టంగా రూపొందడానికి ముందే విధిగా రాష్ట్రపతి ఆమోదం పొందాలని పేర్కొంది. ఐదవ క్లాజు రాష్ట్ర పోలీసు అధికారానికి ఆస్తితో సంబంధం కలిగివుండేట్టు చేసింది. 4వ, 6వ క్లాజులు రాజ్యాంగం అమలులోకి రావడానికి ఏడాది ముందు (దీనిని ఆ తర్వాత పద్దెనిమిదినెలలుగా సవరించారు) రాష్ట్రాలు రూపొందించిన ఆస్తి సంబంధ చట్టాలు రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి మూడు నెలల లోపల రాష్ట్రపతిచేత ధృవీకరణను పొందాలన్నాయి. అదేవిధంగా రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటికి పెండింగ్‌లో వుండి ఆ తరువాత చట్టంగా రూపొంది, తదనంతరం రాష్ట్రపతిచే

*49. 1949 ఆగస్ట్ 9న. చూ. ది హిందూ తేది 11 ఆగస్ట్ 1949, ది హిందూస్థాన్ టైమ్స్, 10 ఆగస్ట్ 1949.*

*50. ది హిందూ తేది 20 ఆగస్ట్ 1949.*

*51. ది హిందుస్థాన్ టైమ్స్, తేది 1 సెప్టెంబర్ 1949.*

*52. చూ. సవరణ 369, జాబితా VII, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 8 సెప్టెంబర్ 1949; ఐఎన్ఎ. ది హిందూ తేది 9 సెప్టెంబర్ 1949 కూడా చూడండి. సవరణ పాఠం దాదాపు రాజ్యాంగంలోని 31వ అధికరణం లోనిదే.*

Poor Students Book - Free Cost Education

ధృవీకరణపొందిన చట్టాల విషయంలో నష్టపరిహారాన్ని బట్టో లేక అందులో పొందుపరిచిన నష్టపరిహార సూత్రాన్ని బట్టో కోర్టులో సవాలు చేయడానికి వీలులేదని కూడా పేర్కొన్నాయి.

ఈ సవరణలో ప్రతీ అంశమూ వల్లభ్ భాయ్ పటేల్ కోరుకున్న విధంగానే వుంది. అదేసమయంలో పంత్, నెహ్రూలను ఒక మోస్తరుగా సంతృప్తిపరిచేలా కూడా వుంది. ఇక ఇతర సభ్యులు అంటే మత్తయిలాగా ఈ చట్టాన్ని సంపూర్ణంగా సమీక్షించే అధికారం కోర్టులకు వుండాలని భావించేవాళ్లు, చట్టసభల అధికారానికి అసలు తిరుగనేది వుండకూడదని భావించేవాళ్లు మాత్రం ఈ రాజీవల్ల అసంతృప్తికి గురయివుండవచ్చు. వల్లభ్ భాయ్ పటేల్‌కు సంబంధించినంతవరకూ క్లాజు 2ను నేరుగా సెక్షన్ 299 నుంచి సంగ్రహించారు. ఆయన ఆశించిన మధ్యేమార్గ విధానాన్ని భూ సేకరణ చట్టానికి వర్తింపజేశారు. అయితే నష్టపరిహార సూత్రాలను రూపొందించే అధికారం చట్టసభలకు వుండటం వల్ల అవి జమీందార్ల ఆస్తుల స్వాధీనం విషయంలో వాణిజ్య లేదా పారిశ్రామిక ఆస్తులకు భిన్నంగా నష్టపరిహార సూత్రాలను నిర్ణయించేస్వేచ్ఛ వుంది. ఇది చాలామంది సభ్యులకు సంతృప్తినిచ్చింది. అయితే ఎలాంటి ఆస్తుల స్వాధీన చట్టాలైనా సరే ముందుగా రాష్ట్రపతి అనుమతి తీసుకోవాలన్న నిబంధనను పటేల్ కోరికమేరకు చేర్చివుంటారు. అంటే తాను జీవించి వున్నంతకాలం తనకు నచ్చని ఎలాంటి చట్టాన్నైనా రాష్ట్రపతి ఆమోదం పొందకుండా అడ్డుకోవచ్చునేది వల్లభ్‌భాయ్ పటేల్ ఉద్దేశం. ఎందుకంటే నిజానికి రాష్ట్రపతి అంటే మంత్రివర్గం అనే అర్థం. ఆ మంత్రివర్గంలో ఎలాగూ పటేల్‌కు వీటో అధికారం వుంది. రాష్ట్రాల సమంజసంకాని చట్టాలను అడ్డుకునే అధికారం కేంద్రానికి వుండటం నెహ్రూకి కూడా ఇష్టమేనని అనుకోవచ్చు. ఇక 4వ, 6వ క్లాజులు బీహార్, మద్రాస్, యునైటెడ్ ప్రావిన్సుల శాసన సభల్లో పెండింగ్‌లో వున్న భూ సంస్కరణల చట్టాలను కాపాడడానికి ఉద్దేశించబడ్డాయని సభలోనే వివరించారు. సభలోని ఈ ప్రొవిన్సు ప్రభుత్వాల ప్రతినిధులు ముఖ్యంగా పంత్ తమ భూసంస్కరణల చట్టాల పరిరక్షణకు గట్టిగా పట్టుబట్టారు. అయితే, వీటిని కూడా వల్లభ్ భాయ్ పటేల్ తన వీటో అధికారంతో అడ్డుకోవచ్చు. ఎందుకంటే చట్టంగా రూపొందిన తర్వాత వీటిలోని నష్టపరిహారాన్ని కోర్టులో సవాలు చేసేందుకు వీలులేకపోయినప్పటికీ ఇవి చట్టంగా రూపుదిద్దుకోవాలంటే తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోద ముద్ర వేయించుకోవాల్సి వుంటుంది కాబట్టి.

ఈ నిబంధన సారాంశాన్ని రాజ్యాంగ నిర్ణయ సభకు కె.ఎం.మున్షీ చాలా చక్కగా వివరించారు. గతంలో ఇతర అంశాలలో మాదిరిగానే ఈ అంశంలో కూడా మున్షీ – వల్లభ్‌భాయ్ పటేల్ తరపున మాట్లాడే ప్రతినిధిగా మారారు. 1938లో బొంబాయి ప్రభుత్వంలో మున్షీ గృహ మంత్రిగా బాధ్యతలు నిర్వహించినందువల్ల ఈ నిబంధన మూలాలు వివరించగలిగే విశేష అనుభవం వుంది. ఫోర్‌ఫీటెడ్ లాండ్స్ రెస్టొరేషన్ యాక్ట్‌తో ఆయనకు సన్నిహిత సంబంధముంది. ఆ చట్టం నుంచి తీసుకోవడం వల్ల రెండు విషయాల్లో పార్లమెంటే ఏకైక న్యాయనిర్ణేతగా వుంటుందని సభ్యులకు చెప్పారాయన.

Poor Students Book - Free Cost Education

అవి: ఒకటి, నష్టపరిహారం తాలూకు మూల సుత్రాల నిర్ణయం. అవి మూలసూత్రాలుగా వున్నంత వరకు దీనికి తిరుగులేదు. రెండు, ఆ నష్టపరిహార మూలసూత్రాలు ఆస్తి రకాలను బట్టి, అది ఎవరికోసం సేకరించబడుతోంది అన్న దానిని బట్టి మారవచ్చు. చట్ట సభ నష్టపరిహార చెల్లింపునకు న్యాయమైన మూల సూత్రాలను నిర్ధారించిన తరువాత కోర్టులు పార్లమెంటు నిష్పాక్షికతను కాదని తమ వైన ప్రతిపాదనలు చేయలేవనీ, మార్కెట్ విలువతో పోల్చి ఆ నష్టపరిహారం సరిగా వుందో లేదో నిర్ణయించవనీ, ఆస్తిని కలిగివుండటానికి సంబంధించిన ప్రాథమిక హక్కును తీవ్రంగా అతిక్రమించిన సందర్భంలో తప్ప కోర్టులు పార్లమెంటు నిర్ణయాన్ని ప్రశ్నించవనీ' ఆయన సభకు హామీ యిచ్చారు.[53]

'ఈ క్లాజును (క్లాజ్ 2) సరిగా రూపొందించినప్పుడు మామూలుగా న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోదు, చేసుకోకూడదు అని ప్రముఖ న్యాయవాదులు చెప్పినట్టు' నెహ్రూ కూడా సభకు తెలియజేశారు. 'యావత్ సమాజానికి ప్రాతినిథ్యం వహించే పార్లమెంటు సార్వభౌమిక సంకల్పానికి సుప్రీంకోర్టు గానీ మరే న్యాయవ్యవస్థగానీ తన తీర్పుతో అడ్డుకోలేదని కూడా ఆయన అన్నారు. 'జమీందారీ వ్యవస్థ రద్దు, ధర్మబద్ధమైన నష్టపరిహార చెల్లింపు అనేది కాంగ్రెస్ పార్టీ చిరకాల ఆకాంక్ష అని నెహ్రూ చెప్పారు. అయితే సమధర్మం అనేది వ్యక్తికి ఎంత వర్తిస్తుందో సమాజానికీ అంతే వర్తిస్తుందని కూడా ఆయన అన్నారు. 'ఏ వ్యక్తీ సమాజ హక్కులను ఉల్లంఘించలేడు, అలాగే ఏ సమాజమూ అత్యవసరమైనప్పుడు, ముఖ్యమైన కారణాలున్నప్పుడు తప్ప వ్యక్తిగత హక్కుల్లో జోక్యం చేసుకోదు.'[54]

వల్లభ్‌భాయ్ పటేల్ మౌనంగా వుండిపోయారు. ఈ నిబంధన ఎలాగైనా ఆమోదించబడుతుందనీ, తన లక్ష్యం అప్పటికే నెరవేరిందనీ ఆయనకు తెలుసు. అయ్యర్ ఆ సందర్భానికి తగిన భావోద్వేగాలను జోడించి చర్చను సమీక్షించారు. 'సామాజిక ప్రగతికి చట్టం ఒక ఉపకరణమని' అభివర్ణించారు. 'వర్తమాన ప్రగతినీ, సామాజిక

*53. సిఎడి IX, 32, 1299–1300. డా. అంబేడ్కర్ ఆ తరువాత 24వ అధికరణం ముసాయిదా తయారుచేయడంలోని (తరువాత ఇదే 31వ అధికరణం అయింది) వివాదం గురించి వివరించారు: '...31వ అధికరణాన్ని (పాత 24వ అధికరణం) రూపొందించేటప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎంతగా చీలిపోయిందంటే మాకు ఏం చేయాలో, దేనిని పొందుపరచాలో దేనిని పొందుపరచకూడదో తెలియలేదు. కాంగ్రెస్ పార్టీలో మూడు గ్రూపులు వుండేవి. ఒక గ్రూపునకు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నాయకుడు. వాళ్లు పూర్తి స్థాయి నష్టపరిహారం వుండాలన్నారు. ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూయేమో నష్టపరిహారానికి వ్యతిరేకం. మా మిత్రుడు పంత్‌కు రాజ్యాంగం రూపొందడానికి ముందే ఒక జమీందారీ వ్యతిరేక బిల్లు పరిశీలనలోవుంది. ఆయనకు తన మానస పుత్రిక అయిన ఆ బిల్లు నిరాటంకంగా చెల్లుబాటు కావాలని కోరిక. కాబట్టి ఆయన వాదనలు ఆయనవి. ఈవిధంగా కూడా ముక్కోణపు పోరాటం వుండేది. అందువల్ల ఈ సమస్యను తమకు ఇష్టమైన విధంగా పరిష్కరించే బాధ్యతను వారికే వదిలివేయడం జరిగింది. చూ. పార్లమెంటరీ డిబేట్స్, రాజ్య సభ, అఫీషియల్ రిపోర్ట్, వాల్యూమ్ IX, నెం. 19, 19 మార్చి 1955, కాలమ్స్ 2450–2, డి.ఎన్. బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్– దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్, పే. 313.*

*54. సిఎడి IX, 31, 1192–95.*

Poor Students Book - Free Cost Education

సాంకేతికతలను చట్టం ప్రతిబింబించాలి’ అన్నారు. ‘సమాజంపట్ల వ్యక్తి నిర్వర్తించాల్సిన ధర్మం, విధి - భారతీయ సామాజిక పునాదులన్నారు. పాశ్చాత్య దేశాలలో ఆచరించే పెట్టుబడిదారీ విధానం మన నాగరికతకు పరాయిదని’ చెప్పారు. ఆస్తి తాలూకు ఏకైక లక్ష్యం యజ్ఞమనీ, సామాజిక ప్రయోజనానికి తోడ్పడడమనీ అంటూ ముగించారు.[55] ఈ కొత్త నిబంధనను రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించింది. అదే రాజ్యాంగంలోని 31వ అధికరణం.

## 2. ఆస్తికి సబంధించిన అధికరణాన్ని సవరించడం

31వ అధికరణం కాల పరీక్షను తట్టుకుని నిలబడుతుందని, భారత సామాజిక అవసరాలకు అది సరిపోతుందని నెహ్రూ నమ్మి వుండొచ్చు లేదా నమ్మివుండకపోవచ్చు. అయితే, వల్లభ్‌భాయ్ పటేల్‌ను అంతకంటే ఎక్కువగా ఒప్పించడం బహుశ కుదరదని నెహ్రూ రాజీ పడివుంటారు. ఏదిఏమైనా 31వ అధికరణానికి సవరణచేసేందుకు పటేల్ చనిపోయిన ఐదు నెలల్లోనే పావులు కదిపారు.[56] ఆతరువాత ఆస్తికి సంబంధించిన నిబంధనల్లో అనేక సవరణలు చోటుచేసుకున్నాయి.

మొదటి సవరణ చట్టం (1951)లో రాష్ట్ర పోలీసు అధికారాన్ని విస్తరించే అంశం కూడా వున్నప్పటికీ దాని లక్ష్యం ప్రధానంగా జమీందార్లు, భూస్వాములే. ఈ చట్టం కొత్తగా 31 ఎ, 31 బి అధికరణాలను, అలాగే రాజ్యాంగానికి తొమ్మిదో షెడ్యూల్‌ను కలిపింది. 14, 19 లేదా 31వ అధికరణాల్లో[57] ఏవైనా అసంబద్ధతలు వున్నా ఎస్టేట్లను స్వాధీనం చేసుకునేందుకు, ప్రజా ప్రయోజనాలకోసం ప్రభుత్వం పరిమిత కాలానికి ఆస్తి సేకరణ జరిపేందుకు, కార్పొరేషన్ల డైరెక్టర్లు, భాగస్వాముల హక్కులు తీసేసుకోడానికి, వాటిని సవరించడానికి చట్టాన్ని రూపొందించేందుకు 31-ఎ అధికరణం వీలు కల్పిస్తుంది. డా. అంబేడ్కర్ కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా మాట్లాడుతూ ఈ అధికరణం మొదటి భాగం ఉద్దేశాన్ని ఇలా పేర్కొన్నారు:

‘ఎస్టేట్లను స్వాధీనం చేసుకునేందుకు రాష్ట్రానికి అనుమతినివ్వడం వల్ల... (ఇది) నష్టపరిహారానికి సంబంధించిన నిబంధనను తొలగించడమే కాకుండా, వివక్షకు సంబంధించిన అధికరణాన్ని కూడా తొలగిస్తుంది... భూసేకరణకు ఇది వర్తించదు. దేశంలోని ఎస్టేట్ల స్వాధీనానికే వర్తిస్తుంది. అయితే అది వేరేవిషయం.’[58]

---

*55. సిఏడి IX, 32, 1274.*

*56. ఇది పటేల్‌కు చేసిన నమ్మకద్రోహం అని భావించేవాళ్ల భావాలకోసం చూ. పంజాబీ కె.ఎల్.పంజాబి, ది ఇండామిటబుల్ సర్దార్, పే.146.*

*57. 14వ అధికరణం చట్టం ముందు అందరికీ సమానత్వాన్ని కల్పించింది; 19వ అధికరణం స్వేచ్ఛ అధికరణం. ఆస్తిని సేకరించడం, కలిగివుండటం, అమ్మివేయడం హక్కులు కూడా ఇందులో వుంటాయి; ఇక 31వ అధికరణం ఆస్తి స్వాధీనం, నష్టపరిహారాలకు సంబంధించింది.*

*58. పార్లమెంటరీ డిబేట్స్, 18 మే 1951, కాలమ్స్ 9024-8, డి.ఎన్.బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్- దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్, పే.393.*

Poor Students Book - Free Cost Education

ఈ అధికరణంలోని రెండోభాగం రాష్ట్రం స్వల్ప కాలానికి గాను బలవంతపు స్వాధీనంతో నిమిత్తంలేకుండా ఏ వాణిజ్య ఆస్తుల ఆర్థిక తదితర పరిస్థితులు ప్రజాప్రయోజనాలకు భంగం కలిగించేలా వున్నాయో వాటిని స్వాధీనం చేసుకునేందుకు అనుమతించింది.

అధికరణం 31-బి రాష్ట్ర శాసనసభలు చేసిన వివిధ భూసంస్కరణ చట్టాలకు రక్షణ కల్పించింది. కొత్త తొమ్మిదవ షెడ్యూల్‌లో పేర్కొన్న ఈ చట్టాలలో ఏవీ కూడా ఇతర ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడం లేదు కాబట్టి వీటిని చెల్లవని ప్రకటించడానికి వీలులేదని పేర్కొంది.[59]

అధికరణం 31కి ఆ తరువాత చేసిన సవరణ అంటే ఫోర్త్ అమెండ్‌మెంట్ యాక్ట్ రెండు కోర్టు తీర్పుల ఫలితంగా జరిగింది. ఒక తీర్పు ఆస్తి స్వాధీన శాసనంలో జోక్యం చేసుకుంటే మరో తీర్పు రాష్ట్ర పోలీసు అధికారాన్ని వినియోగించడంలో జోక్యం చేసుకుంది. నెహ్రూ, ఆయన మంత్రివర్గ సహచరులు కోర్టు తీర్పుల మీద విరుచుకు పడకుండా రాజ్యాంగ సవరణకు పూనుకున్నారు. దేశ ఆర్థిక, సామాజిక సంక్షేమ విధానాలు పార్లమెంటు మీద ఆధారపడివుంటాయి తప్ప కోర్టుల మీద కాదని నెహ్రూ చెప్పారు. 'రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులకూ రాజ్యాంగ సూత్రాలకూ మధ్య పుట్టుకతోనే వైరుధ్యం వున్నట్టు సుప్రీం కోర్టు తీర్పులవల్ల స్పష్టమవుతోందనీ, ఆ వైరుధ్యాన్ని నిర్మూలించి ఆదేశిక సూత్రాల అమలుకు ప్రాథమిక హక్కులు దోహదపడేట్టు చేయాల్సింది పార్లమెంటేననీ' ఆయన అన్నారు.[60]

ఫోర్త్ అమెండ్‌మెంట్ యాక్ట్ (1955) 31వ అధికరణంలో రెండు మార్పులు చేసింది. క్లాజు (2)ను సవరించడం ద్వారా ఈ అధికరణం కింద జారీ చేసే ఏ చట్టాన్నీ అది అందించే నష్టపరిహారం తగినంతగా లేదంటూ ఏ కోర్టులోనూ ప్రశ్నించేందుకు వీలులేదని స్పష్టం చేసింది.[61] పార్లమెంటు ఈ మార్పును చేయడానికి కారణం బేలా బెనర్జీ కేసులో పై క్లాజు (క్లాజు 2) కింద చెల్లించే నష్టపరిహారం పూర్తి స్థాయిలో ఆస్తికి సమానంగా వుండాలంటూ తీర్పురావడమే.[62]

---

*59. తొమ్మిదో షెడ్యూలు ఇలాంటి చట్టాలను బీహార్ లాండ్ రిఫార్మ్స్ యాక్ట్ 1950గా పేర్కొంది. ఈ నిబంధనని సమర్థిస్తూ నెహ్రూ 'భారతదేశ ప్రాథమిక సమస్య భూమి అనీ, రాష్ట్ర శాసనసభలు చేపట్టిన చర్యలను నిలిపివేయకూడదనీ చెప్పారు. తగినంత, సరైన నష్టపరిహారంతో- మరీ ఎక్కువ నష్టపరిహారంతో కాకుండా జమీందారీ వ్యవస్థను రద్దుచేసేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి వుందనీ' ఆయన పునరుద్ఘాటించారు. పార్లమెంటరీ డిబేట్స్, 16 మే 1951, కాలమ్స్ 8830-3, డి.ఎన్.బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్- దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్, పే.388-9. కాన్‌స్టిట్యూగనల్ అమెండ్‌మెంట్స్ యాక్ట్స్ I-XIV కోసం చూ. ది కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇండియా, 1963 ఎడిషన్.*

*60. లోక్‌సభ డిబేట్స్, 14 మార్చ్ 1955; డి.ఎన్.బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్- దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్‌లో ప్రస్తావించబడింది.*

*61. కాన్‌స్టిట్యూషన్, 1963 ఎడిషన్, పే. 285-7*

*62. పండిత్ పంత్ ఉపన్యాసం. చూ. పార్లమెంటరీ డిబేట్స్, రాజ్యసభ, 20 ఏప్రిల్ 1955, డి.ఎన్.బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్- దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్, పే.327-8లో ప్రస్తావించబడింది. బేలా బెనర్జీ కేసు కోసం చూ. సుప్రీం కోర్టు రిపోర్ట్స్ 1954, వాల్యూమ్ V, పార్ట్ V, పే. 558-65.*

Poor Students Book - Free Cost Education

ఈ నాలుగవ సవరణ ద్వారా చేసిన రెండో మార్పు 31వ అధికరణానికి క్లాజు 2ఎ ని చేర్చడం. ఆ కొత్త క్లాజు – ఒక వేళ చట్టం గనక ఒక ఆస్తి యాజమాన్య హక్కు రాష్ట్రానికి బదిలీ అయ్యేందుకు వీలును కల్పించకపోతే– సంబంధిత వ్యక్తులు నష్టపోతున్నా సరే అది బలవంతపు స్వాధీనం కిందకు రాదని చెబుతోంది.[63] అప్పుడు రాష్ట్రం నష్టపరిహార చెల్లింపునకు బాధ్యతవహించదు. పార్లమెంటు ప్రధానంగా రెండవ షోలాపూర్ మిల్స్ కేసులో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పునకు ప్రతిస్పందనగా, రాష్ట్ర పోలీసు అధికార పరిధిమేరకు ఈ వివరణను ఇచ్చింది. షోలాపూర్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ ప్రజల, వాటాదార్ల ప్రయోజనాలను దెబ్బతీస్తూ అవకతవకలతో నడుస్తున్నందువల్ల కేంద్ర ప్రభుత్వం దానిని పోలీసు అధికారాలకింద స్వాధీనం చేసుకుంది. అధికరణం 31 ఎ లోని నిబంధనల మేరకు ఆ చర్య రాజ్యాంగబద్ధమేనని కేంద్రం భావించింది. కానీ అట్టి చర్యవల్ల కంపెనీ యజమానులూ వాటాదార్లూ తమ ఆస్తిని కోల్పోయారు కనుక వారికి నష్టపరిహారం చెల్లించాలని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.[64]

1947 నుంచీ 1956 వరకు తొమ్మిదేళ్లపాటు వెల్లువెత్తిన సామాజిక విప్లవ డిమాండ్లకు ప్రతిస్పందనగా ఆస్తి హక్కును చట్టాలకు అప్పగించడం జరిగింది. మంచి ఆలోచన, నిష్పక్షపాతం, అందరి సంక్షేమం అనేవి వున్నప్పటికీ ఆస్తి హక్కుకు సంబంధించినంతవరకు తగిన చట్ట ప్రక్రియ అంతరించింది.[65]

## 3. తగిన ప్రక్రియ - వ్యక్తిగత స్వేచ్ఛ

రాజ్యాంగ నిర్ణయ సభలో తగిన ప్రక్రియ, ఆస్తి హక్కుపై జరిగిన చర్చలాగే సామాజిక, ఆర్థిక ప్రయోజనాలకోసం కొద్దిమందికి చెందిన భూమి, భూమి హక్కులూ అనేక మందికి అందుబాటులోకి తేవడం ఎలా అనే అంశం గురించి ఎక్కువ చర్చ జరిగింది. తత్పర్యవసానంగానే వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణగా వుండే తగిన ప్రక్రియ సోదిలోకి లేకుండాపోయి పౌరుల స్వేచ్ఛను చట్టాల దయాదాక్షిణ్యాలకు వదిలేశారు. ప్రజా శాంతి నెలకొనివుంటేనే సామాజిక, ఆర్థిక సంస్కరణలను సాధించేందుకు వీలవుతుందన్నారు. రాజ్యాంగంలోని ఆస్తి హక్కు నిబంధనలనుంచి తగిన ప్రక్రియను వాస్తవిక వాఖ్యలతో తొలగించారు. అయితే విధానపరమైన వ్యాఖ్యలను పురస్కరించుకుని దానిని స్వేచ్ఛకు వర్తింపజేయలేదు. చివరకు రాజ్యాంగ నిర్ణయ సభలో తగిన ప్రక్రియ, స్వేచ్ఛల కథ ప్రివెంటివ్ డిటెన్షన్ కథగా మారిపోయింది.

---

*63. డి.ఎన్.బెనర్జీ, అవర్ ఫండమెంటల్ రైట్స్– దైర్ నేచర్ అండ్ ఎక్స్‌టెంట్ నుంచి.*

*64. పై పుస్తకంలోనే, పే.382.*

*65. 1956 నుంచీ కేవలం సెవెంత్ అమెండ్‌మెంట్ యాక్ట్ 1964 ఒక్కటే ఆస్థి హక్కులను పట్టించుకుంది. ఈ చట్టం కూడా కొన్ని రాష్ట్ర భూ సంస్కరణ శాసనాలను ప్రత్యేకించి రైత్వారీ కమతాలకు సంబంధించినవాటిని కోర్టుల పరిధినుంచి తొలగించింది.*

Poor Students Book - Free Cost Education

సంపద కొద్ది మందికి పరిమితమైన బాధ్యతగా వుంటుంది. స్వేచ్ఛ మాత్రం అనేకమందికి సంబంధించినది. ఇతర్ల ఆస్తి స్వాధీనం పట్ల ఉత్సాహాన్ని ప్రదర్శించిన రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు తమ సొంత స్వేచ్ఛను ప్రమాదంలోకి నెట్టుకునేందుకు వెనుకాడారు. ఆస్తి స్వాధీనం విషయంలో కింది నుంచి పై వరకు చాలామంది నెహ్రూను సమర్థించారు. వల్లభ్‌భాయ్ పటేల్, మత్తయి తదితరులు అల్పసంఖ్యాకులయ్యారు. అయితే నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ మొదలైనవాళ్లు స్వేచ్ఛకు రక్షణగా తగిన ప్రక్రియను ఎత్తివేయడానికి సానుకూలతను వ్యక్తం చేసినా ఓ డజను మంది ఉన్నత శ్రేణి కాంగ్రెస్‌వాదులు, సభలోని అనేకమంది నేతల నాయకత్వంలో ఎందరో సభ్యులు మాత్రం ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. సామాజిక విప్లవాన్ని సాధించాలంటే సుస్థిర ప్రభుత్వంతో పాటు దేశ వ్యాప్తంగా శాంతియుత పరిస్థితులు నెలకొనివుండాలనే అంశంతో ఎవరికీ వివాదం లేదు. కానీ దానికోసం కూడా వ్యక్తిగత స్వేచ్ఛను మాత్రం బలిపెట్టకూడదనే వారంతా భావించారు. అందుకోసం సభ కాలపరిమితి ముగిసేవరకూ పోరాడుతూనేవున్నారు. రాజ్యాంగంలోని కఠినమైన నిబంధనలు రాష్ట్రానికి గొప్ప అధికారాన్ని అందిస్తున్నప్పటికీ అదేసమయంలో అవి రాష్ట్ర నిర్బంధ చట్టాలలో వచ్చిన చంచలత్వం నుంచి వ్యక్తిగత స్వేచ్ఛకు కొంత రక్షణ కల్పించాయి. భారత దేశంలో ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం వున్నప్పటికీ కమ్యూనిస్టులకు ఒక రాష్ట్రాన్ని ఏలడానికీ, పార్లమెంటులో కూచోడానికి అనుమతించిన వైనాన్ని గుర్తుంచుకోవాలి. అమెరికాలో రాజ్యాంగం ప్రకారం భారతదేశంలో కంటే వ్యక్తిగత స్వేచ్ఛ అపారంగా వుంది. అయినా అక్కడ కమ్యూనిస్టు పార్టీని చట్టవ్యతిరేక పార్టీగా పరిగణిస్తారు. ఒకప్పుడు భారతదేశం వలసవాద దేశంకాకపోయివుంటే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు రాజ్యాంగంలో ప్రివెంటివ్ డిటెన్షన్‌ను పొందుపరిచేవారో లేదో. కానీ బ్రిటిష్ ప్రభుత్వం మాత్రం భారతదేశంలో ప్రివెంటివ్ డిటెన్షన్‌ని 1818 నుంచి అనేక సంవత్సరాలపాటు బాహాటంగా అమలు పరిచింది.[66] ప్రాతినిధ్య ప్రభుత్వంతో పాటు ప్రివెంటివ్ డిటెన్షన్ కూడా బ్రిటిష్ సామ్రాజ్య వారసత్వ సంపదగా లభించినట్టు కనిపిస్తుంది. దీనిని బ్రిటన్ గర్వకారణంగా భావించేది.

తగిన ప్రక్రియ అంశాన్ని తీసేయడంలో ఇతర వ్యక్తుల, ఆనాటి పరిస్థితుల పాత్ర కూడా వున్నప్పటికీ ముఖ్యంగా బి.ఎన్.రావు ప్రభావమే ముందుగా పనిచేసింది. రాజ్యాంగ నిర్ణయ సభ 1947 మేలో తగిన ప్రక్రియ క్లాజును చేపట్టడానికి ఎంతో ముందే దానికి సంబంధించిన బీజాలు పడ్డాయి. ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ నివేదికలో బి.ఎన్.రావు చేసిన వ్యాఖ్యానాన్ని మనం ఇంతకు ముందే చూశాం. తగిన ప్రక్రియపై చేసే ఒక సైద్ధాంతిక వ్యాఖ్య సామాజిక ప్రయోజనాలకు సంబంధించిన శాసనంలో ఏవిధంగా జోక్యం చేసుకుంటుందో ఆయన చెప్పారు. ఆ తరువాత 1947 ఏప్రిల్ 21న జరిగిన

---

*66. ది బెంగాల్ స్టేట్ ప్రిజినర్స్ రెగ్యులేషన్ III ఆఫ్ 1818.*

Poor Students Book - Free Cost Education

అడ్వైజరీ కమిటీ సమావేశంలో తగిన ప్రక్రియ వల్ల ఎదురయ్యే విధానపరమైన ఇబ్బందుల గురించి పంత్‌నీ, పటేల్‌నీ అప్రమత్తం చేశారు. తగిన ప్రక్రియను పాటిస్తే కార్యనిర్వహణాధికారి వ్యక్తులను విచారణ లేకుండా అరెస్టు చేయడం సాధ్యం కాదని రాజగోపాలాచారి, అయ్యర్‌లు వారికి వివరించారు.[67] అయినా సభ తగిన ప్రక్రియను ఆమోదించింది. బి.ఎన్.రావు 1947 అక్టోబర్‌లో వెలువరించిన తన ముసాయిదా రాజ్యాంగంలో 'స్వేచ్ఛ'కు 'వ్యక్తిగత' అన్న విశేషణాన్ని జోడించినప్పటికీ తగిన ప్రక్రియ నిబంధనను కూడా చేర్చారు.[68]

ఆవెంటనే బి.ఎన్.రావు రాజ్యాంగ రూపకల్పనగురించి న్యాయమూర్తులతో, రాజ్యాంగ నిపుణులతో, రాజనీతిజ్ఞులతో చర్చించేందుకు గాను అమెరికా, కెనడా, ఐర్లండ్, ఇంగ్లండ్ దేశాల సందర్శనకు వెళ్లిపోయారు. అమెరికాలో ఆయన అక్కడి సుప్రీంకోర్టు జస్టిస్ ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్‌ని కలుసుకున్నారు. తగిన ప్రక్రియ క్లాజులో న్యాయ సమీక్షాధికారం అనేది అప్రజాస్వామికమైనదిగానూ, న్యాయవ్యవస్థకు భారమైనదిగానూ తాను భావిస్తాననీ, దానిమూలంగా కొందరు న్యాయమూర్తులు దేశ ప్రజాప్రతినిధులు రూపొందించిన శాసనాన్ని చెల్లకుండా చేయొచ్చని ఆయన రావుతో అన్నారు.[69] ఫ్రాంక్‌ఫర్టర్ మీద హార్వర్డ్ లా స్కూల్‌కు చెందిన సుప్రసిద్ధ లాయర్ జేమ్స్ బ్రాడ్లీ థేయర్ ప్రభావం ఎంతో వుంది. ఆయన కూడా చట్టంలోని పొరపాట్ల నుంచి లేదా దుష్ప్రవర్తన నుంచి రక్షణ కల్పించేందుకు ఉద్దేశించిన తగిన ప్రక్రియ క్లాజు అతిగా ఆధారపడితే ప్రజాస్వామిక ప్రక్రియను బలహీనపరచవచ్చనే భావిస్తారు.[70] నిజానికి బి.ఎన్.రావుపై థేయర్ భావాల ప్రభావం ఫ్రాంక్‌ఫర్టర్‌ని కలవకముందే వుంది. తన 'కాన్‌స్టిట్యూషనల్ ప్రిసిడెంట్స్'లో ఆయన థేయర్ తదితరులు 'ప్రజాప్రతినిధుల చేసే తప్పులకు పరిష్కారాన్ని గత అనుభవాలలో కాకుండా సుప్రీంకోర్టులో వెతికే ప్రమాదాలు వున్నాయని 'సూచించిన వైనాన్ని పేర్కొన్నారు.[71] అప్పుడు బి.ఎన్.రావు నొక్కి చెప్పిందీ, ఆతరువాత కూడా కొనసాగించిందీ– తగిన ప్రక్రియకు సంబంధించిన వాస్తవిక అర్థాన్నే తప్ప విధానపరమైన అంశాన్ని కాదు. కానీ, తగిన ప్రక్రియ మద్దతుదార్లు మాత్రం దానిని విధానపరమైన

---

*67. పై దానిలోనే పే.85 చూడండి.*

*68. రావు, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, క్లాజ్ 16. ఈ మార్పు స్వేచ్ఛ ఉద్దేశాన్నీ, అర్థాన్నీ కుంచించుకుపోయేట్టు చేసింది. చూ. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా, పే.11–13.*

*69. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.303. రావు మొదట దీనిని సభ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్‌కు 11 నవంబర్ 1947న ఎయిర్‌మెయిల్ లెటర్ ద్వారా నివేదించారు.; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2–ఎన్/47. విదేశీ పర్యటన వివరాలు ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్‌లో చేర్చారు. దీనిని బి.ఎన్.రావు సోదరుడు బి.శివరావు ఎడిట్ చేశారు. అయితే ఇది 24 నవంబర్ 1947న రాజేంద్రప్రసాద్‌కు సమర్పించిన నివేదికలాగే యథాతథంగా వుంటుంది. చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2–ఎన్/47. అయితే ఈ పుస్తకం బి.ఎన్.రావు తక్షణమే తెలియజేయాలనుకున్న ముఖ్య విషయం ఏమిటో ఈ పుస్తకం సూచించదు.*

*70. ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్, ఫెలిక్స్ ఫ్రాంక్‌ఫర్టర్ రెమినిస్కస్, పే.299–301.*

*71. రావు, కాన్‌స్టిట్యూషనల్ ప్రిసిడెంట్స్, థర్డ్ సిరీస్, పే.23.*

Poor Students Book - Free Cost Education

రక్షణలకోసమే, ముఖ్యంగా కార్యనిర్వాహక అధికార్ల విచ్చలవిడి చర్యలను అడ్డుకోవడం కోసమే దానిని అలాగే వుంచి వుంటారు.

ఫ్రాంక్‌ఫర్టర్‌తో జరిపిన చర్చల ఫలితంగా బి.ఎన్.రావు తన ముసాయిదా రాజ్యాంగంలో ఒక సవరణను ప్రతిపాదించారు: 'రాజ్యాంగం నిర్దేశించిన తన ప్రాథమిక విధులను నిర్వహించడంలో భాగంగా రాష్ట్రం చేసిన ఒక శాసనం – వ్యక్తులకు హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కుల్లో ఒక హక్కుకు భంగం కలిగిస్తున్నప్పుడు మొదటిదే నెగ్గుతుంది. మరోవిధంగా చెప్పాలంటే వ్యక్తిగత హక్కుపై సాధారణ హక్కే నెగ్గుతుంది.'[72] అయితే 1947లో జరిగిన ముసాయిదా కమిటీ సమావేశంలో తను ప్రతిపాదించిన ఈ సవరణకు సభ్యుల మద్దతును పొందలేకపోయారు. దాంతో తను అనుకున్న ఫలితాన్ని ఇతర పద్ధతులలో రాబట్టుకునేందుకు గాను ఆయన 'చట్టం పేర్కొన్న పద్ధతి ప్రకారం' అన్న పదబంధానికి అనుకూలంగా తగిన ప్రక్రియ క్లాజును ఎత్తివేయాలని సూచించారు. ఫ్రాంక్‌ఫర్టర్ భావాల పట్ల బి.ఎన్.రావు కనబరిచిన ఉత్సుకతను చూసే ముసాయిదా కమిటీ ఈ అంశాన్ని పునఃపరిశీలించేందుకు అంగీకరించింది.[73]

ముసాయిదా కమిటీ 1948 జనవరి సమావేశాల సందర్భంగా ఈ అంశాన్ని చేపట్టింది. తగిన ప్రక్రియను మినహాయించాలని సభ్యులు జనవరి 19 తర్వాత ఏదో ఒకసమయంలో నిర్ణయించారు. ఏం జరిగిందో కచ్చితంగా తెలియదు కానీ ఆ సంఘటనను కొంతమేరకు ఊహించవచ్చు. ఆనాడు ముసాయిదా కమిటీలో వున్న ఏడుగురు (అంబేద్కర్ అధ్యక్షులు, మున్షీ, అయ్యర్, ఎన్.జి.అయ్యంగార్, డి.పి.ఖైతాన్, ఎన్.మాధవరావు, మహమ్మద్ సాదుల్లా) సభ్యుల్లో నలుగురు తగిన ప్రక్రియను సమర్థించారు. వాళ్లు మున్షీ, అయ్యర్, అంబేద్కర్, సాదుల్లాలు. అయ్యంగార్ మాత్రం కచ్చితంగా మద్దతు తెలిపివుండరు. ఎన్.ఎం.రావు సంగతి తెలియదు. మార్వాడి అయిన ఖైతాన్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు సన్నిహితుడు, ఆయన దీనిని వ్యతిరేకించి వుంటారు. తగిన ప్రక్రియను తొలిగించాలంటే నలుగురిలో ఒకరు తన పక్షం నుంచి మారాల్సి వుంటుంది. ఆ పని ఎ.కె.అయ్యరే చేసివుంటారనిపిస్తోంది. విదేశాలనుంచి తిరిగి వచ్చిన తరువాత బి.ఎన్.రావు అయ్యర్‌ను అనేకసార్లు కలిసి తగిన ప్రక్రియను నిర్వచించినప్పుడు స్వతసిద్ధంగా వచ్చే ప్రమాదాల గురించి వివరించి ఒప్పించే ప్రయత్నం చేశారు.[74] ఆ తదనంతర కాలంలో ఇదే క్లాజును తీవ్రంగా వ్యతిరేకించినవాళ్లలో అయ్యర్ ముందువరుసలో వుండటం మనం చూస్తాం. అంబేద్కర్ లేదా సాదుల్లా కూడా తమ అభిప్రాయాల్ని మార్చుకున్నారా అన్నది

*72. రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.302; ఆయన సూచించిన సవరణలోని అంశాలకోసం చూ. అదే పుస్తకంలో పే. 313.*

*73. 22 జులై 1949నాడు ఒకప్పుడు సభ సచివాలయ హెడ్‌గా, ప్రస్తుతం హోమ్ సెక్రటరీగా వున్న హెచ్.వి.ఆర్.అయ్యంగార్ నెహ్రూ ప్రైవేట్ సెక్రటరీ ఎ.వి.పాయ్‌కి రాసిన లేఖలో. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*74. కె.ఎం.మున్షీ తదితరులు ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూల నుంచి.*

Poor Students Book - Free Cost Education

సందేహమే. మున్షీ మాత్రం కచ్చితంగా మారలేదు. కానీ అయ్యర్ ఓటు ఒక్కటే ఇక్కడ సరిపోతుంది. తగిన ప్రక్రియను తొలగించడానికి మరో ముఖ్యమైన కారణం బహుశ అంతకు ముందరి సంవత్సరం ఉత్తర భారతదేశంలో చెలరేగిన మత కల్లోలాన్ని చల్లార్చడానికి ప్రివెంటివ్ డిటెన్షన్ విశేషంగా తోడ్పడివుండటం. దాంతో దానిపై నమ్మకం మరింత పెరిగింది. ఈ అభిప్రాయం ఇంకా వుంటే ఆ తరువాత కొద్దిరోజులకే జనవరి 30న గాంధీ హత్య వల్ల ఏర్పడిన సంక్షోభంతో మరింత బలపడివుండేది. తగిన ప్రక్రియను తొలగించాలన్న తన నిర్ణయాన్ని 'చట్టం నిర్దేశించిన విధానం ప్రకారం' అన్న పదజాలంతో సమర్థించుకుంటూ ముసాయిదా కమిటీ ఆ రెండోదే 'మరింత నిర్దిష్టంగా వుంది' అని పేర్కొంది.[75]

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ముసాయిదా కమిటీ చర్యను ఆమోదించలేదనే విషయం వారు ఆ ముసాయిదాకు ప్రతిపాదించిన సవరణల వల్ల స్పష్టమవుతోంది. ఈ క్రమంలో ముందుగా వినిపించిన స్వరం కె.ఎం.మున్షీది. ఆయన పట్టుపట్టడం వల్లనే ముసాయిదా కమిటీ ఈ అంశాన్ని 1948 మార్చి సమావేశాల్లో తిరిగి పరిశీలించేందుకు ఒప్పుకుంది. కానీ తగిన ప్రక్రియను అధికరణం 15లో చేర్చేందుకు మాత్రం నిరాకరించింది.[76] కొద్ది నెలల వ్యవధిలోనే మరో ఇరవై మంది సభ్యులు వ్యక్తిగత స్వేచ్ఛను న్యాయపరిధిలో విచారణ యోగ్యమైనదిగా చేయాలంటూ సవరణలను ప్రతిపాదించారు. వారిలో పన్నెండు మంది తగిన ప్రక్రియను కూడా తిరిగి చేర్చారు. మిగతా ఎనిమిది మంది 'చట్టం నిర్దేశించిన విధానం' అన్న పదజాలం స్థానంలో 'చట్టాన్ని అనుసరించి' అన్న పదజాలాన్ని చేర్చివుంటారు. ఈ రెండో పదజాలంలోని 'చట్టం' అంటే శాసన సభ ఆమోదించిన చట్టం అని లేదా సహజ శాసనం అనీ లేదా సహజ న్యాయం అనీ అర్థం చెప్పుకోవచ్చు.'చట్టం నిర్దేశించిన విధానం' అన్న పదజాలం అర్థం మాత్రం శాసన సభ రూపొందించిన చట్టం అని మాత్రమే చెప్పాల్సి వుంటుంది. 'చట్టాన్ని అనుసరించి' అన్న పదజాలం ఉద్దేశం ఈ నిబంధన న్యాయ విచారణకు యోగ్యమైనది అనే.[77]

ఈ సవరణను సమర్థించిన వాళ్లల్లో డా.పట్టాభి సీతారామయ్య, 1948–49లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు; టి.టి.కృష్ణమాచారి, ఆ తదనంతరం ముసాయిదా కమిటీ సభ్యులయ్యారు; కె.సంతానం; ఎం.ఎ. అయ్యంగార్, రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) డిప్యూటీ స్పీకర్; డా.బి.వి.కేస్కర్, విదేశాంగ వ్యవహారాల సహాయ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి; ఎస్.ఎల్.సక్సేనా; ఠాకూర్ దాస్ భార్గవ; హుకుమ్ సింగ్, అకాలీ

---

*75. ముసాయిదా రాజ్యాంగం, మొదటి పాదసూచిక, పే.8. 1946 నాటి జపాన్ రాజ్యాంగంలోని అధికరణం XXXIను కమిటీ పూర్వోదాహరణగా పేర్కొంది.*

*76. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్, 23 మార్చి 1948 ; మున్షీ పత్రాలు.*

*77. చూ. ఎం.ఎ.బేగ్ ప్రసంగాలు (సిఎడి VII, 20, 845), టి.డి.భార్గవ (అందులోనే 845). ఈ అభిప్రాయాన్ని ధృవీకరించే సుప్రీంకోర్టు నిర్ణయం కోసం చూ. ఈ పుస్తకంలో పే.113. సవరణల వివరాలకోసం చూ. అమెండ్‌మెంట్ బుక్ 1, పే.55–57.*

Poor Students Book - Free Cost Education

సిక్కుల నేత; మరో నలుగురు సభలోని ముస్లిం లీగ్ సభ్యులు వున్నారు. ఆ తదనంతర చర్చల్లో సవరణలు సమర్పించని అనేకమంది సభ్యులు తగిన ప్రక్రియకు అనుకూలంగా మాట్లాడారు. అలాంటి వారిలో ఒకప్పటి లాహోర్ హైకోర్టు జడ్జి సర్ టేక్ చంద్ బక్షీ కూడా వున్నారు.

1948 డిసెంబర్ 6, 13 తేదీలలో 15వ అధికరణం చర్చ నిమిత్తం రాజ్యాంగ నిర్ణయ సభ ముందుకు వచ్చినప్పుడు తగిన ప్రక్రియ సమర్థకులు దానిపై వెంటనే విమర్శలు సంధించారు. ప్రివెంటివ్ డిటెన్షన్‌పై మహబూబ్ అలీ బేగ్ లేవనెత్తిన అనేక అంశాలు చర్చలో ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. 'చట్టం నిర్దేశించిన విధానం' అన్న పదజాలాన్ని ముసాయిదా కమిటీ జపాన్ రాజ్యాంగం నుంచి ఉదాహరణగా తీసుకుని వాడుతోందని బేగ్ అన్నారు. అయితే, జపాన్ రాజ్యాంగంలో తగిన ప్రక్రియ వర్తించక ప్రమాదంలో వున్న అనేక ప్రాథమిక హక్కులకు ప్రత్యేకంగా రక్షణ కల్పించారని చెప్పారు. ఉదాహరణకి తగిన కారణాలుండి, తనపై మోపిన ఆరోపణలను తెలియజేసిన సందర్భంలో తప్ప ఒక వ్యక్తిని నిర్బంధించకూడదు అనే హక్కులో న్యాయ సహాయం పొందే హక్కు, తక్షణమే బహిరంగ న్యాయ స్థానంలో విచారణా హక్కు, అలాగే వారంటు లేకుండా ఇంట్లో ప్రవేశించి, సోదా జరపడం వంటి చర్యల నుంచి రక్షణ పొందే వ్యక్తిగత హక్కు వున్నాయి అని వివరించారు.[78]

తగిన ప్రక్రియకు సంబంధించి హక్కులను నిర్ణయించే వ్యాఖ్యానం వ్యక్తి స్వేచ్ఛకు వర్తిస్తుందే తప్ప ఒప్పందంతో కూడిన స్వేచ్ఛకు వర్తించదు అన్నారు కె.ఎం.మున్షీ. ఈ ప్రాతిపదిక మీదనే అమెరికా సుప్రీం కోర్టు ఈ శతాబ్ది మొదట్లో కొన్ని సామాజిక చట్టాలు తగిన ప్రక్రియను ఉల్లంఘించాయి కాబట్టి అవి రాజ్యాంగ విరుద్ధమంటూ తీర్పు ఇచ్చిందనీ ఆయన చెప్పారు. 'ఒక వ్యక్తి వ్యక్తిగత స్వేచ్ఛను లాగేసుకునే అధికారాన్ని ప్రభుత్వానికి యిచ్చేలా ఒక చట్టాన్ని ఆమోదించినప్పుడు కోర్టు ఆ కేసుకు సంబంధించిన పరిస్థితులు చట్టంలో పేర్కొన్నట్టు వున్నాయా లేదా అని పరిశీలిస్తుందనీ, తీర్పు వ్యక్తిగత స్వేచ్ఛకూ సామాజిక నియంత్రణకూ మధ్య ఊగిసలాడి నిలకడ వస్తుందని' మున్షీ అన్నారు.[79] ఇతర సభ్యులు ఆ వాదనను ఆమోదించారు. సామాజిక సంస్కరణ చట్టానికి ఆటంకం కలిగించకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరించే కార్యనిర్వహణాధికారుల చర్యల నుంచి వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ కల్పించాలని వాళ్లు భావించారు.[80]

---

78. *సిఎడి VII, 20, 844-5. బేగ్ ఇక్కడ అమెరికా కనుసన్నలలో రూపొందిన జపాన్ రాజ్యాంగంలోని అధికరణాలు XXXII, XXXIV, XXXV ప్రస్తావించారు.*

79. *సిఎడి VII, 20, పే. 852.*

80. *ఉదాహరణకి అధికరణం 15కు సమర్పించిన సవరణల్లో రెండు స్పష్టంగా తగిన ప్రక్రియను ఎప్పుడూ ఒక వ్యక్తికి ఒప్పంద స్వేచ్ఛ నిరాకరించినట్టు చెప్పేందుకు ఉపయోగించకూడదని పేర్కొన్నాయి. అమెండ్‌మెంట్ బుక్ 1, సవరణలు 516, 518, పే. 55.*

Poor Students Book - Free Cost Education

ప్రజాభద్రత రీత్యా తగిన ప్రక్రియకూ ప్రివెంటివ్ డిటెన్షన్‌కూ మధ్య వున్న వైరుధ్యంపై ప్రతిఒక్కరి మనసులో వున్న మాటనే మున్షీ కూడా ప్రస్తావించారు. ఇంకా అపరిష్కృతంగా వున్న దేశ సమస్యల రీత్యా తగిన ప్రక్రియ అనేది ఒక ప్రమాదకరమైన వ్యవహారమని అనేకమంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు నమ్ముతున్నట్టు గ్రహించానని ఆయన చెప్పారు. కానీ తగిన ప్రక్రియ వ్యక్తిని అతని ప్రాథమిక హక్కుల మీద ప్రత్యర్థులు చేసే దాడి నుంచి కాపాడుతుంది, అదేసమయంలో ప్రజా భద్రతకు ముప్పుగా కూడా పరిణమించేందుకు ఆస్కారం వుంది. ఎందుకంటే కోర్టులు ప్రొవిన్షియల్ ప్రజా భద్రతా చట్టాలను (చాలా కేసుల్లో ప్రివెంటివ్ డిటెన్షన్ పొందుపరచబడివుంది) సమర్థిస్తాయి. ఈవిధంగా వ్యక్తినీ, సమాజాన్నీ రక్షించినట్టు అవుతుంది.[81]

అంబేడ్కర్ అటు తగిన ప్రక్రియపై వున్న తన నమ్మకానికీ, ఇటు అధికారిక హోదా ప్రకారం తన కమిటీ నిర్ణయాన్ని సమర్థించడానికీ మధ్య చిక్కుకుని సంఘర్షణకు గురయ్యారు. రాజ్యాంగంలో తగిన ప్రక్రియను చేర్చడం వల్ల కలిగే పర్యవసానాలను ఆయన వివరిస్తూ దానిని మినహాయించాలన్నారు. ఆతరువాత 'సభ ఏది సబబనుకుంటే ఆ నిర్ణయం తీసుకోవచ్చు' అన్నారు.[82]

ఎ.కె.అయ్యర్ ముసాయిదా కమిటీ నిర్ణయాన్ని సమర్థించారు. తగిన ప్రక్రియ విషయంలో తను మనసు మార్చుకున్నట్టు ఆయన మొట్టమొదటిసారిగా రాజ్యాంగ నిర్ణయ సభా వేదిక మీద ప్రకటించారు. తగిన ప్రక్రియపై హక్కులను నిర్ణయించే వ్యాఖ్యానం సామాజిక చట్టాన్ని దెబ్బతీస్తుందన్న భావనతో ఆయన ఇప్పుడు తగిన ప్రక్రియను మినహాయింపును సమర్థిస్తున్నారు. 1947 ఏప్రిల్‌లో ఆయన ఈ విషయంలో సమస్యను ఎదుర్కొనేందుకు సిద్ధపడ్డ వైనం ఇక్కడ గుర్తుచేసుకోవచ్చు.[83] తగిన ప్రక్రియకు సంబంధించిన విధానపరమైన ప్రాముఖ్యతను ప్రస్తావించకుండానే ఆయన ఈ పనిచేశారు. ఆ సమయంలో చర్చకు ఈ అంశం అత్యంత కీలకంగా వుండింది. అంతేకాకుండా, కొత్తవాదనలేమీ లేకుండా కేవలం తను గతంలో తిరస్కరించిన వాటినే పట్టుకుని తన నిర్ణయాన్ని ఆయన సమర్థించుకున్నారు. తన మనసును ఎందుకు మార్చుకున్నారో ఆయన తెలియజేయలేదు.[84] సభ నాయకత్వం గతంలో ఎప్పుడూ ఇంత దయనీయంగా ప్రవర్తించలేదు.

---

*81. సిఎడి VII, 20, 852.*

*82. సిఎడి VII, 20, 1001.*

*83. చూ. 21 ఏప్రిల్ 1947నాటి అడ్వైజరీ కమిటీ సమావేశ వివరాలు, రాజేంద్రప్రసాద్ పత్రాలు.*

*84. సిఎడి VII, 20, 854. సభలో మాట్లాడడానికంటే కేవలం మూడు రోజుల ముందే అయ్యర్ ఈ అంశాలలో చాలావాటిని ఎత్తిచూపుతూ నెహ్రూకు గట్టిగా ఒక నోటును పంపించారు. నోట్ తేది 3 డిసెంబర్ 1948; అయ్యర్ పత్రాలు. ఆ తర్వాత అయ్యర్‌లో తగిన ప్రక్రియ మీద అనుమానం దారుణమైన స్థాయికి చేరుకుంది. ఒక సందర్భంలో ఆయన 'తగిన ప్రక్రియ మాట రాజ్యాంగంలో వుంటే ప్రభుత్వం ఎలాంటి డిటెన్షన్ చట్టాలను కలిగి వుండకుండా చేస్తుంది, దేశబహిష్కరణ చట్టాలతో పాటు చివరికి ఎలాంటి కార్మిక నిబంధనలకు సంబంధించిన చట్టాలను కూడా లేకుండా చేస్తుంది' అని సభకు చెప్పారు. సిఎడి IX, 35, 1535.*

Poor Students Book - Free Cost Education

సవరణలన్నీ వీగిపోయి, ముసాయిదా రాజ్యాంగంలో భాగంగా 15వ అధికరణం తగిన ప్రక్రియ లేకుండానే 1948 డిసెంబర్ 13న ధృవీకరించబడింది. వైరుధ్యం తీవ్రస్థాయిలో వుంది కాబట్టి దానిని అంగీకరింపజేసేందుకు బహుశా విప్‌ను వినియోగించి వుండవచ్చు. 'తగిన ప్రక్రియను ఆలాగే వుంచాలని సభలో గణనీయమైన సంఖ్యలో సభ్యులు కోరుతున్నారని' అయ్యర్ గుర్తించారు.[85] తగిన ప్రక్రియ మినహాయింపు పట్ల ప్రజా స్పందన 1949లో ఏమాత్రం సానుకూలంగా లేదు. 'బయట అధికరణం 15ను విమర్శించినంత తీవ్ర స్థాయిలో ముసాయిదా రాజ్యాంగంలోని ఏ భాగాన్నీ విమర్శించలేదని 1949 సెప్టెంబర్‌లో అంబేడ్కర్ సభకు నివేదించారు.[86] ఈవిధమైన ప్రతిస్పందనకు, కార్యనిర్వహణాధికార్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తారు, అణచివేతకు పాల్పడతారు అన్న ఇంత విస్తృతమైన భయానికి మూలాలు భారతదేశ ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాలలో వున్నాయి. కొంతమేరకు వివిధ హక్కుల సమస్యపై రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహరించిన తీరులో వున్నాయి. ఈ అంశాన్ని 1949 సెప్టెంబర్‌లో పునస్సమీక్షించాలని ఎందుకు సిద్ధపడ్డారో అర్థం చేసుకోవాలంటే దీనిని ఇక్కడతో ఆపి ఈ పరిస్థితిని పరిశీలించాలి.

భారతదేశానికి ప్రివెంటివ్ డిటెన్షన్ అనేది అధికారికంగా 1818నాటి బెంగాల్ స్టేట్ ప్రిజినర్స్ రెగ్యులేషన్-3 తో పాటు వచ్చింది. అది భారతదేశంలో 'ముందుజాగ్రత్త చర్యలో భాగంగా నిర్బంధించే అంశానికి సంబంధించిన అతి పురాతనమైన చట్టం.'[87] దానిని 1819, 1827 సంవత్సరాలలో వరుసగా మద్రాసు, బొంబాయి ప్రెసిడెన్సీలకు విస్తరించారు. ఈ మూడు రెగ్యులేషన్లు శాశ్వతమైనవి. 1879 నుంచి 1929 మధ్య వాటిని భారతదేశంలోని ఇతర ప్రాంతాలకు పొడిగించారు. ప్రివెంటివ్ డిటెన్షన్‌ను ఇతర పద్ధతుల్లో కూడా సాధికారికం చేశారు. ప్రొవిన్షియల్ శాసన సభలు అట్లాంటి చట్టాలను రూపొందించాయి. 1915, 1939 సంవత్సరాల డిఫెన్స్ ఆఫ్ ఇండియా యాక్టుల ద్వారా డిటెన్షన్‌కు అధికారమివ్వడమో, నిర్బంధించే అధికారాన్ని ఇతర్లకు ఇచ్చే అధికారాన్ని కల్పించడమో చేశారు. ఇది అంత పేరుపొందని రౌలట్ యాక్ట్ ద్వారా, 1944 నాటి రిస్ట్రిక్షన్ అండ్ డిటెన్షన్ ఆర్డినెన్స్-3 వంటి చట్టాల ద్వారా జరిగింది.[88]

అప్పుడు కాంగ్రెస్‌వాదులు (ప్రత్యేక పాలకవర్గ నేతలందరితో పాటు ఇంకా అనేకమంది) చాలావరకు ఈ డిటెన్షన్ ఉత్తర్వులతో జైలుపాలవుతుండేవారు. 1937 నుంచి 1939 వరకు వారు అధికారంలోకి వచ్చిన రెండేళ్ల కాలంలో కొన్ని చట్టాలను రద్దు చేశారు. అయినా కాంగ్రెస్ మంత్రివర్గాలు కూడా తిరుగుబాటును ప్రేరేపించాయన్న

---

*85. పైదానిలోనే, పే.853.*

*86. సిఏడి IX, 35, 1497.*

*87. ఎ. గ్లెడ్‌హిల్, ది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా, పే.173.*

*88. మహమ్మద్ ఇక్బాల్, ది లా ఆఫ్ ప్రివెంటివ్ డిటెన్షన్ ఇన్ ఇంగ్లాండ్, ఇండియా అండ్ పాకిస్థాన్, పే.137.*

Poor Students Book - Free Cost Education

ఆరోపణతో ప్రత్యేక అధికారాలు, ఎమర్జెన్సీ చట్టాల కింద ఇతరులను ప్రావిక్యూట్ చేశారు.[89] ఆతరువాత 1947 నుంచి 1950 వరకు దేశ వ్యాప్తంగా పౌర భద్రత, ప్రజా రక్షణ చట్టాలు చాలా వచ్చాయి. పన్నెండు ప్రావిన్సులు అట్లాంటి చట్టాలను చేశాయి. 1818 నాటి 'ది బెంగాల్ రెగ్యులేషన్‌ను బెంగాల్ స్టేట్ ప్రిజినర్స్ రెగ్యులేషన్స్ (అడాప్టేషన్) ఆర్డర్' పేరిట యథాతథంగా ఆధునీకరించి 1947లో ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ కింద అప్పటి గవర్నర్ జనరల్ ప్రకటించారు.[90]

ప్రొవిన్షియల్ పౌర భద్రతా చట్టాల మధ్య పోలికలు వున్నప్పటికీ నిర్బంధించిన వ్యక్తి రక్షణ స్థాయికి సంబంధించి ఎంతో తేడాలు కూడా వున్నాయి. ఈ చట్టాలు ఒక వ్యక్తిని పదిహేను రోజుల నుంచి ఆరునెలల వరకు నిర్బంధించేందుకు అనుమతిస్తున్నాయి. కొన్ని ప్రావిన్సులైతే ఈ కాలాన్ని ఇంకా పొడిగించేందుకు కూడా అనుమతిస్తున్నాయి. యునైటెడ్ ప్రావిన్సులు మినహా మిగతా అన్ని ప్రావిన్సుల చట్టాలు నిర్బంధించబడిన వ్యక్తికి అతనిని ఏ ఆరోపణలపై నిర్బంధిస్తున్నారో తెలియజేయాలని నిర్దేశిస్తున్నాయి. 1949 నాటి యునైటెడ్ ప్రావిన్సుల చట్టాలు కారణాలు తెలుపకుండానే ఒక వ్యక్తిని ఆరునెలలపాటు నిర్బంధించేందుకు అనుమతించాయి. ఆ నిర్బంధాన్ని పొడిగించాలనుకున్నప్పుడు మాత్రం ఆ విషయం సదరు వ్యక్తికి తెలియజేసి కేసు వివరాలను ప్రత్యేక ట్రిబ్యునల్ దృష్టికి తీసుకెళ్లాల్సి వుంటుంది. బొంబాయి చట్టం తప్ప ఈ చట్టాలన్నీ నిర్బంధించబడిన వ్యక్తికి తన నిర్బంధానికి వ్యతిరేకంగా నివేదించుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాయి. అయితే కొన్ని చట్టాలు మాత్రం గవర్నర్ కోరుకున్నప్పుడు మాత్రమే అట్లాంటి నివేదనలను పరిశీలిస్తారని పేర్కొన్నాయి. కొన్ని ప్రొవిన్షియల్ చట్టాలు మాత్రం నిర్బంధితుడికి న్యాయ సహాయం తీసుకునేందుకు అనుమతించాయి. 1948 నాటి ది వెస్ట్ బెంగాల్ యాక్ట్-3 నిర్బంధం మూడు నెలలకు మించినప్పుడు ప్రొవిన్షియల్ ప్రభుత్వం ఆ కేసును కలకత్తా హైకోర్టు జడ్జి ముందు పెట్టాలని, కారణాలు సరిగా లేకపోతే జడ్జి ఆ వ్యక్తిని విడుదల చేయవచ్చని పేర్కొంది. ఒకవేళ జడ్జి నిర్బంధం కొనసాగిస్తే ఆ వ్యక్తి ఇంకో ఆర్నెళ్లు నిర్బంధంలో వుంటాడు. ఆతరువాత కేసు హైకోర్టు జడ్జి ముందు పెట్టాల్సి వుంటుంది.[91]

---

*89. చూ. కూప్‌లండ్, ది ఇండియన్ ప్రాబ్లమ్, వాల్యూమ్ 2, చాప్టర్ 12. ఉదాహరణకి 1938లో ఒక ఎఐసిసి తీర్మానంలో 'పౌరహక్కు అనేది రెచ్చగొట్టడం, హింసను ప్రేరేపించడం, పచ్చి అబద్ధాలను ప్రచారం చేయడం వంటి చర్యలకు పాల్పడడానికి కాదని ప్రజలను కాంగ్రెస్ పార్టీ హెచ్చరిస్తోంది' అని పేర్కొన్నారు. ఐఎఆర్ 1938, 2, పే.278. ఇది మతకల్లోలాలను దృష్టిలోపెట్టుకుని అన్న మాట. అయితే సాధారణంగా కాంగ్రెస్ మంత్రివర్గాలు డిటెన్షన్ చట్టాలను పార్టీ ఖండించినరీతిలోనే నడచుకున్నాయి. ఆ మంత్రివర్గాల హయాంలో అలాంటి చట్టాలు కొట్టివేయడమో, రద్దయిపోవడమో జరిగింది. చూ. కూప్‌లండ్ పై పుస్తకం.*

*90. ఈ చర్యను భారత శిక్షా స్మృతిలోని సెక్షన్ 9 కింద తీసుకోవడం జరిగింది, ఇక్బాల్, ది లా ఆఫ్ ప్రివెంటివ్ డిటెన్షన్ ఇన్ ఇంగ్లండ్, ఇండియా అండ్ పాకిస్థాన్, పే.126.*

*91. పై పుస్తకంలోనే పే.166-3.*

**Poor Students Book - Free Cost Education**

ముందు జాగ్రత్త చర్యగా నిర్బంధించడాన్ని అనుమతించే ఈ చట్టాలను విచ్చలవిడిగా, క్రూరంగా వినియోగించిన దాఖలాలు లేవు. ఆలోచనలను అదుపుచేసేందుకో, ప్రజలను భయపెట్టి లొంగదీసుకునేందుకో ఈ చట్టాలు ఉద్దేశించబడలేదు. వాస్తవంగా విధ్వంసానికి పాల్పడేవారిని, రైల్వే ఆస్తులపై లేదా ఇతర ప్రభుత్వ ఆస్తులపై దాడులు చేసేవారిని, మతకల్లోలాలనూ, హింసనూ ప్రేరేపించేవారిని తద్వారా దేశ భద్రతకు భంగం కలిగించేవారిని నియంత్రించేందుకు మాత్రమే వినియోగించబడ్డాయి. రాజ్యాంగ నిర్ణయ సభలో ముస్లిం లీగ్‌కి చెందిన అనేకమంది సభ్యులు ఈ 'చట్ట విరుద్ధమైన చట్టాల'కు వ్యతిరేకంగా మాట్లాడారు. హిందూమతానికి చెందిన ప్రభుత్వాలు ముఖ్యంగా యునైటెడ్ ప్రావిన్సులు మతకల్లోలాలు చెలరేగిన ప్రాంతలలో హిందువుల మీద కంటే ముస్లింల మీదనే ఈ చట్టాలను ఎక్కువగా ఉపయోగించారని వాళ్లు ఆరోపించారు. ఆ ఆరోపణల్లో కొంత నిజం వుండొచ్చని ఎవరైనా అనుకుంటారు. కానీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ప్రివెంటివ్ డిటెన్షన్‌కు పలు నిబంధనలు వుండటం అవసరం అనే భావించారు, చర్చ సందర్భంగా చాలా తక్కువమంది డిటెన్షన్ విధానాన్ని విమర్శించారు.[92] ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాలను అమలు చేసేటప్పుడు ప్రభుత్వాలు ఇతర ప్రాథమిక హక్కులను ఎక్కడ అతిక్రమిస్తాయో అన్నది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల భయం.

ఈ భయానికి మూలాలు 1947లో వున్నాయి. అప్పుడు ఉత్తర ప్రత్యుత్తరాలలో గోప్యతకు హామీ, వారంటు లేకుండా అరెస్టులను నివారించేందుకు హామీ యిచ్చే క్లాజులను హక్కులలో చేర్చాలన్న సిఫారసులను అడ్వైజరీ కమిటీ తిరస్కరించిన విషయం గుర్తుండేవుంటుంది.[93] మున్షీ సమర్పించిన ముసాయిదాలో ఏ వ్యక్తినీ కారణాలు తెలుపకుండా అరెస్టు చేయకూడదనీ, నిర్బంధించిన ఇరవై నాలుగు గంటల్లో ఆ వ్యక్తిని మెజిస్ట్రేటు ముందు హాజరుపరచాలనీ వున్న క్లాజును కూడా సలహా సంఘం పక్కనపెట్టింది. ప్రాథమిక హక్కులపై జరిగిన వివిధ చర్చల సందర్భంగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఈ హక్కులన్నింటినీ పొందుపరచాలని వాదించారు. కొన్ని హక్కుల విషయంలో సభ వెలుపలి వ్యక్తుల నుంచి అదనపు ఒత్తిడి వచ్చింది. ఉదాహరణకు 'ఇండియన్ లా రెవ్యూ' పత్రికా సంపాదకులు, కలకత్తా బార్‌కు చెందిన ఇతర సభ్యులు 'ఎలాంటి సోదాలూ, స్వాధీనాలూ ఉండవు' అనే నిబంధనని హక్కులకు జతచేయాలని సూచించారు.[94] అంబేడ్కర్ అయితే 1948 డిసెంబర్ 3న సభా వేదికమీద ఇలాంటి ఒక నిబంధనను ఆమోదించారు. కానీ, ఆతరువాత ఎప్పుడో దానిని చడీచప్పుడు లేకుండా వదిలివేయడం జరిగింది.

---

*92. ఉదాహరణకి ప్రివెంటివ్ డిటెన్షన్ అంశం శాసన సంబంధమైన జాబితాల్లో (సిఏడి 9, 20, 730; సిఏడి 9, 23, 866) అనేక సార్లు సముచితంగా ప్రస్తావించబడింది. దాని ఉనికిని ఎప్పుడూ ప్రశ్నించడం జరుగలేదు. చూ. సిఏడి 8, 3, 73.*

*93. ఇదే పుస్తకంలో 72వ పేజీ చూడండి.*

*94. ఐటమ్ 3, సజెస్టెడ్ అమెండ్‌మెంట్స్ టు ది కాన్‌స్టిట్యూషన్; రాజేంద్రప్రసాద్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

నేరాలను నిరోధించేందుకు చేసే కృషిలో భాగంగా అలాంటి హక్కులను మినహాయించడం సబబేనని అయ్యర్ తదితరులు భావించివుండవచ్చు. అయితే రక్షణ లేకపోతే అమాయకులు కష్టనష్టాలకు గురికావచ్చని కూడా సభ సభ్యులు గ్రహించారు. ఏది ఏమైనా సూత్రం మాత్రం ఒక్కటే. తగిన ప్రక్రియ క్లాజు అటువంటి హక్కుల నిబంధనల లక్ష్యాలను నెరవేర్చి వుండేది; అది ముసాయిదాలో వున్నంత కాలం అన్నీ కోల్పోవడం జరుగలేదు. కానీ ఎప్పుడైతే దానిని తొలగించారో– ప్రత్యేకించి ప్రావిన్సులలో రకరకాల నిర్బంధ చట్టాలు అమలులో వున్నందువల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఇతర హక్కులు కూడా పోయినట్టు భావించారు. వాళ్లు 1948 డిసెంబర్‌లో విప్‌ను శిరసావహించారు, తగిన ప్రక్రియ క్లాజు లేని అధికరణం 15ను ఆమోదించారు. కానీ, 1949 సెప్టెంబర్ నాటికల్లా వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన కొన్ని రక్షణలనైనా పునరుద్ధరించాలని, మిగిలిన స్వేచ్ఛను సరిదిద్దాలనీ నిర్ణయించుకున్నారు.

కార్యనిర్వహణాధికార్లకు వున్న నిర్బంధించే అధికారాన్ని తగ్గించేందుకు గాను ముగ్గురు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు 1949 మేలో సవరణలను ప్రతిపాదించారు.[95] వాటిలో థాకూర్ దాస్ భార్గవ ప్రతిపాదించిన సవరణ కీలకమైనది. అందులో ప్రజాశాంతికి, దేశ భద్రతకు భంగం కలిగించే... వివిధ వర్గాలపై, సమాజాలపై దుష్ప్రభావం చూపే ప్రమాదకరమైన, వినాశకరమైన కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు ఆరోపణలున్న వారిని మినహా ఇతరులను విచారణ లేకుండా నిర్బంధించకూడదు అని ప్రతిపాదించారు. భార్గవ ప్రతిపాదన ప్రకారం అసాధారణ లేదా ప్రమాదకరమైన పరిస్థితి నెలకొని వుందని కార్యనిర్వహణాధికారి ప్రకటించిన తరువాత మాత్రమే నిర్బంధించడం అనేది జరగాలి. ఆ ప్రకటనను మాత్రం కోర్టులో ప్రశ్నించడానికి వీలుండకూడదు. హైకోర్టు జడ్జి లేదా తత్సమాన హోదా వున్నవారు నిర్వహించే స్వతంత్ర ట్రిబ్యునల్ ముందు ప్రవేశపెట్టకుండా ఏ వ్యక్తినీ పదిహేను రోజులకు మించి నిర్బంధంలో వుంచకూడదు. పదిహేను రోజులకు మించి నిర్బంధించాల్సి వస్తున్న కేసుల విషయంలో ప్రత్యేక ట్రిబ్యునల్ త్రైమాసిక సమీక్షలు జరపాలి. ఎవరినీ ఒక సంవత్సరం కంటే ఎక్కువ కాలం నిర్బంధించకూడదు.[96]

రాజ్యాంగ నిర్ణయ సభ తన నేతల మీద చేసిన ఒత్తిడి ఆగస్టు, సెప్టెంబర్ మాసాలనాటికి సత్ఫలితాలనిచ్చింది. భావోద్వేగాల మధ్య ఆ నెలల్లో సమాఖ్యవాదం, నష్టపరిహారం, భాష వంటి ఇతర చిక్కు సమస్యలపై తుది నిర్ణయం తీసుకోవలసి వుండింది.

---

*95. 5 మే 1949 నాటి సమగ్ర జాబితాలోని 52, 53, 54 సవరణలు; ఆర్డర్స్ ఆఫ్ ది డే, 5 మే 1949. ఈ సవరణలను జడ్. హెచ్. లారి, మహమ్మద్ తాహిర్ అనే ఇద్దరు ముస్లింలూ, టి. డి. భార్గవ సమర్పించారు. గట్టి కారణం వుంటే తప్ప నిర్బంధించడం అనేది వుండకూడదు అని లారి, తాహిర్‌ల సవరణలు పతిపాదించాయి. అవి వేగంగా బహిరంగ విచారణను జరిపించాలని అవి కోరాయి. రాజ్యాంగ నిర్ణయ సభ లక్ష్యం ప్రివెంటివ్ డిటెన్షన్‌ని నియంత్రించడమే తప్ప నిషేధించడం కాదని ఇలాంటి ప్రతిపాదిత సవరణల వల్ల స్పష్టమవుతోంది.*

*96. భార్గవ సవరణ పై జాబితాలో 54.*

Poor Students Book - Free Cost Education

సెప్టెంబర్ 15న అంబేద్కర్ 15-ఎ అధికరణాన్ని సభ ముందు పెట్టారు. అందులో అరెస్టు చేసిన ఏ వ్యక్తినైనా ఇరవై నాలుగు గంటల్లో మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచాలనీ, ఆరోపణ స్వభావం గురించి ఆ వ్యక్తికి తెలియజేయాలనీ, ఆ తర్వాత మెజిస్ట్రేట్ ఇచ్చే ఆదేశాల ప్రకారమే నిర్బంధాన్ని కొనసాగించాలనీ ప్రతిపాదించారు.[97] అరెస్టుచేయబడిన వ్యక్తికి న్యాయసహాయాన్ని నిరాకరించకూడదు. కానీ ఈ నిబంధనలను ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాల కింద అరెస్టు చేయబడిన వ్యక్తికి వర్తించవు. హైకోర్టు జడ్జీలతో లేదా తీర్పు చెప్పే అర్హతలున్న వ్యక్తులతో కూడిన అడ్వైజరీ బోర్డు అనుమతించినప్పుడు తప్ప, మరింత ఎక్కువ కాలం నిర్బంధించేందుకు వీలు కల్పించే చట్టాలు అమలులో వున్న సందర్భంలో తప్ప పి.డి.యాక్ట్ కింద అరెస్టుచేయబడ్డ వ్యక్తిని మూడు నెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధంలో వుంచకూడదు. అంబేద్కర్ ప్రతిపాదించిన అధికరణం చట్టం ద్వారా పార్లమెంటు ఈ కింది విధంగా చేయవచ్చని చెబుతోంది:

'ఏ పరిస్థితులలో, ఏ తరగతి లేదా తరగతులకు చెందిన కేసులకింద ప్రివెంటివ్ డిటెన్షన్‌ను అనుమతించే ఏ చట్టం ప్రకారం అయినా అరెస్టు చేయబడిన వ్యక్తి నిర్బంధాన్ని మూడు నెలల కంటే ఎక్కువ కాలానికి పొడిగించే విషయాన్ని, అదేవిధంగా అలా నిర్బంధించబడిన వ్యక్తికి సబంధించి గరిష్ట నిర్బంధ కాలాన్ని నిర్ణయించవచ్చు.'[98]

అంబేద్కర్ ప్రతిపాదించిన ఈ కొత్త అధికరణం ఆ తరువాత అంబేద్కరే స్వయంగా చెప్పుకున్నట్టు భార్గవ ప్రతిపాదించిన దానికంటే వక్తిగత స్వేచ్ఛ పట్ల ఎక్కువ సానుకూలమైనదేం కాదు. ఇది కార్యనిర్వహణాధికారికి వున్న నిర్బంధించే అధికారాన్ని తగ్గించింది. కానీ ఆ నిర్బంధ కాలాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకునే అధికారాన్ని పార్లమెంటుకు ఇచ్చింది. అయితే ఈ అధికరణం మూడు నెలలకు మించిన నిర్బంధాలన్నింటినీ అడ్వైజరీ బోర్డు నియంత్రణ కిందకు తెచ్చింది. ఆగస్టు నెలలో ఈ నిబంధన రూపొందించబడుతున్నప్పుడు ఈ అంశంతో తక్షణ సంబంధమున్న కార్యనిర్వాహక శాఖ అయిన హోం మంత్రిత్వశాఖ తన విశేషాధికారాలలో జోక్యం చేసుకునే ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకించింది.

అంబేద్కర్ ప్రతిపాదన సారాంశాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయంలోని ఎస్.ఎన్.ముఖర్జీ హోం మంత్రిత్వ శాఖ కార్యదర్శి హెచ్.వి.ఆర్. అయ్యంగార్‌కు తెలియజేశారు. కొంతమంది సభ్యులు అప్పట్లో ఆమోదించబడిన అధికరణం 15 వారంట్ లేకుండా అరెస్టు చేయడం, నిర్బంధించడంల నుంచి తగిన రక్షణలు కల్పించలేదని భావిస్తున్నారనీ, 'ఇలాంటి విమర్శలే మరికొన్ని వర్గాల నుంచి కూడా వస్తున్నాయనీ'

*97. అధికరణ 15-ఎ పాఠం కోసం చూ. సిఏడి IX, 35, 1496-7 మరియు అమెండ్‌మెంట్ 1, జాబితా 1, 12 సెప్టెంబర్ 1949, ఆర్డర్స్ ఆఫ్ ది డే - ఇందులో టి.టి.కృష్ణమాచారి, అంబేద్కర్‌ల పేర్లున్నాయి.*

*98. పై సిఏడిలోనే.*

Poor Students Book - Free Cost Education

అయన వివరించారు. అప్పుడు అయ్యంగార్ హోంమంత్రిత్వ శాఖ ప్రతిస్పందన ఏమిటో తక్షణమే తెలియజేయాలని చెప్పారు.[99]

హోంమంత్రిత్వ శాఖ ఇచ్చిన సమాధానంలో అధికరణం 15-ఎ లోని నిబంధనలు పోలీసు కార్యకలాపాలను ఆటంకపరుస్తాయని వుంది. ఆ సమాధానాన్ని వల్లభ్‌భాయ్ పటేల్ ఆమోదించే వుంటారు. ఆ లేఖ ద్వారా అడ్వైజరీ బోర్డులకు ఇవ్వ జూపిన అధికారాలపట్ల హోం మంత్రిత్వ శాఖకున్న 'తీవ్రమైన అభ్యంతరాలను' వ్యక్తం చేసింది. 'రాజ్యాంగపరమైన అనివార్యత పేరిట కార్యనిర్వహక శాఖ తమ నిర్ణయాన్ని ఒక అడ్వైజరీ బోర్డుకు ధారాదత్తం చేయడం సాధ్యంకాదు' అని ఆ సమాధానం స్పష్టం చేసింది. 'డిటెన్షన్ వివరాలను శాసన సభలకే వదిలివేయాలని హోం మంత్రిత్వ శాఖ కోరింది. అంతగా అయితే తాము అడ్వైజరీ బోర్డు నిర్ణయాలకు కట్టుబడి వుంటామన్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు తెలియజేయడాన్ని అంగీకరిస్తామని పేర్కొన్నారు.[1]

హోం మంత్రిత్వ శాఖ అభ్యంతరాలను వ్యక్తం చేసినా అధికరణం 15-ఎ ను రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెడుతూ అంబేద్కర్ అధికరణం 15పై భారత ప్రజానీకం నుంచి తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చినట్టు వివరించారు. 'నాతో సహా సభలోని అత్యధిక సభ్యులు ఈ అధికరణంలోని పదజాలం పట్ల చాలా అసంతృప్తితో వున్నారు' అన్నారు. 'అందువల్లనే ఇప్పుడు అధికరణం 15-ఎను ప్రవేశపెట్టడం ద్వారా ఆ 15వ అధికరణంను ఆమోదించడంలో జరిగిన తప్పును సరిదిద్దుతున్నాం' అన్నారు. కొత్త అధికరణం 'కచ్చితంగా 'తగిన చట్ట ప్రక్రియ'... వంటి పదజాలాన్ని ప్రవేశపెట్టకపోవడం వల్ల ఏర్పడిన లోపాన్ని చాలావరకు సరిదిద్దుతుంది. వ్యక్తిగత స్వేచ్ఛ పరిరక్షణ కోసం పోరాడుతున్నవాళ్లు ఈ క్లాజును తీసుకురావడం సాధ్యమైనందుకు తమను తాము అభినందించుకోవాలి' అని అంబేద్కర్ భావించారు. 'ప్రస్తుతం దేశంలో నెలకొని వున్న పరిస్థితుల' రీత్యా కొన్ని ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాలను అట్లాగే వుండనివ్వాలని ఆయన వివరించారు.[2]

అంబేద్కర్ ప్రవేశపెట్టిన ఈ కొత్త అధికరణం పట్ల రాజ్యాంగ నిర్ణయ సభ ప్రతిస్పందన మొత్తంమీద సానుకూలంగానే వుంది. చాలామంది వక్తలు ఆయా పరిస్థితులు కొన్ని అసాధారణ చర్యలు తీసుకోవాలని నిర్దేశిస్తుంటాయనీ, అయితే డిటెన్షన్ విధానాలను మాత్రం గట్టిగా నియంత్రించాలనీ అభిప్రాయపడ్డారు. మరింత పటిష్టమైన సవరణలు అధికరణం 15-ఎ ఇతర తరగతులకు చెందిన అరెస్టయిన వ్యక్తులకు ఎలాంటి హక్కులనైతే కేటాయించిందో - అంటే సత్వరమే మెజిస్ట్రేటు ముందు బహిరంగ విచారణకు హాజరుపరచడం, న్యాయ సహాయాన్ని వినియోగించుకోవడం వంటవాటిని ఈ

*99. ఎస్.ఎన్.ముఖర్జీ హోమ్ సెక్రటరీ హెచ్.వి.ఆర్.అయ్యంగార్‌కు రాసిన లేఖ, తేది 16 ఆగస్ట్ 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*1. హెచ్.వి.ఆర్.అయ్యంగార్ ఎస్.ఎన్.ముఖర్జీకి రాసిన లేఖ, తేది 19-20 ఆగస్ట్ 1949; పై లా మినిస్ట్రీ ఆర్కైవ్స్‌లోనే.*

*2. సిఏడి IX, 35, 1497-8.*

Poor Students Book - Free Cost Education

డిటెన్యూలకు కూడా ఇచ్చింది. ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించి తరచూ చోటు చేసుకునే మితిమీరిన పోకడల గురించి పండిట్ కుంజ్రూ ఎంతో సముచితంగా వివరించారు. అరెస్టు చేసే సమయంలో, ఆ తదనంతరం రెండు సందర్భాల్లోనూ తన కేసును సలహా సంఘం దృష్టికి తీసుకుళ్లాలన్న డిటెన్యూల హక్కును ఆయన సమర్థించారు. ఆ ప్రివెంటివ్ డిటెన్షన్‌కు గరిష్ఠ కాలపరిమితి వుండాలనడం పట్ల కూడా ఆయన సానుకూలతను వ్యక్తం చేశారు. పార్లమెంటులో ప్రజా ప్రతినిధులు తప్పు చేయరన్న వాదన గురించి ప్రస్తావిస్తూ అమెరికాలో కాంగ్రెస్ తీసుకునే మితిమీరిన చర్యలకు వ్యతిరేకంగా కూడా రక్షణలున్నట్టు, చివరికి మిలిటరీ అధీనంలో వున్న జపాన్‌లో కూడా అధికరణం 15-ఎ కల్పించని హక్కులను కల్పించినట్టు కుంజ్రూ చెప్పారు.[3]

అంబేద్కర్ ఈ అంశాలన్నింటికీ వివరణ ఇస్తూ- నిర్బంధించబడే వ్యక్తులకు తమను ఎందుకు నిర్బంధిస్తున్నది తెలుసుకునే, ఆ నిర్బంధానికి వ్యతిరేకంగా నివేదించుకునే హక్కును కల్పిస్తూ సవరణలను ప్రతిపాదించారు. అయితే, నిర్బందించబడే వ్యక్తి అడ్వైజరీ బోర్డుకు నివేదించుకునే హక్కు అధికరణం 15-ఎ లో 'అంతర్గతంగా' వుందనీ, అలాగే నిందితులకు క్రాస్ ఎగ్జామినేషన్ తదితర హక్కులు శిక్షా స్మృతి (సిఆర్‌పిసి)లో వున్నాయనీ ఆయన అన్నారు.[4] ముగింపు తీర్మానంతో ఆ చర్చ ముగిసింది. అంబేద్కర్ తన సొంత అధికరణానికి ప్రతిపాదించిన సవరణను తప్ప మిగతా సవరణలనన్నింటినీ రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించింది.

కానీ, అంతటితో ఈ సమస్య పూర్తిగా పరిష్కారమైపోలేదు. హోం మంత్రిత్వ శాఖ ప్రోద్బలంతో ప్రభుత్వం కొన్ని ప్రత్యామ్నాయాల గురించి ఆలోచించింది. రాజ్యాంగ రచన పూర్తికావడానికి ఇంకా రెండు వారాలు కూడా లేని సమయంలో 1949 నవంబర్ 15న టి.టి.కృష్ణమాచారి సభ ముందు ఒక సవరణను ప్రవేశపెట్టారు. అంతకు ముందు ఆగస్ట్ నెలలో హోం మంత్రిత్వ శాఖ వ్యక్తీకరించిన భావాలనే ఆయన అందులో పేర్కొన్నారు: నిర్బంధించే కేసులలో కార్యనిర్వాహక చర్యలలో ఎలాంటి జోక్యం వుండకూడదు.

ఆ సవరణ గరిష్ఠ నిర్బంధ కాలాన్ని నిర్ణయించే అధికారాన్నీ, మూడునెలల కంటే ఎక్కువ కాలం నిర్బంధించే కేసుల విషయంలో 'అడ్వైజరీ బోర్డు అభిప్రాయం తెలుసుకోకుండానే' ఆ కేసుల తరగతులను నిర్ధారించే అధికారాన్నీ, అదేవిధంగా అడ్వైజరీ బోర్డులు అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించే అధికారాన్నీ పార్లమెంటుకు ఇచ్చింది. టి.టి.కృష్ణమాచారి ఆ సవరణను మెచ్చుకుంటూ చాలామంది సభ్యులు దానిని చూశారనీ, అందులోని నిబంధనలన్నింటినీ ఆమోదించారనీ చెప్పారు. అదొక 'సమగ్రమైన' సవరణ అనీ, నిరవధిక నిర్బంధం అసాధ్యమయ్యేట్టు చేసిందనీ ఆయన ముగించారు.[5] అయితే,

*3. సిఏడి IX, 36, 1551-2.*

*4. పైదానిలోనే పే.1560-3.*

*5. సవరణ పాఠంకోసం, దానిపై కృష్ణమాచారి సమర్థన కోసం చూ. సిఏడి IX, 2, 531. ఈ నిబంధనలు రాజ్యాంగంలోని 22వ అధికరణం క్లాజు (7)లో భాగమయ్యాయి.*

Poor Students Book - Free Cost Education

ఆ సవరణ పార్లమెంటుకు అడ్వైజరీ బోర్డు సమీక్షించకుండానే నిర్బంధించే శాసనాలను రూపొందించే అధికారాన్ని ఇచ్చిన విషయాన్నీ, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణగా వున్న అడ్వైజరీ బోర్డు విధానాన్ని పనికిరాకుండాపోయేట్టు చేసిన వైనాన్నీ ఆయన ప్రస్తావించలేదు.

ప్రత్యేక పాలకవర్గానికి చెందిన నేతల్లో ఏ ఒక్కరూ ఆ సవరణ గురించి మాట్లాడలేదు. కానీ, అంబేడ్కర్ మాత్రం దానిని సమర్థించారు. ఆ సవరణ అధికరణం 15-ఎ లోని 'కటుత్వాన్ని' తగ్గించిందని ఆయన భావించారు. ఒక వ్యక్తి నిర్బంధానికి సంబంధించిన వాస్తవాలు గనక న్యాయ శాఖ సభ్యులకు తెలిసినట్టయితే దేశ భద్రతకు ముప్పు ఏర్పడే ప్రమాదం వుంది. కోర్టుల పర్యవేక్షణ లేకుండా నిర్బంధించడాన్ని ఆయన సమర్థించారు. అలాంటి అసాధారణ నిర్బంధం ఏయే తరగతులకు వర్తిస్తుందో పార్లమెంటు నిర్దిష్టంగా పేర్కోవాలని కూడా అంబేడ్కర్ సూచించారు.[6] ఆయన వాదనలు ముసురుకున్న చీకట్లను తొలగించలేదు. అసలు తన వాదనలను తనైనా నమ్మారా అని అనిపిస్తుంది.

వల్లభ్ భాయ్ పటేల్ ఒక విజయం సాధించారు. వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన కేసుల విషయంలో కోర్టుల అధికారం తగ్గించబడింది. వ్యక్తులు తగిన ప్రక్రియ ద్వారా లభించే రక్షణలో మిగిలిన ఆశల్లో మరొకదాన్ని పోగొట్టుకున్నారు. వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన ఈ ప్రత్యేక అంశం అంతవరకూ కాగితం మీదనైనా వుంటూ వచ్చింది, ఇప్పుడది కూడా దాదాపు మటుమాయమయింది. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ప్రతిఘటించినప్పటికీ, చివరికి చట్టసభ దయాదాక్షిణ్యం మీదా, తమ నాయకుల మంచితనం మీద తమ విశ్వాసాన్ని చాటుకున్నారు.

## 4. 1950 నుంచీ ప్రివెంటివ్ డిటెన్షన్

తాత్కాలిక పార్లమెంటు రాజ్యాంగం అమలులోకి వచ్చిన నెలలోపలే 1950 ఫిబ్రవరిలో తొలి ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టాన్ని తీసుకొచ్చింది. ఆ చట్టంలో 'ప్రభుత్వం జారీ చేసే ఏ డిటెన్షన్ ఆదేశం అవసరాన్నీ కోర్టులు ప్రశ్నించడానికి వీలులేకుండా స్పష్టంగా నిషేధించింది. ఏ కేసులోనైనా అధికారుల వస్తుగత సంతృప్తే గీటురాయి అని పేర్కొంది.'[7] ఒక వ్యక్తిని నిర్బంధించడానికి కార్యనిర్వాహక శాఖ పేర్కొన్న కారణాలలో నిజానిజాలను న్యాయస్థానాలు కూడా విచారించడానికి వీలులేదని ఆ తరువాత స్పష్టం చేశారు.[8] అంటే దేశం మొత్తం చట్టసభ, కార్యనిర్వాహక శాఖల దయాదాక్షిణ్యాలపై ఆధారపడి వుండాలన్నమాట.

తొలి డిటెన్షన్ బిల్లును పార్లమెంటుకు సిఫారసు చేస్తూ వల్లభ్‌భాయ్ పటేల్ ఈ చట్టాన్ని 'సమాచార రవాణా సదుపాయాలకు ఆటంకం కలిగించడం, ధ్వంసం చేయడం,

---

*6. సిఏడి IX, 3, 576.*

*7. ఓ. హెచ్.బేలీ, ప్రివెంటివ్ డిటెన్షన్ ఇన్ ఇండియా, పే X.*

*8. ఆల్ ఇండియా రిపోర్టర్ (ఎఐఆర్) 1954, ఎస్.సి.179. చూ. అందులోనే అనుబంధం 1, పే. 129.*

Poor Students Book - Free Cost Education

చెడగొట్టడం లక్ష్యంగా పెట్టుకున్న వారికీ, దేశంపట్ల విశ్వసనీయతను చెడగొట్టే వారికి న్యాయబద్ధంగా ఏర్పడ్డ ప్రభుత్వం చట్టప్రకారం పనిచేయడానికి వీలులేని విధంగా ప్రవర్తించేవారికి' వ్యతిరేకంగా ప్రయోగించడం జరుగుతుందని పేర్కొన్నారు.[9] అలాంటి కార్యనిర్వాహక అధికారాలకు సమర్ధనగా ఆయన దేశంలోని కార్మిక సమస్యలనూ, తెలంగాణా ప్రజల తిరుగుబాటునూ, కమ్యూనిస్టులనూ ఎత్తిచూపారు. ఆ మౌలిక చట్టాన్ని 1950 నుంచి పదకొండు సార్లు పొడిగించారు. ఇప్పుడది భారతీయ జీవనంలో అంతర్భాగమైపోయింది. అయితే ఆ తరువాత చేసిన మార్పులు ఆ చట్టాన్ని కొంత సౌమ్యంగా చేశాయి. ఇప్పుడు ఆ నిర్బంధానికి కార్యనిర్వాహకపరమైన కారణాలు లేవని భావిస్తే డిటెన్యూలను విడుదల చేసే అధికారం అడ్వైజరీ బోర్డులకు వుంది.[10]

రాజ్యాంగ నిర్ణయ సభ తగిన ప్రక్రియను రాజ్యాంగం నుంచి విజయవంతంగా తొలగించగలిగింది. తద్వారా ప్రివెంటివ్ డిటెన్షన్ కేసులను న్యాయ సమీక్షకు వీలులేనివిగా చేసింది. సుప్రసిద్ధమైన ఎ.కె.గోపాలన్ కేసుతో ఈ విషయం నిర్ధారణ అయింది.[11] ఆ కేసులో 'రాజ్యాంగంలోని అధికరణం 21లో పేర్కొన్న 'న్యాయం' అన్న పదాన్ని నిర్వచించడం సాధ్యంకాకపోవడంతో సుప్రీం కోర్టు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంలో పేర్కొన్న విధానం సహజ న్యాయ సూత్రాలకు అనుకూలంగా వున్నదా అని పరిశీలించలేదు. తత్ఫలితంగా ఎ.కె.గోపాలన్ నిర్బంధం కొనసాగవలసి వచ్చింది.[12]

భారతదేశంలో ప్రభుత్వానికి ఇచ్చిన ఈ విశేష అధికారం స్వేచ్ఛకు ప్రమాదకరమైనదనే చెప్పాలి. అయితే, ఆ అధికారాన్ని నిగ్రహంతో వినియోగించడం జరిగింది. ఇంతవరకు ఆ అధికారాన్ని కార్యనిర్వాహక వర్గం పాక్షిక ప్రయోజనాలకు వినియోగించినట్టు ఎవరూ నిరూపించలేదు. ఉదాహరణకి ఎ.కె.గోపాలన్ తదితర కమ్యూనిస్టు నేతలు చివరికి విడుదలయ్యారు. 'హింసకూ విధ్వంసానికీ పాల్పడనంతకాలం వాళ్లు తమ రాజకీయ కార్యకలాపాను కొనసాగించవచ్చు.'[13] నిజానికి కేంద్ర ప్రభుత్వం ఎంతో సహనశీలమైనది అని కేరళ ఉదంతం స్పష్టం చేసింది. భారతదేశ సంక్షేమం కోరుకునేవాళ్లు –చైనా సరిహద్దు యుద్ధం వంటి దారుణమైనసంఘటనలు జరిగినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్‌ను తన పాత విధానం ప్రకారం – అంటే

*9. పైదానిలోనే పే.12.*

*10. పైదానిలోనే పే.25.*

*11. 1950 ఎస్‌సిజె, పే.174–311.*

*12. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్ ఇన్ ఇండియా, పే.24. ఈ కోర్టు నిర్ణయంలో ఎం.ఎ.బేగ్ సభలో చేసిన వాదనల ప్రస్తావన వుంది; చూ. పే.105, పైదానిలోనే.*

*13. పైదానిలోనే పే.34. ప్రివెంటివ్ డిటెన్షన్ న్యాయపరమైన అంశాలపై అద్భుతమైన సమీక్ష కోసం పైదానిలోనే 2వ అధ్యాయం చూడండి. 1950లో మొత్తం భారతదేశంలో ముందు జాగ్రత్తచర్యగా అరెస్టు చేయబడ్డ వారి సంఖ్య 10,962 కాగా అందులో 6,000 మంది తెలంగాణా కమ్యూనిస్టులు. 1951 కల్లా ఈ సంఖ్య 2316కు 1960లో 153కు తగ్గిపోయింది. ఓ. హెచ్.బేలీ, ప్రివెంటివ్ డిటెన్షన్ ఇన్ ఇండియా, పే 25, 32.*

Poor Students Book - Free Cost Education

ప్రధానంగా దేశ వ్యాప్తంగా విధ్వంసక కార్యకలాపాలకు పాల్పడేవారికి వ్యతిరేకంగా మానసిక కాఠిన్యంతో ఉపయోగించాలి తప్ప సైద్ధాంతికంగా లొంగదీసుకునేందుకో, వ్యక్తి స్వేచ్ఛను హరించేందుకో దానిని ఉపయోగించకూడదని ఆశిస్తారు.

## ప్రాథమిక హక్కులు - ఆదేశిక సూత్రాలు : ఒక సమీక్ష

ప్రధానంగా సామాజిక విప్లవ మౌలిక సంస్కరణలను తీసుకురావడానికి సాధనాలుగా వాడేందుకే ప్రాథమిక హక్కులూ, ఆదేశిక సూత్రాలూ రూపొందించబడ్డాయన్నది సుస్పష్టం. అందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించాలన్న రాజ్యాంగ లక్ష్యానికి చేరువగా భారతీయ సమాజాన్ని తీసుకురాగలిగాయా అని ఎవరైనా ప్రశ్నించవచ్చు.

ఇందుకు క్లుప్తంగా అవుననే సమాధానం చెప్పాలి. లిఖిత హక్కుల బిల్లు లక్ష్యం సమాజంలోని సభ్యుల మధ్య సమానత్వ ప్రాతిప్రదికతపై ఆధారపడిన జీవన విధానంతో వ్యక్తి స్వేచ్ఛను నెలకొల్పడం లేదా కాపాడటం. హక్కులనూ, స్వేచ్ఛలనూ ప్రజాస్వామ్యం నుంచి కేవలం సైద్ధాంతికంగానే వేరుచేయడానికి వీలుంటుంది. భారతదేశంలో ముఖ్యంగా సమానత్వం లేని భారతీయ సంప్రదాయిక (హిందూ) సమాజంలో ప్రాథమిక హక్కులు ఒక కొత్త సమానతను తీసుకొచ్చేందుకూ, వ్యక్తి స్వేచ్ఛను పరిరక్షించేందుకూ రెండువిధాలా తోడ్పడ్డాయనిపిస్తుంది. హక్కుల లక్షణాలు, మానవుల ప్రవర్తన ఎలావున్నా హక్కుల ఉనికి మీద కంటే భారతదేశంలో హక్కుల స్థితిపై వివరణ లేకపోవడమే కీలకమైన అంశం. అంటే హక్కుల ఉనికి కంటే వాటి నిరాకరణే వార్త అవుతుంది. అందువల్ల భారతదేశంలో పౌరహక్కులు లేకపోవడం మీద విమర్శ లేదంటే ఇక్కడ పౌర హక్కుల స్థితి చాలావరకు ఆరోగ్యకరంగా వున్నట్టు కనిపిస్తుంది. ఈ ఘనత కొంతవరకు రాజ్యాంగానిదే. హైకోర్టు, సుప్రీం కోర్టుల దృష్టికి తీసుకురాబడుతున్న హక్కుల కేసుల సంఖ్యే ప్రాథమిక హక్కుల విలువను తెలియజేస్తున్నాయి. విశేషాధికారాల రిట్‌లను తరచూ వినియోగించడం వాటికున్న జనాదరణను స్పష్టం చేస్తుంది. రాజ్యాంగంలో లిఖిత హక్కులు అవసరంలేదని కొందరి వాదన. కానీ లిఖిత హక్కులు లేకపోతే పరిస్థితి తారుమారై వుండేదేమో అనిపిస్తుంది. లిఖిత హక్కులకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ప్రజాభిప్రాయమే హక్కులకు అసలైన రక్షణ అని అంటారు. కానీ భారతదేశం వంటి రాజకీయాంగా అభివృద్ధి చెందని, ప్రజాభిప్రాయం ఏర్పడేందుకూ, విస్తరించేందుకూ అవసరమైన సత్వర సమాచార వ్యవస్థలు అందుబాటులోలేని దేశంలో లిఖిత హక్కులు ఒక అవసరంగానే వుంటాయి.

ఆదేశిక సూత్రాలను కూడా కొందరు నిపుణులు అనుమానంతో చూస్తున్నారు. 'ఈ సాధారణ అంశాలను రాజ్యాంగంలో ప్రవేశపెట్టడం వల్ల ఏమైనా ప్రయోజనం వుంటుందా?' అని సందేహం వ్యక్తం చేశారు డా.వియర్.[14] అయినప్పటికీ మనం ఇంతకు

---

*14. కె.సి.వియర్, మాడర్న్ కాన్‌స్టిట్యూషన్స్, పే.69. జెన్నింగ్స్, సమ్ కారెక్టరిస్టిక్స్, పే. 30 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

ముందే గమనించాం, ఈ ఆదేశిక సూత్రాలు కేంద్ర పార్లమెంటుకూ, రాష్ట్ర శాసన సభలకూ మార్గదర్శకంగా వున్నాయి; కోర్టులు తమ తీర్పులకు మద్దతుగా వాటిని ఉటంకిస్తున్నాయి; ప్రభుత్వ యంత్రాంగాలు వాటి నిబంధనలను ప్రామాణికంగా తీసుకుంటున్నాయి. ఉదాహరణకు 1949 నాటి భారత ప్రభుత్వ ఫిస్కల్ కమిషన్, తన సిఫారసులు ఆదేశిక సూత్రాల నిర్దేశాలకు అనుగుణంగా వుండాలని గుర్తించింది. 'భారతదేశ ఆర్థికాభివృద్ధికి సంబంధించిన విధానం తప్పనిసరిగా ఆదేశిక సూత్రాలలోని "లక్ష్యాలకు" అనుగుణంగా వుండాలి' అని కమిషన్ నివేదికలో పేర్కొన్నారు.[15]

'ప్రాథమిక హక్కులూ, ఆదేశిక సూత్రాలూ రెండూ కూడా సంస్కరణ చట్టాలకు ఆధారమూ, స్ఫూర్తీ' అని కె.ఎం.పణిక్కర్ భావించారు. 'వాటి సంరక్షణ కిందే భారతీయ పార్లమెంటు సామాజిక చట్టం విషయంలో – దానిని హిందూ కోడ్ అనో మరో పేరుతోనో పిలిచినా సరే– చాలా చురుకుగా వుంటోంది' అన్నారు.[16]

ఇతర రాజ్యాంగాలలోని ప్రాథమిక హక్కులు భారత రాజ్యాంగంలో మాదిరిగానే ఆయా ప్రజల ప్రస్తుత హక్కులనూ, స్వేచ్ఛలనూ కాపాడుతుండొచ్చు. అంతకంటే మెరుగ్గా కూడా వుండొచ్చు. అయితే, ఏ ఇతర రాజ్యాంగంలోనైనా సానుకూల లేదా ప్రతికూల హక్కుల వ్యక్తీకరణ ప్రజలందరి సంక్షేమం కోసం మార్పునకూ, సమాజ పునర్నిర్మాణానికీ ఇంతగా ప్రేరణ ఇచ్చే విధంగా వుందా అనేది అనుమానమే.

*15. ఫిస్కల్ కమిషన్ రిపోర్ట్, ఒక ఆర్థిక విధానం మౌలిక లక్ష్యాల కోసం అంకితం చేయబడిన అధ్యాయం, పే. 9. ది ఫస్ట్ ఫైవ్ ఇయర్ ప్లాన్ ఎ డ్రాఫ్ట్: ఔట్‌లైన్, పే.1 మరియు థర్డ్ ఫైవ్ ఇయర్ ప్లాన్, పే.1–6 కూడా చూడండి.*

*16. పణిక్కర్, హిందూ సొసైటీ, పే.52.*

Poor Students Book - Free Cost Education

# 5. కార్యనిర్వహణ శాఖ
## ప్రజాస్వామ్యంతో కూడిన శక్తి

*కార్యనిర్వహణ వర్గం సభ్యులూ, శాసన సభ సభ్యులూ దాదాపు ఒకరే కావడంవల్ల, ప్రభుత్వ పెద్దలే శాసనసభను నియంత్రిస్తుండటంవల్ల పార్లమెంటరీ వ్యవస్థ అత్యంత శక్తివంతమైన ప్రభుత్వాన్ని అందిస్తుంది.*

– కె.ఎం.మున్షీ

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భారతదేశానికి ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని అందించడానికి నిబద్ధులై వుండేవారు. ఆ ప్రజాస్వామ్యం నిస్సందేహంగా ప్రత్యక్ష వ్యవస్థలూ, బాధ్యతాయుత ప్రభుత్వం రూపంలో వుండేది తప్ప గాంధీ, ఆయన అనుయాయులూ ప్రవచించినట్టు పరోక్ష పద్ధతి వ్యవస్థగా మాత్రం కాదు. సభ ఆదర్శంగా తీసుకున్న ఐరోపా–అమెరికా రాజ్యాంగ సంప్రదాయంలో ముఖ్యంగా మూడు రకాల అభివృద్ధి చెందిన కార్యనిర్వహణ వ్యవస్థలుగా ఏర్పడ్డాయి: అవి, 1. అమెరికన్ అధ్యక్ష తరహా వ్యవస్థ, 2. స్విట్జర్లాండ్ తరహా ఎన్నికైన కార్యనిర్వహణ వ్యవస్థ, 3. బ్రిటిష్ మంత్రిమండలి ప్రభుత్వం. ఈ మూడింటిలో రాజ్యాంగ నిర్ణయ సభ దేనిని ఎంచుకోవాలి? లేదా వాటన్నింటినీ ఆచరణ సాధ్యమైన రీతిలో కలగలిపి రూపొందించాలా?

భారతదేశానికి సుపరిచితమైన మంత్రి మండలి ప్రభుత్వాన్ని ఆధారం చేసుకుని, ప్రస్తుత, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ నిర్ణయ సభ ఈ ప్రశ్నకు సమాధానం వెతకాల్సివుండింది. విస్తృత పారిశ్రామిక, వ్యవసాయిక, సామాజిక అభివృద్ధికి, అసంఖ్యాక ప్రజానీకాన్ని మంచిగా, నిష్పక్షపాతంగా పాలించేందుకు శక్తి, తక్షణ సామర్థ్యం కావాలి. ఇరవైయవ శతాబ్దం మధ్యలో, వేగంగా ముందుకు పోతున్న ప్రపంచంలో దాదాపు రాత్రికి రాత్రే ఒక కొత్త భారతదేశాన్ని నిర్మించాలి. మరి ఈ బృహత్ కార్యానికి కావలసిన నాయకత్వాన్ని ఎలా అందించాలి? ఏ రకం కార్యనిర్వహణ వర్గం నిలకడగా, శక్తివంతంగా, సమర్థవంతంగా, వేగంగా, అన్నింటికి మించి ప్రజాస్వామికంగా పనిచేయగలుగుతుంది?

రాజ్యాంగ నిర్ణయ సభ స్వల్ప మార్పులతో బ్రిటిష్ మంత్రిమండలి వ్యవస్థను ఎంపికచేసింది. దాని ప్రకారం భారతదేశానికి ఐదు సంవత్సరాల నిర్ణీత పదవీకాలానికి పరోక్షపద్ధతిలో ఎన్నికైన రాష్ట్రపతి వుంటారు. ఆయన ఇంగ్లండ్‌లో రాజు తరహాలో రాజ్యాంగ అధినేతగా వ్యవహరిస్తారు. అభిశంసన తీర్మానం ద్వారా ఆయనను పదవినుంచి తొలగించే అధికారం పార్లమెంటుకు వుంటుంది. ఉపరాష్ట్రపతిని కూడా పరోక్ష పద్ధతిలోనే ఎన్నుకుంటారు. రాష్ట్రపతి తన బాధ్యతలు నిర్వర్తించలేని స్థితిలో వున్నప్పుడు లేదా

Poor Students Book - Free Cost Education

చనిపోయినప్పుడు ఉపరాష్ట్రపతే దేశాధ్యక్షుడిగా వ్యవహరిస్తారు. ఆయన పార్లమెంటు ఎగువ సభకు చైర్మన్‌గా కూడా వుంటారు. ఇంగ్లండ్‌లో మాదిరిగానే భారతదేశంలో కూడా ప్రధానమంత్రి ఆధ్వర్యంలో ఒక మంత్రిమండలి వుంటుంది. ఆ మంత్రిమండలి పార్లమెంటుకు ఉమ్మడి జవాబుదారిగా వుంటూ ప్రధానమంత్రికి తోడ్పడుతుంది. ఈ కార్యనిర్వహణ వర్గానికి రాష్ట్రపతి నామమాత్రపు అధినేతగా వుంటారు. అసలైన అధినేత ప్రధానమంత్రే. రాజ్యాంగంలో పేర్కొన్న మరో కార్యనిర్వహణాధికారి అటార్నీ జనరల్.

భారత రాజ్యాంగం అటు ప్రావిన్సులకూ, ఇటు కేంద్రానికీ రెండింటికీ వర్తించే రాజ్యాంగం కాబట్టి కార్యనిర్వహణ వర్గ నిబంధనలకు సంబంధించిన రెండో జాబితాను కూడా రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందించాల్సి వుంటుంది. దాని పర్యవసానమే రాష్ట్రపతిచే నియమించబడి, ప్రొవిన్షియల్ కార్యనిర్వహణ వర్గానికి అధినేతలుగా వ్యవహరించే గవర్నర్ల వ్యవస్థ. ఇది ఇతర అన్ని ప్రధానాంశాలలో న్యూఢిల్లీలో వున్నట్టుగానే వుంటుంది. అందువల్ల అనవసరపు పునరుక్తుల నివారణకుగాను ఈ అధ్యాయంలో ప్రొవిన్షియల్ కార్యనిర్వహణ వర్గం గురించి ఎక్కువగా ప్రస్తావించలేదు. అయితే ఇక్కడ ఒక విషయం చెప్పాలి – రాజ్యాంగ ముసాయిదా రచన కొనసాగుతున్నప్పుడు గవర్నర్లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని మొదట అనుకున్నారు. దాని ప్రకారం గవర్నర్లకు కూడా తమ విచక్షణాధికారంతో కొన్ని చర్యలు తీసుకునే అధికారాలుండేవి. వారు ఇప్పటిలా నామ మాత్రపు అధినేతలుగా మాత్రం వుండేవారు కాదు. అయితే, గవర్నర్లను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలనే ప్రతిపాదనను రాజ్యాంగ నిర్ణయ సభ ఆ తరువాత తిరస్కరించింది. ప్రత్యక్షంగా ఎన్నుకోవడం వల్ల గవర్నర్లకూ, ప్రజా మంత్రిమండళ్లకూ మధ్య ఘర్షణ ఏర్పడవచ్చని సభ సరిగానే ఊహించింది. మొదట్లో గవర్నర్లకు ప్రతిపాదించిన విచక్షణాధికారం, తదితర ప్రత్యేక అధికారాలను తొలగించి వారి హోదాను కేంద్రంలో రాష్ట్రపతి తరహాలో మార్చారు. ప్రతిపాదించిన గవర్నర్ల అధికారాలలో చాలావాటిని కేంద్రానికి బదిలీ చేశారు. రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న తొలిదశలో గవర్నర్లకు పలు విశేషాధికారాలను కేటాయించడానికి కారణం ఆనాడున్న అంత బిగుతుగాలేని సమాఖ్యవాద భావన ప్రభావమని భావించవచ్చు. అయితే ఈ మాటని రాజ్యాంగ నిర్ణయ సభలో ఎక్కడా స్పష్టంగా ప్రస్తావించలేదు. బలమైన సమాఖ్య వ్యవస్థ కావాలనీ, ఒకేరకమైన కార్యనిర్వహణ పద్ధతులు వుండాల్సిన అవసరం వుందనీ భావించడంవల్లనే గవర్నర్ల అధికారాలు, రాష్ట్రపతి అధికారాలు దాదాపు ఒకేరకంగా రూపొందాయి.[1]

---

*1. కార్యనిర్వహణ సామర్థ్యాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే ఎన్నికల ద్వారా కాకుండా గవర్నర్లను నామినేట్ చేయడం ద్వారా నియమించాలని తరచూ పేర్కొన్నారు. ఈ మార్పు కేంద్రీకరణను మరింత పెంచి సమాఖ్య నిర్మాణంపై ప్రభావం చూపవచ్చు అని నెహ్రూ ఒకే ఒకసారి సూచనప్రాయంగా ప్రస్తావించారు. తానైతే కొంతవరకు గవర్నర్లను నామినేట్ చేసే విధానాన్నే సమర్థిస్తానని, ఎందుకంటే దానివల్ల కేంద్రం రాష్ట్రాలతో సంబంధాన్ని నిరంతరం కలిగివుండేందుకు, 'వేర్పాటువాద ధోరణులను' నివారించేందుకు వీలవుతుందని అన్నారు; సిఏడి VIII, 12, 454–6.*

Poor Students Book - Free Cost Education

అయితే, ఇవన్నీ అప్పటికింకా భవిష్యత్ పరిణామాలే. బ్రిటిష్ మంత్రి మండలి తరహా ప్రభుత్వ వ్యవస్థను అనుసరించాలని నిర్ణయించుకోవడంతో రాజ్యాంగ నిర్ణయ సభ పలు అనుబంధ ప్రశ్నలకు సమాధానాలు వెతకాల్సివచ్చింది. భారత దేశం రాచరిక దేశం కాదు, గణతంత్ర రాజ్యం కాబట్టి దేశానికి ఒక రాజ్యాధినేత వుండాలా? లేక ప్రధాన మంత్రి కూడా రాజ్యాధినేతగా వ్యవహరించాలా? రాజ్యాధినేతను ఎలా ఎన్నుకోవాలి? అతని అధికారాలేమిటి? భారతదేశం అల్పసంఖ్యాక వర్గాల దేశం కాబట్టి కార్యనిర్వహణ వర్గంలో అల్పసంఖ్యాక వర్గాలకు ప్రత్యేక ప్రాతినిధ్యం వుండాలా? ఇంగ్లండ్‌లో పార్లమెంటరీ ప్రభుత్వ వ్యవస్థ కింద కార్యనిర్వహణ వర్గానికీ పార్లమెంటుకూ మధ్యనుండే సంబంధాలు, అలాగే కార్యనిర్వహణ వర్గానికీ రాజ్యాధినేతకూ మధ్యనుండే సంబంధాలు చాలావరకు అలిఖిత సంప్రదాయాలను అనుసరించి నియంత్రించ బడుతుంటాయి. కానీ, ఐర్లాండ్‌లో ఈ సంప్రదాయాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. భారతదేశానికి సంబంధించి బలమైన, సమర్థవంతమైన అదేసమయంలో ప్రజాస్వామికమైన ప్రభుత్వ అవసరాన్ని సదా దృష్టిలో పెట్టుకుని కార్యనిర్వహణశాఖ అధికారాలను నియంత్రించే, పరిమితం చేసే సమస్యను ఏవిధంగా పరిష్కరించాలి?

## ఏ రకం కార్యనిర్వహణ వర్గం కావాలి?

స్వాతంత్ర్యోద్యమ కాలంలో స్వతంత్ర భారత రాజ్యాంగం గురించిన తొలి ఆలోచనలు ప్రాథమిక హక్కులు, ఎన్నికల విధానం, చట్టసభల సమ్మేళనం మీదనే చాలావరకు కేంద్రీకృతమై వుండేవి. ఈ అంశాలకు కుల, మత ప్రయోజనాలతో, సామాజిక విప్లవంతో సన్నిహిత సంబంధం వుండేది కాబట్టి అవి చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కార్యనిర్వహణ వర్గ స్వభావం విషయంలో నిర్లక్ష్యం చేయకపోయినా తక్కువగా పట్టించుకున్నారు. నెహ్రూ రిపోర్ట్ ప్రకారం కార్యనిర్వహణ శాఖకు గవర్నర్ జనరల్

*గవర్నర్‌ను ఏవిధంగా ఎంపిక చేసినా ఆ రాష్ట్ర కార్యనిర్వహణ వర్గానికి రాజ్యాంగ అధినేతగా వుండాలని తొలినుంచీ గట్టి ఒత్తిడి వుండింది. చూ. బి.ఎన్.రావు ప్రశ్నావళికి ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీ సభ్యుల నుంచి వచ్చిన ఒకేరకమైన సమాధానాలు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4-పి/47. ఎన్నికల ద్వారానే గవర్నర్లను నియమించాలని చివరివరకూ కొద్దిమంది భావించారు. రాజ్యాంగ నిర్ణయ సభలో చాలా మంది తమ నిర్ణయాన్ని మార్చుకున్నారు. అదే అభిప్రాయం వున్నవారిలో టి.టి.కృష్ణమాచారి, శ్రీమతి దుర్గాబాయి, బొంబాయి ప్రధాని బి.జె.ఖేర్‌లు వున్నారు. యు.పి. ప్రధాని పండిత్ గోవింద్‌వల్లభ్ పంత్ కూడా గవర్నర్లను నామినేట్ చేసే విధానానికే మద్దతు పలికారు. చూ. సవరణ 2015, అమెండ్‌మెంట్ బుక్ 1, పే. 205. మూడు ప్రావిన్షియల్ శాసన సభలు, ఒక ప్రావిన్షియల్ ప్రభుత్వం, ఒక వార్తా పత్రికల సంపాదక అభిప్రాయం నామినేటెడ్ గవర్నర్లనే సమర్థించాయి. ప్రత్యేకించి వార్తాపత్రికలు ఎన్నికైన గవర్నర్‌కూ ప్రజా ప్రభుత్వానికి మధ్య ఘర్షణ పెరగవచ్చని భావించాయి. ముసాయిదా కమిటీ ఈ అభిప్రాయాన్నే కలిగివుంది. చూ. డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, పే. 7, మరియు కుంజ్రు తదితర సభ్యుల అభిప్రాయాలు. చూ. సిఎడి VIII, 11, 12, ప్రత్యేకించి సిఎడి VIII, 11, 830-3.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాధినేతగా వుంటారు. ఇతర (ప్రి-స్టాట్యూట్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్) డొమినియన్లలో మాదిరిగానే ఆయనకు అధికారాలు వుంటాయి. ఎంపికచేయబడి, బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పనిచేసే ఒక కార్యనిర్వాహక మంత్రిమండలి వుంటుంది. ఆ మంత్రులకు నిర్దిష్టమైన ఉమ్మడి బాధ్యత వుంటుంది.[2]

సప్రూ నివేదిక కూడా రాజ్యాంగపరమైన రాజ్యాధినేత పట్ల సానుకూలతను వ్యక్తం చేసింది. అయితే, కార్యనిర్వహణ వర్గానికి రెండు ప్రత్యామ్నాయాలను సిఫారసు చేసింది. ఆ రెండూ కూడా కులమత అంశాలపట్ల వాళ్లకున్న ప్రాధాన్యతలను ప్రతిబింబించింది. అవి తిరిగి రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రస్తావించబడ్డాయి. మొదట ప్రతిపాదించినది పార్లమెంటరీ తరహాదే కానీ అందులో అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం గురించిన ప్రస్తావన వుంది. దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన మంత్రిమండలిని ఎంపికచేయాలనేది ప్రత్యామ్నాయ ప్రతిపాదన.[3] సప్రూ కమిటీ నివేదికలో పరిగణనలోకి తీసుకోతగిన మరో రెండు ఇతర అంశాలున్నాయి. సప్రూ కమిటీకి పంజాబ్ హిందూ మహాసభ విజ్ఞాపన సంప్రదాయిక పార్లమెంటరీ ప్రభుత్వాన్ని సిఫారసు చేస్తే, అకాలీ శిక్కు బోర్డు పార్లమెంటరీ వ్యవస్థ అసమర్థమైనదీ, అవినీతిమయమైనదీ, అల్పసంఖ్యాక వర్గాలకు విపరీతమైన ఇబ్బందులకు గురిచేసినదీ కాబట్టి ప్రత్యేక అల్పసంఖ్యాకవర్గ నిబంధనలతో తొలగించడానికి వీలులేని కార్యనిర్వహణ వర్గాన్ని దాదాపు స్విట్జర్లాండ్ తరహాలో ఏర్పాటు చేయాలని కోరింది.[4] రాజ్యాంగ నిర్ణయ సభలోనూ ఇదే పరిస్థితి- సున్నితమైన అల్పసంఖ్యాక వర్గాల సభ్యులు (ప్రత్యేకించి ముస్లింలు) స్విట్జర్లాండ్ తరహా వ్యవస్థను లేదా ఒకరకం ఎన్నికైన మంత్రివర్గ విధానాన్ని సమర్థిస్తే, అధికసంఖ్యాక వర్గాల సభ్యులు సంప్రదాయిక మంత్రిమండలి ప్రభుత్వాన్ని సమర్థించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడిన తొలి మాసాల్లో అనేకమంది సభ్యులు అటు కేంద్ర ఇటు ప్రొవిన్షియల్ కార్యనిర్వాహక వర్గాలకు తాత్కాలికంగా నిబంధనల ముసాయిదాలను రూపొందించారు. చాలామంది తమంతట తాము చొరవతీసుకుని రాస్తే మరికొందరు బి.ఎన్.రావు రూపొందించిన ఒక ప్రశ్నావళికి ప్రతిస్పందనగా రాశారు. కొన్ని మినహాయింపులతో ఈ ముసాయిదాలన్నీ కూడా పార్లమెంటరీ కార్యనిర్వహణను ప్రస్తావించాయి. కె.ఎం.మున్షీ తన రాజ్యాంగ ముసాయిదాలో మంత్రుల ఉమ్మడి బాధ్యతలు మొదలైన విషయాల్లో బ్రిటిష్ రాజుకు వున్న అధికారాలతో ఒక రాజ్యాధినేతను ప్రతిపాదించారు.[5] అమెరికన్ అధ్యక్షతరహా పాలన కంటే బ్రిటిష్ విధానాన్నే ఆయన

2. *నెహ్రూ రిపోర్ట్, క్లాజులు 22-27, పే.108-9.*
3. *సప్రూ నివేదిక, పే.vii-xi.*
4. *పై నివేదికలోనే. హిందూ మహాసభ కోసం చూ.xxix పే. ; శిక్కులు, పే.1xi.*
5. *మున్షీ డ్రాఫ్ట్ కాన్స్టిట్యూషన్. క్లాజులు XX-XXIII. కె. సంతానం ఒక ముసాయిదా ప్రొవిన్షియల్ రాజ్యాంగాన్ని సమర్పించారు. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/64/కాన్స్/47.*

Poor Students Book - Free Cost Education

ఎక్కువగా అభిమానించారు. ప్రభుత్వంలో, చట్టసభలో సభ్యులు ఒకరే కావడంవల్ల అది శక్తిమంతంగా వుంటుందని ఆయన భావించారు.[6]

బి.ఎన్.రావు కార్యనిర్వహణ వర్గంపై రూపొందించిన ప్రశ్నావళిలో రాజ్యాధినేతను ఏమని పిలవాలి, ఆయనను ఎన్నుకునే పద్ధతి ఎలావుండాలి, ఆయన విధులేమిటి, ఉప రాష్ట్రపతి కూడా వుండాలా వంటి అనేక ప్రశ్నలున్నాయి. మొత్తంగా కార్యనిర్వహణ వర్గ స్వభావం, రకం ఎలావుండాలి, మంత్రులను ఎలా ఎన్నుకోవాలి, ఏయే బాధ్యతలు ఇవ్వాలి, రాజ్యాధినేతకూ మంత్రి మండలికీ మధ్య సంబంధాలు ఎలా వుండాలి వంటి ప్రశ్నలు కూడా వున్నాయి. సుస్థిరమైన కార్యనిర్వహణ కోసం ఏవైనా ప్రత్యేక నిబంధనలు వుండాలా అన్న ప్రశ్న కూడా వాటిలో వుంది.[7]

ఆ ప్రశ్నావళిని 1947 మార్చి నెల మధ్య కేంద్ర శాసన సభ సభ్యులకు, ప్రొవిన్షియల్‌శాసన సభల సభ్యులకు బి.ఎన్.రావు పంపించారు. ప్రతిస్పందనగా కేవలం రెండు సమాధానాలే అందినట్టున్నాయి. మే నెల తొలి రోజుల్లో కేంద్ర రాజ్యాంగ కమిటకి చెందిన పదిహేను మంది సభ్యులకు ఆ ప్రశ్నావళిని ఇచ్చారు. యుసిసి ఏప్రిల్ 30ననే ఏర్పాటయింది. కాగా, ఈసారి ఐదు సమాధానాలు వచ్చాయి. ఆ ఐదూ రాజ్యాంగపరమైన రాజ్యాధినేత వుండే మంత్రి మండలి ప్రభుత్వ పద్ధతినే సమర్థించాయి.[8] ఒక్కరు మాత్రం ప్రధాన మంత్రిని పార్లమెంటు ఎన్నుకోవడంగానీ లేదా పార్లమెంటులో మెజారిటీ పార్టీ ఆ పదవికి తన నేతగా ఎంపికచేయడంగానీ చేయాలని సూచించారు.[9]

ఆ ప్రశ్నావళిని కమిటీ మే 5 నాటి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు కేంద్ర రాజ్యాంగ కమిటీ సభ్యులకు పంపించారు. ఆ కమిటీకి నెహ్రూ చైర్మన్‌గా ఎన్నుకోబడ్డారు. ప్రశ్నావళికి వచ్చిన జవాబులను కమిటీకోసం బి.ఎన్.రావు

---

*6. మున్షీ, నోట్స్ ఆన్ ఎ కాన్‌స్టిట్యూషన్‌లో, తేదీ లేదు, పే.9–10; మున్షీ పత్రాలు. పాఠం కోసం ఈ అధ్యాయం మొదట్లో పేర్కొన్న కొటేషన్‌ను చూడండి.*
*కాంగ్రెస్ నిపుణుల కమిటీ సభ్యులు 1946 వేసవి సమావేశాల్లో కేవలం కార్యనిర్వహణ అంశాన్ని పైపైనే చూశారు. ఎందుకంటే రాజ్యాంగ నిర్ణయ సభ నేతలు రాజ్యాంగంలో ఎలాగూ పార్లమెంటరీ కార్యనిర్వహణే వుంటుందన్న భరోసాతో వున్నారు కాబట్టే అని ఎవరైనా భావించవచ్చు. కమిటీ సభ్యుడు డి.ఆర్.గాడ్గిల్ ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.*

*7. పశ్నావళి పాఠం కోసం చూ. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.16–41. ప్రశ్నావళి కార్యనిర్వహణ వర్గానికి మాత్రమే పరిమితం కాలేదు. శాసన సభ, న్యాయ వ్యవస్థ, సంస్కరణలకు సంబంధించిన ప్రశ్నలను కూడా అందులో చేర్చారు. సుస్థిర కార్యనిర్వహణ వర్గ ప్రత్యేక నిబంధనకు సంబంధించిన ప్రశ్నకు మూలాలు సైమన్ కమిషన్‌లో, రౌండ్ టేబుల్ సదస్సులో వున్నాయి. చూ. పై పుస్తకంలోనే పే. 24, సిఎండి. 3778, పే.221.*

*8. ఈ సమాధానాలు కె.టి.షా, ఎస్.పి.ముఖర్జీ, కె.ఎం.పణిక్కర్‌ల నుంచి వచ్చాయి. చూ. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/63/కాన్స్/47–III–సి/47. ఇంకా ఎ.కె.అయ్యర్, ఎన్.జి.అయ్యంగార్‌ల నుంచి ఒక ఉమ్మడి నివేదికలో వచ్చాయి. చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 3–సి/47.*

*9. పరిపూర్ణమైన మెజారిటీతో అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు మాత్రమే ప్రభుత్వం పడిపోతుందన్న సూచనను కూడా ఎస్.పి.ముఖర్జీనే చేశారు.*

Poor Students Book - Free Cost Education

రూపొందించబోయే కేంద్ర రాజ్యాంగ శ్వేత పత్రానికి ప్రాతిపదికగా చేసుకోవాలని నిర్ణయించారు. బి.ఎన్.రావు తన అభిప్రాయాలను, సిఫారసులను కూడా అందులో చేర్చాలి. ప్రశ్నావళికి వచ్చిన నామమాత్రపు సమాధానాల రీత్యా బి.ఎన్.రావు రూపొందించిన సుదీర్ఘ 'కేంద్ర రాజ్యాంగ నివేదిక', ఒక జత 'ముసాయిదా క్లాజులు' ఇతర్ల భావాల సారాంశంగా కంటే బి.ఎన్.రావు సొంత నివేదికగానే చూడాల్సివుంటుంది.[10] అందరూ భావించినట్టుగానే ఆయన మంత్రివర్గ ప్రభుత్వ పద్ధతికి అనుకూలతను వ్యక్తం చేశారు. ఆయన నివేదిక కూడా రాజ్యాంగ పరమైన రాజ్యాధినేత అధికారాలు కలిగిన రాష్ట్రపతినే ప్రతిపాదించింది. ఆ రాష్ట్రపతి మంత్రిమండలి సహాయ సహకారాలతో కేంద్ర ప్రభుత్వ కార్యనిర్వహణా అధికారాన్ని చెలాయిస్తారు.[11] తమ ఆలోచనలను లిఖిత పూర్వకంగా తెలియజేసిన కేంద్ర రాజ్యాంగ కమిటీ సభ్యులు అందరూ ఉప రాష్ట్రపతి కార్యాలయంకూడా వుండాలని సిఫారసు చేశారు. బి.ఎన్.రావు మాత్రం అలా కాకుండా రాష్ట్రపతి తన విధులను నిర్వహించలేని స్థితిలో వున్నప్పుడు లేదా చనిపోయినప్పుడు చీఫ్ జస్టిస్ , ప్రతినిధుల సభ స్పీకర్, సెనెట్ ఛైర్మన్‌లతో కూడిన కమిటీ రాష్ట్రపతి బాధ్యతలు నిర్వర్తిస్తుందని చెప్పారు. అయితే 1947 జూన్‌లో జరిగిన సమావేశంలో కేంద్ర రాజ్యాంగ కమిటీ ఆ సూచనను తిరస్కరించింది.

కేంద్ర రాజ్యాంగ కమిటీ జూన్ నెలలో నిర్వహించిన తొలి సమావేశాల్లోనే భారతదేశాన్ని లాంఛనంగా పార్లమెంటరీ ప్రభుత్వ పంథావైపు నడిపించింది. రాజ్యాంగపు ప్రాథమిక సూత్రాలను నిర్ణయించేందుకు జూన్ 7న ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ కలిపి జరిపిన ఉమ్మడి సమావేశంతో మలుపు తిరిగే ఘట్టం మొదలయింది. కేంద్ర రాజ్యాంగ కమిటీ (యుసిసి) ఏర్పడినప్పుడే ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ (పిసిసి) కూడా వల్లభ్‌భాయ్ పటేల్ అధ్యక్షతన ఏర్పడింది. 'భారతదేశానికి బాగా సుపరిచితమైన పార్లమెంటరీ పద్ధతి రాజ్యాంగం- అంటే బ్రిటిష్ తరహా రాజ్యాంగమే వుండాలని' ఆ సమావేశం నిర్ణయించింది.[12]

ఆ తదుపరి ఇందుకు సబంధించిన ఇతర నిర్ణయాలు తీసుకున్నారు. ఆ వెంటనే కార్యనిర్వహణ వర్గం ప్రధాన విధులేమిటో కేంద్ర రాజ్యాంగ కమిటీ పేర్కొంది. అయ్యంగార్, అయ్యర్‌లు ఉమ్మడిగా సమర్పించిన నివేదికలనూ, బి.ఎన్.రావు ప్రతిపాదనలనూ

---

*10. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ పే.62, బి.శివరావు మెమొరాండమ్‌కు రాసిన పరిచయ నోటు చూడండి.*

*11. బి.ఎన్.రావు మెమొరాండమ్ అండ్ డ్రాఫ్ట్ క్లాజెస్, తేది 30 మే 1947నాటి పాఠం కోసం చూ. పై పుస్తకంలోనే పే.62-140.*

*12. సమావేశం గురించిన వల్లభ్‌భాయ్ పటేల్ వివరణ.; సిఏడి IV, 2, 578. మీటింగ్ మినిట్స్‌ని, 6 జూన్ 1947 నాటి యుసిసి మీటింగ్ మినిట్స్‌ని కూడా చూడండి. అప్పుడే ప్రాథమిక నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47.*

**Poor Students Book - Free Cost Education**

మార్గదర్శకంగా పెట్టుకుని కమిటీ సభ్యులు రాష్ట్రపతిని సాయుధ బలగాల కమాండర్-ఇన్-చీఫ్‌ని చేశారు. బిల్లులను పార్లమెంటుకు తిప్పిపంపే అధికారాన్ని, తన మంత్రుల సలహా మేరకు దిగువ సభను రద్దుచేసే అధికారాన్నీ రాష్ట్రపతికిఇచ్చారు. బి.ఎన్.రావు నివేదిక ప్రకారం రాష్ట్రపతికి కొన్ని విచక్షణాధికారాలు లేవు. ప్రధాన మంత్రి విషయానికి వస్తే ఒక దశలో కమిటీ దిగువ సభలో మెజారిటీని నియంత్రించే వ్యక్తిగా రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కోవాలని అనుకుంది.[13] కానీ అలా జరుగలేదు. రాష్ట్రపతికి సలహాయిచ్చేందుకు ప్రధాన మంత్రి నేతృత్వంలో ఒక మంత్రి మండలి వుంటుంది అని మాత్రమే కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదిక పేర్కొంది.

ప్రభుత్వ సుస్థిరతను మరింత పెంచేందుకు ఒక ప్రత్యేక నిబంధనను పొందుపరచాలన్న ప్రతిపాదననుకూడా కమిటీ తిరస్కరించింది. కాంగ్రెస్‌కు వున్న తిరుగులేని ఆధిక్యత రీత్యా మంత్రులు తగినంతకాలం పదివిలో వుంటారని అనుకున్నారు.[14] దానితోపాటు రాజ్యాంగ సాధనాలతో ఈ సమస్యను పరిష్కరించబోయి విఫలమైన ఐరిష్ అనుభవం ప్రభావం కూడా వారి మీద వుండి వుంటుంది. ఆ ఉదంతాన్ని బి.ఎన్.రావు తన నివేదికలో పేర్కొనివున్నారు. కమిటీ నిర్ణయాలను సమీకరించి బి.ఎన్.రావు 21 జూన్ 1947నాటి తన రెండో నివేదికలో పొందుపరిచారు. జూన్ చివరలో యుసిసి తయారుచేసిన తుది నివేదికకు అదే ప్రాతిపదిక అయింది.

ఆ నివేదికను రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పిస్తూ నెహ్రూ కార్యనిర్వహణకు సంబంధించిన మంత్రివర్గ స్వభావాన్ని చాలా జాగ్రత్తగా వివరించారు. రాష్ట్రపతికి 'తిరుగులేని అధికారం, గౌరవం' వున్నప్పటికీ 'వాస్తవిక అధికారం' మాత్రం లేదని నొక్కి చెప్పారు.[15] రాష్ట్రపతి స్థాయిని పెంచేందుకూ, ప్రభుత్వ మార్కెట్ మురికి ఆయనకు అంటకుండా చేసేందుకూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు వివిధ సూచనలు చేశారు. ఉదాహరణకి రాష్ట్రపతి తన ఆస్తులను వదులుకోవాలి లేదా తన ఆస్తులను ప్రకటించాలి. అలాగే తను పార్టీకి అతీతంగా వుండాలి అని సూచించారు. ఇందుకు బదులిస్తూ నెహ్రూ రాష్ట్రపతి తన ఆస్తులనూ, సెక్యూరిటీలనూ తప్పకుండా ప్రకటించాల్సిందే కానీ అది కేవలం ఒక

---

*13. 8-9 జూన్ 1947 నాటి యుసిసి మీటింగ్ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47. విచక్షణాధికారాల గురించిన బి.ఎన్.రావు ప్రణాళికపై మరింత సమాచారం కోసం దిగువ 128 పేజీ చూడండి.*

*14. 8 జూన్ 1947 నాటి మీటింగ్ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, పైదానిలోనే. భవిష్యత్ పార్టీ అమరికలు'వర్గ, కుల మతాలపై కాకుండా ఆర్థిక, రాజకీయ సిద్దాంతాల మీద ఆధారపడి జరుగుతాయి; ఆర్థిక, రాజకీయ సిద్ధాంతాలతోనే ఎన్నికల్లో పోటీపడతాయి కాబట్టి స్థిరమైన ఆధిక్యం వచ్చిన ఏ పార్టీ అయినా అధికారంలోకి రాగలుగుతుంది' కాబట్టి ఇది అవసరం అని కె.ఎం.పణిక్కర్ నమ్మకం. బి.ఎన్.రావు ప్రశ్నావళికి పణిక్కర్ ఇచ్చిన సమాధానం. ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, బి.ఎన్.రావు.*

Poor Students Book - Free Cost Education

సంప్రదాయంగా వుండాలి అన్నారు. రాష్ట్రపతి 'పార్టీలకు అతీతమైన వ్యక్తిగా వుండాలన్న ప్రతిపాదనపట్ల ఆయన మొక్కుబడి సానుభూతిని' ప్రదర్శించారు. అది ఆచరణ సాధ్యం కాదని కూడా చెప్తూ రాష్ట్రపతి అధికారికంగా నిష్పక్షపాతంగా వ్యవహరిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.[16]

రాష్ట్రపతి నామ మాత్రపు పాత్ర పరోక్ష పద్ధతి ఎన్నిక విధానంలోనే తేలిపోయింది. ఒకవేళ రాష్ట్రపతి వయోజన ఓటు హక్కు ద్వారా ఎన్నికై, 'ఆయనకు నిజమైన అధికారాలు అప్పటికీ ఇవ్వకుండా వుంటే అది కొంత క్రమవిరుద్ధమయ్యేది' అన్నారు నెహ్రూ. ప్రత్యేకించి 'మనం ప్రభుత్వ మంత్రివర్గ స్వభావాన్ని నొక్కి చెప్తున్నాం కాబట్టి వాస్తవిక అధికారం మంత్రివర్గానికీ, శాసన సభకే వుంటుంది తప్ప రాష్ట్రపతికి కాదు' అన్నారు.[17] రాష్ట్రపతి రాజ్యాంగ అధినేతగా వుండాలన్న ప్రతిపాదనతో కేంద్ర రాజ్యాంగ కమిటీ పూర్తిగా ఏకీభవించింది. అలాగే రాష్ట్రపతిని ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలన్న సూచనను తాత్కాలికంగా పరిగణనలోకి తీసుకుంది.[18]

జూన్ 8 నాటి సమావేశంలో రాష్ట్రపతి ఎన్నిక సమాఖ్య పార్లమెంటుకు సంబంధించిన దిగువ సభ, రాష్ట్రాల శాసన సభలతో కూడిన నియోజక గణం ద్వారా జరగాలని నిర్ణయించారు. ఈ ప్రాథమిక భావనను ఆ తర్వాత విస్తరించారే తప్ప నిబంధనల రూపకల్పన సమయంలో ఎప్పుడూ దానినుంచి వైదొలగలేదు. రాష్ట్రపతీ, గవర్నర్లూ ప్రత్యక్ష సాధారణ ఎన్నికల ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులతో కూడిన ఒక నియోజక గణం ద్వరా ఎన్నికవాలని సిఫారసు చేస్తూ కె.ఎం.మున్షీ జూన్ 9న ఒక లేఖరాశారు.[19] యుసిసికి చెందిన రెండు సబ్ కమిటీలు జూన్ 10న ఈ అంశాన్ని చేపట్టి పరోక్షపద్ధతి ఎన్నికలనే అయినా కొంత భిన్నమైన సూచనలు చేశాయి. జూన్ 11 ఉదయం నిర్వహించిన యుసిసి, పిసిసి ఉమ్మడి సమావేశంలో రాష్ట్రపతి ఎన్నిక విధానం విషయంలో యుసిసి తన నిర్ణయాన్ని

---

*15. సిఎడి IV, 6, 734. యుసిసి నివేదిక పాఠం కోసం చూ. రిపోర్ట్స్ ఆఫ్ కమిటీస్, ఫస్ట్ సిరీస్, పే. 45-67.*

*16. సిఎడి IV, 9, 863-7.*

*17. సిఎడి IV, 6, 713. 'పార్లమెంటుకు, రాష్ట్ర శాసన సభలకు జరిగేవి మొదటి సాధారణ ఎన్నికలు; మళ్లీ ఆస్థాయిలో ఈ రెండో అతిపెద్ద (రాష్ట్రపతి పదవికిజరిగే) ఎన్నికల వల్ల సమయం, డబ్బు వృధాకాకుండా నివారించడం, రాజకీయ జీవితం గతితప్పకుండా చూడడం...' అన్నది నెహ్రూ పేర్కొన్న మరో కారణం. ఉప రాష్ట్రపతి కూడా పార్లమెంటులోని రెండు సభల ఉమ్మడి సమావేశంలో దామాషా ప్రాతినిధ్యాన్ని ఉపయోగించుకుని పరోక్ష పద్ధతిలో ఎన్నిక అవుతారు.*

*18. రాజ్యాంగం ప్రకారం రాష్ట్రపతి నామమాత్రపు అధినేత కాదనీ, ఆయనకు విస్తృత అధికారాలున్నాయన్న తన ఉద్దేశానికి మద్దతుగా కె.ఎం.మున్షీ తన పుస్తకం 'ది ప్రెసిడెంట్ అండర్ ది ఇండియన్ కాన్స్టిట్యూషన్'లో ఈ భావోద్వేగాన్ని వాడుకున్నారు. ఇదొక అసమంజసమైన ఊహ, దీనికి దస్తావేజుల మద్దతు లేదు. చూ. మున్షీ, ది ప్రిసీడెంట్స్, పే.19-24. కమిటీకి సబంధించిన ఒక అనిర్దిష్ట ఉమ్మడి సమావేశంలో ఒక దశలో రాష్ట్రపతి పదవికి ప్రత్యక్ష ఎన్నికలు జరపాలని నిశ్చయించినట్టు మున్షీ చేసిన వ్యాఖ్య ఏ దస్తావేజులోనూ లేదు; చూ. పై పుస్తకంలోనే పే.22.*

Poor Students Book - Free Cost Education

పునఃసమీక్షించుకోవాలని మెజారిటీ సభ్యులు అభిప్రాయపడ్డారు. అయితే ఆ సిఫారసులు రెండు కమిటీల విడి సమావేశాలలో దేనికీ కట్టుబడినవి కావని పేర్కొన్నారు. అదేరోజు మధ్యాహ్నం జరిగిన యుసిసి సమావేశంలో రాష్ట్రపతిని పరోక్షపద్ధతిలోనే ఎన్నుకోవాలంటూ తుదినిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సమాఖ్య పార్లమెంటుకు సంబంధించిన ఎగువ, దిగువ రెండు సభలూ, ప్రొవిన్షియల్ శాసన సభల దిగువ సభలూ కలిసి నియోజక గణంగా ఏర్పడతాయి. ప్రొవిన్షియల్ జనాభాకు తగ్గ విలువ ఇస్తూ ఎన్.జి.అయ్యంగార్ రూపొందించిన సూత్రం ప్రకారం ఆ నియోజక గణంలో ఓట్లను లెక్కగడతారు.[20]

ప్రత్యక్ష పద్ధతి ఎన్నిక విషయంలో ఇంత తడబాటుకు కారణాలు ఏమిటో తెలియదు. ప్రత్యక్ష పద్ధతి ఎన్నికను సమర్థించినవాళ్లు బహుశా ప్రత్యక్షంగా ఎన్నుకోబడిన రాష్ట్రపతికి ఘనమైన ఉన్నతి వుంటుందనీ, ముఖ్యంగా పార్టీకి అతీతంగా ఆ ఎన్నిక జరిగితే రాష్ట్రపతి జాతీయ సమైక్యతకు గొప్ప ప్రతీకగా వుంటారనీ భావించి వుండవచ్చు. కానీ ప్రత్యక్ష ఎన్నికతో అలాంటిది కచ్చితంగా ఏమీ జరగదు.[21] రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక మీద కొంతమంది హిందూ సభ్యులు ప్రస్తావించిన కారణాలివి. వాళ్లు సంప్రదాయిక మంత్రివర్గ ప్రభుత్వాన్ని సమర్థిస్తూనే రాజ్యాధినేతను ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సూచించారు. రాష్ట్రపతినీ, మంత్రివర్గ కార్యనిర్వాహకులనూ పరోక్ష పద్ధతిలో ఎన్నుకోవాలనే ప్రతిపాదనకు సభలోని ముస్లిం సభ్యుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయింది. వాళ్లు వివిధ కారణాల వల్ల, ముఖ్యంగా తమ భద్రతను దృష్టిలో పెట్టుకుని రాజ్యాధినేతను ప్రత్యక్ష పద్ధతిలోనూ, మంత్రివర్గాన్ని పరోక్ష పద్ధతిలోనూ ఎన్నుకోవాలని సూచించారు.[22] భారతదేశంలోని మత, ఇతర బృందాల లోని వైవిధ్యం వల్ల ఎన్నికైన మంత్రివర్గాలైతేనే సుస్థిరంగా వుంటాయని వాళ్లు భావించారు. భారతదేశంలో పార్టీలూ, రాజకీయ బృందాలూ మతాల మీదనే తప్ప

---

*19. మున్షీ లేఖ పాఠం కోసం చూ. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ.*

*20. సంబంధించిన సమావేశాల, యుసిసి, పిసిసి సమావేశాల మినిట్స్ కోసం, ఆ వారపు అధికారిక దస్తావేజుల కోసం చూ. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్స్ యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ, సిఎ/64/కాన్స్/47, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47.*

*21. ఈ ఉద్యమం వెనకున్న భావోద్వేగాలపై కె.ఎం.మున్షీ కథనం కోసం చూ. మున్షీ, ది ప్రెసిడెంట్, పే. 22-23.*

*22. దేశాధినేత ఎన్నికకు డా. అంబేడ్కర్ పరోక్ష పద్ధతినే సమర్థించినట్టు తెలుస్తోంది. కానీ ఆయన తన 'స్టేట్స్ అండ్ మైనారిటీస్, వాట్ ఆర్ దెయిర్ రైట్స్' కరపత్రంలో సంప్రదాయిక మంత్రిమండలి ప్రభుత్వ పద్ధతిని వ్యతిరేకించారు. అయితే రాజ్యాంగ నిర్ణయ సభలో మాత్రం ఆయన మంత్రిమండలి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేదు. తన కరపత్రంలో అంబేడ్కర్ శాసన సభ పదవీ కాలంతోనూ, శాసన సభ (ఒకే బదలాయింపు ఓటు ద్వారా) ఎన్నుకునే ప్రధాన మంత్రి పదవీ కాలంతోనూ జోడించబడిన ఒక కార్యనిర్వహణ వర్గం వుండాలని సూచించారు. మంత్రిమండలికి అధికసంఖ్యాక, అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులను శాసన సభలోని అధికససంఖ్యాక, అల్పసంఖ్యాక వర్గాల సభ్యులచే ఒకే బదలాయింపు వోటు ద్వారా ఎన్నుకోవాలి. నిందకు గురైనప్పుడు కేబినెట్ మంత్రులు రాజీనామా చేయవచ్చు. అయితే వారిని తొలగించడం కేవలం అభిశంసన ద్వారానే వీలవుతుంది. పైదానిలోనే, అధికరణం 2, సెక్షన్ 2.*

Poor Students Book - Free Cost Education

రాజకీయ సిద్ధాంతాల మీద ఆధారపడి వుండవు అన్నారు ఎ.ఎ.ఖాన్. ఇలాంటి పరిస్థితుల్లో బ్రిటిష్ ప్రభుత్వ విధానం కంటే స్విస్ ప్రభుత్వ విధానమే మేలైనదనీ, 'మత వర్గాలూ, వివిధ విభాగాల ప్రయోజనాలూ వున్న చోట' ఆ విధానం సమర్థవంతంగా పనిచేసినట్టు రుజువయిందనీ ఆయన అన్నారు.[23] మరో ముస్లిం సభ్యుడు మెజారిటీ పాలనకు వ్యతిరేకంగా మాట్లాడారు. 'సభలో వున్న ప్రతి పార్టీకి చెందిన ప్రతినిధులను మంత్రివర్గంలో చేర్చుకోవడం' ద్వారా భారతదేశంలోని పరస్పర విభేదాలను చక్కగా పరిష్కరించవచ్చు అని ఆ సభ్యుడు అన్నారు.[24] శాసన సభల్లోని ఆయా పార్టీల సభ్యులలోంచి దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన మంత్రులను ఎన్నుకోవాలనీ, వారికి స్విడ్జర్లాండ్‌లో మాదిరిగా నిర్ణీత కాలవ్యవధిని నిర్ణయించాలనీ మరికొందరు సభ్యులు సూచించారు. ఈ అభిప్రాయం ప్రకారం మంత్రులంతా ఒకసారి ఎన్నుకోబడి పార్లమెంటుకు జవాబుదారీగా వుంటారు.

ఈ ఆలోచనల పట్ల నెహ్రూ, మున్షీలు మండిపడ్డారు. ఆవిధంగా ఎన్నికైన మంత్రులు ఎక్కువగా తమ వర్గాల మీదనే దృష్టిని సారిస్తుంటారనీ దానివల్ల 'దేశంలోని రాజకీయ జీవితం ఛిన్నాభిన్నమై పోతుందని' వివరిస్తూ కె.ఎం.మున్షీ బ్రిటిష్ తరహా వ్యవస్థను సమర్థించారు.[25] నెహ్రూ అయితే పై సలహాలను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. 'అత్యంత దుర్బలమైన మంత్రివర్గాన్నీ, అత్యంత బలహీనమైన ప్రభుత్వాన్నీ సృష్టించేందుకు దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎన్నికలు నిర్వహించడానికి మించిన పద్ధతి' మరొకటి లేదు అని భావించారు నెహ్రూ.[26] భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించడానికి ఇంకా పద్దెనిమిది రోజులుండగా రాజ్యాంగ నిర్ణయ సభ 1947 జులై 28 నాడు కేంద్ర కార్యనిర్వహణ వర్గానికి సంబంధించి యుసిసి రూపొందించిన తుది సూత్రాలను ఆమోదించింది.[27]

రాజ్యాంగ నిర్ణయ సభ అనేక మార్పులూచేర్పులూ చేసినప్పటికీ కార్యనిర్వహణ వర్గ నిబంధనల విషయంలో బి.ఎన్.రావు, ముసాయిదా కమిటీ రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాలలోని నిబంధనలను స్వల్పంగా మార్చింది.[28] అయితే ఆ తరువాతికాలంలో జరిగిన చర్చల్లో ఈ సుప్రసిద్ధ వాదనలు కొన్ని మళ్లీ చోటు చేసుకున్నాయి. అప్పటికీ కొందరు సభ్యులు స్విస్ తరహా వ్యవస్థను,మరి కొద్దిమంది అమెరికన్ అధ్యక్ష

*23. సిఎడి IV, 4, 633.*

*24. పైదానిలోనే, పే.642. కె.ఎస్.కరీముద్దీన్. సిఎడి IV, 8, 11 కూడా చూడండి.*

*25. పైదానిలోనే, పే. 651.*

*26. సిఎడి IV, 11, 915.*

*27. మంత్రివర్గ ప్రభుత్వం విషయంలోలాగే రాజ్యాంగ నిర్ణయ సభ పదిరోజుల ముందే పిసిసి రూపొందించిన ప్రొవిన్షియల్ రాజ్యాంగాల సూత్రాలను ఆమోదించింది.*

*28. రాష్ట్రపతి (కార్యనిర్వహణ) అధికారానికి సంబంధించిన వాటిలో ఎమర్జెన్సీ అధికారాల విషయంలో కొన్ని గణనీయమైన మార్పులు చేయడం జరిగింది. ఇవి పార్లమెంటరీ ప్రభుత్వ స్వరూపాన్ని ఏమీ మార్చలేదు కానీ సమాఖ్య సంబంధాలలో గొప్ప మార్పును తీసుకొచ్చాయి. వాటి గురించి సమాఖ్యవాదం– అధికారాల పంపిణీకి సంబంధించిన అనుబంధం 8లో చర్చిద్దాం.*

Poor Students Book - Free Cost Education

తరహాపాలనను సమర్థిస్తుండేవారు. అలాంటి వారికి, భారతదేశంలోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా సుస్థిరత, దేశ పటిష్టతకోసం బ్రిటిష్ తరహా వ్యవస్థే సర్వోత్తమమైనదని నచ్చజెప్పారు. 'నిరంతరం చోటుచేసుకునే చీలికలు, అంతఃకలహాలు, ఘర్షణలు; శాసన సభకూ కార్యనిర్వహణా వర్గానికీ మధ్య తలెత్తే విభేదాలు మొదలైన ఆధునిక సవాళ్లనూ, పరిస్థితులనూ ఒక శైశవ దశలోని ప్రజాస్వామ్యం ఎదుర్కో జాలదు' అన్నారు ఎ.కె.అయ్యర్.[29] 'అసలు మనం వంద సంవత్సరాలకు పైగా నిర్మించుకుంటూ వచ్చిన సంప్రదాయాన్ని కాదని ఎందుకు వెనక్కి వెళ్లాలి, అమెరికాలో 150 ఏళ్ల క్రిందట రూపొంది అక్కడే ఇంకా డోలాయమానంగా వున్న కొత్త ప్రయోగాన్ని మనం ఎందుకు ప్రయత్నించాలి?' అని అడిగారు కె.ఎం. మున్షీ.[30] ఎన్నికైన మంత్రులు మతతత్వానికి దొడ్డి తలుపుల లాంటి వారని ఇతర సభ్యులు అన్నారు. గత అనుభవం మూలంగా పార్లమెంటరీ ప్రభుత్వ విధానానికి అనుకూలంగా బలమైన వాదనలు ఎక్కువగా వినిపించాయి. బహుళ పార్టీ మంత్రి మండలిని సమర్థిస్తున్న వారు గత మధ్యంతర, కాంగ్రెస్-ముస్లింలీగ్ సంకీర్ణ ప్రభుత్వంలో ముస్లిం లీగ్‌కు చెందిన ఒక ఆర్థిక మంత్రి మొత్తం అధికారాన్ని గుప్పిట్లోకి తీసుకున్న చేదు అనుభవాన్ని ఒకసారి గుర్తుచేసుకోవాలని యం. త్యాగి అన్నారు. ప్రతిపక్ష వాదన ఓడిపోవడంతో చివరకు రాజ్యాంగ నిర్ణయ సభ భారత దేశానికి తను గతంలో నిర్ణయించిన - అంటే బ్రిటిష్ తరహాలోని కార్యనిర్వహణ వర్గమే వుంటుందని ప్రకటించింది.

రాజ్యాంగ నిర్ణయ సభలో కొన్ని వాదనలు తీవ్రస్థాయిలో జరిగినప్పటికీ ఈ నిర్ణయానికి సంబంధించిన భూమిక పటిష్టమైనది, అవసరాల నుంచి ఏర్పడినది. స్విస్ వ్యవస్థ గానీ, అమెరికన్ వ్యవస్థ గానీ మెరుగ్గా ఎలా పనిచేస్తాయో ఊహించడం కష్టం. ప్రత్యేకించి స్విస్ ఉదాహరణను పూర్తిగా విస్మరించడమే మంచిది. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, ముఖ్యంగా నెహ్రూ వంటి నాయకులు గాంధేయ పరోక్ష పద్ధతి రాజ్యాంగాన్ని కాదని ప్రత్యక్ష, పార్లమెంటరీ రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఎంతో కష్టపడాల్సి వచ్చింది. రెండవ అధ్యాయంలో చర్చించినట్టు భారతీయ జీవితాన్ని విడగొట్టి, ఎక్కడికక్కడ ముక్కలుగా చేసి పాత విశ్వాసాలను, విధానాలను రూపుమాపి ఒక కొత్త ఐకమత్యాన్ని సాధించడమే వాళ్ల లక్ష్యం. దామాషా ప్రాతినిధ్యంతో ఎన్నికైన నిర్ధారిత కార్యనిర్వాహక మంత్రుల పద్ధతి వల్ల జాతీయ చైతన్యం అనే లక్ష్యం వెనుకడుగువేస్తుందని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు గ్రహించారు. మతతత్వంపై లోపాయికారిగా జరుగుతుండిన చర్చను పూర్తిగా మతతత్వ వ్యతిరేకమైనది గానో, ముస్లిం వ్యతిరేకమైనదిగానో భావించలేం. కేవలం ఐకమత్యంగా వున్నప్పుడే భారతదేశం తన స్వల్ప కాలిక, దీర్ఘ కాలిక కర్తవ్యాలను[31] నెరవేర్చుకునేందుకు కావలసిన పటిష్టతను, సుస్థిరతను కాపాడుకోగలదన్న అవగాహన

*29. సిఎడి VII, 24, 985-6.*

*30. పైదానిలోనే, పే. 984-5.*

Poor Students Book - Free Cost Education

ఆ చర్చలో వ్యక్తమయింది. ప్రభుత్వం ముందు తనను తాను సంస్కరించుకోకుండా భారత సమాజాన్ని సంస్కరించేందుకు ప్రయత్నిస్తే అది నిష్ఫలమవుతుందన్న అవగాహన ఇది.

## కార్యనిర్వహణ వర్గం - అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలు

దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన మంత్రులను ఎన్నుకునే విధానాన్ని తిరస్కరించడంతో అల్పసంఖ్యాక వర్గాలు ప్రభుత్వంలో చేరేందుకు అనువైన ఒక ప్రధాన మార్గాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ మూసేసినట్టయింది. అయినప్పటికీ జాతీయ సమైక్యత అనేది మతసామరస్యం మీద, అన్ని వర్గాల పరస్పర సహకారం మీద కూడా ఆధారపడి వుంటుంది. అల్పసంఖ్యాక వర్గాల భయాలు సహజమైనవి. అంబేద్కర్ చెప్పినట్టు భారతదేశం వంటి మతతత్వ మనస్తత్వం వున్న దేశంలో అధికారంలో వున్నవాళ్లు తమ వర్గానికి చెందని వారిని సమంగా చూస్తారని ఆశించలేం.[32] నెహ్రూ, పటేల్ వంటి నాయకుల విషయంలో ఇది నిజం కాకపోవచ్చు కానీ కొంతమంది అధికారుల విషయంలో మాత్రం వాస్తవమే. తమ ప్రయోజనాలకు భద్రత కల్పించినట్టు అల్పసంఖ్యాక వర్గాల వారికి నమ్మకం కలిగించేందుకు, అలాగే జాతీయ కార్యక్రమంలో వారు మనస్ఫూర్తిగా పాల్గొనేట్టు చేసేందుకుగాను వారికి ఏదోఒకవిధంగా, తప్పనిసరిగా కార్యనిర్వహణ వర్గంలో ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం వుందని రాజ్యాంగ నిర్ణయ సభ గ్రహించింది.

బి.ఎన్.రావు తన ప్రశ్నావళిలో– కార్యనిర్వహణ వర్గంలో వివిధ కులాలకు, మతాలకు ప్రాతినిధ్యం కల్పించే నిబంధన వుండాలా? వుంటే ఏవిధంగా? అని అడిగారు.[33] ఇందుకు అయ్యంగార్, అయ్యర్‌లనుంచి కేంద్ర రాజ్యాంగ సూత్రాలపై ఉమ్మడి నివేదిక రూపంలో ఒక జవాబు వచ్చింది. అందులో వాళ్లు మంత్రులను నియమించేటప్పుడు రాష్ట్రపతి అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలనూ, భౌగోళిక పరిస్థితులనూ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. ఇతర సభ్యుల్లో కొందరు ఇందుకు అనుకూలంగానూ, మరికొందరు ప్రతికూలంగానూ సమాధానాలు రాశారు. కేంద్ర రాజ్యాంగంపై రూపొందించిన తన స్వంత నివేదికలో బి.ఎన్.రావు కార్యనిర్వహణ వర్గంలో అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం గురించి ప్రత్యేకంగా ఏమీ ప్రస్తావించలేదు. రాష్ట్రపతి అల్పసంఖ్యాక వర్గాల చట్టబద్ధ హక్కులను పరిరక్షించాలి అని మాత్రమే రాశారు. అయితే కేంద్ర రాజ్యాంగ

---

*31. ఉదాహరణకి పంత్ అడ్వైజరీ కమిటీ వ్యవస్థాపనపై మాట్లాడుతూ 'అసంపూర్ణమైన, సదా పౌరుల కోణంలోంచి కాకుండా వర్గాలను దృష్టిలోపెట్టుకుని మాట్లాడే స్వభావం' గురించి హెచ్చరించారు. నిజానికి పౌరులే రాజ్యానికి వెన్నెముక వంటివారు. సిఎడి 2,4,312.*

*32. అంబేద్కర్, స్టేట్స్ అండ్ మైనారిటీస్, ఎక్స్‌ప్లనేటరీ నోట్, పే.30.*

*33. ప్రశ్న 15; చూ. ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.25. బి.ఎన్.రావు స్విస్ ఉదాహరణను, కెనడా రాజ్యాంగ సంప్రదాయాలను పేర్కొన్నారు. అదేవిధంగా ఇలాంటి నిబంధన ఏదీ అమెరికా రాజ్యాంగంలో లేదని కూడా వివరించారు.*

Poor Students Book - Free Cost Education

కమిటీ సభ్యులు మాత్రం కార్యనిర్వహణ వర్గంలో అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యానికి వ్యతిరేకంగా ఓటు వేశారు.[34]

ఇది అనేకమంది అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులను నిరాశకు, అసహనానికి గురిచేసింది. వాళ్లు జులై నెలలో ఈ అంశాన్ని అడ్వైజరీ కమిటీలోని అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమస్యను తిరిగి పరిశీలనకు స్వీకరించింది. అయితే ఈవిషయంలో కేవలం ముస్లింలూ, కాంగ్రెసేతరులూ మాత్రమే కాకుండా ఇతరులు కూడా స్పందించారు. కాంగ్రెస్‌లో దళిత నాయకుడు జగ్జీవన్‌రామ్, కేంద్ర ప్రావిన్సులకు చెందిన మరో ప్రముఖనేత హెచ్.జె.ఖండేకర్ మంత్రివర్గంలో అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లు రిజర్వు చేయాలని సిఫారసు చేశారు.[35] అయితే, సుదీర్ఘ చర్చల అనంతరం మంత్రివర్గంలో అల్పసంఖ్యాక వర్గాల వారికి సీట్లు కేటాయించాలని ప్రవేశ పెట్టిన తీర్మానం స్వల్ప మెజారిటీతో వీగిపోయింది. తీర్మానానికి అనుకూలంగా ఏడు ఓట్లు, ప్రతికూలంగా ఎనిమిది ఓట్లు వచ్చాయి. దాంతో జాతీయ ప్రయోజనాలను కాపాడేందుకు గాను రాష్ట్రపతి, గవర్నర్లు వీలైనంతమేరకు అల్పసంఖ్యాక వర్గాల వారిని మంత్రివర్గంలో నియమించాలని రాజ్యాంగ షెడ్యూల్‌లో ఒక ఆదేశ పత్రం (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్)ని చేర్చినట్టయితే జాతీయ ప్రయోజనం బాగా నెరవేరుతుందన్న నిర్ణయానికి వచ్చారు.[36] సబ్ కమిటీ చేసిన ఈ సిఫారసులను అడ్వైజరీ కమిటీ ఆమోదించింది. అల్పసంఖ్యాక వర్గాలపై రూపొందించిన తన నివేదికలో 1935 చట్టంలోఆదేశ పత్రాన్ని పొందుపరచాలని సూచించింది. ఇది బి.ఎన్.రావు ముసాయిదాలో, ముసాయిదా రాజ్యాంగంలో రెండింటిలోనూ వుంది. కానీ అడ్వైజరీ కమిటీ సిఫారసుల్లో ఆ సూచన రాష్ట్రపతికీ, గవర్నర్లకూ వర్తిస్తున్నట్టుగా వుంటే వీటిలో మాత్రం కేవలం గవర్నర్లకే వర్తింపజేశారు.[37]

కొన్ని నెలలు గడచిన తరువాత ఆ పొరపాటును సవరించాలని ముసాయిదా కమిటీ సూచించింది. రాష్ట్రపతికి కూడా అదేవిధమైన ఆదేశ పత్రాన్ని పొందుపరుస్తూ ముసాయిదా రాజ్యాంగానికి ఒక సవరణను రూపొందించింది. రాష్ట్రపతి ఇతర అంశాలతోపాటు తన మంత్రులలో 'ఆచరణసాధ్యమైనంత మేరకు ప్రధాన అల్పసంఖ్యాక వర్గాల సభ్యులను చేర్చుకోవాలి.'[38] రాజ్యాంగ నిర్ణయ సభలోని ముస్లిం సభ్యులు 'స్విస్

---

*34. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్, 9 జూన్ 1947; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47.*

*35. మున్షీ రూపొందించిన అల్పసంఖ్యాక వర్గాల హక్కులపై ప్రశ్నావళికి రామ్, ఖండేకర్‌లు యిచ్చిన సమాధానాలను చూడండి, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/37/కామ్/47.*

*36. అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ తన మాతృ సంస్థ అయిన సలహా సంఘానికి 28 జులై 1947న సమర్పించిన నివేదికను చూడండి; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*37. ముసాయిదా రాజ్యాంగం, షెడ్యూల్ IV.*

*38. ముసాయిదా కమిటీ సూచించిన షెడ్యూల్ పాఠం కోసం చూ. ప్రచురిత సవరణల జాబితా 1, ఆగస్ట్ 1948, ముసాయిదా కమిటీకి సంబంధించిన 18-20 అక్టోబర్ 1948 నాటి సమావేశ వివరాలు; బి.శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్-3.*

Poor Students Book - Free Cost Education

వ్యవస్థే సిసలైన ప్రజాస్వామిక వ్యవస్థ అనీ, అది 'మెజారిటీ వర్గ నిరంకుశ పాలన' మాదిరిగా కాకుండా అన్ని వర్గాలకూ తగిన ప్రాతినిధ్యం కల్పిస్తుందని పేర్కొంటూ పార్లమెంటరీ ప్రభుత్వం మీద తమ చివరి దాడిని కొనసాగిస్తున్నప్పుడు అంబేడ్కర్ కల్పించుకుని భారత రాజ్యాంగంలోని కొత్త షెడ్యూలు వారి ప్రయోజనాలను పరిరక్షిస్తుందని చెప్పారు. ఆ మరుసటి రోజే రాజ్యాంగ నిర్ణయ సభ కొత్త అధికరణాన్ని ఆమోదించింది. దాని ప్రకారం కార్యనిర్వహణ వర్గంలో అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యానికి లిఖిత పూర్వక హామీతో కూడిన నిబంధనలు రాజ్యాంగంలో వుంటాయి.[39]

ముసాయిదా కమిటీ చేసిన సవరణ అల్పసంఖ్యాక వర్గాల పట్ల రాష్ట్రపతికి వున్న బాధ్యతలను మించి వెళ్లింది. అయితే ఇతర నిబంధనల విషయానికివస్తే రాజ్యాంగ పరిమితులలో లిఖితపూర్వకంగా పొందుపరచడం కార్యనిర్వహణ వర్గ అధికారాన్ని నియంత్రించాలని ఆనాడు సభలోవున్న ధోరణిని వ్యక్తీకరిస్తోంది. బ్రిటన్‌లో దీనిని సంప్రదాయానికి వదిలివేశారు. ఆ ప్రయత్నం ఎప్పుడైతే విఫలమయిందో అప్పుడే ఆ నిబంధనను రాజ్యాంగం నుంచి తొలగించారు. దానితోపాటే రాష్ట్రపతి, గవర్నర్లు తమ మంత్రివర్గాల్లో ప్రధాన అల్పసంఖ్యాక వర్గాల వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలన్న సూచన కూడా పోయింది. తత్ఫలితంగా రాజ్యాంగం పూర్తికావడానికి ఇంకా కేవలం ఆరు వారాలున్నప్పుడు కార్యనిర్వహణ వర్గంలో అల్పసంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించే అంశం సంప్రదాయానికి వదిలేసినట్టయింది.[40] ఈ ఏర్పాటు చాలావరకు బాగానే పనిచేసింది. అల్పసంఖ్యాక వర్గాల నుంచి ఫిర్యాదులు తమకు తక్కువ ప్రాతినిధ్యం లభించినందువల్ల వచ్చినవి కాదు. తమ ప్రతినిధులు అధికార పార్టీ విధేయులుగా వుండటం మూలంగా వచ్చినవి. ఇదొక రాజకీయ పరిణామం. దీనికి రాజ్యాంగపరమైన రక్షణ వుండదు.

## కార్యనిర్వహణ అధికారాన్ని పరిమితం చేయడం

రాజ్యాంగ నిర్ణయ సభ పార్లమెంటరీ కార్యనిర్వహణా వర్గాన్ని ఎందుకు నెలకొల్పాలని భావించిందంటే దేశానికి బలాన్నీ, సంఘటిత కృషినీ, నాయకత్వాన్నీ ఇస్తానని అది వాగ్దానం చేసింది కాబట్టి, అదే సమయంలో కార్యనిర్వహణా అధికారం పట్ల సభ భయపడింది. సభ అనుమానాలు అర్థం చేసుకోతగ్గవే. భారతీయులు అప్పటికే కొంత పార్లమెంటరీ ప్రజాస్వామిక చట్టబద్ధ సంస్థల్లో పాల్గొంటూ వస్తున్నప్పటికీ వాళ్లు ఏళ్లతరబడి నిరంకుశ (బ్రిటిష్) కార్యనిర్వహణా వర్గ పాలనను చవి చూశారు. వలసవాద అమెరికన్లకు

---

*39. సిఎడి VII, 30, 1189. ఈ దశలో ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్ కేవలం సూచన ప్రాయంగా వుండిందే తప్ప దానిని నిజంగా ఆమొదించలేదు. రాజ్యాంగంలో ప్రధానంగా ఒక కొత్త క్లాజు 62(5)ఎ ను రాజ్యాంగ నిర్ణయ సభ చేర్చింది. అది రాష్ట్రపతిని షెడ్యూల్ 3ఎ లోని ఇన్‌స్ట్రుమెంట్‌కు అనుగుణంగా వ్యవహరించాలని సూచించింది.*

*40. ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలకోసం, అల్పసంఖ్యాక వర్గాల ఈ రక్షణ ఎలా అంతమైపోయిందో తెలుసుకునేందుకు చూ. పే. 139.*

Poor Students Book - Free Cost Education

మాదిరిగానే భారతీయులకు కూడా చట్టసభలు తమ హక్కులను పరిరక్షిస్తాయన్న అపారమైన నమ్మకం వుంది; అదేవిధంగా వాస్తవానికి 'ప్రభుత్వ కార్యనిర్వహణా శాఖ మీద చెరగని అపనమ్మకం' కూడా వుంది.[41] అయితే కేంద్ర ప్రభుత్వంపట్లా, ప్రత్యేకించి నెహ్రూ, ఆజాద్, రాజేంద్రప్రసాద్, వల్లభ్‌భాయ్ పటేల్ వంటి నాయకులపట్లా వున్న గౌరవ మర్యాదలు ఆ అపనమ్మకాన్ని కొంతమేరకు తొలగించాయి. కానీ మౌలిక పరిస్థితిని మాత్రం ఇది మార్చలేదు.

భారత రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఫిలడెల్ఫియాలో రాజ్యాంగ సదస్సుకు హాజరైన వారికంటే ఎందులోనూ తీసిపోరు. బలమైన ప్రభుత్వానికీ–బాధ్యతాయుతమైన, ప్రజాస్వామ్య ప్రభుత్వానికీ మధ్య సమతౌల్యం వుండాలని వారు గ్రహించారు. 1787లో ఫిలడెల్ఫియాలో కనిపించిన భావోద్వేగమే 1947లో న్యూఢిల్లీలోనూ ప్రతిబింబించింది:

'భవిష్యత్ నిరంకుశ ప్రభుత్వం గురించీ, ఈనాటి అరాచకత్వం గురించీ సదస్సు ఇప్పటికీ ఇంకా ఆందోళన చెందుతోంది. అరాచకత్వాన్ని గనక నిరోధించకపోతే రిపబ్లికన్ వైఫల్యంలోంచి ఆవిర్భవించినట్టే అతి త్వరలో ఒక నియంత ఆవిర్భవించడం ఖాయమని ప్రతినిధులు గట్టిగా భావిస్తున్నారు. సమగ్రమైన కేంద్ర ప్రభుత్వాన్ని గనక ఏర్పాటు చేయగలిగితే కనీసం ఈ అరాచకత్వాన్ని వాయిదా అయినా వేయవచ్చని వారు విశ్వసిస్తున్నారు. అయితే ఎలాంటి అధికారాలు వుంటే భద్రతను మరీ బలహీనపరచకుండా, స్వేచ్ఛను మరీ హరించకుండా వుంటుందో వాళ్లు కేవలం ఊహించగలుగుతున్నారు.'[42]

కార్యనిర్వహణా శాఖ మొత్తంమీద మరీ బలోపేతంగా మారితే చట్టసభ పట్ల వున్న తన బాధ్యతను విస్మరిస్తుందనీ, స్వీయ చొరవతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందనీ, రాష్ట్రపతి కూడా రాజ్యాంగపరమైన రాజ్యాధినేతగా వ్యవహరించలేకపోవచ్చని రాజ్యాంగ నిర్వహణ సభ జంకుతోంది. కేవలం మంత్రుల సలహా మేరకు వినియోగించేలా తనకు రాజ్యాంగం కల్పించిన అధికారాలను రాష్ట్రపతి తన గుప్పిట్లోకి తీసుకుని, వ్యక్తిగతంగా ప్రభుత్వం మీద పెత్తనం చేయవచ్చు.

రాజ్యాంగ నిర్ణయ సభ కార్యనిర్వహణా శాఖ చర్యలను నియంత్రించేందుకూ, పరిమితం చేసేందుకూ రాజ్యాంగంలో అనేక రకాల నిబంధనలను పొందుపరిచింది. మంత్రిమండలి శాసన సభకు సమిష్టిగా బాధ్యత వహించాలని అది స్పష్టంగా పేర్కొన్నది. మనం ఇంతకు ముందే చూసినట్టు కార్యనిర్వహణా శాఖ అధికారం ప్రివెంటివ్ డిటెన్షన్ అమలు విషయంలో పార్లమెంట్ చేసే సముచిత చట్టానికి లేదా స్వతంత్ర ట్రిబ్యునళ్ల సమీక్షకు లోబడి వుండేట్టు చేశారు. సమాఖ్యవాదం పై తరువాత వచ్చే అధ్యాయంలో రాజ్యాంగ నిర్ణయ సభ అత్యవసర అధికారాలను అటు ప్రొవిన్షియల్ కార్యనిర్వహణా శాఖలు, ఇటు కేంద్ర కార్యనిర్వహణా శాఖలు కేంద్ర పార్లమెంటు సమీక్షకు లోబడి

*41. ది ఫెడరలిస్ట్ పుస్తకానికి రాసిన ముందు మాటలో ప్రొఫెసర్ మాక్స్ బెలాఫ్, పే.16.*
*42. కార్ల్ వాన్ డోరెన్, ది గ్రేట్ రిహార్సల్, పే.62.*

Poor Students Book - Free Cost Education

అమలుపరిచేట్టు ఎలా చేసిందో పరిశీలిద్దాం. అదేవిధంగా కేంద్ర కార్యనిర్వహణా శాఖ తన అధికారాలను విస్తరించుకోవడాన్ని నివారించేందుకు రాజ్యాంగ నిర్ణయ సభ ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వ అధికారాలను తగ్గించే చర్యలు కూడా తీసుకుంది. నిర్ధారిత కార్యనిర్వహణా వర్గానికి (ఫిక్స్‌డ్ ఎగ్జిక్యూటివ్) బదులుగా మంత్రిమండలి ప్రభుత్వ విధానాన్ని ఎన్నుకోడానికి కారణం కార్యనిర్వహణా అధికారాలు ఎక్కడ దుర్వినియోగం చేయబడుతాయో అన్న భయమే. స్విస్ లేదా అమెరికన్ విధానాలను వేరుచేయడం వల్ల కార్యనిర్వహణా వర్గం తగినవిధంగా చట్టసభ నియంత్రణలో వుండదని సభ్యులు భావించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ కార్యనిర్వహణ శాఖ అధికారాన్ని పరిమితం చేసేందుకు, నియంత్రించేందుకు మరో యంత్రాంగాన్ని – ఆదేశ పత్రాన్ని పరిగణనలోకి తీసుకుంది. ఇవి అన్నీ షెడ్యూళ్ల రూపంలో చేర్చబడి వుండేవి. పైకి గవర్నర్లను, రాష్ట్రపతిని ఉద్దేశించినవిగా అనిపించినా మంత్రివర్గ అధికారాన్ని కూడా ఇవి తగ్గించి వుండేవి. ఈ సాధనాలు కార్యనిర్వహణా అధికారాన్ని రెండు రకాలుగా నియంత్రించి వుండేవి: 1. రాష్ట్రపతికీ, గవర్నర్లకూ వివిధ బాధ్యతలను నిర్వర్తించడంలో సలహాలను ఇచ్చేందుకు పర్యవేక్షణా మండళ్లను ఏర్పాటు చేయడం. ఆ మండళ్లు మంత్రి మండళ్లకు అతీతంగా, స్వతంత్రంగా వుంటాయి. 2. పార్లమెంటరీ ప్రభుత్వానికి సంబంధించిన వివిధ ప్రధాన సంప్రదాయాలను రాజ్యాంగంలో లిఖిత పూర్వకంగా పొందుపరచడం. ఈ లిఖిత సంప్రదయాయలు నేరుగా గవర్నర్లకూ, రాష్ట్రపతికీ ఉద్దేశించబడ్డాయి. కార్యనిర్వహణా శాఖాధిపతులు మంత్రివర్గ నియంత్రణలో వుండకుండా ఎక్కడ తప్పించుకుంటారో అన్న రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల భయాన్ని ఇవి సూచిస్తున్నాయి. రాష్ట్రపతీ, గవర్నర్లూ రాజ్యాంగ అధినేతలు. ఇందులో ఎలాంటి సందేహంగానీ, పొరపాటుగానీ లేదు. అయితే, చివరకు ఆదేశ పత్రం (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్) రాజ్యాంగంలో చేర్చబడకుండా చూసిన ఘనత రాజ్యాంగ నిర్ణయ సభదే. దానివల్ల పర్యవేక్షక మండళ్లూ – కార్యనిర్వహణా వర్గం పరస్పరం పోటీపడే బృందాలుగా తయారై వుండేవి. లిఖిత సంప్రదాయాలు న్యాయ సమీక్షకు అతీతంగా వుంటే అవి పనికిమాలినవి అయ్యేవి, అదేవిధంగా న్యాయ సమీక్షకు వీలైనవిగా వుంటే అవి వివాదాలకు మూలాధారంగా మారేవి.

## 1. రాష్ట్రపతి, మంత్రి మండలి, పర్యవేక్షణ మండళ్లు

రాష్ట్రపతికి సలహాలు యిచ్చేందుకు తన మంత్రి మండలి కాకుండా అదనంగా, విడిగా ఒక ప్రత్యేక విభాగం వుండాలన్న మొట్టమొదటి ముఖ్యమైన సూచన బి.ఎన్.రావు నుంచి వచ్చింది. కేంద్ర రాజ్యాంగంపై తన తొలి నివేదికలో బి.ఎన్.రావు రాష్ట్రపతికి జాతీయ ప్రాధాన్యత వున్న అన్ని అంశాలతో పాటు విచక్షణాధికారంతో వ్యవహరించాల్సి వచ్చినప్పుడు కావలసిన సలహాలను ఇచ్చేందుకు ప్రివీ కౌన్సిల్ (అంతరంగిక మండలి)

Poor Students Book - Free Cost Education

లాంటి ఒక కౌన్సిల్ ఆఫ్ స్టేట్ (రాజ్య సభ)ను రాజ్యాంగం కల్పించాలని సూచించారు.[43] ఆయన అభిప్రాయం ప్రకారం సదరు కౌన్సిల్‌లో ప్రధాన మంత్రి, డిప్యూటీ ప్రధాన మంత్రి, ప్రధాన న్యాయమూర్తి, పార్లమెంట్ స్పీకర్, సెనెట్ చైర్మన్, అటార్నీ జనరల్, ఇంకా అందరు మాజీ రాష్ట్రపతులు, ప్రధాన మంత్రులు, ప్రధాన న్యాయమూర్తులు, రాష్ట్రపతిచే నియమించబడ్డ ఇతరులు వుండాలి. ఆ కౌన్సిల్‌కు రెండు రకాల పాత్ర నిర్వహించాల్సి వుంటుంది. అది రాష్ట్రపతికి న్యాయమూర్తుల నియామకానికి సంబంధించి సలహాలను ఇస్తుంది, అలాగే అట్లాంటి ఇతర కర్తవ్యాల నిర్వహణలో, ఇక్కడ అది రాజ్యాధినేత అధికారానికి పగ్గంవేసేవిధంగా కూడా వ్యవహరిస్తుంది. ఆ కౌన్సిల్ రెండో విధి రాష్ట్రపతి తన విచక్షణాధికారాన్ని ఉపయోగించే విషయంలో సలహాలివ్వడం. బి.ఎన్.రావు తన నివేదికలో రాష్ట్రపతికి 1935 చట్టంలో గవర్నర్ జనరల్‌కు వున్నవిధంగా ప్రత్యేక బాధ్యతలను కేటాయించారు.[44] కేంద్రానికి తీవ్ర సమస్యలను తగ్గించేందుకు, కేంద్ర ఆర్థిక సుస్థిరతను, పరపతిని కాపాడేందుకు, అల్పసంఖ్యాక వర్గాల న్యాయమైన ప్రయోజనాలను పరిరక్షించేందుకు, వాటిని తన విచక్షణతో నెరవేర్చేందుకు ఈ బాధ్యతలు ఉద్దేశించబడ్డాయి. ఇక్కడ కూడా తిరిగి కౌన్సిల్ ఆఫ్ స్టేట్ రాష్ట్రపతి అధికారాల వినియోగాన్ని పరిమితం చేసేందుకు పనిచేసేది. అయితే, రాష్ట్రపతికి విచక్షణాధికారంతో నిర్వర్తించే విధులను కేటాయించడం, ఆయనకు సహాయపడేందుకు ఒక ప్రత్యేక కౌన్సిల్‌ను సృష్టించడం ద్వారా బి.ఎన్.రావు మంత్రిమండలి సాధారణ అధికారాన్ని పరిమితం చేశారు. అల్పసంఖ్యాక వర్గాల రక్షణ, ఎన్నికల పర్యవేక్షణ (నియోజకవర్గాల సరిహద్దుల నిర్ణయంతో సహా) వంటి విషయాల్లో పార్టీ పక్షపాతం లేకుండా వ్యవహరించాల్సి వుంటుంది కాబట్టి రాష్ట్రపతికి తన కౌన్సిల్‌తో కలిసి చర్యలు తీసుకునేందుకు విచక్షణాధికారాలు వుండాలంటూ

---

*43. చూ. బి.ఎన్.రావు ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 72. ఆయన తన కౌన్సిల్ ఆఫ్ స్టేట్ ఆలోచనను ఐరిష్ రాజ్యాంగం నుంచి తీసుకున్నారు. ఈ విషయాన్ని ఆయన ప్రిసీడెంట్స్, ఫస్ట్ సిరీస్, పే. 51లో పేర్కొన్నారు. ఆయన తయారుచేసిన కేంద్ర విధానాల లేదా ప్రొవిన్షియల్ రాజ్యాంగాల ప్రశ్నావళికి ఏ నివేదికల్లో గానీ, సమాధానాల్లో గానీ ఈవిధమైన సూచనలు రాలేదు. అయితే కె.ఎం.మున్షీ మాత్రం తన ముసాయిదా రాజ్యాంగంలో రాష్ట్రపతికి సలహాలు ఇచ్చేందుకు ఒక రకం పెద్దల సభ (కౌన్సిల్ ఆఫ్ ఎల్డర్స్) వుండాలని ప్రతిపాదించారు. అప్పుడు మున్షీ రాష్ట్రపతి ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నిక అవాలనీ, ఆయనకు సహాయంగా పదిమంది ఉపరాష్ట్రపతులతో, కొద్దిమంది కేబినెట్ మంత్రులతో కూడిన ఒక కౌన్సిల్ వుండాలనీ ఆ ఉపరాష్ట్రపతులంతా కమ్యూనల్ గ్రూపులకు, సంస్థానాలకు చెందినవారై వుండాలనీ భావించేవారు. ఆ కౌన్సిల్ సూచనలమేరకు మాత్రమే రాష్ట్రపతి పార్లమెంటును రద్దు చేయడం, బిల్లులను ఆమోదించడం లేదా తిరస్కరించడం, ఆర్డినెన్సులను జారీచేయడం వంటివి చేయాలి. కౌన్సిల్‌లో ఆరుగురు సభ్యుల మద్దతుతో రాష్ట్రపతి పార్లమెంటు అభిప్రాయానికి వ్యతిరేకంగా కూడా చర్య తీసుకోవచ్చు. ఈవిధంగా మున్షీ పథకం కార్యనిర్వహణ వర్గాన్ని రెండు భాగాలుగా చీల్చివుండేది. అలా చీలినా మంత్రివర్గ ప్రభుత్వ పద్ధతులనే అనుసరించడం జరుగుతుందని ఆయన భావించారు. చూ. మున్షీ, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, అధికరణం 20.*

*44. 1935 చట్టం, సెక్షన్ 12.*

**Poor Students Book - Free Cost Education**

నొక్కి చెప్పడం ద్వారా బి.ఎన్.రావు తన ఉద్దేశాన్ని స్పష్టం చేశారు.[45] ఈ అసాధారణ అధికారాలను కల్పించినప్పటికీ రాష్ట్రపతి రాజ్యాంగపరమైన రాజ్యాధినేతగా చాలా పరిమిత అధికారంతోనే వ్యవహరించాల్సి వుంటుంది. బి.ఎన్.రావు నివేదికలో పేర్కొన్న ఒక క్లాజు ప్రకారం రాష్ట్రపతికీ, ఆయన మంత్రులకీ మధ్య సంబంధం 'సాధ్యమైనంత మేరకు ఇంగ్లండ్‌లో రాజుకూ ఆయన మంత్రులకూ మధ్య వున్నట్టుగానే వుండాలి.'[46]

కార్యనిర్వహణ వర్గాన్ని విడదీసేందుకు కేంద్ర రాజ్యాంగ కమిటీ సభ్యులు ఒప్పుకోలేదు. దాంతో పై నిబంధనలను తిరస్కరించారు. రాష్ట్రపతి పార్లమెంటరీ ప్రభుత్వ సంప్రదాయాలను పాటించేందుకు కట్టుబడి వుండాలన్న క్లాజును కూడా ఆమోదించలేదు. అయితే, మంత్రివర్గ అధికారాలు, రాష్ట్రపతి అధికారాలు పరిమితం చేయాలన్న అంశం అంతటితో ఏమీ ముగియలేదు. అవి మళ్లీ రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక మీద తిరిగి ప్రత్యక్షమయ్యాయి. కానీ కేంద్ర రాజ్యాంగ కమిటీ రాష్ట్రపతికి విచక్షణాధికారాలు వుండాలన్న ప్రతిపాదనను శాశ్వతంగా తిరస్కరించింది. అవి పాతకాలంలోలాగా అహేతుకంగానూ, రాచరికపాలనలో మాదిరిగానూ వుంటాయని కమిటీ భావించింది.[47] బి.ఎన్.రావు రెండోసారి తన నివేదికను రూపొందించినప్పుడు కేంద్ర రాజ్యాంగ కమిటీ నిర్ణయాలకు అనుగుణంగా ఈ నిబంధనలను తొలగించారు.

కేంద్ర రాజ్యాంగ కమిటీ గానీ, రాజ్యాంగ నిర్ణయ సభ గానీ విభేదించింది బి.ఎన్.రావు లక్ష్యాలతో కాదు, కేవలం ఆయన కార్యనిర్వహణ వర్గాన్నీ, రాజ్యాధినేతనీ నియంత్రించేందుకు పొందుపరచిన పద్ధతులతో మాత్రమే. వాటిని సభ ఇతర మార్గల్లో సాధించింది. ఉదాహరణకి రాష్ట్రపతి సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల సమయంలో తన విచక్షణాధికారాన్ని ఉపయోగించి గానీ, తన మంత్రి మండలి సలహామేరకుగానీ కాకుండా సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌నీ, ఇతర న్యాయమూర్తులనూ సంప్రదించి నిర్ణయం తీసుకునే విధంగా రాజ్యాంగ నిర్ణయసభ నిబంధనను పొందుపరచింది. దేశంలోని అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం బాధ్యత కేంద్రానిదీ, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలదే తప్ప బి.ఎన్.రావు సూచించినట్టు రాష్ట్రపతిది కాకపోయినా ముసాయిదా రాజ్యాంగం అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్రపతిచే నియమించబడే ఒక ప్రత్యేక అధికారిని ఏర్పాటు చేసింది. అల్పసంఖ్యాక వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రక్షణల తీరుతెన్నులను విచారించేందుకు రాష్ట్రపతి ప్రత్యేక కమిషన్లను కూడా నియమించవచ్చు. కార్యనిర్వహణ వర్గానికి వున్న పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను నియమించే అధికారానికి హద్దులు ఏర్పరచకపోయినా నియమాకాలను మాత్రం మంత్రివర్గ

*45. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 71-73.*

*46. పై దానిలోనే పే. 71.*

*47. యుసిసి ఈ నిర్ణయాలను అన్నింటినీ 8 జూన్ 1947నాటి సమావేశంలో తీసుకుంది. చూ. మినిట్స్, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47.*

Poor Students Book - Free Cost Education

సలహా మేరకు రాష్ట్రపతి జరపాలని నిర్ణయించింది.[48] వాస్తవానికి పబ్లిక్ సర్వీస్ కమిషన్ పార్టీతో సంబంధంలేని వ్యవస్థ. అందులోని సభ్యులు రాజకీయ ప్రభావానికి అతీతంగా వుంటారు.

ఎన్నికల నియంత్రణ, పర్యవేక్షణ అనేవి స్వతంత్ర సంస్థ నిర్వహించాలన్న బి.ఎన్.రావు సూచనను కూడా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఆమోదించారు. కాకపోతే ఈ సూచనకు పూర్తి గుర్తింపు కేవలం ఆయనకే ఇవ్వలేము. ముసాయిదా రాజ్యాంగం ఈ బాధ్యతల నిర్వహణకోసం ఒక ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయాలంది. ఆ ఎన్నికల సంఘం రాష్ట్రపతిచే నియమించబడేదే అయినా అది పార్టీలకు అతీత సంస్థగా, న్యాయ సదృశ సంస్థగా వుంటుంది. పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లాగా అది ఎలాంటి రాజకీయ జోక్యానికి గురవలేదు. ఇక దేశ ఆర్థిక సుస్థిరతను, పౌర భద్రతను కాపాడేందుకు బి.ఎన్.రావు ప్రతిపాదించిన రాష్ట్రపతి విచక్షణాధికారాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ చివరికి వెనక్కి తీసుకుంది. అలాంటి తిరుగులేని అధికారాలు భారతదేశానికి నిర్దేశించిన బాధ్యతాయుత, పార్లమెంటరీ రాజ్యాంగానికి అనుకూలంగా వుంటాయని ఎవరూ భావించలేదు. రాజ్యాంగ నిర్ణయ సభ ఈ విషయంలో రాష్ట్రపతి అధికారాన్ని పరిమితం చేయడమే కాకుండా మరింత ముందుకు వెళ్లి మొత్తంమీద కార్యనిర్వహణ వర్గ అధికారాన్ని కూడా పరిమితం చేసింది. అత్యవసర సమయంలో పౌర భద్రతను, ఆర్థిక సుస్థిరతను కాపాడేందుకు చర్యలు తీసుకునే అధికారం కార్యనిర్వహణ వర్గానికి వున్నప్పటికీ తన కార్యక్రమాన్ని ఆమోదం కోసం పార్లమెంటుకు సమర్పించాల్సి వుంటుంది.[49]

కార్యనిర్వహణా వర్గాన్ని నియంత్రించేందుకు బి.ఎన్.రావు సూచించిన నిబంధనలనన్నింటినీ (స్ఫూర్తిని కాదు, లేఖను మాత్రమే) తిరస్కరించడంతో పర్యవేక్షణ మండలి ఆలోచన వెనక్కుపోయింది. 1947 సెప్టెంబర్‌నాటి తన ముసాయిదా రాజ్యాంగం నుంచి బి.ఎన్.రావు ఈ అంశాన్ని మినహాయించారు. ముసాయిదా కమిటీ దీనిని ముసాయిదా రాజ్యాంగం నుంచి తొలగించింది. అయినప్పటికీ 1948 ఏప్రిల్ – అక్టోబర్ మాసాల మధ్య ముసాయిదా కమిటీ లోని ముగ్గురు సభ్యులు – మహమ్మద్ సాదుల్లా, ఎన్.మాధవరావు, డా.బి.ఆర్.అంబేద్కర్‌లు బి.ఎన్.రావు సూచించిన కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌ను మరో రూపంలో తిరిగి సృష్టిస్తూ ముసాయిదాకు ఒక సవరణ ప్రతిపాదించారు. ఈ అంబేద్కర్ సవరణ (దీనిని ప్రధానంగా ఆయనే సూచించారని భావిస్తున్నారు) రాష్ట్రపతి

---

*48. చూ. రాజ్యాంగంలోని 316వ అధికరణం (ముసాయిదా అధికరణం 283). ఒక దశలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల నియామకం రాష్ట్రపతి విచక్షణకు వదిలి వేయాలనుకుంది. గవర్నర్లు రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుల నియామకాలను మంత్రివర్గ సలహామేరకు (అధికరణం 316) జరుపుతారు. కాగా వీటినిసైతం ఒకప్పుడుగవర్నర్ విచక్షణకు వదిలివేయాలనుకున్నారు. చూ. ముసాయిదా అధికరణం 285.*

*49. చూ. రాజ్యాంగంలోని అత్యవసర నిబంధనలు మరియు ఈ పుస్తకంలోని 8వ అధ్యాయం.*

Poor Students Book - Free Cost Education

తన మంత్రులను ఎంచుకోవాలని, ఇతర కర్తవ్యాలను కొత్త ఆదేశపత్రం ప్రకారం నిర్వర్తించాలని నిర్దేశిస్తోంది.[50]

ఈ దిగువ పేర్కొన్న నియామకాలను జరిపేందుకు తనకు సలహాయిచ్చేందుకుగాను పార్లమెంటు ఉభయసభలనుంచి పదిహేను మందికి తక్కువగాని సభ్యులతో (దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన) ఒక అడ్వైజరీ బోర్డును రాష్ట్రపతే ఏర్పాటు చేయాలని పై ఆదేశపత్రం సూచిస్తోంది. ఇందుకు సంబంధించిన నియామకాలు: చీఫ్ జస్టిస్, ఇతర సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు, విదేశాలకు రాయబారులు, భారత ఆడిటర్ జనరల్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, సభ్యులు, ఎలక్షన్ కమిషన్ సభ్యులు. ఈ నియమాకాల విషయంలో ఒకవేళ రాష్ట్రపతికీ ఆయన అడ్వైజరీ బోర్డుకీ మధ్య ఏవైనా వివాదాలు వస్తే ఉభయ పక్షాలూ తమ అభిప్రాయాలను పార్లమెంటుకు సమర్పించాల్సి వుంటుంది.

ఈ అంబేడ్కర్ సవరణలోని లిఖిత సంప్రదాయాలు ప్రధానంగా రాష్ట్రపతికి సంబంధించినవే అయినా వాటిని అడ్వైజరీ బోర్డు మంత్రి మండలి అధికారాన్ని నిరోధించేందుకు ఉద్దేశించినట్టు అనిపిస్తోంది. అడ్వైజరీ బోర్డు కార్యకలాపాలు సాధారణంగా పార్లమెంటరీ ప్రభుత్వ నిర్ణయాలు తీసుకునే పద్ధతులన్నింటికీ వర్తించేవిధంగా వుంటాయి. కార్యనిర్వహణ వర్గంలో అంతులేని పరస్పర వైరుధ్యాలకు అవి దారితీసేవి. మునుముందు ఏర్పడబోయే కార్యనిర్వహణ వర్గ మంత్రిమండళ్లన్నీ కాంగ్రెస్‌వే అని 1948లో ఏ పరిశీలకుడైనా ఇట్టే ఊహించగలిగేవాడు. కాబట్టి ఈ సవరణ వెనకాల వున్న ఉద్దేశాలు ఆ ఊహమీదా, ప్రతిపాదించిన వారి రాజకీయ నేపథ్యాల మీదా ఆధారపడి వున్నాయని భావించవచ్చు. పై ముగ్గురు ప్రతిపాదకుల్లో ఏ ఒక్కరికీ కాంగ్రెస్‌తో సుహృద్భావ సంబంధాలు లేవు. ఎన్.ఎం.రావు అనేక సంవత్సరాల పాటు సంస్థానాలలోని ప్రభుత్వాలకు సేవలు అందించారు. ఆయన గట్టి కాంగ్రెస్ వ్యతిరేకి కాకపోయినా మద్దతుదారు మాత్రం కాదు. సాదుల్లా కొద్దికాలంకిందటే ముస్లిం లీగ్ సభ్యుడయ్యారు. దేశ విభజన జరిగిన తరువాతనే ఆయన రాజ్యాంగ నిర్ణ సభలో చేరారు. బి.శివరావు యధాలాపంగా అన్నమాటల ప్రకారం[51] అంబేడ్కర్ కాంగ్రెస్‌ను 'ఎన్నడూ సానుభూతితో చూడలేదు. పందొమ్మిది వందల ఇరవైల నుంచీ ఆయన ప్రధానంగా అంటరానివాళ్ల (ఎస్సీల) సమస్యలపై ఆ పార్టీతో నిరంతర పోరాడుతూ వస్తున్నారు.

---

*50. సవరణ 3404, అమెండ్‌మెంట్ బుక్-2, పే.366. కొత్త సాధనం కూడా షెడ్యూల్ 3ఎలో చేర్చబడింది. అంబేడ్కర్ కూడా ఒక సవరణను ప్రతిపాదించారు (నెం.3406, పే.368, పైపుస్తకంలోనే) అది కొత్త నాలుగో షెడ్యూల్‌లో పొందుపరచబడింది. రాష్ట్ర గవర్నర్లకు వర్తించే దాదాపు అదేవిధమైన నిబంధనలివి. ఈ నిబంధనలను, గవర్నర్ల ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్‌కు సంబంధించిన వాదనలను గురించి చర్చించడం పునరుక్తి అవుతుంది కాబట్టి ఈ చర్చను రాష్ట్రపతి ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్‌కు పరిమితం చేయడం జరుగుతోంది. కొత్త షెడ్యూల్ IV ప్రస్తుత నాలుగో షెడ్యూల్‌కు విస్తరణ మాత్రమే. అది గవర్నర్ల ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్‌లో ఇప్పటికే పొందుపరచబడింది.*

*51. ఈ రచయితకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో.*

Poor Students Book - Free Cost Education

రాష్ట్రాలూ-అల్పసంఖ్యాక వర్గాలూ, స్వేచ్ఛా భారతదేశంలో తమ హక్కులను ఎలా సాధించుకోవాలి' అన్న కరపత్రంలో అంబేడ్కర్ అడ్వైజరీ బోర్డు ఏర్పాటుకు దోహదం చేసిన ఆలోచనలు పొందుపరిచారు. బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థను భారత దేశానికి వర్తింపజేయడమంటే మెజారిటీ పార్టీ మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడమే అని అంబేడ్కర్ అన్నారు. అయితే ఇంగ్లాండ్‌లో దీని అర్థం రాజకీయ మెజారిటీ- కానీ భారతదేశంలో మెజారిటీ అంటే 'మతతత్వ మెజారిటీ అనే. ఏ సామాజిక, రాజకీయ కార్యక్రమాలైనా వుండొచ్చు కానీ ఇక్కడ మెజారిటీ ఎప్పుడూ తన మతతత్వ మెజారిటీ స్వభావాన్నే కలిగి వుంటుంది'.[52] బ్రిటిష్ వ్యవస్థకు మంత్రివర్గంలో అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులను తీసుకోవాలన్న బాధ్యత ఏమీ వుండదు. 'ఇది అల్పసంఖ్యాక వర్గాలవారి, ముఖ్యంగా అంటరానివారి జీవితాన్నీ, స్వేచ్ఛనీ, సంతోషం కోసం పడే తాపత్రయాన్నీ ఛిన్నాభిన్నం చేస్తుంది...ఇది మెజారిటీ వర్గాన్ని పాలక వర్గంగా, మైనారిటీ వర్గాన్ని పాలిత వర్గంగా మార్చేస్తుంది' అన్నారు అంబేడ్కర్. ఆయన ప్రతిపాదించిన పథకం (పైన పేర్కొన్నట్టు సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు ద్వారా వివిధ కులాల నుంచి ఎన్నుకోబడిన మంత్రులతో ఏర్పడే తొలగించడానికి వీలులేని మంత్రివర్గం) మొత్తం పరిపాలనను మెజారిటీ పార్టీ తన గుప్పిట్లో పెట్టుకోడాన్ని అడ్డుకుంటుంది. అదేవిధంగా మంత్రివర్గంలో అల్పసంఖ్యాక వర్గాలను మినహాయించడాన్ని నిరోధిస్తుంది అని రాశారు అంబేడ్కర్. అంతేకాదు, ఇది అల్పసంఖ్యాక వర్గాల విశ్వాసం కొరవడిన మెజారిటీ పార్టీలోని అల్పసంఖ్యాక వర్గాల ప్రతినిధులు కార్యనిర్వహణ వర్గంలో చేరడాన్ని నిరోధిస్తుంది అన్నారు.[53] ఈ మాటలు కచ్చితంగా కాంగ్రెస్‌లోని 'మచ్చికైన' కాంగ్రెస్ ముస్లింలను కాకపోతే, కాంగ్రెస్ అంటరాని వర్గ నేతలను దృష్టిలో పెట్టుకుని అన్నవే.

అంబేడ్కర్ ప్రణాళికను రాజ్యాంగ నిర్ణయ సభ స్వీకరించలేదు. (అసలు ఈ అంశాన్ని పరిశీలించిన దాఖలాలు కూడా లేవు). ఆయన తన లక్ష్యాలను అడ్వైజరీ బోర్డు ద్వారా నెరవేర్చుకోవాలని భావించారు. ఆ బోర్డు దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎన్నికవుతుంది కాబట్టి అందులో తగినంతమంది అల్పసంఖ్యాక వర్గ ప్రతినిధులుంటారు, అది అగ్రవర్ణ హిందువులు సృష్టించిన బోర్డు కాదు. అయితే, ముసాయిదా కమిటీ మొట్టమొదటి సమావేశంలో ఆ ప్రతిపాదనకు ఆమోదాన్ని సాధించడంలో అడ్వైజరీ కమిటీ విఫలమయింది. 1948 అక్టోబర్ 20 వరకూ మూడు రోజుల పాటు ముసాయిదా రాజ్యాంగంలో అనేక సవరణలను చేసేందుకు, అదేవిధంగా తదుపరి ఏడవ సదస్సుకు

---

*52. ఇక్కడి అంబేడ్కర్ సూత్రీకరణలు ఆయన ఎప్పటినుంచో చెబుతున్నవే. ఆయన దృష్టిలో మెజారిటీ కమ్యూనిటీ అంటే, 1932లో పూనా ఒడంబడిక సమయంలో పేర్కొన్నట్టు అగ్రవర్ణ హిందువులే. నిజానికి అంటరానివాళ్లు (దళితులు) ముస్లింల లేదా పార్శీల మాదిరిగా హిందూ పరిధికి వెలుపల వున్నారు.*

*53. అంబేడ్కర్, స్టేట్స్ అండ్ మైనారిటీస్, పే.36-38.*

**Poor Students Book - Free Cost Education**

సంసిద్ధమయ్యేందుకు గాను ముసాయిదా కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించారు. తత్ఫలితంగా అడ్వైజరీ బోర్డు, అంబేద్కర్‌ల షెడ్యూల్ 3 ఎ తిరస్కరించబడ్డాయి. ఇక మిగిలింది ముసాయిదా కమిటీ అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యానికి సంబంధించిన ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్, షెడ్యూల్‌కు సంబంధించిన కొత్త క్లాజు 62(5)ఎ తో కూడిన మంత్రివర్గ ప్రభుత్వ సంప్రదాయాలు.[54] వీటిని ఆ తరువాత తొలగించడాన్ని మనం మునుముందు చూస్తాం.

## 2. లిఖిత నిబంధనలు - అప్రకటిత సంప్రదాయాలు

ఈ పథకాలకు సమాంతరంగా కార్యనిర్వహణ వర్గ అధికారాన్ని పర్యవేక్షక మండళ్ల ద్వారా తగ్గించడమనేది రెండో సమస్య: ఇంగ్లండ్‌లో ఆచరణలో వున్నట్టు మంత్రివర్గ ప్రభుత్వాల సుప్రసిద్ధ సంప్రదాయాలను రాజ్యాంగంలో లిఖిత నిబంధనల రూపంలో పొందుపరచాలా? లేకుంటే రాజకీయ సంస్థల ప్రజాస్వామిక పనితీరును పరిరక్షించేందుకు పార్లమెంటరీ వ్యవస్థ కోరుకునే సంప్రదాయిక ప్రవర్తనను అలవర్చుకోవడంలో తన నేతలు కనబరిచే నిజాయితీపై భారతదేశం నమ్మకముంచాలా?

రాజ్యాంగ నిర్ణయ సభలో ఇతర రాజ్యాంగ విధానాలను కాదని బ్రిటిష్ విధానాన్ని సమర్థించిన అనేకమంది సభ్యులు దానిని సాధారణ చట్రంతో సహా అన్ని పద్ధతులు, సంప్రదాయాలు అనుసరించాలని భావించారు. అయితే దాని సంప్రదాయ రీతులను లిఖిత పూర్వకంగా పొందుపరచాలా లేక అలిఖితంగానే వుంచాలా అన్న అంశంలో అభిప్రాయభేదాలు వచ్చాయి. కె.ఎం.మున్షీ తన ముసాయిదా రాజ్యాంగంలో రాజ్యాధినేతకు బ్రిటిష్ రాజుకు వున్న అధికారాలను పొందుపరిచారు. రాష్ట్రపతి కొన్ని అసాధారణ సందర్భాలలో తప్ప కేవలం తన మంత్రివర్గ సలహాల మేరకే నడచుకోవాల్సి వుంటుందని మున్షీ స్పష్టంగా పేర్కొన్నారు.[55] ఎస్.పి.ముఖర్జీ కూడా రాజ్యాధినేత మంత్రివర్గ సలహాల

---

*54. 1948 అక్టోబర్ 8–20 నాటి సమావేశ సమగ్ర మినిట్స్ చూడండి; బి.శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్, 3.*

*ఇక్కడ సంబంధిత దస్తావేజులు కొంత గందరగోళానికి తావిచ్చాయి. 1948 అక్టోబర్ చివర్లో రాజ్యాంగ నిర్ణయ సభ డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్ (రెండో ముద్రణ)ను ప్రచురించింది, పునర్ముద్రణ ముసాయిదా కమిటీ సవరణకు సిఫారసులను సూచించింది. ఈ ముద్రణలో కమిటీ సిఫారసు చేసిన సవరణలను అంతకు ముందు ఫిబ్రవరినాటి అసలు డ్రాఫ్ట్‌లోని పాఠానికి ఎదురుగా ఇటాలిక్ అక్షరాలలో పొందుపరిచారు. క్లాజు 62 (5)ఎ పాఠం ఇటాలిక్స్‌లో వుంది. అట్లాగే అడ్వైజరీ బోర్డుతో సహా అంబేద్కర్ ప్రతిపాదించిన మొత్తం షెడ్యూల్ 3ఎ కూడా ఇటాలిక్స్‌లోనే వచ్చింది. అంబేద్కర్ షెడ్యూల్‌ను చేర్చడం క్లరికల్ తప్పిదంగా భావించాలి. ఎందుకంటే ముసాయిదా కమిటీ దానిని అంతకుముందే తిరస్కరించివుంది. చూ. పైదానిలోనే, క్లాజు 62(5)ఎ మరియు కొత్త షెడ్యూల్ 3ఎ.*

*55. మున్షీ, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, అధికరణం 20.*

Poor Students Book - Free Cost Education

మేరకే నడచుకోవాలనీ, పార్లమెంటుకు సమిష్టిగా జవాబుదారీగా వుండే మంత్రి మండలి ఆయనకు అందుబాటులో వుంటుందనీ పేర్కొన్నారు.[56] అయ్యర్, అయ్యంగార్‌లు తమ ఉమ్మడి నివేదికలో బ్రిటిష్ తరహా మంత్రి మండలినే సూచించారు. సాధారణంగా సంప్రదాయానికి వదిలేసే నియమాలను రాజ్యాంగంలో లిఖితపూర్వకంగా పొందుపరచాలని వాళ్లేమీ సూచించలేదు. కేంద్ర రాజ్యాంగ కమిటీ రాష్ట్రపతి అధికారానికీ, మంత్రిమండలితో ఆయన సంబంధాలకూ (రాష్ట్రపతికి సహాయాన్ని, సలహాలను అందించాలన్న వాళ్ల బాధ్యత విషయం తప్ప), మంత్రిమండలికి పార్లమెంటుతో వుండే సంబంధాలకు సంబంధించిన అంశాలను అన్నింటినీ మినహాయించింది.

బి.ఎన్.రావు 1947 సెప్టెంబర్ నాటి తన ముసాయిదా రాజ్యాంగంలో కేంద్ర రాజ్యాంగ కమిటీ రూపొందించిన అస్థిపంజరం లాంటి కార్యనిర్వహణ నిబంధనలకు ఒక పరిపూర్ణ రూపాన్ని ఇచ్చారు. ఇతర అంశాలతో పాటు మంత్రివర్గం ప్రజాప్రతినిధుల సభకు సమిష్టిగా బాధ్యత వహించాలన్న నిబంధనను చేర్చారు. ఈ ప్రధానమైన పార్లమెంటరీ ప్రభుత్వ సంప్రదాయం రాజ్యాంగంలో అంతర్భాగమయింది. ముసాయిదా కమిటీ సభ్యులు ఈ నిబంధనను చేర్చడం పట్ల అనిశ్చితిని ప్రదర్శించారు. దీనిని రాజ్యాంగంలో ముందు చేర్చారు, ఆ తరువాత తీసేశారు. ఆ తరువాత మళ్లీ చేర్చారు. బి.ఎన్.రావు రాష్ట్రపతికి బిల్లును పునఃపరిశీలన నిమిత్తం తన సిఫారసులు జోడించి పార్లమెంటుకు తిప్పి పంపే అధికారాన్ని కల్పించారు. అయితే పార్లమెంటు ఆ బిల్లును తిరిగి పాస్ చేసి పంపే పద్ధతిని ప్రస్తావించలేదు.[57] నిజానికి ఆయన కార్యనిర్వహణ వర్గానికి శాసనాన్ని అడ్డుకునే అధికారాన్ని ఇచ్చారు. ఇందుకు 1935 చట్టంలోని సెక్షన్ 32లో ఇలాంటి ప్రయోజనానికే ఉద్దేశించిన పదజాలాన్ని దాదాపు యథాతథంగా ఉపయోగించారు. విచిత్రంగా ముసాయిదా కమిటీ ముసాయిదా రాజ్యాంగంలో అలాంటి నిబంధననే పొందుపరచింది. 1948 డిసెంబర్‌లో రాజ్యాంగ నిర్ణయ సభ కూడా దానిని ఆమోదించింది, అప్పుడు సభలో ఒకే ఒక్క నిరసన స్వరం వినిపించింది. అయితే 1949 మే లో మాత్రమే రాజ్యాంగ నిర్ణయ సభ ఈ మితిమీరిన కార్యనిర్వహణ అధికారాన్ని తొలిగించింది. రాష్ట్రపతి వెనక్కిపంపిన శాసనాన్ని పునరుద్ధరించే నిబంధనను రూపొందించింది.[58] ఈ అసాధారణ వ్యవహారం గురించి రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల్లో ఏ ప్రస్తావన కనిపించదు.

ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు మంత్రి మండలికీ రాష్ట్రపతికీ మధ్యనుండాల్సిన సంబంధాలగురించి ముసాయిదా కమిటీ వివరణ యిచ్చింది. మంత్రి వర్గ నిర్ణయాల గురించి, ప్రతిపాదిత శాసనం గురించి ప్రధానమంత్రి ఎప్పటికప్పుడు రాష్ట్రపతికి తెలియజేస్తుండాలి. సంబంధిత పరిపాలనా వ్యవహారాల విషయంలో రాష్ట్రపతి

---

*56. బి.ఎన్.రావు ప్రశ్నావళికి ముఖర్జీ సమాధానం.*

*57. బి.ఎన్.రావు డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, క్లాజ్ 76.*

*58. సిఎడి 8, 5, 191-6.*

Poor Students Book - Free Cost Education

కోరిన సమాచారాన్ని అందిస్తుండాలి. అంబేద్కర్ ప్రతిపాదించిన సూచన మేరకు ముసాయిదా కమిటీ యునైటెడ్ కింగ్‌డమ్ పార్లమెంట్‌లో రాజుగారి ప్రసంగం, ఆ తరువాత చర్చ మాదిరిగా భారత రాష్ట్రపతి కూడా ప్రతి పార్లమెంటు కొత్త సెషన్‌లో ప్రసంగించాలని చేర్చింది.[59]

అదేవిధంగా రాష్ట్రపతి అధికారాన్ని పరిమితం చేయడంలో భాగంగా ముసాయిదా కమిటీ రాజ్యాధినేత రెండు టర్ములకు మించి పదవిలో వుండరాదు అన్న నిబంధనను చేర్చింది. బి.ఎన్.రావు 1947 మే 30 నాటి తన నివేదికలో ఐరిష్ రాజ్యాంగంలోని పదజాలాన్ని యధాతథంగా పొందుపరిచారు. దీనిని కేంద్ర రాజ్యాంగ కమిటీ ఆమోదించింది. బి.ఎన్.రావు ఈ అంశాన్ని తన ముసాయిదా రాజ్యాంగంలో తిరిగి ప్రస్తావించారు. 1948 డిసెంబర్‌లో పెద్ద చర్చ ఏమీ లేకుండానే ఈ నిబంధనను ముసాయిదా కమిటీ, రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించాయి.[60] అయినప్పటికీ 1949 అక్టోబర్ 28 నాడు ప్రచురితమైన ముసాయిదా రాజ్యంగ ప్రతిలో రాష్ట్రపతి రెండు టర్ముల నిబంధనను తొలగించారు. రాష్ట్రపతి పదవిలోవున్న వ్యక్తి 'ఆ పదవికి తిరిగి ఎన్నుకోబడేందుకు అర్హుడు' అంటూ మామూలు పద్ధతిలో పేర్కొన్నది.[61] రాష్ట్రపతి ఎన్ని టర్ములు అధికారంలో వుండవచ్చు అన్న అంశాన్ని బహుశా సంప్రదాయానికి వదిలివేసినట్టున్నారు.

రాజ్యాంగంలో చేర్చని ఈ మార్పు గురించి రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చించినట్టు కూడా లేదు. పదవిలో వున్న రాష్ట్రపతి ఒకవేళ ఆ పదవిని వదిలిపెట్టేందుకు సంప్రదాయం లేదా మనస్సాక్షి సరిపోకపోవచ్చనే ఆలోచన వల్ల భయాలు తలెత్తాయి గానీ లేకపోతే ఈ అంశాన్ని సులువుగా మరిచిపోయివుండేవారు. నిజానికి ఈ అంశంలో వున్న సంప్రదాయం ఏమిటి? ఏ ఒక్కరూ వివరించలేదు. ఈ అంశాన్ని అసలు చర్చించలేదన్నమాట. కీలకమైన పూర్వోదాహరణ ప్రకారం రాష్ట్రపతి రెండు టర్ములకంటే ఎక్కువ పదవిలో వుండకూడదు అన్నదే సంప్రదాయమని అనుకుంటే అందుకు కూడా స్పష్టతలేదు. అమెరికాలో ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ 1940లోనే ఆ సంప్రదాయాన్ని ఉల్లంఘించి మూడోసారి, నాలుగోసారి అధ్యక్షులయ్యారు.[62]

---

59. *1947 డిసెంబర్ 5, 6 తేదీల సమావేశాల మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–డి/47.*
60. *చూ. ఐరిష్ రాజ్యాంగంలోని అధికరణం 12(3); బి.ఎన్.రావు, ఇండియాన్ కాన్‌స్టిట్యూషన్, పే.67, బి.ఎన్.రావు డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, క్లాజ్ 45, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, అధికరణం 46. ఆ నిబంధన ఇలా వుంది: 'రాష్ట్రపతి పదవిలో వున్న వ్యక్తి, లేదా గతంలో ఆ పదవిని నిర్వహించిన వ్యక్తి మళ్లీ ఆ పదవికి ఎన్నిక అయ్యేందుకు ఒక్కసారి, కేవలం ఒక్కసారి మాత్రమే అర్హుడు.'*
61. *ముసాయిదా రాజ్యాంగం, రాజ్యాంగ నిర్ణయ సభ పరిశీలన దశలో ఆమోదించిన అధికరణాలు. , 1949 అక్టోబర్ 28 నాటి ఎడిషన్, అధికరణం 46.*
62. *అయితే, ఆతరువాత ఏ అధ్యక్షుడూ రెండు దఫాలకు మించి ఆ పదవిలో కొనసాగకుండా అమెరికా రాజ్యాంగ నిబంధనను రూపొందించారు. అమెరికా కాంగ్రెస్ రాజ్యాంగానికి 22వ సవరణను ఆమోదించింది. తద్వారా 1947 మార్చిలో ఈ మార్పు చోటుచేసుకుంది. 1949 నవంబర్ నాటికి ఇరవైకి మించి రాష్ట్రాలు ఈ సవరణను ధృవీకరించాయి. 1951 ఫిబ్రవరిలో అవసరమైన సంఖ్యలో అంటే 36 రాష్ట్రాలు ధృవీకరించాయి.*

Poor Students Book - Free Cost Education

రాష్ట్రపతి పదవీకాలం ఎంత వుండాలి అన్నది 1957లో రాజకీయ, వ్యక్తిగత అంశంగా వుండినప్పటికీ 1960లో ప్రధానమైన రాజ్యాంగ చర్చకు దారితీసింది. ఆ రెండు సందర్భాలలో రాష్ట్రపతి పీఠం మీద వున్నది రాజేంద్ర ప్రసాదే. ఆయన భారత దేశానికి 1950 జనవరి 24న రాజ్యాంగ నిర్ణయ సభచే ఎన్నుకోబడ్డ మొట్టమొదటి రాష్ట్రపతి. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత 1952లో రాష్ట్రపతి పదవికి మామూలు పద్ధతిలో ఎన్నికయ్యారు. 1957లో నూతన రాష్ట్రపతి ఎన్నికల సమయం ఆసన్నమైనప్పుడు ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు అనుకూలంగా ఆయన పదవినుంచి వైదొలుగుతారని నెహ్రూ ఆశించారు. కానీ రాజేంద్ర ప్రసాద్ అందుకు అంగీకరించకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చిన్నపాటి సంక్షోభం ఏర్పడింది.[63] 1960 వేసవి నాటికి రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి పదవిలో మూడో సారి కూడా కొనసాగాలా అని బహిరంగంగా ప్రశ్నించడం మొదలుపెట్టారు. 1961 ప్రారంభంలో ఆయన ఆ పదవిలో మూడోసారి కొనసాగడం పట్ల ప్రజలనుంచి వ్యతిరేకత ఎదురైనట్టు కనిపిస్తోంది. రాష్ట్రపతి పదవిని రెండు టర్ములకే పరిమితం చేయాలంటూ ఒక రాజ్యసభ సభ్యుడు రాజ్యాంగ సవరణను ప్రతిపాదించడంతో ఈ అంశం విస్తృతస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.[64] ఆ తర్వాత కొద్ది నెలలకే రాజేంద్ర ప్రసాద్ తాను రాష్ట్రపతి పదవి రేసులో లేనని స్వయంగా ప్రకటించడంతో వేడెక్కిన వాతావరణం తిరిగి చల్లబడింది. ఆ తరువాత డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ భారతదేశానికి రెండో రాష్ట్రపతిగా ఎన్నికయ్యారు.

ఇప్పుడు వెనక్కి వెళ్లి చూస్తే అదంతా ఓ టీకప్పులో తుఫానులా అనిపిస్తుంది కానీ ఆనాడు మాత్రం అట్లా ఏమీ లేదు. నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్‌ల మధ్య పరస్పరం పొసగని అభిప్రాయభేదాలకంటే, ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీలో మితవాదులకూ అతివాదులకూ మధ్య వున్న ఘర్షణకంటే అది తీవ్రమైన సమస్యగా, రాజ్యాంగ సంప్రదాయానికి సంబంధించిన అత్యంత ప్రాధాన్యతాంశంగా వుండింది. రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి అధికారాలను సంప్రదాయ సరిహద్దులకు అతీతంగా విస్తరించేందుకు గతంలో అనేకసార్లు ప్రయత్నించి వున్నందువల్ల ప్రభుత్వం లోపలా బయటా వున్న వ్యక్తులు ఈ సంప్రదాయాన్ని ఎక్కడ మొగ్గలోనే తుంచేస్తారో అని భయపడ్డారు.

1948 ఏప్రిల్‌లో అంటే ముసాయిదా రాజ్యాంగం వెలువడ్డ రెండు నెలల లోపలే రాజేంద్రప్రసాద్ 'ఆ ముసాయిదాలో రాష్ట్రపతి తన మంత్రుల సలహాలను ఆమోదిస్తూ, తదనుగుణంగా నడచుకుంటూ 'ఎన్ని టర్ములపాటు' పదవిలో కొనసాగవచ్చు అనే అంశం తనకు కనిపించలేదు' అంటూ బి.ఎన్.రావుకు ఒక లేఖ రాశారు.[65] ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 285(1)ని దృష్టిలో పెట్టుకుని, రాష్ట్రపతి తన విచక్షణ

---

*63. చూ. బ్రెచర్, 'నెహ్రూ', పే. 507.*

*64. ది టైమ్స్, 24 ఏప్రిల్ 1961. ఈ సవరణను కమ్యూనిస్టు పార్టీ ఎంపి భూపేష్ గుప్తా ప్రవేశపెట్టారు.*

*65. 1948 ఏప్రిల్ 9 నాటి లేఖలో; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, రాండమ్ లెటర్స్ ఫైల్.*

Poor Students Book - Free Cost Education

మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను నియమిస్తాడని తనకు తాను అర్థం చెప్పుకుని ఆయన 'రాష్ట్రపతి తన మంత్రి వర్గ సలహాను ఏ కేసులోనైనా పాటించకుండా వుండవచ్చా లేక ప్రతి కేసులోనూ పాటించాలా' అని బి.ఎన్.రావును అడిగారు.[66] ఈవిధంగా అధికరణం 285(1)కు రాజేంద్ర ప్రసాద్ పొరపాటుగా చెప్పుకున్న అర్థం ఉద్దేశపూర్వకమో కాదో కానీ ఈ అంశం గురించి రాజ్యాంగ నిర్ణయ సభలో జరిగిన చర్చమీద కూడా ఆయన అంత శ్రద్ధ పెట్టినట్టు లేదు.[67] రాజ్యాంగ అధినేతగా భారత రాష్ట్రపతి పదవి బ్రిటిష్ రాజు లాంటిదని ప్రసంగాల్లో, నోట్సులో, నివేదికల్లో పదే పదే స్పష్టం చేయబడ్డ సంగతిని ఆయన మరచిపోయినట్టున్నారు. అదేవిధంగా కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియామకాన్ని పురస్కరించుకుని ఎ.కె.అయ్యర్ ఈ అంశాన్ని ప్రత్యేకంగా పునరుద్ఘాటించడాన్ని కూడా ఆయన మరచిపోయినట్టున్నారు.[68] కాగా రాజేంద్ర ప్రసాద్ ఉత్తరానికి బి.ఎన్.రావు రాసిన సమాధానం అందుబాటులో లేదు కానీ ఆయన ఈ తప్పును రాజేంద్ర ప్రసాద్‌కు ఎత్తిచూపే వుంటారని భావించవచ్చు.

ఆగస్ట్ 8న రాజేంద్రప్రసాద్ బి.ఎన్.రావుకు మరో లేఖ రాశారు. అందులో ఆయన శాసన సభ పంపిన ఒక బిల్లును గరవర్నర్ తన విచక్షణ ప్రకారం నిలిపివేయవచ్చా; ఒకవేళ గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతికి నివేదిస్తే– రాష్ట్రపతి దానిని తన విచక్షణ ప్రకారం ఆమోదించడమో, తిరస్కరించడమో చేయవచ్చా అని అడిగారు. న్యూఢిల్లీలోని మంత్రి వర్గం ప్రావిన్సులలోని మంత్రివర్గం లాంటిదే (అంటే రెండు చోట్లా కాంగ్రెస్ మంత్రివర్గాలే) కదా అలాంటప్పుడు ఈ నిబంధనకు అర్థంలేదని ఆయన ఉద్దేశం.[69] నిజానికి రాజేంద్ర ప్రసాద్ ప్రశ్నలకు ముసాయిదా రాజ్యాంగంలోనే సమాధానాలున్నాయి.[70] ఇందుకు సంబంధించిన అధికరణాలు 175, 176, 143(1). గవర్నర్‌కు కేవలం ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 143(1)లో విస్పష్టంగా పేర్కొన్న అంశాలలో మాత్రమే

---

*66. పైదానిలోనే.*

*67. ఈ అధికరణం చదవడానికి అంత సులుగా, స్పష్టంగా లేదు. ఆ సమయంలో రాష్ట్రపతికీ, గవర్నర్లకూ సంబంధించిన అధికారాల మధ్య వుండిన అనేక వ్యత్యాసాలు అందులో మిళితమై వున్నాయి. ఆ అధికరణంలోని క్లాజు (1) ఇలా పేర్కొంది: 'కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌ను, ఇతర సభ్యులను రాష్ట్రపతి నియమిస్తారు; రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్, ఇతర సభ్యుల నియామకాలను రాష్ట్ర గవర్నర్ తన విచక్షణ మేరకు చేస్తారు.' రాష్ట్రపతికి సంబంధించి ఇదేమీ విచక్షణాధికారం కాదన్న విషయం ఈ అధికరణాన్ని మళ్లీ మళ్లీ చదివితే తప్ప అర్థంకాదు.*

*68. యుసిసి నివేదిక, క్లాజు 21 పబ్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యులనూ, చైర్మన్‌నూ రాష్ట్రపతి తన మంత్రుల సలహామేరకు నియమిస్తారని పేర్కొంది. రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.58. ఈ భాగాన్ని స్పష్టంగా వివరించాల్సిన అవసరం వుందన్న ఒక సూచనకు సమాధానం చెబుతూ ఎ.కె.అయ్యర్ 'రాష్ట్రపతి అన్న ప్రస్తావన ఎక్కడ వచ్చినా రాష్ట్రపతి తన మంత్రివర్గాన్ని సంప్రదించి అనే అర్థం కాబట్టి ఆ అవసరం లేదని' చెప్పారు. సిఎడి IV, 12, 909.*

*69. 1948 ఆగస్ట్ 8 నాటి లేఖ; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, రాండమ్ లెటర్స్ ఫైల్.*

*70. దురదృష్టవశాత్తూ ఈ లేఖకు కూడా బి.ఎన్.రావు సమాధానం దొరకడంలేదు.*

Poor Students Book - Free Cost Education

విచక్షణాధికారాలు వున్నాయి. బిల్లులకు ఆమోదం తెలుపడం, తిరస్కరించడం లేదా వాటిని రాష్ట్రపతికి నివేదించడం విషయంలో గవర్నర్‌కు విచక్షణాధికారం లేదు. కాకపోతే కొన్ని పరిస్థితుల్లో గవర్నర్ తన సిఫారసులతో బిల్లును శాసన సభకు తిప్పిపంపవచ్చు; శాసన సభ గనక ఆబిల్లును తిరిగి ఆమోదించి పంపిస్తే గవర్నర్ తప్పనిసరిగా ఆమోదించాల్సి వుంటుంది. (అధికరణం 175). గవర్నర్ తనకు నివేదించిన బిల్లు విషయంలో రాష్ట్రపతి ఆమోదించడం, ఆమోదాన్ని నిరాకరించడం లేదా ప్రొవిన్షియల్ శాసన సభకు తిప్పి పంపడం చేయవచ్చు. ఇక్కడ విచక్షణాధికారం గురించిన ప్రస్తావన ఏమీ చేయలేదు (అధికరణం 176). అందువల్ల ఈ కేసులో కూడా రాష్ట్రపతి తన మంత్రుల సలహామేరకే వ్యవహరించాల్సి వుంటుందన్నది సుస్పష్టం. కేంద్ర మంత్రివర్గమూ, రాష్ట్రాల మంత్రివర్గాలూ ఒకే పార్టీకి చెందినప్పుడు ఈ నిబంధనలకుండే విలువ తగ్గిపోతుందన్న రాజేంద్ర ప్రసాద్ ఆలోచన సందేహాస్పదమైనదే. భారతీయ అనుభవం కనీసం 1946 నుంచి చూసినా కేంద్ర ప్రభుత్వానికీ ప్రొవిన్షియల్ మంత్రివర్గాలకీ మధ్య ఏర్పడ్డ వివాదాల్లో తమ ఇరుపక్షాలదీ కాంగ్రెస్ పార్టీయే అన్న అంశాన్ని మించి అవి తమ తమ ప్రత్యేక ప్రయోజనాలనే ఎక్కువగా పట్టించుకున్నాయి.

రాష్ట్రపతి అధికారం పట్ల రాజేంద్ర ప్రసాద్‌కు వున్న ఆసక్తి కచ్చితంగా సిద్ధాంతపరమైన దానికంటే అతీతమైనది. భారత దేశానికి మొదటి రాష్ట్రపతి ఎవరు కాబోతున్నారు అనే ఊహాగానాలు లేకపోతే ఇది అసాధారణ విషయం అయ్యేది. తొలి రాష్ట్రపతిని ఎన్నుకోవడం 1947 సెప్టెంబర్ అక్టోబర్ ప్రాంతంలోపల జరుగుతుందని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు మొదట అనుకున్నారు. అప్పటికి రాజ్యాంగ రచన పూర్తవుతుందని వాళ్లు భావించారు.[71] కేంద్ర రాజ్యాంగ కమిటీ 1947 జులై మొదటి వారంలో రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించిన నివేదికలో రాజ్యాంగ నిర్ణయ సభ తాత్కాలికంగా ఎన్నుకునే రాష్ట్రపతికి సంబంధించిన సంధికాల నిబంధనలు పొందుపరచడం జరిగింది. అప్పటినుంచీ రాజేంద్ర ప్రసాద్‌తో సహా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో రాష్ట్రపతి అభ్యర్థి ఎవరు అన్న ఆలోచన మొదలైంది. ఒకవేళ అప్పుడు సీనియారిటీ రీత్యా, ప్రజాదరణల రీత్యా రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి అభ్యర్థి కాకపోయివుంటే ఎ.కె.అయ్యర్ 1948 జనవరిలో ముసాయిదా కమిటీకి సమర్పించిన నివేదిక ద్వారానైనా ఆయనను రాష్ట్రపతి అభ్యర్థిగా పరిగణించి వుండేవారు. సంధికాల ప్రభుత్వం ఒకటి తప్పకుండా వుండాలనీ, దానిని ఏర్పరిచే పద్ధతుల గురించి ఆలోచించాలనీ అయ్యర్ సూచించారు. రాజ్యాంగం ద్వారా ప్రభుత్వం ఏర్పడేంత వరకూ రాజ్యాంగ నిర్ణయ సభ అధ్యక్షుడితో, అప్పటికి విధులను నిర్వర్తిస్తున్న మంత్రులతో ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని

*71. రాజ్యాంగ నిర్ణయ సభ 1947 జులై సమావేశంలో రాజేంద్ర ప్రసాద్, కె.ఎం.మున్షీ ఇరువురూ రాజ్యాంగం అక్టోబర్ కల్లా పూర్తవుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సభ షెడ్యూల్‌ను కూడా మొదట ఆ తేదీని దృష్టిలో పెట్టుకునే తయారుచేశారు. చూ.సిఎడి IV, 1, 541, 546.*

Poor Students Book - Free Cost Education

ఏర్పాటు చేయాలని ఆయన సిఫారసు చేశారు.[72] ఆ తర్వాత మూడు నెలల లోపే రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతి అధికార పరిధి గురించి అడుగుతూ బి.ఎన్.రావుకు తొలి లేఖ రాశారు. అందుకు ప్రేరేపించిన కారణాలలో అయ్యర్ సమర్పించిన నివేదిక కూడా ఒకటి కావచ్చు. అయితే, రాష్ట్రపతి అధికార పరిధి పట్ల రాజేంద్ర ప్రసాద్‌కున్న ఆసక్తికి వ్యక్తిగత అధికారాన్ని పెంచుకోవాలన్న ఆకాంక్ష కారణమని భావించడానికి వీలులేదు. తనే రాష్ట్రపతిని అవుతాననీ, రాష్ట్రపతికి ఎక్కువ అధికారాలు వుండాలనీ ఆయన అనుకోవచ్చు కానీ, మనం మునుముందు చూడబోయే ఆ తరువాతి ఆధారాలను బట్టి ఆయన తన వ్యక్తిగత అధికారం కంటే దేశ సంక్షేమం గురించే ఎక్కువ తపించారన్న సంగతి బోధపడుతుంది.

రాజేంద్ర ప్రసాద్ ఆశయంలో నిజాయితీ వున్నప్పటికీ బి.ఎన్.రావుకు ఆయన రాసిన లేఖ మూలంగానే ముసాయిదా కమిటీ 1948 వేసవిలో రాష్ట్రపతి అధికారాలను కుదిస్తూ రాజ్యాంగంలో ఒక ఆదేశ పత్రాన్ని చేర్చాలని సిఫారసు చేసివుంటుంది. ఆ ఆదేశ పత్రం ఇతర అంశాలతో పాటు రాష్ట్రపతి పార్లమెంటులో స్థిరమైన మెజారిటీని నిర్దేశించగల స్థితిలో వున్న వ్యక్తిని ప్రధానమంత్రిగా ఎంచుకోవాలనీ, (గతంలో ఈ నిబంధనను కేంద్ర రాజ్యాంగ కమిటీ తొలుత ఆమోదించి తరువాత తిరస్కరించింది) అదేవిధంగా కేంద్ర కార్యనిర్వహణ అధికార పరిధిలోని విషయాలన్నింటిలో తన మంత్రుల సలహాల మేరకు నడచుకోవాలనీ సూచించింది. రాజ్యాధినేత తన రాజ్యాంగ అధికారాన్ని ఉల్లంఘిస్తాడన్న భయం అనేకమంది సభ్యుల్లో వుంది. అయితే, వాళ్ల భయాలకు రాజేంద్ర ప్రసాద్ ఆలోచనలకంటే, వలసవాద అనుభవమే ఎక్కువ కారణం. రాష్ట్రపతి కేవలం తన మంత్రుల సలహాల మేరకే నడచుకోవాలన్న అంశాన్ని రాజ్యాంగంలో పదేపదే స్పష్టం చేయాలని సభ్యులు కోరుకున్నారు. అంబేద్కర్ ఆదేశ పత్రం వారిలో కొంతమేరకు విశ్వాసం కలిగించిందన్నది నిజం. ఉదాహరణకు ఒక సభ్యుడు 'ఆదేశ పత్రం ప్రకారం రాష్ట్రపతి పార్లమెంటులో మెజారిటీ పార్టీ నాయకుడినే ప్రధానమంత్రి గా ఎంపిక చేసుకోవలసి వుండటం తనకు సంతోషం కలిగిస్తోందని ఎందుకంటే గతంలో 1935 చట్టం ప్రకారం గవర్నర్లు ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులను తమ ఇష్టానుసారంగా నియమించడం భారతీయులకు గుర్తుండేవుంటుందని' అన్నారు.[73]

ఈ విషయంలో ముసాయిదా కమిటీ, నాయకులూ, రాజ్యాంగ నిర్ణయ సభలోని అన్ని స్థాయిల సభ్యులు అందరూ ఒక్కతాటిమీదకు వచ్చినట్టు అనిపిస్తుంది. అంబేద్కర్ ప్రతిపాదించిన క్లాజు 62(5)ఎ ను రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించడాన్ని మనం

---

*72. సంధికాల నిబంధనలపై అయ్యర్ నివేదిక, 23 జనవరి 1948; అయ్యర్ పత్రాలు.*

*73. సిఎడి VII, 30, 1181; ఆర్.కె.సిధ్వా. 'మెజారిటీ మద్దతులేని ప్రధాన మంత్రులను ఎన్నుకుని గవర్నర్లు నానా గందరగోళాన్ని, నరకాన్ని సృష్టించారు' అన్నారు సిధ్వా. ఇందులోని విచిత్రం ఏమిటంటే ఏ నిబంధననైతే సిధ్వా మెచ్చుకుంటున్నారో అది 1935 చట్టం కింద దాదాపు నేరుగా గవర్నర్లకు ఉద్దేశించిందే. బ్రిటిష్ గవర్నర్లకున్న విచక్షణాధికారాలు వారి వారసులైన భారతీయ గవర్నర్లకు నిరాకరించడమే దీనిలోని ప్రధానమైన తేడా.*

Poor Students Book - Free Cost Education

ఇంతకు ముందే చూశాం. తద్వారా ఆ క్లాజు సూచించిన ఆదేశ పత్రానికి సభ తన అంగీకారాన్ని కచ్చితంగా తెలిపినట్టయింది. కానీ, పదినెలల అనంతరం రాజ్యాంగ నిర్ణయ సభ తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. రాష్ట్రపతినీ, గవర్నర్లనూ నిర్దేశించే ఆదేశ పత్రాన్ని రాజ్యాంగం నుంచి తొలగించింది. మంత్రి వర్గాలు శాసన సభలకు సమిష్టిగా బాధ్యత వహించడం వంటి కొన్ని అంశాలు మినహా ఇతర లిఖిత సంప్రదాయాలను వేటినీ రాజ్యాంగంలో చేర్చలేదు. ఎందుకని? రాజ్యాంగ నిర్ణయ సభ ఇంత వివరంగా కారణాలను ఎప్పుడూ చెప్పలేదు. తన సొంత కమిటీయే ప్రవేశపెట్టిన ఆదేశ పత్రాన్ని రాజ్యాంగం నుంచి తొలగించడాన్ని సమర్థించక తప్పని నిస్సహాయ స్థితిలో అంబేడ్కర్ వుండిపోయారు. రాజ్యాంగ నిర్ణయ సభ ఆలోచనల్లో వచ్చిన ఈ మార్పును అంబేడ్కర్ ఉపన్యాసాల ద్వారా గ్రహించవచ్చు.

1948 డిసెంబర్‌లో అంబేడ్కర్ రాష్ట్రపతికి సంబంధించిన ఆదేశ పత్రాన్ని ప్రతిపాదిస్తూ మాట్లాడిన మాటల సారాంశం దానికి నైతిక శక్తి వుందని. అది ఒక ప్రవర్తనా నియమావళిని, ఒక విధానాన్ని నెలకొల్పింది. ప్రొవిన్షియల్ శాసన సభ లేదా కేంద్ర పార్లమెంటు ఆదేశ పత్రాన్ని ఉటంకిస్తూ తమ మంత్రుల సలహాలను పాటించమని లేదంటే రాజ్యాంగాన్ని ఉల్లంఘించినందుకు అభిశంసనను ఎదుర్కోవాల్సి వస్తుందని గవర్నర్‌పై లేదా రాష్ట్రపతిపై ఒత్తిడి తేవచ్చని అంబేడ్కర్ అన్నారు.[74] కచ్చితంగా చెప్పాలంటే ఆదేశ పత్రంలోని నిబంధనలు అమలుచేసేందుకు, న్యాయసమీక్షకు వీలుకానివి అని ఆయనే ఒప్పుకున్నారు. తన మంత్రుల సలహాలను పాటించారా లేదా అని రాష్ట్రపతిని ప్రశ్నించేందుకు అనుమతించడం ద్వారా వాటిని న్యాయ సమీక్షకు వీలైనవిగా మార్చాలన్న

---

*74. 1935 చట్టం కింద వున్న స్థితికీ ఇప్పటి స్థితికీ మధ్య ఏమైనా తేడా వుందంటే అది ఈ విషయంలోనే. రాచరిక భారతదేశంలో గవర్నర్ జనరల్, గవర్నర్లకు సంబంధించిన ఆదేశ పత్రం న్యాయసమీక్షకు వీలైనవి కాకపోయినా అమలుచేయతగ్గవి. గవర్నర్ కంటే పై మెట్టులో వున్న గవర్నర్ జనరల్ తన ఆదేశాలను గవర్నర్ పాటించేలా చూసేవాడు. పాటించకపోతే పదవిలోంచి తొలగించే అధికారం అతనికి వుండేది. కాగా వీరిరువురి కంటే పై మెట్టుపై సెక్రటరీ ఆఫ్ స్టేట్, లండన్ పార్లమెంట్ వుండేవి. చూ. 1935 చట్టంలోని సెక్షన్స్ 13, 14, 53, 54. రాజ్యాంగ నిర్ణయ సభ కావాలనుకుంటే గవర్నర్లకు ఆ ఆదేశ పత్రంను రాజ్యాంగంలో పొందుపరిచివుండేది. ఒకసారి రాష్ట్రపతి గవర్నర్లను నియమించారంటే (రాష్ట్రపతికి గవర్నర్లను నియమించే అధికారం వున్నప్పుడు వారిని పదవిలోంచి తొలగించే అధికారం కూడా వున్నట్టే) వారిపై నిర్దేశాల ప్రకారం నడుచుకుంటున్నారో లేదో పర్యవేక్షించే పైఅధికారి కూడా వున్నట్టే. అయితే గవర్నర్ల హోదా రాష్ట్రపతికి నకలు లాంటిదే కాబట్టి వారిని ప్రత్యేక ఆదేశ పత్రం పరిధిలోకి తీసుకురావద్దని సభ భావించింది. గవర్నర్ల ఇన్‌స్ట్రక్షన్స్‌ని ఉపసంహరణను సమర్థిస్తూ టి.టి.కృష్ణమాచారి 'ముందు ఏదైతే 'అవసరం' అని భావించబడిందో ఇప్పుడు 'దానిని పూర్తిగా సంప్రదాయానికి వదిలివేయడం జరుగుతోంది' అన్నారు. సిఏడి X, 4, 114; తేది 11 అక్టోబర్ 1949 నాడు). 'గవర్నర్ల పనితీరును సమీక్షించే అధికారి పైన లేనప్పుడు ఈ ఆదేశ పత్రం అనవసరం' అని అంబేడ్కర్ సభకు చెప్పారు. (సిఏడి X, 7, 269), ఈ ప్రకటన పూర్తిగా నిజం కాకపోవచ్చు.*

Poor Students Book - Free Cost Education

నజీరుద్దీన్ అహ్మద్ సలహాను అంబేద్కర్ తిరస్కరించారు. ఎందుకంటే ఇది పార్లమెంటరీ, కార్యనిర్వహణ వర్గ వ్యవహారాల్లో కోర్టులు జోక్యం చేసుకునేందుకు వీలుకల్పిస్తాయని అన్నారు.[75] దానివల్ల అదుపులూ అన్వయాల విధానం (చెక్స్ అండ్ బాలెన్సెస్ సిస్టం) గందరగోళమవుతుంది.

1949 అక్టోబర్‌లో క్లాజు 62(5)ఏ, షెడ్యూల్ 3 లను రాజ్యాంగంలోంచి తొలగింపును ప్రతిపాదిస్తూ సభనుద్దేశించి అంబేద్కర్ ప్రభుత్వ కార్యనిర్వహణ వర్గం, శాసనసభ, న్యాయశాఖ సభ్యులందరికీ తమ కర్తవ్యాలు, పరిమితులు, విధులూ తెలుసని అన్నారు. రాజ్యాంగంలో ఎలాంటి తప్పనిసరి ఆదేశాలు లేకపోయినా కార్యనిర్వహణ వర్గం శాసన సభ ఆదేశాలకు కట్టుబడి వుటుందని చెప్పారు.[76] ఆక్రమంలోనే ఈ కింది చర్చ సాగింది:

శ్రీ హెచ్.వి.కామత్ : ఏదైనా ఒక ప్రత్యేక కేసులో రాష్ట్రపతి తన మంత్రుల మాట వినకపోతే ఆయన రాజ్యాంగాన్ని ఉల్లంఘించినట్టు భావించవచ్చా? అందుకు ఆయన అభిశంసనకు అర్హుడవుతాడా?

డా.బి.ఆర్.అంబేద్కర్ : అర్హుడే. ఇందులో ఎలాంటి అనుమానానికీ ఆస్కారం లేదు.[77]

పైదానిని బట్టి అంబేద్కరూ, ముసాయిదా కమిటీ సభ్యులూ బహుశ నెహ్రూ లేదా వల్లభ్ భాయ్ పటేల్ ఒత్తిడి మూలంగానే న్యాయ సమీక్షకు వీలులేని ఆదేశ పత్రానికి సంబంధించిన అలిఖిత నిబంధనలూ– మంత్రివర్గ ప్రభుత్వ అప్రకటిత సంప్రదాయాలూ రెండింటికీ సమాన విలువ వుంటుందని భావించివుంటారు అనిపిస్తుంది. ఆ రెండూ కూడా న్యాయపరంగా అమలు చేయడానికి వీలులేనివి. కానీ అవి రెండూ శాసన సభ కార్యనిర్వహణ వర్గాన్ని నియంత్రించే యంత్రాంగాన్ని కల్పించాయి. కాగా ఆ రెండింటిలో సంప్రదాయాలు కార్యనిర్వహణ అధికారాన్ని పరిమితం చేసేందుకు అనుకూలమైనవి, సులువైనవి.

అంబేద్కర్ కామత్‌కు ఇచ్చిన విస్పష్ట సమాధానంతో చాలా భయాలు పోయినప్పటికీ లిఖిత సంప్రదాయాలను రాజ్యాంగం నుంచి తొలగించడం పట్ల రాజ్యాంగ నిర్ణయ సభలోని కొందరు సభ్యులు సంతోషంగా లేరు. ఇంకా వారిలో మిగిలిన అనుమానాలను నివృత్తి చేసేందుకు అయ్యర్ ప్రయత్నించారు. అసంపూర్ణమైన సంప్రదాయాల జాబితాను గనక రాజ్యాంగంలో పొందుపరిస్తే కార్యనిర్వహణ వర్గం తమకు ఆవిధంగా నిర్దిష్టంగా నిరాకరించని అధికారాలన్నీ తమకు వర్తిస్తాయని భావించవచ్చునీ, తత్ఫలితంగా కార్యనిర్వహణ వర్గానికీ శాసన సభకూ మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం వుందనీ ఆయన

---

*75. సిఎడి VII, 30, 1189.*

*76. సిఎడి X, 7, 269–14 అక్టోబర్ 1949.*

*77. పై దానిలోనే.*

Poor Students Book - Free Cost Education

సభను హెచ్చరించారు. రాష్ట్రపతి గనక తన మంత్రుల సలహాలను లక్ష్యపెట్టకపోతే అది రాజ్యాంగ ఉల్లంఘన కిందకు వస్తుందనీ, అప్పుడు రాష్ట్రపతిని అభిశంసించవచ్చనీ అంబేద్కర్ చెప్పిన మాటల్ని ఆయన సమర్థించారు.[78]

రాజ్యాంగం నుంచి ఆదేశ పత్రాన్ని తొలగించడంతో భారత పార్లమెంటరీ ప్రభుత్వ రక్షణ బాధ్యతను సంప్రదాయానికీ, పార్లమెంటు నిఘాకీ, చివరకు 'వాస్తవిక దేశ రాజకీయ సార్వభౌమత్వానికీ... అంటే మెజారిటీ ఓటర్లకు లేదా భారత జాతికీ వదిలివేసినట్టయింది.'[79]

## 1950 నుండి కార్యనిర్వహణాధికారులు

భారతదేశం అటు కేంద్రంలోనూ ఇటు రాష్ట్రాల్లోనూ పార్లమెంటరీ కార్యనిర్వహణాధికార్లతో ఇప్పటికి (ఈ పుస్తకం రాసేనాటికి) పదేళ్ల అనుభవాన్ని పొందింది. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఎలా ఊహించారో కార్యనిర్వహణ వర్గం అలాగే పనిచేసిందని ఎవరైనా భావిస్తారు. రాజ్యాంగంలోని లిఖిత, అలిఖిత నిబంధనలను రెండింటినీ కచ్చితంగా పాటించడం జరిగింది. మంత్రివర్గ ప్రభుత్వం భారతదేశానికి సుస్థిరమైన, పటిష్టమైన ప్రభుత్వాన్ని అందించిందన్నది వాస్తవం. ఎవరైనా ఈ ఘనతకు కారణం దాదాపు ఎదురులేని కాంగ్రెస్ పార్టీదే అని భావిస్తే... కాంగ్రెస్ మంత్రులు తమ అధికారాన్ని విస్తరించుకునేందుకు రాష్ట్రాల్లో గానీ, న్యూఢిల్లీలో గానీ రాజ్యాంగ ప్రభుత్వాన్ని పణంగా పెట్టి ఎప్పుడూ ప్రయత్నించలేదన్న వాస్తవాన్ని కూడా వారు అంగీకరించాల్సి వుంటుంది. ఇదంతా ఒక లోపరహితమైన, అందమైన బొమ్మను చిత్రించేందుకో లేక మానవ ఔన్నత్యాన్ని చాటిచెప్పేందుకో చేస్తున్న ప్రయత్నం కాదు. కానీ మంత్రి వర్గ ప్రభుత్వం సరిగా అర్థం చేసుకుంది కాబట్టే... ఈ వ్యవస్థను సక్రమంగా పనిచేయించాలన్న సంకల్పం తనకి వుంది కాబట్టే ఇది సాధ్యమయిందని చెప్పక తప్పదు.

రాష్ట్రాలలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పరిరక్షించాలంటే శాసన సభాపరమైన నిఘా అవసరమై వుండవచ్చు; కేంద్రంలో పార్లమెంటరీ ప్రభుత్వ రాజ్యాంగ పరమైన స్వరూపాన్ని కాపాడుకునేందుకు మాత్రం అలాంటి నిఘా తప్పనిసరిగా అవసరమయింది. ఇది అనుభవం వల్ల తేలిన అంశం. భారతదేశ నేలపై బ్రిటన్ తరహా బాధ్యతాయుతమైన ప్రభుత్వం పరిఢవిల్లదన్న కొంతమంది భారతీయ పరిశీలకుల భయాలు, భారత రాజ్యాంగంలో కార్యనిర్వహణ వర్గానికి ఉద్దేశించిన నిబంధనలను చూసి చేసిన వ్యాఖ్యలు ఇప్పటివరకూ అర్థరహితమైనవిగానే వున్నాయి.[80] ఒక విశిష్ట విదేశీ అధికారి ప్రొఫెసర్ అలన్ గ్లెడ్‌హిల్ 'రాజ్యాంగం తనకు కల్పించిన అధికారాలను ఉపయోగించుకుని భారత

---

*78. సిఎడి X, 7, 269–14 అక్టోబర్ 1949.*

*79. డైసీ, లా ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్, ఆన్ ది ఎయిమ్ ఆఫ్ కన్వెన్షన్స్; పే. 429.*

*80. ఉదాహరణగా ఇలాంటి కొన్ని భయాలకోసం చూ. 1950–52 ప్రాంతంలో ఇండియన్ జర్నల్ ఆఫ్ పొలిటికల్ సైన్స్‌లో ప్రచురించబడ్డ వ్యాసాలు. వాల్యూమ్ XI, 4, XII, 1,3 XIII,3,4.*

Poor Students Book - Free Cost Education

రాష్ట్రపతి ఎప్పుడైనా ఒక నియంతగా అవతరించవచ్చు' అంటూ చేసిన వ్యాఖ్య కూడా నిజం కాలేదు. ఆయన ఆవిధంగా ఊహించడానికి కారణం వుంది: తన అధికారాలను విస్తరించుకునేటప్పుడు ఒక రాష్ట్రపతి తనపై పార్లమెంటు అభిశంసన తీర్మానం పెట్టబోతోందని తెలుసుకుంటాడు. అప్పుడు నియమం ప్రకారం అభిశంసన నోటీసు ఇవ్వడానికీ – పార్లమెంటులో ప్రవేశపెట్టడానికీ మధ్య వుండే రెండు వారాల నిర్ణీత గడువు లోపల రాష్ట్రపతే పార్లమెంటును రద్దుచేయవచ్చు. ఒకవేళ కొత్త పార్లమెంటు ఎన్నుకోబడ్డా ఆరునెలల వరకూ దానిని రాష్ట్రపతి ఆహ్వానించకుండా వుండవచ్చు' అంటారు ప్రొఫెసర్. ఈలోగా రాష్ట్రపతి తన మంత్రులను డిస్మిస్ చేసి తనకు అనుకూలురైనవాళ్లని నియమించుకోవచ్చు. ఆ కాలంలో ఆర్డినెన్సుల ద్వారా తనే దేశాన్ని పరిపాలించవచ్చు. ఎమర్జెన్సీ ప్రకటనకు అది సులువుగా వీలుకల్పిస్తుంది. ఆవిధంగా రాష్ట్రపతి క్రమక్రమంగా దేశాన్ని పూర్తిగా తన అధీనంలోకి తెచ్చుకోగలుగుతారు.[81]

రాజ్యాంగపరంగా మొత్తం అధికారాన్ని ఎలా చేజిక్కించుకోవచ్చో ప్రొఫెసర్ గ్లెడ్‌హిల్ ఎత్తి చూపారు. కానీ, భారతదేశంలో అమలులో వున్న రాజ్యాంగపరమైన సంప్రదాయాల రీత్యా ఇది అసంభవం. ఎందుకంటే, అసలు తన ప్రధాన మంత్రి సలహా లేకుండా రాష్ట్రపతి పార్లమెంటును రద్దు చేయలేడు. అలాగే తను ఊహాజనితంగా తీసుకునే చర్యలన్నింటినీ రాజ్యాంగబద్ధమైనవని నిరూపించుకోనూలేడు. కాకపోతే, భారతదేశంలో రాష్ట్రపతిగానీ, ప్రధాన మంత్రిగానీ సాయుధ బలగాల అండతో అధికారాన్ని చేజిక్కించుకోవడం సాధ్యమైతే అవవచ్చు. కానీ అది ఒక విప్లవం. సర్ ఐవర్ జెన్నింగ్స్ చెప్పినట్టు 'రాజ్యాంగాలు విప్లవాల గురించి ఊహాగానాలు చేయలేవు.'[82] ఒకవేళ భారతదేశంలో సమాఖ్య కార్యనిర్వహణా వర్గం గనక నిరంకుశంగా మారిందంటే అందుకు బాధ్యతల నిర్వహణలో పార్లమెంటు, రాజకీయ నిర్మాణ లోపాలే కారణంగా భావించాల్సి వుంటుంది. అది తన పతనాన్ని తనే తెచ్చుకున్నట్టు అవుతుంది. అంతే తప్ప అది రాజ్యాంగ పరంగా మోసగించాలన్న రాజ్యాంగ ఉద్దేశం మాత్రం కాదు.

అయినప్పటికీ రాజేంద్రప్రసాద్ అనేక సందర్భాలలో రాజ్యాంగం ఇచ్చిన అధికారాలకంటే ఎక్కువ అధికారాలను తన కార్యాలయానికి ఆపాదించుకున్నారు. సంప్రదయాల హద్దులను చెరిపేసేందుకూ, తన ప్రధాన మంత్రి సలహాలమేరకే నడచుకోవాలన్న నిబంధనలను ఉల్లంఘించేందుకూ ఆయన చేసిన తొలి ప్రయత్నాన్నే గనక అడ్డుకోకపోయి వుంటే భారతదేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం రెండేళ్లలోనే అంతరించిపోయేది. 1951 సెప్టెంబర్ 18 నాడు రాజేంద్ర ప్రసాద్ నెహ్రూకు ఒక నోటు పంపారు. అందులో ఆయన బిల్లులకు ఆమోదం తెలియజేసేటప్పుడు, పార్లమెంటుకు సందేశాలు పంపేటప్పుడు, పున:పరిశీలించమని బిల్లులను తిప్పిపంపేటప్పుడు

*81. గ్లెడ్‌హిల్, ది రిపబ్లిక్ ఆఫ్ ఇండియా, పే.108.*

*82. జెన్నింగ్స్, కాబినెట్ గవర్నమెంట్, పే.297.*

Poor Students Book - Free Cost Education

మంత్రిమండలితో నిమిత్తం లేకుండా తన సొంత నిర్ణయం ప్రకారం, స్వతంత్రంగా వ్యవహరించదలచుకున్నట్టు తెలియజేశారు.[83] ఇది నిజంగా మంత్రివర్గ ప్రభుత్వ సంప్రదాయాలపై చేసిన ఘోరమైన దాడి. దీనివెనక తాత్కాలిక పార్లమెంటు అప్పుడే ప్రవేశ పెట్టిన హిందూ కోడ్ బిల్లు ప్రమేయం వుండివుంటుందనడంలో సందేహం లేదు. ఆ బిల్లు హిందూ పర్సనల్ లాను చాలావరకు చెల్లకుండా చేస్తుంది. హిందూ సంప్రదాయవాది అయిన రాజేంద్రప్రసాద్‌కు అది ఏమాత్రం రుచించలేదు. అయితే ఆయన ఆశయాలు పూర్తిగా వ్యక్తిగతమైనవేం కాదు. అంత కీలకమైన చట్టాన్ని చేసే అధికారం తాత్కాలిక పార్లమెంటుకు లేదని ఆయన ఉద్దేశం. ఎందుకంటే పరోక్షంగా ఎన్నికైన సభ్యులకు సాధారణ ఎన్నికలలో ఎన్నికైన వారికున్నట్టు ప్రజామోదం వుండదు.[84] (తాత్కాలిక పార్లమెంటు రాజ్యాంగ నిర్ణయ సభ ద్వారా ఏర్పాటు చేయబడింది. లోకసభకు మొట్టమొదటి సాధారణ ఎన్నికలు 1952లో జరిగాయి).

రాజేంద్ర ప్రసాద్ వాదనలో కొంత నైతికశక్తి వుంది. కానీ ఇక్కడ ఆయన అసలు ఉద్దేశం తన అధికారాన్ని ఉపయోగించుకుని తాత్కాలిక పార్లమెంటు ఆ బిల్లును ఉపసంహరించుకునేట్టు చేయడం- లేదంటే మంత్రి వర్గ సలహాను ధిక్కరించైనా తన వీటో అధికారాన్ని ప్రయోగించడం.[85] తన వ్యక్తిగత ఆలోచనకోసం ఆయన రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడేసేందుకు కూడా సిద్ధంగా వున్నారు. అయితే మరీ ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే తనకు కావాల్సిన అధికారాలను పొందేందుకు ఆయన రాజ్యాంగాన్నే తప్పుగా చదవడం, రాజ్యాంగ నిర్ణయ సభ ఉద్దేశాలకు సరిగా అర్థం చేసుకోకపోవడం. ఉదాహరణకు సంప్రదాయపరమైన పరిమితుల గురించి రాజ్యాంగంలో ఎలాంటి ప్రస్తావనా లేదనేది ఆయన వాదన. అధికరణం 105లో పార్లమెంటు సభ్యుల అధికారాలకు, హక్కులకు, రక్షణలకు ప్రాతిపదిక బ్రిటీష్ విధానం అని పేర్కొన్నారు. అదేవిధంగా రాజ్యాధినేత విధులకు కూడా బ్రిటీష్ పూర్వోదాహరణే ప్రాతిపదిక అయనట్టయితే ఆమేరకు అధికరణం 105 లోలాగా మరో అధికరణాన్ని రాజ్యాంగంలో చేర్చివుండేవారు కదా అని రాశారు. రాజేంద్ర ప్రసాద్ స్వేచ్ఛగా వ్యవహరంచాలన్న తన ఆకాంక్షకు మద్దతుగా ఒక సాంకేతిక అధికరణం- 254 మీద ఆధారపడ్డారు. అందులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల

*83. రాజేంద్ర ప్రసాద్ నెహ్రూకు పంపిన నోటు లోని అసలు పాఠం లభించడం లేదు. కానీ దానికి అయ్యర్, తదితరులు ఇచ్చిన సమాధానాలను బట్టి దానిని ఊహించవచ్చు.*

*84. గతంలో హిందూ కోడ్ బిల్లు రాజ్యాంగ నిర్ణయ సభ (శాసన సభ) ముందున్నప్పుడు రాజేంద్ర ప్రసాద్ ఇదే అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు; చూ. ది హిందూ, 1 మే 1949.*

*85. హిందూ కోడ్ బిల్లును తన కార్యాలయం అడ్డుకోవాలన్న రాజేంద్ర ప్రసాద్ ఉద్దేశం (లేదా ఆకాంక్ష) బయటపడింది. సెప్టెంబర్ 16న ఒక వార్తా పత్రికలో ప్రచురించబడ్డ కథనంలో పార్లమెంటు గనక ఆ బిల్లును పాస్ చేస్తే దానికి అనుమతి ఇవ్వకుండా అడ్డుకునేందుకు రాజేంద్ర ప్రసాద్ ప్రయత్నిస్తారని, ఆయన పార్లమెంటును ఉద్దేశించి ప్రసంగించవచ్చునని రాశారు; ది హిందూ, 18 సెప్టెంబర్ 1950. దీనిపై లోక్‌సభలో సెప్టెంబర్ 17న అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వదిలేశారు.*

Poor Students Book - Free Cost Education

ఉమ్మడి జాబితాలో వున్న అంశానికి సంబంధించిన ఒక రాష్ట్ర చట్టం, రాష్ట్రపతి ఆమోదంకూడా పొంది ఉన్నట్టయితే, అది కేంద్ర ప్రభుత్వం చేసిన చట్టానికి విరుద్ధంగా వున్నప్పటికీ ఆ రాష్ట్రంలో చెల్లుబాటు అవుతుంది అని వుంది.[86]

ప్రధాన మంత్రి నెహ్రూ రాష్ట్రపతి వాదనను వెంటనే మద్రాస్‌లోని ఎ.కె.అయ్యర్‌కూ, అటార్నీ జనరల్ ఎం.సి.సెతెల్వాద్‌కూ వారి అభిప్రాయాలకోసమని పంపించారు. వారి మధ్య రహస్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడిచాయి. అటార్నీ జనరల్ నెహ్రూకు జవాబు రాస్తూ 'అధికరణం 74(1) ప్రకారం రాష్ట్రపతి అన్ని విషయాల్లోనూ మంత్రి మండలి సహాయ సలహాల మేరకే నడచుకోవాల్సి వుంటుందని' రాశారు. ఆ విషయాన్ని నిరూపించేందుకు అనేక రాజ్యాంగపరమైన అధికారాల గురించి పేర్కొన్నారు.[87] సార్వభౌమాధికారం అనేది 'ప్రజల' చేతుల్లో వుంటుందనీ, ఎందుకంటే 'ప్రజలే' పార్లమెంటును ఎన్నుకుంటారనీ, ఆ పార్లమెంటులోంచే మంత్రివర్గం ఏర్పడుతుందనీ, ఆ మంత్రివర్గానికి అధికారాలూ సంక్రమిస్తాయనీ, అంతేతప్ప రాష్ట్రపతికి కాదనీ అయ్యర్ రాజ్యాంగ సభలో చేసిన వాదనను కూడా అటార్నీ జనరల్ తన జవాబులో ప్రస్తావించారు.

నెహ్రూ సందేహాలకు అయ్యర్ రెండు లేఖల్లో బదులుచ్చారు. తన అభిప్రాయాలను వెంటనే తెలియజేయాలన్న హడావిడిలో మొదటి లేఖను క్లుప్తంగా రాశారు. మూడు వారాల తరువాత రెండో లేఖలో మాత్రం అన్ని వివరాలూ పొందుపరిచారు. భారత రాష్ట్రపతి హోదా ఇంగ్లండులో రాజ్యాంగపరమైన రాజుహోదా లాంటిదనేది 'సుస్పష్టం' అని మొదటి లేఖలో చెప్పారు. రాష్ట్రపతికి తన మంత్రుల సలహా లేకుండా స్వతంత్రంగా నిర్వర్తించే విధులంటూ ఏమీ లేవ'ని పేర్కొన్నారు.[88]

అయ్యర్ తన రెండో లేఖను 'రాష్ట్రపతి పంపిన నోటు రాజ్యాంగపరంగా చాలా కీలకమైన అంశాలను లేవనెత్తుతోంది' అంటూ మొదలుపెట్టారు. 'ఒకవేళ అంగీకరిస్తే (అవి) రాజ్యాంగాన్ని ఆమోదించేటప్పుడు ప్రవచించిన మొత్తం రాజ్యాంగ స్వరూపాన్నే చిందరవందర చేస్తాయి... రాష్ట్రపతిని ఒక రకం నియంతలాగా మారుస్తాయి' అని రాశారు. 'రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగంలోని ప్రతి అధికరణాన్ని చదివారనిపిస్తోంది. అయితే వాటిలో 'రాష్ట్రపతి' ప్రస్తావన వచ్చిన ప్రతిచోటా మంత్రిమండలితో నిమిత్తం లేకుండా, వ్యక్తిగత హోదాలో రాష్ట్రపతి అధికారాలను కలిగివుంటారు అన్న అభిప్రాయంతో చదివినట్టున్నారు.' అన్నారు అయ్యర్. అధికరణం 74 'అన్నింటికీ వర్తించేది'. మంత్రుల అభిప్రాయం అడగకుండా, వారి సలహాలను తీసుకోకుండా రాష్ట్రపతి వ్యవహరించడం రాజ్యాంగపరంగా

---

*86. రాజేంద్ర ప్రసాద్ నోట్‌లోని ఈ భాగం 83వ పాదసూచికలో పొందుపరచబడింది.*

*87. అటార్నీ జనరల్ నెహ్రూకు సమర్పించిన నోటు తేది 24 సెప్టెంబర్ 1951; అయ్యర్ పత్రాలు. ఆయన ఇతర అధికారులతో పాటు అన్సన్, డైసీ లు వున్నారు.*

*88. అయ్యర్ నెహ్రూకు రాసిన లేఖ తేది 20 సెప్టెంబర్ 1951; అయ్యర్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

సరైనది కాదు.' అని అందులో వుంది.[89] రాష్ట్రపతి అధికారాలకు సంప్రదాయిక పరిమితులు విధించేందుకు బ్రిటిష్ ఉదాహరణ పనికిరాదన్న తన వాదనకు సమర్థనగా రాజేంద్ర ప్రసాద్ అధికరణం 105ని ప్రస్తావించడంపై అయ్యర్ విరుచుకుపడ్డారు. రాష్ట్రపతికి వుండే హక్కులను ఒకదాని తర్వాత ఒకటి వివరిస్తూ పోవడం కంటే ఆ ఉదాహరణను ఒక్కసారి ప్రస్తావిస్తే సరిపోతుందనే, సులువుగా వుంటుందనే ఉద్దేశంతోనే ఆ అధికరణాన్ని ఆమోదించడం జరిగిందని వివరించారు.

రాజేంద్ర ప్రసాద్ చేసిన మరో వాదనకు సమాధానంగా 'అధికరణం 254 రాష్ట్రపతికి ఎలాంటి ప్రత్యేక అధికారాన్నీ ఇవ్వలేదనీ, ఆయన తన మంత్రివర్గ సలహాకు తప్పనిసరిగా కట్టుబడి వుండాల్సిందేననీ, తనను తాను రాష్ట్రాలకూ కేంద్రానికీ మధ్య తీర్పు చెప్పే 'మధ్యవర్తి'గా భావించుకోకూడదు. రాష్ట్రపతి బిల్లులకు ఆమోదాన్ని తెలియజేయడం లేదా నిలిపివేయడం చేయలేడు. ఎందుకంటే ఆయన మంత్రి మండలికి పైన వుండే సమీక్షాధికారో, అప్పిలేట్ అధికారో కాదు' అని రాశారు అయ్యర్.[90]

ఈ వాదనల ధాటికి రాజేంద్ర ప్రసాద్ వెనక్కి తగ్గారు (ఈలోగా సంప్రదాయవాద ప్రతిఘటన కారణంగా హిందూ కోడ్ బిల్లును పక్కన పెట్టారు). ఆ తరువాత 1960 వరకూ ఆయన రాష్ట్రపతి అధికార పరిమితి గురించి బహిరంగంగా ఎప్పుడూ ప్రస్తావించలేదు. 1960 నవంబర్‌లో ఇండియా లా ఇన్‌స్టిట్యూట్‌లో ప్రసంగిస్తూ అలిఖిత రాజ్యాంగమైన బ్రిటన్ రాజ్యాంగ సంప్రదాయాన్ని అనుసరించి మన లిఖిత రాజ్యాంగంలో నిబంధనలను చేర్చాల్సిన అవసరం భారతీయులకు ఏముంది? అని ప్రశ్నించారు. గతంలో ఎన్నో సార్లు చేసిన వాదననే మళ్లీ చేస్తూ 'రాష్ట్రపతి తన మంత్రుల సలహా మేరకే నడచుకోవాల్సి వుంటుంది అని రాజ్యాంగంలోని ఏ నిబంధనా వివరంగా పేర్కొనలేదు' అన్నారు. తన సందేహానికి మద్దతుగా రాష్ట్రపతి హోదా రాజ్యాంగపరమైన రాజు హోదాతో సమానమన్న అంశాన్ని ప్రస్తావిస్తూ భారతదేశంలో రాష్ట్రపతి ఎన్నుకోబడతాడు, అతను అభిశంసన ద్వారా తొలగించబడవచ్చు (ఇలాంటి వాదనలకు గతంలో అనేకసార్లు సమాధానం చెప్పడం జరిగింది), అలాగే మన పరిస్థితులూ, మన సమస్యలూ బ్రిటన్‌లోని లాంటివి కాదు' అని చెప్పారు.[91]

---

*89. అయ్యర్ నెహ్రూకు రాసిన లేఖ తేది 8 అక్టోబర్ 1951; అయ్యర్ పత్రాలు. రాజేంద్ర ప్రసాద్ అభిప్రాయాలను ఆమోదిస్తే గవర్నర్లు కూడా సంప్రదాయిక పరిమితులను ఉల్లంఘిస్తారని, ఎందుకంటే వారిరువురి అధికారాలు కాగితం మీద ఒకేలాంటివని ఆయన భయపడ్డారు.*

*90. అయ్యర్ పత్రాలు.*

*91. న్యూ ఢిల్లీలో 1960 నవంబర్ 28న చేసిన ప్రసంగ పాఠం, రాష్ట్రపతి ప్రజా సంబంధాల అధికారి జారీ చేసినదానినుంచి. విచిత్రం ఏమిటంటే అప్పుడు ప్రధాన మంత్రి నెహ్రూ, అప్పటికింకా అటార్నీ జనరల్‌గా వున్న సెతెల్వాడ్‌లు కూడా ఆ సభలో వున్నారు. న్యూ ఢిల్లీ ప్రెస్ రాష్ట్రపతి ప్రసంగాన్ని సవివరంగా నివేదించింది: టైమ్స్ ఆఫ్ ఇండియా (1960 నవంబర్ 30న) రాష్ట్రపతి లేవనెత్తిన అంశం రాజ్యాంగపరంగా అత్యంత కీలకమైనదనీ, ఆయన ప్రసంగానికి పార్లమెంటరీ వర్గాలు దిగ్భ్రాంతికి గురయ్యాయని రాసింది.*

Poor Students Book - Free Cost Education

రాజేంద్ర ప్రసాద్ ఈ అరిగిపోయిన రికార్డులాంటి వాదనలను చేయడం వెనక వున్న ఉద్దేశం ఎప్పుడైనా దేశం లేదా ప్రత్యేకించి కేంద్ర ప్రభుత్వం రాజకీయ సంక్షోభానికి గురైనప్పుడు ఎదుర్కొనేందుకు వీలుగా రాష్ట్రపతికి అధికారాలను, నిరంతరాయంగా కొనసాగే అవకాశం వుండాలని అయివుంటుంది. రాష్ట్రప్రభుత్వంలో తలెత్తే సంక్షోభం ఎదుర్కొనేందుకు కేంద్ర కార్యనిర్వహణా అధికారికి ఎలాంటి అధికారాలున్నాయో– కేంద్రంలో తలెత్తే సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రాష్ట్రపతికి కూడా అలాంటి అధికారాలు వుండాలని ఆయన గట్టిగా నమ్మినట్టున్నారు.[92] అయినప్పటికీ ఆయన ఈ విషయాన్ని ఎప్పుడూ బహిరంగంగా చెప్పలేదు, రాజ్యాంగ నిర్మాతల దృఢ సంకల్పాన్ని తన అర్థంలేని వాదనతో బలహీనపరచాలని చూడలేదు. రాజేంద్ర ప్రసాద్ తనను తాను ఒక అచంచలమైన పాత్రను నిర్వహిస్తున్న వ్యక్తిగా భావించుకుని వుంటారు. ఎవరూ తన ప్రవర్తన ద్వారా తన వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసుకోరు. రాజేంద్ర ప్రసాద్ ఉద్దేశాలు చాలా వరకు స్వార్థరహితమైనవి. పదవిలో వున్నప్పుడు ఆయన ఎంతో నమ్రతగా వున్నారు, ఒక్క హిందూ కోడ్ బిల్లు విషయంలో మినహాయిస్తే ఆయన ఎప్పుడూ కేవలం అధికారంకోసం పాకులాడలేదు.[93]

ఉద్దేశాలు మంచివో చెడువో ఏవైనా కానీ రాజేంద్ర ప్రసాద్ మాత్రం రాజ్యాంగంలో అందులో లేని ఆశయాలను చూసేందుకు ప్రయత్నించారు. అదృష్టవశాత్తూ ఆయన అందులో విఫలమయ్యారు. నిజానికి ఆయన చేసిన ప్రయత్నాలు రాజ్యాంగాన్ని మరింత పటిష్టపరిచాయి. కార్యనిర్వహణ వర్గమైన మంత్రి మండలే సర్వశక్తిసంపన్నమైనదన్న పూర్వోదాహరణను దృఢ పరిచాయి. రాష్ట్రపతి రాదాకృష్ణన్ తనకంటే ముందు పదవిలో వున్న వారి అభిప్రాయాలతో ఏకీభవించారని భావించలేం. ప్రొఫెసర్ అలెగ్జాండ్రోవిచ్ చెప్పినట్టు 'భారతీయులు కొంత విశ్వాసంతో రాష్ట్ర కార్యనిర్వహణ వర్గం, కేంద్ర కార్యనిర్వహణ వర్గం సజావుగా విధులను నిర్వహిస్తూనే వుంటాయని ఆశిస్తుండవచ్చు'. 'ప్రస్తుత రాజ్యాంగం కింద గవర్నర్లు కొన్ని మినహాయింపులతో, నామమాత్రపు హోదాలో, మంత్రి వర్గంపై పూర్తిగా ఆధారపడి వుంటార'ని అలెగ్జాండ్రోవిచ్ అన్నారు.[94] సమాఖ్య (కేంద్ర) కార్యనిర్వహణ వర్గం విషయానికి వస్తే రాజేంద్ర ప్రసాద్ కొంత భిన్నంగా వ్యవహరించేందుకు ప్రయత్నించినప్పటికీ, 'స్వాతంత్ర్యానంతర సంవత్సరాలలో రాజ్యాంగ పరమైన ఆచరణ తీరుతెన్నులను పరీక్షిస్తే సంప్రదాయికంగా రాష్ట్రపతి పాత్ర నామమాత్రానికి తగ్గిందనీ, మంత్రిమండలే నిజమైన కార్యనిర్వహణా వర్గమనీ రుజువయిందనీ నిస్సందేహంగా చెప్పవచ్చు.'[95]

---

*92. భారతదేశంలోని అనేకమంది పరిశీలకుల అభిప్రాయమిది.*

*93. బి.శివరావు, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ మాజీ ప్రైవేట్ కార్యదర్శి విశ్వనాథ్ వర్మలతో సహా అనేకమంది రాజకీయవేత్తల అభిప్రాయమిది.*

*94. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే143.*

*95. పై పుస్తకంలోనే పే. 127; మరియు అధ్యాయం 7 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

# 6. శాసన సభ

## ప్రజా ప్రభుత్వం ద్వారా ఐక్యత

*వైవిధ్యంతో కూడుకునివున్న, హిందూ-ముస్లిం విభేదాలతో చీలిపోయి వున్న సమాజంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టాలన్న నిర్ణయంలోనే సమస్య మూలం వుంది.*

*- పెండెరల్ మూన్*

*అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన ప్రశ్నలకు కనుగొనే సంతృప్తికరమైన పరిష్కారమే స్వతంత్ర భారత దేశానికి ఆరోగ్యాన్నీ, జీవశక్తినీ, బలాన్నీ ఇస్తుంది.*

*- గోవింద వల్లభ్ పంత్*

రాజ్యాంగంలోని శాసన సభకు సబంధించిన నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ముందు దేశ సామాజిక, రాజకీయ ఐక్యతకు ఒక ప్రాతిపదికతను ఏర్పరచాలన్న ప్రధాన లక్ష్యం వుండింది. విశ్వజనీన, వయోజన ఓటు హక్కుతో కూడిన ఒక ప్రజా నియోజకవర్గం ద్వారా వాస్తవిక ప్రజా శాసన సభలలో ఓటర్లకు ప్రత్యక్ష ప్రాతినిధ్యాన్ని కల్పించడం ద్వారా భారతీయులను ఏకంచేసి ఈ లక్ష్యాన్ని సాధించేందుకు పూనుకున్నారు. ఒక నూతన స్వతంత్ర రాజ్యానికి ఈ కార్యక్రమం అంత అసాధారణమైనదేమీ కాదని ఇప్పుడు అనిపిస్తుందేమో కానీ, 1947లో బ్రిటిష్ పాలన అంతమైన తరువాత బ్రిటిష్ రాజ్యాంగ పద్ధతిని పూర్తిగా మార్చడమనేది రాజ్యాంగ నిర్ణయ సభకు పెద్ద సవాలుగానే వుండింది. రాజ్యాంగ నిర్ణయ సభ భారతీయ అవసరాలకు అనుగుణంగా - 1935 చట్టంలోని కార్యనిర్వహణ శాఖ, న్యాయ శాఖ నిబంధనలను సారంలో ఎక్కువగా, రూపంలో స్వల్పంగా మార్పులు చేసి స్వీకరించింది. శాసన సభకు సంబంధించిన నిబంధనలను పూర్తిగా మార్చాల్సి వచ్చింది.

1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ నిబంధనల ప్రకారం చూస్తే ఆనాటి ప్రావిన్సులలో ప్రజా ప్రభుత్వ ఛాయలు కనీసంగా కూడా లేవు. (సంస్థానాల్లో పరిస్థితి మరీ దారుణంగా వుండేది). అదేవిధంగా ఆనాటి పరిమిత నియోజకవర్గాలు ఎక్కడి కక్కడ చీలిపోయి వుండేవి. ఓటు హక్కుకు ఆస్తి, విద్య, ఇతర అర్హతల పరిమితులు వుండేవి. ఓటు హక్కు వున్నవారి మొత్తం సంఖ్య దేశ జనాభాలో కేవలం 15 శాతంగా మాత్రమే వుండేది. ఆ ఓటర్లు కూడా దాదాపు పదమూడు మతపరమైన, నిర్వహణాపరమైన సమూహాలుగా విడిపోయి వుండేవారు. వారి ప్రతినిధుల సీట్లు వివిధ పార్లమెంటరీ విభాగాలలో రిజర్వు చేయబడివుండేవి. సమాఖ్య దిగువ సభలో అంటే సంప్రదాయిక ప్రజా శాసన సభలో సీట్లన్నీ పరోక్ష ఎన్నికల ద్వారా, చాలావరకు ప్రావిన్షియల్ శాసనసభల దిగువ సభల ద్వారా భర్తీ అయ్యేవి. ఈ అన్ని కేసుల్లోనూ మతపర లేదా నిర్వహణాపర

Poor Students Book - Free Cost Education

నియోజక వర్గాలే ప్రాతిపదికగా వుండేవి. అందువల్ల భారతీయ సమాజంలో ప్రస్తుత విభజనలను మరింత పెంచే, కొత్త చీలికలను తీసుకొచ్చే (బ్రిటిష్) ప్రభుత్వ వ్యవస్థ ద్వారా జాతీయ సమైక్యతకు, సుస్థిరతకు సంబంధించిన లక్ష్యాలను సాధించలేరన్నది సుస్పష్టం.

ఈ కారణంగానే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సమూల మార్పును తీసుకొచ్చేందుకు ప్రయత్నించాలని నిర్ణయించుకున్నారు. అరకొర చర్యలు విఫలమవుతాయని వారికి తెలుసు. భారత రాజ్యాంగం విశ్వజనీన, వయోజన ఓటు హక్కును కల్పించింది. విడివిడిగా, మతపరంగా వున్న నియోజక వర్గాల స్థానంలో అందరితో కూడిన నియోజక వర్గాలను నెలకొల్పింది. వాటిలో అన్ని బృందాలవారూ పోటీ చేయవచ్చు. అల్పసంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యంలో ఎలాంటి అదనపు విలువగానీ, సీట్ల రిజర్వేషన్ గానీ లేవు (ఒక్క షెడ్యూల్డ్ కులాలూ, తెగలకు తప్ప).[1] రాష్ట్రాల్లోనూ, కేంద్రంలోనూ దిగువ సభలకు వయోజన ఓటు హక్కుద్వారా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలుజరుగుతాయి. కేవలం ఎగువ సభలకు మాత్రం పరోక్ష పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయి. కేంద్రంలోని ఎగువ సభ లేదా రాజ్యసభ సభ్యులను రాష్ట్ర శాసన సభల సభ్యులు ఎన్నుకుంటారు. ప్రొవిన్షియల్ శాసన సభలకు సంబంధించిన ఎగువ సభల (శాసన మండలి) సభ్యుల్లో మూడింట ఒక వంతు మందిని ఆ రాష్ట్ర శాసన సభ సభ్యులు ఎన్నుకుంటారు. మిగతా వారిని ప్రత్యేక ఓటర్లతో అంటే పురపాలక, జిల్లా, తదితర స్థానిక ప్రభుత్వ ఉద్యోగులు, విశ్వవిద్యాలయ పట్టభద్రులు, ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులతో కూడిన ప్రాంతీయ నియోజక వర్గాల ద్వారా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవడం జరుగుతుంది.[2]

శాసన సభల అధికారాల విషయంలో అందరూ భావించినట్టే 1935 చట్టానికీ, కొత్త రాజ్యాంగానికీ మధ్య వాటి స్వరూపంలో, అవి ఎన్నుకోబడే తీరులో గణనీయమైన తేడాలున్నాయి. వాటి అధికారాలకు అనేక రకాలుగా హద్దులు, పరిమితులు వున్నాయి. ఒక చట్టాన్ని అడ్డుకునే అధికారం బ్రిటిష్ నియమించిన గవర్నర్లకూ, గవర్నర్ జనరల్‌కూ వుండేవి. అదేవిధంగా 'ధృవీకరణ' ప్రక్రియ ద్వారా, గవర్నర్ జనరల్ (గవర్నర్) యాక్ట్ కింద కొత్త చట్టాన్ని సృష్టించే అధికారం కూడా వుండేది. శాసన సభ రూపొందించే చట్టం ఎంత సాధికారికమైనదో గవర్నర్, గవర్నర్ జనరల్ సృష్టించే చట్టం కూడా అంతే

---

1. *రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచి పదేళ్ల వరకు రాష్ట్ర శాసన సభల దిగువ సభల్లోనూ, పార్లమెంటు దిగువ సభ అయిన లోకసభలోనూ షెడ్యూల్డ్ కులాల తెగల అభ్యర్థులకు పదేళ్ల వరకు సీట్లు రిజర్వుచేయాలి. రాష్ట్రపతికి (రాష్ట గవర్నర్లకు లాగే) దిగువ సభకు ఇద్దరు ఆంగ్లో ఇండియన్లను – వాళ్లకి తగిన ప్రాతినిధ్యం లభించలేదని భావించినప్పుడు – నియమించే అధికారం వుంది. రాజ్యాంగం పార్ట్ 16. ఈ నిబంధనను 1959 ఎనిమిదవ సవరణ చట్టం ద్వారా మరో పదేళ్లకు (1970 వరకు) పొడిగించారు. (ఈ నిబంధన ఇప్పటికీ అమలులో వుంది).*
2. *ఎగువ సభల్లో సాహిత్యం, విజ్ఞానశాస్త్రం, కళలు, సామాజిక సేవా రంగాలలో ప్రత్యేక అర్హతలున్న వ్యక్తుల నుంచి రాష్ట్రపతిచే నామినేట్ చేయబడిన (12) అభ్యర్థులు, గవర్నర్ చే నామినేట్ చేయబడిన (ఎగువ సభమొత్తం సభ్యుల్లో ఆరింట ఒకవంతు మంది) అభ్యర్థులు కూడా వుంటారు. శాసన సభ సభ్యులు ఎగువ సభకు ఎన్నుకునే అభ్యర్థులు శాసన సభలోనివారు కాకుండా బయటివారై వుంటారు. చూ. రాజ్యాంగం, అధికరణాలు 80, 171. కొన్ని రాష్ట్రాలలో ఈ ద్వంద్వ సభలు లేవు.*

Poor Students Book - Free Cost Education

సాధికారికంగా వుండేది. వాళ్లకి విస్తృతమైన విచక్షణాధికారాలు వుండేవి. వాళ్ల చర్యలు శాసన సభలకు అతీతంగా వుండేవి. అయితే కొత్త రాజ్యాంగం కేంద్ర పార్లమెంటుకూ, రాష్ట్ర శాసన సభలకూ సాధారణంగా ప్రాతినిధ్య, సమాఖ్య ప్రజాస్వామ్యాలలో పార్లమెంటరీ సంస్థలకు వున్నట్టే పూర్తి స్థాయి అధికారాలను కల్పించింది.

శాసన సభ నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు దేశ ఐక్యతే మన బలం అన్న రాజ్యాంగ నిర్ణయ సభ ప్రధాన దక్పథం మిగతా వాటిని వెనక్కి నెట్టింది. పరిష్కరించాల్సిన ఇతర సమస్యలు అనేకం వున్నాయి. ఉదాహరణకి భారతీయ శాసన సభలు, ప్రావిన్సులలో గానీ, న్యూఢిల్లీలో గానీ ఎగువ సభని కలిగివుండాలా? సమాఖ్య యూనియన్లలో రెండు మండళ్లతో ముడిపడిన జాతీయ స్థాయి ప్రశ్న ఇది. ఎగువ సభలు వుండాలని నిర్ణయం తీసుకున్న తరువాత వాటి నిర్మాణం ఎలా వుండాలి అన్న ప్రశ్న తలెత్తింది. శాసన సభ నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు శాసన సభల అధికారాలను, అధికార పరిధిని రాజ్యాంగ నిర్ణయ సభ పరిగణనలోకి తీసుకోలేదు. వాటి విస్తృత అధికారాల గురించిన క్లాజులో శాసన సభకు ఆస్తి స్వాధీనానికి దాదాపు అపరిమిత అధికారాన్ని ఇచ్చినట్టు రాజ్యాంగంలో వేరేచోట పొందుపరిచారు.

రాజకీయ పార్టీల అంశం రాజ్యాంగ నిర్ణయ సభలో పెద్దగా ప్రస్తావనకు రాలేదు. 'విశ్వసనీయ ప్రతిపక్షం' అనే ఆదర్శానికీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య మంత్రి వర్గ ప్రభుత్వం సజావుగా పనిచేసేందుకు దోహదం చేసే రెండు పటిష్టమైన పార్టీల వ్యవస్థకూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు నీరాజనం పట్టారు. అయితే అది సైద్ధాంతిక అంశం కాబట్టి భారతదేశంలో పార్టీలు ఎలా వుండాలి అనే అంశంపై సమయం వృధా చేయలేదు. భారతదేశంలో బలమైన పార్టీ వుందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కాలం అధికారంలో కొనసాగుతుందనీ రాజ్యంగ నిర్ణయ సభ సభ్యులకు తెలుసు. స్వాతంత్ర్యం వచ్చిన తొలి సంవత్సరాలలో దేశాన్ని సమైక్యంగా వుంచగల ఆ శక్తి వల్ల కలిగే ప్రయోజనాలు కూడా వారికి తెలుసు. ఒక వేళ రెండు పార్టీల వ్యవస్థ లేకపోయినా భారతీయులు పార్లమెంటరీ ప్రజాస్వామ్యం సజావుగా పనిచేసేందుకు దోహదపడతారన్న నమ్మకం వారికి వుండింది. ఇప్పటివరకూ వారి నమ్మకం వాస్తవమేనని రుజువయింది.

## విభజనకు వ్యతిరేకంగా పోరాటం

బ్రిటిష్ తన పార్లమెంటరీ వ్యవస్థను భారతదేశంలో ప్రవేశపెట్టడం ఒక తప్పయితే; బయటి ఒత్తిడిలేకుండా భారతీయులను ఆ వ్యవస్థలో స్వతంత్రంగా పనిచేయనివ్వకపోవడం మరో తప్పు అంటారు పెండెరల్ మూన్.[3]

ప్రజాస్వామ్యం నుంచి వేరు చేయలేని సాధారణ ప్రజానీకాన్ని కొందరు నిరంతరం రెచ్చగొడుతూ వచ్చారు. భావోద్వేగాలను పెంచేందుకు, హిందూ ముస్లిం విభజనను

*3. పెండెరల్ మూన్, డివైడ్ అండ్ క్విట్, పే.284; ఈ అధ్యాయం ప్రారంభంలోని సుభాషితాన్ని చూడండి.*

Poor Students Book - Free Cost Education

తీవ్రతరం చేసేందుకు అలాంటివారికి కావలసినంత సమయం లభించింది. అదేగనక బ్రిటిష్ మద్దతుతో భారతదేశంలో పార్లమెంటరీ వ్యవస్థను ప్రవేశపెట్టిన వెంటనే గనక భారతీయులకు రాజకీయాధికారాన్ని అప్పగించి వుంటే ఆ ప్రయోగంలోని ప్రమాదాలు చాలావరకు తగ్గివుండేవి.[4]

కానీ 1919లో అర్థ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ప్రవేశపెట్టిన తరువాత బ్రిటిష్ పాలన ఆగిపోలేదు. మరో ముప్పై ఏళ్లపాటు బ్రిటిష్‌వాళ్లు తమ పాలనను అలాగే కొనసాగించారు. ఆనాటి కఠిన రాజకీయ త్రికోణంలో బ్రిటిష్‌వాళ్లు అవాంఛనీయ మూడో పక్షంగా మారిపోయారు. పైగా అల్పసంఖ్యాక వర్గ రక్షణల పేరిట పార్లమెంటరీ వ్యవస్థలో అసాధారణ పద్ధతులు ప్రవేశపెట్టి భారత రాజకీయ జీవితాన్ని గతంలోకంటే మరింతగా చీలిపోయేట్టు చేశారు. 'విభజించి పాలించు' అన్న వివాదాంశం లోకి వెళ్లకుండానే మనం పెండెరల్ మూన్ చేసిన ఈ వ్యాఖ్యతో ఏకీభవించవచ్చు:

"బ్రిటిష్ తన పాలనను సజావుగా సాగించుకునేందుకు భారతీయ సమాజంలో అప్పటికే వున్న చీలికలను బాగా ఉపయోగించుకుంది. తమ పాలన ముగిసిపోతుందనగా భారత ఐక్యతను కాపాడేందుకు బ్రిటిష్ ప్రయత్నించింది కానీ విఫలమయింది."[5]

1919, 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్టులలో పొందుపరచిన వివిధ మతతత్వ, నిర్వాహక ప్రాతినిధ్య విధానాలు దేశంలో సామాజిక ఐక్యత లేదా రాజకీయ ఐక్యత ఏర్పడకుండా అడ్డుకున్నాయని స్వాతంత్ర్యోద్యమ నాయకులు గ్రహించారు. నెహ్రూ, సప్రూ నివేదికల్లో ఆ విధానాలపై తీవ్ర విమర్శలున్నాయి. నిజానికి సప్రూ నివేదిక(1928) కంటే నెహ్రూ నివేదిక (1945) వీటిపై మరింత తీవ్రంగా అప్పటి రాజ్యాంగం లోతుపాతుల్లోకి వెళ్లి మరీ విమర్శలు చేసింది. మతతత్వ భావనలు 1945లో వున్నంతగా 1928లో లేకపోవడమే అందుకు కారణం అయివుంటుంది. నెహ్రూ రిపోర్ట్ ప్రకారం ఒకే సభ వున్న ప్రొవిన్షియల్ శాసన సభలూ, కేంద్రంలోని దిగువ సభా విశ్వజనీన, వయోజన ఓటు హక్కు, ప్రత్యక్ష ఎన్నికలద్వారా ఎన్నుకోబడాలి. నియోజకవర్గాలు మతాలూ వర్గాలను బట్టి విడివిడిగా కాకుండా అందరినీ కలగలిపి వుండాలి. ముస్లింలకు కేంద్రంలోనూ, వారు అల్పసంఖ్యాక వర్గంగా వున్న ప్రావిన్సులలోనూ సీట్లు రిజర్వు చేయాలి. వాయవ్య సరిహద్దు ప్రావిన్సులో (ప్రస్తుత పాకిస్థాన్ ప్రాంతంలో) అల్పసంఖ్యాక వర్గంగా వున్న హిందువులకు కూడా రిజర్వేషన్ వుండాలి. అయితే పంజాబ్, బెంగాల్‌లలో మాత్రం ఏ వర్గానికీ రిజర్వేషన్ అవసరం లేదు. ఇక సమాఖ్య ఎగువ సభ సభ్యులు మాత్రం ప్రొవిన్షియల్ శాసన సభల సభ్యుల ద్వారా 'హేర్' పద్ధతి దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఎన్నుకోబడాలి. అయితే ఎగువ సభ ప్రాతినిధ్యంలో ఎలాంటి ప్రత్యేక

4. *పై పుస్తకంలోనే.*
5. *పై పుస్తకంలోనే, పే.285. భారతదేశాన్ని బ్రిటిష్ వదిలి భారతీయులకు అప్పగించేందుకు సరైన సమయం 1929 అని పెండెరల్ మూన్ భావన. అప్పుడు మాంటేగ్ చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలు సమీక్షకు వచ్చాయి. పైపుస్తకంలోనే.*

Poor Students Book - Free Cost Education

ప్రయోజనాలూ వుండకూడదు.[6] ఎగువ సభ సంస్కరణ వికాసానికి వ్యతిరేకులైన వ్యక్తులతో, ప్రత్యేక తరగతులకు చెందిన వ్యక్తులతో కూడి వుండటం సముచితం కాదనీ ఎందుకంటే వాళ్లు తమ సొంత ప్రయోజనాలకోసమే పాటుపడతారనీ, అది ఉదారవాద చర్యలను దెబ్బతీస్తుందనీ నెహ్రూ రిపోర్ట్ పేర్కొంది.[7]

తమది రాజీ కమిటీ అని అభివర్ణించుకునే సప్రూ కమిటీలోని నలుగురు సభ్యులు, ఇదివరకే చెప్పినట్టు అల్పసంఖ్యాక వర్గాల సమస్యపై మరింత అప్రమత్త విధానాన్ని అనుసరించారు. అయితే వయోజన ఓటు హక్కుకు అనుకూలంగా ఆ కమిటీ పేర్కొన్న కారణాలు సముచితంగానే వున్నాయి. 1937 నాటి ఎన్నికలలో సగటు మనిషి మీద విద్య ప్రభావం గురించి ప్రస్తావిస్తూ రిపోర్టులో ఇలా పేర్కొన్నారు: ఓటరు తీర్పు పొరపాటుగా వుండవచ్చు, అతని వాదనాసరళి నిర్దిష్టంగా లేకపోవచ్చు, అతను అభ్యర్థికి ఇచ్చిన మద్దతులో ప్రతిసారి ఉన్నత ప్రజాస్వామిక విలువలు వుండక పోవచ్చు- అయినాసరే ఎంతోకాలం నుంచీ వయోజన ఓటుహక్కు వున్న ఐరోపాలోని అనేక ప్రాంతాలలోని సగటు ఓటరు కంటే భారతీయ ఓటరు ఎందులోనూ తీసిపోడు.[8] బ్రిటిష్ భారతదేశానికి అధికారాన్ని బదిలీ చేసిన తరువాత ఆ అధికారం కొంతమంది చేతుల్లోనే కేంద్రీకృతమై వుండకుండా చూసేందుకు మొత్తం వయోజన జనాభాకు విధిగా ఓటు హక్కు కల్పించాలి, దానివల్ల ఏవైనా సమస్యలు ఏర్పడ్డా వాటిని ఎదుర్కోవాలి' అని ఆ రిపోర్టు పేర్కొంది.[9]

సప్రూ కమిటీ కేంద్ర శాసన సభలోని దిగువ సభకు పదిశాతం సీట్లు మినహా మిగతా వాటిని ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నుకోవాలని సిఫారసు చేసింది. ఆ పదిశాతం సీట్లలో ప్రత్యేక నియోజక వర్గాలకు ప్రాతినిధ్యం వహించే భూస్వాములు, కార్మికులు, స్త్రీలు, వాణిజ్య పరిశ్రమలు మొదలైన వారినుంచి భర్తీ చేయాలని సూచించింది. ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన సభ్యులు ముస్లింలు, హిందువులు, షెడ్యూల్డ్ కులాలు, శిక్కులు, ఆంగ్లో ఇండియన్లు, భారతీయ క్రైస్తవులు మొదలైన వారికి కేటాయించిన సీట్లను భర్తీ చేస్తారు. ఉమ్మడి నియోజకవర్గాల విధానాన్ని ఒప్పుకున్నందుకు ప్రతిఫలంగా హిందువులు ముస్లింలకు సమానమైన సీట్లు ఇస్తారు అని కమిటీ ఆశించింది.[10] అయితే నెహ్రూ రిపోర్ట్ దృక్పథం ప్రకారం ఆ నిబంధనల విషయంలో వారు వెనక్కి తగ్గారు. శాసన సభలో ప్రత్యేక ప్రాతినిధ్యం డిమాండ్ క్రమంగా కనుమరుగైపోతుందనీ, ఏ వర్గంతోనైనా విరోధం పెట్టుకునే దృష్టితో రాజ్యాంగరచనను మొదలుపెట్టడం తెలివైన పనికాదంటూ సప్రూ కమిటీ సభ్యులు తమ ప్రతిపాదనను సమర్ధించుకున్నారు.[11]

---

*6. నెహ్రూ రిపోర్ట్, సిఫారసులు: పేరాలు 8, 9, 31. మతతత్వ ప్రాతినిధ్యం శీర్షికతో వున్నవి.*
*7. నెహ్రూ రిపోర్ట్, పే.94.*
*8. సప్రూ రిపోర్ట్, పేరా 209, పే.170.*
*9. పై నివేదికే.*
*10. పై నివేదికే, పేరా 201, పే.165. ఈ అంశానికి కమిటీ చాలా ప్రాధాన్యతనిచ్చింది.*
*11. పై నివేదికే, పేరా 203, పే.167. సప్రూ కమిటీ ప్రొవిన్షియల్ శాసన సభలకు లేదా కేంద్ర ఎగువ సభకు సంబంధించి ఎలాంటి సిఫారసులు చేయలేదు.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు అట్లాంటి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం రాలేదు. దేశ విభజన, స్వాతంత్ర్యం ఆ సమస్యను నియంత్రించగల స్థాయికి తగ్గించాయి. శాసన సభలకోసం నిబంధనలను రూపొందించడం అనేది ఎంతోకాలంగా హిందూ ముస్లిం ఘర్షణతో ముడిపడి వుండేది. అయితే, బ్రిటిష్‌వాళ్లు భారతదేశం నుంచి వెళ్లిపోవడం వల్లా, అరవై శాతంకు పైగా ముస్లింలు పాకిస్థాన్‌కు తరలిపోవడం వల్లా అది సాధ్యమయింది.[12] అయినప్పటికీ భారతదేశంలో ఇంకా దాదాపు నలభై మిలియన్ల మంది ముస్లింలూ, అంతే సంఖ్యలో దళితులూ ఇతర అనేక అల్పసంఖ్యాక వర్గాల వారూ వున్నారు. వాళ్లందరి ప్రయోజనాలను పరిరక్షించడం, వాళ్లలో అణచివేతకు గురవుతామన్న భయాన్ని తొలగించడం చిన్నపనేమీ కాదు. రాజ్యాంగ నిర్ణయ సభ తొలి సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్యకూ, మరికొన్ని ఇతర సమస్యలకూ సమయాన్ని కేటాయించాలనే ఒత్తిడి తీవ్రంగా వుండేది. సభలో ముస్లింలీగ్ సభ్యులు లేకపోవడం, త్వరలో చోటుచేసుకోనున్న కొన్ని సంఘటనలు వాటిపై అప్పుడు నిర్ణయం తీసుకోడానికి వీలులేని వాతావరణాన్ని సృష్టించాయి. అయితే 1947 జూన్ 3న పాకిస్థాన్‌దేశాన్ని ఏర్పాటు చేయనున్నట్టు అందుకు పదివారాల తర్వాత ఒక తేదీని కూడా ఖరారు చేసినట్టు బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. చిట్ట చివరకు రాజ్యాంగానికి సంబంధించిన ప్రధాన సూత్రాలపై పని మొదలయింది.

ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ జూన్ మొదటి వారంలో తొలి ప్రధాన నిర్ణయాలు తీసుకున్నట్టు మనం ఇంతకు ముందే గమనించాం. జూన్ 9న కేంద్ర రాజ్యాంగ కమిటీ సభ్యులు సమాఖ్య శాసన సభ దిగువ సభకు ప్రాంతీయ నియోజకవర్గాల ప్రాతిపదికన, వయోజన ఓటు హక్కు ద్వారా ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు జరపాలన్న నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా ఎగువ సభ కూడా వుండాలనీ, దాని తీరుతెన్నులను తరువాత నిర్ణయించడంజరుగుతుందనీ, అది నిర్వాహక ప్రాతినిధ్యం (ఫంక్షనల్ రిప్రెజెంటేషన్) పద్ధతిలో మాత్రం వుండదని కూడా పేర్కొన్నారు.[13] దాదాపు అదే సమయంలో ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీ ప్రావిన్షియల్ శాసన సభలకు కూడా ఇదే పద్ధతిలో ఎన్నికలు జరుగుతాయంటూ రాజ్యాంగ నిర్ణయ సభకు సిఫారసు చేయాలని నిర్ణయించింది. ఎగువ సభ విషయంలో ఎంపిక అవకాశం ప్రావిన్సులకే ఇవ్వాలని అయితే

---

*12. పాకిస్థాన్ ఏర్పాటు బహుశా అవసరమే లేదు. చాలా ఆలస్యంగా 1947లో బ్రిటిష్ వాళ్లు వెళ్లినా విభజనను ఆపేందుకు బహుశా సమయం సరిపోయేది, ఎందుకంటే భారతీయులు చివరికి హిందూ ముస్లిం సమస్యను చీలికలు తెచ్చే మూడో పక్షం లేని స్థితిలో స్వేచ్ఛగా పరిష్కరించకోగలిగేవాళ్లు. కానీ అలా జరుగలేదు.*

*13. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్స్, 9 జూన్ 1947.*

Poor Students Book - Free Cost Education

ఎక్కడ ఎగువ సభలు వుంటాయో వాటిలోని సభ్యులలో సగం మందిని ఐరిష్ పద్ధతిలో నిర్వాహక ప్రాతినిధ్యం ప్రకారం ఎన్నుకోవాలని పేర్కొంది.[14] ఈ రెండు కమిటీలూ మతపరమైన ప్రాతినిధ్యం అంశాన్ని సలహా సంఘం నిర్ణయానికి వదిలివేశాయి. కాగా ప్రొవిన్షియల్ ఎగువ సభల్లో ప్రత్యేక ప్రయోజన ప్రాతినిధ్యం (స్పెషల్ ఇంటరెస్ట్ రిప్రజెంటేషన్)ను చేర్చడం వల్ల ఐక్యతకు కొంత భంగం వాటిల్లింది.

సలహా సంఘం దానిలో భాగమైన అల్పసంఖ్యాక వర్గాల హక్కుల సబ్ కమిటీ తమ పనిని మార్చినెలలో మొదలుపెట్టాయి. అయితే మనం 3వ అధ్యాయంలో చూసినట్టు అవి ముందుగా అల్పసంఖ్యాక బృందాల ప్రతికూల హక్కులపై దృష్టిని కేంద్రీకరించాయి. జులై మధ్య సబ్ కమిటీ అల్పసంఖ్యాక వర్గాలకు సంబంధించిన రాజ్య సానుకూల బాధ్యతలపై దృష్టిని సారించింది. జులై 21 నుంచి 27 వరకు సబ్ కమిటీ సభ్యులు హెచ్.సి.ముఖర్జీ అధ్యక్షతన శాసన సభల్లో, కార్యనిర్వహణ శాఖలో, ప్రభుత్వ సేవలో అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్య పరిరక్షణ అంశాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. కొన్ని రోజుల తరువాత సబ్ కమిటీ నివేదిక ప్రాతిపదికన మొత్తం సలహా సంఘం తన సిఫారసులను రూపొందించింది. ఆ సమయంలో రాజ్యాంగ నిర్ణయ సభలో ఆలోచనలు శాసన సభల్లో అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లను రిజర్వు చేయడానికి అనుకూలంగా వున్నాయి. అయితే ప్రత్యేక నియోజక వర్గాల ఏర్పాటుకు విముఖత వుండింది.[15] రాజ్యాంగ నిర్ణయ సభలోని అనేక అల్పసంఖ్యాక వర్గాల బృందాలూ, వారి ప్రతినిధులూ తమకు కచ్చితంగా రిజర్వేషన్ వుండాలని కోరుకున్నారు. అందులో కాంగ్రెస్ వాళ్లూ, కాంగ్రెసేతరులూ  వున్నారు. అకాలీ శిక్కు నేత, కేంద్ర రక్షణ మంత్రి బలదేవ్ సింగ్‌తో సహా శిక్కులు తమకు కూడా రిజర్వేషన్ కావాలని భావించారు. అదేవిధంగా పార్శీ నాయకుడు హోమీ మోడీ సైతం వల్లభ్‌భాయ్ పటేల్ నివారించేంతవరకూ తన వర్గానికి రిజర్వేషన్లు వుండాలంటూనే వచ్చారు. కాంగ్రెస్ దళిత నాయకుడు బాబూ జగ్జీవన్‌రామ్, హెచ్.జె.ఖండేకర్, అంబేద్కర్‌లు కూడా షెడ్యూల్డ్ కులాలకు రిజర్వేషన్లు కావాలన్నారు. భారత క్రైస్తవ నేత హెచ్.సి.ముఖర్జీ రిజర్వేషన్లను వదులుకోవాలని భావించినప్పటికీ తన వర్గం అంగీకరించదేమోనని జంకారు.[16] వల్లభ్‌భాయ్ పటేల్ ఒత్తిడి, కె.ఎం.మున్షీ

---

14. *క్లాజ్ 19, పిసిసి రిపోర్ట్స్; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, ఐరిష్ రాజ్యాంగం జాతీయ భాష, కళలు, సాహిత్యం లేదా ఇతర వృత్తిపర అభిరుచులు, వ్యవసాయం, తత్సంబంధ అభిరుచులు, పరిశ్రమ, వాణిజ్యం ప్రభుత్వ పాలన, ప్రభుత్వసేవలకు ప్రాతినిధ్యం వహించే సభ్యులను సీనాడ్ ఐరియాన్‌కు (ఐరిష్ ఎగువ సభకు) ఎన్నికచేసేందుకు అధికరణం 18 (7) నిబంధనలను పొందుపరచింది.*
15. *బి.ఎన్.రావు ప్రశ్నావళికి యుసిసి, పిసిసి సభ్యుల నుంచి వచ్చిన పది సమాధానాల్లో ఎనిమిది ప్రత్యేక నియోజక వర్గాలను కరాఖండీగా తిరస్కరించినప్పటికీ, రిజర్వేషన్‌ను కేవలం ముగ్గురు మాత్రమే స్పష్టంగా వ్యతిరేకించారు. రిజర్వేషన్లను సమర్థించిన ఇతర్లలో అగ్రవర్ణాలకు చెందిన కె.ఎం.పణిక్కర్, ఎస్.పి.ముఖర్జీ వున్నారు.*
16. *ఎస్.పి.ముఖర్జీ 22 మార్చి 1947న రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖ; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/24/కామ్/47–1.*

Poor Students Book - Free Cost Education

ప్రమేయంతో చివరకు ఆయన రిజర్వేషన్ల గొడవకు దూరంగా వుండాలని నిర్ణయించుకున్నారు.[17] ఆతర్వాత రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమానికి నాయకుడు కూడా అయ్యారు. ఫ్రాంక్ ఆంథోనీ నాయకత్వంలో ఆంగ్లో ఇండియన్లు తమను ప్రత్యేక వర్గంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. ముస్లింలలో 'జాతీయవాద', కాంగ్రెస్ ముస్లింలూ, ముస్లింలీగ్ ప్రతినిధులూ కూడా రిజర్వేషన్‌కు గట్టిగా మద్దతు పలికారు. కొందరైతే ప్రత్యేక నియోజకవర్గాలకు అనుకూలంగా కూడా మాట్లాడారు.

ఈ అభిప్రాయాలనన్నింటినీ పరిగణనలోకి తీసుకుని అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ అంతర్గతంగా సుదీర్ఘంగా చర్చించిన తరువాత ప్రత్యేక నియోజక వర్గాల ప్రతిపాదనను 26–3 ఓట్ల తేడాతో తిరస్కరించింది. అదే ఓట్ల తేడాతో పదేళ్ల కాలానికి గాను కొన్ని అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లను రిజర్వు చేయాలన్న సూత్రాన్ని ఆమోదించింది. పదేళ్ల తరువాత ఈ అంశాన్ని పున:సమీక్షించడం జరుగుతుంది అని పేర్కొన్నారు.[18] సబ్ కమిటీ నిర్ణయాన్ని సలహా సంఘం జులై 28నాటి సమావేశంలో చర్చించింది. ప్రత్యేక నియోజకవర్గాలకు స్వస్తి పలకాలన్న సబ్ కమిటీ సిఫారసును మొత్తం 58 మంది సలహా సంఘం సభ్యుల్లో కేవలం ముగ్గురు సభ్యులు మాత్రమే వ్యతిరేకించారు.[19] ప్రత్యేక నియోజకవర్గాలను అత్యధిక మెజారిటీతో తిరస్కరించడం జరిగిందనీ, ఎందుకంటే 'గతంలో ఈ విభజనే మతవిభేదాలను ప్రమాదకరమైన స్థాయికి తీసుకెళ్లినట్టు రుజువయిందనీ' కమిటీ నివేదిక పేర్కొంది. దేశంలో చోటుచేసుకున్న నూతన రాజకీయ పరిస్థితుల రీత్యా[20] అంతఃకలహాల ప్రమాదాలను నివారించేందుకు ఈ చర్య ప్రత్యేకంగా అవసరం అనిపిస్తోందనీ, వేర్పాటువాద ప్రధాన స్రవంతి అంతా పాకిస్థాన్‌కు తరలిపోవడంతో భారతదేశానికి ఒక కొత్త ప్రారంభానికి కచ్చితంగా ఇదొక సదవకాశం అని పేర్కొంది.

మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలవారి 'భయాలను' నివారించేందుకు సాధారణ జనాభాలో వారి సంఖ్య ప్రాతిపదికగా సీట్లు రిజర్వు చేయాలని కూడా ఆ నివేదిక పేర్కొంది.[21] సలహా సంఘంలోని పార్సీ, భారతీయ క్రైస్తవ ప్రతినిధులు తమ వర్గాలకు

---

*17. కె.ఎం.మున్షీ ఈ రచయితకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో.*

*18. రిపోర్ట్ ఆఫ్ ది మైనారిటీస్ సబ్ కమిటీ, తేదీ 28 ఆగస్ట్ 1947; పైదానిలోనే, ఫైల్ సిఎ/24/కామ్/47–2. నివేదికలో ఓట్ల వివరాలు సరిగా ఇవ్వలేదు. అయితే ఆ తరువాత సవరణను జారీ చేశారు.*

*19. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్ 28 జులై 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4–సి/47. చౌదరీ ఖలీకుజామా, మహమ్మద్ సాదుల్లా, ఇస్మైల్ చంద్రిగర్ అనే ముగ్గురు ముస్లింలీగ్ సభ్యులు జూన్ చివరలో రాజేంద్ర ప్రసాద్ చేత అడ్వైజరీ కమిటీకి, అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీకి నియమించబడి వుంటారు. చౌదరీ ఖలీకజ్జామాన్, మహమ్మద్ సాదుల్లాలు రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక మీద ప్రత్యేక నియోజకవర్గాలకు సమర్థనగా మాట్లాడారు.*

*20. అల్పసంఖ్యాక వర్గాల అంశంపై అడ్వైజరీ కమిటీ నివేదిక, తేదీ 8 ఆగస్ట్ 1947, పేరా 3, రిపోర్ట్స్, సెకండ్ సిరీస్, పే.30.*

*21. పై రిపోర్ట్స్ లోనే, పేరా 4, పే. 30–31.*

Poor Students Book - Free Cost Education

రిజర్వేషన్ ప్రతిపాదనను తిరస్కరించారు. శిక్కు ప్రాతినిధ్యంపై నిర్ణయాన్ని సలహా సంఘం వాయిదా వేసింది. ఎందుకంటే దేశ విభజన పూర్తిగా పరిష్కారమయ్యేంతవరకూ శిక్కుల జనాభా లెక్కలు తేలవు. కమిటీలోని ఆంగ్లో ఇండియన్లు తమ అగ్రనేత ఫ్రాంక్ ఆంథోని నాయకత్వంలో మొదట శాసన సభల్లో తమకు ఒక రకం ప్రత్యేక ప్రాతినిధ్యం కావాలన్నారు. కానీ చివరకు ఆ డిమాండ్‌ను వదులుకుని సాధారణ ఎన్నికలలో తమకు తగిన ప్రాతినిధ్యం లభించనప్పుడు రాష్ట్రపతి, ప్రొవిన్షియల్ గవర్నర్లు ఆంగ్లో ఇండియన్లను శాసన సభలకు నామినేట్ చేయాలన్న నిబంధనలను అంగీకరించారు.[22]

వల్లభ్‌భాయ్ పటేల్ సంతకం చేసిన సలహా సంఘం నివేదిక ఇంకా ఇలా పేర్కొంది: "నిర్ణయాలు ఏకగ్రీవం కానప్పుడు వాటిని భారీ మెజారిటీతో ఆమోదించడం జరిగింది, ఆ మెజారిటీలో అల్పసంఖ్యాక వర్గాల సభ్యుల సంఖ్య గణనీయంగా వుంది."[23] బహుశా అది నిజమే అయివుంటుంది. 'రాష్ట్రాలూ-అల్పసంఖ్యాక వర్గాలు' అన్న కరపత్రంలో బి.ఆర్.అంబేడ్కర్ షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక నియోజకవర్గాలు తప్పనిసరిగా వుండాలని డిమాండ్ చేసినతరువాత దేశ విభజన జరిగింది. అనేక మంది ముస్లింలు కూడా దేశ విభజన కారణంగానే తమ అభిప్రాయాన్ని మార్చుకున్నారు. వాళ్లంతా ఇప్పుడు కాంగ్రెస్‌తో మమేకం కావాలంటే ఆ వివాదాస్పద డిమాండ్‌ను వదులుకోవాలని భావించారు. రిజర్వేషన్ లేదా ప్రత్యేక ప్రాతినిధ్యం అంశానికి సంబంధించినంతవరకు శిక్కులు ఇంకా తమ డిమాండ్‌లపై ఒత్తిడి చేసే స్థితిలోనే వున్నారు. శిక్కులకు తప్ప ఇతరులకు రిజర్వేషన్లు ఒప్పుకోవడం జరిగింది. ముఖర్జీ, మోడీల అభిప్రాయాలని క్రైస్తవులూ, పార్శీలూ అంగీకరించారో లేదో చెప్పడం కష్టం. ఇలాంటి అంశాలపై అల్పసంఖ్యాక వర్గాలు సొంత నిర్ణయాలు తీసుకోవాలనీ, అగ్రవర్ణ హిందువులపై ఆధారపడకూడదనీ భావించే వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్గతంగా, ప్రైవేటుగా ఆ ప్రత్యేక హక్కులను వదులుకోవాలని అల్పసంఖ్యాక వర్గాల మీద చాలా ఒత్తిడి తెచ్చారు. మరోపక్క అల్పసంఖ్యాక వర్గాలవారే స్వయంగా జాతి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, సొంత ప్రయోజనాలను పక్కనపెట్టి – కనీసం రాజకీయంగా వైవిధ్యం లేని సమాజాన్ని సృష్టించాలన్న ఉద్దేశంతో ఆ హక్కులను వద్దని భావించివుండవచ్చు. ఈ అంశంలో భారతీయ ముస్లింల పరిస్థితి చాలా సున్నితంగా వుండింది. దేశ విభజన వల్ల వారి సంఖ్య తగ్గిపోయింది. దాంతో వాళ్లు తక్కువ శక్తి వున్న, ఎక్కువగా అనుమానించబడుతున్న బృందంగా మారిపోయారు. అందువల్ల తాము అన్ని ప్రత్యేక రక్షణలను వదులుకుని

---

*22. పై రిపోర్ట్స్ లోనే, పేరా 6, పే.31–32. వెయిటేజ్ అంటే దేశంలో సాధారణ జనాభాలో తమ శాతాన్ని బట్టి ఒక కమ్యూనిటీకి వుండవలసిన దానికంటే ఎక్కువ మంది సభ్యుల ప్రాతినిధ్యం వుండటం. అడ్వైజరీ కమిటీ ఏ కమ్యూనిటీ ఈ ప్రతిపాదనను అంగీకరించకుండా నిర్ద్వంద్వంగా తిరస్కరించాయి.*

*23. పై రిపోర్ట్స్ లోనే, పేరా 2, పే.30.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్ దయాదాక్షిణ్యాలమీద ఆధారపడాలా? లేక తమకు గతంలో కంటే ఎక్కువ ప్రత్యేక నియోజకవర్గాలూ, రిజర్వేషన్లూ కావాలా? అన్న అంశంపై వాళ్లు నిలువునా చీలిపోయారు.[24] చిట్టచివరకు ఆంగ్లో ఇండియన్లు, దళితులు మినహా మిగతా అల్పసంఖ్యాక వర్గాలతో కలిసి శాసన సభలో రిజర్వేషన్లను కూడా వదులుకునేందుకు సిద్ధపడ్డారు. తమ త్యాగం వల్ల మెజారిటీవర్గమైన హిందువులు తమను సానుకూలంగా చూస్తారని ఆశించారు.

జులై–ఆగస్ట్ నెలలో జరిగిన సమావేశాల్లో రాజ్యాంగ నిర్ణయ సభ తిరిగి నిర్వాహక ప్రాతినిధ్యం అంశాన్ని చేపట్టింది. అప్పటికింకా రాజ్యాంగ నిర్ణయ సభ విభజన స్వభావాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదు. ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నిబంధనలను సభ ఆమోదించింది. రాష్ట్రపతి కేంద్ర ఎగువ సభకు (అప్పటికి దానిని కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ అని పేరుపెట్టారు) పదిమంది సభ్యులను నామినేట్ చేయాలన్న కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికను స్వల్పంగా సవరించారు. ఎన్నుకున్న ప్రొవిన్షియల్ శాసన సభల సభ్యులతోపాటు ఐరిష్ రాజ్యాంగంలో మాదిరిగా, నిర్వాహక ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఇరవై ఐదుమంది సభ్యులను ఎన్నుకుంటారు.[25] బి.ఎన్.రావు ముసాయిదా రాజ్యాంగంలో ఈ నిబంధనలన్నీ యథాతథంగా పొందుపరచబడ్డాయి.

ముసాయిదా రాజ్యాంగం వచ్చేసరికి రాజ్యసభలో నిర్వాహక ప్రాతినిధ్యం పోయింది. రాష్ట్రపతికి (కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికలో వున్నట్టు) వివిధ రంగాలలో వృత్తినిపుణులైన కొద్ది మంది సభ్యులను నామిటనేట్ చేసే అధికారం తిరిగి కల్పించారు. వయోజన ఓటు హక్కు రావడంవల్ల వాణిజ్యానికీ పరిశ్రమలకూ కార్మికులకూ సంబంధించి ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని ముసాయిదా కమిటి తొలగించింది. ఎందుకంటే గతంలో ఐరిష్ రాజ్యాంగంలో జాబితా పద్ధతి (పానెల్ సిస్టమ్) ఎన్నిక విధానం ఆచరణలో విఫలమైనట్టు రుజువయింది.[26] ఈ విషయం ముసాయిదా కమిటీకి బి.ఎన్.రావు ద్వారా తెలిసింది. 1947 నవంబర్‌లో ఆయన ఐర్లండ్‌ను సందర్శించినప్పుడు అక్కడ నిర్వాహక ప్రాతినిధ్యం చాలా దయనీయంగా పనిచేస్తున్నట్టు ఐరిష్ అటార్నీ జనరల్, ద వలేరాలు బి.ఎన్.రావుకు

---

*24. సిఎడి VIII లో ముస్లిం సభ్యుల ఉపన్యాసాలు చూడండి, 8, 9, ప్రత్యేకించి తాజముల్ హుసేన్, సిఎడి VIII, 9, 336 పే. కొంతమంది కాంగ్రెస్ ముస్లింలు, ముస్లింలీగ్ సభ్యులు ప్రత్యేక నియోజకవర్గాలనూ, సీట్ల రిజర్వేషన్‌నూ సమర్థించినట్టు ఆరోపణ వుంది.*

*25. రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించిన యుసిసి నివేదికలు, పేరా 14; రిపోర్ట్స్, సెకండ్ సిరీస్, పే. 16.*

*26. ముసాయిదా రాజ్యాంగం, అధికరణం 67 పాదసూచిక, పే. 28. ఇదేకాలంలో కాంగ్రెస్ రాజ్యాంగ కమిటీ కూడా పార్టీ రాజ్యాంగంలో నిర్వాహక ప్రాతినిధ్యాన్ని చేర్చే అవకాశాన్ని పరిశీలించింది. 22 జనవరి 1948నాటి ఒక నోట్‌లో ఎఐసిసి 'నిర్వాహక ప్రాతినిధ్య భావనకు మద్దతుపలకడం' జరిగిందనీ, కానీ దానిని ఆచరణలో పెట్టడం కష్టమని పేర్కొంది; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 3–ఎ/48.*

Poor Students Book - Free Cost Education

తెలియజేశారు. వీలు చిక్కితే తమ రాజ్యాంగంలో మార్చాలనుకునే మూడు అంశాల్లో ఇది ఒకటని ద వలేరా బి.ఎన్.రావుకి చెప్పారు.[27] అయితే ప్రొవిజనల్ రాజ్యాంగాలకు సంబంధించి ముసాయిదా కమిటీ నిర్వాహక ప్రాతినిధ్యం నిబంధనలను అసలు పరిశీలించలేదు.

ముసాయిదా రాజ్యాంగంలోని శాసన సభకు సంబంధించిన నిబంధనలపై చర్చను 3 జనవరి 1949న ప్రారంభించారు. అప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ ఒక క్లాజు తర్వాత మరో క్లాజును పరిశీలిస్తూ పార్లమెంటు నిర్మాణానికి సంబంధించిన అధికరణం 67 వరకు వచ్చింది. అంతకు అనేక రోజులకు ముందు శాసన సభల్లో అల్ప సంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం తిరిగి పరిశీలించేందుకు సలహా సంఘం సమావేశమయింది. రాజ్యాంగ నిర్ణయ సభలో జరిగిన చర్చను– అసలు ఆ సమావేశంలో ఏం జరిగివుంటుందనే దృష్టితో చూస్తే బాగా అర్థమవుతుంది. ఆగస్ట్ 1947 తర్వాత భారీ మార్పులు వచ్చాయి కాబట్టి చాలామంది సభ్యులు అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లు రిజర్వు చేయడాన్ని రద్దు చేయాలని సూచించారు. ఆ మేరకు తీర్మానం ప్రవేశపెట్టేందుకు కమిటీలోని ముగ్గురు సభ్యులు నోటీసు ఇచ్చారు.[28] ఆ దిశలో భావోద్వేగాలు క్రమక్రమంగా పెరిగాయి. అల్పసంఖ్యాక వర్గాల భయాలను వల్లభ్‌భాయ్ పటేల్ పరిగణనలోకి తీసుకున్నారు. అయితే ఆయన గొప్ప వ్యూహకర్త కాబట్టి తనకోసం ఆ పనిని ఇతరులు పూర్తి చేసేంతవరకూ వేచిచూడాలని నిర్ణయించుకున్నారు. రిజర్వేషన్ వదులుకోవాలని ఏ అల్పసంఖ్యాక వర్గంపైనా ఒత్తిడి చేయకూడదని ఆయన సూచించారు. ఉదాహరణకి ముస్లింలు తమలో తాము చర్చించుకుని ఒక ఒప్పందానికి వచ్చి తమకు ఎలాంటి రిజర్వేషన్ అవసరం లేదన్న ప్రతిపాదనతో ముందుకు వస్తే అప్పుడు దానిని అంగీకరించవచ్చు. అయితే ఆ ప్రతిపాదనలు ఇతర మతాలనుంచి రాకూడదు' అన్నారు పటేల్.[29] ఇంకా తుది నిర్ణయం తీసుకోకముందే ఈ రిజర్వేషన్ అంశం ప్రమాదంలో పడింది. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులందరికీ అది ఎలాగూ పోతుందని అప్పటికే అర్థమై వుంటుంది.

నాలుగు రోజుల అనంతరం సలహా సంఘం సమావేశ ధోరణికి ప్రతిస్పందనగా రాజ్యాంగ నిర్ణయసభలో– నలుగురు ముస్లింలూ, ఒక శిక్కు ప్రముఖుడూ రాజ్యసభ, ప్రజాప్రతినిధుల సభ రెండూ దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎన్నుకోబడాలంటూ

---

*27. బి.ఎన్.రావు అమెరికా, కెనడా, ఐర్లండ్, ఇంగ్లండ్ దేశాల పర్యటన అనుభవం నుంచి, 'ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 309, 311.*

*28. ఆ సభ్యులు హెచ్.సి.ముఖర్జీ, క్రైస్తవుడు; తజముల్ హుసేన్, షియా ముస్లిం; ఎల్.కె.మైత్రా, హిందువు. షియా ముస్లిం మతంలో హుసేన్ సభ్యత్వం కొంత ప్రముఖమైనది. బ్రిటిష్ హయాంలో భారతదేశంలో షియా ముస్లింలు, సున్నీ ముస్లింలలాగా రిజర్వేషన్‌ను గట్టిగా సమర్థించలేదు. వాళ్లు జిన్నాకు లేదా ముస్లిం లీగ్‌కు కూడా పెద్ద మద్దతుదార్లేమీ కాదు. చూ. అడ్వైజరీ కమిటీ మీటింగ్ మినిట్స్ తేదీ 30 డిసెంబర్ 1948; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్4–సి/47.*

*29. పైదానిలోనే, అడ్వైజరీ కమిటీ నివేదిక తేది 11 మే 1949 కూడా చూడండి; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే.241.*

Poor Students Book - Free Cost Education

డిమాండ్ చేశారు. రిజర్వేషన్ పోయాక తమ అల్పసంఖ్యాక బృందాలకు పార్లమెంటులో ఉనికి లేకుండా పోతుందని వాళ్లు భావించినట్టున్నారు. అందుకే మరో పద్ధతిలో తమ వర్గానికి ప్రాతినిధ్యం కల్పించాలని ఆకాంక్షించారు. ఒకప్పటి అకాలీ శిక్కుల నాయకుడూ, 1962 నుంచీ లోకసభ స్పీకరూ అయిన హుకుమ్ సింగ్ మాట్లాడుతూ దామాషా ప్రాతినిధ్యం అల్పసంఖ్యాక వర్గాల ప్రయోజనాలను కాపాడుతుందనీ, అదేసమయంలో ప్రత్యేక నియోజక వర్గాలలోని, రిజర్వేషన్లలోని మతతత్వ ప్రభావాన్ని అధిగమిస్తుందనీ అన్నారు.[30] కె.ఎస్.కరీముద్దీన్ ముస్లింల పక్షాన మాట్లాడుతూ తను దామాషా ప్రాతినిధ్యాన్ని సమర్థిస్తున్నాననీ, ఎందుకంటే ఒకే ఓటు విధానం, ఒకే సభ్యుడి నియోజకవర్గం అనేవి అధిక సంఖ్యాకుల నిరంకుశత్వానికి దారితీస్తాయనీ అన్నారు.[31]

ప్రజా ప్రతినిధుల సభలో దామాషా ప్రాతినిధ్య ఉద్యమానికి దాదాపు ఎలాంటి మద్దతూ లేదు. ఆ విధానం అమలు చేయడం చాలాకష్టం అలాగే నిరక్షరాస్య ఓటరు దానిని అర్థం చేసుకోవడం కూడా కష్టమే కాబట్టి రాజ్యాంగ నిర్ణయ సభ దానిని తిరస్కరించింది. అయితే పార్లమెంటరీ వ్యవస్థకు దామాషా ప్రాతినిధ్యంతో పొంతన లేకపోవడమే అసలు కారణం. డా.బి.ఆర్.అంబేడ్కర్ దామాషా ప్రాతినిధ్యం విచ్ఛిన్నకర ప్రభుత్వాన్ని సృష్టిస్తుందనీ, మంత్రివర్గ ప్రభుత్వం విజవయంతంగా నడవాలంటే ఒక మెజారిటీ పార్టీ తప్పనిసరిగా వుండాలనీ రాజ్యాంగ నిర్ణయ సభకు సూచించారు. భారతదేశానికి ఐక్యత, బలం చాలా అవసరం. శాంతి భద్రతలను కాపాడాలంటే సుస్థిర ప్రభుత్వం తప్పనిసరిగా వుండాలి' (చప్పట్లు) అన్నారు.[32]

రాజ్యసభ విషయంలో మాత్రం పరిస్థితి ఇందుకు పూర్తివిరుద్ధంగా వుంది. క్లుప్తంగా, నామమాత్రంగా జరిగిన చర్చ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ రాజ్యసభలో దామాషా ప్రాతినిధ్య విధానానికి అనుకూలంగా తీర్మానం చేసింది. అసలు ఈ అంశం సభలో

---

*30. సిఏడి VII, 32, 1249–50. 25 అక్టోబర్ 1948 నాటి సమావేశంలో అకాలీలు శిక్కులకు గత పోరాటాల్లో తమకు కలిగిన నష్టానికి పరిహారంగా తమకు ప్రత్యేక నియోజక వర్గాలు కావాలనీ, తూర్పు పంజాబ్, శాసన సభలో 50 శాతం వెయిటేజి, కేంద్ర ప్రజా ప్రతినిధుల సభలో 5 శాతం వెయిటేజీ కావాలనీ డిమాండ్ చేయాలని నిర్ణయించుకున్నారు. అప్పటికి పదినెలల నుంచీ అధిక సంఖ్యాక వర్గం యొక్క తీవ్రమైన మతతత్వ దోరణి వల్ల ఈ డిమాండ్లు తలెత్తాయి. 'వ్యూస్ ఆఫ్ ది అకాలీ దళ్ ఆన్ ది డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, స్పెషల్ ఫైల్.*

*31. పైదానిలోనే, పే. 1233.*

*32. పైదానిలోనే, పే. 1262. బి.ఎన్.రావు ఐర్లండ్ పర్యటనవల్ల ఐరిష్ అటార్నీ జనరల్, ద వలేరా లు నిర్వాహక ప్రాతినిధ్యాన్ని ఎంతగా వ్యతిరేకించారో దామాషా ప్రాతినిధ్యాన్నీ అంతగానే వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసింది. ద వలేరా 'నిర్వాహక ప్రాతినిధ్యం ఏ రూపంలో, ఏ పద్ధతిలో వున్నా తాను తొలగిస్తానని అన్నట్టు రావు నివేదించారు. ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్ ఇన్ ది మేకింగ్, పే.310. దామాషా ప్రాతినిధ్యాన్ని సభ తిరస్కరించిన నేపథ్యంలో భారతదేశంలో ఎన్నికలపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యల కోసం చూ. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, అధ్యాయం–9.*

Poor Students Book - Free Cost Education

చర్చకు రాకముందే ఎప్పటిలాగే పార్టీ సమావేశంలో ముందే నిర్ణయం తీసుకునివుంటారని ఇది సూచిస్తోంది. ఇందుకు అనేక కారణాలున్నాయి. అప్పటికే ప్రొవిన్షియల్ రాజ్యాంగంలో ఇది అమలులోవుంది. అక్కడ దిగువ సభ దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎగువ సభలోని మూడింట ఒక వంతు మంది సభ్యులను ఎన్నుకొంటారు. ఇందుకు ఇతర దేశాల రాజ్యాంగాల పూర్వోదాహరణలు కూడా వున్నాయి. అయితే ఈ నిబంధనవల్ల మతపర బృందాలు లేదా రాజకీయ బృందాలు – ప్రత్యేకించి ఏ అధికారాలూ లేని రాజ్యసభల వల్ల ఏవిధంగా ప్రత్యేక ప్రయోజనాలు పొందుతాయో అర్థం చేసుకోవడం కష్టమే. బహుశ ఇది కొంతవరకు అల్పసంఖ్యాక వర్గాల భయాలను తగ్గించే కృషిలో భాగమై వుండవచ్చు.[33]

శాసన సభల్లో మతపరమైన అల్పసంఖ్యాక వర్గాలకు సీట్ల రిజర్వేషన్‌పై 1949 మే నెలలో రాజ్యాంగ నిర్ణయ సభ తుది నిర్ణయం తీసుకుంది. హెచ్.సి.ముఖర్జీ తీర్మానాన్ని చర్చించేందుకు సలహా సంఘం మే 11న సమావేశమయింది. రిజర్వేషన్‌ను రద్దు చేయాలనే ఆ తీర్మానంపై అంతకు ముందరి నెలల్లోనే మద్దతును కూడగట్టుకోవడం జరిగింది. తీర్మానాన్ని ప్రవేశపెడుతూ ముఖర్జీ "అన్ని మతపర బృందాలకూ కావలసిన రక్షణలు ఇప్పటికే రాజ్యాంగంలో వున్న ప్రతికూల హక్కులే తప్ప శాసన సభల్లో రక్షణలు కావు" అన్నారు. ఇకనుంచీ ఉపజాతులూ, అల్పసంఖ్యాక వర్గాలు అనే భేదభావంతో ఎవరూ ఆలోచించకూడదు. నేను ఎల్లప్పుడూ భారతదేశమంతా ఒకే జాతిగా భావించుకున్నాను' అన్నారు.[34] అక్కడున్న వారిలో దాదాపు ప్రతిఒక్కరూ ఆయన చెప్పిన అంశాలతో ఏకీభవించారు. ఆర్.కె.సిధ్వా తను పార్శీలకు రిజర్వేషన్‌ను వ్యతిరేకిస్తున్నాగానీ హోమీ మోడీ మాత్రం రిజర్వేషన్ వుండాలనే కోరుకున్నారు. శిక్కులు సుదీర్ఘ చర్చల అనంతరం శిక్కు షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన కొన్ని పరిస్థితులను చక్కదిద్దితే రిజర్వేషన్‌ను, వెయిటేజ్ డిమాండ్‌ను తాము వదులుకుంటామన్నారు. అంతకు ముందు రాజ్యాంగ నిర్ణయ సభలోని శిక్కులకూ ఈస్ట్ పంజాబ్ శాసన సభలోని శిక్కులకూ మధ్య జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని చర్చించారు. రాజ్యాంగ నిర్ణయ సభలో ముస్లింలీగ్ ప్రతినిధి నజీరుద్దీన్ అహ్మద్ రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్‌కు పశ్చిమ బెంగాల్ లోని ముస్లింలు రిజర్వేషన్ కోరుకోవడం లేదంటూ లేఖ రాసినట్టున్నారు. ముస్లింల సహజ ప్రతినిధిని అని స్వయంగా చెప్పుకునే యునైటెడ్ ప్రావిన్సులకు చెందిన ముస్లింలీగ్ ప్రతినిధి బేగమ్ ఐజాజ్ రసూల్ ముస్లింలు జాతీయ ప్రయోజనాలకంటే తమ సొంత ప్రయోజనాల రీత్యానే రిజర్వేషన్‌ను వద్దంటున్నారని చెప్పారు.

---

*33. ఈ నిబంధన వల్ల రెండో సాధారణ ఎన్నికలలో ముస్లింలు మొత్తం రాజ్యసభ సభ్యత్వంలో 10.7 శాతం సీట్లు పొందారు. అంటే జాతీయ జనాభాలో ముస్లింల నిష్పత్తికంటే ఇది కొంత ఎక్కువ.*

*34. అడ్వైజరీ కమిటీ మీటింగ్ ప్రొసీడింగ్స్, 11 మే 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/19(11)/కాన్స్ 49. ఈ సమావేశానికి సంబంధించి ఇక్కడ పేర్కొన్న వివరాలన్నీ ఇందులోంచి సేకరించినవే.*

Poor Students Book - Free Cost Education

ప్రత్యేక నియోజకవర్గాల సమస్య తొలగిపోవడంతో దేశంలో చాలామేరకు విషం కూడా పోయినట్టేనని నెహ్రూ భావించారు. అల్పసంఖ్యాక వర్గాలు డిమాండ్ చేసివుంటే తాను ఏదో ఒక రూపంలో రిజర్వేషన్ పథకానికి ఒప్పుకుని వుండేవాడినని కూడా అన్నారు. అయినప్పటికీ 'ఈ రిజర్వేషన్ వ్యవహారం నిజంగా అర్థంలేనిది' అని భావించారు. షెడ్యూల్డ్ కులాల సభ్యులవి ఇందుకు పూర్తిగా విరుద్ధమైన భావాలు. వాళ్ల తరపున మాట్లాడుతూ మునిస్వామి పిళ్ళై'ముఖర్జీ తీర్మానంలో షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు రిజర్వేషన్ కల్పించకపోవడం, మరీ ముఖ్యంగా 1947 ఆగస్ట్ కమిటీ రిపోర్ట్ సందర్భంగా గాంధీ వ్యక్తిగతంగా ఆమోద ముద్రవేసినప్పటికీ అమలుపరచకపోవడం ఆశ్చర్యంగా వుంది అన్నారు. ముఖర్జీ తీర్మానాన్నీ పిళ్ళై చేసిన సవరణనూ చేర్చి సమావేశం ఆమోదించింది. 'శాసనసభల్లో షెడ్యూల్డ్ కులాలకు తప్ప ఇతర అల్పసంఖ్యాక వర్గాలకు రిజర్వేషన్ విధానాన్ని రద్దుచేయడమైనది' అంటూ తీర్మానాన్ని ఆమోదించారు.[35]

రెండు వారాల అనంతరం రాజ్యాంగ నిర్ణయ సభ సలహా సంఘం నివేదికను చర్చించింది. రెండు రోజులపాటు సాగిన ఆ చర్చలో సభ్యులంతా కమిటీ నిర్ణయానికి పూర్తిగా మద్దతు ఇచ్చారు. ఇద్దరు ముస్లిం సభ్యులు మహమ్మద్ ఇస్మైల్, మహమ్మద్ సాదుల్లా రిజర్వేషన్‌ను సమర్థించారు. కానీ ఇతర ముస్లింలు దానిని వ్యతిరేకించారు. సలహా సంఘంలో జరిగినట్టే చీలికవాదం ఓడిపోయి ఐక్యత గెలిచింది. 'అన్ని రకాల ప్రజలకూ అంతా మంచి చేసేందుకు అవసరమైన జ్ఞానాన్నీ, శక్తినీ ఆ భగవంతుడు మనకు ప్రసాదించు గాక' అన్నారు వల్లభ్‌భాయ్ పటేల్. ఆ ఆశీర్వాదంతో రాజ్యాంగ నిర్ణయ సభ మతతత్వానికి చట్టబద్ధ ప్రాతిపదికను నిర్మూలించేసింది.[36]

ముసాయిదా రాజ్యాంగంలో బ్రిటిష్ కాలం నాటి ప్రత్యేక ప్రయోజన ప్రాతినిధ్య పథకంలో ఒకే ఒక్క నిబంధన అవశేషం మాత్రం మిగిలిపోయింది. అదే ప్రొవిన్షియల్ శాసన సభల ఎగువ సభల్లో నిర్వాహక ప్రాతినిధ్యాన్ని కల్పించే 150 వ అధికరణం.

---

*35. పైదానిలోనే; వల్లభ్ భాయ్ పటేల్ చెప్పినదాని ప్రకారం సమావేశంలో 40 మంది సభ్యులు పాల్గొంటే ఒకే ఒక్కరు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశారు. చూ.సిఎడి VIII, 8, 271; కమిటీ రిపోర్ట్ కోసం చూ. రిపోర్ట్ ఆఫ్ ది అడ్వైజరీ కమిటీ, తేది 11 మే 1949; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే. 240-5.*

*36. సిఎడి VIII, 9, 354. ముస్లింలకు సబంధించినంతవరకు ఇప్పటి వరకు శాసన సభల్లో రిజర్వేషన్ లేకపోవడంవల్ల వారు పెద్దగా నష్టపోలేదు. అయితే తమ జనాభాకు తగిన నిష్పత్తిలో వారు ప్రాతినిధ్యం వహించలేదు. ఇందుకు ఒకవిధంగా లోపం వారిదే. వారే తగినంతమంది అభ్యర్థులను నిలబెట్టలేకపోయారు. వారి జనాభా ప్రకారం ముస్లింలకు లోక్‌సభలో 49 సీట్లుండాలి. కానీ 1952, 1957 సాధారణ ఎన్నికలలో వారికి వరుసగా 28, 26 సీట్లే లభించాయి. రాష్ట్రాల శాసన సభల్లో కూడా వారి ప్రాతినిధ్యం తగ్గిపోయింది. మామూలుగా చెప్పాలంటే వారి జనాభా నిష్పత్తికంటే తక్కువ. ఈ అంశంపై ఒక మంచి వ్యాసం కోసం చూ. శిశిర్ కే. గుప్తా, ముస్లిమ్స్ ఇన్ ఇండియన్ పాలిటిక్స్, 1947-60, ఇండియా త్రైమాస పత్రికలో, వాల్యూమ్ XVIII, నెం.4, 1962.*

Poor Students Book - Free Cost Education

1949 మేలో అసెంబ్లీ పార్టీలో అసంతృప్తి మొదలయింది. తొమ్మిదవ రాజ్యాంగ నిర్ణయ సభ సదస్సులో తొలినాడు అంటే 1949 జులై 30న నిర్వాహక ప్రాతినిధ్యం పట్ల బహిరంగంగా అసంతృప్తి వ్యక్తమయింది. కానీ శాసన మండళ్ల స్వరూపంలో ఏ ప్రత్యామ్నాయాన్నీ చూపలేకపోయింది. డా.బి.ఆర్.అంబేడ్కర్ మాట్లాడుతూ 'కేంద్రంలో నిర్వాహక ప్రాతినిధ్యాన్ని తొలగించి ప్రావిన్సులలో కొనసాగించడంలో అర్థంలేదు' అన్నారు. ఐర్లండ్‌లో నిర్వాహక ప్రాతినిధ్యం పనిచేయలేదంటూ బి.ఎన్.రావుకు అక్కడివాళ్లిచ్చిన సలహాను టి.టి.కృష్ణమాచారి గుర్తుచేశారు. కేవలం బాగా ఆస్తి వుందని ఏ ఒక్కరికీ శాసన మండలిలో చోటు కల్పించకూడదని శ్రీమతి బెనర్జీ అన్నారు. ఈవిధంగా 150వ అధికరణంపై ఎన్ని విమర్శలు వచ్చినా దానికి ప్రత్యామ్నాయ నిబంధన మాత్రం రాలేదు.[37] అంబేడ్కర్ ఎగువ సభల పరిమాణాన్ని నిర్దేశిస్తూ వాటి ఏర్పాటు నిర్ణయాన్ని పార్లమెంటుకు అప్పగిస్తూ ఒక కొత్త అధికరణాన్ని ప్రతిపాదించారు.[38] దానిపై కూడా పెద్ద ఎత్తున విమర్శ వచ్చింది. ఇలాంటి సమస్యలను రాజ్యాంగ నిర్ణయ సభ పార్లమెంటుకు ఎందుకు వదిలేయాలి? ఈ సమస్య పరిష్కారంలో రాజ్యాంగ నిర్ణయ సభ కంటే పార్లమెంటు ఎలా మెరుగైనది? అని ప్రశ్నించారు. సభ వెలుపల వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధులు తమ ప్రత్యక్ష సౌకర్యాలను రద్దుచేసినందుకు సభకు ఉపన్యాసాలు, ఉత్తరాల ద్వారా నిరసనలు తెలియజేశారు. అనేక గంటలపాటు చర్చ జరిగిన తరువాత చివరికి ఆ అధికరణాన్ని నిలిపి వేశారు.

దాదాపు మూడు వారాల తరువాత ఆగస్ట్ 19న బి.ఆర్.అంబేడ్కర్ ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టారు. చివరకు అదే రాజ్యాంగంలో అధికరణం 171గా చోటు చేసుకుంది. శాసన మండళ్లలో సగం సీట్లు – ప్రాంతీయ నియోజకవర్గాలలోని ప్రత్యేక నియోజకవర్గాల నుంచి పురపాలక, జిల్లా తదితర స్థానిక ప్రభుత్వ సంస్థలూ, పట్టభద్రులూ, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో కూడిన ఓటర్లచే ప్రత్యక్ష పద్ధతి ఎన్నికల ద్వారా ఎన్నుకోవాలి. మూడింట ఒకవంతు మంది సభ్యులను దిగువ సభ సభ్యులు తమ లోంచి కాకుండా బయటివారి నుంచి దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎన్నుకోవాలి. మిగిలిన ఆరింట ఒక వంతు మంది సభ్యులను గవర్నర్ నామినేట్ చేయాలి. ఈ ఏర్పాట్ల పట్ల కొంత అనిశ్చితి వుండింది. అయితే కొత్త అధికరణం పార్లమెంటుకు ఎగువ సభల కూర్పును అవసరం అనుకుంటే సవరించే అధికారాన్ని కల్పించింది.[39] కానీ ఇంతవరకు అలాంటి మార్పు జరుగలేదు.

---

*37. సిఎడి IX, 1, 33. ఈ చర్చ సంపూర్ణ వివరాలకోసం చూ. ఇందులోనే పే.1–37.*

*38. ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులతో ముసాయిదా కమిటీ 1949 జులై 22న జరిపిన సమావేశంలో ఈ నిర్ణయానికి వచ్చారు. చూ. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్. నెహ్రూకు ఈ అభిప్రాయం బలంగా వుండింది.*

*39. సిఎడి IX, 13, 473–4. పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రభుత్వాధికారుల ప్రత్యేక నియోజకవర్గాలు అనేవి అధికరణం 150కి చేసిన ఒక సవరణలోంచి ఏర్పడినట్టు అనిపిస్తోంది.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కేవలం భారతదేశ రాజకీయ జీవితాన్ని అభివృద్ధిపరిచే వేదికను మాత్రమే కల్పించారు. జాతీయ సమైక్యత అనే సంక్లిష్టమైన అంశాన్ని చేపట్టలేకపోయారు. కానీ, రాజకీయ (సామాజిక) ఏకీకరణకు, సయోధ్యకు 1909 నుంచీ అడ్డుగోడలుగా వుంటున్న ప్రత్యేక నియోజకవర్గాలను, 1885లో మున్సిపల్ కౌన్సిళ్లలో ప్రవేశపెట్టిన నిర్వాహక ప్రాతినిధ్యాన్ని తొలగించారు. భారతీయులు చెప్పుకుంటున్నట్టు తమ దేశంలో మౌలిక ఏకత్వం వుందన్న అంశాన్ని రుజువుచేసుకుంటారా అనేది భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న అవుతుంది.

## రెండు సభల సమస్య

రాజనీతి శాస్త్రంలో అత్యంత చికాకు పరిచేది రెండు సభల సమస్య అంటారు బి.ఎన్.రావు, తన రాజ్యాంగపరమైన పూర్వోదాహరణల్లో. ఎందుకంటే రాజ్యాంగ నిర్ణయ సభ సమాఖ్య రాజ్యాంగాన్ని, ప్రావిన్షియల్ రాజ్యాంగాన్ని రెండింటినీ రూపొందిస్తుంది. రెండు సభలకు సంబంధించిన అనేక శాస్త్రీయ వాదనలు ఈ రెండు రాజ్యాంగాలకూ ఒకేలా వర్తించినప్పటికీ వాటిని తప్పనిసరిగా రెండు సార్లు చర్చించాల్సి వచ్చింది.

1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ ద్వారా భారత దేశం కోసం జాతీయ శాసన సభ పేరిట మొట్టమొదటి ఎగువ దిగువ సభలతో కూడిన చట్ట సభ ఏర్పాటయింది. కానీ దేశంలోని వివిధ ప్రావిన్సులకూ, రాష్ట్రాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలనే నియమం రీత్యా న్యూ ఢిల్లీలోని ఎగువ సభ ఎన్నడూ 'సమాఖ్య' పాత్రను పోషించలేదు. అయితే 1919లో ఈ సమాఖ్య సమస్య తలెత్తలేదు. ఎందుకంటే అప్పుడు భారతదేశంలో వున్నది సమాఖ్య సూత్రాలపై ఏర్పడిన ప్రభుత్వం కాదు, ఇతరుల నుండి సంక్రమించిన అధికారం అది. నెహ్రూ రిపోర్ట్‌లో పేర్కొన్నట్టు సమాఖ్య నిర్మాణంలో దిగువ సభలో కంటే 'ఒకవిధమైన ప్రశాంత వాతావరణంలో' చట్టాన్ని పునఃపరిశీలించే అవకాశం కల్పించడం కోసం ఎగువ సభలు వుంటాయి. ప్రత్యేకించి మతతత్వ భావోద్వేగాలు ఎక్కువగా వున్న భారతదేశంలో ఎగువ సభ ఆవశ్యకత ఎంతైనా వుందని ఆ నివేదిక రచయితలు నమ్ముతున్నారు.[40]

---

'పరిణామంలోనూ, ప్రావిన్సుల జనాభాలోనూ వున్న గణనీయమైన తేడాల' *ఆ సవరణ ముసాయిదాను ఎస్.ఎల్.సక్సేనా జులై 30న ఆ అధికరణం తొలిసారి చర్చకు వచ్చినప్పుడు ప్రతిపాదించారు. చూ. సిఎడి IX, 1, 24. కొంతవరకు బాబు రాజేంద్ర ప్రసాద్ జోక్యం కారణంగా బి.ఆర్.అంబేద్కర్ ఆ అధికరణాన్ని ప్రతిపాదించారు. రాజేంద్ర ప్రసాద్ జులై 29న ఎగువ సభల కూర్పును పార్లమెంటుకు వదిలేస్తే ఎన్నికలప్రక్రియకు ఆటంకమనీ, ఇతర సమస్యలు వస్తాయని లేఖ రాశారు. శాసన మండళ్ల ఏర్పాటుకు ఒక పథకాన్ని రూపొందించాలనీ, అయితే ఆ కూర్పులో మార్పులు చేర్పులు చేసే అధికారాన్ని పార్లమెంటుకు కల్పించాలనీ ఆయన సూచించారు. అంబేద్కర్‌కు రాజేంద్ర ప్రసాద్ రాసిన లేఖ తేది 29 జులై 1949; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, రాండమ్ లెటర్స్ ఫైల్.*

*40. నెహ్రూ రిపోర్ట్, పే.94.*

Poor Students Book - Free Cost Education

కారణంగా అమెరికా సెనేట్ నమూనాను నివేదిక తిరస్కరించింది. అయితే పెద్ద ప్రావిన్సులతో పోలిస్తే చిన్న ప్రావిన్సుల స్థాయి పూర్తిగా తగ్గకుండా 'అసమత్వం లేకుండా చేయడానికి' ఎగువ సభలో చిన్న ప్రావిన్సుల సభ్యుల సంఖ్యను పెంచాలని నివేదిక సిఫారసు చేసింది. ఆ నివేదిక ప్రకారం కేంద్ర ఎగువ సభ సభ్యులను ప్రొవిన్షియల్ శాసన సభలు ఎన్నుకుంటాయి. కాబట్టి కేంద్రంలో తమకు తగిన ప్రాతినిధ్యం వుందన్న భావన ప్రావిన్సులకు కలుగుతుంది.[41]

ఎగువ సభలో రాజ్యాంగపరమైన యూనిట్లకు సమాన ప్రాతినిధ్యం లభించకపోవడానికి అఖిల పక్ష సమావేశంలో ఫెడరల్ స్ట్రక్చర్ సబ్ కమిటీ ఈ కారణాలనే పేర్కొంది. సాధారణ ప్రజాభిప్రాయం సమాన ప్రాతినిధ్యాన్ని హర్షిస్తుందా అనేది అనుమానమే అని సబ్ కమిట అభిప్రాయపడింది.[42] ఈ భావన 1935 చట్టంలో వ్యక్తమయింది. సప్రూ కమిటీ ఈ అంశంపై ఎలాంటి సిఫారసులూ చేయలేదు. అందువల్ల ఇది రాజ్యాంగ నిర్ణయ సభ ముందుకు వచ్చింది.

రెండో సభ విషయంలో బి.ఎన్.రావు తన 'ప్రిసీడెంట్స్'లో కొంత వివరంగానే చర్చించారు. 'సమాఖ్య రాజ్యాంగాలు రెండోసభ అవసంమనే భావించినప్పటికీ అమెరికా, ఆస్ట్రేలియాల్లో తప్పితే అవి ఎక్కడా లేవు. రెండో సభకు మద్దతుగా పేర్కొనే నాలుగు వాదనలను ఆయన ఇలా పేర్కొన్నారు: 1. సంప్రదాయం, 2. సంపన్న వర్గాలు, ఇతర స్వప్రయోజనాపరులు తమను తాము మెజారిటీ నుంచి కాపాడుకోవడం, 3. తొందరపాటుతో చేసే చట్టాలను తనిఖీ చేసేందుకు ఒక వ్యవస్థ వుండాలని ప్రజాస్వామ్యాన్ని నమ్మే వారు నిజాయితీగా భావించడం, 4. దిగువ సభలో సాధ్యంకాని అంశాలకు రెండోసభలో ప్రాతినిధ్యం కల్పించాలన్న ఆకాంక్ష. ఇక రెండో సభకు వ్యతిరేకంగా వినిపించే వాదనల్లో – ఎగువ సభలు అప్రజాస్వామికమైనవనీ, ప్రజాస్వామిక ప్రక్రియలకు అనవసరంగా అడ్డుపడుతూ అవి నెమ్మదిగా సాగేట్టు చేస్తాయి అనేవి ముఖ్యమైనవి.[43] బి.ఎన్.రావు వివరించిన ఈ అంశాలు ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభకు రెండో సభ గురించి చర్చించేందుకు ఒక ఆధారంగా ఉపయోగపడ్డాయి.

కేంద్ర ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలు 1947 జూన్ మొదట్లో జరిగిన సమావేశాల్లో ఈ అంశాన్ని పరిశీలించాయి. కేంద్ర రాజ్యాంగ కమిటీ ప్రొవిన్షియల్ శాసనసభల దిగువ సభ సభ్యులు ఎన్నుకునే ఎగువ సభల ప్రక్రియకు సానుకూలంగా వుంది. ప్రొవిన్షియల్ సభ్యులు ఐదు మిలియన్ల జనాభా వరకూ ప్రతి మిలియన్ జనాభాకు ఒక సభ్యుడు చొప్పున, ఆ తరువాత ప్రతి రెండు మిలియన్ల జనాభాకు ఒక సభ్యుడు

---

*41. పై రిపోర్ట్‌లోనే పే. 94–95.*

*42. అఖిల పక్ష సమావేశానికి (ఆర్.టి.సి.) ఫెడరల్ స్ట్రక్చర్ సబ్ కమిటీ సమర్పించిన నివేదిక, సిఎండి, 3778, పే. 218.*

*43. బి.ఎన్.రావు ప్రిసిడెంట్స్, థర్డ్ సిరీస్, పే. 146–8.*

Poor Students Book - Free Cost Education

చొప్పున వుంటారు. గరిష్ట సంఖ్య ఇరవై మించకూడదు.[44] సమాన ప్రాతినిధ్యాన్ని కేంద్ర రాజ్యాంగ కమిటీ ఎందుకు తిరస్కరించిందో నివేదికలో వివరించలేదు. కానీ అఖిల పక్ష సమావేశంలో కమిటీ సభ్యులు నెహ్రూ రిపోర్ట్ ఆలోచనలను ఆమోదించి వుంటారని మనం భావించవచ్చు. ఒకవేళ సమాఖ్యలో అన్ని రాజ్యాంగపరమైన యూనిట్లకు సమాన ప్రాతినిధ్యం కల్పిస్తే సంస్థానాల ధాటికి ప్రావిన్సులు కొట్టుకు పోతాయని బి.ఎన్.రావులాగే వాళ్లు కూడా భయపడి వుంటారు.[45]

ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలో రెండు సభల అంశం కొద్ది రోజుల్లోనే వివాదాస్పదంగా మారింది. ప్రొవిన్షియల్ రాజ్యాంగాలపై బి.ఎన్.రావు ప్రశ్నావళిలోని ప్రశ్నలకు వచ్చిన ఆరు సమాధానాల్లో ఐదు ఒక్క సభే వుండాలన్నాయి. కేవలం కె.ఎన్.కట్జు ఒక్కరే రెండు సభల వాదనను సమర్థించారు. రెండు సభల విధానాన్ని వ్యతిరేకించిన వారిలో అత్యంత శక్తిమంతుడైన బొంబాయి ప్రధాన మంత్రి బి.జి.ఖేర్ కూడా వున్నారు. 1935 చట్టం కింద బొంబాయిలో అప్పటికే రెండు సభలు వుండేవి. బి.ఎన్.రావు భవిష్యత్తులో తలెత్తబోయే సమస్యలను ముందే ఊహించారు. ఆయన ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ పరిశీలకోసం మే చివర్లో రాసిన 'ఒక నమూనా ప్రొవిన్షియల్ రాజ్యాంగం' అనే నివేదికలో రెండో సభ వుండాలా, వుంటే దాని కూర్పు ఏవిధంగా వుండాలి అనే అంశాన్ని ఆయా ప్రావిన్సుల ప్రతినిధుల నిర్ణయానికి వదిలివేయడం మంచిదని సూచించారు.[46] ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ ఆ ప్రకారమే ఎగువ సభలపై నిర్ణయాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ లోని ప్రొవిన్షియల్ ప్రతినిధివర్గానికే వదిలివేసింది. అయితే, ఒకవేళ ఎగువ సభ కావాలని నిర్ణయించుకుంటే ఆ సభ కూర్పు ఎలా వుండాలో వివరణ యిచ్చింది. దిగువ సభ పరిమాణంలో ఎగువ సభ పావువంతు వుండాలి అని పేర్కొంది. మనం ఇంతకు ముందే గమనించినట్టు ఎగువ సభకు సగం మంది సభ్యులను నిర్వాహక ప్రాతినిధ్యం ప్ధతిలో ఎన్నుకోవాలనీ, మూడింట ఒకవంతు మంది సభ్యులను దిగువ సభ సభ్యులు దామాషా ప్రాతినిధ్యం ప్రాతిపదికన ఎన్నుకోవాలనీ, మిగతా ఆరింట ఒకవంతు మందిని గవర్నర్ నామినేట్ చేయాలని నిర్దేశించింది. ఎగువ సభ అధికారాల గురించి

---

*44. యుసిసి రిపోర్ట్, పేరా 14; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 54. ఈ దామాషా విధానాన్ని బి.ఆర్.అంబేద్కర్, ఎన్.జి.అయ్యంగార్, కె.ఎం.మున్షీ, కె.ఎం.పణిక్కర్‌లతో కూడిన యుసిసి సబ్ కమిటీ రూపొందించింది. యుసిసి సమావేశ మినిట్స్ తేది 9 జూన్ 1947, ఐఎన్ఎ. ప్రావిన్సులకు వర్తింపజేసి ఈ విధానం మద్రాస్, యుపి, బీహార్‌లకు 20 మంది ప్రతినిధులను, బొంబాయి, పశ్చిమ బెంగాల్ మొదలైన వాటికి 12 మంది ప్రతినిధులను ఇచ్చింది.*

*45. బి.ఎన్.రావు 30 మే 1947 నాటి యూనియన్ రాజ్యాంగంపై నివేదికలోని ఒక నోటు. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.75. రావు ప్రశ్నావళికి యుసిసి సభ్యులు ఇచ్చిన సమాధానాల్లో కేవలం పణిక్కర్ ఒక్కరే అమెరికన్ నమూనాలో లాగా యూనిట్స్‌కి సమాన ప్రాతినిధ్యాన్ని సమర్థించారు. నలుగురు సభ్యులు సమాఖ్య శాసన సభలో ఒక ఎగువ సభ వుండాలని, వాటి సభ్యులను దిగువ సభల్లోని సభ్యులు ఎన్నుకోవాలని సూచించారు.*

*46. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 147 (నోట్).*

Poor Students Book - Free Cost Education

కేంద్ర లేదా ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీల్లో ఏదీ కూడా సవివరమైన సిఫారసులు చేయలేదు. ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ మాత్రం బి.ఎన్.రావు పేర్కొన్నట్టు ఈ అంశంలో 1935 చట్టాన్ని నమూనాగా తీసుకోవాలని సూచించింది. కేంద్ర రాజ్యాంగ కమిటీ మరింత ముందుకు వెళ్లి ద్రవ్య బిల్లులపై ఎగువ సభకే సంపూర్ణ అధికారం వుంటుందనీ, ఎగువ సభల అధికారం కేవలం సవరణలు సూచించడం వరకే పరిమితమనీ, ఆ సవరణలను దిగువ సభ తప్పనిసరిగా పాటించాలన్న నిబంధన కూడా ఏది లేదనీ పేర్కొంది.[47] ఇతర అంశాలలో మాత్రం రెండు సభల అధికారాలు దాదాపు సమానంగానే వుంటాయి.

ఆ రెండు కమిటీల నివేదికలనూ రాజ్యాంగ నిర్ణయ సభ 1947 జులై, ఆగస్ట్ మాసాల్లో చర్చకు స్వీకరించింది. రెండు కేసుల్లోనూ చర్చ ప్రధానంగా ఆధునిక ప్రజాస్వామ్యాల్లో రెండో సభల పాత్రమీదనే కేంద్రీకరించబడింది. సమాఖ్య శాసన సభల్లో ఎగువ సభ స్థానం గురించి ఒకే ఒకసారి అదైనా నామమాత్రంగా చర్చించారు. ఎన్.జి.అయ్యంగార్ రాజ్యాంగ నిర్ణయ సభకు 'ప్రపంచమంతటా ప్రముఖ సమాఖ్యలు రెండో సభ అవసరమేనని భావిస్తున్నాయని' చెప్పారు. అయితే సమాఖ్యలో అంతర్భాగమైన ఈ యూనిట్లకు సమాన ప్రాతినిధ్యం కల్పించడం అనే సర్వసాధారణ సమాఖ్య నియమాలతో రెండో సభల ఉనికిని సమర్థించేందుకు మాత్రం ఆయన ప్రయత్నించలేదు. 'రెండో సభ కీలక అంశాలపై హుందాగా చర్చలు జరుపాలనీ, భావోద్వేగాలతో హడివిడిగా చేసిన చట్టాల వేగాన్ని తగ్గించాలనీ మాత్రమే మనం ఆశించవచ్చు' అన్నారు అయ్యంగార్.[48] ప్రావిన్సులలో రెండో సభపై వచ్చిన విమర్శల కంటే కేంద్రంలో రెండో సభ ప్రతిపాదనపై తక్కువ విమర్శలు వచ్చాయి. ఉదాహరణకి హెచ్.వి. కామత్ 'న్యూ ఢిల్లీలో ఎగువ సభను ఆమోదించవచ్చు కానీ ప్రావిన్సులలో మాత్రం అట్లాంటి ఎగువ సభలు వినాశనానికి దారితీస్తాయి' అన్నారు.[49]

అయితే రాజ్యాంగ నిర్ణయ సభలోని అందరు సభ్యులు కామత్ అభిప్రాయంతో ఏకీభవించలేదు. ఎగువ సభలు ప్రజాస్వామ్యంలోని పొరపాట్లను తనిఖీ చేసేందుకు ఉపయోగపడతాయని నమ్మేవారికీ – బ్రిటిష్ పాలనకు తొత్తులుగా వుండిన సంపన్న వర్గాల ప్రయోజనాలూ, స్వప్రయోజనాలూ కాపాడతాయని భావించేవారికీ మధ్య చర్చ ఎడతెరిపిలేకుండా సాగింది.[50]

దిగువ సభ హడావిడిగా చట్టాలు చేయడాన్ని నిరోధించేందుకు ఎగువ సభ అవసరం లేదనీ, ఆధునిక శాసన ప్రక్రియ నెమ్మదిగానే పనిచేస్తోందనీ కె.సంతానం భావించారు. అయితే ప్రావిన్సులలో శాసన ప్రక్రియలకు స్వల్ప తనిఖీకి, లేదా కళ్లెం వేసేందుకు

---

*47. యుసిసి రిపోర్ట్, పేరా 15; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 17.*

*48. సిఎడి IV, 11, 876.*

*49. సిఎడి IV, 5, 679.*

*50. పైదానిలోనే, పే. 675, 679; సిఎడి IV, 11, 926–7.*

Poor Students Book - Free Cost Education

ఎగువ సభలు వుండాలనే అన్నారు. సంతానం ప్రతిపాదన ప్రకారం విచక్షణను ఉపయోగించి బిల్లుకు తగిన సవరణలు సూచిస్తూ శాసన సభకు తిప్పిపంపే అధికారం గవర్నర్‌కు వుండాలి. శాసన సభ ఒకవేళ గవర్నర్ సూచించినట్టు సవరించి లేదా సవరించకుండానే ఆ బిల్లును పాస్ చేసి మళ్లీ గవర్నరుకు పంపినప్పుడు మాత్రం ఆయన విధిగా దానిని ఆమోదించాలి. శాసన సభ లేదా మంత్రి మండలి హడావిడిగా చర్యలు తీసుకోకుండా గవర్నర్‌కుండే ఈ వీటో అధికారం నిరోధిస్తుంది.[51] ఈ నిబంధనకు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల నుంచి మంచి మద్దతు లభించింది. వారు దానిని ఆమోదించారు. అయితే ప్రావిన్సులలో ఒకేసభ వుండాలన్న నియమాన్ని మాత్రం వారు ప్రవేశపెట్టలేదు.

జులై, ఆగస్ట్ నెలల్లో జరిగిన చర్చలప్పుడు చేసిన స్వల్ప మార్పులతో సహా – కేంద్ర, ప్రొవిన్షిల్ రాజ్యాంగ కమిటీల నివేదికలలోని నియమాలను ముసాయిదా రాజ్యాంగం అనుసరించింది. కేంద్ర పార్లమెంటు ఎగువ సభలోంచి నిర్వాహక ప్రాతినిధ్యాన్ని తొలగించడం వాటిలో లేదు. ప్రావిన్సులలో రెండో సభలపై ప్రావిన్సు ప్రతినిధివర్గాల నిర్ణయం అప్పటికింకా రాలేదు. అది 1948 నవంబర్‌లో వచ్చింది. ముసాయిదా రాజ్యాంగంలో పేర్కొన్న రెండో సభలకు సంబంధించిన అధికారాలు దాదాపు ఒకేరకంగా వున్నాయి. రాజ్యసభ, శాసన మండలి రెండూ కూడా తమకు దిగువ సభలు పంపిన బిల్లుల ఆమోదానికి ఆరునెలల సమయం తీసుకోవచ్చు. అప్పటికీ ఆమోదించలేకపోతే ఆతరువాత సమస్య పరిష్కారానికి ఉభయ సభలూ సంయుక్తంగా సమావేశం కావలసి వుంటుంది. ద్రవ్య బిల్లులు తప్ప అన్ని బిల్లులూ చట్టంగా వచ్చేందుకు రెండు సభలూ ఆమోదించాలి. అయితే ఎగువ సభ ద్రవ్య బిల్లు ఆమోదించేందుకు గడువు ముప్పై రోజులు మాత్రమే వుంటుంది. ఆ లోపల ఎగువ సభ తన నిర్ణయాన్ని వెలువరించకపోతే ఆ బిల్లును రెండు సభలూ ఆమోదించినట్టుగానే పరిగణించడం జరుగుతుంది. ఒకవేళ ఎగువ సభ ఆ బిల్లుపై కొన్ని సవరణలను గానీ, సలహాలను గానీ సూచిస్తూ దిగువ సభకు బిల్లును తిప్పిపంపిస్తే వాటిని దిగువ సభ పాటించవచ్చు, పాటించకుండా వుండవచ్చు. అయితే ఆ బిల్లును ఉభయ సభలూ ఆమోదించినట్టుగానే భావిస్తారు. ద్రవ్య బిల్లులను కాకుండా ఇతర ఏ బిల్లులైనా ఉభయ సభల్లో ప్రవేశపెట్టవచ్చు. ఈ నియమం పార్లమెంటుకూ, ప్రొవిన్షియల్ శాసన సభలకూ రెండింటికీ వర్తిస్తుంది.[52]

1948 వేసవిలోనూ, శరత్కాలంలోనూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు శాసనపర నిబంధనలకు ఎలాంటి కీలకమైన సవరణలను ప్రతిపాదించలేదు. వాళ్లు 1949 జనవరి వరకూ దీనిపై చర్చించలేదు. అయితే 1948 నవంబర్‌లో రాజ్యాంగ నిర్ణయ సభలోని ప్రొవిన్షియల్ ప్రతినిధివర్గాలు తమ ప్రావిన్సులలో రెండో సభల అంశంపై ఓటింగ్ నిర్వహించారు. ప్రొవిన్షియల్ ప్రతినిధి వర్గాల్లోని కొందరు ప్రముఖ నేతలనుంచి వ్యతిరేకత

*51. సిఎడి IV, 6, 704.*

*52. ముసాయిదా రాజ్యాంగం, అధికరణాలు 88, 89, 172, 174.*

Poor Students Book - Free Cost Education

వ్యక్తమైనప్పటికీ అనేక ప్రావిన్సులు రెండు సభల విధానానికి అనుకూలంగా నిర్ణయం తీసుకున్నాయి. బొంబాయి ప్రధాన మంత్రి బి.జి.ఖేర్ దీనికి అభ్యంతరం చెప్పినప్పటికీ 1947 జులైలో బొంబాయి రెండు సభలకు అనుకూలంగా నిర్ణయం తీసుకుని ఒక ఉదాహరణగా నిలిచింది.[53] ఎం.ఎ.అయ్యంగార్, టి.టి.కృష్ణమాచారి, కె.సంతానంలు వ్యతిరేకించినా మద్రాసు ప్రతినిధివర్గం మెజారిటీ ప్రాతిపదికన రెండో సభకు అనుకూలంగా తీర్మానించింది. బీహార్ ప్రతినిధివర్గంలో 16 మంది అనుకూలంగా, ఏడుగురు వ్యతిరేకంగా ఓటు వేశారు. అదేవిధంగా తూర్పు పంజాబ్ ప్రావిన్సు ప్రతినిధివర్గంలో రెండో సభకు అనుకూలంగా పదిమంది, వ్యతిరేకంగా ఒకే ఒక్కరు ఓటు వేశారు. యునైటెడ్ ప్రావిన్సు కూడా మెజారిటీ ప్రాతిపదికన రెండో సభకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంది. ఒరిస్సా ప్రతినిధి వర్గంలో రెండో సభకు అనుకూలంగా ఆరుగురు, వ్యతిరేకంగా ఒకరు ఓటు వేశారు. పశ్చిమ బెంగాల్ ప్రొవిన్షియల్ ప్రతినిధివర్గంలో నవంబర్ 24 నాటి మొదటి సమావేశంలో ఈ అంశంపై రెండు పక్షాలూ సమానంగా చీలిపోయాయి. కాగా ఆ మరుసటి రోజు రెండో సభకు అనుకూలంగా పన్నెండు మంది, వ్యతిరేకంగా ముగ్గురు ఓటువేశారు. అస్సాం ప్రతినిధివర్గంలోని మొత్తం ముగ్గురు సభ్యులూ, సెంట్రల్ ప్రావిన్సుల ప్రతినిధివర్గంలోని మొత్తం తొమ్మిదిమంది సభ్యులూ రెండో సభకు వ్యతిరేకంగా ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.[54]

1949 జనవరిలో ఎగువ సభలపై వాటి అధికారంపై జరిగిన చర్చ సాదాసీదాగా సాగింది. అవే పాత వాదనలు తిరిగి వినిపించాయి. ఎగువ సభలపై జరిగిన ఓటింగ్ ఫలితాలను ప్రకటిస్తున్నప్పుడు బి.ఆర్.అంబేద్కర్ ఎగువ సభలకు వ్యతిరేకంగా మాట్లాడారు. దానిని బట్టి అంతకు ముందు బొంబాయి ప్రతినిధివర్గ సమావేశంలో సభ్యులు ఆయన అభిమతానికి, బొంబాయి ప్రధాని బి.జి.ఖేర్ అభిమతానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకున్నారన్న విషయం స్పష్టమవుతోంది.[55] పార్లమెంటులో ఒక 'సమాఖ్య' సభ అన్న అంశాన్ని కేవలం ఒక సభ్యుడు తిరిగి చర్చకు తెచ్చారు. ఆ రాజ్య సభలో ప్రతి ప్రావిన్సు నుంచి ముగ్గురు చొప్పున ప్రతినిధులు వుండాలంటూ ఆయన సూచించారు. ఆ సమయంలోనే అంతవరకూ రాజ్య సభలో సంస్థానాలకు 40 శాతంగా వున్న సీట్ల నిబంధనను రాజ్యాంగ నిర్ణయ సభ రద్దుచేసింది. వాటికి ఈ అధిక ప్రాతినిధ్యం 1935 చట్టంద్వారా, అఖిల పక్ష సమావేశం తీసుకున్న నిర్ణయం ద్వారా సంక్రమించింది.[56]

---

*53. 20 జులై 1947న ఈ ఓటింగ్ జరిగింది, ప్రసాద్ పత్రాలు, ఫైల్ 7-ఆర్/48.*

*54. ఈ సమాచారం రాజేంద్ర ప్రసాద్ పత్రాల ఫైలు 7-ఆర్/48 నుంచి సేకరించబడింది. దురదృష్టవశాత్తూ ఈ సమావేశానికి సంబంధించిన ఇతర వివరాలు అందులో లేవు.*

*55. సిఎడి VIII, 34, 1317-8. డా.బి.ఆర్.అంబేద్కర్ మొదట రాజ్యాంగ నిర్ణయ సభకు బెంగాల్ నుంచి ఎన్నికయ్యారు. ఆ తరువాత దేశ విభజన కారణంగా తన సీటును కోల్పోయారన్న విషయాన్ని ఇక్కడ గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ ఆయనను బొంబాయి నుంచి తిరిగి ఎన్నికచేసింది.*

*56. ముసాయిదా రాజ్యాంగం, అధికరణం 67.*

Poor Students Book - Free Cost Education

చిన్న సంస్థానాలను ప్రావిన్సులు స్వాధీనం చేసుకోవడం వల్ల, ఇతర సంస్థానాలు పరస్పరం కలిసిపోవడం వల్ల ఆ నిబంధన నిరుపయోగంగా మారింది. ప్రతి సంస్థానికి ప్రతినిధుల సంఖ్యను ప్రొవిన్షియల్ ప్రాతినిధ్యంలో మాదిరిగానే గణించే విధంగా ముసాయిదాలో ఒక కొత్త షెడ్యూల్‌ను చేర్చారు.

1949 మేలో రాజ్యాంగ నిర్ణయ సభ అప్పటికే పరిమితంగా వున్న రాజ్యసభ అధికారాలను మరింత తగ్గించేందుకు పూనుకుంది. ద్రవ్య బిల్లులను ఎగువ సభ పరిశీలించి పంపేందుకు వున్న 30 రోజుల గడువును 14 రోజులకు తగ్గించింది.[57] అదేనెల చివర్లో ప్రావిన్సులలో రెండో సభల పట్ల అయిష్టత మళ్లీ ఒకసారి తెరమీదకు వచ్చింది. రాజ్యాంగ నిర్ణయ సభలో మద్రాసు, బొంబాయి, యునైటెడ్ ప్రావిన్సులకు చెందిన ప్రతినిధులు ఈ అంశంపై మళ్లీ చర్చ జరగాలని శాసన సభాపక్షంలో డిమాండ్ చేశారు. ఇదే ప్రావిన్సుల ప్రతినిధులు అంతకు ఆరునెలల క్రితమే ఎగువ సభలకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. వారి డిమాండ్ పై తీవ్రమైన భేదాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.[58] శాసన మండళ్ల అధికారాలను మరింత తగ్గిస్తూ జులై, ఆగస్ట్ మాసాల్లో బి.ఆర్.అంబేద్కర్ చేసిన ప్రయత్నాలే ఎగువ సభలకు వ్యతిరేకంగా అనేక ప్రముఖ ప్రొవిన్షియల్ నేతల మద్దతు లభించడానికి కారణం కావచ్చు. ఒక ప్రొవిన్షియల్ శాసన సభ మూడింట రెండొంతుల మంది సభ్యులు హాజరైవున్నప్పుడు మెజారిటీ ప్రాతిపదికతన తమ రెండో సభను రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పుడు ఆ తీర్మానాన్ని ఆమోదించే అధికారం పార్లమెంటుకు వుండాలంటూ అంబేద్కర్ తీర్మానాన్ని ప్రతిపాదించారు.[59] ఆ సవరణ ఎగువ సభల యోగ్యతా అయోగ్యతలపై చర్చను మళ్లీ ఎగదోసింది. అయితే త్వరితంగానే ఆ సవరణ ఆమోదం పొందింది.

ఆ తరువాత ఏ బిల్లునైనా దిగువ సభ లేదా శాసన సభ పంపినప్పుడు శాసన మండలి దానిపై అభ్యంతరం వ్యక్తం చేస్తే ఆ బిల్లును ఆమోదించేందుకుగాను ఎగువ సభ, దిగువ సభ రెండూ ఉమ్మడిగా సమావేశంకావాలన్న నిబంధనను తొలగిస్తూ మరొక సవరణను ప్రతిపాదించడంతో ప్రొవిన్షియల్ ఎగువ సభల అధికారానికి మరోసారి గండి పడినట్టయింది.

---

*57. సిఎడి VIII, 5, 184-5; రాజ్యాంగం, అధికరణం 109 కూడా చూడండి.*

*58. ది హిందుస్థాన్ టైమ్స్, 2 జూన్ 1949.*

*59. సిఎడి IX, 1,13; ఇది ముసాయిదా అధికరణం 148 ఎ. చూ. రాజ్యాంగం, అధికరణం 169. 1949 జనవరిలో శాసన సంబంధ నిబంధనలపై చర్చ సంధర్భంగా కె.టి.షా ప్రతిపాదించారు. అప్పుడు అది ఓటింగ్‌లో వీగిపోయింది. చూ.సిఎడి 7, 34,1305-6 చూ. పాల్మెర్, ది ఇండియన్ పొలిటికల్ సిస్టమ్, పే. 118. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, హౌజ్ ఆఫ్ లార్డ్స్‌తో పోల్చడాన్ని అంగీకరించలేదు, చూ. పే. 165 పాదసూచిక.*

Poor Students Book - Free Cost Education

జులైలో జరిగిన ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రుల సమావేశంలోనూ, ముసాయిదా కమిటీ సమావేశంలోనూ ఆ ప్రతిపాదనకు కె.సి.పంత్ గట్టిగా మద్దతును తెలిపారు. ఆ సవరణ ప్రకారం శాసన సభ ఒక బిల్లును పాస్ చేసి పంపినప్పుడు శాసన మండలి దానిని తిరస్కరించడం గానీ, దానిపై రెండు నెలల వరకూ (తరువాత దీనిని మూడు నెలలకు పెంచారు) స్పందించకపోవడం గానీ, శాసన సభకు అభ్యంతరకరమైన రీతిలో సవరణలు ప్రతిపాదిస్తే శాసన సభ ఆ బిల్లును తిరిగి తనకు ఇష్టమైన రీతిలో, ఏ రూపంలోనైనా పాస్ చేయవచ్చు. శాసన మండలి దానిని మళ్లీ తిరస్కరించినా, దిగువ సభకు నచ్చని సవరణలు చేసినా లేదా నెల రోజుల వరకూ స్పందించకపోయినా ఆ బిల్లు చట్టంగా మారిపోతుంది. బి.ఆర్.అంబేద్కర్ ఆ సవరణను సభలో ప్రవేశపెడుతూ 'కేంద్ర చట్టాలకు సమాఖ్య స్వభావం వుంటుంది కాబట్టి ఉమ్మడి సమావేశం అనే నిబంధనను కేంద్రం విషయంలో అలాగే వుంచడం జరిగింది' అని చెప్పారు. అయితే ప్రావిన్సుల విషయంలో మాత్రం రెండు సభలూ పరస్పరం ఒక నిర్ణయానికి రాలేకపోయినప్పుడు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న దిగువ సభ నిర్ణయమే తుది నిర్ణయంగా భావించాలన్నది ఆయన ఉద్దేశం. ఈ కొత్త నిబంధన కూడా రెండో సభ బిల్లును ఆమోదించి పంపేందుకు గరిష్ట కాలాన్ని ఆరునెలల నుంచి మూడు నెలలకు తగ్గించింది.[60] ప్రొఫెసర్ మోరిస్ జోన్స్ రాసినట్టు 'ఎగువ సభ ప్రయోజనాలగురించి ఎలాంటి సంశయాలున్నా- ప్రజా ప్రతినిధుల సభ మాత్రం అత్యంత శక్తివంతమైనదనడంలో ఎప్పుడూ ఎలాంటి సందేహమూ లేదు.' ప్రావిన్సులలోని శాసన మండళ్ల విషయంలోనూ ఈ వ్యాఖ్య వర్తిస్తుంది.[61]

రెండో సభ అధికారాలను ఎంతగా తగ్గించినప్పటికీ లేదా అవి అర్థంలేనివన్న భావన ఎంతగా వ్యక్తమైనప్పటికీ తమ ప్రావిన్సులలో రెండు సభల విధానమే వుండాలని రాజ్యాంగ నిర్ణయ సభలో అత్యధికులు కోరుకున్నారు. అసలు రెండో సభలు ఎందుకు? ఎందుకంటే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు రెండో సభ ఒక మంచి సమీక్షా వ్యవస్థగా పనిచేస్తుందనీ, దాని ఓట్లు పరిగణనలోకి తీసుకోక పోయినా దాని అభిప్రాయాలకు విలువ వుంటుందనీ భావించడం వల్లనే కావచ్చు.[62] భావాలను ప్రకటించడం వరకే పరిమితమైన ఎగువ సభ ప్రావిన్సు రాజకీయాలలో తీవ్రమైన చీలికలను సృష్టించజాలదు. ఈ రకమైన రెండు సభల వ్యవస్థ వల్ల ప్రావిన్సులోని

---

*60. చూ. సిఏడి IX, 2, 43-44. మరియు రాజ్యాంగం, అధికరణం 197. ఇది ఎగువ సభల అధికారాలను తగ్గించే ప్రయత్నంలో భాగమని అనిపించినప్పటికీ, ఈ రచయిత ఆవిధంగా భావించినప్పటికీ, ఆతరువాత అంబేద్కర్ ఇది సూత్రప్రాయమైనది కాదని, కానీ ప్రయోజనావశ్యకతకీ-ఆచరణాత్మకతకీ సంబంధించినదనీ అన్నారు. పైదానిలోనే, పే. 52.*

*61. మోరిస్ జోన్స్, పార్లమెంట్, పే.90. రాజ్యసభలను ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన రెండో సభలు అంటారు. ఇది హౌజ్ ఆఫ్ లార్డ్స్ కంటే కూడా బలహీనమైనది.*

*62. సిఏడి IX, 1, 33. శ్రీమతి బెనర్జీ.*

Poor Students Book - Free Cost Education

రాజకీయ జీవితం కేవలం దిగువ సభలోనే, అందులోని మెజారిటీ పార్టీ పరిధిలోనే వ్యక్తమవుతూ వుంటుంది. విస్తృత ఐక్యతకోసమే ప్రొవిన్షియల్ ఎగువ సభల అధికారాలను బాగా తగ్గించి వేశారని మనం భావించవచ్చు.

రెండో సభల అధికారాలకూ కూర్పునకూ సంబంధించిన సమస్యలు ఇంతటితో పూర్తిగా పరిష్కారమైనట్టే. నిర్వాహక ప్రాతినిధ్యం అనే అంశాన్ని మనం విడిగా ఎందుకు చర్చించామంటే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల దృష్టిలో అది బ్రిటిష్ హయాం నాటి చీలికవాద వారసత్వ ప్రతీక. ఎగువ సభల్లో నిర్వాహక ప్రాతినిధ్యాన్ని రద్దు చేయడమంటే భారత రాజకీయాలలో (తద్వారా సమాజంలో) వేర్పాటువాద ప్రభావాన్ని తగ్గించడమే. అలాగే వాటి శాసన సంబంధ అధికారాన్ని తగ్గించడంలో కూడా ఇదే సూత్రం వర్తింపజేసినట్టయింది. రాజ్యసభ విషయంలో తన లక్ష్యాన్ని అనుకున్న దానికంటే ఎక్కువ స్థాయిలో అమలు చేసినట్టయింది. 1949 మే లో రాజ్యాంగ నిర్ణయ సభ మనీ బిల్లును ఆమోదించే గరిష్ట కాల పరిమితిని 14 రోజులకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నప్పుడు సమాఖ్య పార్లమెంటరీ వ్యవస్థలో ఇది సమర్థనీయమైన చర్యగానే భావించారు. ప్రొవిన్షియల్ ఎగువ సభల విషయంలో మనం ఇంతకు ముందే గమనించినట్టు ఈ సూత్రాన్ని మరింత ముందుకు తీసుకెళ్లడం జరిగింది. 1949 జులై ఆగస్ట్ మాసాల్లో ఇదే మూడు వారాల కాలంలో రాజ్యాంగన నిర్ణయ సభ చివరకు శాసన మండళ్లలో నిర్వాహక ప్రాతినిధ్యాన్ని రద్దు చేస్తూ తీర్మానించి వాటికి బొత్తిగా అధికారాలు లేకుండా చేసింది. ఈ రెండు చర్యలూ రాజకీయ ఐక్యతకున్న అడ్డంకులను తొలగించేందుకు ఉద్దేశించబడ్డాయి.

రాజ్యాంగంలో శాసన సంబంధమైన నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ ముందున్న లక్ష్యం– ప్రజాభిప్రాయాన్ని ప్రభుత్వ వేదికలపైకి తీసుకురావడం. ఆ పద్ధతి ద్వారా అసంఖ్యాక భారతీయులందరిదీ ఒకే జాతి అని చాటిచెప్పడం.

Poor Students Book - Free Cost Education

# 7. న్యాయ శాఖ - సామాజిక విప్లవం

**న్యాయ పీఠం అంటే దేవుడి పీఠమే.**

– మహావీర్ త్యాగి

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ఎంత ఆదర్శవంతంగా తీర్చిదిద్దారో న్యాయ సంబంధ నిబంధనలను కూడా అంతే ఆదర్శవంతంగా తీర్చిదిద్దారు. నిజానికి హక్కులకు బలాన్నిచ్చేది న్యాయశాఖే కాబట్టి దానిని హక్కుల కొనసాగింపుగానే పరిగణించారు. సామాజిక విప్లవానికి న్యాయ శాఖ ఒక అంగం లాంటిది. వలసవాద కాలంలో భారతీయులు సమానత్వాన్ని ఎంతగా కోరుకున్నా దానిని పొందలేకపోయారు. అందుకు ఆనాటి ప్రభుత్వం వలసవాద ప్రభుత్వం కావడం, అది అణచివేత విధానాలను అనుసరించడం మాత్రమే కారణం కాదు. సామాజిక మార్పు వస్తే తన పరిపాలనకు ఎక్కడ ఎసరు వస్తుందోనని బ్రిటిష్ ప్రభుత్వం గజగజలాడేది.

కోర్టులను ఆదర్శప్రాయమైనవిగా ఎందుకు మలిచారంటే అవి రాజ్యాంగ సంరక్షక కేంద్రాలు కాబట్టి. భారతీయులు భారతీయులకోసం సృష్టించుకున్న ఒక కొత్త న్యాయాన్ని అవి వ్యక్తీకరిస్తాయి. బ్రిటిష్ ప్రభుత్వంలో భారతీయులు పాలుపంచుకున్నప్పటికీ తమను పరిపాలించే చట్టాలలో వారి ప్రమేయం వుండేదికాదు. ఆనాడు భారతీయులకు తమదైన న్యాయంగానీ, తమవైన న్యాయస్థానాలు గానీ లేవు. ఆ చట్టాలన్నీ వలసవాద అవసరాలకు అనుగుణంగా రూపొందించబడేవి. వాటన్నింటినీ భారత రాజ్యాంగం ద్వారా మార్చడం జరుగుతుంది. న్యాయస్థానాలను స్వాతంత్ర్యానికి ప్రత్యక్ష సాక్ష్యాధారాలుగా పరిగణించారు. కాంగ్రెస్‌లోనూ, రాజ్యాంగ నిర్ణయ సభలోనూ అసంఖ్యాకంగా వున్న న్యాయవాదులు తాము పనిచేయబోయే న్యాయ వ్యవస్థను రూపొందించుకునే అవకాశాన్ని తమ సొంత పవిత్ర గ్రంథాన్ని రూపొందించుకునే అవకాశం మాదిరిగా భావించారు. భారతదేశం గతంలో ఎన్నడూ చవిచూడనంత అన్యాయమైన పరిస్థితులు నెలకొని వున్న కాలంలో వాళ్లు న్యాయ శాఖ నిబంధనలను రూపొందించారన్న విషయాన్ని మరచిపోకూడదు. వందల, వేల సంఖ్యలో జనం తుపాకులకు, కత్తులకు, కర్రలకు బలైపోతున్న రోజుల్లో న్యాయస్థానాలే రక్షణ కేంద్రాలుగా మారాయని అనిపిస్తుంది.

న్యాయ శాఖ నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు న్యాయస్థానాల స్వతంత్రం అనే అంశంతో పాటు సుప్రీంకోర్టు అధికారాలు, న్యాయ సమీక్ష అనే పరస్పర సంబంధమున్న మరో రెండు అంశాలు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మనసులలో తీవ్రంగా మెదులుతుండేవి. న్యాయస్థానాలు స్వతంత్రంగా వుండాలన్న విషయంలో సభ ఎంతో ముందుకు వెళ్లింది. ఇతర నిబంధనలన్నింటికంటే దీనిపై చర్చకే సభ ఎక్కువ సమయం వెచ్చించింది. న్యాయశాఖ అనే ధృవతార దేదీప్యమానంగా వెలుగుతూ

వుండాలంటే న్యాయస్థానాలు తప్పనిసరిగా నిష్కళంకంగా, ఒత్తిడికి, రాజకీయ ప్రభావానికీ తప్పనిసరిగా అతీతంగా వుండాలి.

కోర్టులకు న్యాయ సమీక్షాధికారం అనేది స్వతంత్ర భారతదేశ న్యాయస్థానాలకు గొప్ప శక్తి అని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించారు. అదేవిధంగా భారతదేశానికి ఒక సమాఖ్య రాజ్యాంగం వుండాలని ఆకాంక్షించారు. న్యాయ శాఖ నిబంధనలను తయారుచేస్తున్నప్పుడు సభ లక్ష్యం న్యాయ సమీక్షాధికారానికి కచ్చితమైన పునాదులువేయడం, రాజ్యాంగాన్ని నిలబెట్టే బాధ్యతను న్యాయస్థానాలకు అప్పగించడం. సహజంగానే సభ్యుల ఆసక్తి సుప్రీంకోర్టుమీద కేంద్రీకృతమయింది. ఎందుకంటే సభ్యులు అనుకున్నట్టు కింది కోర్టులలో రాజ్యాంగ చట్టానికి సంబంధించిన అంశాలు లేవనెత్తబడ్డా సుప్రీంకోర్టుకే రాజ్యాంగంపై తుది అర్థ వివరణను ఇచ్చే అధికారం వుంటుంది. రాజ్యాంగ నిర్ణయ సభలో హైకోర్టుల మీదా, దిగువ న్యాయశాఖ మీదా పెద్దగా దృష్టిపెట్టలేదు. సుప్రీం కోర్టు కూడా ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన తన ప్రత్యేక బాధ్యత మూలంగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల ఆలోచనలను ప్రభావితం చేసింది. న్యాయ సమీక్ష అంశం న్యాయ శాఖ ముసాయిదాను రూపొందిస్తున్నప్పుడే కాకుండా ప్రాథమిక హక్కులను రూపొందిస్తున్నప్పుడు కూడా చర్చకు వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలి. న్యాయ శాఖ నిబంధనల్లో ప్రాథమిక సమీక్షాధికారాన్ని పొందుపరచడం మీద సభ దృష్టిపెట్టింది. హక్కుల విషయంలో ముఖ్యంగా ఆస్తి హక్కు, వ్యక్తి స్వేచ్ఛల్లో న్యాయస్థానాల సమీక్షాధికారంపై సభ్యులు కొన్ని పరిమితులు విధించారు. వ్యక్తిగత హక్కులకూ సామాజిక అవసరాలకూ మధ్య ఘర్షణ తలెత్తినప్పుడు కోర్టులు నిర్వహించాల్సిన పాత్ర గురించి మూడవ, నాల్గవ అధ్యాయాల్లో చర్చించడం జరిగింది. ప్రస్తుత అధ్యాయం న్యాయ సమీక్ష మూలాలగురించీ, అలాగే పరిమిత అధికార వైరుధ్యం వున్నప్పటికీ సుప్రీంకోర్టు భారతదేశ న్యాయ వ్యవస్థలో సమున్నత స్థానంలో నిలవడం గురించీ చర్చిస్తుంది.[1]

న్యాయ శాఖకు చెందిన సమీక్ష, స్వంతంత్రత అనే ప్రధానమైన అంశాలు అనేక అనుబంధ ప్రశ్నలను లేవనెత్తాయి. ఉదాహరణకి సుప్రీంకోర్టు పరిధి 1935 చట్టంలో మాదిరిగా సమాఖ్య అంశాలకే పరిమితమై వుండాలా? లేక విస్తృతమైన, వైవిధ్యభరితమైన సివిల్, క్రిమినల్ విషయాల్లో కూడా సుప్రీంకోర్టుకు ప్రారంభ అప్పిలేట్ అధికార పరిధి

---

*1. ఈ రచన రాజ్యాంగ రాజకీయ నేపథ్యం గురించిందే తప్ప దాని పనితీరు తాలూకు న్యాయశాస్త్ర అంశాలకు సంబంధించినది కాదు. అందువల్ల రచయిత రాజ్యాంగంపై న్యాయస్థానాల అర్థవివరణ పద్ధతులపై, రాజ్యాంగం పనితీరుపై కోర్టు నిర్ణయాల ప్రభావాల జోలికి వెళ్లలేదు. రాజ్యాంగం కింద చేసిన న్యాయసూత్రాలపై న్యాయ సమీక్ష అన్వయ విశ్లేషణ కోసం పాఠకులు అలెగ్జాండ్రోవిచ్ రాసిన 'కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా'; మక్ విన్నే రాసిన 'జుడీషియల్ రివ్యూ ఇన్ ది ఇంగ్లీష్ స్పీకింగ్ వరల్డ్', పిపి 13 ఎఫ్ఎఫ్, 129–40; దుర్గాదాస్ బసు రాసిన 'కామెంటరీ ఆన్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్'; గ్లెడ్‌హిల్ రాసిన 'ఫండమెంటల్ రైట్స్ ఇన్ ఇండియా'లను చదవాలి.*

Poor Students Book - Free Cost Education

వుంటుందా? భారతదేశంలో కూడా అమెరికాలో మాదిరిగా రాష్ట్రానికీ, సమాఖ్యకూ ద్వంద్వ న్యాయస్థానాల విధానం వుండాలా? లేక భారత రాజ్యాంగం 1935 చట్టంలో వున్నట్టు హైకోర్టులూ వాటిపై ఫెడరల్ కోర్టుతో కూడిన ఏకీకృత నిర్మాణాన్ని కొనసాగించాలా? న్యాయశాఖ ఏవిధంగా కేంద్రీకృతంగా వుండాలి? జాతీయ సమైక్యత అనేది నిరంతరం ఒక లక్ష్యంగా వున్నప్పటికీ హైకోర్టుల స్వతంత్రం ప్రమాదంలో పడకూడదు.

రాజ్యాంగ నిర్ణయ సభ ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చేందుకు కొత్తగా ఆలోచించాల్సిన అవసరం లేదు. సమర్థవంతంగా నిర్మించిన, సాఫీగా పనిచేసే న్యాయ వ్యవస్థ భారతదేశానికి బ్రిటిష్ నుంచి వారసత్వంగా లభించింది. అందులోని పద్ధతులను, వివరాలను సభ్యులు అనుసరించవచ్చు. అయినప్పటికీ న్యాయ శాఖ నిబంధనలను రూపొందించడమనేది (రాజ్యాంగపరమైన అంశాలలో) కేవలం కాపీ చేసే వ్యవహారం కాదు. ఎందుకంటే ప్రత్యేకించి 1935 చట్టం కింద న్యాయస్థానాలకు మరీ తక్కువ అధికారం వుండేది. అందువల్ల అందులోని ఏ నిబంధనలను కొనసాగించాలి, వాటిలో ఏం మార్పులు చేయాలి, స్వతంత్ర దేశ అవసరాలకు అనుగుణంగా న్యాయస్థానాల అధికారాలను ఏవిధంగా విస్తరించాలి అని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు తమను తాము ప్రశ్నించుకోవాల్సి వచ్చింది.

ఈ అంశంపై రాజ్యాంగ నిర్ణయ సభ తన నిర్ణయాలను రాజ్యాంగంలో రెండు భాగాల్లో పొందుపరిచింది. ఒకటి కేంద్ర న్యాయశాఖ అంటే సుప్రీంకోర్టు. రెండు రాష్ట్రాలలోని హైకోర్టులు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమించేవిధంగా రాజ్యాంగం వీలుకల్పించింది. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులను సంప్రదించి రాష్ట్రపతి సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు. అదేవిధంగా సుప్రీంకోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులనూ, రాష్ట్ర గవర్నర్‌నీ సంప్రదించి హైకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు. న్యాయమూర్తులు సత్ప్రవర్తన కలిగివున్నంతకాలం, రాజ్యాంగం నిర్దేశించిన పదవీ విరమణ వయసు వచ్చేంత వరకు పదవిలో కొనసాగుతారు. అయితే వారిని తొలగించే అధికారం పార్లమెంటుకే వుంటుంది. హైకోర్టుల, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలు, జీతాలు, వివిధ అలవెన్సులు మొదలైన వాటిని రాజ్యాంగంలో పొందుపరిచారు.

రాజ్యాంగం ప్రకారం సుప్రీంకోర్టు అధికార పరిధి– రాష్ట్రాల మధ్య, రాష్ట్రాలకూ కేంద్ర ప్రభుత్వానికీ మధ్య తలెత్తే అన్ని సమాఖ్య వివాదాలకు విస్తరించి వుంటుంది. సుప్రీంకోర్టుకు విస్తృతమైన అపిలేట్ పరిధి కూడా వుంటుంది. రాజ్యాంగ అర్థవివరణతో ముడిపడ్డ కేసులను, కొన్ని ఇతర అర్హతలున్న అంటే ఉదాహరణకు అప్పీలుకు అర్హమైనది అని హైకోర్టు ధృవీకరించిన లేదా సుప్రీంకోర్టు అప్పీలుకు విశేష అనుమతివున్న ఏ సివిల్ లేదా క్రిమినల్ కేసునైనా సుప్రీంకోర్టుకు అప్పీలు చేయవచ్చు. సుప్రీంకోర్టు పరిధిని

Poor Students Book - Free Cost Education

పార్లమెంటు కేంద్ర జాబితాలోని అంశాలతో సహా అన్ని వైపులా విస్తరించవచ్చు. సలహాపూర్వక అభిప్రాయం కోసం రాష్ట్రపతి ఏ విషయంలోనైనా సుప్రీంకోర్టును సంప్రదించవచ్చు. సాధారణంగా సుప్రీంకోర్టు తన విధానపరమైన నియమాలను తనే రూపొందించుకోవచ్చు, తన అధికార్లను తనే నియమించుకోవచ్చు. సుప్రీంకోర్టుకు సంబంధించిన జీతభత్యాలు, పెన్షన్లతో సహా అన్ని పాలనాపరమైన ఖర్చులను కేంద్ర రెవెన్యూయే భరిస్తుంది, పార్లమెంటు కేటాయింపుపై ఆధారపడటం వుండదు.

ప్రతి రాష్ట్రానికీ ఒక హైకోర్టు వుండాలని రాజ్యాంగం నిర్దేశించింది. రాష్ట్రాల పునర్విభజన 1956లో జరిగింది. కాబట్టి అప్పుడు భారతదేశంలో పధ్నాలుగు హైకోర్టులు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మూడు జుడిషియల్ కమిషనర్ల కోర్టులు ఏర్పడ్డాయి. రాజ్యాంగ నియమాల ప్రకారం లేదా శాసన సంబంధ చట్టం ప్రకారం మార్పులు చేయకపోతే ప్రతి హైకోర్టు అధికార పరిధి రాజ్యాంగం అమలులోకి రాకముందు ఆ కోర్టుకు వున్నవిధంగానే వుంటుంది. ప్రాథమిక హక్కుల అమలు కోసం లేదా ఇతర లక్ష్యాల కోసం విశేషాధికార రిట్‌లను జారీ చేసే అధికారం ప్రతి హైకోర్టుకు వుంటుంది. (సుప్రీంకోర్టు మాత్రం పార్లమెంటు అధికారం కల్పిస్తే తప్ప కేవలం హక్కుల అమలు విషయంలోనే అలాంటి రిట్‌లను జారీ చేయగలదు).[2] హైకోర్టు పాలనాపరమైన ఖర్చులను సుంప్రీంకోర్టు విషయంలోలాగే రెవెన్యూశాఖే భరిస్తుంది. వినియోగ కెటాయింపులతో నిమిత్తం వుండదు. హైకోర్టులు తమ పరిధిలోని అన్ని కింది కోర్టుల పర్యవేక్షణకు బాధ్యతవహిస్తాయి.

భారతీయ న్యాయ వ్యవస్థ కేంద్రీకరణ తీరు కేవలం ఒకే అధిక్రమంలోని కోర్టుల ద్వారానే కాకుండా, శాసనాధికార పట్టిక ద్వారా సమకూడిన ఒకేరకమైన న్యాయం ద్వారా కూడా స్పష్టమవుతుంది. అమెరికాలో మాదిరిగా స్వయంప్రతిపత్తిగల రాజ్య కోర్టులు ఇక్కడ లేవు. క్రిమినల్ న్యాయశాస్త్రం, కార్యవిధానం అలాగే వివాహాలు, విడాకులు, వారసత్వం, ఆస్తి బదిలీ (వ్యవసాయభూమి కాకుండా), కాంట్రాక్టులు, చర్య తీసుకోతగిన దోషాలు', సివిల్ ప్రొసీజర్ ఇంకా ఇలాంటి తరగతులకు సంబంధించిన అంశాలు ఉభయ శాసనాధికార పట్టికలో వున్నాయి. అందువల్ల పార్లమెంటు, రాష్ట్ర శాసన సభ చేసే చట్టాలకు అవి లోబడివుంటాయి. 'న్యాయ నిర్వహణ', కింది కోర్టుల ఏర్పాటు, పరిమితులలోపల, హైకోర్టుల అధికార పరిధి రాష్ట్ర జాబితాలో వుంటాయి. సుప్రీంకోర్టుతోపాటు హైకోర్టుల ఏర్పాటు, నిర్వహణ, హైకోర్టుల్లో ప్రాక్టీస్ చేసేందుకు అవసరమైన వ్యక్తుల అర్హతలు పార్లమెంటు పరిధిలో వుంటాయి. హైకోర్టుల అధికార పరిధిని తను వున్న రాష్ట్రానికి అతీతంగా విస్తరించడం కూడా కేంద్రం పరిధిలోకి వస్తుంది. ఈ నిబంధనలను రూపొందించే సంక్లిష్ట ప్రక్రియలో రాజ్యాంగ నిర్ణయ సభ ముందుగా సుప్రీంకోర్టుకు ప్రాధాన్యతనిచ్చింది.

---

*2. రాజ్యాంగంలోని అధికరణాలు 32, 139.*

**Poor Students Book - Free Cost Education**

# సుప్రీంకోర్టు

భారతదేశ సర్వోన్నత న్యాయ స్థానానికి వున్న ప్రాముఖ్యత మొట్టమొదట నెహ్రూ రిపోర్ట్‌లో వ్యక్తమయింది. ఆ నివేదిక స్వతంత్ర దేశానికి సమాఖ్య రాజ్యాంగం వుండాలని పేర్కొంది. అప్పటి న్యాయ వ్యవస్థకు అనేక ముఖ్యమైన మార్పులను ప్రతిపాదించింది. బ్రిటిష్ నెలకొల్పిన వ్యవస్థలో కింది కోర్టులు, హైకోర్టులు వుండేవి. వాటిలో కలకత్తా, మద్రాస్, బొంబాయి హైకోర్టులు ముఖ్యమైనవి. ఈ మూడు కోర్టుల ద్వారా ఇంగ్లండ్‌లోని ప్రివీ కౌన్సిల్ యొక్క జుడీషియల్ కమిటీకి అప్పీలు చేసుకునేందుకు అవకాశముండేది. ఆ కోర్టుల అధిక్రమాన్ని అదేవిధంగా కొనసాగిస్తూ రాజ్యాంగంపై అర్థవివరణకు సంబంధించిన అన్ని సమాఖ్య విషయాల్లో న్యాయ సమీక్షాధికారంతో న్యాయ వ్యవస్థకు తలమాణికమైన ఒక సుప్రీంకోర్టును ఏర్పాటు చేయాలని నెహ్రూ రిపోర్టు సిఫారసు చేసింది. హైకోర్టుల ద్వారా ప్రివీ కౌన్సిల్‌కు అప్పీలు చేయబడే కేసులన్నీ ఈ సుప్రీంకోర్టు అధికార పరిధిలోకి వచ్చేవి. యావద్దేశంలో సుప్రీంకోర్టే సర్వోన్నతమైనది. కొన్ని సందర్భాలలో అప్పటికీ ఇంకా కొన్ని అప్పీళ్లు ప్రివీ కౌన్సిల్‌కు వెళ్తుండేవి. పార్లమెంటు (కామన్‌వెల్త్ ఇండియా పార్లమెంటు) సుప్రీంకోర్టు అధికార పరిధిపై శాసనం చేసేది. సుప్రీంకోర్టు న్యాయమూర్తులను రెండు సభల ద్వారా ఒక ప్రకటన చేసి తొలగించే అధికారం గవర్నర్ జనరల్‌కు వుండేది.[3]

భారతదేశంలో సాధ్యమైన రాజ్యాంగపరమైన సంస్కరణల కోసం సైమన్ కమిషన్ మొదలుకొని జాయింట్ పార్లమెంటరీ కమిటీ వరకు వివిధ సంస్థలు పరిశోధిస్తున్న సమయంలోనే ఒక ఫెడరల్ కోర్టు, ఒక సుప్రీంకోర్టు అంశాన్ని కూడా కొంత వివరంగా అధ్యయనం చేయడం జరిగింది. 1933నాటి శ్వేత పత్రం ప్రొవిన్షియల్ హైకోర్టుల నుంచి వచ్చే సివిల్ కేసులకు, కొన్ని క్రిమినల్ కేసులకు సంబంధించిన అప్పీళ్లను (అప్పటికే ఫెడరల్ కోర్టులో వున్నవి కాకుండా) విచారించేందుకు భారతదేశంలో ఫెడరల్ కోర్టుతో పాటు అదనంగా ఒక సుప్రీంకోర్టు వుండాలని ప్రతిపాదించింది. ఆ సుప్రీంకోర్టు ప్రివీ కౌన్సిల్ స్థానాన్ని భర్తీ చేస్తుంది. జుడిషియల్ కమిటీ ముందుకు వెళ్లేందుకు అనుమతించబడే కొన్ని అప్పీళ్లకు మినహాయింపు వుంటుంది. అయితే ఈ సూచనను జాయింట్ కమిటీ తిరస్కరించింది. కేవలం ఫెడరల్ కోర్టును మాత్రమే నెలకొల్పాలని కమిటీ ప్రతిపాదించింది. 'ఫెడరల్ కోర్టు అనేది ఫెడరల్ రాజ్యాంగంలో తప్పనిసరిగా వుండే అంశం...ఏకకాలంలో అది రాజ్యాంగానికి అర్థవివరణ ఇచ్చేదిగానూ, రాజ్యాంగ సంరక్షకురాలిగానూ, రాజ్యాంగ యూనిట్ల మధ్య తలెత్తే వివాదాలను పరిష్కరించే ట్రిబ్యునల్‌గానూ పనిచేస్తుంది' అని కమిటీ వివరించింది.[4]

---

3. *నెహ్రూ రిపోర్ట్, క్లాజులు 46-52. ఈ నిబంధనలకు ప్రత్యక్ష పూర్వోదాహరణలు శ్రీమతి బిసెంట్, 'కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్'లోని క్లాజులు 55-56లో వున్నాయి.*
4. *రిపోర్ట్ ఆఫ్ ది జాయింట్ కమిటీ, హెచ్.సి. 5, పేరా 322.*

Poor Students Book - Free Cost Education

ఫెడరల్ కోర్టు అధికార పరిధిని రాజ్యాంగ అర్థవివరణతో కూడిన వివాదాలకు, రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలకు, రాష్ట్రాలకూ సమాఖ్య ప్రభుత్వానికీ మధ్య ఏర్పడే వివాదాలకూ, సమాఖ్య శాసనసభలు రూపొందించే చట్టాల అర్థవివరణకు సంబంధించిన వివాదాలకూ విస్తరించాలని జాయింట్ కమిటీ సిఫారసు చేసింది. రాజ్యాంగం మరియు సమాఖ్య చట్టాల అర్థవివరణతో కూడిన కేసులను కూడా ఫెడరల్ కోర్టు అపిలేట్ అధికార పరిధిలోకి చేర్చాల్సి వుండింది. కానీ ఫెడరల్ కోర్టు ఆవశ్యకత గురించి ఎంత గొప్పగా అభివర్ణించినప్పటికీ రాజ్యాంగపరమైన అంశాలకు సంబంధించిన అప్పీళ్లు ఫెడరల్ కోర్టు అనుమతిలేకుండానే ప్రివీ కౌన్సిల్ వద్దకు వెళ్లేవి.[5] వాస్తవానికి ఫెడరల్ కోర్టు రాజ్యాంగపరమైన అర్థవివరణకు సంబంధించి అతి పరిమిత అధికారాలు కలిగిన సంస్థ. ఎందుకంటే అప్పీలుపై కేసులు దాదాపు కచ్చితంగా జుడీషియల్ కమిటీకి వెళ్తుండేవి. అప్పీలు చేసేది భారత ప్రభుత్వమైతే ఇంక ప్రత్యేకించి చెప్పనక్కరలేదు.

ఫెడరల్ కోర్టు 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌లోని సెక్షన్ 200 ప్రకారం నెలకొల్పబడింది. జాయింట్ కమిటీ సూచించినదాని ప్రకారం దాని ప్రారంభ అధికార పరిధి గురించి సెక్షన్ 204లో పేర్కొన్నారు. ఫెడరల్ కోర్టు అసలు అధికార పరిధిని ఇంకా పరిమితం చేశారు. 'ప్రకటనాత్మక తీర్పును తప్ప అది మరే ఇతర తీర్పునూ వెలువరించకూడదు'అన్నారు.[6] దీనర్థం చట్టం ఏం చెబుతోందో అది వివరించాలి తప్ప దానిని అమలు చేయించే వాస్తవిక అధికారం లేదని. అదేవిధంగా ఫెడరల్ కోర్టు 1935 చట్టం అర్థవివరణకు సంబంధించిన కేసుల విషయంలో నిర్ణయం తీసుకోకపోయినా అప్పీళ్లు ప్రివీ కౌన్సిల్ ముందుకు వెళ్లవచ్చునని జాయింట్ కమిటీ నివేదిక సూచించింది. దీనినిబట్టి ఫెడరల్ కోర్టుల న్యాయ సమీక్షాధికారం చాలావరకు కాగితాల మీదే వుంటుందనేది సుస్పష్టం. వలసవాద పరిస్థితుల్లో ఇదేమంత ఆశ్చర్యం కలిగించకపోవచ్చు. అయితే ఇందుకు విరుద్ధంగా, జాయింట్ కమిటీ ఫెడరల్ కోర్టుల పట్ల సానుకూలంగా ప్రకటనలు చేయడమే విచిత్రం.[7]

ఫెడరల్ కోర్టు పనితీరు చరిత్రను సమీక్షిస్తూ సప్రూ కమిటీ 1945లో అది అనేక కేసుల్లో తన అపిలేట్ అధికార పరిధిని వినియోగించడం జరిగిందనీ కానీ ప్రారంభ అధికార పరిధిలో ఒక్క కేసునే స్వీకరించడం జరిగినట్టు పేర్కొంది.[8] కొత్త రాజ్యాంగం

---

5. *పై రిపోర్ట్‌లోనే పేరా 326.*
6. *1935, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్, సెక్షన్ 204 (2).*
7. *భారతీయ కోర్టులలో న్యాయ సమీక్షకు న్యాయపర ఆధారాలపై రెండు విశ్లేషణలకోసం చూ. డైసీ, 'లా ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్', పే. 99–102, 163–5, మక్ విన్నే, 'జుడీషియల్ రివ్యూ ఇన్ ది ఇంగ్లీష్ స్పీకింగ్ వరల్డ్', పే. 13–15.*
8. *సప్రూ నివేదిక, పేరా 245, పే. 187–8. కోర్టు ప్రారంభ అధికార పరిధిని వాస్తవానికి పక్కనపెట్టడం జరిగిందని నివేదిక పేర్కొంది. ఈ కేసు యునైటెడ్ ప్రావిన్సులకూ కౌన్సిల్‌లోని గవర్నర్ జనరల్‌కూ మధ్య తలెత్తినది; ఫెడరల్ కోర్టు రిపోర్ట్స్ 1939, వాల్యూమ్ 1– (1939)*

Poor Students Book - Free Cost Education

కింద ఫెడరల్ కోర్టు స్థాయి 'ఎంతో పటిష్టం కావలసి వుందని' రిపోర్టు పేర్కొంది. దాని అధికార పరిధి తప్పనిసరిగా విస్తృతంగా వుండాల్సిన అవసరం వుందనీ, అది 'రాజ్యాంగానికి అర్థవివరణ ఇచ్చేదిగానూ, సంరక్షణకు బాధ్యత వహించేదిగానూ' వుండాలని పేర్కొంది. ఈ విస్తరించిన అధికార పరిధిలో 'పౌర హక్కులకూ, ప్రజల స్వేచ్ఛలకూ' సంబంధించిన సంక్లిష్టమైన కేసుల పట్ల ప్రత్యేక బాధ్యతలను చేర్చాలి. అలాకాకుంటే వారి కేసులు ఫెడరల్ కోర్టు విచారణకు ముందు కింది కోర్టుల్లో సంవత్సరాల తరబడి మగ్గాల్సి రావచ్చు.[9] కోర్టులకు దేశవ్యాప్తంగా సివిల్, క్రిమినల్ కేసులలో అపిలేట్ అధికార పరిధి వుండాలని కమిటీ నొక్కి చెప్పింది. ఫెడరల్ కోర్టు లక్ష్యం అల్పసంఖ్యాక వర్గాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే బాధ్యతవరకు విస్తరించాలని పేర్కొంది.[10]

సుప్రీంకోర్టు మొట్టమొదటసారిగా రాజ్యాంగ నిర్ణయ సభ ప్రొసీడింగ్స్‌లో తన పాత్రలో సామాజిక విప్లవ సంరక్షకురాలిగా కనిపించింది. సుప్రీంకోర్టు విధులను నిర్ణయించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయకమునుపే సుప్రీంకోర్టును పౌరహక్కుల, అల్పసంఖ్యాక వర్గాల హక్కుల సంరక్షణ బాధ్యతలను చూడాలని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులపై అడ్వైజరీ కమిటీ నివేదికలో తమ సొంత న్యాయమైన సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రయత్నిస్తున్న ప్రజలకు సుప్రీంకోర్టు ఒక గొప్ప ఆకర్షణగా వుండేదని పేర్కొంది. తన ముసాయిదా క్లాజుల ఉపోద్ఘాతంలో కమిటీ 'ఈ హక్కులను న్యాయ సమీక్షకు వీలైనవిగా చేసి రాజ్యాంగ రూపకల్పనలో వీటికి గొప్ప ప్రాధాన్యతను కల్పించినట్టు వివరించింది. పౌర హక్కుకు ఈవిధంగా రక్షణ కల్పించడం అమెరికన్ రాజ్యాంగపు 'ప్రత్యేక లక్షణం'గా పేర్కొంది. 'ఈ ప్రాథమిక హక్కుల అమలుకొరకు పరిష్కార పరిధిని నిర్వచించేందుకు తగిన, సమగ్ర నిబంధనను రూపొందించాలని చెప్పింది.[11] 'రాజ్యాంగం హామీ ఇచ్చిన హక్కుల అమలుకోసం విశేషాధికార రిట్‌లను జారీ చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉండాలని కమిటీ సిఫారసు చేసిన అంశాన్ని మనం మూడో అధ్యాయంలోనే చూశాం.

సుప్రీంకోర్టూ, అది పరిరక్షించాల్సిన స్వేచ్ఛా సూత్రాలూ ఇంకా రూపుదిద్దుకోకముందే రాజ్యాంగ నిర్ణయ సభలో వ్యక్తిగత హక్కులకూ–సామాజిక అవసరాలకూ సంబంధించిన భావాల మధ్య పెరిగిన పోటీలో చిక్కుకుపోయాయి. అడ్వైజరీ కమిటీ

---

*ఎఫ్ఆర్‌సి–పిపి 124–58. ఇది కొన్ని పన్నులను కొన్ని ప్రాంతాలలో విధించే అధికారం ప్రొవిన్షియల్ లేదా ఫెడరల్ ప్రభుత్వాలకు వుందా అనే అంశానికి సంబంధించింది.*

9. *పై నివేదికలోనే పేరా 247, పే. 189.*

10. *పై నివేదికలోనే, పేరా 249, పే.190, పేరా 253, పే.192. 1935 చట్టంలో ఏర్పడిన ప్రస్తుత ఫెడరల్ కోర్టును వెంటనే సుప్రీంకోర్టు స్థాయికి విస్తరించాలా అన్న విషయంలో సప్రూ కమిటీ ఎటూ తేల్చుకోలేకపోయింది. కానీ స్వతంత్ర భారత దేశానికి మాత్రం అలాంటి అధికారాలతో కూడిన ఒక కోర్టు ఉండాలని భావించింది.*

11. *ప్రాథమిక హక్కులపై అడ్వైజరీ కమిటీ మధ్యంతర నివేదిక, పేరా 3, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.21.*

Poor Students Book - Free Cost Education

నివేదిక ప్రాథమిక భావప్రకటన, సమావేశ స్వేచ్ఛలను షరతులతో సహా అమలుచేసేందుకు సానుకూలతను వ్యక్తంచేసింది. ఆస్తి హక్కును తగిన ప్రక్రియ రక్షణ నుంచి బహుశా న్యాయ సమీక్ష నుంచి కూడా తొలగించింది. రాజ్యాంగ నిర్ణయ సభ కాలక్రమేణా కోర్టు అధికారాన్ని మరింత తగ్గిస్తుంది.

హక్కుల విషయంలో సలహా సంఘం నివేదికపై చర్చ జరుగుతున్నప్పుడే సుప్రీంకోర్టు ముసాయిదా నిబంధనలను రూపొందించే పని మొదలయింది. బి.ఎన్.రావు, మున్షీ, అయ్యర్, బి.ఎల్.మిట్టర్, ఎస్.వరదచారియార్– ఈ ఐదుగురు సభ్యులతో కూడిన ఒక అడ్‌హాక్ కమిటీ (తాత్కాలిక సంఘం) ఆ పనిని చేపట్టింది. అందులోని మున్షీ, అయ్యర్, మిట్టర్‌లు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, బి.ఎన్.రావు, వరదచారియార్‌లు సభ్యులు కారు. మిట్టర్ బరోడా సంస్థానం దీవాన్. ఆయన ఆ సంస్థానం ప్రతినిధిగా రాజ్యాంగ నిర్ణయ సభలో చేరారు. కలకత్తాలో న్యాయవాదిగా పనిచేసారు. 1928 నుంచి 1934 వరకు వైస్‌రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో న్యాయశాఖ సభ్యులుగా, 1940 ప్రారంభంలో భారత అడ్వొకేట్ జనరల్‌గా, లింకన్స్ ఇన్ సభ్యులుగా పనిచేశారు. ఆ సంవత్సరం చివర్లో మిట్టర్ కొంతకాలం ముసాయిదా కమిటీ సభ్యులుగా కూడా వున్నారు. వరదచారియార్ ఆ కమిటీకి చైర్మన్‌గా వున్నారు. ఆయన అర్హతలు కూడా సరిగ్గా మిట్టర్ అర్హతలలాంటివే. చాలా సంవత్సరాలపాటు మద్రాస్‌లో న్యాయవాదిగా పనిచేశారు. మద్రాస్ లా రివ్యూకు సంపాదకులుగా వున్నారు. మద్రాస్ హైకోర్టులో న్యాయమూర్తిగా పనిచేశారు. 1939–1946 సంవత్సరాల మధ్య ఫెడరల్ కోర్టులో న్యాయమూర్తిగా వున్నారు. ఇక బి.ఎన్.రావు, మున్షీ, అయ్యర్‌లు ప్రతిభావంతులైన న్యాయవాదులన్న సంగతి మనకు తెలిసిందే.

1947 మే నెలలో మొదటి మూడు వారాల్లో జరిగిన సమావేశం సందర్భంగా అడ్‌హాక్ కమిటీ సభ్యులు సుప్రీంకోర్టుకు సంబంధించిన అధికారాల విషయమై స్వయంగా ఒక స్పష్టమైన ఒప్పందానికి వచ్చారు. వాళ్ల నివేదిక సుప్రీంకోర్టుకు ఇవ్వాలంటూ చేసిన మొదటి సిఫారసు న్యాయ సమీక్షాధికారం. 'చట్టాల, న్యాయాల రాజ్యాంగపరమైన యోగ్యతలను నిర్ణయించేందుకు అధికార పరిధితో కూడిన అధికారం సుప్రీంకోర్టుకు వుండటం అనేది ఏ సమాఖ్య వ్యవస్థలోనైనా అవసరమే' అని నివేదిక పేర్కొంది.[12] అయితే అలాంటి అధికారం సుప్రీంకోర్టుకు మాత్రమే వుండాలనేమీ లేదు. 1935 చట్టం ప్రకారం రాజ్యాంగపరమైన అంశాలను ఏ న్యాయస్థానంలోనైనా లేవనెత్తవచ్చు. ఎందుకు సుప్రీంకోర్టు అవసరం అనేదానిని నిర్ధారించిన తరువాత కమిటీ సుప్రీంకోర్టు అధికార

*12. సుప్రీంకోర్టు అడ్‌హాక్ కమిటీ రిపోర్ట్, పేరా 3, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.63. ఈ నివేదిక తేది 21 మే 1947. జులై 4నాటి యుసిసి నివేదికకు ఇది అనుబంధంగా జతచేయబడింది. 28 ఏప్రిల్ 1947 నాటి సమావేశ వివరాలు కూడా చూడండి; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఏ/4/కాన్స్/49–II.*

Poor Students Book - Free Cost Education

పరిధిలోని మిగతా అంశాలను సిఫారసు చేసింది. కేంద్రానికీ రాష్ట్రాలకూ మధ్య, రాష్ట్రాలకూ రాష్ట్రాలకూ మధ్య తలెత్తే వివాదాల విషయంలో కోర్టుకు ప్రత్యేక అధికార పరిధి వుంటుంది. కేంద్ర శాసనసభ (పార్లమెంటు) సుప్రీంకోర్టు పరిధికి సంబంధించిన శాసనాన్ని చేయగలగాలి, వ్యక్తిగత స్వేచ్ఛలను పరిరక్షించేందుకు హక్కుల విషయంలో సుప్రీంకోర్టుకు తప్పులు సరిదిద్దే అధికారం, అపిలేట్ అధికార పరిధి వుండాలి. ఆ అధికార పరిధి ఇతర న్యాయస్థానాలు పరిశీలించలేని వాటిని చేపట్టగలిగేలా విస్తరించబడి వుండాలి. అయితే హక్కుల విషయంలో సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికార పరిధి ఇవ్వడం పెద్ద పొరపాటు అవుతుంది అని నివేదిక పేర్కొంది. సుప్రీంకోర్టు అన్ని కేసులనూ చేపట్టడం సాధ్యం కాకపోవచ్చు. దానివల్ల వాస్తవానికి అనేక మందికి తప్పును సరిదిద్దింపజేసుకునే అవకాశం నిరాకరించినట్టు అవుతుంది. ఇతర న్యాయస్థానాలకు హక్కుల కేసుల్లో పూర్తి అధికారాలుండాలి. మామూలుగా గత ప్రివీ కౌన్సిల్‌కు అపిలేట్ అధికార పరిధి ఎలావుండేదో సుప్రీంకోర్టుకు కూడా అలాగే వుండాలి. అయితే ఈ ఆలోచనను వ్యతిరేకించేవాళ్లు చాలామంది వున్నారని కమిటీ సభ్యులు గుర్తించినప్పటికీ 1935 చట్టంలోని సెక్షన్ 213 కింద ఫెడరల్ కోర్టుకు ఇచ్చినట్టు కోర్టు అడ్వైజరీ జూరిస్‌డిక్షన్‌ను ఇవ్వడం 'ఉపయోగకరం' అని కూడా భావించారు.[13]

సుప్రీంకోర్టుకు న్యాయ సమీక్షాధికారాన్ని ఇవ్వడంలోని ప్రాముఖ్యతను అయ్యర్, మున్షీలు వేరే నివేదికలో వివరించారు. ఈ అధికారం ప్రత్యేకించి ప్రాథమిక హక్కుల పరిరక్షణకు, తగిన ప్రక్రియను సజావుగా పాటించేలా చేసేందుకు తప్పనిసరి అని మున్షీ భావించారు. అయితే కేవలం తగిన ప్రక్రియకంటే న్యాయ సమీక్షకు రాజ్యాంగంలో ఎక్కువ ప్రత్యక్ష ప్రాతిపదిక వుంటుందని ఆయన ఆశించారు.[14] తన ముసాయిదా రాజ్యాంగంలో ఆయన అప్పటికే సుప్రీంకోర్టుకు చట్టం రాజ్యాంగబద్ధతను పరిశీలించే అధికారం వుండాలని ప్రతిపాదించారు. అదేవిధంగా కోర్టు అపిలేట్ అధికార పరిధిని రూ.10,000లకు మించిన విలువ వున్న, న్యాయ ప్రక్రియ అంశంతో ముడిపడివున్న సివిల్ కేసులకు, న్యాయానికి విఘాతం కలిగిన సివిల్ లేదా క్రిమినల్ కేసులన్నింటికీ విస్తరించాలని కూడా ఆయన సూచించారు.[15]

అమెరికాలో న్యాయ సమీక్ష పట్ల హమిల్టన్ తదితరులు సానుకూలతను వ్యక్తం చేసినప్పటికీ అది రాజ్యాంగం నుంచి సంక్రమించిందని భావిస్తున్నట్టు అయ్యరే పేర్కొన్నారు. జస్టిస్ మార్షల్ నిర్ణయించినప్పటి న్యాయ సమీక్ష 'లిఖిత రాజ్యాంగానికి లేదా సమాఖ్య

---

*13. రిపోర్ట్, పేరా II, పై రిపోర్ట్‌లోనే పే.64-5. కోర్టుకు సలహారూపక అధికార పరిధిని ఇవ్వడాన్ని ఎవరు వ్యతిరేకించారో, అందుకు కారణాలమిటో కమిటీ పేర్కొనలేదు..*

*14. మున్షీ నోట్ ఆన్ ది అడ్‌హాక్ కమిటీ ఆన్ ది యూనియన్ జుడిషియరీ, తేది 26 ఏప్రిల్ 1947; మున్షీ పత్రాలు.*

*15. మున్షీ, ముసాయిదా రాజ్యాంగం క్లాజు XXXVIII; మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగానికి కూడా తప్పనిసరి అంశమని భావించనవసరంలేదని అయ్యర్ అన్నారు. తన అభిప్రాయానికి మద్దతుగా ఆయన స్విస్ రాజ్యాంగ ఉదాహరణని పేర్కొన్నారు. అందువల్ల న్యాయ సమీక్ష అనేది కోర్టు అధికారాల్లో ఒకటిగా కచ్చితంగా వుండాలని ఆయన విశ్వసించారు.[16] ఆయన ఉద్దేశం ప్రకారం భారతదేశంలో 'రాజ్యాంగంపై చేసే అర్థవివరణలో తుది నిర్ణయం సుప్రీంకోర్టుదే'. ఇందుకు మద్దతుగా ఆయన బ్రిటిష్ న్యాయ సంప్రదాయాన్ని పేర్కొనడం విశేషం. ఇంగ్లండ్‌లో పార్లమెంటు చేసిన చట్టాన్ని చెల్లదని ప్రకటించే అధికారం న్యాయ వ్యవస్థకు లేదన్న వాస్తవాన్ని ఆయన పక్కనబెట్టి, పార్లమెంటువల్ల సంక్రమించిన అధికారంతో ఆయా సంస్థలు తీసుకున్న చర్యలను ఇంగ్లీషు కోర్టులకు సమీక్షాధికారం వున్నట్టు పేర్కొన్నారు. పరిమిత పరిధికి వర్తించే శాసనసంబంధ చట్టాలను ఏ కోర్టుకైనా నివేదించవచ్చని బ్రిటిష్ న్యాయశాస్త్రం సదా గుర్తించినట్టు అయ్యర్ చెప్పారు. సుప్రీంకోర్టు అధికార పరిధికి 'న్యాయ శాస్త్ర నియమం'లోని ఈ అంశాన్ని భారతదేశానికి కూడా వర్తింపజేయాలని ఆయన భావించారు.[17]

కేంద్ర రాజ్యాంగ కమిటీ సభ్యులు అడ్‌హాక్ కమిటీ సమర్పించిన నివేదికను పరిశీలించి అందులోని సిఫారసులను సుప్రీంకోర్టు న్యాయమూర్తులను ఎన్నుకునే పద్ధతిని మార్చే అంశాన్ని తప్ప మిగతావాటిని తమవిగా చేసుకున్నారు. ఈ అంశాన్ని మనం తరువాత పరిశీలిద్దాం. 1947 ఆగస్టులో రాజ్యాంగ నిర్ణయ సభలో కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికపై చర్చించేటప్పుడు సుప్రీంకోర్టు అధికార పరిధిని, అధికారాలను ముట్టుకోలేదు. ముసాయిదా రాజ్యాంగం ప్రచురించబడేంతవరకూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల వద్ద కేంద్ర న్యాయ శాఖ నియమాలు లేవు.

అడ్‌హాక్ కమిటీ ఇచ్చిన సాధారణ సిఫారసులను అనుసరిస్తూ ముసాయిదా రాజ్యాంగం సుప్రీంకోర్టు అధికార పరిధి గురించిన వివరాలను పొందుపరిచింది. కోర్టు అధికార పరిధిని కేంద్ర ప్రభుత్వంతో, రాష్ట్రాలతో ప్రమేయంవున్న 'సమాఖ్య' విషయాలకు విస్తరించింది; సర్వసాధారణంగా ఆమోదించబడే ఆ ప్రతిపాదన గురించి వాస్తవానికి సభ ఎప్పుడూ చర్చించలేదు. కోర్టు అపిలేట్ అధికార పరిధిని అన్ని హైకోర్టు తీర్పులకు విస్తరించారు. అంటే రాజ్యాంగ అర్థవివరణ అవసరమైన సివిల్ లేదా క్రిమినల్ కేసులకు, రూ.20,000 కంటే ఎక్కువ విలువతో కూడిన సివిల్ కేసులకు, అలాగే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునేందుకు ప్రత్యేక అనుమతి మంజూరుచేయబడ్డ కేసులకు విస్తరించారు.[18]

---

*16. కొత్త రాజ్యాంగంలో కోర్టులు అనే శీర్షికతో కూడిన ఒక నివేదికలో అయ్యర్. తేదీ లేదు. (బహుశ 1948 వేసవిలో రాసివుండొచ్చు); అయ్యర్ పత్రాలు; డా.వేర్ ఇదే అంశంపై రాసిన 'ఫెడరల్ గవర్నమెంట్'ని కూడా చదండి; పే. 60-61.*

*17. పై నివేదికలోనే. రాజ్యాంగ విషయాలలో సుప్రీంకోర్టు మాటే తుది తీర్పుగా వుండాలని అయ్యర్ భావించారు. ఎందుకంటే ఇతర డొమినియన్‌లలో, ముఖ్యంగా కెనడాలో రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రివీ కౌన్సిల్ తీర్పులు వచ్చాయి.*

*18. సంస్థానాలకు సంబంధించినంతవరకు కోర్టుల అపిలేట్ అధికార పరిధిని కొంతమేరకు పరిమితం చేయడం జరిగింది; చూ.అధికరణాలు 112, 113.*

Poor Students Book - Free Cost Education

సుప్రీం కోర్టు అధికార పరిధిని కేంద్ర జాబితాలో వున్న ఏ అంశం విషయంలోనైనా పార్లమెంటు చట్టంద్వారా విస్తరించవచ్చు. అదేవిధంగా కేంద్రం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ పార్లమెంటు ఆమోదంతో సుప్రీంకోర్టుకు అధికార పరిధిని అదనంగా పెంచవచ్చు. రాష్ట్రపతి సలహాపూర్వక అభిప్రాయాన్ని కోరినప్పుడు సలహా యిచ్చే అధికార పరిధి కూడా సుప్రీంకోర్టుకు వుంటుంది.

ప్రాథమిక హక్కులలోని ముసాయిదా అధికరణం 25 ద్వారా హక్కుల అమలు కోసం సుప్రీంకోర్టును ఆశ్రయించే హక్కుకు హామీ ఇవ్వబడింది; సుప్రీంకోర్టుకు విశేషాధికార రిట్‌లను జారీ చేసే అధికారం కల్పించబడింది. ఇతర ప్రయోజనాలకోసం విశేషాధికార రిట్‌లను జారీచేసే అధికారాన్ని సుప్రీంకోర్టుకు పార్లమెంటు కల్పించవచ్చు. అదేవిధంగా హక్కుల పరిరక్షణకోసం విశేషాధికార రిట్‌లను జారీచేసే అధికారాన్ని పార్లమెంటు భారతదేశంలోని ఇతర కోర్టులకు కూడా పొడిగించవచ్చని 25వ అధికరణం పేర్కొంది. అయ్యర్ సూచనమేరకు ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ ఈ రిట్‌లను జారీ చేసే అధికారాన్ని హైకోర్టులకు కల్పించడం మనం ఇంతకు ముందే చూశాం. ముసాయిదాలోని 'స్వేచ్ఛ హక్కులు' వివిధ షరతులతో, తగిన ప్రక్రియ క్లాజుతో సంక్లిష్టంగా తయారవడం మనం గమనించాం. తగిన ప్రక్రియ క్లాజును పూర్తిగా తొలగించారు. తగిన ప్రక్రియ మళ్లీ కనిపించకపోయినప్పటికీ స్వేచ్ఛకు సంబంధించిన అధికరణంలోని షరతుల్లో 'సముచిత' అన్న పదాన్ని చేర్చాలన్న భార్గవ సవరణను అమలు పరిచినప్పుడు న్యాయస్థానాలు తమ న్యాయ సమీక్ష అధికారాన్ని కొంతమేరకు తిరిగి పొందవచ్చు.[19]

ముసాయిదా రాజ్యాంగంలోని న్యాయశాఖ సంబంధ నిబంధనలను మొదట 1948 డిసెంబర్‌లో అనేకసార్లు చర్చించారు. ఆ తదుపరి సంవత్సరంలో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు క్రిమినల్ అప్పీళ్ల విషయంలో సుప్రీంకోర్టు అధికార పరిధిని విస్తరించడం మీదనే దాదాపు పూర్తిగా దృష్టిని కేంద్రీకరించారు.[20]

హక్కులపై కొనసాగుతున్న చర్చలో తమ ప్రయత్నాలకు విరుద్ధంగా, ప్రివెంటివ్ డిటెన్షన్‌కు సంబంధించినంతవరకు ఆస్తి హక్కు, వ్యక్తి స్వేచ్ఛ విషయంలో కోర్టుల అధికారాన్ని పరిమితం చేసేందుకు పూనుకున్నారు. రాజ్యాంగ అర్థవివరణతో సంబంధంలేని కేసులు కూడా న్యాయపరమైన ప్రశ్నలపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకునే అవకాశం వుండాలన్న భావనను సభ్యులు తరచూ వ్యక్తం చేశారు. ద్వీపాంతర వాసశిక్ష, మరణ శిక్ష

---

*19. కె.సంతానం 'అమెరికాలోని కోర్టులు స్వేచ్ఛ దుర్వినియోగాన్ని అరికట్టడానికైతే భారతదేశంలోని న్యాయస్థానాలు హక్కులపై పరిమితుల పరిధిని తగ్గించడానికి అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు, సిఏడి VII, 3, 262.*

*20. న్యాయస్థానాల బాధ్యతలను విస్తృతం చేసేందుకు ఉద్దేశించిన మరికొన్ని సూచనలు కూడా చేశారు. ఉదాహరణకు రాష్ట్రపతి లేదా ఉపరాష్ట్రపతి అభిశంసన తీర్మానం ప్రక్రియను చీఫ్ జస్టిస్ నిర్వహించాలని సూచించారు; సిఏడి VII, 27, 1066. ఆనాడు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నిక వివాదాల్లో సుప్రీంకోర్టుకు తుది అధికారం వుండేది; ముసాయిదా రాజ్యాంగం, అధికరణం 58.*

Poor Students Book - Free Cost Education

వుండే అన్ని కేసులకు, అప్పీలు సౌకర్యం వుండాలనీ, సివిల్ కేసుల అప్పీలు పరిమితిని రూ. 10,000ల విలువకు తగ్గించాలనీ కూడా కోరారు.[21] ఈ డిమాండ్లలో చాలావరకు 110వ, 111వ అధికరణాల్లో అప్పీలు నిబంధనల్లో చేర్చడం జరిగిందంటూ బి.ఆర్.అంబేద్కర్, టి.టి.కృష్ణమాచారి వాటిని ప్రతిఘటించారు. ఈ విషయంలో వాళ్లు చెప్పింది నిజమే. అయినా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మాటల్లో సుప్రీంకోర్టు న్యాయశాస్త్రానికి ఒక కంచుకోటలా వుండాలన్న భావన వ్యక్తమయింది. దానిని అయ్యర్ సమర్థిస్తూ ప్రపంచంలో ఇతర ఉన్నత న్యాయస్థానాలకంటే ఎక్కువ స్థాయిలో సుప్రీంకోర్టు అధికార పరిధి వుందని అన్నారు.

వివిధ క్రిమినల్ కేసుల అప్పీళ్లను సుప్రీంకోర్టు చేపట్టాలనే ఒత్తిడి అలాగే కొనసాగింది. ఠాకూర్ దాస్ భార్గవ సమర్పించిన ఒక సవరణతో అది ముగిసింది. సభా వేదిక మీద వ్యక్తమయిన అనేక అభిప్రాయాలు ఆ సవరణలో పొందుపరచబడ్డాయి. ద్వీపాంతరవాస శిక్ష, మరణ శిక్ష విధించబడ్డ కేసుల్లో అప్పీలుకు అవకాశం వుండాలని సూత్రప్రాయంగా పేర్కొంది. ఆ సవరణ వల్ల కలిగిన ఒత్తిడితో, తప్పనిసరిగా కొన్ని మార్పులు చేయాలని రాజ్యాంగ నిర్ణయ సభలో నెలకొనివున్న సాధారణ వాతావరణ ప్రభావంతో బి.ఆర్. అంబేద్కర్ ఒక కొత్త అధికరణం 111-ఎ ని ప్రతిపాదించారు. దాని ప్రకారం ఈ దిగువ క్రిమినల్ కేసులను సుప్రీంకోర్టు అప్పీలుకు స్వీకరించవచ్చు: ఒక కింది కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు మార్చి ఆ ఖైదీకి మరణ శిక్ష విధించిన, హైకోర్టునుంచి వచ్చిన కేసు; కింది కోర్టు విచారిస్తున్న కేసును ఉపసంహరింపజేసి హైకోర్టు విచారించి ఆ నిందితుడికి మరణ శిక్ష విధించిన, అది అప్పీలుకు అర్హమైనదని హైకోర్టు భావించిన కేసు. అదేవిధంగా ఇతర క్రిమినల్ అప్పీళ్లను కూడా విచారించే హక్కును సుప్రీంకోరు అధికారం పార్లమెంటుకు ఇవ్వడం జరిగింది.[22] ఈ రెండు సవరణలపై రెండు రోజులపాటు అత్యధిక సమయాన్ని వెచ్చించి చర్చించిన తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ అంబేద్కర్ సవరణను ఆమోదించింది. ముసాయిదా మార్పులు మినహాయించి సుప్రీంకోర్టు ఏర్పాటు నిబంధనలు పూర్తయ్యాయి.

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సుప్రీంకోర్టును ఏర్పరిచారు. సుప్రీంకోర్టుకు 'సమాఖ్య' విషయాల్లో విస్తృతమైన ప్రారంభ అధికార పరిధిని కల్పించారు. ప్రాథమిక హక్కుల కేసుల్లోనూ ప్రారంభ అధికార పరిధిని కల్పించి హక్కులకు సర్వోన్నత హామీదారుగా చేశారు. ప్రాథమిక హక్కుల్లో, సివిల్, క్రిమినల్ కేసుల్లో వారు దానికి అసాధారణ అపీలేట్ అధికార పరిధిని కల్పించారు. సుప్రీంకోర్టునూ, న్యాయవ్యవస్థనూ స్వచ్ఛంగా, స్వంతంత్రంగా వుంచేందుకు వారు ఎంత దూరమైన వెళ్లారనేది మనం గమనిస్తాం. సుప్రీంకోర్టునూ,

*21. ఈ సుదీర్ఘ చర్చ 1949 జూన్‌లో జరిగింది; చూ. సిఎడి VIII, 15, 590 ఎఫ్ఎఫ్ 16, 621-43.*

*22. అంబేద్కర్ సవరణ పాఠం కోసం చూ. సిఎడి VIII, 21, 840, మరియు రాజ్యాంగంలోని అధికరణ 134. ఇవి రెండూ అన్ని ముఖ్యాంశాల్లో ఒకేలా వుంటాయి.*

Poor Students Book - Free Cost Education

మొత్తం న్యాయ వ్యవస్థనూ రాజ్యాంగ నిర్ణయ సభ దైవ సమానం చేసింది. అయినప్పటికీ ఆస్తి హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛహక్కుల సమీక్ష విషయంలో మాత్రం న్యాయ వ్యవస్థకు గట్టి హద్దులను కూడా ఏర్పరచింది. అత్యయిక పరిస్థితి నిబంధనల్లోనైతే హక్కుల విషయంలో న్యాయ సమీక్షాధికారాన్ని దాదాపు లేకుండా చేసింది. దానిమూలంగా కార్యనిర్వహణాధికార వర్గం కోర్టులు జారీ చేసే విశేషాధికార రిట్‌లను నిర్ణీత కాలం అనేది లేకుండా తిరస్కరించవచ్చు. అమెరికా సుప్రీంకోర్టుతో పోలిస్తే – బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని నిర్మించేందుకు చేసిన నిబంధనల మూలంగానే కాకుండా ఇతర కారణాల వల్ల కూడా సమాఖ్య విషయాల్లో భారత సుప్రీంకోర్టు ప్రమేయం తగ్గిపోయింది. ఆధునిక సమాఖ్యల్లో కనిపించే కేంద్రీకృత ధోరణి రాజ్యాంగం స్వయంగా కనబరచిందని, దానిని 'సుప్రీంకోర్టుకు వదిలివేయడం కంటే న్యాయపరమైన అర్థవివరణ ప్రక్రియ ద్వారా కేంద్రాన్ని పటిష్టం చేయడం మంచిది' అని ఎ.కె.అయ్యర్ అన్నారు.[23]

రాజ్యాంగ నిర్ణయ సభ ఒక పవిత్రమైన విగ్రహాన్ని తయారు చేసింది, తిరిగి తనే దాని చేతికి సంకెళ్లను తగిలించింది. అయితే న్యాయశాఖ అధికారంపై వున్న ప్రతిబంధకాలు కొందరు ఆశించినదానికంటే ఎక్కువగా వున్నప్పటికీ, ఇతరులు పేర్కొన్నట్టు అంత విస్తృతంగా ఏమీ లేవు. రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ ప్రతిబంధకాలకు అత్యధిక సభ్యుల మద్దతు వుంది. ప్రాథమిక హక్కులను, న్యాయశాఖ నిబంధనలను రెండింటినీ రూపొందించేటప్పుడు సామాజిక విప్లవం పేరుతో కోర్టు సమీక్షాధికారానికి పరిమితులు విధించారు. అయ్యర్ ఇలా అన్నారు:

'వ్యక్తి స్వేచ్ఛ పరిరక్షణ, రాజ్యాంగం సమర్థవంతంగా పనిచేయడం... ఈ రెండింటికోసం న్యాయ వ్యవస్థ స్వతంత్రను కాపాడాల్సిన అవసరం వుందనడంపై రెండు అభిప్రాయాయలేమీ లేకపోయినా ఒక ముఖ్యమైన సూత్రాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం కూడా వుంది. స్వతంత్రత అనే సిద్ధాంతాన్ని – న్యాయ వ్యవస్థను ఒకరకం సూపర్ శాసనసభలాగానో, సూపర్ కార్యనిర్వహణ వర్గంగానో తయారుచేసేందుకు– పిడివాదంగా మార్చకూడదు. న్యాయ వ్యవస్థ వున్నది రాజ్యాంగానికి అర్థవివరణ ఇచ్చేందుకు లేదా సంబంధిత పక్షాల మధ్య హక్కుల వివాదంలో తీర్పు చెప్పేందుకు. ఇటీవల అమెరికా సుప్రీంకోర్టు వెలువరించిన ఒక కీలకమైన తీర్పులో పేర్కొన్నట్టు న్యాయ వ్యవస్థ కాంగ్రెస్ (ప్రజాప్రతినిధుల సభ), కార్యనిర్వహణ వర్గంల మాదిరిగానే ఇతర రెండు శాఖల సహకారం తోనే సజావుగా పనిచేయగలుగుతుంది.[24]

హక్కులకు సంబంధించినంతవరకూ న్యాయ వ్యవస్థ అధికారాన్ని పరిమితం చేసేందుకు బి.ఎన్.రావువద్ద మరో ప్రతిపాదన వుంది. ముసాయిదా రాజ్యాంగంపై రాసిన ఒక వ్యాసంలో ఆయన ఇలా పేర్కొన్నారు: 'మనం అవసరమైన పరిమితులను (ప్రాథమిక

*23. సిఏడి VII, 4, 335.*

*24. సిఏడి XI, 9, 837.*

**Poor Students Book - Free Cost Education**

హక్కులమీద) విధించే విషయంలో వాటిని రాజ్యాంగంలో పొందుపరిచేందుకు బదులు మన కోర్టులను ఎందుకు విశ్వసించలేమని ఎవరైనా అడగొచ్చు.'[25] దానికి ఆయన సమాధానం అమెరికన్ రాజ్యాంగంలా కాకుండా మన ముసాయిదా రాజ్యాంగం ప్రకారం ఏ నిబంధన అయినా హక్కులకు వ్యతిరేకంగా వుంటే చెల్లదు (అధికరణం 8). అందువల్ల స్వయంగా రాజ్యాంగం కల్పించిన హక్కులకు సబంధించిన అర్హతలను స్పష్టంగా పేర్కొంటే తప్ప ఈ విషయంలో కోర్టులు ఏమీ చేయలేవు అన్నారు బి.ఎన్.రావు. ఆయన న్యాయబద్ధతతో చేసిన వాదన ఎ.కె.గోపాలన్ కేసులో చీఫ్ జస్టిస్ కానియా వ్యక్తం చేసిన మాటల్లో ప్రతిధ్వనించింది: 'ఒక చర్య చెల్లదు అనే స్వేచ్ఛ కోర్టులకు లేదు. లిఖితపూర్వకంగా లేకపోయినా వాటి దృష్టిలో అది రాజ్యాంగంలోని స్ఫూర్తికి విరుద్ధమవుతుంది.[26]

కొన్ని విషయాల్లో కోర్టుల పరిధికి పరిమితులు విధంచాలన్న ఆకాంక్ష అయ్యర్, బి.ఎన్.రావు వంటి ఉదారవాదులకే పరిమితం కాలేదు. కార్యనిర్వహణ అధికారవర్గానికి చాలావరకు కోర్టుల పర్యవేక్షణతో నిమిత్తంలేకుండా ప్రివెంటివ్ డిటెన్షన్ అధికారాన్ని కట్టబెట్టే పనికి వల్లభ్‌భాయ్ పటేల్ నాయకత్వం వహించారు. ఉత్తర ప్రత్యుత్తరాల్లో గోప్యతనూ, ఒక వ్యక్తి వ్యక్తిత్వానికీ, ఇంటికీ భంగం కలగకుండా చూడటంను, రాజ్యాంగంలోని హక్కులలో పొందుపరచడంను కూడా ఆయన వ్యతిరేకించారు. 'తగిన ప్రక్రియ' వల్ల భూస్వామ్య, జమీందారీ నిర్మూలనా చట్టానికి ముప్పు వాటిల్ల వచ్చని అయ్యర్, రాజగోపాలాచారి సలహా సంఘంలో ఆస్తిహక్కుపై చర్చ సందర్భంగా వాదించినప్పుడు వల్లభ్‌భాయ్ పటేల్ సంప్రదాయవాద న్యాయమూర్తుల పట్ల సందేహాన్ని వ్యక్తం చేశారు. 'కొంతమంది పాతతరహా న్యాయమూర్తులు కొత్త శాసన ప్రక్రియకు తప్పుడు బాష్యాలు చెప్పే ప్రమాదం వుంది' అని ఆయన అన్నారు.[27]

పరిమితులను విధించినప్పటికీ భారతదేశంలో న్యాయశాఖకు విస్తృత అధికారాలు వున్నాయి. 1950 నుండి జరిగిన రాజ్యాంగ సవరణలు ఆస్తిహక్కుకు సంబంధించిన విషయాల్లో కోర్టుల అధికారానికి మరిన్ని పరిమితులు విధిస్తే– ప్రివెంటివ్ డిటెన్షన్ కేసుల్లో కార్యనిర్వహణ వర్గ చర్యలను పర్యవేక్షించే కోర్టుల అధికారాన్ని చట్టం విస్తృతం చేసింది. నిజానికి రాజ్యాంగ నిబంధనల ప్రకారం రూపొందించబడ్డ చట్టాలు న్యాయ సమీక్షకు లోబడి వున్నాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సామాజిక విప్లవానికి సంబంధించిన కొన్ని విషయాల్లో ప్రభుత్వంలోని శాసనాధికార శాఖే సర్వోన్నతమైనదిగా వుండాలని

---

25. *1948 ఆగసట్టు 15న ది హిందూలో ప్రచురించబడ్డ ఒక వ్యాసం; బి.ఎన్.రావు ఇండియాన్ కాన్‌స్టిట్యూషన్‌లో పేర్కొనబడింది; పే. 364.*
26. *ఎ.కె.గోపాలన్ కేసు, 1950, ఎస్‌సిఆర్ 88; పి.ఎన్.సప్రూ రాసిన 'ది రిలేషన్ ఆఫ్ ది ఇండివిద్యువల్ టు ది స్టేట్ అండర్ ది ఇండియన్ కాన్‌స్టిట్యూషన్'లో ఈ ఉదంతం పేర్కొనబడింది, పే. 29.*
27. *1964 ఏప్రిల్ 21 నాటి అడ్వైజరీ కమిటీ సమావేశ ప్రొసీడింగ్స్; శివరావు, సెలెక్ట్ డాక్యుమెంట్స్, II.*

Poor Students Book - Free Cost Education

భావించారు. ఆ విషయాల్లో వాళ్లు న్యాయమూర్తులను నమ్మలేదు. చేసిన చట్టానికి అర్థవివరణ ఇవ్వడం వరకే న్యాయమూర్తుల విధిని పరిమితం చేశారు. పైన పేర్కొన్నవాటిని మినహాయిస్తే ప్రభుత్వ నియమావళిని కాలానుగుణంగా ఎప్పటికప్పుడు సరిచేయడం, అది పనికిరానిదిగా మారకుండా చూడటం న్యాయవ్యవస్థ బాధ్యత అని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు అంగీకరించివుండేవారు.[28]

## స్వతంత్ర న్యాయ వ్యవస్థ

న్యాయ వ్యవస్థను రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు హక్కులకూ, న్యాయానికీ ఒక కంచుకోటగా అభివర్ణించారు. అయితే దానిని వ్యక్తిగత ప్రయోజనాల దాడినుంచి రక్షించడం, దుర్భేద్యంగా వుంచడం ఎలా అన్నది ప్రశ్న. న్యాయ వ్యవస్థను రాజకీయాలకు దూరంగా వుంచేందుకు రాజ్యాంగ నిర్ణయ సభ జాగ్రత్తలు తీసుకుంది. మరి రాజకీయాలను కోర్టులకు దూరంగా వుంచడం ఎలా?[29] రాజ్యాంగపరమైన నిబంధనల ద్వారా ఈ కోట గోడలను బలోపేతం చేయాలన్నది రాజ్యాంగ నిర్ణయ సభ సమాధానం. న్యాయపరమైన నిబంధనలపై రాజ్యాంగ నిర్ణయ సభ చర్చలను మొదటిసారిగా చూసినప్పుడు న్యాయ వ్యవస్థకు సంబంధించిన పాలనాపరమైన అంశాలు, పదవీకాలం, జీతాలు, భత్యాలు, న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు, రాజ్యాంగంలో న్యాయపరమైన నిబంధనలు ఎంత వివరంగా వుండాలనే అంశం, మరీముఖ్యంగా న్యాయమూర్తులను ఎంపికచేసే యంత్రాంగం గురించి అసమంగా చర్చించినట్టు అనిపిస్తుంది. అయితే కొంచెం నిశితంగా గమనిస్తే సర్వసాధారణమైన ఈ విషయాలపట్ల (కొన్నిసార్లు ఇవే భారంగా మారాయి) సభ్యుల ఆసక్తికి కారణం న్యాయస్థానాలను ప్రభుత్వం లోపలినుంచి లేదా బయటినుంచి వచ్చే ఒత్తిళ్లకు అతీతంగా వుంచాలన్న ఆకాంక్షేనని స్పష్టమవుతుంది. ఈ విషయంలో సప్రూ కమిటీ వైఖరి సభ సభ్యులపై తీవ్ర ప్రభావం చూపివుంటుంది.

రాష్ట్రపతి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను సంప్రదించి – సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులను నియమించాలనీ, అదేవిధంగా హైకోర్టు న్యాయమూర్తులను

28. *విలియం ఓ డగ్లస్, 'ఫ్రమ్ మార్షల్ టు ముఖర్జీ, స్టడీస్ ఇన్ అమెరికన్ అండ్ ఇండియన్ కాన్‌స్టిట్యూషనల్ లా', పే. 332.*

29. *హైకోర్టుల స్థాయిలో, సుప్రీంకోర్టు స్థాయిలో స్వతంత్ర న్యాయ వ్యవస్థ వుండాలన్న బలమైన విశ్వాసం లేదా గట్టి వాదన అతి కింది స్థాయి అనుభవాలనుంచే రూపుదిద్దుకుంది. బ్రిటిష్ కాలంలో జిల్లా అధికారి (ఇంగ్లీషువాడైనా, భారతీయుడైనా) తన ప్రాంతంలో పరిపాలన కార్యనిర్వహణాధికారిగానూ, మెజిస్ట్రేటుగానూ రెండు విధాలుగా వుండేవాడు. అతనే నిబంధనలను రూపొందించి, అతనే మేజిస్ట్రేటు స్థానంలో కూచుని వాటికి అర్థవివరణ ఇస్తూ అమలుపరుస్తుండేవాడు. ఈ విధానానికి తీవ్రమైన వ్యతిరేకత (ఇప్పటికీ ఇది పూర్తిగా పోలేదు) మొదట ఆదేశిక సూత్రాలలో వ్యక్తమయింది. రాష్ట్రంలోని ప్రభుత్వ సర్వీసులో న్యాయ శాఖను కార్యనిర్వహణ శాఖ నుండి వేరుచేసేందుకు రాజ్యం చర్యలు తీసుకోవాలని అందులో పేర్కొనడం జరిగింది; రాజ్యాంగంలోని అధికరణం 50.*

Poor Students Book - Free Cost Education

నియమించేటప్పుడు అదనంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తినీ, సంబంధిత రాష్ట్ర గవర్నర్‌నూ కూడా సంప్రదించాలనీ సప్రూ కమిటీ సిఫారసు చేసింది. తప్పుడు ప్రవర్తన, మానసిక దౌర్బల్యం వంటి కారణాలపై ఏ కోర్టు న్యాయమూర్తినైనా రాజ్యాధినేత పదవిలోంచి తొలగించవచ్చుననీ పేర్కొంది. అయితే హైకోర్టు న్యాయమూర్తుల తొలగింపు విషయంలో ఆయన సుప్రీంకోర్టు ఆమోదం, సుప్రీంకోర్టు న్యాయమూర్తిని తొలగించేటప్పుడు ప్రత్యేక ట్రిబ్యునల్ ఆమోదం పొందాల్సి వుంటుంది.[30]

అందరు న్యాయమూర్తుల జీతాలు (న్యాయస్థానాలలో వారి సంఖ్యను) 'రాజ్యాంగ చట్టంలో నిర్ధారించాలి' అని పేర్కొంది సప్రూ కమిటీ నివేదిక. ఒక జడ్జి సానుకూలతలను బట్టి లేదా అననుకూలతలను బట్టి జీతాల్లో తేడాలు వుండకూడదు; రాజ్యాధినేత అనుమతి లేకుండా– హైకోర్టు, సుప్రీంకోర్టు, సంబంధిత ప్రభుత్వ సిఫారసులు లేకుండా న్యాయమూర్తుల ప్రయోజనాలలో ఎలాంటి మార్పులూ చేయకూడదు అని పేర్కొంది. హైకోర్టులు, (బహుశ సుప్రీంకోర్టు కూడా) సంపూర్ణ స్వతంత్రతతో వ్యవహరించాలన్నా, వాటిని పార్టీ రాజకీయాలకు లేదా ప్రభావాలకు అతీతంగా వుంచాలన్నా ఇలాంటి నిబంధనలు తప్పనిసరి అని సప్రూ కమిటీ సభ్యులు భావించారు.[31] ఈ నిబంధనలు ప్రొవిన్షియల్ స్వయం పాలనాధికారాన్ని అతిక్రమిస్తున్నప్పటికీ కోర్టుల స్వతంత్రత రీత్యా వాటికి ఎంతో ప్రాధాన్యత వుందని నివేదిక పేర్కొంది. కార్యనిర్వహణ వర్గం హైకోర్టు అధికారంలో, స్వేచ్ఛలో జోక్యం చేసుకుంటే ప్రజల విశ్వాసం దారుణంగా దెబ్బతింటుంది.[32]

1935 చట్టంలోని యంత్రాంగం సంతృప్తిగా అనిపించలేదు కాబట్టి సప్రూ కమిటీ న్యాయమూర్తుల తొలగింపు విషయంలో ప్రత్యేక నిబంధనలను సూచించింది.[33] 'పార్లమెంటులో చర్చ ద్వారా' అనే ఆలోచనను కమిటీ తిరస్కరించింది. ఎందుకంటే జడ్జి ప్రవర్తన గురించి రాజకీయ సభా వేదిక మీద ఉద్రిక్త వాతావరణంలో చర్చించడం సబబు కాదని భావించింది. అయినప్పటికీ ఇంగ్లండ్‌లో ఆచరణలో వున్న ఈ పద్ధతిని ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ స్వీకరించింది.[34]

---

*30. సప్రూ రిపోర్ట్, క్లాజ్ 13, పే.11–12 తన నివేదికలో సుప్రీంకోర్టును ఏర్పాటు చేయాలని ఎక్కడా కచ్చితంగా చెప్పకపోయినా సాధారణ రాజ్యాంగపరమైన నిబంధనలకు సంబంధించిన సిఫారసుల్లో ఫెడరల్ కోర్టు అనే మాటకు బదులు సుప్రీంకోర్టు అనే మాటనే సప్రూ కమిటీ ఉపయోగించింది. పై రిపోర్ట్‌లోనే, పేరా 253, పే. 192.*

*31. సప్రూ రిపోర్ట్, పేరా 261, పే.196.*

*32. పై రిపోర్ట్‌లోనే.*

*33. 1935 చట్టం సెక్షన్స్ 200–220; బ్రిటిష్ రాజు ప్రివీ కౌన్సిల్‌కు చెందిన జుడిషియల్ కమిటీ ఆమోదంతో జడ్జీలను తొలగించవచ్చు.*

*34. సప్రూ రిపోర్ట్, పేరా 266, పే.198. సప్రూ కమిటీలోని నలుగురు సభ్యుల్లో ఇద్దరు–స్వయంగా సప్రూతో పాటు ఎం.ఆర్.జయకర్ ఫెడరల్ కోర్టులో జడ్జీలుగా, ప్రివీ కౌన్సిల్ సభ్యులుగా వుండేవారన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభకు చెందిన అడ్‌హాక్ కమిటీ సభ్యులు సుప్రీంకోర్టు విషయంలో ఈ అంశాలపై కొంత భిన్నమైన వైఖరిని కనబరిచారు. కానీ రాజ్యాంగ నిర్ణయ సభ చివరకు సప్రూ కమిటీ నివేదికు దగ్గరగా వున్న నిబంధనలనే రూపొందించింది. న్యాయమూర్తులు జీతాలనూ, పెన్షనూ చట్టబద్ధ నియమాలలో చేర్చాలని కేవలం ప్రధాన సిఫారసులను మాత్రమే రాజ్యాంగంలో పొందుపరచాలని సభ్యులు భావించారు. పౌరహక్కుల కేసుల్లో రిట్‌ల జారీ విధానాన్ని రూపొందించడంతో సహా సవివరమైన నిబంధనలను ఒక 'న్యాయవ్యవస్థ చట్టం'లో పేర్కొనవచ్చుననీ అడ్‌హాక్ కమిటీ చెప్పింది.[35] అయితే న్యాయమూర్తుల ఎంపిక విషయంలో అధిక రక్షణలకోసం సుప్రీంకోర్టు జడ్జీల నియామకాన్ని 'రాష్ట్రపతి అవధులులేని విచక్షణకు వదిలివేయడం' 'సబబు కాదని' ప్రత్యామ్నాయ సలహాలను సూచించింది. వాటిలో మొట్టమొదటి సూచన ప్రకారం రాష్ట్రపతి ప్రధాన న్యాయమూర్తి ఆమోదంతో జూనియర్ న్యాయమూర్తులను నామినేట్ చేయాలి. ఆ తరువాత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, పార్లమెంటు ఉభయ సభలకు చెందిన కొద్దిమంది సభ్యులు కేంద్ర న్యాయశాఖ అధికారులతో కూడిన ఒక ప్యానెల్ ఆ నామినేషన్లను నిర్ధారించాలి. రెండో పథకం ప్రకారం రాష్ట్రపతికి ప్యానెల్ మూడుపేర్లను సూచించాలి. అందులోంచి ఒకరిని చీఫ్ జస్టిస్ ఆమోదంతో రాష్ట్రపతి ఎంపిక చేస్తారు.[36]

కేంద్ర రాజ్యాంగ కమిటీ జూన్ 11 నాటి సమావేశంలో ఈ సిఫారసులను పరిశీలిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను రాజ్యాంగంలో చేర్చనవసరం లేదని నిర్ణయించింది. అయితే న్యాయమూర్తుల ఎంపిక విషయమై అడ్‌హాక్ కమిటీ చేసిన సిఫారసులను మాత్రం అంగీకరించలేదు. అందుకు బదులుగా సప్రూ కమిటీ రిపోర్ట్‌లోని పద్ధతినే అనుసరిస్తూ– రాష్ట్రపతి అవసరాన్ని బట్టి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్‌ను, ఇతర సుప్రీం లేదా హైకోర్టు న్యాయమూర్తులను సంప్రదించి న్యాయమూర్తులను నియమించాలి అంటూ రాజ్యాంగ నిర్ణయ సభకు సిఫారసు చేసింది.[37] చివరకు ఈ నిబంధనే రాజ్యాంగంలో చోటుచేసుకుంది. ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ వద్ద మార్గదర్శకానికి ఎలాంటి నిపుణుల నివేదిక లేదు. కేంద్ర రాజ్యాంగ కమిటీలో జరిగిన సంయుక్త సమావేశంలో న్యాయమూర్తుల నియామకాల విషయంలో ఈ అడ్‌హాక్ కమిటీ నివేదికనే పరిగణనలోకి తీసుకోవాలని సభ్యులు నిర్ణయించుకున్నారు. రాష్ట్రపతి సుప్రీంకోర్టు

---

*35. అడ్‌హాక్ కమిటీ రిపోర్ట్, పేరా 15–16, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 66. సుప్రీంకోర్టు అంశానికే కమిటీ పరిమిత మయింది. న్యాయశాఖకు సంబంధించిన ఇతర అంశాలపై ఎలాంటి సిఫారసులూ చేయలేదు. 28 ఏప్రిల్ 1947 నాటి సమావేశ వివరాలని కూడా చూడండి; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/4/కాన్స్/49–II.*

*36. పై నివేదిక, పేరా 14, పే. 65.*

*37. 11 జూన్ 1947 నాటి సమావేశ వివరాలు; ఐఎన్ఎ (ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్). యుసిసి రిపోర్ట్ క్లాజ్ 18ని కూడా చూడండి; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 57.*

Poor Students Book - Free Cost Education

ప్రధాన న్యాయమూర్తిని, సంబంధిత రాష్ట్ర హైకోర్టునూ, గవర్నర్‌నూ సంప్రదించి హైకోర్టు న్యాయమూర్తులను నియమిస్తారు.[38] లేకుంటే ఇతరత్రా 1935 చట్టంలోని నిబంధనలను అవసరమైన సవరణలతో ఉపయోగించవచ్చు. కేంద్ర రాజ్యాంగ కమిటీతో పాటు ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ సభ్యులు కూడా న్యాయమూర్తుల జీతభత్యాలు ఒక 'న్యాయపరిపాలనా చట్టం'లో పొందుపరచాలని అభిప్రాయపడ్డారు. ధర్మాసనానికి పటిష్టమైన భద్రత కల్పించడం అవసరమని భావించారు. అందుకే అలాంటి చట్టం చేసేవరకూ న్యాయమూర్తుల జీతభత్యాలను రాజ్యాంగపరమైన షెడ్యూల్‌లో చేర్చాలని నిర్ణయించారు.[39]

ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికను రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెడుతూ వల్లభ్‌భాయ్ పటేల్ 'న్యాయ వ్యవస్థ అనుమానానికి ఆస్కారం లేకుండా, పార్టీ ప్రభావాలకు అతీతంగా వుండేందుకు' గాను న్యాయమూర్తుల నియామక పద్ధతి విషయంలో కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని అన్నారు.[40] ఆ నివేదిక మీద చర్చ క్లుప్తంగా జరిగింది. అందులో ఒకే ఒక చెప్పుకోతగ్గ మార్పు చేశారు. ఎ.కె.అయ్యర్ ప్రవేశపెట్టిన సవరణను స్వీకరిస్తూ రాజ్యాంగ నిర్ణయ సభ హైకోర్టులకు ప్రాథమిక హక్కుల కేసుల్లో పర్యవేక్షణ బాధ్యతను అప్పగించింది. రెవెన్యూ విషయాలకు సంబంధించిన కేసులను కూడా పరిశీలించే అధికారాన్ని వాటికి కల్పించింది.

ఒక వారం తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికను క్లుప్తంగా చర్చించి న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమించాలన్న కమిటీ నిబంధనలను సభ ఆమోదించింది. అయితే న్యాయమూర్తులను పదవిలోంచి తొలగించే పలు పద్ధతులను సవివరంగా పరిశీలించింది. రెండు ప్రధానమైన సవరణలు ప్రతిపాదించబడ్డాయి. ఎ.కె.అయ్యర్ ప్రతిపాదన ప్రకారం పార్లమెంటు ఉభయ సభల నుంచి నివేదిక అందిన తరువాతే రాష్ట్రపతి అసమర్థత లేదా రుజువైన దుష్ప్రవర్తన వంటి కారణాలపై న్యాయమూర్తులను పదవిలోంచి తొలగించాలి.[41] కె.సంతానం ఇలాంటి ప్రతిపాదననే చేశారు. అయితే ఈ రెండు ప్రతిపాదనలనూ ఎం.ఎ.అయ్యంగార్ వ్యతిరేకించారు. పైన పేర్కొన్న కారణాలతో జడ్జీలను పదవిలోంచి తొలగించవచ్చు కానీ ఆ తొలగింపు మాజీ మరియు ప్రస్తుత సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో కూడిన ఒక ప్రత్యేక ట్రిబ్యునల్ ద్వారా జరగాలనేది ఆయన ప్రతిపాదన.[42] అయ్యర్ సులువైన ఈ ట్రిబ్యునల్ పద్ధతికంటే తను ప్రతిపాదించిన పార్లమెంటరీ నివేదికలోని సంక్లిష్ట పద్ధతి సుప్రీంకోర్టు గౌరవాన్ని

*38. 10 జూన్1947 నాటి యుసిసి, పిసిసి మూడవ సంయుక్త సమావేశ వివరాలు; ఐఎన్ఎ; పిసిసి రిపోర్ట్ కూడా చూడండి, పేరా II, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్; పే.43.*

*39. 10 జూన్1947 నాటి యుసిసి, పిసిసి మూడవ సంయుక్త సమావేశ వివరాలు.*

*40. సిఎడి VI, 2, 579.*

*41. సిఎడి IV, 12, 889.*

*42. పైదానిలోనే, పే.895. ట్రిబ్యునల్ ద్వారా జడ్జీల తొలగింపునకు బి.ఎన్.రావు మద్దతు కూడా వుండివుంటుంది. చూ.బి.ఎన్.రావు,. ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 305 ఎఫ్ఎఫ్.*

Poor Students Book - Free Cost Education

పెంచుతుందని, సాధారణ ట్రిబ్యునల్ కంటే తన పద్ధతి మంచిదని వాదించారు. రాజ్యాంగ నిర్ణయ సభ అయ్యర్ ప్రతిపాదననే ఆమోదించింది. జడ్జీల జీతభత్యాలను రాజ్యాంగ నిబంధనల్లో పొందుపరచడాన్ని మినహాయించాలన్న ప్రతిపాదనను అయ్యర్ సమర్థించారు. అలాంటి నిబంధనలను అన్నింటినీ సహజంగానే రాజ్యాంగంలో పొందుపరచలేమనీ కేవలం వాటి ముఖ్య శీర్షికలను మాత్రమే పొందుపరచవచ్చునీ ఆయన భావించారు. ఈ అంశాన్ని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన అధికారాలను అమలు పరిచేందుకు గాను సభ ఆమోదించే న్యాయపరిపాలనా చట్టానికి వదిలివేయాలని అన్నారు.[43] అయితే ఈ సూచనతో ముసాయిదా కమిటీ ఏకీభవించలేదు.

ముసాయిదా కమిటీ నవంబర్ నెల మొదటినుంచీ క్రమబద్ధంగా సమావేశాలు నిర్వహించింది. డిసెంబర్ 10–17 తేదీల మధ్య సభ్యులు అంతకు ముందరి వేసవిలో వదిలివేసిన అనేక అంశాలతో సహా మొత్తం జుడిషియల్ నిబంధనలను దాదాపు పూర్తిగా రూపొందించారు. సుప్రీం కోర్టులో మొత్తం ఏడుగురు న్యాయమూర్తులు వుండాలనీ, అయితే ఈ సంఖ్యను పార్లమెంటు మార్చవచ్చునీ, న్యాయమూర్తుల పదవీవిరమణ వయసు 65 సంవత్సరాలుగా వుండాలనీ ముసాయిదా కమిటీ నిర్ణయించింది.[44] న్యాయమూర్తులకు వుండాల్సిన అర్హతలను కూడా కమిటీ పేర్కొంది. పార్లమెంటులో మూడింట రెండువంతుల మెజారిటీ ఆమోదించాలంటూ న్యాయమూర్తుల తొలగింపు ప్రక్రియ నిబంధనను మరింత కఠినంగా మార్చింది. మాజీ న్యాయమూర్తులు తిరిగి న్యాయవాదవర్గంలో (బార్‌లో) చేరడాన్ని అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ నిబంధనకు సర్ తేజ్‌బహదూర్ సప్రూ, బి.ఎన్.రావుల నుంచి గట్టి మద్దతు లభించింది. న్యాయమూర్తుల జీతభత్యాలు, సెలవులు, పెన్షన్లు మొదలైన వాటిని రాజ్యాంగంలో లిఖించాలన్న అంశంపై ముసాయిదా కమిటీ రాజీ పడింది. ఈ విషయంపై పార్లమెంటుకు చట్టం చేసే అధికారం వుంటుంది. ఆ చట్టం చేసేంతవరకు న్యాయమూర్తుల జీతభత్యాలు మొదలైనవాటిని ముసాయిదా రాజ్యాంగపు ఒక షెడ్యూలులో పేర్కొనాలి. అయితే ఈ హక్కులు ఏవీ కూడా ఒక న్యాయమూర్తికి తన పదవీకాలంలో అననుకూలంగా మారకూడదు. సుప్రీంకోర్టు లోని పరిపాలనా సిబ్బంది, అధికార్ల జీతభత్యాలు మొదలైనవాటిని ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించి రాష్ట్రపతి నిర్ణయించాలనీ, సుప్రీంకోర్టుకు సంబంధించిన ఈ ఖర్చులన్నింటినీ దేశ రెవెన్యూ శాఖ భరించాలని ముసాయిదా రాజ్యాంగం పేర్కొంది. న్యాయమూర్తుల నియామక పద్ధతిలో ఎలాంటి మార్పూ చేయలేదు.

హైకోర్టుకు సంబంధించిన నిబంధనలు కూడా చాలావరకు ఇలాగే వున్నాయి. గతంలో అంగీకరించిన విధంగానే హైకోర్టు న్యాయమూర్తులను రాష్ట్రపతి నియమిస్తారు.

---

*43. పైదానిలోనే, పే. 890.*

*44. భారతదేశంలో న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు రౌండ్ టేబుల్ సమావేశం నాటి నుంచి స్వల్ప వివాదాస్పద అంశాగానే వుంటోంది. 1935 చట్టంలో 65 ఏళ్లుగా పేర్కొన్నారు. అడ్‌హాక్ కమిటీ దానినే సిఫారసు చేసింది.*

Poor Students Book - Free Cost Education

పార్లమెంటరీ అభిప్రాయంపై న్యాయమూర్తులను తొలగించే అధికారం రాష్ట్రపతికే వుంటుంది. వారి జీతభత్యాల వంటివాటిని ఒక షెడ్యూల్‌లో పొందుపరిచారు. వాటిని ప్రొవిన్షియల్ శాసనం ద్వారా మార్చవచ్చు. అయితే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి కనీస జీతం నెలకు రూ. 4,000లకు, ఆయనకంటే కిందిస్థాయి న్యాయమూర్తుల జీతం నెలకు రూ. 3,500లకు తగ్గకూడదు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కనీస నెలజీతం రూ. 5,000లుగా, ఆయన కింది ఇతర న్యాయమూర్తుల జీతం నెలకు రూ. 4,500లుగా నిర్ణయించారు. సెకండ్ షెడ్యూల్‌లో పొందుపరిచినట్టే హైకోర్టు న్యాయమూర్తుల జీతాలను కూడా అందులోనే పొందుపరిచారు. హోంమంత్రిత్వ శాఖ సిఫారసు మేరకు ముసాయిదా కమిటీ ఈ మొత్తాలను అంగీకరించివుంటుంది. వీటిని ఒక నోటుద్వారా కమిటీకి సూచించారు.[45]

ముసాయిదా రాజ్యాంగంలోని న్యాయశాఖకు సంబంధించిన నిబంధనలపై తొలి ప్రతిస్పందన స్వయంగా న్యాయమూర్తుల నుంచే వచ్చింది. 1947 డిసెంబర్ చివర్లో ఫెడరల్ కోర్టు చీఫ్‌జస్టిస్ హెచ్.జె.కానియా (ముసాయిదా నిబంధనలను ముందుగా ఆయనకే చూపించినట్టున్నారు)వాటి విషయమై నెహ్రూకు ఒక లేఖ రాశారు.[46] న్యాయస్థానాల అధికార పరిధి గురించిగానీ, న్యాయస్థానాల అధికారాల గురించిగానీ ఆయన ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. కానియా లేఖ పూర్తిగా న్యాయవ్యవస్థ స్వతంత్రత అంశానికే పరిమితమయింది. ముసాయిదా రాజ్యాంగంలో న్యాయశాఖకూ, కార్యనిర్వహణ శాఖకూ మధ్య వుండే సంబంధాన్ని గురించి పేర్కోవాలని దానివల్ల న్యాయస్థానాలు కార్యనిర్వహణ శాఖ నియంత్రణ గురించిన అనుమానాలు లేకుండా వుంటాయి. ఒక వ్యక్తిని హైకోర్టు న్యాయమూర్తి పదవిలో నియమించేందుకు సిఫారసు చేస్తున్నప్పుడు గవర్నర్‌కూ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ రాష్ట్రపతితో ప్రత్యక్ష సంబంధం వుండాలనీ, దానివల్ల ప్రొసీడింగ్స్‌లో ప్రొవిన్షియల్ హోం మంత్రిత్వ శాఖ మధ్యవర్తిపాత్ర నిర్వహించకుండా అవుతుందని కానియా నొక్కి చెప్పారు. అలాచేయకపోతే స్థానిక రాజకీయాలు జడ్జీల ఎంపికపై ప్రభావం చూపుతాయని ఆయన పేర్కొన్నారు.

ముసాయిదా రాజ్యాంగం ప్రచురించబడ్డ నెలరోజుల తరువాత ఈ అంశాలపై ఇంకా ఇతర అనేక అంశాలపై ఫెడరల్ కోర్టు న్యామూర్తులు, అన్ని హైకోర్టుల ప్రధాన న్యామూర్తులు కలిసి నిర్వహించిన ఒక ఉమ్మడి సమావేశంలో విస్తృతంగా చర్చించారు. బ్రిటిష్ పాలనలో న్యాయ వ్యవస్థ చాలావరకు స్వతంత్రంగా వుంది. కానీ ఆ స్వతంత్రతకు భంగం కలిగించే కొన్ని ధోరణులు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమావేశం

---

*45. చూ. నోటు, తేదీ లేదు (బహుశ 1947 నవంబర్‌లో రాసివుంటారు) అయ్యర్ పత్రాలు.*

*46. ప్రధాన న్యాయమూర్తి నెహ్రూకు రాసిన లేఖను 1947 డిసెంబర్ 30న ముసాయిదా కమిటీకి పంపిణీ చేశారు. ఒక ప్రతిని ఈ రచయిత పరిశీలించాడు. దానిపై తేదీ లేదు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1(2)–డి/47. కానియా 1946 నుండి ఫెడరల్ కోర్టులో న్యాయమూర్తిగా, 1947 ఆగస్ట్ నుండి ప్రధాన న్యాయమూర్తిగా వున్నారు.*

Poor Students Book - Free Cost Education

అభిప్రాయపడింది. న్యాయమూర్తుల ఉద్దేశం ప్రకారం ఒక 'నిర్భయంగా పనిచేసే, స్వతంత్రమైన, అవినీతికి అతీతమైన, సమర్థవంతమైన న్యాయవ్యవస్థను' భారతదేశం కాపాడుకోవాలి. కనియా రాసిన లేఖలోని ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని 'హైకోర్టును ప్రొవిన్షియల్ హోం శాఖలో అంతర్భాగంగా చూసే ధోరణి' పెరగడం పట్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. న్యాయమూర్తుల నియామకం విషయమై గవర్నర్‌ను సంప్రదించిన తరువాత హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి తన సూచనలను నేరుగా రాష్ట్రపతికి అందించాలనీ, తద్వారా న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియలో ప్రొవిన్షియల్ మంత్రుల ప్రమేయాన్ని నివారించాలనీ సిఫారసు చేసింది.[47] ఈ సిఫారసు జడ్జీల నియామకానికి సంబంధించిన పాత పద్ధతిని నిర్మూలించేందుకు ఉద్దేశించింది. పాత పద్ధతి ప్రకారం న్యాయమూర్తుల నియామకాలపై తన సలహాలను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రికి పంపించేవారు. ఆయన వాటిని తన హోం మంత్రికి ఇచ్చేవారు. ప్రొవిన్షియల్ హోం మంత్రి తన అభిప్రాయాలను కూడా జోడించి కేంద్ర ప్రధాన మంత్రికీ, గవర్నర్ జనరల్‌కూ సమర్పించమని న్యూఢిల్లీలోని కేంద్ర హోం మంత్రికి అందజేసేవారు. కొన్ని ప్రావిన్సులలో ఇంకా ఈ విధానాన్నే పాటిస్తున్నట్టు న్యాయమూర్తులు ఆరోపించారు. ఈ విధానం వల్ల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేసిన అసలు లిఖిత సిఫారసుల ప్రతి న్యూఢిల్లీకి చేరేదే కాదు. ఈ విషయంలో న్యాయమూర్తుల సమావేశం సమర్పించిన ప్రత్యామ్నాయ నిబంధనను చదివినప్పుడు ముసాయిదా రాజ్యాంగంలో అప్పటికే వున్న నిబంధనకంటే పెద్ద భిన్నంగా ఏమీ అనిపించలేదు.

న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడేందుకు హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు, సెలవులు, భత్యాలను కేంద్ర పద్దుకిందకు తీసుకురావాలనీ, ఒకవేళ అది సాధ్యంకాకపోతే ఈ అంశాలకు సంబంధించిన అన్ని ప్రొవిన్షియల్ శాసనాలకు రాష్ట్రపతి ఆమోదం తప్పనిసరి చేయాలనీ న్యాయమూర్తుల సమావేశం సిఫారసు చేసింది.[48] ప్రొవిన్షియల్ ప్రభుత్వం అధీనంలోంచి జిల్లా న్యాయమూర్తుల, దిగువ కోర్టుల బాధ్యతలను తొలగించి హైకోర్టు అధికార పరిధిలోకి తీసుకురావలని న్యాయమూర్తులు అభిప్రాయపడ్డారు. అలాగే మాజీ న్యాయమూర్తులకు వారు పనిచేసిన హైకోర్టు పరిధిలో కాకుండా వేరే చోట తిరిగి

---

*47. ఈ సమావేశం1948 మార్చి 26, 27 తేదీల్లో న్యూఢిల్లీలో జరిగింది. కలకత్తా, పాట్నా నుండి తప్ప దేశంలోని అన్ని హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు ఆ సమావేశంలో పాల్గొన్నారు. దిగువ స్థాయి సీనియర్ న్యాయమూర్తులు హైకోర్టులకు ప్రాతినిధ్యం వహించారు. వాళ్లంతా దాదాపు ఏకగ్రీవ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కామెంట్స్ వాల్యూమ్ లోని ఆ అభిప్రాయలకోసం మెమొరాండమ్ చూడండి. పే.20–28; ఐఎన్ఎ. ఆ మెమొరాండమ్ తీరు, రాసిన విధానం చూస్తే దానిని కనియానే రాసివుంటారని అనిపిస్తుంది. సమావేశ అసలు దస్తావేజుల కోసం, నేపథ్య వివరాల కోసం లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/21/కాన్స్/48 కూడా చూడండి.*

*48. ఐఎన్ఎ, ముసాయిదా రాజ్యాంగంలో ప్రొవిన్షియల్ శాసన సభలకు హైకోర్టుల మీద శాసనాలు చేసేందుకు తుది రాజ్యాంగంలో పేర్కొన్న వాటికంటే ఎక్కువ అధికారాలుండేవి; చూ. స్టేట్ లిస్ట్, సెవెంత్ షెడ్యూల్ లోని ఐటమ్స్, 2,3.*

**Poor Students Book - Free Cost Education**

న్యాయవాద వర్గంలో (బార్‌లో) చేరేందుకు అనుమతించాలి లేదా వారి పెన్షన్లనైనా పెంచాలి అని వారు సిఫారసు చేశారు. (అయితే ఈ ప్రతిపాదనను అప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించినప్పటికీ ఆ తరువాత 1956లో ఏడో సవరణ చట్టంలో అనుమతించడం జరిగింది). న్యాయమూర్తుల జీతాలు పెంచాలని కూడా న్యాయమూర్తులు కోరారు. నెలకు రూ.4,000ల జీతం అనేది 70 సంవత్సరాల కిందట నిర్ణయించబడిందనీ, న్యాయమూర్తుల జీవన ప్రమాణాన్ని తప్పనిసరిగా పెంచాలనీ అన్నారు. సమాజంలోని మిగతా వారికంటే న్యాయమూర్తుల హోదా, స్థాయీ తక్కువగా వుంటే అది ప్రతి ఒక్కరి విస్తృత ప్రయోజనాలకు హాని కలిగిస్తుందన్నారు. న్యాయ వ్యవస్థ స్వతంత్రను కాపాడేందుకుగాను రాజకీయాలనేవి న్యాయమూర్తులుగా నియమించబడేందుకు ఒక మెట్టుగా ఉపయోగపడకుండా మాజీ మంత్రులను న్యాయమూర్తులుగా నియమించేందుకు వీల్లేకుండా చేయాలని కూడా న్యాయమూర్తుల సమావేశం సిఫారసు చేసింది.[49]

న్యాయమూర్తుల విజ్ఞాపనలకు అయ్యర్ నిర్దిష్ట రీతిలో దీటైన సమాధానం ఇచ్చారు.[50] ముసాయిదా రాజ్యాంగంలోని కింది కోర్టుల గురించిన నిబంధనలు కచ్చితంగా అమలయ్యేట్టు చూడాలని, వాటిని హైకోర్టుల బాధ్యతల్లోకి తీసుకురాకూడదని అన్నారు. స్వతంత్ర న్యాయవ్యవస్థ అభినందించదగ్గ సూత్రమే కానీ హైకోర్టులకు పరిపాలనా బాధ్యతలు అప్పగించి వాటిని విమర్శలకు అతీతమైనవిగా వుంచలేం అన్నారు.[51] న్యాయమూర్తుల ఇతర వ్యాఖ్యల గురించి ప్రస్తావిస్తూ అయ్యర్ 'న్యాయ వ్యవస్థ గణనీయమైన స్థాయిలో స్వతంత్రంగానే వుందనీ, దాని పనితీరులో ఏ అధికారీ జోక్యం చేసుకోలేదనీ' చెప్పారు. న్యాయమూర్తుల పదవీకాలానికి భద్రత వుంది, వారిని కేవలం అత్యంత సంక్లిష్టమైన పద్ధతి ద్వారా మాత్రమే పదవిలోంచి తొలగించడం జరుగుతుంది, ఏ న్యాయమూర్తి జీతభత్యాలు అతను పదవిలో వున్నప్పుడు అననుకూలమైన రీతిలో శాసనాల ద్వారా సవరించడం జరుగదు, వాటిని కేంద్ర రెవెన్యూ లేదా ప్రొవిన్షియల్ రెవెన్యూ పద్దుకు జతచేస్తారు. కోర్టుల పరిపాలనా వ్యవస్థను ప్రధాన న్యాయమూర్తులే నిర్దేశిస్తారు.[52] వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సూచించిన సవరణలను ముసాయిదా కమిటీ ఆమోదించింది. ఏ ప్రొవిన్షియల్ శాసన సభ అయినా హైకోర్టు అధికారానికి భంగం

---

*49. ఐఎన్ఏ.*

*50. ఈ నోటుకు (అయ్యర్ పత్రాలు) తేదీ లేదు, కానీ న్యాయమూర్తుల సమావేశం జారీ చేసిన మెమొరాండమ్‌కు సమాధానంగా రాసినట్టు విషయసూచిక తెలియజేస్తోంది. అయ్యర్ తన నోటును చీఫ్ జస్టిస్ మెమోకు జవాబుగా రాసినట్టు పేర్కొన్నారు. దీనివల్ల కూడా దానిని కానియానే రూపొందించినట్టు మరింతగా రుజువవుతోంది. అయ్యర్ ఆ నోటును బహుశ 1948 ఏప్రిల్‌లో రాసివుంటారు.*

*51. పైనోటులోనే. కింది కోర్టుల పాలనా బాధ్యతలను ముసాయిదా అధికరణం 203 చాలావరకు హైకోర్టుకు అప్పగించింది. కానీ ఈ విషయంలో హైకోర్టులు తీసుకునే అన్ని చర్యలూ ప్రస్తుత న్యాయానికి లోబడి, గవర్నర్ ముందస్తు అనుమతితో తీసుకోవలసి వుంటుంది.*

*52. పైనోటులోనే.*

Poor Students Book - Free Cost Education

కలిగించే బిల్లును తీసుకొస్తే దానికి తప్పనిసరిగా రాష్ట్రపతి ఆమోదం వుండాలన్న నిబంధనను విధించింది.[53]

ఈ సిఫారసులు సమర్పించిన తరువాత ఒక సంవత్సరం వరకూ రాజ్యాంగ నిర్ణయ సభ ముసాయిదా రాజ్యాంగంలోని న్యాయ నిబంధనలను సవివరంగా పరిశీలించే పనిని చేపట్టలేదు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకంపై రాజ్యాంగ నిర్ణయ సభ 1949 మే 24న అధికరణం 103ను చేపట్టినప్పుడు కోర్టులను రాజకీయాలకు అతీతంగా వుంచాలనేది ఇంకా అత్యంత ముఖ్యమైన అంశంగా వుందని స్పష్టమయింది. ఉదాహరణకు ఒక సభ్యుడు న్యాయమూర్తుల నియామకాన్ని పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదించబడాలనీ, అప్పుడే కోర్టుల స్వతంత్రత 'రాజీ'పడకుండా వుంటుందనీ సూచించారు.[54] ముసాయిదా రాజ్యాంగ నిబంధన ఇటు లార్డ్ ఛాన్సలర్ నియమించే ఇంగ్లీష్ విధానానికీ అటు సెనెట్ ద్వారా న్యాయపర నియామకాలు జరిగే అమెరికన్ విధానానికీ మధ్యస్తంగా వుంటుందని చెబుతూ బి.ఆర్.అంబేడ్కర్ సమర్థించారు. 'భారతదేశంలో ఇంగ్లీషు పద్ధతి పాటిస్తే బొత్తిగా పర్యవేక్షణ అనేది వుండకుండా పోతుంది, అమెరికా పద్ధతి పాటిస్తే బహిరంగ రాజకీయాలకు బార్లా తలుపులు తెరిచినట్టవుతుంది' అన్నారు అంబేడ్కర్.[55] రాజ్యాంగ నిర్ణయ సభ మెజారిటీ సభ్యులు అంబేడ్కర్ వాదనతో ఏకీభవించి ఆ నిబంధనను ఆమోదించారు.[56]

---

*53. ఈ సవరణ కోసం చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎం/48. 1948 ఏప్రిల్ 10 నాటి ప్రత్యేక కమిటీ సమావేశంలో పరిశీలన కోసం ఈ సవరణను సమర్పించారు. 1935 చట్టం కింద గవర్నర్లకు జారీ చేసిన ఆదేశ పత్రం (ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్స్)లోని ఇలాంటి ఒక నిబంధన స్ఫూర్తితో దీనిని రూపొందించారు. రాజ్యా,గంలో అధికరణ 200 కూడా చూడండి. ప్రత్యేక కమిటీలో ముసాయిదా కమిటీ, యూనియన్ పవర్స్, కేంద్ర రాజ్యాంగ కమిటీల సభ్యులు, ఇతర రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు వున్నారు.*

*54. సిఎడి VIII, 7, 231; ఎస్.ఎల్.సక్సేనా.*

*55. పైదానిలోనే పే.258. అంబేడ్కర్ గతంలోనే జడ్జీల నియామకం ప్రత్యేక పద్ధతుల ప్రకారం జరిగేలా చేసేందుకు తన అడ్వైజరీ బోర్డు ద్వారా ప్రయత్నించివున్నారు.*

*56. న్యాయమూర్తుల నియామకం ఏవిధంగా సంతృప్తికరమైనదనే అంశంపై భిన్నాభిప్రాయం వుంది. భారతదేశంలో న్యాయమూర్తుల నియామకం చాలావరకు రాజకీయమైనదే అయినప్పటికీ 'ఏ నియామకం కూడా భారత ప్రధాన న్యాయమూర్తి ఆమోదం లేకుండా ఇప్పటివరకూ జరగలేదన్నది వాస్తవం'; హైకోర్టు నియామకాల్లో రాజకీయ భాగస్వామ్యం 'చాలా అరుద'ని ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ జూరిస్ట్స్ పేర్కొంది. చూ. ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ జూరిస్ట్స్, రూల్ ఆఫ్ లా ఇన్ ఫ్రీ సొసైటీ, పే.285. అయితే భారత లా కమిషన్ మాత్రం సుప్రీంకోర్టు నియామకాలపై విమర్శలు వచ్చిన విషయాన్ని గమనిస్తూ 'ఇప్పటివరకూ జరిగిన సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకాల్లో ప్రతిసారీ అత్యుత్తమ ప్రతిభకు చోటు దక్కలేదని నిస్సందేహంగా చెప్పవచ్చు' అని అభిప్రాయపడింది. భారత ప్రభుత్వం, లా కమిషన్ ఆఫ్ ఇండియా, పద్నాలుగవ నివేదిక, పే.34. ఇక హైకోర్టు న్యాయమూర్తుల విషయంలో నియామకాలు ఉన్నత స్థాయిలో లేవనీ, విపరీతమైన కార్యనిర్వహణ శాఖ ప్రభావం వాటిపై వుందనీ, స్వప్రయోజనాలూ కులమత పరమైన అంశాలూ ఎక్కువగా చోటు చేసుకున్నాయంటూ వచ్చిన విమర్శలు వాస్తవం కావచ్చని వెల్లడించింది. పైదానిలోనే, పే.69-70.*

Poor Students Book - Free Cost Education

అయితే న్యాయమూర్తుల జీతాల అంశాన్ని పరిష్కరించడం, ఆ నిబంధనల స్థాయిని నిర్ధారించడం చాలా కష్టంగా మారింది. న్యాయవ్యవస్థ నాణ్యత, స్వతంత్రత ప్రమాదంలో వున్నట్టు పరిగణించబడింది. రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించకుండా వదిలివేసిన దానిని మంత్రిమండలి చేపట్టింది. ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 104 న్యాయమూర్తుల జీతాలు, భత్యాలు, సెలవులు, పెన్షన్లు మొదలైనవాటిపై పార్లమెంటు చట్టం చేయవచ్చుననీ, అంతవరకు వాటిని రెండో షెడ్యూల్‌లో పొందుపరచాలనీ తీసుకున్న నిర్ణయాన్ని ఇక్కడ గుర్తుచేసుకోవాలి. హైకోర్టులకు ఇలాంటి నిబంధననే కల్పించారు. ఈ అధికరణాన్ని పరిశీలనకోసం మే 27న రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టినప్పుడు అత్యున్నత స్థాయిలో అప్పటికే దానిపై చర్చ జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఆ చర్చను వాయిదా వేయాలని అంబేడ్కర్ కోరారు. నాలుగు రోజుల తరువాత వల్లభ్‌భాయ్ పటేల్ మంత్రిమండలికి ఒక రహస్య నోటును పంపిణీ చేశారు. అందులో ఈ అంశంపై ఆరునెలల క్రితం జరిగిన చర్చను ప్రస్తావిస్తూ వాటి దృష్ట్యానూ, ప్రధాన న్యాయమూర్తి అభిప్రాయాల దృష్ట్యానూ భారతదేశానికి ఒక శ్రేష్టమైన న్యాయవ్యవస్థ అవసరమని పేర్కొన్నారు. అందులో పనిచేసేందుకు అగ్రశ్రేణి న్యాయమూర్తులు ఆకర్షితులు అవాలంటే రాజ్యాంగంలో న్యాయమూర్తుల జీతభత్యాలు నిర్ధారించాలని ప్రధాన మంత్రీ, తనూ భావించినట్టు ఆయన తెలిపారు. ప్రతిప్రాదిత లక్ష్యాన్ని సాధించేందుకు అవసరమని భావించిన జీతభత్యాల వివరాలను కూడా ఆ నోట్‌లో పొందుపరిచారు.[57]

ఆ మరుసటి రోజు బి.ఆర్.అంబేడ్కర్ ఒక నోటును సమర్పించారు. అందులో వల్లభ్‌భాయ్ పటేల్ ప్రతిపాదించిన జీతభత్యాలు కొన్ని కేసుల్లో మరీ ఎక్కువగా వున్నాయని అభిప్రాయపడ్డారు. అయితే న్యాయమూర్తుల జీతభత్యాలను రాజ్యాంగంలో నిర్ధారించాలన్న ఆలోచనను ఆయన ప్రశ్నించినట్టు లేదు.[58] దానిపై చర్చ కొనసాగింది కానీ జూన్ 16న సభ సమావేశం ముగిసే వరకూ ఎలాంటి నిర్ణయానికీ రాలేదు. ఆ తరువాతి సమావేశాల మొదటి రోజున అంటే 1949 జులై 30న బి.ఆర్.అంబేడ్కర్ ఒక కొత్త అధికరణం 104ను సభలో ప్రవేశపెట్టారు. రెండో షెడ్యూల్‌లో పేర్కొన్న జీతభత్యాలను

---

57. *నోట్ ఫర్ కేబినెట్, 31 మే 1949, దీనిపై హోంమంత్రిగా పటేల్ సంతకం చేశారు; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

58. *నోట్ ఫర్ కేబినెట్ 1 జూన్ 1949, న్యాయ శాఖా మంత్రిగా బి.ఆర్.అంబేడ్కర్ సమర్పించారు; పైదానిలోనే. పటేల్, నెహ్రూలు సూచించిన జీతాలు నెలకు ఇలా వున్నాయి: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రూ.5,000/–, అంతకు దిగువ స్థాయి సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు రూ.4,500/–, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి రూ.4,200/–, అంతకు దిగువ స్థాయి హైకోర్టు న్యాయమూర్తులకు రూ.4,000/–. ఈ అన్ని కేసులలోనూ అదనంగా భత్యాలు మొదలైనవి వుంటాయి. సుప్రీంకోర్టు విషయంలో ఈ జీతాలు ముసాయిదా రాజ్యాంగంలో పేర్కొన్నట్టుగానే వున్నాయి. హైకోర్టు న్యాయమూర్తుల విషంలో మాత్రం ముసాయిదా రాజ్యాంగంలోని వాటికంటే ఎక్కువగా వున్నాయి. అంబేడ్కర్ ప్రతిపాదించిన పై జీతాలు వరుసక్రమంలో ఇలావున్నాయి: రూ.5,000/–, రూ.4,000/–, రూ.3,500/–, రూ.3,000/–.*

Poor Students Book - Free Cost Education

న్యాయమూర్తులకు ఇవ్వాలనీ అయితే వారి సౌకర్యాలూ, భత్యాలూ పార్లమెంటు నిర్ణయించాలనీ అందులో ప్రతిపాదించారు. పార్లమెంటు ఆ విషయంలో నిర్ణయం తీసుకునేంతవరకూ వాటిని షెడ్యూల్‌లో పొందుపరచాలన్నారు. విస్తృత చర్చ అనంతరం రాజ్యాంగ నిర్ణయ సభ ఆ కొత్త నిబంధనను ఆమోదించింది.[59] అక్టోబర్ మధ్యలో షెడ్యూల్‌ను ఆమోదించారు. అందులో పేర్కొన్న ప్రధాన న్యాయమూర్తిది తప్ప మిగతా న్యాయమూర్తుల జీతభత్యాలను చూస్తే మంత్రివర్గ సహచరుల ఒత్తిడికి గురై నెహ్రూ, పటేల్‌లు తగ్గించినట్టు అనిపిస్తుంది. తుది రాజ్యాంగంలో పొందుపరచిన జీతాలు దాదాపు రెండు సంవత్సరాల క్రితం ముసాయిదా రాజ్యాంగంలో పేర్కొన్నవే.[60]

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు తాము న్యాయవ్యవస్థను స్వతంత్రమైనదిగా, శక్తివంతమైనదిగా తీర్చిదిద్దామని నమ్మారు. తమ పనికి కొంత సుస్థిరత్వాన్ని కూడా సమకూర్చాలని ఆశించారు. రాజ్యాంగంలో ఎలాగూ సవరణ చేసే యంత్రాంగం వుంటుంది. అలాంటప్పుడు కోర్టుల పవిత్రతను కాపాడటం ఎలా? కేంద్ర న్యాయశాఖకు, రాష్ట్రాల హైకోర్టులకు, శాసనాధికార జాబితాలకు (వీటిలోని న్యాయవ్యవస్థ అంశాలపై వివిధ శాసనసభలకు చర్యతీసుకునే అధికారం వున్నట్టు కనిపిస్తుంది) సంబంధించిన అన్ని అధికరణాలను రాజ్యాంగంలోని శాశ్వత నిబంధనల్లో చేర్చడంద్వారా రాజ్యాంగ నిర్ణయ సభ ఈ సమస్యను పరిష్కరించింది.[61] రాజ్యాంగాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు వున్నప్పటికీ శాశ్వత నిబంధనలను సవరించాలంటేమాత్రం రాష్ట్రాల శాసన సభల్లో సగం మందికి పైగా సభ్యుల ఆమోదం కావాల్సివుంటుంది. కార్యనిర్వహణ శాఖకూ, సమాఖ్య నిర్మాణానికీ సంబంధించిన కొన్ని నిబంధనలను కూడా ఈ ప్రత్యేక తరగతిలో చేర్చారు.

---

*59. సిఎడి IX, 1, 10–13.*

*60. సిఎడి X, 5, 119–53. పటేల్ జోక్యంతో ఆ తరువాతి సమస్య కూడా పరిష్కారమయింది. కొత్త రాజ్యాంగం కింద నియమించబడే జడ్జీల (నిజానికి 1948 అక్టోబర్ 31 తర్వాత నియమించబడ్డ న్యాయమూర్తుల) జీతాలపై మంత్రిమండలిలో ఒక ఒప్పందం వున్నప్పటికీ ఆ తేదీకి ముందు నియమించబడ్డ వారిపై అభిప్రాయభేదం తలెత్తింది. ఈ తరగతిలోని న్యాయమూర్తులకూ ప్రభుత్వానికీ మధ్య ఒక అవగాహన వచ్చింది. తత్ఫలితంగా వారి జీతాలు కొత్త రాజ్యాంగం కింద నియమించబడే న్యాయమూర్తుల జీతాలకంటే కొంత ఎక్కువగా వున్నాయి. మంత్రి వర్గం ఆ ఒప్పందాన్ని పునఃపరిశీలించాలని 1949 జూన్ 7న ప్రతిపాదించింది. ఆ నిర్ణయాన్ని జులై 26న తిరిగి నిర్ధారించింది. ఆగస్ట్ 19న వల్లభ్‌భాయ్ పటేల్ మంత్రిమండలికి ఒక నోటును సమర్పిస్తూ 'గత సంప్రదింపుల సందర్భంగా న్యాయవాదులకు ఇచ్చిన మాటను' విశ్వాసాన్ని ఇవి దెబ్బతీస్తాయని, ఇలాంటి చర్యలకు ఎప్పుడూ పాల్పడవద్దనీ ఆయన మంత్రిమండలికి గట్టిగా విజ్ఞప్తి చేశారు. జీతాలు ఏమీ తగ్గించలేదు. చూ. మంత్రిమండలికి సమర్పించిన నోటు తేది 19 ఆగస్ట్ 1949, హోంమంత్రిగా దానిపై పటేల్ సంతకం చేశారు. ఆ ప్రతి ఈ రచయిత వద్ద వుంది. 1964లో సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయవాదుల జీతాలు రెండో షెడ్యూల్‌లో పేర్కొన్నట్టుగానే కొనసాగాయి. న్యాయమూర్తుల సర్వీసు కండిషన్స్ గురించి చట్టాలు చేయబడ్డాయి.*

*61. రాజ్యాంగంలోని అధికరణం 368.*

Poor Students Book - Free Cost Education

సుప్రీంకోర్టుకు సంబంధించిన అధికరణాలను సవరించేముందు ప్రావిన్సుల ఆమోదం పొందడం తప్పని సరి చేయాలంటూ కేంద్ర రాజ్యాంగ కమిటీ 1947 జులైలో తన అనుబంధ నివేదికలో సిఫారసు చేసింది. దీనిని ముసాయిదా రాజ్యాంగంలో చేర్చారు కానీ హైకోర్టుల గురించి అందులో ప్రస్తావించలేదు. 1948 నవంబర్‌లో ముసాయిదా రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించే నాటికి బి.ఆర్.అంబేడ్కర్, సాదుల్లా, ఎన్.ఎం.రావు తదితరులు హైకోర్టు నిబంధనలకు కూడా ఆ స్థాయి కల్పించాలంటూ సవరణను ప్రతిపాదించారు.[62] ఈ సూత్రాన్ని ముసాయిదా కమిటీ ఆమోదించి ఆమేరకు సభకు సిఫారసుచేసింది.[63] 1949 సెప్టెంబర్‌లో సవరణ ప్రక్రియపై చర్చ సందర్భంగా సభ సభ్యులు ఈ నిబంధనను పరిగణనలోకి తీసుకున్నారు. చివరగా రాజ్యాంగ నిర్ణయ సభ న్యాయ వ్యవస్థ స్వతంత్రతను కాపాడతాయనుకున్న చర్యలన్నింటినీ రాజ్యాంగంలో పొందుపరచింది.

## పదేపదే చర్చకు వచ్చిన అంశం ఐక్యత

కేంద్ర, ప్రావిన్షియల్ రాజ్యాంగాలపై బి.ఎన్.రావు పంపిణీ చేసిన ప్రశ్నావళిలో న్యాయ వ్యవస్థకు సంబంధించిన ప్రశ్న కేవలం ఒక్కటే వుంది: 'కేంద్ర చట్టాలను అమలు పరిచేందుకు ప్రత్యేక కోర్టుల పరంపర వుండాలా?'[64] ఆ ప్రశ్నకు కేంద్ర, ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీల సభ్యులో ఎనిమిది మంది సమాధానాలిస్తే అందులో ఒకే ఒక్కరు ఈ అంశాన్ని పార్లమెంటుకు వదిలివేయాలని అన్నారు. మిగతా ఏడుగురు 'అవసరం లేదని' చెప్పారు.

అడ్‌హాక్ కమిటీకి సమర్పించిన నోట్‌లో మున్షీ – చట్టాలపై సుప్రీంకోర్టు ఒకేరకమైన ప్రమాణంతో ఇచ్చే అర్థవివరణలకు ఐక్యతను పెంపొందించే ప్రభావం వుంటుందని నొక్కి చెప్పారు. రాష్ట్రాల స్వయం ప్రపత్తివల్ల, భాషాప్రయుక్త రాష్ట్రాలపట్ల ఆసక్తి కారణంగా 'సంకుచిత స్వరాష్ట్ర' ధోరణి సహజంగానే పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అలాంటి ధోరణిని ఎదుర్కోవచ్చు కానీ కోర్టులకు ఈ విషయంలో మరింత ఎక్కువ ప్రభావం వుంటుందని మున్షీ ఉద్దేశం. ఎందుకంటే 'చట్టాల్లో, ఆ చట్టాలకు కోర్టులిచ్చే అర్థవివరణల్లో అంతర్లీనంగా ఐక్యపరిచే ప్రక్రియ వుంటుంది. అది మనకు తెలియకుండానే మనల్ని ఐక్యపరుస్తుంది. ఆ ఐక్యత నిలకడగా కొనసాగుతుంది.'[65]

---

*62. అంబేడ్కర్, సాదుల్లా, ఎం.ఎన్.రావుల సవరణ నెం.3253. అమెండ్‌మెంట్ బుక్–2, పే.348. ఆ వెంటనే వచ్చిన సవరణ ఇలాగే వుంది. దానిని ప్రతిపాదించిన వారు సంతానం, ఎం.ఎ.అయ్యంగార్, శ్రీమతి దుర్గాబాయి, టి.టి.కృష్ణమాచారి. పైపుస్తకంలోనే.*

*63. చూ. ముసాయిదా రాజ్యాంగం, 1948లో సవరించినది, అధికరణం 304.*

*64. బి.ఎన్.రావు ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.37.*

*65. యూనియన్ జుడీషియరీ అడ్‌హాక్ కమిటీకి మున్షీ నోటు. తన ముసాయిదా రాజ్యాంగంలో ఆయన ద్వంద్వ కోర్టుల విధానాన్ని సూచించారు. హైకోర్టులు నిర్దిష్ట పరిస్థితులలో యూనియన్*

Poor Students Book - Free Cost Education

ఈ ప్రతిపాదనకు సభలో సార్వత్రిక ఆమోదం లభించిందనడంలో సందేహం లేదు. అనేక ప్రభుత్వ ప్రాథమిక సూత్రాలకు సభ సభ్యులు అలవాటు పడివున్నారు కాబట్టి వాటిని పెద్ద ఎత్తున అనుసరించారు. ఏకకేంద్రిక న్యాయ వ్యవస్థను పెద్దగా ప్రశ్నించకుండానే ఆమోదించినట్టు అనిపిస్తుంది. సభ మొదట ఈ అంశాన్ని ప్రాథమిక హక్కుల అమలు కోణంలోంచి ఆలోచించింది. సుప్రీంకోర్టుకు వ్యక్తిగత హక్కుల రక్షణ విషయంలో ప్రత్యేకమైన, దేశవ్యాప్త బాధ్యత వుంది. విశేషాధికార రిట్‌లను జారీ చేసే అధికారాన్ని హైకోర్టులకు కల్పించినా కూడా సుప్రీంకోర్టుపై ఆ బాధ్యత అలాగే వుంది. ఏకరూపతకు సంబంధించిన ఇతర అంశాలు – అంటే హైకోర్టు న్యాయమూర్తులకు ఒకేరకమైన అర్హతలు, న్యాయమూర్తుల నియామకాలూ తొలగింపు విషయంలో ఒకే రకమైన నిబంధనలు మొదలైనవి ఆమోదంపొందాయి. హైకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలను కేంద్ర పద్దుకిందకు తెచ్చేందుకు చేసిన ప్రయత్నం కావలసిన సమానత్వాన్ని తీసుకొచ్చింది కాబట్టి న్యాయమూర్తుల సమావేశం దానిని సమర్థించింది.'[66] ఈ సూత్రాన్ని చివరకు న్యాయవాదులకు కూడా విస్తరించారు. 'సుప్రీంకోర్టులో లేదా ఏ హైకోర్టులోనైనా ప్రాక్టీస్ చేసేందుకు అధికారం వున్న వ్యక్తులను కేంద్ర జాబితా కిందకు తీసుకురావాలని' బి.ఆర్.అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణను రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించింది.[67] ప్రొవిన్షియల్ స్వతంత్ర ప్రతిపత్తిని అతిక్రమించిందని కొన్ని అభ్యంతరాలు వచ్చినా అయ్యర్, అంబేద్కర్‌లు ఆ ప్రతిపాదనను సమర్థించారు. పార్లమెంటు నిర్ణయించే ఒకే రకమైన అర్హతలు న్యాయవాదులు తమ కేసులను అనుసరించి ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు వెళ్లేందుకు వీలుకల్పిస్తాయనీ, గతంలో ఇది అంతగా సాధ్యమయ్యేది కాదనీ, కొత్తగా ఏర్పడే కోర్టులు ఈ నియమానికి విరుద్ధంగా ఇష్టానుసారంగా ప్రమాణాలను నెలకొల్పుకోకుండా చేస్తాయనీ వారు వాదించారు.

'రాజ్యాంగ న్యాయం, సివిల్ న్యాయం, క్రిమినల్ న్యాయంలకు సంబంధించిన అన్ని కేసులను పరిష్కారించే అధికార పరిధి కలిగిన సంఘటిత న్యాయవ్యవస్థ' వుండాలన్న బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ నిర్ణయ సభలో ఒక గొప్ప ప్రవక్త వంటి వారని చెప్పవచ్చు. ఆయన దృష్టిలో 'దేశ సమైక్యతను కాపాడాలంటే న్యాయ వ్యవస్థ చట్టంలో ఈవిధమైన ఏకరూపత తప్పనిసరిగా వుండాలి.[68]

---

*కోర్టులుగా వ్యవహరించాలనీ, కేంద్ర చట్టాలను అమలుచేసేందుకు కింది కోర్టులను సృష్టించే అధికారాన్ని సుప్రీంకోర్టుకు ఇవ్వాలనీ అన్నారు.*

*66. న్యాయమూర్తుల సమావేశ సారాంశాన్ని నివేదించే నివేదిక; కామెంట్స్ వాల్యూమ్.*

*67. సిఎడి IX, 21, 787.*

*68. సిఎడి VII, 1, 37.*

**Poor Students Book - Free Cost Education**

# 8. సమాఖ్య విధానం-1

## ఆమోదయోగ్యమైన యూనియన్

*మీరు సమాఖ్య రాజ్యాంగమనో, ఏకకేంద్రిక రాజ్యాంగమనో లేక మరో పేరుతోనో పిలిచినా – నేను మాత్రం ఆ పేరుకు ఎలాంటి విలువా ఇవ్వను. మనం ఆశించిన లక్ష్యాన్ని రాజ్యాంగం నెరవేరుస్తున్నంతకాలం పేరువల్ల వచ్చే తేడా ఏమీ వుండదు.*

*– రాజేంద్ర ప్రసాద్*

భారత రాజ్యాంగానికి సంబంధించిన రాజకీయ స్వరూపం ఎంత అసాధారణమైనదంటే దానిని క్లుప్తంగా వివరించడం సాధ్యం కాదు. అర్థ సమాఖ్య విధానం, శాసనబద్ధ వికేంద్రీకరణ వంటి అభివర్ణనలు ఆసక్తికలలిగిస్తాయేమో గానీ సమగ్ర అవగాహనను కలిగించవు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఏ సిద్ధాంతాన్నీ గుడ్డగా అనుసరించాలనీ, సమాఖ్య విధానాన్ని ఒక పిడివాదంగా స్వీకరించాలనీ అనుకోలేదు. భారతదేశ సమస్యలు విలక్షణమైనవనీ, 'చరిత్రలో మరే ఇతర సమాఖ్యా ఇలాంటి సమస్యలను ఎదుర్కోలేదనీ' వాళ్లు భావించారు.[1] ఒక సిద్ధాంతాన్ని ఆశ్రయించినంతమాత్రాన ఆ సమస్యలను పరిష్కరించడం సాధ్యం కాదు, ఎందుకంటే సమాఖ్య విధానం 'ఒక కచ్చితమైన భావన' కాదు; దానికి 'స్థిరమైన అర్థం' లేదు.[2] అందువల్ల అమెరికా, కెనడా, స్విడ్జర్లాండ్, ఆస్ట్రేలియా వంటి ప్రముఖ సమాఖ్యల అనుభవాలను సేకరించి 'ఏది అనుకూలంగా వుంటుందో, ఏది జాతి మేధకు సరిపడుతుందో' చూసి ఎంపిక చేసుకోవాలని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు నిర్ణయించుకున్నారు.[3] ఈ ప్రక్రియ సమాఖ్య ప్రభుత్వాల నిర్మాణం, రాష్ట్ర ప్రభుత్వాలతో వాటికున్న సంబంధాల విషయంలో ఇప్పటికే నిరూపితమైవున్న భావనలకు కొత్త సవరణలు చేసింది. నిజానికి రాజ్యాంగ నిర్ణయ సభ భారతదేశ ప్రత్యేక అవసరాలకోసం ఒక కొత్త సమాఖ్య విధానాన్ని రూపొందించింది.

సమాఖ్య నిబంధనలను రూపొందించడంలో కనిపించే అత్యంత విలక్షణమైన అంశం– 'కేంద్రీకరణ వాదుల'కూ, 'ప్రాదేశికవాదులకూ' మధ్య సాపేక్ష సంఘర్షణ లేకపోవడం. 1787లో ఫిలడెల్ఫియాలో లేదా ఒంటారియో – క్యూబెక్‌ల మధ్య ప్రయోజనాలపరంగా తలెత్తిన ఘర్షణల వంటివి రాజ్యాంగ నిర్ణయ సభ కార్యకలాపాలలో ఎక్కడా తలెత్తలేదు. అధికారాల పంపిణీ మీదా, సమాఖ్య నిర్మాణంపై ఆత్యయిక పరిస్థితి నిబంధనల ప్రభావం మీదా, ఆదాయ పంపిణీ మీదా సభలో వాదనలకు కొదవేమీ లేదు.

1. సిఎడి V, 1, 38; ఎన్.జి.అయ్యంగార్.
2. సిఎడి XI, 11, 950; టి.టి.కృష్ణమాచారి.
3. సిఎడి XI, 5,654; ఎల్.కె.మైత్ర.

Poor Students Book - Free Cost Education

కానీ ఈ అభిప్రాయ భేదాలు సమాఖ్య సిద్ధాంతాలకు ఎంత సంబంధిచినవో, సాంకేతిక అంశాలకూ అంతే సబంధించినవి. ఆర్థికపరమైన నిబంధనలపై జరిగిన చర్చలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు ఆదాయాన్ని పెంచాలని సభ్యులు గట్టిగా వాదించినప్పటికీ వాళ్లు కేంద్ర ప్రభుత్వమే డబ్బును వసూలు చేసి ఆతర్వాత రాష్ట్రాలకు పంపిణీ చేయాలనే సూచనను ఆమోదించడం మనం చూస్తాం. దీనిని ప్రొవిన్షియల్ స్వతంత్రప్రతిపత్తికి సాంప్రదాయిక సమర్థింపు అని అనలేం.

ఎ.హెచ్.బర్చ్ తదితరులు పేర్కొన్న 'సహకార సమాఖ్య విధానం'ను మొదటినుంచీ అనుసరించిన మొట్టమొదటి సంవిధాన సంస్థ బహుశా రాజ్యాంగ నిర్ణయ సభే కావచ్చు.[4] ఈ నూతన దశ మూలాలు పంధొమ్మిదివందల ముప్ఫైలలో, నలభైల ప్రారంభంలో వున్నప్పటికీ రెండో ప్రపంచ యుద్ధం తరువాత నుంచే ఈ నూతనదశ మొదలయిందని చెప్పవచ్చు. సమాఖ్య ప్రభుత్వమూ, ప్రాంతీయ ప్రభుత్వాలూ ఒకదానిపై ఒకటి ఆధారపడటం ఎక్కువవడం ఈ నూతన దశ లక్షణం. ఈ మార్పు సమాఖ్య మూలసూత్రాలను దెబ్బతీయలేదనే అంటారు. అమెరికా, ఆస్ట్రేలియా సమాఖ్య వ్యవస్థలు రూపుదిద్దుకుంటున్న కాలం నాటి భావనలకంటే ఈ భావన కచ్చితంగా విభిన్నమైనది. దీనినిబట్టే డా. వేర్ సమాఖ్య విధానాన్ని ఇలా నిర్వచించారు: 'ఒకే దేశం లోని కేంద్ర ప్రభుత్వమూ– ప్రాంతీయ ప్రభుత్వాలూ తమ తమ పరిధిలో స్వతంత్రమైనవి.[5] సహకార సమాఖ్య ఒక బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. అయితే దానివల్ల ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు తప్పనిసరిగా బలహీనపడాలనేంలేదు. ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు చాలావరకు కేంద్ర విధానాలను అమలుపరిచే పరిపాలనా విభాగాలు. భారత సమాఖ్య ఈ విషయాన్ని నిరూపించింది.

బర్చ్ చెప్పినట్టు సహకార సమాఖ్య విధానం అంటే–

'... కేంద్ర ప్రభుత్వానికీ రాష్ట్ర ప్రభుత్వాలకూ మధ్య పరిపాలనాపరమైన సహకారం, నిధుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ చెల్లింపులపై పాక్షికంగా ఆధారపడటం, షరతులతో కూడిన గ్రాంట్ల ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల రాజ్యాంగపరమైన అభివృద్ధి పనులకు సదా తోడ్పడటం.'[6]

షరతులతో కూడిన గ్రాంట్ల అంశాన్ని మినహాయిస్తే పై సూత్రీకరణ భారతదేశానికి సరిగ్గా సరిపోతుంది. గ్రాంట్లనేవి రాజ్యాంగం కింద అరుదుగా ఉపయోగించబడతాయి. జాతీయ ప్రణాళిక చట్రం పరిధిలోని సమాఖ్యపరమైన పంపిణీలకు కూడా కేంద్రీకృతం చేసే ప్రభావం కొంతమేరకు వుంటుంది. అయితే కేంద్ర సమాఖ్య ఆదాయ నిర్వహణకన్నా ఇది కొంత అదనం. తన రోజువారీ పనితీరులో రాజ్యాంగపు సమాఖ్య స్వరూపం కచ్చితంగా

4. *ఎ. హెచ్. బిర్చ్, ఫెడరలిజమ్, ఫైనాన్స్ అండ్ సోషల్ లెజిస్లేషన్ ఇన్ కెనడా, ఆస్ట్రేలియా అండ్ యునైటెడ్ స్టేట్స్, పే. 305.*
5. *కె.సి.వేర్, ఫెడరల్ గవర్నమెంట్, పే. 97.*
6. *బర్చ్, ఫెడరలిజమ్, ఫైనాన్స్ అండ్ సోషల్ లెజిస్లేషన్ ఇన్ కెనడా, ఆస్ట్రేలియా అండ్ యునైటెడ్ స్టేట్స్, పే. 306.*

Poor Students Book - Free Cost Education

కేంద్రీకరణ చేసేదిగానే వున్నప్పటికీ ప్రొవిన్షియల్ వ్యవహారాలలో కేంద్ర ప్రభుత్వం తన విస్తృత అధికారాలతో జోక్యం చేసుకోవడం అరుదుగానే జరిగింది. ఏవో కొన్ని కేసుల్లో, తొలినాళ్లలో ఉపయోగించిన వాటిని మినహాయిస్తే ఆ అధికారాల్లో ఏదీ కూడా పూర్తిగా కేంద్ర కార్యనిర్వహణాధికార వర్గం చేతుల్లో లేదు. ఉదాహరణకు అత్యయిక పరిస్థితి ప్రకటన, రాష్ట్రపతి పాలన విధింపు (కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ పగ్గాలను తన చేతుల్లోకి తీసుకోవడం) వంటివి పార్లమెంటు ముందు ప్రవేశపెట్టాల్సి వుంటుంది. అయితే అక్కడ ప్రావిన్సులకు ఎలాగూ ప్రాతినిధ్యం వుంటుంది. పార్లమెంటు కొన్ని సందర్భాల్లో రాష్ట్ర జాబితాలో వున్న అంశాలపై కూడా మూడింట రెండు వంతుల మెజారిటీతో రాజ్యసభలో ఆమోదం పొంది లేదా అత్యయిక పరిస్థితి ప్రకటించిన కాలంలో చట్టాలను రూపొందించవచ్చు. బి.ఆర్.అంబేద్కర్ సుప్రసిద్ధ వివరణ ప్రకారం భారత రాజ్యాంగం 'సమాఖ్య రాజ్యాంగం. ఇది ద్వంద్వ రాజ్య వ్యవస్థను నెలకొల్పుతుంది. అందులో కేంద్రంలో యూనియన్ ప్రభుత్వం, దిగువన రాష్ట్ర ప్రభుత్వాలు వుంటాయి. రాజ్యాంగం కేటాయించిన రంగాల్లో ఆయా ప్రభుత్వాలు సార్వభౌమిక అధికారాలను వినియోగిస్తుంటాయి.' అయినప్పటికీ అమెరికన్ రాజ్యాంగంలాగా 'బిగువైన సమాఖ్యలా కాకుండా, కాలపరిస్థితులకు, అవసరాలకు అనుగుణంగా భారత రాజ్యాంగం 'ఏకకేంద్రిక పద్ధతిలోనూ, సమాఖ్య పద్ధతిలోనూ రెండు రకాలుగా ఉంటుందని అంబేద్కర్ అన్నారు'.[7]

ఈ గణనీయమైన సమాఖ్య వ్యవస్థ అభివృద్ధిని ఈ అధ్యాయంలో దిగువ అంశాల ప్రకారం ఆరు భాగాలుగా విభజించడం జరిగింది: 1. అధికారాల పంపిణీ, 2. కేంద్ర అత్యవసరపరిస్థితి అధికారాలు 3. రెవెన్యూ ఆదాయాల పంపిణీ, 4. జాతీయ ప్రణాళిక, 5. భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య, 6. మాజీ సంస్థానాలను సమాఖ్య నిర్మాణంలో సంఘటితం చేయడం. రాజ్యాంగం పనితీరులో దానికున్న ప్రాముఖ్యతరీత్యా సవరణ ప్రక్రియను ప్రత్యేకంగా 11వ అధ్యాయంలో చర్చిద్దాం. సమాఖ్య వ్యవస్థలో పార్లమెంటు పాత్ర, ప్రత్యేకించి రాజ్యసభ పాత్ర మనం ఇదివరకే 6వ అధ్యాయంలో పరిశీలించాం.

రాజ్యాంగ నిర్ణయ సభ ఈ నిబంధనలను రూపొందించిన పద్ధతిని పరిశీలించే ముందు ఆ నిర్ణయాల వెనకున్న శక్తుల గురించి క్లుప్తంగా తెలుసుకుంటే ఉపయుక్తంగా వుంటుంది. ఇవన్నీ రాజ్యాంగ నిర్ణయ సభను దాదాపు ఒకే మార్గంలో కేంద్రీకరణ దిశలో, సహకార సమాఖ్య దిశలో వెళ్లేలా చేశాయి. అంతకుముందు గాంధేయ వికేంద్రీకరణ విధానంపై ఆధారపడ్డ రాజ్యాంగాన్ని కాదని ప్రత్యక్ష, పార్లమెంటరీ రాజ్యాంగాన్ని అనుసరించేట్టు చేసింది ఈ శక్తులే. అప్పటికి ముప్ఫై ఏళ్ల చరిత్ర, రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న కాలం నాటి పరిస్థితుల ఒత్తిడి, భారతదేశ పునరుజ్జీవనానికి బలమైన కేంద్ర ప్రభుత్వం కావాలన్న సభ సభ్యుల విశ్వాసం... ఇవే ఆ రెండు నిర్ణయాల వెనకున్న కారణాలు.

---

*7. సిఏడి VII, 33-34; బి.ఆర్.అంబేద్కర్ ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెడుతున్నప్పుడు.*

**Poor Students Book - Free Cost Education**

భారతదేశంలాంటి భారీ పరిమాణం, వైవిధ్య భరితమైన జనాభా వున్న దేశంలో స్థానిక చొరవా, శక్తివంతమైన నియంత్రణతో కూడిన వ్యవస్థా అనివార్యమనిపిస్తుంది. భారతదేశ పరిమాణం, భిన్నత్వం– ఇవీ రెండూ మరీ కేంద్రీకృతమైన పరిపాలనను సమర్థవంతంగా పనిచేయకుండా నిరోధించాయి. పరిపాలనా వ్యవస్థ విడిపోకుండా చూడగలిగేంత శక్తివంతమైన కేంద్ర అధికారాన్ని మాత్రం అవి కోరుకున్నాయి. ఈ రెండు సూత్రాలపై ఆధారపడే మొఘల్ పరిపాలనా, బ్రిటిష్ పరిపాలనా సాగాయి. బ్రిటిష్ కాలంలో సమాచార వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందడంతో కేంద్ర ప్రభుత్వం మరింత శక్తివంతమయ్యేందుకు దోహదం చేసింది. స్థానిక పాలనా వ్యవస్థల అధికారం, స్వాతంత్ర్యాలను అదే దామాషాలో క్షీణించిపోయేలా కూడా చేసింది. సామ్రాజ్యవాద, పరిపాలనాపరమైన అవసరమది. భారతదేశాన్ని గుప్పిట్లో పెట్టుకునేందుకు బ్రిటిష్ ఆ వ్యవస్థను నియంత్రించింది. వారి నియంత్రణ పెరిగినా కొద్దీ క్రమేణా కేంద్ర ప్రభుత్వం వైపు అధికారాల మొగ్గు ఎక్కువయింది. 1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్ కింద ప్రావిన్సులకు ఎంత అధికారాన్ని సంక్రమింపజేసినా, 1935 చట్టంలోని నిబంధనలు ఎంతగా సమాఖ్యను పోలివున్నా, సమాఖ్య ప్రభుత్వంలోనూ ప్రొవిన్షియల్ ప్రభుత్వాలలోనూ భారతీయులు ఎంత భాగస్వాములైనా – వాటితో నిమిత్తం లేకుండా అధికారమంతా కేంద్రీకృతమై ఎప్పుడూ బ్రిటిష్ గుప్పిట్లోనే వుంటూ వచ్చింది. జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదికలో ఆ పరిస్థితిని ఇలా పేర్కొన్నారు: '1935 చట్టం కింద ప్రొవిన్షియల్ పరిధిలోని అంశాలపై న్యూ ఢిల్లీ లోని ప్రభుత్వం తన అధికారాన్ని కోల్పోయింది. కానీ గవర్నర్లమీద అజమాయిషీ చేసే అధికారం వుండటం వల్ల గవర్నర్ జనరల్ కావలసిని విషయాల్లో నిర్దేశాలు జారీ చేసి గవర్నర్ల చేత తను అనుకున్న పనులు చేయించగలిగేవారు.'[8] కేంద్రీకృత అధికారం మీద బ్రిటిష్ ప్రభుత్వానికున్న నమ్మకమే భారతదేశ భవిష్యత్తు మీద తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. దాని మూలంగానే భారతీయులు అమెరికా, ఆస్ట్రేలియాల వంటి మరింత సాంప్రదాయిక సమాఖ్య వ్యవస్థను చవిచూడలేక పోయారు, వాటి పనితీరులో పాలుపంచుకోలేక పోయారు. తక్షణమే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాల్సిన పరిస్థితిలో వారు అనివార్యంగా కేంద్రీకరణ వైపు అడుగులు వేయాయాల్సి వచ్చింది. 1936లో నెహ్రూ 'కేంద్రీకత నియంత్రణకు ఎక్కువ అవకాశం వున్నప్పటికీ స్వతంత్ర భారత దేశం సమాఖ్యవాద భారతదేశంగానే వుండవచ్చుని' అన్నారు.[9]

కేంద్రీకరణ వైపు అడుగులువేసేవిధంగా ప్రభావం చూపిన మరో అంశం 1920ల చివరి నుంచీ దేశ విభజన జరిగే నాటివరకూ దేశంలో నెలకొని వున్న మతోన్మాద పరిస్థితి. స్వాతంత్ర్యం కాకుండా భారతీయులను తీవ్రంగా భావోద్వేగానికి గురిచేసిన, రాజకీయంగా ప్రాధాన్యత వున్న మరో అంశం కులమత (కమ్యూనిటీ) హక్కులు, వాటి

---

*8. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్, పే. 29.*

*9. ఐఏఆర్ 1936, II, పే. 226.*

Poor Students Book - Free Cost Education

హోదా. ఇక్కడ 'రాష్ట్రాల హక్కులు' అనేవి ద్వితీయాంశం, అమెరికా, ఆస్ట్రేలియాల్లో మాదిరిగా రాష్ట్రాల హక్కులకు భారతదేశంలో ఎప్పుడూ ప్రాధాన్యత లభించలేదు. ఉదాహరణకు 1919, 1935 చట్టాలను రూపొందిస్తున్నప్పుడు కూడా అధికారాల పంపిణీ మీద కంటే ఈ కమ్యూనిటీ హక్కుల మీదనే ఎక్కువ దృష్టి కేంద్రీకృతమయింది. అల్పసంఖ్యాక వర్గాలు భౌగోళికంగా చెల్లాచెదరై వుండటం వల్ల వారు సమాఖ్య రూపంలో తమకు మతపరమైన భద్రత కావాలని డిమాండ్ చేయలేకపోయారు, దానివల్లనే పరిస్థితి మారలేదు. ముస్లింల విషయంలో జరిగినట్టు మతపరమైన డిమాండ్లు సమాఖ్య రూపం సంతరించుకున్నప్పుడు అందులోని పొంచివున్న ప్రమాదం కాంగ్రెస్ నాయకులను ప్రొవిన్షియల్ స్వయంప్రతిపత్తి పట్ల, మతతత్వం పట్ల మరింత జాగ్రత్తపడేట్టు చేసింది. ఆ వాతావరణంలో ఐక్యతకు అధిక ప్రాధాన్యత ఏర్పడింది. బాధ్యతాయుత భారత నాయకత్వం అప్పటికే ఎక్కడికక్కడ చీలిపోయి వున్న సమాజాన్ని చూసింది. అందుకే కొత్త విచ్ఛిన్నకర శక్తులకు అవకాశం ఇవ్వకూడదు అని నేతలు అనుకున్నారు. తత్ఫలితంగానే రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాల పట్ల సానుకూలత తక్కువగా వుండింది. ముసాయిదా రాజ్యాంగాన్ని పరిచయం చేస్తూ బి.ఆర్.అంబేడ్కర్ ఇలా అన్నారు: "ప్రతిపాదిత భారత రాజ్యాంగం ఏక పౌరసత్వంతో కూడిన ద్వంద్వ ప్రభుత్వ విధానం. మొత్తం భారతదేశ మంతటా ఒకే ఒక్క పౌరసత్వం వుంటుంది. రాష్ట్ర పౌరసత్వం అనేది వుండదు."[10] ఉదాహరణకు అమెరికాలో మాదిరి స్థానిక విధేయతలు వుండవు, వాటిని ప్రోత్సహించడం జరుగదు.

సమాఖ్య నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలపై మతతత్వ గొడవల ప్రభావం నెహ్రూ కమిటీ, సప్రూ కమిటీ నివేదికల్లో స్పష్టంగా కనిపిస్తుంది. 'మతతత్వ అంశం'కు రెండు అధ్యాయాలను కేటాయించిన నెహ్రూ కమిటీ ఇలా పేర్కొంది: "ఈ విభిన్న అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకున్న తరువాత రాజ్యాంగ సూత్రాలను నిర్ణయించడం మన కర్తవ్యం."[11] అయితే ఆ తరువాత నెహ్రూ కమిటీ నివేదిక 1919 చట్టం ద్వారా సంక్రమించిన అధికారంపై ఆధారపడి కేంద్రీకృత సమాఖ్య నిర్మాణాన్ని సిఫారసు చేసింది. సప్రూ కమిటీ సభ్యులైతే తాము భారత దేశానికి అవసరమని నమ్మినదానికీ– రాజకీయంగా సాధ్యమైనదని భావించిన దానికీ మధ్య ఇంకా ఎక్కువ సందిగ్ధతకు గురయ్యారు. 'మిగులు అధికారాలను (రెసిద్యువరీ పవర్స్) ప్రావిన్సుల చేతుల్లోపెట్టడం మంచిది కాదు, భారతదేశానికి శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం చాలా అవసరం' అని వారు భావించారు. అయినప్పటికీ శాంతికోసం, సయోధ్య కోసం వారు ఒదులైన సమాఖ్యను (లూజ్ ఫెడరేషన్) ఏర్పాటు చేయాలనీ, ముస్లింల అభిమతం ప్రకారం మిగులు అధికారాలను ప్రావిన్సులకు ఇవ్వాలనీ' సిఫారసు చేశారు.[12]

---

*10. సిఎడి 7, 1, 34.*

*11. నెహ్రూ రిపోర్ట్, పే. 24.*

*12. సప్రూ రిపోర్ట్, పేరా 226, పే. 177.*

Poor Students Book - Free Cost Education

క్యాబినెట్ మిషన్ ప్లాన్ పై విధానాన్ని మరింత ముందుకు తీసుకెళ్తూ సమాఖ్య విధానానికంటే, సమ్మేళన రాజ్యానికి (కాన్ఫెడరేషన్) సమీపంగా వుండే రాజకీయ వ్యవస్థను ప్రతిపాదించింది. కానీ దేశ విభజన జరగడంతో రాజ్యాంగ నిర్ణయ సభ దేశాన్ని సాధారణ అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలిగింది. యూనియన్ పవర్స్ కమిటీ తన రెండో నివేదికలో ఇలా పేర్కొంది: 'క్యాబినెట్ మిషన్ ప్లాన్ ప్రణాళికలో పేర్కొన్నట్టు కేంద్ర అధికార పరిధికి తీవ్రమైన పరిమితి విధించడాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించడమంటే రాజీపడటమే. ముస్లిం లీగ్‌ను సంతృప్తిపరచడం కోసం దేశ పరిపాలనా అవసరాలకు విరుద్ధంగా తీసుకున్న నిర్ణయమది.' ఆ నివేదికలో కమిటీ సభ్యులు ఇంకా ఇలా పేర్కొన్నారు: 'బలహీనమైన కేంద్ర ప్రభుత్వం దేశ ప్రయోజనాలకు హానికలిగిస్తుంది. దేశంలో శాంతిని కాపాడటంలో, కీలకమైన విషయాలను సమన్వయపరచడంలో విఫలమవుతుంది. అంతర్జాతీయ వేదికలమీద యావద్దేశం తరపున సమర్థవంతంగా ప్రాతినిధ్యం వహించలేకపోతుంది... మన రాజ్యాంగానికి పటిష్టమైన కేంద్రంతో కూడిన సమాఖ్య విధానమే అత్యంత ఆరోగ్యవంతమైన పద్ధతి.'[13]

వర్తమాన అవసరాలు, గత చరిత్ర కలిసి ఒక బలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పరిచేలా రాజ్యాంగ నిర్ణయ సభపై ఒత్తిడి చేశాయి. ఈ నిర్ణయానికి దారితీసిన పరిస్థితులను రాజ్యాంగ నిర్ణయ సభలో కాకుండా ఆనాడు సభ బయట వీధుల్లో నెలకొనివున్న వతావరణంలో చూడవచ్చు. దేశ విభజనకు ముందూ తర్వాతా చెలరేగిన హింసాత్మక మతపర గొడవలను శక్తివంతమైన కేంద్ర ప్రభుత్వం మాత్రమే తట్టుకోగలుగుతుంది. అదేవిధంగా దేశ విభజనవల్లా, అధికార మార్పిడివల్లా ఏర్పడ్డ పరిపాలనా పరమైన సవాళ్లను తట్టుకుని, కాందిశీకుల సమస్యను పరిష్కరించగలుగుతుంది. కేవలం కేంద్రీకృత సమన్వయం, నియంత్రణ ద్వారా మాత్రమే ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొని దేశాన్ని ఆర్థిక విపత్తు నుంచి కాపాడగలుగుతుంది. నెహ్రూ ఇలా అన్నారు: 'మనం తీవ్రంగా కృషి చేయకపోతే మొత్తం దేశం ఆరునెలలలోపే దావానలంలో చిక్కుకుపోయే పరిస్థితి రావచ్చు. అదేవిధంగా సంక్లిష్ట ఆర్థిక పరిస్థితి వచ్చే ఆరునెలల్లో భయంకరంగా మారుతుందేమో తెలియదు.'[14] కేవలం బలమైన కేంద్ర ప్రభుత్వం మాత్రమే సంస్థానాల సమస్యను దీటుగా ఎదుర్కోగలుగుతుంది. కొన్ని సంస్థానాలలో ఎలాంటి ఆధునిక ప్రభుత్వం గానీ, సమర్థవంతమైన పరిపాలనా యంత్రాంగం గానీ లేవు. అవి నూతన భారత ప్రభుత్వానికి సహకరించడానికి విముఖంగా వున్నట్టు అనిపిస్తోంది. పైగా

13. *యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదిక, పేరా 2, తేది 5 జులై 1947; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 70–71. ఈ కమిటీ అభిప్రాయాల సారాంశంపై నెహ్రూ సంతకం వుంది.*

14. *1947 ఫిబ్రవరి 8న జరిగిన నెగోషియేటింగ్ కమిటీ ఆఫ్ ది ఛేంబర్ ఆఫ్ ప్రిన్సెస్ అండ్ ది అసెంబ్లీస్ స్టేట్స్ కమిటీ సమావేశంలో నెహ్రూ చేసిన ప్రసంగం, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 11–సి/46–7–8.*

Poor Students Book - Free Cost Education

కొన్ని ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు– ప్రత్యేకించి ప్రజా భద్రత, ఆహార సంక్షోభం వంటి కొత్త బాధ్యతల భారాన్ని భరించే స్థితిలో లేవు.

ఇలాంటి పరిస్థితుల్లో యూనియన్ అధికారాలూ, ప్రొవిన్షియల్ అధికారాలూ అని చర్చించడం వృథా ప్రయాస అన్నారు కె.ఎం.పణిక్కర్. 'అన్నీ సక్రమంగా వున్నప్పుడే సమాఖ్య విధానం పనిచేస్తుంది. అలాంటి వాతావరణం లేనప్పుడు సమాఖ్య విధానం వల్ల భారత దేశ పటిష్టతకూ, భవిష్యత్తుకూ, సంక్షేమానికీ ముప్పువాటిల్లుతుంది' అన్నారు ఆయన. సమాఖ్య విధానం వల్ల ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకు ఎక్కువ అధికారాలు సంక్రమిస్తాయి, కానీ మన రాజ్యాంగపు ప్రాథమిక సూత్రం 'ఏక కేంద్రికమైనదిగా వుండాలి'. 'సమాఖ్య విధానంలో కేంద్రానికి ప్రొవిన్సుల మీద అధికారం వుండదు. వాటిలో జోక్యం చేసుకునే అధికారం కేంద్ర ప్రభుత్వానికి లేకపోతే దేశ పరిపాలనా వ్యవస్థ విచ్ఛిన్నమయ్యే ప్రమాదం వుంటుంది' అని ఆయన హెచ్చరించారు.[15] పణిక్కర్ చెప్పేది ఇటు పకడ్బందీ సమాఖ్య విధానాన్ని వ్యతిరేకిస్తున్నట్టూ లేదు, అటు ఏకకేంద్రిక రాజ్యాంగమే కావాలంటున్నట్టూ లేదు. కానీ విస్తృత అధికారాలతో కూడిన కేంద్ర ప్రభుత్వం వుండాలని మాత్రం ఆయన సూచిస్తున్నారు. ఈ విషయంలో ఆయన మాటలు అనేక మంది సభ్యుల మనోగతాన్ని వ్యక్తం చేస్తున్నాయి.[16]

జీవన ప్రమాణాలు పెంచడం; పారిశ్రామిక, వ్యవసాయిక ఉత్పత్తిని అభివృద్ధిపరచడం సామాజిక విప్లవపు తక్షణ లక్ష్యాలు. బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలనేందుకు ఇవి అదనపు కారణాలు. ప్రజా సంక్షేమం బాధ్యత ప్రాదేశిక ప్రభుత్వాలదే అని కొంతమంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు వాదించినప్పటికీ,[17] ఆ బాధ్యత ఎక్కువగా కేంద్ర ప్రభుత్వం మీదనే వుంటుందని అనేకమంది భావిస్తున్నారు. జాతీయ స్థాయిలో చేసే ప్రయత్నాల వల్లనే సత్ఫలితాలు సాధ్యమవుతాయని నమ్ముతున్నారు. 'మొత్తం దేశ సంపదను బట్టి మాత్రమే భారతదేశం విద్య, ఆరోగ్య, సాంస్కృతిక తదితర రంగాలను అభివృద్ధిపరచుకోగలదు' అన్నారు త్వరలో ముసాయిదా కమిటీ సభ్యుడు కాబోతున్న

---

*15. పణిక్కర్, ఎ నోట్ ఆన్ సమ్ జనరల్ ప్రిన్సిపుల్స్ ఆఫ్ ది యూనియన్ కాన్‌స్టిట్యూషన్, 1947 మే ముద్రణ, పే.1–8; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 3–సి/47.*

*16. ఇలా భావించినవారిలో పి.ఎస్.దేశ్‌ముఖ్ ఒకరు. ఆనాటి ప్రపంచ పరిస్థితి, భారతదేశంలోని నిలకడలేని స్థితిగతులు, కేంద్ర, ప్రొవిన్షియల్ ప్రభుత్వాల మధ్య విస్తృత సహకారం అవసరమైన ఏర్పడడం గమనించి ఆయన 1949లో ఏకకేంద్రిక ప్రభుత్వానికి అనుకూలంగా ముసాయిదా రాజ్యాంగాన్ని మూలనపడేయాలని సిఫారసుచేశారు. దేశ్‌ముఖ్‌ని తీవ్రంగా ఆలోచింపజేసిన రెండు అంశాలు: 1. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం జరుగుతున్న ఆందోళన, 2. ఆర్థిక మరియు పన్నుల విధానాల్లో ఏకత్వం వుండాల్సిన ఆవశ్యకత. చూ.పి.ఎస్.దేశ్‌ముఖ్ 1949 మే 19న స్టీరింగ్ కమిటీ ముందు చర్చకు పెట్టిన తీర్మానం; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2–ఎస్/48. ఈ అంశంపై మరింత చర్చ కోసం ఈ పుస్తకంలోని తదుపరి పేజీలు చదవండి.*

*17. ఈ అభిప్రాయాన్ని విస్పష్టంగా వ్యక్తంచేసిన కొద్దిమందిలో కె.సంతానం ఒకరు; సిఎడి V, 3, 55–59.*

Poor Students Book - Free Cost Education

డి.పి.ఖైతాన్.[18] 'మొత్తం దేశ సంక్షేమం కోసం ఆలోచించి, ప్రణాళికలు రచించగల స్థితిలో వుండటమే బలమైన కేంద్ర ప్రభుత్వ లక్షణం. అంటే కేంద్రానికి సమన్వయపరిచే అధికారం ... చొరవ తీసుకునే అధికారం వుండాలి. అవసరమైనప్పుడు ప్రావిన్సులకు వనరులనూ, ఆర్థిక సహాయాన్నీ అందించగలిగిన స్థితిలో వుండాలి. ఒత్తిళ్లు ఇబ్బందులు తలెత్తినప్పుడు మొత్తం దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రావిన్సులకు ఆర్థిక, పారిశ్రామిక స్థితిగతులను క్రమబద్ధీకరించుకునేలా నిర్దేశాలు జారీ చేసే హక్కు వుండాలి' అన్నారు బాలకృష్ణ శర్మ.[19] అయినప్పటికీ సామాజిక విప్లవ లక్ష్యాలను ఏవిధంగా సాధించాలనేది తమ కార్యక్రమంలో అంతర్భాగం కాదని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించడాన్ని మనం ఇదివరకే గమనించాం. ఆర్థిక, సామాజిక బాధ్యతల నిర్వహణకు కావలసిన అధికారాలను కేంద్ర ప్రభుత్వానికి కల్పించడం ద్వారా సామాజిక విప్లవానికి బాట వేయడం వరకే తమ విధి అని వాళ్లు భావించారు.

భారతదేశానికి వున్న రాజ్యాంగపరమైన అనుభవం దృష్ట్యా, ఆనాటి పరిస్థితుల ప్రభావం దృష్ట్యా సహకార సమాఖ్య వ్యవస్థను స్థాపించడం తార్కికంగా సబబే కాక అవసరమని కూడా అనిపించి వుంటుంది. రాజ్యాంగ రూపకల్పనలో సహకార విధానాన్ని అనివార్యం చేసిన మరొక అంశం– రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న కాలం నాటికే ప్రావిన్సులన్నీ భారత ఫెడరల్ యూనియన్‌లో సభ్యులుగా వున్నాయి. రాజకీయ వాస్తవికతతో చూసినప్పుడు ఈ ఐక్యత ఏమీ విచ్ఛిన్నమయ్యేది కాదు. డా.బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ నిర్ణయ సభలో మాట్లాడుతూ 'మన సమాఖ్య ఒక ఒప్పందం ద్వారా ఏర్పడిన సమాఖ్య కాదు కాబట్టి ఏ రాష్ట్రానికీ ఇందులోంచి విడిపోయే అధికారం లేదు' అన్నారు.[20] అమెరికాలో ఒక దేశంగా ఏర్పడేందుకు వేరువేరు రాష్ట్రాల ప్రతినిధులు ఒక్కటై రాజ్యాంగ రచనకు పూనుకున్నారు. కానీ భారత రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఆవిధంగా విడి రాష్ట్రాల ప్రతినిధులు కారు. వీళ్లంతా మొదటినుంచీ ఒకే కుటుంబ సభ్యులు. కాకపోతే మొదటిసారిగా వాళ్ల సొంత ఇల్లు వాళ్ల అధీనంలోకి వచ్చింది, అందులో ఉమ్మడిగా ఎలా జీవించాలో ఆలోచించాలి. రాజీ సూత్రం ద్వారా తమ సంబంధాలు పరస్పరం సంతృప్తికరంగా వుండేట్టు చేసుకోవాలి. లేదంటే వారి జీవితాలు అల్లకల్లోలానికి గురవుతాయి.

ఈ లక్ష్యం దేశవ్యాప్తంగా పలుకుబడి వున్న బలమైన రాజకీయ పార్టీ ఒకటి వుండటం వల్ల, ప్రావిన్షియల్ ప్రాతిపదికతతో కూడిన బలమైన ప్రాంతీయ పార్టీలు లేకపోవడం వల్ల ఎంతో సులువయింది. అలాంటి పార్టీలే గనక వుండి వుంటే సజావుగా పనిచేయగలిగే సమాఖ్య ఏర్పాటు ప్రక్రియను అవి సంక్లిష్టంగా మార్చివుండేవి. ప్రావిన్షియల్

*18. సిఎడి V, 4, 99; రెండవ యూనియన్ పవర్స్ కమిటీ నివేదికపై చర్చ సందర్భంగా.*

*19. సిఎడి V, 4, 77.*

*20. సిఎడి VII, 1, 43.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్ కమిటీలు ఆయా ప్రావిన్సుల హక్కులను పరిరక్షించే పాత్రనేమీ పోషించలేదు. ప్రావిన్షియల్ కాంగ్రెస్ కమిటీలకూ కాంగ్రెస్ అధిష్ఠానానికీ మధ్య నడచిన సమాచార ఫైళ్లలో ఎక్కడా రాజ్యాంగ నిర్ణయ సభ గురించిన ప్రస్తావనలు కనిపించవు. స్థానిక కాంగ్రెస్ కమిటీలు అప్పటికి రాబోయే ఎన్నికలకోసం ఏర్పాట్లు చేసుకుంటూ రాజకీయ కార్యకలాపాలలో తలమున్కలై వుండటంవల్లనే కాకుండా అప్పటికే అధికారం కూడా వారి నుంచి ప్రావిన్షియల్ ప్రభుత్వాలకు బదిలీ అయిపోయింది. ఆ ప్రభుత్వాల నేతలే కేంద్ర నాయకులతో సంప్రదింపులు జరుపుతుండటం– వాళ్లందరూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులుగా వుంటూ సమాఖ్య స్వరూపం గురించి చర్చిండం మనం చూస్తాం. దీనికి తోడు దేశ విభజన కూడా తన ప్రభావాన్ని చూపింది. వేర్పాటువాదంలో ఎలాంటి ప్రమాదాలు పొంచివుంటాయో చాటిచెప్పి భారతీయులంతా సమైక్యమయ్యేందుకు అది దోహదం చేసింది. విడిపోవాలని ఉబలాటపడ్డ పక్షాన్ని దేశం నుంచి బయటకు పంపించేసిన తరువాత ఇక సహకార సమాఖ్య ఏర్పాటుకు ఎలాంటి ఆటంకమూ లేకుండాపోయింది.

అయితే సమగ్ర సమాఖ్యవాద భావనను ఎవరూ ప్రశ్నించలేదని కాదు. పరిపాలనాపరమైన వికేంద్రీకరణ వుండాలనే భావోద్వేగం కూడా ఎక్కువగానే వుండింది. దానికితోడు ప్రొఫెసర్ మోరిస్ జోన్స్ చెప్పినట్టు '1935 చట్టం అప్పటికే ప్రావిన్షియల్ రాజకీయ నాయకులకు ఒక వేదికను కల్పించి అధికారాన్ని రుచిచూపించింది. రాజ్యాంగ నిర్ణయ సభలో అధికారం రుచిమరిగిన ప్రావిన్షియల్ రాజకీయ నాయకులు గణనీయ సంఖ్యలో వున్నప్పుడు ఏకకేంద్రిక రాజ్యాంగం గురించి ఏకపక్ష చర్చ జరగనివ్వరు కదా.'[21]

సమాఖ్య నిర్మాణం తప్పనిసరి అని రకరకాల ఒత్తిళ్లు వస్తున్న విషయం తెలిసినప్పటికీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కేవలం దేశ విభజన ప్రకటన వెలువడిన తరువాత మాత్రమే ఆ దిశలో తమ తొలి ప్రయత్నాలు మొదలుపెట్టారు. సమాఖ్య వ్యవస్థను పరిశీలించేందుకు 1947 జూన్‌కు ముందు రాజ్యాంగ నిర్ణయ సభ పెద్దగా సమయాన్ని వెచ్చించలేదు. 1947 జనవరిలో నెహ్రూ అధ్యక్షతన ఒక 'యూనియన్ పవర్స్ కమిటీ' ఏర్పాటయింది. అయితే దానిని క్యాబినెట్ మిషన్ ప్లాన్ నిబంధనలకే పరిమితం చేశారు. తత్ఫలితంగా అది తన మొదటి నివేదికలో బలహీనంగా వుండే కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ప్రతిపాదించింది. ఆ కమిటీ తన నివేదికను 1947 ఏప్రిల్ నెల మధ్య రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించే సమయంలో కాంగ్రెస్, ముస్లింలీగ్ నాయకులకూ లార్డ్ మౌంట్ బాటన్‌కూ మధ్య దేశ విభజన అంశం గురించిన చర్చలు జరుగుతున్నాయి. అందువల్ల రాజ్యాంగ నిర్ణయ సభ యూనియన్ పవర్స్ కమిటీ సమర్పించిన నివేదిక పరిశీలనను

---

*21. మోరిస్ జోన్స్, పార్లమెంట్ ఇన్ ఇండియా, పే. 17.*

Poor Students Book - Free Cost Education

వాయిదా వేసింది.[22] భారతదేశాన్ని రెండు రాజ్యాలుగా విభజించాలన్న నిర్ణయం తీసుకోవడంతో ఆ నివేదికకు కాలం చెల్లిపోయింది. ఉపోద్ఘాతం ఆవిధంగా ముగిసింది.

1947 జూన్ 3న లార్డ్ మౌంట్‌బాటన్ దేశ విభజన ప్రకటన చేశారు. ఆతరువాత నాలుగు రోజుల్లోపలే రాజ్యాంగ నిర్ణయ సభ కేంద్రీకృత సమాఖ్య ఏర్పాటుపై నిర్ణయం తీసుకుంది. స్థాపించబడిన మొదటి నెలంతా స్తబ్దుగా వుంటూ వచ్చిన కేంద్ర రాజ్యాంగ కమిట, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ జూన్ 5 మొదటిసారిగా సంయుక్తంగా సమావేశమై సుదీర్ఘంగా చర్చలు జరిపాయి. జూన్ 3నాటి దేశవిభజన ప్రకటనతో ఇక క్యాబినెట్ మిషన్ ప్లాన్ రాజ్యాంగ నిర్ణయ సభకు వర్తించదని తీర్మానించాయి.[23] ఆమరుసటి రోజు కేంద్ర రాజ్యాంగ కమిటీ ఒంటరిగా సమావేశమయింది. ఆ సమావేశంలో జవహర్‌లాల్ నెహ్రూ (అధ్యక్షులు), రాజేంద్రప్రసాద్, మౌలానా ఆజాద్, కె.సి.పంత్, బాబూ జగ్జీవన్‌రామ్, బి.ఆర్.అంబేద్కర్, ఎ.కె.అయ్యర్, కె.ఎం.మున్షీ, కె.టి.షా, ఎస్.పి.ముఖర్జీ, వి.టి.కృష్ణమాచారి, కె.ఎం.పణిక్కర్, ఎన్.జి.అయ్యంగార్, పి.గోవిందమేనన్ పాల్గొన్నారు. ఆ సమావేశం ఈ కింది తాత్కాలిక నిర్ణయాలు తీసుకుంది:

1. భారత రాజ్యాంగం ఒక బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థగా వుండాలి.
2. మూడు సమగ్ర శాసనాధికార జాబితాలు వుండాలి. మిగులు అధికారాలను (రెసిడ్యుయరీ పవర్స్) కేంద్ర ప్రభుత్వానికి కేటాయించాలి.
3. కొన్ని ప్రత్యేక అంశాల్లో మినహా సమాఖ్య జాబితా విషయంలో సంస్థానాలు ప్రావిన్సులతో సమంగా వుండాలి.
4. కేంద్రంలోని కార్యనిర్వహణా వర్గానికి, శాసనాధికార వర్గానికి సమాన హూదా వుండాలి.[24]

ఆ మరుసటి రోజు జూన్ 7న యుసిసి, పిసిసిలు సంయుక్తంగా సమావేశమయ్యాయి. అంతకు ముందు రోజు యుసిసి తీసుకున్న నిర్ణయాలతోపాటు ఈ దిగువ అంశాలను కూడా సమావేశం చర్చించింది. 'భారతదేశం– రాష్ట్రాలు కేంద్ర అధికారానికి లోబడి వుండే ఏక కేంద్రిక రాజ్యంగా వుండాలా లేక కొన్ని ప్రత్యేక అధికారాలను కేంద్రానికి కేటాయించి రాష్ట్రాలన్నీ స్వయంప్రతిపత్తిని కలిగివుండే సమాఖ్యగా వుండాలా?' హాజరైన సభ్యులంతా కేంద్ర రాజ్యాంగ కమిటీ చేసిన సిఫారసులను ఆమోదించారు.[25]

---

*22. సిఎడి III, 1, 360 ఎఫ్ఎఫ్. ఎన్.జి.అయ్యంగార్ యుపిసి నివేదికను రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టారు. 'ప్రస్తుత రాజకీయ సంభాషణలు' 'భారతదేశం రెండో మూడో స్వతంత్ర రాజ్యాలుగా విడిపోయేందుకు దారితీస్తాయి కాబట్టి దానిపై చర్చ జరుపవద్దని ఆయన సూచించారు. మొదటి యు.పి.సి. నివేదిక తేదీ 17 ఏప్రిల్ 1947 పాఠంకోసం చూ. రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 1–5.*

*23. సమావేశ మినిట్స్, 5 జూన్ 1947; ఐఎన్ఎ.*

*24. సమావేశ మినిట్స్, 6 జూన్ 1947; ఐఎన్ఎ.*

*25. సమావేశ మినిట్స్, 7 జూన్ 1947; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

ఆ తరువాత ఐదువారాల్లో పై నిర్ణయాలకు ఒక ప్రాథమిక రూపాన్ని కల్పిస్తూ కేంద్ర రాజ్యాంగ కమిటీ, యూనియన్ పవర్స్ కమిటీ నివేదికలను రూపొందించాయి. యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదికలో శాసనాధికార జాబితాలను, సంస్థానాలను విలీనం చేసుకునేందుకు సంబంధించిన సిఫారసులను సవివరంగా పొందుపరిచారు. కేంద్ర రాజ్యాంగ కమిటీ రూపొందించిన రెండు నివేదికల్లో అధికారాల పంపిణీ, కేంద్ర కార్యనిర్వహణా అధికార పరిధి, రెవెన్యూ పంపిణీ, సవరణ వంటి సమాఖ్య అంశాలు వున్నాయి. ఆ కమిటీలు ఒక్కో కేసులో క్రమంగా కేంద్ర అధికారాన్ని నిర్మించడం మొదలుపెట్టాయి.

## అధికారాల పంపిణీ

కేంద్ర ప్రభుత్వానికీ రాష్ట్ర ప్రభుత్వాలకూ మధ్య అధికారాల పంపిణీకి సంబంధించిన ప్రాథమిక నిబంధనలు 'కేంద్ర రాష్ట్ర సంబంధాలు' అనే శీర్షికతో రాజ్యా,గంలోని 11వ విభాగంలో వున్నాయి. ఆ విభాగాన్ని రెండు అధ్యాయాలుగా విభజించారు. 1. శాసనాధికార సంబంధాలు. ఇది జాబితాల విధానాన్ని సవివరంగా చేర్చింది. 2. పాలనాపరమైన సంబంధాలు. రాజ్యాంగం నిండా వివిధ ప్రభుత్వాల అధికార సంబంధంపై ప్రభావం చూపే ఇంకా అనేక అధికరణాలు వున్నాయి. రెండు అధికరణాలు–తాత్కాలిక, సంధికాలిక (ట్రాన్సిషనల్) నిబంధనలకు సంబంధించినవి కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర పరిధిలోని కొన్ని ముఖ్యమైన సరకుల వాణిజ్యాన్ని నియంత్రించే అధికారాన్నీ, కేంద్రం అవసరమని భావించినప్పుడు మాజీ సంస్థానాలను నియంత్రించే అధికారాన్నీ కల్పించాయి.[26] అత్యవసర పరిస్థితి నిబంధనలు అధికారాల పంపిణీపై మొత్తంగా, ప్రత్యక్ష ప్రభావాన్ని చూపిస్తాయి. అదేవిధంగా రెవెన్యూ నిబంధనలు కూడా అలాంటి ప్రభావాన్నే కలిగిస్తాయి. ముఖ్యమైనవి అయినప్పటికీ మామూలుగా అధికారాల పంపిణీకింద పరిగణించబడనివి కొన్ని వున్నాయి అవి: 1. ఎగువ సభకు పరిమిత అధికారాలు కల్పించిన నిబంధనలు, 2. ఏక న్యాయ వ్యవస్థ, 3. దేశవ్యాప్త అధికారం వున్న ఎన్నికల సంఘం 4. సవరణ ప్రక్రియ. వీటన్నింటి వల్ల కేంద్రానికే ఎక్కువ అధికారం వుండేలా మొగ్గుచూపింది.

రాజ్యాంగం కింద చేసిన అధికారాల పంపిణీ మార్చడానికి వీలులేనిదేమీ కాదు. 11వ విభాగంలోని నిబంధనలు శాశ్వతమైనవి అయినా అధికార సంబంధాలలో మూడు రకాలుగా సమగ్ర మార్పు రావచ్చు. కానీ శాశ్వతంగా ఏమీ తారుమారుకాదు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఉద్దేశించిన నిబంధనల కింద కేంద్ర కార్యనిర్వహణాధికార వర్గమూ పార్లమెంటూ ఒక రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని అధికారాలను లేదా మొత్తం అధికారాలను హస్తగతం చేసుకోవచ్చు. నేరుగా కేంద్ర కార్యనిర్వహణ శాఖ రాష్ట్ర కార్యనిర్వహణ శాఖగా, కేంద్ర పార్లమెంటు రాష్ట్ర శాసనసభ లాగా వ్యవహరించవచ్చు.

---

*26. రాజ్యాంగం విభాగం XXI, అధికరణాలు 369, 371.*

Poor Students Book - Free Cost Education

ఆమేరకు అంబేడ్కర్ చెప్పినట్టు భారత దేశం కొన్ని పరిస్థితుల్లో ఏక కేంద్రిక రాజ్యంగా మారవచ్చు. అదేవిధంగా కేంద్ర కార్యనిర్వహణ శాఖ అధికారాన్ని వినియోగించినప్పుడు అధికార సంబంధం మారిపోవచ్చు. సాధారణంగా కేంద్ర కార్యనిర్వహణ శాఖ అధికారాలు కేవలం కేంద్ర జాబితాలో వున్నవాటికే పరిమితం. అయితే అధికరణం 73 ప్రకారం పార్లమెంటు తన అధికార పరిధిని ఉమ్మడి జాబితాలోని అంశాలకు కూడా విస్తరించవచ్చు. ఒక రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ అధికారం కేంద్ర చట్టాలకు లోబడి వినియోగించాలి తప్ప కేంద్ర కార్యనిర్వహణ అధికారాన్ని అడ్డుకునేందుకో, లేక ప్రతికూలంగానో వినియోగించడానికి వీలులేదని అధికరణాలు 256, 257 నిర్దేశిస్తున్నాయి. ఆ నిర్దేశాలను ఎలా అమలుచేయాలో కేంద్ర కార్యనిర్వహణ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి మార్గదర్శకాలు ఇవ్వవచ్చు. ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా ఆ నిర్దేశాలను పాటించకపోతే అత్యవసర పరిస్థితి నిబంధనల ప్రకారం ఆ రాష్ట్ర ప్రభుత్వ మొత్తం నిర్వహణనే కేంద్రం తన చేతుల్లోకి తీసుకోవచ్చు. (అధికరణం 365). కేంద్ర కార్యనిర్వహణ శాఖ తన పద్దులోని ఏ అధికారాలనైనా ఏ రాష్ట్ర ప్రభుత్వానికైనా ఆ ప్రభుత్వ అనుమతితో అప్పగించవచ్చు. ఇక చివరగా రాష్ట్ర శాసనపర జాబితాలో వున్న ఏ విషయంలోనైనా శాసనం చేసే అధికారాన్ని రాజ్యసభ పార్లమెంటుకు ఇవ్వవచ్చని అధికరణం 249 పేర్కొంది. అంటే అత్యవసర పరిస్థితి నిబంధనల కింద దాదాపు ఏక కేంద్రిక వ్యవస్థగా రూపుదిద్దుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి అనుమతించినట్టే.

## 1. శాసనసంబంధ జాబితాలో అధికారాల విభజన

రాజ్యాంగం పదకొండో విభాగంలోని మొదటి రెండు అధికరణాలు అధికారాల పంపిణీకి సంబంధించిన అత్యంత కీలకమైన అంశాన్ని, శాసనసంబంధ జాబితాలలో వివరించిన కేంద్ర, రాష్ట్ర శాసన సభల అధికారాన్ని వివరిస్తాయి. మూడో నిబంధన మిగులు అధికారాలను కేంద్రానికి దఖలుపరిచింది. రాష్ట్ర చట్టం కేంద్ర చట్టానికి ప్రతికూలంగా వుంటే రాష్ట్ర చట్టం చెల్లదని కూడా మరో నిబంధన సూచిస్తోంది. మిగతా అధికరణాలు రాజ్యసభ, కేంద్ర కార్యనిర్వహణ శాఖ తీసుకునే చర్య ద్వారా సవరణలు చేయడానికి ఉద్దేశించినవి.

శాసన సంబంధ అధికారాల పంపిణీ జాబితా విధానం భారతదేశంలో 1919 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌తో మొదలయింది. ఆ చట్టం ద్వారా వచ్చిన సంక్రమింపు నియమాలు (డెవల్యూషన్ రూల్స్) కింద వివిధ అంశాలపై శాసనాలు చేసే అధికారాన్ని ప్రావిన్సులకు ఇచ్చారు. ఆ అంశాల జాబితానే రౌండ్ టేబుల్ సమావేశాలలో జాయింట్ పార్లమెంటరీ కమిటీ రూపొందించిన శాసన సంబంధ జాబితాకు ఒక నమూనాగా ఉపయోగపడింది. ప్రావిన్షియల్ జాబితా పర్యవసానంగా సమాఖ్య పార్లమెంటుకు కేటాయించిన అంశాలతో ఒక జాబితాను రూపొందించారు. ఇందుకు పూర్వోదాహరణలు

Poor Students Book - Free Cost Education

కెనడా, ఆస్ట్రేలియా రాజ్యాంగంలో వున్నాయి. రౌండ్ టేబుల్ సమావేశంలో మూడో జాబితా లేదా ఉమ్మడి జాబితా అనే ఆలోచన కూడా రూపుదిద్దుకుంది. ప్రత్యేకంగా కేంద్రానికి గానీ, రాష్ట్రానికి గానీ కేటాయించడానికి వీలుకాని అంశాలను ఇందులో పొందుపరుస్తారు. అయితే కొన్ని కేసుల్లో దేశ వ్యాప్తంగా ప్రధాన న్యాయ సూత్రాల విషయంలో ఏకత్వం వుండేలా చూసేందుకు, రాష్ట్ర కృషికి మార్గదర్శకత్వాన్నీ, ప్రోత్సాహాన్నీ అందించేందుకు, రాష్ట్రాల పరిధిలో తప్పులను సరిదిద్దేందుకు వీలుగా ఈ అంశాలు సమాఖ్య పార్లమెంటు అధికార పరిధిలో వుంటాయి.[27]

శాసనాధికార జాబితాలు సమాఖ్య వ్యవస్థకు ఒక ఆరోగ్యవంతమైన పునాదిని ఏర్పరుస్తాయని జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు విశ్వసించారు. కేంద్ర, రాష్ట్ర శాసన సభల అధికార పరిధులను సమగ్రంగా నిర్వచించడం ద్వారా తీవ్ర మతతత్వ గొడవలకు ఆస్కారమిచ్చే సంక్లిష్ట మిగులు అధికారాల సమస్యనుంచి తప్పించుకోవాలని వాళ్లు భావించారు. హిందువులు మిగులు అధికారాలు తప్పనిసరిగా కేంద్రం వద్దే వుండాలని ప్రతిపాదిస్తే, ముస్లింలు అందుకు విరుద్ధంగా వాటిని రాష్ట్రాలకు వదిలివేయాలని పట్టుబట్టారు. (జాబితాల రూపకల్పన పూర్తిగా జరగలేదన్న వాస్తవంతో నిమిత్తం లేకుండా దేశ విభజన జరిగే నాటి వరకూ మిగులు అధికారాల అంశం అత్యంత వివాదాస్పదమైన అంశంగానే వుంది). అయితే, జాబితాలను రూపొందించేటప్పుడు ఊహించలేకపోయిన అంశాలు ఏవైనా ఆ తరువాత వెలుగులోకి వచ్చినప్పుడు 1935 చట్టం ప్రకారం వాటిపై తాత్కాలిక నిర్ణయం తీసుకునే అధికారం గవర్నర్ జనరల్‌కు వుండేది. ఆయనకు ఏది సముచితమనిపిస్తే ఆవిధంగా ఆ అంశాన్ని సమాఖ్యకు గానీ లేదా ప్రావిన్సుకు గానీ కేటాయించేవారు.[28] ప్రావిన్షియల్ చట్టం కంటే సమాఖ్య చట్టం అత్యున్నతమైనదనే నిబంధన ఆ కాలంలోనే ఏర్పడింది. ఉమ్మడి జాబితాలోని అంశాలపై తలెత్తే ఘర్షణలను పరిష్కరించేందుకు ఈ నిబంధనను పొందుపరిచారు.

జాయింట్ కమిటీ పేర్కొన్నట్టు జాబితాల పద్ధతి 1935 చట్టంలో వుంది. కేంద్ర రాజ్యాంగ కమిటీ, యూనియన్ పవర్స్ కమిటీల నివేదికలు 1935 చట్టంలోని సదరు నిబంధనలను స్వల్పంగా సవరించి రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించాయి. తన లేఖకు జతపరచి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించిన యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదికలో నెహ్రూ 'మన రాజ్యాంగానికి ఆరోగ్యవంతమైన విధానం బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య విధానమే' అన్నారు.[29] ఆ నివేదిక దాదాపు శాసనాధికార జాబితాకు సంబంధించినదే. స్వల్ప ముసాయిదా పరమైన మార్పులు మినహా ఈ అంశాలనన్నింటినీ 1935 చట్టం లోని ఏడవ షెడ్యూల్ నుంచే నేరుగా తీసుకుని

*27. రిపోర్ట్ ఆఫ్ ది జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక, పేరా 51, పే.30-31.*

*28. జాయింట్ పార్లమెంటరీ కమిటీ నివేదిక, పేరా 56, 230, పే.33,143.*

*29. రెండవ యుపిసి నివేదిక; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.70-80; ఈ వాక్యం పే.71 లోనిది.*

**Poor Students Book - Free Cost Education**

సవివరంగా పొందుపరిచారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే– ప్రావిన్షియల్ రాజ్యాంగ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ సంయుక్త సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని ప్రావిన్సులు అప్పటికప్పుడు ఆమోదించడం. కమిటీలలో బొంబాయి, అస్సాం, యునైటెడ్ ప్రావిన్సుల ప్రధాన మంత్రులు, మద్రాసు మాజీ ప్రధాన మంత్రి సభ్యులుగా వున్నారు.[30] నివేదికలో మిగులు అధికారాలను కేంద్రానికే కేటాయించాలని కూడా సిఫారసు చేయడం జరిగింది.

కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదిక సంక్షిప్తంగా వుంది; సమాఖ్య నిర్మాణానికీ, అధికారాల పంపిణీకీ సంబంధించిన ప్రాథమిక సూచనలు చేసింది. జూన్ మొదటివారంలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షించుకుంటూ కమిటీ భారత రాజ్యాంగం బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య విధానంలో వుండాలని, శాసనపరమైన జాబితాలు సమగ్రంగా వుండాలని, కేంద్ర శాసనపరమైన జాబితా సంబంధించి సంస్థానాలను ప్రావిన్సులతో సమంగా పరిగణించాలని సిఫారసు చేసింది.[31] కమిటీ నివేదికలో సమాఖ్య నిర్మాణానికి సంబంధించి మరింత నిర్దిష్టమైన నిబంధనలు లేకపోవడానికి అంతకు ముందరి నెలల్లో దేశంలో నెలకొని వున్న అనిశ్చిత వాతావరణమే కారణమని చెప్పవచ్చు. దేశం ఐక్యంగా వుంటుందో లేక విడిపోతుందో ఎటూ తేలని స్థితిలో సమాఖ్య నిబంధనల ముసాయిదాను తయారుచేయడం నిష్ప్రయోజనమే. ఉదాహరణకి బి.ఎన్.రావు యూనియన్ రాజ్యాంగం మీద సమర్పించిన తన నివేదికలో అధికారాల పంపిణీకి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. 'క్యాబినెట్ మిషన్ ప్లాన్ గనక రద్దయిపోతే మొత్తం వ్యవహారాన్ని మళ్లీ కొత్తగా సమీక్షించుకోవాల్సి వస్తుంది' అన్నారు ఆయన.[32] పాకిస్థాన్ సమస్య కొలిక్కి వచ్చిన తరువాతనే సమాఖ్య వ్యవస్థపై చిత్తశుద్ధితో పనిచేయడం మొదలయింది.

కేంద్ర రాజ్యాంగ కమిటీ, యూనియన్ పవర్స్ కమిటీల నివేదికలలోని సమాఖ్య నిబంధనలను రాజ్యాంగ నిర్ణయ సభ 1947 జులై, ఆగస్ట్ మాసాల్లో జరిగిన సమావేశాల్లో వివరంగా చర్చించలేదు. కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికను పరిశీలించేటప్పుడు మాత్రం కేంద్ర అధికారానికి సంబంధించి కొంత సాధారణ చర్చ జరిగింది. అయితే అధికారాల పంపిణీ విషయంలో మూకుమ్మడిగా వచ్చిన సూచన ప్రావిన్షియల్ ప్రభుత్వం మీద కేంద్ర అధికారమనేది కేవలం ఆ ప్రావిన్సు సమ్మతితోనే సాగాలని. దీనిపై కేంద్ర రాజ్యాంగ కమిటీ ప్రతినిధి ఎన్.జి.అయ్యంగార్ చర్చిస్తూ 'కేంద్ర చర్యలకు ప్రావిన్షియల్ ఆమోదం అనేది ఓ సాధారణ సాంప్రదాయమనీ అది సమాఖ్య వ్యవహారాలకు సంబంధించి కేంద్ర కార్యనిర్వహణ అధికారాల మూలసూత్రాలకు అడ్డంకిగా మారడం సరికాదని' అభ్యంతరం వ్యక్తం చేశారు.[33] అయినప్పటికీ ముసాయిదా రాజ్యాంగం, రాజ్యాంగం... రెండింటిలోనూ

---

*30. చూ. సమావేశ మినిట్స్, తేదీ 2 జులై 1947; ఐఎన్ఏ.*

*31. యుసిసి రిపోర్ట్, పైదానిలోనే, పే. 58.*

*32. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే. 92.*

*33. సిఏడి IV, 13, 982–3*

Poor Students Book - Free Cost Education

కేంద్ర కార్యనిర్వహణా శాఖ తన అధికారాన్ని విస్తరించే ముందు అలాంటి అనుమతి తీసుకోవాలన్న నిబంధనను చేర్చారు.

యూనియన్ పవర్స్ కమిటీ నివేదికను పరిచయం చేస్తూ ఆ కమిటీ అధ్యక్షుడైన నెహ్రూకు బదులుగా ఎన్.జి.అయ్యంగార్ మాట్లాడుతూ సభ్యుల అభిప్రాయాలను వివరించారు. 'న్యాయం ప్రకారం ఎక్కువ అంశాలను ప్రావిన్సులకు కేటాయిస్తూనే కేంద్ర ప్రభుత్వాన్ని సాధ్యమైనంత బలోపేతంగా తీర్చిదిద్దాలని కమిటీ నిర్ణయించిందనీ, ప్రావిన్సులు తమకు కేటాయించిన అంశాలలో అవి యధేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చనీ' అన్నారు.[34] బలమైన కేంద్ర ప్రభుత్వమా లేక బలహీనమైన కేంద్ర ప్రభుత్వమా అన్న చర్చ మళ్లీ కొనసాగింది. ప్రావిన్సులను బలిపెట్టి కేంద్రాన్ని బలోపేతం చేస్తున్నారని కొందరు సభ్యులు వాదిస్తే మరికొందరు దానిని ఖండించారు. రాజ్యాంగ నిర్ణయ సభ మిగులు అధికారాలను కేంద్రానికే కేటాయించాలని నిర్ణయించింది. మిగులు అధికారాలు రాష్ట్రాలకే చెందాలనేది చాలాకాలంగా కాంగ్రెస్ విధానంగా వుంటూవచ్చినప్పటికీ దేశ విభజనతో మతపరమైన ప్రయోజనాలకోసం వీటిపై బేరసారాలకు ఇక ఆస్కారం లేదని భావించారు.[35]

రాజ్యాంగ నిర్ణయ సభ కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికలోని శాసనపర జాబితాలను చేపట్టి కేంద్ర జాబితాలోని అంశాలపై సంక్షిప్త చర్చను ప్రారంభించింది. కేవలం కేంద్ర జాబితాలోని మొదటి 37 అంశాలను మాత్రమే చర్చించి సమయాభావం వల్ల ఇతర రెండు జాబితాలను చర్చించలేకపోయింది. దీనిని జాబితాలపై భవిష్యత్తులో జరిగే చర్చనూ మూడు అంశాలు ప్రభావితం చేస్తాయి: 1.ప్రొవిన్షియల్ హక్కులు అతిక్రమణకు గురవుతాయని సాధారణ సభ్యులలో కొందరు అనుమానించడం, 2. కొంతమంది ముస్లిం ప్రతినిధులకు, సంస్థానాల ప్రతినిధులకు ఈ విషయంలో సున్నితమైన భావోద్వేగాలు వుండటం, 3.సభలో చర్చించిన తరువాత కూడా జాబితాల్లో మార్పు రాదనే అభిప్రాయం. భవిష్యత్ చర్చలకు పూర్వోదాహరణలు పేర్కొంటూ ఆ సమయంలో ఎలాంటి ముఖ్యమైన మార్పులూ చేయలేదు. ఎక్కువ మంది సభ్యులు కేంద్ర అధికారాన్ని ఏ కోశానా తగ్గించకుండా అలాగే కొనసాగించాలని అభిప్రాయపడ్డారు.

ముసాయిదా కమిటీ రూపొందించిన శాసనాధికార జాబితాలను ముసాయిదా రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లో పొందుపరిచారు. అవి యూనియన్ పవర్స్ కమిటీ నివేదికకు పెద్ద భిన్నంగా ఏమీలేవు. మూడు (రాష్ట్ర, కేంద్ర, ఉమ్మడి) జాబితాల గురించి ప్రస్తావిస్తూ ఏ.కె.అయ్యర్ 'ఇవి మామూలు అంశాలకూ, ప్రొవిన్షియల్ ప్రాధాన్యతవున్న అంశాలకూ మధ్య తేడాను చూపిస్తాయనీ, ఉమ్మడి జాబితాలో వున్న అంశాలు కేంద్ర అధికార పరిధిని ఏమీ ప్రమాదకరమైనరీతిలో విస్తరించలేదని' అన్నారు. 'అమెరికా, కెనడాల్లో వినియోగించే ఉమ్మడి అధికారాలకంటే ఇవి ఎక్కువేమీ లేవనీ, ఈ జాబితాలను

---

*34. సిఎడి V, 3, 39.*

*35. సిఎడి V, 4, 80; జి.ఎల్.మెహతా.*

Poor Students Book - Free Cost Education

తయారుచేసేటప్పుడు వివిధ దేశాల చారిత్రక, రాజ్యాంగపర పరిణామాలు ముసాయిదా కమిటీకి ఎంతగానో తోడ్పడ్డాయని' చెప్పారు.[36] శాసనాధికార జాబితాలు కోర్టు కేసులకు ఒక వనరుగా మారొచ్చు అన్న జెన్నింగ్స్ అభిప్రాయంతో అయ్యర్ ఏకీభవించినట్టు అనిపిస్తుంది కానీ, శాసనపరమైన అధికారాల పంపిణీ తీరు చూస్తే అవి అమెరికాలో మాదిరిగా కోర్టు కేసులకు మరింత ప్రమాదకరమైన అవకాశాలు కల్పించి ప్రభుత్వ కార్యక్రమాలను కుంటుపడేట్టు లేదా ఆలస్యమయ్యేట్టు చేసివుండేవి.[37]

కేంద్ర జాబితాలో, ఉమ్మడి జాబితాలో కేంద్ర ప్రభుత్వానికి అంత విస్తృతమైన అధికారాలను కల్పించడం వెనుక రాజ్యాంగ నిర్మాణ సభకు రెండు ప్రధానమైన లక్ష్యాలున్నాయి. ఒకటి రాజ్యాంగ పరమైన వెసులుబాటు. అంబేద్కర్ చెప్పినట్టు సమాఖ్య విధానం తన కఠినత్వం కారణంగా కష్టనష్టాలను ఎదుర్కొంది, సమాఖ్య ప్రభుత్వాన్ని అనుసరించే దేశాలు నిరంతరం ఆ కాఠిన్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నిస్తూ వచ్చాయి. ఆస్ట్రేలియా తన కామన్‌వెల్త్ పార్లమెంట్‌కు అత్యధిక ఉమ్మడి శాసనాధికారాలను కేటాయించి అట్లాంటి ప్రయత్నమే చేసింది. ఆస్ట్రేలియా ఉదాహరణ నుంచి ముసాయిదా రాజ్యాంగం లబ్ధిపొంది ఆ ప్రక్రియను ఒక అడుగు ముందుకు తీసుకెళ్లినట్టు అంబేద్కర్ చెప్పారు. 'ఆస్ట్రేలియా, భారత రాజ్యాంగాలు రెండూ తమ కేంద్ర ప్రభుత్వాలకు ఉమ్మడి అధికారాలను పెద్ద ఎత్తున కట్టబెట్టాయనీ, అయితే ఆస్ట్రేలియా పార్లమెంటుకు కేవలం మూడు అంశాలపై చట్టాలు చేసే అధికారాన్ని ఇస్తే భారత పార్లమెంటుకు ముసాయిదా రాజ్యాంగం తొంభై ఒక్క అంశాలలో చట్టాలు చేసే అధికారాన్ని ప్రతిపాదించిందనీ, ఈ విధంగా ముసాయిదా రాజ్యాంగం స్వతసిద్ధంగా కఠినంగా వుండే సమాఖ్య విధానాన్ని సాధ్యమైనంత ఎక్కువ వొదులుగా వుండేట్టు చేసిందని' అంబేద్కర్ చెప్పారు.[38]

ఇక ఈ విస్తృత అధికారాల రెండో లక్ష్యం– అవసరాలను తీర్చేవిధంగా, ఆనాటి ఒత్తిళ్లను తట్టుకుని నిలదొక్కుకునేవిధంగా కేంద్రానికి వీలుకల్పించడం. నాయకులు అటు ప్రభుత్వంలోనూ ఇటు రాజ్యాంగ నిర్ణయ సభలోనూ ద్వంద్వ పాత్ర నిర్వహిస్తున్నందువల్ల ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలు రాజ్యాంగ నిర్ణయ సభను ప్రభావితం చేసి నేరుగా రాజ్యాంగంలోని అంశాలను నిర్దేశించాయి. తాత్కాలిక ప్రభుత్వం (సెప్టెంబర్ 1946 నుంచి 14 ఆగస్ట్ 1947 వరకు)[39] ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షిస్తూ ఒక విజ్ఞాపనపత్రంలో వ్యవసాయోత్పత్తి విధానాన్ని రూపొందించడం, వ్యవసాయోత్పత్తుల ధరలను నియంత్రించడం, కేంద్రీయ ఉన్నత సాంకేతిక విద్యాసంస్థలను నెలకొల్పడం,

---

*36. రణడే అసోసియేషన్ కోసం అయ్యర్ ఇచ్చిన ఉపన్యాసంలో. 1948 వసంతకాలం ప్రారంభంలో అంటే మార్చినెలలో ఆయన ఈ ఉపన్యాసం ఇచ్చారు. అయ్యర్ పత్రాలు.*

*37. జెన్నింగ్స్, సమ్ క్యారెక్టరెస్టిక్స్, పే. 60 / 38. సిఏడి VII, 1, 35–36.*

*39. ఈ మెమొరాండమ్ శీర్షిక 'ఇంపార్టెంట్ టాస్క్స్ ఫేసింగ్ ది ఇంటరీమ్ గవర్నమెంట్', తేది 19 ఆగస్ట్ 1946, ఎవరు రాశారో పేర్కొనలేదు. రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ I–1/46–7.*

**Poor Students Book - Free Cost Education**

ఆహార పంపిణీ వ్యవస్థ అనేవి తక్షణ ప్రాధాన్యతాంశాలుగా పేర్కొన్నారు. బొగ్గుమీదా, వస్త్రాలమీదా వెంటనే నియంత్రణలను విధించాలని కూడా అందులో డిమాండ్ చేశారు. రెండో విజ్ఞాపన పత్రంలో కొంత తక్కువ ఒత్తిడి వున్న అంశాలను – అంటే ఒక ఆరోగ్యవంతమైన, కచ్చితమైన ఆర్థిక విధానాన్ని రూపొందించడం, నిత్యావసర వస్తువుల ఉత్పత్తిని పెంచడం, ద్రవ్యోల్బణాన్ని అరికట్టడం, ధరలను తగ్గించడం మొదలైనవాటిని ప్రస్తావించారు. ఈ పత్రం కూడా వ్యవసాయం, సాధారణ ఆర్థికాభివృద్ధి వంటి విషయాల్లో పాలనాపరమైన యంత్రాంగాన్ని రాజ్యం తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని పేర్కొంది.[40] అయితే ఈ పత్రాలు ప్రభుత్వం కోసం రూపొందించబడ్డాయి తప్ప రాజ్యాంగ నిర్ణయ సభ కోసం కాదు. అయినప్పటికీ ఈ విషయాల్లో ప్రభుత్వం తన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలంటే అందుకు ప్రభుత్వానికి రాజ్యాంగపరమైన అధికారాలు తప్పనిసరిగా కావాలని అర్థమవుతుంది.

మరో రెండు విజ్ఞాపనపత్రాలు మరింత స్పష్టంగా వున్నాయి. తాత్కాలిక ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా వున్న బాబూ జగ్జీవన్‌రామ్ మంత్రివర్గానికి, యూనియన్ పవర్స్ కమిటీకి సమర్పించిన ఒక నోటులో– సామాజిక సంక్షేమం, కార్మిక ప్రణాళికతో సహా కార్మిక విధానం, పరిపాలన తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వ బాధ్యతలుగా వుండాలన్న అభిప్రాయాన్ని గట్టిగా వ్యక్తంచేశారు.[41] ముసాయిదా కమిటీ శాసనాధికార జాబితాలను తయారుచేస్తున్న సమయంలో వ్యవసాయ శాఖ మంత్రి జైరాందాస్ దౌలత్‌రామ్ డా.బి.ఆర్.అంబేద్కర్‌కు రాసిన లేఖలో నిరంతరం పెరిగే జనాభాకు ఆహారం సమకూర్చడంలోని ఇబ్బందులను వివరిస్తూ అది కేంద్ర ప్రభుత్వానికి అదనపు బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వ కృషి సజావుగా సాగాలంటే జాతీయ స్థాయిలో వ్యవసాయోత్పత్తిని సమన్వయపరిచేందుకు కేంద్ర ప్రభుత్వానికి ముసాయిదా రాజ్యాంగం తప్పనిసరిగా కనీస అధికారాన్ని కల్పించాల్సి వుంటుంది.[42]

1948 ఏప్రిల్‌లో జారీచేసిన ఒక అధికార విధాన తీర్మానం ప్రభుత్వ ఉద్దేశాన్ని మరింత స్పష్టం చేసింది. ముసాయిదా రాజ్యాంగం ఆనాటివరకూ పెద్ద ఎత్తున సహకార సమాఖ్య విధాన సూత్రాలనే పొందుపరుస్తూ వచ్చింది. అయితే తీర్మానంలోని అభిప్రాయాలు క్రమేణా రూపుదిద్దుకుంటూ వచ్చాయి కాబట్టి ముసాయిదా కమిటీ నిర్ణయాలలో అవి కచ్చితంగా ప్రతిబింబించాయి. పైగా భవిష్యత్తులో ప్రభుత్వ నేతలు రాజ్యాంగ నిర్ణయ సభ చర్చల్లో ఎలా వాదిస్తారో సూచించాయి. పరిశ్రమ, వ్యవసాయ అభివృద్ధిలో ముఖ్యంగా బొగ్గు, ఇనుము, ఉక్కు, విమానాల తయారీ, ఓడల నిర్మాణం వంటి పరిశ్రమల అభివృద్ధిలో పెరుగుతున్న రాజ్య పాత్రను ప్రభుత్వ తీర్మానం వివరించింది.

---

*40. ఈ మెమొరాండమ్ శీర్షిక 'మేజర్ టాస్క్స్ బిఫోర్ ది ఇంటరిమ్ గవర్నమెంట్' తేది 3 ఏప్రిల్ 1947, రచయిత పేరు లేదు, పై పత్రాల్లోనే.*

*41. నోటు తేదీ 29 మే 1947, మున్షీ పత్రాలు.*

*42. మెమొరాండమ్ తేది 16 జనవరి 1948, కామెంట్స్ వాల్యూమ్, ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

రాజ్యం అన్న పదం నిర్వచనంలో ఆ తీర్మానం రాష్ట్ర ప్రభుత్వం, పురపాలక సంఘాల వంటి ఇతర ప్రభుత్వ సంస్థలను కూడా చేర్చినప్పటికీ అట్లాంటి ప్రాజెక్టులను చేపట్టగలిగేది కేవలం కేంద్ర ప్రభుత్వం మాత్రమే. అంతేకాకుండా ప్రభుత్వ ఎంటర్‌ప్రైజులను నియమానుసారం ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా నిర్వహించడం, వాటిపై కేంద్ర ప్రభుత్వ చట్టబద్ధ నియంత్రణ వుండటం తప్పనిసరి. మౌలిక పరిశ్రమలు ఉప్పు మొదలుకుని మోటారుకార్ల వరకూ, రబ్బర్ మొదలుకుని పత్తి వరకూ, సిమెంట్ మొదలుకుని యంత్రపరికరాల వరకూ తప్పనిసరిగా కేంద్రం నియంత్రణలోనే వుండాలి. తీర్మానం ప్రకారం ఈ పరిశ్రమలను పర్యవేక్షించడం మాత్రమే కాదు, జాతీయ అవసరాలను తీర్చేవిధంగా కర్మాగారాలను ఎక్కడ నెలకొల్పాలనేది కూడా కేంద్రం బాధ్యత.[43]

శాసనాధికార జాబితాలను రూపొందించే పని 1949 జులై నాటికి ముగింపు దశకు వచ్చింది. జాబితాలను చర్చించేందుకు జులై 14న బి.ఎన్.రావు అధ్యక్షతన కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. మార్పులు చేయాలంటూ వచ్చిన సలహాలు చాలావరకు సాంకేతికపరమైనవి, న్యాయ స్వభావం కలిగినవి కాగా అధికారాల పంపిణీ గురించిన ప్రశ్నలు కూడా చర్చకు వచ్చాయి. ఉదాహరణకు ప్రజాపనులు, గనులు, విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖ కార్యదర్శి చమురు క్షేత్రాలు, పెట్రోలియం ఉత్పత్తులు చమురు బావులు మొదలుకుని పంపిణీ వరకు– ముసాయిదాలో అప్పటికే వాటిని కేంద్రానికీ రాష్ట్రాలకూ మధ్య విభజించినప్పటికీ– కేంద్రం అంశంగా వుండాలని తమ శాఖ అభిప్రాయపడుతున్నట్టు చెప్పారు. బి.ఎన్.రావు సమాధానమిస్తూ ఆవిధంగా మార్పు చేయడాన్ని అస్సాం ఎలాగూ వ్యతిరేకిస్తుంది కాబట్టి ముసాయిదా కమిటీకీ ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకూ మధ్య జరుగబోయే సమావేశంలో దానిగురించి చర్చిద్దామన్నారు.[44] వ్యవసాయ మంత్రిత్వ శాఖ, విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శులు కూడా కేంద్ర అధికారాన్ని విస్తృతం చేయించాలని భావించారు. అయితే ఇలాంటి సలహాలకు తరచూ వచ్చిన ప్రతిస్పందన 'అందుకు ప్రావిన్సులు ఒప్పుకుంటాయా?'

ఆ తరువాత ఒక వారం రోజులకే ముసాయిదా రాజ్యాంగంలోని సమాఖ్య నిబంధనలను చర్చించేందుకు ముసాయిదా కమిటీ సమావేశమయింది. ఆ సమావేశానికి ప్రావిన్సుల ప్రధానమంత్రులనూ, కొన్ని సంస్థానాలనూ, వివిధ కేంద్ర మంత్రులనూ, యూనియన్ పవర్స్ కమిటీ సభ్యులనూ ఆహ్వానించారు. వివిధ ప్రొవిన్షియల్ ప్రభుత్వాల నుంచి, కేంద్ర మంత్రుల నుంచి వచ్చిన సూచనలనూ, అంతకు ముందరివారం మంత్రిత్వ శాఖల కార్యదర్శుల సమావేశంలో వచ్చిన ప్రతిపాదనలనూ పరిశీలించేందుకు ఆ సమావేశం ఉద్దేశించబడింది. వాటిలో చాలావాటిని సమావేశం ఆమోదించింది. ఆ చర్చలు శాసనాధికార జాబితాలో పెద్దగా మార్పులు చేయలేదు. కేంద్రీకరణ వాదులకూ,

43. *గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రెజల్యూషన్ ఆన్ ఇండస్ట్రియల్ పాలసీ, 8 ఏప్రిల్ 1948.*
44. *మీటింగ్ ప్రొసీడింగ్స్, తేదీ 14 జులై 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఏ/59/కాన్స్/49. ఇక్కడ పేర్కొన్న సూచికలన్నీ ఈ ప్రొసీడింగ్స్ లోనివే.*

Poor Students Book - Free Cost Education

ప్రొవిన్షియల్ రాజకీయ నాయకులకూ మధ్య తలెత్తబోయే ఘర్షణలను అవి సూచించాయి. ఉదాహరణకు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి రాజకుమారీ అమృత్ కౌర్ ప్రజారోగ్యమనేది కేవలం రాష్ట్ర అంశంగా కాకుండా ఉమ్మడి అంశంగా వుండాలని చాలా రోజులుగా గట్టిగా సూచిస్తూ వచ్చారు. మున్షీ, నెహ్రూలు ఆమెకు మద్దతు పలికారు. యునైటెడ్ ప్రొవిన్సుల ప్రధానమంత్రి పండిత్ పంత్ మాత్రం దానిని వ్యతిరేకించారు. మితిమీరిన కేంద్ర అధికారం ప్రొవిన్షియల్ ప్రభుత్వాలలో బాధ్యతాయుత భావనను దెబ్బతీస్తుందని వాదించారు. ఇందుకు నెహ్రూ 'పండిత్ పంత్ చెప్పినదాని ప్రకారం అసలు ఉమ్మడి జాబితా అవసరమే లేదు' అంటూ స్పందించారు.[45] ముసాయిదా రాజ్యాంగంలో రాష్ట్ర జాబితా కింద వున్న అడవులపై కూడా ఇలాంటి చర్చే జరిగింది. అడవులను ఉమ్మడి జాబితాలో చేర్చడాన్ని పండిత్ పంత్ వ్యతిరేకించారు. భారతదేశం వికేంద్రీకరణను సిద్ధాంతపరంగానే కాకుండా ఆచరణాత్మకంగా కూడా అనుసరించిందనీ, పైగా భారతదేశం విస్తృత కేంద్రీకరణ విధానానికి అనువుకానంత పెద్ద దేశమని ఆయన అన్నట్టు చెబుతారు. బొంబాయి ప్రధాన మంత్రి బి.జె.ఖేర్ కల్పించుకుని కేంద్రీకరణ వాదుల వైఖరి అట్లాగే కొనసాగితే కేంద్ర జాబితా, ఉమ్మడి జాబితా అనేవి రెండే వుంటాయని వ్యాఖ్యానించారు. నెహ్రూ స్పందిస్తూ జాతీయ ప్రణాళికను చేపట్టేందుకు కేంద్రం తన అధికారం మేరకు అడవులకు సంబంధించిన చట్టం తెస్తే ఏమవుతుందని ప్రశ్నించారు. అందుకు పంత్ ఇచ్చిన సమాధానం భారత సమాఖ్య విధానపు మూలసూత్రాలను తడిమింది. కేంద్రం – రాష్ట్రం పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడటంలోనే ఈ వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని అన్నారు. 'ఒకవేళ ప్రొవిన్సులు తమ అభీష్టానికి వ్యతిరేకంగానైనా సరే కేంద్ర శాసనానికి సహకరించాల్సిందే అని ఆశిస్తే మాత్రం అది నెరవేరదు' అన్నారు పంత్.

1935 చట్టం ప్రకారం విద్యారంగాన్ని పూర్తిగా ప్రొవిన్సులకు వదిలిపెట్టకుండా కేంద్ర జాబితాలో కూడా చేర్చాలా అనే అంశాన్ని కూడా సమావేశం చర్చించింది. కేంద్ర విద్యా శాఖామంత్రి మౌలానా ఆజాద్ విద్యను ప్రొవిన్సులకు వదిలివేయడాన్ని గట్టిగా వ్యతిరేకించారు. 'విద్యారంగాన్ని కేంద్ర నియంత్రణలో కాకపోతే కనీసం కేంద్ర మార్గదర్శకత్వంలోనైనా వుంచాలనీ, దానివల్ల దేశంలోని మేధో వర్గం తలోదారిన ఆలోచించకుండా వుంటుందనీ' అన్నారు.[46] విద్యా యోజన, ఉన్నత విద్యా సంస్థల ప్రమాణాలు కేంద్ర అంశంగా వుండాలని ఆజాద్ భావించారు. నెహ్రూ, మరికొంతమంది ఇతర నేతలు ఆయనకు మద్దతుగా నిలిచారు. అయితే సభలో అత్యధికులు విద్యను

*45. మీటింగ్ ప్రొసీడింగ్స్ 21 జులై 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్; ఆ తరువాతి సూచికలన్నీ ఈ ప్రొసీడింగ్స్‌లోనివే.*

*46. ముసాయిదా కమిటీకి రాసిన ఒక లేఖలో ఆజాద్. తేదీ 28 ఏప్రిల్ 1948. చూ. కామెంట్స్ వాల్యూమ్, ఐఎన్ఏ. 18 నవంబర్ 1948న రాసిన కవరింగ్ లెటర్‌కింద ఆజాద్ ఈ భావాలతో కూర్చిన నిబంధనలను సమర్పించారు. చూ. అయ్యర్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

ప్రొవిన్షియల్ అధికార పరిధిలోనే కొనసాగనివ్వాలని అభిప్రాయపడ్డారు. చివరకు ఉన్నత విద్యా ప్రమాణాల నిర్వహణ, సమన్వయం, శాస్త్రీయ సాంకేతిక సంస్థలు, వివిధ ఇతర తరగతులను కేంద్ర జాబితాలో చేర్చేందుకు సమావేశం అంగీకరించింది. ఇది వివాదాస్పద స్వభావం కలిగిన అంశం కాబట్టి దీనిని మంత్రివర్గానికి నివేదించడం, మంత్రివర్గం ఆమేరకు ఆమోదం తెలియజేయడం అంతకుముందే జరిగింది. శ్రామికులకు వృత్తివిద్య, సాంకేతిక శిక్షణలను ఉమ్మడి జాబితాలో వుంచారు. ఇతరత్రా మాత్రం విద్య రాష్ట్రాలకే చెందుతుంది.[47] ఈ జాబితాలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధినేతల మధ్య అంగీకారం కుదరడంవల్ల రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చకు పెద్ద ప్రాధాన్యత లేదు. ఈ జాబితాలను 1949 సెప్టెంబర్‌లో ఆమోదించారు.

కేంద్ర పార్లమెంటు ప్రొవిన్షియల్ శాసనాధికారాన్ని తాత్కాలికంగా స్వాధీనం చేసుకునేందుకు వీలుకల్పించే జాబితాల విధానంలోని మూడు నిబంధనల వల్ల కేంద్ర ప్రభుత్వ అధికార పరిధి మరింత పెరిగింది. ఒక అధికరణం కింద అత్యవసర పరిస్థితి సమయంలో ఇది సంభవిస్తుంది. దీనిగురించి తర్వాత చర్చిద్దాం. మరొక నిబంధనను ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి, 1935 చట్టం నుంచి స్వీకరించడం జరిగింది. అది మామూలుగా ప్రొవిన్షియల్ చర్యకు కేటాయించిన అంశంలో పార్లమెంటరీ రెగ్యులేషన్ కోసం అర్థించేందుకు ప్రావిన్సులకూ, పార్లమెంటుకూ రెండింటికీ వీలుకల్పిస్తుంది.[48] ఇక మూడో నిబంధన ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 226. దాని ప్రకారం మూడింట రెండువంతుల మెజారిటీతో రాజ్యసభ ముందస్తు అనుమతి తీసుకుని రాష్ట్ర జాబితాలో వున్న ఏ అంశంమీద అయినా పార్లమెంటు చట్టం చేయవచ్చు.

డా. బి. ఆర్. అంబేడ్కర్ అధికరణం 226ను సమాఖ్య ప్రభుత్వాన్ని తక్కువ కాఠిన్యంతో కూడుకుని న్యాయబద్ధంగా వుండేవిధంగా తీర్చిదిద్దేక్రమంలో భారతదేశం కనుగొన్న ఒక కొత్త ఆలోచన అని అభివర్ణించారు. మామూలు సమయంలో ప్రావిన్సుకు చెందిన అంశాలపై ప్రాధాన్యత ఏర్పడిన సందర్భంలో చట్టం చేసేందుకు ఈ అధికరణం పార్లమెంటుకు అధికారమిస్తుంది అన్నారు అంబేడ్కర్.[49] అది నిజమే కానీ ఈ నిబంధన మూలాలు సమాఖ్య స్వరూపాన్ని సరళం చేయాలన్న భావనలో కంటే సామాజిక మార్పు తీసుకురావాలనే, ఆర్థిక ప్రయోజనాలు పొందాలనే ఆకాంక్షలో వున్నాయి. బి.ఎన్.రావు 1947లో అమెరికా, ఐరోపాల్లో పర్యటించినప్పుడు ఎక్కువగా ప్రాథమిక హక్కులకు సంబంధించిన సమస్యల్లోని నైతిక అంశాలను పరిశీలించారు. వ్యక్తిగత హక్కు కంటే

---

*47. మీటింగ్ ప్రొసీడింగ్స్, చూ. పాదసూచిక 45.*

*48. ముసాయిదా రాజ్యాంగం అధికరణం 229, రాజ్యాంగం అధికరణం 252. ఈ నిబంధనను ఏ పుర్వోదాహరణనుంచి సేకరించారో తెలుకునేందుకు చూ. ఆస్ట్రేలియన్ కాన్‌స్టిట్యూషన్, ఆర్టికిల్ 51 (XXXVII) మరియు మరింత ఎక్కువగా 1935 చట్టం, సెక్షన్103.*

*49. సిఎడి VII, 1, 36.*

Poor Students Book - Free Cost Education

సాధారణ సంక్షేమానికి ప్రాథాన్యత ఎక్కువన్న అభిప్రాయానికి వచ్చారు.[50] అయితే ఇందుకు శాసనపర అధికారానికి సంబంధించిన పరిధులతో కూడిన సమాఖ్య విధానం ఒక అడ్డంకిగా వుంటుంది. 'మొత్తంగా భారత ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు జాతీయ స్థాయిలో సహకార వ్యవసాయ పద్ధతినీ, వ్యవసాయ ఉత్పత్తుల ధరల నియంత్రణనీ ప్రవేశపెట్టడం తప్పనిసరికావచ్చు' అన్నారు బి.ఎన్.రావు. అయితే వ్యవసాయం, సహకార సంఘాలు, ఉత్పత్తి, సరఫరా, సరుకుల పంపిణీ మొదలైనవన్నీ ప్రావిన్షియల్ అంశాలుగా వున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం తన లక్ష్యాన్ని సాధించలేదు. జాతీయ సంక్షేమమే ధ్యేయమైనప్పుడు పై అంశాలలో చట్టాలు చేసేందుకు కేంద్రానికి ఎలాంటి ప్రతిబంధకాలూ వుండకూడదు అన్నది ఆయన భావన. బి.ఎన్.రావు ఇంకా ఇలా అన్నారు:

'జాతీయ ప్రాతిపదికన చట్టం చేయాల్సి వచ్చినప్పుడు రాజ్యాంగాన్ని సవరించకుండానే కేంద్ర పార్లమెంటుకు ఆ చట్టాన్ని చేసే అధికారం వుండాలనేదే దీని సారాంశం. అలాంటి చట్టాలు విద్య, సహకార వ్యవసాయం, ప్రజారోగ్యం వంటి అంశాలలో మాత్రమేకాకుండా జాతీయ ప్రాముఖ్యత వున్న, ఆమాటకొస్తే అంతర్జాతీయ ప్రాముఖ్యత వున్న పౌరులందరి పౌరహక్కులను పరిరక్షించడం అంటే ఉదాహరణకి హరిజనుల సామాజిక ప్రతిబంధకాల నిర్మూలన వంటి అంశాలు ఏవైనా కావచ్చు.'[51]

అందువల్లనే బి.ఎన్.రావు తన ముసాయిదా రాజ్యాంగాన్ని తప్పనిసరిగా సవరించాలని భావించారు. 'పార్లమెంటుకు ప్రావిన్షియల్ జాబితాలో వున్న ఏ అంశంపైనైనా చట్టం చేసే అధికారాన్ని కల్పించాలని, కాకపోతే ఆ చర్య అవసరమైనదని, జాతీయ ప్రాధాన్యత వున్నదని మూడింట రెండువంతుల మెజారిటీతో రాజ్యసభ ప్రకటించాలి. అట్లాంటి మెజారిటీతోనే తీర్మానాన్ని రద్దు చేయవచ్చు.[52]

ముసాయిదా కమిటీ సభ్యులు శాంతి, భద్రత, సుపరిపాలనలపై ప్రభావం చూడే అంశాలు – అవి ప్రావిన్షియల్ శాసన సభలకు కేటాయించినవి అయినాసరే వాటి బాధ్యత పార్లమెంటుపై వుంటుందని అంగీకరించారు.[53] వారి అభిప్రాయాల్ని బలపరిచే ఉదాహరణ కెనడియన్ రాజ్యాంగంలో వుంది. బి.ఎన్.రావు సిఫారసు చేసిన భాగాన్ని యథాతథంగా ముసాయిదా రాజ్యాంగంలో చేర్చారు. అయితే రాజ్యసభ ఆమోదించిన

---

*50. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.313. రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించిన తన నివేదికలోని ఈ భాగాన్ని రావు అమెరికా నుంచి రాజేంద్రప్రసాద్‌కు ఎయిర్ మెయిల్‌లో పంపించారు.*

*51. పైదానిలోనే, పే.315. పౌరహక్కులపై (అమెరికా)అధ్యక్షుడి కమిటీ నివేదిక, మరియు కాంగ్రెస్ అవసరమైన చట్టాలను చేస్తూ జాతీయ ప్రభుత్వం తప్పనిసరిగా పౌరహక్కుల పరిరక్షణలో అగ్రగామిగా వుండాలంటూ ఆ నివేదిక చేసిన సిఫారసుతో బి.ఎన్.రావు ఎంతో ప్రభావితుడయ్యారు.*

*52. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.314.*

*53. చూ. లిస్ట్ ఆఫ్ అమెండ్‌మెంట్స్ టు ది డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, నవంబర్ 1948, ముసాయిదా కమిటీ కామెంట్స్‌తో సహా, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్. 1946 ఒంటారియో వర్సెస్ కెనడా టెంపరెన్స్ ఫెడరేషన్‌కు సంబంధించిన ప్రివీ కౌన్సిల్, అటార్నీ జనరల్ అభిప్రాయమిది.*

Poor Students Book - Free Cost Education

తీర్మానాన్ని రద్దు చేసే నిబంధనను మాత్రం మినహాయించారు. ఇతర సవరణలతో దీనిని ఆతరువాత మార్చడం జరుగుతుంది.

అధికరణం 228 లోని కొంత భాగాన్ని తొలగించడం ద్వారా అధికరణం 226 యొక్క సమాఖ్య వ్యతిరేక స్వభావాన్ని తగ్గించేందుకు ఎ.కె.అయ్యర్ ప్రయత్నించారు. అధికరణం 226 కింద పాస్ చేసిన తీర్మానం ప్రకారం పార్లమెంటుకు అధికారం వున్న ఒక అంశంపై చర్య తీసుకునేందుకు అధికరణం 228 ప్రొవిన్షియల్ శాసనసభకు అనుమతిని ఇచ్చింది. దీనిని వివరిస్తూ ఆయన అలాంటి అంశాన్ని తాత్కాలికంగా కేంద్ర నియంత్రణలోకి వచ్చిన అంశాగా కాకుండా – దానిని ఉమ్మడి జాబితాలో వున్న అంశంగా పరిగణిస్తే కేంద్రానికి అనుకూలంగా మారి క్రమంగా కేంద్రం రాష్ట్ర క్షేత్రంలోకి చొచ్చుకు వచ్చేందుకూ రాజ్యాంగ సమాఖ్య స్వరూపాన్ని దెబ్బతీసేందుకూ దారితీస్తుంది' అన్నారు.[54] అయ్యర్‌ను ది హిందూ సమర్థించింది. కానీ ముసాయిదా కమిటీ మాత్రం అందుకు వ్యతిరేక దృక్పథంతో వుంది. అయ్యర్ సూచనను కమిటీ తిరస్కరించింది. ఎందుకంటే అయ్యర్ సూచన వల్ల పొవిన్షియల్ హక్కులు దెబ్బతినవచ్చని భావించింది.[55]

అధికరణం 226పై సభలో జరిగిన చర్చ స్వల్పమే అయినా రాజ్యాంగ నిర్ణయ సభలోపలా బయటా కూడా దానిపై తీవ్రస్థాయిలో విమర్శలు వచ్చాయి. హిందుస్థాన్ టైమ్స్ పత్రిక తన సంపాదకీయంలో ఈ అధికరణం ప్రొవిన్షియల్ స్వయంప్రతిపత్తికి మరణశాసనం వంటిది అని అభివర్ణించింది. ఎందరో న్యాయశాస్త్ర ప్రొఫెసర్లు ఇది సవరణ ప్రక్రియను వక్రీకరించిందనీ, దీనిని ముసాయిదాలోంచి తొలగించాలనీ అన్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కూడా ఆ తరువాత వారితో గొంతు కలిపారు. జయప్రకాశ్ నారాయణ్ ఈ అధికరణాన్ని రద్దుచేయాలని సిఫారసు చేశారు.[56] బొంబాయి, తూర్పు పంజాబ్ శాసన సభలు 1948 అక్టోబర్‌లో ముసాయిదా ప్రయోజనాలను చర్చిస్తున్నప్పుడు పై చర్య ప్రొవిన్షియల్ హక్కులను దారుణంగా అతిక్రమిస్తుంది కాబట్టి దానిని తొలగించాలి అన్నాయి.[57] రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో అనేకమంది ఇదే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఇరవైమంది సభ్యులు ఆ అధికరణాన్ని తొలగించాలంటూ సవరణను ప్రతిపాదించారు. ఆ సవరణను సమర్థించినవారిలో కె.సంతానం, ఎం.ఎ.అయ్యంగార్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, టి.టి.కృష్ణచారి, వి.టి.కృష్ణమాచారి, ఆచార్య జుగల్ కిషోర్, ఐదుగురు ముస్లిం సభ్యులు వున్నారు.

---

*54. ముసాయిదా రాజ్యాంగం, రెండో ఫుట్‌నోట్, పే.104. ఇదే అంశంపై ముసాయిదా కమిటీకి అయ్యర్ సమర్పించిన నోటు కూడా చూడండి. ముసాయిదా రాజ్యాంగానికి జతపరచబడింది. పే.213–14.*

*55. లిస్ట్ ఆఫ్ అమెండ్‌మెంట్స్, (చూ.ఫుట్‌నోట్ 53) లామినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*56. సజెషన్స్ ఫర్ షమెండ్‌మెంట్స్ ఫైల్; రాజేంద్రప్రసాద్ పత్రాలు.*

*57. చూ.బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీ డిబేట్, తేది 20 అక్టోబర్ 1948 మరియు తూర్పు పంజాబ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ డిబేట్స్, ఉదహరించిన భాగాలు, 21–28 అక్టోబర్ 1948 ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ నిర్ణయ సభలో అధికరణం 226 మీద చర్చను ప్రారంభిస్తూ ఆ అధికరణం కింద రాజ్యసభ చేసే తీర్మానపు జీవితకాలాన్ని ఒక్క సంవత్సరానికే పరిమితం చేస్తూ సవరణను ప్రతిపాదించారు. ఆ సవరణ ప్రకారం పార్లమెంటు ఇతరత్రా ఆమోదించలేకపోతే ఆ తీర్మానం ఆరునెలల్లోనే రద్దయిపోతుంది.[58] కాంగ్రెస్ శాసనసభా పక్షంలో 226 అధికరణంపై వున్న వ్యతిరేకతను చల్లబరిచేందుకే అంబేద్కర్ సవరణ ఉద్దేశించబడిందనడంలో సందేహంలేదు. టి.టి.కృష్ణమాచారి తప్ప ఏ ఉన్నతస్థాయి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడూ దీనిపై మాట్లాడలేదు. ఆయన ఆ సమయానికి ముసాయిదా కమిటీ సభ్యుడయ్యారు, దాంతో అంతకు ముందు తనకు ఆ అధికరణం పట్ల వున్న వ్యతిరేక అభిప్రాయాన్ని మార్చుకుని సమర్థించారు. అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణలను రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించి, అధికరణం 226ను రాజ్యాంగంలో చేర్చింది.

## 2. కేంద్ర కార్యనిర్వహణ అధికార వర్గం - అధికారాల విభజన

ముసాయిదా రాజ్యాంగం 9వ విభాగంలోని 1వ అధ్యాయంలో శాసనపరమైన అధికారాల పంపిణీని పొందుపరిచారు. పరిపాలనాపరమైన సంబంధాల విషయంలో కేంద్ర రాష్ట్ర సంబంధాలకు సంబంధించిన అధ్యాయం 2లో మూడు అధికరణాలు వున్నాయి. అవి శాసనాధికార జాబితాలు చేసిన అధికారాల ప్రాథమిక పంపిణీని సవరించాయి. అందులో రెండు అధికరణాలు కేంద్ర ప్రభుత్వం, కేంద్ర కార్యనిర్వహణ శాఖ తమ అధికారాన్ని అనుసరించి చేసే చట్టాలను రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ ఎలాంటి అడ్డంకులు కలిగించకుండా, పక్షపాతం చూపించకుండా అమలుజరిగేట్టు చూడాలంటూ రాష్ట్ర ప్రభుత్వానికి నిర్దేశాలు జారీ చేసే అధికారాన్ని కేంద్ర కార్యనిర్వహణ శాఖకు ఇచ్చాయి. మూడో నిబంధన ప్రకారం రాష్ట్రపతి కేంద్ర కార్యనిర్వహణ శాఖకు సంబంధించిన ఏ విధిని అయినా రాష్ట్ర ప్రభుత్వానికి, ఆ రాష్ట్ర ప్రభుత్వ సమ్మతితో అప్పగించవచ్చు. 1935 చట్టంలోని దాదాపు ఇలాంటి సెక్షన్లపై ఆధారపడే ఈ అధికరణాలు అభ్యంతరాలు లేనివిగా పరిగణించబడ్డాయి. స్వల్ప చర్చతోనే రాజ్యాంగ నిర్ణయ సభ వీటిని ఆమోదించింది.[59]

---

*58. సిఎడి VIII, 20, 799-800.*

*59. ఈ చర్చ కోసం చూ. సిఎడి VIII, 20, 816-17. నమూనాలుగా ఉపయోగించుకున్న 1935 చట్టంలోని సెక్షన్లు 122, 124, 126. ముసాయిదా నిబంధనలకు రాజ్యాంగ నిర్ణయ సభ చేసిన మార్పు ఏదైనా ఉందంటే అది కేవలం రైల్వేల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర కార్యనిర్వహణాధికార శాఖ ఇచ్చే నిర్దేశాలను విస్తరించడం మేరకు మాత్రమే. ఇలాంటి అధికారాలు 1935 చట్టంలో చేర్చారు. కానీ ముసాయిదా రాజ్యాంగంలో చేర్చలేదు, చివరకు రైల్వే మంత్రిత్వ శాఖ ఒత్తిడితో దానిని చేర్చారు. 1946లో లూటీలు, దొమ్మీలు, హత్యాకాండ నుంచి రైల్వేలకూ, రైళ్లకూ రక్షణ కల్పించడంలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు విఫలమయ్యాయని రైల్వే మంత్రిత్వ శాఖ పేర్కొంది. చూ. రైల్వే మంత్రిత్వ శాఖ లేఖ తేదీ 22 జులై 1949 (మున్షీ పత్రాలు) మరియు 9 ఆగస్ట్ 1949 నాటి ఒక నోటు. (రాజేంద్ర ప్రసాద్ పత్రాలు).*

Poor Students Book - Free Cost Education

1949 నవంబర్ 15న అంటే రాజ్యాంగ రచన పూర్తికావడానికి ఇంకా కేవలం పదకొండు రోజులు వుందనగా డా.బి.ఆర్.అంబేడ్కర్ రాజ్యాంగ నిర్ణయ సభలో ఒక కొత్త అధికరణం 365ని ప్రవేశపెట్టారు. ఆ అధికరణం ఇప్పుడున్న అన్ని నిబంధనలనూ పటిష్టపరిచేదిగా వుంది. దాని ప్రకారం కేంద్ర కార్యనిర్వహణాధికార వర్గం ఇచ్చే నిర్దేశాలను ఏదైనా రాష్ట్రం పట్టించుకోకపోయినా, సరిగా అమలుపరచకపోయినా ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని రాజ్యాంగం ప్రకారం నడచుకోని ప్రభుత్వంగా ప్రకటించే అధికారాన్ని రాష్ట్రపతికి ఇచ్చింది. అలా ప్రకటించిన తరువాత రాష్ట్రపతి అత్యవసర నిబంధనలకింద ఆ రాష్ట్ర ప్రభుత్వ విధులను వేటినైనా తన అధీనంలోకి తీసుకోవచ్చు.[60]

ఈ కొత్త నిబంధనలను కొందరు సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో ఠాకూర్‌దాస్ భార్గవ, పండిత్ కుంజ్రూ తదితరులు వున్నారు. 365 అధికరణంలోని 'తీవ్ర చర్యలు తీసుకునే అధికారం' గురించి వాళ్లు ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం దాదాపుగా పూర్తికావస్తున్న తరుణంలో తీవ్రమైన నిబంధనను ప్రవేశపెట్టి ముసాయిదా కమిటీ తన అధికార పరిధిని అతిక్రమించిందని వాళ్లు వాదించారు. మరికొందరు ఈ అధికరణంలోని అధికారకాంక్ష రీత్యా ఇది 1935 చట్టంలోని దుర్మార్గమైన సెక్షన్ 93 ను పోలివుందన్నారు.[61] కేంద్రానికి రాష్ట్రాలపై వున్న విశ్వాసరాహిత్యాన్ని వాళ్లు ఖండించారు. దీనిపై గంటల తరబడి ఉద్రేకపూరితంగా వాదోపవాదాలు జరిగాయి. బి.ఆర్.అంబేడ్కర్ ఈ నిబంధనను సమర్థిస్తూ ఇదేమీ సరికొత్త సూత్రం కాదనీ, కార్యనిర్వహణ వర్గానికి నిర్దేశాలు జారీ చేసే అధికారాన్ని కల్పించిన అధికరణాలనే అనుసరించడం జరిగిందనీ చెప్పారు. రాష్ట్రపతి అధికారాలను పరిపూర్ణం చేయడమే దీని ఉద్దేశమనీ, అమలు చేయించే అధికారం లేకుండా కేవలం నిర్దేశాలు ఇచ్చే అధికారం వల్ల ప్రయోజనం వుండదనీ వాదించారు. అధికరణం 365 ను 1935 చట్టంలోని సెక్షన్ 126తో పోల్చి చూపారు. ఆ సెక్షన్ గవర్నర్ జనరల్‌కు తన విచక్షణను బట్టి ప్రావిన్షియల్ గవర్నర్‌ను ఆదేశించే అధికారాన్ని కల్పించింది.[62] తీవ్రమైన వ్యతిరేకత వచ్చినా ఈ అధికరణాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించింది.

తాత్కాలిక, సంధికాల నిబంధనలలోని రెండు అధికరణాలు కూడా అధికారాల పంపిణీని ప్రభావితం చేశాయి. ఆ రెండింటిలోనూ జాబితా విధానం నెలకొల్పిన ప్రాథమిక

---

*60. సిఎడి XI, 2, 503. ఈ అధికరణం మొదట 1949 నవంబర్ 3న ముసాయిదా కమిటీ సవరించిన విధంగా ముసాయిదా రాజ్యాంగంలో అధికరణం 365గా పేర్కొనబడింది. ఆ ముసాయిదా అన్ని అధికరణాల సంఖ్యలను సవరించింది. అవి చాలావరకు తుది రాజ్యాంగంలో వున్నట్టుగానే వున్నాయి.*

*61. సిఎడి XI,2, 516. సెక్షన్ 93 ప్రావిన్సు గవర్నర్‌కు తన విచక్షణ ప్రకారం ప్రభుత్వ విధుల్లో దేనినైనా స్వాధీనం చేసుకునే అధికారం వుంది. అందువల్ల గవర్నర్ ద్వారా గవర్నర్ జనరల్ ఒక ప్రావిన్సు ప్రభుత్వాన్ని తను స్వాధీనం చేసుకోవచ్చు.*

*62. పైదానిలోనే, పే.507–9.*

Poor Students Book - Free Cost Education

పంపిణీ తక్షణ సమస్యలను పరిష్కరించేందుకు గాను తాత్కాలిక మార్పులకు గురయ్యింది. ముసాయిదా రాజ్యాంగం అధికరణం 306 (రాజ్యాంగంలోని అధికరణం369) నియమాలు ప్రభుత్వం అంచనావేసిన దేశ పరిపాలనా అవసరాలలోంచి రూపుదిద్దుకున్నాయి. అవి రానున్న ఐదేళ్ల కాలానికి గాను కేంద్ర ప్రభుత్వం, ఉమ్మడి జాబితాలోని అంశాలుగా పరిగణించి, వాణిజ్య వ్యాపార రంగాలపై, వస్త్రాలు, కాగితాలు, ఆహార పదార్థాలు, పెట్రోలు, బొగ్గు, ఇనుము, ఉక్కు, మోటారు వాహనాల విడిభాగాలు మొదలైన వాటిపై చట్టాలు చేసేందుకు నిర్వాసితులైన ప్రజల సహాయ పునరావాసానికి కేంద్రం బాధ్యత వహించేట్టు చేయడానికి వీలుకల్పిస్తాయి. 'ప్రస్తుత పరిస్థితుల రీత్యా' అట్లాంటి అసాధారణ అధికారం తప్పనిసరి అని ముసాయిదా కమిటీ పేర్కొంది.[63] తాత్కాలిక ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్న మెమొరాండమ్, ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని వివరించిన తీర్మానం ఆనాటి పరిస్థితులను తెలియజేస్తున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రిగా వున్నప్పుడు బాబూ రాజేంద్ర ప్రసాద్ 'గోధుమ పంట సంపూర్ణంగా దెబ్బతినడంవల్ల' గోధుమ సరఫరాలో ఏర్పడిన కొరత గురించి అప్పటి గవర్నర్ జనరల్ లార్డ్ మౌంట్ బాటన్‌కు ఒక లేఖ రాశారు. మద్రాస్‌లో అప్పటికే కఠినమైన రేషన్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. భారతదేశం ఆహారాన్ని సమకూర్చుకోలేకపోతే 'ఆకలితోనో అర్థాకలితోనో' అలమటించవలసి వస్తుందని ఆ పరిస్థితిని రాజేంద్ర ప్రసాద్ అంచనావేశారు. వాడకం మీద పరిమితులు విధించడం వల్ల ఆహార కంట్రోళ్లకు వ్యతిరేకంగా ప్రజాగ్రహం పెరగవచ్చని ఆయన భయపడ్డారు.[64] 1949 అక్టోబర్‌లో ఈ అంశం రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చకు వచ్చినప్పుడు యధాలాపంగా చర్చించారు. పై అధికరణాన్ని తొలగించాలంటూ ఏడాది కిందటే నలుగురు సభ్యులు ఒక సవరణను ప్రతిపాదించినప్పటికీ వాళ్లు ఈ చర్చ

---

*63. డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, పాదసూచిక, పే.151. ఈ చర్యకు ఒక పూర్వోదాహరణ ఇండియా (సెంట్రల్ గవర్నమెంట్ అండ్ లెజిస్లేచర్) యాక్ట్ ఆఫ్ 1946లో వుందని కూడా ముసాయిదా కమిటీ గుర్తించింది, అది ఫెడరల్ ప్రభుత్వానికి ఇలాంటి అధికారాలనే ఇచ్చింది; పైదానిలోనే. ఈ నిబంధన రాజ్యాంగం ఉమ్మడి జాబితాలోని 33వ అంశం ద్వారా అదనపు శక్తినిచ్చింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ అభ్యర్థనమేరకు దీనిని చేర్చారు. ఈ అంశం పార్లమెంటుకు కొన్ని సరుకుల ఉత్పత్తి, పంపిణీ విషయంలో పార్లమెంటు చట్టం చేయవచ్చని చెబుతోంది, అయితే అలాంటి చట్టం చేసేముందు ఆ చర్యకు జాతీయ ప్రాధాన్యత వున్నట్టు ప్రకటించాల్సి వుంటుంది. ఆర్థిక మంత్రి జాన్ మత్తయ్ కేంద్రం ఇలాంటి విషయాల్లో ఏ రాష్ట్ర దయాదాక్షిణ్యంమీద ఆధారపడి వుండదనీ, దేశ బాగుకు దోహదం చేసే పత్తి వంటి సరుకులను కేంద్ర నియంత్రించగలగాలని అన్నారు. మత్తయ్ ముసాయిదా కమిటీకి రాసిన లేఖ, తేదీ 1 నవంబర్ 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్. 1954, మూడవ సవరణ చట్టం ద్వారా అనేక ఉత్పత్తులు, ఆహారపదార్థాలు 33వ అంశానికి జతచేయబడ్డాయి, వాటిని అధికరణం 369లో పేర్కొన్నారు. ఆ అధికరణం చెల్లకుండా పోయినా వీటిని కేంద్ర చట్టం పరిధిలోనే వుంచారు.*

*64. రాజేంద్రప్రసాద్ లార్డ్ మౌంట్‌బాటన్‌కు రాసిన లేఖ తేది 11 జూన్ 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 19-సి/47.*

Poor Students Book - Free Cost Education

సందర్భంగా మాత్రం ఆవిషయాన్ని తిరిగి ప్రస్తావించలేదు. విప్ లేకపోయినా సుహృద్భావం నెలకొనివుండటంతో రాజ్యాంగ నిర్ణయ సభ ఈ అధికరణాన్ని ఆమోదించింది.[65]

తాత్కాలిక, సంధికాల నిబంధనలలో కేంద్ర ప్రభుత్వానికి ఎక్కువ అధికారాలను కేటాయించడం పట్ల మొగ్గ చూపిన రెండో అధికరణాన్ని అధికరణం 306-బిగా రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టారు. రాజ్యాంగంలో అది అధికరణం 371గా మారింది. పార్లమెంటు తలచుకుంటే పదేళ్లపాటు లేదా అంతకంటే ఎక్కువ లేదా తక్కువ కాలం 'పార్ట్ బి' రాష్ట్రాలైన మాజీ సంస్థానాలను తన నియంత్రణలోకి తీసుకునేందుకు, అవి రాష్ట్రపతి జారీ చేసే ఏ నిర్దేశాలనైనా కచ్చితంగా పాటించేలా చేసేందుకు ఇది వీలుకల్పించింది. ఒకవేళ ఆ నిర్దేశాలను పాటించడంలో మాజీ సంస్థానాలు విఫలమైతే అధికరణం 365 కింద కేంద్ర కార్యనిర్వహణాధికార వర్గం ఆ ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకోవచ్చు.

మిగిలిన సంస్థానాలన్నింటినీ విలీనం చేసుకునేందుకు దోహదం చేసిన వాటిలో ఈ నిబంధన కూడా ఒకటి. దీని గురించి 10వ అధ్యాయంలో వివరంగా చర్చిద్దాం. రాజ్యాంగ నిర్ణయ సభలో చాలామంది ప్రొవిన్షియల్ ప్రతినిధులు ఈ అధికరణాన్ని సమర్థించారు. రాష్ట్రాల ప్రతినిధులు మాత్రం సగం మంది సమర్థిస్తే సగం మంది వ్యతిరేకించారు. బహుశ విప్ వల్ల కొంతమంది విమర్శకులూ, వల్లభ్ భాయ్ పటేల్ ఇచ్చిన హామీవల్ల మరికొంతమంది సభ్యులూ మౌనంగా వుండిపోయివుంటారు. ఈ నిబంధన ఏ ప్రభుత్వాన్నీ మందలించేందుకు ఉద్దేశించింది కాదనీ, ఇది కేవలం ఒక భద్రతా చర్య మాత్రమేననీ, ఏ రాష్ట్రపు రోజువారీ పరిపాలనలో జోక్యం చేసుకునే ఉద్దేశం కేంద్రానికి లేదనీ పటేల్ అన్నారు.[66] దీనిని వ్యతిరేకించినవాళ్లు 'మాజీ సంస్థానాలకూ, ప్రావిన్సులకూ మధ్య ఇది వివక్ష చూపుతోందనీ, రాష్ట్రాలలో ప్రజాస్వామిక ప్రభుత్వ ప్రగతిని ఇది ఆటంకపరుస్తుందనీ' విమర్శించారు.[67] మైసూరు, ట్రావెంకూర్ -కొచ్చిన్ రాష్ట్రాలు రెండూ ఈ నిబంధనను వ్యతిరేకించి, వల్లభభాయ్ పటేల్ నుంచి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్న హామీని పొందాయి.[68] 1951లో అధికరణం 371 కింద జారీ అయిన రాష్ట్రపతి ఉత్తర్వును మైసూరు ప్రభుత్వం విజయవంతంగా తిప్పికొట్టింది. దాంతో న్యూఢిల్లీ పెత్తనం ఈ నిబంధనలో పేర్కొన్నంత తిరుగులేనిదేమీ కాదని స్పష్టమయింది.[69] రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ, రాజ్యాంగ ఏడో సవరణల ఫలితంగా ఈ నిబంధన పోయింది.

---

*65. ఈ చర్చకోసం చూ. సిఎడి X, 2, 3-7.*

*66. సిఎడి X, 5, 164.*

*67. సిఎడి X, 6, 185-201. రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కమిషన్ నివేదిక అధికరణం 371 'సమాఖ్య స్వభావం లేనిదని' పేర్కొంది. కానీ కేంద్ర రాష్ట్ర ప్రాథమిక సంబంధాలను అదేమీ మార్చదని, స్పష్టమైన అధికార విభజన చేసిందని పేర్కొంది. రిపోర్ట్, పే.6.*

*68. వి.పి.మేనన్, ది ఇంటిగ్రేషన్, పే.468; సభలో పటేల్ ప్రవచనాలను కూడా చూడండి, సిఎడి X, 5, 164.*

*69. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే.160-1.*

**Poor Students Book - Free Cost Education**

చివరగా, రెండు ఇతర అధికరణాల గురించి స్వల్పంగానైనా ప్రస్తావించాల్సి వుంది. భారత రాజ్యాంగాన్ని ఎలా రాశారు అనే కోణంలోంచి కాకుండా అది ఎలా పనిచేస్తోంది అనే కోణంలోంచి చూడాలి. ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 175 ఇతర అంశాలతోపాటు రాష్ట్రపతి పరిశీలనకు ఉద్దేశించి ప్రొవిన్షియల్ శాసన సభ పంపించిన బిల్లును నిలిపివేసే అధికారాన్ని గవర్నర్‌కు కల్పించింది. అధికరణం 176 అట్లాంటి బిల్లును రాష్ట్రపతి ఆమోదించవచ్చు లేదా ఆమోదించకుండా వుండవచ్చు అని చెబుతోంది. ఈవిధంగా లిఖితబద్ధంగా కేంద్ర ప్రభుత్వానికి అన్ని ప్రొవిన్షియల్ శాసనాలపై వీటో చేసే అధికారం వుంది. ఈ నిబంధనలకు మూలాలు 1935 చట్టంలో వున్నాయి. ఇవి 1949 జూన్‌లో చర్చకు వచ్చి నిలిపివేయబడ్డాయి. ఆగస్ట్ 1న వాటిని తిరిగి రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టగా అధికరణం 176 చర్చ ఏమీ లేకుండానే ఆమోదించబడింది. అధికరణం 175 ద్రవ్య బిల్లును గవర్నర్ నిలిపివేయకూడదంటూ అంబేద్కర్ ప్రవేశపెట్టిన సవరణతో ఆమోదం పొందింది. ఇవే ఆ తరువాత రాజ్యాంగంలో అధికరణాలు 200, 201గా చోటుచేసుకున్నాయి. సైద్ధాంతికంగా అవి అధికారాల విభజనను చెల్లనివ్వవు. రాష్ట్ర శాసనం విషయంలో రాష్ట్రపతి వీటోను అధిగమించేందుకు ఎలాంటి అవకాశం లేదు.[70] అయినప్పటికీ ఆచరణలో సమాఖ్య నిర్మాణానికి ముప్పు వాటిల్లే ప్రమాదం తక్కువ. రాజ్యాంగం పనితీరుపై ఒక ప్రముఖ అధికారి రాస్తూ ఏ బిల్లునైనా గవర్నర్ కేవలం తన మంత్రుల సలహామేరకే నిలిపివేయడం జరుగుతుంది కాబట్టి 'మంత్రులు మద్దతిచ్చి పంపిన ప్రభుత్వ బిల్లులపై ఈ అధికారాలను ప్రయోగించే అవకాశం పెద్దగా లేదు' అన్నారు.[71]

## కేంద్ర కబంధ హస్తాలు : అత్యవసరపరిస్థితి నిబంధనలు

భారతదేశ ప్రత్యేక పరిస్థితి సమాఖ్య వ్యవస్థ స్వరూపంపై ఏమైనా ప్రభావం చూపిందంటే అది ఎక్కువగా రాజ్యాంగంలోని అత్యవసరపరిస్థితి నిబంధనల మీదనే అని చెప్పవచ్చు. దీనివల్ల అధికారాల పంపిణీ అంతా అస్తవ్యస్తమై రాజ్యాంగం సమాఖ్య విధానంగా కాకుండా ఏక కేంద్రికంగా మారిపోతుంది. అత్యవసరపరిస్థితి నిబంధనలు రాజ్యాంగంలోని 18వ విభాగంలో తొమ్మిది అధికరణాలకు విస్తరించి వున్నాయి. వాటిలో మొదటిదైన అధికరణం 352 ప్రకారం రాష్ట్రపతి దేశభద్రతకు బాహ్య దాడుల వల్ల లేదా అంతర్గత గొడవల వల్ల ముప్పువాటిల్లినట్టు భావిస్తే అత్యవసరపరిస్థితి ఏర్పడినట్టు ప్రకటించవచ్చు. ఆ ప్రకటనను తప్పనిసరిగా పార్లమెంటు ఉభయ సభల ముందు పెట్టవలసి వుంటుంది. పార్లమెంటు పొడిగిస్తే తప్ప అత్యవసర పరిస్థితి ప్రకటన గడువు రెండునెలల్లో దానికదేగా ముగిసిపోతుంది. రాష్ట్రపతి గనక భారత ఆర్థిక పరపతికి లేదా ఆర్థిక సుస్థిరతకు

*70. బసు, కామెంటరీ, పే.37.*

*71. పై పుస్తకంలోనే.*

Poor Students Book - Free Cost Education

ముప్పు ఏర్పడినట్టు భావిస్తే అధికరణం 360 కింద ఇదేవిధంగా అత్యయికపరిస్థితిని ప్రకటించవచ్చు. అత్యయిక పరిస్థితి అమలులో వున్నప్పుడుకేంద్ర కార్యనిర్వహణ శాఖ రాష్ట్ర కార్యనిర్వహణ శాఖకు 'ఆయా ఆర్థిక చట్టాలు ఎలా సూచిస్తే ఆ పద్ధతిలో నడచుకోవాలి' అని నిర్దేశాలు జారీ చేయవచ్చు.[72]

అత్యవసరపరిస్థితి కొనసాగుతున్న కాలంలో కేంద్ర కార్యనిర్వహణ శాఖ రాష్ట్రాలకు వాటి కార్యనిర్వహణ శాఖ అధికారాన్ని ఏవిధంగా వినియోగించాలో నిర్దేశాలు ఇస్తుంటుంది. అదేవిధంగా కేంద్ర శాసనాధికార జాబితాలోని అంశాలా కాదా అనేదానితో నిమిత్తం లేకుండా దేనిమీదనైనా పార్లమెంటు చట్టాలు చేయవచ్చు. అత్యవసరపరిస్థితి ప్రకటన కింద రాష్ట్రపతి కూడా కేంద్రానికీ రాష్ట్రాలకూ మధ్య రెవెన్యూ పంపిణీకి సంబంధించిన నిబంధనలను తాత్కాలికంగా సవరించవచ్చు. ప్రాథమిక హక్కులలోని 'స్వేచ్ఛ'ల అధికరణం – ఇతరత్రా రాజ్యాంగ వ్యతిరేకం అనిపించే చట్టాలను చేయకుండా పార్లమెంటును అడ్డుకోలేదు. పైగా ప్రాథమిక హక్కులను అమలు చేయాలంటూ కోర్టులను ఆశ్రయించే అవకాశాన్ని రాష్ట్రపతి రద్దుచేయవచ్చు.

అత్యవసరపరిస్థితి నిబంధనలకు సంబంధించిన అధికరణం 355 'ప్రతి రాష్ట్రం రాజ్యాంగ నిబంధనల మేరకు నడచుకునేలా' రాష్ట్రాలను బాహ్య దురాక్రమణ నుంచీ, అంతర్గత అల్లర్ల నుంచీ రక్షించడం కేంద్రం విధి అని పేర్కొంది. అందువల్ల ఒక రాష్ట్రం రాజ్యాంగం ప్రకారం పరిపాలన చేయలేని స్థితిలో వుందని గవర్నర్ నివేదించినప్పుడు లేక తను స్వయంగా ఆ నిర్ణయానికి వచ్చినప్పుడు రాష్ట్రపతి ఒక ప్రకటన ద్వారా ఆ రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ విధులను తనే స్వీకరించవచ్చు; అట్లాగే 'రాష్ట్ర శాసన సభ అధికారాలను పార్లమెంటు స్వయంగా గానీ లేక తన ప్రమేయంతో గానీ నిర్వహించవచ్చని' రాష్ట్రపతి ప్రకటించవచ్చు.[73] అయితే రాష్ట్రపతి ప్రకటనలు పార్లమెంటు ఉభయ సభలు గనక ఆమోదించకపోతే రెండు నెలల తర్వాత వాటి గడువు ముగిసిపోతుంది. ఒకవేళ ఉభయ సభలు ఆమోదిస్తే మాత్రం ఆ ప్రకటనలను ఆరునెలలకు ఒకసారి పొడిగిస్తూ గరిష్టం మూడు సంవత్సరాలవరకూ కొనసాగిస్తూ పోవచ్చు. రాష్ట్ర శాసన సభ అధికారాలను పార్లమెంటు గనక స్వీకరించినట్టయితే అది రాష్ట్రపతికి తను సముచితం అనుకున్న వారికి ఆ బాధ్యతలను అప్పగించే అధికారాన్నిస్తుంది.

రాష్ట్రపతికి వున్న 'అత్యవసర అధికారాలు' గవర్నర్‌కు లేవన్న విషయాన్ని ఇక్కడ గమనించాలి. అయితే గవర్నర్లకూ, రాష్ట్రపతికీ అత్యవసరపరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని శాసనపరమైన అధికారాలు వుంటాయి. కేంద్ర పార్లమెంటు లేదా రాష్ట్ర శాసన సభలు పనిచేయనప్పుడు రాష్ట్రపతికి లేదా గవర్నర్లకు ఆర్డినెన్సులు జారీ చేసే అధికారాల గురించి ప్రత్యేకంగా రెండు అధికరణాల్లో పొందుపరిచారు. మామూలుగా చెప్పాలంటే

*72. రాజ్యాంగం అధికరణం 360. రాజ్యాంగంలోని ఇతర చోట్లలాగే అత్యవసరపరిస్థితి నిబంధనల్లో రాష్ట్రపతి అంటే తన మంత్రివర్గ సలహాల మేరకు రాష్ట్రపతి అనే అర్థం.*

*73. రాజ్యాంగం అధికరణం 356 (1) (బి).*

Poor Students Book - Free Cost Education

ఈ రెండు స్థాయిల్లోనూ అధికారం ఒకేరకమైనది: గవర్నర్లూ, రాష్ట్రపతి 'తక్షణ చర్య' అవసరమైన స్థితిలో చట్టాలతో సమానమైన ఆర్డినెన్సులను జారీ చేయవచ్చు.అయితే వారు ఆ ఆర్డినెన్సులను ఆయా శాసన సభల ముందు అవి తిరిగి సమావేశం కాగానే పెట్టాల్సి వుంటుంది. ఉభయ సభలూ ఆ ఆర్డినెన్సులను ఆమోదించకపోతే శాసన సభ తిరిగి సమావేశమైన తేదీనుంచి ఆరు వారాల లోపల వాటికవే రద్దయిపోతాయి. ఈలోగా తమ అధికారంపై రాజ్యాంగం ఇతరత్రా విధించిన పరిమితులను అతిక్రమించేందుకు గవర్నర్లు తమ శాసనపర అధికారాన్ని వినియోగించుకోకూడదు. మామూలుగా శాసనసభలో ప్రవేశపెట్టేముందు రాష్ట్రపతి అనుమతి అవసరమైన నిబంధనలతో కూడిన బిల్లులపై లేదా అప్పటికే చట్టంచేయబడి రాష్ట్రపతి అనుమతికోసం ఎదురుచూస్తున్న బిల్లులపై గవర్నర్లు రాష్ట్రపతి ఆదేశాలు లేకుండా ఆర్డినెన్సులు జారీ చేయడానికి వీలులేదు.[74]

గవర్నర్లకూ, రాష్ట్రపతికీ వున్న శాసనపరమైన అధికారాలూ- అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు రాష్ట్రపతికీ, కేంద్ర ప్రభుత్వానికీ ఇచ్చిన అధికారాలూ 1935 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌లోని అదే తరహా నిబంధనల నుంచి స్వీకరించినవే. ప్రత్యేకించి ఆర్డినెన్స్ అధికారాల విషయంలో ఇది వాస్తవం. కేంద్ర అత్యవసరపరిస్థితి అధికారాలకూ- 1935 చట్టం కింద గవర్నర్ జనరల్‌కు, గవర్నర్లకు ఇవ్వబడ్డ అధికారాలకూ మధ్య ముఖ్యమైన తేడా కేవలం చట్టసభ ఆమోదం (రాటిఫికేషన్) పొందడమే. రాష్ట్రపతి సమాఖ్య అధికారాన్ని పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వవచ్చు. కానీ ఆయన చర్య రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రాతినిధ్యం వుండే పార్లమెంటు ఆమోదాన్ని పొందాలి. గవర్నర్ జనరల్ మరియు ఆయా గవర్నర్ల మాదిరిగా రాష్ట్రపతి తన విచక్షణను ఉపయోగించి లేదా 'వ్యక్తిగత నిర్ణయాన్ని'బట్టి వ్యవహరించేందుకు అధికారం లేదు. రాష్ట్రపతి ఎప్పుడైనా పార్లమెంటులోంచి వచ్చిన మంత్రుల సలహాను బట్టే నడచుకోవాల్సి వుంటుంది.

రాష్ట్రపతికీ, గవర్నర్లకూ చట్టసభకు సంబంధించిన అధికారాలను ఇచ్చే నిబంధనలను స్వల్ప చర్చతో, పెద్ద ఇబ్బంది లేకుండా రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందించింది. కేంద్ర రాజ్యాంగ కమిట, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికల్లో పొందుపరచిన నిబంధనలను సభ వెంటనే స్వీకరించింది. ముసాయిదా రాజ్యాంగంలో చట్టసభకు సంబంధించిన అధికారాలను రూపొందించేటప్పుడు కూడా సభకు పెద్ద ఇబ్బంది ఎదురుకాలేదు. పండిత్ కుంజ్రూ రాష్ట్రపతి ఆర్డినెన్స్ కాల పరిమితిని ఆరు వారాల నుంచి ముప్పై రోజులకు తగ్గించాలనీ, ఆలోగా పార్లమెంటు సమావేశం ఏర్పాటుచేసి ఆర్డినెన్సుపై ఆమోదాన్ని పొందాలనీ ప్రతిపాదించారు. ఇదే పద్ధతిలో ఆయన గవర్నర్ల ఆర్డినెన్సుల కాలపరిమితిని కూడా రెండు వారాలకు కుదించాలన్నారు. ఒక ప్రావిన్సులో లేదా కేంద్ర స్థాయిలో ఆర్డినెన్స్ పాలన ఆ ప్రావిన్సు శాసన సభ లేదా పార్లమెంటు రెండు

*74. రాజ్యాంగం అధికరణం 213.*

Poor Students Book - Free Cost Education

సమావేశాలకు మధ్య వుండే ఎడం కారణంగా ఎక్కడ ఆరునెలల పాటు కొనసాగుతుందో అని కుంజ్రూ భయపడ్డారు.[75] దీనికి అంబేద్కర్ సమాధానం చెబుతూ రాజ్యాంగం ప్రకారం పార్లమెంటుగానీ, ప్రొవిన్షియల్ శాసనసభగానీ ఏడాదికి రెండు సార్లు సమావేశం కావాల్సి వుంటుందనీ, ఆ సమావేశాలు కొన్ని రోజులపాటు కొనసాగుతుంటాయనీ, తత్కారణంగా చట్టసభ సమీక్షించకుండా ఒక ఆర్డినెన్సు ఆరునెలలపాటు కొనసాగేందుకు ఆస్కారం తక్కువనీ చెప్పారు.[76] 1947 మే నాటి బి.ఎన్.రావు ముసాయిదాలో పేర్కొన్న ఆర్డినెన్సు నిబంధనలను 1949 మే, జూన్ మాసాల్లో స్వల్పంగా సవరించి సభ ఆమోదించింది.

నెహ్రూ అధ్యక్షతన అత్యవసరపరిస్థితి నిబంధనలపై యూనియన్ పవర్స్ కమిటీతో రాజ్యాంగ నిర్ణయ సభ సుదీర్ఘ, నిర్విరామ సమాలోచనలు 1947 ఫిబ్రవరిలో మొదలయ్యాయి. 'దేశ రక్షణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించాలంటే కేంద్రానికి 1935 చట్టంలోని సెక్షన్లు 126ఎ, 102 తరహా అధికారాలు వుండాలి. దేశంలో ఏ భాగంలోనైనా తీవ్రమైన ఆర్థిక అత్యవసర పరిస్థితులు' ఏర్పడి అవి కేంద్రంపై ప్రభావం చూపుతున్నప్పుడు వాటిని ఎదుర్కొనే అధికారాలు తప్పనిసరిగా కేంద్రానికి కావాలి అని కమిటీ పేర్కొంది.[77] రాజ్యాంగ నిర్ణయ సభ యూనియన్ పవర్స్ కమిటీ మొదటి నివేదిక పరిశీలనను ఏప్రిల్ చివరలో వాయిదా వేయడం మనం గమనించాం. ఆ తరువాత దానిని కాలదోషం పట్టిందంటూ పక్కనపెట్టేశారు. అయినప్పటికీ అందులోని అత్యవసర నిబంధనలను, అనేక ఇతర సిఫారసులను మాత్రం భద్రపరిచారు.

యూనియన్ పవర్స్ కమిటీ సిఫారసును మనసులో పెట్టుకునే బి.ఎన్.రావు కేంద్ర రాజ్యాంగంపై తన మెమొరాండమ్‌ను, ప్రొవిన్షియల్ రాజ్యాంగంపై తన నమూనాను రూపొందించారు. వాటిలో ఆయన అత్యవసర పరిస్థితులను పరిగణనలోకి తీసుకున్నారు. బి.ఎన్.రావు అభిప్రాయం ప్రకారం దేశంలో శాంతికీ, ప్రశాంతతకూ తీవ్రమైన ముప్పు వాటిల్లకుండా చూసేందుకూ, కేంద్ర ఆర్థిక సుస్థిరతనూ పరపతినీ సంరక్షించేదుకూ తగిన చర్యలు తీసుకోవలసిన ప్రత్యేక బాధ్యత రాష్ట్రపతిపై వుంటుంది. అదేవిధంగా గవర్నర్లకు తమ ప్రావిన్సులలో చర్యలు తీసుకునే విచక్షణాధికారం వుండాలి. అయితే

---

*75. సిఎడి VIII, 6, 201 ఎఫ్ఎఫ్ మరియు VIII, 21, 869-72.*

*76. సిఎడి 8, 6, 212.*

*77. యుపిసి రిపోర్ట్, పేరాలు 2ఎ, 3(14); రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.1, 4. 1935 చట్టంలోని సెక్షన్ 102 ఇలా పేర్కొంది: ఒకవేళ భారత దేశ భద్రత యుద్ధం వల్లగానీ లేక అంతర్గత గొడవల గల్లగానీ ప్రమాదంలో పడితే గవర్నర్ జనరల్ తన విచక్షణ మేరకు అత్యవసరపరిస్థితిని ప్రకటించవచ్చు. అప్పుడు గవర్నర్ జనరల్ తన విచక్షణ మేరకు ఆమోదిస్తే ఫెడరల్ లెజిస్లేచర్ ప్రొవిన్షియల్ శాసనపర జాబితాలో వున్న అంశాలపై కూడా చట్టాలు చేయవచ్చు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా (అమెండ్‌మెంట్) యాక్ట్, సెప్టెంబర్ 1939 ద్వారా 1935 చట్టానికి సెక్షన్ 126ఎ ని అదనంగా చేర్చారు. అది ప్రొవిన్షియల్ జాబితాలో, ఉమ్మడి జాబితాలో వున్న అంశాలను నిర్వహించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చింది.*

Poor Students Book - Free Cost Education

రాష్ట్రపతి, గవర్నర్లు ఈ ప్రత్యేక బాధ్యతలను ఎలా నిర్వర్తిస్తారనే విషయాన్ని బి.ఎన్.రావు వివరంగా చిత్రించలేదు.[78]

బి.ఎన్.రావు సలహాలను కేంద్ర రాజ్యాంగ కమిటీ, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ రెండూ సంయుక్తంగానూ, విడివిడిగానూ పరిశీలించాయి. యూనియన్ పవర్స్ కమిటీ మొదటి నివేదిక సిఫారసులను యుసిసి సవివరంగా చర్చించలేదు; అత్యవసరపరిస్థితిలో రాష్ట్రపతి పార్లమెంటు సాధారణ నాలుగు సంవత్సరాల కాలపరిమితిని ఒక సంవత్సరం పొడిగించే అంశానికే యుసిసి పరిమితమయింది. యూనియన్ పవర్స్ కమిటీ కూడా రెండో నివేదికను తయారుచేస్తున్నప్పుడు తన ఇదివరకటి సలహాలను మరింత విపులీకరించే ప్రయత్నం చేయలేదు. ప్రావిన్సుల విషయానికి వస్తే వల్లభ్ భాయ్ పటేల్ సూచనమేరకు యుసిసి, పిసిసిలు సంయుక్తంగా సమావేశమై – ప్రావిన్సు శాంతికి భయంకరమైన ముప్పు ఏర్పడినప్పుడు రాష్ట్రపతికి నివేదించడం వరకే గవర్నర్ పాత్రను పరిమితం చేసింది, రాష్ట్రపతి తన అధికారాల మేరకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది.[79] ఇది 'అత్యవసర సందర్భాలలో ప్రావిన్సు పాలనా వ్యవహారాలలో కేంద్రం నేరుగా జోక్యం చేసుకునే హక్కును మరోవిధంగా గుర్తించడమే' అని హిందుస్థాన్ టైమ్స్ పత్రిక వ్యాఖ్యానించింది.[80] ఆ మరుసటి రోజు గవర్నర్ తన మంత్రులను సంప్రదించకుండానే తన విచక్షణ ప్రకారం రాష్ట్రపతికి నివేదించడాన్ని కమిటీలు అంగీకరించాయి.[81] అయితే, రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికను సమర్పించినప్పుడు కేంద్ర అధికార పరిధిని తగ్గించి, గవర్నర్ అధికారాన్ని పెంచడం జరిగింది. ప్రావిన్సు శాంతికి భయంకరమైన ముప్పు ఏర్పడకుండా నివారించే ప్రత్యేక బాధ్యతను నిర్వర్తించేందుకు గాను గవర్నర్ తన విచక్షణ ప్రకారం నడచుకోవాల్సి వుంటుంది; ఆయన స్థానిక శాసనసభలో అవసరమైన చట్టాన్ని తీసుకురాలేకపోతే ఆ పరిస్థితిని రాష్ట్రపతికి నివేదించాల్సి వుంటుంది. గవర్నర్ నుంచి అలాంటి నివేదిక అందినప్పుడు రాష్ట్రపతి అత్యవసరపరిస్థితి అధికారాల కింద తగిన చర్య తీసుకుంటారు.[82]

ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికపై రాజ్యాంగ నిర్ణయ సభలో చర్చ జరిగినప్పుడు గవర్నర్‌కూ ఆయన సొంత మంత్రివర్గానికీ మధ్యనుండే సంబంధం, అలాగే ప్రొవిన్షియల్ కార్యనిర్వహణ శాఖకూ కేంద్ర ప్రభుత్వానికీ మధ్యనుండే సంబంధం విషయంలో తీవ్రమైన అభిప్రాయ భేదాలు వ్యక్తమయ్యాయి. వ్యక్తులపరంగా చూస్తే కె.సి.పంత్ రాజ్యాంగ నిర్ణయ సభ నాయకులకు వ్యతిరేకంగా నిలబడ్డారు. ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికలోని నిబంధనలకు విరుద్ధంగా ఆయన ఇలా అన్నారు:

*78. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.71(రాష్ట్రపతి), పే.145–6 (గవర్నర్)*
*79. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్, 10 జూన్ 1947,ఐఎన్ఎ.*
*80. ది హిందుస్థాన్ టైమ్స్, 11 జూన్ 1947.*
*81. మినిట్స్ ఆఫ్ ది మీటింగ్స్, 11 జూన్ 1947,ఐఎన్ఎ.*
*82. పిసిసి రిపోర్ట్, క్లాజ్ 15; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.40.*

Poor Students Book - Free Cost Education

'అత్యవసరపరిస్థితిని ప్రకటించేటప్పుడు, దాని కింద చర్యలు తీసుకునేటప్పుడు గవర్నర్ తప్పనిసరిగా తన మంత్రుల సలహా తీసుకోవాలి; అయితే అత్యవసరపరిస్థితి గురించి గవర్నర్ రాష్ట్రపతికి నివేదించడమా, నివేదించకపోవడమా అనేది ఆయన విచక్షణకు వదలివేయాలి. ఈవిధంగా ప్రొవిన్షియల్ వ్యవహారాలలో కేంద్రం ప్రవేశించడం గవర్నర్ విచక్షణాధికారంపై ఆధారపడేట్టు చేశారు. ( ఆనాడు గవర్నర్ ఎన్నుకోబడేవాడు తప్ప నామినేట్ చేయబడేవాడు కాదు).[83] ఆనాటి వరకు తన మంత్రులు వ్యవహరించిన విధంగానే అత్యవసరపరిస్థితి సమయంలో గవర్నర్ తన విచక్షణ మేరకు వ్యవహరించాలనీ, అయితే ఆ అత్యయికపరిస్థితి ప్రకటనను రాష్ట్రపతికి విధిగా తెలయజేయాలనీ, రాష్ట్రపతి అప్పుడు సముచిత చర్య తీసుకుంటారనీ రాజ్యాంగ నిర్ణయ సభ నాయకత్వం భావించింది.[84] ఆమేరకు ఆమోదించిన సవరణను మున్షీ సభలో ప్రవేశపెట్టారు. విప్‌కు లోబడి కె.సి. పంత్ దానిని అధికారికంగా వ్యతిరేకించలేదు. 'పార్టీ నిర్ణయానికి కట్టుబడి వున్నప్పటికీ' తను ప్రతిపాదించిన సవరణే సరైనదని నమ్ముతున్నట్టు ఆయన రాజ్యాంగ నిర్ణయ సభకు తెలియజేశారు. గవర్నర్లు ఎన్నుకోబడినవారు అయినంతమాత్రాన సర్వజ్ఞులు కాలేరని ఆయన అన్నారు.[85] పంత్ అభిప్రాయాలను సమర్థించిన కుంజ్రూ వాస్తవిక కాంగ్రెస్ వాది కాదు కాబట్టి విప్‌కు విధేయంగా వుండలేదు. తన విచక్షణ ప్రకారం అత్యవసరపరిస్థితి ప్రకటనలు జారీ చేసే గవర్నర్ అధికారం మీద ఆయన తన విమర్శలు ఎక్కుపెట్టారు. గతంలో 1935 చట్టం (సెక్షన్ 93(5)) కింద కూడా అలాంటి ప్రకటనలు చేసేముందు గవర్నర్లు తప్పనిసరిగా గవర్నర్ జనరల్ ఆమోదం పొందాల్సి వుండేదని గుర్తుచేశారు.[86] మొత్తం మీద మున్షీ సవరణను అలాగే వుండి చివరకు ముసాయిదా రాజ్యాంగంలో అధికరణం 188గా చోటుచేసుకుంది.

1947 మధ్య నాటి కమిటీ నివేదికలలోని అంశాలకంటే ముసాయిదా రాజ్యాంగంలోని అత్యవసర పరిస్థితి నిబంధనలు ఎక్కువ సమగ్రంగా వున్నాయి. అవి చాలావరకు రాజ్యాంగంలో చివరగా చోటుచేసుకున్న నిబంధనలను పోలివున్నాయి. అయితే ప్రొవిన్షియల్ అధికారాన్ని పణంగా పెట్టి కేంద్ర అధికారాన్ని పెంచుతూ రాజ్యాంగ నిర్ణయ సభ రెండు మార్పులు చేసింది. ఒక మార్పు ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 188ని తొలగించడం. ఆ నిబంధన ప్రకారం తన విచక్షణ మేరకు అత్యవసర పరిస్థితిని ప్రకటించి ఒక్క హైకోర్టు విధులనుతప్ప అన్ని ప్రభుత్వ విధులను స్వీకరించి నిర్వహించే అధికారం గవర్నర్‌కు వుండేది. అత్యవసర పరిస్థితి ప్రకటన గురించి గవర్నర్ రాష్ట్రపతికి సమాచారం అందించాల్సి వుంటుంది; అప్పుడు రాష్ట్రపతి ఆ ప్రకటనను ఎత్తివేయడమో లేక తన అత్యవసర అధికారాలతో తగిన చర్య తీసుకోవడమో చేస్తారు. ఇక రెండో

*83. చూ. సప్లమెంటరీ లిస్ట్ ఆఫ్ అమెండ్‌మెంట్స్, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 16 జులై 1947; ఐఎన్ఎ.*

*84. సిఎడి IV, 8, 818. ఈ నిబందన పాఠం కోసం చూ. రిపోర్ట్స్, సెకండ్ సిరీస్, పే. 3,4.*

*85. పైదానిలోనే పే. 809.*

*86. పైదానిలోనే పే. 798–801.*

Poor Students Book - Free Cost Education

మార్పు- ప్రావిన్సులలో ఆర్థిక అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు రాష్ట్రపతికి అధికారిమిస్తూ ఒక కొత్త నిబంధనను ప్రవేశపెట్టడానికి సంబంధించినది.

అత్యవసరపరిస్థితి ముసాయిదా నిబంధనల మీదా, వాటి సవరణల మీదా రాజ్యాంగ నిర్ణయ సభ చర్చ ప్రధానంగా 1949 ఆగస్ట్‌లో జరిగింది. అయితే మే చివర్లో ప్రొవిన్షియల్ రాజ్యాంగాన్ని పరిశీలిస్తున్నప్పుడు మొదటిసారిగా అత్యవసరపరిస్థితి సమస్య తిరిగి లేవనెత్తబడి అధికరణం 188 చర్చకు వచ్చింది. గవర్నర్లు తమ విచక్షణను బట్టి అత్యవసరపరిస్థితి ప్రకటనలు చేసేందుకు అనుమతించడంపట్ల అంతకంతకూ వ్యతిరేకత ఎక్కువయింది. పంత్, కుంజ్రూలు 1947 ఆగస్ట్‌లో మొదలుపెట్టిన ప్రతిఘటన అలాగే కొనసాగింది. రాష్ట్రపతి ఆమోదం లేకుండా లేదా తన మంత్రుల సలహా లేకుండా అత్యవసర పరిస్థితి విషయంలో చర్య తీసుకునే అధికారం గవర్నర్‌కు వుండకూడదని భావించే అనేకమంది సభ్యులు వారితో జతకలిశారు. అయితే అప్పటికే వేరే కారణం వల్ల అధికరణం 188 అంటే మంత్రివర్గంలో విముఖత ఏర్పడింది. అది అసంపూర్ణంగా వుందని భావించారు. ఆ అధికరణం కింద రాష్ట్రపతి అంటే ఆచరణలో కేంద్ర ప్రభుత్వం ముందుగా అత్యవసరపరిస్థితి ఏర్పడినట్టు గవర్నర్ ప్రకటిస్తే తప్ప చర్యలు తీసుకోడానికి వీలుండదు. అందువల్ల రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు రాష్ట్రపతి స్వయంగా ఆ ప్రావిన్సులో రాజ్యాంగాన్ని తాత్కాలికంగా రద్దు చేసి ఆ ప్రభుత్వ విధులను నిర్వహించే అధికారం వుండాలని మంత్రివర్గం అభిప్రాయపడింది. అందువల్లే వల్లభ్‌భాయ్ పటేల్‌కు చెందిన హోంమత్రిత్వ శాఖ, బి.ఆర్.అంబేద్కర్‌కు చెందిన న్యాయ మంత్రిత్వ శాఖ రూపొందించి రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయానికి పంపించిన కొత్త నిబంధనను అధికరణం 277ఎ గా మంత్రివర్గం ఆమోదించింది.[87] రాజ్యాంగ నిర్ణయ సభలో అధికరణం 188ని మరింత పరిశీలనకోసమని నిలిపివేశారు.

ప్రతి ప్రావిన్సునూ బయటి దురాక్రమణనుంచి, అంతర్గత అల్లర్ల నుంచి కాపాడాల్సిన బాధ్యత; ప్రావిన్సు ప్రభుత్వాలు రాజ్యాంగం ప్రకారం నడచుకునేలా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదేనని అధికరణం 277ఎ పేర్కొంటోంది. ఆవిధంగా ప్రావిన్సుల సుపరిపాలనకోసం రాజ్యాంగపరమైన బాధ్యతను అప్పగించడం జరిగింది. అధికరణం 188లో ఏ మార్పూ చేయలేదు. అయితే 1949 జులైలో ముసాయిదా కమిటీకీ, ప్రొవిన్షియల్ ప్రధానమంత్రులకూ మధ్య జరిగిన సమావేశాల్లో ఆ అధికరణం మళ్లీ పరిశీలనకు వచ్చింది. అత్యవసర పరిస్థితిని ప్రకటించడంలో గవర్నర్ విచక్షణాధికారంపై తనకున్న అభ్యంతరాలను కె.సి.పంత్ పునరుద్ఘాటించారు; ప్రావిన్సులో జోక్యం చేసుకునేందుకు కేంద్రానికి రాజ్యాంగపరమైన బాధ్యత కచ్చితంగా వుండాలన్న తన

*87. చూ. హోం, న్యాయ మంత్రిత్వ శాఖలు రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయానికి పంపిన మెమొరాండమ్ తేది 5 జూన్ 1949; మున్షీ పత్రాలు, అధికరణం 277ఎ పాఠం సారాంశం రీత్యా రాజ్యాంగంలోని అధికరణం 355ను పోలివుంది.*

Poor Students Book - Free Cost Education

అభిప్రాయాన్ని అంబేద్కర్ తిరిగి వ్యక్తం చేశారు. కేంద్రం చర్య ప్రావిన్షియల్ స్వతంత్ర ప్రతిపత్తి మీద 'పచ్చి దురాక్రమణ' మాదిరిగా వుండకూడదు అన్నారు అంబేద్కర్.[88] అత్యవసర పరిస్థితులలో పార్లమెంటు పాత్ర గురించి కూడా సమావేశం చర్చించింది. పరిపాలనాపరంగా ఒక రాష్ట్ర శాసనసభ విధులను నిర్వర్తించడం పార్లమెంటుకు సాధ్యంకాదు అన్నారు అయ్యర్. అయితే ఇది కేంద్రం అత్యవసర అధికారాలకు సంబంధించిన ఒక తార్కిక పరిణామ ఫలితం అని ఎన్.జి.అయ్యంగార్ అభిప్రాయపడ్డారు. టి.టి.కృష్ణమాచారి ఆమాటతో ఏకీభవించారు. చివరకు అందరూ అధికరణం 277ఎ ను ఆమోదించి అధికరణం 188ని రాజ్యాంగం నుంచి తొలగించాలని నిర్ణయించారు. ఆ తరువాత రాష్ట్రపతి ఒక గవర్నర్ నుంచి లేదా ఇతరత్రా నివేదిక అందగానే ఆ ప్రావిన్సు కార్యనిర్వహణ బాధ్యతలను స్వీకరించేవిధంగా ఆ ప్రావిన్సు ప్రభుత్వం గనక రాజ్యాంగం ప్రకారం విధులను నిర్వర్తించలేని స్థితిలో వున్నట్టయితే పార్లమెంటు ఆ శాసన సభ బాధ్యతలను చేపట్టేలా అధికరణం 278ని తిరగరాశారు.[89]

ఒక వారం తరువాత ఆగస్ట్ 2న రాజ్యాంగ నిర్ణయ సభ ఈ అంశాలను అత్యవసర నిబంధనలకు సబంధించిన ఇతర అధికరణాలను చేపట్టింది. మొదట అధికరణం 275కు అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణను సభ ఆమోదించింది. దాని ప్రకారం పార్లమెంటు ఇతరత్రా అనుమతిస్తే తప్ప అత్యవసరపరిస్థితి ప్రకటన కాలపరిమితి ఆరునెలల నుంచి రెండు నెలలకు తగ్గించబడింది. ఆ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ రాష్ట్ర కార్యనిర్వహణ శాఖకు తమ విధులను నిర్వర్తించే విషయంలో నిర్దేశాలను జారీ చేసే అధికారాన్ని కేంద్ర కార్యనిర్వహణ శాఖకు కల్పించింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ది హిందూస్థాన్ టైమ్స్ తన సంపాదకీయం ద్వారా అత్యవసరపరిస్థితి నిబంధనలను సమర్థించింది. ఈ నిబంధనలను విమర్శించేవారు తప్పనిసరిగా ఆ పత్రిక వ్యాఖ్యలను గుర్తుంచుకోవాలి: 'కేంద్రం పరిధిలోని ఏ ప్రభుత్వానికైనా రాజ్యాంగేతర సవాలు ఎదురైనప్పుడు, రాష్ట్రాలను, కేంద్రాన్ని, రాజ్యాంగాన్ని మూడింటినీ కాపాడగలిగే అధికారం కలిగి వుండేది కేవలం కేంద్ర కార్యనిర్వహణ శాఖ మాత్రమే. దీని నుంచి తప్పించుకునే మార్గం లేదు.'[90]

అత్యవసరపరిస్థితి సమయంలో రెవెన్యూ పంపిణీకి సంబంధించిన ఒక నిబంధనను లేదా అన్ని నిబంధనలను తాత్కాలికంగా రద్దు చేసే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పించిన మూడో అధికరణం మీద తీవ్రస్థాయిలో విమర్శలు పెల్లుబికినా అది

---

*88. సమావేశ ప్రొసీడింగ్స్, 23 జులై 1949; లా మినిస్ట్రీ.*

*89. సమావేశ మినిట్స్, 28 జులై 1949; మున్షీ పత్రాలు. రాజ్యాంగం అధికరణం 356 కూడా చూడండి. కె.సంతానం 1947 జులైలో ఇలా సూచించారు: రాష్ట్రపతి తన అత్యవసరపరిస్థితి అధికారాలకింద చర్య తీసుకోడానికి గవర్నర్ నోటిఫికేషన్ కోసం ఎదురుచూడనవసరం లేదు. ఒక ప్రావిన్సులో రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వానికి అవకాశం లేదని భావించినప్పుడు తను స్వయంగా ఆ ప్రభుత్వ విధులను స్వీకరించాలి అని చెప్పారు. సిఎడి IV, 13, 948-9.*

*90. ది హిందుస్థాన్ టైమ్స్, 4 ఆగస్ట్ 1949.*

Poor Students Book - Free Cost Education

నిలదొక్కుకుంది. అధికరణం 277 'రాష్ట్రాల ఆర్థిక హక్కులను కాలరాస్తుందని, ఆర్థిక స్వయం ప్రతిపత్తిని లాగేసుకుని రాష్ట్రాలను పురపాలక సంఘాల స్థాయికి, జిల్లా సంస్థల స్థాయికి దిగజారుస్తుందని' పండిత్ కుంజ్రూ భావించారు.[91] ముసాయిదా కమిటీ రాష్ట్రపతిని 'ఓ కొత్త అదుపుచెయ్యలేని భూతం' మాదిరిగా మార్చింది అన్నారు బి.దాస్.[92] ఇందుకు ఎ.కె.అయ్యర్ జవాబు చెబుతూ 'రెవెన్యూ వసూళ్లూ, పంపిణీ చూసేది ఎప్పుడూ పార్లమెంటే కాబట్టి ఈ నిబంధన వల్ల ప్రావిన్సులు నష్టపోయేది పెద్దగా ఏమీ వుండదని' అన్నారు. (నిజానికి ముసాయిదా లోని ఆర్థిక నిబంధనలు ఇలాంటి కొన్ని అధికారాలను పార్లమెంటుకు ఇచ్చాయి. ఏ రెవెన్యూ వనరులను కేంద్రానికీ, ప్రావిన్సులకూ మధ్య విభజించాలో కూడా అవి పేర్కొన్నాయి. ముఖ్యంగా అత్యవసరపరిస్థితి సమయాల్లో ఇలాంటి నిబంధనల్లోనే కేంద్రం జోక్యం ఎక్కువవుతుందని కుంజ్రూ తదితరులు భయపడుతున్నారు). రాష్ట్రపతి ఒకేసారి మొత్తం ఆర్థిక నిబంధనలను రద్దు చేస్తారని ఆందోళన చెందాల్సిన అవసరంలేదని కూడా అయ్యర్ రాజ్యాంగ నిర్ణయ సభకు భరోసా యిచ్చారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ నిబంధనను సమర్థించింది. అత్యవసరపరిస్థితి భారాన్ని మోసేది కేంద్రమే కాబట్టి కేంద్రానికి తగినన్ని నిధులు అవసరమవుతాయని వాదించింది.[93] ఈ అధికరణం కొనసాగింది.

అధికరణం 277ఎ ను ప్రవేశపెడుతూ బి.ఆర్.అంబేడ్కర్ ప్రొవిన్షియల్ ప్రధానమంత్రులతో జరిగిన ముసాయిదా కమిటీ సమావేశంలో తను చేసిన వాదననే వినిపించారు. భారతదేశం సమాఖ్య వ్యవస్థను కలిగివుంది. అంటే ప్రావిన్సులు అనేక విధాలుగా సార్వభౌమాధికారాన్ని కలిగివున్నాయి. శాంతి, సువ్యవస్థ, సుపరిపాలనల కోసం ఏ చట్టాన్నైనా చేయగల సర్వాధికారం ప్రావిన్సులకు వుంది అన్నారు అంబేడ్కర్. అందువల్ల కేంద్రం ప్రావిన్సు ప్రభుత్వంలో జోక్యం చేసుకుంటుంది అనేది 'ఉద్దేశపూర్వక ఆరోపణ' మాత్రమే అవుతుంది అన్నారు. ప్రావిన్సుల/రాష్ట్రాల రక్షణ, రాజ్యంగ నిర్వహణ బాధ్యతను కేంద్రంపై మోపేందుకు అధికరణం 277ఎ తప్పనిసరిగా కావాలని ఆయన చెప్పారు.[94]

అధికరణం 277ఎ పై రాజ్యాంగ నిర్ణయ సభలో వివాదాస్పద ప్రతిస్పందన పెద్దగా రాలేదు. ప్రస్తుత ముసాయిదా నిబంధనలకు ఆతరువాత తోడైన అత్యవసరపరిస్థితుల్లో కేంద్రానికి కొత్త అధికారాలను సృష్టించిన సవరణలపై బాగా వివాదాలు వచ్చాయి. ఇలాంటివి మూడున్నాయి. మొదటి రెండూ అధికరణం 278ని రెండు అధికరణాలుగా అంటే 278, 278ఎగా విభజిస్తూ చేసిన సవరణలు. జోక్యం చేసుకోవాలంటూ గవర్నర్ నుంచి అభ్యర్థన వచ్చినా రాకపోయినా రాష్ట్రపతి ప్రొవిన్షియల్

---

*91. సిఎడి IX, 13, 505.*

*92. సిఎడి 9, 14, 517.*

*93. ఆర్థిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ నుంచి రాజ్యాంగ నిర్ణయ సభ జాయింట్ సెక్రటరీకి వచ్చిన లేఖ తేది 9 ఆగస్ట్ 1949, మున్షీ పత్రాలు.*

*94. సిఎడి IX, 4, 133.*

Poor Students Book - Free Cost Education

ప్రభుత్వ విధులను స్వీకరించేందుకు అధికారమిస్తూ అధికరణం 278లో 'ఇతరత్రా' అన్న పదాన్ని ఎలా జతచేశారో మనం ఇంతకు ముందే చూశాం. అధికరణం 278లోని క్లాజు (4)నే ఎక్కువగా కలిగివున్న అధికరణం 278ఎ రెండు ముఖ్యమైన మార్పులను తీసుకొచ్చింది. ప్రకటన ద్వారా ప్రొవిన్షియల్ ప్రభుత్వ విధులను రాష్ట్రపతి స్వీకరించినప్పుడు 'చట్టాలు చేసే రాష్ట్ర శాసనసభ అధికారాలను, అందుకు ఎవరైనైనా నియమించే అధికారాన్ని' పార్లమెంటు రాష్ట్రపతికి ఇవ్వవచ్చని ఈ సవరణ చెబుతోంది. పార్లమెంటు సమావేశాలు జరుగనప్పుడు రాష్ట్ర రెవెన్యూ నుంచి నిధులను ఖర్చుచేసే అధికారాన్ని కూడా రాష్ట్రపతికి కల్పించింది.

ఈ రెండు అధికరణాలను కలిపి ఇప్పుడు మామూలుగా 'రాష్ట్రపతి పాలన' అంటున్నారు. వీటిని రాజ్యాంగ నిర్మాణ సభలో అగ్రశ్రేణి సభ్యులెవ్వరూ వ్యతిరేకించలేదు. ఇతర సభ్యులు మాత్రంఈ నిబంధనలు 'ప్రొవిన్షియల్ స్వయంప్రతిపత్తిని ఒక మిథ్యగా మారుస్తూ వాటి హక్కులను కాలరాసేలా వున్నాయి' అని ఖండించారు.[95] హెచ్.వి.కామత్ నుంచి అత్యంత విచిత్రమైన అభ్యంతరం వచ్చింది. 'కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తులో హిట్లర్ తరహాలో అధికారాన్ని పూర్తిగా హస్తగతం చేసుకుని భారత ప్రజాస్వామ్యానికి చరమగీతం పాడే అవకాశాలు కనిపిస్తున్నాయి; ఇతరత్రా అనే పదం ఇక్కడ అత్యంత దుర్మార్గమైనది. ఈ అధికరణంలోంచి ఆ పదాన్ని తొలగించేట్టు చేయవలసిందిగా దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను.' అన్నారు ఆయన.[96] 'ఇలాంటి అధికారాలను రాష్ట్రపతికి ఇవ్వడం ఆచరరణ సాధ్యంకాదు. సమాఖ్య విధానానికి అనుగుణమైనది కూడా కాదు' అని పి.ఎస్.దేశముఖ్ అన్నారు.[97] కుంజ్రూ 'స్వేచ్ఛా సమాజంలో ప్రభుత్వ సమస్యలూ, బాధ్యతల గురించి ప్రస్తావిస్తూ మరింత లోతుగా విమర్శించారు. బాహ్య దురాక్రమణ లేదా అంతర్గత సంక్షోభం కారణంగా ఒక ప్రావిన్సులో పరిస్థితి అస్తవ్యస్తమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకునేందుకు కావలసిన అధికారానికి సంబంధించిన 275, 278, 278ఎ అధికరణాలను రూపొందిస్తున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ నేతలు శాంతి, ప్రశాంత పరిస్థితి గురించి కాకుండా పరిపాలన గురించే ఎక్కువ ఆలోచించినట్టు స్పష్టమవుతోంది' అన్నారు కుంజ్రు. అంటే ఓటర్లును వారి బారినుంచి వారినే రక్షించే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నమాట అంటూ ఆయన దీనిని ఎద్దేవా చేశారు. ఈ చర్య ప్రజల్లో చొరవను క్షీణింపజేస్తుంది అన్నారు. ఒక చెడు ప్రభుత్వాన్ని చక్కదిద్దే బాధ్యత అక్కడి ఓటర్లకే వుండేలా, తమ బాధ్యతను వారు గుర్తెరిగేలా చేయాలనేది ఆయన వాదన.[98]

---

*95. సిఎడి IX, 4, 142–4; ఎస్.ఎల్.సక్సేనా.*

*96. సిఎడి IX, 4, పే.140.*

*97. సిఎడి IX, 4, పే.146.*

*98. పైదానిలోనే, పే. 156. కుంజ్రూకు ఈ అభిప్రాయం ఎంత బలంగా వుండిందంటే బియన అధికరణం 278ని రద్దు చేయాలంటూ సవరణ తెచ్చేంత. ఈ విషయంలో పంత్ ఆయనతో జతకలిశారు. చూ. సవరణ 3012, అమెండ్‌మెంట్ బుక్–2, పే.319.*

Poor Students Book - Free Cost Education

ఈ సంక్లిష్ట నిబంధనలకు, ప్రత్యేకించి 278, 278ఎ అధికరణాలకు మద్దతుగా మాట్లాడిన ప్రముఖులు అయ్యర్, సంతానం, అంబేద్కర్‌లు. అయ్యర్ చేసిన ప్రధాన వాదన: 'అత్యవసరపరిస్థితి నిబంధనల కింద కేంద్రానికిఇచ్చిన అధికారం మొదట కనిపించినంత భయంకరమైనదేమీ కాదు. నిజానికి రాష్ట్రపతి అధికారం అంటే అర్థం మంత్రి మండలి అధికారమనే. ఆ మంత్రి మండలి ప్రాతినిధ్యం వహించే పార్లమెంటులో ప్రావిన్సుల ప్రతినిధులు కూడా వుంటారు. ఒక రాష్ట్ర కార్యనిర్వాహక విధులను నిర్వర్తించే బాధ్యతలు చేపట్టిన మంత్రి మండలిని పార్లమెంటు నియత్రించగలదు, పర్యవేక్షించగలదు.' దేశం అత్యంత దారుణమైన, సంక్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొంటున్న సమయంలో ఈ నిబందనల ఆవశ్యకత ఎంత వుందో ప్రస్తావిస్తూ అయ్యర్ తన వాదనను ముగించారు.[99] బహుశ ఆయన మనసులో అప్పుడు బెంగాల్‌లో చెలరేగుతున్న అరాచకత్వం, ఉగ్రవాదం, తెలంగాణాలో ఇంకా కొనసాగుతున్న కమ్యూనిస్టుల తిరుగుబాటు, అలాగే అస్తవ్యస్తంగా వున్న వ్యవసాయరంగం, ఆర్థిక పరిస్థితి మెదలుతూ వుండి వుంటాయి.

అత్యవసరపరిస్థితి నిబంధనలకు మద్దతుగా, కుంజ్రూ వాదనలకు దీటుగా సంతానం, అంబేద్కర్‌లు పటిష్టమైన ప్రతివాదనలు చేశారు. ఉదాహరణకు సంతానం చేసిన వాదన: 'ఒక ప్రావిన్సులో ప్రభుత్వం నడవలేని స్థితిలో వున్నప్పుడు కేంద్రం అక్కడి శాసన సభను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు జరిగేలా చూస్తుంది. ఆవిధంగా నేరుగా కేంద్రం జోక్యం చేసుకోడానికి ముందు ఆ ప్రావిన్సుకు తన పరిస్థితిని తనే చక్కదిద్దుకునే అశకాశాన్ని కల్పిస్తుంది. ఆ వాదనతో అంబేద్కర్ ఏకీభవించారు. రాష్ట్రపతి గనక తప్పనిసరిగా జోక్యం చేసుకోవాలనుకున్నప్పుడు గవర్నర్ల అత్యవసరపరిస్థితి అధికారాలు పనికిరానివిగా అవుతాయి. కాబట్టే తాను అధికరణం 188ని తొలిగించేందుకు ఒప్పుకున్నట్టు చెప్పారు. అయితే ప్రావిన్సు విధులను చేపట్టే ముందు రాష్ట్రపతి ప్రావిన్సు ప్రభుత్వాన్ని హెచ్చరించాలి, ఆ తరువాత ఎన్నికలకు ఆదేశమివ్వాలి, తద్వారా ప్రావిన్సు ప్రజలకు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే అవకాశమివ్వాలి." అన్నారు.[1]

రెండు నెలల తర్వాత అంబేద్కర్ తుది అత్యవసరపరిస్థితి నిబంధనలతో కొత్త అధికరణం 280ఎ ని సభలో ప్రవేశపెట్టారు. దాని ప్రకారం – దేశ లేదా ఏదైనా

*99. సిఎడి IX, 4, 151. ఇందులోని నిబంధనలు రాజ్యాంగంలో అంతర్భాగమైనవి కాబట్టి కేద్రం ప్రొవిన్షియల్ రాజ్యాంగంపనిలో జోక్యం చేసుకోవడం జరుగదు అంటూ పైకి సబబుగా కనిపించే వాదనను అయ్యర్ కూడా ముందుకు తెచ్చారు – చాలా కచ్చితమైన, షత్యంత న్యాయబద్ధమైన దృక్పథంతో చూసినప్పుడు మాత్రమే ఈ అంశం నిజమనిపిస్తుంది. కానీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భయపడుతున్నది కేంద్రం తన ఈ అధికారాన్ని వినియోగించడం గురించి కాదు ఎక్కడ దుర్వినియోగం చేస్తుందోనని.*

*1. సిఎడి IX, 5, 177.*

Poor Students Book - Free Cost Education

ప్రావిన్సు 'ఆర్థిక స్థిరత్వం' లేదా పరపతి ప్రమాదంలో పడ్డప్పుడు రాష్ట్రపతి ఆ మేరకు ప్రకటన జారీ చేయాలి. ఆ తర్వాత అత్యవసర పరిస్థితి ప్రకటనలోలాగే చర్యలు తీసుకోవాలి. ఆర్థికపరమైన సముచిత నియమాలు పాటించాలనడం వంటి ఆదేశాలు జారీ చేయాలి.[2] అంతకు ముందరి నిబంధనల కంటే ఈ నిబంధనలను కుంజ్రూ మరింత వ్యతిరేకించారు. ఇది అమెరికన్ నేషనల్ రికవరీ చట్టంను పోలివుందన్న అంబేద్కర్ వాదనను ఆయన ఖండించారు. ఆ చట్టం 'మహా ఆర్థిక సంక్షోభం' వంటి ప్రత్యేక పరిస్థితిని ఎదుర్కొనేందుకు తాత్కాలిక ప్రాతిపదికన రూపొందిచబడిందని పేర్కొన్నారు. (ఈ అతిమాంద్యం అనే మహా విషాదం కోట్లాది అమెరికన్లకు ఉద్యోగాలు లేకుండా చేసింది. ఆర్థిక వ్యవస్థలో, మొత్తంగా సమాజంలో ప్రభుత్వ జోక్యమనేది అప్పటినుంచే మొదలయింది. అమెరికా 1929లో ఒకసారి, 1940ల ప్రారంభంలో మరోసారి మహా ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది). అంతకు మూడు రోజుల ముందు జవహర్‌లాల్ నెహ్రూ వాషింగ్టన్‌లో అమెరికన్ కాంగ్రెస్‌లో భారత రాజ్యాంగం అమెరికన్ రాజ్యాంగం మీద ఆధారపడిన సమాఖ్య రాజ్యాంగం అంటూ చేసిన ప్రకటనకు ఈ కొత్త నిబంధన ఏవిధంగా సమర్థిస్తుందని కుంజ్రూ ప్రశ్నించారు.[3] ఈ అధికరణం ద్వారా కేంద్రం ఎంత దూరం వెళ్లాలనుకుంటోందని ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనేక ప్రావిన్సులు మద్య నిషేధాన్ని అమలు పరుస్తూ తమ ఆర్థిక పరిస్థితిని దెబ్బతీసుకుంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం మద్య నిషేధం వద్దని సలహా యిస్తోంది. ఇట్లాంటి భేదాభిప్రాయాలే అధికరణం 280ఎ ను తీసుకురావడానికి ఒక కారణం అని చెప్పుకుంటారా?

'దేశంలోని ప్రస్తుత ఆర్థిక పరిస్థితి' రీత్యా ఇది తప్పనిసరి అని వివరిస్తూ డా. బి. ఆర్. అంబేద్కర్ ఈ నిబంధనను రాజ్యాంగ నిర్ణయ సభ ముందు ప్రవేశపెట్టారు.[4] భారతదేశం ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాలంటే నేషనల్ రికవరీ యాక్ట్ వంటి చర్యలు తప్పనిసరి అని ఆయన వివరించారు. అమెరికాలో దీనిని రాజ్యాంగ విరుద్ధమని ప్రకటించినట్టు చెప్పారు. భారతదేశంలో అలాంటి పరిస్థితి రాకుండా వుండాలంటే అధికరణం 280ఎ ని రాజ్యాంగంలో చేర్చాలి అన్నారు. కుంజ్రూ ప్రసంగానికి సమాధానంగా అంబేద్కర్ చేసిన వాదనను మున్షీ సమర్థించారు. '1933లో అమెరికా, 1937లో ఫ్రాన్స్ లాగా ఇప్పుడు భారతదేశం ప్రమాదకరమైన స్థితిలో వుంది.

---

2. *ఈ కొత్త అధికరణాన్ని అక్టోబర్ మధ్య ప్రవేశపెట్టారు. అదే అధికరణం 360గా రాజ్యాంగంలో చోటుచేసుకుంది. చూ. సిఏడి X, 9, 361*
3. *సిఏడి X, 3, 370. నెహ్రూ ఈ ఉపన్యాసాన్ని 1949 అక్టోబర్ 13న వాషింగ్టన్‌లో కాంగ్రెస్ సంయుక్త సమావేశంలో చేశారు. ప్రసంగ పాఠం 14 అక్టోబర్ నాటి ది హిందుస్థాన్ టైమ్స్‌లో ప్రచురించబడింది. జవహర్‌లాల్ నెహ్రూ స్పీచెస్, 1949–53 పే. 122లో కూడా దీనిని పొందుపరిచారు. కానీ పొరపాటున ప్రసంగం ఇచ్చిన తేదీని అక్టోబర్ 19గా, స్థలాన్ని న్యూయార్క్ సిటీగా పేర్కొన్నారు.*
4. *సిఏడి X, 3, 361.*

Poor Students Book - Free Cost Education

అందువల్ల కేంద్రానికి కొన్ని అసాధారణ అధికారాలు తప్పకుండా అవసరం' అన్నారు. అంతకు కొద్ది రోజుల ముందు పార్లమెంటులో చర్చించిన రూపాయి విలువ తగ్గింపుతో కూడిన దారుణమైన ఆర్థిక పరిస్థితినే మున్షీ ఇక్కడ ప్రస్తావించినట్టున్నారు. ఈ నిబంధన మామూలు పరిస్థితులకోసం కాదనీ, దేశ ఆర్థిక జీవనం విభజించడానికి వీలులేనిదనీ ఆయన చెప్పారు. 'ప్రావిన్షియల్ స్వయంప్రతిపత్తి అనేది లేదు... సమాఖ్య సమాఖ్యకోసం కాదు. ఇవేమీ పరమ పవిత్రమైన పదాలు కావు' అన్నారు మున్షీ.[5] ఈ నిబంధనను రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించింది.

1950–1960ల మధ్యకాలంలో రాష్ట్రపతి అధికారాల క్రింద చేసిన జాతీయ అత్యయిక పరిస్థితి ప్రకటనలు ఏమీ లేవు. ఈశాన్య సరిహద్దు ప్రాంతంపై చైనా దాడి చేసిన తర్వాత 1962 అక్టోబర్‌లో మొట్టమొదటి జాతీయ అత్యయిక పరిస్థితి ప్రకటన వెలువడింది. అయితే 1964 నాటికి రాష్ట్రపతి పాలనకు సంబంధించిన సంఘటనలు మాత్రం ఏడు చోటుచేసుకున్నాయి.[6] ప్రతి సందర్భంలోనూ అన్ని పరిష్కార మార్గాలు విఫలమైపోయి, గవర్నర్ ఆహ్వానించినప్పుడే చిట్టచివరి అస్త్రంగా కేంద్రం జోక్యం చేసుకుందనే చెప్పాలి. ప్రతి కేసులో పార్లమెంటరీ ప్రభుత్వం విఫలమవడం, తాజా ఎన్నికల్లో ఏ ఒక్క పార్టీకి గానీ కూటమికిగానీ మెజారిటీ రాకపోవడం వల్ల ప్రభుత్వ ఏర్పాటు సాధ్యం కాలేదు. 1960లో కేరళ రాష్ట్రంలో జోక్యం చేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఇష్టపడలేదు. 1961 ఒరిస్సా ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేయలేని స్థితిలో అక్కడి సంకీర్ణ ప్రభుత్వం అభ్యర్థించడం వల్లనే కేంద్రం జోక్యం చేసుకుంది. 1953లో ట్రావెంకూర్–కొచ్చిన్ ప్రభుత్వ విధులను చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ముందు నిరాకరించింది. కానీ రాష్ట్రపతి పాలన తప్ప అప్పుడు మరో ప్రత్యామ్నాయానికి ఆస్కారం లేకపోయింది. ప్రొఫెసర్ అలెగ్జాండ్రోవిచ్ చెప్పినట్టు రాజ్యాంగం రెండు వైపులా అంటే సమాఖ్యనుంచి ఏకకేంద్రికం వైపు ఏకకేంద్రికం నుంచి సమాఖ్యవైపు పరివర్తన చెందగలుగుతుంది, తన సమాఖ్య స్వభావాన్ని అది తప్పకుండా కాపాడుకుంటుంది.[7]

---

*5. సిఎడి X, 3, 371–2.*

*6. ఈ ఏడు సంఘటనలు: 1) పంజాబ్, 1951; 2) పెప్సు (పాటియాలా, ఈస్ట్ పంజాబ్ రాష్ట్రాల యూనియన్), 1952; 3) ఆంధ్ర రాష్ట్రం, 1954; 4) ట్రావెంకోర్–కొచ్చిన్, 1956; 5) కేరళ, 1960; 6) ఒరిస్సా, 1961; 7) కేరళ, 1964.*

*7. చూ. అలెగ్జాండ్రోవిచ్, కాన్స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే. 162.*

Poor Students Book - Free Cost Education

# 9. సమాఖ్య విధానం-2

## రెవెన్యూ పంపిణీ

రాజ్యాంగంలోని ఇతర భాగాలు – భారత సమాఖ్య విశిష్ట లక్షణాలనూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ కార్యక్రమాల్లో సహకరించుకునే స్థాయినీ వివరించవచ్చు. కానీ, రెవెన్యూ పంపిణీ నిబంధనలంత ప్రత్యక్షంగా శాస్త్రీయ సమాఖ్య సంప్రదాయాన్ని ఏవీ వ్యతిరేకించవు. సంప్రదాయిక సమాఖ్య రాజ్యాంగాలలో 'తమ విధులను నిర్వహించుకునేందుకు గాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రెండింటికీ ఆర్థిక వనరులపై సొంత నియంత్రణ తగినంతగా వుండాలి' అంటారు డా.వేర్.[1] అయితే 'చెల్లించేవాడికి అడిగే హక్కు వుంటుంది' అనే నానుడికి రాజ్యాంగ నిర్ణయ సభలో పెద్దగా ప్రాధాన్యత లభించినట్టు కనిపించదు. ప్రొవిన్షియల్ ప్రతినిధులు ఎక్కువ ప్రొవిన్షియల్ రెవెన్యూ కోసం డిమాండ్ చేశారంటే అది ప్రొవిన్షియల్ సార్వభౌమాధికారం అనే ఆలోచనతో కాకుండా కేవలం ప్రతిష్టకోసం లేదా తమ ప్రావిన్సు సామాజిక బాధ్యతల సక్రమ నిర్వహణ కోసం మాత్రమే. రాజ్యాంగంలోని ఈ భాగాల రూపకల్పనకు, అలాగే ఆర్థిక నిబంధనల రూపకల్పనకు రాజ్యాంగ నిర్ణయ సభ అనుసరించిన విధానం సహకార సమాఖ్యపై బిర్చ్ వివరణకు అనుగుణంగా వుంది.

ఉదాహరణకు అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ 'సమాఖ్య ప్రభుత్వం సరిగా పనిచేయాలంటే స్వతంత్ర రెవెన్యూ వనరులు తప్పనిసరిగా అవసరమైనప్పటికీ అనేక సమాఖ్య ప్రభుత్వాల్లో కేంద్రం పన్నులు విధించే సంస్థగా వుండాలన్న స్పష్టమైన ధోరణి కనిపిస్తోందని' అన్నారు. అదేసమయంలో రాష్ట్రాలు పన్నుల రాబడిలో వాటాను, ఇతర సబ్సిడీలను పొందేందుకు జాగ్రత్తపడుతున్నాయని సభలో చెప్పారు.[2] అస్సాంకు ప్రాతినిధ్యం వహించే ముస్లింలీగ్ సభ్యుడు మహ్మద్ సాదుల్లా రాజ్యాంగ 'అతి కేంద్రీకరణ' దృక్పథాన్ని వ్యతిరేకించారు. ఆయన 'అత్యవసరపరిస్థితి నిబంధనలు ప్రొవిన్షియల్ వ్యవహారాలలో అతిగా జోక్యం చేసుకునేందుకు ఉద్దేశించబడ్డాయని ఆరోపించారు. అదేసమయంలో కేంద్ర ప్రభుత్వం అస్సాంకు ఉదారంగా సహాయం అందించాలన్నారు. బీద ప్రావిన్సులకు ఆర్థిక సాయం గురించిన నిబంధనలు రాజ్యాంగంలో లేకపోవడం శోచనీయమని విమర్శించారు.[3] అమ్మకం పన్ను, రెవెన్యూ పంపిణీ విషయంలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాల నుంచి రాజ్యాంగ నిర్ణయ సభకు అందిన ఇరవై విజ్ఞాపన పత్రాలలో ప్రతి ఒక్కటీ

---

1. *వేర్, ఫెడరల్ గవర్నమెంట్, పే.97*
2. *సిఏడి VII, 4, 336-7.*
3. *సిఏడి XI, 7, 734. అత్యంత సమాచార యుక్తమైన ఈ ఉపన్యాసం పూర్తిపాఠంకోసం పైదానిలోనే పే. 732-6 చూడండి.*

Poor Students Book - Free Cost Education

సాధ్యమైనంత ఎక్కువ నిధులను కోరుకున్నాయే తప్ప తమ స్వతంత్ర ప్రతిపత్తికోసమో, రాష్ట్రాల హక్కుల పరిరక్షణకోసమో ప్రయత్నించినట్టు కనిపించదు.[4] అదేవిధంగా ఒకరిద్దరిని మినహాయిస్తే ఏ సభ్యుడూ సమాఖ్య వ్యవస్థ సరిగా పనిచేయాలంటే ప్రావిన్సులకు తమ బడ్జెట్ అవసరాలను తట్టుకునేవిధంగా రెవెన్యూ వనరులపై తగిన నియంత్రణ తప్పకుండా వుండాలని సభలో వాదించలేదు. రాజ్యాంగ రచనకు అనుసరిస్తున్న విధానం 1935 చట్టాన్ని పోలినదేనని, ప్రావిన్షియల్ పన్నుల పద్దులు తమ ఖర్చులకు తగినంత ఆదాయాన్ని సమకూర్చలేవని సభ్యులందరికీ తెలుసు. పైగా మొదటి ఫైనాన్స్ కమిషన్ సమర్పించిన గణాంకాలను బట్టి అత్యధిక రాష్ట్రాల రెవెన్యూ వాటి సాధారణ పరిపాలనా ఖర్చులను తట్టుకునేందుకు అవసరమైన మొత్తం కంటే 15 శాతం మేర తక్కువగా వుంటుందని తెలియజేశాయి. తత్ఫలితంగా పెట్టుబడి అభివృద్ధి ప్రయోజనాలకోసం ఇచ్చే ఇతర గ్రాంటుల కోసమే కాకుండా రాష్ట్రాలు ఈ రెవెన్యూ లోటును పూడ్చుకునేందుకు కూడా కేంద్రంపై ఆధారపడాల్సి వస్తుంది.[5]

అయితే ప్రావిన్షియల్ ప్రభుత్వాలు తమకు ఎంత వీలైతే అంత ఎక్కువ డబ్బును పొందాలని కోరుకున్నాయి. పూర్తిగా కేంద్ర ప్రభుత్వ దయాదాక్షిణ్యం మీద ఆధారపడే పరిస్థితి తమకు వుండకూడదని కూడా భావించాయి. ప్రావిన్షియల్ ప్రభుత్వాలూ, రాజ్యాంగ నిర్ణయ సభలోని వాటి ప్రతినిధులూ 1935 చట్టం కింద కేంద్ర రెవెన్యూ వనరుగా వున్న ఆదాయపు పన్ను, కేంద్ర ఎక్సైజ్ సుంకాలతో పాటు కార్పొరేషన్ టాక్స్ రాబడినుంచి కూడా ఎక్కువ వాటా కావాలని డిమాండ్ చేశాయి. ఈ పన్నులను కేంద్రమే విధించి, వసూలు చేసి ఆ రాబడిని పంచాలని ప్రావిన్షియల్ ప్రభుత్వాలు భావించాయి తప్ప వాటిని తమ శాసనాధికార పరిధి కిందకు తేవాలని మాత్రం కోరుకోలేదు. రాజ్యాంగంలోని ఆర్థిక నిబంధనలపై వేసిన నిపుణుల కమిటీ – ప్రావిన్షియల్ ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ అస్థిర ఔదార్యం మీదనో, ఆర్థిక సమృద్ధి మీదనో ఆధారపడనవసరం లేకుండా తగినన్ని సొంత వనరులను కలిగివుండాలని సిఫారసు చేసింది. కానీ, పన్నులు విధించడానికి వీలైన అంశాలను పెంచుకోవడం ప్రావిన్సులకు సాధ్యమవుతుందన్న విశ్వాసం ఆ కమిటీకి లేదనే చెప్పాలి. పన్నుల విధింపునకు సంబంధించి 'విభజించబడ్డ పద్దులు' (డివైడెడ్ హెడ్స్) కొనసాగాలని, ఆ పద్దుల్లో కేంద్రానికీ, ప్రావిన్సులకూ వాటాలుండాలనీ, ఎలాంటి ఘర్షణ లేదా పరస్పర జోక్యం లేకుండా వాటికవేగా సర్దుబాటు అవాలని నిపుణుల కమిటీ నివేదిక పేర్కొంది.[6] రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఈ సమస్యను ఫైనాన్స్

*4. రెవెన్యూల పంపిణీపై వచ్చిన పది విజ్ఞాపనలకోసం చూ. మెమొరాండా బై ది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండ్ ది ప్రావిన్షియల్ గవర్నమెంట్స్ టు ది ఎక్స్‌పర్ట్ కమిటీ ఆన్ ది ఫైనాన్షియల్ ప్రావిజన్స్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందిచినవిధంగా. అమ్మకం పన్నుపై వచ్చిన పది విజ్ఞాపనలకోసం చూ. మున్షీ పత్రాలు.*

*5. రిపోర్ట్ ఆఫ్ ది ఫైనాన్స్ కమిషన్ (1952); ఈ లెక్కలన్నీ రచయితవి.*

*6. రిపోర్ట్ ఆఫ్ ది ఎక్స్‌పర్ట్ కమిటీ ఆన్ ది ఫైనాన్షియల్ ప్రావిజన్స్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్, పేరా 28; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే.129. ఈ రిపోర్ట్ తేదీ 5 డిసెంబర్ 1947.*

Poor Students Book - Free Cost Education

కమిషన్‌కు వదిలివేశారు. పంపిణీ గురించి సవివరంగా రాజ్యాంగంలో పొందుపరచాలని డిమాండ్ చేయకుండా రెవెన్యూ పంపిణీలోని సర్దుబాట్లను రాజ్యాంగ పూర్వ కమిషన్లకు వదిలివేసేందుకు ఒప్పుకోవడం నైజీరియా ఉదంతానికి పూర్తిగా విరుద్ధమైనది. నైజీరియాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర అవిశ్వాసం అనేక ఆర్థిక కమిషన్ల ఏర్పాటుకు కారణమయింది. ఆ కమిషన్లు సమాఖ్య ప్రభుత్వానికీ, రాష్ట్ర ప్రభుత్వాలకీ మధ్య రెవెన్యూ పంపిణీని నిర్ణయించేందుకు ఉద్దేశించబడ్డాయి. చివరకు పన్నుల రాబడిలో రాష్ట్రాల వాటాను అవి కచ్చితంగా నిర్ధారించాయి.[7]

రెవెన్యూ పంపిణీకి సంబంధించిన సహకార విధాన నిబంధనలు రాజ్యాంగంలోని 12వ భాగంలో, మొదటి రెండు అధ్యాయాల్లో వున్నాయి. వాటిని స్థూలంగా నాలుగు తరగతులుగా విభజించవచ్చు.: 1. పన్నులు విధించే అధికారాన్ని కేటాయించడం, పన్ను వసూళ్ల ద్వారా వచ్చిన రాబడిని పంచడం; 2. ప్రత్యేకించి ఆర్థిక సహాయాలను (గ్రాంట్స్ ఇన్ ఎయిడ్) అందించడంలో కేంద్ర అధికారం; 3. ఋణాల క్రమబద్ధీకరణకు సంబంధించిన అధికరణాలు; 4. ఫైనాన్స్ కమిషన్ల ఏర్పాటుకు సంబంధించిన నిబంధనలు.

పన్నులు విధించే అధికారాలను విభజించినప్పుడు సాధారణంగా 'అంతర్రాష్ట్ర ప్రాతిపదికతను కలిగిన పన్నులు కేంద్ర ప్రభుత్వ శాసనాధికార పరిధిలో వుంటాయి. కాగా స్థానిక ప్రాతిపదికత కలిగిన పన్నులు రాష్ట్రాల శాసనాధికార పరిధిలో వుంటాయి.[8] కేంద్ర పన్నులు వివిధ రకాలుగా వుంటాయి. కేంద్రమే విధించి వసూలు చేసే పన్నులు వుంటాయి, వాటి రాబడి కేంద్రానికే చెందుతుంది. కార్పొరేషన్ పన్నులు, కస్టమ్స్ సుంకాలు కంపెనీలపై విధించే పన్నులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పన్నులపై విధించే సర్ చార్జీలు, ఇంకా పలురకాల ఇతర పన్నులు దీనికిందకు వస్తాయి.[9] ఇక రెండోది, ఈరకం పన్నులు కేంద్రమే నిర్ణయించి వసూలు చేస్తుంది కానీ వాటి రాబడి మాత్రం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంచుకుంటాయి. ప్రధానంగా ఆదాయపు పన్ను, ఎక్సైజ్ పన్ను ఈ పద్దు కిందకు వస్తాయి; వ్యవసాయ ఆదాయపు పన్ను మరికొన్ని ఇతర ఏక్సైజ్ సుంకాలు మాత్రం రాష్ట్రాలకే కేటాయించబడ్డాయి. మూడోరకం పన్నులు కేంద్రమే నిర్ణయించి వసూలు చేస్తుంది కానీ వాటి రాబడి మొత్తం రాష్ట్రాలకే చెందుతుంది. వారసత్వ మరియు ఎస్టేట్ సుంకాలు, సరుకులపై ప్రయాణికులపై విధించే టర్మినల్ సుంకాలు మొదలైనవి దీనికిందకు వస్తాయి.

---

7. *చూ. జాన్ పి. మాకింటోష్, 'ఫెడరలిజమ్ ఇన్ నైజీరియా', పొలిటికల్ స్టడీస్, అక్టోబర్ 1962, పే. 227.*
8. *ఆర్.ఎన్.భార్గవ, ది థియరీ అండ్ వర్కింగ్ ఆఫ్ యూనియన్ ఫైనాన్స్ ఇన్ ఇండియా, పే. 79. రాజ్యాంగంలోని పన్నుల విధింపు పథకానికి సంబంధించిన సారాంశం కొంతవరకు భార్గవ నుంచి తీసుకోవడం జరిగింది.*
9. *ఈ పన్నులు ప్రధానంగా యూనియన్ జాబితాలో, ఏడో షెడ్యూల్, ఐటమ్స్ 82-92లో పేర్కొనబడ్డాయి, 12వ భాగం లోని అధికరణాల, ముఖ్యంగా అధికరణాలు 270, 271, 272 ద్వారా సవరించిన విధంగా.*

Poor Students Book - Free Cost Education

ఇక నాలురకం పన్నులు కేంద్రమే నిర్ణయిస్తుంది కానీ వసూళ్లు మాత్రం రాష్ట్రాలు చేస్తాయి. ఉదాహరణకు స్టాంపు డ్యూటీలు, మందుల ఉత్పత్తులపై ఎక్సైజ్ పన్నులు మొదలైనవి.

రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోకి వచ్చే పన్నుల్లో ఎక్కువగా భూమికి సంబంధించినవి వుటాయి. ఉదాహరణకి లాండ్ రెవెన్యూ, వ్యవసాయ ఆదాయం, భూ ఆదాయ వారసత్వ పన్నులు, వ్యవసాయ భూముల విషయంలో ఎస్టేట్ డ్యూటీలు, మద్యం తదితర మత్తుపదార్థాలపై విధించే పన్నులు మొదలైనవి. వీటితో పాటు అమ్మకం పన్ను, వృత్తిపన్ను, వాహనాల పన్ను, రోడ్ల ద్వారా అంతర్గత జలమార్గాల ద్వారా పయనించే ప్రయాణికుల మీదా, విలాసాలమీదా, వినోదాల మీదా విధించే పన్నులు కూడా రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకే వస్తాయి.[10]

రాజ్యాంగం ప్రకారం కేంద్రానికీ, రాష్ట్రాలకూ గ్రాంటులను విడుదల చేసే అధికారం వుంటుంది. సహజంగానే తన వద్ద అందుబాటులో వున్న మొత్తాలను బట్టి కేంద్ర అధికారం భారీస్థాయిలో వుంటుంది. సాధారణ పద్ధతిలో పార్లమెంటు శాసనం చేయలేని ఒక ప్రజా ప్రయోజన కార్యక్రమానికి కూడా కేంద్రం గ్రాంటును అందించవచ్చు. ఈ నిబంధన ప్రకారమే జాతీయాభివృద్ధి పథకాలకు పెద్ద ఎత్తున మూలధన సహాయం అందించడం జరుగుతోంది. కేంద్రం ఏ రాష్ట్రానికైనా బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ఆర్థిక సహాయాలను, అదేవిధంగా అస్సాం, బీహార్, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల విషయంలో జనపనార ఎగుమతి సుంకాల్లో వాటాకు బదులుగా కేంద్రం నిర్దిష్ట లక్ష్యంతో గ్రాంటులను అందిస్తుంది. అస్సాం తదితర రాష్ట్రాలలో ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధికోసం చెల్లింపులు కూడా జరుపుతుంది.

కేంద్రం జాతీయ రెవెన్యూను తనఖాగా చూపించి పార్లమెంటు నిర్ణయించినంత మేరకు ఋణాలు చేయవచ్చు. రాష్ట్రాలు కూడా తమ శాసన సభలు నిర్ధారించిన పరిమితులకు లోబడి ఋణాలు చేయవచ్చు. అయితే ఆ ఋణాలు రాజ్యాంగ పరిమితులకు అనుగుణంగా వుండాలి. రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం భారత భూభాగం పరిధిలోపల మాత్రమే ఋణాలు తీసుకోవలసివుంటుంది. కేంద్రం నుంచి లేదా బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం నుంచి గతంలో తీసుకున్న ఋణాల బకాయిలు ఇంకా మిగిలివున్నప్పుడు కేంద్రం అనుమతితో ఇతర చోట్ల నుంచి ఋణాలు తీసుకోవచ్చు. అలాంటి ఋణాల విషయంలో కేంద్రం సముచితమనుకున్న షరతులను విధిస్తుంది. రాజ్యాంగం అమలులోకి వచ్చినప్పటి నుంచీ దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం వద్ద తీసుకున్న ఋణాలకు ఎప్పుడూ బకాయిపడే వున్నాయి, కేంద్ర సహకారంతో, అనుమతితో అన్ని రాష్ట్రాలూ ఋణాలు తీసుకుంటూనే వున్నాయి.

ఉభయ భాగస్వామ్యం వుండే పన్నుల పద్దుకింద వచ్చే రాబడిని ధర్మబద్ధంగా, ఆరోగ్యకరమైన రీతిలో పంచడంలో, ఆర్థిక సహాయాల సక్రమ వినియోగం విషయంలో

---

*10. చూ. రాజ్యాంగం, ఏడో షెడ్యూల్, రాష్ట్ర జాబితా, ఐటమ్స్ 45-63.*

Poor Students Book - Free Cost Education

ఫైనాన్స్ కమిషన్లు సంరక్షక ప్రాతను పోషిస్తాయి. ఐదుగురు సభ్యులతో కూడిన ఈ అర్ధ న్యాయస్థానాల వంటి సంస్థలను రాష్ట్రపతి నియమిస్తారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన రెండు సంవత్సరాల తరువాత మొదటి ఫైనాన్స్ కమిషన్ ఏర్పాటయింది. ఇకనుంచి ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే తప్ప వీటిని ప్రతి ఐదేళ్లకు ఒకసారి నియమిస్తుంటారు. రాజ్యాంగం ప్రకారం పన్నుల రాబడిని కేంద్రానికీ రాష్ట్రాలకూ పంచడం, ఆర్థిక సహాయాలను నిర్దేశించే సూత్రాలలో, అలాగే రాష్ట్రపతి కోరిన అంశాల్లో సిఫారసులూ సూచనలూ అందించడం ఈ కమిషన్ల విధి. ఫైనాన్స్ కమిషన్లు ఇచ్చిన సిఫారసులనూ వాటి మీద తీసుకున్న చర్యలనూ రాష్ట్రపతి తప్పనిసరిగా పార్లమెంటుకు తెలియజేయాల్సి వుంటుంది.

ఆర్థిక నిబంధనలనూ, వాటి స్వరూపాన్నీ మార్చాలని సిఫారసు చేయకపోయినా ఫైనాన్స్ కమిషన్ అధికార పరిధి ఎంతో విస్తృతమైనది. ఎందుకంటే – రాజ్యాంగం వివిధ రాబడులకోసం ఏవిధంగా పన్నులు విధించాలి, ఏవిధంగా వసూలు చేయాలి అని సూచించిందే తప్ప ఆ రాబడులను ఏవిధంగా పంచుకోవాలో సూచించలేదని మనకు తెలుసు. ఉదాహరణకి ఆదాయపు పన్నును కేంద్రమే విధించి వసూలు చేస్తుంది. అయితే అందులో రాష్ట్రాలకు చెల్లించేందుకు కొంత శాతాన్ని నిర్ణయించాల్సి వుంటుంది.[11] మరో ఉదాహరణ: కేంద్రం వారసత్వ సంపదపై సుంకాలను, టర్మినల్ తదితర పన్నులను విధిస్తుంది. ఈ రాబడి అంతా రాష్ట్రాల వద్దే వుంటుంది. దీనిని ఏవిధంగా పంపిణీ చేయాలనేది పార్లమెంటు శాసనం ద్వారా నిర్ణయిస్తారు. ఈ రెండు కేసుల్లోనూ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులు చేయవచ్చు. మొదటి కేసులో మొత్తం ఆదాయపు పన్ను ఆదాయంలో ఎంత మొత్తాన్ని రాష్ట్రాలకు కేటాయించాలో సూచిస్తుంది. రెండో కేసులో ఆ 'రెవెన్యూ కేకు'ను ఎలా కోయాలి ఏ రాష్ట్రాలు పెద్ద ముక్కల్ని తీసుకోవాలి అనేది నిర్ణయిస్తుంది. ఫైనాన్స్ కమిషన్ నివేదికలను అన్ని పార్టీలూ ప్రశ్నించకుండా ఆమోదించడం అనేది ఒక సంప్రదాయంగా మారింది కాబట్టి రెవెన్యూ పంపిణీలో సర్దుబాట్లు చేసే కమిషన్ అధికారం ఎంతో గొప్పది, ఆమేరకు మిగతా సమాఖ్య వ్యవస్థపై పడే దాని ప్రభావం కూడా అపారమైనది.

## 1. భారత సమాఖ్య ఆర్థిక వ్యవస్థ నేపథ్యం

కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకోసం ఒక బ్యాంకర్‌గా, వసూళ్లు చేసే ప్రతినిధిగా మార్చే నిబంధనలను రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఎందుకు రూపొందించారు? అనేక దేశాల్లో ఐక్యతా స్ఫూర్తిని దెబ్బతీసిన ఈ పద్ధతి ఇక్కడ ఎలా పనిచేస్తుంది? మొదట్లో ఏకకేంద్రిక ప్రభుత్వంతో, ఆ తరువాత కఠినమైన సమాఖ్య వలసవాద ప్రభుత్వంతో వున్న సుదీర్ఘ అనుభవం ప్రభావం సభ్యులపై కచ్చితంగా చాలా

*11. రాజ్యాంగం; అధికరణం 270. నిర్ణయించడం అంటే ఫైనాన్స్ కమిషన్ సిఫారసులను ఒప్పందం, ఆమోదం ద్వారా రాష్ట్రపతి పరిశీలన చేసిన తరువాత నిర్ణయించడం అని అర్థమని నిర్వచించారు.*

Poor Students Book - Free Cost Education

వుంది. అందుకే రాజ్యాంగంలోని ఆర్థిక నిబంధనలు చాలావరకు అంతకు ముందరి 1935 చట్టాన్ని పోలివుండటం కనిపిస్తుంది. బహుశా రాజ్యాంగ రచనా కాలంలో అమలులో వున్న కఠిన సమాఖ్య వ్యవస్థ ప్రభావం కూడా వారిపై అంతే సమానంగా వుండి వుంటుంది. ఆర్థిక నిబంధనలను, అదేవిధంగా సమాఖ్య వ్యవస్థకు సంబంధించిన ఇతర అంశాలను నిర్ణయిస్తున్నప్పుడు ప్రావిన్సులు తమకు స్వయంప్రతిపత్తి స్థాయి కావాలని బేరమాడలేకపోయాయి. ఏ ప్రావిన్సు ప్రతినిధివర్గమూ రాజ్యాంగ నిర్ణయ సభను బహిష్కరించలేదు. అందుకే రాజీకి వీలైంది.

అయితే కేంద్రీకరణ వైపు నడిపిన, వారసత్వం ద్వారా సంక్రమించిన ఈ రాజ్యాంగ విధానాలను రెండు కొత్త అంశాలు మరింత బలోపేతంచేశాయి. ఒకటి, రాజ్యాంగ రచనాకాలంలో దేశంలో నెలకొని వున్న నిలకడలేని ఆర్థిక పరిస్థితి. రెండు, రెవెన్యూను ఏవిధంగా పంపిణీ చేయాలో ప్రావిన్సుల 'అవసరాలే' నిర్దేశించాలి అనే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల నమ్మకం. అధిక నిధులు కావాలనే ప్రావిన్సుల అవసరాలను కొన్ని మినహాయింపులతో సామాజిక విప్లవం కోణంలోంచి వ్యక్తీకరిస్తారు. ఉదాహరణకు పశ్చిమ బెంగాల్ ప్రధానమంత్రి పి.సి.ఘోష్ సమర్పించిన ఒక విజ్ఞాపన పత్రంలో కేంద్ర పన్నుల పద్దులోంచి తమ ప్రావిన్సు ఎక్కువ వాటాను కోరడం గురించి ప్రస్తావిస్తూ 'నిరంతరం పెరుగుతున్న సామాజిక సేవలకూ, జాతి నిర్మాణ కార్యక్రమాలకూ' అదనపు నిధులు కావాల్సిన అవసరం వుందని రాశారు.[12] రాజ్యాంగంలోని ఆర్థిక నిబంధనలపై పరిశోధనలు జరిపిన నిపుణుల కమిటీ అన్ని ప్రావిన్సులూ ఇలాగే అభిప్రాయపడుతున్నాయని చెప్పింది.[13] 'సంక్షేమ సేవలకు, సాధారణ అభివృద్ధికి సంబంధించిన ప్రావిన్సుల అవసరాలకు అంతనేది వుండద'ని కూడా కమిటీ పేర్కొంది. మానవ సంక్షేమం, దేశ ఉత్పత్తి సామర్థ్యం అభివృద్ధిచెందడం ఈ సేవలమీదనే ఆధారపడి వున్నప్పుడు వాటిని సరైన ప్రణాళిక ప్రకారం నిర్వహించాల్సి వుంటుందనీ అందుకు ప్రావిన్సులు తగినన్ని ఆర్థిక వనరులను కలిగి వుండాలనీ నివేదిక స్పష్టం చేసింది.[14]

కానీ, ప్రావిన్సులు ఈ నిధులను ఎక్కడినుంచి సమకూర్చుకుంటాయి? కేంద్రమైనా సమకూర్చాలి లేదంటే ప్రావిన్సులైనా తమంతట తాము సమకూర్చుకోవాలి. అయితే, ఇక్కడ మరో రెండు ప్రశ్నలు ఉత్పన్నమవుతాయి. 1. పరిమితిలేకుండా ఋణాలను సేకరించే అధికారం కేంద్రానికి ఉన్నప్పటికీ కేంద్రం ఋణాలను ఎక్కడినుంచి తీసుకురాగలుగుతుంది? 2. ఒకవేళ ఆ బాధ్యతను ప్రావిన్సులకే వదిలివేస్తే నిరుపేద వ్యవసాయిక జనాభా నుంచి పన్నుల రూపంలో ఆదాయాన్ని పొందే ప్రావిన్సుల పరిస్థితి ఏంగావాలి? అట్లాంటి ప్రావిన్సులు ఎన్నటికీ తమ విధులను, బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేవు.

---

*12. సభకు సమర్పించిన ఒక విజ్ఞాపనపత్రంలో, తేదీ 30 సెప్టెంబర్ 1947; మున్షీ పత్రాలు.*

*13. నిపుణుల కమిటీ నివేదిక, పేరా 23; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే. 218.*

*14. పై నివేదికలోనే, పేరా 28, పే. 129*

Poor Students Book - Free Cost Education

ఈ ప్రశ్నలకు రాజ్యాంగ నిర్ణయ సభ వద్ద తగిన సమాధానాలున్నాయి. అవి: కొన్ని ప్రాథమిక పన్నులనూ వాటిపై వచ్చే రాబడినీ ప్రొవిన్షియల్ ప్రభుత్వాల శాసనాధికార పరిధికి వదిలివేయాలి. అత్యంత లాభదాయకమైన పన్నుల పద్దులను మాత్రం కేంద్రం తన దగ్గరే పెట్టుకుని వచ్చిన ఆదాయాన్ని ప్రావిన్సులకు అవసరాల ప్రాతిపదికన పంపిణీ చేయాలి. కేంద్రానికి తన సొంత రెవెన్యూ వుండాలి. ఆ రాబడిలోంచి కొంత మొత్తాన్ని అవసరం ప్రాతిపదికగానే ప్రావిన్సు ప్రభుత్వాలకు పంపిణీ చేయాలి లేదా గ్రాంటుల రూపంలో అందించాలి. 'సమాఖ్య అంటే అర్థం సంపన్న ప్రావిన్సుల నుంచి బీద ప్రావిన్సులకు సంపదను బదిలీ చేయడమే' అంటారు పండిత్ కుంజ్రూ.[15] బీహార్ ప్రధానమంత్రి శ్రీ కృష్ణ సిన్హా 'బీద ప్రావిన్సులకు భారీ స్థాయిలో సహాయం అందిస్తూ వాటిని సంపన్న ప్రావిన్సుల స్థాయికి తీసుకురావడం కేంద్రం విధి' అని రాజ్యాంగ నిర్ణయ సభకు తెలియజేశారు.[16] నిపుణుల కమిటీ సభ్యులు 'ప్రత్యేక ప్రయోజనం కోసం ఉద్దేశించిన గ్రాంటులను విడుదల చేసేటప్పుడు కేంద్రం వివిధ ప్రావిన్సుల ప్రత్యేక పరిస్థితులను తప్పకుండా దృష్టిలో పెట్టుకోవాలి' అని సూచించారు.[17]

ఈ అభిప్రాయాల ఫలితంగా కేంద్రం అధికారస్థాయి పెరిగింది. సంస్థానాలను వదిలేస్తే తొమ్మిది ప్రావిన్సులలో కనీసం ఏడు ప్రావిన్సులు అవసరం ప్రాతిపదికన రెవెన్యూను పంచుకునేందుకు సానుకూలతను వ్యక్తం చేశాయి. ఈ పనిని సమన్వయపరిచేందుకు, సంపన్న ప్రావిన్సుల నుంచి రెవెన్యూను వసూలుచేసి బీద ప్రావిన్సులకు పంపిణీ చేసేందుకు ఒక సంస్థ ఉండాలని భావించారు. ఒక్కో ప్రావిన్సుతో సంప్రదింపులు జరిపి రెవెన్యూను సమర్థవంతంగా పంపిణీ చేయడం సాధ్యం కాదు. సంపన్న ప్రావిన్సులకూ బీద ప్రావిన్సులకూ మధ్య ఒక మూడో పక్షం అంటే కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా వుండాలి, కేంద్రం స్వలాభరహితంగా ఆ పనిని చేసేలా ఫైనాన్స్ కమిషన్లు పర్యవేక్షిస్తాయి.

ఈ సమస్యలో ప్రధానంగా మూడు అత్యంత సంపన్న ప్రావిన్సులు బొంబాయి, పశ్చిమ బెంగాల్, మద్రాస్‌లపైనే దృష్టి కేంద్రీకృతమయింది. వాటి అంగీకారం మీదనే రెవెన్యూ పంపిణీకి సంబంధించిన సహకార విధానం సమర్థత ఎక్కువగా ఆధారపడి వుంటుంది. ఊహించినట్టుగానే ఆ మూడు ప్రభుత్వాలూ సంప్రదింపుల్లో పాల్గొంటూ తమ ప్రావిన్సులో వసూలయ్యే రెవెన్యూలో అత్యధిక భాగం తమకే చెందాలని అన్నాయి. ఎందుకంటే విభజనయోగ్యమైన రెవెన్యూలో వ్యక్తిగత ఆదాయ పన్ను ద్వారా లభించే రాబడే అత్యధికంగా వుంటుంది. ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను ద్వారా లభించే

15. *సిఎడి IX, 6, 217.*
16. *సభకు సమర్పించిన ఒక విజ్ఞాపనపత్రంలో, తేది 31 అక్టోబర్ 1947; మున్షీ పత్రాలు. నిపుణుల కమిటీ నివేదిక ప్రకారం రెవెన్యూ రాబడుల ప్రాతిపదికన బీహార్ నాలుగో సంపన్న ప్రావిన్సు; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే. 149.*
17. *నిపుణుల కమిటీ నివేదిక, పేరా 48; రిపోర్ట్స్; థర్డ్ సిరీస్, పే. 133.*

Poor Students Book - Free Cost Education

రాబడి ఎక్కువగా తమ ప్రావిన్సు నుంచే వస్తుంది కాబట్టి అందులో మూడింట ఒక వంతు మొత్తం తమకే చెందాలని బొంబాయి ప్రభుత్వం నిపుణుల కమిటీకి చెప్పింది.[18] పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆదాయపు పన్ను రాబడిని 'వసులు' లేదా 'ఉత్పత్తి'ని ప్రాతిపదికగా చేసుకుని పంపిణీ చేయాలని కోరింది.[19] మద్రాస్ ప్రభుత్వం మాత్రం ఇట్లాంటి డిమాండ్లేమీ చేయలేదు. పైప్రతిపాదనల ప్రకారం 45.8 శాతం ఆదాయపు పన్ను రాబడిని ఇచ్చే బొంబాయికి 33 శాతం మొత్తం లభించాల్సి వుంటుంది. అదేపద్ధతిలో పశ్చిమ బెంగాల్‌కు ఆదాయపు పన్నులో 28.6 శాతం మొత్తం లభించాలి. మొత్తం దేశ జనాభాలో కేవలం 17 శాతం జనాభానే కలిగి వున్న ఈ రెండు ప్రావిన్సులకే ఈ ప్రకారం పంపిణీయోగ్యమైన ఆదాయంలో 62 శాతం మొత్తం లభిస్తుందన్నమాట.[20] అదృష్టవశాత్తూ బొంబాయి గానీ, పశ్చిమ బెంగాల్ గానీ ఇందుకోసం పట్టుబట్టలేదు. నైతికంగా అది సబబుకూడా కాదు ఎందుకంటే దేశంలోని బడా వ్యాపార సంస్థల కేంద్ర కార్యాలయాలన్నీ యాదృచ్ఛికంగా బొంబాయి, కలకత్తాల్లో నెలకొని వుండటం వల్లనే వాటికి పన్నుల ద్వారా అధిక ఆదాయం లభిస్తోంది. చివరకు ఫైనాన్స్ కమిటీ సర్దుబాట్లకు లోబడేవిధంగా ఆదాయ పంపిణీ బాధ్యతను పార్లమెంటుకు వదిలివేసేందుకు అవి అంగీకరించాయి. ఈ సహకార స్ఫూర్తి కూడా నైజీరియా అనుభవానికి పూర్తిగా భిన్నమైనది. ఆ దేశంలో సంపన్న పశ్చిమ ప్రావిన్సు నిరుపేద ఉత్తర, తూర్పు ప్రావిన్సులకు సహాయపడేందుకు ఇష్టపడలేదు.

ఇతర ప్రావిన్సుల ప్రభుత్వాలు కేంద్రం నుంచి ఎక్కువ వాటాను కోరుతూ బొంబాయి, బెంగాల్, మద్రాస్‌లతో గొంతుకలిపాయి కానీ అవి కేవలం తమకోసం కాకుండా ఒక బృందంగా ప్రావిన్సులన్నింటికోసం ఆవిధంగా డిమాండ్ చేశాయి. అయితే రెవెన్యూ పంపిణీ అనేది 'అవసరం' ప్రాతిపదికగా జరగడం, ఆ పంపిణీ వివరాలు ఆ తదనంతర సంప్రదింపులకు అంటే ఫైనాన్స్ కమిటీ నిర్ణయానికి లోబడి వుండటం పట్ల అవి సంతృప్తి చెందాయి. నిధుల పంపిణీలో కేంద్ర ప్రభుత్వ పాత్ర విషయమై ప్రావిన్సులకు పూర్తి సంతృప్తి లేకపోయినా వాటికి మరో ప్రత్యామ్నాయం కనిపించలేదు. సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బెరార్ ఒక్కటే కేంద్ర ప్రభుత్వ పాత్ర మరింతగా వుండాలని కోరింది. విస్తృత ప్రావిన్షియల్ పన్నులవిషయంలో వ్యవసాయ భూములపై ఎస్టేట్ మరియు వారసత్వ పన్నులు ఏకరూపత కోసం వాటిని కేంద్రమే వసూలు చేసి ప్రావిన్సులకు పంపిణీ చేయాలని సూచించింది.[21] ఆర్థిక మంత్రి జాన్ మత్తయ్ కూడా పన్నులు విధించే అధికారం ఎక్కువగా

*18. చూ. ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక; రిపోర్ట్స్, పే. 151.*

*19. ముసాయిదా రాజ్యాంగంపై పశ్చిమ బెంగాల్ శాసన సభలో జరిగిన చర్చ మరియు తీర్మానం నుండి, 1948 సెప్టెంబర్‌లో జరిగింది; ఐఎన్ఎ.*

*20. బెంగాల్, బొంబాయిలకు సంబంధించిన ఈ గణాంకాలు ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ (1952)కు ఆర్.కె.రావు రాసిన వివరణ నుంచి తీసుకోవడం జరిగింది, పే. 112.*

*21. మొత్తం సెంట్రల్ ప్రావిన్స్ అండ్ బెరార్ శాసన సభ కమిటీ నివేదిక, దిగువ సభ స్పీకర్ జి.ఎస్.గుప్తా ద్వారా 18 అక్టోబర్ 1948న రాజ్యాంగ నిర్ణయ సభకు పంపించబడింది; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

కేంద్రానికే వుండాలని భావించారు. పన్నుల పద్దులను ప్రావిన్సులపరంగా కఠినంగా నిర్వచించడం అనవసరమనేది ఆయన ఉద్దేశం.[22] అయితే కేంద్ర ప్రభుత్వంలోని నేతల అభిప్రాయం మాత్రం ఎన్.జి.అయ్యంగార్ జాన్ మత్తయ్‌కి చెప్పిన విధంగా వుండి వుంటుంది. ఆయన – భారతదేశానికి ఎంత బలమైన కేంద్ర ప్రభుత్వం వున్నప్పటికీ ప్రావిన్సులు మాత్రం డబ్బుకోసం పూర్తిగా కేంద్రం మీదనే ఆధారపడి వుండాలని ఆశించకూడదు' అన్నారు.[23]

ఆర్థికపరమైన నిబంధనలపట్ల రాజ్యాంగ నిర్ణయ సభలో వున్న వైఖరి– కేంద్రంపై ప్రావిన్సులకు వుండాల్సిన భరోసా, రెవెన్యూ పంపిణీ జరిగేటప్పుడు అది తగ్గిపోవడం, ప్రావిన్సుల మధ్య పరస్పర అనుమానాలు, 'అవసరం' అనే సూత్రంపై వున్న నమ్మకం వంటి అంశాలను రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ అనుకోకుండానే సమీక్షించారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులను ప్రత్యేకించి తనకు ఎదురుగా కూర్చుని వున్న జాన్ మత్తయ్‌ని ఉద్దేశించి మాట్లాడుతూ 'ప్రావిన్సులకు తమ ఆదాయ వనరులను చాలావరకు తగ్గించారన్న భావన వుంది. ఆదాయ పన్ను పంపిణీ వారికి సంతృప్తికరంగా లేదు. ఆర్థిక మంత్రి ఈ అంశంపై దృష్టిని కేంద్రీకరించాలని నేను కోరుతున్నాను. ఉన్న వాళ్లకి మరింత సమకూర్చడం, లేనివాళ్ల దగ్గరినుంచి ఆ కాస్త మొత్తాన్నీ స్వాధీనంచేసుకోవడమే భారత ప్రభుత్వ విధానం అని ఎవరూ ఆరోపించకూడదు' అన్నారు రాజేంద్ర ప్రసాద్.[24]

1952, 1957 నాటి ఫైనాన్స్ కమిషన్లు అందుకే 'విభజన యోగ్యమైన రెవెన్యూలలో ప్రావిన్సుల వాటాను పెంచడం, 'అవసరం' ప్రాతిపదికగా ప్రావిన్సులకు రెవెన్యూను పంపిణీ చేయడం తమ విధానంగా అనుసరించాయి. మొదటి ఫైనాన్స్ కమిషన్ నివేదిక 'రెవెన్యూ పంపిణీ పథకం లక్ష్యం రాష్ట్రాల మధ్య అసమానతలను తగ్గించేందుకు ప్రయత్నించడం' అని పేర్కొంది.[25] రెండో ఫైనాన్స్ కమిషన్ నివేదిక 'విభజనయోగ్యమైన రెవెన్యూలో 10 శాతం మొత్తం వసూళ్ల ప్రాతిపదికతతోనూ, మిగతా 90 శాతం మొత్తం జనాభా ప్రాతిపదికతతోనూ పంపిణీ చేయడం తన లక్ష్యంగా పేర్కొంది.[26]

బ్రిటిష్ హయాం నుంచి భారతదేశానికి వారసత్వంగా సంక్రమించిన రాజ్యాంగ విధానానికి కొత్త అర్థాన్నిచ్చిన రెండో అంశం దేశంలోని అస్థిర ఆర్థిక పరిస్థితి. ఉదాహరణకు ముసాయిదా కమిటీ సభ్యులు 'ప్రావిన్సులకు పస్తుతం కేటాయిస్తున్న

*22. 1947 సెప్టెంబర్ 4న కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయంలో జరిగిన ఒక చర్చపై నోట్స్ చూడండి; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 12–ఎ/47. ఆ చర్చలో జాన్ మత్తయ్, రాజేంద్ర ప్రసాద్, ఎన్.జి.అయ్యంగార్, ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికార్లు పాల్గొన్నారు.*

*23. పై నోట్స్ లోనే.*

*24. సిఎడి X, 9, 340.*

*25. ఫైనాన్స్ కమిషన్ నివేదిక (1952), పే. 7.*

*26. ఫైనాన్స్ కమిషన్ నివేదిక (1957), పే. 40.*

Poor Students Book - Free Cost Education

దానికంటే మరింత ఎక్కువగా, ఉదారంగా రెవెన్యూను కేటాయించాలని నిపుణుల కమిటీ చేసిన సిఫారసు తిరస్కరించడానికి కారణం రాజ్యాంగ రచనా కాలంలో దేశంలో నెలకొని వున్న 'అస్థిర పరిస్థితులే'నని పేర్కొన్నారు.[27] 1935 చట్టంలో పొందుపరచిన పంపిణీ విధానాన్నే కనీసం మరో ఐదేళ్ల పాటు అంటే బహుశ ఫైనాన్స్ కమిషన్ సమీక్షించేంతవరకు కొనసాగించాలని ముసాయిదా కమిటీ సూచించింది. కేంద్ర అతిక్రమణకు వ్యతిరేకంగా ప్రావిన్సుల ప్రయోజనాలకు మద్దతుగా నిలిచిన పండిత్ కుంజ్రూ ముసాయిదా కమిటీ చేసిన ఈ సూచనను సమర్థించారు. ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను రాబడిలో 60 శాతం వాటాను ప్రావిన్సులకు అందించేందుకు ఉద్దేశించిన ఒక సవరణను ఆయన వ్యతిరేకించారు. రెవెన్యూను చట్టబద్ధంగా విభజించే విధానం కేంద్ర ఆర్థిక దుస్థితి రీత్యా తగదని ఆయన అభిప్రాయం.[28] అత్యవసర పరిస్థితి సమయంలో ఆర్థిక నిబంధనలను రద్దు చేసే లేదా సవరించే అధికారాన్ని రాజ్యాంగం రాష్ట్రపతికి ఇవ్వాలని స్వయంగా నిపుణుల కమిటీ సూచించింది.

కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ కూడా ప్రావిన్సులకు ఈ రెవెన్యూ పంపిణీని వ్యతిరేకించింది. అదనపు లాభాల పన్నును తొలగించడం, దేశీయ ఉప్పు పన్నును రద్దు చేయడం మూలంగా సమీప భవిష్యత్తులో కస్టమ్స్ సుంకాల నుంచి, ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను నుంచి కేంద్రానికి వచ్చే రాబడి తగ్గుతుందని భావించారు. అంతేకాకుండా పెద్ద ఎత్తున ఆహార ధాన్యాల దిగుమతి, రక్షణ వ్యయం, కాందిశీకుల పునరావాసం, పౌర పరిపాలన మొదలైనవాటివల్ల కేంద్ర ఉత్పాదక వ్యయం పెరుగుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనావేసింది.[29]

సమాఖ్య విధాన కోణంలో చేసిన వాదనలు కాకపోయినప్పటికీ వివిధ వాణిజ్య సంస్థలు బలమైన కేంద్ర ప్రభుత్వం అవసరమనీ, పన్నుల వ్యవహారాల్లో కేంద్ర భాగస్వామ్యం పెరగాలనీ సభకు చెప్పాయి. బహుళ ప్రాదేశిక పన్నుల వల్ల వాణిజ్యానికి ముప్పు కలుగుతుంది. క్రమబద్ధ నిబంధనలతో, ఒకేచోటు నుంచి విధించే పన్నుల విధానంలో వ్యాపార నిర్వహణ సులువుగా వుంటుంది. సుస్థిర రాజకీయ పరిస్థితిలో మాత్రమే వాణిజ్య, పారిశ్రామిక ప్రగతి సాధ్యమవుతుంది. ఉదాహరణకు పూనాలోని మగోరా కెమికల్ కంపెనీ లిమిటెడ్ 'ఎక్సైజ్ పన్నులు కేంద్రం పరిధిలోనే వుండాలనీ, ప్రొవిన్షియల్ ఎక్సైజు పన్నుల

---

*27. ఏ ఫైనాన్స్ కమిషన్ నివేదిక సిఫారసులు నచ్చలేదో ముసాయిదా కమిటీ పేర్కొనకపోయినప్పటికీ, కేంద్రం కార్పొరేషన్ మరియు ఆదాయపు పన్నులను ప్రావిన్సులతో పంచుకోవాలని (దాని ప్రకారం ఈ రెవెన్యూలో దాదాపు 60 శాతం మొత్తం ప్రావిన్సులకు దక్కుతుంది) చేసిన సిఫారసులు 7, 13 కమిటీకి నచ్చలేదని మనం అవలీలగా అర్థం చేసుకోవచ్చు. నిపుణుల కమిటీ నివేదిక, పేరా 100; రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే.144-5.*

*28. సిఏడి IX, 6, 215.*

*29. 1949 జులై 21న ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులతో జరిగిన ముసాయిదా కమిటీ సమావేశం సందర్భంగా ఎజెండాతోపాటు పంచిన ఆర్థిక మంత్రిత్వ శాఖ మెమొరాండమ్; మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

విధానం వల్ల టింక్చర్‌లను ఒక ప్రావిన్సు నుంచి మరో ప్రావిన్సుకు రవాణా చేయడం చాలా కష్టంగా వుందనీ' వివరిస్తూ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఒక లేఖను పంపిణీ చేసింది.[30] ఆ లేఖ కొంత పనిచేసినట్టే వుంది. ముసాయిదా రాజ్యాంగం అల్కహాల్ వున్న మందుల ఉత్పత్తులను కేంద్ర ఎక్సైజ్ పన్నుల పరిధిలో చేర్చింది. కాకపోతే ఆ పన్నుల వసూళ్లు రాష్ట్రాలే చేస్తాయి. 1935 చట్టం కింద మాత్రం ఈ ఎక్సైజ్ పన్నుల విధింపూ, వసూళ్లూ రెండూ ప్రావిన్సుల పరిధిలోనే వుండేవి.[31]

దేశ ఆర్థిక పరిపుష్టికి కేంద్రం చురుకైన పాత్ర పోషించాలని సిఫారసు చేస్తూ రాజ్యాంగ నిర్ణయ సభకు, ప్రభుత్వానికి వచ్చిన అనేక విజ్ఞప్తుల్లో ఆల్ ఇండియా మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్, బొంబాయి వారి విజ్ఞప్తి కూడా వుంది. దేశంలో ఆహారపదార్థాల, వస్త్రాల కొరతను నివారించేందుకు పటిష్టమైన చట్టాలు చేయగల బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలంటూ వారు తీర్మానం చేసి అప్పుడు ఆహార మంత్రిగా వున్న బాబూ రాజేంద్ర ప్రసాద్‌కు విజ్ఞాపనపత్రాన్ని సమర్పించారు.[32] ఈ భావోద్వేగాలు 1787లో ఫిలడెల్ఫియాలోని పదమూడు కాలనీలలో అత్యధిక కాలనీలు వ్యక్తం చేసిన భావాలను గుర్తుకు తెస్తున్నాయి. ప్రాదేశికతత్వమనేది ఏ కాలంలోనైనా వాణిజ్యానికి హాని చేస్తుందనిపిస్తుంది. మగోరా కెమికల్ కంపెనీ లేఖ కాంగ్రెస్ నాయకత్వం మీద లేదా రాజ్యాంగ నిర్ణయ సభ మీద చూపించిన ప్రభావం సుస్పష్టం. కానీ వేరే వాటి విషయంలో ఆ ప్రభావాన్ని అంచనా వేయడం దాదాపు అసాధ్యం. సహకార సమాఖ్య విధానాన్ని కొలిచేందుకు అవి మరో తూకం రాయిలా ఉపయోగపడ్డాయి.

## 2. ఆర్థిక నిబంధనల రూపకల్పన

రాజ్యాంగంలోని ఆర్థిక నిబంధనలు మొదటినుంచీ ఎక్కువగా 1935 చట్టం మీద ఆధారపడ్డాయి. మొదటి యూనియన్ పవర్స్ కమిటీ నివేదికలోని సరళ సమాఖ్య విధానం ద్వారా ఈ అంశం ముందస్తు సూచనగా వ్యక్తమయింది. యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదికలో అయితే పన్ను పద్దుల విభజనతో సహా 1935 చట్టంలోని శాసనాధికార జాబితాలను దాదాపు యథాతథంగా పొందుపరచడం జరిగింది. కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదిక సాధారణ సిఫారసుల్లో 1935 చట్టంలోని సెక్షన్లను పూర్వోదాహరణలుగా పేర్కొన్నారు. ఆ నివేదికలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌ను పూర్వఉదాహరణగా చూపారు. అనేక ముఖ్యమైన మార్పులు చేర్పులు జరిగినప్పటికీ

*30. 1947 జులై 26 నాటి ఒక లేఖలో, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు.*

*31. 1935 చట్టం, ఏడో షెడ్యూల్, సమాఖ్య జాబితా, ఐటమ్ 45. ముసాయిదా రాజ్యాంగం, ఏడో షెడ్యూల్, యూనియన్ జాబితా, ఐటమ్ 86. ఈ అంశం కింద వున్న ఒక పాదసూచిక 'మందుల పరిశ్రమ అభివృద్ధి నిమిత్తం' ఒకేరకమైన ఎక్సైజ్ డ్యూటీ రేట్లు అవసరమని వివరిస్తుంది. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, పే.195.*

*32. 1947 జులై 20 నాటి లేఖలు, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

బి.ఎన్.రావు ముసాయిదా రాజ్యాంగంలోనూ, ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగంలోనూ చాలా క్లాజులు, అధికరణాలు 1935 చట్టంలోని నిబంధనల ప్రతిబింబాలే.

ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు ముసాయిదా కమిటీ సభ్యుల వద్ద నిపుణుల కమిటీ సమర్పించిన సిఫారసులూ, దాదాపు అన్ని ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు సమర్పించిన సవివరమైన విజ్ఞాపన పత్రాలూ పరిశీలనలో వున్నాయి. 1935 చట్టంలోని రెవెన్యూ పంపిణీ విధానంపై అభిప్రాయాలు తెలుపాల్సిందిగా ముసాయిదా కమిటీ 1947 ఆగస్ట్ 30న కోరడం వల్లనే ప్రావిన్సులు ఆ పత్రాలను సమర్పించాయి. ఆర్థిక నిబంధనలను రూపొందించేటప్పుడు సలహాలిచ్చేందుకు ఒక నిపుణుల కమిటీ వుండాలని రాజేంద్ర ప్రసాద్, ఎన్.జి.అయ్యంగార్, జాన్ మత్తయ్ నిర్ణయించారు. పన్నులువేసే అధికారాలను విభజించడం గురించిన సాధారణ సూత్రాలను చర్చించేందుకు ఆర్థిక మంత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ఆ నిర్ణయం తీసుకున్నారు. సదరు ప్రత్యేక కమిటీలో ప్రొవిన్షియల్ ఆలోచనలకు ప్రాతినిధ్యం వహించే సభ్యులను చేర్చాలనేది ఆ ముగ్గురి ఉద్దేశం. రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయం ప్రతిపాదిత నిపుణుల కమిటీ కోసం కొంతమంది పేర్ల జాబితాను రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించింది. అందులో కె.సి.పంత్, బి.జి.ఖేర్, ఆర్.ఎస్.శుక్లా, ఎన్.ఆర్.సర్కార్, పట్టాభి సీతారామయ్య, బిశ్వనాథ్ దాస్ వున్నారు.[33] ఒక్క ఎన్.ఆర్.సర్కార్ తప్ప మిగతావాళ్లంతా తమ తమ ప్రావిన్సుల రాజకీయాలలో ఆరితేరినవారు. కె.సి.పంత్, బి.జి.ఖేర్, ఆర్.ఎస్.శుక్లాలయితే ప్రధానమంత్రులు. అయితే కాంగ్రెస్ నాయకత్వం 'ఈ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా వుంచాలని' లేదా ఈ కమిటీని ప్రొవిన్షియల్ నాయకులకు దూరంగా వుంచాలని భావించినట్టు కనిపిస్తుంది. రాజేంద్ర ప్రసాద్ నూతన నిపుణుల కమిటీకి సభ్యులను నియమించినప్పుడు అందులో వి.ఎస్.సుందరమ్, ఎం.వి.రంగాచారి (ఇరువురూ పౌర అధికార్లు), ఎన్.ఆర్.సర్కార్ వున్నారు. సర్కార్ 1942లో వైస్రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో కామర్స్ సభ్యులుగా పనిచేశారు, ఆయన 1949లో బెంగాల్‌కు కాబోయే ఆర్థిక మంత్రి, తాత్కాలిక ప్రధానమంత్రి కూడా. వాణిజ్యవేత్తగా ఆయనకు గొప్ప పేరుంది. ఈ నిపుణుల కమిటీ తన నివేదికను 1947 డిసెంబర్‌లో రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించింది.

ముసాయిదా కమిటీ ముసాయిదా రాజ్యాంగంలో ప్రతిపాదిత మార్పులపై నిర్ణయం తీసుకునేందుకు యూనియన్ పవర్స్ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలతో కలిసి 1948లో ఒక సంయుక్త సమావేశం నిర్వహించింది. ప్రొవిన్షియల్ ఆర్థిక మంత్రులు కూడా రెవెన్యూ పంపిణీ గురించి చర్చించేందుకు 1948, 1949 సంవత్సరాలలో న్యూఢిల్లీలో పలుమార్లు సమావేశమయ్యారు. రాజ్యాంగ నిర్ణయ

---

*33. 1947 సెప్టెంబర్ 20 నాటి సమావేశ మినిట్స్, మరియు దానికి జతపరచిన సమాచారం, దస్తావేజులు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 12-ఎ/47. ఈ పుస్తకంలోనే ఇంతకు ముందరి ఫుట్‌నోట్ 22 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

సభ సభ్యులు చాలామంది ముసాయిదా రాజ్యాంగానికి సవరణలు ప్రతిపాదించారు. కేంద్ర, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలలోని మంత్రిత్వ శాఖలు కూడా ఈ అంశాలన్నింటిపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ అనేక విజ్ఞాపన పత్రాలు సమర్పించాయి. 1949 జులైలో వివాదాస్పద అంశాలను పూర్తిగా పరిష్కరించే ఉద్దేశంతో ముసాయిదా కమిటీ ప్రొవిన్షియల్ ఆర్థిక మంత్రులతో, ప్రధానమంత్రులతో సమావేశమయింది. ఆ తర్వాత ఆగస్ట్ మొదటి వారంలో రాజ్యాంగ నిర్ణయ సభ ఆర్థిక నిబంధనలపై పూర్తిస్థాయి చర్చను ప్రారంభించింది. అప్పటికే రాజ్యాంగ నిర్ణయ సభ లోపలా బయటా చాలావరకు సంబంధిత వ్యక్తులు దాదాపు అన్ని ప్రధానాంశాలపై తమ వాదనలను, అభిప్రాయాలను అనేక లేఖల ద్వారా, ఉపన్యాసాల ద్వారా వ్యక్తం చేశారు. అత్యంత వివాదాస్పదమైన అంశాల మీద వారాలతరబడి రాజీ యత్నాలు జరిగినా ఒక నిర్ణయానికి మాత్రం రాలేకపోయారు. దాంతో అక్టోబర్ మధ్య వరకూ తుది ఆర్థిక నిబంధనలను రూపొందించలేదు.

పరిష్కరించడానికి అత్యంత కష్టమైన సమస్య, రాజ్యాంగ నిర్ణయ సభలో దాదాపు 'సంకుల సమరాన్ని' సృష్టించిన సమస్య, కేంద్రానికీ ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకీ మధ్య వున్న ప్రాథమిక విభేదాలను బట్టబయలు చేసిన సమస్య ...అమ్మకం పన్ను సమస్య. 1935 చట్టం కింద తమకు సంక్రమించిన అమ్మకంపన్ను విధించే హక్కును ఏమాత్రం మార్చకూడదని ప్రావిన్సులు పట్టుబట్టాయి. కానీ, దేశంలో వాణిజ్య కార్యకలాపాలు సజావుగా, సులువుగా సాగేందుకు వీలుగా, బహుళ పన్నుల వల్ల ధరలు పెరగకుండా చూడాలన్న ఉద్దేశంతో అమ్మకం పన్నును కొంత మేరకు నియంత్రించాలని కేంద్రం తలపెట్టింది. రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పడ్డ మొదటి ఏడాది అమ్మకం పన్ను పట్ల కేంద్ర ప్రభుత్వం పెద్దగా ఆసక్తి చూపించలేదు. ముసాయిదా కమిటీయే ప్రొవిన్షియల్ జాబితాలో 1935 చట్టంలోని విషయానికి సమానమైన పదజాలంతో ఒక చిన్న అంశాన్ని చేర్చి స్వల్పంగా సవరించాలని ప్రయత్నించింది. అయితే, 1948 సెప్టెంబర్ అక్టోబర్ ప్రాంతంలో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ రాజ్యాంగపరమైన నిబంధనగా కాకుండా ప్రొవిన్షియల్ ప్రభుత్వాలతో సంప్రదింపుల రూపంలో చర్య తీసుకునేందుకు చొరవచూపింది. ఒక ప్రావిన్సు నుంచి మరో ప్రావిన్సుకు ఎగుమతి అయ్యే ధాన్యం, కాయధాన్యాలు, చిక్కుళ్లు, పిండి, తదితర ఆహార పదార్థాలపై అమ్మకం పన్ను వుండకూడదనీ, ముడి పదార్థాలపై అమ్మకం పన్ను కనీస స్థాయిలో మాత్రమే వుండాలనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 1948 అక్టోబర్‌లో ప్రొవిన్షియల్ ఆర్థిక మంత్రులతో నిర్వహించిన ఒక సమావేశంలో సిఫారసు చేసింది.[34]

అయితే ఆ ప్రయత్నం విఫలమవడంతో కేంద్ర మంత్రిత్వ శాఖ అమ్మకం పన్నును నియంత్రించేందుకు రాజ్యాంగంలో ఒక నిబంధనను పొందుపరిచే రూపంలో తిరిగి

*34. ఈ సమావేశ రికార్డులు అందుబాటులో లేవు. ఇందులో వ్యక్తం చేయబడ్డ అనేక అభిప్రాయాల సారాంశాన్ని 1949 జులై 8న బొంబాయి ప్రభుత్వం రాజ్యాంగ నిర్ణయ సభకు రాసిన ఒక లేఖ లోంచి గ్రహించడం జరిగింది, మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

ప్రయత్నించింది. ముసాయిదా రాజ్యాంగానికి వివిధ సవరణలను ప్రతిపాదించింది. అనేక సమావేశాల్లో వాటిని చర్చించడం జరిగింది. అయితే, ఆర్థిక మంత్రిత్వ శాఖ చివరికి ఆమోదించిన ముసాయిదా మంత్రివర్గం రూపొందించిందే. అప్పుడు ఆ నిబంధనను కొత్త అధికరణం 264ఎ రూపంలో ముసాయిదా కమిటీకి పంపించారు.[35] ఆ సవరణ ప్రస్తుత రాజ్యాంగంలోని అధికరణం 286ను పోలి వుంటుంది. ఇతర అంశాలతో పాటు ఆ నిబంధన ప్రావిన్సుల సరిహద్దులకు అవతల జరిగే సరుకుల కొనుగోళ్లలో అమ్మకాలలో లేదా భారతదేశం నుంచి జరిగే ఎగుమతి దిగుమతుల్లో, అంతర్రాష్ట్ర వాణిజ్యంలో అమ్మకం పన్నును నిషేధించాలనీ, అదేవిధంగా రాష్ట్రపతి ఆమోదంతో నిమిత్తం లేకుండా పార్లమెంటు నిర్వచించిన అత్యవసర సరుకుల విషయంలో అమ్మకం పన్ను ఉండకూడదనీ ప్రతిపాదించింది. అయినప్పటికీ సరుకుల కొనుగోళ్లు అమ్మకాలపై పన్ను అనే అంశం అప్పటికి ప్రావిన్సులకు సంబంధించిన అంశంగానే వుంది.

ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి కొత్త అధికరణం 264ఎ అందిన కొన్నాళ్ల తరువాత దానిని పరిశీలించేందుకు 1949 జులై 24న ముసాయిదా కమిటీ – రాజేంద్ర ప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూ, జాన్ మత్తయ్‌లతోనూ, ప్రావిన్షియల్ ఆర్థిక మంత్రులూ ప్రధానమంత్రులతోనూ సమావేశమయింది. రాజేంద్రప్రసాద్, జవహర్‌లాల్ నెహ్రూలు హాజరవడాన్ని బట్టి ఈ అంశానికి ఎంత ప్రాధాన్యత వుండిందో అర్థమవుతుంది. ఆ ముగ్గురు కేంద్ర నేతలూ అమ్మకం పన్ను అంశాన్ని ప్రత్యేకించి ప్రావిన్సులకు సంబంధించిన అంశంగా పరిగణించేందుకు అంగీకరించారు. అయితే, కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాన్ని పరిరక్షించేందుకూ, ఒకేరకమైన పన్ను విధానాన్ని వర్తింపజేసేందుకు అమ్మకం పన్నుపై పరిమితి వుండాలని నొక్కి చెప్పారు. అంబేద్కర్ మాట్లాడుతూ అధికరణం 16లో పేర్కొన్న వ్యాపార స్వేచ్ఛ హక్కును పటిష్టపరిచేందుకు అధికరణం 264ఎ లోని నిబంధనలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు.[36]

ప్రభుత్వ వాదనకు కొంత మేరకు మద్దతు లభించింది. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వంటి సంస్థలు కేంద్రమే అమ్మకం పన్నును చేపట్టాలి లేదంటే ద్వంద్వ పన్నులు లేకుండా ఒకేవిధంగా అమ్మకంపన్ను వుండేలా, ముడిసరుకులపై పన్ను లేకుండా, ప్రావిన్సుల మధ్య వ్యాపారానికి అడ్డంకులు తొలగించేలా చూడాలి అని భావించాయి.[37] అనేక ప్రావిన్షియల్ ప్రభుత్వాలు ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ అభిప్రాయంతో ఏకీభవించాయి.[38] అయితే సమావేశంలో ప్రావిన్సుల ప్రతినిధులు

---

*35. 1949 జులై 8న ఆర్థిక మంత్రిత్వ శాఖ రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయానికి రాసిన లేఖను చూడండి; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*36. 1949 జులై 24 నాటి సమావేశ ప్రొసీడింగ్స్; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

*37. ఫెడరేషన్ నుంచి ఆర్థిక మంత్రిత్వ శాఖకు వచ్చిన లేఖ తేది 8 జూన్ 1949; మున్షీ పత్రాలు.*

*38. ఈ ప్రభుత్వాల అభిప్రాయాల కోసం చూ. తూర్పు పంజాబ్ నుంచి రాజ్యాంగ నిర్ణయ సభకు వచ్చిన లేఖ తేదీ 14 ఆగస్ట్ 1949; ఒరిస్సా ప్రభుత్వం నుంచి రాజ్యాంగ నిర్ణయ సభ*

Poor Students Book - Free Cost Education

ప్రావిన్సులకు ప్రధాన ఆదాయ వనరుగా మిగిలింది కేవలం అమ్మకం పన్ను ఒక్కటేననీ, 1951లో ఈ పద్దుకింద ప్రావిన్సులకు 15 శాతం సగటు ఆదాయం దీనినుంచే వచ్చిందనీ[39] దీనిపై కేంద్రం విధించే పరిమితులు తీవ్ర ప్రభావం చూపుతాయనీ అన్నారు. ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు తమ ఆదాయాలను అమ్మకం పన్ను ద్వారా పెంచుకోవాలని ఉత్సాహంతో వున్నప్పటికీ వాటి ఐకమత్యం అంతటితోనే అంతరించింది. ఒక ప్రావిన్సుకు లాభాలను అందించిన విధానాలే మరో ప్రావిన్సును నష్టం కలిగించాయి. ఇది నిస్సందేహంగా కేంద్రం బేరసారాలస్థితిని పటిష్టం చేసింది. అయితే డిమాండ్లలో వున్న గందరగోళం వల్ల ఏ పరిష్కారానికీ వీలులేకుండా పోయింది. ఈ ఘర్షణపూరితమైన ప్రతిపాదనలను ఎదుర్కొన్న కేంద్రం మొండిగా మారి ప్రొవిన్షియల్ మంత్రులతో వారి ప్రభుత్వాలు అధికరణం 264ఎ కి కచ్చితమైన సవరణలు ప్రతిపాదించి వున్నప్పటికీ ఆ అధికరణాన్ని రద్దు చేయాలనీ, అమ్మకం పన్నుపై కేంద్ర నియంత్రణలను తొలగించాలనీ వచ్చిన సిఫారసులను ఆమోదింలేమని ప్రభుత్వమూ, కాంగ్రెస్ నాయకులూ స్పష్టం చేశారు.[40] ఆ తరువాత రెండు నెలల్లో ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు తమ ఆకాంక్షలను మళ్లీ వ్యక్తంచేశాయి, ప్రయోజనాల పరమైన ఘర్షణ ఇదివరకటి కంటే స్పష్టంగా కనిపించింది.

ఉదాహరణకి బీహార్ ప్రధానమంత్రి ఎస్.కె.సిన్హా వస్తువుల తయారీకి ఉపయోగించే వాటిపై (బీహార్ స్టీల్ ఫాక్టరీల ఉత్పత్తులకు ఉద్దేశించినవి) ఎలాంటి నిషేదం వుండకూడదనీ, ప్రావిన్సు బయట అమ్మకానికి ఉద్దేశించిన సరుకులపై ప్రావిన్సు పరిధిలో పన్నులు విధించకూడదనీ బి.ఆర్.అంబేద్కర్‌తో అన్నారు.[41] మరోపక్క సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బెరార్ ప్రధానమంత్రి ఆర్.ఎస్.శుక్లా ముడి సరుకుల మీద అమ్మకం పన్నుకు సానుకూలతను వ్యక్తం చేశారు. బేరార్ ఉత్పత్తులు కలకత్తాలో అమ్ముడవుతుంటాయి. వాటి వల్ల సెంట్రల్ ప్రావిన్సుకు పన్నుల పరంగా చాలా లాభాలు వస్తుంటాయి అని ఆయన అన్నారు. కానీ ఆయన, అస్సాం ప్రభుత్వంతో గొంతు కలిపి ఆహార ధాన్యాలపై పన్ను విధింపును వ్యతిరేకించారు.[42]

ఇదిలా వుండగా మద్రాస్ ప్రభుత్వం మాత్రం గోధుమలు, బియ్యం, పప్పులు, ఉప్పు, మసాలా దినుసుల మీద పన్నుల్ని నిషేధించడం తమకు 'ఆమోదయోగ్యం కాదని'

---

*జాయింట్ సెక్రటరీకి వచ్చిన లేఖ తేదీ 30 జులై 1949; మరియు ప్రొవిన్షియల్ ఆర్థిక మంత్రుల సమావేశంలో చర్చకు ఉద్దేశించిన అంశాలపై అస్సాం ప్రభుత్వ అభిప్రాయాల సారాంశం తేదీ లేదు, కానీ 1949 జులై మొదట్లో రాసి వుంటారని భావించబడుతోంది. ఈ దస్తావేజులన్నీ మున్షీ పత్రాల్లో వున్నాయి.*

39. *ఫైనాన్స్ కమిషన్ నివేదిక (1952), పే. 49.*
40. *1949 జులై 24 నాటి సమావేశ ప్రొసీడింగ్స్; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*
41. *అంబేద్కర్‌కు రాసిన ఒక లేఖలో, తేదీ 2 సెప్టెంబర్ 1949; మున్షీ పత్రాలు.*
42. *అంబేద్కర్‌కు రాసి మున్షీకి కాపీ చేయబడిన ఒక లేఖలో, తేదీ 5 సెప్టెంబర్ 1949, మరియు సెంట్రల్ ప్రావిన్సెస్ (సిపి) అండ్ బెరార్ ప్రధాన మంత్రి అంబేద్కర్‌కు రాసిన లేఖలో, తేదీ 29 జులై 1949; మున్షీ పత్రాలు.*

**Poor Students Book - Free Cost Education**

దానివల్ల తమ ప్రభుత్వం ఎంతో ఆదాయాన్ని నష్టపోవాల్సి వస్తుందని పేర్కొంది. అనేక దశల పన్నుల విధింపును కూడా మద్రాస్ ప్రభుత్వం ఆమోదించింది. ప్రావిన్సు నుంచి ఎగుమతి అయ్యే చివరి లావాదేవీపై మాత్రమే అమ్మకం పన్ను మినహాయింపు వుండాలని చెప్పింది.[43]

ఇతర చిక్కు సమస్యలలాగానే అమ్మకం పన్ను సమస్య కూడా ప్రైవేటు సంప్రదింపుల ద్వారా, శాసనసభా పక్షంలో పరిష్కరించబడింది. కేంద్ర నాయకులు జులై నాటి తమ అభిప్రాయానికే కట్టుబడి వుంటే ప్రావిన్సులు మాత్రం వెనక్కి తగ్గాయి. ప్రావిన్సుల అనైక్యత, అత్యాశ వాటిని అచేతనంగా మార్చాయి. 1949 అక్టోబర్‌లో రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టినప్పుడు ఒకటి రెండు ఉపన్యాసాలతో, ఒక గంట కూడా సాగని కొద్ది పాటి చర్చతో అధికరణం 254ఎ ఆమోదం పొందింది.

1950 నుంచీ అధికరణం 264ఎలో నిర్దేశించిన దానికంటే ఎంతో ఎక్కువగా అమ్మకం పన్నుపై కేంద్రం నియంత్రణ పెరిగింది. మిల్లులో తయారైన వస్త్రాలు, పంచదార, పొగాకులపై అమకమకం పన్ను స్థానంలో ఎక్సైజు పన్ను విధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పుకున్నాయి. తద్వారా గతంలో అమ్మకం పన్ను వల్ల కోల్పోయిన మొత్తానికి తగినంతమేరకైనా ఆదాయం తిరిగి పొందవచ్చని ఆశించాయి.[44] ఈ అమ్మకం పన్ను సమస్య ఇంకా ఇప్పటికీ భారతదేశ వాణిజ్యాన్నీ, పరిశ్రమలనూ పీడిస్తూనే వుంది. అయితే రాజ్యాంగంలోని నిబంధన తగినట్టు లేదనీ, రాజ్యాంగ నిర్ణయ సభ స్వల్ప వైఫల్యాలలో అధికరణం 286 కూడా ఒకటని అంటారు.

విభజనయోగ్యమైన పన్నుల ద్వారా వచ్చే రెవెన్యూను పంచే అంశం అమ్మకం పన్నంత క్లిష్టమైనది కాదని స్పష్టమయింది. అయినప్పటికీ ప్రావిన్సుల మధ్యా, ప్రావిన్సులకూ కేంద్రానికీ మధ్యా ప్రయోజనాలపరంగా ఘర్షణ వుంది. విభజనయోగ్య పన్నుల పద్దులోని సమస్యలు కొత్తవేం కాదు. అవి 1935 చట్టం ముసాయిదా రూపొందుతున్న 1930ల తొలినాళ్లనుంచీ వున్నాయి. కాకపోతే ఆ సంవత్సరాల విషయంలో కొంత వివాదం వుంది. ప్రతి కేసులోనూ ఏ రెండు పక్షాలు ఆ అంశానికి సంబంధించినవో ఎలా నిర్ణయించాలి, సమాఖ్య ప్రభుత్వం–రాష్ట్రాలు వీటిలో వేటికి అందుబాటులో వున్న నిధులపై ఎక్కువ చట్టబద్ధ అధికారం వుంది, దేశంలో పన్నులు విధించే అధికారాన్ని వీటిమధ్య ఎలా విభజించాలి అనేదే అసలు సమస్య. దీనితోపాటు మరో రెండు అంశాలున్నాయి. అవి జాయింట్ పార్లమెంటరీ కమిటీ చెప్పిన మాటల్లో– 'ప్రావిన్సులవద్ద తమ సామాజిక అవసరాలను పూర్తిగా తీర్చగల స్థాయిలో వనరులు

43. *రాజ్యాంగ నిర్ణయ సభకు రాసిన లేఖలో, తేదీ 2 ఆగస్ట్ 1949; మున్షీ పత్రాలు. 1950–51లో మద్రాస్‌కు అమ్మకం పన్ను ద్వారా లభించిన ఆదాయం దాని మొత్తం ఆదాయంలో 28.8 శాతం వరకు చేరుకుంది; ఫైనాన్స్ కమిషన్ నివేదిక (1952), పే. 49.*

44. *చూ. ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ (1957), పే.2*

Poor Students Book - Free Cost Education

లేవు; ప్రస్తుత విభజనయోగ్య పద్దులను కేంద్రానికీ, ప్రావిన్సులకూ పంచే విధానం వల్ల తక్షణమే ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచగల పద్దులన్నీ కేంద్రం పరిధిలోకి వెళ్తున్నాయి.'[45] 1935 చట్టం ఆదాయపు పన్ను రాబడులను సమాఖ్యకూ, ప్రావిన్సులకూ మధ్య పంచాలంటూ ఈ పరిస్థితికి పరిష్కార మార్గాన్ని సూచించింది.

1947 లో పరిస్థితులు అంతకు ముందున్నట్టే వున్నాయి. ఖర్చులు హఠాత్తుగా పెరగడం, ప్రభుత్వ సామాజిక బాధ్యతలు విస్తృతమవడం– మరోపక్క తమకు ఆదాయం సమకూర్చే ప్రత్యేక రెవెన్యూ పన్నుల సామర్థ్యం అంతగా పెరగకపోవడంవల్ల ప్రావిన్సులు ఆర్థిక లోటుతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఈ కారణంగానే రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రావిన్సులు ఆదాయపు పన్ను రాబడి నుంచీ, వివిధ ఎక్సైజ్ మరియు ఎగుమతి సుంకాల వంటి 1935 చట్టం నెలకొల్పిన ఇతర విభజనయోగ్య పద్దుల ఆదాయం నుంచీ ఎక్కువ వాటాను డిమాండ్ చేశాయి. అదేవిధంగా 1947లో అదనపు పద్దులను ముఖ్యంగా కార్పొరేషన్ టాక్స్‌ను విభజనయోగ్యంగా చేయాలని కూడా కోరాయి. 1947 సెప్టెంబర్–అక్టోబర్ ప్రాంతంలో ప్రతీ ప్రొవిన్షియల్ ప్రభుత్వమూ ఆదాయపు పన్ను రాబడిలో 1935 చట్టం నిర్దేశించిన ప్రావిన్సుల 50 శాతం వాటాను ఇంకా పెంచాలని కోరాయి. కొన్ని ప్రావిన్సులైతే దానిని 75 శాతం వరకూ చేయాలని డిమాండ్ చేశాయి.[46] ఆ సమయంలోనే ఆదాయపు పన్ను నిధులను ప్రావిన్సులకు పంపిణీ చేయడంతో పాటు కార్పొరేషన్ టాక్స్‌ల రాబడులు కూడా ప్రావిన్సులకే చెందాలని ఒక బలమైన ఉద్యమం మొదలయింది. 1935 చట్టం ప్రకారం ఇది కేంద్ర ప్రభుత్వ పద్దులో వుంది. ఏడు ప్రావిన్సులు రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ డిమాండ్‌ను ఏదో ఒక రూపంలో వ్యక్తం చేశాయి.[47]

ఈ రెవెన్యూలో అధిక వాటా తమకు రావాలని ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు కోరుకున్నప్పటికీ ఆ మొత్తాన్ని ఏవిధంగా తమకు పంపిణీ చేయాలో నిర్ణయించుకోలేక పోయాయి. అత్యంత సంపన్న సరుకుల ఉత్పత్తి మరియు ఎగుమతి దిగుమతుల కేంద్రమైన బొంబాయి ప్రావిన్సు ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను రాబడిలో మూడింట ఒక వంతు మొత్తం తనకే రావాలని డిమాండ్ చేయడం మనం ఇంతకు ముందే గమనించాం.

---

*45. జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్ట్, పేరా. 245, 246, పే. 161-2.*

*46. చూ. 1947 అక్టోబర్ 17న బి.ఎన్.రావుకు అస్సాం ప్రభుత్వ పక్షాన వి.కె.ఆర్.వి.రావు నుంచి అందిన మెమొరాండమ్; మున్షీ పత్రాలు.*

*47. ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్ను సంయుక్త రాబడిలో యాభై శాతం మొత్తం ఇవ్వాలంటూ రెండు ప్రావిన్సులు కోరాయి. బొంబాయి, సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బెరార్‌లు ప్రావిన్సుల వాటా 75 శాతం వుండాలని భావించాయి. మిగతా ప్రావిన్సులు 60 శాతం అయితే సమంజసంగా వుంటుందని అన్నాయి. చూ. మెమొరాండా మరియు ప్రొవిన్షియల్ ప్రభుత్వాల లేఖలు; మున్షీ పత్రాలు. తూర్పు పంజాబ్ శాసన సభలో జరిగిన చర్చలను కూడా చూడండి; మున్షీ పత్రాల్లోనే, ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

కాగా, బీహార్ ప్రావిన్సు ఆ రాబడిని జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాలనీ, వాస్తవంగా ఆదాయం ఎక్కడినుంచి వస్తోందో ఆ ప్రాంతంపై దృష్టిని కేంద్రీకరించాలని కోరింది. బీహార్ ప్రధానమంత్రి సిన్హా తన విజ్ఞాపన పత్రంలో ఉక్కు ఫాక్టరీలు పశ్చిమ బెంగాల్, బొంబాయి ప్రావిన్సుల్లో కాకుండా బీహార్‌లో నెలకొని వున్నాయని, కేవలం వాటి కేంద్ర కార్యాలయాలు మాత్రమే అక్కడ వున్నాయని వివరించారు.[48] అన్ని ప్రావిన్సుల కంటే అత్యధిక జనాభా కలిగిన యునైటెడ్ ప్రావిన్సెస్ కూడా జానాభా ప్రాతిపదికతనే రెవెన్యూ పంపిణీ చేయాలని కోరింది. తూర్పు పంజాబ్ ముఖ్యమంత్రి పంపిణీ అవసరం ప్రాతిపదికన జరగాలన్నారు.

1948, 1949 ప్రాంతంలో విభజనయోగ్య పన్నుల పద్దుల్లో ప్రావిన్షియల్ వాటాను రాజ్యాంగంలో నిర్ధారించాలని సాధారణ స్థాయిలో ఒక ఉద్యమం కొనసాగింది. ఆదాయపు పన్ను, విభజనయోగ్యమైన ఎక్సైజ్ పన్నుల విషయంలో ఈ అభిప్రాయం వ్యక్తమయింది. కాగా ఆదాయపు పన్ను విషయంలో మాత్రం దానికి ఎక్కువ మద్దతు లభించింది. రాజ్యాంగంలో పొందుపరచాలన్న ఈ సూచనలు మొదట ముసాయిదా రాజ్యాంగానికి ఎనిమిది సవరణల రూపంలో వచ్చాయి. వాటిని ఆరు ప్రావిన్సులకు ప్రాతినిధ్యం వహిస్తున్న దాదాపు ఇరవై మంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సమర్పించారు.[49] ఆ ఇరవై మందిలో ఆరుగురు సభలోని అగ్రశ్రేణి సభ్యులు.

రెవెన్యూ రాబడిలో ప్రావిన్సుల వాటాను రాజ్యాంగంలో నిర్ధారించాలన్న ఆ ఉద్యమం వెనక పెద్దగా బలం లేదు. ఆదాయపు పన్ను రాబడులలో వాటా పెరగాలనీ, కార్పొరేషన్ పన్నును విభజనయోగ్య రెవెన్యూ పద్దులో చేర్చాలనీ ప్రతిపాదనులు చేసినప్పటికీ– రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రావిన్షియల్ ప్రభుత్వాలు పంపిన అనేక విజ్ఞాపన పత్రాల్లో దేనిలోనూ వాటిని రాజ్యాంగంలో నిర్ధారించాలన్న సూచన లేదు. సభా వేదిక కూడా ఈ అంశాన్ని తీవ్రమైనదిగా పరిగణించలేదు. కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని నివారించేందుకు వీలుగా విభజనయోగ్య రెవెన్యూలో తమ వాటాను రాజ్యాంగంలో నిర్ధారించాలని ప్రావిన్సులు గనక గట్టిగా కోరితే ఈ అంశానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడివుండేది. కేంద్రం ప్రావిన్సుల ప్రణాళిక మీదకంటే తన ప్రణాళికపైనే ఎక్కువ ఆసక్తి చూపుతుంది కాబట్టి అలాంటి అన్యాయానికి వీలులేకుండా ప్రావిన్సుల వాటాను రాజ్యాంగంలో నిర్ధారించాలన్న డిమాండ్‌కు అనుకూల ప్రావిన్సులు సైతం అప్పుడు పెద్దగా పట్టుబట్టలేదనే చెప్పాలి. ప్రావిన్షియల్ ప్రధానమంత్రులకూ, ఆర్థిక మంత్రులకూ, ముసాయిదా కమిటీకీ మధ్య 1949 జులై 22న జరిగిన సమావేశంలో ఈ అంశాన్ని ఫైనాన్స్ కమిషన్లకు వదిలివేసేందుకు అంగీకరించడంతోనే ఇది మరుగునపడిపోయింది. ఆ సమావేశంలో ఈ అంశం ప్రస్తావనకు వచ్చినప్పుడు చాలా తేలిగ్గా తీసుకున్నారు. కేటాయింపులను కఠినంగా నిర్ధారిస్తే భవిష్యత్తులో

*48. సభకు సమర్పించిన మెమొరాండమ్, తేది 31 అక్టోబర్ 1947; మున్షీపత్రాలు.*

*49. ఈ సవరణల కోసం చూ. అమెండ్‌మెంట్ బుక్–2, పే. 298–9.*

Poor Students Book - Free Cost Education

రెవెన్యూ పంపిణీ చాలా కష్టమనీ, సర్దుబాట్లకు అవకాశమే వుండదనీ కె.సి.నియోగి, పండిత్ పంత్‌లు ఈ ప్రతిపాదనను గట్టిగా వ్యతిరేకించారు. దీనిని ఫైనాన్స్ కమిషన్లకు వదిలివేయాలని పంత్ సూచించారు. సమావేశంలో మరెవ్వరూ దీనిపై ఒత్తిడి చేయలేదు.[50] ఆ తరువాత ఈ అంశాన్ని మళ్లీ సీరియస్‌గా లేవనెత్తినవారేలేరు.

ఆదాయపు పన్నుపై ముసాయిదా అధికరణం 251ని రాజ్యాంగ నిర్ణయ సభ యథాతథంగా ఆమోదించింది. దాని ప్రకారం కేంద్రం ఆదాయపు పన్నును విధించి వసూలు చేస్తుంది, రాబడిని పార్లమెంటు నిర్ణయించిన విధంగా కేంద్రానికీ, ప్రావిన్సులకూ పంపిణీచేస్తారు. కార్పొరేషన్ పన్నును కేంద్రం ప్రత్యేకంగా తనవద్దనే వుంచుకుంది. పార్లమెంటు రెండు ఫైనాన్స్ కమిషన్ల సలహాలకు స్పందించి ఆదాయపు పన్ను రాబడిలో 60 శాతం మొత్తాన్ని ప్రొవిన్షియల్ వాటాగా నిర్ణయించింది.[51] ప్రావిన్సుల వాటాను ఈ స్థాయికి తీసుకొచ్చిన రెండో ఫైనాన్స్ కమిషన్ ఛైర్మన్ కే.సంతానం - పదేళ్ల క్రితం ప్రావిన్సులకు 50 శాతం వాటా మాత్రమే వుండాలని భావించేవారు.

ఎక్సైజ్ రెవెన్యూ పంపిణీ విషయంలో కూడా రాజ్యాంగ నిర్ణయ సభలో డిమాండ్ల ధోరణి ఆదాయపు పన్ను రెవెన్యూ విషయంలోలాగే వుండింది. ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 253 ఆ తరువాత రాజ్యాంగంలోని అధికరణం 272గా అయింది. అది ఇలా నిర్దేశిస్తోంది: కేంద్ర జాబితాలోని (ఎంట్రీ 86: పొగాకు, భారతదేశంలో తయారయ్యే లేదా ఉత్పత్తి అయ్యే ఇతర సరుకులు మొదలైన) వాటిపై కేంద్రం ఎక్సైజ్ సుంకాలను విధించి వసూలు చేయాలి. పార్లమెంటు శాసనం చేస్తే ఏ మేరకు ఎక్సైజ్ సుంకాలు వసూలయ్యాయో ఆమేరకు సమాన మొత్తాన్ని ప్రావిన్సులకు చెందాలి. ఎక్సైజ్ సుంకాల ద్వారా వచ్చే లాభాల్లో 50 నుంచి 60 శాతం మేర ప్రావిన్సులకు కేటాయించాలి అని ఒక అంగీకారం కుదిరింది. రాజ్యాంగ నిర్ణయ సభలో చాలా మంది సభ్యులు, అలాగే రెండు ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు మొత్తం ఎక్సైజ్ ఆదాయం ప్రావిన్సులకే చెల్లించాలని సూచించాయి. అంతకు ముందు యునైటెడ్ ప్రావిన్సుల ప్రభుత్వం సమర్పించిన నోటులో ఆదాయపు పన్ను, కార్పొరేషన్ పన్నులు ఎక్సైజ్ మరియు ఎగుమతి సుంకాల రాబడిని జనాభా ప్రాతిపదికన పంపిణీ చేయాలని కోరడం జరిగింది.[52] ఇవి కాకుండా కొన్ని ప్రత్యేక వాదనలు కూడా వున్నాయి. ఉదాహరణకు మద్రాసు ప్రభుత్వం తమ పొగాకు పరిశ్రమకున్న ప్రాముఖ్యత రీత్యా పొగాకు మీద ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర జాబితానుంచి తొలగించి రాష్ట్ర జాబితాలో చేర్చాలని కోరింది. అదేవిధంగా అస్సాం ప్రభుత్వం కిరోసిన్, పెట్రోల్‌ల మీద ఎక్సైజ్ డ్యూటీలో 75 శాతం మొత్తం తమకు చెల్లించాలని, తేయాకు

---

*50. సమావేశ మినిట్స్, తేది 22 జులై 1947; మున్షీ పత్రాలు.*

*51. ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ (1957), పే.39.*

*52. సభకు యునైటెడ్ ప్రావిన్స్ నుంచి వచ్చిన మెమొరాండమ్, తేదీ లేదు, బహుశా 1947 ఆగస్ట్‌లో రాసివుంటారు. పై నివేదికలోనే.*

Poor Students Book - Free Cost Education

ఎగుమతి సుంకాల్లోంచి కూడా అదే స్థాయిలో తమకు చెల్లించాలని డిమాండ్ చేసింది.[53] ఈ సిఫారసులనన్నింటినీ రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించింది. అయితే రెండు ఫైనాన్స్ కమిషన్లు కేంద్ర ఎక్సైజ్ రెవెన్యూలో రాష్ట్రాలకు చెల్లించే మొత్తాలను పెంచాయి.[54]

రాజ్యాంగ నిర్ణయ సభ ముసాయిదా రాజ్యాంగంలోని 'ఋణాలకు' సంబంధించిన నిబంధనలను పెద్ద ఇబ్బందేమీ లేకుండానే ఆమోదించింది. కేంద్రంనుంచి లేదా అంతకు ముందరి ప్రభుత్వాల నుంచి తీసుకున్న ఋణాల తాలూకు బకాయిలు మిగిలివున్న ప్రావిన్సులు కేంద్రం అనుమతి లేకుండా తిరిగి ఋణాలు తీసుకోకూడదన్న నిబంధన తెలిసిందే. ఈ అధికరణం పరిశీలనలో వున్ననాడు తొమ్మిది ప్రావిన్సులకు ఋణ బకాయిలు వున్నాయి.[55] అయినప్పటికీ ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు ఈ నిబంధన వల్ల తాము కేంద్రం ఉచ్చులో చిక్కుకోవలసి వస్తుందని భావించలేదు, ఈ అధికరణాన్ని గానీ, నిబంధనను గానీ వ్యతిరేకించలేదు. అదేవిధంగా గత పదేళ్ల కాలంలో ఈ అధికరణం రాష్ట్రాల ప్రయోజనాలకు భంగం కలిగించిన దాఖలాలు లేవు.[56]

కేంద్ర ప్రభుత్వం కేవలం రెవెన్యూ బదిలీ ద్వారానో లేక ఋణాల ద్వారానో మాత్రమే కాకుండా ప్రొవిన్షియల్ రెవెన్యూల నుంచి గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ రూపంలో, ఇతర గ్రాంట్ల రూపంలో కూడా ప్రావిన్సులకు ఆర్థిక సహాయం అందించవచ్చు. నిజానికి ఈ అధికారానికి పరిమితి అనేది లేదు. కేంద్రం తన శాసనాధికార పరిధికి వెలుపలి ప్రయోజనాలకోసం కూడా గ్రాంట్లు ఇవ్వవచ్చు. సాధారణంగా బడ్జెట్ అవసరాల ప్రాతిపదికన, రెవెన్యూ బదిలీ తర్వాత కూడా ఇంకా ఖర్చులకు లోటు వున్నప్పుడు రాజ్యాంగం ప్రకారం ప్రావిన్సులకు గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం రివాజు. రెవెన్యూ బదిలీని ఎక్కువ చేయడం ద్వారా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌ను కనీస స్థాయిలో వుంచేలా చూస్తారు.[57]

గ్రాంటుల అంశం కొంత భిన్నమైనది. ఇవి షరతులతోనూ, షరతులు లేకుండానూ వుంటాయి. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచీ కేంద్రం షరతులు లేకుండానే గ్రాంట్లను ఇస్తూ వస్తోంది.[58] వెనుకబడిన ప్రాంతాల, ఆదివాసీల అభివృద్ధికోసం అస్సాం వంటి ప్రావిన్సులకు ఇచ్చే గ్రాంట్లు కొంత భిన్నమైనవి. గ్రాంట్లు, గ్రాంట్స్ ఇన్ ఎయిడ్‌లను

---

*53. మద్రాసు అభిప్రాయాల కోసం చూ. 1949 జులై 22 నాటి ముసాయిదా కమిటీ సమావేశ మినిట్స్; అలాగే అస్సాం ప్రభుత్వం నుంచి వచ్చిన మెమొరాండమ్ తేది 17 మార్చి 1948 చూడండి. రెండూ మున్షీ పత్రాల్లో వున్నాయి.*

*54. చూ. ప్రత్యేకించి ఫైనాన్స్ కమిషన్ రిపోర్ట్ (1957), పే. 44 ఎఫ్ఎఫ్.*

*55. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఋణాలపై రూపొందించిన ఒక నోటు, 21 జులై 1949 నాటి ముసాయిదా కమిటీ సమావేశంలో ఉపయోగించేందుకు పంపిణీ చేయబడింది; మున్షీ పత్రాలు.*

*56. రాజ్యాంగం ప్రకారం భారత దేశానికి మొట్టమొదటి కేంద్ర ఆర్థిక మంత్రి అయిన సి.డి.దేశ్‌ముఖ్ అభిప్రాయం, 1960లో ఈ రచయిత ముందు వెల్లడించారు.*

*57. ఎప్పుడూ కాకపోయినా సాధారణంగా గ్రాంట్స్ ఇన్ ఎయిడ్ షరతులు లేకుండానే వుంటాయి. చూ. ఫైనాన్స్ కమిషన్ రిపోర్టులు 1952, 1957; పే.91, 25.*

*58. భార్గవ, ది థియరీ అండ్ వర్కింగ్ ఆఫ్ యూనియన్ ఫైనాన్స్, పే.110.*

**Poor Students Book - Free Cost Education**

ఫైనాన్స్ కమిషన్లు చేసే సిఫారసుల ప్రకారం ఉపయోగిస్తారని సహజంగానే రాజ్యాంగ నిర్ణయ సభ ఆశించింది. 1949 జులైలో ముసాయిదా కమిటీ, ప్రొవిన్షియల్ మంత్రుల, రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశంలో ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణాలు రెండూ పెద్ద చర్చ ఏమీ లేకుండానే ఆమోదం పొందాయి. గ్రాంట్స్ పద్ధతి పట్ల అపనమ్మకం వ్యక్తం చేయడానికి బదులు కనీసం ఐదు ప్రావిన్సులు సామాజిక ఆర్థిక అభివృద్ధి నిమిత్తం ప్రత్యేక ఆర్థిక సహాయాల కోసం నిర్దిష్టమైన విజ్ఞప్తులు చేశాయి. గ్రాంట్లు ఇచ్చే యంత్రాంగం రూపంలో తమ స్వాతంత్ర్యాన్ని తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న భయాన్ని రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు గానీ, వాటి ప్రతినిధులు గానీ వ్యక్తం చేసిన దాఖలాలు లేవు.

పంచ వర్ష ప్రణాళికల కింద మూలధన వ్యయాల్లోని భారీ మొత్తాలు ఈ అధ్యయనం పరిధిలోకి రావు. జాతీయ ప్రణాళిక గురించి క్లుప్తంగా ప్రస్తావించినా రాజ్యాంగ నిర్ణయ సభ ఆ విషయాన్ని చర్చించలేదు (దిగువ చూడండి). ఈ అంశంలోని విభిన్న కోణాల గురించి వివరించడం జరుగలేదు. కేవలం గ్రాంట్ల సాధారణ ఉపయోగాలనే పరిగణనలోకి తీసుకున్నారు.

రాజ్యాంగంలోని ఆర్థికపరమైన నిబంధనలు విజయవంతంగా పనిచేస్తున్నప్పటికీ కేంద్రానికీ రాష్ట్రాలకూ మధ్య సంబంధంలో వివాదం అలాగే కొనసాగింది. ఆర్థిక పరమైన నిబంధనలు విజయవంతంగా పనిచేయడానికి – అవసరం ప్రాతిపదికన ఫైనాన్స్ కమిషన్ల సూత్రాలను వర్తింపజేయడమే చాలావరకు కారణమని చెప్పవచ్చు. రెవెన్యూ పంపిణీ వ్యవస్థను బి.ఆర్.అంబేద్కర్ 'నాకు తెలిసిన ఆర్థిక వ్యవస్థల్లో అత్యుత్తమమైనది' అని అభివర్ణించారు. అయితే 'ప్రావిన్సులు తమ వనరుల కోసం కేంద్రం తమకు ఇచ్చే గ్రాంటుల మీద మితిమీరి ఆధారపడటమే' పెద్దలోపం అని కూడా అన్నారు.[59] అయితే 1935 చట్టంతో పోల్చి చూసినప్పుడు రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలు కేంద్రంతో తమ ఆర్థిక మరియు పరిపాలనాపరమైన సంబంధాలలో ఎంతో సార్వభౌమాధికారాన్ని కలిగి వున్నాయి. కానీ, రాజ్యాంగం కింద రాష్ట్ర కేంద్ర కార్యకలాపాల సమన్వయ స్వభావం కేంద్రానికి కనీసం రాష్ట్రాల వ్యవహారాల్లో జోక్యం చేసుకునే అపరిమిత అధికారాన్ని కల్పిస్తోంది. అయినప్పటికీ, ఆర్థిక నిబంధనల పనితీరుగానీ, మొత్తంగా భారత సహకార సమాఖ్య విధానం గానీ ఈ దిగువ నిర్వచనాన్ని సమర్థించేవిగానే వున్నాయి: 'భారతదేశం ఒక సమాఖ్యగా గతంలో బ్రిటిష్ ప్రభుత్వానికి భారతీయ రాష్ట్రాల మీద వున్న సార్వభౌమాధికారాలను అన్నింటినీ కేంద్ర ప్రభుత్వం తీసేసుకుని వాటిని అన్ని రాష్ట్రాలకూ వర్తింపజేసింది'.[60] ఇక్కడ ఒక ముఖ్యాంశం లోపించింది: అది భారతదేశం అంటే ఒక్క న్యూఢిల్లీ మాత్రమే కాదు, రాష్ట్రాల రాజధానులు కూడా. రాష్ట్రాలకు కేంద్రం నిధులు

---

*59. సిఏడి 10, 9, 339.*

*60. కె.సంతానం, యూనియన్ – స్టేట్ రిలేషన్స్ ఇన్ ఇండియా, పే. 13.*

Poor Students Book - Free Cost Education

కావాలి, కానీ రాష్ట్రాల సహకారం లేకుండా కేంద్రం ఎక్కువ కాలం మనుగడసాగించలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు తరచుగా కేంద్ర (జాతీయ) విధానానికి సాధనాలు కావచ్చు. వాటి సహాయం లేకుండా కేంద్రం తన కార్యక్రమాన్ని ఆచరణలోపెట్టలేదు. కాబట్టి కేంద్రమూ రాష్ట్రాలూ రెండూ పరస్పరం ఒకదానిపై ఒకటి ఆధారపడివున్నాయి. ఈ సంబంధాన్ని ప్రభుత్వ పాలన (పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)లో నిపుణుడైన పాల్ ఆపిల్‌బై ఇలా నిర్వచించారు:

'భారతదేశం తన కింది యూనిట్లపై (రాష్ట్రాలు) సైద్ధాంతికంగా ఆధారపడివుంది. ఆ విలక్షణమైన యూనిట్లు విభిన్న రాజకీయ నియంత్రణలో వున్నాయి. అత్యంత ముఖ్యమైన జాతీయ కార్యక్రమాల అమలుకు ఈవిధంగా తన కింది యూనిట్లపై ఆధారపడివున్న దేశం నాకు తెలిసినంతవరకు మరొకటి లేదు.'[61]

---

*61. పి.ఆపిల్‌బై, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్ ఇండియా, రిపోర్ట్ ఆఫ్ బి సర్వే, పే.22.*

**Poor Students Book - Free Cost Education**

# 10 సమాఖ్య విధానం-3

## జాతీయ ప్రణాళిక

భారతదేశంలో 1950 మార్చిలో ప్రణాళికా సంఘం ఏర్పడ్డ తర్వాత నుంచే జాతీయ లేదా ఆర్థికాభివృద్ధి ప్రణాళికకు ప్రాధాన్యత ఏర్పడింది. రాజ్యాంగ నిర్ణయ సభ కార్యవ్యవహారాలలో ఇది సూచన ప్రాయంగా కూడా వ్యక్తం కాలేదు. ఈ అంశంతో రాజ్యాంగ నిర్ణయ సభకు ఏమైనా ప్రత్యక్ష సంబంధం వుందా అంటే అది ఉమ్మడి శాసనాధికార జాబితాలో 'ఆర్థిక, సామాజిక ప్రణాళిక' అన్న పదాలను చేర్చడం వరకే అని చెప్పవచ్చు. దేశ ఆర్థిక, సామాజిక ప్రమాణాన్ని పెంచేందుకు జాతీయ ప్రణాళికాబద్ధ కృషి అవసరమని రాజ్యాంగ నిర్ణయ సభలోనూ, బయటా గుర్తించారు. అది ఖచ్చితంగా బలమైన కేంద్ర ప్రభుత్వం కావాలన్న వాదనలకు మద్దతిచ్చింది. కానీ పటిష్టమైన సమాఖ్య వ్యవస్థను ఏర్పరచడానికి అంతకంటే బలమైన కారణాలు వుండటం వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల నిర్ణయాల మీద ప్రణాళిక ప్రభావం వుందా అనేది సందేహమే.

కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రణాళిక ప్రాముఖ్యత గురించి ఎంతో కాలంగా చెబుతూ వచ్చారు. ప్రణాళిక అనేది కేంద్ర అధికారాలలో భాగంగా వుండాలని వాళ్లు భావించారు. 1920ల చివరినాళ్ల నుంచే నెహ్రూ, ఇతర నాయకులు ప్రణాళిక లాభాల గురించి పేర్కొంటూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీ 1937లో నెహ్రూ అధ్యక్షతన ఒక జాతీయ ప్రణాళికా కమిటీ కూడా నెలకొల్పింది.[1] కేబినెట్ మిషన్‌తో సంప్రదింపుల సందర్భంగా కాంగ్రెస్ నాయకత్వం ఏ రాజ్యాంగపరమైన పథకం కిందనైనా కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రణాళికకు తప్పనిసరిగా బాధ్యత వహించాలని మూడు సార్లు నివేదించింది.[2] కాబినెట్ మిషన్ సభ్యులు ఆ సూచనతో ఏకీభవించలేదు. అయితే యూనియన్ పవర్స్ కమిటీ మొదటి నివేదిక 'ఒప్పందం' ద్వారా ప్రణాళికను కేంద్ర అధికారాల పరిధిలో చేరుస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేసింది. కానీ దేశ విభజన ప్రకటన వెలువడిన తరువాత రూపొందించిన రెండో యూనియన్ పవర్స్ కమిటీ నివేదికలో 'ఆర్థిక రాజకీయ ప్రణాళిక'ను 'ఉమ్మడి జాబితా'లో ఒక అంశంగా చర్చించడం జరిగింది. 1949 సెప్టెంబర్ 3న పెద్దగా ప్రాధాన్యతలేని కొద్ది నిమిషాల చర్చ తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదంకోసం ఈ అంశం ముసాయిదా రాజ్యాంగంలో అలాగే వుండిపోయింది.

---

*1. ఈ కమిటీ చేసిన విస్తృత కృషి సారాంశం కోసం చూ. కె.టి.షా, నేషనల్ ప్లానింగ్, ప్రిన్సిపుల్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్.*

*2. మౌలానా ఆజాద్ పెథిక్ లారెన్స్‌కు రాసిన లేఖలో, తేదీ 9 మే 1946; 1946 మే 12 నాటి కాంగ్రెస్ పథకంలో; ఆజాద్ వేవెల్‌కు రాసిన లేఖలో, తేదీ 13 జూన్ 1946. చూ.ఐఏఆర్ 1946, I, పే.140, 142-4, 167.*

Poor Students Book - Free Cost Education

కాం(గెసే కాకుండా ఇతరులు కూడా ప్రణాళికావాదానికి మద్దతిచ్చారు. ప్రణాళిక అంటే ఒక ప్రమాదకరమైన మార్క్సిస్టు విధానంగా లేదా ప్రభుత్వం చేతుల్లో మితిమీరిన అధికార కేంద్రీకరణగా చూసే అమెరికాకూ, ఐరోపాకూ విరుద్ధమైన పద్ధతిలో భారతదేశంలో ప్రణాళికకు ప్రముఖ పెట్టుబడిదార్లు సైతం మద్దతు పలికారు. వైస్‌రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో ప్రణాళిక, అభివృద్ధికోసం ఒక సభ్యుడుండేవాడు. 1945లో ఎనిమిది మంది ప్రముఖ పారిశ్రామికవేత్తలు, బాంకర్లు కలిసి (వారిలో జాన్ మత్తయ్ ఒకరు) 'ఎ ప్లాన్ ఆఫ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఫర్ ఇండియా' అనే పుస్తకాన్ని ప్రచురించారు.[3] 'బొంబాయి ప్రణాళిక' అనే వెక్కిరింపు పేరుతో వ్యవహరించబడే ఆ ప్రణాళిక ముందుచూపున్న అనేక సూచనలు చేయడమే కాకుండా జాతీయ ప్రణాళికా సంఘం ద్వారా సమగ్రమైన ప్రణాళికలను రూపొందించాలని సిఫారసు కూడా చేసింది. కేంద్ర ప్రభుత్వ అధికారం కింద జాతీయ ప్రణాళికా సంఘంతో కలిసి పనిచేసే ఒక అత్యున్నత ఆర్థిక మండలి ద్వారా వాటిని నిర్వహించాలని పేర్కొంది.[4] వ్యాపార వర్గం నుంచి ఈవిధమైన మద్దతు లభిస్తుందని ఎవరూ అనుకోరు. 1949లో ఫిస్కల్ కమిషన్ నివేదిక ఈ అంశాన్ని స్పష్టం చేసింది. ఫిస్కల్ కమిషన్ పంపిణీ చేసిన ప్రశ్నావళికి వచ్చిన సమాధానాలు దేశంలో ఆర్థిక కార్యక్రమాల కోసం సమగ్రమైన ప్రణాళికతో కూడిన వ్యవస్థకు అన్ని వర్గాల వాళ్లూ అనుకూలంగా వున్నట్టు స్పష్టంచేశాయి.[5]

అయినప్పటికీ, ప్రణాళిక సమాఖ్య వ్యవస్థ మీద ఎలాంటి ప్రభావం చూపిస్తుందనే అంశంపై రాజ్యాంగ రచనా కాలంలో సరైన అవగాహన లేకుండేది. ప్రణాళికా సంఘం ఫైనాన్స్ కమిషన్లను వెనక్కి నెట్టేస్తుందని కచ్చితంగా ఎవరూ అనుకోలేదు. ఆ కమిషన్ల పరిధి రాజ్యాంగం నెలకొల్పిన సమాఖ్య ఆర్థిక వ్యవస్థలోని ప్రణాళికేతర అంశాలకు పరిమితం చేయబడుతుంది. సమాఖ్య స్వరూపాన్ని ప్రణాళిక సమాఖ్య నిబంధనలకు అనుగుణంగా లేదా అంతకంటే ఎక్కువగా తీర్చిదిద్దుతుందని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఊహించలేదు. అయినప్పటికీ, భారతీయ సమాఖ్య పరిధిలో ప్రధాన పార్టీ రాజకీయ స్థితితో పాటు ప్రణాళికకు కూడా దేశాన్ని సుసంఘటిత పరిచే శక్తి వుందని కాలమే తేల్చి చెప్పింది.[6]

---

*3. పి.ఠాకూర్ దాస్, ఇతరులు, ఎ ప్లాన్ ఆఫ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ ఫర్ ఇండియా.*

*4. పై పుస్తకంలోనే, పే.8.*

*5. భారత ప్రభుత్వం, రిపోర్ట్ ఆఫ్ ది ఫిస్కల్ కమిషన్, పే.254.*

*6. ఆనాటి కేంద్ర హోం మంత్రి, ప్రణాళికా సంఘం సభ్యుడు గుల్జారీ లాల్ నందా మొదట్లో కాంగ్రెస్ ప్రోత్సాహం అందించి, ప్రణాళికలను సంఘటితపరిచే శక్తిగా వ్యవహరిస్తేనే భారతదేశంలో ప్రణాళికావిధానం విజయవంతమవుతుంది అని అన్నారు. 1950 జనవరిలో నందా 'ది రోల్ ఆఫ్ ప్లానింగ్ ఇన్ ఎ ఫెడరల్ సిస్టం' పేరుతో రాసిన ఒక నోట్‌లో; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎ/50.*

Poor Students Book - Free Cost Education

## భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య - రాజ్యాంగం

'భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండును, అలాంటి స్వభావమే వున్న ఇతర డిమాండ్లను నెరవేర్చడమనేది భారత నూతన రాజ్యాంగ రూపకల్పన లోని అత్యంత క్లిష్టమైన సమస్యలలో ఒకటి' అన్నారు బి.ఎన్.రావు.[7] రాజ్యాంగ నిర్ణయ సభ కొనసాగిన మూడేళ్లూ ఈ సమస్యకూడా కొనసాగినందువల్ల బి.ఎన్.రావు చెప్పినమాట వాస్తవమేనని స్పష్టమవుతుంది. అయితే గట్టి ఒత్తిళ్లు వచ్చినప్పటికీ రాజ్యాంగ నిర్ణయ సభ ఈ సమస్యను పరిష్కరించేందుకు పూనుకోలేదు. భాష, సంస్కృతుల ప్రాతిపదికన రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలన్న డిమాండు రాజ్యాంగంలోని అధికరణం-3ను తీసుకొచ్చింది.

రెండు రాష్ట్రాలను కలిపి ఒకే రాష్ట్రంగా చేసేందుకు లేదా ఒక రాష్ట్రం నుంచి కొంత భాగాన్ని విడదీసి కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు, ఏ రాష్ట్రప్రదేశాన్నైనా విస్తరించేందుకూ తగ్గించేందుకూ వాటి సరిహద్దులను సవరించేందుకూ, రాష్ట్రం పేరును మార్చేందుకూ అధికరణం-3 పార్లమెంటుకు వీలు కల్పించింది. అయితే సంబంధిత రాష్ట్ర (రాష్ట్రాల) శాసనసభ (ల) అభిప్రాయాలను తెలుసుకుని రాష్ట్రపతి సిఫారసు చేస్తే తప్ప ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరుగదు. రాజ్యాంగాన్ని సవరించడం అనే సంక్లిష్టమైన చర్యతో నిమిత్తంలేకుండానే పార్లమెంటు ఈవిధంగా భారతదేశ స్వరూపాన్ని మార్చేయవచ్చు.[8]

అధికరణం-3కు పూర్వోదాహరణ 1935 చట్టంలోని సెక్షన్ 290. దాని ప్రకారం వెస్ట్ మినిస్టర్‌లో వున్న అప్పటి పార్లమెంటుకు ప్రాదేశిక సరిహద్దులను మార్చే అధికారం వుండేది. నిజానికి ఆ సెక్షన్ ఆస్ట్రేలియా రాజ్యాంగంలోని 6వ అధ్యాయాన్ని అనుసరిస్తూ రూపొందించడింది. అయితే ఈ అన్ని నిబంధనలకు అమెరికన్ రాజ్యాంగంలోని 4వ అధికరణంలోని 3వ సెక్షన్ అసలు మూలం.

బి.ఎన్.రావు 1947 మేలో కేంద్ర రాజ్యాంగానికి సమర్పించిన తన మెమొరాండమ్‌లో సెక్షన్ 290 లాంటి నిబంధనను చేర్చారు. కేంద్ర రాజ్యాంగ కమిటీ ఆయన సిఫారసును ఆమోదించింది. యుసిసి, పిసిసిల సంయుక్త సబ్ కమిటీ మద్దతుతో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉపకమిటీ అభిప్రాయం తీసుకుని ఆ నిబంధనను తన నివేదికలో

---

*7. బి.ఎన్.రావు, కాన్‌స్టిట్యూషనల్ ప్రిసీడెంట్స్, ఫస్ట్ సిరీస్, పే.17.*

*8. అధికరణం-3 కు తోడు అధికరణం-2 వుంది. అందులో పార్లమెంటు తనకు సబబు అనిపించిన నియమాలు, పరిస్థితులను బట్టి యూనియన్ ప్రతిపాదనను, లేదా కొత్త రాష్ట్రాల ఏర్పాటును అంగీకరించవచ్చు అని వుంది. 2వ 3వ అధికరణాలను రూపొందిస్తున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల మనసులో సంస్థానాలను యూనియన్‌లో విలీనం చేసుకోవడం జరుగుతుందనే ఆలోచన వుండివుంటుందనడంలో ఎలాంటి సందేహంలేదు. ఈ అంశంపై చర్చకోసం ఈ అధ్యాయంలోని తదుపరి భాగం చదవండి. 1955, ఐదవ సవరణ చట్టం అధికరణం 3 లోని నిబంధనను స్వల్పంగా మార్చింది. అభిప్రాయాలు తెలుసుకునేందుకు రాష్ట్రపతి ఈ బిల్లును రాష్ట్ర శాసన సభకు తప్పనిసరిగా పంపాలి అని చేర్చారు.*

Poor Students Book - Free Cost Education

చేర్చింది. దాని పూర్వోదాహరణ 1935 చట్టంలోనూ, ఆస్ట్రేలియా రాజ్యాంగంలోనూ వున్నట్టు పేర్కొంది. అయితే ఈ తొలిరూపంలోని నిబంధనలో కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేముందు లేదా ప్రస్తుత రాష్ట్ర సరిహద్దులను మార్చే ముందు పార్లమెంటు సంబంధిత రాష్ట్రం యొక్క 'సమ్మతి'ని పొందాలని వుండింది.[9] ఈ క్లాజులోని పదజాలం ముసాయిదా కమిటీకి కొంత ఇబ్బందికరంగా అనిపించింది.

రెండో రోజు బి.ఎన్.రావు సమర్పించిన ముసాయిదా రాజ్యాంగాన్ని పరిశీలించేటప్పుడు ముసాయిదా కమిటీ ఈ క్లాజును కూడా చేపట్టింది. 'ప్రతిపాదిత మార్పులకు గురయ్యే రాష్ట్రాల ఆమోదాన్ని పొందాల్సిన అవసరం పార్లమెంటుకు లేదనీ, మామూలుగా ఆ రాష్ట్ర శాసన సభల 'అభిప్రాయం' తెలుసుకుంటే చాలునని' కమిటీ నిర్ణయించింది. చాలామంది సభ్యులు ముసాయిదా నిబంధన ఈ రూపంలో వుంటే ఆయా రాష్ట్రాలలో అల్ప సంఖ్యాకులుగా వున్న బృందాలకు తగిన రక్షణ కల్పించలేదని భావించినట్టున్నారు. ఆ మరుసటి రోజు ముసాయిదా కమిటీ ఈ అధికరణానికి మరో నిబంధనను చేర్చింది. దాని ప్రకారం (రాష్ట్ర విభజన/కొత్త రాష్ట్రాల ఏర్పాటు) బిల్లులు కేంద్ర ప్రభుత్వం ద్వారా మాత్రమే పార్లమెంటులో ప్రవేశపెట్టబడాలనీ, అదైనా సరిహద్దు మార్పులకు గురయ్యే రాష్ట్రాల శాసన సభలో మెజారిటీ సభ్యులు బిల్లు ప్రవేశపెట్టాలని లిఖిత పూర్వకంగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పుడే ఆపని చేయాలని మార్చారు. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాలను తెలుసుకోవాలన్న నిబంధనను అప్పుడు కూడా అలాగే వుంచారు. ఆ మరుసటి రోజు నిబంధనల్లో మరో రక్షణను పొందుపరిచారు: రాష్ట్ర సరిహద్దులను మారుస్తూ పార్లమెంటులో బిల్లును ప్రవేశపెట్టడానికి ముందు, అందుకు సంబంధించిన అన్ని రాష్ట్రాల శాసన సభలు ఆమేరకు ప్రభుత్వపరమైన చర్య తీసుకోవాల్సిందిగా కేంద్రాన్ని కోరాల్సి వుంటుంది.[10]

ఆరువారాల తరువాత 1948 జనవరి 19నాడు కమిటీ ఈ నిబంధనలను ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం–3లో పొందుపరచినవిధంగా ఆమోదించింది. దాని ప్రకారం రాష్ట్రాల సరిహద్దులను మార్చే బిల్లులను – సంబంధిత రాష్ట్ర ప్రతినిధుల సమ్మతి తీసుకుని (లిఖితపూర్వకంగా అని పేర్కొనలేదు) లేదా ఆ రాష్ట్ర శాసన సభలో చేసిన తీర్మానం ప్రాతిపదికగా మాత్రమే కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టాలి.[11] అయితే ఈవిధంగా ముసాయిదా రాజ్యాంగం ప్రచురించబడిన నెలరోజుల తరువాత బి.ఎన్.రావు సూచన మేరకు అధికరణం–3ను మళ్లీ గతంలో మాదిరిగానే వుంచాలని ముసాయిదా కమిటి నిర్ణయించింది. రాష్ట్ర సరిహద్దులను మార్చే బిల్లులను పార్లమెంటులో రాష్ట్రపతి సిఫారసు మేరకే ప్రవేశపెట్టాలనీ, సంబంధిత రాష్ట్ర శాసన సభల అభిప్రాయాన్ని పార్లమెంటు కేవలం తెలుసుకుంటేచాలు అని బి.ఎన్.రావు సూచించారు. ముసాయిదా

---

*9. యుసిసి నివేదిక, పేరా2, 3; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.46–47.*

*10. సమావేశ మినిట్స్, తేది 29,30 అక్టోబర్ 1947; ఐఎన్ఎ.*

*11. సమావేశ మినిట్స్, తేది 19 జనవరి 1948; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

కమిటీ సభ్యులు ఈ మేరకు అధికరణం 3 పదజాలాన్ని మార్చి ఆమోదంకోసం రాజ్యాంగ నిర్ణయ సభకు పంపించారు.[12]

ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే ముసాయిదా కమిటీ సభ్యులూ, కాంగ్రెస్ నాయకులూ భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్యను సమాఖ్య వ్యవస్థ పరిధిలోనే పరిష్కరించేందుకు, అదేసమయంలో అల్పసంఖ్యాకుల ప్రయోజనాలను కూడా కాపాడేందుకు ఒక మార్గాన్ని కనుగొనే ప్రయత్నం చేసినట్టు అనిపిస్తుంది. మొదట్లో భాష ప్రాతిపదికన రాష్ట్రాలను పునర్విభజించాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించిన ప్రత్యేక పాలకవర్గం నేతలు (చూ. పే. 277,278) – ఈ పద్ధతిలో గనక కొత్త రాష్ట్రాల ఏర్పాటు ప్రక్రియను కొంతకాలం వాయిదా వేసివుంటే అంత అసహనానికి గురైవుండేవారు కాదేమోనని కూడా అనిపిస్తుంది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు ఇక తప్పదు అని గ్రహించిన తరువాత పార్టీ నాయకత్వం చివరికి ఒత్తిడిని తగ్గించేందుకు రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు సులువైన పద్ధతిని ఎంచుకుంది. అల్పసంఖ్యాకుల ప్రయోజనాల విషయానికివస్తే డా. అంబేద్కర్ వివరించినట్టు – సంబంధిత ప్రాదేశిక శాసన సభలో ప్రతికూల ఓట్ల వల్ల అల్పసంఖ్యలో వున్నవర్గం గొంతు పూర్తిగా నొక్కివేయబడకుండా నిరోధించేందుకు ముసాయిదా కమిటీ బి.ఎన్.రావు సూచించిన పద్ధతిని ఎంచుకుంది.[13]

అయితే ఈ ముసాయిదా నిబంధనతో రాజ్యాంగ నిర్ణయ సభలోని ప్రతి ఒక్కరూ ఏమీ సంతృప్తి పడలేదు. 'అధికరణం–3 ద్వారా పార్లమెంటుకు 'తిరుగులేని అధికారాన్ని' ఇవ్వడం రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమనీ, ఎందుకంటే పార్లమెంటు మెజారిటీ అనేది అన్ని రాష్ట్రాల అభిప్రాయాలనేమీ ప్రతిబింబించదు' అని అయ్యర్ అన్నారు. కానీ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు పట్ల 'ఏకాభిప్రాయం' ఏర్పడటం వల్ల 'సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాల సమ్మతి తీసుకోవాలనే నిబంధనను మూడేళ్ల కాలానికి పక్కనపెట్టవచ్చు అని ఆయన భావించారు.[14] ఈ రెండు అభిప్రాయాలతో రాజ్యాంగ నిర్ణయ సభలోని చాలామంది సభ్యులు ఏకీభవించారు. అయితే మూడేళ్ల పరిమితిని మాత్రం కొద్ది మంది సమర్థించారు. తమ ముందున్న ఈ నిబంధన లోటుపాట్లకంటే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు అంశం మీద ఎక్కువగా చర్చించి సభ అధికరణం–3ను ఆమోదించింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య పరోక్ష ప్రభావం రాజ్యాంగ స్వరూపంపై ఏ మేరకు పడివుంటుందో అంచనా వేయడం దాదాపు అసాధ్యం. ఉదాహరణలు తక్కువే

---

*12. బి.ఎన్.రావు సలహా కోసం చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎం/48. ముసాయిదా కమిటీ నిర్ణయం కోసం చూ. సమావేశ మినిట్స్, తేది 28 మార్చి 1948; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ I–డి/48. అప్పటికి మాజీ సంస్థానాల ప్రభుత్వాల సమ్మతి ఇంకా అవసరమనే వుంది.*

*13. సిఎడి VII, 7, 439 ఎఫ్ఎఫ్.*

*14. అయ్యర్, అధికరణం 3 పై రాసిన ఒక నోటులో, తేదీ లేదు, కానీ బహుశా 1948 వసంతకాలంలోనో వేసవి కాలంలోనో రాసివుంటారు, అయ్యర్ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

అయినా వేర్పాటువాద శక్తుల భయమే బలమైన కేంద్ర ప్రభుత్వ ఆలోచనకు ఊత మిచ్చిందని భావించవచ్చు. పి.ఎస్.దేశముఖ్ సారథ్య సంఘానికి సమర్పించిన ఒక తీర్మానంలో ఇదే భావాన్ని వ్యక్తం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల వివాదం వల్ల రేగిన 'తీవ్ర భావోద్వేగాలతో పాటు అనేక కారణాల వల్ల ఇక ముసాయిదా రాజ్యాంగాన్ని మరచిపోవాలనీ, దాని స్థానంలో భారతదేశానికి రాజ్యాంగ నిర్ణయ సభ ఒక ఏకకేంద్ర రాజ్యాంగాన్ని తయారుచేయాలనీ' ఆయన సూచించారు.[15] మౌలానా ఆజాద్ రాసిన నోటు ఇందుకు మరో ఉదాహరణ. దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండు ఇతర ప్రత్యేక ధోరణలు పెరిగిపోతున్నాయి కాబట్టి దేశ సమగ్రతను కాపాడేందుకు కొత్త రాజ్యాంగంలో కేంద్రానికి తిరుగులేని అధికారాన్ని కల్పించడమే ఏకైక మార్గం' అని ఆజాద్ పేర్కొన్నారు.[16] జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్ భాయ్ పటేల్‌లు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును గట్టిగా వ్యతిరేకించారు. ప్రత్యేకించి ఆ సమయంలో ఇది అనవసరమని వాళ్లు భావించారు. అయితే ఆ సాకుతో వాళ్లు బలమైన కేంద్రాన్ని సమర్థించారనేందుకు మాత్రం ఆధారాలు లేవు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును సమర్థించే వాళ్లు రాజ్యాంగ నిర్ణయ సభలో చాలామందే వుండేవాళ్లు. కాని వారు తమనితాము వేర్పాటు వాదులుగా లేదా విచ్ఛిన్నకర ధోరణులుకు ప్రాతినిధ్యం వహిస్తున్నవారిగా ఏమీ భావించుకోలేదు. భారతదేశ నిర్మాణాత్మక ఐక్యతే వాళ్ల లక్ష్యం, దేశం అన్నివిధాలా బాగుండాలనే వాళ్లు ఆకాంక్షించారు.[17] రాజ్యాంగ నిర్ణయ సభ్యులు భారత జాతిని భారతీయుల నుంచి రక్షించే రాజ్యాంగం కావాలని ఎందుకు కోరుకుంటారు?

ఆమాటకొస్తే భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటువల్ల కలిగే ఏ దుష్ప్రభావాల నుంచైనా భారత దేశ ఐక్యతను రాజ్యాంగం కాపాడగలుగుతుందా? ఏమో సందేహమే. కేంద్ర ప్రభుత్వాన్ని శక్తివంతంగా తయారుచేసి, సమాఖ్య నిర్మాణాన్ని పటిష్టంగా మార్చి, రాష్ట్రాలు తమ ఆర్థికావసరాల కోసం కేంద్రంపై ఆధారపడేవిధంగా చేసినప్పుడే వేర్పాటు వాద భావోద్వేగాలు పెచ్చరిల్లకుండా కొంతమేరకు అడ్డుకోవచ్చు. అప్పటికి కొంత కాలంక్రితం దేశంలో జరిగిన సంఘటనలు, ప్రజాభద్రతకు ఏర్పడిన ముప్పు, అవసరం ప్రాతిపదికగా రెవెన్యూను పంపిణీ చేయాలన్న రాష్ట్రాల డిమాండ్ మొదలైన వాటికి ప్రతిస్పందనగా రాజ్యాంగ నిర్ణయ సభ అప్పటికే కఠినమైన సమాఖ్య వ్యవస్థను రూపొందించింది. అయితే భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం విస్తరిస్తున్న ఉద్యమాన్ని రాజ్యాంగ నిబంధనలు

---

*15. 1949 మే 19 నాటి సారథ్య సంఘం సమావేశంలో చర్చకోసం సమర్పించిన తీర్మానం; సమావేశ మినిట్స్, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2-ఎస్/48.*

*16. మౌలానా ఆజాద్ 'ఎడ్యుకేషన్ ఇన్ ది యూనియన్ అండ్ కంకరెంట్ లిస్ట్స్' అనే పేరుతో రాసిన ఒక నోట్‌లో, తేది 18 నవంబర్ 1948; మున్షీ పత్రాలు.*

*17. 1947 నవంబర్ 29 నాటి హిందుస్థాన్ టైమ్స్ పత్రికలోని ఒక ప్రకటన నుంచి. దీనిపై ఆరుగురు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సంతకాలు చేశారు: దివాకర్, పటస్కర్, నిజలింగప్ప, మునావల్లి, జేథే, ఎస్.వి.కృష్ణమూర్తి.*

Poor Students Book - Free Cost Education

అణిచివేయగలవనే ఉద్దేశంతో మాత్రం ఆ పనిచేయలేదు. రాజ్యాంగ నిర్ణయ సభ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు సమస్యను రాజ్యాంగ నిర్మాణంతో సంబంధంలేని ప్రత్యేక సమస్యగా చూసింది. రాజేంద్ర ప్రసాద్ వివిధ డిమాండ్ల గురించి ప్రస్తావిస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాల అంశాన్ని కేంద్ర రాజ్యాంగ కమిటీ, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ చేపట్టాలని చెప్పారు. అయితే 'ఆ కమిటీలు రూపొందించబోయే నమూనా రాజ్యాంగానికి (రాజ్యాంగాలకు) భాషాప్రయుక్త రాష్ట్రాలతో నిమిత్తం లేదు' అని రాజ్యాంగ నిర్ణయ సభకు వివరించారు.[18] క్లుప్తంగా చెప్పాలంటే, రాష్ట్రాలకూ కేంద్రానికీ మధ్య నుండే సంబంధాల విషయంలో ఆ రాష్ట్రాలు ఏ ప్రాతిపదికన ఏర్పడ్డాయి అనే అంశంతో సంబంధం లేదు.

భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటంవల్లా, స్వాతంత్ర్యానంతరం భాషాపరమైన ఉపజాతీయవాదం పెరిగిపోవడం వల్లా రాష్ట్రాలకూ కేంద్రానికీ మధ్య రాజ్యాంగపరమైన సంబంధం ఏమీ దెబ్బతినలేదు. భాషా వాదం భారత దేశ ఐక్యతకు ప్రమాదకరం కావచ్చు. కానీ 1953 కు ముందు అవిభక్త మద్రాసు రాష్ట్రానికి న్యూఢిల్లీతో ఎలాంటి సంబంధం వుండేదో ఇప్పుడు తమిళం మాట్లాడే మద్రాసుకూ, తెలుగు మాట్లాడే ఆంధ్రాకూ న్యూఢిల్లీతో అలాటి సంబంధాలే వున్నాయి. కాకపోతే ఈ ఉప జాతీయవాద భావన 'కేంద్ర అతిక్రమణలకు వ్యతిరేకంగా ఏమైనా పనిచేస్తుందేమో' అని కె.ఎం.పణిక్కర్ అన్నారు గానీ అది ఇంకా రుజువు కాలేదు. ఒక్క మద్రాసు రాష్ట్రం విషయంలో కొంతమేరకు తప్ప భారతదేశంలో ఎక్కడా ప్రాంతీయవాదానికి కేంద్రంతో పెద్దగా తగవులేదు. కాకపోతే ఇతర ప్రాంతాలతో పోటీ పెరిగివుండవచ్చు. అన్ని రాష్ట్రాలూ కేంద్రం ప్రాపకాన్నీ, ఎక్కువ లాభాన్నీ కోరుకుంటాయి.[19]

భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య అధికరణం-3 నిబంధనల్లో మినహా రాజ్యాంగ రచన మీద మరెక్కడా ప్రభావం చూపకపోయినప్పటికీ అది రాజ్యాంగ నిర్ణయ సభలో తరచూ ప్రస్తావనకు వచ్చింది. అందువల్ల ఈ నిబంధనల్లో కొన్నింటి గురించి మనం క్లుప్తంగా చర్చిద్దాం. కాంగ్రెస్ పార్టీ అంతకు ముందు మూడు దశాబ్దాలుగా అనుసరించిన విధానం మూలంగానే భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య రాజ్యాంగ నిర్ణయ సభలో చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ 1920 నాటి నాగపూర్ సమావేశంలో తన పరిపాలనా వ్యవస్థను భాషా యూనిట్ల ప్రాతిపదికన వ్యవస్థీకరించింది. ఆనాటి నుంచీ బ్రిటిష్ ఏర్పాటు చేసిన ప్రావిన్సుల సరిహద్దులు నిరంకుశంగా, అవకతవకలతో వున్నాయన్న విమర్శలు మొదలయ్యాయి. నెహ్రూ రిపోర్టు 'ఆయా ప్రాంతాల ఆకాంక్షలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుని, సంబంధిత ప్రాంత భాషపర ఐక్యతను దృష్టిలో పెట్టుకుని'

---

*18. సిఎడి III, 3, 473; 30 ఏప్రిల్ 1947.*

*19. పణిక్కర్, ది ఫౌండేషన్స్ ఆఫ్ న్యూ ఇండియా, పే.242. భారతదేశ ఐక్యత ఎదుర్కొంటున్న భాషావాదం ప్రమాదం గురించి బహుశా మరీ నిరాశావాదంతో కూడుకున్నప్పటికీ సవివరమైన విశ్లేషణ గురించి చూ. సెలిగ్, హారిసన్, ఇండియా ది మోస్ట్ డేంజరస్ డికేడ్స్.*

Poor Students Book - Free Cost Education

ప్రావిన్సులను తిరిగి ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది.[20] ప్రతి భాషా సమూహంవారూ తమ ప్రత్యేక ఆకాంక్షలను దేశానికి స్వాతంత్ర్యం రాగానే నెరవేరుతాయని ఆశించారు. రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత వారి ఆకాంక్షలన్నీ రాజ్యాంగ నిర్ణయ సభ మీద కేంద్రీకృతమయ్యాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాలపట్ల ప్రత్యేక పాలకవర్గ నేతల వ్యతిరేకత, వారి మాటల్లో వ్యక్తమైన వైరుధ్యం, వివిధ భాషా సమూహాల ఆకాంక్షల మీద నీళ్లు జల్లి అసహనానికి గురిచేసింది. 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడేవరకూ, 1956లో రాష్ట్రాల పునర్విభజన జరిగే వరకూ ఈ పరిస్థితి అలాగే కొనసాగింది.

భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండ్ల విజృంభణ 1946 ఆగస్టులో అంటే రాజ్యాంగ నిర్ణయ సభకు ఎన్నిక జరిగి ఒక నెలపై కొద్ది రోజులు గడిచిన తరువాత ఎక్కువయింది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడూ, ఆ తర్వాత 1948లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన నేత అయిన పట్టాభి సీతారామయ్య భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాటు చేయాలని పిలుపు నిచ్చారు. 'అన్నింటికంటే ముందు పరిష్కరించాల్సిన సమస్యగా రాజ్యాంగ నిర్ణయ సభ దీనిని పరిగణించాలలి' అన్నారు.[21] ఆ తరువాతి మాసాల్లో కూడా ఈ ఉద్యమానికి ఆయనే నాయకత్వం వహించారు. 1946 డిసెంబర్ 8న అంటే రాజ్యాంగ నిర్ణయ సభ ప్రారంభోత్సవ సమావేశం జరగడానికి సరిగ్గా ఒక్క రోజు ముందు భాషా ప్రయుక్త రాష్ట్రాల మద్దతుదార్లు న్యూ ఢిల్లీలో సమావేశమయ్యారు. అందులో పట్టాభి సీతారామయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండ్‌ను పునరుద్ఘాటించారు. భాష ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేసే సూత్రాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించాలనీ, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కోసం ఒక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలనీ ఆ సమావేశం ఒక తీర్మానం చేసింది. రాజ్యాంగ నిర్ణయ సభ మొదటి సదస్సులో మొదటి మూడు వారాల్లో ఇలాంటి నాలుగు తీర్మానాలను సమర్పించారు. ఈ డిమాండును సమర్థించిన వాళ్లలో ఒక కేంద్ర సహాయ మంత్రి, కేంద్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్, భవిష్యత్తులో ముసాయిదా కమిటీ సభ్యుడు కాబోయే ఒక నేత, ముగ్గురు ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు, ఇతర కాంగ్రెస్ అధికారులూ వున్నారు.[22] బాబూ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సారథ్య సంఘం మొదటి సమావేశంలో రాజ్యాంగ నిర్ణయ సభ భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్యను అప్పుడు చేపట్టే స్థితిలో లేదని తీర్మానించారు.[23] ఆ

*20. నెహ్రూ రిపోర్ట్, పే. 61.*

*21. ది హిందుస్థాన్ టైమ్స్, 31 ఆగస్ట్ 1946.*

*22. ఈ తీర్మానాల వివరాల కోసం చూ. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2–ఎస్/48. వీటికి మద్దతు తెలిపిన వారిలో ఆర్.ఆర్.దివాకర్, కె.వి.రావు, బి.ఎం.గుప్తా, నలవదే, ఎస్.కె.పాటిల్, జెధె, పటాస్కర్, మానె, నిజలింగప్ప, ఎం.ఎ.అయ్యంగార్, నీలం సంజీవరెడ్డి, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, వి.సి.కె.రావు, నరసింహ రాజు, డి.పి.ఖైతాన్, హెచ్.సీతారామరెడ్డి, బి.శివరావు, పి.సుబ్బరాయన్ వున్నారు.*

*23. సమావేశ మినిట్స్, తేది 23 జనవరి 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు. ఆ సమయంలో సారథ్య సంఘం సభ్యుల్లో భాషా ప్రయుక్త రాష్ట్రాలకు అనుకూలమైన తీర్మానాలకు మద్దతు తెలిపిన వాళ్లు ముగ్గురున్నారు: ఎం.ఎ.అయ్యంగార్, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్, ఎస్.ఎన్.మానే.*

Poor Students Book - Free Cost Education

సమావేశంలో వల్లభ్‌భాయ్ పటేల్, మౌలానా ఆజాద్‌లు కూడా పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ కొనసాగినంత కాలం అదే మాట మీద వుండిపోయింది. అయితే లక్ష్యాల తీర్మానం మాత్రం భారతదేశం సంస్థానాలతో, ప్రావిన్సులతో కలగలిసి వుంటుంది కాబట్టి 'వాటి సరిహద్దులు ఇప్పుడున్నట్టు వుండాలా ఇతరత్రావుండాలా అనేది రాజ్యాంగ నిర్ణయ సభ నిర్ణయిస్తుందంటూ భవిష్యత్తులో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ అవకాశాలున్నాయన్న అంశాన్ని సూచనప్రాయంగా తెలియజేసింది.[24]

1947 తొలి మాసాల్లో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండు పట్ల అసహనం వ్యక్తం చేసినప్పటికీ ఒత్తిడి అలాగే కొనసాగింది. చివరికి ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ కలిసి ఈ సమస్య పరిష్కారం కోసం ఒక జాయింట్ కమిటీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను నాయకత్వం అంగీకరించింది. 1947 జూన్ 12న ఆ కమిటీ పట్టాభి సీతారామయ్య నాయకత్వంలో సమావేశమై స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, వీలైతే ఇతర కొత్త రాష్ట్రాల ఏర్పాటును చేపట్టేందుకు ఒక కమిషన్‌ను నియమించాలని ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆ కమిషన్ కొత్తగా ఏర్పడిన ఏ రాష్ట్రాన్నైనా సకాలంలో రాజ్యాంగంలో చేర్చాల్సి వుంటుంది.[25]

స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచీ ఉద్యమం ఇంకా ఉధృతమయింది. కేవలం 'ఆంధ్ర మాత్రమే కాకుండా ఇతర భాషా ప్రయుక్త ప్రాంతాలనూ వాటికి సంబంధించిన అన్ని విషయాలనూ పరిశీలించేందుకు' ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ముసాయిదా కమిటీ సిఫారసు చేసింది.[26] అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధపడలేదు. ఈ నిర్లిప్తత పట్ల బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆందోళన చెందారు. నెహ్రూ, పటేల్‌లను కలిసి వెంటనే ఆ విషయంలో చర్య తీసుకునేలా చూడమని 1948 ఏప్రిల్ 9న బి.ఎన్.రావుకు చెప్పారు.[27] ఆ తర్వాత బహుశ ఒక నెలలోపలే ఈ అంశంమీద నిర్ణయం తీసుకున్నారు. 1948 మే మధ్య భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిషన్ కోసం ప్రతినిధులను సూచించివలసిందిగా కోరుతూ రాజేంద్ర ప్రసాద్ వివిధ ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకు ఒక లేఖ రాశారు.[28] అయితే అదే గనక నిజంగా జరిగివుంటే ఆ

---

*24. సిఎడి I, 5, 57.*

*25. సమావేశ మినిట్స్, తేది 12 జూన్ 1947; ఐఎన్ఎ. భారత సమాఖ్యలోని కాన్‌స్టిట్యుయెంట్ యూనిట్స్‌ని రాజ్యాంగంలో ఒక షెడ్యూల్‌లో 1935 చట్టంలోని సెక్షన్ 46లో మాదిరిగా పేర్కోవాలని అనుకున్నారు. అయితే 1950కి ముందు ఏ భాషా ప్రయుక్త రాష్ట్రమూ ఏర్పడలేదు కాబట్టి రాజ్యాంగం షెడ్యూల్ I లో కొత్త రాష్ట్రాన్ని చేర్చలేదు.*

*26. ముసాయిదా రాజ్యాంగం, పాదసూచిక, పేజి 159.*

*27. రాజేంద్ర ప్రసాద్ బి.ఎన్.రావుకు రాసిన ఒక లేఖలో, తేది 9 ఏప్రిల్ 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, రాండమ్ లెటర్స్ ఫైల్.*

*28. 1948 మే 16 నాటి లేఖలు, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–పి/48.*

Poor Students Book - Free Cost Education

భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిషన్ భాషా ప్రయుక్త రాష్ట్రాల మద్దతుదార్లతో ఏర్పడి వుండేది. ప్రభుత్వంగానీ, నెహ్రూ, పటేల్‌లు గానీ అందుకు సానుకూలంగా లేకపోవడంతో రాజేంద్ర ప్రసాద్ ఆలోచన ఫలించలేదు. ఆతరువాత 1948 జూన్ 17న బీహార్‌కు చెందిన పెద్దగా పేరులేని కాంగ్రెస్ సభ్యుడు జె.ఎన్.లాల్; కేంబ్రిడ్జి పట్టభద్రుడైన గ్రేస్ ఇన్ లాయర్, పదవీ విరమణ చేసిన భారత సీనియర్ సివిల్ సర్వీస్ అధికారి పన్నాలాల్‌లు సభ్యులుగా, అలహాబాద్ హైకోర్టు రిటైర్డ్ జడ్జి ఎస్.కె.దార్ చైర్మన్‌గా భాషా ప్రయుక్త రాష్ట్రాల కమిషన్‌ను ఏర్పాటు చేశారు. ఆ కమిషన్‌ను 'దార్ కమిషన్' అన్న పేరుతో వ్యవహరించేవారు.

దార్ కమిషన్ ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపిన తరువాత 'కేవలం లేదా ప్రధానంగా భాష ప్రాతిపదికన రాష్ట్రాలను ఏర్పాటు చేయడం భారతదేశ విస్తృత ప్రయోజనాల రీత్యా మంచిదికాదనీ, ఆ పని చేయవద్దనీ' తీర్మానించింది.[29] దార్ కమిషన్ తన నివేదికను 1948 డిసెంబర్ 10న సమర్పించింది. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఉద్యమానికి అనధికారిక నాయకుడైన పట్టాభి సీతారామయ్య (అంతకు ముందు అక్టోబర్‌లోనే ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు)తో సహా అనేక మంది ఇతర మద్దతుదార్లకు దార్ కమిషన్ నివేదిక ఏమాత్రం రుచించలేదు. ఆ నివేదిక వెలువడిన ఎనిమిది రోజుల తరువాత జైపూర్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ వార్షిక సమావేశంలో జెవిపి కమిటీని ఏర్పాటు చేస్తూ ఒక తీర్మానం చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల అంశంపై మరో సారి దృష్టి సారించేందుకు ఏర్పాటైన జెవిపి కమిటీలో జవహర్ లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్, పట్టాభి సీతారామయ్య సభ్యులు. నిజానికి వాళ్ల పేర్లలోని మొదటి అక్షరాలతోనే ఆ కమిటీకి 'జెవిపి కమిటీ' అనే పేరొచ్చింది.[30]

1949 ఏప్రిల్ 1న జెవిపి కమిటీ తన నివేదికను సమర్పించింది. అందులో సమస్యను కూలంకషంగా విశ్లేషించారు. అయితే కమిటీకి వున్న స్వీయ ఇబ్బందులూ, భారతదేశాన్ని బాధిస్తున్న సందిగ్ధతా రెండు వాక్యాల్లో వ్యక్తమయ్యాయి: 'కొత్త రాష్ట్రాల ఏర్పాటుకు ఇది సరైన సమయం కాదని మేము భావిస్తున్నాము. అయితే ప్రజల భావోద్వేగాలు పట్టుసడలకుండా అలాగే తీవ్రస్థాయిలో కొనసాగితే మాత్రం ప్రజాస్వామికవాదులుగా మనం దానికి ఒప్పుకోక తప్పదు, కానీ మొత్తం భారతదేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని కొన్ని పరిమితులకు లోబడి ఆపని చేయాల్సి వుంటుంది...'[31] భాషా ప్రయుక్త రాష్ట్రాల మద్దతుదార్లు ఆ నివేదికను చూసి తమకు సగం తలుపులు తెరుచుకున్నట్టుగానే భావించారు. జెవిపి రిపోర్టును వాళ్లు బాహాటంగా స్వాగతించారు. ఆశయ సాధనకోసం తమ ఒత్తిడిని అలాగే కొనసాగించారు.

---

*29. రిపోర్ట్ ఆఫ్ లింగ్విస్టిక్ ప్రావిన్సెస్ కమిషన్, పేరా, 152(1); రిపోర్ట్స్, థర్డ్ సిరీస్, పే.217.*

*30. ఈ సంఘటనల వివరాలకోసం చూ. రాల్ఫ్ రెట్జ్‌లాఫ్, 'ది ఇండియన్ కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ అండ్ ది ప్రాబ్లమ్ ఆఫ్ ఇండియన్ యూనిటీ', పే.471; ముద్రించబడని పిహెచ్‌డి థీసిస్, కార్నెల్ యునివర్సిటీ, 1959.*

*31. భారత జాతీయ కాంగ్రెస్, రిపోర్ట్ ఆఫ్ ది లింగ్విస్టిక్ ప్రావిన్సెస్ కమిటీ, పే.9, 15.*

Poor Students Book - Free Cost Education

అయితే రాజ్యాంగ నిర్ణయ సభ వెలుపల నెలల తరబడి కొనసాగిన గందరగోళపు లాబీయింగ్ వల్ల ఆశించిన ఫలితం రాలేదు. ప్రత్యేక పాలకవర్గం నేతలకు భాషాప్రయుక్త రాష్ట్రాల పట్ల వున్న వ్యతిరేకతే అందుకు ప్రధాన కారణం.[32] నెహ్రూ మాత్రం 'ఒకరకమైన పునర్వ్యవస్థీకరణ 'అనివార్యం' అని భావించారు. కానీ భాషతో పాటు సంస్కృతి, భౌగోళిక పరిస్థితి, ఆర్థిక స్థితిగతులను కూడా పరిగణనలోకి తీసుకోవాలనేది ఆయన ఉద్దేశం. 'భావోద్వేగాలు చెలరేగివున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సమస్య పరిష్కారానికి ప్రయత్నించకూడదు. సమయం పరిపక్వమైనప్పుడు, సరైన సందర్భంలో ఆ పని చేయవచ్చు' అని నెహ్రూ అన్నారు.[33] దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల డిమాండ్లు, ఇతర ప్రత్యేకవాద ధోరణులు పెరగడం పట్ల మౌలానా ఆజాద్ విచారాన్ని వ్యక్తం చేయడం మనకు తెలిసిందే. వల్లభ్ భాయ్ పటేల్ అయితే రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించాలన్న ఆలోచననే గట్టిగా వ్యతిరేకించారు. 1948లో నాగపూర్‌లో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ వల్లభ్‌భాయ్ పటేల్ 'భాషాపరమైన వేర్పాటు వాదం జాతీయ సమగ్రతనూ, ఐక్యతనూ దెబ్బతీస్తుందన్న కఠోర గుణపాఠాన్ని చరిత్ర మనకు నేర్పింది' అన్నారు.[34] రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను రాజేంద్ర ప్రసాద్ పై ముగ్గురికంటే కొంత తక్కువ స్థాయిలో వ్యతిరేకించారు. అయినప్పటికీ ఆయన కూడా 'ప్రస్తుతం మనమంతా ఏదో ఒక ప్రాంతానికో, బృందానికో, సమాజానికో చెందినవారిగా కాకుండా భారతీయులుగా ఆలోచించాల్సిన అవసరం వుంది' అన్నారు.[35] 1950 జనవరిలో రాజ్యాంగాన్ని ప్రారంభిస్తున్నప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును రాజ్యాంగ నిర్మాణంలోని అంశం కాదని ప్రకటించి ఆ భారాన్ని వదిలించుకుంది.

## సంస్థానాలకు రాజ్యాంగాన్ని విస్తరించడం

భారత రాజ్యాంగపర నిర్మాణంలో అన్ని సంస్థానాలనూ విలీనం చేసుకోవాలనే కార్యక్రమం చాలావరకు రాజ్యాంగ నిర్మాణ సభ కొనసాగిన కాలంలోనే పూర్తయింది. 1946 మే 16న కాబినెట్ మిషన్ ప్లాన్ ప్రకటన వెలువడిన నాటి నుంచీ 1956లో రాష్ట్రాల పునర్విభజన జరిగేనాటివరకూ దశాబ్దకాలం పాటు ఈ అంశం నలిగింది. ఆ దశాబ్దం మొదట్లో సంస్థానాలకు భారత యూనియన్‌తో ఎలాంటి సంబంధమూ వుండేదికాదు. కొన్నాళ్ల తరువాత అత్యధిక సంస్థానాలు సమాఖ్య పద్ధతిలో కాకుండా

---

*32. అయితే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు 1949 నవంబర్‌లోనే అంగీకరించింది, కాకపోతే 1953 వరకూ అది వాస్తవరూపం దాల్చలేదు. చూ. వర్కింగ్ కమిటీ సమావేశ మినిట్స్, తేది 16–17 నవంబర్ 1949; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4–ఎ/49.*

*33. సిఎడి VII, 4, 320–1.*

*34. ది హిందుస్థాన్ టైమ్స్, 5 నవంబర్ 1948.*

*35. రాజేంద్ర ప్రసాద్ కలకత్తా మార్వాడి అసోసియేషన్‌కు చెందిన బి.పి.పోద్దర్‌కు రాసిన లేఖలో, తేది 8 ఏప్రిల్ 1948; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–పి/48.*

Poor Students Book - Free Cost Education

ఒక కూటమి పద్ధతిలో యూనియన్ ప్రభుత్వంతో పైపై సంబంధాలను కలిగివున్నాయి. కొన్ని సంస్థానాలైతే పూర్తిగా స్వతంత్ర దేశాలుగా కొనసాగుతామని బెదిరించాయి. అయినప్పటికీ, రాజ్యాంగం ప్రారంభించబడే నాటికి మాజీ సంస్థానాలకూ, యూనియన్‌లోని ఇతర రాష్ట్రాలకూ, గత బ్రిటిష్ ఇండియాలోని ప్రావిన్సులకూ మధ్య పెద్దగా వ్యత్యాసాలేమీ లేవు.

భారత యూనియన్‌లోని భాగస్వామ్య పక్షాల గురించి రాజ్యాంగంలోని అధికరణం1 మరియు మొదటి షెడ్యూలు సవివరంగా పేర్కొన్నాయి. 1956కు ముందు మూడు రకాల రాష్ట్రాలు వుండేవి. పార్ట్–ఎ రాష్ట్రాలు అంటే మాజీ ప్రావిన్సులు; పార్ట్–బి రాష్ట్రాలు అంటే మాజీ రాజ సంస్థానాలు; పార్ట్–సి రాష్ట్రాలు అంటే కేంద్ర పాలిత ప్రాంతాలు, వీటిలో మాజీ చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సులు కూడా వుండేవి. మొత్తం పది పార్ట్–సి రాష్ట్రాలలో ఏడు రాష్ట్రాలు మాజీ సంస్థానాలే. వాటిని తాత్కాలికంగా కేంద్ర పరిపాలనలో వుంచారు.[36] ప్రొవిన్షియల్ రాజ్యాంగంలోని నిబంధనలు పార్ట్–ఎ, పార్ట్–బి రాష్ట్రాలకు సమానంగా వర్తించేవి పార్ట్–బి రాష్ట్రాలకు యూనియన్‌తో సంబంధాలు స్వల్ప మినహాయింపులతో ప్రార్ట్–ఎ రాష్ట్రాల మాదిరిగానే వుండేవి.

అధికరణం 371 పార్ట్–ఎ, పార్ట్–బి రాష్ట్రాల మధ్య వున్న ప్రధానమైన తేడాను మాత్రమే వ్యక్తం చేసింది. పార్ట్–బి రాష్ట్రాల ప్రభుత్వాలు కనీసం పదేళ్ల పాటు రాష్ట్రపతి సాధారణ నియంత్రణలో వుంటాయని పేర్కొంది.[37] పార్ట్–బి రాష్ట్రాలు కూడా తమ ఆస్తులను, సంపదలను – అవి కేంద్ర జాబితాలోని అంశాలకు చెందినవైతే కేంద్రానికి వదులుకోవాల్సి వుంటుంది. అదేసమయంలో కేంద్ర జాబితాలోని అంశాలపై పార్ట్–బి రాష్ట్రాల అప్పులు ఏమైనా వుంటే వాటిని కేంద్రమే భరించాల్సి వుంటుంది. మాజీ ప్రావిన్సులకూ, మాజీ సంస్థానాలకూ మధ్య ఇతర తేడాల్లో – కొన్ని సంస్థానాలకు అనుకూలంగా వున్నాయి. వాటి సాయుధ బలగాలు కేంద్ర సాయుధ బలగాలలో కలిసిపోవాల్సి వున్నప్పటికీ పార్ట్–బి రాష్ట్రాలు పార్లమెంటు ఇతరత్రా ఏర్పాటు చేసేవరకూ తమ బలగాలను అలాగే కొనసాగించుకోవచ్చు. అదేవిధంగా పార్ట్–బి రాష్ట్రాలు కోల్పోయిన రెవెన్యూకు ప్రతిగా కేంద్రం పన్నుల పద్దు అంచనాతో ప్రత్యేక గ్రాంట్లను మంజూరు చేస్తుంది. పార్ట్–బి రాష్ట్రాలలో చాలావాటి మాజీ పాలకులను రాజప్రముఖ్‌లుగా లేదా గవర్నర్లుగా కొనసాగేందుకు అనుమతించింది. ఇది రాజులను సంతృప్తి పరిచేందుకూ,

---

*36. పార్ట్–డి రాష్ట్రాలు కూడా వున్నాయి కానీ అవి అండమాన్ అండ్ నికోబార్‌కు మాత్రమే పరిమితం. రాష్ట్రాలలోని ఈ అన్ని తరగతులను చాలావరకు రాష్ట్రాల పునర్వ్యస్థీకరణ కమిషన్ సిఫారసు మేరకు ఏడో సవరణ చట్టంలో రద్దు చేసేశారు. పార్ట్ సి రాష్ట్రాలు చాలా వరకు ఇరుగు పొరుగున వున్న రాష్ట్రాలలో కలిసిపోయాయి. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ (భిలాస్‌పూర్‌తో సహా), మణిపూర్, త్రిపుర, అండమాన్ నికోబార్, లక్ష ద్వీపాలు మాత్రం కేంద్ర పాలిత ప్రాంతాలుగా మిగిలిపోయాయి.*

*37. ఈ అధికరణం ముసాయిదా తయారీకి జరిగిన చర్చ కోసం చూ. ఈ పుస్తకంలోని పే. 324, 325.*

Poor Students Book - Free Cost Education

వారి మాజీ ప్రజానీకం అసంతృప్తికి గురికాకుండా చేసేందుకూ ఉద్దేశించిన ఏర్పాటు. గతంలో వాళ్లు ఏకపక్షంగా, ఒకోసారి నిరంకుశ అధికారంతో వ్యవహరించినప్పటికీ ఇప్పుడు వాళ్లకు రాజ్యాంగపరమైన రక్షణ కల్పించడం జరిగింది.[38] రాజ్యాంగం కింద కశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక స్థాయిని కల్పించారు. అది ఇప్పటికీ కొనసాగుతోంది.[39]

1946–47లో రాష్ట్రాల పరివర్తన మొదలైనప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ సంస్థానాల పాలకులతో సంప్రదింపులను ప్రారంభించింది. ఇది అప్పటి మధ్యంతర ప్రభుత్వ సామర్థ్యానికి మించిన అంశంగా వుండింది. 1947 జులైలో స్టేట్స్ మినిస్ట్రీ ఏర్పడిన తర్వాత రాజులను యూనియన్ పరిధిలోకి తీసుకురావడం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ప్రాథమిక బాధ్యత అయింది. ఆ కార్యక్రమాన్ని పటేల్ రాష్ట్రాల 'యూనియనీకరణ' అని వ్యవహరించేవారు. రాజ్యాంగ నిర్ణయ సభకు ఆ వ్యవహారాలతో సన్నిహిత సంబంధం వుండేది. కాకపోతే చాలావరకు పటేల్ తీసుకున్న చర్యలను రాటిఫై చేసే సంస్థగా, స్టేట్స్ మినిస్ట్రీకీ రాజులకూ మధ్య కుదిరిన ఒప్పందాలను అమలుపరిచేందుకు నిబంధనలను తయారుచేసే సంస్థగా వ్యవహరించేది. రాజ్యాంగ నిర్ణయ సభ పాత్రే ఇక్కడ కీలకమైనది. స్టేట్స్ మినిస్ట్రీ పనితీరును వి.పి.మేనన్ తన పుస్తకం 'ది ఇంటిగ్రేషన్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్'లో చర్చించారు.

సంస్థానాలను భారత సమాఖ్యలోకి తీసుకురావడం, నిష్క్రమించే బ్రిటిష్ ప్రభుత్వం ఆ సంస్థానాలను రాజ్యాంగ నిర్ణయ సభకు, యూనియన్ ప్రభుత్వానికి అప్పగించడం అనే సమస్య స్వయంగా బ్రిటిషే తుదివరకూ పరిష్కరించలేకపోయింది. స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాల ముందు నుంచే ఆ రాజ్యాలకు బ్రిటిష్ సామ్రాజ్యంతో ఒకవిధమైన ప్రత్యేక సంబంధం వుండేది. బ్రిటిష్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల వల్ల అవి అంతర్గతంగా స్వయంప్రతిపత్తిని కలిగివుండేవి. ఆ రాజ్యాలను పాలించే రాజులు తమది 'సార్వభౌమాధికారం' గా భావించేవారు. నిజానికి ఆ సంస్థానాలను వెన్నంటి వుండే రెసిడెంట్ ద్వారా ఆ రాజ్యాల మెడలు ఎప్పుడంటే అప్పుడు వంచగలిగిన అధికారం వైస్‌రాయ్ కలిగివుండేవాడు. రౌండ్ టేబుల్ సమావేశ సమయంలో భారత సమాఖ్య ఏర్పాటు కాబోతుందన్న భయంతో రాజులంతా తమ ప్రత్యేక హోదాను కాపాడాల్సిందిగా ప్రాధేయపడ్డారు. భారత సమాఖ్య విశిష్ట అధికార పరిధిలో వుండేందుకు వాళ్లు ససేమిరా ఒప్పుకోలేదు. తమ 'సార్వభౌమాధికారాన్ని' జలగల్లా పట్టుకుని వుండిపోయారు.[40]

---

*38. మధ్య భారతంలోని రాజస్థాన్ యూనియన్, ట్రావెంకోర్ తదితర సంస్థానాల విషయంలో ఇలా జరిగింది. ఈ ఏర్పాట్లను రాజ్యాంగం ఏమీ చేయలేదు, కానీ కేంద్ర ప్రభుత్వమూ ఆ సంస్థానాల రాజులు పరస్పర సంప్రదింపులతో ఆ నిర్ణయానికి వచ్చారు. రాజ్యాంగంలోని సంబంధిత నిబంధనలకోసం చూ. అధికరణం 366లోని క్లాజ్ (21).*

*39. భారత రాజ్యాంగం, అధికరణం 370.*

*40. రాజుల వైఖరిపై వచ్చిన ఒక అద్భుత విశ్లేషణకోసం చూ. ఎన్.డి.వరదాచారియార్, ఇండియన్ స్టేట్స్ ఇన్ ది ఫెడరేషన్, పే. 94–99.*

Poor Students Book - Free Cost Education

తత్ఫలితంగానే సంస్థానాలు తమకు ఇష్టమైతేనే భారత సమాఖ్యలో విలీనం కావచ్చు అనే వెసులుబాటును 1935 చట్టంలో కల్పించడం జరిగింది. బ్రిటిష్ రాజ ప్రతినిధిగా వైస్రాయ్ ఈ విలీనం విషయమై ప్రతి సంస్థానంతో విడివిడిగా సంప్రదింపులు జరిపారు. ఆ సంప్రదింపులు 1935 చట్టం అమలులోకి వచ్చిన తరువాత 1937 నుంచి రెండో ప్రపంచ యుద్ధం ముగిసే వరకూ సాగుతూవచ్చాయి. అయితే భారత సమాఖ్యలో చేరేందుకు అప్పుడు ఒక్క సంస్థానమైనా ముందుకు రాలేదు.

సంస్థానాలపై కాంగ్రెస్ విధానం 1920లలో రూపుదిద్దుకోవడం మొదలయింది. తమ తమ సంస్థానాలలో బాధ్యతాయుతమైన, ప్రభుత్వ ప్రాతిపదికతతో కూడిన వ్యవస్థలను ప్రవేశపెట్టాలనీ, ప్రజలకు కనీస ప్రాథమిక హక్కులను కల్పించాలనీ వివిధ తీర్మానాల ద్వారా కాంగ్రెస్ పార్టీ రాజులను కోరింది.[41] ఒక తీర్మానంలో 'మిగతా భారత దేశంలో లాగే సంస్థానాల్లో కూడా ఒకేవిధమైన రాజకీయ, సామాజిక, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని నెలకొల్పడం జరుగుతుంది' అని పేర్కొంది.[42] మరో తీర్మానంలో 1935 చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని 'మిగతా భారత దేశంలో ప్రజాస్వామిక స్వేచ్ఛను అనుభవించే ఇతర రాష్ట్రాలలాగే సంస్థానాలు కూడా పాల్గొనే సమాఖ్య మాత్రమే కాంగ్రెస్ పార్టీకి ఆమోదయోగ్యమైనది' అని ప్రకటించారు.[43] రాజ్యాంగ నిర్ణయ సభ ఆవిర్భవించడానికి ఒక నెల ముందు 1946లో మీరట్‌లో జరిగిన కాంగ్రెస్ వార్షిక సదస్సులో చాలావరకు ఇలాంటి భావాలే వ్యక్తమయ్యాయి. ప్రజల రాజకీయ ఆకాంక్షలను కాలరాసేందుకు ప్రయత్నిస్తున్న సంస్థానాల పాలకులను అభివృద్ధి నిరోధకులుగా ఆ సదస్సు నిందించింది.

రెండో ప్రపంచ యుద్ధం ముగిసి, స్వాతంత్ర్యం సమీపిస్తున్న సమయంలో ఈ రెండు శక్తుల మధ్య ఘర్షణ జరిగే సూచనలు కనిపించాయి. ఒక పక్షం తన నిరంకుశ పాలనను కొనసాగించాలనీ, కేంద్ర ప్రభుత్వ ప్రభావం నుంచి తన హక్కులనూ, స్వేచ్ఛనూ కాపాడుకోవాలని చూస్తుంటే– మరో పక్షం ప్రజా ప్రభుత్వాన్ని అంకితభావంతో విస్తరించాలనీ, సామాజిక విప్లవాన్ని దేశ వ్యాప్తం చేయాలనీ చూసింది. ఈ పరిస్థితి ఎవరికైనా సులవుగానే బోధపడుతుంది. స్వాతంత్ర్యానికి ముందులోలాగా రాచరిక ప్రభుత్వాలూ, ప్రజాస్వామిక ప్రభుత్వాలూ రెండింటితో ఉమ్మడిగా భారతదేశంలో సమాఖ్య వ్యవస్థ పనిచేయదు. అవి రెండూ ఒక ఒరలో ఇమడవు. పరస్పర విరుద్ధమైన రాజకీయ వ్యవస్థల మూలంగానే 1935 చట్టంలోని సమాఖ్య విజయవంతం కాలేదు. 'నూతన

---

*41. 1928 కలకత్తా సమావేశం తీర్మానం, చూ. చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్, పే. 27–28. నెహ్రూ రిపోర్ట్, పే. 83 కూడా చూడండి.*

*42. 1938 హరిపురా సమావేశంలో ఈ తీర్మానం చేశారు.; చూ. ఐఎఆర్ 1938, I, పే. 299–300. కొన్ని నెలల తర్వాత 1939 ఫిబ్రవరిలో ఆల్ ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్ ప్రారంభోపన్యాసం చేస్తూ నెహ్రూ చాలా రాష్ట్రాలు 'ప్రతి చర్యలో, అసమర్థతలో మునిగితేలుతున్నాయి అని అభివర్ణించారు. చూ. నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా, పే. 30.*

*43. ఐఎఆర్.*

Poor Students Book - Free Cost Education

భారత దేశంలో ఏ రాష్ట్రమూ మన ప్రాథమిక సూత్రాలకు వ్యతిరేకంగా నడచుకునేందుకు లేదా దేశంలోని ఇతర భాగాలకంటే తన ప్రజలకు తక్కువ స్వేచ్ఛను ఇచ్చేందుకు వీలులేదు' అన్నారు నెహ్రూ.[44] అంతేకాదు సంస్థానాలను యూనియన్‌తో సన్నిహిత సంబంధాలు కలిగివుండేట్టు చేయలేకపోతే వాటి ప్రజనీకానికి సంఘ సంస్కరణ ఫలితాలను అందించడం; కార్మిక సంక్షేమం, వ్యవసాయం, పారిశ్రామిక అభివృద్ధి వంటి విషయాల్లో వాటిని ఇతర ప్రాంతాలతో సమాన స్థాయికి తీసుకురావడం కష్టం లేదా అసాధ్యం.

ఈ సమస్య భారతదేశ ఐక్యతకే ముప్పు తీసుకురాగలిగినంత తీవ్రమైనది. మొత్తం దేశంలో సంస్థానాలు మూడింట ఒక వంతు భూభాగాన్నీ, నాలుగింట ఒక వంతు జనాభానీ కలిగి వున్నాయి. కొన్ని సంస్థానాలు అప్రధానమైనవి ఐనప్పటికీ మరికొన్ని సంస్థానాలు అత్యంత శక్తివంతమైనవి. బడా సంస్థానాలు ఆర్థికంగా స్వయం సమృద్ధిని కలిగివున్నాయి. స్వాతంత్ర్యం వచ్చేనాటికి 44 సంస్థానాలకు సొంత సైనిక బలగాలున్నాయి.[45] హైదరాబాద్ రాష్ట్రంలో జరిగిన బీభత్సం కనీసం మరో రెండు మూడు ఇతర సంస్థానాల్లో కూడా జరిగితే చాలు దేశం అతలాకుతలమవుతుంది, అరాచకత్వంలో కూరుకుపోతుంది. అప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ తన పనిని పూర్తిచేయడం అసాధ్యమవుతుంది.

కాబినెట్ మిషన్ ద్వారానే సంస్థానాలతో సంప్రదింపులు జరిపే అధికారం రాజ్యాంగ నిర్ణయ సభకు సంక్రమించింది. కాబినెట్ మిషన్ ఇటు బ్రిటిష్ ఇండియా, అటు సంస్థానాలు కలగలసివున్న భారతదేశాన్ని ప్రతిపాదించింది. అందులో రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు ఈ మూడు అంశాలు మాత్రమే యూనియన్ అధీనంలో వుంటాయి, మిగతా అంశాలన్నీ ఆయా సంస్థానాల పరిధిలోనే వుంటాయి.[46] సంస్థానాలన్నీ తమ ప్రతినిధులను రాజ్యాంగ నిర్ణయ సభకు పంపించాలనీ, ఆ ప్రతినిధులను ఎంపిక చేసేంత వరకూ సంస్థానాలు ఒక సంప్రదింపుల కమిటీ ద్వారా రాజ్యాంగ నిర్ణయ సభతో సంప్రదింపులు జరుపుతూ వుండాలనీ కాబినెట్ మిషన్ సిఫారసు చేసింది. అసలు ఆ ప్రతినిధులను ఏ పద్ధతిలో ఎంచుకోవాలి అన్నదే మొట్టమొదట తేలాల్సిన కీలకమైన అంశం. వారిని పాలకులు నియమించాలా లేక ఆ సంస్థానంలోని సంస్థల ద్వారా ఎన్నుకోబడాలా లేక ఈ రెండు రకాలుగానా? ఈ అంశంపై జరిగిన సంప్రదింపుల్లో ప్రతి సంస్థానం ప్రతినిధుల్లో కనీసం 50 శాతం మంది ఎన్నుకోబడ్డవాళ్లై వుండాలనీ, మిగతా 50 శాతం మందిని రాజులు నియమించవచ్చనీ అంగీకాంరం కుదిరింది.

బ్రిటిష్ రాజరికం ఈ సంస్థానాలపై సర్వాధికారాన్ని తన వద్దనే వుంచుకోవడం గానీ లేక నూతన ప్రభుత్వానికి బదలాయించడంగానీ చేయదని కాబినెట్ మిషన్ కరాఖండిగా చెప్పింది. అంటే దీనర్థం సంస్థానాలు ఏ సర్వాధికారాలనైతే బ్రిటిష్‌కు

*44. సిఎడి I, 5, 56.*

*45. భారత ప్రభుత్వం, వైట్ పేపర్ ఆన్ ఇండియన్ స్టేట్స్, పే. 77.*

*46. కాబినెట్ మిషన్ ప్లాన్, పేరా 15(1), (4); గ్వైర్ అండ్ అప్పాదొరై పేర్కొన్నారు స్పీచెస్ అండ్ డాక్యుమెంట్స్ ఆన్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, పే. 580.*

Poor Students Book - Free Cost Education

ధారాదత్తం చేశాయో ఆ అధికారాలనన్నింటినీ బ్రిటిష్ తిరిగి ఆ సంస్థానాలకు ఇచ్చివేస్తుందనే.[47] బ్రిటిష్ పాలన పరిసమాప్తమైన తరువాత ఏర్పడే స్వతంత్ర భారత ప్రభుత్వంతో సంస్థానాలు సమాఖ్యపరమైన సంబంధాలు నెలకొల్పుకోవచ్చు లేదా దానితో ప్రత్యేక రాజకీయ సర్దుబాటు చేసుకోవచ్చు అని కాబినెట్ మిషన్ రాజులకు తెలియజేసింది.[48] స్థూలంగా చెప్పాలంటే సంస్థానాల పాలకులకుగానీ, కాబినెట్ మిషన్‌కు గానీ ఒక స్పష్టత లేదు. కొంతమంది రాజులు మూడు అంశాల ప్రాతిపదికన తాము యూనియన్‌కు లొంగిపోక తప్పదని భావించారు. మరికొందరు రాజులు యూనియన్‌తో సరళమైన సంబధాలుంటాయని ఆశించారు. ఇంకొందరు రాజులు తాము పూర్తిగా స్వతంత్రులుగా వుండొచ్చు అనుకున్నారు.

ఈవిధంగా సంస్థానాల విలీనం అనేది ఒక సమాఖ్య పరమైన సమస్యగా రాజ్యాంగ నిర్ణయ సభకు సాధారణ రూపంలో సంక్రమించింది. ప్రావిన్సుల మాదిరిగా కాకుండా సంస్థానాలు బ్రిటిష్ పాలన అంతంకాగానే సర్వస్వతంత్ర ప్రభుత్వాలుగా మారిపోతాయి. జాతీయ రాజ్యాంగపర నిర్మాణంలో అవి ఎప్పుడూ అంతర్భాగంకావు. చాలా సంస్థానాలకు సొంత ఆర్థిక వనరులూ, సైనిక బలగాలూ వుండటం వల్ల వాటికి బేరసారాలాడే శక్తి ఎక్కువగా వుంటుంది. అయితే ఈ సంపూర్ణ స్వాతంత్ర్యాన్నీ, శక్తినీ అవి వాడుకోగల అవకాశాలు చాలా తక్కువ. భౌగోళిక వాస్తవికతను బట్టి, అదేవిధంగా సంస్థానాలకంటే యూనియన్ ప్రభుత్వానికి అపారంగా వున్న శక్తి, రాజుల మధ్య వుండే పరస్పర అభిప్రాయ భేదాలు, ఎక్కువమంది రాజుల్లో వున్న జాతీయ చైతన్యం మొదలైనవాటన్నింటిమూలంగా యూనియన్‌లో చేరకుండా తప్పించుకునే అవకాశం వాటికి దాదాపుగా లేదు.

కాబినెట్ మిషన్ ప్లాన్ సూచనకు ప్రతిస్పందనగా సంస్థానాల పాలకులు 1946 జూన్‌లో ఒక సంప్రదింపుల కమిటీని ఏర్పాటు చేసుకునేందుకు అంగీకరించారు. ఆ తరువాత ఆరు నెలల పాటు ఆ కమిటీ అప్పుడప్పుడు సమావేశమవుతూ సంస్థానాల పరిస్థితినీ, లక్ష్యాలనూ సమీక్షిస్తూ వచ్చింది.[49] రాజ్యాంగ నిర్ణయ సభ కూడా రాజుల

---

*47. కాబినెట్ మిషన్ చాంబర్ ఆఫ్ ప్రిన్సెస్ ఛాన్సలర్‌కు సమర్పించిన మెమొరాండమ్ ఆన్ స్టేట్స్ ట్రీటీస్ ఎట్‌సెట్రా, తేది 12 మే 1946; పై దానిలోనే, పే. 767.*

*48. పైదానిలోనే.*

*49. సంప్రదింపుల కమిటీ ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్‌కు ప్రాతినిధ్యం వహించింది. ఆ ఛాంబర్‌కు భోపాల్ నవాబే చాన్స్‌లర్. దానిని 1921లో బ్రిటిష్ నెలకొల్పింది. పాలకులూ వారి ప్రతినిధులతో కూడిన ఒక సంప్రదింపుల సంస్థ అది. ప్రభుత్వ సంస్థ కాదు. అందులో మైసూరురాజ్యానికిగానీ, హైదరాబాద్‌రాజ్యానికిగానీ సభ్యత్వం లేదు. 1946 నవంబర్ మధ్యలో ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్ నెగోషియేటింగ్ కమిటీలో సభ్యులుగా వున్నవారు: భోపాల్ నవాబు, నాయకుడు, పాటియాలా మహారాజాధిరాజు, నవాన్‌గర్ మహారాజు, సి.పి.రామస్వామి అయ్యర్, సర్ సుల్తాన్ అహ్మద్, సర్ మీర్జా ఇస్మాయిల్, సర్దార్ డి.కె. సేన్, సర్ ఎ. రామస్వామి మొదలియార్, సర్దార్ కె.ఎం. పణిక్కర్, మహారాజా వీరభద్ర సింగ్‌జీ. సర్ మనూభాయ్ మెహతా మరణం వల్ల పదకొండో స్థానం ఖాళీగా వుండిపోయింది. ఈ కమిటీ కార్యదర్శి మీర్ మక్బూల్ మహమూద్.*

Poor Students Book - Free Cost Education

సంప్రదింపుల కమిటీతో సంప్రదింపులను జరిపేందుకు 1946 డిసెంబర్ 21న ఒక స్టేట్స్ కమిటీని ఏర్పాటు చేసింది.[50] నెల రోజుల తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ లక్ష్యాల తీర్మానాన్ని ఆమోదించడం, జవహర్‌లాల్ నెహ్రూ చేసిన ప్రసంగంల ద్వారా సంస్థానాల పట్ల రాజ్యాంగ నిర్ణయ సభ విధానం ఏమిటో స్పష్టమయింది: 'సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసుకోవడం జరుగుతుంది, కాబినెట్ మిషన్ సూచించిన కనీసం మూడు పాలనా విభాగాలను (రక్షణ, విదేశీ వ్యవహారాలు, కమ్యూనికేషన్లు) యూనియన్‌కు వదిలివేసేందుకు సంస్థానాలు సిద్ధపడాలి, తమ సంస్థానాలలో ప్రజా ప్రాతినిధ్య ప్రభుత్వాలను ప్రవేశపెట్టేందుకు రాజులు వెంటనే చర్యలు తీసుకోవాలి'. రాజులకు ప్రాతినిధ్యం వహించే సంప్రదింపుల కమిటీ, రాజ్యాంగ నిర్ణయ సభకు చెందిన స్టేట్స్ కమిటీ రెండూ మొట్టమొదటిసారిగా 1947 ఫిబ్రవరి 8,9 తేదీల్లో సమావేశమయ్యాయి. దాంతో ఐక్యతా ప్రక్రియ లాంఛనంగా ప్రారంభమయింది.

ఆ సమావేశంలో జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్ రాజ్యాంగ నిర్ణయ సభ ఉద్దేశాలని వివరించారు. సంస్థానాలు తప్పనిసరిగా యూనియన్‌లో విలీనం కావాలన్న బలవంతం ఏమీ వుండదు. ఒకవేళ విలీనమైతే యూనియన్‌కు వదిలివేసిన అంశాలు మినహా మిగతా వాటిని అవి తమ అధీనంలోనే పెట్టుకోవచ్చు. ప్రాథమిక హక్కులు యూనియన్ అంశంగా వుండవచ్చు. అయితే హక్కుల పరిరక్షణకుగాను ఫెడరల్ కోర్టు పరిధి సంస్థానాలకు కూడా విస్తరించే అవకాశం వుంది. రాజ్యాంగంలోని ముఖ్యమైన అంశాలను పరిశీలించేందుకు రాజ్యాంగ నిర్ణయ సభకు చెందిన కమిటీలు త్వరలో సమావేశం కాబోతున్నాయనీ, తమ ప్రతినిధులు ఆ చర్చల్లో పాల్గొనేందుకు వీలుగా సంస్థానాలు సత్వరమే రాజ్యాంగ నిర్ణయ సభలో చేరాలని నెహ్రూ, అయ్యంగార్‌లు సూచించారు.[51]

రాజ్యాంగ నిర్ణయ సభలో పాల్గొన్నంత మాత్రాన తాము యూనియన్‌లో చేరుతున్నట్టు కాదని రాజులు భావించారు. ఆ అంశాన్ని తప్పనిసరిగా విడిగా చర్చించాల్సిందేనన్నారు. ఒకవేళ యూనియన్‌లో విలీనమైతే తాము నిర్దిష్టంగా వదులుకున్న అంశాలలో తప్ప తమ మిగతా సార్వభౌమాధికారం, హక్కులు, అధికారాలు అన్నీ యథాతథంగా వుండాలి; సంస్థానాల అంతర్గత పరిపాలనలో జోక్యం చేసుకునే అధికారం సభకు లేదు; సంస్థానంలోని వ్యవస్థలు ఏవీ ఉల్లంఘనలకు గురికాకూడదు; రాజ్యాంగ నిర్ణయ సభ కేవలం సంప్రదింపుల కమిటీ ద్వారా మాత్రమే సంస్థానాలతో చర్చలు జరపాలి అని కూడా రాజులు కోరారు. అప్పుడు జవహర్‌లాల్ నెహ్రూ విలీనం విషయమై

---

*50. స్టేట్స్ కమిటీ సభ్యులు: జవహర్‌లాల్ నెహ్రూ, చైర్మన్, మౌలానా ఆజాద్, వల్లభ్‌భాయ్ పటేల్, ఎన్.జి. అయ్యంగార్, శంకరరావ్ దేవ్, పట్టాభి సీతారామయ్య.*

*51. మీటింగ్ ప్రొసీడింగ్స్, తేది 8-9 ఫిబ్రవరి 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 11-సి/46-7-8. ఇక్కడ పేర్కొన్న వివరాలన్నీ ఇందులోనివే.*

Poor Students Book - Free Cost Education

ఒక్కో సంస్థానంతో విడిగా సంప్రదింపులు జరిపే హక్కు రాజ్యాంగ నిర్ణయ సభకు వుందని స్పష్టంగా ప్రకటించారు. అప్పటికే జవహర్‌లాల్ నెహ్రూ బరోడా సంస్థానం రాజ్యాంగ నిర్ణయ సభలో చేరడం విషయమై బరోడా దీవాన్ బి.ఎల్. మిత్తర్‌తో చర్చలు ప్రారంభించి వున్నారు. ఆ మరుసటి రోజే అంటే 1947 ఫిబ్రవరి 9న బరోడా తరపున తనతో సహా ముగ్గురు ప్రతినిధులు రాజ్యాంగ నిర్ణయ సభకు హాజరవుతున్నట్టు మిట్టర్ ప్రకటించారు.

ఆ మొదటి సమావేశం సాధించింది స్వల్పమే. అయితే. భారతదేశం ముందున్న ప్రమాదాల గురించీ, ప్రజల్లోని విప్లవ చైతన్యం గురించీ, దేశం త్వరలో ఎదుర్కోబోతున్న సంక్షోభం గురించీ నెహ్రూ మరోసారి భావోద్వేగంతో హెచ్చరించినట్టయింది. అది సంప్రదింపుల కమిటీ మీద మంచి ప్రభావం చూపడంతో పాటు ఆ కమిటీ చైర్మన్ అయిన భోపాల్ నవాబు నోరు మూతపడేట్టు చేసింది. ఆయన చర్చలు జరుగుతున్నంతసేపూ సర్దుబాటు ధోరణి లేకుండా మొండి వైఖరిని అవలంభిస్తూ వచ్చారు. మార్చి 1న రెండు కమిటీల మధ్య జరిగిన సమావేశం తర్వాత కూడా భోపాల్ సభలో చేరేందుకు విముఖత చూపుతూ వచ్చింది. ఆ సమావేశంలో నెహ్రూ పరిస్థితి తీవ్రతగురించి అప్పటి ప్రధాని ఆట్లీ చేసిన ఉపన్యాసాన్ని ఉటంకిస్తూ రాజ్యాంగ నిర్ణయ సభకు సత్వరమే తమ ప్రతినిధులను పంపించేందుకు రాజులు చర్య తీసుకోవాలని ఒత్తిడి చేశారు.[52] రాజ్యాంగ నిర్ణయ సభలో బరోడా ప్రవేశించడంతో పాలకుల్లో చీలిక మొదలయింది. పాటియాలా, బికనీర్ మహారాజాలు సభలో చేరాలని నిర్ణయించుకోవడంతో ఆ చీలిక ఇంకా పెరిగింది. ఏప్రిల్ 28న రాజ్యాంగ నిర్ణయ సభ మూడో సమావేశం మొదట్లో ఏడు రాజ్యాలకు చెందిన పదహారుమంది ప్రతినిధులు రిజిష్టరులో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులుగా సంతకాలు చేశారు. అయినప్పటికీ విలీన ఒప్పందం మీద సంతకం చేసేందుకు మాత్రం ఎవరూ ముందుకు రాలేదు, ఎవరూ ముసాయిదాను తయారు చేయలేదు, ఎవరూ కేంద్రంలోని మధ్యంతర ప్రభుత్వంతో, సమాఖ్యతో కనీసం సరళమైన సంబంధాన్ని కూడా నెలకొల్పుకోలేదు.

స్వాతంత్ర్యం సిద్ధించే రోజుకు ఇంకా పదివారాల సమయం మాత్రమే వుందని జూన్ 3న వైస్‌రాయ్ చేసిన ప్రకటన రాజ్యాంగ నిర్ణయ సభనూ, మధ్యంతర ప్రభుత్వాన్నీ పరుగులు పెట్టేలా చేసింది. ఆ పరుగుల వెనకున్న కారణం తెలిసిందే: స్వాతంత్ర్యంకు ముందైతేనే సంస్థానాల వ్యవహారాన్ని తేల్చేయడం సులభంగా వుంటుంది. ఎందుకంటే అప్పటికి వైస్‌రాయ్ ఒక్కరే బ్రిటిష్ రాజప్రతినిదిగా వున్నప్పటికీ సంస్థానాలకు న్యూఢిల్లీతో కొంతైనా రాజకీయ సంబంధాలు ఇంకా కొనసాగుతూనే వుంటాయి. బ్రిటిష్ నిష్క్రమణ తర్వాత సంస్థానాలు గనక అజ్ఞాతంలోకి వెళ్తే వాటికి ఎవరితోనూ సంబంధాలు లేకుండా

*52. సమావేశ ప్రొసీడింగ్స్, తేది 1 మార్చి 1947; పైదానిలోనే. స్టేట్స్ కమిటీ రిపోర్ట్, పేరా 5; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే. 8 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

పోతాయి.[53] రాజ్యాంగ నిర్ణయ సభ స్టేట్స్ కమిటీకి చెందిన ఒక సబ్ కమిటీకీ సంస్థానాల సంప్రదింపుల కమిటీకీ మధ్య జూన్ 5న జరిగిన సమావేశంలో జులైలో జరిగే రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశంలో పాల్గొనబోయే ప్రతినిధులను సత్వరమే ఎంపికచేయాల్సిందిగా స్టేట్స్ కమిటీ సభ్యులు రాజులకు విజ్ఞప్తి చేశారు. ఈ అనిశ్చిత పరిస్థితి ఇంకెంతో కాలం కొనసాగించడం న్యాయం కాదనీ, తప్పనిసరిగా సంస్థానాలన్నీ రాజ్యాంగ నిర్ణయ సభకు ప్రతినిధులను ఎంచుకోవాలనీ సంస్థానాల దివాన్లందరికీ రాజ్యాంగ నిర్ణయ సభ కార్యదర్శి హెచ్.వి.ఆర్.అయ్యంగార్ లేఖ రాశారు.[54] జవహర్‌లాల్ నెహ్రూ వైస్‌రాయ్ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌కు లేఖ రాస్తూ సంస్థానాలన్నీ యూనియన్‌లో చేరక తప్పదనీ, భౌగోళిక కారణాలను విస్మరించడం కుదరదనీ పేర్కొన్నారు.[55]

నాలుగు రోజుల తర్వాత మధ్యంతర ప్రభుత్వం భారత దేశ వాస్తవిక ప్రభుత్వంగా సంస్థానాల వ్యవహారాన్ని తేల్చాల్సిన సమయం ఆసన్నమైందని జవహర్‌లాల్ నెహ్రూ వైస్‌రాయ్‌తో అన్నారు. పొలిటికల్ డిపార్ట్‌మెంట్‌ను ఒక ప్రభుత్వ బ్యూరోలో కలిపి తద్వారా భారత నియంత్రణలోకి తీసుకురావాలని నెహ్రూ సిఫారసు చేశారు. ఒకవేళ అది సాధ్యం కాకపోతే సంస్థానాల విషయం తేల్చేందుకు వెంటనే ఒక కొత్త సంస్థనైనా నెలకొల్పాలని ఆయన అన్నారు.[56] మూడు వారాల్లో స్టేట్స్ మినిస్ట్రీ నెలకొల్పబడింది. కొద్ది రోజుల్లో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, స్టేట్ మినిస్ట్రీ కార్యదర్శి వి.పి.మేనన్‌తో కలిసి రంగ ప్రవేశం చేశారు. ఇక అక్కడినుంచీ సంస్థానాల విలీనం విషయంలో ప్రభుత్వం తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ పాత్ర ద్వితీయంగా మారిపోయింది.

జులై నెలలో సంస్థానాలపై అంతకంతకూ ఒత్తిడి పెరుగుతూ పోయింది. రాజులతో కలిసి స్టేట్స్ మినిస్ట్రీ, వైస్‌రాయ్ ముసాయిదా విలీన, యథాతథ స్థితి ఒప్పందాన్ని రూపొందించారు. పరస్పర అంగీకారంతో దానిని మార్చేంతవరకూ యూనియన్ ప్రభుత్వానికీ – సంస్థానాలకూ మధ్యనున్న సంబంధాలు అలాగే కొనసాగేందుకు అది వీలుకల్పించింది. దేశాన్ని 'ముక్కలుగా విడగొట్టే' ప్రయత్నాలను ఖండిస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఒక తీర్మానం చేసింది. రాజ్యాంగ నిర్ణయ సభలో చేరిన కొన్ని సంస్థానాలు

---

*53. ఇది అందరికీ తెలిసినా బహిరంగంగా ఎవరూ చెప్పలేదు. లార్డ్ మౌంట్ బాటన్‌కు దాదాపు ఈ అభిప్రాయమే వుంది, స్వాతంత్ర్యానికి కంటే ముందే తమపై బ్రిటిష్ సర్వాధికారాన్ని రద్దు చేయాలని అనేకమంది రాజులు కోరినా ఆయన తిరస్కరించారు.*

*54. స్టేట్స్ కమిటీకి చెందిన సబ్ కమిటీ, సంప్రదింపుల కమిటీ సమావేశ మినిట్స్, తేది 5 జూన్ 1949; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 11–సి/46–7–8.*

*55. నెహ్రూ లార్డ్ ఇస్మేయ్‌కి రాసిన లేఖలో, తేది 19 జూన్ 1947, అంతకు ముందరి యథాతథస్థితి (స్టాండ్ స్టిల్) ఒప్పందంను ప్రస్తావిస్తూ రాశారు, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 19–సి/47.*

*56. నెహ్రూ లార్డ్ మౌంట్ బాటన్‌కు రాసిన లేఖలో, తేది 9 జూన్ 1947; పై పత్రాల్లోనే. అదేరోజు పొలిటికల్ డిపార్ట్‌మెంట్ అత్యంత అసమంజసమైన ప్రవర్తనను నిరసిస్తూ నెహ్రూ వైస్‌రాయ్‌కి ఒక రహస్య లేఖను కూడా రాశారు. అందులో ఇతర అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సంపదను సంస్థానాలకు అప్పగించడాన్ని విమర్శించారు; పైపత్రాలలోనే.*

Poor Students Book - Free Cost Education

కాబినెట్ మిషన్ ప్లాన్‌లో వివరించినదానికంటే కేంద్రానికి ఎక్కువ అధికారాలను వదులుకునేందుకు సిద్ధంగా వున్నాయని నెహ్రూ రాజ్యాంగ నిర్ణయ సభకు తెలియజేశారు. అయితే మే 16 ప్రకటనకు అతీతంగా వుంది కాబట్టి సంస్థానాలకు సాధారణ సమాఖ్య అంవాలను వర్తింపజేయాలి అనేది వాటి అనుమతితోనే జరగానీ, అదే రాజ్యాంగ నిర్ణయ సభ విధానంగా వుంటుందనీ నెహ్రూ ప్రకటించారు.[57] మరో ప్రయత్నంలో రాజ్యాంగ నిర్ణయ సభ సంస్థానాల ప్రతినిధులు వ్యతిరేకిస్తున్నప్పటికీ కేంద్రానికి సంబంధించిన అంశాలలో కేంద్ర కార్యనిర్వహణ అధికారాన్ని సంస్థానాలకు విస్తరిస్తూ కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికలో ఒక నిబంధనను పొందుపరిచింది. ఎన్.జి.అయ్యంగార్ ఇలా వివరించారు:

'... సమాఖ్యకు సంబంధించిన అంశాలలో కార్యనిర్వాహక పరిపాలనకు సమాఖ్యే బాధ్యత వహించడమనేది సాధారణ నియమంగా వుండాలి. అవసరమని భావించినప్పుడు తప్ప ఇప్పుడున్న సమాఖ్య అంశాలలో సరైన ప్రమాణాలతో సమర్థవంతంగా పాలన సాగుతున్నప్పుడు సంస్థానాల కార్యనిర్వాహక పరిపాలనలో సమాఖ్య జోక్యం చేసుకోదు.'[58]

యూనియన్‌లో విలీనం కావాలని ఇతర్లకంటే ఎక్కువగా వైస్‌రాయ్ స్వయంగా సంస్థానాలను ఒత్తిడి చేశారు. సుదీర్ఘ సంప్రదింపుల సమయంలో ప్రైవేటుగానే కాకుండా ఛాంబర్ ఆఫ్ ప్రిన్సెస్‌లో విస్పష్ట ఉపన్యాసం ద్వారా కూడా ఆయన ప్రయత్నించారు. 'మీరు డొమినియన్ ప్రభుత్వం నుంచి పారిపోలేరు, అది ఎప్పుడూ మీ పొరుగునే వుంటుంది' అన్నారు వైస్‌రాయ్.[59] స్వాతంత్ర్యం సిద్ధించచే రోజు నాటికి హైదరాబాద్, కశ్మీర్, జునాగఢ్ రాజ్యాలూ, మరో రెండు అప్రధాన మైన సంస్థానాలూ మినహా మిగతా సంస్థానాలన్నీ యూనియన్‌లో విలీనమయ్యాయి. రక్షణ, కమ్యూనికేషన్లు, విదేశీ వ్యవహారాలలో తమ అధికారాలను అవి వదులుకున్నాయి. చిన్నా చితకా సంస్థానాలతో కలిసి దాదాపు 36 రాజ్యాలు, రాజ్య సముదాయాలు రాజ్యాంగ నిర్ణయ సభలో తమ ప్రతినిధులను కలిగివున్నాయి.

ఆ తరువాత అనేక సంస్థానాలు పూర్తిస్థాయిలో యూనియన్‌లో విలీనమయ్యేట్టు రెండున్నర సంవత్సరాల పాటు స్టేట్స్ మినిస్ట్రీ విభిన్న పద్ధతులను ఉపయోగిస్తూ కృషి చేసింది. కొన్ని సంస్థానాలు వాటి పక్కనే వున్న ఇతర ప్రావిన్సుల్లో కలుపబడ్డాయి. మరికొన్ని సంస్థానాలను చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సుల (కేంద్ర పాలిత ప్రాంతం) రూపంలో విలీనం చేసుకోవడం జరిగింది. చాలా సంస్థానాలు కలిసి సంఘాలుగా (యూనియన్స్ ఆఫ్ స్టేట్స్‌గా) ఏర్పడ్డాయి. కేవలం పెద్ద సంస్థానాలు మాత్రమే తమ ప్రాదేశిక, ప్రభుత్వ

*57. యూనియన్ పవర్స్ కమిటీ రెండో నివేదిక, పేరా3; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.71.*

*58. సిఎడి IV, 10, 851.*

*59. లార్డ్ మౌంట్ బాటన్ ఈ ఉపన్యాసాన్ని 1947 జులై 25న ఇచ్చారు; చూ గ్వాయర్ అండ్ అప్పాదొరై, స్పీచెస్ అండ్ డాక్యుమెంట్స్ ఆన్ ఇండియన్ కాన్‌స్టిట్యూషన్, పే.775.*

Poor Students Book - Free Cost Education

గుర్తింపును నిలుపుకున్నాయి. ప్రతి కేసులోనూ కేంద్ర ప్రభుత్వం పదేపదే సంప్రదింపులు జరిపి ఒక్కో సంస్థానానికీ, సంస్థానాల సముదాయానికీ కేంద్ర ప్రభుత్వానికీ మధ్య సంబంధాలను విడివిడిగా నిర్దేశిస్తూ ఒప్పందాలు కుదుర్చుకుంది. తద్వారా సంస్థానాల అధికారాలకూ, ప్రావిన్సుల అధికారాలకూ మధ్య క్రమంగా సారూప్యత ఏర్పడింది. సంస్థానాలు మరిన్ని అధికారాలను యూనియన్ ప్రభుత్వానికి అప్పగించడం వల్ల లేదా కేంద్ర జాబితాలోవున్న అంశాలపై తమ అధికారాన్ని వదులుకోవడం వల్ల సంస్థానాల రాజ్యాంగపరమైన హోదాలో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. అందువల్ల ముసాయిదా రాజ్యాంగంలో ఆ మార్పులకు అనుగుణంగా సవరణల అవసరం రాలేదు. ముసాయిదా రాజ్యాంగం ప్రచురించబడ్డ 1948 ఫిబ్రవరి నుంచి– సంస్థానాలను పూర్తి స్థాయిలో యూనియన్‌లో చేర్చుకునేందుకు పెద్దఎత్తున సవరణలు చేసిన 1949 అక్టోబర్‌కు మధ్య సంస్థానాల స్థాయికి సంబంధించినంతవరకూ ముసాయిదా రాజ్యాంగంలో జరిగిన సవరణలు స్వల్పమే.

1948 ప్రారంభంలో ముసాయిదా రాజ్యాంగంలోని నిబంధనల తీరును బట్టి సంస్థానాలు సంఘటితమవడం ఆగస్ట్ నుంచి ఎక్కువయిందని స్పష్టమవుతోంది. అయినప్పటికీ సంస్థానాల స్థాయి ప్రావిన్సుల స్థాయికంటే భిన్నంగానే వుంది. ఈ 'తేడాను సూచించేందుకు' యూనిట్లను సరిగ్గా రాజ్యాంగంలోని పార్ట్ ఎ, పార్ట్ బి, పార్ట్ సి రాష్ట్రాల మాదిరిగా మూడు రకాలుగా ముసాయిదాలో విభజించారు. అవి మాజీ ప్రావిన్సులు, మాజీ సంస్థానాలు, చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సులుగా వ్యవహరించబడే కేంద్ర పాలిత ప్రాంతాలు.[60] ఈవిధంగా యూనిట్లను తరగతులుగా విభిన్న హోదాలతో విభజించడం 1935 చట్టంలోని సెక్షన్ 5 స్ఫూర్తితో జరిగింది. ఆ చట్టంలో రాజ్యాలను సమాఖ్యలోని రెండు తరగతులుగా పేర్కొన్నారు. ఈ పద్ధతిని బి.ఎన్.రావు తన ముసాయిదా రాజ్యాంగంలో అనుసరించారు. కాకపోతే ఆ తరగతులను చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సులతో కలిపి మూడుకు పెంచారు. ముసాయిదా రాజ్యాంగంలోని నిబంధనల ద్వారా ఈ అసాధారణ హోదా పొందిన సంస్థానాలు దాదాపు ఇరవైనాలుగు వరకూ వుంటాయి. ఉదాహరణకు ప్రభుత్వ సేవలకు సంబంధించిన ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణాలు సంస్థానాలకు వర్తించవు. ప్రావిన్సులలో అక్కడి హైకోర్టు నుంచి సుప్రీంకోర్టుకు అప్పీళ్లు వెళ్లినట్టు సంస్థానాల హైకోర్టుల నుంచి సుప్రీంకోర్టుకు అప్పీళ్లు వెళ్లవు. మరీ ముఖ్యంగా ప్రావిన్షియల్ రాజ్యాంగ నిబంధనలు మాజీ సంస్థానాలకు వర్తించే అధికారాల పంపిణీ వీటికి వర్తించవు. అయితే వాటి సమ్మతితో ఆ నిబంధనలను ఈ సంస్థానాలకు వర్తింపజేయవచ్చు.

సమాఖ్య ప్రభుత్వంతో ఆ సమాఖ్యలోని విభాగాలకు విభిన్నతరహా సంబంధాలు వుండాలనేది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కనుగొన్న వినూత్న ఆలోచనేంకాదు. అది కేవలం అప్పటి పరిస్థితిని గుర్తించడం మాత్రమే. అయితే ఈ రాజ్యాల అసాధారణ

---

*60. ముసాయిదా రాజ్యాంగం, పే.IV.*

Poor Students Book - Free Cost Education

సార్వభౌమాధికారంతో సభ్యులు విసిగిపోయారు. యూనియన్ మనుగడకు అది ప్రమాదమని భావించారు. 'రాజ్యాలు ప్రావిన్సుల కంటే భిన్నమైన పద్ధతిని అనుసరిస్తున్నాయని ఇది దురదృష్టకరమైన, సమర్థనీయంకాని అంశమని' బి.ఆర్.అంబేద్కర్ అన్నారు. 'రాజ్య సమర్థతకు సైతం 'ఈ అసమానత' ప్రమాదకరంగా పరిణమించవచ్చు, అది కొనసాగినంతకాలం అఖిల భారత అంశాలపై కేంద్ర ప్రభుత్వ అధికారం చెల్లకుండా అవుతుంది, అన్ని కేసుల్లో, అన్ని ప్రాంతాల్లో పనిచేయని అధికారం అసలు అధికారమే కాదు' అని కూడా అంబేద్కర్ అన్నారు.[61]

ఆతరువాత రాజ్యాలకు విడి రాజ్యాంగాలు కావాలి అనే సమస్యను రాజ్యాంగ నిర్ణయ సభ ఎదుర్కొంది. యూనియన్‌కూ వివిధ రాజ్యాలకూ మధ్య, రాజ్యాలకూ రాజ్యాలకూ మధ్య సంబంధాలను నెలకొల్పే ఒప్పందాలు - రాజ్యాలూ, రాజ్యాల యూనియన్లూ తమ సొంత రాజ్యాంగ నిర్ణయ సభలను ఏర్పాటు చేసుకుని, తమ సొంత రాజ్యాంగాలను రూపొందించుకునేందుకు వీలు కల్పించాయి. 1948 శరత్కాలం నాటికి ఒకటిరెండు రాజ్యాంగ నిర్ణయ సభలు కూడా ఏర్పడ్డాయి. అయితే వాటికి దిశా నిర్దేశం కొరవడింది. ఆయా రాజ్యాలలోని రాజ్యాంగ నిర్ణయ సభలు అనుసరించేందు కోసం ఓ నమూనా రాజ్యాంగాన్ని రూపొందించేందుకుగాను రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీని ఏర్పాటు చేయాలంటూ 1948 అక్టోబర్ 28న కొచ్చిన్ రాజ్యానికి చెందిన పి. గోవింద మేనన్ సారథ్య సంఘంలో ఒక ప్రతిపాదన చేశారు. అయితే రాజ్యాలలో అలాంటి రాజ్యాంగ నిర్ణయ సభలు వుండకూడదనీ, ప్రావిన్సులకోసం రూపొందించిన రాజ్యాంగాన్ని ఆయా రాజ్యాలు కూడా వాడుకోవచ్చునీ చాలామంది సభ్యులు ఆ ప్రతిపాదనను వ్యతిరేకించారు. అయినా ఆ ఆలోచనను రాజ్యాల ప్రతినిధులతో పాటు మొత్తం రాజ్యాంగ నిర్ణయ సభ, స్టేట్స్ మినిస్ట్రీ ఆమోదించాయి. దాంతో నవంబర్‌లో బి.ఎన్.రావు అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటయింది. స్టేట్స్ మినిస్ట్రీ సహకారంతో ఆ కమిటీ 1949 మార్చి మధ్య నాటికి తన నివేదికను సిద్ధం చేసింది. అప్పటికే ప్రావిన్సుల కోసం రూపొందించిన రాజ్యాంగానికి తమ నమూనా రాజ్యాంగానికి మధ్య తేడా స్వల్పమని కమిటీ పేర్కొంది. నిజానికి ఆ రెండింటిలో వున్న ఒకే ఒక ప్రధానమైన తేడా ఏమిటంటే రాజ్యాల శాసన సభలకు తమ రాజ్యాంగాన్ని సవరించుకునే అధికారాన్ని ఇచ్చారు. ప్రావిన్సులకు మాత్రం భారత రాజ్యాంగానికి సంబంధించిన ఏ నిబంధనల విషయంలోనూ అలాంటి రాజ్యాంగపరమైన అధికారాన్ని ఇవ్వలేదు.[62]

---

*61. సిఎడి VII, 1, 42.*

*62. ఈ కమిటీ అసలు సభ్యులు: బి.ఎన్.రావు, మున్షీ, పి.గోవింద మేనన్, డా.ఆర్.యు.సింగ్. సభలోని రాజ్యాల ప్రతినిధుల ఒత్తిడి వల్ల అదనంగా హనుమంతయ్య, ఆర్.శంకర్, సి.సి.షాలను సభ్యులుగా చేర్చుకున్నారు. చూ.రిపోర్ట్ ఆఫ్ ది కమిటీ ఆన్ ఎ మాడల్ కాన్‌స్టిట్యూషన్ ఫర్ ఇండియన్ స్టేట్స్ అండ్ యూనియన్స్, తేది 21 మార్చి 1949; మున్షీ పత్రాలు. వాటిలోనే వై.ఎస్.పర్మార్ మున్షీకి రాసిన లేఖలు, తేది 1948 డిసెంబర్ 8 కూడా చూడండి.*

Poor Students Book - Free Cost Education

దేశంలో అతి వేగంగా చోటుచేసుకున్న పరిణామాల వల్ల ఈ ప్రతిపాదనకు కూడా కాలం చెల్లిపోయింది. రాజ్యాల, రాజ్యాల యూనియన్ల ప్రధాన మంత్రులకూ స్టేట్స్ మినిస్ట్రీ అధికారులకూ మధ్య 1949 మే 19న జరిగిన సమావేశంలో వివిధ రాజ్యాల, రాజ్యాల సమాఖ్యలలోని రాజ్యాంగ నిర్ణయ సభలు బి.ఎన్.రావు తయారు చేసిన నమూనా రాజ్యాంగం ఆధారంగా తమ సొంత రాజ్యాంగాలను రూపొందించుకోవాల్సిన అవసరం లేదనీ, అన్ని రాజ్యాలకూ, రాజ్యాల యూనియన్లకూ సంబంధించి భారత రాజ్యాంగంలో ఒక ప్రత్యేక అధ్యాయాన్ని చేర్చడం జరుగుతుందనీ ప్రకటించారు. ఇందుకు బి.ఎన్.రావు నమూనా రాజ్యాంగాన్నే ప్రాతిపదికగా చేసుకున్నట్టు తెలుస్తోంది. ఈ ఏర్పాటు కింద రాజ్యాల శాసన సభలకు రాజ్యాంగపరమైన అధికారాలను కొనసాగించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత కూడా తమ రాజ్యాలకు సంబంధించిన విషయాల్లో మార్పుచేర్పులకు సిఫారసులు చేసే అవకాశం కల్పించారు.

1949 అక్టోబర్ నాటికి ఈ పథకానికి కూడా కాలం చెల్లిపోయింది. రాజ్యాంగ నిర్ణయ సభ రాజ్యాంగంలో ఒక కొత్త అధికరణాన్ని (అధికరణం 238) చేర్చింది. ఆ అధికరణం స్వల్ప మినహాయింపులతో ప్రావిన్సుల రాజ్యాంగాన్ని ఆయా రాజ్యాలకు కూడా వర్తింపజేసింది. ఆ రెండింటి రాజకీయ వ్యవస్థలూ ఒకేరకమైనవని చెప్పడమే కాకుండా, రాజ్యాలకు అసాధారణమైన రాజ్యాంగ అధికారం ఇక వుండదని స్పష్టం చేయడమే దీని ఉద్దేశం. ఈ మార్పు వెనకున్న కారణాల గురించి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇలా వివరించారు: 'రాజ్యాలు కేంద్రానికి సన్నిహితంగా మారిన తరువాత భారత యూనియన్‌లోని విభిన్న విభాగాలకు విభిన్న మైన రాజ్యాంగాలను రూపొందించాలన్న ఆలోచన ఇక ఎంతమాత్రం సబబు కాదు. అది రాజ్య పాలకుల రాజనీతికి ప్రతీక అవుతుంది. ప్రజల రాజనీతిలో వేరువేరు రాజ్యాంగ పద్ధతులకు ఆస్కారం లేదు.'[63]

1949 జులై, ఆగస్ట్ మాసాల్లో రాజ్యాంగంలోని నిబంధనలనన్నింటినీ మొత్తంగా రాజ్యాలకు విస్తరింపజేసేందుకు తుది చర్యలను చేపట్టారు. ఉదాహరణకు జులైలో రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయం స్టేట్స్ మినిస్ట్రీ సహకారంతో రాజ్యాలకు ముసాయిదా రాజ్యాంగానికి చేయతలపెట్టిన సుదీర్ఘ సవరణల జాబితాలను పంపిణీ చేసింది. ఆ చర్య లక్ష్యం 'అప్పటివరకు విలీనం చేసుకున్న భారతీయ రాజ్యాలన్నింటికీ ప్రావిన్సుల లాంటి హోదాను కల్పించడమే.'[64] అత్యధిక రాజ్యల ప్రభుత్వాలు, చాలామంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఆ చర్యను సమర్థించారు. అయినప్పటికీ ఇంకా ఒక అడ్డంకి అలాగే వుండిపోయింది. అది విలీనం వల్ల రాజ్యాలకు ఎలాంటి ఆర్థిక పరిణామాలు సంభవిస్తాయో అన్న భయం. యూనియన్‌లో విలీనమవడం వల్ల ఆ రాజ్యాలు తమ రెవెన్యూను ఏమీ

*63. సిఎడి X, 5, 162-3.*

*64. 1949 జులై 19న ముసాయిదా కమిటీ సభ్యులకు పంపించిన రెండు సవరణల జాబితాలను చూడండి, మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

కోల్పోవు. పెద్ద రాజ్యాలు, రాజ్యల యూనియన్లు తమ రాజకీయ అధికారాన్ని కోల్పోయి నందువల్ల వాటి ఆర్థిక సార్వభౌమాధికారం ఏమీ దెబ్బతినదు. అయితే, యూనియన్‌లో సంపూర్ణంగా విలీనం అవడం వల్ల తమ 'సమాఖ్య' ఆస్తులు, రెవెన్యూ వనరులు తగినంత నష్టపరిహారం లేకుండానే కోల్పోవలసి వస్తుందేమోననీ, తమ ప్రగతి స్తంభించిపోతుందేమో నని, భారత యూనియన్‌లో సుదీర్ఘకాలం వెనుకబడిన సభ్యులుగా వుండిపోవాల్సి వస్తుందేమోనని వాళ్లు భయపడ్డారు.[65] న్యాయమైన ఆర్థిక పరిష్కారం ద్వారా ఆ భయాలను తొలగించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం 'భారత రాష్ట్రాల ఆర్థికవనరుల విచారణా కమిటీ (ఐఎస్ఎఫ్‌సి)ని ఏర్పాటు చేసింది. రాజ్యాంగ నిర్ణయ సభలో రాజ్యాల ప్రతినిధుల నాయకుడు వి.టి.కృష్ణమాచారి దానికి అధ్యక్షుడిగా, కాంగ్రెస్‌వాది ఎస్.కె.పాటిల్, ఇండియన్ సివిల్ సర్వీస్ (ఐసిఎస్) ఎన్.దండేకర్‌లు సభ్యులుగా వున్నారు.

ఆ కమిటీ 1949 ఆగస్ట్ 14న తన నివేదికను సమర్పించింది. 'విభిన్న యూనిట్లు సమాఖ్యతో విభిన్న తరహా సంబంధాలు కలిగివుండటం, ఒక బలహీనత అవుతుందనీ ... తక్కువ అనుకూలతలున్న యూనిట్లలో అది తాము అన్యాయానికి గురైన భావనను కలిగిస్తుందనీ ... స్నేహపూర్వక సంబంధాలకూ, క్రమబద్ధ అభివృద్ధికీ అది తీవ్ర విఘాతం కలిగిస్తుందనీ' నివేదిక పేర్కొంది.[66] 'కస్టమ్స్ డ్యూటీనీ, ఇతర రెవెన్యూ వనరులనూ యూనియన్‌కు వదిలివేయడం వల్ల రాజ్యాలకు సంబంధించిన మొత్తం నష్టానికి పరిహారం చెల్లించేందుకు యూనియన్ ప్రభుత్వం హామీ ఇవ్వాలని' కమిటీ సూచించింది. కమిటీ ఇంకా ఇలా పేర్కొంది:

'రాజ్యాల్లోనూ, ప్రావిన్సుల్లోనూ యూనియన్ అధికారం ఒకేవిధంగా వుండాలి; యూనియన్ ప్రభుత్వం ప్రావిన్సులలో మాదిరిగానే రాజ్యాలలో తన విధులను తన సొంత సంస్థల ద్వారా నిర్వహించాలి; రాజ్యాలు సరిగ్గా ప్రావిన్సుల ప్రాతిపదికతనే యూనియన్‌కు ఆర్థిక వనరులను, ఇతర ఆర్థిక సహాయాలను సమకూర్చాలి. అదే ప్రాతిపదికన గ్రాంట్లను, ఆర్థిక సహాయాలను అందుకోవాలి.'[67]

చివరకు రాజ్యాలు సంపూర్ణంగా విలీనమయ్యేందుకు కమిటీ నివేదిక మార్గాన్ని ఏర్పరచింది. రెండు నెలల పాటు తీవ్ర కృషి జరిగింది. 1949 ఆగస్ట్ 31న జరిగిన సారథ్య సంఘం సమావేశంలో రాజ్యాలను సంపూర్ణంగా విలీనం చేసేందుకుగాను ముసాయిదా రాజ్యాంగంలో అవసరమైన సవరణలు చేసి వాటిని స్టేట్స్ మినిస్ట్రీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించాలని నిర్ణయించారు. ఆ పనిని వెంటనే చేస్తే అక్టోబర్ 1 కల్లా రాజ్యాల సమాధానాలు వస్తాయని, అప్పుడు అన్ని అభిప్రాయాలను పరిశీలించి తుది నిర్ణయానికి రావచ్చని సారథ్య సంఘం ఆశించింది.[68] సెప్టెంబర్ చివరినాటికి

---

*65. మేనన్, ఇంటిగ్రేషన్, పే.456-7*

*66. రిపోర్ట్ ఆఫ్ ది ఇండియన్ స్టేట్స్ ఫైనాన్సెస్ ఎంక్వైరీ కమిటీ, పార్ట్ 1, పేరా 1, 2, పే.8.*

*67. పై రిపోర్ట్ లోనే, పేరా 14, పే.9.*

*68. 1949 ఆగస్ట్ 31 నాటి సమావేశ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 2-ఎస్/48.*

Poor Students Book - Free Cost Education

సవరణల జాబితాలు సిద్ధమయ్యే ముందు వాటిని వివిధ రాష్ట్రాల రాజధానులకు పంపించారు. అనేక ప్రభుత్వాలు వాటిని వెంటనే ఆమోదించాయి. మరికొన్ని ప్రభుత్వాలు మాత్రం వాటిపై చర్చ జరిపేందుకు తమ ప్రతినిధి వర్గాలను న్యూఢిల్లీకి పంపించాయి. ఈలోగా సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 9 వరకు స్టేట్స్ మినిస్ట్రీ అధికారులూ, రాజ్యాంగ నిర్ణయ సభలోని రాజ్యాల ప్రతినిధులూ - రాజ్యాల ఆర్థికవనరుల విచారణా కమిటీ (ఐఎస్ఎఫ్‌సి) సిఫారసులపై చర్చించారు. ఆ చర్చలు విజయవంతమయ్యాయి. డా.బి.ఆర్.అంబేద్కర్ అక్టోబర్ 12న మాజీ సంస్థానాలను యూనియనీకరించే సవరణలను రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టారు. కేవలం పార్ట్-బి రాష్ట్రాలపై రాష్ట్రపతికి పదేళ్ల పాటు సాధారణ నియంత్రణాధికారాన్ని కల్పించే అధికరణం 371 మినహాయించి అన్ని సవరణలు పెద్దగా అసమ్మతి లేకుండానే ఆమోదం పొందాయి.

రాజ్యాంగ నిర్ణయ సభకు సంబంధించినంతవరకూ రాజ్యాల సమస్య విజయవంతంగా పరిష్కారమైపోయింది. పూర్తయిన రాజ్యాంగంపై 1949 నవంబర్ 26న సభ్యులంతా సంతకాలు చేశారు. ఆరోజు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 'హైదరాబాద్ సంస్థానంతో సహా రాజ్యాంగం మొదటి షెడ్యూల్ పార్ట్-బిలో పేర్కొన్న మొత్తం తొమ్మిది రాష్ట్రాలూ రాజ్యాంగాన్ని ఆమోదించాయి' అని ప్రకటించారు.[69] ఆ తరువాత కేవలం ఆరేళ్ల వ్యవధిలో రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం వచ్చింది. పార్ట్-బి రాష్ట్రాలకు సంబంధించిన అన్ని నిర్దేశాలను రాజ్యాంగం నుంచి తొలగించారు. దాంతో సంస్థానాల అంశం ముగిసినట్టయింది. ఆ సమయంలో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రాజ్యాంగ నిర్ణయ సభలో పలికిన పలుకులు బహుశా భారతీయులంతా ఎప్పుడూ గుర్తుంచుకుంటారు: 'మన నూతన రాజ్యాంగం-1935 పథకం మాదిరిగా ప్రజాస్వామ్యాలకూ, రాచరికాలకూ మధ్య కుదిరిన ఒప్పందం లాంటిదికాదు. ఇది ప్రజల సార్వభౌమాధికార భావన ప్రాతిపదికగా ఏర్పడిన నిజమైన భారత ప్రజల యూనియన్.'[70] భారతీయులు చివరికి తమ దేశాన్ని సుసంఘటితం చేసుకున్నారు.

---

*69. సిఎడి XI, 12, 983.*

*70. సిఎడి X, 5, 164.*

**Poor Students Book - Free Cost Education**

# 11. సవరణ

## సరళమైన సమాఖ్య

*భారత సమాఖ్య కఠినత్వం లేదా న్యాయశాస్త్రాధిక్యతలోని పొరపాట్ల వల్ల ఇబ్బందికి గురికావడమనేది జరుగదని ఎవరైనా అవలీలగా చెప్పవచ్చు. సరళమైన సమాఖ్య కావడమే భారత సమాఖ్య విశిష్ట లక్షణం.*

*– డా. బి.ఆర్. అంబేద్కర్*

రాజ్యాంగ సవరణ ప్రక్రియ సులభంగా వుందా లేక కఠినంగా వుందా అనే దానిని బట్టి ఆ రాజ్యాంగం 'సరళమైనదా' లేక 'కఠినమైనదా' అని రాజ్యాంగకర్తలు బేరీజు వేస్తారు. గత పదిహేను సంవత్సరాల రాజ్యాంగ ప్రస్థానాన్ని ఈ కొలబద్ధతతో పరిశీలించినప్పుడు భారత సమాఖ్య ఎంతో సరళమైనదని స్పష్టమయింది. నిజానికి విమర్శకులు భారత రాజ్యాంగం మరీ ఎక్కువ సరళమైనదనీ, ఈ పదిహేనేళ్లలో పదిహేడు సవరణలతో దాని 'పవిత్రతే' దెబ్బతిన్నదనీ విమర్శకులు అంటారు.[1] రాజ్యాంగపు సరళత్వాన్ని అంచనా వేసేందుకు సవరణలతో నిమిత్తం లేకుండా ఆ రాజ్యాంగ సంప్రదాయాన్నీ, దాని అమలు వల్ల వచ్చే మార్పులనూ కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఈ కొలబద్ధతో చూసినప్పుడు కూడా సమాఖ్యపై జాతీయ ప్రణాళిక ప్రభావాన్ని బట్టి భారత రాజ్యాంగం సరళమైనదేనని రుజువయింది.

నిజానికి సవరణ ప్రక్రియ రాజ్యాంగంలో అత్యంత సమర్థవంతంగా పొందుపరచబడ్డ వాటిలో ఒకటి అని రుజువు చేసుకుంది. పైకి కఠినమైనదిగా కనిపించినప్పటికీ భారత రాజ్యాంగం కేవలం వైవిధ్యంతో కూడుకుని వున్నట్టిది. రాజ్యాంగాన్ని సవరించేందుకు ఒకదాన్ని మించి మరొకటి కష్టంగా వుండే మూడు సవరణ పద్ధతులను పొందుపరిచారు. రాజ్యాంగంలోని కొన్ని నిబంధనలను పార్లమెంటులో స్వల్ప మెజారిటీతో సవరించవచ్చు. మరికొన్ని నిబంధనలను సవరించేందుకు మూడింట రెండువంతుల మెజారిటీ అవసరమవుతుంది. ఇక మూడో రకం నిబంధనలను సవరించాలంటే సగం రాష్ట్రాలు ఆ సవరణను ఆమోదించాల్సి వుంటుంది. సవరణలు జరిగిన తీరును బట్టి ఈ పద్ధతులు సక్రమంగా పనిచేసినట్టు అర్థమవుతుంది. సవరణ ప్రక్రియలోని ఈ 'తెలివైన వైవిధ్యం'ను డా.వేర్ ప్రశంసించారు. 'రాజ్యాంగంలోని ఇతర అంశాలను సులువుగా సవరించేందుకు

---

1. *భారత రాజ్యాంగం సవరణకు కష్టమైనదనే రెండు తొలి అభిప్రాయాలకోసం చూడండి జెన్నింగ్స్, సమ్ కారెక్టరిస్టిక్స్, పే. 10 మరియు మాక్స్ బెలోఫ్, ది అమెరికన్ ఫెడరల్ గవర్నమెంట్, పే. 16.*

Poor Students Book - Free Cost Education

వీలు కల్పిస్తూనే రాష్ట్రాల హక్కులకు రక్షణ కల్పించడం ద్వారా 'మంచి సమతుల్యతను నెలకొల్పినట్టు' కనిపిస్తుంది'2 అని ఆయన వ్యాఖ్యానించారు.[2]

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు తక్షణ అనుభవం లేకపోవడాన్ని, వారు తక్కువ సమయంలోనే దీనిని పూర్తిచేయడాన్ని దృష్టిలో పెట్టుకుంటే సభ సాధించిన విజయం గణనీయమైనది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా యాక్ట్‌ను కేవలం బ్రిటన్లు, అదైనా వెస్ట్‌మినిస్టర్‌లో మాత్రమే మార్చేందుకు వీలుండేది. భారత రాజ్యాంగంలోని చాలా నిబంధనలు వివిధ కమిటీల్లో రూపుదిద్దుకున్నాయి. సభా వేదికమీద అనేకసార్లు వాటిపై చర్చలు జరిగాయి. వాటిని మార్చి రాసేందుకు సభ మళ్లీ కమిటీలకు తిప్పి పంపించేది. ఆమోదించే ముందు తిరిగి మరోసారి చర్చించేది. సవరణ అధికరణం (అమెండింగ్ ఆర్టికిల్) దాదాపు పూర్తిగా కమిటీల్లోనే రూపుదిద్దుకుంది. ఆ అధికరణాన్ని ఆమోదించడానికి కొద్ది గంటల ముందు మాత్రమే రాజ్యాంగ నిర్ణయ సభ దానిపై చర్చ జరిపింది. ఇదంతా పరిస్థితి ప్రభావమే, ముందుగా అనుకుని చేసింది కాదు. సభ సభ్యులు లేదా సభ నాయకత్వం ఈ విషయంలో కేవలం పైపైనే వ్యవహరించారనే నిర్ణయానికి రావడానికి వీల్లేదు. సవరణ ప్రక్రియ సులభంగా వుండాలని భావించేవారికీ, రాజ్యాంగపు సమాఖ్య స్వభావాన్ని కాపాడాలని ఆశించేవారికీ ఉభయులకూ ప్రతిపాదిత సవరణ పద్ధతులు చాలావరకు సంతృప్తికరంగా వుండటం వల్లనే అవి అంత తేలిగ్గా ఆమోదం పొందాయి.

రాజ్యాంగాన్ని సవరించే మూడు రకాల పద్ధతులలో రెండు పద్ధతుల గురించి సవరణ అధికరణంలోనే వివరించారు. మూడో పద్ధతిని కనీసం ఇరవై రెండు ఇతర అధికరణాల్లో పొందుపరిచారు.[3] సవరణ బిల్లును పార్లమెంటు ఉభయ సభల్లో దేనిలోనైనా ప్రవేశపెట్టవచ్చని సవరణ అధికరణం (అధికరణం-368) పేర్కొంది. రెండు సభల్లోనూ హాజరైన సభ్యుల్లో మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదించబడి, రాష్ట్రపతి సమ్మతి కూడా పొందినప్పుడు ఆ సవరణ అమలులోకి వస్తుంది. ఈ పద్ధతిలో స్వయంగా సవరణ అధికరణాన్నీ, రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించిన అధికరణాలనూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మరియు న్యాయవ్యవస్థ కార్యనిర్వాహక అధికారాలనూ, పంపిణీ అధికారాలనూ (శాసనాధికార జాబితాలతో సహా), పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యాన్నీ మాత్రం సవరించడానికి వీలులేకుండా మినహాయించారు. వీటిని సవరించాలంటే పైన పేర్కొన్న పద్ధతిలో పార్లమెంటులో ఆ సవరణ బిల్లు పాసవడమే కాకుండా అదనంగా సగం రాష్ట్రాల శాసన సభలు కూడా అనుమోదించాల్సి వుంటుంది. 1950 నుంచి రాజ్యాంగానికి చేసిన మొత్తం పదిహేడు సవరణ చట్టాల్లో తొమ్మిది కేవలం పార్లమెంటు ఆమోదం మాత్రమే అవసరమైనవి కాగా ఎనిమిది సవరణలు రాష్ట్రాలు అనుమోదించినవి.[4]

---

2. *వేర్, మాడర్న్ కాన్‌స్టిట్యూషన్స్, పే. 143.*
3. *ఈ అధికరణాల జాబితా కోసం చూ. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిటూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే. 323. ఈ జాబితాకు మరికొన్ని కూడా జతచేయవచ్చని ఈ రచయిత భావన.*
4. *రాష్ట్ర రాటిఫికేషన్ అవసరమైనవి, సవరణ చట్టాలు, మూడు, ఆరు, ఏడు, ఎనిమిది, పదమూడు, పధ్నాలుగు, పదిహేను, పదహారు.*

Poor Students Book - Free Cost Education

ఇక మూడో సవరణ పద్ధతి ప్రకారం సాధారణ మెజారిటీతో, రాష్ట్రపతి ఆమోదంతో పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయవచ్చు. రాజ్యాంగంలోని దాదాపు ఇరవై నాలుగు అధికరణాలు ఈవిధంగా సవరించబడేందుకు వీలుకల్పిస్తున్నాయి. ఈ పద్ధతి ప్రామాణికమైనది. ఒక అధికరణంలో ఏమి చెప్పబడినప్పటికీ ఉదాహరణకు పౌరసత్వానికి కావలసిన అర్హతలు; సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు; రాష్ట్రాలకు రెండు సభల విధానం వంటి అంశాల్లోని నిబంధనలు 'పార్లమెంటు తిరిగి సవరించే వరకూ' యథాతథంగా అమలులో వుంటాయి. ఈ రకం సవరణ పద్ధతికి మంచి ఉదాహరణలుగా అధికరణాలు 1, 2, 3లను పేర్కొనవచ్చు. భారత దేశం రాష్ట్రాల సమాఖ్యగా వుంటుందని అధికరణం-1 పేర్కొంది. రాష్ట్రాల పేర్లను మొదటి షెడ్యూల్‌లో పొందుపరిచారు. అయితే కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం, ఏ రాష్ట్ర విస్తీర్ణాన్నయినా పెంచడం, తగ్గించడం, ఏ రాష్ట్రం పేరునైనా మార్చడం, దాని సరిహద్దులను సవరించడం లేదా ఒక రాష్ట్రాన్ని పూర్తిగా మరో రాష్ట్రంతో కలిపేసి అది మాయమయ్యేట్టు చేయడం (హైదరాబాద్ రాష్ట్రం విషయంలో అదే జరిగింది) వంటి అధికారాలను 2వ, 3వ అధికరణాలు పార్లమెంటుకు కల్పించాయి. ఈ తరహా సవరణలు 1956నాటి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సమయంలో విస్తృతంగా జరిగాయి. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం అప్పుడు రాజ్యాంగంలో సవరణలు చేయాల్సి వచ్చింది.

ముసాయిదా కమిటీ ఈ మూడు రకాల సవరణ ప్రక్రియలను ఒక రాజీ సూత్రంగా రూపొందించింది. డా.బి.ఆర్.అంబేద్కర్ ముసాయిదా రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెడుతూ చెప్పినట్టు సరళ సమాఖ్యను సాధించడమే ఈ సవరణల ప్రక్రియ ఉద్దేశం. అమెరికా తరహా సవరణ ప్రక్రియను అనుసరించాలని సిఫారసు చేసిన రాజ్యాంగ నిర్ణయ సభలోని ఒక చిన్న బృందానికీ- పార్లమెంటులో సాధారణ మెజారిటీతో మొత్తం రాజ్యాంగాన్ని సవరించే సౌలభ్యం కనీసం తొలి దశలోనైనా వుండాలని భావించే మరో పెద్ద బృందానికీ మధ్య రాజీ కుదిరింది. జవహర్‌లాల్ నెహ్రూ ఆ పెద్ద బృందంలో వున్నారు.

సవరణ ప్రక్రియను రూపొందించే పని 1947 జూన్‌లో మొదలయింది. ఆ నెల ప్రారంభంలో కేంద్ర రాజ్యాంగ కమిటీ ముందున్న దస్తావేజుల్ని పరిశీలిస్తే సవరణ విధానం విషయంలో ఎక్కువగా సంప్రదాయ పద్ధతిని పాటించింది. మున్షీ, కె.టి.షాలు రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాలూ; బి.ఎన్.రావు ప్రశ్నావళికి పణిక్కర్, ఎస్.పి.ముఖర్జీలు ఇచ్చిన సమాధానాలూ; అయ్యర్, అయ్యంగార్‌లు కేంద్ర రాజ్యాంగ కమిటీకి ఉమ్మడిగా సమర్పించిన విజ్ఞాపన పత్రమూ ఇవన్నీ కూడా సవరణలు మొదట పార్లమెంటు ఉభయ సభల్లో మూడింట రెండువంతుల మెజారిటీతో ఆమోదంపొంది, ఆతరువాత అంతే మెజారిటీతో ప్రాదేశిక శాసనసభలచే అనుమోదించబడాలని సిఫారసు చేశాయి. బహుశా మూడింట రెండు వంతులు కాకుండా సగం ప్రావిన్సులు అనుమోదిస్తే చాలని మున్షీ; ప్రావిన్సుల అనుమోదంతో పాటు ప్రజాభిప్రాయ సేకరణలో మెజారిటీ

Poor Students Book - Free Cost Education

ప్రజలు ఆమోదించాలని కె.టి.షా సూచించి వుంటారు.[5] నెహ్రూ, సప్రూ నివేదికలను వీళ్లు పెద్దగా పట్టించుకోలేదు. నెహ్రూ రిపోర్టు పార్లమెంటు ద్వారానే సవరణ జరగాలని సిఫారసు చేసింది. ఒక బిల్లు రెండు సభల్లో రెండుసార్లు చర్చించి ఆమోదించిన తర్వాత మూడోసారి ఉభయ సభల సంయుక్త సమావేశంలో మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదించినప్పుడే రాజ్యాంగాన్ని సవరించేందుకు వీలవుతుందని పేర్కొంది.[6] సప్రూ కమిటీ మత సామరస్యాన్ని దృష్టిలో పెట్టుకుని పూర్తిగా మరో దృక్పథాన్ని అనుసరిస్తూ కేంద్ర శాసనసభ కేవలం లాంఛనప్రాయమైన సవరణలు మాత్రమే చేయాలంది. పరిణామాలకు అనుగుణంగా చేసే సవరణల విషయంలో ఆరు నెలల ముందస్తు నోటీసు ఇవ్వాలని పేర్కొంది. ఆ కాలపరిమితి ముగిసేటప్పుడు సవరణ బిల్లును చట్టసభలో ప్రవేశపెట్టవచ్చు. మూడింట రెండు వంతుల మెజారిటీతో ఆమోదం పొందిన తరువాత దానిని ప్రొవిన్షియల్ శాసన సభలు కూడా అంతే మెజారిటీతో అనుమోదించాల్సి వుంటుంది. అప్పుడే ఆ సవరణ అమలులోకి వస్తుంది. రాజ్యాంగంలోని పలు కీలకమైన నిబంధనలను, షెడ్యూల్‌లో పేర్కొన బడినవి ఐదేళ్ల పాటు ఎలాంటి సవరణలు చేయకుండా మినహాయించాలి అని సప్రూ కమిటీ నివేదిక పేర్కొంది.[7]

బి.ఎన్.రావు కేంద్ర రాజ్యాంగంపై సమర్పించిన మెమొరాండమ్‌లో రాజ్యాంగ సవరణకు రెండు పద్ధతులను సూచించారు. అయ్యర్, అయ్యంగార్ తదితరులు సమర్థించిన విధానాన్ని అంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీతో పాసై, అంతే మెజారిటీతో ప్రొవిన్షియల్ శాసనసభల అనుమోదం పొందడాన్నే ఆయన సిఫారసు చేశారు. కానీ ఆయన తన మెమొరాండమ్‌లోని సంధికాల నిబంధనల్లో సవరణ క్లాజు ఏం పేర్కొన్నది అనేదానితో నిమిత్తం లేకుండా పార్లమెంటు రాజ్యాంగంలో 'సర్దుబాట్లు, మార్పులు' చేయవచ్చునీ, రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నప్పుడు ఎదురయ్యే ఇబ్బందులను తొలగించేందుకు గాను తాత్కాలిక నిబంధనలను రూపొందించవచ్చని వెసులుబాటు కల్పించారు. 'ఇబ్బందులను నివారించే క్లాజును తొలగించడం సర్వసాధారణమనీ' అది 1935 చట్టంలోని సెక్షన్ 310 వంటిదనీ ఆయన వివరించారు. ఐరిష్ రాజ్యాంగాన్ని ఉదాహరణగా స్వీకరించిన తరువాత బి.ఎన్.రావు ఈ క్లాజును మూడేళ్ల పాటు అమలులో వుండేట్టు చేశారు.[8] కచ్చితంగా చెప్పలేకపోయినా బి.ఎన్.రావు రాజ్యాంగాన్ని సులభంగా

5. *చూ. మున్షీ, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, అధికరణం-1, మున్షీ పత్రాలు; షా, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, ఐఎన్ఎ; పణిక్కర్, ముఖర్జీల సమాధానాలు, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 3-సి/47; అయ్యర్, అయ్యంగార్, మెమొరాండమ్, ఐఎన్ఎ.*
6. *నెహ్రూ రిపోర్ట్, క్లాజ్ 87, పే.123.*
7. *సప్రూ రిపోర్ట్, క్లాజ్ 20, పే. XV.*
8. *బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.96. ఇది ఐరిష్ రాజ్యాంగంలోని అధికరణం 51 ఉదాహరణ. బి.ఎన్.రావు 'మెమొరాండమ్ ఆన్ ది యూనియన్ కాన్‌స్టిట్యూషన్' తేమి 21 జూన్ 1947 కూడా చూడండి; రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్3-సి/47. ఇందులో ఆనాటి యుసిసి నిర్ణయాలు వున్నాయి.*

Poor Students Book - Free Cost Education

సవరించేందుకు ఇబ్బందులను నివారించే క్లాజును ఒక సాధనంగా మలిచినట్టు, అది అవసరమని ఆయన గట్టిగా నమ్మినట్టు అనిపిస్తుంది. కేంద్ర రాజ్యాంగ కమిటీలో వున్న నిబంధనా, బి.ఎన్.రావు మెమొరాండమ్‌లోని నిబంధనా సరిగ్గా ఒకేరకంగా వుండటంవల్లా, పైగా దానికి అదనంగా (వివరణ నోట్‌లో) 'ఈ క్లాజు రాజ్యాంగ సవరణ ప్రక్రియను మొదటి మూడేళ్లు సులభతరం చేస్తుందన్న' వాక్యం వుండటం వల్లా ఈ భావన కలుగుతోంది.[9] యూసిసి నివేదిక గురించి మాట్లాడుతూ మున్షీ ఈ అంశాన్ని 'రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఎంతో ఒత్తిడి మధ్య పనిచేయడం వల్ల రాజ్యాంగంలో చోటుచేసుకున్న లోపాలు ఏమైనా వుంటే వాటిని మొదటి మూడేళ్లలో సరిదిద్దేందుకు పార్లమెంటుకు వీలుకల్పిస్తుంది' అంటూ సమర్థించారు.[10] తన ముసాయిదా రాజ్యాంగంలోని సంధికాల నిబంధనలలో బి.ఎన్.రావు ఈ నిబంధనను రెండుగా విభజించారు. మొదటి క్లాజు రాజ్యాంగంలో ఇబ్బందుల నివారణకు సర్దుబాట్లు చేసే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పించింది. అయితే ఆ అధికారం కేవలం తొలి పార్లమెంటు సమావేశ మయ్యేంత వరకు మాత్రమే అమలులో వుంటుంది. ఇక రెండో క్లాజు ప్రకారం రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత మూడేళ్ల వరకు పార్లమెంటు 'చట్టం ద్వారా రాజ్యాంగానికి మార్పులు, చేర్పులు, తొలగింపుల ద్వారా సవరణలు చేయవచ్చు.' ఈ నిబంధనను ఐరిష్ రాజ్యాంగంలోని అధికరణం 51 నుంచి స్వీకరించినట్టు బి.ఎన్.రావు పేర్కొన్నారు.[11]

సవరణ క్లాజును రూపొందించేటప్పుడు కేంద్ర రాజ్యాంగ కమిటీ మొదట బి.ఎన్.రావు చేసిన సిఫారసునే అనుసరించింది. కానీ కొన్ని రోజుల తరువాత సవరణలను మూడింట రెండువంతులు కాకుండా సగం ప్రావిన్సులు అనుమోదిస్తే సరిపోతుందని మార్చింది. 1947 జులై 3 నాటి యుసిసి మొదటి నివేదికలోని సంధికాల నిబంధనలతో పాటు పొందుపరచిన సవరణ ప్రక్రియ ఆవిధంగా వుండింది. అయితే, ఆ సవరణ పద్ధతి పట్ల అసంతృప్తి వుండటంతో ఈ అంశాన్ని మరింత లోతుగా పరిశీలించేందుకు ఒక సబ్ కమిటీని నియమించారు.[12] ఆ కమిటీ జులై 11, 12 తేదీల్లో రెండుసార్లు సమావేశమయింది. మొదటి సమావేశంలో సభ్యులు సవరణలను తప్పనిసరిగా ప్రొవిన్షియల్ శాసన సభలు అనుమోదించాలన్న నిబంధనను అలాగే వుంచి అవసరమైన మెజారిటీ అంశాన్ని మాత్రం మార్చారు. యూనిట్ల మొత్తం జనాభాలో సగం జనాభాకు

---

*9. యుసిసి రిపోర్ట్, పార్ట్ XI, పేరా 6; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.62.*

*10. సిఎడి IV, 1, 546.*

*11. బి.ఎన్‌రావు, 1947 సెప్టెంబర్ నాటి డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, క్లాజ్ 238.*

*12. సబ్ కమిటీ సభ్యులు: నెహ్రూ, రాజేంద్రప్రసాద్, ఎన్.జి.అయ్యంగార్, అంబేడ్కర్, మున్షీ, వి.టి.కృష్ణమాచారి, పణిక్కర్, జైదీ, అయ్యర్, పంత్. బి.ఎన్.రావు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.*

Poor Students Book - Free Cost Education

ప్రాతినిధ్యం వహించే శాసనసభలు, మూడింట ఒకవంతు జనాభాకు ప్రాతినిధ్యం వహించే సంస్థానాలు అన్నీ సవరణలను అనుమోదించాల్సి వుంటుంది.[13]

రెండో సమావేశంలో సవరణ క్లాజును మరింతగా సవరించి సవరణ ప్రక్రియను ఇంకా సులభతరం చేశారు. చివరగా రాజ్యాంగంలో కనిపించబోయే నిబంధనను ప్రతిబింబిస్తూ సబ్ కమిటీ కేవలం కేంద్ర శాసనాధికార జాబితాల్లో మాత్రమే మార్పులు చేయాలనీ, పార్లమెంటులో యూనిట్ల ప్రాతినిధ్యాన్నీ, సుప్రీంకోర్టు అధికారాలనూ ప్రొవిన్షియల్ శాసనసభలు అనుమోదించాల్సి వుంటుందనీ, ఇతర నిబంధనలను మాత్రం మామూలుగా పార్లమెంటు మూడింట రెండు వంతుల మెజారిటీతో సవరించవచ్చనీ పేర్కొంది.[14] ఆ నిర్ణయాన్ని ఆ మరుసటిరోజు రూపొందించిన కేంద్ర రాజ్యాంగ కమిటీ నివేదికలో పొందుపరిచారు.[15] రాత్రికి రాత్రే చోటు చేసుకున్న ఈ మార్పు వెనక బహుశా నెహ్రూ ప్రభావం వుండొచ్చు. ఆయన మొదటి సమావేశంలో పాల్గొనలేదు కానీ రెండో సమావేశానికి హాజరయ్యారు. సాధారణ మెజారిటీతో రాజ్యాంగాన్ని సవరించే అధికారం పార్లమెంటుకు వుండాలనే వాదనకు ఆయన అనుకూలురన్న విషయం మనం మునుముందు గమనిస్తాం. పైగా ఆ సమావేశంలో పాల్గొన్న వారిలో ఈవిధంగా ఇతర్లను ప్రభావితం చేయగలిగే స్థాయి వున్న నేత ఆయన ఒక్కరే. ఇబ్బందుల నివారణా క్లాజు అంశం ఏ సమావేశంలోనూ ప్రస్తావనకు రాలేదు. దానిని అలాగే వుంచారు. కేంద్ర రాజ్యాంగ కమిటీ అనుబంధ నివేదికలో దాని గురించి పేర్కొనలేదు.

కేంద్ర రాజ్యాంగ కమిటీ రూపొందించిన సవరణ నిబంధనలను రాజ్యాంగ నిర్ణయ సభ అసలు చర్చించలేదు. చర్చకు వచ్చినప్పుడు వాటిని పక్కన పెట్టారు. ప్రొవిన్షియల్ రాజ్యాంగాలపై ప్రొవిన్షియల్ శాసన సభలకు రాజ్యాంగ అధికారాలను కల్పించే విషయం పరిశీలనలో వుందికాబట్టి సదరు క్లాజును చర్చించవద్దని ఎన్.జి.అయ్యంగార్ సభకు విజ్ఞప్తి చేశారు.[16] అయితే ప్రతి ప్రావిన్సు తన ఇష్టారాజ్యంగా రాజ్యాంగాన్ని మార్చేందుకు వీలుకల్పిస్తుందన్న భావనతో గందరగోళం ఏర్పడి కాబోలు ఆ ఆలోచనను సత్వరమే విరమించుకున్నారు.

---

*13. సమావేశం మినిట్స్, 11 జులై 1947; ఐఎన్ఎ. ఈ సవరణ పద్ధతి కేవలం ప్రావిన్సుల గురించే తప్ప రాష్ట్రాల గురించి ప్రస్తావించదు. దీని లక్ష్యం ఒక రాజ్యాంగపరమైన సవరణకు ఇతర ఆరు ప్రావిన్సులు వ్యతిరేకించినా యునైటెడ్ ప్రావిన్సెస్, బీహార్, బొంబాయి శాసన సభలు రాటిఫై చేస్తే చాలునని. ఈ మూడు ప్రావిన్సుల జనాభా మొత్తం భారత దేశంలోని ప్రావిన్సుల జానాభాలో సగం కంటే ఎక్కువ వుంటుంది.*

*14. సమావేశ మినిట్స్, 12 జులై 1947; ఐఎన్ఎ.*

*15. కేంద్ర రాజ్యాంగ కమిటీ అనుబంధ నివేదిక, తేది 13 జులై 1947; రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.68–9. రెండు యుసిసి నివేదికలనూ జులై 21న రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టారు.*

*16. సిఎడి IV, 14, 979. యుసిసి నివేదిక మీద చర్చ అడ్వైజరీ కమిటీ నివేదికపై చర్చకు అనుకూలంగా ముగిసింది. చర్చను ఈవిధంగా తగ్గించడం వల్ల సంధికాల నిబంధనలు, ఇబ్బందులను తొలగించే క్లాజును చేపట్టలేకపోయారు.*

Poor Students Book - Free Cost Education

1947 జులై, ఆగస్ట్ మాసాల్లో చోటుచేసుకున్న పరిణామాలివి. సెప్టెంబర్ చివరినాటికి బి.ఎన్.రావు రాజ్యాంగ ముసాయిదాను పూర్తి చేశారు. అందులోని సవరణ అధికరణం విషయంలో ఆయన కేంద్ర రాజ్యాంగ కమిటీకి సంబంధించిన సబ్ కమిటీని అనుసరించారు. కానీ, ప్రొవిన్షియల్ శాసనసభల్లోనూ, పార్లమెంటులోనూ ముస్లింలకు, సిక్కులకు, ఇతర అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లను రిజర్వు చేస్తూ రూపొందించిన క్లాజులను పదేళ్ల వరకూ సవరించకుండా నిషేధం విధిస్తూ ఒక నిబంధనను చేర్చారు. బహుశా సప్రూ కమిటీ నివేదిక ప్రభావంతోనే అలా చేసివుంటారు.[17] సంధికాల నిబంధనల్లో కూడా సులువైన సవరణ పద్ధతి వుంది. అక్టోబర్‌లో బి.ఎన్.రావు ఐరోపా, అమెరికాల్లో పర్యటన మొదలు పెట్టారు. సవరణపై తన అభిప్రాయాలకు ఆ పర్యటనలో మద్దతు లభించినట్టయింది. ఆ వివరాలను బి.ఎన్.రావు రాజేంద్ర ప్రసాద్‌కు నివేదించారు. రాజేంద్ర ప్రసాద్ ఆ సమాచారాన్ని ముసాయిదా కమిటీకి, రాజ్యాంగ నిర్ణయ సభకు తెలియజేశారు. పర్యటన సమయంలో వివిధ న్యాయమూర్తులతో, రాజనీతిజ్ఞులతో జరిపిన చర్చల సందర్భంగా 'క్లాజు 238లోని నిబంధనను ఒక తెలివైన ముందు జాగ్రత్తగా అందరూ అభినందించారని' ఆయన తన నివేదికలో పేర్కొన్నారు.[18] ఐర్లండ్ అధ్యక్షులు ద వలేరా పార్లమెంటరీ సవరణకు మూడు సంవత్సరాల వ్యవధి సరిపోదనీ 'అది కనీసం ఐదు సంవత్సరాల వరకు వుండాలని' బి.ఎన్.రావుకు సూచించారు.[19]

అయితే బి.ఎన్.రావు ఎంత వివరించినా ముసాయిదా కమిటీ సభ్యులు ఆ నిబంధనను తిరస్కరించారు. ముసాయిదా రాజ్యాంగంలోని సంధికాల నిబంధనలు ఇబ్బందులను నివారించే క్లాజును కొనసాగనిచ్చినప్పటికీ సులువుగా సవరించే సౌలభ్యాన్ని మాత్రం పొందుపరచలేదు. అయితే, పార్లమెంటులో సాధారణ మెజారిటీతో సవరణ చేసే సూత్రాన్ని పూర్తిగా పక్కనపెట్టలేదు. సవరణలు చేసేందుకు వీలుకల్పించబడ్డ అనేక అధికరణాలకు దానిని వర్తింపజేశారు. అలాంటి అధికరణాల్లో కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడానికి సంబంధించిన 1వ, 2వ, 3వ అధికరణాలూ; సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల జీతాలు మొదలైనవాటికి సంబంధించిన నిబంధనలూ వున్నాయి. ముసాయిదా కమిటీ బి.ఎన్.రావు ముసాయిదాలోని సవరణ క్లాజును కూడా కొంతమేరకు మార్చి, ఆ స్థానంలో కేంద్ర రాజ్యాంగ కమిటీ రూపొందించిన అంతకు ముందరి పద్ధతినే మళ్లీ చేర్చింది. ప్రొవిన్షియల్ అనుమోదం అవసరమైన సవరణలకు సగం ప్రావిన్సుల శాసనసభల మద్దతు, మూడింట ఒకవంతు మాజీ సంస్థానాల మద్దతు కావాల్సి వుంటుంది తప్ప మెజారిటీ జనాభాకు ప్రాతినిధ్యం వహించే శాసనసభల మద్దతు అవసరం లేదు.

---

*17. బి.ఎన్.రావు, డ్రాఫ్ట్ కాన్‌స్టిట్యూషన్, క్లాజ్ 232, పార్ట్, XIII.*

*18. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.303. రాజేంద్ర ప్రసాద్‌కు సమర్పించిన రావు నివేదికలోని ఈ భాగం 24 నవంబర్ 1947 నాటిది; చూ. అసలు నివేదికను రాజేంద్ర ప్రసాద్ పత్రాల్లో, ఫైల్3–సి/47.*

*19. పై పుస్తకంలోనే, పే.311.*

Poor Students Book - Free Cost Education

అదేవిధంగా శాసనాధికార జాబితాలలో (కేవలం కేంద్ర జాబితాలో కాకుండా) ఏ మార్పులైనా చేయాలంటే ప్రావిన్సుల అనుమోదం కావాలనే నిబంధనను ముసాయిదా కమిటీ పొందుపరిచింది.[20]

చట్టసభల్లో అల్పసంఖ్యాక వర్గాలకు సీట్లను రిజర్వు చేసిన అధికరణాలను సవరించడాన్ని నిషేధిస్తూ బి.ఎన్.రావు రూపొందించిన నిబంధనను ముసాయిదా కమిటీ అలాగే వుంచింది. అల్పసంఖ్యాక వర్గాలవారు తమ రిజర్వేషన్ల డిమాండ్‌ను వదులుకోవడంవల్ల 1949 మేలో అది అమలులో లేకుండా పోయేంతవరకూ ఈ నిబంధన ముసాయిదాలో కొనసాగింది. తమకు ఎన్ని సభలు వుండాలో నిర్ణయించుకునే అధికారాన్ని ప్రావిన్షియల్ శాసనసభలకు సవరణ అధికరణం ఇచ్చింది. ఈ అధికారాన్ని సవరణ అధికరణంలో నుండి తీసేసి వేరే అధికరణంలో పొందుపరచడం, అదే 169వ అధికరణంగా మారడం మనం గమనించాం.

సాధారణ మెజారిటీతో పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరించే విధానాన్ని ముసాయిదా కమిటీ తిరస్కరించినప్పటికీ ఆ సూత్రానికి మద్దతుదార్లు అలాగే వున్నారు. వారిలో నెహ్రూ కూడా ఒకరు. ముసాయిదా రాజ్యాంగంలో ఆయన ఒక సవరణను ప్రతిపాదించారు. దాని ప్రకారం రాజ్యాంగంలో రక్షిత నిబంధనలకు తప్ప ఏ నిబంధనకైనా పార్లమెంటు ఐదేళ్ల కాలంపాటు సవరణలు చేయవచ్చు.[21] ఈ అభిప్రాయాన్ని కొంతమంది వ్యతిరేకించినా మరో నాలుగు ఇతర అధికరణాలకు ఈ సౌలభ్యాన్నే వర్తింపజేశారు. ప్రావిన్సుల అనుమోదం అవసరమైన ఒక రాజ్యాంగ సవరణకు మూడింట రెండు వంతులు కాకుండా ప్రావిన్సుల అనుమోదంను నాలుగింట మూడు వంతులకు పెంచుతూ ఒకరు ప్రతిపాదించారు. రాజ్యాంగ నిర్ణయ సభలో సంస్థానాల సీనియర్ ప్రతినిధి వి.టి.కృష్ణమాచారి ప్రావిన్సుల అనుమోదంను మూడింట ఒక వంతు కాకుండా సగం వరకూ వుండాలంటూ మరో ప్రతిపాదన చేశారు.[22]

బి.ఎన్.రావు 1948 వేసవిలో రెండు సందర్భాలలో రాజ్యాంగ సవరణ అంశానికి తన మద్దతును పునరుద్ఘాటించారు. అయితే ఇది ఆయన ఒక్కరి అభిప్రాయం కాకుండా నెహ్రూది కూడా అయివుంటుందని అనిపిస్తుంది. జూన్‌లో రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన ఒక లేఖలో అల్పసంఖ్యాక వర్గాల డిమాండ్లు, భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం వస్తున్న ఒత్తిడి వంటి సంక్లిష్ట సమస్యలకు పరిష్కార మార్గం– 'రాజ్యాంగాన్ని సరళంగా వుండేలా తీర్చిదిద్దడమే' అన్నారు బి.ఎన్.రావు. అందువల్ల రాజ్యాంగం అమలులోకి వచ్చిన తొలి సంవత్సరాలలో సులువుగా సవరణలు చేసేందుకు వీలుండాలంటూ ద వలేరా సలహాను ఆయన మళ్లీ ప్రస్తావించారు. వయోజన ఓటు హక్కు ద్వారా ఎన్నికవని రాజ్యాంగ నిర్ణయ

---

*20. ముసాయిదా రాజ్యాంగం, అధికరణం 304.*

*21. సవరణ నెం.3267; అమెండ్‌మెంట్ బుక్ 2, పే.350.*

*22. సవరణ నెం. 3258, పై పుస్తకంలోనే, పే.349.*

Poor Students Book - Free Cost Education

సభకు సాధారణ మెజారిటీతో రాజ్యాంగాన్ని రూపొందించే అధికారం వుండి– వయోజన ఓటు హక్కు ద్వారా ఎన్నికైన పార్లమెంటుకు కొన్ని కేసుల్లో మినహాయిస్తే ప్రత్యేక మెజారిటీలను పాటిస్తూ, ప్రత్యేక రాటిఫికేషన్‌తో మాత్రమే సవరణ చేయాల్సి రావడం అనే ఈ వ్యత్యాసాన్ని మనం తప్పనిసరిగా తొలగించాలి అన్నారు బి.ఎన్.రావు. ఐదేళ్లపాటు సాధారణ చట్టంను రూపొందించే పద్ధతిలోనే రాజ్యాంగాన్ని కూడా సవరించేందుకు వీలుండాలన్న నెహ్రూ ప్రతిపాదనతో ఆయన ఏకీభవించారు.[23] స్వాతంత్ర్య తొలి వార్షికోత్సవం సందర్భంగా 1948 ఆగస్ట్ 15నాటి ది హిందూ దిన పత్రికలో రాసిన ఒక వ్యాసంలో ఆయన వీటిని తిరిగి ప్రస్తావించారు. మన సవరణ ప్రక్రియ 'తార్కికమైనది కాదనీ', భారతదేశంలో 'వేగంగా మారుతున్న పరిస్థితులు', దేశ ఆర్థిక, రాజకీయ 'అనిశ్చితి' రాజ్యాంగ సవరణ విధానం సులువుగా వుండాల్సిన అవసరాన్ని సూచిస్తున్నాయనీ అన్నారు.[24]

డా.బి.ఆర్.అంబేడ్కర్ 1948 నవంబర్‌లో ముసాయిదా రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెడుతూ దాని సమాఖ్య వ్యవస్థ స్వరూపాన్నీ, ఉద్దేశాన్నీ సవివరంగా వివరించారు. అమెరికన్, ఆస్ట్రేలియన్ సమాఖ్యలు కఠినమైనవనీ, వాటికి న్యాయశాస్త్ర ప్రాధాన్యత ఎక్కువని పేర్కొంటూ ఆస్ట్రేలియన్లు తమ రాజ్యాంగాన్ని అతి సరళవంతంగా తీర్చిదిద్దుకునేందుకు అనుసరించిన రెండు పద్ధతుల గురించి చెప్పారు. అందులో ఒకటి రాజ్యాంగంలో తాత్కాలిక కాలపరిమితితో కూడిన కొన్ని అధికరణాలను పొందుపరిచి వాటిని 'పార్లమెంటు ఇతరత్రా పొడిగించేంతవరకు' మాత్రమే అమలులో వుండేట్టు చేయడం. ఈ ఆస్ట్రేలియన్ ఉదాహరణను అనుసరిస్తూ అంబేడ్కర్ 'ముసాయిదా రాజ్యాంగంలో అలాంటి ఆరు అధికరణాలు వున్నాయని' చెప్పారు (వాస్తవానికి అంతకంటే ఎక్కువే వున్నాయి). వాటిలోని నిబంధనలు తాత్కాలిక కాలవ్యవధిలో అమలుకు ఉద్దేశించినవి. పార్లమెంటు అవసరమనుకున్నప్పుడు వాటి స్థానంలో అప్పటి సందర్భానికి తగిన నిబంధనలను చేర్చవచ్చు' అన్నారు.[25]

ఆ విధమైన యంత్రాంగం సవరణ ప్రక్రియలో అంతర్భాగంగా కంటే ఒక ప్రత్యామ్నాయంగా వుంటుందనీ, రాజ్యాంగాన్ని సరళంగా వుంచేందుకు ఇది మరో పద్ధతనీ చెప్పారు అంబేడ్కర్. 'ఈ రెండో పద్ధతి కాఠిన్యాన్నీ, న్యాయశాస్త్రాధిక్యాన్నీ నివారించేందుకు' ఉద్దేశించినది; 'ఈ నిబంధన రాజ్యాంగాన్ని సవరించే వీలును కల్పిస్తుంది' అన్నారు.[26] ఆతరువాత అంబేడ్కర్ సవరణ అధికరణం 304లోని ద్వంద్వ యంత్రాగాన్ని క్లుప్తంగా వివరించి, భారతదేశ సమాఖ్య సరళంగా వుండాలని ముగిస్తూ ఈ అధ్యాయం ప్రారంభంలో

*23. 1948 జూన్ 17 నాటి లేఖలు: రాజేంద్రప్రసాద్ పత్రాలు.*

*24. రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్‌లో పేర్కొనబడింది. పే.365–6.*

*25. సిఏడి VII, 1, 35.*

*26. సిఏడి VII, 1, పే. 36.*

Poor Students Book - Free Cost Education

పేర్కొన్న – “భారత సమాఖ్య కఠినత్వం లేదా న్యాయశాస్త్రాధిక్యతలోని పొరపాట్ల వల్ల ఇబ్బందికి గురికావడం అనేది జరుగదని ఎవరైనా ఎవరైనా చెప్పవచ్చు. సరళమైన సమాఖ్య కావడమే భారత సమాఖ్య విశిష్ట లక్షణం” అన్న నిర్వచనాన్ని ప్రస్తావించారు.

ముసాయిదాపై తొలి వాదనలు జరుగుతున్నప్పుడు అంబేద్కర్‌కు సమాధానం చెప్పగలిగిన ఏకైక సభ్యుడు ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఒక్కరే. ఆయన సభను ఉద్దేశించి ‘రాజ్యాంగం పటిష్టంగా, శాశ్వతమైనదిగా వుండాలి, అదేసమయంలో అది జాతీయాభివృద్ధికి తోడ్పడాలి’ అన్నారు. ‘నూతన పార్లమెంటు దేశంలోని ప్రతి యువజనుడికి ప్రాతినిధ్యం వహించేది కాబట్టి ఆ ఎన్నికైన పార్లమెంటుకు రాజ్యాంగంలో తను కోరుకున్న రీతిలో సులువుగా మార్పులు చేర్పులు చేసే అధికారం వుండాల్సిందే’ అని ఆయన వాదించారు.[27] ముసాయిదాలోని ఒక్కో అధికరణం గురించి వివరంగా చర్చించలేదు కాబట్టి తను సమర్పించిన సవరణను జవహర్‌లాల్ నెహ్రూ సభలో ప్రతిపాదించలేదు. దాంతో సవరణ ప్రక్రియ రెండో సారి, 1949 సెప్టెంబర్ వరకూ ఎవరి దృష్టికీ రాలేదు. అయితే ఇతర నిబంధనలను రూపొందించేటప్పుడు పార్లమెంటు సులువుగా మార్చేందుకు వీలైన ‘తాత్కాలిక’ నిబంధనలన పద్ధతిని రాజ్యాంగ నిర్ణయ సభ  ఎక్కువగా అనుసరించింది.

సవరణ అధికరణం మీద 1949 సెప్టెంబర్ 17న చర్చ జరిగింది. అంతకు ముందరి వారాల్లో నష్టపరిహారం, ప్రివెంటివ్ డిటెన్షన్, భాష వంటి అంశాలపై తీవ్రస్థాయి గందరగోళం చెలరేగినట్టు కాకుండా ప్రశాంతంగా ఆ చర్చ కొనసాగింది. చర్చను ప్రారంభిస్తూ బి.ఆర్.అంబేద్కర్ అధికరణం 304కు రెండు సవరణలు ప్రతిపాదించారు. తుది రాజ్యాంగంలో చోటు చేసుకునే రీతిలో వాటిని రూపొందించారు. ఆ సవరణలు రక్షిత అంశాలకిందికి వచ్చే వాటిని పెంచడం మినహా ఎలాంటి చెప్పుకోదగ్గ మార్పును తీసుకురాలేదు. మొట్టమొదట ప్రచురించబడ్డ ముసాయిదాలో పేర్కొన్న వాటికంటే ఈ అంశాలు కొంత భిన్నంగా వున్నాయి.[28] ఈ విషయంపై ‘గణనీయమైన చర్చ’ జరుగుతుందని భావించి అన్నింటికీ ఆఖరున సమాధానం చెప్పాలనుకున్నారు అంబేద్కర్. కానీ ఆయన అనుకున్నట్టు ఏమీ జరుగలేదు. కేవలం తనతో కలిసి ఎనిమిదిమంది సభ్యులు మాత్రమే చర్చలో పాల్గొన్నారు. వారిలో ప్రముఖులెవ్వరూ లేరు.

---

*27. సిఎడి VII, 4, 323.*

*28. భారత రాజ్యాంగ రూపకల్పనలోని అనేక ఆశ్చర్యకరమైన అంశాలలో ప్రాథమిక హక్కుల నిబంధనకు రక్షణ కల్పించాలని తలపెట్టకపోవడం ఒకటి. హక్కుల మీద చర్చలు జరిగేటప్పుడు ఈ అంశాన్ని ప్రస్తావించలేదు. సవరణ ప్రక్రియను ఆమోదించే సమయంలో  కేవలం ఐదుగురు సభ్యులు మాత్రమే హక్కులకు రక్షణ కల్పించాలంటూ సవరణలు సమర్పించారు. అయితే వారిలో ఏ ఒక్కరూ సభా వేదిక మీద తమ సవరణల గురించి కనీసం మాట్లాడే ప్రయత్నంచేయలేదు. చూ. సవరణలు 3256, 3257, 3259, అమెండ్‌మెంట్ బుక్ 2, పే. 347–9. ఈ సవరణలకు మద్దతు పలికిని వారిలో ముగ్గురు రాజ్యాంగ నిర్ణయ సభలో అగ్రశ్రేణి సభ్యులు. వారు ఆర్.ఆర్.దివాకర్, శంకర్‌రావు దేవ్, ఆచార్య జుగల్ కిశోర్.*

**Poor Students Book - Free Cost Education**

ఎనిమిది మంది ఉపన్యాసకుల్లో ఆరుగురు రాజ్యాంగం సులువుగా సవరణ చేసేందుకు వీలుగా వుండాలనీ, ప్రారంభ దశలో కనీసం మూడు నుంచి ఐదేళ్ల పాటు సాధారణ మెజారిటీతో సవరించేందుకు అనుమతించాలని ప్రతిపాదించారు. సులువైన సవరణ వెనక వాళ్లు చెప్పిన కారణాలు ఒకేరకంగా వున్నాయి: 'రాజ్యాంగం అమలులోకి వచ్చిన కొత్తలో నిబంధనల్లోని అనేక లోటుపాట్లు బయటపడతాయని మాకు కచ్చితంగా తెలుసు' అన్నారు పి.ఎస్.దేశ్‌ముఖ్... 'ఈ రాజ్యాంగంలోని అనేక అంశాలలో లోపాలున్నాయి, ఈ విషయం మునుముందు రుజువవుతుంది. రాబోయే పార్లమెంటులు మొత్తం రాజ్యాంగాన్ని తిరస్కరించే పరిస్థితికంటే ఆ లోపాలను సమూలంగా సవరించే పరిస్థితి మంచిది' అన్నారు.[29]

నెహ్రూ ఎప్పుడూ తన సవరణను ప్రవేశపెట్టలేదని హెచ్.వి.కామత్ ఇతర్లలాగే ఆరోపిస్తూ సవరణ ప్రాథమిక ఉద్దేశాన్నే సందేహించారు. 'ఏ దేశ రాజ్యాంగ నిర్ణయ సభ అయినా ఆ దేశ భవిష్యత్ పార్లమెంట్ల కంటేకూడా ఉన్నతమైనది కాబట్టి సవరణను తేలిగ్గా తీసుకోకూడదని నేను భావిస్తున్నాను' అన్నారు ఆయన. 'అయితే మన దేశంలో రాజ్యాంగ నిర్ణయ సభ మాత్రం మతపరమైన నియోజకవర్గాల ద్వారా, పరోక్ష పద్ధతి ఎన్నికల ద్వారా అదీ అత్యంత పరిమిత ఓటు హక్కు ద్వారా ఎన్నుకోబడింది కాబట్టి దీనికి భవిష్యత్ పార్లమెంటుల కంటే ఉన్నతమైన రాజ్యాంగ హోదా ఇవ్వలేం' అని కూడా అన్నారు.[30] ఈ వాదనను మహావీర్ త్యాగి సమర్థించారు. 'సభ రూపొందించింది 'కాంగ్రెస్ రాజ్యాంగం' అని ఆయన అభివర్ణించారు.[31] రాజ్యాంగాన్ని రూపొందిస్తున్న కాలంనాటి సంక్లిష్ట పరిస్థితుల కారణంగా అందులోని నిబంధనల్లో లోపాలు వుండొచ్చనీ, భవిష్యత్తులో ఆవిషయం తప్పక రుజువవుతుందనీ మరికొందరు అన్నారు. నజీరుద్దీన్ అహ్మద్, జుగల్ కిశోర్‌లు అంబేద్కర్ ప్రతిపాదించిన సవరణలను అంగీకరించారు; ముసాయిదా కమిటీ ప్రతిపాదించిన సవరణ ప్రక్రియకు మద్దతు పలికారు. అయితే జుగల్ కిశోర్ మాత్రం రాజ్యాంగంలో చాలా తప్పులు వుండి వుంటాయి కాబట్టి కొద్ది సంవత్సరాలపాటు సులువుగా సవరణ చేసే అవకాశం వుండాలని భావించారు. సవరణ ప్రక్రియను యథాతథంగా సమర్థించిన సభ్యుడు ఆర్.కె.సిధ్వా. సభ్యులంతా దేశ ప్రతినిధులు కాబట్టి వారి నిర్ణయానికి తను కట్టుబడివుంటున్నట్టు ఆయన సభకు తెలిపారు.

బి.ఆర్.అంబేద్కర్ సమాధానమిస్తూ ప్రతి విమర్శనూ తిప్పికొట్టారు. సమాఖ్య రాజ్యాంగాలలో సవరణ ప్రక్రియకున్న ప్రాముఖ్యత గురించి ఆయన నొక్కి చెప్పారు. పరోక్ష పద్ధతిలో ఎన్నికైనందువల్ల రాజ్యాంగ నిర్ణయ సభకు రాజ్యాంగాన్ని రూపొందించే అర్హత లేదన్న వాదనను ఆయన 'నిర్ద్వంద్వంగా తిరస్కరించారు.' 'రాజ్యాంగం అనేది

*29. సిఎడి IX, 37, 1644-5.*

*30. సిఎడి IX, 37, 1644-5.*

*31. సిఎడి IX, 37, 1656.*

Poor Students Book - Free Cost Education

ఒక ప్రాథమిక డాక్యుమెంటు, దానిని సాధారణ పార్లమెంటరీ మెజారిటీతో సవరణలు చేస్తే తీవ్ర గందరగోళానికి కారణమవుతుంది' అన్నారు.[32] ఎంపిక చేసిన కొన్ని అధికరణాలలో ఈవిధమైన సవరణ పద్ధతిని ముసాయిదా కమిటి ఎందుకు పొందుపరిచిందో, ఇతర నిబంధనలు సవరించాలంటే పార్లమెంటులో మూడింట రెండు వంతుల మెజారిటీ కావలన్న నియమం ఎందుకు విధించిందో ఆయన వివరించారు. రాజ్యాంగంలోని కొన్ని భాగాల సవరణకు ప్రొవిన్షియల్ అనుమోదం కావాలన్న అవసరాన్ని ప్రస్తావిస్తూ అంబేద్కర్ 'మనం అనేక కేసుల్లో ప్రొవిన్షియల్ సార్వభౌమాధికారాన్ని అతిక్రమించిన విషయాన్ని మరచిపోకూడదు. వాస్తవానికి రాజ్యాంగంలోని సమాఖ్య నిర్మాణ స్వరూపం ప్రాథమికంగా మారదు. అధికారాలు, రెవెన్యూ పంపిణీ గురించిన నిబంధనలు మార్చాలనుకున్నప్పుడు ప్రావిన్సులకు లేదా సంస్థానాలకు వాటి అభిప్రాయం తెలిపే అవకాశం కల్పించకపోతే అది నా దృష్టిలో రాజ్యాంగంలోని ప్రాథమిక లక్ష్యాలనే కాలరాచినట్టు అవుతుంది' అన్నారు.[33]

ఈ చర్చ సందర్భంగా నెహ్రూ మౌనంగా వుండటానికి, అలాగే ఇతర రాజ్యాంగ నిర్ణయ సభ నాయకులు కూడా మాట్లాడకపోవడానికి కారణమేమిటో తెలియదు. బహుశా నెహ్రూ మనసు మార్చుకుని వుంటారు. భాషా నిబంధనలు, కొత్త రాష్ట్రాల ఏర్పాటు వంటి అంశాలలో సవరణ ప్రక్రియ తగినంత సులువుగానే వుందనీ, సమాఖ్య నిర్మాణం శాశ్వతమైనదేనన్న నమ్మకాన్ని కలిగించేందుకు ఇతర యంత్రాంగాలు అవసరమేనని ఆయన భావించి వుంటారు. ఒకవేళ ఆయన మౌనం అసమ్మతి సూచించినా బహుశా ఆ సమస్య పట్ల వున్న వ్యతిరేకతను అంచనావేసేందుకు కూడా అయివుండవచ్చు. నెహ్రూ ఒకవేళ తన ఇదివరకటి అభిప్రాయానికే కట్టుబడివున్నా, రాజ్యాంగ నిర్ణయ సభలోని ప్రొవిన్షియల్ ప్రభుత్వాల ప్రతినిధులు కేంద్ర పార్లమెంటు దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలాంటి సవరణ ప్రక్రియను ఆమోదించివుండేవారా అనేది సందేహమే. చివరకు అంబేద్కర్ ఇంత మాట్లాడిన తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ ముసాయిదా కమిటీ రూపొందించిన పద్ధతిలోనే సవరణ అధికరణాన్ని ఆమోదించింది.

రాజ్యాంగంలోని ఏ భాగాన్నైనా సవరించే అధికారం పార్లమెంటుకే వుండాలన్న దృక్పథానికీ– సమాఖ్యల్లో అత్యధిక సంప్రదాయిక భావనకూ మధ్య కుదిరిన ఒక స్పష్టమైన రాజీ ఈ సవరణ నిబంధనలు. అయితే ఇంత పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలు పెద్దగా ఇబ్బందిలేకుండానే ఎలా రాజీకి రాగలిగాయి? బహుశా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు తాము చేసిన కృషిలో లోపాలు వుండొచ్చని గుర్తించడం, తత్ఫలితంగా కొన్ని సంస్థలను రక్షించే నిబంధనల విషయంలో (న్యాయవ్యవస్థ, సమాఖ్య విధానం వంటివి) మినహా ఇతరత్రా రాజ్యాంగాన్ని సులువుగా సవరించే అవకాశం వుండాలని భావించడమే

*32. సిఎడి IX, 37, 1662–3*

*33. సిఎడి IX, 37, 1661.*

Poor Students Book - Free Cost Education

కారణమైవుంటుంది. అంతేకాకుండా సభ్యులు రాజ్యాంగ పరిరక్షణ కోసం చేసిన వాదనల వెనక వున్న శక్తిని గుర్తించారు, రెండు అభిప్రాయాలూ సబబైనవేననీ, రెండింటికీ బలమైన కారణాలున్నాయనీ ఆ రెండిటికీ రాజ్యాంగంలోని విభిన్న భాగాల్లో స్థానం కల్పించాలని భావించివుంటారు. సులువైన, కఠినమైన సవరణల మధ్య తప్పనిసరి వైరుధ్యం ఏమీ లేదు. ఆ రెండు పద్ధతులూ రాజ్యాంగంలోని వేరు వేరు భాగాలకు వర్తింపజేయవచ్చు. అయితే రాజ్యాంగంలోని కొన్ని భాగాలను సులువుగా సవరించేందుకు అనువుగా చేయడం ద్వారా రాజ్యాంగ నిర్ణయ సభ పార్లమెంటరీ సార్వభౌమాధికారానికి ప్రాధాన్యత ఇచ్చిందని భావించకూడదు. రాజ్యాంగ నిర్ణయ సభ అత్యున్నతమైనదనీ, ఆ సభ రూపొందించింది ఈ దేశంలో తిరుగులేని శాసనమనీ సభ్యుల అభిప్రాయం.

సవరణ విషయంలో మూడు యంత్రాంగాలూ ఎంతో విజయవంతంగా పనిచేయడం జాతి నిర్మాతలను సైతం ఆశ్చర్యానికీ, ఆనందానికీ గురిచేసివుంటుంది. ఇది చాలావరకు ఏకపార్టీ వ్యవస్థ వుండటం వల్లనే సాధ్యపడిందని చెప్పవచ్చు. సవరణ ప్రక్రియలోని 'అసాధారణ భిన్నత్వం' విభిన్న పరిస్థితులను ఎదుర్కొనేందుకే రూపొందించబడింది. అది భారతీయ సమాఖ్య విధానం సరళమైనది అన్న అంబేడ్కర్ ప్రవచనాన్ని ధృవీకరించింది. ప్రొఫెసర్ అలెగ్జాండ్రోవిచ్ అభిప్రాయం ప్రకారం రాజ్యాంగానికి సవరణలు 'రాజ్యాంగపరమైన అభివృద్ధి తాలూకు యంత్రాంగం సరిగా పనిచేస్తోందని రుజువు చేస్తాయి.' [34]

*34. అలెగ్జాండ్రోవిచ్, కాన్‌స్టిట్యూషనల్ డెవలప్‌మెంట్స్ ఇన్ ఇండియా, పే. 232–3.*

**Poor Students Book - Free Cost Education**

# 12. భాష - రాజ్యాంగం
## అర్ధాంగీకారంతో రాజీ

*మనం వారసత్వంగా సంక్రమించిన సుసంపన్నమైన భిన్నత్వాన్ని కాపాడుకుంటూ భారతదేశ ఐక్యతను ఎలా ముందుకు తీసుకువెళ్లగలం?*

*– జవహర్‌లాల్ నెహ్రూ*

భారతదేశానికి ప్రధానంగా కావలసింది ఐక్యత. దేశాన్ని సమర్థవంతంగా సమైక్యంగా వుంచగలిగేది ఉమ్మడి భాష. కానీ భారతదేశంలో డజనుకు పైగా ప్రధాన ప్రాంతీయ భాషలున్నాయి. ప్రతి భాషకూ తనదైన ప్రత్యేక లిపి వుంది. ఏ భాషా దేశ జనాభాలో అత్యధికులు మాట్లేడేది కాదు. హిందుస్థానీ భాషను కూడా దేశ జనాభాలో దాదాపు 45 శాతం మంది మాత్రమే మాట్లాడతారు.[1] హిందీ, ఉర్దూ, పంజాబీ భాషల పదాలతో అది కలగలిసిపోయి వుంటుంది. హిందూస్థానీని బజారు బాష అని వ్యవహరిస్తుంటారు. అందులో ఇంగ్లీషుతో సహా అనేక భారతీయ భాషల పదాలు కలిసివుంటాయి. భారతదేశంలో 1946లో విజేతలభాష అయిన ఇంగ్లీషే ఉమ్మడిభాషగా వుంది.

ఒక భారతీయ భాషే జాతీయ భాషగా వుండాలన్న భారతీయుల బలమైన ఆకాంక్షను ఎవరూ తప్పుపట్టలేరు. రాజకీయంగా, మానసికంగా అది అవసరం కూడా. అయితే అసాధ్యమనిపించే ఈ సమస్యకు రాజ్యాంగ నిర్ణయ సభ ఒక పరిష్కారమార్గం కనుగొనాల్సి వుంది. భావోద్వేగపూరితమైన శూన్యాన్ని పూరించేందుకే కాకుండా భారతీయులు ఒకరితో ఒకరు సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు కూడా అది అవసరం. మరో పక్క ప్రాంతీయ భాషల నేతలు కూడా తమ తమ భాషలకు గుర్తింపు కావాలని ఆందోళన చేస్తున్నారు.

అలాంటి పరిస్థితిలో రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ఏం చేయాలి? సాధారణ ప్రజల మధ్య సమాచారం ఇచ్చిపుచ్చుకునేందుకు సాధనంగా రాజ్యాంగ నిర్ణయ సభ ఏ భాషకు పట్టం కట్టాలి; ప్రొవిన్షియల్ ప్రభుత్వాల మధ్య, ప్రావిన్సులకూ కేంద్రానికీ మధ్య, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ దేశ వ్యాప్త నిర్మాణ పరిధిలో... పరస్పర సమాచారానికి ఏ భాషను ఎంచుకోవాలి? ఏ దేశీయ భాషకైనా మరో భాషకంటే అగ్రస్థానం ఇవ్వొచ్చా?

---

1. *భారత దేశంలో 1951నాటి జనాభా లెక్కల ప్రకారం దాదాపు 150 మిలియన్లమంది అంటే మొత్తం భారత దేశ జనాభాలో 42 శాతం మంది మాతృభాష తూర్పు పశ్చిమ ప్రాంతాల హిందీ, ఉర్దూ, హిందుస్థానీ, పంజాబీలు కలగలసిన హిందుస్థానీ. భారతదేశంలో 700 చిన్న భాషలూ, మాండలికాలూ వున్నాయి. చూ. భారతదేశ జనాభా లెక్కలు, 1951, పేపర్ 1, పే. 2 ఎఫ్ఎఫ్. రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్ గుర్తించిన పధ్నాలుగు ప్రధాన భాషల్లో కశ్మీరీ భాషను కేవలం లక్షకు లోపు జనమే మాట్లాడతారు, సంస్కృతమైతే మృతిచెందిన భాష అని చెప్పవచ్చు.*

Poor Students Book - Free Cost Education

అయితే అది ఏ భాషకు ఇవ్వాలి? మిగతా భాషల హోదా సంగతేమిటి? ఒక భారతీయ భాషకు ప్రత్యేక హోదా కల్పిస్తే మరి ఇంగ్లీషు పరిస్థితి ఏమిటి?

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు అసాధ్యమైనదాని జోలికి పోలేదు; భారతదేశమంతటా ఒకేభాషను మాట్లాడాలనే నియమాన్ని రాజ్యాంగంలోని భాషా నిబంధనల్లో విధించలేదు. అయినప్పటికీ ఒక ప్రాంతీయ భాషకు ప్రత్యేక హోదా కల్పించడాన్ని మాత్రం వారు నివారించలేకపోయారు. 'జాతీయ' భాష అనలేదు కానీ లౌక్యంగా 'హిందీ కేంద్రానికి అధికార భాష'గా వుండాలని సున్నితమైన పద్ధతిలో ప్రకటించారు.[2] ప్రావిన్సుల మధ్య సమాచారానికి కూడా హిందీని వాడటం జరుగుతుందన్నారు. అయితే తొలి దశలో పదిహేను సంవత్సరాల పాటు అధికార భాషగా ఇంగ్లీషు కొనసాగుతుందనీ, పదిహేనేళ్ల తర్వాత పార్లమెంటు వేరేవిధంగా నిర్ణయిస్తే తప్ప ఇంగ్లీషు స్థానాన్ని హిందీ పూర్తిగా ఆక్రమిస్తుందనీ అన్నారు. అయితే పదిహేనేళ్ల గడువు పూర్తయిన తరువాత కూడా పార్లమెంటు ఇతరత్రా నిర్ణయం తీసుకునేంతవరకూ కోర్టుల్లో, అధికారిక నివేదికల్లో ఇంగ్లీషు వాడకం యథాప్రకారం కొనసాగుతుందన్నారు. ప్రావిన్షియల్ ప్రభుత్వాలకు తమ సొంత వ్యవహారాల కోసం ఏదో ఒక ప్రాంతీయ భాషను లేదా ఇంగ్లీషును ఎంచుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రధాన ప్రాంతీయ భాషలన్నింటినీ రాజ్యాంగంలోని షెడ్యూల్‌లో పొందుపరిచారు. చివరగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు హిందీ భాషను నిర్వచించే ప్రయత్నం చేశారు. భాషా పరిస్థితిపై నివేదిక ఇచ్చేందుకు, 'అధికార భాష'ను ఎలా వ్యాప్తి చేయాలో సూచించేందుకు భాషా కమిషన్లను నియమించారు.

ఈవిధంగా భాషా నిబంధనలు రాజీ పడ్డాయి. మొదటినుంచీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు హిందీని లేదా హిందుస్థానీ భాషను స్వీకరించేందుకు అనుకూలంగా వుంటూ, చివరకు దాదాపు ఏకాగ్రీవంగా నిర్ణయం తీసుకున్నప్పటికీ ఇతర వివాదాస్పద అంశాల విషయంలో వాళ్లు చీలిపోయారు. ఇంగ్లీషును ఎంతకాలం ప్రభుత్వ భాషగా కొనసాగనివ్వాలి, ఇతర ప్రాంతీయ భాషలకు ఏ హోదా కల్పించాలి అన్నవే కీలకమైన వివాదాస్పద అంశాలు. మూడవ ప్రధాన అంశం హిందీ భాషకు ఇచ్చే నిర్వచనం. ఉత్తర భారత, మధ్య భారత ప్రావిన్సుల నుంచి వచ్చిన హిందీ మాట్లాడే సభ్యులు కరడు గట్టిన భాషా అతివాదుల నాయకత్వంలో ఒక ముఠాగా ఏర్పడ్డారు. ఆ వర్గం వాళ్లని మనం హిందీవాదులు (హిందీ'వాలా'లు)[3] గా సంబోధించవచ్చు. భారతీయ భాషలన్నింటిపై స్వతసిద్ధంగా ఆధిపత్యం కలిగిన భాష కాబట్టి హిందీని 'జాతీయ' భాషగా మాత్రమే కాకుండా అధికార కేంద్ర కార్యకలాపాలకోసం కూడా హిందీని ఇంగ్లీషు స్థానంలో వెంటనే లేదా అతి కొద్ది

2. *భాషా నిబంధనలను రాజ్యాంగంలోని పార్ట్ 17లో, అధికరణాలు 243-51 లలో చూడవచ్చు.*

3. *'వాలా' అంటే వ్యక్తి అని అర్థం. భారతదేశంలో (ముఖ్యంగా ఉత్తరాదిలో) 'వాలా' అనే పదం వాడకం సర్వసాధారణం. ఢిల్లీవాలా అంటే ఢిల్లీ నుంచి వచ్చిన వ్యక్తి అనీ, రిక్షావాలా అంటే రిక్షానడిపేవ్యక్తి అనీ అర్థం. (ఈ పుస్తకంలో 'హిందీవాలాలు' అన్న పదానికి బదులు 'హిందీవాదులు' అన్న పదాన్ని ఉపయోగించడం జరిగింది-అను.)*

Poor Students Book - Free Cost Education

కాలంలో ప్రవేశపెట్టాలని వాళ్లు డిమాండ్ చేశారు. రాష్ట్రాలలో కూడా సత్వరమే ఇంగ్లీషును తొలగించి హిందీని రెండో భాషగా ప్రవేశపెట్టాలని అన్నారు. దీనిని మితవాదులు వ్యతిరేకించారు. హిందీని విశాల దృక్పథంతో నిర్వచించిన మితవాదులు భారతదేశంలో ఎక్కువమంది హిందీని మాట్లాడతారు కాబట్టి ఆ భాషను కేంద్ర 'అధికార' భాషగా ప్రకటించేందుకు అంగీకరిస్తూనే అది కేవలం దేశంలోని సమాన స్థాయి భాషల్లో మొదటిదిగా మాత్రమే వుండాలనీ, ఇతర ప్రాంతీయ భాషలకు జాతీయ హోదా కల్పించాలని కోరారు. జాతీయ భాషగా వున్న ఇంగ్లీషును చాలా నెమ్మదిగా, జాగ్రత్తగా తప్పించాలన్నారు. ఇతర రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులతో పాటు మితవాదుల్లో చేరిన నెహ్రూ ఈ బృందానికి నాయకత్వం వహించారు. మితవాదులంతా ఎక్కువగా దక్షిణ భారతదేశం నుంచి, బొంబాయి, బెంగాల్ ప్రావిన్సులనుంచి వచ్చిన వారు. ఈ ప్రాంతాలలో హిందీ మాట్లాడరు. కేవలం ఇంగ్లీషు మాత్రమే వివిధ ప్రాంతీయ భాషల మధ్య అనుసంధానకర్తగా వుంటుంది. ఈ వివాదం పెరిగి వేడెక్కినా కొద్దీ హిందీ మాట్లాడేవాళ్లలో కొందరు నేతలు మితవాదుల్లో కలిశారు.

తొలినాళ్లలో రాజ్యాంగ నిర్ణయ సభ ఈవిధంగా పరస్పర విరుద్ధ వర్గాలుగా చీలిపోలేదు. భారత జాతీయ భాష విషయంలో మొదట ఒక సాధారణ భావోద్వేగం వుండేది. ఆ భావోద్వేగం వల్ల అందులోవున్న సాధకబాధకాలేమిటో అప్పుడు తెలియలేదు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భాషా నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు గానీ అందులోని కష్టాలు, అభిప్రాయభేదాలు ఒక్కటొక్కటిగా బయటపడ్డాయి. ఆ తరువాత చీలిక క్రమ క్రమంగా పెరుగుతూ పోయింది. హిందీవాదులు ఏమాత్రం వెనక్కి తగ్గకుండా తమ డిమాండ్ల అమలుకు గట్టిగా పట్టుపట్టారు. మితవాదులు రాజ్యాంగ నిర్ణయ సభ పరిధిలో జాతీయ సమైక్యతను, శాంతిని కాపాడేందుకని వెనక్కి తగ్గారు. దానివల్ల వాళ్లకు ఒరిగిందేమీ లేదు. 1949 ఆగస్ట్ నాటికి వారి ప్రతిఘటన తీవ్రమయింది. హిందీవాదుల డిమాండ్లను గనక ఒప్పుకుంటే ఐక్యత ఏర్పడటం అటుంచి ఉన్న ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని గ్రహించారు. ఆగస్ట్, సెప్టెంబర్ మాసాల్లో అతివాదుల దాడులను తిప్పికొట్టేందుకు చివరి ప్రయత్నం చేశారు. ఫలితంగా మితవాదులు తమ స్థానాన్ని కాపాడుకోగలిగారు. కానీ ఆ భాషా నిబంధనల్లో కొన్ని తప్ప మిగతావన్నీ హిందీవాదులకే అనుకూలంగా రూపొందాయి. ఉదాహరణకు ఒక నిబంధన ప్రకారం పార్లమెంటు శాసనం ద్వారా ఇంగ్లీషు వాడకాన్ని పొడిగించవచ్చు, కానీ ఒకవేళ శాసనం చేయడంలో విఫలమైతే 1965లో హిందీ దానికదేగా ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమిస్తుంది అని వుంది. ఆ సంధికాలంలో కేంద్రం హిందీ వ్యాప్తికి కృషి చేయాలి. కేంద్రం ఇంగ్లీషుతో పాటు హిందీని వినియోగించేలా చూసే అధికారాన్ని రాష్ట్రపతికి ఇవ్వాలి. అయితే 1950 నుంచి 1964 వరకు జవహర్‌లాల్ నెహ్రూయే ప్రధానమంత్రిగా వుండటం వల్ల అతివాదులు ఈ నిబంధనలను అమలు పరిచేందుకు, హిందీని మిగతా దేశం మీద రుద్దేందుకు పట్టుబట్టలేకపోయారు. మితవాదుల మద్దతుతో

Poor Students Book - Free Cost Education

నెహ్రూ కూడా ఆ నిబంధనల్లోని లొసుగులని ఉపయోగించుకున్నారు. ఉదాహరణకి పదిహేను సంవత్సరాల తర్వాత కూడా ఇంగ్లీషు వాడకాన్ని పార్లమెంటు పొడిగించవచ్చు వంటి నిబంధనల ఆసరాతో ఇంగ్లీషు వినియోగం ఆగిపోకుండా చూస్తూ ఆయన దేశ ఐక్యతను కాపాడారు.

హిందీవాదులు తమ అర్థంలేని ఏకత్వం కోసం రాజ్యాంగ నిర్ణయ సభను, దేశాన్ని చీల్చేందుకు కూడా సంసిద్ధంగా వుండేవారు. అందుకే వాళ్లు సభ సర్దుబాటు ధోరణినీ, ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలనే దృక్పథాన్నీ తిరస్కరించేవారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు మాత్రం సాధ్యమైనంతవరకు ఏకాభిప్రాయంతో లేదా దాదాపు ఐక్యతతో మాత్రమే నిర్ణయాలు తీసుకోవాలని భావించేవారు. నిజానికి ఇది భారతీయ సంప్రదాయంతో గాఢంగా పెనవేసుకుపోయిన విధానమే కాకుండా రాజ్యాంగ నిర్మాణానికి కూడా అదే ఆచరణాత్మక పద్ధతి అయింది. ఏ ప్రభుత్వ వ్యవస్థ అయినా అత్యధిక ప్రజానీకం వ్యతిరేకిస్తున్నప్పుడు సమర్థవంతంగా పనిచేయజాలదని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు తెలుసు. అందుకే ప్రతి విషయంలోనూ విశాలమైన ఆమోదం కోసం ప్రయత్నించేవారు. హిందీవాదులు మాత్రం ఒక్క ఓటు మెజారిటీ వున్నా చాలు హిందీని దేశం మొత్తం మీద రుద్దాలని ప్రకటించారు. దానిని నివారించేందుకూ, ఒక రాజీ సూత్రాన్ని కనుగొనేందుకూ మితవాదులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. చివరకు వాళ్లు సంతృప్తికరంగా లేకపోయినప్పటికీ భాషా నిబంధనల్లో ఒక రాజీకి వచ్చారు. దాని ద్వారా ఈ సమస్యకు ఒక ఆమోదయోగ్యమైన పరిష్కారం లభిస్తుందని భావించారు. భాషా నిబంధనలను తీవ్రవాదులు నిజమైన ఏకాభిప్రాయ స్ఫూర్తితో ఆమోదించలేదేమోనన్న మితవాదుల భయాలు దురదృష్టవశాత్తు నిజమయ్యాయి. అతివాదులు 1950 నుంచీ ఈ స్ఫూర్తిని దెబ్బతీస్తూనే వున్నారు. ఏ భాషా సమూహానికి హాని కలుగని రీతిలో భాషా సమస్యను పరిష్కరించుకోవాలన్న రాజీ ఉద్దేశాన్ని లెక్కచేయకుండా రాజ్యాంగ పత్రం ఆధారంగా తమ అసలు లక్ష్యాల అమలుకోసం ప్రయత్నిస్తూనే వున్నారు.

సర్దుబాటు భావన ప్రకారం పరస్పర విరుద్ధమైనవిగా అనిపించే సూత్రాలు కూడా కలిసి పనిచేయగలుగుతాయి. ఎందుకంటే ఆ పరస్పర విరుద్ధ అంశాలు భిన్న పరిధుల్లో, విభిన్న స్థాయిల్లో నిర్వహించబడుతుంటాయి కాబట్టి ఘర్షించుకోవు.[4] హిందీవాదుల ఉద్దేశం ప్రకారం ఇంగ్లీషు వాడకం భారత స్వాతంత్ర్యానికే వ్యతిరేకం, కాబట్టి హిందీని తప్పనిసరిగా జాతీయ భాషగా చేయాలి. బహు భాషలు భారత ఐక్యతను దెబ్బతీస్తాయని వాళ్లు నమ్ముతారు. అందుకే దేశం మొత్తం హిందీని అనుసరించాలని వాదిస్తారు. కానీ ఇంగ్లీషో, హిందీయో రెండింటిలో ఏదో ఒకటి వుండాలి అన్న వాదనను మితవాదులు ఒప్పుకోరు. ఇంగ్లీషునూ, ఇతర ప్రాంతీయ భాషలన్నింటినీ వాటి వాటి పరిధిలో సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు అనేది వారి ఉద్దేశం. హిందీని ఎక్కువ మంది మాట్లాడతారు కాబట్టి దానికి

4. *ఏకాభిప్రాయం, సర్దుబాటు గురించిన మరింత చర్చ కోసం చూ. 13వ అధ్యాయం.*

Poor Students Book - Free Cost Education

ప్రత్యేక స్థానం ఇవ్వొచ్చు కానీ ఇంగ్లీషు వినియోగం భారత జాతీయవాదానికి విరుద్ధమని భావించకూడదు అంటారు వాళ్లు. మితవాదుల నుంచి ఎదురైన తీవ్ర ప్రతిఘటనతో వెనక్కి తగ్గిన తీవ్రవాదులు చివరకు రాజీకి వచ్చారు. కానీ అది మనస్ఫూర్తిగా కుదిరిన రాజీ కాదు. అందుకే భాషా సమస్య భారత ఐక్యతకు పెనుముప్పుగా ఇంకా అలాగే వుండిపోయింది.

ప్రాథమిక హక్కులలాగే భాష ప్రతి ఒక్కరికీ చెందిన సమస్య కావడంవల్లనే రాజ్యాంగ నిర్ణయ సభలో అంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. కార్యనిర్వహణ అధికారం లేదా న్యాయశాఖ అధికారం ఎక్కువ మందిని ఎప్పుడో తప్ప ప్రభావితం చేయదు. ఇక సమాఖ్య విధానం ప్రధానంగా రాజకీయనాయకులకు సంబంధించిన వ్యవహారం. కానీ భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాలున్న దేశంలో భాష మాత్రం రోజువారీ సమస్యగా వుంటుంది. ఒకే భాషకు చెందని ప్రావిన్సుల్లో కూడా – అంటే ఉదాహరణకు ఒరియా మాట్లాడే ప్రాంతాల్లో[5] తమిళం మాట్లాడే భూభాగాలు వుంటే భాషా సమస్యలు రోజూ తలెత్తుతుంటాయి. భాష అంటే ప్రాథమిక పాఠశాలల్లో మాతృభాషలో విద్యాబోధన అనే సమస్య. భాషాపర అల్పసంఖ్యాక వర్గాలు గణనీయంగా వున్న ప్రతీ దేశంలో ఈ సమస్య తీవ్రంగా వుంటుంది. అదేవిధంగా విశ్వవిద్యాలయాల్లో బోధనా మాధ్యమం సమస్య కూడా వుంటుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాష అంటే మధ్యతరగతికీ, ఉన్నత వర్గాలకూ– డబ్బూ, సామాజిక హోదా సమకూర్చేది, గౌరవప్రదమైన ఉద్యోగాలకు అది మూలాధారం. రాజకీయ నాయకుల మీదా, ప్రభుత్వ అధికారుల మీదా భాషా నిబంధనల ప్రభావం తక్కువేమీ కాదు. ఆయా భాషా సమూహాల సంస్కృతి, చారిత్రిక ప్రతిష్ట ప్రత్యేకించి ముస్లింలూ, శిక్కుల విషయంలో మత పర భావోద్వేగాలు భాషతో పెనవేసుకుపోయి వుండటం వల్ల ఇదొక ప్రబల సమస్య అయింది. చివరికి హిందీ మాట్లాడే వాళ్లని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తున్న అంశం గురించి ఇక్కడ ప్రత్యేకంగా చెప్పుకోవాలి– అది హిందీ భాషకు ఇచ్చే నిర్వచనం.

హిందీ భాషను గనక మరీ సంకుచితంగా నిర్వచిస్తే అంటే ఇతర భారతీయ భాషల నుంచి– ముఖ్యంగా ఉర్దూ, ఇంగ్లీషు భాషల నుంచి వచ్చిచేరిన పదాలను తొలగించి – ఆధునిక సాంకేతిక, శాస్త్రీయ పదజాలాన్ని ప్రాచీన సంస్కృత మూలాలతో కొత్త పదాలను సృష్టించి 'పవిత్రీకరిస్తే' ఆ హిందీ భాష కూడా కొద్దిమంది మేధావులకు పరిమితమయ్యే భాషగా తయారవుతుంది. అలాంటి హిందీ నిత్యవ్యవహారంలో సమాజానికి ఉపయోగపడక పోవడమే కాకుండా సామాజిక విప్లవానికి ఒక అడ్డంకిగా మారుతుంది. సామాజిక విప్లవాన్ని నిలిపివేసినా నిలిపివేస్తుంది. అయినా రాజ్యాంగ నిర్ణయ సభలో హిందీవాదులు అదే ధోరణితో తమ ఒత్తిడిని కొనసాగించారు. హిందీని జాతీయ భాషగా చేయడంతో పాటు ఇంగ్లీషును నిర్మూలించే ప్రయత్నాలద్వారా వాళ్లు రాజ్యాంగ నిర్ణయ సభ నిలువునా చీలిపోయే పరిస్థితి తెచ్చారు. అతివాదుల భాషా దురభిమానం ఏస్థాయిలో

---

*5. ఇలాంటి పెద్ద ప్రాంతాలను తొలగించారు. 1956 రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణలో అత్యధిక రాష్ట్రాలు చాలా వరకు ఏకభాషా రాష్ట్రాలుగా మారాయి.*

Poor Students Book - Free Cost Education

వుందో ఇది స్పష్టం చేస్తోంది. చివరికి రాజ్యాంగంలోని భాషాపరమైన నిబంధనల్లో తమ భావాలను పాక్షికంగానైనా జొప్పించడంలో అతివాదులు విజయం సాధించారు; హిందీ పదజాలం ప్రధానంగా సంస్కృతం మీద, ఆతరువాత ఇతర భారతీయ భాషలమీద ఆధారపడివుండాలన్న అంశాన్ని చేర్చారు.[6] మితవాదులు మాత్రం తమ వంతు ప్రయత్నంగా హిందీ భాషను ఇచ్చి పుచ్చుకునే రీతిలో 'భారతీయ మిశ్రమ సంస్కృతి'కి ప్రతీకలాగా, 'హిందూస్థానీ భాషలోని రీతి రివాజులకు, భావ వ్యక్తీకరణకు' అనుగుణంగా, ఇతర ప్రధాన భారతీయ భాషలతో కలిసిపోయేవిధంగా వుండాలని ఒత్తిడి చేశారు.[7] అయితే ఈ రాజీ సూత్రం మీద ఇరు పక్షాలకూ అప్పుడూ ఇప్పుడూ అవగాహన కుదరనేలేదు. హిందీవాదులు హిందీ భాష మీద తమ దృక్పథాన్ని విశాలం చేసుకునే ధోరణిని కనబరచలేదు. హిందీ భాష సంస్కృతమయమైపోతే అది కొద్ది మందికి చెందిన భాషగా తయారవుతుందని అనేక మంది భారతీయులు గ్రహించారు. అయితే భారత దేశంలో రెండో అధికార భాషగా ఇంగ్లీషు భవిష్యత్ హోదాను పార్లమెంటు నిర్ణయించే సమయం సమీపించడంతో హిందీ నిర్వచనానికి సంబంధించిన అంశం మరుగునపడిపోయింది.

పాకిస్థాన్, కెనడా, స్విట్జర్లాండ్, దక్షిణాఫ్రికా వంటి ఇతర ముఖ్యమైన సమాఖ్యల్లో వాటి రాజ్యాంగాల రూపకల్పనలో, ఆచరణలో భాష కీలకమైన పాత్ర పోషించినప్పటికీ భారతదేశ సంక్లిష్ట పరిస్థితులతో వాటిని పోల్చలేం. పాకిస్థాన్ ఎదుర్కొన్న భాషా సమస్య కూడా తీవ్రమైనదే, ఆ దేశంలో బెంగాలీ, పంజాబీ, ఉర్దూ ముఖ్యమైన భాషలు. అతికొద్ది మంది మాట్లాడే పుష్తు భాషతో, ఉర్దూ మాదిరిగానే వుండే సింధీ భాషతో (ఇది అంతరించిపోతోంది) అవి ఘర్షణ పడుతుంటాయి. ఉర్దూ, బెంగాలీ భాషలు మాట్లాడేవారు ఒకరి భాషను మరొకరు నేర్చుకోవడమనేది చాలా అరుదు. కాబట్టి పాకిస్థాన్ సమాఖ్య స్థాయిలో ఇంగ్లీషునే ఉమ్మడి భాషగా వినియోగిస్తోంది. కెనడా, దక్షిణాఫ్రికా దేశాల్లో కూడా కేవలం రెండేసి భాషలే వున్నాయి. భారత దేశంతో పోలిస్తే ఆ దేశాల్లో భాషా సమస్య నామమాత్రమైనది. తమిళం మాట్లాడే వారి సంఖ్య మొత్తం కెనడా జనాభా కంటే అరవై లక్షలకుపైగా ఎక్కువ. స్విట్జర్లాండ్ దేశంలో మూడు ప్రధాన భాషలున్నాయి కానీ వాటిని మాట్లాడే వారి సంఖ్య కేవలం అరవై లక్షలు మాత్రమే. వారి భూభాగం భారత దేశంలోని అతిచిన్న రాష్ట్రమైన కేరళ కంటే కాస్త ఎక్కువ. ఆ దేశాల్లో ప్రభుత్వ అధికార్లూ, అనేకమంది పౌరులూ ప్రధాన భాషలన్నింటిలో మాట్లాడగలుగుతారు. అందువల్ల అక్కడ అన్ని భాషలకూ రాజ్యాంగ పరంగా, ఆచరణపరంగా అధికార భాష హోదా కల్పించేందుకు వీలైంది.[8] కానీ అట్లాంటి పరిష్కారం భారతదేశంలో సాధ్యం

---

6. *రాజ్యాంగం, అధికరణం 351.*
7. *ఇదే అధికరణం.*
8. *ఈ రాజ్యాంగాలలోని భాషా నిబంధనల గురించిన విశ్లేషణ కోసం చూ. కలార్డ్, పాకిస్థాన్; ఆర్.ఎం.డాసన్, ది గవర్నమెంట్ ఆఫ్ కెనడా; ఇ.హెచ్.వాల్టన్, ది ఇన్నర్ హిస్టరీ ఆఫ్ ది నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా; సి.హ్యూగ్స్, ది ఫెడరల్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ స్విట్జర్లాండ్;*

Poor Students Book - Free Cost Education

కాదు. భారత రాజ్యాంగ నిర్ణయ సభ దేశం ఎదుర్కొంటున్న అత్యంత సున్నితమైన భాషా సమస్యకు తనదైన సొంత పరిష్కార మార్గాన్ని కనుగొనాల్సివుంటుంది.

నిజానికి రాజ్యాంగ నిర్ణయ సభ భాషకు సంబంధించిన రాజీ సూత్రాన్ని 1949 ఆగస్ట్ 1 నుంచి సెప్టెంబర్ 14 మధ్య ఆరు వారాల సమయంలో రూపొందించింది. ఆ సంప్రదింపుల వివరాలను ఈ అధ్యాయం ద్వితీయార్థంలో ప్రస్తావించడం జరిగింది. సభ ఏర్పడ్డ కొద్ది రోజుల్లోనే భాషా సమస్య తెరమీదకు వచ్చినప్పటికీ దాని మూలాలు మాత్రం అనేక సంవత్సరాల క్రితమే వున్నాయి. ఈ నేపథ్యంలోనే భాషకు సంబంధించిన వివిధ అంశాలలో వచ్చిన పరిణామాల గురించిన చర్చకు ఈ అధ్యాయం ప్రథమార్థాన్ని కేటాయించడం జరిగింది.

## గాంధీ రాక నుంచి రాజ్యాంగ నిర్ణయ సభ వరకు

స్వాతంత్ర్యోద్యమంలో భాషా సమస్యకు గాంధీ అత్యంత ప్రాధాన్యతనిచ్చారు. 'హిందీ భాషకు జాతీయ హోదా ఇవ్వలేకపోతే, అదేవిధంగా ప్రాంతీయ భాషలకు ప్రజా జీవితంలో సముచిత స్థానం కల్పించలేకపోతే మనం స్వరాజ్యం గురించి మాట్లాడిన మాటలన్నీ వృథా అవుతాయని నేను వినమ్రంగా, కచ్చితంగా చెబుతున్నాను' అని 1918లోనే గాంధీ అన్నారు.[9] భారతదేశం గనక పునరుజ్జీవనం పొంది నిజమైన స్వాతంత్ర్యాన్ని సాధించాలనుకుంటే తన సహజ వ్యక్తిత్వాన్ని తిరిగి నిలబెట్టుకోవాలి. భారతదేశం సుదీర్ఘకాలం 'ఇంగ్లీషు పెత్తనం కింద' నలిగిపోయింది. తత్ఫలితంగా ప్రజలు 'అజ్ఞానంలో కూరుకుపోయారు.'[10] అందువల్ల చట్టసభల్లోనూ, ప్రజా వేదికలమీదా ఇకపై ఇంగ్లీషును ఉపయోగించకూడదు. మరో రెండేళ్ల తరువాత ఆయనే 'రాజకీయ పరిజ్ఞానం, విద్యా పెరిగినా కొద్దీ జాతీయ భాషను వాడాల్సిన అవసరం ఎక్కువవుతోంది' అన్నారు.[11] గాంధీ పిలుపుతో 1920లో కాంగ్రెస్ ప్రజా ఉద్యమంగా మారింది. కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి

---

*మరియు వివిధ రాజ్యాంగాల పాఠాలు. స్విస్ జాతీయ సమైక్యత కోసం భాషా సమస్యను ఏమేరకు ఉపయోగించుకునేందుకు ఇష్టపడిందో గమనించాల్సిన అవసరం వుంది. స్విస్‌లో అత్యధికులు మాట్లాడే భాష స్విస్-జర్మన్. అయితే ఫ్రెంచ్, ఇటాలియన్, రోమన్ మాట్లాడేవాళ్లు పాఠశాలల్లో గ్రాంధిక జర్మన్ భాషను నేర్చుకుంటారు. ఫెడరల్ పార్లమెంటులో స్విస్-జర్మన్‌ను కాకుండా గ్రాంధిక జర్మన్‌నే మాట్లాడాలనేది ఒక సంప్రదాయంగా మారింది. సి.హ్యూగ్స్, ది ఫెడరల్ కాన్‌స్టిట్యూషన్ ఆఫ్ స్విట్జర్లాండ్, పే.128.*

9. *ఇందోర్‌లో జరిగిన హిందీ సాహిత్య సమ్మేళనంలో చేసిన ప్రసంగం నుంచి. ఇది గాంధీ, థాట్స్ ఆన్ నేషనల్ లాంగ్వేజ్‌లో తిరిగి పొందుపరచబడింది, పే.14. గాంధీ వివిధ సమయాల్లో మాట్లాడేటప్పుడు అనేక కారణాల వల్ల హిందీ, హిందుస్థానీ పదాలను వాడుతుండేవారు. కానీ చాలావరకు ఆయన ఒకే ఒరవడిలో అంటే ఉర్దూ, దేవనాగరి రెండు లిపుల్లో రాయడానికి వీలైన విస్తృత హిందూస్థానీ భాషలోనే సదా మాట్లాడుతుండేవారు.*
10. *పై పుస్తకంలోనే, పే. 9*
11. *యంగ్ ఇండియాలోని ఒక వ్యాసం నుంచి, 1920; పై పుస్తకంలోనే పే.17.*

Poor Students Book - Free Cost Education

ప్రజల భాషలోనే వెళ్లింది. అదే సంవత్సరం నాగపూర్ సమావేశంలో ఆమోదించిన కొత్త పార్టీ రాజ్యాంగం ప్రకారం ఆనాటి ప్రావిన్సుల సరిహద్దులను పక్కనపెట్టి భాషా ప్రాంతాల ప్రాతిపదికగా ప్రాదేశిక కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. రోజువారీ వ్యవహారాల్లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలు ప్రాంతీయ భాషలను వినియోగించేలా ప్రోత్సహించారు. 1923 కాకినాడ సభలో పార్టీ రాజ్యాంగాన్ని సవరిస్తూ వార్షిక సదస్సుల కార్యవ్యవహారాలన్నీ సాధ్యమైనంతవరకూ హిందుస్థానీలోనే నిర్వహించాలన్న నిబంధనను పొందుపరిచారు. అయినా సరే ఇంగ్లీషు వాడకుండా వుండటం అసాధ్యమని రుజువయింది. దాంతో పార్టీ రాజ్యాంగంలో ఇంగ్లీషునూ, ప్రాంతీయ భాషలనూ వినియోగించుకోవచ్చున్న నిబంధనను చేర్చారు.[12]

ఈ విధానాన్ని నెహ్రూ రిపోర్ట్ సమర్థిస్తూ వచ్చింది. 'ప్రస్తుతం దేశంలో సగం జనాభాయే మాట్లాడుతున్న హిందుస్థానీ భాషను ఉమ్మడి భాషగా మార్చేందుకు సాధ్యమైన ప్రయత్నాలన్నీ చేయాలన్న' అభిప్రాయాన్ని నెహ్రూ రిపోర్ట్ రచయితలు వ్యక్తం చేశారు.[13] అయితే ప్రాంతీయ భాషలను జాతీయ ప్రజాస్వామ్య సాధనాలుగా వారు అభివర్ణించారు. భాషమీదనే సంస్కృతి ఆధారపడి వుంటుందన్నారు. 'దేశ వ్యవహారాలను, రాజకీయాలను ప్రజలందరికీ అర్థమయ్యే భాషలో నిర్వహించడం తప్పనిసరి అయింది. ప్రాంతాల విషయానికి వస్తే వాటన్నింటినీ అక్కడి ప్రాంతీయ భాషలో నిర్వహించాలి. విధిగా ప్రాంతీయ భాషలను ప్రోత్సహించాలి' అని నెహ్రూ రిపోర్ట్ పేర్కొంది.[14] అయితే అప్పుడు కూడా ఇంగ్లీషు నుంచి తప్పించుకోలేకపోయారనేది సుస్పష్టం. ఎందుకంటే నెహ్రూతో సహా కమిటీ సభ్యులంతా తమ రిపోర్ట్‌ను చర్చించిందీ, రాసిందీ అంతా ఇంగ్లీషులోనే.

పందొమ్మిది వందల ముప్పైలలోనూ, నలభైల మొదట్లోనూ ఇదే పద్ధతి కొనసాగింది. పురుషోత్తమ్ దాస్ టండన్ 'భారత దేశం తన నిజమైన వ్యక్తిత్వాన్ని సొంత భాషల ద్వారానే నిలబెట్టుకోవాలి' అన్నారు.[15] జవహర్‌లాల్ నెహ్రూకు మాత్రం ఇది సైద్ధాంతకమైన అంశం అంటే ప్రజలు కేవలం తమ సొంత భాషలలో విద్యా బోధన జరిగినప్పుడే విద్యాపరంగా, సంస్కృతిపరంగా అభివృద్ధి చెందగలుగుతారు అని విశ్వసించారు. కానీ ఇంగ్లీషు హోదా విషయంలో మాత్రం ఆయన కొంతమంది ఇతర్ల కంటే చాలా వాస్తవికంగా, జాగ్రత్తగా ఆలోచించారు. 'గతం నుంచీ ఇంగ్లీషుతో మనకున్న

---

*12. చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్, పే. 220. ఆ తదనంతరం కాంగ్రెస్ రాజ్యాంగంలో హిందుస్థానీని ప్రవేశపెట్టిన ఘనతను మౌలానా ఆజాద్ దక్కించుకున్నారు; చూ. సిఎడి 9, 34, 1454. కాకినాడ ఆరోజుల్లో మద్రాస్ ప్రావిన్సులో వుండేది. ప్రస్తుతం ఆంధ్రాలో వుంది.*

*13. నెహ్రూ రిపోర్ట్, పే. 62.*

*14. నెహ్రూ రిపోర్టులోనే.*

*15. జడ్.అహ్మద్, నేషనల్ లాంగ్వేజ్ ఫర్ ఇండియాలో ఒక వ్యాసం, పే. 93.*

Poor Students Book - Free Cost Education

సంబంధం వల్ల, ప్రస్తుత ప్రపంచంలో ఇంగ్లీషుకున్న ప్రాధాన్యత వల్ల అది మనకో ముఖ్య భాషగా కొనసాగుతుంది' అని 1937లోనే రాశారు. 'కానీ ప్రజల కోణంలోంచి ఆలోచించినప్పుడు భారత దేశంలో ఇంగ్లీషు ఉమ్మడి భాషగా మనగలగడం మాత్రం అసాధ్యం' అన్నారు నెహ్రూ.[16] ఆనాటి సాధారణ అభిప్రాయాన్ని 1941లో జడ్.అహ్మద్ తన 'నేషనల్ లాంగ్వేజ్ ఫర్ ఇండియా' అనే పుస్తకంలో చాలా చక్కగా సమీక్షించారు. 'మన ఆలోచనలకు, భావ వ్యక్తీకరణకు ఒక మాధ్యమాన్ని రూపొందించుకోవాలనీ అది మన ఉమ్మడి ప్రయత్నాలను సంఘటితం చేస్తుందనీ, మన జాతీయ జీవన పునరావాసానికీ, అభివృద్ధికీ దోహదం చేస్తుందనీ విజ్ఞులందరూ ఆమోదిస్తారు' అని రాశారు.[17] అనేక సంవత్సరాలుగా ఇంగ్లీషు కనీసం ఉన్నత వర్గాల్లో నైనా స్వాతంత్ర్యోద్యమ భాషగా వుంటూ వచ్చింది. భాషా సమస్యలోని సాధకబాధకాల గురించీ, స్వతంత్ర భారతదేశంలో ఇంగ్లీషు స్థానం గురించీ అప్పుడు పెద్దగా చర్చించినట్టు, శ్రద్ధ చూపించినట్టు కనిపించదు. అదేవిధంగా ప్రాంతీయ భాషల హోదా లేదా కోర్టుల్లో, పార్లమెంటులో, స్వయంగా రాజ్యాంగంలో ఉపయోగించాల్సిన భాష వంటి రాజ్యాంగ నిర్ణయ సభ ఎదుర్కొన్న ఇతర సమస్యలను కూడా పెద్దగా చర్చించినట్టు కనిపించదు. హిందూస్థానీని జాతీయ భాషగా ఎంచుకుంటే ఉత్తర-దక్షిణ భారతదేశ సంబంధాల్లో ఏర్పడే ఇబ్బందులను అధిగమించవచ్చు ఎందుకంటే ఈ అంశం ఆచరణలో పరీక్షకు పెట్టేది కాదు. ప్రస్తుత దశలో భారతీయులు భారతీయ భాషనే మాట్లాడాలి అని ప్రకటిస్తే చాలు.

కాంగ్రెస్ పార్టీ కనీసం కాగితం మీదనైనా హిందూస్థానీని తన అధికార భాషగా చేసింది.[18] హిందూస్థానీ జాతీయ భాషగా వుండాలని గాంధీ కొన్ని వందలసార్లు ఉద్బోధించారు. నెహ్రూ కూడా హిందుస్థానీ భాష అఖిల భారత సమాచార వారధి అవుతుందని అన్నారు.[19] కాంగ్రెస్ హిందుస్థానీ భాషను ఎందుకు ఎంచుకుంది? జాతీయ పాత్ర నిర్వహించేందుకు ఆ భాషకున్న అర్హతలేంటి? ఆ భాషను ఎంచుకుంటే హిందూస్థానీ మాట్లాడని ప్రాంతాలపై, ప్రత్యేకించి దక్షిణ భారతదేశంపై ఎలాంటి ప్రభావం వుంటుంది? అసలు హిందుస్థానీ భాష అంటే ఏమిటి?

---

*16. 1937లో రాసిన 'ది క్వశ్చన్ ఆఫ్ లాంగ్వేజ్'లో. ఇది నెహ్రూ 'ది యునిటీ ఆఫ్ ఇండియా'లో చేర్చబడింది, పే. 243-4.*

*17. అహ్మద్, నేషనల్ లాంగ్వేజెస్ ఫర్ ఇండియా, పే. 7 వ్యాస సంకలనానికి అహ్మద్ రాసిన పీఠిక.*

*18. 1934 నాటి కాంగ్రెస్ రాజ్యాంగం 'కాంగ్రెస్ పార్టీ చరిత్రలోనూ, దేశ చరిత్రలోనూ మొట్టమొదటిసారిగా' హిందుస్థానీ భాష అన్ని కాంగ్రెస్ కార్యక్రమాలకూ అధికార భాషగా వుంటుందని నిర్దేశించింది. చూ. ఎన్.వి.రాజ్‌కుమార్, డెవలప్‌మెంట్ ఆఫ్ ది కాంగ్రెస్ కాన్‌స్టిట్యూషన్, పే. 70.*

*19. నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా, పే. 20-21.*

Poor Students Book - Free Cost Education

గాంధీ దృష్టిలో హిందుస్థానీ అంటే ఉత్తర భారతదేశపు సామాన్య ప్రజల భాష.[20] తను చనిపోవడానికి కేవలం నాలుగు నెలల ముందర గాంధీ హిందుస్థానీ భాష గురించిన తన జీవితకాల అభిప్రాయాలను సమీక్షించుకున్నారు.

'ఈ హిందుస్థానీ భాష (ఆయన రాశారు) సంస్కృతీకరించిన హిందీ కానీ, పర్షియనీకరించిన ఉర్దూ కానీ కాకూడదు. ఆ రెండింటి సమ్మేళనంగా వుండాలి. అవసరమైనప్పుడల్లా అది వివిధ ప్రాంతీయ భాషలనుంచీ, విదేశీ భాషలనుంచీ పదాలను స్వేచ్ఛగా స్వీకరించాలి. అయితే ఆ పదాలు మన జాతీయ భాషలో చక్కగా, సులభంగా ఇమిడిపోయేట్టు వుండాలి. ఈవిధంగా మన జాతీయ భాష సుసంపన్నం కావాలి. అన్ని రకాల మానవ ఆలోచనలనూ, భావోద్వేగాలనూ సమర్థవంతంగా వ్యక్తీకరించగల సాధనంగా ఎదగాలి. ఎవరైనా ప్రత్యేకంగా హిందీకో లేక ఉర్దూకో మాత్రమే పరిమితమై వుండటం విజ్ఞానానికీ, దేశభక్తి స్ఫూర్తికీ అపచారం చేయడమే అవుతుంది.'[21]

కాంగ్రెస్ నేతలు ముఖ్యంగా ప్రత్యేక పాలకవర్గం నేతలు ఈ సూత్రాన్ని ఏనాడో ఆమోదించారు. రాజగోపాలాచారి అయితే మరింత ముందుకు వెళ్లి హిందుస్థానీని హిందీ దేవనాగరి లిపిలోనూ, పర్షియన్‌లాంటి ఉర్దూ లిపిలోనూ, ప్రాంతీయ భాషల లిపుల్లోనూ రాయాలి అన్నారు.[22]

అయితే ఈ మామూలు బజారు భాషను ఎంచుకోవడంలో కొన్ని సమస్యలు కూడా వున్నాయి. హిందుస్థానీ సామాన్య ప్రజల భాష అయితే కావచ్చు. కానీ అది శాస్త్ర, సాంకేతిక, రాజకీయ అవసరాలకు దీటుగా అభివృద్ధిచెందగలదా? బెంగాలీ, తమిళ భాషలు దీనికంటే ఎంతో ఎక్కువ ఎదిగాయి. అవి ఆధునిక రాజ్య అవసరాలను తీర్చగల స్థాయిలో వున్నాయి. అయినా అవి సమస్యలను పూర్తిగా ఎదుర్కోలేవు. హిందుస్థానీ భాషతో పోలిస్తే బెంగాలీ, తమిళ భాషలు మాట్లాడేవారి సంఖ్య చాలా తక్కువ. మరి ఏ భాషను ఎంచుకోవాలి? తక్కువ అభివృద్ధి చెంది ఎక్కువ మంది మాట్లాడే భాషనా లేక ఎక్కువ అభివృద్ధి చెంది తక్కువ మంది మాట్లాడే భాషనా? స్వాతంత్ర్య పూర్వ రోజుల్లో ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత లభించలేదు. అయితే రాజ్యాంగ నిర్ణయ సభకు మాత్రం ఇది అత్యంత ప్రాధాన్యతాంశంగా మారింది. ముఖ్యంగా సాంకేతిక పదాలకోసం, అనేక ఇతర పదాలూ, పదబంధాలకోసం ఉర్దూ, ఇంగ్లీషు భాషలపై ఆధారపడే హిందుస్థానీ భాషను ప్రక్షాళన చేయాలని, ఆ పదాల స్థానంలో సంస్కృతం నుంచి స్వీకరించిన పదాలను పొందుపరచాలని హిందీవాదులు చేసిన ప్రచారం వల్ల ఈ అంశం మరీ ఎక్కువ ప్రాధాన్యతను సంతరించుకుంది.

---

*20. ఉదాహరణ కోసం చూ. 1918లో ఇందోర్‌లో జరిగిన హిందీ సమ్మేళనంలో ఆయన ఉపన్యాసం, యూనిటీ ఆఫ్ ఇండియా, పే. 10.*

*21. 1947 అక్టోబర్ 12 నాటి హరిజన్ సేవక్ నుండి; చూ. గాంధీ 'థాట్స్' పే. 174.*

*22. జడ్.ఎ.అహ్మద్, నేషనల్ లాంగ్వేజ్ ఫర్ ఇండియా, ఎ సింపోజియమ్ లోని ఒక వ్యాసంలో, పే. 201.*

Poor Students Book - Free Cost Education

మొదట్లో హిందూస్థానీ భాష విస్తృతంగా వినియోగంలో వుండటం కాంగ్రెస్ నాయకత్వాన్ని ఆకట్టుకుంది. దేశంలో పన్నెండు కోట్ల మంది హిందుస్థానీ భాషను మాట్లాడుతున్నారనీ, మరో ఎనిమిది కోట్ల మంది దానిని అర్థం చేసుకోగలరనీ 1928లోనే గాంధీ ప్రకటించారు.[23] నెహ్రూ కూడా 1937లో ఆ లెక్కలనే ఉపయోగించారు. 1931 జనాభా లెక్కలతో పోలిస్తే ఈ అంచనాలు కొంత అతిగా వున్నాయి. ఏది ఏమైనా తమిళం మాట్లాడేవారి సంఖ్య రెండు కోట్లు అంటే హిందీ మాట్లాడే ప్రతి ఆరుగురికి ఒక్కరు చొప్పున తమిళులు వున్నారు. బెంగాలీ మాట్లాడేవారి సంఖ్య ఐదు కోట్ల ముప్పై లక్షలు అంటే హిందీ మాట్లడే ప్రతి ఇద్దరికి ఒక్కరు చొప్పున బెంగాలీలు వున్నారు.(దేశ విభజన తరువాత బెంగాలీల సంఖ్య సగానికి తగ్గింది) వారితో పోలిస్తే హిందూస్థానీ మాట్లాడేవారి సంఖ్య ఎంతో ఎక్కువ.

హిందూ ముస్లింల మధ్య వున్న అగాధాన్ని పెరగకుండా చేసింది కాబట్టే హిందూస్థానీ భాషను స్వాతంత్ర్యోద్యమ భాషగా కాంగ్రెస్ నాయకత్వం ఎంచుకుంది. కాంగ్రెస్ నాయకత్వానికి తెలిసినంతవరకు హిందుస్థానీ పదజాలం మూలాలు సంస్కృతంలోనూ, అలాగే అరబిక్, పర్షియన్ భాషల్లోనూ వున్నాయి. హిందుస్థానీని దేవనాగరి లిపిలో, ఉర్దూ లిపిలో రెండింటిలో రాయవచ్చు. ఒక పక్క ముస్లింలు ఎక్కువ పర్షియన్ పదజాలాన్నీ, ఉర్దూ లిపినీ అంటే అరబిక్‌తో సంబంధమున్న పవిత్ర ఖురాన్ భాషాలిపిని ఉపయోగించవచ్చని ఆశించారు. మరోపక్క హిందువులు సాధారణంగా దేవనగరి లిపినీ, హిందూ పవిత్ర గ్రంథాలతో సంబంధాలున్న సంస్కృతీకరించబడిన పదజాలాన్నీ ఎక్కువగా వాడతారని భావించారు. హిందుస్థానీ భాషను మామూలుగా హిందీ భాష అనే సంబోధించేవారు. అయితే రెండువైపులా వున్న అతివాదులు తప్ప ఉత్తర భారత ప్రజలు స్థానిక మాండలికాన్నే ఉపయోగించేవారు. అనేక మంది మేధావులు రెండు లిపుల్లోనూ రాసేవారు. ఎంతో మంది హిందువులు ఉర్దూను తమ మాతృభాషగా పేర్కొన్నారు. వారిలో నెహ్రూ కూడా ఒకరు. మత ఉద్రిక్తతలు పెరుగుతున్న వాతావరణంలో హిందుస్థానీ భాష ఒక అత్యవసరమైన, ఆహ్లాదకరమైన సాంస్కృతిక అనుసంధానాన్ని ఏర్పరచింది.

గాంధీ, నెహ్రూలు ఎప్పటికప్పుడు ఈ రెండు మతాల మధ్య కేవలం హిందుస్థానీ భాషే వారథిగా వుంటుందని నొక్కి చెప్తుండేవారు. ఉదాహరణకు 1945లో గాంధీ పురుషోత్తమ్ దాస్ టండన్‌కు ఒక లేఖ రాస్తూ దేవనాగరి లిపిలో రాయబడే హిందీయే జాతీయ భాషగా ప్రబోధిస్తున్నందువల్ల హిందీ సాహిత్య సమ్మేళన్‌కు తను రాజినామా చేయాలనుకుంటున్నట్టు తెలిపారు.[24] దానికి టండన్ సమాధానమిస్తూ భారతీయులంతా ఉర్దూనీ, హిందీనీ నేర్చుకోవాలనడాన్ని తను అంగీకరించను అన్నారు. దానికంటే

*23. గాంధీ1928ఆగస్ట్23 నాటి యంగ్ ఇండియాలో; గాంధీ 'థాట్స్'లో పే.30.*

*24. గాంధీ టండన్‌కు రాసిన లేఖ, తేది28మే1945. చూ. గాంధీ 'థాట్స్', పే.133.*

Poor Students Book - Free Cost Education

ఇంగ్లీషును ఇప్పుడున్న స్థానంలోనుండి తీసివేయడం ముఖ్యం అన్నారు. ప్రాంతీయ భాషలు మాట్లాడేవాళ్లని హిందీవైపు మరలేవిధంగా చేయడం కీలకమైన అంశంగా భావిస్తున్నానని చెప్పారు.[25] కొద్ది రోజుల తర్వాత గాంధీ తన నిర్వచనం ప్రకారం రాష్ట్ర (జాతీయ) భాషకు – హిందీ, ఉర్దూ రెండు భాషల పట్లా, దేవనాగరి, ఉర్దూ రెండు లిపుల పట్లా అవగాహన వుండటమేనని చెప్పారు. అప్పుడే హిందీ, ఉర్దూ భాషల మధ్య సామరస్యంతో కూడిన కలయిక సాధ్యమవుతుందని పేర్కొంటూ హిందీ సాహిత్య సమ్మేళనానికి ఆయన రాజినామా చేశారు.[26] ఈ అంశాన్ని సమీక్షిస్తూ నెహ్రూ "భాషకు సంబంధించిన ఏ వేర్పాటువాది ముసుగునైనా తొలగించి చూడండి– తప్పకుండా ఒక మతోన్మాదో, రాజకీయ అభివృద్ధినిరోధకుడో బయటపడతాడు" అన్నారు.[27]

హిందుస్థానీ భాషను కాంగ్రెస్ పార్టీ తన అధికార భాషగా, భవిష్యత్ జాతీయ భాషగా ఎంచుకున్నప్పుడు స్వాతంత్ర్యానికంటే ముందు ఉత్తర–దక్షిణ భారత సంబంధాలమీద పెద్దగా ప్రభావం చూపించలేదు. అందుకు కారణం ప్రధానంగా ఆ విషయమై ఎలాంటి ఒత్తిడి చేయలేదు కాబట్టి. కానీ ఒక సందర్భంలో మాత్రం–అంటే 1937లో రాజగోపాలాచారి మద్రాసు ప్రావిన్సు ప్రధానమంత్రిగా, పి.సుబ్బరాయన్ ఆయన మంత్రివర్గంలో విద్యాశాఖ మంత్రిగా వున్నప్పుడు ఉన్నత పాఠశాలల్లో మొదటి మూడేళ్లు హిందూస్థానీ భాషను నిర్బంధంగా పాఠ్యాంశంగా ప్రవేశపెట్టినప్పుడు హింసాత్మకమైన ప్రతిఘటన చెలరేగింది. కొన్ని వారాల తరువాత ఆయన ఇంటినుంచి బయటికి వస్తే చాలు "హిందీని నశించాలి– తమిళం వర్థిల్లాలి! సుబ్బరాయన్‌ను నశించాలి, రాజగోపాలాచారి నశించాలి!" అంటూ జనం నినాదాలు చేయడం మొదలుపెట్టారు. ఆ అరుపుల హోరు మధ్య సుబ్బరాయన్ తన మంత్రిపదవికి రాజినామా చేసి వెళ్లిపోవాల్సి వచ్చింది.[28] కాంగ్రెస్ పార్టీలో తిరుగులేని ఆధిపత్యం వున్న జవహర్‌లాల్ నెహ్రూ, బాబూ రాజేంద్ర ప్రసాద్, మౌలానా ఆజాద్‌లు; ఉత్తరాది దృక్పథమేవున్న గాంధీ, వల్లభ్‌భాయ్ పటేల్ వంటి గుజరాతీలు – ఉత్తరభారతదేశానికి చెందిన హిందుస్థానీ భాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం భారతదేశ చరిత్రలో యాదృచ్ఛికంగా జరిగిన ఒక దురదృష్టకరమైన సంఘటన. ఆ నేతలు హిందుస్థానీ భాషలో పుట్టారుకాబట్టో లేదా దానినే అనుసరించారు కాబట్టో అని కాకుండా అంతకు మించిన కారణంతో ఆ భాషను ఎంచుకున్నారు. అయినప్పటికీ పార్టీలోని ఉత్తరాది శక్తులు ఒత్తిడి వల్లనే హిందుస్థానీ భాష పట్ల వ్యతిరేకత వచ్చింది. స్వాతంత్ర్యానంతరం ఉత్తరాది రాజకీయ నాయకులు హిందీని దక్షిణ భారతదేశంలో విస్తరింపజేయడంలో ఇదివరకటి పార్టీ నాయకుల కంటే ఎక్కువ విజయం సాధించిందేమీ లేదు.

---

*25. టండన్ గాంధీకి రాసిన లేఖలు, తేది 8 జూన్, 11 జులై 1945; పై పుస్తకంలోనే, పే.134, పే. 136–7.*

*26. గాంధీ టండన్‌కు రాసిన లేఖ 15 జులై 1945; పై పుస్తకంలోనే పే.141.*

*27. నెహ్రూ, యునిటీ ఆఫ్ ఇండియా, పే.248.*

*28. సిఎడి IX,1401.*

Poor Students Book - Free Cost Education

## రాజ్యాంగ నిర్ణయ సభలో తొలి గొడవలు

### 1. ముసాయిదా రాజ్యాంగ రూపకల్పనలో

భాషా సమస్య రాజ్యాంగ నిర్ణయ సభలోకి నియమావళి కమిటీ ద్వారా ప్రవేశించింది. రాజేంద్రప్రసాద్ అధ్యక్షతలోని ఆ కమిటీ 1946 డిసెంబర్ 14న రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహారాలు, రికార్డులు అన్నీ హిందుస్థానీలో (హిందీ లేదా ఉర్దూలో) లేదా ఇంగ్లీష్‌లో నిర్వహించాలని, అధ్యక్షుడి అనుమతితో సభ్యులు తమ మాతృభాషలో మాట్లాడవచ్చని నిర్ణయించారు. ముసాయిదా నియమాలపై డిసెంబర్ 22న ఆంతరంగికంగా జరిగిన రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశంలో – ఇంగ్లీషును కొనసాగించాలనే అంశం హిందీ అతివాదులకూ దక్షిణాదివారికీ మధ్య ఎంత వివాదాస్పదమైనదో ఋజువయింది.[29] రాజ్యాంగ నిర్ణయ సభ కొనసాగినంత కాలం ఈ వివాదం అట్లాగే కొనసాగింది. హిందీ అతివాదులకూ– దక్షిణాదివారికీ మధ్య అది పెద్ద విరోధాన్నే సృష్టించింది. సెంట్రల్ ప్రావిన్సులలోని మహాకోశల్‌కు చెందిన హిందీ అతివాది సేఠ్ గోవింద్ దాస్, ప్రముఖ తమిళుడైన కె.సంతానంలు భాషా నియమానికి రెండు ముఖ్యమైన సవరణలు ప్రతిపాదించారు. గోవింద్‌దాస్ ప్రతిపాదన ప్రకారం రాజ్యాంగ నిర్ణయ సభలో తప్పనిసరిగా హిందుస్థానీయే అధికార భాషగా వుండాలి; హిందుస్థానీ భాష రాని సభ్యుడెవరైనా తన మాతృభాషను లేదా ఇంగ్లీషును వినియోగించుకోవచ్చు. గోవింద్ దాస్ తను ప్రతిపాదించిన సవరణ గురించి వివరిస్తూ 'స్వేచ్ఛా భారతదేశ రాజ్యాంగ నిర్ణయ సభ ఇంగ్లీషును తన జాతీయ భాషగా చేయాలని చూడటం 'బాధాకరం' అన్నారు. (ఆయన ఉద్దేశం రాజ్యంగ నిర్ణయ సభలో అధికార భాష హోదా కల్పించబడే భాషే ఆ తరువాత పార్లమెంటులోనూ కొనసాగుతుంది, అది జాతీయ భాషతో సమానం అని). 'మద్రాస్‌కు చెందిన నా సోదరులకు నేను ఒక మాట చెప్పదలచుకున్నాను– ఇరవై ఐదేళ్లుగా మహాత్మాగాంధీ ఎంతో కృషి చేసిన తరువాత కూడా వాళ్లు ఇంకా హిందుస్థానీ భాషను అర్థం చేసుకోలేకపోతున్నారంటే తప్పు వాళ్లదే అవుతుంది. స్వతంత్ర భారత రాజ్యాంగాన్ని రూపొందించేందుకు ఏర్పడ్డ రాజ్యాంగ నిర్ణయ సభలో కొందరు మద్రాసు సోదరులు అర్థం చేసుకోలేకపోతున్నారన్న నెపంతో ఇంగ్లీషుకు పట్టం కట్టాలనడం మా సహనాన్ని పరీక్షించడమే అవుతుంది.'[30]

29. *సమావేశ మినిట్స్, 14 డిసెంబర్ 1946, ఆనాటి 'ఆర్డర్స్ ఆఫ్ ది డే'; ఐఎన్ఎ. చర్చ సమయంలో ఈ నియమం సంఖ్య 18. 'రూల్స్' మొదటి ముద్రణలో దీని సంఖ్య 30, ఆ తరువాతి ముద్రణలో దినిసంఖ్య 29అయింది. రూల్స్ కమిటీ సభ్యత్వం కోసం చూ. అనుబంధం II.*

30. *సిఎడి I, 11, 233. ఈ సిఎడి సంఖ్యను అప్పుడు రూల్స్ చర్చ కాకుండా ఇతర కారణాలతో రహస్యంగా వుంచినట్టున్నారు, బహుశా సభ బడ్జెట్‌పై చర్చ జరుగుతున్నందువల్ల అయివుంటుంది. ఇప్పుడు ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్ (ఐఎన్ఎ)లో లభిస్తోంది. సంతానం, గోవింద్ దాస్‌ల సవరణలకోసం చూ. ఆర్డర్స్ ఆఫ్ ది డే, 22 డిసెంబర్ 1946; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

భాషా నియమాలకు కె.సంతానం సమర్పించిన సవరణ ప్రకారం రాజ్యాంగ నిర్ణయ సభలో అన్ని తీర్మానాలనూ, సవరణలనూ ఇంగ్లీషులోనే ప్రవేశపెట్టాలి; సభ్యుడికి హిందుస్థానీ తెలుసా లేదా అనే విషయంతో నిమిత్తంలేకుండా రాజ్యాంగ నిర్ణయ సభ వేదిక మీద అందరూ ఇంగ్లీషులోనే మాట్లాడాలి. ఆయన తన ప్రతిపాదనను సమర్థించుకుంటూ, గోవింద్ దాస్ వ్యాఖ్యలకు సమాధానం చెబుతూ 'క్రమంగా యావద్భారత దేశం హిందుస్థానీ నేర్చుకుంటుండవచ్చు కానీ సాంకేతికపరమైన చర్చల్లో హిందుస్థానీని ఎక్కువమంది ఉపయోగించగలరా అనేది సందేహమే' అన్నారు.[31] సంతానం వాదనను సమర్థించడానికా అన్నట్టు గోవింద్ దాస్ హిందుస్థానీలో చేసిన ప్రసంగాన్ని తనకోసం ఇంగ్లీషులోకి అనువదించి ఇవ్వాలని ఎ.కె.అయ్యర్ అభ్యర్థించారు. రాజేంద్ర ప్రసాద్ ఆ అభ్యర్థనను మన్నిస్తూ 'అయ్యర్ వయోవృద్ధులు కాబట్టి హిందుస్థానీని నేర్చుకోవడం కష్టమేననీ ఒప్పుకుంటున్నాను' అన్నారు. కె.ఎం.మున్షీ ముగింపు ప్రతిపాదన అనంతరం మాట్లాడుతూ 'హిందుస్థానీ భాషే మన జాతీయ భాష అనడంలో ఎవరికీ సందేహం లేదు, రాజ్యాంగ నిర్ణయ సభ దానిని కొనసాగిస్తుంది, కానీ ఇంగ్లీషును పూర్తిగా తొలగించడం జరుగదు' అన్నారు.[32] రాజ్యాంగ నిర్ణయ సభ భాషకు సంబంధించిన నియమాన్ని ఏ సవరణా లేకుండానే భారీ మెజారిటీతో ఆమోదించింది.

మూడునెలల తరువాత భాష అంశం మళ్లీ చర్చకు వచ్చింది; అయితే ఈసారి అది ప్రాథమిక హక్కుల సబ్ కమిటీలో. 1947 మార్చి చివర్లో జరిగిన రెండు సమావేశాల్లో సభ్యులు భాషకు సంబంధించిన ఒక క్లాజును హక్కులలో చేర్చాల్సిన అవసరం వుందా అని చర్చించారు. ఈ దేశంలో వున్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా అంటే ప్రధానంగా హిందూ ముస్లిం ఘర్షణ రీత్యా ఒక భాషా క్లాజు వుండాలని నిర్ణయించారు.

ఆ క్లాజులో ఇలా వుంది:

'హిందుస్థానీ జాతీయ భాషగా వుంటుంది. ఏ పౌరుడైనా ఆ భాషను తన ఇష్టానుసారం దేవనాగరి లిపిలో గానీ పర్షియన్ లిపిలోగానీ రాయవచ్చు. కేంద్రానికి సంబంధించి నంతవరకు హిందుస్థానీ మొదటి అధికార భాషగా వుంటుంది. శాసనం ద్వారా కేంద్రం నిర్ణయించేంతవరకు ఇంగ్లీషు రెండో అధికార భాషగా వుంటుంది.[33]

ఏప్రిల్ 16న అడ్వైజరీ కమిటీకి సమర్పించిన తమ నివేదికలో హక్కుల సబ్ కమిటీ సభ్యులు ఈ నిబంధనను ప్రతిపాదించారు. దానికి తోడు కేంద్ర రికార్డులనన్నింటినీ హిందుస్థానీ భాషలో ఉభయ లిపులలో, అలాగే ఇంగ్లీషులో పొందుపరచాలని అన్నారు.[34]

---

*31. పైదానిలోనే పే.235. / 32. పైదానిలోనే పే.327.*

*33. సమావేశ మినిట్స్ తేది 24,25 మార్చ్ 1947; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47. ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పుడు సభలో వున్నవారు: కృపలానీ, అయ్యర్, హర్నామ్ సింగ్, షా, మున్షీ, కౌర్, మసాని, శ్రీమతి మెహతా. గైర్హాజరైనవారు: మౌలానా ఆజాద్, పణిక్కర్, దౌలత్‌రాం, అంబేడ్కర్.*

*34. 1947 ఏప్రిల్ 16 ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ అడ్వైజరీ కమిటీకి సమర్పించిన నివేదికను చూడండి; పై పత్రాలలోనే.*

Poor Students Book - Free Cost Education

సబ్ కమిటీ సిఫారసు మినూ మసానీకీ, శ్రీమతి మెహతాకూ అతిగా అనిపించింది. వాళ్లు అసమ్మతి పత్రం సమర్పిస్తూ అందులో తమ ఇదివరకటి సూచనను ప్రస్తావించారు. హిందుస్థానీ భాషను రాసేందుకు ఉర్దూ, దేవనాగరి లిపులతో పాటు – లక్షలాదిమంది భారతీయులకు ప్రత్యేకించి దక్షిణాదివారికి ఆ రెండు ఉత్తరాది లిపులలో అంత ప్రవేశం లేదు కాబట్టి – రోమన్ లిపిని ఐచ్ఛిక ప్రత్యామ్నాయంగా వుంచాలన్నారు.[35]

హక్కుల సబ్ కమిటీ సమర్పించిన నివేదికను ఏప్రిల్ ద్వితీయర్థంలో సలహా సంఘం పరిశీలించింది. ఏప్రిల్ 22 నాటి సమావేశంలో భాషా నిబంధన పరిశీలనను వాయిదా వేసింది. ఆ తరువాత ఆ క్లాజును హక్కులలోంచి తొలగించింది. ఈ అంశంలోని బాధ్యతను కేంద్ర రాజ్యాంగ కమిటీ స్వీకరించింది కాబట్టి ఆవిధంగా తొలగించడం జరిగిందని వల్లభ్‌భాయ్ పటేల్ రాజ్యాంగ నిర్ణయ సభకు చెప్పారు.[36] జరిగింది ఇదే అయినా భాష వంటి వివాదాస్పద అంశంతో హక్కుల చర్చ గందరగోళం కాకుండా పార్టీ నాయకులు సుహృద్భావ వాతావరణాన్ని కాపాడాలనుకోవడం కూడా వాస్తవమే.

తన నివేదికలో కేంద్ర పార్లమెంటు అధికార భాషగా హిందుస్థానీ (హిందీ లేదా ఉర్దూ) మరియు ఇంగ్లీషు వుండాలనీ, అవసరమైతే తమ మాతృభాషలో మాట్లాడేందుకు సభ్యులను అనుమతించాలనీ సిఫారసు చేయడం మినహా భాషా సమస్యకు యూనిసి ఎక్కువ సమయం కేటాయించిన లేదా ఆలోచించిన దాఖలాలు లేవు. కేంద్ర రాజ్యాంగంపై బి.ఎన్.రావు సమర్పించిన మెమొరాండమ్ ద్వారా రాజ్యాంగ నిర్ణయ సభ నియమాలనుంచి ఈ నిబంధన రూపుదిద్దుకున్నది. భాషా సమస్యను కేంద్ర రాజ్యాంగ కమిటీ చేపట్టిన కాలంలోనే ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ కూడా పరిశీలించింది. ప్రొవిన్షియల్ శాసన సభలు తమ వ్యవహారాలను ప్రాదేశిక భాషలో లేదా భాషల్లో లేదా హిందుస్థానీలో లేదా ఇంగ్లీషులో నిర్వహించుకోవాలని ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ సిఫారసు చేసింది. ఈ నిబంధన చూడటానికి మామూలుగా కనిపిస్తుంది కానీ బి.ఎన్.రావు చేసిన సూచన కంటే ఎంతో సమంజసమైనది. ఆయన ప్రాంతీయ భాషలకు వాటి సొంత శాసన సభల్లో కూడా ఎలాంటి హోదాను ఇవ్వలేదు. ఆయన రూపొందించిన నమూనా ప్రొవిన్షియల్ రాజ్యాంగంలో హిందుస్థానీ లేదా ఇంగ్లీషు భాషలనే సూచించారు.[37]

---

*35. చూ. వాటి సంయుక్త మినిట్ తేది 14 ఏప్రిల్ 1947. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎఫ్/47.*

*36. సిఎడి V, 11, 361–2. ప్రాథమిక హక్కులపై అడ్వైజరీ కమిటీ అనుబంధ నివేదికను కూడా చూడండి.; రిపోర్ట్, సెకండ్ సిరీస్, పే.47.*

*37. చూ. బి.ఎన్.రావు, ఇండియాస్ కాన్‌స్టిట్యూషన్, పే.147–8. మున్షీది కూడా ఈ అభిప్రాయమే అనేందుకు ఆధారం ఆయన తన అల్పసంఖ్యాక వర్గాల హక్కుల సూచనల పక్కన స్వదస్తూరీతో ఈ మేరకు రాసిన నోటు. 1947 ఏప్రిల్ 15 నాటి హక్కుల నిబంధనల ముసాయిదాను కూడా చూడండి. మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

1947 జులై 14 నాటి రాజ్యాంగ నిర్ణయ సభ నాలుగో సమావేశం భాషా వివాదంలో ఒక కొత్త దశకు తెరతీసింది. దేశ విభజన నేపథ్యంలో జరిగిన ఆ సమావేశంలో హిందీవాదుల నాయకత్వంలో హిందుస్థానీ, ఇంగ్లీషు, ప్రాంతీయ భాషల మీద ఒక పథకం ప్రకారం దాడి జరిగినట్టు కనిపించింది. సమావేశం మొదటి రోజు సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ నివేదికను ప్రవేశపెట్టారు. ఆ మరుసటి రోజు ఆజ్ఞాపత్రంలో ఐదు సవరణలు వున్నాయి. అవి హిందుస్థానీ స్థానంలో ప్రొవిన్షియల్ శాసన సభల్లో హిందీని ప్రత్యామ్నాయ భాషగా ప్రవేశపెట్టాయి.[38] ఆ రోజు, ఆ మరుసటి రోజు ఈ సవరణలతో కూడిన ఆదేశపత్రం కూడా తయారైంది. అవి ప్రొవిన్షియల్ శాసన సభల్లో ఇంగ్లీషును మాట్లాడకుండా నిరోధించి వుండేవి. వాటి ప్రకారం కేవలం ప్రాంతీయ భాషనూ, హిందీ భాషనూ మాత్రమే వినియోగించాల్సి వచ్చి వుండేది. కానీ మూడో రోజు సాయంత్రం కాంగ్రెస్ శాసన సభా పక్షం ఈ అంశాన్ని చేపట్టింది. ఆ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఒకపక్క సభ్యులంతా మరోపక్క చీలిపోయారు. వారు ఆ ప్రతిపాదనలు వీగిపోయేలా చేశారు. హిందుస్థానీ భాష కాకుండా 'హిందీ భాష భారతదేశ అధికార భాష'గా వుండాలని సమావేశం 63-32 ఓట్లతో నిర్ణయించింది. రెండో ఓటింగ్‌లో దేవనాగరి లిపే జాతీయ లిపిగా వుండాలంటూ 63-18 ఓట్లతో తీర్మానించింది. ఇంగ్లీషును రెండో భాషగా అనుమతించింది.[39] ఆ తరువాతి రోజు రాజ్యాంగ నిర్ణయ సభలో వల్లభ్‌భాయ్ పటేల్ ప్రొవిన్షియల్ శాసన సభ భాష అంశాన్ని వాయిదా వేయాలని అడిగారు.

వారం రోజుల లోపే యుసిసి నివేదిక విషయంలో ఇదే విధానం పునరావృతమయింది. హిందీవాదులు సమర్పించిన అనేక సవరణలు- పార్లమెంటు అధికార భాష పేరును హిందుస్థానీ నుంచి హిందీగా మార్చాలన్నాయి. కొన్ని ఇతర సవరణలు హిందీ జాతీయ భాషగా, దేవనాగరి లిపి జాతీయ లిపిగా వుండాలనీ, కేవలం హిందీని మాత్రమే పార్లమెంటులో ఉపయోగించాలనీ అన్నాయి.[40] హిందీని మాత్రమే అధికార రాజ్య భాషగా ఉపయోగించాలనీ, కాకపోతే ఐదేళ్లో పదేళ్లో ఇంగ్లీషు భాషను కొనసాగనివ్వొచ్చనీ సూచించాయి. హిందీ జాతీయ భాషగా వుండాలనీ, అయితే పార్లమెంటు గనక నిర్ణయిస్తే ఇంగ్లీషును కూడా పార్లమెంటులో వినియోగించవచ్చని పేర్కొన్నాయి. ఈ సవరణల గురించి శాసన సభా పక్షంలో చర్చించిన దాఖలాలు లేవు. హిందుస్థానీ భాషను పార్లమెంటులో అధికార భాషగా పేర్కొన్న యుసిసి నివేదికలోని నిబంధనను కూడా రాజ్యాంగ నిర్ణయ సభ చర్చించలేదు. దక్షిణాఫ్రికా జాతీయ సమ్మేళనం 'రాజ్యాంగ

---

*38. సవరణలు 92-95, 98, ఆర్డర్స్ ఆఫ్ డే, 15 జులై 1947; ఐఎన్ఎ. వీటిని ప్రతిపాదించింది బాలకృష్ణ శర్మ, పురుషోత్తమ్ దాస్ టండన్, హెచ్.వి.పటాస్కర్, డి.పి.ఖైతాన్, ఈయన ఆతర్వాత ముసాయిదా కమిటీ సభ్యుడయ్యారు, హెచ్.జె.ఖండేకర్. అప్పుడు పటిష్టమైన హిందీ అనుకూల సవరణలు ప్రతిపాదించిన ఇతరులు: గుప్తానాథ్ సింగ్, ఆర్.వి.ధులేకర్, ఎస్.ఎల్.సక్సేనా.*

*39. ది హిందుస్థాన్ టైమ్స్, 17 జులై 1947.*

*40. సేఠ్ గోవింద్ దాస్ సమర్పించిన సవరణ 305, జాబితా 2, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 22 జులై 1947; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

రూపకల్పనలో ప్రగతిని సాధించాలంటే భాషా సమస్యను సంతృప్తికరంగా పరిష్కరించాలి' అని భావించింది.[41] కానీ భారత రాజ్యాంగ నిర్ణయ సభ మాత్రం భాషా సమస్యను చర్చిస్తే వైరుధ్యాలు ఎక్కువై సమస్య మరింత జటిలమవుతుందనీ, ఇతర కార్యక్రమాలకు ఆటంకాలు వస్తాయనీ భావించి వాయిదా వేసినట్టు అనిపిస్తుంది.

మూడవ, నాలుగవ సమావేశాలకు మధ్యన రెండు నెలల కాలం భాషా వివాదం దేశ విభజన అనే ఒక మైలురాయిని దాటింది. దేశ విభజన హిందుస్థానీ భాషను చంపేసింది. రాజ్యాంగంలో ఇంగ్లీషు పరిస్థితిని, ప్రాంతీయ భాషల పరిస్థితిని ప్రమాదంలోకి నెట్టింది. 'దేశ విభజన జరిగి వుండకపోతే నిస్సందేహంగా హిందుస్థానీ భాషే జాతీయ భాష అయివుండేది. కానీ ముస్లింల మీద వున్న కోపం ఉర్దూ భాషమీద కసిగా మారింది' అన్నారు కె.సంతానం.[42] 'దేశ విభజనకు ముస్లింలే కారకులు కాబట్టి మొత్తం జాతీయ భాష అంశాన్ని పునస్సమీక్షించాలని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించినట్టు హిందుస్థాన్ టైమ్స్ పత్రికలో వచ్చిన ఒక వ్యాసం పేర్కొంది.[43] దేశ విభజన, ఉర్దూ (హిందుస్థానీ) మాట్లాడేవాళ్ల నమ్మక ద్రోహం వల్ల దేశఐక్యతా స్వప్నం విచ్ఛిన్నమవడంతో హిందీని జాతీయ భాషగా చేయడానికి, హిందీ ద్వారానే జాతీయ సమైక్యతను సాధించడానికి హిందీ తీవ్రవాదులు మరింత గట్టిగా నిబద్ధులయ్యారు. ప్రాంతీయ భాషలు మాట్లాడేవాళ్లు తప్పనిసరిగా హిందీని నేర్చుకోవాలనీ, ప్రాంతీయ భాషలన్నీ రెండో స్థానానికి తప్పుకోవాలనీ హిందీవాదులు పట్టుబట్టారు. ఉర్దూ పోయినట్టే ఇంగ్లీషు భాష కూడా పోవాలి అని వారు కోరుకున్నారు. ఆ రెండూ భారతీయమైనవి కావు కదా మరి?

హిందుస్థానీని ఒక పదంగా నిర్మూలించి వుండవచ్చు. కానీ దాని స్ఫూర్తి మాత్రం ఇప్పటికీ సజీవంగా వుంది. హిందుస్థానీని అభిమానించిన గాంధీ, నెహ్రూలూ; సభలోని కొందరు ఇతర సభ్యులూ భవిష్యత్తులో విశాలమైన హిందీనే సమర్థిస్తారు. శాసన సభా పక్ష సమావేశం హిందుస్థానీ భాషను తిరస్కరించిన రెండు వారాల్లోనే గాంధీ రాసిన ఈ మాటలు చాలామందికి గుర్తుంచుకుంటారు:

'కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ విశాల దృక్పథాన్నే అనుసరించింది... కానీ ఇవాళటి దుశ్శకునాలు అందుకు విరుద్ధంగా వున్నాయి. సంక్షోభ సమయంలో కాంగ్రెస్ చెక్కుచెదరకుండా రాయిలా దృఢంగా నిలబడాలి. భారతదేశ భాషా సమస్య పరిష్కారంపై తన పట్టును సడలించకూడదు.. మన భాష పర్షియనీకరించబడిన ఉర్దూనో లేక సంస్కృతీకరించబడిన హిందీనో కాకూడదు. అది రెండు లిపుల్లో రాసేందుకు వీలైన, రెండు సులువైన పద్ధతుల అందమైన మేలు కలయికగా వుండాలి.'[44]

*41. వాల్టన్, ఇన్నర్ హిస్టరీ, పే. 97.*

*42. కె.సంతానం ఈ రచయితకిచ్చిన ఇంటర్వ్యూలో.*

*43. ది హిందుస్థాన్ టైమ్స్, 17 జులై 1947.*

*44. 1947 ఆగస్ట్ 10 నాటి హరిజన్ పత్రికలో గాంధీ, దీనిని ఆయన 31 జులైన రాశారు. గాంధీ 'థాట్స్', పే. 170.*

Poor Students Book - Free Cost Education

1948 ఫిబ్రవరిలో ముసాయిదా రాజ్యాంగం రూపొందినప్పుడు అందులో ప్రత్యేకంగా భాషా నిబంధన లేదు కానీ ఇంగ్లీషు లేదా హిందీ పార్లమెంటు అధికార భాషగా వుంటుందనీ, వాటినే ప్రొవిన్షియల్ శాసన సభల్లో ప్రాంతీయ భాషలకు ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవాలనీ పేర్కొంది. రాజ్యాంగ నిర్ణయ సభ అధికారిక అనుమతిలేకుండా ముసాయిదా కమిటీ సభ్యులు హిందుస్థానీ పదాన్ని హిందీగా ఎందుకు మార్చారో తెలియదు. ముసాయిదా కమిటీ స్వీయ వివరణ ప్రకారం "హిందుస్థానీ (హిందీ లేదా ఉర్దూ) పదాన్ని హిందీగా" మార్చే కాంగ్రెస్ పార్టీ తీర్మానం గురించి మున్షీ చెప్పడం వల్లే మెజారిటీ ఓటు ద్వారా అలా చేసింది.[45] ఆ తీర్మానం అంతకు ముందరి జులై నెలలో ప్రస్తావనకు వచ్చివుంటుంది. ప్రత్యేక పాలకవర్గం నేతలు ఈ మార్పును అంగీకరించి వుంటారు. తిరిగి ఘర్షణ తలెత్తకుండా వుండేందుకే వాళ్లు అలా చేసివుండవచ్చు. ఒక పరిశీలకుడు అంచనావేసినట్టు దేశ విభజన తరువాత హిందూస్థానీ అన్న పదమే ఒక తిట్టు పదమైపోయింది. ఈ అంశంపై పార్టీని చీల్చేందుకు నాయకులు విముఖత చూపారు.[46]

## 2. 1948 నాటి సంఘటనలు

హిందీవాదులకు సంబంధించినంతవరకు 1948 ఒక పనిఒత్తిడితో కూడిన సంవత్సరం. ప్రారంభంలోనే వారికి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో అత్యధికుల మద్దతు లభించింది– హిందుస్థానీ పదాన్ని తీసి హిందీ అన్న పదాన్ని చేర్చేందుకు అరవై మూడు మంది సభ్యులు అనుకూలంగా ఓటు వేశారు. కానీ, అదేసంవత్సరం చివరి నాటికి అనేకమంది సభ్యులకు 'వారి భాషాపరమైన అంధవిశ్వాసం' మీద అపనమ్మకం ఏర్పడింది. అందుకు కారణం తమ అనుచరగణం, ప్రాంతీయ భాషలమీదా ఇంగ్లీషుమీదా దాడి చేయడం, హిందీని సంస్కృతీకరించేందుకు ప్రయత్నించడమే. హిందీవాదులు ముసాయిదా రాజ్యాంగానికి సంబంధించిన సవరణల్లో మాత్రమే కాకుండా కొత్త కాంగ్రెస్ రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు కూడా ఇంగ్లీషుతోపాటు హిందీలో కూడా దేశ రాజ్యాంగాన్ని రూపొందించాలని చేసిన కృషిద్వారా తమ ఉద్దేశాలను చాటుకున్నారు.

హిందీ అతివాదులు 1948 ఫిబ్రవరి – నవంబర్ మాసాల మధ్య ముసాయిదా రాజ్యాంగానికి ఇరవై తొమ్మిది సవరణలు సమర్పించారు.[47] అందులో కొన్ని పార్లమెంటు,

---

*45. ముసాయిదా లోని అధికరణం 99కి సూచించిన సవరణలపై ముసాయిదా కమిటీ చేసిన వ్యాఖ్యానాలను చూడండి. ఏప్రిల్ 1948లో జరిగే ప్రత్యేక కమిటీ సమేవేశం కోసం ముందస్తు ఏర్పాటుకోసం మార్చిలో వీటిని రాశారు. రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–ఎం/48. అసలు నిర్ణయాన్ని కమిటీ 10 డిసెంబర్ 1947న తీసుకుంది; చూ సమావేశ మినిట్స్, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 1–డి/47.*

*46. కె.సంతానం ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూలో.*

*47. ఈ నిబంధనలను సమర్థిస్తూ గోవింద్ దాస్ టండన్, ఎస్.ఎల్.సక్సేనా, వి.డి.త్రిపాఠీ, బాలకృష్ణ శర్మలతో పాటు జి.ఎస్.గుప్తా, డా.రఘువీరా, అల్లురాయ శాస్త్రి, బి.ఎ.మండ్లోయ్ వంటి అనేక*

Poor Students Book - Free Cost Education

శాసనసభల భాషకు సంబంధించిన అధికరణాలను సవరించేందుకు ఉద్దేశించినవి. మరికొన్ని ముసాయిదాకు కొత్త భాషా నిబంధనలను జతపరిచేవి. ఆ సవరణలన్నీ క్రోడీకరిస్తే కొంతవరకు ఇలా వుంటాయి:

## జాతీయ భాష

హిందీ (భారతి) భారతదేశపు జాతీయ (అధికార) భాషగా వుంటుంది.

దేవనాగరి లిపి భారతదేశపు జాతీయ లిపిగా వుంటుంది.

హిందీ మాట్లాడని లేదా దేవనాగరి లిపిని ఉపయోగించని ప్రావిన్సులలో ఏ భాషను ఉపయోగించాలో స్థానిక శాసనసభ నిర్ణయిస్తుంది.

స్థానిక శాసన సభలు కావాలనుకున్నంత కాలం (లేదా కొన్ని సవరణల్లో ఏడు లేదా ఐదు సంవత్సరాల వరకు మాత్రమే) ఇంగ్లీషును రెండో అధికార భాషగా ఉపయోగించుకోవచ్చు.

పార్లమెంటు నిర్ణయించేంతకాలం భారత యూనియన్ ఇంగ్లీషును రెండో అధికార భాషగా ఉపయోగించుకోవచ్చు. (వివిధ సవరణల్లో ఇంగ్లీషు వినియోగాన్ని ఐదు నుంచి ఏడేళ్లకు పరిమితం చేశారు).

పార్లమెంటు వ్యవహారాలన్నీ హిందీలో, దేవనాగరి లిపిలో సాగుతాయి. కానీ పార్లమెంటు నిర్ణయించేంత కాలం ఇంగ్లీషును కూడా వినియోగించడం జరుగుతుంది. (లేదా వివిధ అభిప్రాయాల ప్రకారం ఇంగ్లీషును కేవలం ఐదు లేదా ఏడు సంవత్సరాలు మాత్రమే వినియోగించవచ్చు).[48]

ఇంగ్లీషును ఐదు నుంచి ఏడు సంవత్సరాలకు మించి ఉపయోగించకూడదని భావించే సభ్యుల బృందంలో జి.ఎస్.గుప్తా, గోవింద్ దాస్, మోహన్ లాల్ సక్సేనా, వి.డి. త్రిపాఠీ వున్నారు.

ఈ సవరణలకు ప్రతిగా పోటీ సవరణలు కూడా వచ్చాయి. కె.టి.షా, గౌరవ సచ్చిదానంద సిన్హాలు సమర్పించిన రెండింటిని మినహాయిస్తే అవన్నీ ముస్లింల నుంచీ, దక్షిణ భారతీయుల నుంచీ వచ్చినవి. ముస్లింలంతా రెండు లిపులతో కూడిన హిందుస్థానీని జాతీయ భాషగా సమర్థించారు. కానీ వాళ్లు ఇంగ్లీషు సమస్యను పట్టించుకోలేదు. దక్షిణ భారతీయులు హిందీ పదాన్ని వినియోగించడం పట్ల సుముఖంగానే వుండేవారు కానీ పదిహేను సంవత్సరాలపాటు ఇంగ్లీష్‌ను అధికార భాషగా కొనసాగించాలనీ, ఆ తరువాత హిందీని అధికార భాషగా గుర్తించాలనీ; హిందీ, ఇంగ్లీషు రెండూ పార్లమెంటు భాషలుగా వుండాలని భావించేవారు.

---

*కొత్త మొఖాలు భాషా తెరమీదకు వచ్చాయి. ఇందులో రవిశంకర్ శుక్లా ఎందుకోలేరు. ఆయన ఆ మరుసటి వేసవి నాటికి ఆ బృందానికి సంబంధించి అత్యంత మిలిటెంట్ నాయకుడిగా ఎదిగారు.*

*48. చూ. అమెండ్‌మెంట్ బుక్ I, పే.19–25. ప్రత్యేకించి 19–21, 30 పేజీలు.*

Poor Students Book - Free Cost Education

కాంగ్రెస్ పార్టీ తన రాజ్యాంగాన్ని తిరగరాయాలని తీసుకున్న నిర్ణయం హిందుస్తానీ భాషమీద, విశాల హిందీ స్ఫూర్తి మీద, ప్రాంతీయ భాషల మీద హిందీవాదులు దాడి చేసేందుకు వీలు కల్పించింది. ఇదివరకటి అనేక కమిటీలు తయారుచేసిన ముసాయిదాలు ఆమోదయోగ్యంగా లేకపోవడంతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 1947 నవంబర్‌లో ఒక కొత్త ముసాయిదా కమిటీని నియమించింది.[49] ఆ కమిటీ రూపొందించిన ముసాయిదా రాజ్యాంగాన్ని, ఎఐసిసి సభ్యులందరికీ పంచేందుకు ఉద్దేశించిన ఓ సర్క్యులర్‌ను జతపరచి 1948 ఏప్రిల్ 7న కమిటీ కన్వీనర్ పార్టీకి అందజేశారు. ఆ ముసాయిదాలోని భాషా నిబంధన చాలావరకు ఇదివరకటిదాని మాదిరిగానే వుంది. దేవనాగరి లిపితో కూడిన హిందుస్థానీ భాషని కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు ఉపయోగించాలి, అయితే ప్రాంతీయ భాషలను లేదా ఇంగ్లీషును కూడా వాడవచ్చు. ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ వ్యవహారాలలో ప్రాంతీయ భాష, హిందుస్థానీ లేదా ఇంగ్లీషును వినియోగించవచ్చు.[50] ఎంతో కాలంగా ఆచరణలో వున్నదానినిబట్టి వివిధ ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీల పేర్లు, రాజధానీ నగరాలు, భాషల జాబితాను కూడా ముసాయిదాలో పేర్కొన్నారు. యునైటెడ్ ప్రావిన్సులు, బీహార్, మహాకోశల్ (సెంట్రల్ ప్రావిన్స్)లకు చెందిన పీసీసీలకు సంబంధించి 1948 ముసాయిదాలో పేర్కొన్న భాష హిందుస్థానీ.

అయితే హిందుస్థానీ భాష కాంగ్రెస్ వ్యవహారాల భాషగా వుండటానికి టండన్ ఒప్పుకోలేదు. సర్క్యులర్ లేఖలో జుగల్ కిశోర్ హిందీని ఉపయోగించాలని కోరుకుంటున్నట్టు వివరించారు. లేఖలో వ్యక్తమైన ధ్వనిని గమనిస్తే కమిటీ హిందుస్థానీని సమర్థించినట్టు అనిపిస్తుంది. ఆ తరువాత ఏప్రిల్‌లో ముసాయిదాను చర్చిస్తూ బొంబాయి ఎఐసిసి సమావేశంలో భాషా నిబంధన మరీ వివాదాస్పదంగా వుందని వాయిదా వేసింది. ఆ ముసాయిదా డిసెంబర్‌లో, జైపూర్‌లో జరిగిన సమావేశంలో పరిశీలనకు వచ్చినప్పుడు– భాషకు సంబంధించిన అన్ని ప్రస్తావనలను తొలగించి, పీసీసీలు ఉపయోగించే ప్రాంతీయ భాషల జాబితాను కూడా తీసేసి ఆమోదించారు. పార్టీ ప్రయోజనాలు, ఐక్యత దృష్ట్యానే తిరిగి అధిష్ఠానం ఆ నిర్ణయం తీసుకోలేదని అనిపిస్తుంది. రాజకీయ జన్మనుపొందిన ప్రదేశంనుంచి హిందుస్థానీని తొలగింపజేయడంలో టండన్ సాధించిన ఈ విజయం (గాంధీ సూచన మేరకే 1920లో పార్టీ రాజ్యాంగంలో హిందూస్థానీ భాషని కాంగ్రెస్ వ్యవహారాలకు ఉపయోగించే భాషగా పేర్కొన్నారు) మధ్యేమార్గానికి తగిలిన గట్టి ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. అన్నింటికీమించి అంతకు కొద్ది నెలల ముందే

---

*49. కొత్త కమిటీ సభ్యులు: సీతారామయ్య, టండన్ నరేంద్ర దేవ్, దివాకర్, ఎస్.కె.పాటిల్, ఎస్ఎం.ఘోష్, జుగల్ కిషోర్, కన్వీనర్.*

*50. ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం XXVI 1948 ఏప్రిల్ 7 నాటి కాంగ్రెస్ సర్క్యులర్ లేఖతోపాటు పంపించబడింది. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు ఫైల్ 3–ఎ/48.*

Poor Students Book - Free Cost Education

భాషాసంయమన వాద మహానేతను (గాంధీని) హిందుస్థానీ భాషను ద్వేషించే ఒక హిందూ మతోన్మాద సంస్థకు చెందిన సభ్యుడు హతమార్చాడు.[51]

1948 నాటి కాంగ్రెస్ అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నిక భాషాపరమైన వివాదాన్ని మరింత పెంచింది. ఆ ఎన్నికలకు భాషా సమస్యతో ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఉత్తర – దక్షిణ భారత సంబంధాలకు విఘాతం కలగడం ద్వారా ఆ సమస్య ఏర్పడింది. 1948 అక్టోబర్‌లో రాజ్యాంగ నిర్ణయ సభ ఏడవ సమావేశం జరగడానికి ఇంకా నెలరోజుల సమయం కూడా లేకముందు రాజేంద్ర ప్రసాద్ పదవీకాలం ముగియడంవల్ల ఆ ఎన్నిక జరగాల్సి వచ్చింది. ఆయన స్థానాన్ని భర్తీ చేసేది ఎవరు? మద్రాసు ప్రావిన్సుకు చెందిన తెలుగు మాట్లాడే పట్టాభి సీతారామయ్య ఆ స్థానాన్ని కోరుకున్నారు. ఆయనకు దక్షిణాది మద్దతు వుంటుదని భావించారు. ఆ స్థానానికి మరో కీలకమైన అభ్యర్థి పురుషోత్తమ్ దాస్ టండన్. భాషా సమస్యను దృష్టిలోపెట్టుకుని ఆయన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి పోటీ చేయాలని నిర్ణయించుకున్నారనడం సందేహాస్పదమే. సైద్ధాంతిక విభేదాలూ, పార్టీలో మరింత పట్టు సాధించాలన్న ఆకాంక్షే అందుకు ముఖ్య కారణాలు కావచ్చు. రాజేంద్ర ప్రసాద్ పోటీనుంచి విరమించుకొమ్మని కోరినా టండన్ వినకుండా కచ్చితంగా పోటీ చేయాలనే నిశ్చయించుకున్నారు. కొంతమేరకు భాషపట్ల తన అభిప్రాయం చాటుకోవాలని కూడా ఆయన భావించారు. భాషా సమస్యపరంగా ఆయనను చాలామంది గట్టిగా వ్యతిరేకించారు. ఏదైతేనేం ఒక ఉత్తరాది నేతకూ– మరొక దక్షిణాది నేతకూ మధ్య పోటీ జరిగినప్పుడు ఆ సమయంలో దానికి భాషాపరమైన రంగు ఎలాగూ వస్తుంది. ఆ ఎన్నికలు జరగడం, అందులోనూ ఒక ఉత్తర భారతదేశానికి చెందిన వ్యక్తి పట్టాభి సీతారామయ్యను వ్యతిరేకించడం రాజేంద్రప్రసాద్‌కు ఏమాత్రం ఇష్టంలేదు. “కాంగ్రెస్ పార్టీలో తమకు పూర్తి స్థాయి గుర్తింపు లభించడం లేదన్న భావన దక్షిణ భారతీయులలో వుంది. దానిని పార్టీ పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తున్నాను. దక్షిణ భారతదేశానికి చెందిన ఏకైక అభ్యర్థి అయిన డా.పట్టాభి సీతారామయ్యకు వ్యతిరేకంగా పోటీ చేయడం వల్ల ఒక పక్క ఉత్తరాదికీ– పశ్చిమానికీ మధ్య, మరోపక్క ఉత్తరాదికీ – దక్షిణాదికీ మధ్య పోటీని పెంచుతుంది. కాబట్టి నా దృష్టిలో ఈ పోటీ అత్యంత దురదృష్టకరమైనది” అన్నారు రాజేంద్ర ప్రసాద్.[52] ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ పట్టాభి సీతారామయ్య ఏకగ్రీవంగా ఎన్నుకోబడేందుకు వీలుకాలేదు. టండన్ పోటీనుంచి విరమించుకునేందుకు ఒప్పుకోలేదు. ఆ ఎన్నికలో పట్టాభి సీతారామయ్య స్వల్ప మెజారిటీతో ఎన్నికయ్యారు. హరిజన్ పత్రిక

---

*51. ఆర్ఎస్ఎస్. ఉదాహరణకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) పత్రిక ‘ఆర్గనైజర్’లో 1948–49 సంవత్సరాల్లో ముద్రించబడిన వ్యాసాలు చదవండి.*

*52. రాజేంద్ర ప్రసాద్ 1948 అక్టోబర్ 1న పి.సి.ఘోష్‌కు రాసిన లేఖ, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ I–ఎ/48.*

Poor Students Book - Free Cost Education

ఎన్నిక అనంతరం చేసిన విశ్లేషణ ద్వారా ఆ పోటీలో భాషా సమస్య కీలకమైనది కాకపోయినా అది ఓటింగ్ మీద ప్రభావం చూపినట్లు స్పష్టమయింది.[53]

రాజ్యాంగాన్ని హిందీ భాషలో తీసుకొచ్చేందుకు హిందీ అతివాదులు చేసిన ప్రయత్నాలు దక్షిణాదికి చెందిన వారికీ, హిందీ మాట్లాడేవారికీ ఉభయులకూ ఆగ్రహం తెప్పించింది. హిందీ మాట్లాడేవారు రాజ్యాంగంలో ఉపయోగించిన హిందీ సంస్కృతమయమై వుండటంతో అర్థం కాక విముఖతను వ్యక్తం చేశారు. ప్రాంతీయ భాషల్లో కూడా రాజ్యాంగాన్ని వెలువరించడం అసాధ్యమేమీ కాదు. పైగా సామాన్య ప్రజలు తమ ప్రభుత్వం గురించి తెలుసుకునేట్లు చేయడానికి అది అవసరం కూడా. అయితే సంస్కృతభూయిష్టమైన అనువాదం అతి కొద్దిమందికి మాత్రమే అర్థమవడం మాట అటుంచితే, ఆ సంస్కృతమయమైన రాజ్యాంగం పార్లమెంటరీ ప్రభుత్వానికి మూలాధారంగా పనికిరాగలదా; దేశం అలవాటు పడినట్టు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కోరుకున్నట్టు బ్రిటిష్ సాధారణ న్యాయ సూత్రాల సంప్రదాయాన్ని అది నెలకొల్పగలదా అన్నది సందేహమే. ఈ ఇబ్బందుల గురించి తెలుసుకాబట్టే రాజ్యాంగ నిర్ణయ సభ ఇంగ్లీషులోనే రాజ్యాంగాన్ని రూపొందించి అమలులోకి తెచ్చింది. ఈ నాటికి కూడా న్యాయశాస్త్ర పరంగా చెల్లుబాటు అయ్యే రాజ్యాంగం ఏ భారతీయ భాషలోనూ లేదు.[54]

రాజ్యాంగాన్ని జాతీయ భాషలో రూపొందించే అంశాన్ని ఎప్పుడో 1947 జనవరిలోనే పరిశీలించారు. అయితే అదే సంవత్సరం మేలో రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ నిర్ణయ సభలో ఇంగ్లీషు మాట్లాడే న్యాయమూర్తులు వాఖ్యానించేందుకని 'భారతదేశం భవిష్యత్తులో కూడా ఎప్పటికీ' ఇంగ్లీషు రాజ్యాంగాన్నే కలిగి వుండాలా అని (ప్రత్యేకించి ఏ ఒక్కరినో ఉద్దేశించి కాదు) ప్రశ్నించడంతో ఈ అంశం మొదటిసారిగా ప్రాధాన్యతను సంతరించుకుంది. బహుశా ఆయన 'మనం ఈ రాజ్యాంగ రచన పూర్తయిన తరువాత సాధ్యమైనంత త్వరగా అనువాదం చేయించాలనీ, చివరకు అదే మన అసలు రాజ్యాంగం కావాలి' (చప్పట్లు) అని సూచించివుంటారు.[55] ఆ వేసవి కాలంలో రాజేంద్ర ప్రసాద్ కేవలం హిందీ అనువాదాన్ని దృష్టిలో పెట్టుకునే తన ప్రయత్నాలు కొనసాగించి వుంటారు. హిందీ అనువాద కమిటీ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన మొదటిసారిగా 1947 నవంబర్1న సమావేశమయింది. ఆ తరువాత హిందుస్థానీ, ఉర్దూ కమిటీలు ఏర్పాటు చేయబడ్డాయి.

---

*53. హరిజన్, 7 నవంబర్ 1948.*

*54. దాదాపు ఇట్లాంటి పరిస్థితిలోనే దక్షిణాఫ్రికా పరస్పర వైరుధ్యాలు కనబరచే డచ్ అండ్ ఇంగ్లీష్ వాటికి బదులుగా ఇంగ్లీషు రాజ్యాంగాన్నే తన అసలైన రాజ్యాంగంగా ఎంచుకుంది. చూ. ఇ. హెచ్. వాల్టన్ , ది ఇన్నర్ హిస్టరీ ఆఫ్ ది నేషనల్ కన్వెన్షన్ ఆఫ్ సౌత్ ఆఫ్రికా, పే. 108. బర్మాలో బర్మీజ్, ఇంగ్లీషు రెండు భాషల్లో వెలువరించిన రాజ్యాంగాలను అధికారికమైనవిగా చేశారు, ఏదైనా అర్థం విషయంలో సందేహం వస్తే రెండింటినీ పోల్చి చూసేవారు. చూ. మాంగ్ మాంగ్, బర్మాస్ కాన్స్టిట్యూషన్, పే. 206-7.*

*55. సిఎడి III, 5, 533-4.*

Poor Students Book - Free Cost Education

హిందీ కమిటీలో జి.ఎస్.గుప్తా, డా.రఘువీరాలు ముఖ్యమైన సభ్యులు. గుప్తా సెంట్రల్ ప్రావిన్సుల శాసనసభ స్పీకర్. ఆయన నికార్సయిన హిందీవాది. అంతర్జాతీయ రాజకీయ, న్యాయశాస్త్ర పదజాలాన్ని హిందీలోకి దిగుమతి చేసుకోడాన్ని గట్టిగా వ్యతిరేకించేవారు. కొత్త పదాలను సంస్కృతం ప్రాతిపదికగా సృష్టించుకోవాలనేది ఆయన వాదన.[56] డా.రఘువీరా లాహోర్‌కు చెందిన పంజాబీ. నాగపూర్‌లో నివసిస్తుంటారు. 'ది గ్రేట్ ఇంగ్లీష్ ఇండియన్ డిక్షనరీ' రచయిత. 'హిందుస్థానీ మాట్లాడేవాళ్లని' హిందీ అనువాద కమిటీలోకి తీసుకోడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు.[57] 1947 శరత్కాలం నాటికి గుప్తా కానీ, రఘువీరా కానీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కారు. హిందీ రాజ్యాంగాన్ని సాధించుకోవాలంటే తాము తప్పనిసరిగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కావాలని వాళ్లు భావించారు. హిందీ అతివాదుల్లో ఒకరైన సెంట్రల్ ప్రావిన్సుల ప్రధాన మంత్రి రవిశంకర్ శుక్లా సహాయంతో వాళ్లు రాజ్యాంగ నిర్ణయ సభలో సభ్యత్వం పొందారు.

1948 వేసవికాలం నాటికి హిందీ అనువాదం, అలాగే ఉర్దూ హిందుస్థానీ అనువాదాలు పూర్తయ్యాయి. నెహ్రూ ఒక ప్రతిని చూసి 'ఇందులో నాకు ఒక్క ముక్కా అర్థం కావడంలేదు' అని రాజేంద్ర ప్రసాద్‌కు లేఖ రాశారు.[58] సంస్కృతీకరణ కారణంగా అది అర్థంకాని రీతిలో తయారయింది. చివరికి హిందీ మాట్లాడేవాళ్లు సైతం అదే ఆరోపణ చేశారు. జి.ఎస్.గుప్తా తన ప్రచారాన్ని కొనసాగిస్తూ సారథ్య సంఘానికి ఒక తీర్మానాన్ని పంపించారు. 'ఇంగ్లీషు భారతీయ భాషగా వుండదు, వుండకూడదు. అందువల్ల రాజ్యాంగాన్ని 'వెంటవెంటనే' హిందీలో కూడా రూపొందిస్తుండాలి' అన్నారు. ఐదు సంవత్సరాలపాటు మాత్రమే ఇంగ్లీషు రాజ్యాంగం అధికారిక రాజ్యాంగంగా వుంటుంది. ఆ తర్వాత హిందీ రాజ్యాంగమే అధికారిక రాజ్యాంగంగా మారుతుంది.[59] ఎస్.ఎల్.సక్సేనా ఈ అంశాన్ని మరింత ముందుకు తీసుకెళ్లారు– రాజ్యాంగాన్ని ఒకేసారి ఇంగ్లీషులోనూ, హిందీలోనూ రూపొందించాలనీ, హిందీ రాజ్యాంగాన్ని అధికారిక రాజ్యాంగంగా ప్రకటించాలనీ అన్నారు.[60] భాషా నిబంధనను పార్లమెంటు పరిశీలించేంత వరకూ ఈ తీర్మానాలను రాజ్యాంగ నిర్ణయ సభ పక్కన పెట్టాలని సారథ్య సంఘం నిర్ణయించింది.

---

*56. గుప్తా ఈ అభిప్రాయాలను చాలా సందర్భాల్లో వ్యక్తం చేశారు. ఉదాహరణకు చూ. భారత ప్రభుత్వ వెర్బాటిమ్ రికార్డ్ ఆఫ్ ది ఎడ్యుకేషనల్ కాన్ఫరెన్స్, 16–18 జనవరి 1948, పే.62–65.*

*57. 1947 అక్టోబర్ 7న రఘువీరా రాజేంద్ర ప్రసాద్ వ్యక్తిగత కార్యదర్శి సి.శరణ్‌కు రాసిన లేఖ. తనను హిందీ కమిటీలో సభ్యుడిగా నియమించాలని రఘువీరా దాదాపు డిమాండ్ చేశారు. రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ I–హెచ్/47–8–9.*

*58. 1948 జూన్ 29న రాజేంద్ర ప్రసాద్ జి.ఎస్.గుప్తాకు రాసిన లేఖకు సంబంధించినది, పై పత్రాల్లోనే.*

*59. 1948 అక్టోబర్ 25 నాటి సారథ్య సంఘం సమావేశ ఎజెండా; మున్షీ పత్రాలు. హిందీ రాజ్యాంగం అధికారిక రాజ్యాంగంగా అయినప్పుడు కూడా ఇంగ్లీషు రాజ్యాంగం 'చెల్లుతుంది' అన్నారు గుప్తా.*

*60. చూ. సారథ్య సంఘం సమావేశ ఎజెండా, 10 నవంబర్ 1948, మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

హిందీవాదుల ఆలోచనలు లేదా వారిలో కనీసం ఒక వర్గంవారి ఆలోచనలు సెంట్రల్ ప్రావిన్సెస్ అండ్ బేరార్ శాసన సభ కమిటీ చేసిన మూడు సిఫారసుల మాదిరిగా చాలా కటువుగా వున్నాయి. సెంట్రల్ ప్రావిన్సుల ప్రధాన మంత్రి రవిశంకర్ శుక్లా అధ్యక్షతన కమిటీ సభ్యుల్లో ఒకరైన జి.ఎస్.గుప్తాతో కలిసి ఆ కమిటీ ఇలా తీర్మానించింది: 'హిందీ కేంద్ర అధికార భాషగా వుండాలి, అందుకు దేవనాగరి లిపినే వినియోగించాలి, సంధికాలంలో ఇంగ్లీషు భాష ఐచ్ఛికంగా వుండాలి, యూనియన్ పబ్లిక్ సర్వీస్‌లో చేరాలనుకునే అభ్యర్థులకు హిందీ భాష రావడం తప్పనిసరి అర్హతగా చేయాలి (హిందీ మాతృభాష అయినవారికి ఏదో ఒక ప్రాంతీయ భాష రావాలి), రాజ్యాంగాన్ని తప్పనిసరిగా హిందీలో రూపొందించాలి' అని సిఫారసు చేసింది. ఈ ప్రాథమిక అంశాలను వివరిస్తూ ఇంగ్లీషు భాష కొనసాగేందుకు ఉదార కాలవ్యవధి ఐదేళ్లు వుండాలనీ, 'కీలకమైన పదజాలం సంస్కృతంలో మాత్రమే వుండాలనీ' పేర్కొంది. కమిటీ ఉర్దూను భారతీయ భాషగా గుర్తించలేదు. హిందుస్థానీ గురించి వివరిస్తూ 'విద్వత్తు పరంగాచూస్తే అసలు హిందుస్థానీ అనే భాషే లేదనీ... జాతీయ ఔన్నత్యం కోసం సాంకేతిక విలువలున్న మన పదజాలం మొత్తం సంస్కృతం మీద ఆధారపడినదై వుండాలనీ... ఈ విధానం మీదనే భారత భాషాపర ఐక్యత ఆధారపడి వుంటుందనీ' పేర్కొంది.[61] ఈ సిఫారసులను 1948 అక్టోబర్ 22న ముద్రించి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులందరికీ పంపించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ నవంబర్ 4న సమావేశమైనప్పుడు హిందీవాదుల కార్యక్రమాల ప్రభావం స్పష్టమయింది. హిందీ భాష ప్రచారంలో కనిపించే అసహనం, ఆలోచనారాహిత్యం, అంధఅభిమానం గురించి వక్తలు ప్రస్తావించారు. ఒక సభ్యుడు 'పదే పదే ఊకదంపుడుగా చెప్పడం వల్ల ప్రయోజనం లేదు. రేపటి నుంచీ మన మంతా హిందీలో మాట్లాడాలనడం లేదా మన అధికారిక కార్యక్రమాలనన్నింటినీ హిందీలో నిర్వహించడం మొదలుపెట్టకపోతే మన స్వాతంత్ర్యానికే అర్థం లేకుండా పోతుందనడం పనికిరాదు" అన్నారు.[62] హిందీ రాజ్యాంగానికి అనుకూలురైన జి.జి.ఎస్.ముసాఫిర్ హిందీవాదుల సంస్కృతీకరణను విమర్శించారు; ప్రతి ఒక్కరూ అర్థం చేసుకునేవిధంగా సులువైన పదజాలాన్ని వాడాలని పిలుపు నిచ్చారు. హిందీ అతివాదులపై వచ్చిన ప్రతికూల ప్రతిస్పందనలను ఇద్దరు సభ్యులు సమీక్షించారు. మద్రాస్‌కు చెందిన టి.టి.కృష్ణమాచారి సభకు ఇలా వివరించారు:

'అయ్యా, నేను దక్షిణాది ప్రజల తరఫున ఒక హెచ్చరిక చేయదలచుకున్నాను. దేశం నుంచి విడిపోవాలనే శక్తులు ఇప్పటికే దక్షిణ భారతదేశంలో వున్నాయి. వాటిని అదుపులో పెట్టేందుకు మనమంతా సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం వుంది.

---

*61. రిపోర్ట్ ఆఫ్ ది కమిటీ ఆఫ్ ది హోల్, తేది 18 అక్టోబర్ 1948, ఐఎన్ఎ.*

*62. సిఎడి VII, 2, 249; ఎల్.కె.మైత్రా.*

Poor Students Book - Free Cost Education

కానీ యునైటెడ్ ప్రావిన్సులకు(యుపి) చెందిన గౌరవ సభ్యులు తమ 'హిందీ సామ్రాజ్యవాద' భావనతో ముందుకుపోతూ మాకు ఏవిధంగానూ సహాయం చేయడంలేదు.'[63]

బెంగాల్‌కు చెందిన ఎల్.కె.మైత్రా హిందీవాలాలను 'మీ అత్యుత్సాహంతో మీ లక్ష్యాన్నే దెబ్బతీసుకుంటున్నారు' అని హెచ్చరించారు. ఆయన ఇంకా ఇలా అన్నారు:

'ఇదొక రకమైన గుడ్డి అభిమానం. భాషా పరమైన అంధవిశ్వాసం. దానిని అలాగే పెరగనిస్తే చివరకు వాళ్లు ఏ లక్ష్యాన్నైతే ఎంచుకున్నారో ఆ లక్ష్యాన్నే అది దెబ్బతీస్తుంది. అందువల్ల ప్రస్తుతం ఉత్తరాది భాష రానివారి పట్ల కాస్త ఓపికనూ, సహనాన్నీ చూపవలసిందిగా కోరుతున్నాను.'[64]

అయితే భాష గురించి యుద్ధం చేయాల్సిన సమయం కాదిది. వివాదాస్పదమైన ఈ అంశానికి న్యాయమైన, శాశ్వతమైన పరిష్కారం కోరుకునే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు దీనిని సభలో చర్చించేందుకు నిరాకరించారు. ఉద్రిక్తతలు చెలరేగిన ప్రస్తుత సమయంలో ఏకాభిప్రాయానికిగానీ, సర్దుబాటుకుగానీ అవకాశంలేదు. 'ఈ దృష్ట్యానే అతివాదులు భాషా సమస్యపై తక్షణ చర్చకు పట్టుబడుతున్నారు. తన అభిప్రాయం ప్రకారం దానిని పక్కనపెట్టి ముసాయిదాకు సంబంధించిన ఇతర అంశాలను చేపట్టడం మంచిది' అని రాజేంద్ర ప్రసాద్ సభకు చెప్పారు. 'మన భావోద్వేగాలు రెచ్చిపోకముందే, ప్రశాంత వాతావరణంలో రాజ్యాంగానికి సంబంధించిన ప్రాథమిక అంశాలను చర్చించడం మంచిదని నేను సూచిస్తున్నాను' అన్నారు ఆయన.[65] ఆ సమయంలో భాషా సమస్యను చేపడితే రాజ్యాంగాన్ని పూర్తిచేయడం ఆలస్యమవుతుందన్న వాదనను నెహ్రూ అంగీకరించారు. 'తొందరపాటు మన లక్ష్యాన్నే దెబ్బతీస్తుంది' అని ఆయన హితవు చెప్పారు. ఏకాభిప్రాయ సాధనకోసం రాజ్యాంగ నిర్ణయ సభ కృషి చేయాలని సూచించారు. 'మనం మెజారిటీ ప్రాతిపదికన ఒక కీలకమైన అంశాన్ని – దేశంలో లేదా ఈ సభలో అసమ్మతితోవున్న అల్పసంఖ్యాకులపై రుద్దేందుకు తొందరపడితే మనం ఆశిస్తున్నదానిని సాధించలేం.'[66]

ఏకాభిప్రాయం, సర్దుబాటు వంటి ప్రధాన భావనలను లెక్కచేయకుండా తమ ఆకాంక్షని సభమీదా, దేశం మీదా బలవంతంగానైనా రుద్దేందుకు సిద్ధపడ్డ హిందీవాదుల పట్ల రాజ్యాంగ నిర్ణయ సభలో సగంమంది వ్యతిరేకంగా వున్నారు. అయినా వాళ్ల అసహనం, దూకుడు ఏమాత్రం తగ్గలేదు. ఈ అతివాదులను మూకుమ్మడిగా ముందుకు కదిలేట్టు చేసిందేమిటి, వాళ్ల నేపథ్యంలో అనుబంధాలూ, సారూప్యతలూ ఏమైనా వున్నాయా, ఉంటే అవేమిటి? వాళ్లంతా హిందీ మాట్లాడేవాళ్లు అన్నది తెలిసిన విషయమే. వారిలో ముగ్గురు (టండన్‌తో కలిపి) క్రైస్తవ మిషన్ స్కూళ్లలో చదువుకున్నారు. అది వారికి ఇంగ్లీషు భాషపట్ల, పరాయి సంస్కృతిపట్ల అయిష్టతను పెంచివుంటుంది. హిందీవాదుల్లో

*63. సిఎడి VII, 2, 235. / 64. సిఎడి VII, 2, 249*

*65. సిఎడి VII, 1, 21.*

*66. సిఎడి VII, 4, 321.*

Poor Students Book - Free Cost Education

అత్యధికులు ప్రముఖ అలహాబాద్, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నారు. వారిలో ఒక్కరు కూడా విదేశాల్లో గానీ, హిందీయేతర ప్రాంతాల్లో గానీ చదువుకోలేదు. వారిలో అతి కొద్ది మందిని సంప్రదాయ హిందువులుగా పరిగణించవచ్చు. ఉదాహరణకు వాళ్లు ముస్లింలతో కలిసి భోజనం చేయవచ్చు. కానీ అత్యధికులు పునరుద్ధరణ వాదులు. బాలకృష్ణ శర్మ, టండన్, గోవింద్‌దాస్ మొదలైనవాళ్లు నూతన భారతదేశాన్ని ప్రాచీన హిందూ సామ్రాజ్యాల వైభవంతో పోల్చుకుంటారు. టండన్ హిందూ కోడ్ బిల్లుకు వ్యతిరేకంగా కూడా ఉద్యమాన్ని నడిపారు. జి.ఎస్.గుప్తా అనేక సంవత్సరాలపాటు సనాతనవాద ఆర్యసమాజ్ సభ్యుడిగా వున్నారు. డా.రఘువీర్ 1962లో మతతత్వ జనసంఘ్ పార్టీ టికెట్ మీద పార్లమెంటుకు పోటీచేశారు. అయితే ఇతర హిందీ అతివాదుల్లో అల్గురాయ్ శాస్త్రి, వి.డి.త్రిపాఠీ, ఎస్.ఎల్.సక్సేనాలు లౌకిక దృక్పథం, సామ్యవాద రాజకీయ భావాలు ఉన్నవాళ్లు. వీరిలో ప్రతి ఒక్కరూ తాము ముస్లింలకు వ్యతిరేకం కాదని చెప్పుకున్నప్పటికీ, వాళ్ల వైఖరిని మతతత్వం కనీసం కొంతమేరకైనా ప్రభావితం చేసివుంటుందనడంలో సందేహం లేదు. హిందుస్థానీ భాష నుండి అరబిక్, పర్షియన్ మూలాలున్న పదాలను తీసివేయాలనడానికి వేరే కారణం లేదు. కేవలం భాషా సమస్య కోసమే వాళ్లంతా ఒక బృందంగా ఏర్పడి పనిచేస్తున్నారా? వారిని ఏకం చేసింది మతపరమైన ఛాందసవాదం కాదని భావించగలమా? వంటి ఆలోచనలను పూర్తిగా కొట్టిపడేయలేం. ఇంగ్లీషు పట్లా, ప్రాంతీయ భాషలపట్లా భాషా అతివాదులు కనబరచిన వైఖరి ఈ అభిప్రాయాన్ని కలిగిస్తోంది. అందువల్ల వారి ప్రధాన లక్ష్యం కచ్చితంగా సంకుచిత జాతీయవాదమే. అది తనదైన అత్యుత్సాహంతో వాస్తవిక భారతదేశం గురించిన తన భావాలకు వ్యతిరేకమైన వాటిని సహించలేకపోతోంది.

## 3. 1949 నాటి సంఘటనలు, జనవరి నుండి ఆగస్ట్ వరకు

1949లో పైన వివరించిన తరహాలో భాషా వివాదం అంతకంతకూ ఎక్కువవుతూ పోయింది. రాజ్యాంగ నిర్ణయ సభ వెలుపల సోషలిస్టుల వంటి బృందాలకు చెందినవాళ్లు జాతీయ భాషను క్రమేణా ప్రవేశపెట్టాలనీ, అది ఒకే లిపితో కూడిన సులువైన హిందుస్థానీ భాష అయివుండాలనీ పిలుపు నిచ్చారు.[67] హిందీ అతివాదులు ఏ స్థాయిలో వ్యవహరించారంటే వాళ్లని నెహ్రూ 'సంకుచిత మనస్తత్వం వున్నవాళ్లుగా, భాషా వివాదానికి దాదాపు మతతత్వ ధోరణిని తీసుకొస్తున్నవారిగా' ఖండించారు. 'భారత దేశంలో హిందీ అత్యంత శక్తివంతమైన భాష అని అందరికీ తెలుసు. కానీ హిందీ భాష దురదృష్టం ఏమిటంటే లక్ష్య సాధనకు తప్పుడు పద్ధతిని అనుసరించేవాళ్లు, తప్పుడు సూచనలు

*67. సోషలిస్ట్ పార్టీ, రెజల్యూషన్స్ ఆఫ్ ది సెవెంత్ ఆన్యువల్ సోషలిస్ట్ పార్టీ కాన్ఫరెన్స్, మార్చ్ 1949, పే.25.*

Poor Students Book - Free Cost Education

చేసేవాళ్లు దాని చుట్టూ మూగివుండటమే' అన్నారు నెహ్రూ.[68] ఆ సంవత్సరం ప్రథమార్థంలో హిందీ రాజ్యాంగ సమస్య సభను ఆందోళనకు గురిచేస్తూనే వుంది. ఆగస్టు, సెప్టెంబర్ మాసాల్లో జరిగిన సంఘటనల నేపథ్యంలో ప్రాంతీయ భాషలు మాట్లాడేవారిలో హిందీ విషయంలోనే కాకుండా, ఇతర ప్రాంతీయ భాషలు మాట్లాడేవారితో కూడా స్పర్ధలు పెరిగాయి. బహుభాషా ప్రాంతాల్లో ఇది మరీ ఎక్కువయింది.

'ఏది అసలు రాజ్యాంగం' అన్న అంశం జనవరిలో మళ్లీ తెరమీదకు వచ్చింది. వసంత రుతువు నాటికి అది రాజేంద్ర ప్రసాద్‌కూ జవహర్‌లాల్ నెహ్రూకూ మధ్య పోటీగా మారిపోయింది. రాజ్యాంగాన్ని హిందీలోకి అనువాదం చేయించేందుకు నెహ్రూ అంగీకరించారు. కానీ ఆ పని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కాకుండా నిపుణులైనవాళ్లు చేయాలనేది ఆయన వాదన.[69] హిందీ రాజ్యాంగాన్నే అసలు రాజ్యాంగంగా పరిగణించడాన్ని మాత్రం నెహ్రూ వ్యతిరేకించారు. 1949 జనవరి 5న సారథ్య సంఘం 'సాధ్యమైనంత వరకూ సామాన్యులకు సులువుగా అర్థమయ్యే విధంగా' రాజ్యాంగాన్ని అనువాదం చేయించేందుకు నిపుణుల కమిటీని నియమించే బాధ్యతను రాజేంద్ర ప్రసాద్‌కు అప్పగించడంతో హిందీవాలదులకు ఓటమి ఎదురయింది.[70] రాజ్యాంగ నిర్ణయసభలో ఇంగ్లీషు రాజ్యాంగాన్నే ఆమోదించేందుకూ, ప్రాథమిక దశలో ఇంగ్లీషు రాజ్యాంగమే అధికారికమైనదిగా వుండేందుకు రాజేంద్ర ప్రసాద్ అంగీకరించినా ఇంకా ఆయన హిందీ రాజ్యాంగమే అసలు రాజ్యాంగంగా వుండాలన్న తన వాదనను కొనసాగించారు.

రాజేంద్ర ప్రసాద్ అనేక లేఖలద్వారా, విజ్ఞాపనలద్వారా తన భావాలను వ్యక్తం చేస్తూ ఒత్తిడి తెచ్చారు. నిపుణుల కమిటీ చేసిన రాజ్యాంగ హిందీ అనువాదాన్ని పరిశీలించేందుకు రాజ్యాంగ నిర్ణయ సభ ఒక కమిటీని నియమించాలనీ, ఆ తరువాత సభ దానిని ఆమోదించవచ్చనీ, పదిహేను సంవత్సరాల తర్వాత ఆ హిందీ రాజ్యాంగమే 'అధికారిక రాజ్యాంగం' అవుతుందనీ ఆయన జూన్ 4న రాజ్యాంగ నిర్ణయ సభ కార్యదర్శికి రాశారు.[71] అదే రోజు ఆయన నెహ్రూకు కూడా ఆ హిందీ అనువాదాన్ని ఒక అధికరణం తర్వాత మరో అధికరణాన్ని సభా కమిటీ పరిశీలించి ఆమోదించేందుకు వీలుగా ఒక రోజునో, వారం రోజులనో కేటాయించాలని రాశారు. పది నుంచి పదిహేనేళ్ల తరువాత

68. *1949 ఏప్రిల్ 13న న్యూఢిల్లీలో జరిగిన సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ కు సంబంధించిన ఒక ఉత్సవంలో; చర్ఖా, మే 1949.*

69. *చీఫ్ విప్ సత్యనారాయణ్ సిన్హాకు 1949 జనవరి 2న మున్షీ రాసిన ఒక లేఖలో. మున్షీ పత్రాలు.*

70. *1949 జనవరి 5 నాటి సమావేశ మినిట్స్; మున్షీ పత్రాలు; ఈ సమావేశానికి హాజరైనవారు: వల్లభ్‌భాయ్ పటేల్, సత్యనారాయణ్ సిన్హా, ఎం.ఎ.అయ్యంగార్, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, పి.జి.మేనన్, నలవదె, జె.ఎన్.లాల్, ఎస్.ఎం.ఘోష్. ప్రత్యేక ఆహ్వానితులు: జవహర్‌లాల్ నెహ్రూ, కె.సి.పంత్, బి.ఆర్.అంబేద్కర్, బి.జి.ఖేర్, బి.జి.రెడ్డి.*

71. *1949 జూన్ 4న రాజేంద్ర ప్రసాద్ హెచ్.వి.ఆర్ అయ్యంగార్‌కు రాసిన లేఖ, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*

Poor Students Book - Free Cost Education

హిందీ రాజ్యాంగానికి ఒక స్పష్టత ఏర్పడుతుందనీ, హిందీ లేదా హిందుస్థానీ భాష యూనియన్ భాషగా ప్రాచుర్యం పొందుతుందనీ, అప్పటికి దక్షిణాది ప్రజలు దానికి అలవాటుపడతారనీ ఆయన పేర్కొన్నారు. తన వాదనకు మద్దతుగా రాజేంద్ర ప్రసాద్ ఐరిష్ రాజ్యాంగ ఉదాహరణను పేర్కొన్నారు.[72]

రాజేంద్ర ప్రసాద్ ఆ వసంతకాలమంతా చేసిన ప్రయత్నాలకు నెహ్రూ ఇచ్చిన సమాధానం ఒకటే– రాజ్యాంగాన్ని అనువదించడం జరుగుతుంది, ఆ తర్వాత ఒక సభా కమిటీ ఆ అనువాదాన్ని పరిశీలిస్తుంది, అది అసలు రాజ్యాంగంగా ఆమోదించినా ఆమోదిస్తుంది అనే.[73] రాజేంద్ర ప్రసాద్ ఇతర సూచనలను మాత్రం నెహ్రూ తిరస్కరించారు. రాజ్యాంగ నిర్ణయ సభలో గనక హిందీ అనువాదాన్ని పరిశీలిస్తే 'ప్రతి అంశం మీద, ఆ మాటకొస్తే ప్రతి పదం మీద వాడిగా వాదోపవాదాలు చెలరేగుతాయని, దానివల్ల ఇంగ్లీషు రాజ్యాంగాన్ని పరిశీలించేపని ఆలస్యమవుతుందని' ఆయన ఉద్దేశం.[74] 'అనేక సంవత్సరాల తరువాత, హిందీ రాజ్యాంగానికి సమానమైన హోదా దక్కవచ్చు లేదా ఇంగ్లీషు కంటే ఉన్నతమైన హోదా లభించవచ్చు కానీ ప్రస్తుతం మాత్రం అనివార్యంగా ఇంగ్లీషు రాజ్యాంగం సాధికారికంగా వుండాలి' అని నెహ్రూ రాజేంద్ర ప్రసాద్‌కు చెప్పారు. ఐరిష్ రాజ్యాంగ ఉదాహరణ గురించి ఆయన ద వలేరాతో చర్చించారు. 'గేలెక్' భాషలోని తమ రాజ్యాంగం కఠినంగా అనిపించడంతో క్రమంగా ఐరిష్ తిరిగి ఇంగ్లీషు రాజ్యాంగం వైపే మొగ్గు చూపినట్టు ఆయన తెలియజేశారు.[75] నెహ్రూ వద్దని వారించినా వినకుండా రాజేంద్ర ప్రసాద్ తన ఆలోచనలను 1949 జూన్ 10నాటి సారథ్య సంఘం సమావేశం ముందు పెట్టారు. అయితే కమిటీ తెలివిగా 'ప్రస్తుత దశలో ఎలాంటి నిర్ణయమూ తీసుకోకూడదు' అని తీర్మానించింది.[76] ఈ అంశం తిరిగి రాజ్యాంగ నిర్ణయ సభలో పెద్దగా ప్రస్తావనకు రాలేదు.

రాజ్యాంగం అనువాదం విషయంలో రాజేంద్ర ప్రసాద్ అనుసరించిన పద్ధతికీ, భాషా సమస్యకు సంబంధించిన ఇతర అంశాలపై ఆయన కనబరచిన సామరస్య ధోరణికీ మధ్య చాలా తేడా వుంది. ముస్లింల, ఇతర హిందుస్థానీ మాట్లాడే వాళ్ల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని ఆయన మొదట హిందుస్థానీ భాషనీ ఆ తరువాత విశాలదృక్పథంతో కూడిన హిందీని సూచించారు. సాంకేతిక పదజాలాన్ని సంస్కృత భాషనుంచి స్వీకరించాలని ఆయన సూచించినప్పటికీ ఇంగ్లీషు పదాలను వాడకూడదని అభ్యంతరపెట్టలేదు. కాంగ్రెస్ పార్టీలో తమకు సముచిత స్థానం దక్కడం లేదన్న దక్షిణాది

*72. 1949 జూన్ 4న రాజేంద్ర ప్రసాద్ నెహ్రూకు రాసిన లేఖ, రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ ఆర్‌పి–5/49.*

*73. 1949 మే 24న నెహ్రూ రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖ, పై పత్రాల్లోనే.*

*74. 1949 జూన్ 5న నెహ్రూ రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన లేఖ, పై పత్రాల్లోనే.*

*75. పై పత్రాల్లోనే.*

*76. 1949జూన్ 10న జరిగిన సమావేశ మినిట్స్; మున్షీ పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

సభ్యుల న్యూనతా భావన గురించి తెలుసు కాబట్టే పార్టీ అధ్యక్ష పదవికి దక్షిణాదికి చెందిన పట్టాభి సీతారామయ్య ఎన్నికయ్యేందుకు ఆయన సాయం చేశారు. రాజ్యాంగ నిర్ణయ సభ భాషగా ఇంగ్లీషును వినియోగించడాన్ని ఆయన సమర్థించారు. అయినప్పటికీ ఆయన హిందీ రాజ్యాంగాన్ని అసలు రాజ్యాంగంగా లేదా సాధికారిక రాజ్యాంగంగా గుర్తించాలని చేసిన ప్రయత్నాలు హిందీయేతర భాషలు మాట్లాడే వారి ప్రయోజనాలను దెబ్బతీస్తాయి. ఆయన ఈ మార్గాన్ని అంత కఠినంగా అనుసరించడం వెనకు వున్న కారణం గాంధీలాగే ఆయన కూడా 'ఇంగ్లీషు మీద ఆధారపడినంత కాలం భారతీయులు నిజమైన స్వాతంత్ర్యాన్ని పొందినట్టు కాదు' అని నమ్మడమే.

జాతీయ భాషపై సాగుతున్న ఉద్యమంలో హిందీతో పాటు ప్రాంతీయ భాషల హోదా కూడా కలిసివుంది. అయితే రాజ్యాంగ నిర్ణయ సభలో ఇదొక రగులుతున్న సమస్యగా మారకముందే భాష అనేది బహుభాషా ప్రాంతాల్లో, విద్యలో – వివిధ భాషా సమూహాలకు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా, సంఘర్షణలకు మూలంగా మారింది. రాజ్యాంగ నిర్ణయ సభ చివరి మాసాల్లో ఈ ఉపసమస్యలన్నీ అసలు వివాదపు మంటల్ని ఎగదోశాయి.

భారత దేశం భాషా పరమైన అల్పసంఖ్యాక వర్గాలతో కూడిన భూమి. ఇక్కడ ఏ ఒక్క భాషనూ దేశంలోని అత్యధిక జనాభా మాట్లాడదు. నిజమైన భాషాపర అల్పసంఖ్యాక వర్గాలే కాకుండా– ఒక ప్రధాన భాష మాట్లాడే జనం చిన్న సమూహాలుగా మరొక ప్రధాన భాష మాట్లాడేవారి పెత్తనం పరిధిలో నివసించే సాపేక్షిక అల్పసంఖ్యాక వర్గాలు కూడా కొన్ని వున్నాయి. భారత రాజకీయ జీవితంలో ఇదొక ప్రాథమిక వాస్తవం. ఈ అంశాన్ని గుర్తించే కాంగ్రెస్ పార్టీ 1931లో కరాచీ హక్కుల తీర్మానంలో 'అల్పసంఖ్యాక వర్గాల, వివిధ భాషా ప్రాంతాలకు సంబంధించిన సంస్కృతి, భాష, రాతప్రతులను పరిరక్షించే అంశాన్ని కూడా చేర్చింది.[77] విద్యకు సంబంధించిన ఒక కేంద్ర అడ్వైజరీ బోర్డు కమిటీ 1938లో భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాల చిరకాల కోరిక అయిన ప్రాథమిక పాఠశాలల్లో మాతృభాషలో విద్యాబోధనను, దానికి అధికారిక మద్దతు అందించడాన్ని అంగీకరించింది.[78]

కాంగ్రెస్ నిపుణుల కమిటీ 1946 వేసవిలో రాజ్యాంగం భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ కల్పించాలని సూచించింది. తాము వుంటున్న ప్రాంత ప్రధాన భాషకు చెందని ఇతర అల్పసంఖ్యాక వర్గాలవారికి తమ భాషలనూ, సంస్కృతినీ అభివృద్ధి పరచుకునేందుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలనీ, అక్కడి

---

*77. చక్రవర్తి, భట్టాచార్య, కాంగ్రెస్ ఇన్ ఇవల్యూషన్, పే.28. నెహ్రూ 1937లో 'ప్రభుత్వ విద్య విద్యార్థి మాతృభాషలో బోధించాలని, తగిన పరిమాణంలో వున్న అల్పసంఖ్యాక వర్గాలవారు తమ భాషలో చదువు గురించి డిమాండ్ చేయాలని రాశారు. చూ. నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా పుస్తకంలో భాషకు సంబధించిన అంశం, పే.256.*

*78. ఈ కాలం గురించి చూడండి, భారత ప్రభుత్వం, రిపోర్ట్స్ అండ్ ప్రొసీడింగ్స్ ఆఫ్ ది సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్.*

Poor Students Book - Free Cost Education

ప్రాంతీయ భాష కాకుండా వేరే భాష మాట్లాడే వారి సంఖ్య గణనీయంగా వున్న ప్రాంతల్లో వారి మాతృభాషలో చదువు నేర్చుకునేందుకు ప్రభుత్వం తగిన సౌకర్యాలు కల్పించాలనీ పేర్కొంది.[79] 1947 ఏప్రిల్ నెల మధ్య సలహా సంఘానికి చెందిన అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీకి మున్షీ కూడా ఇలాంటి నిబంధననే సూచించారు. ఆ రెండు సూచనల్లో ఏదీ ఆమోదం పొందలేదు. వాటికి బదులు సలహా సంఘమే కొన్ని నిబంధనలను రూపొందించింది. మామూలుగా చెప్పాలంటే వాటి ప్రకారం అల్పసంఖ్యాక వర్గాలవారికి తమ భాషనూ, రాతప్రతులనూ, సంస్కృతినీ పరిరక్షించుకునే హక్కు వుండాలి; ఏ అల్పసంఖ్యాక వర్గమూ ప్రభుత్వ విద్యా సంస్థల్లో ప్రవేశం విషయంలో భాషాపరమైన వివక్షను ఎదుర్కోకూడదు; తమ విద్యా సంస్థలను స్థాపించుకుని, నిర్వహించుకునే స్వేచ్ఛ అల్పసంఖ్యాక వర్గాలకు వుండాలి; అదేవిధంగా పాఠశాలలకు నిధులు అందించేటప్పుడు ప్రభుత్వం అల్పసంఖ్యాక వర్గాల పాఠశాలల పట్ల ఎలాంటి వివక్ష చూపకూడదు.[80] ఒక ప్రధాన భాషా మాట్లాడేవాళ్లు మరో ప్రధాన భాష మాట్లాడే ప్రాంతంలో వున్న వారితో సహా అన్ని రకాల అల్పసంఖ్యాక వర్గాలవారి ఈ హక్కులను పరిరక్షించేందుకు ప్రత్యేక పదజాలాన్ని ఉపయోగించారు.[81]

ఇవన్నీ ప్రతికూల హక్కులు. ఒక అల్పసంఖ్యాక వర్గాన్ని తన సొంత భాషను ఉపయోగించకుండా ప్రభుత్వంగానీ, సమాజంగానీ అడ్డుకోకూడదు. మరి భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాల వారికి విద్యారంగంలో ఏమైనా సానుకూల హక్కులు వున్నాయా? మున్షీ, అంబేద్కర్‌లు లేవనే అన్నారు. అల్పసంఖ్యాక వర్గాల నిబంధనల గురించి వివరిస్తూ మున్షీ ఇలా అన్నారు:

ఈ అల్పసంఖ్యాక వర్గాల హక్కు ఉద్దేశం – అధిక సంఖ్యాక వర్గాల నియంత్రణలో వున్న శాసన సభలు తమ సొంత వర్గం పట్ల పక్షపాతం చూపిస్తూ, ఇతర వర్గాలను నిర్లక్ష్యం చేయకుండా నియంత్రించడం. అల్పసంఖ్యాక వర్గాల పాఠశాలలకు నిధులు మంజూరు చేసే స్వేచ్ఛ ప్రభుత్వానికి వుండాలని ఇది సూచిస్తోందా? అలా అయితే

---

*79. చూ. నిపుణుల కమిటీ రూపొందించిన ముసాయిదా ప్రాథమిక హక్కులు; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 16-పి/45-6-7.*

*80. చూ. అడ్వైజరీ కమిటీ నివేదిక, రిపోర్ట్స్, ఫస్ట్ సిరీస్, పే.33; అలాగే సిఎడి V, 11, 365-71; అలాగే రాజ్యాంగంలోని అధికరణాలు 29-30.*

*81. అంతకు ముందరి పదజాలానికి బదులు 'భాష మొదలైన వాటి విషయంలో ప్రతి యూనిట్‌లోని 'అల్పసంఖ్యాక వర్గాలకు రక్షణ కల్పించడం జరుగుతుంది; భారత భూభాగంలో నివసిసిస్తూ ప్రత్యేక భాష కలిగిన ఏ పౌర సమూహానికైనా రక్షణ కల్పించడం జరుగుతుంది' అన్న పదాలను అంబేద్కర్ జతపరిచారు. ఈ మార్పు లక్ష్యం గురించి చెబుతూ అంబేద్కర్ 'సాంకేతికంగా కాకపోయినా సాంస్కృతికంగా అల్పసంఖ్యాక వర్గాలు అంటే ఉదాహరణకు బొంబాయిలో నివసిస్తున్న తమిళులు' అని వివరించారు. సిఎడి VII, 22, 922.*

Poor Students Book - Free Cost Education

అల్పసంఖ్యాక వర్గం ప్రజల్లో ఎక్కువ అవకాశాలున్న వర్గంగా భావించబడుతుంది. అది ప్రాథమిక హక్కుల ఉద్దేశాన్నే దెబ్బతీస్తుంది.[82]

ఈ నిబంధనలవల్ల 'రాజ్యం మీద అదనపు భారం' పడదని అంబేద్కర్ అంగీకరించారు. కానీ ప్రభుత్వానికి భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గం పట్ల రాజకీయంగా కాకపోయినా నైతికంగానైనా తప్పకుండా బాధ్యత వుండాలని ఆయన భావించారు. అలాంటి చట్టాలు చేయకుండా ప్రభుత్వంపై నిషేధమేమీ లేదని, కాకపోతే ఆ చట్టాలు అణిచివేతకు ఉద్దేశించినవి కాకూడదనేది ఆయన అభిప్రాయం. 'మాతృభాషలో విద్యాబోధన అనేది ఒక విశ్వజనీన సూత్రం, ఏ ప్రాంతీయ ప్రభుత్వమూ విద్యా హక్కుల విషయంలో జనాభాలోని గణనీయమైన వర్గానికి హాని చేయకుండా' ఆ సూత్రాన్ని పక్కనపెట్టలేదు' అని అంబేద్కర్ భావించారు.[83] రాజ్యాంగ నిర్ణయ సభలో అంబేద్కర్ ఈ మాటలు చెప్పే నాటికే (8 డిసెంబర్ 1948) కేంద్ర ప్రభుత్వ విధాన ప్రకటనలో ఈ అభిప్రాయాలు చోటుచేసుకున్నాయి. పిల్లలకు మాతృభాషలో విద్యా బోధన అనేది అందరూ ఆమోదించిన సూత్రమని ప్రభుత్వ తీర్మానంలో పేర్కొన్నారు. దీనినీ, పాలనాపరమైన సామర్థ్యాన్నీ సాధించేందుకు అత్యధిక ప్రావిన్సులు తప్పనిసరిగా కొంతమేరకు బహుభాషాపరమైనవిగా వుండాలని ఆ తీర్మానం స్పష్టం చేసింది. ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు అల్పసంఖ్యాక వర్గాలను భాషాపరంగా అందరూ ఒకే భాష మాట్లాడాలని ఒత్తిడి చేయడానికి వీలులేదు.[84]

ఈ సూత్రాలన్నీ 1948 శరత్కాలంలోనూ, 1949లోనూ చోటుచేసుకున్న అనేక సంఘర్షణల్లో కఠిన పరీక్షకు గురయ్యాయి. ఆ ఘర్షణలు రాజ్యాంగ నిర్ణయ సభలో భాషా సమస్యపై ప్రత్యక్ష ప్రభావం చూపాయి. ఉదాహరణకి ఒరియా భాష మాట్లాడే ఒరిస్సాలోని గంజాం, కోరాపుట్ జిల్లాల్లో తెలుగు మాట్లాడే వాళ్లు పెద్ద సంఖ్యలో వున్నారు. అక్కడ ఒరియా, తెలుగు రెండూ గుర్తించబడిన భాషలే అయినప్పటికీ ఒరియా మాట్లాడే కోర్టు అధికారులు తెలుగులో రాసిన పత్రాలను అంగీకరించడం లేదని, అలాగే బీహార్‌లోని మన్‌భుమ్ జిల్లాలో బెంగాలీ మాట్లాడే అల్పసంఖ్యాక వర్గంవాళ్ల పాఠశాలల్లో బెంగాలీని దెబ్బతీసేందుకే హిందీని వాడుతున్నారనీ ఆరోపణలున్నాయి.[85] సెంట్రల్ ప్రావిన్సుల్లోని నాగపూర్ విశ్వవిద్యాలయం 1949 శరత్కాలం నుంచి హిందీని తప్పనిసరిబోధనా మాధ్యమంగా చేస్తున్నట్టు ప్రకటించింది.[86] నిజానికి అది ద్విభాషా ప్రావిన్సు. ఒక డివిజన్‌లో అయితే మరాఠీ మాట్లాడేవారి సంఖ్య హిందీ మాట్లడేవారికంటే రెట్టింపు వుంది.

---

*82. సిఏడి V, 11, 367.*

*83. సిఏడి VII, 22, 923.*

*84. భారత ప్రభుత్వం, విద్యా మంత్రిత్వ శాఖ, తీర్మానం నెం. డి.3791/48-డి.1, తేది 3 ఆగస్ట్ 1948.*

*85. బహుశా 20 మే 1949 నాటి వర్కింగ్ కమిటీ నోటును, పి.మిత్రా, పి.సి.ఘోష్‌లు 7 జూన్ 1949న వర్కింగ్ కమిటీ కోసం తయారు చేసిన మెమొరాండమ్‌లను చూడండి; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4-ఎ/49.*

*86. భారత ప్రభుత్వం, విద్యా మంత్రిత్వ శాఖ, 'రిపోర్ట్ ఆఫ్ ది కమిటీ ఆన్ ది మీడియమ్ ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ ఎట్ ది యూనివర్సిటీ స్టేజ్, పే.3. 1948 నవంబర్‌లో ఈ రిపోర్ట్ ప్రచురించబడింది.*

Poor Students Book - Free Cost Education

ఈ పరిస్థితులనూ, ఇలాంటివే ఇతర పరిస్థితులనూ ఎదుర్కొనే కృషిలో భాగంగా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 1949 ఆగస్ట్ 5న సుప్రసిద్ధ ద్విభాషా ప్రాంతాల తీర్మానంను చేసింది. పేరులోనే సూచించబడ్డట్టుగా ఆ తీర్మానం ప్రధానంగా బహుభాషా ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ఉద్దేశించింది. సాధారణ భాషా సమస్యపై ఇరువర్గాలను ఒకటి చేసి రాజీ కుదిర్చే విషయంలో పార్టీ ఆలోచనలకు సంబంధించిన విధాన పత్రమది. ఆ తీర్మానం చేయడంలోని మరో ఉద్దేశం భాషాప్రయుక్త రాష్ట్రాల ఆందోళనను అదుపుచేయడం. ప్రధాన భాషా వర్గాలకు చెందిన నాయకులు బహుభాషా ప్రాంతాల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రాల సరిహద్దులను పునర్నిర్వచించాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి –కనీసం ఆ సమయంలో అలాంటి ఉద్దేశం లేదు. అందుకే సమస్యను ఆ పద్ధతిలో ఎదుర్కోవాలని భావించింది. సమస్య ఒత్తిడి వల్ల ఒక సానుకూల ప్రత్యామ్నాయాన్ని సూచించాల్సివచ్చింది.

ఆ తీర్మానాన్ని ప్రధానంగా రాజేంద్ర ప్రసాద్ రూపొందించారు.[87] భాషా వివాదానికి సంబంధించిన వివిధ అంశాలకు వర్తించే కొన్ని 'సూత్రాలను' అది పొందుపరిచింది. ఉదాహరణకు ప్రతి ప్రావిన్సు తన సొంత భాషను ఎంచుకోవాలి. ఆ భాషనే కోర్టుల్లో, పాలనా వ్యవహారాల్లో వాడాలి. విద్యకు సంబంధించిన అన్ని స్థాయిల్లో బోధనా మాధ్యమంగా వినియోగించాలి. ద్విభాషా ప్రాంతాలు మాత్రం ఇందుకు మినహాయింపు. ఈ 'అదనపు' ప్రాంతాలలో భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గం వాళ్లు 'గణనీయమైన సంఖ్యలో – అంటే మొత్తం జనాభాలో 20 శాతం వరకు వుంటే' ప్రజలకు సంబంధించిన అన్ని పత్రాలనూ రెండు భాషల్లో నిర్వహించాలి.[88] దీనితోపాటు వివిధ స్థాయిల్లో విద్యకు సంబంధించిన ఇతర సిఫారసులు వున్నాయి. జాతీయ భాష అంశానికి వస్తే 'తన వ్యవహారాలన్నింటినీ నిర్వహించేందుకు కేంద్రానికి ఒక రాజ్య భాష' అనేది తప్పనిసరిగా వుండితీరాలని తీర్మానం పేర్కొంది. ఆ రాజ్య భాషలోనే ప్రావిన్షియల్ ప్రభుత్వాలతో, రాష్ట్ర ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడతాయి. కేంద్రానికి సంబంధించిన పత్రాలన్నీ ఆ భాషలోనే నిర్వహించాలి, భద్రపరచాలి. ప్రావిన్సులకు మధ్య, రాష్ట్రాలకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు కూడా ఆ భాషనే ఉపయోగించాలి. పదిహేను సంవత్సరాలకు

---

87. *1949 జులై 31 నాటి వర్కింగ్ కమిటీ సమావేశ మినిట్స్; రాజేంద్ర ప్రసాద్ పత్రాలు, ఫైల్ 4–ఎ/49. ఈ తీర్మానాన్ని రూపొందిస్తున్నప్పుడు వున్నవాళ్లు: పట్టాభి సీతారామయ్య, రాజేంద్ర ప్రసాద్, వల్లభ్‌భాయ్ పటేల్, మౌలానా ఆజాద్, జవహర్‌లాల్ నెహ్రూ, కె.సి.పంత్, పి.సి.ఘోష్, కామరాజ్ నాడార్, శంకర్‌రావు దేవ్, రామ్ సహాయ్, ఎస్.కె.పాటిల్, ప్రతాప్ సింగ్, దేవేశ్వర్ శర్మ, సుచేతా కృపలాని, కె.వి.రావు, నిజలింగప్ప. ఈ బృందంలో ఎనిమిది మంది హిందీ మాట్లాడేవాళ్లు. ఇతర సభ్యుల మాతృభాషలు ఇలా వున్నాయి: వల్లభ్‌భాయ్ పటేల్ గుజరాతీ; ఘోష్, బెంగాలీ; పాటిల్, దేవ్, మరాఠీ; కె.వి.రావు, పట్టాభి సీతారామయ్య, తెలుగు; నిజలింగప్ప, కన్నడ; కామరాజ్, తమిళ్.*

88. *తీర్మానం వివరాల కోసం భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ, రెజల్యూషన్స్ ఆన్ లాంగ్వేజ్ పాలసీ (1949–57), పే.1–3 చూడండి. వర్కింగ్ కమిటీ 'ఉర్దూ భాష తీర్మానంలో పేర్కొన్న అన్ని వ్యవహారాలకు పనికొచ్చే భాషగా చూపించేందుకు ప్రత్యేక ప్రయత్నం చేసింది.*

Poor Students Book - Free Cost Education

మించకుండా సంధికాలంలో ఇంగ్లీషు స్థానంలో రాజ్య భాష క్రమంగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేంతవరకూ ఇంగ్లీషును కేంద్ర అంతర్ ప్రావిన్సుల వ్యవహారాలలో వాడవచ్చు.[89]

ఆ తీర్మానంలోని వివిధ అంశాలపై వివరణ అవసరం. మొదటగా చెప్పుకోవాల్సింది అందరికీ వర్తించే లక్షణం. రాజ్యాంగంలోని భాషా నిబంధనలతో పోలిస్తే ఆగస్ట 5 తీర్మానం ఎంతో విశాలమైనది. తమ భావాలు సంపూర్ణంగా వ్యక్తం కావాలనీ, ప్రత్యర్థుల కపటపు ఎత్తుగడలనుంచి తమ ప్రయోజనాలను కాపాడుకోవాలనీ అతివాదులూ, మితవాదులూ భావించడం వల్లనే రాజ్యాంగం ప్రతి అంశంలో అంత సవివరంగా రూపుదిద్దుకుని వుంటుంది. లేకపోతే అది మరోవిధంగా వుండేదేమో. ఉదాహరణకు కోర్టులలో ప్రొవిన్షియల్ భాషను వినియోగించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం చెబుతోంది. సబార్డినేట్, జిల్లా తదితర కోర్టులు అయితే అందుకు ఫరవాలేదు. కానీ, ప్రావిన్సుల పరిధిలో హైకోర్టులు కూడా వుంటాయి. హైకోర్టుల్లోనూ, సుప్రీంకోర్టులోనూ ఇంగ్లీషును వినియోగించాలని రాజ్యాంగంలో సవివరమైన నిబంధనలున్నాయి. కాంగ్రెస్ నేతలు ఏదో ఒక భాషకు 'జాతీయ' భాష గౌరవాన్ని కల్పిస్తూ ప్రకటించడం సముచితం కాదని భావించినట్టు కూడా తీర్మానం సూచిస్తోంది. హిందీ– హిందుస్థానీ వివాదం ఇంకా సున్నితంగా కొనసాగుతుండటంతో వాళ్లు ఏ భాష రాజ్య భాషగా వుండాలో నిర్ణయించలేకపోయారు.

పదిహేను సంవత్సరాల ఉదార కాలవ్యవధిలో ప్రభుత్వం ఇంగ్లీషుని ఉపయోగిస్తూనే హిందీ వాడకాన్ని క్రమేణా పెంచుకుంటూ పోవాలని కూడా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సిఫారసు చేసింది. రాజ్యాంగ నిర్ణయ సభలో హిందీవాదులు ఈ అంశాన్ని పట్టుకుని తమ వాదనను తీవ్రం చేస్తే – ప్రత్యేకించి దక్షిణ భారత దేశానికి చెందిన వాళ్లు దానిని అంతే తీవ్రంగా ప్రతిఘటించారు. భాషా తీర్మానాన్ని ప్రకటించడం తప్పనిసరి అని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భావించడాన్ని బట్టి హిందీవాదుల ఒత్తిడితో వివాదం ఏ స్థాయికి చేరుకుందో, అలాంటి తీవ్రమైన వ్యతిరేకతను ఎదుర్కోలేక పార్టీ నాయకత్వం ఎలా సతమతమయిందో తెలుస్తుంది. జాతీయ భాష అవసరం చాలా వుందన్న భావనను కూడా ఆ తీర్మానం చాటి చెప్పింది. భారతదేశానికి భాషాపరమైన ఐక్యత కొరవడిందనీ, నిజానికి స్వతంత్ర ప్రజానీకానికి అది తప్పనిసరిగా వుండాలనీ చాలామంది అనుకున్నట్టు ఒక పరిశీలకుడు ఆ తరువాతి కాలంలో వాఖ్యానించారు.[90] అన్నింటికి మించి ఆ తీర్మానం ముఖ్యంగా ఇంగ్లీషు వాడకానికి కేటాయించిన పదిహేనేళ్ల ఉదార కాలవ్యవధి తరువాత అంటే కొన్నేళ్లకి అడ్డంకులన్నీ పటాపంచలైపోయి, భాషా సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందన్న విశ్వాసాన్ని కలిగించింది.[91] ఆ ఆశ దారుణంగా వమ్మయింది.

---

*89. పై తీర్మానాల్లోనే.*

*90. ఎస్.కె.చటర్జీ రిపోర్ట్ ఆఫ్ ది అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్‌కు సమర్పించిన తన మైనారిటీ నివేదికలో, పే.282.*

*91. బి.శివరావు, కె.ఎం.మున్షీలు ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో ఈ నమ్మకంలోని సార్వజనీనతను రుజువు చేశారు.*

Poor Students Book - Free Cost Education

## పోరు మొదలయింది

ఆగస్టు 5 తీర్మానికి ప్రతిక్రియ వెంటనే మొదలయింది. ఆగస్ట్ 6, 7 తేదీల్లో రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం కానప్పటికీ భాషా విధానం గురించి ముఖ్యంగా ద్విభాషా ప్రాంతాలకు అది వర్తించే తీరు గురించి 'వేలాది' ఉత్తరాలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ముంచెత్తాయి. ఆ రెండు రోజుల్లో 'జాతీయ భాషపై వివేకవంతమైన నిర్ణయం తీసుకునేందుకుగాను న్యూ ఢిల్లీలో సేఠ్ గోవింద్ దాస్ అధ్యక్షతన హిందీ సాహిత్య సమ్మేళన్ సంస్థ ఒక జాతీయ భాషా సదస్సును నిర్వహించింది.[92] అన్ని భారతీయ భాషలకు చెందిన ప్రముఖ సాహితీవేత్తలు ఆ సదస్సులో పాల్గొంటారని ప్రకటించినప్పటికీ అందులో పాల్గొన్న వారిలో పేరున్న రచయితలు లేరు.[93] ఆ సదస్సు నిజానికి హిందీనీ, గోవింద్ దాస్‌నీ వినేందుకు ఉద్దేశించబడింది. చర్చలు ముగించిన తరువాత ఆ సదస్సు 'దేవనాగరి లిపి'తో కూడిన, 'సంస్కృతీకరించబడిన హిందీని' భారత దేశ జాతీయ భాషగా చేయాలనీ, పది సంవత్సరాల కాల వ్యవధిలో కేంద్రంలోనూ, అంతర్ ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలలోనూ క్రమంగా ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలని తీర్మానించింది. 'ఈ నిర్ణయం జాతి ఆకాంక్ష మేరకు తీసుకున్నది' అని గోవింద్ దాస్ ప్రకటించారు.[94] కానీ వాస్తవానికి ఆ సదస్సు దేశ ఐక్యతను పెంచడానికి బదులు దెబ్బతీసిందనే చెప్పాలి.

పురుషోత్తమ్ దాస్ టండన్ ఆగస్ట్ 7న ఢిల్లీలో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ హిందీవాదుల ఉద్దేశాలను మరింత స్పష్టంగా వెల్లడించారు. 'ఎవరైతే హిందీని జాతీయ భాషగా, నాగరి లిపిని ఏకైక జాతీయ లిపిగా అంగీకరించడానికి ఇంకా నిరాకరిస్తున్నారో వాళ్లు జాతివ్యతిరేకవిధానాన్ని అనుసరిస్తున్న వారికింద, మతతత్వ ఆకాంక్షలను నెరవేరుస్తున్న వారికింద లెక్క' అన్నారు.[95] రాజ్యాంగ నిర్ణయ సభ ఆగస్ట్ 8న సమావేశమైనప్పుడు ముసాయిదా రాజ్యాంగానికి సంబంధించిన భాషా సవరణలతో ఆదేశ పత్రం బరువెక్కిపోయింది. వాయిదా పూర్తయింది. పోరు మొదలయింది. అనేక సవరణలు అతివాదుల సర్వసాధారణ అభిప్రాయలతోకూడి వున్నాయి. ఒక నిబంధన ప్రకారం పది సంవత్సరాల సంధికాలంలో కేంద్ర కార్యకలాపాల కోసం హిందీ, ఇగ్లీషుల్లో ఒక భాషను గానీ రెండింటిని గానీ పార్లమెంటు వినియోగించవచ్చు అని వుంది. ఈ రకమైన నిబంధనలు ఇంగ్లీషును వెంటనే తొలగించేందుకు దారితీస్తాయన్న భావనతో మితవాదులు ఆ పదజాలాన్ని వ్యతిరేకించారు. అలాంటి ఒక సవరణపై 82 మంది సభ్యుల

---

92. *సేఠ్ గోవింద్ దాస్, సెల్ఫ్ ఎగ్జామినేషన్ (ఆత్మకథ), పే. 124. ఈ పుస్తకం హిందీలో రాశారు. కాగా ఈ రచయితకోసం ఇంగ్లీషులోకి అనువదించబడింది.*

93. *హాజరైన వారి జాబితా కోసం పై పుస్తకంలోని అనుబంధం చూడండి.*

94. *పై దానిలోనే పే. 126. ఈ సదస్సు గురించి కూడా పత్రికల్లో వచ్చింది. ఆ రోజుల నాటి ది హిందూ, ది హిందుస్థాన్ టైమ్స్ చూడండి. సదస్సు ఉర్దూను 'మిలిటరీ శిబిరాల్లో వాడే భాష అని చిన్నచూపు చూసింది'; ది హిందుస్థాన్ టైమ్స్, 8-8-1949.*

95. *ది హిందుస్థాన్ టైమ్స్, 8 ఆగస్ట్ 1949.*

Poor Students Book - Free Cost Education

సంతకాలున్నాయి. వారిలో 45 మంది బీహార్, సెంట్రల్ ప్రావిన్సెస్, యునైటెడ్ ప్రావిన్సెస్‌కు చెందినవారు. కాగా అందులో కనీసం 58 మంది హిందీ మాట్లాడేవాళ్లే. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆచార్య జుగల్ కిషోర్ పేరు జాబితాలో అగ్రస్థానంలో వుంది. విచిత్రంగా కొంతమంది దక్షిణాదివాళ్లు కూడా అందులో వున్నారు.[96] అప్పుడు అతివాదులకు హిందీ మాట్లాడే అనేకమంది కొత్త సభ్యుల మద్దతూ, కొంతమేరకు హిందీయేతర సభ్యుల మద్దతూ వుందన్న విషయాన్ని సవరణ స్పష్టంచేసింది. ఇతర సవరణల్లో కొన్ని ఇంగ్లీషు వినియోగపు ఉదార కాలవ్యవధిని ఐదేళ్లకు తగ్గించాలనీ, మరికొన్ని ఆ వ్యవధిని ఇంకా పెంచాలనీ, కాల వ్యవధి ముగిసిన తరువాత తిరిగి మరికొంత కాలం పొడిగించే అధికారం పార్లమెంటుకు ఇవ్వాలని వచ్చాయి. ఈ చివరి సవరణ ఆ తరువాత రాజ్యాంగంలో చోటుచేసుకుంది.

ఆ మరుసటి రోజు హిందీయేతర బృందంలోని సభ్యులు దక్షిణాది నేతల నాయకత్వంలో పై సవరణలకు వ్యతిరేకంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఎదురుదాడిని మొదలుపెట్టారు. ఆ మధ్యాహ్నం శాసన సభా పక్షం సమావేశంలో అధికార భాషగా ఇంగ్లీషు వినియోగాన్ని కనీసం పదిహేను సంవత్సరాలపాటైనా కొనసాగించాలని ఒత్తిడి చేశారు. ఆ సమయంలో క్రమేణా హిందీని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. అయితే ఆ 15 సంవత్సరాల కాలంలో ఇంగ్లీషుతోపాటు హిందీని కూడా వినియోగించే అంశాన్ని మూడింట రెండు వంతుల మెజారిటీతో నిర్ణయించే అధికారం పార్లమెంటుకు ఇచ్చేందుకు వాళ్లు అంగీకరించారు. హిందీవాదులు దానికి అభ్యంతరం చెప్పారు. క్రమేణా ప్రవేశపెడుతూ పోతేనే పదిహేను సంవత్సరాల కాలవ్యవధి ముగిసిన వెంటనే హిందీని ఇంగ్లీషు స్థానంలో అమలు చేసేందుకు వీలవుతుందని వాదించారు.[97]

మొత్తంమీద ఆ సమావేశం 'హిందీ భారత యూనియన్ అధికార భాషగా, దేవనాగరి అధికార లిపిగా వుండాలని' ఏకగ్రీవంగా ఆమోదించేందుకు సిద్ధపడింది.[98] హిందీకి ప్రత్యేక హోదా వుండాలనే విషయంలో మళ్లీ వివాదం తలెత్తకుండా అయింది. కానీ అసలు ఏది హిందీ అనే విషయంలో మాత్రం భిన్నాభిప్రాయాలు అలాగే కొనసాగాయి. హిందీని హిందుస్థానీ తరహాలోనే నిర్వచించాలనీ, హిందుస్థానీ అన్న మాటనే రాజ్యాంగంలో పొందుపరచాలనీ నెహ్రూ అభిప్రాయపడ్డారు. నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ ఇరువురూ హిందీ నుంచి ఉర్దూను తొలగించేందుకు అతివాదులు చేస్తున్న ప్రయత్నాలను ఖండించారు.[99] ఈ వివాదానికి సులువైన, శాంతియుతమైన పరిష్కార మార్గంలేదు కాబట్టి, రాజీ సూత్రాన్ని రూపొందించేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సమావేశం నిర్ణయించింది. ఆ

*96. సవరణ నెం.4, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 8 ఆగస్ట్ 1949, ఐఎన్ఎ.*

*97. ది హిందూ, 12 ఆగస్ట్ 1949.*

*98. పై దినపత్రికలోనే. ది హిందుస్థాన్ టైమ్స్, 12 ఆగస్ట్ 1949 ప్రకారం 'సామాన్య మానవుడు అర్థం చేసుకునే హిందీనే జాతీయ భాషకు ఎంపిక చేసేందుకు సమావేశం అంగీకరించింది.*

*99. ది హిందుస్థాన్ టైమ్స్, 12 ఆగస్ట్ 1949.*

Poor Students Book - Free Cost Education

ముసాయిదా కమిటీలో ఎన్.జి.అయ్యంగార్, టి.టి.కృష్ణమాచారి, అయ్యర్, మున్షీ, అంబేద్కర్, సాదుల్లా, ఎన్.ఎం.రావులతో పాటు మౌలానా ఆజాద్, కె.సి.పంత్, టండన్, బాలకృష్ణ శర్మ ఎస్.పి.ముఖర్జీ, సంతానంలు కూడా సభ్యులుగా వున్నారు.[1]

పార్టీ సమావేశం ముగిసిన తరువాత ఆ సాయంత్రం హిందీయేతర సభ్యులంతా కూర్చుని అంతకు ముందురోజు హిందీ మద్దతుదార్లు ప్రతిపాదించిన వాటికి ఒక సవరణను రూపొందించారు. ఆ సవరణ మీద 44 మంది సభ్యులు సంతకాలు చేశారు. వారిలో 28 మంది మద్రాసుకు చెందినవారు. ఇద్దరు అస్సామీలు, ముగ్గురు బీహారీలు తప్ప మిగతా వాళ్లంతా కూడా దక్షిణాదివాళ్లే. ఆ మద్దతుదార్ల జాబితాలో కె.సంతానం పేరు అగ్రభాగాన వుంది. ఆ తరువాత టి.టి.కృష్ణమాచారి, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఎ.కె.అయ్యర్, ఎం.ఎ.అయ్యంగార్‌ల పేర్లున్నాయి. ఆ సవరణ అంతకు నెలరోజుల క్రితం సంతానం చేసిన సిఫారసును పోలివుంది. దేవనాగరి లిపితో కూడిన హిందీని అధికారభాషగా అది ఆమోదించింది. ఇంగ్లీషును పదిహేను సంవత్సరాల పాటు అధికార భాషగా కొనసాగించాలని, ఆ తర్వాత పార్లమెంటు ఉభయ సభలు నిర్ణయిస్తే ఇంగ్లీషు వాడకాన్ని మరికొంత కాలం పొడిగించవచ్చనీ ఆ సవరణ పేర్కొంది. సంధికాలంలో ఇంగ్లీషుకు తోడు అదనంగా హిందీని కూడా ఉపయోగించవచ్చనీ, హిందీని బోధించేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం నిధులను కేటాయించాలని సూచించింది. ఈ అంశాన్ని మాత్రం ఉభయ పక్షాలూ ఉమ్మడిగా చర్చించాయి. అయితే 44 మంది సభ్యులు బహుశా సంతానం ప్రోద్బలంపై ఒక కీలకమైన ప్రతిపాదన చేశారు. 'కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ అవసరాలనన్నింటికీ అంకెలను సూచించడానికి అరబిక్ (1, 2, 3...) అంకెలనే వినియోగించాలి అన్నారు.[2] భాషా వివాదంలో ఈ అంకెల వివాదం అత్యంత సంక్లిష్టమైన అంశంగా మారింది.

---

1. *ది హిందుస్థాన్ టైమ్స్, 12 ఆగస్ట్ 1949 ప్రకారం జి.ఎస్.గుప్తా, మోతీ సత్యనారాయణ, అమృత్ కౌర్‌లు కూడా సభ్యులే. ఇక్కడ చాలా కేసుల్లో ది హిందూ సమాచారాన్ని ది హిందుస్థాన్ టైమ్స్ సమాచారంతో సరిపోల్చి చూడటం జరిగింది.*
2. *సవరణ 52, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 10 ఆగస్ట 1949; ఐఎన్ఏ. దక్షిణాదివారు పనిలో వున్నప్పుడు డా. రఘువీరా ఒక ముసాయిదా సవరణను రూపొందించారు. అది దాదాపు అతివాద భావోద్వేగంలో పరాకాష్టలాంటిది. ఆనాటి ఆదేశ పత్రంలోనే అది చోటుచేసుకుంది. దాని ప్రకారం దేవనాగరి లిపితో కూడిన హిందీ జాతీయ భాషగా, అధికార భాషగా వుంటుంది. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమాకాలలో కూడా దానినే వినియోగించడం జరుగుతుంది. మూడు నుంచి ఐదు సంవత్సరాల లోపల ఇంగ్లీషు 'పూర్తిగా, సమూలంగా, సంపూర్ణంగా' తీసివేయబడుతుంది అని రఘువీరా రాశారు. ఐదు సంవత్సరాల తరువాత ఇంగ్లీషు భాష పార్లమెంటులో, ఇతర చట్ట సభల్లో, పరిపాలనా రంగాలలో ఎక్కడా కనిపించదు. అన్నింటా ప్రాంతీయ భాషగానీ, హిందీ గానీ వినియోగించడం జరుగుతుంది. ఇంగ్లీషు భాషలో వున్న రాజ్యాంగం కేవలం ఐదు సంవత్సరాల పాటే చెల్లుబాటు అవుతుంది. సవరణ 36; ఐఎన్ఏ.*

Poor Students Book - Free Cost Education

పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి ఆగస్ట్ 10 నుంచి 17 వరకు వారంరోజులు శాసన సభా పక్షంలో భాషా సమస్యపై 'హోరాహోరీగా' సమావేశాలు జరిగాయి. 'ఉత్తర భారతదేశంలో సాధారణంగా అర్థమయ్యే భాషే అధికార భాషగా వుండాలి, ఇంగ్లీషు కొనసాగడానికి 15 సంవత్సరాల ఉదార కాలవ్యవధి వున్నప్పటికీ 'అఖిల భారత విషయాల్లో' క్రమేణా హిందీ వాడకాన్ని కూడా ప్రవేశపెట్టాలి' అని రాజేంద్ర ప్రసాద్ అన్నట్టు వార్తలు వచ్చాయి.[3] హిందూలో వచ్చిన సంపాదకీయం కొంత భిన్నంగా వుంది. దక్షిణ భారతదేశ సభ్యులు, అస్సామీ, బెంగాలీ సభ్యులు క్రమేణా హిందీని ప్రవేశ పెడుతూపోవాలన్న ప్రతిపాదనను వ్యతిరేకించడానికి 'సముచిత కారణం' వుందనీ, జాతీయ భాష స్థాయిని అందుకునేందుకు ముందుగా హిందీ అభివృద్ధి చెందాల్సి వుంటుందనీ, సాంస్కృతిక మార్పులు చోటుచేసుకోడానికి సంవత్సరాలు కాదు శతాబ్దాలు పడుతుందనీ ఆ సంపాదకీయం పేర్కొంది.[4] హిందీని గనక జాతీయ భాషగా స్వీకరించకపోతే, ఇండియా పేరును భారతదేశంగా మార్చకపోతే ఆమరణ నిరాహార దీక్షచేస్తానని ఢిల్లీలో ఒక సాధ్వి ప్రకటించింది. నెహ్రూ తదితర నాయకులు వెళ్లి ఆమెను కలిశారు. హిందీని జాతీయ భాషగా స్వీకరించడం జరిగిందని నెహ్రూ, ఇతర నేతలు హామీ ఇచ్చారంటూ ఆమె తన దీక్షను ఆగస్ట్ 12న విరమించింది. ఈ ప్రతిపాదనను గనక ఆమోదిస్తే ఏళ్ల తరబడి చేదు అనుభవాలను నివారించిన వాళ్లమవుతామని పండిత్ కె.సి.పంత్ చెప్పారని అంటారు. కేంద్ర వ్యవహారాలలో ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టేందుకు కాల వ్యవధిని నిర్ణయించే అంశాన్ని హిందీయేతర ప్రాంతాలకే వదిలివేయాలని పంత్ సూచించారు.[5]

16 ఆగస్ట్ 1949న జరిగిన పార్టీ సమావేశంలో ప్రత్యేక కమిటీ తన నివేదికను సమర్పించింది. ఆ నివేదిక ఎవరినీ సంతృప్తిపరచలేకపోయింది. ముఖ్యంగా అది మితవాదులను ఆగ్రహానికి గురిచేసింది. నివేదికలోని కీలకమైన నిబంధనల ప్రకారం ఇంగ్లీషు పది సంవత్సరాలపాటు ఏకైక అధికార భాషగా కొనసాగుతుంది. పార్లమెంటు కావాలనుకుంటే మూడింట రెండువంతుల మెజారిటీతో ఈ కాల వ్యవధిని మరో ఐదేళ్లపాటు పొడిగించవచ్చు. పదేళ్ల తరువాత హిందీ గనక ఇంగ్లీషు స్థానాన్ని భర్తీ చేస్తే 'అంతర్జాతీయ అంకెల పద్ధతిని' (లక్షలూ కోట్లకు బదులు మిలియన్లు, బిలియన్లు) వినియోగించడాన్ని కొనసాగించేందుకు పార్లమెంటు సాధారణ మెజారిటీతో నిర్ణయం తీసుకోవచ్చు. 'అరబిక్ అంకెల'నుంచి ఈ వ్యూహాత్మక మార్పు దురదృష్టవశాత్తూ సింధీ అతివాదులను శాంతపరచలేకపోయింది. వాళ్లు 'దేవనాగరి అంకెల' వినియోగాన్ని డిమాండ్ చేశారు. కమిటీలోని ఒక 'పలుకుబడి వర్గం' హిందీ పదజాలానికి హిందుస్థానీ, ఉర్దూ,

---

3. *ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా (పిటిఐ) పంపిన సమాచారం, ది హిందూలో, 17 ఆగస్ట్ 1949.*
4. *ది హిందూ 13 ఆగస్ట్ 1949. సంపాదకీయంలో కూడా హిందీ అంటే విశాలమైన భాషనీ, సామాన్యులు మాట్లాడే హిందీయే తప్ప సంస్కృతీకరించిన హిందీ కాదనీ పేర్కొంది.*
5. *ది హిందూ, 11 ఆగస్ట్ 1949; అదేరోజు ది హిందుస్థాన్ టైమ్స్‌లో కూడా వచ్చింది.*

Poor Students Book - Free Cost Education

సంస్కృత భాషలే మూలాలుగా ప్రకటించాలని కోరినట్టు తెలుస్తోంది.[6] సభ్యులు 'హిందుస్థానీ' అన్న పదాన్ని ఉపయోగించేందుకు గానీ, తద్వారా హిందీ భావనను విశాలంగా మార్చేందుకు గానీ సభ్యులు అంగీకరించలేదన్న కోపంతో మౌలానా ఆజాద్ కమిటీకి రాజినామా చేశారు.[7] కమిటీ విఫలమైందని ఎస్.పి.ముఖర్జీ సరిగానే ముద్ర వేశారు. హిందీ మాట్లాడేవాళ్లలో అతివాదుల నుంచి మితవాదులు వేరుకావడం అప్పటినుండే మొదలయింది.

ప్రత్యేక కమిటీ ప్రయత్నాలు పనికిరాకుండా పోయాయి. ఒక రాజీ అధికరణాన్ని రూపొందించే భాధ్యతను ఆ సమావేశం ముసాయిదా కమిటీపై పెట్టింది. రాజీ ప్రయత్నాల పరంపరలో ఈ సరికొత్త దానిని ఆగస్ట్ 22న అంబేద్కర్ పరిచయం చేశారు. దాని ప్రకారం కేంద్ర అధికారిక అవసరాలకోసం పదిహేను సంవత్సరాలపాటు ఇంగ్లీషునే అధికార భాషగా ఉపయోగిస్తుంది. ఆ తరువాత అవసరమనుకుంటే పార్లమెంటు ఆ కాల వ్యవధిని పొడిగించవచ్చు. అంకెల అంశాన్ని మాత్రం పరిష్కరించకుండా అలాగే వదిలేశారు. ఈ మధ్యకాలంలో రాష్ట్రపతి ఇంగ్లీషుకు తోడు హిందీని కూడా వినియోగించేందుకు అనుమతించవచ్చు; కోర్టులలో ఇంగ్లీషు భాషనే వినియోగిస్తారు; ప్రాంతీయ భాషలకు రక్షణ కల్పిస్తూ వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్‌లో చేరుస్తారు. రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన తరువాత క్రమేణా హిందీ వినియోగంను పెంచే అంశాన్నీ, ఏ అంకెలను వినియోగించాలనే అంశాన్నీ అధ్యనం చేసేందుకు ఒక భాషా సంఘం ఏర్పాటుచేస్తారు.[8]

ఆ తరువాత పదిరోజులూ శాసన సభా పక్షం సమావేశాల్లో అంకెల వినియోగం, పదిహేను సంవత్సరాల సంధికాలం... ఈ రెండే ప్రధాన చర్చనీయాంశాలుగా కొసాగాయి. ఆ సమయంలో భాషా నిబంధనలు చివరికి సవివరమైన పద్ధతిలో 'మున్షీ–అయ్యంగార్ ఫార్ములా'గా పిలువబడే స్థాయికి చేరుకున్నాయి. రాజ్యాంగంలోని భాషా నిబంధనలకు ఇవే ప్రాతిపదికగా అయ్యాయి. ఆగస్ట్ 26న అంకెల మీద చర్చ ఏకధాటిగా మూడుగంటల పాటు ఉద్రిక్తతల నడుమ సాగింది. అప్పుడు పట్టాభి సీతారామయ్య అధ్యక్షస్థానంలో కూర్చుని వున్నారు. చివరికి సమస్యను ఓటింగ్ ద్వారా పరిష్కరించాలని నిర్ణయించారు. చేతులు ఎత్తే పద్ధతిలో జరిగిన ఆ ఓటింగ్‌లో అంతర్జాతీయంగా వాడే అంకెలకు అనుకూలంగా 63 ఓట్లు, దేవనాగరి అంకెలకు అనుకూలంగా 54 ఓట్లు వచ్చాయి. హిందీవాదులు డివిజన్‌ను కోరారు. లాబీలలోజరిగిన లెక్కింపులో డెబ్బై నాలుగు/డెబ్బై నాలుగు ఓట్లతో 'టై' అయింది. అప్పుడు హిందీవాదులు మొదటిసారి ఓటింగ్ జరిగినప్పుడు నిజానికి తమకు 75 ఓట్లు వచ్చాయనీ, చేతులు ఎత్తడం అవగానే తమ సభ్యుడొకరు

6. *ది హిందూ, 17 ఆగస్ట్ 1949.*
7. *సిఎడి IX, 34, 1456. ఇందులోనే పే. 1452 కూడా చూడండి.*
8. *ది హిందూ, 23 ఆగస్ట్ 1949.*

Poor Students Book - Free Cost Education

బయటికి వెళ్లిపోయారని వాదించారు.[9] అంత స్వల్ప ఓట్ల తేడాతో దేశం మీద దేవనాగరి అంకెలు రుద్దడం సబబు కాదని సమావేశం నిర్ణయించింది. పట్టాభి సీతారామయ్య, నెహ్రూల సూచనమేరకే సమావేశం ఆ నిర్ణయం తీసుకుంది. మరో రెండు ప్రతిపాదనల ప్రకారం హిందీ మాట్లాడే ప్రావిన్సులలో అంతర్ ప్రావిన్సుల భాషగా 'సంధికాలంలో ఇంగ్లీషుకు బదులు హిందీని వినియోగించేందుకు, రాజ్యాంగ షెడ్యూలల్‌లో చేర్చే పధ్నాలుగు భాషల్లోంచి ఇంగ్లీషును తొలగించేందుకు కూడా సమావేశం అంగీకరించింది.

ఆ తరువాత కొద్ది రోజులపాటు టండన్ నాయకత్వంలో హిందీవాలాలు యధాప్రకారం అంతర్జాతీయ అంకెలను ఆమోదించడానికి నిరాకరిస్తూ, పదిహేను సంవత్సరాల కంటే ఎక్కువ కాలం ఇంగ్లీషును వినియోగించకూడదని వాదిస్తూ వచ్చారు. హిందీ వర్గంలోని ఇతర సభ్యులు ఇంగ్లీషు వాడకానికి సంబంధించిన సంధికాలాన్ని మరింత తగ్గించాలనీ, అదేసమయంలో సివిల్ సర్వీసులు మొదలైన వాటిలో క్రమంగా హిందీ వాడకాన్ని పెంచాలని ఒత్తిడి చేశారు. ప్రత్యేకించి అంకెల విషయంలో అతివాదుల మొండితనం అనేకమంది గుజరాతీ, మరాఠీ, బెంగాలీ సభ్యులను, చివరికి బీహార్ శాసన సభ్యులను హిందీ వర్గంలోంచి బయటకు వెళ్లి మితవాదుల్లో చేరిపోయేట్టు చేసింది. ఇక దక్షిణ భారత దేశ మితవాదులు ఊహించిన విధంగానే తమ నిర్ణయం మీద మరింత పట్టుదలగా వున్నారు. వాళ్ల అభిప్రాయాలు హిందూ దినపత్రికలో వ్యక్తమయ్యాయి. అంకెల విషయంలో గొడవ పడటం మూర్ఖత్వమనీ, అది పనికిమాలిన అంశమనీ, నిజానికి ఇవాళ అంతర్జాతీయంగా వినియోగంలో వున్న అంకెల మూలాలు భారతదేశంలోనే వున్నాయనీ (ఇది వాస్తవమే), జనాభా లెక్కలు, సమాఖ్య గణాంకాలు, వాణిజ్యం మొదలైన వాటిలో వాటి వినియోగాన్ని కొనసాగించడమే ఉపయుక్తమనీ హిందూ దినపత్రిక తన సంపాదకీయాల్లో పేర్కొంది.[10]

ఇక నెహ్రూ, ఆజాద్‌లైతే మితవాదులకు బహిరంగంగా నాయకత్వం వహించడం మొదలుపెట్టారు. వల్లభ్‌భాయ్ పటేల్‌కు భాషా సమస్య మీద పెద్దగా ఆసక్తి లేదు. బొంబాయిలో అనారోగ్యంతో మంచంపట్టివున్న దశలో ఆయన తన పలుకుబడిని ఉపయోగించి రాజీ కుదిర్చేందుకు ప్రయత్నించారు. ఇంగ్లీషు నుంచి హిందీకి మారేందుకు పదిహేను సంవత్సరాల కాల వ్యవధి సరిపోతుందనీ, అయితే ఆ సంధికాలంలో ఇంగ్లీషుతో పాటు హిందీని కూడా సాధికార భాషగా చేయాలనీ, పరిపాలనా వ్యవహారాలు దెబ్బతినకుండా చూడాలనీ సూచిస్తూ ఆయన నెహ్రూకు ఒక లేఖ రాశారు.[11] ఆ లేఖను

9. *ఈ సమావేశ వివరాల కోసం చూ. ది హిందూ, ది హిందుస్థాన్ టైమ్స్ 27 ఆగస్ట్ 1949. ఈ రెండు పత్రికల్లోని నివేదికలూ ఒకేరకంగా వున్నాయి.*

10. *ది హిందూ, 30 ఆగస్ట్ 1949.*

11. *ది హిందూ, 24 ఆగస్ట్ 1949. హోం మంత్రిత్వ శాఖ బహుశా పటేల్ నిర్దేశం ప్రకారం లోగడ ప్రాంతీయ భాష కాకుండా హైకోర్టులలో ఏ భాష ఉపయోగిస్తారో అదే కేంద్ర అధికార భాషగా (అది హిందీ అయినా ఇంగ్లీషైనా) వుండాలని సిఫారసు చేసింది. హోం మంత్రిత్వ శాఖ లేఖ 11-ఎ/48, తేది 16 మే 1948; ఆర్.ఎస్.శుక్లా పత్రాలు.*

Poor Students Book - Free Cost Education

నెహ్రూ పార్టీ సమావేశంలో చదివి వినిపించారు. సహజంగా సంప్రదాయవాది అయిన వల్లభ్‌భాయ్ పటేల్, టండన్ ప్రయత్నాల పట్ల సానుభూతి చూపినట్టు, దక్షిణాదిలో హిందీకి వ్యతిరేకంగా జరుగుతున్న గొడవల పట్ల కినుక వహించినట్టు అనిపిస్తుంది.[12] అయినప్పటికీ వల్లభ్‌భాయ్ పటేల్ చాలావరకు గాంధేయవాది కాబట్టే సంస్కృతీకరించిన హిందీని వ్యతిరేకించారనీ, ఈ వివాదం సామరస్యంగా పరిష్కరించబడాలని కోరుకున్నారనీ మనకు అర్థమవుతుంది. బహుశా ఈ దృక్పథంవల్లే ఆయన మున్షీ, అయ్యంగార్‌ల ఫార్ములాను సమర్థించివుంటారు.

సెప్టెంబర్ 2న రాజీ ఒప్పందం సిద్ధమయింది. దానిని రూపొందించినవారు (అంబేడ్కర్‌ను కూడా తమతో కలుపుకుని) కర్జన్ రోడ్‌లోని 'కాన్‌స్టిట్యూషన్ హౌస్'లో ఆరోజు మధ్యాహ్నం జరిగిన పార్టీ సమావేశం ముందుంచారు. మామూలుగా చెప్పాలంటే ఆ రాజీ పార్ములా ఒక్క హిందీ అతివాదులకు తప్ప అందరికీ ఆమోదయోగ్యంగా వుంది. రెండు వారాల తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ చరిత్రలోనే అత్యంత వాడిగావేడిగా జరిగిన చర్చలో హిందీ అతివాదులు ఆ రాజీ ఫార్ములను గట్టిగా వ్యతిరేకించారు. స్వల్ప మార్పులు మినహాయిస్తే ఆ రాజీ ఫార్ములా చాలా వరకు రాజ్యాంగంలో చోటుచేసుకున్న 17వ విభాగాన్ని పోలివుంది. అందులోని ముఖ్యాంశాలను ఈ సందర్భంగా సమీక్షించుకోవడం సముచితంగా వుంటుంది.

భారత యూనియన్‌కు అధికార భాషగా దేవనాగరి లిపితో కూడిన హిందీయే వుంటుందనీ, కాకపోతే అంతర్జాతీయ అంకెలనే వినియోగించడం జరుగుతుందనీ ఆ ఫార్ములా పేర్కొంది.[13] అయినప్పటికీ పదిహేను సంవత్సరాల పాటు యూనియన్ వ్యవహారాలలో ఇంగ్లీషు భాషను వినియోగిస్తారు. పార్లమెంటు ఈ కాల వ్యవధిని అవసరమనుకుంటే పొడిగించవచ్చు. ఈ సంధికాలంలో ఇంగ్లీషు భాషనూ, అంతర్జాతీయ అంకెలనూ వినియోగించడంతో పాటు హిందీనీ, దేవనాగరి అంకెలనూ వాడేందుకు రాష్ట్రపతి అనుమతించవచ్చు. సుప్రీంకోర్టు, హైకోర్టుల భాషగా ఇంగ్లీషే కొనసాగుతుంది. బిల్లులు, చట్టాలు, ఆర్డినెన్సులు మొదలైనవి పదిహేను సంవత్సరాల పాటు ఇంగ్లీషులోనే జారీ చేయాలి. ఈ విషయంలో పదిహేను సంవత్సరాల లోపు ఎలాంటి మార్పు చేయడానికైనా రాష్ట్రపతి అనుమతిలేకుండా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టేందుకు వీలులేదు. హిందీ భాషను విస్తరించడం, అభివృద్ధిపరచడం కేంద్రం బాధ్యత. భారత దేశ

12. *ఒక వ్యాసం హరిజన పత్రికలో 21 నవంబర్ 1948న (వాల్యూమ్ 12, నెం.38) వచ్చింది. అందులో దక్షిణ భారత బృందం కారణంగా కాంగ్రెస్ కార్యవ్యవహారాలన్నీ ఇంగ్లీష్‌లో వుండటం పట్ల వల్లభ్‌భాయ్ పటేల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్టు వుంది.*

13. *మున్షీ–అయ్యంగార్ ఫార్ములా అధికారికంగా సవరణ 65, 'భాషకు సంబంధించిన' నాలుగో సవరణల జాబితాలో, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 5 సెప్టెంబర్ 1949లో వుంది; ఐఎన్ఎ. వివరాల కోసం చూ. సిఎడి IX, 32, 1321–23. జాబితా ప్రకారం దీనిని ప్రతిపాదించింది ఎన్.జి.అయ్యంగార్, మున్షీ, అంబేడ్కర్.*

Poor Students Book - Free Cost Education

మిశ్రమ సంస్కృతిని వ్యక్తీకరించే సాధనంగా హిందీ ఉపయోగపడేందుకు గాను 'హిందుస్థానీ తదితర భారతీయ భాషల పద్ధతులు, తరహాలు, వ్యక్తీకరణ విధానాలు అలవరచుకుని హిందీని సుసంపన్నం చేసేందుకు దోహదపడాలి. పదజాలం విషయానికి వస్తే హిందీ 'ముఖ్యంగా సంస్కృతం నుంచి, ఇతర భాషల నుంచి పదాలను స్వీకరించాలి'. ప్రస్తుతం సజీవమైన పదమూడు భారతీయ భాషలను రాజ్యాంగ అనుబంధ షెడ్యూల్‌లో చేర్చారు. అయితే అందులో ఇంగ్లీషు, సంస్కృత భాషలు మాత్రం లేవు.

రాష్ట్రాలు తమ అధికార భాషగా హిందీతో సహా ఏ భాషనైనా స్వీకరించవచ్చు. అయితే రాష్ట్ర శాసన సభ నిర్ణయించేంతవరకూ ఇంగ్లీషు వినియోగాన్ని కొనసాగించాలని రాజీ ఫార్ములా సూచించింది. కేంద్రం ఉపయోగిస్తున్న భాషే కేంద్ర–రాష్ట్ర, అంతర్రాష్ట్ర వ్యవహారాల భాషగా కూడా వుంటుంది. అయితే హిందీ మాట్లాడే రాష్ట్రాలు మాత్రం అందుకు హిందీనే వినియోగించవచ్చు. హిందీ ప్రగతిని సమీక్షించేందుకు 1955లో, 1960లో భాషా సంఘాలను ఏర్పాటు చేయాలని రాజీ ఫార్ములా సూచించింది. ఆ సంఘాలు తమ సిఫారసులను రూపొందిస్తున్నప్పుడు ఇతర అంశాలతో పాటు 'ప్రభుత్వోద్యోగాల విషయంలో హిందీయేతర ప్రాంతాలలోని వారి ఇబ్బందులను, ప్రయోజనాలను కూడా దృష్టిలో వుంచుకోవాలి.[14]

మున్షీ, అయ్యంగార్ ఫార్ములా అంతకు పూర్వం అనేక వారాలు, సంవత్సరాలు జరిగిన చర్చల్లో రూపుదిద్దుకుంది. అయితే ఈ రాజీ ఫార్ములాలోని ప్రాంతీయ భాషలు మాట్లడేవారికి ఉపయుక్తమైన రెండు అంశాల గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అవి: రాజ్యాంగంలో ప్రాంతీయ భాషల జాబితాను పొందుపరచడం; ప్రభుత్వ ఉద్యోగాలలో హిందీయేతర భాషలు మాట్లాడేవారి ప్రయోజనాల గురించి చర్చించడం. భారతదేశంలో మధ్యతరగతికి, ఉన్నత వర్గాలకు గౌరవప్రదమైన ఉపాధిని కల్పించే వనరుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు ముఖ్యమైనవి. సంఖ్యతో నిమిత్తంలేకుండా అవి దేశంలోని చదువుకున్న యువతను విపరీతంగా ఆకర్షిస్తాయి.[15] బెంగాలీ లేదా తమిళం మాట్లాడేవాళ్ల అవకాశాలను – ఉదాహరణకు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రవేశాన్ని దెబ్బతీసే ఏ మార్పులకైనా తీవ్ర ప్రతిఘటన ఎదురవుతుంది . ప్రభుత్వ సేవల్లో సత్వరమే ఇంగ్లీషును తొలగించి హిందీని ప్రవేశపెట్టాలని

---

*14. చూ. పాదసూచిక 13.*

*15. రిపోర్ట్ ఆఫ్ ది అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్, పే. 186.*
*రాజ్యాంగ నిర్ణయ సభ ఆసక్తి చూపిన ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నిబంధనల్లోని మరో అంశం అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం. 1947 జులైలో జరిగిన సమావేశంలో అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ అల్పసంఖ్యాక వర్గాలకు కొన్ని స్థానాలను కేటాయించాలని తీర్మానించింది. కొన్ని వారాల తరువాత అడ్వైజరీ కమిటీ ఆ నిర్ణయాన్ని తిరస్కరించింది. అయితే అలాంటి ఏ నిబంధనను రాజ్యాంగంలో పొందుపరచలేదు. కానీ ప్రాథమిక హక్కుల ద్వారా పౌరుల్లోని 'వెనుకబడిన తరగతులవారికి' స్థానాలను కేటాయించేందుకు రాజ్యానికి అనుమతినిచ్చింది.*

Poor Students Book - Free Cost Education

హిందీవాదులు తరచూ చేస్తున్న వాదనలు అలాంటివే.[16] హిందీ మాట్లాడే వాళ్లు ఏదో ఒక ప్రాంతీయ భాషను నేర్చుకోవాలన్న నిబంధనను పెట్టినప్పటికీ, ఆ నిబంధనను కొందరు హిందీవాలాలు అంగీకరిస్తున్నప్పటికీ, ఉద్యోగాల ప్రవేశ పరీక్షలు హిందీలో రాయాల్సి రావడం మాత్రం హిందీయేతరులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఒక పక్క విశ్వవిద్యాలయాల్లో బోధనా మాధ్యమంగా ఇంగ్లీషు కొనసాగుతుండగా (విశ్వవిద్యాలయాల విద్యా కమిషన్ ప్రకారం కొంతకాలం కొనసాగక తప్పదు)[17] హిందీయేతర భాషలకు చెందిన పట్టభద్రులు హిందీ మాతృభాషగా వున్నవారితో సమంగా హిందీని నేర్చుకుని పోటీపడాలనడం ఏమాత్రం సబబు అనిపించుకోదు. ఈ కారణంగానే రాజ్యాంగం హిందీయేతరుల ప్రయోజనాలకు రక్షణ కల్పిస్తోంది.

పదమూడు సజీవ భారతీయ భాషలను రాజ్యాంగ జాబితాలో చేర్చాలన్న ఆలోచన విశిష్టమైనదే అయినప్పటికీ దాని ప్రత్యేకత ఏమిటి? మున్షీ, అయ్యంగార్‌ల ఫార్ములా భాషా సంఘంలో ప్రతీ భాషకూ ప్రాతినిధ్యం కల్పించింది. హిందీ తనను తాను విశాలంగా తీర్చిదిద్దుకునేందుకు ఈ భాషలే ముఖ్యవనరుగా వుండాలనే సూచనను ఆ తరువాత అంగీకరించారు.[18] కానీ, రాజ్యాంగ జాబితాలో చేర్చడం వల్ల ప్రాంతీయ భాషలకు కలిగిన చెప్పుకోదగ్గ ప్రయోజనాలలో ఇవి కొన్ని మాత్రమే. మొదటి భాషా సంఘం షెడ్యూల్ 8 లో పేర్కొన్నంత మాత్రాన 'ప్రత్యేకించి ఏదో ఒక భాషకు ఒనగూడే లబ్ధి ఏమీ లేదని' గమనించింది.[19] అయితే స్విడ్జర్లాండ్, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా దేశాలలో మాదిరిగా అన్ని భాషలను జాతీయ భాషలుగా లేదా అధికార భాషలుగా చేయలేదు. ఆ దేశాలు మాత్రమే తమ భాషలను రాజ్యాంగంలో పొందుపరిచాయి.[20] మరి అలాంటప్పుడు భాషల జాబితాను

16. *ఇందుకు కొన్ని ఉదాహరణలు: జి.ఎస్.గుప్తా 1945 అక్టోబర్ 25న సారథ్య సంఘానికి సమర్పించిన ఒక తీర్మానంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు అభ్యర్థులంతా హిందీతోపాటు, మరో భారతీయ భాష పరీక్షను ఉత్తీర్ణులు కావాల్సి వుంటుంది అన్నారు; మున్షీపత్రాలు. మహావీర్ త్యాగి రాజ్యాంగ నిర్ణయ సభలో మరో సవరణను ప్రవేశపెట్టారు. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల ఎంపికకోసం అభ్యర్థులకు నిర్వహించే 'అన్ని రకాల పోటీ పరీక్షలు' అధికార భాషలోనే నిర్వహించాలి. సిఎడి IX, 28, 1106.*
17. *భారత ప్రభుత్వం, రిపోర్ట్ ఆఫ్ ది యునివర్సిటీస్ ఎడ్యుకేషన్ కమిషన్, పే.325. ఈ నివేదిక 1950 జనవరి నాటిదిగా పేర్కొనబడ్డప్పటికీ నెహ్రూకూ, విద్యాశాఖ మంత్రిగా మౌలానా ఆజాద్‌కూ 1949 ఆగస్ట్ 24నాడే సమర్పించబడింది. ఆ మరుసటి రోజు జరిగిన పత్రికా విలేఖర్ల సమావేశంలో చైర్మన్ రాధాకృష్ణన్ 'బోధనా మాధ్యమంగా ఇంగ్లీషును తొలగించే ప్రయత్నాన్ని తొందరపాటుతో చేయడూడదని కూడా మేము సిఫారసు చేశాం' అని అన్నట్టు నివేదించబడింది. చూ. ది హిందూ, 26 ఆగస్ట్ 1949.*
18. *చూ. రాజ్యాంగంలోని అధికరణ 351.*
19. *పైన పేర్కొన్న రిపోర్ట్‌లోనే పే. 51.*
20. *కెనడా రాజ్యాంగం ఇంగ్లీషుతో పాటు ఫ్రెంచి భాషకు ప్రత్యేక హోదా ఇచ్చినప్పటికీ ఏ భాషలనూ జాబితాలో పేర్కొనలేదు. సోవియట్ రాజ్యాంగం (1936) ఆమాత్రం కూడా పేర్కొనలేదు. అధికరణం 40లో కేవలం సుప్రీం సోవియట్ జారీ చేసిన చట్టాలను తప్పనిసరిగా యూనియన్ లోని రిపబ్లిక్‌ల భాషల్లో ప్రచురించాలని మాత్రం నిర్దేశించింది.*

Poor Students Book - Free Cost Education

ఫార్ములాలో ఎందుకు పొందుపరిచినట్టు? దానికి ఎంతో ప్రాధాన్యత వున్నట్టు ప్రాంతీయ భాషలు మాట్లాడేవాళ్లు ఎందుకు భావిస్తున్నట్టు?

'మానసికపరమైన కారణాల వల్లనే అన్ని భాషలకు ఒక హోదాను కల్పించడం జరిగిందని' శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ సమాధానం చెప్పారు. హిందీవాదులు మునుముందు ప్రాంతీయ భాషలను నిర్లక్ష్యం చేయకుండా, నాశనం చేయకుండా వుండేందుకే వాటిని రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది' అన్నారు.[21] ప్రాంతీయ భాషలు మాట్లాడేవారి వివరాలు సేకరించాలనీ, తద్వారా నూతన భారతదేశంలో 'వారికి తగిన స్థానం కల్పించవచ్చునీ' నెహ్రూ చెప్పారు.[22] ఒకసందర్భంలో ఆయన వాటిని ప్రాంతీయ భాషలు అని కాకుండా 'అధికారికంగా గుర్తించబడిన భాషలు' అనాలని సూచించారు.[23] ప్రాంతీయ భాషలు మాట్లాడేవారి భయాలు సరైనవేనని రవిశంకర్ శుక్లా వైఖరితో స్పష్టమయింది. 'ప్రస్తుతం దేశంలో నెలకొనివున్న ప్రమాదకరమైన పరిస్థితుల రీత్యా' ఈ భాషల జాబితాను రాజ్యాంగంలో పొందుపరచడం అనవసరం' అన్నారు ఆయన. భాషల జాబితాను రాజ్యాంగంలో పొందుపరచడం అనేది ఒక అభివృద్ధినిరోధక నిబంధన, ఎందుకంటే ఈ భాషలకు ప్రాతినిధ్యం వహించే సంఘం కేంద్రంలో అధికార భాషగా హిందీ అమలుకావడాన్ని ఆలస్యం చేస్తుంది' అనేది శుక్లా అభిప్రాయం.[24]

హిందీవాదుల్లో వున్న ఇలాంటి అభిప్రాయాల వల్ల ఇతర భాషలు మాట్లాడేవారికి తమ భాషల ఉనికిపట్ల ఆందోళన కలగడంలో ఆశ్చర్యం ఏమీలేదు. మద్రాసుకు చెందిన (ఆంధ్రప్రదేశ్‌కు చెందిన) శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ఇలా అన్నారు:

'...హిందీ మాట్లాడే ప్రాంతాల తరపున జరుగుతున్న పోరాటం లేదా వారి వైఖరి దేశ మిశ్రమ సంస్కృతి మీద ఇతర భాషల సహజమైన, బలమైన ప్రభావాన్ని నిరోధించడానికేనని హిందీయేతర భాషలు మాట్లాడేవారు భయాందోళనలకు గురవుతున్నారు.'[25]

మతతత్వ హిందూ మహాసభ సంస్థ మాజీ అధ్యక్షుడూ, బెంగాలీ అయిన ఎస్.పి.ముఖర్జీ ప్రాంతీయ భాషల జాబితాను రాజ్యాంగంలో పొందుపరచడాన్ని సమర్థించారు. 'హిందీయేతర ప్రావిన్సులకు చెందిన అనేకమంది హిందీ అంటే ఎందుకు జంకుతున్నారని ప్రశ్నించి దానికి ఆయనే ఇలా సమాధానం చెప్పారు: 'ఎందుకంటే హిందీయేతర భాషలు మాట్లాడేవాళ్లు హిందీ మాట్లాడేవారికంటే తక్కువ వాళ్లేమీ

---

*21. శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఈ రచయితకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో. ఈ వివరణను టి.టి.కృష్ణమాచారి కూడా ఈ రచయితకు ఇచ్చిన మరో ఇంటర్వ్యూలో ధృవీకరించారు.*

*22. ది హిందుస్థాన్ టైమ్స్, 24 ఆగస్ట్ 1949.*

*23. అంబేద్కర్, మున్షీ, ఎన్.జి.అయ్యంగార్‌లకు వారి కొత్త భాషా విధానంపై నెహ్రూ రాసిన లేఖ తేది 23 ఆగస్ట్ 1949. లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/19(11)/కాన్స్/49.*

*24. ముసాయిదా కమిటీ చైర్మన్‌కు శుక్లా 1949 సెప్టెంబర్ 1న రాసిన లేఖ, శుక్లా పత్రాలు.*

*25. సిఏడి IX, 34, 1426.*

Poor Students Book - Free Cost Education

కాకపోయినా వారికి సమాన సౌకర్యాలను కల్పించలేదు. అందరూ అసహ్యించుకున్న విదేశీ పాలన కూడా ఈవిధంగా హిందీయేతర భాషలు మాట్లాడేవారి సౌకర్యాలను తొలగించడానికి సాహసించలేదు.'[26]

సెప్టెంబర్ 2 మధ్యాహ్నం అయ్యంగార్ ఫార్మ్యులా చర్చకు వచ్చిన సమయంలో పట్టాభి సీతారామయ్య అధ్యక్ష స్థానంలో కూర్చుని వున్నారు. ఆ ఫార్మ్యులాను అన్ని ప్రధాన దృక్పథాలను సంతృప్తిపరిచే చక్కని రాజీ ఫార్మ్యులాగా, పరిపూర్ణమైనదిగా పరిగణించాలని ఆయన సమావేశానికి విజ్ఞప్తి చేశారు. రెండు ప్రధాన అంశాల చుట్టూ చర్చ చాలా వాడిగా సాగింది. అవి: 1. ఫార్మ్యులాలోని విషయాలు, 2. సభావేదిక మీద ఆ అంశాలను ఏవిధంగా ప్రతిపాదించాలి అన్న అంశం. రాజీ మీద జరిగిన చర్చ పాత అంశాలనే ప్రస్తావించింది. ఈ ఫార్మ్యులా ప్రతిపాదనపై జరిగిన చర్చ ముసాయిదా రాజ్యాంగంలో సవరణకు దారితీసిన విషయం గుర్తుచేసుకోవాలి. అందులో విధానపరమైన, ముఖ్యమైన అంశం కలగలసి వుంది. పార్టీ సమావేశం గనక ఫార్మ్యులాకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే అప్పుడది రాజ్యాంగ నిర్ణయ సభ ముందుకు వెళ్తుంది. అధికారిక సవరణ అవుతుంది. కాంగ్రెస్ విధానంగా గుర్తించబడి తద్వారా కాంగ్రెస్ సభ్యులంతా దానికి కట్టుబడి వుండేట్టు చేస్తుంది. ఒకవేళ శాసన సభా పక్షం అనుమతి లేకుండా అది గనక దాని ప్రతిపాదకుల ద్వారా సభ ముందుకు వెళ్తే కేవలం ఒక సభ్యుడి ప్రైవేటు సవరణ హోదాను మాత్రమే పొందుతుంది. మితవాదులు దానిని పార్టీ సమావేశంలో ఆమోదించబడేందుకు కృషి చేస్తే హిందీవాదులు దానిని వ్యతిరేకించారు.[27] చివరకు ఆ అంశాన్ని ఓటింగ్ ద్వారా నిర్ణయించాలని భావించారు. మితవాదులకు అనుకూలంగా బొంబాయి (ప్రధానంగా గుజరాతీలు), బెంగాల్, అస్సాం, మద్రాస్, దక్షిణ భారతదేశానికి చెందిన ప్రతినిధులు, వారికి తోడు నెహ్రూ, అనేకమంది కేంద్ర మంత్రులు, ముసాయిదా కమిటీ సభ్యులు ఓటు వేశారు. ఆ సవరణను పార్టీ ఆమోదించడానికి వ్యతిరేకంగా ఓటు వేసిన వారిలో యునైటెడ్ ప్రావిన్సులకు, సెంట్రల్ ప్రావిన్సులకు, తూర్పు పంజాబ్, బీహార్, రాజస్థాన్‌లకు చెందిన సభ్యులు వున్నారు. ఫలితం డెబ్బై ఏడు–డెబ్బై ఏడు ఓట్లతో టై అయింది. అధ్యక్ష స్థానంలో వున్న పట్టాభి సీతారామయ్య తన ఓటు హక్కును

*26. సిఏడి IX, 33, 1391. ప్రాంతీయ భాషలు మాట్లాడేవారి ఆత్మగౌరవానికి అర్థం వుంది. ఈ ప్రాంతీయ భాషలన్నీ మరీ ముఖ్యంగా బెంగాలీ, తమిళం హిందీ కంటే పురాతనమైనవి, దానికంటే ఎక్కువ అభివృద్ధిచెందినవి. హిందీ భాష ఒక విధంగా కొత్తది, పద్దెనిమిదవ శతాబ్దం ద్వితీయార్థం నుంచే కనిపిస్తుంది. (చటర్జీ, లాంగ్వేజెస్ అండ్ ది లింగ్విస్టిక్ ప్రాబ్లం, పే.18). అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్ కూడా హిందీకి ' ఇతర ప్రాంతీయ భాషలకంటే గొప్ప సహజసిద్ధమైన ప్రాధాన్యత ఏమీ లేదని, ప్రావిన్సులలోని ప్రజలు హిందీకి పట్టంగట్టి తమ భాషకు ద్వితీయ స్థానాన్ని అంగీకరించే ప్రసక్తి లేదని' పేర్కొంది. (రిపోర్ట్ ఆఫ్ ది యునివర్సిటీస్ ఎడ్యుకేషన్ కమిషన్, పే.325)*

*27. 1949 సెప్టెంబర్ 3 నాటి ది హిందూ, ది హిందుస్థాన్ టైమ్స్ వార్తల ఆధారంగా ఈ వివరాలు పొందుపరచడం జరిగింది..*

Poor Students Book - Free Cost Education

వినియోగించుకోడానికి నిరాకరించారు. దాంతో వివాదం అట్లాగే అపరిష్కృతంగా వుండిపోయింది.

అంకెల సమస్య వల్లనే అది పరిష్కరించబడలేదు. రాజీ ఫార్ములా అంతర్జాతీయ అంకెలను గుర్తించింది కాబట్టే హిందీవాదులు దానిని వ్యతిరేకించారు. దేవనాగరి అంకెలకోసం అతివాదులు పట్టుబడ్తుండటం చూసి మితవాదులు మొత్తం సంప్రదింపుల ప్రక్రియనే బహిష్కరిస్తామని బెదిరించారు.[28] ఈవిధంగా భాషా సమస్య పరిష్కరించబడకుండానే రాజ్యాంగ నిర్ణయ సభ ముందుకు సాగింది. రాజ్యాంగ నిర్ణయ సభలో విప్ అనేది వుండదు, ఎవరైనా స్వేచ్ఛగా ఓటు వేయవచ్చు.

ఇక్కడ ఒక చిన్న వివాదం మీద మనం కాసేపు దృష్టిని సారిద్దాం. పార్టీ సమావేశంలో సరిసమానంగా ఓట్లు రావడం చూసి హిందీ కేవలం ఒకే ఒక్క ఓటు మెజారిటీతో భారత దేశపు జాతీయ భాషగా ఎన్నికయింది అనే ప్రచారం మొదలయింది.[29] ఇది నిజంగా సందేహాస్పదమైన అంశం. ది హిందూ దినపత్రిక 1949 ఆగస్ట్ 12, 28 తేదీల నాటి సంచికల్లో కాంగ్రెస్ శాసన సభా పక్షంలో జరిగిన రెండు సమావేశాల్లో హిందీని అధికార భాషగా 'ఏకగ్రీవంగా' ఎన్నుకున్నట్టు వార్తలు వచ్చాయి. ది హిందుస్థాన్ టైమ్స్ ఆగస్ట్ 12 సంచికలో పై నివేదికలపై సందేహం వ్యక్తం చేయకుండా, అంతకు ముందు రోజు పార్టీ సమావేశంలో సామాన్యులు మాట్లాడే హిందీని జాతీయ భాషగా చేసేందుకు అంగీకరించినట్టు వార్తలు ప్రచురించింది. అయితే ఇది నిజంగా ఒక్క ఓటు మెజారిటీతో గనక నిర్ణయించబడి వుంటే – ఈ పత్రికలు అంకెల విషయంలోనూ మున్షీ అయ్యంగార్ ఫార్ములా ప్రతిపాదన విషయంలోనూ ఎలా రాశాయో ఆ ప్రకారమే వార్తలు రాసివుండేవి. అంతేకాకుండా మొదటి నుంచీ హిందీని గానీ హిందుస్థానీని గానీ జాతీయ భాషగా చేస్తారనే విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహం లేదు. అలాగే హిందుస్థానీ పదానికి బదులుగా హిందీ అన్న పదాన్నే ఉపయోగించాలని 1947 జులైలోనే పెద్ద మెజారిటీతో నిర్ణయం తీసుకోవడం జరిగింది.[30]

ఒక్క ఓటు మెజారిటీ కథ బహుశా 1949 ఆగస్టు 26 నాటి పార్టీ సమావేశంలో జరిగిన సంఘటనల ఆధారంగా కల్పించబడివుంటుంది. అప్పుడు దేవనాగరి అంకెలకు అంతర్జాతీయ అంకెలకంటే ఒక్క ఓటు మెజారిటీ వచ్చింది. అంబేద్కర్, సేట్ గోవింద్ దాస్‌ల మధ్య వున్న భాషా వివాదం ఈ భావన నిజమేనని చాటుతోంది. అయితే అప్పటికే వాళ్లు ఈ కథనం నిజమేనని రుజువు చేశారు. అంబేద్కర్ తన 'థాట్స్ ఆన్ లింగ్విస్టిక్ స్టేట్స్' పుస్తకంలో ఇలా రాశారు:

---

*28. పై దినపత్రికల సమాచారమూ, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఈ రచయితకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్న వివరాల ఆధారంగా.*

*29. ఉదాహరణకు చూ. హారిసన్, డేంజరెస్ డికేడ్స్, పే.9. అందులో 1958లో ది హిందూలో ప్రచురించబడ్డ ఒక వ్యాసం గురించి హారిసన్ ప్రస్తావించారు.*

*30. చూ. హారిసన్, డేంజరెస్ డికేడ్స్, పే.277.*

Poor Students Book - Free Cost Education

'... రాజ్యాంగంలో హిందీ సమస్యకు సంబంధించిన అధికరణ 115 అంత వివాదాస్పదమైనది మరొకటి లేదు. ఏ అధికరణానికీ ఇంత వ్యతిరేకత ఎదురుకాలేదు. ఏ అధికరణమూ ఇంత ఘర్షణను సృష్టించలేదు. సుదీర్ఘ చర్చలు జరిగిన అనంతరం ఓటింగ్‌లో అనుకూలంగా 78 ఓట్లు వ్యతిరేకంగా 78 ఓట్లు వచ్చాయి. దాంతో ఈ చిక్కుముడికి పరిష్కారం లభించలేదు. సుదీర్ఘ విరామం తరువాత మళ్లీ ఈ అంశాన్ని సభలో ప్రవేశపెట్టినప్పుడు హిందీకి వ్యతిరేకంగా 77 ఓట్లు, అనుకూలంగా 78 ఓట్లు వచ్చాయి. ఒక్క ఓటు తేడాతో హిందీ జాతీయ భాష హోదాను దక్కించుకుంది.'[31]

గోవింద్ దాస్ తన ఆత్మకథలో ఇలా రాసుకున్నారు:

'... ఓట్లను లెక్కించినప్పుడు హిందీకి అనుకూలంగా 78 ఓట్లు, హిందుస్థానీకి అనుకూలంగా 77 ఓట్లు వచ్చాయి. హిందుస్థానీ మద్దతుదార్లకు అది మింగుడుపడక రౌడీయిజానికి దిగారు... పాటియాలాకు చెందిన కాకా భగవంత్ రాయ్ హిందీకి అనుకూలంగా ఓటు వేసిన అనంతరం ఎలాగూ ఓటింగ్ హిందీకి అనుకూలంగా వుందని గ్రహించి ఏదో అత్యవసర పనిమీద బయటకు వెళ్లిపోయారు. అయితే హిందుస్థానీ మద్దతుదార్ల ఒత్తిడితో మళ్లీ ఓటింగ్ జరిగే సరికి హిందీకీ, హిందుస్థానీకీ అనుకూలంగా చెరో 77 చొప్పున సమానంగా ఓట్లు వచ్చాయి. ప్రత్యర్థి బృందంలో ఎక్కడలేని ఉత్సుకత చెలరేగింది.'[32]

ఈ ఇద్దరు రచయితల్లో ఎవరూ ఆ సంఘటన జరిగిన తేదీని ప్రస్తావించలేదు. కానీ వాళ్లు వర్ణించిన దానిని బట్టి చూస్తే అది ఆగస్టు 26నాటి పార్టీ సమావేశమని స్పష్టమవుతోంది. ది హిందుస్థాన్ టైమ్స్ పత్రిక కూడా పాటియాలా ప్రతినిధి సభనుంచి వెళ్లిపోవడం వల్ల ఒక ఓటు మెజారిటీ తగ్గి 'టై' ఏర్పడినట్టు నివేదించింది. అయితే అంబేడ్కర్, గోవింద్ దాస్‌లు కొంత గందరగోళానికి గురైవుంటారని లేదా దేవనాగరి అంకెల విషయంలో వచ్చిన ఒక్క ఓటు మెజారిటీని హిందీ విజయంగా వ్యాఖ్యానించి వుంటారని ఎవరైనా భావించినా తప్పులేదు. కానీ కేవలం ఒక్క ఓటు మెజారిటీతో హిందీ భారతదేశపు అధికార భాష అయిందనడంలో మాత్రం ఔచిత్యం లేదు. ఏకాభిప్రాయాన్ని సాధించాలని శాసన సభా పక్షం తీసుకున్న నిర్ణయాన్ని ఈ కథనం అర్థం లేకుండా చేస్తుంది. పార్టీ సమావేశంలో దాదాపు సమాన స్థాయిలో ఓట్లు వచ్చినప్పుడు దాని ప్రాతిపదికన నిర్ణయాలేమీ జరుగలేదు. ఆ వివాదాన్ని సాధ్యమైనంతవరకు పరస్పర అంగీకారంతో, సర్దుబాటుతో పరిష్కరించేందుకు ప్రయత్నించారు. లేదంటే ఏకగ్రీవ తీర్మానానికి ప్రయత్నించారు.

---

*31. బి.ఆర్.అంబేడ్కర్, థాట్స్, పే.14. అనేక ముసాయిదా రాజ్యాంగాలలో దేనిలోనూ భాషా సమస్యను పరోక్షంగానైనా ప్రస్తావించిన అధికరణం 115 వంటిది లేదు.*

*32. గోవింద్ దాస్, సెల్ఫ్ ఎగ్జామినేషన్, పే.128-9.*

Poor Students Book - Free Cost Education

సెప్టెంబర్ 2 నాటి పార్టీ సమావేశం తరువాత వారమంతా రాజ్యాంగ నిర్ణయ సభ అంతకు ముందరి నెలలో మాదిరిగానే తన సమయాన్ని - సమాఖ్య విధానం, ప్రత్యేక అల్పసంఖ్యాక వర్గాల నిబంధనలు, పన్నులు తదితర సమస్యలపై వెచ్చించింది. సభ బయట హిందీవాదులు మున్షీ, అయ్యంగార్‌ల ఫార్ములా మీద దాడులను కొనసాగిస్తుంటే, మితవాదులు ఆ ఫార్ములాకు గట్టిగా మద్దతు పలుకుతూ వుండిపోయారు. సెప్టెంబర్ 12న సభలో భాష మీద చర్చించాలని నిర్ణయించారు. సెప్టెంబర్ 10న అతివాదులు ఉన్నట్టుండి రాజీ ఫార్ములా మీద తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. భాషా సవరణలతో ఆదేశ పత్రం నలభై ఐదు పేజీలకు పెరిగింది. అందులో చాలావరకు హిందీవాదులు సమర్పించిన సవరణలే వున్నాయి. భారత దేశ ఐక్యతను కాపాడేందుకు రాజీ ఫార్ములా ప్రతిపాదించిన సూచనలను అవి తుడిచిపెట్టేవి లేదా లెక్కలోకి రాకుండా చేసివుండేవి.

గోవింద్ దాస్ సవరణల్లో అతివాద భావోద్వేగాల స్వరం ప్రతిధ్వనించింది. అందులోని ఒక సవరణ మొత్తం రాజీ ఫార్ములాను కాదని ఒక కొత్త భాషా విధానాన్ని ప్రతిపాదించింది– హిందీని అధికార భాషగా చేసుకున్న రాష్ట్రాలు తమ బిల్లులూ, చట్టాలూ, న్యాయస్థానాల తీర్పులూ మొదలైనవన్నీ హిందీలోనే వెలువరించాలనీ, హైకోర్టు కార్యవ్యవహారాలన్నీ కూడా ఇంగ్లీషులో బదులు హిందీలో నిర్వహించాలనీ అంది.[33] అయితే ఈ సవరణ అంతర్జాతీయ అంకెల గురించి ప్రస్తావించలేదు. పదేళ్ల తరువాత (లేదా ఇంగ్లీషుతోపాటు సమాంతరంగా హిందీని కూడా అధికార భాషగా వినియోగిస్తున్నట్టయితే పదిహేనేళ్ల తరువాత) ఇంగ్లీషు స్థానంలో హిందీని పూర్తిస్థాయిలో అధికార భాషగా ప్రవేశపెట్టాలని సూచించింది. ఆ సంధికాలాన్ని గానీ లేదా హిందీ సమ్మిశ్రమ భాషగా అఖిల భారత స్వభావాన్ని సంతరించుకునే కాలాన్ని పొడిగించేందుకు పార్లమెంటుకు ఈ సవరణ ఎలాంటి అధికారాన్ని కల్పించలేదు. గోవింద్ దాస్ మరో సవరణలో (శుక్లా, మండ్లోయ్, గుప్తా తదితరులు సమర్పించిన నిబంధనల్లోలాగే) ప్రాంతీయ భాషలను షెడ్యూల్‌లో చేర్చడాన్ని ఫార్ములానుంచి తొలగించి వుండేదే. అతివాదులు సమర్పించిన మరిన్ని ఇతర సవరణల్లో కేవలం ఐదేళ్ల కాల వ్యవధిలో ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలనే, తొలినుంచే క్రమపద్ధతిలో హిందీ వినియోగాన్ని పెంచుకుంటూ పోవాలనే సూచనలున్నాయి.

ఈ వివాదాస్పద సవరణల ప్రతిపాదనల వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో పెరిగిన నిరాశా నిస్పృహలలోంచి 'వీటన్నింటికి బదులు సంస్కృతాన్నే అధికార భాషగా చేస్తే సరిపోతుంది కదా' అన్న ప్రతిపాదన ఒకటి ముందుకొచ్చింది. ఇరవై ఎనిమిది మంది సభ్యులు ఈ ప్రతిపాదనను చేశారు. వారిలో బి.ఆర్.అంబేడ్కర్, టి.టి. కృష్ణమాచారి

---

*33. సవరణల నాలుగో జాబితా, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 10 సెప్టెంబర్ 1949; ఐఎన్ఎ.*

Poor Students Book - Free Cost Education

అగ్రస్థానంలో వున్నారు.[34] ఆ ఇరువురిలో ఎవరికీ తమ సవరణ ఆమోదించబడుతుందన్న నమ్మకం ఏ కోశానా లేదు. కానీ విచిత్రంగా ఎల్.కె.మిత్రా ఆ ప్రతిపాదనను సమర్థిస్తూ సంస్కృతాన్ని అధికార భాషగా ఎంచుకుంటే అన్ని ప్రాంతీయ భాషలకు సమాన హోదా లభించినట్టు అవుతుందనీ, హిందీని ఎంచుకోవడం వల్ల ఏర్పడ్డ 'ఈర్ష్యా ద్వేషాలు' సమసి పోతాయని ఆయన రాజ్యాంగ నిర్ణయ సభకు తెలియజేశారు.[35] ది హిందుస్థాన్ టైమ్స్ దీనిని 'నిస్పృహతో చేసిన సూచన'గా అభివర్ణించింది.[36]

సెప్టెంబర్ 12 మధ్యాహ్నం భాషకు సంబంధించిన చిట్టచివరి ఘర్షణ చోటుచేసుకుంది. అదే రోజు ఉదయం నష్టపరిహారం అంశాన్ని తేల్చే తుది సమావేశం జరిగింది. చర్చ ఎలా సాగాలనే విషయమై స్వల్పవ్యవధిలోనే ఒక ప్రణాళికను సిద్ధం చేశారు. రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ 'ఉద్వేగ రహితంగా, సామరస్య పదజాలంతో చర్చను ప్రారంభించారు. వక్తలు 'ఎదుటివాళ్లను నొప్పించే ఒక్క పదాన్ని గానీ, భావ వ్యక్తీకరణను గానీ ఉపయోగించకూడదు' అని హితవు పలికారు. రాజ్యాంగంలో భాషా నిబంధనలపై ఏకాభిప్రాయంతోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. 'ఈ సభ తీసుకునే నిర్ణయం యావత్ దేశం ఆమోదించేదిగా వుండాలి. కాబట్టి సభ్యులు ఈ సభలో చర్చద్వారా ఒక అంశాన్ని ఆవిధంగా చేయడం సాధ్యంకాదని గుర్తుంచుకోవాలి' అన్నారు.[37]

ఆ తరువాత మున్షీ-అయ్యంగార్ ఫార్ములాను ఎన్.జి.అయ్యంగార్ సభలో ప్రవేశపెట్టారు. 'ఇది తన అభిప్రాయమో లేక తన సహ ప్రతిపాదకుడి అభిప్రాయమో కాదనీ, 'అంత సులువుగా పరస్పర అంగీకారానికి వీలుకాని రెండు భిన్నాభిప్రాయాల మధ్య కుదిరిన రాజీ' అని ఆయన అన్నారు. ఈ ఫార్ములా వెనక రెండు ప్రాథమిక సూత్రాలు వున్నట్టు చెప్పారు. ఒకటి, భారతీయ భాషల్లోంచి ఒక భాషను యావద్భారత దేశపు ఉమ్మడి భాషగా మనం ఎంపికచేయాలి. అయితే ఇది ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యేది కాదు. ఇవాళ హిందీ తగినంతగా అభివృద్ధి చెందిలేదు. తనను తాను అభివృద్ధి పరచుకునేందుకు హిందీకి కొంత సమయాన్ని ఇవ్వాల్సివుంటుంది. కాబట్టి ఇంగ్లీషు వాడకాన్ని కొనసాగించకతప్పదు. ఇక రెండో అంశం- కేంద్రం అన్ని అధికారిక వ్యవహారాల్లో ఉపయోగించే అంకెలు. ఇవి అఖిల భారత స్థాయిలో భారతీయ అంకెలుగా

---

*34. సవరణ 71, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 10 సెప్టెంబర్ 1949; ఐఎస్ఎ. అంబేద్కర్ ఒక సమయంలో భారతదేశానికి భాషాపరమైన సజాతీయత వుండాలన్న గట్టి భావనను వ్యక్తం చేశారు. రాజ్యాంగ నిర్ణయ సభ జాతీయ భాషగా ఎంపికచేసే భాష రాజ్య భాషగా అంటే కేంద్రం లోనూ, రాష్ట్రాలలోనూ ఉపయోగించే భాషగా వుండాలని ఆయన సూచించారు. ప్రాథమిక హక్కుల సబ్ కమిటీకి అంబేద్కర్ సమర్పించిన అసమ్మతి పత్రం, 19 ఏప్రిల్ 1947, రాజేంద్రప్రసాద్ పత్రాలు, ఫైల్ 1-ఎఫ్/47.*

*35. సిఎడి IX, 33, 1352-60.*

*36. ది హిందుస్థాన్ టైమ్స్, 19 సెప్టెంబర్ 1949.*

*37. సిఎడి IX, 32, 1312.*

Poor Students Book - Free Cost Education

వుంటాయి. ఇందుకు గాను ఫార్ములాలో రెండు రాయితీలను ఇవ్వడం జరిగింది. ఒకటి అంతర్జాతీయ అంకెలతో పాటు దేవనాగరి అంకెలను కూడా వినియోగించేలా రాష్ట్రపతి ఆదేశించవచ్చు. రెండోది, అంకెల విషయంలో భాషా సంఘం తగిన సిఫారసులు చేయవచ్చు. లేదంటే ఈ రాజీ ఫార్ములాలోని ప్రాథమిక సూత్రమే చెల్లుబాటు అవుతుంది.[38]

అయ్యంగార్ సూచనలకు సేఠ్ గోవింద్‌దాస్ హిందీలో సమాధానం చెప్పారు. ఆయన ఉద్దేశానికీ రాజేంద్ర ప్రసాద్, అయ్యంగార్‌ల ఉద్దేశాలకూ మధ్య చాలా తేడా వుంది. 'పరస్పర ఆమోదకరమైన స్ఫూర్తి' తో నిర్ణయాలు తీసుకోవాలని అన్నప్పటికీ ఏకాభిప్రాయం కోసం రాజేంద్ర ప్రసాద్ చేసిన విజ్ఞప్తిని ఆయన తిరస్కరించారు.

'మనం ప్రజాస్వామ్యాన్ని ఆమోదించాం (గోవింద్ దాస్ అన్నారు), మెజారిటీ అభిప్రాయాన్ని గౌరవించినప్పుడే ఆ ప్రజాస్వామ్యం పనిచేస్తుంది. ఏ విషయాన్నైనా విభేదిస్తే దానిని కేవలం ఓట్ల ద్వారానే తేల్చుకోవాల్సి వుంటుంది. మెజారిటీ ఏ నిర్ణయం తీసుకున్నా మైనారిటీ అసహనానికి గురికాకుండా దానిని శిరసావహించాలి'.[39]

అంతర్జాతీయ అంకెలను గోవింద్ దాస్ తిరస్కరించారు. అలాగే పదిహేను సంవత్సరాల కాలవ్యవధిలో ఇంగ్లీషు స్థానంలో హిందీని పూర్తిస్థాయిలో ప్రవేశపెట్టడం సాధ్యం కాదన్న వాదనను కూడా తిరస్కరించారు. హిందీ పరిధిని అతివాదులు సంకుచితంగా మారుస్తున్నారనీ, వారు మతతత్వ, పునరుద్ధరణ పద్ధతిలో వ్యవహరిస్తున్నారనీ వచ్చిన విమర్శలకు ఆయన సమాధానం చెబుతూ 'మమ్మల్ని మతోన్మాదులుగా నిందించడం అన్యాయం' అన్నారు. 'ఉర్దూ చాలావరకు విదేశాల నుంచి స్ఫూర్తి పొందుతుంది, కోకిలను 'కోయల్' అని కాకుండా 'బుల్‌బుల్' అని సంబోధిస్తుంది' అని ఆరోపించారు. 'భారత దేశానికి వేలాది సంవత్సరాలుగా ఒకే సంస్కృతి వుంది. ఆ సంప్రదాయాన్ని కొనసాగించేందుకు మేము మొత్తం దేశానికి ఒకే భాష, ఒకే లిపి వుండాలని కోరుకుంటున్నాం. మన దేశంలో రెండు సంస్కృతులు వున్నాయని ఎవరైనా అనడానికి వీల్లేదని భావిస్తున్నాం' అన్నారు.[40]

ఆరోజు సాయంత్రం హిందీవాద నాయకులు సమావేశమై ఒక సవరణను రూపొందించారు. తమ సాధికార అభిప్రాయమని ప్రకటించిన ఆ సవరణపై టండన్, శుక్లా, బాలకృష్ణ శర్మ, గోవింద్ దాస్, గోవింద్ మాలవీయ, మరో ఆరుగురు సంతకాలు చేశారు. అది మరుసటి రోజు ఆదేశ పత్రంలో చోటుచేసుకుంది. ఆ సవరణలో దేవనాగరి లిపితో కూడిన హిందీ భాష, దేవనాగరి అంకెలు, అంతర్జాతీయ అంకెలు రెండింటితో కలిసి కేంద్ర అధికార భాషగా వుంటుందని పేర్కొన్నారు. అయితే ఇంగ్లీషు కొనసాగే పదిహేను సంవత్సరాల సంధికాలంలో 'ఆడిటింగ్, అకౌంటింగ్, బాంకింగ్ విభాగాలు మినహా ఇతర అన్ని విషయాల్లో ఇంగ్లీషుకు తోడుగా హిందీ భాషనీ, పై అంకెల్లో ఏదో

*38. సిఏడి IX, 32, 1317-19.*

*39. సిఏడి IX, 32, 1325.*

*40. సిఏడి IX, 32, 1328.*

Poor Students Book - Free Cost Education

ఒకరకం లేదా రెండురకాల అంకెలనూ కూడా వినియోగించేలా రాష్ట్రపతి ఆదేశించవచ్చని అన్నారు. ఇంగ్లీషు వినియోగ కాలాన్ని పొడిగించేందుకు పార్లమెంటుకు అధికారమిచ్చారు.[41] దాంతో ఆ సవరణ పూర్తయింది. రాష్ట్రాలలో, కోర్టులలో ఉపయోగించే భాష గురించి అది ప్రస్తావించలేదు. ప్రాంతీయ భాషల షెడ్యూల్ గురించి కూడా పేర్కొనలేదు. హిందీ భాష హిందుస్థానీ భాష పద్ధతినీ, ఇతర భారతీయ భాషల పద్ధతులనీ, రూపాలనీ అనుసరించాలని కూడా చెప్పలేదు.

ఆ మరుసటిరోజు చర్చలో ఎస్.పి.ముఖర్జీ, జవహర్‌లాల్ నెహ్రూ ఉపన్యాసాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఏకాభిప్రాయం ఆధారంగానే నిర్ణయం తీసుకోవాలని ముఖర్జీ పునరుద్ఘాటించారు.

'భారత రాజ్యాంగంలో ఒక అధికరణాన్ని చేర్చి బలవంతపు పద్ధతిద్వారా ఒక భాషను అందరిచేత ఆమోదించపజేయవచ్చని ఎవరైనా అనుకుంటున్నట్టయితే, అయ్యా, అది అసాధ్యం అని నేను చెబుతున్నాను (చప్పట్లు). భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ ప్రత్యేకత. దేనినైనా పరస్పర అవగాహనతో, ఆమోదంతో సాధించాల్సి వుంటుంది. అందుకు సరైన వాతావరణాన్ని మనం కల్పించాలి' అన్నారు.[42]

నెహ్రూ ఆలోచనాత్మకంగా మాట్లాడుతూ ఈ సమస్యలోని కీలకమైన అంశాలను తడిమారు. ప్రస్తుత పరిస్థితులలో మున్షీ, అయ్యంగార్‌ల ఫార్ములాయే అత్యుత్తమ పరిష్కారమార్గమనీ, అందుకే దానిని సమర్థిస్తున్నాననీ ఆయన స్పష్టం చేశారు. భారతదేశంలో ఇంగ్లీషు ఒక ముఖ్యమైన భాషగా కొనసాగవచ్చు. అయితే ఏ దేశమూ ఒక విదేశీ భాషమీద ఆధారపడి అభివృద్ధిని సాధించలేదు. భారతదేశ భాష 'సామాన్య ప్రజలు మాట్లాడే భాష అయివుండాలి తప్ప ఏదో కొద్దిమంది పండితులు మాట్లాడే భాష కాకూడదు' అన్నారు. గాంధీ హిందుస్థానీ భాష గురించి ప్రస్తావించింది 'ప్రజల భాషను, భారతదేశపు మిశ్రమ సంస్కృతిని సూచించడానికే; హిందుస్థానీ భాష ఇచ్చిన ప్రేరణవల్లనే తను మున్షీ, అయ్యంగార్ ఫార్ములాను సమర్థిస్తున్నానని, ఆ ప్రస్తావనలు గనక లేకపోతే 'నేను ఈ తీర్మానాన్ని ఇంత సులువుగా ఆమోదించేవాణ్ని కాదని' ఆయన అన్నారు.[43] హిందీవాదుల మాటల్లో ప్రతిధ్వనించిన 'ఆధిపత్య ధోరణి'ని నెహ్రూ ఖండించారు. ఒక భాషను జనం మీద రుద్దే అధికారం వాళ్లకు లేదు అన్నారు. సంకుచితత్వాన్ని, హిందీని సంస్కృతమయం చేసే పనినీ, ఇంగ్లీషు భాషనుంచీ దాని వారసత్వంనుంచీ భారతదేశాన్ని విడదీసే ప్రయత్నాలను ఆయన తీవ్రంగా విమర్శించారు.

'మనం ఒక నూతన యుగం ముఖద్వారంలో నిలుచుని వున్నాం (నెహ్రూ అన్నారు)... మనకు ఎలాంటి భారతదేశం కావాలి? తన వ్రేళ్లు గతంలో వ్యాపించి

---

*41. సవరణల ఎనిమిదో జాబితాలో సవరణ 333, ఆర్డర్స్ ఆఫ్ ది డే, 13 సెప్టెంబర్ 1949; ఐఎన్ఎ.*

*42. సిఎడి, IX, 33, 1389.*

*43. సిఎడి, IX, 33, 1410-11.*

Poor Students Book - Free Cost Education

వుండి– ఇన్నాళ్లుగా మనల్ని ఏవిధంగా ప్రభావితం చేస్తూ వచ్చిందో అలా ప్రభావితం చేసే ఆధునిక విజ్ఞానంపై, తత్సంబంధ అంశాలపై ఆధారపడిన ఆధునిక భారతదేశం కావాలా? లేక మనం ఏదో ప్రాచీన కాలంలో, వర్తమానంతో సంబంధం లేని మరో కాలంలో నివసించాలని అనుకుంటున్నామా? ఆ రెండింటిలో మీరు ఏదో ఒకటి ఎంచుకోవాలి. ఇది విధానానికి సంబంధించిన అంశం. మీరు ముందుకు వెళ్లాలనుకుంటున్నారా, వెనక్కా ఏదో ఒకటి తేల్చుకోవాలి' అన్నారు.[44]

మూడో రోజు చర్చలో డా. రఘువీరా ఉర్దూ మీద విరుచుకుపడ్డారు. జైపాల్ సింగ్ 'చాలామంది సభ్యుల్ని ఆవహించివున్న అతినైతిక అంధ విశ్వాసాన్ని అవహేళన చేశారు.[45] టండన్, మౌలానా ఆజాద్, శంకర్‌రావ్ దేవ్‌లు సుదీర్ఘ ఉపన్యాసాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దేవ్ మున్షీ అయ్యంగార్‌ల ఫార్ములానూ, అంతర్జాతీయ అంకెలనూ, విశాల దృక్పథంతో కూడిన హిందీనీ సమర్థించారు. కానీ ఫార్ములాలోని లక్ష్యాలు వైరుధ్యాలతో వున్నాయనీ, 'ఇవన్నీ ఎలా కలిసి ముందుకు సాగగలవో నాకు అర్థంకావడం లేదనీ' అన్నారు. 'మొత్తం దేశానికి ఒకే భాష వుండి అదే సమయంలో ప్రాంతీయ భాషలను అభివృద్ధి చేయడం అనేది కుదరదు' అన్నారు. భారతదేశం తన సాంస్కృతిక వైవిధ్యాన్ని నిలబెట్టుకుంటుందన్న ఆశాభావాన్ని దేవ్ వ్యక్తం చేశారు. తను భారతీయుడిననీ, కానీ తన భాష మరాఠీ అనీ ఆయన పేర్కొన్నారు. హిందీని అధికార భాషగా చేయడం అంటే ఒకే భాషని మొత్తం దేశానికి వర్తింపజేయడమే అయితే తను దానికి వ్యతిరేకం' అన్నారు.[46]

మున్షీ అయ్యంగార్ ఫార్ములాలోని దాదాపు ప్రతి అంశాన్నీ టండన్ వ్యతిరేకించడంలో ఆశ్చర్యమేమీ లేదు. తక్షణమే ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలన్నది ఆయన కోరిక. 'ఐదు సంవత్సరాల వరకూ ఇంగ్లీషుతో పాటు అదనంగా తప్ప హిందీని వినియోగించే అవకాశంలేని– పైగా భాషా సంఘం సిఫారసు చేసేంతవరకూ ఆగడం, ఆ సిఫారసును రాష్ట్రపతి ఆమోదించాల్సి వుండటం వంటి కఠిన నిబంధనను ఆయన వ్యతిరేకించారు. ప్రావిన్సులలో ఇంగ్లీషు అమలును కొనసాగించడం 'ప్రత్యక్ష తిరోగమన చర్య' అని విమర్శించారు. దేవనాగరి అంకెలు 'భారతదేశ 'ప్రాచీన వారసత్వం'గా ఆయన అభివర్ణించారు. పదజాలానికి సంబంధించిన అన్ని అవరోధాలను సంస్కృత భాష మద్దతుతో హిందీ సులువుగా అధిగమించ గలుగుతుంది' అన్నారు.[47]

టండన్ మాటలకు మౌలానా ఆజాద్ సమాధానం చెప్పారు. ఆయన ఉపన్యాసంలోని హేతుబద్ధత, విశాల దృక్పథం చెప్పుకోదగ్గవి. ఇంగ్లీషును తొలగించేపని ఒక క్రమమైన పద్ధతి ప్రకారం చేయాల్సి వుంటుందని తను ఎందుకు అనుకుంటున్నారో ఆయన వివరించారు. 'ఉత్తర దక్షిణ భారత దేశాల కలయిక కేవలం ఇంగ్లీషు మాధ్యమం ద్వారానే

*44. సిఎడి, IX, 33, 1416.*
*45. సిఎడి, IX, 34, 1410.*
*46. సిఎడి, IX, 34, 1430–1.*
*47. సిఎడి, IX, 34, 1443–9.*

Poor Students Book - Free Cost Education

సంభవమయింది. ఇవాళ మనం ఇంగ్లీషుకు గనక స్వస్తిచెబితే ఈ భాషాపరమైన బంధం తెగిపోతుంది' అన్నారు. 'ప్రస్తుత సంకుచిత వాతావరణం సమసిపోతుంది, అన్ని రకాల భావోద్వేగాలనుండి ప్రజలు తమను తాము విముక్తుల్ని చేసుకునే... భాషా సమస్యను వాస్తవిక దృక్పథంతో చూసే వాతావరణం ఏర్పడుతుంది' అని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఉపన్యాసాన్ని ముగించారు.[48]

అది సెప్టెంబర్ 14. సమావేశం భోజన విరామం కోసం మధ్యాహ్నం ఒంటి గంటకు వాయిదా పడింది. ఆ మధ్యాహ్నం నిర్ణయం వెలువడాల్సివుంది. కానీ చర్చ తీరు చూస్తే అందుకు అనుగుణంగా ఏమీ లేదు. సభ్యులు చాలావరకు 'డివిజన్'కు విముఖంగా వున్నారు. ప్రతిష్టంభనను తొలగించే ఉద్దేశంతో శాసన సభా పక్షం మధ్యాహ్న మూడు గంటలకు సమావేశమయింది. పట్టాభి సీతారామయ్య ఆ సమావేశానికి అధ్యక్షత వహించారు. చర్చ 'ఏ ఫలితాన్నీ ఇవ్వకుండానే' రెండు గంటలపాటు వాడిగా జరిగింది. అయితే షెడ్యూల్ ప్రకారం రాజ్యాంగ నిర్ణయ సభ తిరిగి ఐదుగంటలకు సమావేశం కావాల్సి వుండటంతో సభ్యులంతా ఒక ఒప్పందానికి వచ్చారు. రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశ మందిరంలోకి వాళ్లంతా గుంపుగా వెళ్లి తాము చర్చించి నిర్ణయం తీసుకునేందుకు మరో గంట సమయం ఇవ్వలసిందిగా అధ్యక్షుడిని కోరారు. ఆరు అయ్యేటప్పటికల్లా వారి పని పూర్తయింది. సమస్య పరిష్కరించబడిందన్న సంతోషంతో సభ్యులంతా తృప్తిగా నిట్టూర్చారు.[49]

వాళ్లు రూపొందించిన రాజీసూత్రంలో మున్షీ-అయ్యంగార్ ఫార్ములాకు ఐదు సవరణలు వున్నాయి. వాటిలో ప్రతి ఒక్కటీ అతివాద వర్గానికి ఒక రాయితీ లాంటివే. వాటి ప్రకారం పదిహేను సంవత్సరాల తరువాత దేవనాగరి అంకెల వాడకం మీద, ఇంగ్లీషు వినియోగాన్ని కొనసాగించడం మీద పార్లమెంటు చట్టాలు చేయవచ్చు. రాష్ట్రపతి అనుమతితో హైకోర్టు కార్యవ్యవవహారాలను హిందీలో నిర్వహించవచ్చు; బిల్లులూ, చట్టాలూ, ఆర్డినెన్సులూ మొదలైనవి ఒకవేళ వాటి అధికారిక ఇంగ్లీషు అనువాదాలు వెలువడి వుంటే వాటిని ఆయా రాష్ట్రాల అధికారిక భాషల్లో జారీ చేయవచ్చు, అదేవిధంగా రాజ్యాంగంలోని భాషల షెడ్యూల్‌లో సంస్కృతాన్ని కూడా చేర్చాలి.[50]

---

*48. సిఎడి, IX, 34, 1453, 1459.*

*49. ఈ సమావేశ వివరాలను ది హిందూ 15 సెప్టెంబర్ 1949 లోంచి స్వీకరించబడింది. చాలావరకు ఇంటర్వ్యూల ద్వారా ధృవీకరించుకోవడం జరిగింది.*

*50. అంతిమంగా ప్రతిపాదించబడ్డ సవరణల వివరాలకోసం, సవరించిన ఫార్ములా కోసం చూ. సిఎడి IX, 34, 1486-9. ఆ తరువాత ముసాయిదా కమిటీ తనంతట తను చొరవతీసుకుని ఫార్ములా లోని చివరి అధికరణాన్ని సవరించింది. దాని ప్రకారం హిందీకి మూలవనరులు అంతకు ముందు పేర్కొన్న పదజాలం మామూలుగా 'భారత దేశంలోని ఇతర భాషలు' అని కాకుండా స్పష్టంగా 'ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న ఇతర భారతీయ భాషలు' అని మార్చబడింది; చూ. రాజ్యాంగం, అధికరణం 351.*

Poor Students Book - Free Cost Education

కాగితం మీద కుదిరిన ఈ రాజీతో సభ్యులంతా అంతకు ముందు సమర్పించిన దాదాపు 400 భాషా సవరణలను ఉపసంహరించుకునేందుకు, ఈ మార్పులతో కూడిన తుది ఫార్మ్యూలాకు మద్దతు పలికేందుకు పార్టీ సమావేశం అంగీకరించింది. ఆ మేరకు ఒక విప్‌ను జారీ చేశారు. రాజ్యాంగ నిర్ణయ సభా మందిరంలోకి వెళ్లిన తరువాత ఆమోదిత మార్పులను మున్షీ చదివి వినిపించారు. ఐదుగురు సభ్యులు తప్ప మిగతా వాళ్లంతా తమ తమ సవరణలను ఉపసంహరించుకున్నారు. ఆ ఐదుగురు సభ్యుల్లో ముగ్గురు– బ్రజేశ్వర్ ప్రసాద్, ఎస్.ఎల్.సక్సేనా, టండన్‌లు కాంగ్రెస్ పార్టీ సభ్యులు కాగా, ఇద్దరు– నజీరుద్దీన్ అహ్మద్, జడ్.హెచ్.లారీ ముస్లిం లీగ్ సభ్యులు.[51] వాళ్ల సవరణలను సభ తిరుగులేని మెజారిటీతో తిరస్కరించింది. ఆతరువాత మార్పులు చేర్పులు చేసిన కొత్త మున్షీ–అయ్యంగార్ ఫార్మ్యూలాను 'అందరి కరతాళ ధ్వనుల' మధ్య ఆమోదించారు.

## ఉపసంహారం

'మనం సాధ్యమైనంత మంచి పనిని చేశాం' అని భాషా నిబంధనలను ఆమోదించిన వెంటనే రాజేంద్ర ప్రసాద్ రాజ్యాంగ నిర్ణయ సభలో సభ్యులను ఉద్దేశించి అన్నారు. 'నాకు చాలా సంతోషంగా వుంది, భవిష్యత్ తరాలు దీనిని హర్షిస్తాయని నేను భావిస్తున్నాను; దేశం నలుమూలలా వున్న మనలను కలిపి వుంచే బంధాన్ని ఉమ్మడి భాష ఏర్పరుస్తుంది' అని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.[52]

అతివాదులు ఎంత తీవ్రంగా ప్రయత్నించినా భారత దేశం, చివరికి ఉత్తర భారతదేశం కూడా హిందీని అమలుపరిచేందుకు అంత తొందరపడలేదు. హిందూ దినపత్రికలో వచ్చిన ఒక సంపాదకీయం రాజేంద్ర ప్రసాద్ కంటే ఎక్కువ భవిష్యద్దర్శనం చేసింది. ఇంగ్లీషును తొలగించేందుకు పదిహేను సంవత్సరాల కాల వ్యవధి అనేది గరిష్టమైనదిగా కాకుండా కనీస కాల వ్యవధిగా పరిగణించబడుతుంది అని ఆ సంపాదకీయంలో పేర్కొన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత ఈ పదిహేనేళ్లలో కేంద్ర ప్రభుత్వం హిందీని కేవలం చిన్న చిన్న విషయాల్లోనే వినియోగించగలిగింది. కేవలం హిందీ మాట్లాడే రాష్ట్రాలు మాత్రమే హిందీని ఉపయోగిస్తున్నాయి, అదైనా అంత విశాల ప్రాతిపదికన కాదు. ఇతర రాష్ట్రాలలో ప్రాంతీయ భాషలు మామూలుగా చెప్పాలంటే

---

*51. టండన్ బహుశా 14 సెప్టెంబర్ సమావేశంలో తీసుకున్న 'నిర్ణయానికి నిరసనగా' శాసన సభాపక్షం నుంచి రాజినామా చేశారు. తద్వారా ఇకనుంచి తనకు సభా వేదికపై తన సవరణల గురించి గట్టిగా పట్టుబట్టే స్వేచ్ఛ లభిస్తుందని భావించారు. అయితే, రెండు రోజుల అనంతరం కాంగ్రెస్ పార్టీ విజ్ఞప్తిమేరకు ఆయన తన రాజినామాను ఉపసంహరించుకున్నారు. (ది హిందూ, 16, 17 సెప్టెంబర్ 1949). భాషా నిబంధనల్లో హిందుస్థానీ, ఉర్దూ లిపి గురించి పేర్కొననందుకు నిరసనగా జడ్.హెచ్.లారీ రాజినామా చేశారు; ది హిందూ, 17 సెప్టెంబర్ 1949.*

*52. సిఎడి IX, 34, 1490–1.*

Poor Students Book - Free Cost Education

కింది కోర్టుల్లో, శాసనసభా కార్యవ్యవహారాల్లో ఇంగ్లీషు స్థానాన్ని భర్తీ చేశాయి. అయితే ఇతరత్రా రాష్ట్ర ప్రధాన భాషగా, కేంద్ర వ్యవహారాల్లో ఉపయోగించే భాషగా ఇంగ్లీషే కొనసాగింది.[53]

ఇందుకు ప్రధాన కారణం భారత దేశానికి భాషా పరమైన జాతీయ భావన చాలా తక్కువగా వుండటమే. మామూలుగా చెప్పాలంటే ఇంగ్లీషు మాట్లాడటం భారతీయతకు వ్యతిరేకమేమీ కాదు. కాంగ్రెస్ పార్టీ (స్వయంగా గాంధీయే కాకుండా) హిందుస్థానీ మాట్లాడటం గురించి ఉద్బోధించింది. అయినప్పటికీ స్థానిక స్థాయిలో తప్ప అన్ని చోట్లా ఇంగ్లీషునే కొనసాగించింది. రాజ్యాంగ నిర్ణయ సభలో జాతీయ భాష ఆవశ్యకత గురించి, యావద్భారత దేశాన్ని కలిపి వుంచగల జాతీయ సమైక్యత గురించి సభ్యులు ఉపన్యాసాలు ఇచ్చారు. అయినా మున్షీ-అయ్యంగార్ ఫార్ములాకు అనుకూలంగా సగం కంటే ఎక్కువ మంది సభ్యులు ఓటు వేశారు. ఎందుకంటే ఒక భారతీయ భాషను జాతీయ భాషగా ఎంచుకోవడం అనేది తప్పనిసరి చర్య కాకపోవడమే. భాషాపరమైన జాతీయ వాదాన్ని ఇంకా సూటిగా చెప్పాలంటే భాషాపరమైన దురభిమానాన్ని హిందీ అతివాదులే సృష్టించారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన నాటి నుంచీ కేంద్ర అధికార భాష ఇంగ్లీషు స్థానాన్ని ఆక్రమించలేకపోయింది. 1965 తరువాత కూడా ఇంగ్లీషు వాడకానికి 1963 అధికార భాషా చట్టం వీలుకల్పించింది.[54]

భారత దేశం అప్పుడూ ఇప్పుడూ ఎదుర్కొంటున్న సమస్య- ఉప జాతీయ భావోద్వేగానికి, ఒక ఉప జాతీయ పోటీకి సంబంధించిన సమస్య. అది తరచూ భాషల మధ్య వైరంగా పరిణమిస్తోంది.[55] రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ విరోధాలు వాటి ప్రస్తుత నిష్పత్తుల్లో లేదా వాటి విభిన్న ముసుగుల రూపంలో లేవు. అవి మరో భాషాపరమైన ఉప జాతీయ వర్గంపై అంటే హిందీ మాట్లాడేవాళ్ల భాషా దురభిమానంపై ప్రతిఘటన రూపంలో వ్యక్తమయ్యాయి. దురదృష్టవశాత్తూ కొంతమంది అతివాదులు హిందీ మాట్లాడేవారికి ప్రతినిధులుగా పేరుపొందారు. ఇలాంటి పరిస్థితిని ఎదుర్కొనేందుకే రాజ్యాంగంలోని భాషాపరమైన నిబంధనలు విలక్షణమైన భారతీయ పద్ధతిలో రూపొందాయి. భారతదేశానికి తనదైన ఒక సొంత జాతీయ భాష వుండాలని రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించారు. హిందీ (లేదా హిందుస్థానీ) అందుకు చాలావరకు తగినది కాబట్టి దానిని ఎంపికచేశారు. అయినప్పటికీ ఆచరణలో మాత్రం హిందీ జాతీయ భాషకావడం అసంభవమే. ఎందుకంటే

---

*53. భాషా నిబంధనలు ప్రవేశపెట్టబడ్డ తరువాత మొదటి ఐదు సంవత్సరాలలో భాషా పరిస్థితి గురించిన వివరణ కోసం చూ. భారత ప్రభుత్వ 'రిపోర్ట్ ఆఫ్ ది అఫిషియల్ లాంగ్వేజ్ కమిషన్, 1956', ప్రత్యేకించి పేజీలు 442 నుంచి 462 వరకు.*

*54. ది అఫిషియల్ లాంగ్వేజ్ యాక్ట్, 1963, భారత ప్రభుత్వం, 1963 నాటి యాక్ట్ నెం.19.*

*55. అభివృద్ధి ప్రణాళికలు మొదలైన వాటికోసం నిధుల కేటాయింపు విషయంలో వివిధ రకాల అంతర్రాష్ట్ర పోటీలతో వ్యవహరించిన తీరు వివరాల కోసం- అలాగే భాషాపరమైన వైరుధ్యాలలో అది వ్యక్తమైన తీరు కోసం చూడండి హారిసన్, డేంజరస్ డికేడ్స్.*

Poor Students Book - Free Cost Education

దేశమంతటా ఉపయోగించబడుతున్న భాష ఇంగ్లీషు మాత్రమే. అంతేకాకుండా అన్ని ఇతర ఉప జాతులు హిందీని ప్రవేశపెట్టడం పట్ల భయపడుతున్నాయి. అవి తమ సొంత భాషనే గౌరవప్రదమైన భాషగా భావిస్తున్నాయి. అందుకే జాతీయ ఆదర్శం ఏమిటనేది రాజ్యాంగం స్పష్టంగా నిర్వచించింది. ఆ ఆదర్శాన్ని సాధించే వరకూ దేశం ఏవిధంగా పనిచేయాలి, ఏ భాషను మాట్లాడాలి అనేవిషయంలో వాస్తవికంగా ఆలోచించి రాజీ కుదిర్చింది. దీనికి తోడు సభ్యుల మధ్య వున్న తీవ్రమైన వైరుధ్యాలు రాజ్యాంగ నిర్ణయ సభ ఒక నిర్ణయం తీసుకునేందుకు వీలులేకుండా చేశాయి. అయినా రాజ్యాంగ నిర్ణయ సభ నిర్ణయాలు అసంతృప్తికమైన రాజీసూత్రాలు కావు. వాటిలో ఎన్నో సానుకూల అంశాలు కూడా వున్నాయి. జాతీయ స్ఫూర్తి పెంపొందినప్పుడు వివిధ భారతీయ భాషలనూ, ఇంగ్లీషునూ ఉపయోగించడం జాతీయ సమైక్యతకు భంగమేమీ కలిగించదని మెజారిటీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించినట్టు స్పష్టమవుతుంది.

Poor Students Book - Free Cost Education

# 13. ముగింపు

## విజయవంతమైన రాజ్యాంగంపై అభిప్రాయాలు

*స్వాతంత్ర్యం రావడంవల్ల ఇకనుంచీ ఏదైనా తప్పు జరిగితే బ్రిటిష్‌ను నిందించే అవకాశం మనకు వుండదు. ఏ పొరపాటు జరిగినా ఇక మనల్ని మనల్ని మనమే నిందించుకోవాలి.*

*– డా. బి. ఆర్. అంబేడ్కర్*

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు 1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించడంతో భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా ఆవిర్భవించింది. సంకల్పబలంతో వాళ్లు చేసిన ఈ కృషి – బహుశా ఫిలడెల్ఫియాలో 1787లో తొలిసారిగా ప్రజాస్వామ్య ప్రక్రియ రూపుదిద్దుకున్న తరువాత జరిగిన అత్యంత గొప్ప రాజకీయ సాహసోపేత కృషిగా చెప్పవచ్చు. సువిశాలమైన భూభాగాన్నీ, ప్రపంచంలోనే రెండవ అత్యధిక జనాభానీ, సామాజిక ఆర్థిక రంగాలలో వెనుకబాటుతనాన్నీ, సాంస్కృతిక భిన్నత్వాన్నీ కలిగివున్న దేశం గత 150 సంవత్సరాల కాలంలో ప్రప్రథమంగా తన భవిష్యత్తును తనే నిర్ణయించుకునేందుకు సిద్ధమయింది. ప్రజాస్వామిక రాజ్యాంగం ద్వారా పరిపాలనాపరమైన, రాజకీయపరమైన ఐక్యతనూ, ఆర్థిక సామాజిక విప్లవాన్నీ సాధించేందుకు నడుంబిగించింది. భారతీయ ఆలోచనా విధానానికీ, ఇటీవలి చరిత్రకూ అనుగుణమైనవే అయినప్పటికీ దాదాపు పూర్తిగా విదేశీ నిబంధనలతో, సూత్రాలతో కూడిన రాజ్యాంగం ద్వారా ఈ కార్యక్రమానికి నాందిపలికింది. ఇందులోని సూత్రాలు చాలావరకు అంతకుముందరి వలసవాద ప్రభుత్వ అధికారం నుండి సంక్రమించాయి.

చైనా, రష్యా నమూనాలను రాజ్యాంగ నిర్ణయ సభ తిరస్కరించింది. అవి రాజ్యాంగపరంగా పైకి మృదువుగా కనిపించినా, లోపల కఠినంగా వుంటాయి. జాతీయ ఐక్యతకూ, సామాజిక పునరుజ్జీవనానికీ అవి నిరంకుశరీతిలో ప్రయత్నిస్తాయి. స్వాతంత్ర్యం వచ్చాక గత పదిహేను సంవత్సరాలుగా (ఈ పుస్తక రచనా కాలం నాటికి– అను) భారతీయులు ఏ మాత్రం చెక్కు చెదరకుండా తాము ఎంచుకున్న మార్గంలోనే పయనిస్తూ వస్తున్నారు. భారతదేశంతో పోలిస్తే లెక్కలోకి రాని చిన్న సమస్యలు ఎదుర్కొంటున్న అనేక చిన్న దేశాలు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థను అనుసరించే సాహసాన్ని చేయలేకపోయాయి. తమ ప్రజలకు ప్రభుత్వ వ్యవస్థలో ప్రత్యక్ష పాత్ర కల్పించకుండా ఏదో 'నామమాత్రపు ప్రజాస్వామ్యానికో' లేక ఇతర వ్యవస్థలకో అవి అంకితమయ్యాయి.

భారత రాజ్యాంగం ఆవిష్కరించబడ్డ నాటి నుండి ఇన్ని సంవత్సరాలుగా సమర్థవంతంగా పనిచేస్తూ వస్తోంది. రాజ్యాంగ నిర్ణయ సభ రాజ్యాంగంమీదా, దేశం మీదా పెట్టుకున్న నమ్మకాలేవీ ఇప్పటివరకూ చెక్కుచెదరలేదు. ప్రజాస్వామ్య ప్రక్రియ

Poor Students Book - Free Cost Education

భద్రతకు ఎలాంటి హామీ లేకపోయినా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే చర్యలేవీ విజయం సాధించలేకపోయాయి. సామాజిక విప్లవం చాలా నెమ్మదిగా సాగుతున్నా పెర్సివల్ స్పియర్ పేర్కొన్నట్టు 'మొత్తం మీద భారత రాజ్యాంగం విజయ దుందుభి మోగించిందనే' చెప్పాలి.[1]

రాజ్యాంగం సామర్థ్యాన్ని పరిశీలించేటప్పుడు అది ఏ పద్ధతిలో వినియోగించ బడుతుందో ఆ పద్ధతిలోనే అది ఉనికిలో వుంటుందని అర్థం చేసుకోవాలి. ఏ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అది రూపొందించబడిందో ఆ పరిస్థితులను ఎదుర్కోగలుగుతోందా లేదా అనేదానినిబట్టి ఆ రాజ్యాంగాన్ని అంచనావేయవచ్చు. క్లిష్ట పరిస్థితులు తలెత్తవచ్చని రాజ్యాంగం ఏమేరకు ముందుగా ఊహించగలిగింది, ఆ రాజ్యంగం ద్వారా పాలించబడాలని ఆశించినవారి నుంచి దానికి ఏమేరకు విశ్వసనీయత లభించింది అనికూడా చూడాలి. ప్రజల అభిరుచులకు రాజ్యాంగం ఎంత సన్నిహితంగా వుంటే అది వారి విశ్వసనీయతను అంతగా పొందగలుగుతుంది. ఈ ప్రమాణాలను భారత రాజ్యాంగానికి వర్తింపజేసి చూస్తే దాని సామర్థ్యాన్ని రుజువుచేసే ముఖ్య ఉదాహరణ ఒకటి మనకు కనిపిస్తుంది. అది– ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వానంతరం ఆ స్థానంలో అవలీలగా తదుపరి ప్రభుత్వం ఏర్పాటు కావడం. అత్యంత ప్రజాకర్షణ కలిగిన, ఎంతో శక్తిసంపన్నుడైన నాయకుడి స్థానాన్ని ఒక సామాన్య వ్యక్తి భర్తీ చేయడం ఏ రాజకీయ వ్యవస్థలోనైనా సాధారణ విషయం కాదు. ఇంకా బాల్యావస్థ దాటని ప్రజాస్వామ్యంలో అది మరీ కష్టం. కానీ, 1964 మే 27న పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చనిపోయిన కొద్ది గంటల వ్యవధిలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. ఆ తర్వాత రెండు వారాలలోనే కాంగ్రెస్ పార్లమెంటరీ పక్షం కాంగ్రెస్ అధిష్టానం సహకారంతో ఒక కొత్త నాయకుడిని ఎన్నుకోవడం, ఆ వెంటనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా ఆ నాయకుడిని రాష్ట్రపతి ఆహ్వానించడం నిరాటంకంగా జరిగాయి.

భారతదేశ ప్రజాస్వామ్య ప్రభుత్వం సమర్థవంతంగా ఎదుర్కొన్న బాల్యారిష్టాలు భారత రాజ్యాంగ శక్తిని చాటుతున్నాయి. రాష్ట్రాలలో కొన్ని ప్రభుత్వాలు విఫలమైనప్పుడు అక్కడ అత్యవసర నిబంధనల ప్రకారం 'రాష్ట్రపతి పాలన' విధించబడింది. తిరిగి తాజా ఎన్నికలు జరిగేంతవరకూ లేదా ఇతరత్రా ఆ ప్రభుత్వం పునరుద్ధరించ బడేంతవరకూ ఆ రాష్ట్ర పరిపాలనను కేంద్రమే నిర్వహించింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడగానే కేంద్రం తప్పుకుంది. ఈవిధంగా భారత రాజ్యాంగం ముందే ఊహించి, ఆ పరిస్థితులకు విజయవంతమైన పరిష్కార మార్గాన్ని చూపించింది. ఉత్తర ప్రదేశ్‌లో 1964లో రాష్ట్ర హైకోర్టుకూ రాష్ట్ర శాసన సభకూ మధ్య ఒక వివాదం ఏర్పడింది. అక్కడ శాసన ధిక్కారానికి పాల్పడి జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక వ్యక్తిని హెబియస్ కార్పస్ పిటిషన్‌కు ప్రతిస్పందనగా విడుదల చేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. శాసన వ్యవస్థకూ, న్యాయ వ్యవస్థకూ మధ్య తలెత్తిన ఈ అధికారాల వివాదం ఎంతో ఉద్రిక్తతనీ, ఆసక్తినీ కలిగించింది. చివరికి

*1. ఆంగ్ల చరిత్రకారుడు పెర్సివల్ స్పియర్ రాసిన 'ఇండియా' లో పే. 427*

Poor Students Book - Free Cost Education

న్యాయ సలహా కోసం రాష్ట్రపతి ఈ అంశాన్ని సుప్రీంకోర్టుకు పంపించారు. అప్పుడు సుప్రీంకోర్టు హైకోర్టు తీసుకున్న చర్య సబబే అని నిర్ధారించింది. ఆవిధంగా రాజ్యాంగమే ఈ సమస్యకు పరిష్కారం చూపింది.

భారత ఐక్యతకు రాజ్యాంగం ఒక హక్కుల పత్రంగా గుర్తింపు పొందింది. సమాఖ్య వ్యవస్థ పనితీరుకు సంబంధించిన సంప్రదింపులన్నీ రాజ్యాంగం పరిధిలోనే జరుగుతున్నాయి. భాషా ప్రాతిపదికన రాష్ట్రాల సరిహద్దులను మార్చడం, రాజ్యాంగం నిర్వచించిన భారత జాతీయవాదం మేరకే జరిగాయి. అధికార భాషా సమస్యను దేశ ఐక్యతను కాపాడేందుకు రూపొందించిన రాజీ సూత్రం ప్రకారమే చర్చించారు. రాజ్యాంగం ఆమోదించబడిన జాతీయ 'ప్రవర్తనా' పద్ధతులను నెలకొల్పింది.

భారత రాజ్యాంగం సాధించిన అతి గొప్ప విజయం ప్రభుత్వంలో కాకుండా దిగువ స్థాయిలో వుంది. సామాజిక, రాజకీయ అభివృద్ధికి, హేతుబద్ధ, సంస్థాపర ప్రాతిపదికన రాజకీయ ప్రవర్తనకు భారత రాజ్యాంగం ఒక నిర్మాణ చట్రాన్ని సమకూర్చింది. జాతీయ లక్ష్యాలను నెలకొల్పడంతోపాటు అంతకంటే ముఖ్యమైన అధ్యాత్మిక ప్రపంచ లక్ష్యాల సాధనకు అప్పటివరకూ అహేతుక పద్ధతులను అనుసరిస్తూ వచ్చిన ప్రజలకు ఒక హేతుబద్ధమైన, సంస్థాగతమైన పద్ధతిని అందించింది. గతంలో రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులూ, ఆదేశిక సూత్రాలూ, జాతీయ ప్రణాళికా వ్యవస్థ మాత్రమే కాక ప్రత్యక్ష ఎన్నికల వ్యవస్థ కూడా వుంది. దీనిని ప్రభుత్వం మీద ఒత్తిడి వుండేట్టు చేసే సాధనంగా భావిస్తారు. ఇంతవరకూ, మూడుకు పైగా అతిపెద్ద సాధారణ ఎన్నికలు, కొన్ని ముఖ్యమైన ఉప ఎన్నికలు భారత సంప్రదాయిక, దొంతరలతో కూడిన సమాజానికి నూతనోత్తేజాన్ని ఇచ్చాయి. మనిషి తన భవితవ్యాన్ని తనే తీర్చిదిద్దుకోగలడనే విశ్వాసం మీద ఆధారపడి ప్రజాస్వామిక రాజకీయ ప్రవర్తన అనే మరో ప్రమాణాన్ని రాజ్యాంగం నెలకొల్పింది. భారతదేశంలో అలసత్వం ఇక వుండదని గానీ లేదా భారత రాజకీయ, సామాజిక జీవనం పూర్తిగా ప్రజాస్వామికంగా వుంటుందని గానీ లేదా రాజ్యాంగపర ప్రజాస్వామ్యానికి భారతదేశంలో శత్రువులు లేరని గానీ చెప్పడం లేదు. కానీ, రాజకీయ, సామాజిక పెత్తందారీతనానికి వ్యతిరేకంగా ఒక బలమైన, సానుకూల శక్తిని నెలకొల్పిందనేది మాత్రం వాస్తవం. రాజ్యాంగం విజయవంతమయింది. అది నెలకొల్పిన ఆదర్శాలూ, వాటి సాధనకు సూచించిన మార్గాలూ రెండూ కూడా విస్తృత జనాదరణ పొందాయి. ఇప్పటికే అవి భారత సమాజంలో ప్రయోజనాత్మకమైన మార్పులను తీసుకొచ్చాయి.

ఒక రాజ్యాంగం సాధించిన విజయాన్ని నమోదు చేయడం అంత సులభం కాదు, అది దాని వైఫల్యాలంత ఆకర్షణీయంగా వుండదని చెప్పకతప్పదు. కాబట్టి భారతదేశంలో రాజ్యాంగపరమైన ఆరోపణలు లేవంటే ఒకవిధంగా రాజ్యాంగం సమర్థవంతంగా పనిచేస్తుందనే అర్థం. ఒక కుటుంబం తమ ఇంటి పునాదులు బలంగా వున్నాయని

Poor Students Book - Free Cost Education

భావించినట్టే భారతదేశంలో ప్రజాస్వామ్యానికి రాజ్యాంగం అలాంటి పునాది ఏర్పరచిందని అందరూ అంగీకరిస్తున్నారు.

రాజ్యాంగం విజయవంతం కావడం వెనక వివిధ కారణాలున్నాయి. కొందరు పరిశీలకులు ఐరోపా, అమెరికా రాజ్యాంగాల నుంచి, ప్రత్యేకించి బ్రిటిష్ రాజ్యాంగం నుంచి అనేక అంశాలను తీసుకోవడమే భారత రాజ్యాంగ విజయానికి ఒక కారణమని చెబుతారు. (తరతరాల సొంత సంప్రదాయాలున్న దేశానికి విదేశీ పూర్వోదాహరణల మీద ఇంతగా ఆధారపడిన రాజ్యాంగం సరిపడుతుందా అన్న సందేహాలు కూడా వున్నాయి). భారత రాజ్యాంగ విజయంలో స్వాతంత్ర్య పూర్వ పార్లమెంటరీ వ్యవస్థకు కూడా భాగస్వామ్యం వుందంటారు. అదేవిధంగా రాజ్యాంగం రూపొందిస్తున్న సమయంలోనూ, ఆ తరువాత అమలు పరుస్తున్న తొలి సంవత్సరాలలోనూ అసాధారణ శక్తి సామర్థ్యాలున్న నాయకులు, తిరుగులేని పార్టీ వ్యవస్థ వంటి అంశాలకు కూడా ఇందులో భాగస్వామ్యం వుంది.

వాటి ప్రాధాన్యతను తప్పనిసరిగా ఒప్పుకోవలసిందే. అయినప్పటికీ రాజ్యాంగ విజయం దానిని భారతీయులు రూపొందించడంపై, అద్భుతమైన రూపొందించే ప్రక్రియపై ఎక్కువ ఆధారపడివుందని చెప్పాలి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు దేశ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రాజ్యాంగాన్ని రూపొందించారు. వాళ్లు విదేశీ రాజ్యాంగాల నుంచి ఎంతో తెలివిగా నిబంధనలను ఎంపిక చేసి వాటిని తగువిధంగా మార్పు చేశారు. ఇందుకు సభలోని ఎంతోమంది నిపుణులు సహాయపడ్డారు. కేంద్ర మంత్రులూ, ప్రావిన్సుల మంత్రులూ సలహాలు సూచనలు అందించారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు నిబంధనలను రూపొందించేటప్పుడు ఏకాభిప్రాయం, సర్దుబాటు అనే రెండు భారతీయ పద్ధతులను సమర్థవంతంగా అనుసరించారు. రాజ్యాంగంలో ఆయా సూత్రాలను పొందుపరిచేటప్పుడు సర్దుబాటు పద్ధతిని వర్తింపజేశారు. ఇక నిర్ణయాలు తీసుకునే ప్రక్రియకు ఏకాభిప్రాయమే (కన్‌సెన్సస్) లక్ష్యంగా పెట్టుకున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ సామర్థ్యానికి అదే ఏకైక, అతిముఖ్యమైన వనరు.

## భారతదేశపు మౌలిక రచన

### 1. ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవడం

ఏకాభిప్రాయం గురించి ఇంతకు ముందే చెప్పుకున్నట్టు అది సర్వసమ్మతితో లేదా దాదాపు సర్వసమ్మతితో నిర్ణయాలు తీసుకునే ఒక విధానం. ఇందులో ఒకవిధంగా అసలు నిర్ణయం కంటే కూడా ఆ నిర్ణయం తీసుకున్న పద్ధతికి ఎక్కువ ప్రాముఖ్యత వుంటుంది. మానవ భావోద్వేగాలు తీవ్రంగా వుండే రాజకీయ విభేదాలను మెజారిటీ పాలన ద్వారా పరిష్కరించడం విజయవంతమైన విధానం కాదని ఇది సూచిస్తుంది. మెజారిటీ సూత్రం ప్రకారం యాభైరెండు మంది అభిప్రాయాన్ని నలభై ఎనిమిది మందిపై

Poor Students Book - Free Cost Education

విధించడం నైతికంగా తప్పేమీ కాకపోయినా కొన్ని విషయాల్లో అది రాజకీయంగా తెలివైన పనిమాత్రం కాదు. ఒకవేళ వందమందిలో తొంభై మంది ఒప్పుకుంటే ఆ నిర్ణయం నైతికంగానూ, రాజకీయంగానూ శక్తివంతమైన నిర్ణయంగానే భావించబడుతుంది.[2] ఈ విషయాన్ని అర్థం చేసుకున్నారు కాబట్టే రాజ్యాంగ నిర్ణయ సభ నాయకులు ఏకాభిప్రాయ సాధనపై తమ శక్తియుక్తులన్నీ కేంద్రీకరించారు. ఏకాభిప్రాయంతో రూపొందించిన రాజ్యాంగం సమర్థవంతంగా పనిచేస్తుందనీ, తన సామర్థ్యాన్ని రుజువు చేసుకుంటుందనీ వాళ్లు విశ్వసించారు. వారి ప్రయత్నాలు ఫలించాయి. రాజ్యాంగం మూడో రీడింగ్ సమయంలో స్వతంత్ర మనస్తత్వం అధికంగా వున్న రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో ఒకరైన ఠాకూర్ దాస్ భార్గవ 'ఇంత అద్భుతమైన రాజ్యాంగాన్ని సర్వసమ్మతితో రూపొందించినందుకు నాకు చాలా సంతోషంగా వుంది' అన్నారు.[3] ఇది అతిశయోక్తే అయినా రాజ్యాంగ నిర్ణయ సభ ఈ పనిని విస్తృత ఆమోదంతోనే పూర్తిచేసిందనేందుకు ఇదొక ఋజువు.

ఏకాభిప్రాయానికి భారతదేశంలో బలమైన మూలాలున్నాయి. సంప్రదాయికంగా గ్రామ పంచాయితీలు ఈ పద్ధతిలోనే నిర్ణయాలు తీసుకుంటాయి. పలుకుబడి వున్న సభ్యులు తరచూ ఇతర్లను ప్రభావితం చేస్తున్నప్పటికీ ఇంకా ఇప్పటికీ ఈ ఆదర్శం ఆచరణలో వుంది. కులపంచాయితీలైతే ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకునే విధానాన్ని విధిగా పాటిస్తుంటాయి. భారతీయులు నిర్ణయాలను ఏకపక్షంగా, త్వరగా తీసుకోవడం కంటే సమస్యలను కూలంకషంగా చర్చిండాన్నే ఎక్కువ ఇష్టపడతారు. అందుకే రాజ్యాంగ నిర్ణయ సభలో ఏకాభిప్రాయ పద్ధతిని అందరూ ఆమోదించారు. నాయకత్వానికి సంబంధించినంతవరకూ శాశ్వతమైన ఒప్పందానికి వచ్చేందుకు ఇదొక నైతికతతో కూడిన, సమర్థవంతమైన మార్గం; సాధారణ సభ్యులకు సంబంధించినంత వరకు ఇది 'భారతీయ' రాజ్యాంగాన్ని రూపొందించేందుకు అనువైన దేశీయ విధానం.

తొలి సమావేశాలప్పుడే సరైన సమయంలోపల, 'సాధ్యమైనంత మేరకు అందరి అభిప్రాయాన్ని గౌరవిస్తూ' రాజ్యాంగాన్ని రూపొందించాలని నెహ్రూ రాజ్యాంగ నిర్ణయ సభకు సూచించారు.[4] దానిని సాధించేందుకు సభ్యులు వివిధ పద్ధతులను నిర్ణయించారు. వాటిలో అత్యంత ముఖ్యమైనది రాజ్యాంగానికి సంబంధించిన ప్రతీ అంశాన్ని ముందుగా కాంగ్రెస్ శాసనసభా పక్షంలో నిర్మొహమాటంగా, నిశితంగా చర్చించడం. శాసన సభా

---

*2. కె.జి.మష్రువాలా తన 'సమ్ పర్టిక్యులర్ సజెషన్స్ ఫర్ ది కాన్‌స్టిట్యూషన్'లో ఏకాభిప్రాయాన్ని సరైనరీతిలో నిర్వచించేందుకు ప్రయత్నించారు. సుసంఘటితంగాలేని దేశంలో49-50 మెజారిటీ అనేది సమర్థనీయం కాదు. మొత్తం సభ్యుల్లో 35 శాతం కంటే ఎక్కువ అసమ్మతి లేకుండా సభకు హాజరైన సభ్యుల్లో మెజారిటీ సభ్యుల ఆమోదంతో నిర్ణయాలు తీసుకోవడం ఉత్తమం. ఇది మెజారిటీ నిరంకుశత్వాన్ని నివారిస్తుంది' అన్నారు ఆయన.*

*3. సిఏడి XI, 5, 685.*

*4. సిఏడి II, 3, 299.*

Poor Students Book - Free Cost Education

పక్ష నిర్ణయానికి రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదానికి వున్నంత ప్రాధాన్యత వుండేది. కాంగ్రెస్ టికెట్ మీద ఎన్నికైన ప్రతి ఒక్కరూ శాసన సభా పక్ష సమావేశాలకు హాజరు కావడాన్ని మనం ఇంతకు ముందే గమనించాం. పార్టీలోని హేమా హేమీలే కాకుండా ఎ.కె.అయ్యర్, బి.ఆర్.అంబేడ్కర్, ఎన్.జి.అయ్యంగార్ వంటి పార్టీయేతర ప్రముఖులు కూడా వాటికి హాజరయ్యేవారు. వారికి పార్టీతో సంబంధం లేకపోయినా వారి ప్రతిభా సామర్థ్యాలు వృధాకాకూడదనే ఉద్దేశంతో కాంగ్రెస్ నాయకత్వమే వారిని రాజ్యాంగ సభకు తీసుకొచ్చింది. చర్చల ప్రక్రియలో భాగంగా రాజ్యాంగ నిర్ణయ సభ ఏర్పటు చేసిన కమిటీలూ, సభలోని ప్రొవిన్షియల్ ప్రభుత్వ పెద్దలకూ కేంద్ర ప్రభుత్వ పెద్దలకూ మధ్య చర్చలూ, ప్రభుత్వాల మధ్య అనేక రకాల సమాచార వ్యవస్థలూ, సభ్యులకూ; సభ్యులలోని అసమ్మతి వర్గానికీ మధ్య జరిగే ఆఫ్ ది రికార్డ్ సంభాషణలూ మొదలైనవన్నీ కూడా ఏకాభిప్రాయ సాధనలో అంతర్భాగంగా వుండేవి. ఇవన్నీ ఐక్యతకు సముచితంగా దోహదపడేవి.

ఏకాభిప్రాయం ద్వారా తీసుకున్న నిర్ణయాలకు సమాఖ్య నిబంధనలు, భాషా నిబంధనలు ముఖ్య ఉదాహరణలుగా నిలుస్తాయి. భారత సమాఖ్య వ్యవస్థను రూపొందించడానికి రాజ్యాంగ నిర్ణయ సభ 1947 వసంతకాలం నాటి 'యూనియన్ పవర్స్ కమిటీ' తొలి సమావేశం మొదలుకుని 1949 నవంబర్ వరకూ నిర్విరామంగా సంప్రదింపులు జరుపుతూ వచ్చింది. రాజ్యాంగ నిర్ణయ సభలోని కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులనూ, ప్రొవిన్షియల్ ప్రభుత్వాల ప్రతినిధులనూ సంతృప్తిపరిచే విధంగా ఆ నిబంధనలను రూపొందించాల్సి వచ్చింది. ఎందుకంటే ప్రావిన్సులు భారతదేశాన్ని కాదని విడిపోయే అవకాశమేలేదు; అలాగే సమాఖ్య వ్యవస్థను బలవంతంగా పనిచేయించేందుకు కూడా వీలుకాదు. ఈ దృష్ట్యానే ప్రావిన్సులలోని ప్రముఖ నేతలను ముఖ్యమైన కమిటీలలోనూ, కీలకమైన నిర్ణయాలు తీసుకునే సమయాల్లో భాగస్వాములను చేయడం జరిగింది. ఉదాహరణకు యూనియన్ పవర్స్ కమిటీలో యూనియన్ ప్రావిన్సుల ప్రధాన మంత్రి జి.బి.పంత్‌తో సహా మరో మూడు ప్రధాన రాజ్యాల ప్రతినిధులు బి.ఎల్.మిట్టర్, వి.టి.కృష్ణమాచారి, రామస్వామి మొదలియార్‌లు సభ్యులుగా వున్నారు. ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలో బ్రిజ్‌లాల్ బియానీ, ఉజ్జల్ సింగ్, శంకర్‌రావు దేవ్, ఆర్.ఆర్.దివాకర్, ఆర్.నాగప్ప వంటి ప్రముఖ ప్రొవిన్షియల్ కాంగ్రెస్ నేతలూ, ఒరిస్సా ప్రధాన మంత్రి హెచ్.కె.మహతాబ్, బొంబాయి ప్రధాన మంత్రి బి.జి.ఖేర్‌లు సభ్యులుగా వున్నారు. ప్రత్యేకించి సమాఖ్య వ్యవస్థ నిబంధనలను రూపొందిస్తున్నప్పుడు ముసాయిదా కమిటీకీ, యూనియన్ పవర్స్ కమిటీకీ, కేంద్ర కేబినెట్ మంత్రులకూ, వారి మంత్రిత్వశాఖల కార్యదర్శులకూ – ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకూ, విద్యా శాఖ, ఆర్థిక శాఖల మంత్రులకూ మధ్య అనేక సందర్భాల్లో వరుసగా చర్చలు జరిగేవి. మనం ఇంతకు ముందే చెప్పుకున్నట్టు 1949 జులై చివర్లో జరిగిన సమావేశాలు ఏకాభిప్రాయ సాధన కృషిలో పరాకాష్ట అని చెప్పవచ్చు.

Poor Students Book - Free Cost Education

సమాఖ్య నిబంధనల అంగీకరించేముందు అనేక అంశాలు మంత్రివర్గ పరిశీలనకు వెళ్లేవి. మౌలానా ఆజాద్ విద్యా రంగంలో ఒకేరకమైన జాతీయ ప్రమాణాలను నెలకొల్పి, కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిని విస్తరించాలని చేసిన ప్రతిపాదనను 1949 జులైలో ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకూ కేంద్ర నాయకులకూ మధ్య జరిగిన సమావేశంలో పరిష్కరించేముందు మంత్రివర్గం ఆమోదించింది. 'రైల్వేలు' ప్రతిపాదిత కేంద్ర జాబితాలోనే వున్నప్పటికీ రైల్వే పోలీసుల అంశం మాత్రం రాష్ట్ర పరిధిలోకి వెళ్లింది. అయితే భద్రత నిమిత్తం పోలీసులను డిప్లాయ్ చేసే రాజ్యాంగపరమైన అధికారం తమకే వుండాలని రైల్వేలు కోరుకున్నాయి. ఎందుకంటే దేశ విభజన సమయంలో రైల్వే ఆస్తులు విచ్చలవిడిగా దోపిడీకీ, విధ్వంసానికీ గురయ్యాయి. హోం మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు అభ్యంతరం చెప్పింది. అశాంతి పరిస్థితులు ఏర్పడినప్పుడు సాధారణ విధులకోసం పోలీసులను అందుబాటులో వుంచితే సరిపోతుందని భావించింది. ఇది ప్రత్యక్ష ప్రొవిన్షియల్ ప్రభుత్వాల అధికారానికి కూడా సంబంధించింది. ఈ విషయం తన దృష్టికి తీసుకువచ్చినప్పుడు కేంద్ర మంత్రిమండలి ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులతో జులైలో జరిగే సమావేశం ముందుపెట్టి చర్చించి నిర్ణయం తీసుకోవాలని అనుకుంది.[5] నవంబర్ నెల మధ్యలో ఈ సమస్య ప్రశాంతంగా పరిష్కారమయింది. రైల్వే పోలీసుల విషయంలో తమ అధికారాన్ని ప్రావిన్సులు నిలుపుకున్నాయి. కేంద్ర కార్యనిర్వహణావర్గం రాష్ట్రాలకు మార్గదర్శకాలు జారీ చేసే అధికారాన్ని పొందింది. అత్యవసర నిబంధనలను రూపొందించడంలో, ఆమోదించబడటంలో కేంద్ర మంత్రిమండలి ప్రధాన పాత్ర పోషించింది. ఉదాహరణకు ముసాయిదా రాజ్యాంగంలోని అధికరణం 188 సవరణ. దాని ప్రకారం ఒక ప్రొవిన్షియల్ ప్రభుత్వం విఫలమైనప్పుడు గవర్నర్ అత్యవసర పరిస్థితి ప్రకటించేవరకూ ఆగకుండా రాష్ట్రపతి రాజ్యాంగాన్ని సస్పెండ్ చేయవచ్చు. మంత్రిమండలి తనకు తానుగా ఈ మార్పును చేయలేదు. ముసాయిదా కాబట్టి ఈ ప్రతిపాదన అమలుకోసం అవసరమైన సవరణలను తయారుచేయాలని భావించింది.[6] మనం ఇంతకు ముందే గమనించినట్టు ఈ సమస్య అప్పుడు చేపట్టి 1949 జులైలో ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులతో జరిగిన సదస్సుల్లో చర్చించి పరిష్కరించడం జరిగింది. 1949 వేసవిలో అమ్మకం పన్నుకు సంబంధించిన అధికరణం విషయంలో ఆర్థిక మంత్రిత్వ శాఖ సిఫారసులను కూడా కేంద్ర మంత్రిమడలి రాజ్యాంగ నిర్ణయ సభలో ఎంపిక చేసిన సభ్యుల సహ భాగస్వామ్యంతో

---

5. *చూ. ఈ అంశంపై జరిగిన రహస్య ఉత్తరప్రత్యుత్తరాలు, కేబినెట్ మినిట్స్‌లోని కొంత భాగంతో సహా, రైల్వే మంత్రిత్వ శాఖలోని ఎస్.ఎస్.రామసుబ్బన్– రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయంలోని ఎస్.ఎన్.ముఖర్జీకి రాసిన లేఖలో (తేదీ లేదు కానీ కేబినెట్ మినిట్స్ మాత్రం 13 ఆగస్ట్ 1949 నాటివి); లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/65/కాన్స్/49.*

6. *చూ. హోం మంత్రిత్వశాఖ ఎస్.ఎన్.ముఖర్జీకి రాసిన లేఖ తేది 5 జూన్ 1949, లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/19/కాన్స్/49.*

Poor Students Book - Free Cost Education

పరిశీలించింది.[7] ఈ విషయాల మీదా, ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకునేందుకు చేసిన ఇతర ప్రయత్నాల మీదా వ్యాఖ్యానిస్తూ బి.జి.ఖేర్ 'మంచి అవగాహన ఏర్పడినందుకూ, ప్రావిన్సులలో కేంద్రంలో ఉదారమైన పద్ధతిలో ఆమోదం పొందే సూత్రాన్ని మనం ఇప్పుడు రూపొందించుకోగలిగినందుకూ నాకు చాలా సంతోషంగా వుంది' అన్నారు:[8]

భాషా సమస్యపై నిర్ణయం తీసుకునే అంశం రాజ్యాంగ నిర్ణయ సభను చాలా ఇబ్బందికి గురిచేసింది. అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కోసం సభ్యులు దాదాపు మూడు సంవత్సరాలపాటు ప్రయత్నించాల్సి వచ్చింది. మున్షీ–అయ్యంగార్ ఫార్ములాను ఎంతో నిరాశాజనకమైన వాతావరణంలో తయారుచేశారు. భాషా సమస్య మీద చివరి సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజేంద్ర ప్రసాద్ ఈ అంశాన్ని ఓటింగ్‌కు పెట్టడంలేదని చెప్పారు. సభ తీసుకునే నిర్ణయం మొత్తం దేశానికి ఆమోదయోగ్యంగా లేకపోతే దానిని అమలు చేయడం కష్టమవుతుందన్నారు. కాబట్టి 'సభలో చర్చ వల్ల పెద్దగా ఫలితం వుండదు' అన్నారు.[9] ముఖ్యంగా హిందీ అతివాదులకు రాజీకి రావాలన్న ఆసక్తి లేకపోవడంతో ఒక విధంగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల నిర్ణయాల ప్రక్రియలో ఇదొక అతిపెద్ద వైఫల్యంగా మిగిలిపోయింది. అయితే దీనిని మరో విధంగా ఒక గొప్ప విజయంగా కూడా పేర్కొనవచ్చు. ఎందుకంటే ఏకాభిప్రాయ సాధన ద్వారా నిర్ణయం తీసుకోడానికి రాజ్యాంగ నిర్ణయ సభ ఏమేరకు, ఎంత దూరం వెళ్లగలదో దీని వల్ల స్పష్టమయింది.

సాధారణంగా ఏకాభిప్రాయంగానీ, నిర్ణయం తీసుకునే ప్రక్రియగానీ సభలో ఐక్యత, ఆదర్శవాదం, జాతీయ ప్రయోజనాలు వున్నప్పుడే సాధ్యమవుతుంది. నెహ్రూ చెప్పినట్టు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కారుచీకటిలోంచి స్వాతంత్ర్యపు వెలుగులోకి వచ్చారు. అప్పటికి చాలామంది సభ్యులు జైళ్లనుంచి విడుదలై ఎక్కువ కాలం కాలేదు. స్వాతంత్రోద్యమ ఆదర్శాలూ కలలూ ప్రతిఫలించే రాజ్యాంగాన్ని రూపొందించే అవకాశం వారికి హఠాత్తుగా లభించింది. కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్ర్యోద్యమాన్ని నడిపింది. ఇప్పుడు ఆ పార్టీకి తన సభ్యుల ప్రతిభను, దేశంలోని భిన్నత్వాన్ని ప్రతిబింబింపజేస్తూ చరిత్రలోనే ప్రప్రథమంగా యావత్ భారత దేశాన్ని ఏకంచేసే అవకాశం లభించింది. ఈ కారణంగానే అసెంబ్లీ పార్టీ సమావేశాలను ప్రధాన మంత్రి కాకుండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడే నిర్వహించారు. రాజ్యాంగ నిర్ణయ సభలో కొన్ని ప్రత్యేక అంశాలపై చాలావరకు నాయకత్వ ఒత్తిడి మేరకు అంగీకారం కుదిరివుండొచ్చు కానీ నూతన భారతదేశ నిర్మాణానికి మూడేళ్లుగా

---

7. *ఆర్థిక మంత్రిత్వ శాఖనుండి సభ సచివాలయానికి వచ్చిన లేఖ తేది 8 జులై 1949; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్.*
8. *సిఏడి XI, 5, 667.*
9. *సిఏడి IX, 32,1312.*

Poor Students Book - Free Cost Education

పునాదులువేసే కార్యక్రమంలో నిమగ్నమైన సభ్యులను ముందుకు నడిపింది తక్షణ జాతీయ ప్రయోజనం అనే భావనే. ఆ రోజుల్లో న్యూ ఢిల్లీలో 'షహీద్ – ఎ నేషనల్ డ్రామా ఆఫ్ ఇండిపెండెన్స్' అనే చలన చిత్రం విశేష ప్రేక్షకాదరణ పొందడం నాటి పరిస్థితులకు ఒక ప్రతీక.

రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు అన్ని సందర్భాలలోనూ సులువుగా పలుకుబడి ప్రభావానికి లోబడి అనివార్య నిర్ణయాలకు తలొగ్గేవారని భావించడానికి వీలులేదు. ఏకాభిప్రాయానికి వచ్చేందుకూ, చివరికి స్వల్ప తేడాతో ఒక నిర్ణయం తీసుకునేందుకూ ఎంతో శ్రమించాల్సి వచ్చేది, ఎన్నో రాజకీయ ఎత్తుగడలను ఉపయోగించాల్సి వచ్చేది. సభ్యులంతా అసాధారణ శక్తి సామర్థ్యాలు వున్నవాళ్లు అయినప్పటికీ వారిని ముందుకు నడిపించాల్సి వచ్చేది.[10] ఎన్.జి.అయ్యంగార్ బి.ఎన్.రావుకు రాసిన లేఖలో నాయకత్వం తత్వాన్ని విశ్లేషిస్తూ 'ఈ అంశాలపై (రాజ్యాంగ మౌలిక సూత్రాలపై) మీ వంటి విజ్ఞుల సహకారంతో అన్ని దృక్కోణాల్లో వాటిని పరిశోధించిన తరువాతనే, పార్టీ ముఖ్యులతోపాటు ఎంపిక చేసిన కొద్దిమంది ప్రాథమిక నిర్ణయాలు తీసుకుంటున్నారు... అలాంటి అంశాలలో ప్రజాభిప్రాయానికి కచ్చితమైన నాయకత్వం, నైపుణ్యంతో కూడిన మార్గదర్శకత్వం కావాలి' అన్నారు.[11] ప్రత్యేక పాలకవర్గం తన రాజకీయ అధికారంతో, ప్రభుత్వంలో పనిచేసిన అనుభవంతో, నిపుణుల వర్గం న్యాయ శాస్త్ర అనుభవంతో నాయకత్వాన్ని అందించాయి.[12] ఒకోసారి ప్రత్యేక పాలకవర్గం తన అభిప్రాయాన్ని సభ్యులకు తెలిసేట్టు చేసి, వారిని సులువుగా ఒప్పించేది. నెహ్రూ సారథ్య సంఘానికి సూచించడం వల్లనే జాతీయ గీతం మీద చర్చ దాదాపు ఒక ఏడాది పాటు వాయిదా పడింది. ప్రత్యేక పాలకవర్గం తన భావాలకు మద్దతును కూడగట్టుకునేందుకు తరచూ సభ్యులకు నచ్చజెబుతూ వుండేది. అసమ్మతి వాదులకు నెహ్రూ, వల్లభ్‌భాయ్ పటేల్‌లు తమ పద్ధతులను వివరించి, నచ్చజెప్పి వారిని తమకు అనుకూలంగా మలచుకునేవారు. లోధీ గార్డెన్స్‌లో పదిహేనవ శతాబ్దినాటి సమాధుల వెంట ఉదయపు నడక సమయాన్ని వల్లభ్‌భాయ్ పటేల్ ఆవిధంగా సభ్యులను ఒప్పించేందుకు వాడుకునేవారు. రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశం గోలగోలగా అయినప్పుడు నెహ్రూ గానీ పటేల్ గానీ వచ్చి తమ వాదనతో నచ్చజెప్పి శాంతింపజేసేవారు.

---

*10. అనేకమంది మాజీ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులూ ప్రస్తుత పార్లమెంటు సభ్యుల, ఎందరో ఉభయ సభల పరిశీలకుల అభిప్రాయం ప్రకారం ఇవాళ్టి పార్లమెంటు కంటే ఆనాటి రాజ్యాంగ నిర్ణయ సభ సామర్థ్యమే ఎక్కువ.*

*11. ఎన్.జి.అయ్యంగార్ బి.ఎన్.రావుకు రాసిన లేఖ తేది 20 మార్చి 1947; లా మినిస్ట్రీ ఆర్కైవ్స్, ఫైల్ సిఎ/18/కాన్స్/47.*

*12. బి.ఆర్.అంబేద్కర్ ఎప్పుడైనా ఇచ్చే వివరణలు ఎంతో మేధోవంతంగా సుస్పష్టంగా వున్నప్పటికీ సభపట్ల ఆయన ప్రవర్తన తరచూ అహంకారపూరితంగా వుండేది. ఆయన షెర్లాక్‌హోమ్స్ అతి చిన్న విషయాన్ని తన అసిస్టెంట్ వాట్సన్‌కు చెప్పినట్టు చెప్పేవారు అంటారు. ది హిందుస్థాన్ టైమ్స్, 4 జూన్ 1949.*

**Poor Students Book - Free Cost Education**

రాజ్యాంగ నిర్ణయ సభలో అధికారం నెహ్రూ, పటేల్‌ల చేతుల్లో వుండేది. వాళ్లిరువురూ ఏదైనా అంశంపై పరస్పరం విభేదించినప్పుడు ఎవరి అనుచర గణం వారి వెనక సమీకృతమయ్యేది. చర్చ సుదీర్ఘంగా సాగేది. అయితే వాళ్లు తమ అభిప్రాయ భేదాలను సరిదిద్దుకుని సమస్యను పరిష్కరించగానే పరస్పరం చేతులు కలిపి ఏకగ్రీవ నిర్ణయానికి రావడం తప్ప ఇరువర్గాల సభ్యులు చేయడానికి ఏమీ వుండేది కాదు. నెహ్రూ, పటేల్‌ల మధ్య సంబంధం అందరూ అనుకునేదానికంటే గాఢంగా, పరస్పర ఆమోదయోగ్యంగా వుండేది. వాళ్లిరువురూ తమ సొంత సామర్థ్యాలను చాటుకునేందుకు ఒకరిపై ఒకరు ఆధారపడేవారు. బహుశా పటేల్ నెహ్రూ మీద కంటే నెహ్రూ పటేల్ మీదనే ఎక్కువ ఆధారపడేవారు. ఇరువురికీ తమ తమ ప్రత్యేక ఆసక్తులు వున్నాయి. పటేల్ సంస్థానాలు, ప్రజా సేవలు, గృహమంత్రిత్వ శాఖ నిర్వహణ మొదలైన అంశాలపై ఆసక్తిని ప్రదర్శిస్తే, నెహ్రూ ప్రాథమిక హక్కులు, అల్పసంఖ్యాక వర్గాల హక్కుల రక్షణ, రాజ్యాంగంలోని సామాజిక సంస్కరణలకు సంబంధించిన అంశాల పట్ల ఎక్కువ శ్రద్ధ కనబరిచేవారు. ఆయా అంశాలలో ఒకరి నొకరు దాదాపు స్వేచ్ఛగా వ్యవహరించేలా ప్రోత్సహించుకునేవారు. చాలా సాయంత్రాలు వాళ్లిద్దరూ ఓ గంటపాటు ఆంతరంగికంగా చర్చించుకునేవారు. ఆ సమయంలో ఆరోజు ఉదయం తాము సభలో పరస్పరం విభేదించిన అంశాలను పరిష్కరించుకునేవారు. ఆ మరుసటి రోజు ఉదయం రాజ్యాంగ నిర్ణయ సభ సమావేశంలో తమ మధ్య కుదిరిన ఒప్పందంతో తమ మద్దతుదార్లను నిరుత్తరుల్ని చేసేవారు.[13] రాజ్యాంగంలో ఆదర్శవాద నిబంధనలు; ఆచరణాత్మక, పరిపాలనాపర, సాంకేతిక స్వభావం వున్న అధికరణాలు వాళ్లిరువురి ఉమ్మడి ప్రభావానికి ఉత్తమ ఉదాహరణలుగా నిలుస్తాయి.

అయితే, రాజ్యాంగ నిర్ణయ సభలో కేవలం నెహ్రూ, పటేల్‌లు మాత్రమే శక్తిసంపన్నులైన నేతలు కాదు. ప్రత్యేక పాలక వర్గంలోని వారి సహచరులు ముఖ్యంగా మౌలానా ఆజాద్, బాబూ రాజేంద్రప్రసాద్‌లు కూడా ఎంతో పలుకుబడి వున్నవాళ్లే. రాజేంద్ర ప్రసాద్ ఆ పనిని బహిరంగంగా చేసేవారు కాదు, ఎందుకంటే సభ నిర్వహణాధికారి హోదా ఆయనకు అడ్డుపడేది. కానీ ఆయన తెర వెనుక ఇచ్చే సూచనలు గణనీయమైన ప్రభావం చూపేవి. సహజంగా సంప్రదాయవాది అయిన రాజేంద్ర ప్రసాద్ – పటేల్ పట్ల, పురుషోత్తమ్ దాస్ టండన్ వంటి ప్రావిన్సుల నేతల పట్ల ఎక్కువ సానుకూలంగా వుండేవారు. టండన్ తన భావాలను సభలోని అంతర్గత నేతల బృందాల్లోకి తీసుకుపోయేందుకు రాజేంద్ర ప్రసాద్‌ను ఒక ఆధారంగా వినియోగించుకునేవారు. ఆయా అంశాలపై రాజేంద్ర ప్రసాద్ అభిప్రాయం ఏమిటనేది నిర్ధారించడం కష్టమైన పని. కానీ మున్షీ–అయ్యంగార్ ఫార్ములా వంటి వాటిపై ఆయన ఇచ్చిన సలహాలూ సూచనలూ

---

*13. ఈ రచయిత రాజ్యాంగ నిర్ణయ సభ్యులైన కె.ఎం.మున్షీ, శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్‌లతో పాటు అనేకమంది ఇతరులను చేసిన ఇంటర్వ్యూను బట్టి.*

Poor Students Book - Free Cost Education

మాత్రం సంప్రదాయవాదిగా ఆయన ప్రతిష్టను పెంచాయి. ప్రత్యేక పాలక వర్గానికి పండిత్ పంత్ అత్యంత సన్నిహితంగా వుండేవారు. ఆయన రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులకు అనధికార ప్రతినిధిగా వ్యవహరించేవారు. సమాఖ్య నిబంధనలను రూపొందించడంలోనూ, కొంతమేరకు భాషా సమస్య, తగిన చట్ట ప్రక్రియ వివాదాల పరిష్కారంలోనూ ఆయన నిర్వహించిన పాత్ర గణనీయమైనది.

రాజ్యాంగ నిర్ణయ సభ నాయకత్వం రాజకీయ అధికారంద్వారా, వ్యక్తిగత పలుకుబడిద్వారా తన ఆధిపత్యాన్ని సంప్రదాయ పద్ధతికి అతీతంగా, శాసన సభా పక్ష విప్ ద్వారా సంప్రదాయ పద్ధతికి అతీతంగానూ, సంప్రదాయ పద్ధతిలోనూ వినియోగించేది. 1946 డిసెంబర్‌లో జరిగిన రాజ్యాంగ నిర్ణయ సభ మొదటి సమావేశంలోనే విప్‌ని వినియోగించడం మొదలయింది. ఆ తరువాత వరుసగా విప్‌లను జారీ చేశారు. ఆ విప్‌లు ఒకటి, రెండు, మూడు వాక్యాల్లో కాకుండా రాజ్యాంగ నిర్ణయ సభలో ప్రవేశపెట్టినప్పుడు ఆమోదించాల్సిన లేదా తిరస్కరించాల్సిన నిబంధనల, సవరణల జాబితాలను జతపరచిన పద్ధతిలో వుండేవి. వాటిమీద చీఫ్ విప్ సత్యనారాయణ సిన్హా సంతకం చేసేవారు. ఒక అంశంపై సభలో చర్చను నిరోధించలేకపోయినప్పటికీ విప్ మీద శాసన సభా పక్షపు క్రమశిక్షణ ప్రభావం వుండేది. మామూలుగా చెప్పాలంటే ఆ విప్ ఓటుని నియంత్రించేది. కాంగ్రెస్ పార్టీ సభ్యులైనా కాకపోయినా కాంగ్రెస్ టికెట్‌పై సభకు ఎన్నుకోబడ్డ ప్రతి ఒక్కరూ ఆ క్రమశిక్షణకు కట్టుబడాల్సి వుండేది. ఒకోసారి పండిత్ పంత్, టండన్ వంటి ప్రముఖులు కూడా విప్‌కు కట్టుబడి వుండేట్టు చేసేది. మున్షీ–అయ్యంగార్ ఫార్ములాపై ఓటింగ్ జరిగినప్పుడు టండన్ విప్‌కు కట్టుబడి వుండేందుకు నిరాకరించినందువల్ల తను శాసన సభా పక్షంలో వుండటం సబబు కాదని భావించి రాజీనామాను సమర్పించారు. విప్ రాజ్యాంగ నిర్ణయ సభ ప్రవర్తనను అదుపుచేసేందుకు, ప్రత్యేకించి సభా కార్యక్రమాల్లో అరుదుగా పాల్గొనేవారిని నియంత్రించేందుకు నాయకత్వానికి ఒక సాధనంగా ఉపయోగపడింది. అయితే దీనిని బ్రిటిష్ పార్లమెంటులో లేదా ప్రస్తుత లోకసభలో ఉపయోగించే మూడు వాక్యాల విప్‌తో సమంగా పరిగణించేందుకు వీలులేదు. నిజానికి ఆ విప్‌ను అవలీలగా ధిక్కరించేందుకు వీలుండేది. కాంగ్రెస్ పార్టీ సభ్యులైన హెచ్.వి. కామత్, ఎస్.ఎల్.సక్సేనా, ఠాకూర్ దాస్ భార్గవ తదితరులతో పాటు పండిత్ కుంజ్రూ తరచుగా విప్‌లను ధిక్కరించేవారు. కామత్, సక్సేనాల మీద ఒకసారి క్రమశిక్షణా చర్య తీసుకోవాలని అనుకున్నప్పటికీ ఎవరిమీదా తీసుకోలేదు.[14] పంత్ విప్‌ను పాటించారంటే అది స్వీయ క్రమశిక్షణకు సంబంధించిన నిబద్ధత వల్లనే తప్ప అభిశంసనకు భయపడికాదు. పార్టీ సమావేశంలో అస్తవ్యస్తంగా తీసుకున్న నిర్ణయాల విషయంలో విప్ ఒక మార్గదర్శిగా తోడ్పడేది. రాజ్యాంగ నిర్ణయ

14. *ఈ అంశంపై ది హిందుస్థాన్ టైమ్స్ తేది 23 ఆగస్ట్ 1949లో ప్రచురించబడ్డ వార్తా కథనం చూడండి.*

Poor Students Book - Free Cost Education

సభ ఒకే సమావేశంలో ముసాయిదా రాజ్యాంగంలోని డజనుకు పైగా నిబంధనలను పరిశీలించేది. ప్రతీ నిబంధనపై మరో డజనుకుపైగా సవరణలు వచ్చేవి. వాటిలో ప్రతి ఒక్కదాన్నీ పార్టీ సమావేశంలో చర్చించేవారు. వాటన్నింటినీ సభ్యులు గుర్తుపెట్టుకోవాలని ఆశించలేం కాబట్టి అంతకు ముందు తీసుకున్న నిర్ణయాలను సరిచూసుకునేందుకు వారికి విప్ ఎంతో ఉపయోగపడేది.

ఏకాభిప్రాయంతో నిర్ణయాలు తీసుకోవాలన్న రాజ్యాంగ నిర్ణయ సభ ఆకాంక్షించడం వల్ల విప్ తన ప్రాధాన్యతను దాదాపు కోల్పోయింది. అతి ముఖ్యమైన అంశాలపై కూడా శాసనసభా పక్ష సమావేశాల్లో సుదీర్ఘ చర్చల అనంతరమే నిర్ణయాలు తీసుకోవడం జరిగేది. ఆ చర్చల్లో ప్రతి ఒక్కరూ అంటే బి.ఆర్.అంబేద్కర్ వంటి నిపుణులు, మత్తయ్ వంటి కాబినెట్ మంత్రులు మొదలుకుని నాయకత్వ బృందం బయట పలుకుబడి వున్న వ్యక్తులు, చివరికి చర్చల్లో అరుదుగా పాలుపంచుకునే సభ్యులు సైతం తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేవారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల్లో సాధారణ సభ్యులు- వారికి రాజ్యాంగంలోని సంక్లిష్టతలు తెలియకపోయినప్పటికీ ఆ సమావేశాల్లో కీలక పాత్ర పోషించేవారు. అనేక అంశాల్లో ముఖ్యంగా సాంకేతికపరమైన అంశాల్లో జోక్యం చేసుకోకుండా వాటిని మౌనంగా అంగీకరించేవారు. కానీ తమకు ఆసక్తి వున్న విషయాలపై జరిగే చర్చల్లో మాత్రం చురుగ్గా పాల్గొనేవారు. అనేక సందర్భాల్లో నాయకత్వాన్ని ఒప్పించగలిగేవారు కూడా. భాషా సమస్య, భాషా ప్రయుక్త రాష్ట్రాలు, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, శాసనపరమైన కార్యనిర్వహణాపరమైన నిబంధనలపై ప్రభావం చూపిన అల్పసంఖ్యాక వర్గాల సమస్యలు, సమాఖ్య నిబంధనలు, ఇంకా అనేక ఇతర అంశాలు ఇందుకు ఉదాహరణ.

రాజ్యాంగ నిర్ణయ సభలో దాదాపు 250 మంది సభ్యులు మాట్లాడారు. వారిలో 200 మంది అనేక అంశాలపై తరచుగా మాట్లాడేవారు. సమాఖ్య నిబంధనలు, భాషా సమస్య, ప్రాథమిక హక్కులు మొదలైనవాటిలో తమ భావాలకు చోటు కల్పించేందుకు నెహ్రూ, పటేల్‌ల, అలాగే నాయకత్వ బృందానికి బయటవుండే కుంజ్రూ, టండన్, సంతానం, ఠాకూర్‌దాస్ భార్గవల వెనక వారి భావాలతో ఏకీభవించేవాళ్లు బృందాలుగా ఏర్పడేవారు. మూడేళ్లపాటు జరిగిన చర్చల్లో ఒక బృందం ముసాయిదా రాజ్యాంగానికి అనేక సవరణలను ప్రతిపాదిస్తూ తోడ్పడుతూ వచ్చింది. ఆ బృందం సభ్యులు తమను తాము 'కానింగ్ లేన్ గ్రూప్' అని పిలుచుకునేవారు. ఎందుకంటే సభ సమావేశాలు జరుగుతున్న కాలంలో వాళ్లు కానింగ్ లేన్‌లో వుండేవారు. ఆ వీధి కర్జన్ రోడ్‌ను ఆనుకుని శాసన సభా పక్ష సమావేశాలు జరిగే కాన్‌స్టిట్యూషన్ హౌస్‌కు దగ్గర్లో వుండేది. ఆ బృందంలో శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఎం.ఎ.అయ్యంగార్, పట్టాభి సీతారామయ్య, ఠాకూర్ దాస్ భార్గవ మొదలైనవాళ్లు వుండేవాళ్ళు. దాదాపు యాభై మంది వ్యక్తుల బృందం మామూలుగా చర్చల్లో పాల్గొంటూ రాజ్యాంగ నిర్ణయ సభ పనిలో చాలా భాగం పూర్తిచేసింది.

Poor Students Book - Free Cost Education

పన్నెండు కంటే తక్కువమంది వున్న మరో చిన్న బృందం వారికి కావలసిన సహకారం అందించింది, ప్రాథమిక నిర్ణయాలు తీసుకున్నది. నిజంగా సభకు దేనినైనా ఎంచుకుకునే అవకాశం ఎప్పుడూ తక్కువగానే వుండేది. మరోపక్క సభలోని సభ్యులంతా నాయకత్వ నిర్ణయాల విషయంలో రబ్బర్ స్టాంపుల్లా ఏమీ వ్యవహరించేవారు కాదు. ఆయా అంశాలపై పరస్పర అంగీకారం కుదరడం వల్లనే ఏకాభిప్రాయ ప్రయోజనాలను పొందడం సాధ్యమయింది. అయితే విధానపరమైన ఏకాభిప్రాయం ఒక్కటే సరిపోదు–కీలకమైన అంశాలన్నింటిపై ఏకాభిప్రాయం కుదిరితేనే రాజ్యాంగం కలకాలం మనగలుగుతుంది. రాజ్యాంగ నిర్ణయ సభ ఈ ఆదర్శాన్ని చిత్తశుద్ధితో ఆచరణలో పెట్టింది కాబట్టే సభ రూపొందించిన రాజ్యాంగం బాగా పనిచేసింది.

ఏకాభిప్రాయం విషయంలో మరో అంశాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలి. ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయం తీసుకోవడం రాజ్యాంగ నిర్ణయ సభకు అంతగా నచ్చితే దానిని రాజ్యాంగంలో ఎందుకు చేర్చలేదు? ఈ ప్రశ్నకు కుంజ్రూ ఇచ్చిన సమాధానం సబబుగా వుంటుంది. 'ఆధునిక ప్రభుత్వం ఏకాభిప్రాయంతోనే నడవాలంటే అది జరిగేపనికాదు'.[15] అంతేకాదు అట్లాంటి నిబంధనను తయారుచేయడం కూడా చాలా కష్టం. ఏకాభిప్రాయం అంటే ఏమిటో నిర్వచించాలి (ఓటింగ్‌లో 85 లేక 95 లేక 100 శాతం మంది ఒప్పుకోవాలా?). అట్లాగే ఏ అంశాలకు ఈ ఏకాభిప్రాయం సూత్రం వర్తిస్తుందో నిర్ణయించాలి. పార్లమెంటులో ప్రతి బిల్లునూ ఏకాభిప్రాయంతో ఆమోదించడం సాధ్యం కాదు. ఏకాభిప్రాయ సూత్రం వర్తించే ప్రధానాంశాలను ఎంచుకోవడం సులభం కావచ్చు కానీ తక్కువ ప్రధానాంశాలను తేల్చుకోవడం అంత సులభం కాదు.[16] వీటన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటూనే రాజ్యాంగ నిర్ణయ సభలో పరపతితో సదవగాహనతో చేసినట్టు ఏ సందర్భానికి ఆ సందర్భమే ఏకాభిప్రాయ సూత్రాన్ని వర్తింపజేయాలా లేదా అని నిర్ణయించుకోవడం ఉత్తమం.

## 2. సర్దుబాటు సూత్రం

మొదటి అధ్యాయంలోనే సూచించినట్టు రాజ్యాంగ నిర్మాణానికి భారతదేశం అందించిన మౌలిక విధానాల్లో రెండోది సర్దుబాటు (అకామడేషన్). అంటే పైకి అననుకూలంగా కనిపించే భావనలను – భారతీయేతరమైనవి, ప్రత్యేకించి యూరోపియన్, అమెరికన్ పరిశీలకుల దృష్టిలో ఘర్షణకు తావిచ్చే వాటిని కూడా ఎలాంటి మార్పులు చేయకుండానే పనిచేసేట్టు సమన్వయ పరచడం, క్రమబద్ధం చేయడం. సంఘర్షణాత్మక సూత్రాలను కూడా భారతీయులు విభిన్న స్థాయిల్లో అంచనా వేస్తూ సర్దుబాటు

*15. ఈ రచయితకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో.*

*16. కె.జి. మష్రువాలా, తన 'సజెషన్స్ ఫర్ ది కాన్స్టిట్యూషన్'లో 'ఏకాభిప్రాయ' విధానానికి వర్తించే అంశాల 'ప్రమాణాన్ని' ప్రతిపాదించారు. కానీ వాస్తవంగా ఈ విధానాన్ని నెలకొల్పడం పైన పేర్కొన్నట్టు చాలా కష్టం.*

Poor Students Book - Free Cost Education

కుదర్చగలరు. ఒక భావన మరో భావనతో ఘర్షణ పడకుండా అవి విడివిడిగా దేని పరిధిలో అది పనిచేసేట్టు చేయగలరు. సర్దుబాటు అంటే రాజీ కాదు. సర్దుబాటు ఒక నమ్మకం లేదా ఒక వైఖరి. రాజీ అనేది ఒక టెక్నిక్. ఒక అంశంపై రాజీ కుదుర్చుకోవడం అంటే పరస్పరం కొంత రాయితీ ఇచ్చుకుని సమస్యను పరిష్కరించుకోవడం. ఇరు పక్షాలూ ఎదుటి పక్షం ప్రయోజనాలతో విభేదించే అంశాలను తన వైపునుంచి వదిలేసుకుంటాయి. పరస్పరం ఆమోదయోగ్యమైన మధ్యే మార్గం చేసే అన్వేషణ అది. రాజ్యాంగంలో భాషా అధ్యాయంలోని నిబంధనలు అలాంటి ఒక రాజీనే.

సర్దుబాటులో భావనలూ, దృక్పథాలూ పరస్పరం అననుకూలంగా కనిపించినప్పటికీ అవి యథాతథంగా కొనసాగుతాయి. రాజీలో లాగా వెనక్కి తగ్గవు. ఏకకాలంలో వేటికవి పనిచేస్తుంటాయి. అందుకే ఈ విధానాన్ని వెరా ఎం. డీన్ ఇలా అభివర్ణించారు:

'భారతీయ కార్యాచరణలో కొట్టొచ్చినట్టు కనిపించే లక్షణం– పరస్పరం ఘర్షణపడే అభిప్రాయాలు లేదా చర్యల విషయంలో నిరంతరం సమన్వయం చేసేందుకు ప్రయత్నించడం, కార్యాచరణకు వీలైన సర్దుబాటును కనుగొనడం, నలుపో తెలుపో ఏదో ఒకటే ఉండాలనే ధోరణిని నివారించడం. దీనినే భారత తత్వవేత్త, ఉపరాష్ట్రపతి ( ఆ తరువాత రాష్ట్రపతి) డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ 'అయితే ఇది లేకపోతే అది అనే పద్ధతిలో సమస్యలను ఎందుకు చూస్తారు? ఇదీ అదీ రెండూ అనే విధంగా ఎందుకు ప్రయత్నించరు?' అన్నారు'[17]

ఈ రచయిత్రిది పరిశీలనాత్మక దృష్టి. ఆమె రాజీని, సర్దుబాటుగా పొరబడ్డారు. మరో పరిశీలకుడు సర్దుబాటులో 'భారతీయ ఆలోచనావిధానం ప్రతిబింబిస్తుంది, దీనిని భారతీయ సాంప్రదాయికి రాజకీయ ప్రవర్తనగా ఆమోదించవచ్చు' అన్నారు.[18]

ఏకాభిప్రాయం విషయంలో విధానపరమైన సాంకేతికతలకు సర్దుబాటును వర్తింపజేయడమే రాజ్యాంగ నిర్ణయ సభ వైఖరి. మెజారిటీ పాలన అంటే ఓటు ద్వారా నిర్ణయాలు తీసుకోవడం వేరు – ఏకాభిప్రాయం ద్వారా నిర్ణయాలు తీసుకోవడం వేరు. రెండూ పరస్పర విరుద్ధమైన భావనలు. రాజ్యాంగ నిర్ణయ సభ ఏకాభిప్రాయ సాధన ద్వారానే ముందుకు వెళ్లాలని నిశ్చయించుకుంది. కానీ రాజ్యాంగంలోని ప్రతీ అధికరణంలోని ప్రతీ పదాన్ని ఆవిధంగా నిర్ణయించలేం. పైగా రాజ్యాంగ నిర్ణయ సభ ఒక పార్లమెంటరీ అంగం. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం కోసం లేదా ప్రభుత్వం కోసం 'సభలో తలలను లెక్కబెడ్తూ' ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందించాలి. అలాంటి వాతావరణంలో ఏకాభిప్రాయాన్ని ఎలా సాధించగలరు? రాజ్యాంగ నిర్ణయ సభ దీనిని రెండు స్థాయిలుగా చూస్తూ సమస్యను పరిష్కరించింది. తక్కువ ప్రాముఖ్యత వున్న అంశాలపై ఏకాభిప్రాయాన్ని కోరడం, అలా వీలుకాని పక్షంలో ఓటింగ్ ద్వారా నిర్ణయం తీసుకోవడం.

*17. వెరా ఎం. డీన్, న్యూ పాటర్న్స్ ఆఫ్ డెమాక్రసీ, పే. 2.*

*18. ఫ్రాన్సిస్ కార్నెల్, 'పొలిటికల్ ఐడియాస్ అండ్ ఐడియాలజీస్ ఇన్ సౌత్ అండ్ సౌత్–ఈస్ట్ ఏషియా'. అధ్యాయం XIV, ఎస్.రోజ్ (ఎడిటర్), పాలిటిక్స్ ఇన్ సౌత్ ఏషియా, పే. 282.*

Poor Students Book - Free Cost Education

ముఖ్యమైన విషయాల్లో మాత్రం నిర్ణయాలు ఏకాభిప్రాయంతోనే తీసుకోవాలి అని నిశ్చయించుకుంది.

కీలకమైన అంశాల్లో సర్దుబాటుకు భారత రాజ్యాంగ నిర్మాణమే ఒక మంచి ఉదాహరణ. సమాఖ్య, ఏకకేంద్రిక వ్యవస్థలు రెండూ పరస్పర విరుద్ధమైనవి. అమెరికన్ లేదా ఇంగ్లిష్ రాజ్యాంగ న్యాయవాదులు ఎవరైనా వాటిలో ఏదో ఒకటే వుండాలంటారు. కానీ పరిస్థితుల రీత్యా భారత రాజ్యాంగం ఆ రెండు రకాలుగానూ వుంది. కామన్‌వెల్త్‌లో భారత సభ్యత్వం ఇందుకు మరో ఉదాహరణగా పేర్కొనవచ్చు. భారత దేశం గణతంత్ర రాజ్యంగా వుండాలని 1946లోనే రాజ్యాంగ నిర్ణయ సభ తీర్మానించింది. అయినప్పటికీ రాచరికపు ఆధిపత్యంలో వున్న కామన్‌వెల్త్‌లో భారత దేశం సభ్యత్వం తీసుకోవాలని 1949లో రాజ్యాంగ నిర్ణయ సభ నిర్ణయం తీసుకుంది. ఆవిధంగా గణతంత్రానికీ, రాచరికానికీ మధ్యనున్న పరస్పర విరుద్ధ అంశాలతో సర్దుబాటు చేసుకున్న మొట్టమొదటి దేశంగా భారతదేశం నిలిచింది. ఒకపక్క కామన్‌వెల్త్‌తో ఐర్లండ్ తెగదెంపులు చేసుకుంటున్న సమయంలో భారత దేశం ఇందుకు పూనుకోవడం విశేషం. ఐర్లండ్ తనకు తాను గణతంత్ర రాజ్యంగా ప్రకటించుకుని రాచరిక చిహ్నం పట్ల వున్న అయిష్టతతో కామన్‌వెల్త్ నుంచి విడిపోయింది.[19] భారతదేశం మాత్రం ఆ రెండింటితో సర్దుబాటు చేసుకోగలిగింది. సాంగత్య చిహ్నంగా, కామన్‌వెల్త్ అధిపతిగా బ్రిటిష్ రాచరికాన్ని గుర్తిస్తూనే దానితో తన స్వీయ సార్వభౌమత్వానికి సంబంధం లేనట్టుగా పరిగణించింది.[20]

పంచాయితీ అంశం పరిష్కారం కూడా సర్దుబాటు సూత్రంపై ఆధారపడే జరిగింది. రాజ్యాంగంలో పంచాయితీలను పొందుపరచాలన్న డిమాండునూ, పరోక్ష ప్రభుత్వానికి సంబంధించిన మొత్తం గాంధేయ వ్యవస్థ కావాలన్న డిమాండనూ రాజ్యాంగ నిర్ణయ సభ నేతలు విజయవంతంగా వేరుచేయగలిగారు. తద్వారా పంచాయితీల మద్దతుదార్లకూ–ప్రత్యక్ష, పార్లమెంటరీ రాజ్యాంగ మద్దతుదార్లకూ మధ్య పెద్ద ఘర్షణను తప్పించారు. అయితే పరిపాలనా వ్యవస్థ వికేంద్రీకరణకూ, కేంద్రీకరణకూ మధ్య వున్న సమస్యరీత్యా పంచాయితీలను అభివృద్ధి చేయాలన్న డిమాండ్ ఇంకా బలంగానే వుంది. నిజానికి నెహ్రూతోపాటు అనేకమంది రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు బలమైన కేంద్ర ప్రభుత్వం వుండాలనీ, అదేసమయంలో సాధ్యమైనంత మేరకు వికేంద్రీకరణ జరగాలనీ గుర్తించారు. పరస్పర విరుద్ధమైన ఈ రెండింటికీ సర్దుబాటు చేయడం సాధ్యమేనా? స్వాతంత్ర్య పూర్వ రోజుల్లో ఈ ప్రశ్న చాలాకాలం కొరకరాని కొయ్యగా వుండిపోయింది. నెహ్రూ, గాంధీలకు ఇది ప్రత్యేక ప్రాధాన్యతాంశంగా వుండింది. ఇప్పుడు రాజ్యాంగ నిర్ణయ సభ దానికి పరిష్కారం కనుగొనాలి.

---

*19. ఈ అంశంపై నిర్దిష్ట వివరణకు చూ. కె.సి.వేర్, ది కాన్‌స్టిట్యూషనల్ స్ట్రక్చర్ ఆఫ్ ది కామన్‌వెల్త్, పే.153 అండ్ 155.*

*20. పై పుస్తకంలోనే, పే.154.*

Poor Students Book - Free Cost Education

ప్రభుత్వంలో రెండు వేరు వేరు స్థాయిల్లో ఈ రెండు సూత్రాలకూ రాజ్యాంగంలో చోటు కల్పించి సభ సందిగ్ధావస్థకు తెరదించింది. అధికార కేంద్రీకరణను రాజ్యాంగ సూత్రంగా చేసింది. అది ప్రధానంగా కేంద్రానికీ, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకూ మధ్యనుండే సంబంధాలపై ప్రభావం చూపిస్తుంది. ఇక అధికార వికేంద్రీకరణ ప్రొవిన్షియల్ ప్రభుత్వాలకంటే దిగువ స్థాయిలో జరుగుతుంది. అందుకు సంబంధించిన శాసనాలను చాలావరకు ప్రొవిన్షియల్ శాసన సభలే చేస్తాయి. పరస్పరం పొసగవు అనిపించే ఈ రెండింటినీ సర్దుబాటు చేసేందుకు అధికరణం 40ని చేర్చడం ఒక ఉద్దేశపూర్వక ప్రయత్నం. 1950ల నుంచీ పంచాయితీల అభివృద్ధిని గమనిస్తే ఈ విధానం విజయవంతం కావచ్చని సూచిస్తుంది..

ప్రస్తుత రాజ్యాంగాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఆమోదించడం సర్దుబాటు సూత్రానికి అత్యంత గొప్ప ఉదాహరణగా పేర్కొనవచ్చు. కొత్తగా స్వాతంత్రం పొందిన ప్రజల ప్రథమ ఆసక్తి – తమ సొంత దృష్టిలోనూ, ప్రపంచం దృష్టిలోనూ జాతీయ గుర్తింపును పొందడం, తమ ఉనికిని చాటుకోవడం. ఒక వ్యక్తి తన సహచరుల మధ్య తన వ్యక్తిత్వం గొప్పగా గుర్తించబడాలని ఆశించినట్టే కొత్తగా ఏర్పడ్డ దేశాలు తమ జాతీయత గుర్తింపుకోసం తహతహలాడతాయి. ఇందుకు భారతదేశం మినహాయింపు కాదు. రాజ్యాంగ నిర్ణయ సభ మొదటి సమావేశంలో నెహ్రూ ఇలా అన్నారు:

'మనం ఏం చేయగలమో, ఏం సాధించాలనుకుంటున్నామో, మనం ఎటు వెళ్తున్నామో మనకు మనమే కాకుండా ఈ రాజ్యాంగ నిర్ణయ సభ వైపు చూస్తున్న వారికీ, మనల్ని గమనిస్తున్న లక్షలాది మంది భారతీయులకూ, మొత్తం ప్రపంచానికీ సూచనప్రాయంగానైనా చెప్పాల్సిన అవసరం వుంది.'[21]

భారతదేశంలో జాతీయవాదాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఎందుకంటే ఈ దేశం చాలావరకు ఆంగ్లీకరణకు గురైవుంది. దేశమూ, దేశంలోని వ్యవస్థలూ భారతీయతకు దూరమైనట్టు కొందరు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించారు. దానిని పునరుద్ధరించేందుకు ప్రత్యేక కృషి అవసరమని అనుకున్నారు.

భారతీయత ప్రాధాన్యతను గుర్తించిన రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు రాజకీయ సూత్రాల్లోనూ, నిబంధనల్లోనూ దాదాపు పూర్తిగా ఐరోపా, అమెరికా మూలాలున్న రాజ్యాంగంతో ఎలా సంతృప్తిపడతారు? ఈ రెండింటి మధ్య పెద్దగా వైరుధ్యం లేనట్టు భావించడం వల్లనే మెజారిటీ సభ్యులు ఈ రాజ్యాంగంతో సంతృప్తి పడగలిగారు. 'ఏ రాజ్యాంగమూ మరో దానితో సంబంధం లేకుండా వుండదు' అన్నారు కె.సి. శర్మ. 'ఇతర్ల అనుభవాలలోంచీ, బ్రిటిష్, అమెరికన్ రాజ్యాంగాల నుంచీ మనం లబ్ది పొందడం మంచిదే' అన్నారు ఆయన.[22] రాజ్యాంగ నిర్ణయ సభలో చాలామంది భారతీయతకూ, భారతీయేతర

*21. సిఎడి I, 5, 59. ప్రొఫెసర్ బెర్లిన్ దీనిని 'నా వర్గం, నా బృందం, నా జాతి 'ఫలానా' అని చాటుకోవాలన్న కోరికే ఈ ఆధునిక కాలంలో జాతీయవాద భావోద్వేగానికి ఒక ఆధారం'గా సూచించారు. చూ.బెర్లిన్, టూ కాన్‌సెప్ట్స్, పే.45.*

*22. సిఎడి XI,5,677.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగానికీ మధ్యనున్న వైరుధ్యాన్ని- భారతీయ పద్ధతిలో రాజ్యాంగాన్ని అమలుచేస్తూ సర్దుబాటుచేయవచ్చని భావించారు. ఉదాహరణకు ఒక నిబంధన ఐరిష్ రాజ్యాంగ పద్ధతిలో వుందనీ, భారతీయ పరిస్థితిని ఎదుర్కొనేందుకు దానిని రాజ్యాంగంలో చేర్చాల్సి వచ్చిందనీ అనుకుందాం. అప్పుడు దానంతట అదే భారతీయమైనదిగా మారుతుంది. ఆధునిక రాజ్యాంగ టెక్నిక్‌లు నిజమైన భారతదేశాన్ని కాపాడేందుకు దోహదం చేస్తాయి. ఆలోచనలరీత్యా పచ్చి సంప్రదాయవాది అయిన సేఠ్ గోవింద్ దాస్ ఈ సూత్రాన్ని ఆమోదించారు:

'ఈనాటి భారతదేశాన్ని మనలో ఏ ఒక్కరూ ఋగ్వేద కాలం నాటి భారతదేశంగా మార్చగలరని నేను అనుకోవడంలేదు. (గోవింద్ దాస్ హిందీలో మాట్లాడుతూ అన్నారు). అయితే నేను దీనిని అంగీకరిస్తూనే మన గత చరిత్ర ద్వారా వారసత్వంగా సంక్రమించిన నాగరికతనూ, సంస్కృతినీ ధిక్కరించకూడదని భావిస్తున్నాను. మన అవసరాలను తీర్చే అన్ని రకాల అంశాలనూ ఈ ఆధునిక ప్రపంచం నుంచి మనం తప్పనిసరిగా స్వీకరించాలి... మన సంస్కృతినీ, నాగరికతనూ కాపాడే రీతిలో ఆధునిక భారత దేశాన్ని నిర్మించుకోవాలి.' [23]

భారతీయేతర రాజ్యాంగాన్ని స్వీకరించినప్పటికీ తరతరాల మహోన్నత భారతీయ చరిత్రపై చిన్న మరక కూడా పడొద్దు. ఈ రెండూ విభిన్న కాలాలకూ, విభిన్న వాస్తవికతలకూ సంబంధించినవి.

సర్దుబాటుతత్వం మూలాలు భారతీయ ఆలోచనా విధానంలోనే వున్నాయి. ఆ ఆలోచనావిధానంలో పిడివాదం లేదు. స్పియర్ దీనిని 'హిందూయిజం యొక్క ఇతర ఆలోచనలను స్వీకరించే, విభిన్న ఆలోచనలతో మమేకమయ్యే ధోరణి' అని అభివర్ణించారు.[24] పిడివాదరహిత వాతావరణంలో మాత్రమే ఇది సాధ్యమవుతుంది. భారతీయ (హిందువులూ, ముస్లింల) జీవన విధానానికి ఇదే ప్రాతిపదిక అయింది. 'భారతదేశంలో మతం పిడివాదంతో కూడినది కాదు.' అంటారు సర్వేపల్లి రాధాకృష్ణన్. 'ఇదొక హేతుబద్ధ సంయోజనం. తాత్వికత అభివృద్ధి చెందినాకొద్దీ అది కొత్త భావనలను సమీకరించుకుంటుంది. ఇది ప్రయోజనాత్మక పద్ధతి. స్వభావరీత్యా తాత్కాలికమైనది.'[25] అన్ని ఆలోచనలనూ అరమరికలు లేకుండా పరిశీలించే వైఖరి మూలంగానే సర్దుబాటు సాధ్యమయింది. కొత్త ఆలోచనలను భారతీయులు ఎప్పుడూ దూరంగా వుంచరు.

పిడివాదానికి తావులేకుండా, వివిధ స్థాయిల్లో ఆలోచించగలిగే సామర్థ్యం, సంకుచితత్వంతో ఊహాగానాలకు లొంగ నిరాకరించే గుణం భారతీయ సమాజమంతటా వ్యాపించి వుంది. 'భారతదేశపు వేలాది సంవత్సరాల గత చరిత్ర తన ఐక్యతనూ, తన

---

*23. సిఎడి XI,4,611*

*24. స్పియర్, ఇండియా, పే.39.*

*25. రాధాకృష్ణన్, ఇండియన్ ఫిలాసఫీ, I, పే.25-26.*

Poor Students Book - Free Cost Education

జీవశక్తినీ, తన సంస్కృతినీ అనుకూలంగా మలచుకునే నేర్పునూ చాటిచెబుతుంది' అని రాశారు నెహ్రూ.[26] సాధారణంగా భారతీయులు, అట్లాగే రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు వీటిని చారిత్రక వాస్తవంగానూ, జాతికి శక్తినిచ్చే నిరంతర ఆధారంగా భావిస్తారు. సహజంగానే వాళ్లు వీటిని రాజ్యాంగ నిర్మాణంలో పాటించారు.

## ఎంపిక, మార్పులు చేసే నైపుణ్యం

రాజ్యాంగ నిర్ణయ సభ 1947లో సరికొత్త రాజ్యాంగ సూత్రాలను కనుగొనాల్సి వస్తే చాలా కష్టమయ్యేది లేదా అసాధ్యమయ్యేది.[27] భారత రాజ్యాంగాన్ని పైపైన చూస్తే చాలావరకు ఇతర రాజ్యాంగాలనుంచి సూత్రాలను స్వీకరించినట్టు కనిపిస్తుంది. రాజ్యాంగ నిర్ణయ సభ కేవలం అనుకరించింది అనడానికి వీలులేదు. సేకరించిన నిబంధనలను భారతీయ పరిస్థితులకు అనుగుణంగా మలవాల్సి వుంటుంది. సభ చేసిన కృషిని పరిశీలిస్తే ఎంపిక చేయడంలోని నైపుణ్యం, వాటి మార్పులోని నాణ్యత కనిపిస్తుంది. ఆ రెండింటిలోనూ సృజనాత్మకతకూ, సహజత్వానికీ, విజయానికీ, వైఫల్యానికీ అవకాశాలున్నాయి. విదేశీ లోహాన్ని స్వదేశీ నాణెంగా మలచినట్టు రాజ్యాంగ నిర్ణయ సభ ఈ పనిని విజయవంతంగా పూర్తిచేసింది, .

ఎంపిక, మార్పులకు ఒక ఉదాహరణ రాజ్యాంగ సవరణ. రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందించిన మూడు యంత్రాంగాలు అనూహ్యంగా రాజ్యాంగాన్ని సరళంగా మార్చడంతోపాటు రాష్ట్రాల హక్కులకు రక్షణ కల్పించాయి. సమాఖ్య విధానాన్ని, బ్రిటిష్ పార్లమెంటరీ వ్యవస్థను తమ రాజ్యాంగానికి ప్రాతిపదికగా చేసుకున్న ఏ ఇతర దేశంలో కన్నా ఈ సవరణ ప్రక్రియ భారతదేశంలో బాగా పనిచేసింది. రాజ్యాంగ నిర్ణయ సభ ముందుచూపు గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అది భాషకు సంబంధించిన అంశాన్నీ,

---

*26. నెహ్రూ, యూనిటీ ఆఫ్ ఇండియా, పే.17. ముస్లింలను తనలో కలుపుకోలేని భారత అసమర్థత, చివరకు దేశ విభజన మొత్తం సర్దుబాటు భావనను చెల్లకుండా చేసిందని చెప్పవచ్చు. దీనికి రెండు సమాధానాలున్నాయి. మొదటిది సులువైనది: భారతదేశంలో ముస్లింల వేరుగావుండేతత్వం చివరికి దేశ విభజన అనే సాంస్కృతిక, రాజకీయ విడాకులకు దారితీసింది. ఇందులో ప్రధాన వైఫల్యం చాలావరకు భిన్న శక్తులతో సర్దుబాటు కుదుర్చుకోలేకపోయిన హిందూ భారతదేశానిదే. అయితే ఈ సమాధానం పూర్తిగా నిజం కాదు. అందువల్ల మనం రెండో సమాధానాన్ని పరిశీలించాలి. భారత దేశంలోకి చొచ్చుకొచ్చిన కొత్త రాజకీయ, మతతత్వ శక్తులపట్ల మొదట్లో హిందూమతపు ఆత్మరక్షణాత్మక ప్రతిస్పందన మొఘల్ సామ్రాజ్య పరిపాలనా కాలంలో అక్బర్ తదితర చక్రవర్తుల పరిపాలన కింద తగ్గిపోతూ వచ్చింది. 1830 నుంచి 1947 మధ్య కాలంలో తొలుత ఔరంగజేబు, ఆతరువాత ఎక్కువగా బ్రిటిష్ పరిపాలన అడ్డుకోకపోయివుంటే సర్దుబాటు చోటుచేసుకుని వుండేది.*

*27. డా.బి.ఆర్.అంబేద్కర్ ఉద్దేశం ప్రకారం 'ఆలస్యంగా రూపొందించిన రాజ్యాంగంలో ఏమైనా కొత్త విషయాలు వున్నాయంటే అవి తప్పులను (మునుపట) తొలగించేందుకు చేసిన మార్పులు, ఆ రాజ్యాంగం దేశ అవసరాలకు అనుగుణంగా వుండేట్టు చూడటమే'. సిఎడి VII, I, 37*

Poor Students Book - Free Cost Education

కొత్త రాష్ట్రాల ఏర్పాటు, రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించడం, యూనియన్‌లో విలీనం చేసుకోవడం అనే అంశాన్నీ పార్లమెంటు నిర్ణయానికి వదిలివేయడం. అనేక ప్రావిన్సుల పునర్వ్యవస్థీకరణ, రాష్ట్రాల పేర్ల మార్పు, సంస్థానాలవిలీనం, దేశవ్యాప్తంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ (1956) మొదలైనవాటిని సభ ముందే ఊహించింది. 1935 చట్టం రూపంలో సభకు ఇందుకు సంబంధించిన పూర్వోదాహరణ వుంది. అప్పుడు బ్రిటిష్ సింధ్, ఒరిస్సా ప్రావిన్సులను కొత్తగా ఏర్పాటు చేసింది. అయితే రాజ్యాంగ నిర్ణయ సభ మరింత ముందుచూపుతో వ్యవహరించి అలాంటి ఒత్తిళ్లు ఎదుర్కొనేందుకు ఒక సేఫ్టీ వాల్వును ఏర్పాటు చేసింది. కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేసేందుకు (తద్వారా ప్రస్తుత రాష్ట్రాల ను మార్చేందుకు) రాజ్యాంగ సవరణ అవసరం లేకుండా కేవలం పార్లమెంటు సాధారణ మెజారిటీతో నిర్ణయం తీసుకునే విధంగా ఒక విధానాన్ని పొందుపరిచింది. ఇది ఆస్ట్రేలియా, నైజీరియా ఉదాహరణలకు పూర్తి విరుద్ధంగా వుంది. అక్కడ కొత్త రాష్ట్రాల ఏర్పాటు విషయంలో రాజ్యాంగ పరంగా అనేక ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తోంది.

రాజ్యాంగంలోని సమాఖ్య నిబంధనలు 1935 చట్టం నుంచి స్వీకరించినవన్న భావన వల్ల రాజ్యాంగ నిర్ణయ సభ సృజనాత్మకత చాలావరకు వెలుగులోకి రావడం లేదు.[28] రాజ్యాంగం, 1935 చట్టంలలోని రెండు సమాఖ్య వ్యవస్థల మధ్య పోలికలు ఎక్కువగానే వున్నప్పటికీ శాసనాధికార జాబితా విధానాన్ని; రెవెన్యూ వసూలు, పంపిణీలకు సబంధించిన అనేక నిబంధనలనూ అలాగే కొనసాగించారు. సభ వాటిలో కీలకమైన మార్పులు చేసింది. మాజీ సంస్థానాలను సమాఖ్య వ్యవస్థలోకి తీసుకొచ్చి వాటికి ప్రావిన్సుల మాదిరి హోదాను కల్పించింది. సమాఖ్య పరిధిలో అభివృద్ధిచెందేందుకు జాతీయ ప్రణాళికను రూపొందించింది. రాష్ట్రాల ప్రయోజనాలను పరిరక్షించేందుకు, రెవెన్యూ నిబంధనలను సరళం చేసేందుకు ఫైనాన్స్ కమిషన్లను సృష్టించింది. ఇక్కడ నిబంధనలు కాపీ చేయడమో, మార్పులు చేయడమో ముఖ్యాంశం కాదు– కొత్తగా స్వాతంత్ర్యం పొందిన ఒక దేశంలోని ప్రావిన్షియల్ నాయకులు స్వచ్ఛందంగా కఠిన సమాఖ్య వ్యవస్థను స్వీకరించడం కీలకమైనది. ఆ కఠిన సమాఖ్య వ్యవస్థ నిజానికి బలమైన, కేంద్రీకరించబడిన, వలసవాద పరిపాలనకు మద్దతుగా రూపొందించబడింది. ఆ వ్యవస్థను బ్రిటిష్ భారతదేశం మీద రుద్దింది. అయితే స్వతంత్ర భారత ప్రజలకు దేశ అవసరం గురించి తెలుసు కాబట్టి తమకోసం సహకార సమాఖ్య వ్యవస్థను ఎంచుకున్నారు. కొన్ని కొత్త స్వతంత్ర రాజ్యాలు అంత:కలహాలను పెంచుతాయని కఠిన సమాఖ్యను కూడా తిరస్కరించినా భారతీయులు దానిని పట్టించుకోలేదు.

---

*28. 1935 చట్టంలోని సమాఖ్య నిబంధనలు చాలా వరకు అధినివేశ రాజ్యాల రాజ్యాంగాల నుంచి స్వీకరించినవనీ, పందొమ్మిదివందల ఇరవైలలో కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి సమాఖ్య రాజ్యాంగం కావాలని పిలుపునిచ్చిందనీ ఎవరైనా చెప్పొచ్చు.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ కొన్ని నిబంధనలను ఇతర రాజ్యాంగాల నుంచి స్వీకరించడంలోనే కాదు తిరస్కరించడంలో కూడా సృజనాత్మకతను కనబరిచింది. తొలిసారిగా భారతీయులను రాజకీయంగా 'సమైక్యం' చేసే రాజ్యాంగాన్ని రూపొందించేందుకు 1935 చట్టంలోని చాలా అంశాలను సభ తిరస్కరించింది. ఇప్పటివరకూ భారతదేశంలో మతపరంగానూ ఇతరత్రానూ అల్పసంఖ్యాక వర్గాలుగా వున్నవారందరినీ ఒక్కతాటిపైకి తీసుకురాగలిగింది. అందుకు మొదటి ప్రపంచ యుద్ధానికి పూర్వపు ఐరోపా రాజ్యాంగాల్లోని అల్పసంఖ్యాక వర్గాల నిబంధనల వివరాలకు, అదేవిధంగా 1935 చట్టంలోని జిత్తులమారి నిబంధనలకు అతీతంగా వెళ్లింది. బి.ఎన్.రావు రూపొందించిన రాజ్యాంగ పూర్వోదాహరణల వల్ల సభ్యులకు వాటిపై మంచి అవగాహన ఏర్పడింది.

1935 చట్టం అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమం పట్ల అటు తెలివైన లెక్కలతో, ఇటు నిజమైన సానుభూతితో వారికి రాజకీయ అస్తిత్వాన్ని కల్పించడం ద్వారా ముఠాలను ప్రోత్సహించింది.[29] ఇంతకు ముందే గమనించినట్టు 1935 చట్టం నిర్వాహక ప్రాతినిధ్యం, ప్రత్యేక ఓటర్ల సముదాయాలు, రిజర్వుడు సీట్లు, వెయిటేజి వంటి రాజ్యాంగపరమైన వెసులుబాట్లను కల్పించింది. సమాఖ్య చట్టసభకు సంబంధించిన ప్రజాప్రాతినిధ్యపు దిగువ సభలో ఆనాడు కుల/మతపరమైన, కార్యనిర్వాహకపరమైన ప్రాతినిధ్యానికి సంబంధించి పదకొండు రకాల తరగతులకు చెందిన రిజర్వుడు సీట్లు వుండేవి. వాటికి సభ్యులను సాధారణ పద్ధతిలోనూ, పరోక్ష పద్ధతిలోనూ, ప్రత్యేకంగా ప్రావిన్షియల్ దిగువ సభలలోని ఆయా ప్రత్యేక ఓటర్ల బృందాలద్వారా ఎన్నుకునేవారు. ఈవిధంగా ముఠాలను ప్రోత్సహిస్తూ బ్రిటిష్ వలస పాలన ద్వంద్వ విధానాన్ని చట్టబద్ధం చేసుకుంది. దేశీయ అల్పసంఖ్యాక వర్గాల వారిని దేశీయ అధికసంఖ్యాకుల బారినుంచి రక్షించడం అన్న పేరుతో ఇరువర్గాలకూ స్వాతంత్ర్యాన్ని నిరాకరించింది.

అన్నింటికంటే ఎక్కువగా జాతీయ ఐక్యతను పెంపొందించాలని భావించి రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు పై విధానాలను తిరస్కరించారు. దిగువ సభల్లో పరోక్ష పద్ధతి ఎన్నికల స్థానంలో ప్రత్యక్ష పద్ధతి ఎన్నికలను ప్రవేశపెట్టారు. ప్రత్యేక ఓటర్ల సముదాయాలను తొలగించి ఉమ్మడి నియోజక వర్గాలను నెలకొల్పారు. వెయిటేజీని నిర్మూలించి షెడ్యూల్డ్ కులాలకు, షెడ్యూల్డ్ తెగలకు మాత్రమే రిజర్వుడు సీట్లను కల్పించారు. 'మతతత్వ డిమాండ్లను గుర్తించడమంటే మతతత్వాన్ని బలోపేతం చేయడమే' అన్న జెన్నింగ్స్ మాటలను

*29. భారత ఐక్యత పట్ల బ్రిటన్ ప్రతికూల వైఖరి ఊహించిందే. ఎందుకంటే భారతదేశాన్ని ఐక్యం చేసే మార్గం బ్రిటన్ అధికారాన్ని కూలదోసే మార్గమవుతుంది. అందుకే ముఠాలను ప్రోత్సహిస్తూ తమ అధికార సమతుల్యతను కాపాడుకోవడమే బ్రిటన్ ముందున్న తెలివైన విధానంగా వుండింది. భారతదేశంలో ముఠాలనూ, మతతత్వాన్నీ బ్రిటిష్ సృష్టించలేదు కానీ వాటి విధానాలూ ఆమాటకొస్తే వాటి ఉనికే బ్రిటిష్‌కు గొప్ప ఉత్తేజాన్నిచ్చింది. మామూలుగా చెప్పాలంటే ఆ విషయంలో భారతీయులే తమ పతనాన్ని కొనితెచ్చుకున్నారు, అదొక విషాదం.*

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ విశ్వసించింది.[30] అందువల్లనే మతతత్వ డిమాండ్లను పట్టించుకోలేదు. దేశ విభజన కారణంగా భారతదేశంలోని ముస్లింల సంఖ్య భారీగా తగ్గిపోవడంవల్ల రాజ్యాంగ నిర్ణయ సభ పని సులువైందనడంలో సందేహం లేదు. దేశ విభజననాటి చేదు అనుభవాలు మతపరమైన శాంతి ఆవశ్యకతను కచ్చితంగా చాటిచెప్పింది. మత ఐక్యత పట్ల సభకున్న సానుకూల దృక్పథం ప్రధానంగా భారతీయులకు తమ సమస్యలతో పరిష్కరించుకునే స్వేచ్ఛ వుందన్న భావనలోంచి ఏర్పడింది.

ఇతర రాజ్యాంగాలలోంచి నిబంధనలను ఎంపికచేసుకోవడాన్ని, వాటిని సవరించడాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ ఎంతో నైపుణ్యంతో చేసింది. ఇంకా సభ ఏర్పడక ముందు సభ సచివాలయం బి.ఎన్.రావు పర్యవేక్షణలో రాజ్యాంగ పూర్వోదాహరణలను క్రోడీకరిస్తున్నప్పుడే ఈ పని మొదలయింది. బి.ఎన్.రావు ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధిగా నియమితులై న్యూయార్క్‌కు వెళ్లేంత వరకూ రాజ్యాంగ నిర్ణయ సభ ముసాయిదా రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నంతకాలం సభ ఆయన సలహాలను స్వేచ్ఛగా తీసుకుంటూనే వుంది. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ద్వారా సభలో స్థానం పొందిన కాంగ్రెసేతర ప్రతినిధులు ఎ.గోపాలస్వామి అయ్యంగార్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, డా.బి.ఆర్.అంబేద్కర్ వంటి ప్రతిభావంతుల సహకారాన్ని కూడా సభ స్వీకరించింది. డా.బి.ఆర్.అంబేద్కర్ నేతృత్వంలోని కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ, జాన్ మత్తయ్ నేతృత్వంలోని ఆర్థిక మంత్రిత్వ శాఖ అందించిన సహకారానికి ఎంతో ప్రాధాన్యత వుంది. వాళ్ళిరువురూ స్వయంగా శాసన సభా పక్ష సమావేశాల్లో పాల్గొనేవారు. ఇతర కేంద్ర మంత్రిత్వ శాఖలు కూడా రాజ్యాంగ నిర్ణయ సభకు పెద్ద సంఖ్యలో నివేదికలు సమర్పించాయి. ఇవికాక ప్రొవిన్షియల్ ప్రభుత్వాల నుంచి రెవెన్యూ, పన్నులు, ప్రాథమిక హక్కులు మొదలుకొని షెడ్యూల్డ్ కులాల, తెగల జాబితాల్లో ఏయే గ్రూపులుండాలి వంటి అనేక అంశాలపై వందల సంఖ్యలో సలహాలు సూచనలు వచ్చాయి. అదేవిధంగా రాజ్యాంగంలోని ఆర్థిక నిబంధనలు, భాషా ప్రయుక్త రాష్ట్రాల సమస్య, సుప్రీంకోర్టు అధికారాలు, పౌరసత్వ అధికరణం మొదలైన వాటిపై 'నిపుణుల' కమిటీ నివేదికలు సభకు అందేవి. వీటన్నింటినీ సక్రమంగా క్రోడీకరించడమే దేశ పాలనానుభవానికి అసలైన పరీక్ష. సభలోని దాదాపు సభ్యులందరూ అందులో వివిధ స్థాయిల్లో పాలుపంచుకున్నారు. ఇంతకు ముందే గమనించినట్టు కొందరు నేతల ద్వంద్వ పాత్రలు నిర్వహిస్తున్న ఫలితంగా సంక్రమించిన ప్రత్యక్ష అవగాహన రాజ్యాంగంలోని వస్తువుపై వస్తుపరంగా ప్రభావం చూపింది.

ప్రజా సంస్థలు, ప్రైవేటు వ్యక్తులు కూడా గణనీయమైన సంఖ్యలో తమ తమ అభిప్రాయాలను రాజ్యాంగ నిర్ణయ సభకు పంపించారు. అలాంటి సంస్థల్లో ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ , ప్రైవేటు కంపెనీలు, బార్ అసోసియేషన్లు, భాషా

*30. జెన్నింగ్స్, సమ్ కారక్టెరిస్టిక్స్, పే.65.*

Poor Students Book - Free Cost Education

సంఘాలు, ఆసక్తీ అవగాహనా వున్న ప్రైవేటు వ్యక్తులు – అల్పసంఖ్యాక వర్గాల హక్కుల వంటి అంశాలపై రాజ్యాంగ నిర్ణయ సభకు అనేక లేఖలు రాశారు. ప్రాథమిక హక్కులు, అల్పసంఖ్యాక వర్గాల హక్కుల మీద కొన్ని వేల సూచనలు వచ్చాయి. 'కల్కి భగవాన్'నుంచి కూడా కొన్ని లేఖలు వచ్చాయి. వాటి మీద 'ఎస్.ఆర్.చారి, దైవాంశ సంభూతుడు' అన్న సంతకాలు వున్నాయి.[31] రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయం దాదాపు అన్ని లేఖలకూ అవి అందినట్టు రశీదులు పంపింది. ముసాయిదా కమిటీకోసం లేదా సభ నేతలకోసం తరచూ వాటన్నింటినీ సమీక్షించింది. సభ మీద వాటి ప్రభావం ఏమేరకు వుందో అంచనా వేయడం కష్టం. కొన్ని సలహాలను సభ పూర్తిగా తిరస్కరించింది. తమకు చట్టసభల్లో కార్యనిర్వాహక ప్రాతినిధ్యం కల్పించాలని ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ వారు చేసిన విజ్ఞప్తుల్లాంటివి అందులో వున్నాయి. అయితే కొన్ని హక్కుల నిబంధనలను సరళీకరించాలని న్యాయవాదులు, న్యాయమూర్తులు, ఇతరుల నుంచి వచ్చిన ఒత్తిళ్లను ఆమోదించారు. అనేకమంది బయటి వ్యక్తుల నుంచి వచ్చిన సూచనలు అంతకు ముందు సభ్యుల పరిశీలనలో లేవా అంటే చెప్పలేం. వివిధ అంశాలపై ప్రజాభిప్రాయం ఎంత బలంగా వుందో వారు స్పష్టంగా గ్రహించినట్టు అనిపిస్తుంది. ఆవిధంగా తమ ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారనీ, కొన్ని నిబంధనల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం వుందనీ రాజ్యాంగ నిర్ణయ సభ తన సభ్యులను హెచ్చరించేందుకు అవి దోహదం చేశాయని భావించవచ్చు. సభ సమాఖ్య విధానాన్ని, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ఎంపికచేయడం మీద విమర్శలు రాలేదు కాబట్టి రాజ్యాంగ పరమైన నిబంధనలను అప్పుతెచ్చుకోవడం పట్ల వ్యతిరేకత లేదని సభ్యులు భావించేందుకు, తమ పనిని సమర్థవంతంగా పూర్తిచేసేందుకు దోహదం చేసింది.

ఒక రాజ్యాంగ సంస్థ సంకల్పానికి ఆ రాజ్యాంగ లక్ష్యాలలోని ఉదాత్తత కొలబద్ధ అయితే ఆ ఆదార్శాలను సాధించేందుకు ఉద్దేశించిన నిబంధనల కార్యసాధకత దాని నైపుణ్యానికి కొలబద్ధ అవుతుంది. తను రూపొందించే రాజ్యాంగం భారతీయులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అందించాలని రాజ్యాంగ నిర్ణయ సభ ఆశించింది. రాజ్యాంగం భారతదేశాన్ని పునరుజ్జీవింపజేయాలని కోరుకుంది. ఈ లక్ష్యాల సాధనకు రాజ్యాంగం దోహదం చేస్తోందని గత పధ్నాలుగు సంవత్సరాల అనుభవాలు సూచిస్తున్నాయి. కాబట్టి రాజ్యాంగంలో విదేశీ మూలాలున్నయన్నది ముఖ్యం కాదు. జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా వాటిని తీర్చిదిద్దారా లేదా అన్నదే ఇక్కడ ప్రధానం.

---

*31. ప్రజల నుంచి వచ్చిన లేఖలు అనేక సంకలనాల్లో వున్నప్పటికీ వాటిని మొత్తంగా లా మినిస్ట్రీ ఆర్కైవ్స్‌లో చూడవచ్చు.*

Poor Students Book - Free Cost Education

## రాజ్యాంగంపై విమర్శలు

భారత అవసరాలకోసం విదేశీ పూర్వోదాహరణలను స్వీకరించాలని రాజ్యాంగ నిర్ణయ సభలోని మొత్తం సభ్యులు ఏమీ అనుకోలేదు. కొందరు సభ్యులు రాజ్యాంగం గనక సూత్రాల్లో కాకపోయినా రూపంలోనైనా మరీ 'భారతీయేతరంగా', మరీ 'పరాయి'గా వుంటే విజయవంతం కాదని భావించారు. మరికొందరు ముఖ్యంగా బ్రిటిష్ రాజ్యాంగ నిపుణుడు సర్ ఐవర్ జెన్నింగ్స్ బ్రిటిష్ పూర్వోదాహరణ మీద ఆధారపడటాన్ని సమర్థిస్తూనే, అది నిబంధనలను సరిగా ఎంపికచేసి స్వీకరించలేదనీ, రాజ్యాంగం మామూలుగా చెప్పాలంటే మరీ పెద్దదిగా, సంక్లిష్టంగా వుందనీ విమర్శించారు. ఇప్పుడు మనం ఈ అభిప్రాయాలను పరిశీలిద్దాం.

ప్రధానంగా విదేశీ మూలాలున్న రాజ్యాంగం భారతదేశంలో పనిచేయదు అన్న భయం, సాధారణ అభిప్రాయం తరచూ వ్యక్తమయింది. 'ఏ ఆదర్శాలపై ఆధారపడి ముసాయిదా రాజ్యాంగం రూపొందించబడిందో ఆ ఆదర్శాలకు భారతీయ ప్రాథమిక స్ఫూర్తితో ఎలాంటి సంబంధమూ లేదు' అని ఒక సభ్యుడు ఆరోపించారు. 'నేను కచ్చితంగా చెప్తున్నాను. ఇది మనకు సరైన రాజ్యాంగం కాదని నిరూపితమవుతుంది. అమలులోకి వచ్చినవెంటనే విఫలమవుతుంది' అన్నాడు.[32] 'మనం వీణ లేదా సితార సంగీతాన్ని కోరుకున్నాం. కానీ ఇక్కడ ఇంగ్లీషు బ్యాండు మేళం మోగుతోంది' అని మరో సభ్యుడు విమర్శించారు.[33] 'ఇదొక బానిసత్వ అనుకరణ. లేదంటే పాశ్చాత్య ప్రపంచానికి దాసోహం చేయడం' అంటూ ఇంకొక సభ్యుడు రాజ్యాంగ స్వభావాన్ని వర్ణించాడు.[34]

భారత దేశ 'జ్ఞాన సంపదను', 'ప్రాచీన రాజనీతి'ని రాజ్యాంగంలో చేర్చలేదని లేదా వాటికి ప్రాతినిధ్యం కల్పించలేదనేదే ఈ విమర్శకులందరి ఫిర్యాదు. తద్వారా భారత దేశం తన గుర్తింపును కాకపోయినా తన వారసత్వ సంపదను కోల్పోయిందన్నారు. భారత దేశం తప్పనిసరిగా భారతీయ వ్యవస్థల ద్వారానే పరిపాలించబడాలన్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ దేశీయ వ్యవస్థలనూ, గాంధీ బోధనలనూ పట్టించుకోకుండా తప్పు మార్గంలో పయనించింది అన్నారు.

---

*32. సిఏడి XI, 4, 613; ఎల్. సాహు.*

*33. పై దానిలోనే పే.616; కె.హనుమంతయ్య.*

*34. సిఏడి VII, 2, 242; లోక్‌నాథ్ మిశ్రా. ఆనాటి కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీ (లెజిస్లేటివ్)కి, ఆతరువాత లోక్‌సభకు స్పీకర్‌గా పనిచేసిన జి.వి.మౌలాంకర్ కూడా రాజ్యాంగం దేశ 'ప్రవృత్తి'కి సరిపడుతుందా అని సందేహించారు. భారతదేశంలో రాజకీయ చైతన్య స్థాయి చాలా తక్కువని, అందువల్ల ప్రజాస్వామిక రాజ్యాంగం పనిచేయదనీ మౌలాంకర్ భావించారు. చూ. ది హిందుస్థాన్ టైమ్స్, 15 సెప్టెంబర్, 1949. ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ప్రవేశపెడితే కాలం గడిచినా కొద్దీ రాజ్యాంగ మనుగడకు కావలసిన రాజకీయ చైతన్యం అదే పెరుగుతుందని నెహ్రూ, పటేల్‌ల మాదిరిగా మధ్యపెట్టేందుకు మౌలాంకర్ ఇష్టపడలేదు.*

Poor Students Book - Free Cost Education

అయితే దేశ 'జ్ఞాన సంపదను' రాజ్యాంగం ప్రతిబింబించడంలేదని సభ్యులు ఫిర్యాదు చేసినప్పటికీ వాళ్లు 'గాంధేయ' రాజ్యాంగానికి అనుకూలతను ఏమీ వ్యక్తం చేయలేదు. అసలు 'జ్ఞాన సంపద' అంటే ఏమిటో వారు వివరించలేదు. కారణాలు వారికీ స్పష్టంగా తెలియదు. ఈ సందర్భంగా సభలో గానీ బయటగానీ ఏ ఒక్కరూ 'భారతీయత'ను స్పష్టంగా నిర్వచించలేదు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్), హిందూ మహాసభ వంటి పక్కా హిందూ సంస్థలు కూడా పార్లమెంటరీ ప్రభుత్వాన్ని కాల్పనిక 'హిందూ రాజనీతి'కి విరుద్ధంగా వుందంటూ ఏమీ సవాలు చేయలేదు. హిందూ మహాసభ ప్రతిపాదించిన రాజ్యాంగం కూడా రూపంలో పార్లమెంటరీపరమైనదే. రాజ్యాంగం భారతీయమైనది కాదనో లేక భారత వ్యతిరేకమైనదనో ప్రకటించాలంటే ఆ పనిని వక్రమార్గంలో చేయాల్సిందే.

రాజ్యాంగంలో చాలా భాగం భారతీయేతరమైనదే. అయితే దీనర్థం రాజ్యాంగం భారత వ్యతిరేకమైనదనో లేక భారతీయ ఆలోచనా విధానానికీ, ఆచరణకూ సరిపడనిదనో కాదు. నిజంగా రాజ్యాంగంలోని భావనలకూ, 'హిందూ సంప్రదాయిక' విలువలకూ లేదా ఈనాటి 'భారతీయ సంప్రదాయానికీ' మధ్య పొసగని అంశాలు వున్నట్టయితే... రాజ్యాంగం నిజంగా భారత వ్యతిరేకమైనదీ ప్రభుత్వానికి ప్రాతిపదికగా వుండతగనిదే అయితే... ఈ పాటికి దాని అసమగ్రత, సమాజం పట్ల దాని ప్రతికూలత కచ్చితంగా బయటపడివుండేవే; సంప్రదాయ వాదులనుంచి (కొందరు వీరిని అభివృద్ధి నిరోధకులు అంటారు) ఈ పాటికి ప్రతికూల స్పందన వచ్చి వుండేదే. ఇప్పటివరకూ అలాంటి ప్రతికూల స్పందన ఏదీ లేదు. పైగా భారత ప్రజలు– ఫాక్టరీ కార్మికులు, నాగలి పట్టిన రైతులు ఎవరైనా కావచ్చు– భారత రాజ్యాంగ లక్ష్యాలు తమకు మెరుగైన జీవితాన్ని ప్రసాదిస్తాయని భావిస్తున్నారు. బహుశా వారికి తాము ఎక్కడి నుంచి వచ్చామో, తమ మూలాలేమిటో తెవియదేమో మరి. వాళ్లంతా ఎంతో ఉత్సాహంగా రాజ్యాంగ సదుపాయాలైన వయోజన ఓటు హక్కు, న్యాయ వ్యవస్థ, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు మొదలైన వాటిని తమ ఆశయాలను సాధించే సాధనాలుగా వినియోగించుకుంటున్నారు.

విశేషం ఏమిటంటే అత్యధిక భారతీయులు – సంప్రదాయిక జీవనంతో వారికి ఎంత గాఢమైన అనుబంధం వుందన్నదానితో నిమిత్తం లేకుండా– సంప్రదాయిక రాజకీయాల పట్ల ఆసక్తి చూపించలేదు. పైగా వాటిని కొద్ది మంది ఉన్నవాళ్లు అనేకమంది లేనివాళ్ల మీద చేసే పెత్తనంగా భావించారు. సంప్రదాయిక జీవనానికీ, సంప్రదాయిక రాజకీయాలకూ మధ్య విధిగా సంబంధం వుండాల్సిన పనిలేదని అర్థం చేసుకున్నారు. సాధారణంగా భారతీయులు పెరిగిన రాజకీయ, సామాజిక స్వేచ్ఛకు అనుకూలంగా, సంప్రదాయంలోని అనేక వ్యక్తిగత అంశాలను వదిలించుకునేందుకు ప్రజాస్వామిక రాజకీయాలను ఉపయోగించుకోవాలని అంతకంతకూ ఎక్కువ ఉత్సాహపడుతున్నట్టు కనిపిస్తుంది. రాజ్యాంగం భారత వ్యతిరేకమైనది అని విమర్శిస్తున్న వాళ్ళు అది భారత

Poor Students Book - Free Cost Education

దేశంలో ఒక లౌకిక ప్రజాస్వామ్యాన్ని నెలకొల్పిందనీ, అది సత్యాగ్రహం, నిరాహారదీక్ష, వినోభా భావే భూదాన ఉద్యమం వంటి భారతీయ రాజకీయ రూపాలను అనుమతించిందన్న వాస్తవాన్నీ విస్మరిస్తున్నారు.[35] రాజ్యాంగం భారత వ్యతిరేకమైనది అన్న విమర్శ కంటే ఈ వాస్తవమే చారిత్రక సమ్మేళనానికి, భారతీయులు గర్వంగా చెప్పుకునే సర్దుబాటు స్ఫూర్తికీ ప్రాతినిధ్యం వహిస్తోంది.

ముఖ్యంగా సర్ ఐవర్ జెన్నింగ్స్ లాంటి వాళ్లు భారత రాజ్యంగం మరీ పెద్దగా విపులంగా, మరీ కఠినంగా వుందని విమర్శించారు.[36] రాజ్యాంగం పెద్దదిగా, విపులంగా వుందన్న మాట నిజమే. అయితే కఠినంగా వుందన్న విషయం మాత్రం ఋజువు కాలేదు. రాజ్యాంగంలో నిబంధనలను సవివరంగా పొందుపరచడం పట్ల అత్యధిక రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు సంతోషంగా వున్నారు. ప్రాథమిక ప్రాధాన్యత వున్న అశాలను రాజ్యాంగంలో కచ్చితంగా విపులంగా పొందుపరిచారు. అవి మామూలు శాసనం పద్ధతిలో వుండకూడదని భావించారు. ఉదాహరణకు ప్రజా సేవలకూ, న్యాయ వ్యవస్థకూ సంబంధించిన నిబంధనలు – ఆ సేవల మరియు న్యాయ వ్యవస్థ స్వేచ్ఛ పార్లమెంటు పరిధికి అతీతంగా వుండాలని భావించి వాటికి ప్రత్యేక పవిత్రతను కల్పించారు. న్యాయ వ్యవస్థ నిబంధనలను ఒక జుడికేచర్ యాక్టుకు వదిలివేయకూడదని సభ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఆ నిబంధనలను రాజ్యాంగంలో పొందుపరిచారు. డా.బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో అలా విపులంగా వుండటం అవసరమనీ లేకుంటే స్వరూపం మార్చకుండా, కేవలం వర్తింపజేసే పద్ధతిని మార్చి 'రాజ్యాంగాన్ని తెలివిగా అడ్డుకునే అవకాశం వుంటుంది' అన్నారు.[37] ఈవిధంగా రాజ్యాంగాన్ని దెబ్బతీసే అవకాశాలను తగ్గించేందుకే వాటిని రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచేందుకు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. డా.అంబేద్కర్ అనుమానం సరైనదో కాదో మనకు తెలియదు కానీ రాజ్యాంగం విపులంగా వుండటం వల్ల అది సమర్థవంతంగా పనిచేయకుండా ఏమీ అడ్డుకోలేదు. కాబట్టి అంబేద్కర్ అతి జాగ్రత్త వల్ల ఎలాంటి నష్టమూ జరుగలేదు.

రాజ్యాంగంలో రకరకాల వివరాలు పొందుపరచడానికి మరో కారణం బ్రిటిష్ ప్రభుత్వం నుంచి స్వతంత్ర భారత ప్రభుత్వానికి అధికార మార్పిడి సజావుగా జరగాలనీ, తద్వారా పరిపాలనా సామర్థ్యం నిగ్గుతేలాలనీ రాజ్యంగ నిర్ణయ సభ సభ్యులు భావించడమే. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రాజ్యాంగ చట్టానికి సంబంధించిన సుస్థిరమైన

---

*35. ఈ అంశం మీద మరింత సమాచారానికి చూ. మోరిస్ జోన్స్, పార్లమెంట్ ఇన్ ఇండియా, పే. 37–38.*

*36. జెన్నింగ్స్, సమ్ కారక్టెరిస్టిక్స్, పే. 9–16.*

*37. సిఎడి VII, 1, 38. ఈ అంశంపై డా.బి.ఆర్.అంబేద్కర్ అభిప్రాయాలను మరింతగా తెలుసుకునేందుకు అధ్యాయం 1 చూడండి.*

Poor Students Book - Free Cost Education

వ్యవస్థ వారసత్వంగా లభించింది. విశాల సూత్రాల ప్రాతిపదికన రాజ్యాంగాన్ని రూపొందించిన తరువాత రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఆ వారసత్వ వ్యవస్థను శాసనాల రూపంలో వినియోగించుకోవడం ప్రమాదకరం కాకపోయినా కష్టం అనిపించవచ్చు. ఒక అనిశ్చిత రాజకీయ వాతావరణంలో ఉపయుక్తమైన పూర్వోదాహరణను వాళ్లు ఎందుకు వదులుకోవాలి? రాజ్యాంగం విపులంగా వుంటే వాటి అర్థం, ఉద్దేశం విషయంలో న్యాయపరమైన వివాదాలు తగ్గుతాయే తప్ప పెరగవని కూడా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు భావించి వుంటారు. ముఖ్యంగా 1935 చట్టం నుంచి స్వీకరించిన నిర్వహణా వివరాలతోపాటు రాజ్యాంగంలో పొందుపరిచిన నిబంధనల విషయంలో ఇది మరింత వాస్తవం. రాజకీయవేత్తలకూ, న్యాయవ్యవస్థలో వున్నవారికీ ఈ విషయం ఇప్పటికే స్పష్టంగా తెలుసు. అలాంటి వివరాలను 1935 చట్టం నుంచీ, ఇతర రాజ్యాంగాల నుంచీ తీసుకోవడం అంటే రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించడంలో సహాయపడేందుకు వీలుగా ఆ నిబంధనల అర్థవివరణలతో కూడిన ప్రస్తుత కోర్టు తీర్పులను అందుబాటులో వుంచడమే. ఈ ఆలోచనలన్నీ సరైనవేనని కాలమే తేల్చింది. రాజ్యాంగ వ్యాఖ్యానంతో కూడిన కేసులేమీ పెద్ద సంఖ్యలో లేవు. కానీ అవి వచ్చినప్పుడు అమెరికా తదితర దేశాల కోర్టు తీర్పుల నుంచీ, భారతదేశంలోని పూర్వోదాహరణల నుంచీ సుప్రీంకోర్టు కేస్‌లాను ఉదాహరణగా తీసుకుంది. భారత పరిపాలనా వ్యవస్థ ఎందుకు అత్యంత సమర్థవంతంగా వుండిందంటే అది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కొత్తగా ఏర్పాటు చేయబడింది కాకపోవడం వల్లనే.[38]

భారత రాజ్యాంగం మీద వచ్చిన విమర్శల్లో ఎక్కువ ఆధారరహితమైనవే తప్ప నిజమైనవి కాదని కాలమే తేల్చింది. భారత రాజ్యాంగం సమర్థవంతంగా రూపొందించబడ్డ డాక్యుమెంటు. మౌలికమైనది కాకపోయినా దేశ రాజ్యాంగపరమైన అవసరాలను తీర్చడంలో సృజనాత్మకతను కనబరిచింది. కాబట్టి అకారణంగా సందేహించలేము. ఇతరత్రా కాకపోయినా భారతదేశంలో ప్రజాస్వామిక, పార్లమెంటరీ ప్రభుత్వం విజయవంతం కావడం ద్వారా ఈ విషయం ఋజువయింది. మంచి రాజ్యాంగంతో చెడ్డగా పాలించడం సాధ్యమవుతుందేమో కానీ ఒక అసమగ్ర రాజ్యాంగంతో మంచిగా పాలించడం మాత్రం సాధ్యం కాదు.

---

*38. ఈ విషయంలో పాకిస్థాన్‌కు 1947లో ఎలాంటి సంప్రదాయాల, పాలనా యంత్రాంగ అడ్డంకుల గొడవలేకుండా ఒక కొత్త దేశాన్నీ, పరిపాలనా వ్యవస్థనూ రూపొందించుకునే అవకాశం లభించినందుకు అనేకమంది భారతీయులు ఈర్ష్య పడ్డారు. అయితే అనేక ఇతర దేశాల మాదిరిగానే పాకిస్థాన్‌కు కూడా ఆ పని చాలా సంక్లిష్టమైనదిగా అనిపించింది. భారతదేశానికి కూడా అదేమంత సులభమైన పనిగా అనిపించలేదు. గత పాలన వల్ల సంక్రమించిన వారసత్వ అంశాలు అడ్డంకిగానూ వుంటాయి, సహాయకారిగానూ పనికొస్తాయి. చివరికి వాటిని వదులుకోవాల్సి రావొచ్చు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో చక్కగా పనిచేసే పరిపాలనా వ్యవస్థ సిద్ధంగా వుండటం గొప్ప ఆస్తి.*

Poor Students Book - Free Cost Education

## ఈ ఘనత భారతీయులదే

రాజ్యాంగం విజయవంతంగా పనిచేస్తోందంటే ఆ ఘనత చాలా వరకు లేదా మొత్తం భారతదేశంలోని అనుకూల పరిస్థితులకే చెందుతుంది అంటారు కొందరు పరిశీలకులు. 1950 నుంచీ దేశంలో సానుకూల పరిస్థితులు నెలకొని వున్నాయి. వలసవాద కాలంలో ప్రజాస్వామిక సూత్రాలకు భారత సమాజం అలవాటు పడివుంది. ఆచరించబడ్డ, నిజమైన పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలనే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది. రాజ్యాంగ నిర్మాతలకు అమెరికన్, బ్రిటిష్ రాజ్యాంగాల పూర్వోదాహరణ ఎంత విలువైనదో, ఎంత ముఖ్యమైనదో రాజ్యాంగ నిర్మాణ సభ కార్యవ్యవహారాల్లో, డాక్యుమెంట్లలో చివరికి రాజ్యాంగంలో అంతటా కనిపిస్తుంది. ప్రత్యేకించి 1935 చట్టానికి వాళ్లు ఎంతగానో ఋణపడివుండాలి. అయితే అందులోని కొన్ని భాగాలు ఎంతో నైపుణ్యంగా రూపొందించివున్నప్పటికీ 1935 చట్టం దారుణంగా విఫలమైందన్న సంగతిని అందరూ మరచిపోతుంటారు. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు అందులోని అనేక ముఖ్యమైన నిబంధనలను వినియోగించుకోలేదు. బ్రిటిష్ పాలనా కాలంలో ప్రజాస్వామిక వ్యవస్థల్లో, పార్లమెంటరీ ప్రభుత్వంలో భారతీయులు ప్రత్యక్షంగా పాల్గొన్న అనుభవం తప్పకుండా రాజ్యాంగ విజయావకాశాలను పెంచింది. వలసవాద పాలన వల్ల కలిగిన ప్రయోజనాత్మక ప్రభావాన్ని ఎవరూ కాదనలేరు. కానీ సమర్థవంతంగా పనిచేసే రాజ్యాంగాన్ని రూపొందించడంలో రాజ్యాంగ నిర్ణయ సభ కనబరచిన సామర్థ్యాన్ని కూడా విమర్శకులు గమనించాలి.

వివిధ పరిస్థితుల ప్రభావం వల్లనే రాజ్యాంగం సరిగా పనిచేసిందని వాదించేవాళ్ళు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు దేశంలో వున్న మూడు ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తుంటారు. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన రాజ్యం సుస్థిరంగా వుండేందుకు అవసరమైన ఆ మూడు అంశాలు: 1. ప్రజాకర్షక నాయకత్వం 2. ప్రజాదరణ కలిగిన పార్టీ, 3. సుశిక్షిత పరిపాలనాధికారుల బృందం.[39] జవహర్‌లాల్ నెహ్రూ తదితర ప్రముఖ నేతలు తమకున్న ప్రజాకర్షణ, రాజనీతిజ్ఞత ద్వారా భారతదేశానికి దిశా నిర్దేశం చేయలిగారు. యావద్దేశాన్ని వాళ్లు తమ వైపు ఆకర్షించుకోగలిగారు. నాయకులకు తాము ఎటు పయనిస్తున్నామో తెలుసు. తమను ప్రజలు స్వచ్ఛందంగా అనుసరిస్తున్నారని తెలుసు. కొంతమేరకు రాజ్యాంగం దానివల్లే పనిచేసింది. అదేవిధంగా విశేష ప్రజాదరణ కలిగిన పార్టీ, జనామోదం వున్న ఆ పార్టీ లక్ష్యాలు, సహకార స్ఫూర్తితో అది చేసే కృషి, దాని క్రమశిక్షణ సమాఖ్య వ్యవస్థ ఇప్పటివరకూ సమర్థవంతంగా పనిచేసేందుకు దోహదం చేశాయి. కాంగ్రెస్ అధిష్ఠానానికి వున్న ఆకర్షణ శక్తి, అది నెలకొల్పిన క్రమశిక్షణ సమాఖ్య వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేందుకు భరోసా కల్పించింది. పాలనాధికారుల బృందం రాజ్యాంగ

*39. ఈ అంశాలకు సంబంధించిన సంక్షిప్త సమాచారం అందించినందుకు రచయిత స్వర్గీయ ఫ్రాన్సిస్ కార్నెల్‌కు ఎంతైనా కృతజ్ఞుడు.*

Poor Students Book - Free Cost Education

రచనా కాలంలోనూ ఆ తరువాతి కాలంలోనూ ప్రభుత్వ యంత్రాంగం సరిగా పనిచేసేలా చూసింది. అప్పుడు పన్నుల వసూళ్లు కొనసాగాయి, రైళ్ళు ఆగకుండా నడిచాయి.

రోజు వారీ పరిపాలన కొనసాగుతుండటం వల్లా, ప్రజలకు తమ నాయకత్వం మీద వున్న అపారమైన నమ్మకం వల్లా, ప్రజలను సంఘటితపరిచిన పార్టీ వల్లా భారతదేశంలో ఎప్పుడూ ప్రజాసంక్షోభం ఏర్పడలేదు, అరాచకత్వం చోటుచేసుకోలేదు. ఈ కారణంగానే దేశ విభజనను అది తట్టుకుని నిలదొక్కుకో గలిగింది. క్రమబద్ధమైన ప్రజాజీవితం కొనసాగడంతో, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం బాగోగులు చూసేందుకు సమయం చిక్కింది, రాజ్యాంగ రూపకల్పనతో సహా సమస్యలను కూలంకషంగా పరిశీలించి వివేకవంతమైన పరిష్కారాలు కనుగొనేందుకు వీలయింది. ఈ వాదనను సమీక్షిస్తూ - రాజ్యాంగం మీదగానీ, రాజ్యాంగం సృష్టించిన వ్యవస్థల మీదగానీ ప్రత్యక్ష దాడులు లేకపోవడం వల్లా, వలసవాద అనుభవం వల్లా, నాయకత్వం వల్లా, ప్రజాదరణ కలిగిన పార్టీ వల్లా, సానుకూల రాజ్యాంగపరమైన వాతావరణాన్ని కల్పించిన పరిపాలనాధికార బృందం వల్లా - రాజ్యాంగం విజయవంతమైందని ఎవరైనా అనొచ్చు.

వలసవాద అనుభవమే గనక లేకపోయివుంటే రాజ్యాంగం పరిస్థితి ఏమై వుండేదో ఎవరూ చెప్పలేరని కొందరు అనొచ్చు. కానీ ఒక గొప్ప నాయకుడు, ప్రజాదరణ గల పార్టీ, పరిపాలనా బృందం లేకపోతే ఏమై వుండేది? నెహ్రూ ముందే తెరమీద లేకుండా పోయివుంటే, తత్ఫలితంగా కాంగ్రెస్ పార్టీ ప్రాభవం క్షీణించి పోయివుంటే ఎంత ఉత్తమ రాజ్యాంగాలైనా మనగలిగేవా?

ఇరవైయవ శతాబ్ది మధ్యలో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు ప్రజాస్వామిక రాజ్యాంగాలను అనుసరించాలని చెప్పగలమా? కాంగ్రెస్ తన ప్రాభవాన్ని కోల్పోతే అనేక పార్టీలు అసమర్థంగా అధికారం కోసం పోటీపడేవి, దేశంలో అరాచకత్వం ఏర్పడేది. అలాంటి పరిస్థితుల్లో ఏ ప్రజాస్వామిక రాజ్యాంగమూ తన ప్రజాస్వామిక స్వభావాన్ని కోల్పోకుండా తనను తాను ఎంత వరకు కాపాడుకోగలదో అంతకు మించి కాపాడుకో లేదు. తనపై ఆధారపడి ఏర్పడ్డ ప్రభుత్వాల అసమర్థతను లేదా వినాశనాన్ని అవి ఆపలేవు. ప్రజాస్వామిక రాజ్యాంగం నిరంతరం మనుగడసాగించాలంటే పాలితులకూ, అది నెలకొల్పిన ప్రభుత్వంలోని పాలకులకూ ప్రజాస్వామ్యం మీద అచంచల విశ్వాసం వుండాలి. వాళ్లు సమర్థవంతులైన పాలకులుగా కూడా వుండాలి. ప్రజాస్వామిక సమాఖ్యలు కూడా సంఘటితంగా వుండాలన్న సంకల్పం వుంటుందనుకుంటున్నాను.

ఇవన్నీ లేకపోతే ప్రజాస్వామిక రాజ్యాంగానికి ముప్పు ఏర్పడుతుంది, అమెరికాలో 1861లో జరిగినట్టు లేదా వైమర్ జర్మనీలో ప్రజాస్వామ్యం కుప్పకూలిపోయినట్టు అవుతుంది. భారతదేశంలో ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని ఒక ప్రజాకర్షక నాయకుడు, ప్రజాదరణ కలిగిన పార్టీ పరిరక్షిస్తే, ఘనాలో సరిగ్గా అవే ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేశాయి. ఎందుకంటే ఆ దేశంలోని నేత గానీ, పార్టీ గానీ పైకిమాత్రమే ప్రజాస్వామ్యాన్ని వల్లించారు. అందువల్ల మనం ఇలా ప్రశ్నించవచ్చు: ప్రజాకర్షక నేత,

Poor Students Book - Free Cost Education

ప్రజాభిమానం గల పార్టీ వుండటం లేదా వుండక పోవడం వల్ల జరిగే ప్రమాదం నుంచి భారత రాజ్యాంగం తనను తాను కాపాడుకునేవిధంగా రూపొందించి వుండాల్సిందా? దీనికి సమాధానం ఒకటే– రాజ్యాంగాలు ఎంత సాధించాలో అంత వరకే సాధించగలుగుతాయి; నూతన రాజ్యాల్లో ప్రజాస్వామ్యం కత్తిమీద సాములాంటిది. 1964లో జరిగిన సంఘటనలు భారతదేశంలో అలాంటి ప్రమాదాన్ని అధిగమించడాన్ని సూచించాయి. మహానాయకులలో ఆఖరివాడైన జవహర్‌లాల్ నెహ్రూ మరణాన్ని తట్టుకుని పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నిలదొక్కుకోగలిగింది.

అనేక నూతన రాజ్యాలలో కంటే భారతదేశంలో ప్రజాస్వామిక రాజ్యాంగానికి ప్రమాదం తక్కువ, విజయావకాశాలు ఎక్కువ. ఎందుకంటే భారతీయ సంప్రదాయం, భారతీయ సమాజం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి సానుకూలమైనవి. భారత రాజ్యాంగం సమర్థవంతంగా పనిచేయడానికి అమూల్యమైన వలసవాద అనుభవం కంటే భారతదేశ సారవంతమైన నేలలో నాటబడ్డ ఇంగ్లీషు ఉదారవాద ప్రజాస్వామ్య భావనలూ, స్ఫూర్తీ ఎక్కువ దోహదం చేశాయి. దానికి తోడు ప్రజాకర్షక నాయకుడు, ప్రజాదరణ కలిగిన పార్టీ ప్రజాస్వామ్యాన్ని కాపాడాయి తప్ప అపహాస్యం చేయలేదు. పై రెండింటితో పాటు రాజ్యాంగం విజయవంతం కావడానికి దోహదం చేసిన అన్ని కారణాలకూ మూలం ఒకటే: ప్రజాస్వామిక విధానాల పట్ల వున్న భారతీయ సానుకూలత.

ఏకాభిప్రాయం అనే ఆదర్శం అత్యంత ప్రజాస్వామిక ప్రమాణాల్లో ఒకటి. దానితోపాటు అహింస, నిరంకుశత్వంలేని స్వయం పాలన ఆదర్శాలు కూడా భారతదేశంలో నాటుకుని వున్నాయి. సుసంపన్నమైన, గాఢమైన, పిడివాద రహిత భారతీయ సాంస్కృతిక సంప్రదాయం అత్యంత ఆధునిక మేధోపరమైన భావనలను కూడా స్వీకరిస్తుంది. భారతీయ మేధావులు సమాన ప్రాతిపదికన ఐరోపా సంస్కృతిలోని తొలినాటి ప్రతినిధులకు దీటుగా నిలబడగలుగుతారు. వాళ్లు ఆధునిక ప్రభుత్వ సిద్ధాంతం, ఆచరణ రెండింటిలో సులభంగా ప్రావీణ్యం సంపాదించారు. ప్రజాస్వామిక ప్రక్రియలను సహజంగా స్వీకరించే భారతీయుల గుణం, వాటిని వినియోగించే సామర్థ్యం భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర స్పష్టం చేసింది. అనేక జాతీయోద్యమాలకు భిన్నంగా కాంగ్రెస్‌లో అంతర్గత నిర్వహణ ప్రజాస్వామికంగా వుండేది. స్వాతంత్ర్యోద్యమంలో పార్టీ విధానంలో ఉగ్రవాదం ఒక నియమంగా కాకుండా అరుదుగానూ– సంప్రదిపుల ప్రక్రియ అరుదుగా కాకుండా ఒక నియమంగానూ వుండేది. కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర్యానికి ముందు అరవై సంవత్సరాలుగా ప్రజాస్వామ్యాన్ని ఆచరించింది. అదేవిధంగా భారతదేశానికి ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

తమ సుసంపన్న సాంస్కృతిక వారసత్వం, ఆధునిక ప్రపంచంలో కళలూ, విజ్ఞానశాస్త్రాలలో సాధించిన వృత్తిపర నైపుణ్యం, తమను తాము పాలించుకోగల స్వీయ సామర్థ్యంపై విశ్వాసం అన్నీ కలిసి వారికి జాతీయ పరిపక్వతనిచ్చాయి. ప్రభుత్వాన్ని సృష్టించేందుకూ, పనిచేయించేందుకూ అదే దోహదం చేసింది. ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రూపొందించగల, పనిచేయించగల ప్రాథమిక అర్హతలు, వైఖరులు, అనుభవం వున్న భారతీయులు గమ్యంతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘించలేదు.

Poor Students Book - Free Cost Education

# అనుబంధం - 1

*కాబినెట్ మిషన్ టు ఇండియా, హిజ్ ఎక్సెలెన్సీ ది వైస్‌రాయ్ 16 మే1946 నాటి ప్రకటన (దీనిని కాబినెట్ మిషన్ ప్లాన్ అనేవారు).*

## 18వ పేరా, 19వ పేరాలో కొంత భాగం:

18. కొత్త రాజ్యాంగ వ్యవస్థను నిర్ణయించేందుకు ఏ సభనైనా ఏర్పాటు చేసేటప్పుడు ఎదురయ్యే మొట్టమొదటి సమస్య– విశాల ప్రాతిపదికన సాధ్యమైనంతవరకూ మొత్తం జనాభాకు ప్రాతినిధ్యం వహించే ప్రతినిధులను కలిగివుండటం. దీనికి అత్యంత సమంజసమైన పద్ధతి వయోజన ఓటు హక్కు ద్వారా ప్రతినిధులను ఎన్నుకోవడం. కానీ అలాంటి ప్రయత్నం చేస్తే కొత్త రాజ్యాంగం చాలా ఆలస్యం అవుతుంది. అందుకు ఎవరూ అంగీకరించరు. కాబట్టి ఇక అందుబాటులో వున్న ఒకే ఒక్క ఆచరణయోగ్యమైన విధానం ఇటీవలే ఎన్నికైన ప్రొవిన్షియల్ శాసన సభలను ఎలెక్టింగ్ బాడీస్‌గా ఉపయోగించుకోవడం. కానీ ఇందులో కూడా రెండు ఇబ్బందులున్నాయి. ఒకటి, వివిధ ప్రొవిన్షియల్ శాసన సభల్లోని శాసన సభ్యుల సంఖ్య ఆయా ప్రావిన్సుల మొత్తం జనాభా నిష్పత్తికి అనుగుణంగా లేదు. ఉదాహరణకు అస్సాం జనాభా ఒక కోటి. అక్కడి మొత్తం శాసన సభ్యుల సంఖ్య 108. కానీ అస్సాం జనాభా కంటే ఆరురెట్లు ఎక్కువ జనాభా వున్న బెంగాల్‌లో మొత్తం శాసన సభ్యుల సంఖ్య కేవలం 250 మాత్రమే. ఇక రెండో అంశం, కమ్యూనల్ అవార్డు ద్వారా అల్పసంఖ్యాక వర్గాలకు ఇచ్చిన వెయిటేజి ప్రకారం చూస్తే ప్రతి ప్రొవిన్షియల్ శాసన సభలో అనేక అల్పసంఖ్యాక వర్గాల ప్రాతినిధ్యం ఆ ప్రావిన్సులలోని వారి జనాభాకు తగిన నిష్పత్తిలో లేదు. బెంగాల్ శాసన సభలో ముస్లింలకు కేటాయించిన ప్రాతినిధ్యం 48 శాతం మాత్రమే– కానీ వాస్తవానికి వారి ప్రొవిన్షియల్ జనాభా 55 శాతం వరకు వుంది. ఈ అంశాలనన్నింటినీ జాగ్రత్తగా పరిగణనలోకి తీసుకున్న తరువాత మేం లోపాలను సరిదిద్దేందుకు ఈ కింది ఆచరణయోగ్యమైన ప్రణాళిక అత్యంత సమంజసమైనదనే నిర్ణయానికి వచ్చాం:

అ) ప్రతి ప్రావిన్సుకు దామాషా ప్రాతిపదికన సుమారుగా పదిలక్షల మంది జనాభాకు ఒక సీటు చొప్పున వయోజన ఓటు హక్కుకు ప్రత్యామ్నాయంగా సీట్ల సంఖ్యను కేటాయించాలి.

ఆ) ఈవిధంగా కేటాయించబడ్డ ప్రొవిన్షియల్ సీట్లను ఆయా ప్రావిన్సులలోని ప్రధాన కమ్యూనిటీల మధ్య వారి జనాభా నిష్పత్తి ప్రకారం పంపిణీ చేయాలి.

ఇ) ప్రావిన్సులలో ప్రతి కమ్యూనిటీకి కేటాయించిన ప్రతినిధులను శాసన సభలో ఆ కమ్యూనిటీకి చెందిన సభ్యులు ఎన్నుకోవాలి.

Poor Students Book - Free Cost Education

ఇందుకుగాను మా దృష్టిలో భారతదేశంలోని కమ్యూనిటీలను మూడు ప్రధాన వర్గాలుగా విభజిస్తే సరిపోతుంది. అవి 1. జనరల్, 2. ముస్లిం, 3. శిక్కు. ముస్లింలూ, శిక్కులూ కాని వాళ్లంతా జనరల్ కమ్యూనిటీలో వుంటారు. జనాభా ప్రాతిపదికన చూస్తే చిన్న చిన్న అల్పసంఖ్యాక వర్గాలకు ప్రాతినిధ్యం తక్కువగా వుండటమో లేదా అసలు లేకపోవడమో జరుగుతుంది. ఎందుకంటే ప్రొవిన్షియల్ శాసనసభలో వారి సీట్లకు హామీగా వున్న వెయిటేజీని వాళ్లు కోల్పోతారు. వీళ్లకి, ప్రత్యేకించి అల్పసంఖ్యాక వర్గాలకు ప్రయోజనకరంగా వుండే అన్ని విషయాల్లో పూర్తిస్థాయి ప్రాతినిధ్యం కల్పించేందుకు ఈ దిగువ 20వ పేరాలో ఏర్పాట్లు చేశాం.

19. (1) కాబట్టి ప్రతి ప్రొవిన్షియల్ శాసన సభ ఎన్నుకునే ప్రతినిధుల సంఖ్య ఈ కింది విధంగా వుండాలని ప్రతిపాదిస్తున్నాము. శాసన సభలోని ప్రతి విభాగం (జనరల్, ముస్లిం, శిక్కు) తన సొంత ప్రతినిధులను ఏక బదిలీ ఓటు (సింగిల్ ట్రాన్స్‌ఫరబుల్ ఓటు) ద్వారా జనాభా ప్రాతిపదికన ఎన్నుకోవాలి.

## ప్రాతినిధ్య పట్టిక

### సెక్షన్ -ఎ

| ప్రావిన్సు | జనరల్ | ముస్లిం | మొత్తం |
|---|---|---|---|
| మద్రాస్ | 45 | 4 | 49 |
| బొంబాయి | 19 | 2 | 21 |
| యునైటెడ్ ప్రావిన్సులు | 47 | 8 | 55 |
| బిహార్ | 31 | 5 | 36 |
| సెంట్రల్ ప్రావిన్సులు | 16 | 1 | 17 |
| ఒరిస్సా | 9 | 0 | 9 |
| | --- | --- | --- |
| | 167 | 20 | 187 |

### సెక్షన్ -బి

| ప్రావిన్సు | జనరల్ | ముస్లిం | శిక్కు | మొత్తం |
|---|---|---|---|---|
| పంజాబ్ | 8 | 16 | 4 | 28 |
| నార్త్‌వెస్ట్ ఫ్రాంటియర్ ప్రావిన్సులు | 0 | 3 | 0 | 3 |
| సింధ్ | 1 | 3 | 0 | 4 |
| | --- | --- | --- | --- |
| | 9 | 22 | 4 | 35 |

Poor Students Book - Free Cost Education

**సెక్షన్ –సి**

| ప్రావిన్సు | జనరల్ | ముస్లిం | మొత్తం |
|---|---|---|---|
| బెంగాల్ | 27 | 33 | 60 |
| అస్సాం | 7 | 3 | 10 |
| | --- | --- | --- |
| | 34 | 36 | 70 |

| | |
|---|---|
| బ్రిటిష్ ఇండియా మొత్తం | 292 |
| భారతీయ రాష్ట్రాల గరిష్టం | 93 |
| | --- |
| | 385 |

గమనిక: చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సులకు ప్రాతినిధ్యం వహించేందుకు గాను సెక్షన్ ఎ కి కేంద్ర లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఢిల్లీని, అజ్మీర్–మేర్వార్‌లకు ప్రాతినిధ్యం వహించే సభ్యులను, అలాగే కూర్గ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నిక కాబోయే ప్రతినిధులను కలుపుతారు. ...

Poor Students Book - Free Cost Education

# అనుబంధం - 2

**అతి ముఖ్యమైన రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీల సభ్యులు:**

**రూల్స్ కమిటీ:**

రాజేంద్ర ప్రసాద్, చైర్మన్
జగ్జీవన్ రామ్
శరత్ చంద్ర బోస్ (తరువాత సభలో తన పదవిని కోల్పోయారు)
ఫ్రాంక్ ఆంథోని
ఎ. కె. అయ్యర్
బక్షీ టేక్ చంద్
రఫీ అహ్మద్ కిద్వాయ్
జోసెఫ్ అల్బాన్ డిసూజా
ఎన్. జి. అయ్యంగార్
పురుషోత్తమ్ దాస్ టండన్
గోపీనాథ్ బర్డోలీ
పట్టాభి సీతారామయ్య
కె. ఎం. మున్షీ
మెహర్ చంద్ ఖన్నా
హర్నామ్ సింగ్
శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

---

**స్టీరింగ్ కమిటీ (సారథ్య సంఘం)**

రాజేంద్ర ప్రసాద్, చైర్మన్
మౌలానా అబుల్ కలమ్ ఆజాద్
వల్లభ్ భాయ్ పటేల్
ఉజ్జల్ సింగ్
శ్రీమతి జి. దుర్గాబాయి దేశ్‌ముఖ్
ఎస్. హెచ్. ప్రేటర్
కిరణ్ శంకర్ రాయ్
సాత్యనారాయణ్ సిన్హా
ఎం. ఎ. అయ్యంగార్
ఎస్. ఎన్. మానే
దివాన్ చమన్‌లాల్
కె. ఎం. మున్షీ

---

**స్టేట్స్ కమిటీ (స్టేట్స్ నెగోషియేటింగ్ కమిటీతో సంప్రదింపులు జరిపేందుకు నియమించబడ్డ కమిటీ)**

జవహర్‌లాల్ నెహ్రూ, చైర్మన్
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్
వల్లభ్ భాయ్ పటేల్
పట్టాభి సీతారామయ్య
శంకర్‌రావు దేవ్
ఎన్. జి. అయ్యంగార్

---

**డ్రాఫ్టింగ్ కమిటీ (ముసాయిదా కమిటీ)**

బి. ఆర్. అంబేడ్కర్, చైర్మన్
బి. ఎల్. మిత్తర్ (ఇందులో నియమించబడ్డ తరువాత రా.ని.సభలో సభ్యత్వంను కోల్పోయారు)
ఎన్. జి. అయ్యంగార్
ఎ. కె. అయ్యర్
కె. ఎం. మున్షీ
మహమ్మద్ సాదుల్లా
ఎన్. మాధవరావు
డి. పి. ఖైతాన్ (1949 జనవరిలో చనిపోయారు. ఆయన స్థానంలో టి. టి. కృష్ణమాచారి నియమించబడ్డారు)
టి. టి. కృష్ణమాచారి

Poor Students Book - Free Cost Education

**అడ్వైజరీ కమిటీ (1949 మేలో సభ్యత్వం)**

వల్లభ్ భాయ్ పటేల్, చైర్మన్
సురేంద్ర మోహన్ ఘోష్
పృథ్వీ సింగ్ ఆజాద్
హెచ్. జె. ఖండేకర్
పి. ఆర్. ఠాకూర్
వి. ఐ. మునిస్వామి పిల్లయ్
బల్‌దేవ్ సింగ్
ఉజ్జల్ సింగ్
హెచ్. సి. ముఖర్జీ
పి. కె. సాల్వే
ఎస్. హెచ్. ప్రేటర్
మెహర్ చంద్ ఖన్నా
శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ
ధరమ్ ప్రకాష్
జగ్జీవన్ రామ్
బి. ఆర్. అంబేడ్కర్
జోగేందర్ సింగ్
ప్రతాప్ సింగ్
గ్యానీ కర్తార్ సింగ్
జోసెఫ్ అల్బాన్ డిసూజా
జె. ఎల్. పి. రోష్-విక్టోరియా
ఫ్రాంక్ ఆంథోని
హోమీ మోడీ
రూప్‌నాథ్ బ్రహ్మ
అబ్దుల్ సమద్ ఖాన్
ఫూల్ బన్ సింగ్
జైపాల్ సింగ్
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్
రాజ్‌కుమారి అమృత్ కౌర్
గోవింద్ వల్లభ్ పంత్
పురుషోత్తమ్ దాస్ టండన్
కె. టి. షా
ఎ. వి. ఠాకూర్
రాజ్ కృష్ణ బోస్
అబ్దుల్ ఖయూమ్ అన్సారీ
హుసేన్‌భాయ్ ఎ. లాల్లేజీ
కస్తూర్‌భాయ్ లాల్‌భాయ్
ఎన్.మాధవ రావు
దర్బార్ గోపాల్‌దాస్ దేశాయ్
చెంగల్‌రాయ రెడ్డి
లక్ష్మీకాంత్ మిత్రా
సారంగధర్ దాస్
తజముల్ హుసేన్
ఆర్. కె. సిద్వా
ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్
జె. జె. ఎం. నికోల్స్ రాయ్
దేవేందర్‌నాథ్ సమంత
జె. బి. కృపలానీ
జైరామ్‌దాస్ దౌలత్‌రామ్
శ్రీమతి హంసా మెహతా
గోపీనాథ్ బర్డోలీ
ఎ. కె. అయ్యర్
కె. ఎం. మున్షీ
ఎం. రత్నస్వామి
హఫీజుర్ రహ్మాన్
మహమ్మద్ సాదుల్లా
సయీద్ జాఫర్ ఇమామ్
కామేశ్వర సింగ్
మోహన్ సింగ్ మెహతా
గోకుల్‌భాయ్ భట్
సేఠ్ గోవింద్ దాస్
ఠాకూర్ దాస్ భార్గవ
గ్యానీ గుర్‌ముఖ్ సింగ్
బేగమ్ ఐజాజ్ రసూల్

Poor Students Book - Free Cost Education

## ఫండమెంటల్ రైట్స్ (ప్రాథమిక హక్కుల) సబ్ కమిటీ (అడ్వైజరీ కమిటీది)

జె. బి. కృపలానీ, చైర్మన్
ఎం. ఆర్. మసాని
కె. టి. షా
రాజ్‌కుమారి అమృత్ కౌర్
శ్రీమతి హంసా మెహతా
ఎ. కె. అయ్యర్
కె. ఎం. మున్షీ
హర్నామ్ సింగ్
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్
బి. ఆర్. అంబేద్కర్
జైరామ్‌దాస్ దౌలత్‌రామ్
కె. ఎం. పణిక్కర్

---

## మైనారిటీస్ (అల్పసంఖ్యాక వర్గాల) సబ్ కమిటీ (అడ్వైజరీ కమిటీది)

సబ్ కమిటీలో సభ్యుల వ్యక్తిగత కులానికి,మతానికి ప్రత్యేక ప్రాధాన్యత వుంది కాబట్టి వాటిని కూడా పేర్కొనడం జరిగింది. చాలామంది సభ్యులు రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు కారు, ఇతర కమిటీ సభ్యులచే కోఆప్ట్ చేయబడ్డవారు.

హెచ్.సి.ముఖర్జీ, చైర్మన్ – క్రిస్టియన్
జగ్జీవన్ రామ్ – షెడ్యూల్డ్ కాస్ట్
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ – ముస్లిం
బి. ఆర్. అంబేద్కర్ – షెడ్యూల్డ్ కాస్ట్
జోగిందర్ సింగ్ – శిక్కు
ఎస్. పి. ముఖర్జీ – హిందువు
ఉజ్జల్ సింగ్ – శిక్కు
హర్నామ్ సింగ్ – శిక్కు
బక్షీ టేక్ చంద్ – హిందువు
గోపీచంద్ భార్గవ – హిందువు
హెచ్.జె.ఖండేకర్ – షెడ్యూల్డ్ కాస్ట్
పి. ఆర్. ఠాకూర్ – షెడ్యూల్డ్ కాస్ట్
హోమీ మోడీ – పార్శీ
పి. కె. సాల్వే – క్రిస్టియన్ – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు కాదు.
ఎస్. హెచ్. ప్రేటర్ – ఆంగ్లో ఇండియన్
ఫ్రాంక్ ఆంథోని – ఆంగ్లో ఇండియన్
సి. రాజగోపాలాచారి – హిందువు
రాజ్‌కుమారి అమృత్ కౌర్ – క్రిస్టియన్
జైరామ్‌దాస్ దౌలత్‌రామ్ – హిందువు
ఆర్. కె. సిద్వా – పార్శీ

Poor Students Book - Free Cost Education

రూప్ నాథ్ బ్రహ్మ– షెడ్యూల్డ్ ట్రైబ్స్, అస్సామ్– రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు కాదు.
యం. రత్నస్వామి– హిందువు–రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు కాదు.
ఎం. వి. హెచ్. కాలిన్స్ – ఆంగ్లో ఇండియన్ – రా.ని.స. సభ్యుడు కాదు.
జోసఫ్ ఆల్బాన్ డిసూజా – క్రిస్టియన్
కె. ఎం. మున్షీ – హిందువు
గోవింద్ వల్లభ్ పంత్ – హిందువు

రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌చే 1947 జూన్‌లో సబ్‌కమిటీలో నియమించబడిన వాళ్లు:
ఇస్మాయిల్ చుంద్రిగర్ – ముస్లిం
మహమ్మద్ సాదుల్లా – ముస్లిం
చౌద్రీ ఖలీకుజ్జామన్ – ముస్లిం

---

## యూనియన్ పవర్స్ కమిటీ (1947 జులై 28 నాటి సభ్యులు)

జవహర్‌లాల్ నెహ్రూ, చైర్మన్
బి. ఎల్. మిత్తర్
ఎన్. జి. అయ్యంగార్
వి. టి. కృష్ణమాచారి
బిశ్వనాథ్ దాస్
శరత్ చంద్ర బోస్
పట్టాభి సీతారామయ్య
డి. పి. ఖైతాన్
కల్నల్ హిమ్మత్ సింగ్ జీ
ఎ. రామస్వామి మొదలియార్
ఎ. కె. అయ్యర్
గోవింద్ వల్లభ్ పంత్
జైరామ్‌దాస్ దౌలత్‌రామ్
కె. ఎం. మున్షీ
బక్షీ టేక్ చంద్
ఎం. ఆర్. మసాని

---

## యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ (కేంద్ర రాజ్యాంగ కమిటీ)

జవహర్‌లాల్ నెహ్రూ, చైర్మన్
మౌలానా అబుల్ కలామ్ ఆజాద్
గోవింద్ వల్లభ్ పంత్
జగ్జీవన్ రామ్
బి. ఆర్. అంబేద్కర్
ఎ. కె. అయ్యర్
కె. ఎం. మున్షీ
కె. టి. షా
ఎస్. పి. ముఖర్జీ
వి. టి. కృష్ణమాచారి
కె. ఎం. పణిక్కర్
ఎన్. జి. అయ్యంగార్
పి. గోవింద్ మేనన్
ఎం. ఎ. శ్రీనివాసన్
బి. హెచ్. జాయిదీ

Poor Students Book - Free Cost Education

**అడ్‌హాక్ కమిటీ ఆన్ ది సుప్రీం కోర్ట్**

ఎస్. వరదచారియార్, చైర్మన్ - రా.ని.సభ సభ్యుడు కాదు
ఎ. కె. అయ్యర్
బి. ఎల్. మిత్తర్
కె. ఎం. మున్షీ
బి. ఎన్. రావు, కాన్‌స్టిట్యూషనల్ అడ్వైజర్

---

**ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ (ప్రాదేశిక రాజ్యాంగ కమిటీ)**

వల్లభ్ భాయ్ పటేల్, చైర్మన్
పి. సుబ్బరాయన్
పట్టాభి సీతారామయ్య
బి. జి. ఖేర్
బ్రిజ్‌లాల్ బియాని
కె. ఎన్. కట్జు
ఫులన్ ప్రసాద్ వర్మ
హరేకృష్ణ మహతాబ్
కిరణ్ శంకర్ రాయ్
జైరామ్‌దాస్ దౌలత్‌రామ్
ఉజ్జల్ సింగ్
పి. కె. సేన్
రాధానాథ్ దాస్
సత్యనారాయణ్ సిన్హా
రఫీ అహ్మద్ కిద్వాయ్
శ్రీమతి హంసా మెహతా
రాజ్‌కుమారి అమృత్ కౌర్
హెచ్. సి. ముఖర్జీ
జె. బి. కృపలానీ
శంకర్‌రావు దేవ్
ఆర్. ఆర్. దివాకర్
ఎస్. నాగప్ప
దివాన్ చమన్ లాల్
సి. ఎం. పునాచ

---

Poor Students Book - Free Cost Education

# అనుబంధం -3

## పార్ట్ - ఎ

ఈ అనుబంధం మొదటి భాగంలో రాజ్యాంగ నిర్ణయ సభ లోని 21 మంది ప్రముఖుల సంక్షిప్త జీవిత వివరాలున్నాయి. రెండో భాగంలో ఈ పుస్తకంలో ప్రస్తావించిన రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులందరి పేర్లు, వారు ప్రాతినిధ్యం వహించే పార్టీ, ప్రావిన్సు, మతం, కులం వంటి వివరాలు పొందుపరచబడ్డాయి.

అమెరికన్ రాజ్యాంగంపై చార్ల్స్ బియర్డ్ రాసిన పుస్తకంలో మాదిరిగా రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల వ్యక్తిగత నేపథ్యాన్ని సవివరంగా పేర్కొనే అవకాశం వుంది. కానీ అది చాలా శ్రమతో కూడుకున్న పని. భారతదేశంలో జీవిత చరిత్రకు సంబంధించిన వివరాలను సమీకరించడం చాలా కష్టం. 1950–52 ప్రొవిజినల్ పార్లమెంటు, 1952 తర్వాత భారత పార్లమెంటు విషయంలో ప్రొఫెసర్ మోరిస్ జోన్స్ సరిగ్గా ఇదే ప్రయత్నం చేశారు (చూ. ఆయన రాసిన 'పార్లమెంట్ ఇన్ ఇండియా', పే.114, 156). అయినా లోతైన పరిశోధన చేయకుండా ఈ వివరాలను రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులకు ఆపాదించడం సరైంది కాదు. ఈ జీవన రేఖల్లోని సమాచారం వివిధ రకాల ఆధారాల నుంచి సేకరించడం జరిగింది. అవి '*టైమ్స్ ఆఫ్ ఇండియా డైరెక్టరీ అండ్ ఇయర్ బుక్*' లోని హూ ఈజ్ హూ విభాగం, టైమ్స్ ఆఫ్ ఇండియానే ప్రచురించిన '*ఇండియా అండ్ పాకిస్థాన్ ఇయర్ బుక్*', భారత ప్రభుత్వం ప్రచురించిన రాజ్యసభ, లోకసభల '*హూ ఈజ్ హూ*', మరో రెండు ఇతర పుస్తకాలు– టి. పీటర్స్ '*హూ ఈజ్ హూ ఇన్ ఇండియా*', డబ్ల్యు. పి. కబాడీ '*ది ఇండియన్ హూ ఈజ్ హూ*'. అర్హులైన కొందరు పరిశీలకుల నుంచి ఈ రచయిత వ్యక్తిగతంగా కూడా కొంత సమాచారం సేకరించడం జరిగింది.

ఇక్కడ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుల పేర్ల కింద ముందుగా వాళ్లు ఏ కమ్యూనిటీ తరఫున (జనరల్, ముస్లిం, శిక్కు) సభకు ప్రాతినిధ్యం వహించేందుకు ఎన్నికయ్యారు, సభ్యులు హిందువులు అయితే వారి కులం, వాళ్లు ఏ పార్టీ పక్షాన ఎన్నికయింది వంటి వివరాలను పేర్కొనడం జరిగింది. డా. బి.ఆర్. అంబేద్కర్ జనరల్ కమ్యూనిటీకి ప్రాతినిధ్యం వహించారు., హిందువు, షెడ్యూల్డ్ కులాల సభ్యుడు. మొదట షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్ తరఫున రాజ్యాంగ నిర్ణయ సభకు ఎన్నికయ్యారు, తరువాత కాంగ్రెస్ పార్టీ పక్షాన ఎన్నుకోబడ్డారు. తొలుత బెంగాల్ ప్రావిన్సు నుంచీ, తరువాత బొంబాయి ప్రావిన్సు నుంచీ ఎన్నికవడం జరిగింది.

Poor Students Book - Free Cost Education

**1. డా. భీమ్‌రావు అంబేద్కర్:**

జనరల్ (హిందు, షెడ్యూల్డ్ కులం - మహర్)

షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫెడరేషన్-బెంగాల్;
కాంగ్రెస్-బొంబాయి

జననం: 1893 మరణం : 1956

మాతృభాష: మరాఠీ

విద్యాభ్యాసం- సతారా, బొంబాయి, కొలంబియా యూనివర్సిటీ, న్యూయార్క్ సిటీ, ఎం.ఎ., పిహెచ్.డి. (గైక్వార్ ఆఫ్ బరోడా స్కాలర్‌షిప్‌తో) యూనివర్సిటీ ఆఫ్ లండన్, డి.ఎస్‌సి.; గ్రేస్ ఇన్, బార్ 1923.

బొంబాయిలో కాలేజీ ఉపన్యాసకులుగా పనిచేశారు. 1930-32 రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు ప్రతినిధిగా హాజరయ్యారు. రాజ్యాంగ సంస్కరణపై జాయింట్ పార్లమెంటరీ కమిటీలో సభ్యులుగా వున్నారు. 1942-46 గవర్నర్ జనరల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో మెంబర్ ఫర్ లేబర్‌గా వున్నారు. దళితుల నాయకుడు. గాంధీనీ, కాంగ్రెస్‌ను వ్యతిరేకించారు. ఆర్థికశాస్త్రం, రాజకీయాలు, దళితుల అంశాలపై అనేక పుస్తకాలు రాశారు. 1947-51 మధ్య భారత ప్రభుత్వంలో న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు.

అధ్యక్షులు: ముసాయిదా కమిటీ
సభ్యులు: అడ్వైజరీ కమిటీ
సభ్యులు: సి.ఎ. కమిటీ ఆన్ ఫంక్షన్స్
సభ్యులు: యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం ప్రజా జీవితం నుంచి విశ్రాంతి తీసుకున్నారు, బౌద్ధమతం స్వీకరించారు, పార్లమెంటు సభ్యులు.

**2. ఎం. ఎ. (మాడభూషి అనంతశయనం) అయ్యంగార్:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ - మద్రాస్

జననం: 1891 మరణం: 1978

మాతృభాష: తెలుగు

మద్రాస్ లా కాలేజీలో న్యాయశాస్త్ర పట్టా పొందడంతో సహా దాదాపు విద్యాభ్యాసం పూర్తిగా మద్రాస్‌లోనే చేశారు.

ఉపాధ్యాయుడు, న్యాయవాది. దళితోద్ధరణ పట్ల ఆసక్తి ఎక్కువ. భారత సంస్కృతి ఐరోపా అమెరికా సంస్కృతులకంటే ఉత్కృష్టమైనదనే నమ్మకం. వ్యక్తిగత సత్యాగ్రహం చేసి 1940లో ఎనిమిది నెలల జైలు శిక్ష అనుభవించారు. 1942 నుంచి 1944 డిసెంబర్ మధ్య జైలు జీవితం. చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీకి 1931లో కార్యదర్శిగా, 1937లో అధ్యక్షులుగా బాధ్యతలు. 1937లో కాంగ్రెస్ పార్టీకి డిప్యూటీ విప్‌గా పనిచేశారు. 1938లో ఎఐసిసి సభ్యులు.

కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ (లెజిస్లేటివ్) కు డిప్యూటీ స్పీకర్. రాజ్యాంగ నిర్ణయ సభలో స్టీరింగ్ కమిటీ సభ్యులుగా పనిచేశారు.

Poor Students Book - Free Cost Education

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం– లోకసభకు డిప్యూటీ స్పీకర్‌గా, ఆ తరువాత స్పీకర్‌గా బాధ్యతలు. ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యులు. రాష్ట్ర గవర్నర్.

**3. దివాన్ బహాదూర్ (సర్) ఎన్. గోపాలస్వామి అయ్యంగార్:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్–మద్రాస్

జననం: 1886 మరణం : 1953

మాతృభాష: తమిళం

విద్యాభ్యాసం: మద్రాస్‌లో వెస్లీ, ప్రెసిడెన్సీ, లా కాలేజీలు.

జీవితమంతా ప్రజా సేవలో వున్నారు. 1905లో మద్రాస్ సివిల్ సర్వీస్‌లో చేరి కలెక్టర్ మొదలుకుని డిప్యూటీ మెజిస్ట్రేట్ వరకూ ఉన్నత పదవులు నిర్వహించారు. ఇండియన్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యులు. మునిసిపల్ కౌన్సిల్స్, లోకల్ బోర్డుల ఇన్స్‌పెక్టర్. పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ లో ప్రభుత్వ కార్యదర్శి. 1937–43లో కశ్మీర్ ప్రధాన మంత్రి (ఈ సమయంలోనే ఆయన బ్రిటిష్ ప్రభుత్వం నుంచి నైట్‌హూడ్ బిరుదు స్వీకరించారు). భారత ప్రభుత్వంలో 1947–48లో పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా వున్నారు. 1948 ఐక్యరాజ్య సమితి భద్రతా మండలికి భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. 1948–50లో భారత ప్రభుత్వంలో రవాణా, రైల్వే శాఖ మంత్రిగా వున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:

రూల్స్ కమిటీ

బిజినెస్ కమిటీ

యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ

స్టేట్స్ కమిటీ

కమిటీ ఆన్ చీఫ్ కమిషనర్స్ ప్రావిన్సెస్

డ్రాఫ్టింగ్ కమిటీ (ముసయిదా కమిటీ)

సి. ఎ. ఫంక్షన్స్ కమిటీ

కేంద్ర రాజ్యాంగ కమిటీ (యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ)

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం –

1950–52లో మినిస్టర్ ఫర్ స్టేట్స్‌గా, 1953లో రక్షణ మంత్రిగా, ఇతర పోర్టుపోలియోల మంత్రిగా కూడా పనిచేశారు.

**4. దివాన్ బహాదూర్ (సర్) అల్లాడి కృష్ణస్వామి (ఎ.కె.) అయ్యర్:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ – మద్రాస్

జననం: 1883 మరణం: 1952

మాతృభాష: తమిళం కానీ తెలుగు మాట్లాడే ప్రాంతంలో పెరిగారు.

విద్యాభ్యాసం పూర్తిగా మద్రాస్‌లో క్రిస్టియన్ కాలేజీలో, లా కాలేజీలో జరిగింది.

మద్రాస్ హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు; మద్రాస్ ప్రెసిడెన్సీ జమీందార్లకు స్టాండింగ్

Poor Students Book - Free Cost Education

కౌన్సిల్‌గా వున్నారు. 1929-44 మధ్య మద్రాస్ అడ్వొకేట్ జనరల్‌గా వున్నారు. 1931 నైట్‌హుడ్ బిరుదు లభించింది. మద్రాస్ యునివర్సిటీ ఫెలోగా వున్నారు. లా ఆఫ్ పార్ట్‌నర్ షిప్ అండ్ ఆఫ్ సేల్ ఆఫ్ గూడ్స్ 1929 సవరణకు సంబంధించిన భారత ప్రభుత్వ కమిటీలో సభ్యులుగా వున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభలోని ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:

రూల్స్ కమిటీ

ముసాయిదా కమిటీ

అడ్వైజరీ కమిటీ

సి. ఎ. ఫంక్షన్స్ కమిటీ

యూనియన్ పవర్స్ కమిటీ

యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ

సుప్రీంకోర్టుపై అడ్‌హాక్ కమిటీ.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం ప్రజా జీవితం నుంచి విరమించుకున్నారు.

### 5. మౌలానా అబుల్ కలాం ఆజాద్:

| | | | |
|---|---|---|---|
| ముస్లిం | | కాంగ్రెస్- ఎన్‌డబ్ల్యుఎఫ్‌పి, యు.పి. | |
| జననం: | 1888 మక్కాలో | మరణం: | 1958 |
| మాతృభాష: | ఉర్దూ | | |

విద్యాభ్యాసం అరేబియా, భారతదేశల్లో ప్రైవేటుగా సాగింది. 1898లో భారత్‌కు తిరిగి వచ్చారు. 1912కు ముందు అరబ్ దేశాల్లో, ఐరోపాలో విద్యాపరమైన పర్యటన చేశారు. మొదటి ప్రపంచ యుద్ధానికి ముందు ముస్లింలకు కాంగ్రెస్‌లో చేరాలని పిలుపునిస్తూ 'అల్ హిలాల్' అనే జాతీయవాద పత్రికను ప్రచురించారు. 1920లో జైలునుంచి విడుదలైన తరువాత పూర్తి స్థాయి కాంగ్రెస్ వాదిగా వున్నారు. 1942లో క్రిప్స్‌తో, 1945లో సిమ్లాలో వావెల్‌తో, ఆ తరువాత కాంగ్రెస్ అధ్యక్షుడిగా మిషన్ ప్లాన్‌తో సంప్రదింపుల్లో పాల్గొన్నారు. రచయిత, ముస్లిం మతధర్మవేత్త. 1947 నుంచి చనిపోయేవరకూ భారత ప్రభుత్వ విద్యా శాఖ మంత్రి గా వున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:

స్టీరింగ్ కమిటీ (సారథ్య సంఘం)

అడ్వైజరీ కమిటీ

స్టేట్స్ కమిటీ

యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ (కేంద్ర రాజ్యాంగ కమిటీ)

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం - చనిపోయేంత వరకూ విద్యా శాఖ మంత్రిగా, 1952 నుంచి సహజ వనరులు, శాస్త్రీయ పరిశోధన శాఖ మంత్రిగా కూడా పనిచేశారు. జవహర్‌లాల్ నెహ్రూకు గాంధీ తర్వాత బహుశా ఆజాదే అత్యంత సన్నిహితులు.

Poor Students Book - Free Cost Education

### 6. జయరామ్ దాస్ దౌలత్ రామ్:

జనరల్ (హిందువు, అమిల్, బ్రాహ్మణ వంటి)    కాంగ్రెస్ – సింధ్, తూ.పంజాబ్
జననం: 1890    మరణం: 1979
మాతృభాష: సింధీ
విద్యాభాసం సింధ్ కాలేజ్ కరాచీలో, ఎలిఫిన్‌స్టన్ కాలేజ్, లా కాలేజ్ బొంబాయిలో, బి.ఎ., ఎల్‌ఎల్.బి.
న్యాయవాది, పత్రికారచయిత (ఎడిటర్, ది హిందుస్థాన్ టైమ్స్ 1925–26), బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులు 1926–29. తన జీవితంలో ఎక్కువ భాగం 1919 నుంచీ కాంగ్రెస్‌లో, స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1930–35లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వున్నారు. 1925–41లో వర్కింగ్ కమిటీ సభ్యులుగా వున్నారు. 1922 తర్వాతనుంచీ ఎఐసిసి సభ్యులుగా వున్నారు. 1947లో బిహార్ గవర్నర్‌గా పనిచేశారు. 1947–50లో కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేశారు.
రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:
అడ్వైజరీ కమిటీ
యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం – అస్సాం గవర్నర్‌గా వున్నారు.

### 7. శంకర్‌రావు (దత్తాత్రేయ) దేవ్:

జనరల్ (హిందువు, బ్రాహ్మణ)    కాంగ్రెస్ – బొంబాయి
జననం: 1895
మాతృభాష: మరాఠీ
విద్యాభ్యాసం భావే స్కూల్, పూనా; బరోడా కాలేజ్, బరోడా; సెయింట్ జేవియర్ కాలేజ్, బొంబాయి; బొంబాయి యూనివర్సిటీ– బి.ఎ., 1918.
బొంబాయి హోమ్ రూల్ లీగ్; చంపారన్‌వద్ద సత్యాగ్రహం. 1931–38 మహరాష్ట్ర పిసిసి అధ్యక్షులు1936 నుంచి పూర్తిస్థాయి కాంగ్రెస్ వాది. ఎఐసిసి మరియు వర్కింగ్ కమిటీ సభ్యులు. అచంచల గాంధేయవాది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి. ప్రభుత్వంలో ఎప్పుడూ సభ్యుడు కాదు. మరాఠీ ప్రగతికి అంకితమయ్యారు.
రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీలలో సభ్యులుగా పనిచేశారు:
అడ్వైజరీ కమిటీ
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ
మైనారిటీస్ సబ్ కమిటీ
ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ
యూనియన్ పవర్స్ కమిటీ
రాజ్యాంగ నిర్ణయ సభ ముగిసిన అనంతరం – బొంబాయి కాంగ్రెస్ పార్టీలో ప్రముఖులుగా వున్నారు, మరాఠీ మాట్లాడేవారికి రాష్ట్రం కోసం జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్నారు. పదవులు ఏమీ నిర్వహించలేదు.

Poor Students Book - Free Cost Education

**8. శ్రీమతి జి. దుర్గాబాయి దేశముఖ్:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ – మద్రాస్
జననం: 1909 మరణం: 1981
మాతృభాష: తెలుగు

విద్యాభ్యాసం మద్రాసులో, ఆతరువాత బెనారస్ హిందూ యూనివర్సిటీలో, వాల్తేర్‌లో, మద్రాస్ లా కాలేజిలో.

మద్రాస్ హైకోర్టులో అడ్వొకేట్‌గా వున్నారు. దీర్ఘకాలం కాంగ్రెస్‌వాదిగా వున్నారు. దక్షిణ భారతదేశంలో అనేక ధార్మిక, ప్రజాసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దక్షిణాదిలో హిందుస్థానీ భాష ప్రచారంలో గాంధీకి సహాయం చేశారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో స్టీరింగ్ కమిటీలో, రూల్స్ కమిటీలో సభ్యులుగా వున్నారు.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం ప్రజాసేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వీరు సుప్రీంకోర్టు అడ్వొకేట్ సి.డి.దేశ్‌ముఖ్ ధర్మపత్ని.

**9. ఆచార్య జె.బి. కృపలానీ:**

జనరల్ (హిందువు, అమిల్ బ్రాహ్మణ వంటి) కాంగ్రెస్ – యునైటెడ్ ప్రావిన్సులు
జననం: 1888, సింధ్ హైదరాబాద్‌లో మరణం: 1982
మాతృభాష: హిందుస్థానీ, సింధీ

విద్యాభ్యాసం సింధ్ కాలేజీ, కరాచీ; విల్సన్ కాలేజి, బొంబాయి, ఫెర్గూసన్ కాలేజీ, పూనా.

కృపలానీ ప్రధానంగా ప్రబోధకుడు, కాంగ్రెస్ వాది, గాంధీ అనుచరుడు కూడా. బెనారస్ హిందూ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేశారు. అహమ్మదాబాద్ లోని గాంధీస్ గుజరాత్ యునివర్సిటీ ప్రిన్సిపాల్‌గా పనిచేశారు 1934–46 మధ్య వర్కింగ్ కమిటీ సభ్యులుగా, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, కాంగ్రెస్ అధ్యక్షులుగా కూడా వున్నారు. రచయిత.

రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీలలో సభ్యులుగా పనిచేశారు:

అడ్వైజరీ కమిటీ
స్టీరింగ్ కమిటీ
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ
ప్రాథమిక హక్కుల సబ్ కమిటీలో సభ్యుడిగానూ, ఛైర్మన్‌గానూ పనిచేశారు.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం – కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ తరపున, ఆ తరువాత ప్రజా సోషలిస్టు పార్టీ తరపున కాంగ్రెస్‌కు కీలకమైన ప్రతిపక్ష సభ్యుడిగావున్నారు. పార్లమెంటు సభ్యులు.

**10. టి.టి. కృష్ణమాచారి:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ – మద్రాస్
జననం: 1899 మరణం: 1974
మాతృభాష: తమిళ్

విద్యాభ్యాసం క్రిస్టియన్ కాలేజ్, మద్రాస్‌లో; మద్రాస్ యూనివర్సిటీలో.

ప్రధానంగా వాణిజ్యవేత్త. 1937–42లో ఇండియన్ కామర్స్ నియోజకవర్గం నుంచి మద్రాస్

Poor Students Book - Free Cost Education

శాసన సభకు ఎన్నికయ్యారు. 1942–45 మధ్య కేంద్ర శాసనసభకు సభ్యుడు కూడా. 1948లో లండన్‌కు వెళ్లిన ఆర్థిక ప్రతినిధివర్గంలో సభ్యులు.
రాజ్యాంగ నిర్ణయ సభలో 1949 జనవరి నుంచి ముసాయిదా కమిటీ సభ్యులుగా పనిచేశారు.
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం:
నిజానికి రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరమే టి.టి.కృష్ణమాచారికి ఎక్కువ ప్రాధాన్యత లభించింది. 1952–56 మధ్య కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రిగా వున్నారు. 1955–57లో ఇనుము ఉక్కు శాఖల మంత్రిగా వున్నారు. 1956–58లో, 1963–66లో ఆర్థిక శాఖ మంత్రిగా వున్నారు.

## 11. హెచ్.సి. ముఖర్జీ:

జనరల్ (క్రిస్టియన్) కాంగ్రెస్ – బెంగాల్
జననం: 1877 మరణం: 1956
మాతృభాష: బెంగాలీ
విద్యాభ్యాసం కలకత్తా రిప్పన్ కాలేజీలో, ప్రెసిడెన్సీ కాలేజీలో.
ముఖర్జీ మొదట ముఖ్యంగా ప్రబోధకుడు. 1898–1914 మధ్య కలకత్తా సిటీకాలేజీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా వున్నారు. ఆతరువాత 1918–37 మధ్య కలకత్తా యూనివర్సిటీలో ఇంగ్లీష్ ప్రొఫెసర్‌గా, 1942 వరకు ఇంగ్లీష్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్‌గా వున్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులుగా పనిచేశారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ ఇండియన్ క్రిస్టియన్స్‌కు అధ్యక్షులుగా కూడా వున్నారు. 1937–42 మధ్య బెంగాల్ శాసన సభ సభ్యులుగా వున్నారు. రచయిత.
రాజ్యాంగ నిర్ణయ సభలో – వి. టి. కృష్ణమాచారితో పాటు రాజ్యాంగ నిర్ణయ సభ ఉపాధ్యక్షులుగా,
అడ్వైజరీ కమిటీ సభ్యులుగా, మైనారిటీ కమిటీకి సభ్యులుగా, ఛైర్మన్‌గా,
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ సభ్యులుగా వున్నారు.
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం బెంగాల్ గవర్నర్‌గా పనిచేశారు.

## 12. కె.ఎం. మున్షీ:

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ – బొంబాయి
జననం: 1887 మరణం: 1971
మాతృభాష: గుజరాతీ
విద్యాభ్యాసం: దలాల్ హైస్కూల్, బ్రోచ్, బరోడా కాలేజ్, బరోడా, బి.ఎ., ఎల్ఎల్.బి.
1913లో న్యాయవాది. 1926 నుంచి బొంబాయి యూనివర్సిటీలో ఫెలో. 1926–42 మధ్య బొంబాయి శాసన మండలి, శాసన సభల్లో సభ్యులు. 1937–39 మధ్య బొంబాయి ప్రభుత్వంలో హోం మంత్రి. అనేక భాషల్లో రచయిత, గుజరాతీ భాష చరిత్రకారుడు. గాంధీకి తొలి సహచరుడు. 1944లో హిందీ సాహిత్య సమ్మేళన్ అధ్యక్షులు. హిందూ సంస్కృతి అధ్యయనాలను ప్రోత్సహించే భారతీయ విద్యా భవన్‌కు 1938 నుంచి అధ్యక్షులు. 1930లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, 1931–37 మధ్య ఎఐసిసి సభ్యులు.

Poor Students Book - Free Cost Education

1930 నాటి సత్యాగ్రహం సందర్భంగా ఆరు నెలలపాటు జైలుశిక్ష అనుభవించారు. శాసనోల్లంఘన ఉద్యమం సందర్భంగా 1932లో రెండు సంవత్సరాల జైలు శిక్షకు గురయ్యారు. 1941 జులైలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. 1940-41లో నాలుగు నెలల డిటెన్షన్‌కు గురయ్యారు. ఆల్ ఇండియా పీనల్ రిఫార్మ్ కమిటీ 1940కి అధ్యక్షులు. 1947-48లో పోలీస్ యాక్షన్ తరువాత ఆనాటి హైదరాబాద్ రాష్ట్రంలో భారత ప్రభుత్వ ప్రతినిధి.

రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:
రూల్స్ కమిటీ
స్టీరింగ్ కమిటీ
అడ్వైజరీ కమిటీ
యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ
ఆర్డర్ ఆఫ్ బిజినెస్ కమిటీలో సభ్యులుగానూ అధ్యక్షులుగానూ వున్నారు.
యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ
అడ్‌హాక్ కమిటీ ఆన్ ది సుప్రీం కోర్టు
ముసాయిదా కమిటీ.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం - 1950-52లో కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రిగా వున్నారు. 1952-56లో యు.పి. గవర్నర్‌గా పనిచేశారు. 1952లో స్వతంత్ర పార్టీ సభ్యుల్లో ఒకరు.

### 13. నెహ్రూ, పండిత్ జవహర్ లాల్ :

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ - యునైటెడ్ ప్రావిన్సెస్
జననం: 1889 మరణం: 1964
మాతృభాష: ఉర్దూ, హిందుస్థానీ

విద్యాభ్యాసం ఇంగ్లాండ్‌కు వెళ్లేంత వరకూ ప్రైవేటుగా, హారో, ట్రినిటీ కాలేజ్, కేంబ్రిడ్జి, ఇన్నర్ టెంపుల్.

న్యాయవాది, అలహాబాద్ హైకోర్టు. మొదటి ప్రపంచ యుద్ధం నాటి నుంచి గాంధీ చనిపోయేంతవరకు ఆయనకు అనుచరుడు. జీవితకాలం కాంగ్రెస్‌లో పనిచేశారు. 1918 నుంచి ఎఐసిసి సభ్యులు, వర్కింగ్ కమిటీ సభ్యులు, పార్టీ అధ్యక్షులు కూడా. పార్టీ విదేశీ వ్యవహారాల నిపుణుడు. రచయిత. 1923-26 మధ్య అలహాబాద్ మునిసిపల్ ప్రభుత్వ చైర్మన్. వైస్‌రాయ్ మధ్యంతర ప్రభుత్వానికి ఉపాధ్యక్షులు. ఆ తరువాత స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాన మంత్రి, విదేశీ వ్యవహారాల మంత్రి.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం - భారత ప్రధాన మంత్రిగా, విదేశీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు. అవసరమైనప్పుడల్లా అనేక ఇతర పోర్టుఫోలియోలను నిర్వహించారు.

### 14. పంత్, పండిత్ గోవింద్ వల్లభ్ :

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ - యునైటెడ్ ప్రావిన్సెస్
జననం: 1887 మరణం: 1961
మాతృభాష: హిందీ, హిందుస్థానీ

Poor Students Book - Free Cost Education

విద్యాభ్యాసం ముయిర్ సెంట్రల్ కాలేజ్, లా కాలేజ్, అలహాబాద్.
న్యాయవాది, అలహాబాద్ హైకోర్టు మరియు నైనితాల్. 1921 నుంచి మొదట ప్రొవిన్షియల్ స్థాయిలో యూపీలో కాంగ్రెస్ వాది. యుపి పిసిసి అధ్యక్షులుగా కూడా వున్నారు. ఆ తరువాత 1930 చివర్లలో జాతీయ స్థాయిలో పనిచేశారు. 1946 తరువాత వర్కింగ్ కమిటీ సభ్యులుగా వున్నారు. కాంగ్రెస్ అధికారానికి కీలకమైన యు.పి.లో తన అత్యున్నత స్థానం వల్లనే ఆయనకు రాజకీయ శక్తి సంక్రమించింది. రాజ్యాంగ నిర్ణయ సభకు ముందూ తరువాత కూడా పంత్ చాలావరకు రాజకీయంగా ప్రొవిన్షియల్ తెరమీదనే వుండిపోయారు. 1923-30లలో ఆయన యుపి శాసన సభలో శాసన మండలిలో సభ్యులుగా వున్నారు. 1937-39లో యుపి ప్రధాన మంత్రిగా వున్నారు. అదే హోదాలో 1946లో రాజ్యాంగ నిర్ణయ సభలో చేరి చివరి వరకూ కొనసాగారు.
రాజ్యాంగ నిర్ణయ సభలో ఆయన ఈ కింది కమిటీల్లో సభ్యులుగా పనిచేశారు:
అడ్వైజరీ కమిటీ
యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ
యూనియన్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ.
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం 1955 వరకూ యుపి ప్రధాన మంత్రిగా (ఇతర పోర్టుఫోలియోలను కూడా నిర్వహిస్తూ) వున్నారు. 1955లో భారత ప్రభుత్వ హోం మంత్రి అయి చనిపోయే వరకూ ఆ పదవిలోనే వున్నారు.

## 15. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్:

జనరల్ (హిందువు, వైశ్య) కాంగ్రెస్ - బొంబాయి
జననం: 1875 మరణం: 1950
మాతృభాష: గుజరాతీ
విద్యాభ్యాసం నడియాడ్ హైస్కూల్, మిడిల్ టెంపుల్.
1913లో ఇంగ్లండ్ నుంచి తిరిగొచ్చిన తరువాత అహమ్మదాబాద్‌లో న్యాయవాదిగా పనిచేశారు. 1916లో గాంధీ అనుచరుడిగా మారి స్వాతంత్ర్యోద్యమంలో పూర్తిస్థాయి కార్యకర్త అయ్యారు. 1920లలో కాంగ్రెస్ వాదుల కేంద్ర బృందంలో కీలకవ్యక్తిగా ఎదిగారు. 1931లో కాంగ్రెస్ అధ్యక్షులయ్యారు. ఆనాటి నుంచీ చనిపోయేవరకు వర్కింగ్ కమిటీ సభ్యులుగా లేదా సన్నిహితంగా వుంటూ వచ్చారు. 1924-28లో అహమ్మదాబాద్ మునిసిపల్ ప్రభుత్వ అధ్యక్షుడిగా వున్నారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో హోం మరియు సమాచార ప్రసార శాఖల మంత్రి అయ్యారు. 1947 జులై తరువాత మినిస్టర్ ఫర్ స్టేట్స్‌గా, 1948 తరువాత హోం మరియు స్టేట్స్ మంత్రిగా వున్నారు. కాంగ్రెస్ పార్టీలో అధికారాన్ని నెహ్రూతో పంచుకున్న వ్యక్తి.
రాజ్యాంగ నిర్ణయ సభలో-
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీకి చైర్మన్‌గా,
అడ్వైజరీ కమిటీ చైర్మన్‌గా,
స్టీరింగ్ కమిటీ సభ్యులుగా,
స్టేట్స్ కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు.

Poor Students Book - Free Cost Education

**16. బాబూ రాజేంద్ర ప్రసాద్:**

జనరల్ (హిందువు, కాయస్థ) కాంగ్రెస్ – బిహార్

జననం: 1884 మరణం: 1963

మాతృభాష: బిహారీ (హిందీ, హిందుస్థానీ)

విద్యాభ్యాసం ప్రెసిడెన్సీ కాలేజి, కలకత్తా, ఆ తరువాత అక్కడే ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేశారు. విద్యావ్యాసంగం ఉజ్వలంగా సాగింది.

కలకత్తా, పట్నా హైకోర్టుల్లో న్యాయవాదిగా పనిచేశారు. 1920లో గాంధీతో కలిశారు, స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. ఆతరువాత తన జీవితాన్ని దానికే అంకితం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా వున్నారు. కాంగ్రెస్ పార్టీకి 1934, 1939, 1948లో మూడు సార్లు అధ్యక్షులుగా పనిచేశారు. 1930ల తొలి సంవత్సరాల్లో వర్కింగ్ కమిటీ సభ్యులుగా లేదా సన్నిహితంగా వున్నారు. 1948 జనవరి వరకు తాత్కాలిక ప్రభుత్వంలో ఆహార, వ్యవసాయ శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో–

1946 నుంచి 1950 వరకు రాజ్యాంగ నిర్యయ సభ అధ్యక్షులుగా

రూల్స్ కమిటీ చైర్మన్‌గా

స్టీరింగ్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం–

1950 నుంచి 1962 వరకు భారత రాష్ట్రపతిగా వున్నారు.

**17. (సర్) బెనెగల్ నర్సింగ్ రావు:**

హిందువు, బ్రాహ్మణ రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యుడు కాదు

జననం: 1887 మరణం: 1953

మాతృభాష: కొంకణి

విద్యాభ్యాసం ప్రెసిడెన్సీ కాలేజి, మద్రాస్; ట్రినిటీ కాలేజ్, కేంబ్రిడ్జి.

నర్సింగరావు 1910లో ఐసిఎస్‌లో చేరారు, ఆ వెంటనే న్యాయవాద వృత్తిలో ప్రవేశించారు. 1919–23 మధ్య ఆయన జిల్లా జడ్జిగా/సెషన్స్ జడ్జిగా పనిచేశారు. 1935 నుంచి 39 వరకు కలకత్తా హైకోర్టు జడ్జిగా వున్నారు. ఇతర సమయాల్లో భారత ప్రభుత్వ కమిటీలకు, కమిషన్లకు న్యాయపరమైన బాధ్యతలను నిర్వహించారు. 1928లో తాత్కాలిక రిఫార్మ్స్ కమిషనర్‌గా వున్నారు. 1933లో పార్లమెంటు జాయింట్ సెలెక్ట్ కమిటీకి అస్సాం కేసును సమర్పించారు. 1944–45లో కశ్మీర్ ప్రధాన మంత్రిగా వున్నారు. కశ్మీర్ నుంచి తిరిగి వచ్చాక 1946 జులైలో కాన్స్టిట్యూషనల్ అడ్వైజర్‌గా నియమితులయ్యేంతవరకు భారత ప్రభుత్వ రిఫార్మ్స్ కార్యాలయంలో పనిచేశారు. ఐక్యరాజ్య సమితిలో నర్సింగ్ రావు అనేకసార్లు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు లేదా భారత ప్రతినిధి వర్గానికి సలహాదారుగా వున్నారు. 1952–53లో హేగ్ లోని అంతర్జాతీయ న్యాయస్థానానికి సభ్యుడిగా సేవలు అందించారు.

Poor Students Book - Free Cost Education

**18. ఎస్. మాధవరావు:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ - ఒరిస్సా రాష్ట్రాలు
జననం: 1887 మరణం: 1972
మాతృభాష: కన్నడ
విద్యాభ్యాసం నోబుల్ కాలేజ్, మచిలీపట్నం, పచ్చయప్ప మరియు గవర్నమెంట్ లా కాలేజ్, మద్రాస్.

మాధవరావు రాజ్యాంగ నిర్ణయ సభలో పని చేసే ముందు తన సంస్థానాల్లో ప్రధానంగా మైసూరు సంస్థానంలో పరిపాలనా రంగంలో పనిచేశారు. 1907లో మైసూరు సివిల్ సర్వీసులో చేరి 1941-46 మధ్య వివిధ స్థాయిల్లో పనిచేస్తూ మైసూరు దివాన్ స్థాయికి ఎదిగారు. రౌండ్ టేబుల్ సమావేశంలో సర్ మీర్జా ఇస్మాయిల్‌తో కలసి పాల్గొన్నారు. 1935లో వైస్‌రాయ్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌లో సభ్యులుగా వున్నారు. రాజ్యాంగ నిర్ణయ సభ తొలి రోజుల్లో తూర్పు ఒరిస్సా రాష్ట్రాలకు కాన్‌స్టిట్యూషనల్ అడ్వైజర్‌గా వున్నారు. 1947 జులై లో స్వయంగా రాజ్యాంగ నిర్ణయ సభలో చేరారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో ముసాయిదా కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం 1950-51లో ప్రొవిన్షియల్ పార్లమెంటు సభ్యులుగా వున్నారు. దక్షిణ భారతదేశంలో ప్రజాజీవితం నుంచి విరమించారు.

**19. సయీద్ మొహమ్మద్ సాదుల్లా:**

ముస్లిం ముస్లిం లీగ్ - అస్సాం
జననం: 1886 మరణం: 1961
మాతృభాష: అస్సామీస్, ఉర్దూ
విద్యాభ్యాసం కాటన్ కాలేజ్, గౌహతీ, అస్సాం, ప్రెసిడెన్సీ మరియు రిప్పన్ కాలేజీలు, కలకత్తా. ప్రెసిడెన్సీ కాలేజి నుంచి కెమిస్ట్రీలో ఎం.ఎ. పట్టా పొందారు. ఆతరువాత సంవత్సరం రిప్పన్ కాలేజీ నుంచి న్యాయశాస్త్రంలో పట్టా అందుకున్నారు.

1909-19 మధ్య గౌహతీలో న్యాయవాదిగా పనిచేశారు; 1920-24లో కలకత్తా హైకోర్టులో అడ్వొకేట్‌గా వున్నారు. 1912-20లో అస్సాం శాసన సభ సభ్యులు; 1923నుంచి అస్సాం ప్రభుత్వంలో విద్యా, వ్యవసాయ శాఖల మంత్రి; 1930-34లో ఆర్థిక, న్యాయ శాఖల మంత్రి. ఒక సమయంలో జాతీయవాద ముస్లిం. తదనంతరం అస్సాంలో ముస్లింలీగ్ నాయకులు. 1937 ఏప్రిల్ నుంచి 1938 సెప్టెంబర్ వరకు, 1939 నవంబర్ నుంచి 1942 జూన్ వరకు, 1942 ఆగస్ట్ నుంచి 1945 మార్చి వరకు అస్సాం ప్రధాన మంత్రి. 1928లో నైట్ గౌరవం అందుకున్నారు. 1946లో కె.సి.ఐ.ఇ. రూపొందించారు.

రాజ్యాంగ నిర్ణయ సభలో స్టీరింగ్ కమిటీ సభ్యులుగా, ముసాయిదా కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తించారు.

రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం ప్రజా జీవితం నుంచి నిష్క్రమించారు.

Poor Students Book - Free Cost Education

**20. సత్యనారాయణ్ సిన్హా:**

జనరల్ (హిందువు, రాజ్‌పుత్రులు) కాంగ్రెస్ – బిహార్
జననం: 1899
మాతృభాష: బిహారి (హిందీ, హిందుస్థానీ).
విద్యాభ్యాసం ముజఫర్‌పూర్ జిల్లా పాఠశాల, పట్నా యూనివర్సిటీ.
తన వ్యవసాయ, జమిందారీ ప్రయోజనాలను కాపాడుకుంటూనే కాంగ్రెస్ వాదిగా, శాసన సభ్యుడిగా జీవనయానం సాగించారు. చిన్న జమిందారీ కుటుంబం నుంచి వచ్చారు. 1920లో స్వాతంత్ర్యోద్యమంలో చేరారు. 1924 నుంచి ఎఐసిసి సభ్యులుగా వున్నారు. 1930–37లో దర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు. 1942–47లో బిహార్ పిసిసి ప్రధాన కార్యదర్శి. 1926లో బీహార్ శాసన సభ సభ్యులు. 1934–39లో కేంద్ర శాసన సభ సభ్యులు. 1948 నుంచి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.
రాజ్యాంగ నిర్ణయ సభలో చీఫ్ విప్‌గా, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా, ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ సభ్యులుగా వున్నారు.
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం చీఫ్ విప్ మరియు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిగా పనిచేశారు.

**21. డా. బి. పట్టాభిసీతారామయ్య:**

జనరల్ (హిందువు, బ్రాహ్మణ) కాంగ్రెస్ – మద్రాస్
జననం: 1880 మరణం: 1959
మాతృభాష: తెలుగు
విద్యాభ్యాసం మద్రాస్‌లో జరిగింది. వైద్య పట్టా పొందారు.
1906–16 మధ్య వైద్య వృత్తిలో వున్నారు. ఆ తరువాత కొన్ని వ్యాపార ప్రయోజనాలను కాపాడుకుంటూనే పూర్తి స్థాయి కాంగ్రెస్‌వాదిగా మారారు. 1929–48 మధ్య పధ్నాలుగు సార్లు వర్కింగ్ కమిటీ సభ్యులుగా వున్నారు. 1937–38లో ఆంధ్ర పిసిసి అధ్యక్షులయ్యారు. 1936, 1938, 1946–48 సంవత్సరాల్లో ఆల్ ఇండియా స్టేట్స్ పీపుల్స్ కాన్ఫరెన్స్ అధ్యక్షులు. 1948లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. రచయిత.
రాజ్యాంగ నిర్ణయ సభలో ఈ కింది కమిటీల్లో సభ్యులు:
రూల్స్ కమిటీ
స్టేట్స్ కమిటీ
యూనియన్ సబ్జెక్ట్స్ కమిటీ
ప్రొవిన్షియల్ కాన్‌స్టిట్యూషన్ కమిటీ
అదేవిధంగా కమిటీ ఆన్ చీఫ్ కమిషనర్స్ ప్రోవిన్సెస్‌కు ఛైర్మన్‌గా పనిచేశారు.
రాజ్యాంగ నిర్ణయ సభ అనంతరం మధ్య ప్రదేశ్‌కు గవర్నర్‌గా వున్నారు.

*(గమనిక: ఈ వరుస క్రమానికి ఎలాంటి ప్రాధాన్యతా లేదు. కేవలం మొదటి పేర్లలోని మొదటి (ఆంగ్ల) అక్షరాన్ని రచయిత ప్రాతిపదికగా తీసుకోవడం వల్ల ఈ వరుస క్రమం ఏర్పడింది. –అను.)*

Poor Students Book - Free Cost Education

## పార్ట్ -బి

ఈ పుస్తకంలో ప్రస్తావించిన రాజ్యాంగ నిర్ణయ సభలోని సభ్యుల పేర్లు ఇవి. ఇతర వ్యక్తుల గురించి వారి పేరు ప్రస్తావించబడ్డప్పుడు వారి గురించి పేర్కొనడం జరిగింది. కులానికి సంబంధించిన సమాచారాన్ని తెలిసినంత మేరకు చేర్చడం జరిగింది. ఈ సమాచాం వెనకు వున్న ఉద్దేశాన్ని జాగ్రత్తగా గమనించాలి. ఎందుకంటే సభ్యుడి కులానికీ సభలో అతని ప్రవర్తనకీ మధ్య ఎలాంటి సంబంధం లేదు.

| పేరు | కమ్యూనిటీ (కాబినెట్ మిషన్ ప్లాన్ నిబంధనల ప్రకారం) | కమ్యూనిటీ | కులం @ (సంభావ్య) | పార్టీ | ప్రావిన్సు |
|---|---|---|---|---|---|
| అహమ్మద్, నజీరుద్దీన్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | పశ్చిమ బెంగాల్ |
| అలగేశన్, ఓ.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| అలీ, అసఫ్ | ముస్లిం | ముస్లిం | – | కాంగ్రెస్ | ఢిల్లీ |
| అంబేడ్కర్, బి.ఆర్. * | జనరల్ | హిందు | ఎస్.సి. # | ఎస్‌సి ఫెడరేషన్, కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్, బొంబాయి |
| ఆంథోని, ఫ్రాంక్ | జనరల్ | ఆంగ్లో ఇండియన్ | – | కాంగ్రెస్ | మద్రాస్ |
| అయ్యంగార్, ఎం.ఎ. * | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| అయ్యంగార్, ఎన్.జి. * | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| అయ్యర్, ఎ.కె. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| ఆజాద్, మౌలానా ఎ.కె. * | ముస్లిం | ముస్లిం | – | కాంగ్రెస్ | ఎన్‌డబ్ల్యుఎఫ్‌పి, యునైటెడ్ ప్రావిన్సెస్ |
| బహదూర్, రాజ్ | సంస్థానాలు | హిందువు | కాయస్థ | కాంగ్రెస్ | మత్స్య యూనియన్ |

* పార్ట్ ఎ చూడండి

@ కొన్ని కేసుల్లో కులానికి బదులు వర్ణం ఇవ్వడం జరిగింది.

# షెడ్యూల్డ్ కులాలు

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| బేగ్, మహబూబ్ అలీ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | మద్రాస్ |
| బెనర్జీ, ఎస్.సి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| బెనర్జీ, శ్రీమతి పూర్ణిమా | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| భార్గవ, ఎం. బిహారీ లాల్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | ఆజ్మీర్–మేర్వార |
| భార్గవ, ఠాకూర్ దాస్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | తూర్పు పంజాబ్ |
| భట్, గోకుల్‌భాయ్ | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | తూర్పు రాజ్‌పుటానా |
| బియానీ, బ్రిజ్‌లాల్ | జనరల్ | హిందు | మార్వాడి | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| చంద్, బక్షీ టేక్ | జనరల్ | హిందు | ఖత్రి | కాంగ్రెస్ | తూర్పు పంజాబ్ |
| చటోపాధ్యాయ, ఎం.ఎల్.* | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| చౌదరీ, ఆర్.కె. | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | అస్సాం |
| చెట్టియార్, టి.ఎ.ఆర్. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| చుంద్రిగర్, ఇస్మాయిల్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | బొంబాయి |
| దాస్, బి. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | ఒరిస్సా |
| దాస్, బిశ్వనాథ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | ఒరిస్సా |
| దాస్, సారంగధర్ | సంస్థానాలు | హిందు | కాయస్థ | – | ఈస్టర్న్ స్టేట్స్ |
| దాస్, సేఠ్ గోవింద్ | జనరల్ | హిందు | మార్వారి | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| దత్త, డి.ఎన్. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| దౌలత్‌రామ్, జైరామ్‌దాస్ | జనరల్ | హిందు | అమిల్ | కాంగ్రెస్ | సింధ్, తూ.పంజాబ్ |
| దేవ్, శంకర్‌రావ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| దేశ్‌ముఖ్, పి.ఎస్. | జనరల్ | హిందు | మరాఠి | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| ధులేకర్, ఆర్.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| దివాకర్, ఆర్.ఆర్. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| దుర్గాబాయి దేశ్‌ముఖ్, శ్రీమతి జి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| గాడ్గిల్, ఎన్.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| ఘోష్, సురేంద్ర మోహన్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| ఘోష్, ప్రఫుల్ల చంద్ర | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| గోయెంక, రామ్‌నాథ్ | జనరల్ | హిందు | మార్వాడి | కాంగ్రెస్ | మద్రాస్ |
| గుప్తే, జి.ఎస్. | జనరల్ | హిందు | వైశ్య | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| గుప్తా, బి.ఎం. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| హనుమంతయ్య, కె. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేతర | – | మైసూర్ |
| హిమత్‌సింగ్‌కా, పి.డి. | జనరల్ | హిందు | మార్వాడి | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| హుసేన్, తజముల్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | బిహార్ |
| ఇబ్రహీం, కె.టి.ఎం.ఎ. | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | మద్రాస్ |
| ఇస్మాయిల్, మహమ్మద్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | మద్రాస్ |
| జైన్, అజిత్ ప్రసాద్ | జనరల్ | జైన్ | – | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| జయకర్, ఎం.ఆర్. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | బొంబాయి |
| జఢె, కె.ఎం. | జనరల్ | హిందు | మరాఠీ | కాంగ్రెస్ | బొంబాయి |
| కామత్, హెచ్.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| కరీముద్దీన్, కె.ఎస్. | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | సి.పి. అండ్ బేరార్ |
| కట్జు, కె.ఎన్. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| కౌర్, రాజ్‌కుమారీ అమృత్ | జనరల్ | క్రిస్టియన్ | – | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| కేస్కర్, బి.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| ఖైతాన్, డి.పి. | జనరల్ | హిందు | మార్వారి | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| ఖలీకుజ్జమాన్, చౌదరీ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| ఖాన్, అజీజ్ అహ్మద్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| ఖాన్, ఖాన్ అబ్దుల్ గఫర్ | ముస్లిం | ముస్లిం | – | కాంగ్రెస్ | ఎన్‌డబ్ల్యుఎఫ్‌పి |
| ఖాన్, మహమ్మద్ ఇస్మాయిల్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| ఖారే, ఎన్.బి. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | అల్వార్ |
| ఖేర్, బి.జి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| కిశోర్, జుగల్ | జనరల్ | హిందు | వైశ్య | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| కృపలానీ, జె.బి. | జనరల్ | హిందు | అమిల్ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| కృష్ణమాచారి, టి.టి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| కృష్ణమాచారి, వి.టి. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | జైపూర్ |
| కుంజ్రు, హెచ్.ఎన్. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| లాహిరి, సోమనాథ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కమ్యూనిస్ట్ | పశ్చిమ బెంగాల్ |
| లాల్, జె.ఎన్. | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | బిహార్ |
| లరీ, జడ్.హెచ్. | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| మైత్రా, ఎల్.కె. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| మజుందార్, సురేష్ చంద్ర | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | పశ్చిమబెంగాల్ |
| మాలవీయ, గోవింద్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| మండ్లోయ్, బి.ఎ. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| మానే, ఎస్.ఎన్. | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | బొంబాయి |
| మసానీ, మినూ ఆర్. | జనరల్ | పార్సీ | – | కాంగ్రెస్ | బొంబాయి |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| మత్తాయ్, జాన్ | జనరల్ | క్రిస్టియన్ | – | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| మెహతా, జి.ఎల్. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | గుజరాత్ స్టేట్స్ |
| మెహతా, శ్రీమతి హంసా | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| మేనన్, కె. మాధవ | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| మేనన్, పి. గోవింద | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేతర | – | కొచ్చిన్ |
| మిశ్రా, లోకనాథ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | ఒరిస్సా |
| మిత్తర్, బి.ఎల్. | సంస్థానాలు | హిందు | బ్రహ్మసమాజ్ | – | బరోడా |
| ముఖర్జీ, హెచ్. సి. | జనరల్ | క్రిస్టియన్ | – | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| ముఖర్జీ, ఎస్. పి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| మునవల్లి, బి. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేతర | – | దక్కన్ స్టేట్స్ |
| మున్షీ, కె. ఎం. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| ముసాఫిర్, జి.జి.ఎస్. | శిక్కు | శిక్కు | – | కాంగ్రెస్ | తూర్పు పంజాబ్ |
| నాడార్, కామరాజ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| నాగప్ప, ఎస్. | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | మద్రాస్ |
| నాయుడు, శ్రీమతి సరోజిని | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బిహార్ |
| నలవదె, ఆర్.ఎం. | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | బొంబాయి |
| నెహ్రూ, జవహర్‌లాల్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| నియోగి, కె. సి. | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| నిజలింగప్ప, ఎస్. | జనరల్ | హిందు | లింగాయత్ | కాంగ్రెస్ | బొంబాయి |
| పండిట్, శ్రీమతి విజయలక్ష్మి | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| పణిక్కర్, కె. ఎం. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేతర | – | బికనీర్ |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| పంత్, గోవింద్ వల్లభ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| పర్లాకిమీడి, మహారాజా | జనరల్ | హిందు | క్షత్రియ | కాంగ్రెస్ | ఒరిస్సా |
| పర్మార్, వై. ఎస్. | జనరల్ | హిందు | రాజ్‌పుత్ | కాంగ్రెస్ | హిమాచల్ ప్రదేశ్ |
| పటాస్కర్, హెచ్.వి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బొంబాయి |
| పటేల్, వల్లభ్ భాయ్ | జనరల్ | హిందు | వైశ్య | కాంగ్రెస్ | బొంబాయి |
| పాటిల్, ఎస్. కె. | జనరల్ | హిందు | మరాఠీ | కాంగ్రెస్ | బొంబాయి |
| పిళ్ళై, వి. ఐ. మునిస్వామి | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | మద్రాస్ |
| పిళ్ళై, పి.ఎస్.ఎన్. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేతర | – | ట్రావెంకోర్ |
| పోకర్, బి. | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | మద్రాస్ |
| ప్రసాద్, బ్రజేశ్వర్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | బిహార్ |
| ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | బిహార్ |
| రాధాకృష్ణన్, సర్వేపల్లి | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| రఘువీరా, డా. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| రాజగోపాలాచారి, సి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| రాజు, పి.ఎల్.నరసింహ | జనరల్ | హిందు | బ్రాహణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| రామ్, జగ్జీవన్ | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | బిహార్ |
| రంగా, ఎన్. జి. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతస | కాంగ్రెస్ | మద్రాస్ |
| రావు, బి. శివ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| రావు, కళా వెంకట | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| రావు, వి.సి. కేశవ | జనరల్ | హిందు | ఎస్.సి. | కాంగ్రెస్ | మద్రాస్ |
| రావు, ఎన్. మాధవ | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | ఒరిస్సా స్టేట్స్ |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| రసూల్, బేగమ్ ఐజాజ్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| రెడ్డి, బెజవాడ గోపాల | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| రెడ్డి, హెచ్. సీతారామ | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| రెడ్డి, నీలం సంజీవ | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| రాయ్, కిరణ్ శంకర్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | పశ్చిమ బెంగాల్ |
| సాదుల్లా, మహమ్మద్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | అస్సాం |
| సహాయ్, రామ్ | సంస్థానాలు | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | గ్వాలియర్ |
| సహాయ, శ్యామందన్ | జనరల్ | హిందు | కాయస్థ | ఇండిపెండెంట్ | బిహార్ |
| సాహు, ఎల్ | జనరల్ | ఆదివాసి | – | ఇండిపెండెంట్ | ఒరిస్సా |
| సక్సేనా, మొహన్ లాల్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| సక్సేనా, షిబ్బన్ లాల్ | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| సంతానం, కె. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| సత్యనారాయణ, మోటూరి | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| సేర్, దామోదర్ స్వరూప్ | జనరల్ | హిందు | వైశ్య | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| షా, సి. సి. | సంస్థానాలు | హిందు | వైశ్య | – | సౌరాష్ట్ర |
| షా, కె. టి. | జనరల్ | హిందు | వైశ్య | కాంగ్రెస్ | బిహార్ |
| శర్మ, బాలకృష్ణ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| శర్మ, కె.సి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| శాస్త్రి, అల్గురాయ్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| శుక్లా, రవిశంకర్ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |
| సిధ్వా, ఆర్. కె. | జనరల్ | పార్శీ | – | కాంగ్రెస్ | సి.పి. అండ్ బేరార్ |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| సింగ్, బలదేవ్ | శిక్కు | శిక్కు | – | అకాలి | తూర్పు పంజాబ్ |
| సింగ్, గుప్తనాథ్ | జనరల్ | హిందు | భూమిహార్ | కాంగ్రెస్ | బిహార్ |
| సింగ్, హర్నామ్ | శిక్కు | శిక్కు | – | అకాలి | తూర్పు పంజాబ్ |
| సింగ్, హుకమ్ | శిక్కు | శిక్కు | – | అకాలి | తూర్పు పంజాబ్ |
| సింగ్, జగన్నాథ్ బక్ష్ | జనరల్ | హిందు | ఠాకూర్ | ఇండిపెండెంట్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| సింగ్, జైదేవ్ | సంస్థానాలు | శిక్కు | – | – | పాటియాలా |
| సింగ్, జైపాల్ | జనరల్ | ఆదివాసి | – | ఇండిపెండెంట్ | బిహార్ |
| సింగ్, ప్రతాప్ (క్రైరోం) | శిక్కు | శిక్కు | – | కాంగ్రెస్ | తూర్పు పంజాబ్ |
| సింగ్, రామ్‌నారాయణ్ | జనరల్ | హిందు | రాజ్‌పుత్ | కాంగ్రెస్ | బిహార్ |
| సింగ్, ఉజ్జల్ | శిక్కు | శిక్కు | – | అకాలి | తూర్పు పంజాబ్ |
| సింగ్‌జీ, రాజా సర్దార్ ఆఫ్ ఖేత్రి | సంస్థానాలు | హిందు | క్షత్రియ | – | జైపూర్ |
| సిన్హా, అనుగ్రహ నారాయణ్ | జనరల్ | హిందు | రాజ్‌పుత్ | కాంగ్రెస్ | బిహార్ |
| సిన్హా, సచ్చిదానంద | జనరల్ | హిందు | కాయస్థ | కాంగ్రెస్ | బిహార్ |
| సిన్హా, సత్యనారాయణ్ | జనరల్ | హిందు | రాజ్‌పుత్ | కాంగ్రెస్ | బిహార్ |
| సిన్హా, శ్రీకృష్ణ | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | బిహార్ |
| సీతారామయ్య, పట్టాభి | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | మద్రాస్ |
| సుబ్బరాయన్, పి. | జనరల్ | హిందు | బ్రాహ్మణేతర | కాంగ్రెస్ | మద్రాస్ |
| తాహిర్, మహమ్మద్ | ముస్లిం | ముస్లిం | – | ముస్లిం లీగ్ | బిహార్ |
| టండన్, పురుషోత్తమ్ దాస్ | జనరల్ | హిందు | క్షత్రియ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |
| త్రిపాఠి, కె. ఎం. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | ఈస్టర్న్ స్టేట్స్ |
| త్రిపాఠి, వి. డి. | జనరల్ | హిందు | బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రావిన్సులు |

Poor Students Book - Free Cost Education

| | | | | | |
|---|---|---|---|---|---|
| త్యాగి, మహావీర్ | జనరల్ | హిందు | తాగా బ్రాహ్మణ | కాంగ్రెస్ | యునైటెడ్ ప్రొవిన్సులు |
| విజయవర్గీయ, జి. | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణేర | కాంగ్రెస్ | గ్వాలియర్ |
| వ్యాస్, జైనారాయణ్ | సంస్థానాలు | హిందు | బ్రాహ్మణ | – | జోధ్‌పూర్ |
| జైదీ, బి. హెచ్. | సంస్థానాలు | ముస్లిం | – | – | రాంపూర్, బెనారస్ |

Poor Students Book - Free Cost Education

# ఉపయుక్త గ్రంథ సూచిక

# BIBLIOGRAPHY

## ఎ) ప్రాథమిక ఆధారాలు:

భారత రాజ్యాంగ రూపకల్పనపై చేసే రచనకు రాజ్యాంగ నిర్ణయ సభ తాలూకు ముద్రిత, అముద్రిత దస్తావేజులూ, ప్రముఖ సభ్యుల ఉత్తర ప్రత్యుత్తరాలే మౌలిక సమాచార వనరులు. చెల్లా చెదరుగా వున్నవాటన్నింటినీ సమీకరించి, క్రమపద్ధతిలో పేర్చి రాజ్యాంగ సంవిధాన కథను రచించడం ఒక సంక్లిష్టమైన పని. రాజ్యాంగ నిర్ణయ సభ కార్యక్రమం 1950 తొలి మాసంలో పూర్తయిపోయిన తరువాత తత్సబంధ దస్తావేజులన్నీ కొత్తగా ఏర్పడ్డ లోకసభ సచివాలయానికి కాకుండా న్యాయ మంత్రిత్వ శాఖ పరిధిలోకి వెళ్లిపోయాయి. అందువల్ల రాజ్యాంగ నిర్ణయ సభకు సంబంధించిన అత్యధిక సాధికార సమాచారాన్ని న్యాయ మంత్రిత్వ శాఖ కలిగివుంది. మిగతా చెదరుమదురు అముద్రిత దస్తావేజులు భారత జాతీయ ప్రాచీన పత్ర భాండాగారం (ఐ.ఎన్.ఎ.) సంరక్షణలో వున్నాయి. ఈ నేపథ్యంలో పరిశోధకుడు తనకు కావలసిన సమాచారం కోసం అన్నిచోట్లా వెతకాల్సి వుంటుంది. వ్యక్తిగతంగా సేకరించిన పత్రాల మీద ఎక్కువగా ఆధారపడాల్సి వస్తుంది.

ఐరోపా, అమెరికా రాజకీయాలపై చేసే పరిశోధనలకు రాజకీయ పార్టీల, ఇతర సంస్థల లిఖిత రికార్డులు, వ్యక్తిగత జ్ఞాపకాలు మొదలైనవి ముఖ్యమైన వనరులుగా లభ్యమవుతాయి. కానీ భారతీయ వ్యవహారాలపై అధ్యయనం చేసే విద్యార్థులకు మాత్రం అట్లాంటి అవకాశం లేదు. ఎందుకంటే ఐరోపా, అమెరికాలో మాదిరిగా భారతదేశంలో సాధారణ రాజకీయ అంశాలనే కాదు కీలకమైన రికార్డులను కూడా భద్రపరిచే సంప్రదాయం లేదు. ఉదాహరణకు రాజ్యాంగాన్ని రూపొందిస్తున్నప్పుడు అత్యంత ప్రాధాన్యత కలిగిన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశాలకు సంబంధించిన మామూలు రికార్డులను కూడా భద్రపరచలేదు. వాటి కార్యవ్యవహారాల నోట్సు అయినా అందుబాటులో వుందా అన్నది సందేహాస్పమే. కొందరు విశ్వసనీయ వ్యక్తులు అట్లాంటి నోట్సు వుందని చెప్పారు కానీ ఈ రచయితకు అవి దొరకలేదు.

ముద్రిత రూపంలో వున్న రాజ్యాంగ నిర్ణయ సభ చర్చలూ, రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీల నివేదికలు– ఇవే పరిశోధకుడికి రాజ్యాంగ రచనకు సంబంధించిన ప్రధాన ఆధారవనరులు. సభ చర్చలు సభ తాలూకు కార్యవవహారాల బహిరంగ నివేదికలు, వీటిలో సభ్యుల అభిప్రాయాలకు సంబంధించిన విస్తృత సమాచారం వుంది. అయితే సభ చర్చల సంపూర్ణ ప్రయోజనాన్ని పొందాలంటే తప్పనిసరిగా ఇందుకు సంబంధించిన అముద్రిత సమాచారాన్ని కూడా కలగలిపి ఉపయోగించుకోవాల్సి వుంటుంది. రాజ్యాంగ నిర్ణయ సభ చర్చలకు, కమిటీ నివేదికలకు సంబంధించిన ఉపయుక్త సమాచారాన్ని కూడా ముద్రించింది. ఈ అన్ని డాక్యుమెంట్లూ ప్రచురించింది ఢిల్లీ పబ్లికేషన్స్ మేనేజర్ కాగా అవన్నీ భారత ప్రభుత్వ ముద్రణాలయంలో ముద్రించబడ్డాయి. వాటి వివరాలు:

Poor Students Book - Free Cost Education

***Constituent Assembly Debates*** (రాజ్యాంగ నిర్ణయ సభ చర్చలు) – 12 సంపుటాలు, 9 డిసెంబర్ 1946 నుంచి 26 జనవరి 1950 వరకు; రహస్య చర్చల రెండు నివేదికలతో సహా, భారత జాతీయ ప్రాచీన పత్ర భాండాగారం (ఐఎన్ఎ)లో అందుబాటులో వున్నప్పటికీ వీటిని ఇంకా అధికారికంగా బహిరంగ పరచలేదు.

***Reports of Committees of the Constituent Assembly of India*** (భారత రాజ్యాంగ కమిటీల నివేదికలు) – ఫస్ట్, సెకండ్, థర్డ్, సిరీస్ (లోకసభ సచివాలయంచే ప్రచురితం); 1947, 1948, 1950 నాటివి.

***Constituent Assembly Excluded and Partially-Excluded Areas (other than Assam) Sub-Committee, Vol. II. Evidence.***

***Constituent Assembly Excluded and Partially-Excluded Areas (Assam) Sub-Committee, Vol. II. Evidence*** – దీనికీ పైదానికీ తేదీ పేర్కొనలేదు. రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించిన అడ్వైజరీ కమిటీ నివేదిక. ఇది ఈశాన్య సరిహద్దు ప్రాంత ఆదివాసీల అంశాలపై అడ్వైజరీ కమిటీ నివేదిక పేరిట సంపుటాలుగా వున్న సబ్ కమిటీ నివేదికలపై ఆధారపడి రూపొందించబడింది; చూ. రిపోర్ట్స్ కమిటీస్ థర్డ్ సిరీస్‌లోని 7వ రిపోర్ట్.

***Constitutional Precedents,*** ఫస్ట్, సెకండ్, థర్డ్ సిరీస్. బి.ఎన్.రావు రూపొందించారు. మొదటి సంపుటాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయం సభ సభ్యులకు 25 సెప్టెంబర్ 1946న సర్క్యులేట్ చేసింది. మొత్తం మూడు సంపుటాలను కలిపి ఒకే బౌండులో సభ్యులకు 6 డిసెంబర్ 1946న అందజేశారు.

***First Draft of the Constitution of India and Schedules, prepared by the Constitutional Adviser.*** మొదటి ముసాయిదా తేది 22 సెప్టెంబర్ 1947. ఇది 7 అక్టోబర్ 1947న సరిదిద్ది అడ్డంగా, ఫోలియో ఫార్మెట్‌లో ముద్రించారు. షెడ్యూల్స్‌ను 18 అక్టోబర్‌న అదే పద్ధతిలో ముద్రించారు. ఈ రెండింటినీ లోకసభ సచివాలయం 1960లో పుస్తక రూపంలో వెలువరించింది.

***Draft Constitution of India, as prepared by the Drafting Committee.*** 26 ఫిబ్రవరి 1948న ప్రచురించబడింది; ఫిబ్రవరి 21న అంబేద్కర్ రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన ఒక లేఖ కూడా ఇందులో వుంది.

***Draft Constitution of India, as prepared by the Drafting Committee, Reprint indicating recommendations for amendment by the Drafting Committee.*** 1948 అక్టోబర్‌లో ప్రచురించబడింది. 26 అక్టోబర్ 1948న అంబేద్కర్ రాజేంద్ర ప్రసాద్‌కు రాసిన ఒక లేఖ కూడా ఇందులో వుంది. మొదట పెద్దగా, అడ్డంగా ఫోలియో సైజులో ఒక పక్క విషయాన్నీ, ప్రతిపాదిత సవరణలను (ఇటాలిక్స్‌లో) రెండు కాలమ్‌లుగా, ఎదుటి పేజీ సభ్యులు నోట్స్ రాసుకునేందుకు ఖాళీగా వుంచి ప్రచురించారు. దీనిని లోకసభ సచివాలయం 1960లో ఫోలియో మరియు పుస్తక రూపంలో ముద్రించింది.

Poor Students Book - Free Cost Education

***Draft Constitution of India: Articles agreed to by the Constituent Assembly at the consideration stage.*** 8 జనవరి 1949 నుంచి 28 అక్టోబర్ 1949 వరకు దాదాపు ఎడు సార్లు జారీ చేయడ్డాయి.

***Draft Constitution of India, as revised by the Drafting Committee.*** తేది 3 నవంబర్ 1949. మూడో రీడింగ్‌కు ముందస్తుగా సంసిద్ధం చేసేందుకు ఈ తుది ముసాయిదాలో రాజ్యాంగ నిర్ణయ సభ మార్పులు చేసింది.

***List of Amendments to the Draft Constitution of India, List I, II, and III.*** కొన్ని సందర్భాల్లో విడివిడిగానూ మరికొన్ని సార్లు అన్నీ కలిపి ఒకే బౌండులోను వున్నాయి. 10–11 ఏప్రిల్ 1948నాటి స్పెషల్ కమిటీ సమావేశం ముందు సమర్పించబడ్డ సవరణలు మొదటి లిస్టులో వున్నట్టున్నాయి. రెండవ, మూడవ లిస్టుల్లో 1948 వేసవి నుంచి మొదలుకుని శరత్కాలం తొలినాళ్ల వరకు వచ్చిన సవరణలు వున్నాయి.

***Notes on Amendments to the Draft Constitution*** ఎక్కువ భాగం బి.ఎన్.రావు రాశారు కానీ ఇతర్ల అభిప్రాయాలను ముఖ్యంగా ముసాయిదా రాజ్యాంగానికి సవరణలపై ప్రత్యేక కమిటీ వ్యాఖ్యానాలను కూడా పొందుపరిచారు. 1948 ఆగస్ట్‌లో ముద్రించబడింది.

***Notes on Amendments to the Draft Constitution of India*** (ఈ పుస్తకంలోని పాదసూచికల్లో అమెండ్‌మెంట్ బుక్స్‌గా పేర్కొనడం జరిగింది). రెండు సంపుటాల్లో ఈ పుస్తకాలు 1948 ఫిబ్రవరి ముసాయిదాకు సభ సభ్యుల సవరణలు, అధికరణాల జాబితా. ఈ పుస్తకాలు 1948 నవంబర్‌లో ప్రచురించబడ్డాయి. నవంబర్ 11 వరకు సమర్పించిన సవరణలు వున్నాయి.

***Printed List of Amendment,*** తేది 5 మే 1949.

***Printed List of Amendment,*** తేది10 జులై 1949. ఈ రెండు పట్టికలు అమెండ్‌మెంట్ బుక్స్‌లోని పట్టికలకు అనుబంధాలు.

***Statistical Handbook,*** నెం. 1 మరియు 2. మొదటిది కులాల వారిగా భారత జనాభాకు సంబంధించింది. రెండోది భాషల వారీగా భారత జనాభాకు సంబంధించింది. ఈ రెండూ కూడా 1931 జనాభా లెక్కలపై ఆధారపడినవే.

***Memoranda etc.*** కేంద్ర రాజ్యాంగం తాలూకు ఆర్థిక నిబంధనలపై భారత ప్రభుత్వం, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు నిపుణుల కమిటీకి సమర్పించినవే ఈ రెండూను. పదిహేను అంశాలు వున్నాయి, అందులో కొన్ని సుదీర్ఘమైనవి. ఇవి 12 జులై 1949లో ముద్రించబడినప్పటికీ అన్నీ కాకపోయినా ఇందులోని చాలా అంశాలు సైక్లోస్టైల్ చేసిన కాపీల రూపంలో అంతకు ముందు సంవత్సరమే పంపిణీ చేశారు.

***Rules of Procedure and Standing Orders.*** నాలుగు సంపుటాలు 1946–49.

***Comments on the Provisions of the Draft Constitution.*** 1948 చివర్లో ప్రచురించబడింది. దీనిని ఈ పుస్తకంలోని పాదసూచికల్లో కామెంట్స్ వాల్యూమ్‌గా పేర్కొనడం జరిగింది. ఈ సంపుటిలో 1948లో రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించబడ్డ ముప్పైమూడు అంశాలు వున్నాయి. అందులో భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖల నుండి, ప్రొవిన్షియల్ ప్రభుత్వాలు, ప్రొవిన్షియల్ శాసన సభలు, శాసన మండళ్ళు, ఫెడరల్, హైకోర్టు

Poor Students Book - Free Cost Education

న్యాయమూర్తులు తదితరుల నుంచి వచ్చిన ఉత్తరాలు, విజ్ఞప్తులు, నోట్సుతో పాటు ఒకటో రెండో 1947 చివర్లో సమర్పించబడినవి కూడా వున్నాయి. వేటికవి విడిగా బౌండు చేయబడ్డాయి. ఈ వ్యాఖ్యానాల సిరీస్‌లో కొంత భాగం ముసాయిదా రాజ్యాంగంపై వివిధ ప్రావిన్షియల్ శాసన సభల్లో జరిగిన చర్చల కాపీలే.

ఈ ప్రచురణల ప్రతులు దేశవ్యాప్తంగా చెల్లా చెదరైపోయినప్పటికీ ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ (సప్రూ హౌస్)లో, భారత జాతీయ ప్రాచీన పత్ర భాండాగారం (ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్)లో, న్యాయ మంత్రిత్వ శాఖ గ్రంధాలయం, న్యూ ఢిల్లీలో ఇవన్నీ అందుబాటులో వున్నాయి. ప్రాచీన పత్ర భాండాగారంలోనైతే సంపూర్ణంగా లభిస్తాయి.

రాజ్యాంగ నిర్ణయ సభ తాలూకు అముద్రిత దస్తావేజులు అసంఖ్యాకంగా వున్నాయి. వాటిలో ఈ రచయిత కొన్ని వేల దస్తావేజుల్ని ఉపయోగించుకున్నాడు. వాటన్నింటి గురించి ఇక్కడ పేర్కొనడం ఆచరణసాధ్యం కాదు. వాటి సాధారణ స్వభావం ఈ పుస్తకంలోని పాదసూచికల్లో వ్యక్తమయింది. వాటన్నింటినీ కొన్ని ముఖ్యమైన తరగతులుగా విభజించి వాటి ప్రకారం పేర్కొంటే కొంతవరకు ఉపయుక్తంగా వుండవచ్చు.

చాలా ఎక్కువ సమాచారం కలిగివున్నదీ, అతి ముఖ్యమైనదీ 'ఆర్డర్స్ ఆఫ్ ది డే' (ఐఎన్ఎ వారు ఏడు సంపుటాల్లో బౌండు చేయించారు). ఇందులో ప్రతిరోజు రాజ్యాంగ నిర్ణయ సభ కార్యక్రమాల ఎజెండా, ఆ రోజు ప్రవేశపెట్టబడ్డ సవరణల వివరాలు వున్నాయి. కొన్ని సందర్భాల్లో ఇందులోని సవరణలూ అమెండ్‌మెంట్ బుక్స్‌లోని సవరణలు ఒకేలాగా వున్నాయి. కానీ చాలావరకు అవి తక్కువ కాల వ్యవధి సవరణలకు సవరణలుగా కేవలం ఆర్డర్స్ ఆఫ్ ది డేలో మాత్రమే కనిపించాయి. విజయవంతమైన సవరణలు మాత్రమే వాస్తవిక చర్చల్లో చోటుచేసుకున్నాయి. ఒకోసారి ఆర్డర్స్ ఆఫ్ ది డేలో కమిటీల నివేదికలు, పెద్దగా అవసరం లేని సమాచారం కూడా కనిపిస్తుంది. ఈ దస్తావేజుల సేకరణలు ఒక పరిశోధకుడికి ఎంత విలువైనవో ఊహించుకోవచ్చు. ఆర్డర్స్ ఆఫ్ ది డే మొత్తం సెట్టు ఐఎన్ఎలో వుంది.

ఇక రాజ్యాంగ నిర్ణయ సభ తాలూకు ఇతర అముద్రిత దస్తావేజుల తరగతులు:

**కమిటీ రిపోర్ట్స్:** ఇవి అడ్వైజరీ కమిటీకి సంబంధించిన ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ, ఇంకా అనేక ఇతర దిగువస్థాయి కమిటీలు సమర్పించిన నివేదికలు.

**కమిటీ మినిట్స్, ప్రొసీడింగ్స్:** వీటిలో సమావేశాల ఎజెండాతో పాటు మినిట్స్, సభ కార్యవ్యవహారాల క్రమం యథాతథంగా నమోదు చేయబడి వున్నాయి. అదేవిధంగా కమిటీ నివేదికల మీద లేదా కమిటీ సమావేశాల్లో మెజారిటీ ఓటు ద్వారా సిఫారసు చేయబడిన నిబంధనలమీదా వెలువడిన అసమ్మతి వివరాలు కూడా వున్నాయి. ఈ వివరాల విలువ పరిశోధకులకు ఒకేరకంగా వుండదు. ఉదాహరణకు ప్రాథమిక హక్కుల సబ్ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సబ్ కమిటీ, కేంద్ర రాజ్యాంగ కమిటీ సమావేశాల మినిట్స్‌లో ఎవరు ఏమన్నారు, ఏ అంశం మీదనైనా ఓటింగ్ జరిగిందా, జరిగితే ఎవరు ఏ వైపున వున్నారు వంటి కీలకమైన అంశాలున్నాయి. ముసాయిదా కమిటీ సమావేశాల మినిట్స్‌లో మాత్రం ఆ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల గురించి మాత్రమే వుంది. సభ్యుల పేర్లను సమావేశానికి

Poor Students Book - Free Cost Education

హాజరైనవారి పేర్ల జాబితా రూపంలో మాత్రమే పొందుపరిచారు. ఈ మినిట్స్‌కు జతపరిచిన అనుబంధాల్లో ఆయా అధికరణాలకు ఆమోదించబడ్డ మార్పులను పేర్కొన్నారు. వీటి ద్వారా పరిశోధకుడు ఒక నిర్దిష్ట నిబంధన ఏవిధంగా మార్పు చెందుతూ వచ్చిందో తెలుసుకోవచ్చు. అయితే ఆ ప్రత్యేకమైన మార్పు ఎందుకు వచ్చింది, ఎవరు దానికి అనుకూలురు, ఎవరు వ్యతిరేకులు అని తేల్చిచెప్పడం మాత్రం కష్టం. ప్రొవిన్షియల్ ప్రధాన మంత్రులతో ముసాయిదా కమిటీ నిర్వహించిన సమావేశాల తాలూకు ప్రొసీడింగ్స్, అదేవిధంగా వివిధ అడ్వైజరీ కమిటీ సమావేశాల ప్రొసీడింగ్స్ ఎంతో విలువైనవి. ఇవి న్యాయ మంత్రిత్వ శాఖ ఆర్కైవ్స్‌లో వున్నాయి. కమిటీ డాక్యుమెంట్ల సేకరణలు అన్నీ ఒకేచోట లభించడం అరుదు. అవి సమగ్రంగా కూడా లేవు. కేంద్ర రాజ్యాంగ కమిటీ, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలకు సంబంధించిన సేకరణలు చాలా వరకు సమగ్రంగా కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఆర్కైవ్స్‌లో, ఆ తరువాత ఐఎన్ఎలో లభిస్తున్నాయి. అయితే న్యాయ మంత్రిత్వ శాఖ వద్ద ముసాయిదా కమిటీ రికార్డులు తక్కువగా వున్నాయి. పరిశోధకుడు ప్రైవేటు పత్రాలనుంచీ, ఆర్కైవ్స్ నుంచీ చెల్లా చెదరుగా వున్న చిన్నా పెద్ద సమాచారాన్నంతా సమీకరించుకుని స్వయంగా తనకు కావలసిన కమిటీ ప్రొసీడింగ్స్‌ని రూపొందించుకోవాల్సి వుంటుంది. ఈ రచయిత అవగాహన ప్రకారం కమిటీ డాక్యుమెంట్లు అంటే స్టేట్స్ కమిటీ, ముసాయిదా కమిటీ, ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీ, కేంద్రరాజ్యాంగ కమిటీ, యూనియన్ పవర్స్ కమిటీ మరియు సారథ్య సంఘాలకు, అలాగే సలహా సంఘం, దాని సబ్ కమిటీలు, రూల్స్ కమిటీలకు సంబంధించినవి.

ఒక నిర్దిష్టమైన అభిప్రాయాన్ని సమర్థిస్తూ రాజ్యాంగ నిర్ణయ సభకు సమర్పించిన పత్రాలు అముద్రిత డాక్యుమెంట్లలో నాలుగో తరగతి కిందకు వస్తాయి. అధికారిక నోట్సు మొదలుకుని వ్యక్తిగత లేఖలు, అధికారిక లేఖలు, విజ్ఞప్తుల రూపంలో ఇవి వందల సంఖ్యలో వున్నాయి. ఇందులో బొంబాయిలోని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛేంబర్స్ ఆఫ్ కామర్స్ వంటి ప్రభావ వర్గాలతోపాటు ప్రైవేటు వ్యక్తులు, ప్రొవిన్షియల్ ప్రభుత్వాల మంత్రులు, శాసన సభ్యులు, కేంద్ర మంత్రులు, ఇతర రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు మొదలైనవారినుంచి రాజ్యాంగ నిర్ణయ సభ సచివాలయానికి, కమిటీలకు, ప్రముఖ సభ్యులకు వచ్చిన పత్రాలు కూడా వున్నాయి. వీటిని తరచుగా కమిటీ సమావేశాల ఎజెండాలకు జతపరిచి కమిటీ సభ్యులకు పంపించేవారు. రాజ్యాంగ నిర్ణయ సభ కమిటీల ఉపయోగార్థం మంత్రిత్వ శాఖలు సమాచారాన్ని క్లుప్తమైన నోట్సు రూపంలో తయారుచేసేవి. వాటిన సైతం ఎజెండాకు జతపరిచేవారు. అలాగే వివిధ కమిటీల నిర్వహణా పత్రాలు కూడా వున్నాయి. వీటన్నింటి ఆధారంగానే ఈ రచయిత రాజ్యాంగంలోని వివిధ నిబంధనలు ఏవిధంగా రూపొందించారో విశ్లేషించగలిగాడు. ఈ డాక్యుమెంట్లలో ఎక్కువ భాగం అధికారిక ఆర్కైవ్స్‌లో కంటే ప్రైవేటు సేకరణలలోనే రచయితకు లభించాయి.

ఇక ఐదవదీ, ఆఖరుదీ అయిన రాజ్యాంగ నిర్ణయ సభ అముద్రిత డాక్యుమెంట్ల తరగతి కిందకు వచ్చేవి– బి.ఎన్.రావు గానీ ఎన్.జి.అయ్యంగార్, అయ్యర్, మున్షీ, రాజేంద్రప్రసాద్ తదితరులుగానీ పాలసీమీద, కార్యక్రమం మీద రూపొందించిన ప్రధాన

Poor Students Book - Free Cost Education

నోట్సు, అలాగే ఇతరులు రూల్స్, అల్పసంఖ్యాక వర్గాల హక్కులు, సమాఖ్య విధానం రూపం, ఒక నిబంధనలోని పదజాలం యొక్క లీగల్ పరిణామాలు మొదలైన వాటిపై రూపొందించిన నోట్సు. ఇలాంటి నోట్సు డజన్ల సంఖ్యలో వున్నాయి. వాటిలో చాలాభాగం ప్రైవేటు సేకరణల్లోనే లభించే అవకాశం వుంది.

రాజ్యాంగ నిర్ణయ సభ అముద్రిత డాక్యుమెంట్ల విషయాన్ని పక్కనపెట్టి రాజ్యాంగ నిర్మాణానికి సంబంధించిన రెండో ప్రధానమైన అముద్రిత సామాగ్రివైపు దృష్టిసారిద్దాం: అవి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన అముద్రిత దస్తావేజులు. భారత రాజకీయ ప్రముఖులకు, సంస్థలకు విషయాలను అక్షరబద్ధం చేసే అలవాటు లేకపోవడం అనేది ఇక్కడ కూడా రచయితను ఇబ్బందికి గురిచేసింది. ఆ కాలానికి సంబంధించిన అముద్రిత కాంగ్రెస్ డాక్యుమెంట్లు న్యూ ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో గల కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో చూస్తే అక్కడి అధికారులెవరూ వాటిని సమకూర్చలేకపోయారు. వీటి విషయంలో కూడా రచయిత ప్రైవేటు సేకరణలపైనే ఆధారపడవలసి వచ్చింది. ఆవిధంగా సమీకరించిన వాటిలో వర్కింగ్ కమిటీ సమావేశాల ఎజెండాలు (చాలా అరుదుగా వాటి మినిట్స్), అదిష్ఠానం – ప్రొవిన్షియల్ రాజ్యాంగ కమిటీలకు రాసిన లేఖలు, కాంగ్రెస్ ప్రముఖుల మధ్య సాగిన ఉత్తర ప్రత్యుత్తరాలు (వీటిలో రాజ్యాంగ నిర్ణయ సభకు సంబంధించిన విషయాలు తరచుగా వుండేవి), పార్టీ ఆర్థిక, సామాజిక భావనలు, కార్యక్రమాలకు సంబంధించిన నేపథ్య సమాచారం వంటివి వున్నాయి. ఇలాంటి సమాచారం ఏ స్థాయిలో వుందో అంచనా వేయడం అసాధ్యం. కానీ ప్రైవేటు పత్రాలలో లభ్యమైన ఈ సమాచారం రాజ్యాంగ నిర్ణయ సభ వ్యవహారాలను, సభ పనిచేసిన నాటి వాతావరణాన్ని అర్థం చేసుకునేందుకు రచయితకు ఎంతగానో ఉపయోగపడింది.

ఇక మూడో గ్రూపు కిందకు వచ్చే మౌలిక, అముద్రిత సమాగ్రి – రాజ్యాంగ నిర్ణయ సభ, కాంగ్రెస్, ప్రభుత్వంలలోని ప్రముఖుల మధ్య జరిగిన ప్రైవేటు ఉత్తర ప్రత్యుత్తరాలు. ఇవి ప్రైవేటు పత్రాలలోనే లభిస్తున్నాయి. వీటిలో ప్రత్యేకించి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ ఉత్తర ప్రత్యుత్తరాలు ఎంతో అమూల్యమైనవి.

ఈ నోటులో ఇప్పటివరకు పేర్కొన్న ఆధారాల వివరాలు:

**భారత జాతీయ ప్రాచీనపత్ర భాండాగారం (ఇండియన్ నేషనల్ ఆర్కైవ్స్–ఐఎన్ఎ),** న్యూఢిల్లీ.

**న్యాయ మంత్రిత్వ శాఖ ఆర్కైవ్స్**, న్యూఢిల్లీ – రాజేంద్ర ప్రసాద్ పత్రాలు (దిగువ చూడండి) రాజ్యాంగ నిర్ణయ సభ డాక్యుమెంట్లతో పాటు ఈ ప్రాచీన పత్ర భాండాగారాలు నిజంగా మంచి నిధులు. ఇవి ప్రైవేటు ఉత్తర ప్రత్యుత్తరాలు కాబట్టి తక్కువ ఉపయోగపడినా అధికారిక డాక్యుమెంట్లతో సమంగా మంచి సమాచారాన్ని అందించాయి. రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, సాధారణ ప్రజలు రాజ్యాంగ నిర్ణయ సభకు రాసిన అనేక లేఖల, సమర్పించిన వివిధ విజ్ఞప్తుల అసలు ప్రతులతోపాటు ఈ ప్రైవేటు సేకరణలు విస్తృతంగా వున్నాయి. సంస్థానాల గురించిన, రాజ్యాంగ నిర్ణయ సభ గురించిన సమాచారం విశిష్టంగా వుంది. 1964 జూన్‌కు ముందు ఈ సమాచారాన్ని సరిగా నిర్వహించ కుండా నిర్లక్ష్యంగా పడేశారు.

Poor Students Book - Free Cost Education

ఆ తరువాత ఈ మంత్రిత్వ శాఖలో ఒక సమర్థుడైన కార్యదర్శి రావడం వల్ల వీటిని సక్రమమైన రీతిలో భద్రపరిచారు.

**లోకసభ సచివాలయ గ్రంథాలయం, న్యూఢిల్లీ**

**ఇండియన్ స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ స్టడీస్ లైబ్రరీ** (సప్రూ హౌస్), న్యూఢిల్లీ.

***ప్రైవేటు పత్రాల సేకరణలు:***

**రాజేంద్ర ప్రసాద్ పత్రాలు**; చాలా విలువైనవి. మొత్తం నలభై ఏడు ఫైళ్లున్నాయి. వాటిలో పది ఫైళ్లు ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలకు సంబంధించినవి. ఇవన్నీ కూడా న్యూఢిల్లీలో రాజేంద్ర ప్రసాద్ ఆధీనంలోనే వుండేవి.

**మున్షీ పత్రాలు**; ఎంతో విలువైనవి. పన్నెండు ఫైళ్లున్నాయి, అన్నీ కూడా దాదాపు రాజ్యంగ నిర్ణయ సభ వ్యవహారాలకు సంబంధించనివే. న్యూఢిల్లీలో మున్షీ ఆధీనంలోనే వుండేవి.

**సప్రూ పత్రాలు**; ఆసక్తికరమైనవే కానీ తక్కువ ఉపయుక్తమైనవి. కలకత్తాలోని నేషనల్ లైబ్రరీ వారు చక్కగా కేటలాగు తయారుచేసి భద్రపరిచారు.

**అయ్యర్ పత్రాలు**; విలువైనవే కానీ సమగ్రంగా లేవు. వీటిని ఈ రచయిత మున్షీ ఆధీనంలో వుండగా చూశాడు.

**రవిశంకర్ శుక్లా పత్రాలు**; చెదురుమదురుగా వున్నాయి. వీటి ప్రతులు ఈ రచయిత వద్ద వున్నాయి.

**అంబేడ్కర్ పత్రాలు**; ఈ రచయిత చూసినంతమేరకు చెదురుమదురుగా, అసంపూర్ణంగా వున్నాయి. బొంబాయిలోని సిద్దార్థ కళాశాల గ్రంథాలంయంలో చూడటం జరిగింది. మొత్తం అంబేడ్కర్ పత్రాలు ఎక్కడున్నాయో కచ్చితంగా తెలియదు.

**వి.టి.కృష్ణమాచారి పత్రాలు**; ఉపయుక్తమైనవే కానీ అసమగ్రంగా వున్నాయి. ఇవి న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అధీనంలో వున్నాయి.

**నెహ్రూ పత్రాలు**; ఈ రచయిత వీటిని సంపాదించే ప్రయత్నం చేయలేదు.

**ఆజాద్, పటేల్ పత్రాలు** పరిశోధకులకు ఇప్పటికీ లభించడం లేదు.

వీటితో పాటు రాజ్యాంగ నిర్ణయ సభపై ప్రధానంగా దాని నిర్మాణంపై వివిధ రిఫార్మ్స్ ఆఫీస్ పేపర్స్‌ని చూసేందుకు భారత జాతీయ ప్రాచీనపత్ర భాండాగారం (ఐఎన్ఎ)వారు ఈ రచయితకు అనుమతినిచ్చారు. అదేవిధంగా 1945–46లో ప్రొవిన్షియల్ శాసన సభలకు సెంట్రల్ కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలకు, 1937లో ప్రొవిన్షియల్ శాసన సభలకు జరిగిన ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని కూడా చూసేందుకు అనుమతించారు.

మౌలిక సమాచార సేకరణకు ఈ రచయితకు ఇంటర్వ్యూలు కూడా మరింత దోహదం చేశాయి. డజన్లకొద్దీ చేసిన ఇంటర్వ్యూలలో అతి ముఖ్యమైన వాటిని గురించే ఈ దిగువన ప్రస్తావించడం జరిగింది. ఇంటర్వ్యూ చేసిన వ్యక్తుల పేర్లకు ఎదురుగా రాజ్యాంగ నిర్ణయ సభ కాలంలో వారి స్థాయిని లేదా ఈ కార్యానికి వారి ప్రాధాన్యతను గురించి పేర్కొనడం జరిగింది.

Poor Students Book - Free Cost Education

**ఎన్. రాజగోపాల్ అయ్యంగార్** – న్యాయమూర్తి, సుప్రీంకోర్టు, 1960.
**శ్రీమతి సవిత అంబేద్కర్** – డా.బి.ఆర్ అంబేద్కర్ భార్య.
**ఠాకూర్ దాస్ భార్గవ** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు (ఎం.సి.ఎ).
**ఎన్. సి. చటర్జీ** – కలకత్తా న్యాయవాది; హిందూమహాసభలో అగ్రశ్రేణి సభ్యుడు.
**సేఠ్ గోవింద్ దాస్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**సి. డి. దేశ్‌ముఖ్** – నూతన రాజ్యాంగం కింది తొలి ఆర్థిక మంత్రి.
**దుర్గాబాయి దేశ్‌ముఖ్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యురాలు.
**దుర్గా దాస్** – జాయింట్ ఎడిటర్, ది హిందుస్థాన్ టైమ్స్.
**ఎన్. వి. గాడ్గిల్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**ఎ. సి. గుహ** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**తజముల్ హుసేన్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**పి. సి. జోషి** – అగ్రశ్రేణి కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజర్. మితవాద వర్గం.
**హెచ్. వి. కామత్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**హుమాయున్ కబీర్** – రాజ్యాంగ నిర్ణయ సభ కాంగ్రెస్ నిపుణుల కమిటీ సభ్యులు.
**ఎం. ఎన్. కౌల్** – సెక్రటరీ, కాన్‌స్టిట్యుయెంట్ అసెంబ్లీ (లెజిస్లేటివ్) మరియు లోకసభ కార్యదర్శి.
**జె. బి. కృపలాని** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**కె. ఆర్. కృపలాని** – కాంగ్రెస్ నిపుణుల కమిటీ కన్వీనర్.
**టి. టి. కృష్ణమాచారి** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**హెచ్. ఎన్. కుంజ్రు** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**సోమ్‌నాథ్ లాహిరి** – కమ్యూనిస్టు, రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**ఎ. కె. మజుందార్** – చరిత్రకారుడు.
**ఎం. ఆర్. మసాని** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**వి. కె. కృష్ణమేనన్** – కాంగ్రెస్ నిపుణుల కమిటీ సమావేశాలకు హాజరయ్యారు; కామన్‌వెల్త్ సంప్రదింపుల సమయంలో లండన్‌లో భారత హైకమిషనర్‌గా వున్నారు.
**ఎస్. ఎన్. ముఖర్జీ** – రాజ్యాంగ నిర్ణయ సభ డ్రాఫ్టింగ్ ఆఫీసర్.
**కె. ఎం. మున్షీ** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**కె. సి. నియోగి** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, ప్రణాళికపై తొలి కమిటీలకు పనిచేశారు.
**శ్రీప్రకాశ** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు.
**రాజేంద్ర ప్రసాద్** – రాజ్యాంగ నిర్ణయ సభ అధ్యక్షులు.
**ఎస్. రాధాకృష్ణన్** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు (ఆ తరువాత రాష్ట్రపతి అయ్యారు).
**బి. శివరావు** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, బి.ఎన్.రావు సోదరుడు.
**కె. సంతానం** – రాజ్యాంగ నిర్ణయ సభ సభ్యులు, ది హిందుస్థాన్ టైమ్స్ సంపాదకులు.

Poor Students Book - Free Cost Education

**విశ్వనాథ్ వర్మ** – 1957–62 మధ్య రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌కు కార్యదర్శిగా వున్నారు.

**బి) సహాయక ఆధారాలు:**

రాజ్యాంగంపై అనేక పుస్తకాలు వచ్చాయి. అయితే ఒకటి రెండు తప్ప అవన్నీ రాజ్యాంగ రచనా కాలాన్ని గానీ, ఆనాటి మౌలిక డాక్యుమెంట్లని గానీ పరిగణనలోకి తీసుకున్నవి కావు. చాలా పుస్తకాలు భారతదేశాన్ని రాజ్యాంగ నిర్ణయ సభ కాలానికి నడిపించిన రాజకీయ లేదా మేధోపరమైన చరిత్రను ఎక్కువగా విశ్లేషించాయి. ప్రజల అనుభవం, గతం పట్లా భవిష్యత్తు పట్లా వారి దృక్పథం రాజ్యాంగంలో వ్యక్తీకరించబడుతుంది, వారి చరిత్రకు అందులో పెద్దగా చోటు వుండదు. భారత రాజ్యాంగ నిర్ణయ సభ చేసిన కృషితో ఎంతో కొంత సంబంధం వున్న పుస్తకాల జాబితా సుదీర్ఘమైనదే. కానీ, భారత రాజ్యాంగ నిర్మాణ అంశంతో ప్రత్యక్ష సంబంధం వున్న పుస్తకాల జాబితా మాత్రం చిన్నది. అలాంటి రచనల (చాలావరకు సహాయకరమైన) ఆధారాలను దిగువ పొందుపరచడం జరిగింది. ముఖ్యంగా ఈ పుస్తకంలో ప్రస్తావించిన వాటినే ఇక్కడ పేర్కొనడం జరిగింది.

Adarkar, B. P. *Principles and Problems of Federal Finance,* P. S. King and Son Ltd., London, 1933.

Agarwal, Shriman Narayan. *Gandhian Constitution for Free India,* Kitabistan, Allahabad, 1946.

*The Gandhian Plan of Economic Development for India,* Padma Publications Ltd., Bombay, 1944.

Ahmad, Z. A. *National Language for India,* A *Symposium,* Kitabistan, Allaha-bad, 1941.

*The Indian Federation* - Congress Economic and Political Studies pamphlets No. 10, Indian National Congress, Allahabad, 1938.

Aiyangar, N. Rajgopala. *The Government of India Act of 1935, with a commentary critical and exploratory,* Madras Law Journal Office, Madras, 1937.

Aiyar, Alladi Krishnaswami. *The Constitution and Fundamental Rights,* The Srinivasa Sastri Institute of Politics, Madras, 1955.

Alexandrowicz, Charles H. *Constitutional Developments in India,* Oxford University Press, Bombay, 1957.

All Parties Conference. *Report of the Committee appointed by the Conference to determine the principles of the Constitution for India (The Nehru Report),* Indian National Congress, Allahabad, 1928.

Altekar, A. S, *State and Government in Ancient India,* Motilal Banarsidass, Publisher, Delhi, 1958. Third Edition.

Ambedkar, B. R. *States and Minorities - What are their rights and how to secure them in the Constitution of Free India,* Thacker and Co., Bombay, 1947.

*Thoughts on Linguistic States,* Published by Ambedkar, Delhi, 1955.

Appleby, Paul. *Public Administration in India, Report of a Survey,* Government of India (Cabinet Secretariat), New Delhi,. 1953.

Aundh, Government Press of. *Aundh State Constitution Act No. 1 of* 1939.

Azad, Maulana Abul Kalam. *India Wins Freedom,* Orient Longmans Co., Calcutta, 1959.

*Azad's Speeches,* 1947-1955, Government of India, Delhi, 1957.

Banerjee, A. C. *The Constituent Assembly of India.* A. Mukherjee and Co., Calcutta, 1947.

*Indian Constitutional Documents,* Three Volumes, A. Mukherjee and Co., Calcutta, Second Edition, 1948.

Poor Students Book - Free Cost Education

Banerjee, D. N. *Our Fundamental Rights, Their Nature and Extent,* World Press Private Ltd., Calcutta, 1960.
Basu, Durga Das. *Commentary on the Constitution of India,* Third Edition, Two Volumes, S. C. Sarkar and Sons, Calcutta, 1955.
Bayley, David H. *Preventive Detention in India,* Firma K. L. Mukhopadhyay, Calcutta, 1962.
Beard, Charles. An *Economic Interpretation of the American Constitution,* Macmillan Co., New York, Sixteenth Printing, 1959,
Beer, Max. A *History of British Socialism,* George Allen and Unwin, London, Reprinting of 1948.
Beloff, Max (Ed.). *The Federalist,* Basil Blackwell, Oxford, 1948.
*The American Federal Government,* Oxford University Press, London, 1959.
Berlin, Isaiah. *Two Concepts of Liberty,* Clarendon Press, Oxford, *1961.*
Bhargava, R. R *The Theory and Working of Union Finance in India,* George Allen and Unwin, London, 1956.
Birch, A. H. *Federalism, Finance, and Social Legislation in Canada, Australia, and the United States,* Oxford University Press, London, 1955.
Brecher, Michael. *Nehru - A Political Biography,* Oxford University Press, London, 1959.
Callard, Keith. *Pakistan,* A *Political Study,* George Allen and Unwin, London, 1957.
Chakrabarty, D. and Bhattacharya, C. *Congress in Evolutinn,* The Book Co. Ltd., Calcutta, 1940.
Chanakya - See Panikkar, K. M., for *Indian Revolution.*
Chanakya (pseudonym for Raghavan). *Indian Constituent Assembly,* Bombay Book Depot, Bombay, 1947.
Chanda, Ashoke. *Indian Administration,* George Allen and Unwin, London, 1958.
Chatterji, S. K. *Languages and the Linguistic Problem* (Oxford pamphlets on Indian Affairs, No. 11), Oxford University Press, Bombay, 1943.
Clark, Jane. *The Rise of a New Federalism,* Columbia University Press, New York, 1938.
Constitutions - The texts of the following Constitutions have been used: *United States; USSR,* 1936; *Eire,* 1922 and 1937; *Weimar Germany; Canada; Japan,* 1946; *Australia; South Africa; Switzerland; Pakistan,* 1956 and 1962; *Burma,* 1947; *Nigeria,* 1954; and 1961; *Ghana,* 1960.
Coupland, Reginald. *The Indian Problem,* Three Volumes, Oxford University Press, London, 1944.
*India:* A *Re-Statement,* Oxford University Press, London, 1945.
Dawson, R. M. *The Government of Canada,* University of Toronto Press, Toronto, 1958.
Dean, Vera M. *New Patterns of Democracy in India,* Harvard University Press, Cambridge, Mass., 1959.
Desai, A. R. *Social Background of Indian Nationalism,* Oxford University Press, Bombay, 1948.
Deshmukh, C. D. *Economic Developments in India,* 1946-1956, Asia Publishing House, Bombay, 1958.
Dev, Acharya Narenda. *Socialism and the National Revolution,* Padma Publications, Bombay, 1946.
Dey, S. K. *Panchayat-i-Raj,.* Asia Publishing House, London, 1961.
Dicey, A. V. *Law of the Constitution,* Edited by E.C. S. Wade, Macmillan and Co., London ('Papermac' Edition), 1961.
Douglas, William O. *From Marshall to Mukherjea, Studies in American and Indian Constitutional Law,* Eastern Law House Private Ltd., Calcutta, 1956.
Farrand, Max. *The Framing of the Constitution of the United States,* Yale University Press, New Haven, 16th Printing, 1958.

**Poor Students Book - Free Cost Education**

Fite, E. D. *Government by Co-operation,* The Macmillan Co., New York, *1932.*
Frankfurter, Felix. *Felix Frankfurter Reminisces* (Edited by H. B. Philips), Seeker and Warburg, London, 1960.
Gadgil, D. R. *Some Observations on the Draft Constitution,* Gokhale Institute, Poona, *1948.*
*The Federal Problem in India,* Gokhale Institute, Poona, 1947.
Gandhi, M. K. *Hind Swaraj,* Navajivan Press, Ahmedabad, Reprinting of *1958.*
*Thoughts on National Language,* Navajivan Press, Ahmedabad, 1956.
*Delhi Diary*, Navajivan Press, Ahmedabad, 1948.
Ghosha1, U. N. A *History of Indian Political Ideas,* Oxford University Press, Bombay, 1959.
Gledhill, Alan. *Fundamental Rights in India,* Stevens and Sons, London, 1955. *India* (British Commonwealth Series), Stevens and Sons, London, 1951.
Green, T. H. *Liberal Legislation and Freedom of Contract* (Edited by R. L Nettleship, in *T. H. Green,* Three Volumes), Longmans, Green and Co., London, 1885.
Government of Great Britain publications:
1918. *Report on Indian Constitutional Reforms* (Montague-Chelmsford Reforms), Cmd. 9109.
1919. *Government of India Act,* 1919,9 and 10 Geo. 5 Ch. 101.
1915. A *Bill to Constitute within the British Empire a Commonwealth of India* (Annie Besant Bill), 16 Geo. 5.
1919. *Indian States Committee Report* (Butler Committee), Cmd. 3302.
1930. *Report of the Indian Statutory Commission* (Simon Commission), Cmd. *3568-9.*
*Report of the Federal Structure Sub-Committee,* Cmd. 3778. (To the First Round Table Conference.)
1931. *White Paper on Indian Constitutional Reform,* Cmd. 3972.
*Indian Round Table Conference* (Second Session), Cmd. 3997.
1932. *Report of the Federal Finance Committee* (Percy Committee); Cmd. 4069.
*Indian Round Table Conference* (Third Session), Cmd. 4238.
1933. *Proposals for Indian Constitutional Reform* (White paper), Cmd. *4268.*
1934. *Report of the Joint Committee on Indian Constitutional Reform,* H.C. 5.
1935. *Government of India Act,* 1935, 25 and 26 Geo. 5 Ch.42.
*Instrument of Instructions to the Governor-General and Governors* (Under the 1935 Act), Cmd. 4805.
1936. *Indian Financial Enquiry Report* (Niemeyer Report), Cmd. 5163.
1942. *Lord Privy Seal's Mission, Statement and Draft Declaration* (Cripps Mission), Cmd. 6350.
1945. *Statement of the Policy of His Majesty's Government,* Cmd. 6652-
1946. *Statement by the Cabinet Mission and His Excellency, the Viceroy* (May 16 Statement or Cabinet Mission Plan), Cmd. 6821.
*Correspondence and Documents connected with the Conference between the Cabinet Mission and His Excellency the Viceroy and Representatives of the Congress and the Muslim League,* May 1946, Cmd. 6821. *Statement by the Mission dated 25 May,* Cmd. 6835.
1947. *Indian Independence Act,* 10 and 11 *Geo.6.*

Government of India publications:
*Proceedings of the Central Advisory Board of Education,* 1938-49, Delhi.
*Federal Court Reports,* Vols. I-X, Delhi, 1937-48.

**Poor Students Book - Free Cost Education**

*Census of India,* 1931 and 1951, Delhi.
*Report of the Fiscal Commission,* 1949-50, Delhi, *1950.*
*Return Showing the Results of Elections to the Central Legislative Assembly and the Provincial Legislatures in* 1945-46, Delhi, 1948.
*Report on the Medium of Instruction* at *the University Stage,* Delhi, 1948.
*Verbatim Record of the Education Conference,* Delhi, 1948.
*Resolution on Educational Policy,* No. D.3791/48 D.L, Delhi, 1948.
*Resolution on Industrial Policy,* No. 1(3)-44(13)/48, Delhi, 1948.
*Report of the Indian States Finances Enquiry Committee,* Delhi, 1949.
*White Paper on the Indian States,* Delhi, 1950.
*Report of the Universities Education Commission,* Delhi, 1950.
*Supreme Court Reports,* Delhi, 1950 to the present.
*Parliamentary Debates,* Delhi, 1950 to the present.
*The Constitution (Amendment) Acts,* I-VD, Delhi, 1951-56.
*First Five Year Plan - A Draft Outline,* Delhi, 1951.
*First Five Year Plan,* Delhi, 1953.
*Second Five Year Plan,* Delhi, 1956.
*Third Five Year Plan,* Delhi, 1961.
*Report of the Finance Commission,* Delhi, 1952 and 1957, First and Second Commissions.
*Report of the States Reorganisation Commission,* Delhi, 1955.
*Report of the Official Language Commission,* Delhi, 1956.
*Report of the Committee of Parliament on Official Language,* Delhi, 1958. *Report of the First General Elections,* 1951-52, Delhi, 1955.
*The Constitution of India,* editions of 1950, 1958, and 1963.
*Law Commission of India, Fourteenth Report,* Delhi, 1958.
*The Official Language Act,* 1963, No. 19 of 1963, Delhi.
Government of Bombay Province. Bombay Act No. XXII of 1938, *Bombay Code* Vol II, 1921-1949.
Government of Uttar Pradesh. U.P. Zamindari Abolition and Land Reforms Act, 1950 (U.P. Act No.1 of 1951). *U.P. Code,* Seventh Edition, Vol IV of 1955.
Govind Das, Seth, *Self Examination* (An Autobiography), in Hindi, Three Volumes, Bharatiya Vishva Prakashan, Delhi, 1958.
Gwyer, Maurice and Appadorai, A. *Speeches and Documents on the Indian Constitution,* Oxford University Press, London, 1957.
Hand, Learned. *The Spirit of Liberty* (Edited by Irving Dillard), Alfred A. Knopf, New York, 1954.
Harrison, Selig. *India – The Most Dangerous Decades,* Princeton University Press, Princeton, 1960.
Headlam-Morley, Agnes. *The New Democratic Constitutions of Europe,* Oxford University Press, London, 1928.
Hicks, U. K., Carnell, F., and others. *Federalism and Economic Growth in Underdeveloped Countries,* George Allen and Unwin, London, 1961.
Hindu Mahasabha. *Constitution of Hindusthan Free State,* Poona, 1944.
Hughes, C. *The Federal Constitution of Switzerland,* Clarendon Press, Oxford, 1954.
Ilbert, C. P. *Government of India,* Oxford University Press, London, Third Edition, 1915.
Indian National Congress:
*Bulletins,* published in Allahabad and New Delhi, 1946-1950.
*Report of the General Secretaries,* 1940-1950, three volumes, Allahabad and New Delhi.

**Poor Students Book - Free Cost Education**

*Election Manifesto,* 1945.
*Constitution of the Indian National Congress,* New Delhi, 1948.
*Our Immediate Programme,* New Delhi, 1950.
*Report of the 45th Indian National Congress,* Allahabad, 1931.
*Congress and the Problem of Minorities, Resolutions since* 1885, New Delhi, 1947.
*Resolutions* on *States Reorganization,* 1920-1956, New Delhi, 1957.
*Resolutions on Economic Policy and Programme,* 192.4-1954, New Delhi, 1954.
*Resolutions on Language Policy,* 1949-1957, New Delhi, 1958.
*Report of the Linguistic Provinces Committee* (the 'JV.P Report'), New Delhi, 1949.
*The First Year of Freedom, The Second Year,* etc., New Delhi, 1948 to the present.
*Constituent Assembly and its Work,* by K. P. Mallikerjunudu, Congres Publication Board, Bombay, 1946.
Various other publications -
International Commission of Jurists. *Rule of Law in a Free Society,* A Report from a Congress in New Delhi, Geneva, 1959.
Iqbal, Mohammed. *The Law of Preventive Detention in England, India, and Pakistan,* Punjab Religious Book Society, Lahore, 1955.
Jayaswal, K. P. *Hindu Polity,* Bangalore Printing and Publishing Co., Bangalore, 1955.
Jennings, Ivor. *Cabinet Government,* Cambridge University Press, Cambridge, Reprinting of 1947.
*Some Characteristics of the Indian Constitution,* Oxford University Press, Madras, 1953.
Karunakaran, K. P. *Modern Indian Political Tradition,* Allied Publishers, New Delhi, 1962.
Kogekar, S. V. and Park, Richard. *Reports on the Indian General Election,* 1951–52, Popular Book Depot, Bombay, 1956.
Laski, Harold. *A Grammar of Politics,* George Allen and Unwin, London,1960.
Majumdar, Biman Bihari (Ed.). *Gandhian Concept of State,* Bihar University by M. C. Sarkar, Calcutta, 1957.
Majumdar, R. C. and others. *An Advanced History of India,* Macmillan and Co., London, Second Edition, 1960.
Malaviya, H. D. *Land Reforms in India,* Indian National Congress, New Delhi, Second Edition, 1955.
Masani, R. P. *Dadabhai Naoroji: The Grand Old Man of India,* George Allen and Unwin, London, 1939.
Mashruwala, K. G: *Some Particular Suggestions for the Constitution of Free India,* Hamara Hindustan Publications, Bombay, 1946.
Maung, Maung. *Burma's Constitution,* Martinus Nijhoff, The Hague, 1959.
McWhinney, Edward. *Judicial Review in the English-Speaking World,* University of Toronto Press, Toronto, 1956.
Mehta, Ashoke. *The Opposition in New States,* Paper read to a Seminar held under the auspices of the Congress for Cultural Freedom at Rhodes, Greece, 1958.
*The Political Mind of India,* Socialist Party, Bombay, 1952.
Mitra, N. N. (Ed.). *Indian Annual Register,* Annual Register Office, Calcutta, 1919-47.
Menon, V. P. *The Transfer of Power in India,* Orient Longmans, Calcutta, 1957.
*The Story of the Integration of the Indian States,* Orient Longmans, Calcutta, 1956.
Moon, Penderel. Divide *and Quit,* Chatto and Windus, London, 1961.
Morris-Jones, W. H. *Parliament in India,* Longmans Green, London, 1957.
Narayan, Jayaprakash. *A Plea for the Reconstruction of Indian Polity,* A. B. Sarva Seva Sangh Prakashan, Wardha, 1959 (For Private Circulation).
Nehru, B. K. and Adarkar, B. P. *Report on the Australian System of Federal Finance and its Applicability to Indian Conditions,* Delhi, 1947.

**Poor Students Book - Free Cost Education**

Nehru, Jawaharlal. *The Unity of India,* Lindsay Drummond, London, Third Impression, 1948.
*A Bunch of Old Letters,* Asia Publishing House, London, 1960.
*An Autobiography,* Bodley Head, London, Reprinting of 1958.
*Discovery of India,* Meridian Books Ltd., London, 1956.
*Independence and After* (Speeches 1946-1949), Government of India, Delhi, 1949.
*Speeches* 1949-53, Government of India, Delhi, Second Edition, 1957.
Palmer, Norman D. The Indian Political System, George Allen and Unwin, London, 1961.
Panikkar, K. M. *Hindu Society at the Crossroads,* Asia Publishing House, Bombay, 1955.
*The Foundations of New India,* George Allen and Unwin, London, 1963.
*Geographical Factors in Indian History,* Bharatiya Vidya Bhavan, Bombay, 1959.
*Indian Revolution* (Written under pseudonym of 'Chanakya'), National Information and Publications Ltd., Bombay, 1951.
Panjabi K. L. *The Indomitable Sardar,* Bharatiya Vidya Bhavan, Bombay, 1962.
Parikh, N. D. *Sardar Vallabhbhai Patel,* Two Volumes, Navajivan Press, Ahmedabad, 1953-56.
Patel, G. D. *The Indian Land Problem and Legislation,* N. M. Tripathi Ltd., Bombay, 1954.
Patel, Vallabhbhai, *Speeches on Indian Problems* 1947-48, Government of India, Delhi, 1949.
Phillipson, S. and Hicks, J. R. *Report of the Commission on Revenue Allocation,* Government of Nigeria Press, Lagos, 1951.
Prakash, Indra. *A Review of the History and Work of the Hindu Mahasabha and the Hindu Sanghatan Movement,* AkhiI Bharatiya Hindu Mahasabha, New Delhi, 1938.
Prasad, Rajendra. *An Autobiography,* Asia Publishing House, Bombay, 1947.
*Speech at Cornerstone Laying Indian Law Institute,* issued by Public Relations Officer Rashtrapati Bhavan, New Delhi, 1960.
Pyarelal, U. N. *Mahatma Gandhi, The Last Phase,* Two Volumes, Navajivan Press, Ahmedabad, 1956.
Radhakrishnan, *S. 1ndian Philosophy,* Two Volumes, George AlIen and Unwin Ltd., London, 1929, Revised Edition.
*The Hindu View of Life,* Unwin Books (First paperback edition), London, 1960.
Rajgopalachari, C. *Rajaji's Speeches,* Government of India, Delhi, 1948.
Rajkumar, N. V. *Development of the Congress Constitution,* Indian National Congress, New Delhi, 1948.
Ramaswamy, M. *The Law of the Indian Constitution,* Longmans Green, London, 1938.
Rao, B. Shiva. *The Framing of India's Constitution: Select Documents,* Volumes I-III of a five-volume series, Indian Institute of Public Administration, Delhi, 1965-66.
*Select Constitutions of the World,* Madras, 1934.
Rao, K. V. *Parliamentary Democracy in India, A Critical Commentary,* World Press Private Ltd., Calcutta, 1961.
Rau, Benegal Narsing. *India's Constitution in the Making* (Edited by B. Shiva Rao), Orient Longmans, Calcutta, 1960.
Retzlaff, Ralph. *The Indian Constituent Assembly and the Problem of Indian Unity,* unpublished Ph.D. thesis, CornelI University, 1959.
Rose, Saul. *Socialism in Southern Asia,* Royal Institute of International Affairs at the Oxford University Press, London, 1959.
(Ed.) *Politics in Southern Asia,* Macmillan Co., London, 1963.

**Poor Students Book - Free Cost Education**

Roy, M. N. *Draft Constitution for Free India,* Radical Democratic Party, Delhi, Second Impression, 1945.
Sampurnanand. *Indian Socialism,* Asia Publishing House, London, 1961.
Santhanam, K.. *Union - State Relations in India,* Asia Publishing House, London, 1960.
*The Constitution of India,* Hindustan Times Press, New Delhi, 1951.
Sapru, P. N. *The Relation of the Individual to the State under the Indian Constitution,* University of Calcutta, Calcutta, 1959.
Sapro, Tej Bahadur and others. *Constitutional Proposals of the Sapru Committee,* Padma Publications Ltd., Second Edition, 1946.
Shah, K. T. *National Planning, Principles and Administration,* Vora and Co. Publishers, Bombay, 1948.
Sharma, Ram. *The Supreme Court in the Indian Constitution,* Rajpal and Sons, Delhi, 1959.
Sitaramayya, Pattabhi. *History of the Indian National Congress,* Two Volumes, Padma Publications, Bombay, Reprinting of 1946.
*Current History in Questions and Answers,* Automatic Publishers Ltd., Calcutta, 1948.

Socialist Party:
*Programme, Socialist Party,* Bombay, 1947.
*Draft Constitution of the Indian Republic,* Bombay, 1948.
*Resolutions of the Seventh Annual Socialist Party Conference,* at Patna, 1949, Bombay, 1949.
*Seventh Annual Socialist Party Conference - Presidential Address of Acharya Narenda Dev,* Bombay, 1949.
*Resolutions of the National Executive at Belgaum,* 1948, Bombay, 1948. *Report of the Sixth Annual Conference* at Nasik, 1948, Bombay, 1948. *Resolutions of the Fifth Annual Party Conference at Kanpur, March* 1947 *and General Council Meeting at Nagpur, August* 1947 *and National Executive Meetings of* 1947*,* Bombay, 1947.
Spear, Percival. *India,* University of Michigan Press, Ann Arbor, 1961.
Tendulkar, D. G. *Mahatma, Life of Mohandas Karamchand Gandhi,* Volume VII, Jhaveri and Tendulkar) Bombay, 1953.
Thakurdas, P. and others. *A Plan of Economic Development for India* (The Bombay Plan), Penguin Books, 1945.
Thompson, E. J. and Garratt,. G. T. *Rise and Fulfilment of British Rule in India,* Central Book Depot, Allahabad, 1958.
Varadachariar, N. D. *Indian States in the Federation,* Oxford University Press, London, 1936.
Visvesvaraya, M. *Reconstructing India,* London, 1920.
*Planned Economy for India;* Bangalore Press, Bangalore, 1936, Second Edition.
Van Doren, Carl. *The Great Rehearsal,* Viking Press, New York, 1948.
Walton, E. H. *The Inner History of the National Convention of South Africa,* Longmans and Green (T. M. Miller, Capetown), London, 1912.
Watson, V. C. *The Indian Constitution and the Hindu Tradition: The Conflict of Basic Political Values,* unpublished PhD. thesis, North-Western University, Chicago, 1957.
Weiner, Myron. *Party Politics in lndia,* Princeton University Press, Princeton, 1957.
Wheare, K. C. *Modern Constitutions,* Oxford University Press, London, Reprinting of 1958.
*Federal Government,* Oxford University Press, London, Third Edition,1956.
*The Constitutional Structure of the Commonwealth,* Clarendon Press, Oxford, 1900.

**Poor Students Book - Free Cost Education**

Who's Who:

*The India and Pakistan Yearbook and Who's Who,* Times of India, Bombay, 1945-53.

*The Times of India Directory and Yearbook,* Times of India, Bombay, 1951 and after.

*Parliament of lndia Who's Who,* Government of India, New Delhi, 1950 and after.

*Parliament of India - Rajya Sabha - Who's Who,* Government of India, New Delhi, 1957 and after.

*The lndian Who's Who,* by W. P. Kabadi, published by Kabadi, Bombay,1935.

*Who's Who in India,* by T. Peters, Modern Press and Publicity, Bombay, 1954.

*Indian Elections and Legislators,* by S. P. Singh Sud, All-India Publications, Ludhiana, 1953.

*Eminent Indians,* by D. B. Dhananpala, Nalanda Publications Co., Bombay, 1947.

*Great Men of India,* by L. F. Rushbrook Williams, Home Library Club, Times of India and Statesman, 1939.

*The Muslim Year Book of India and Who's Who,* by S. M. Jamil, Bombay Newspaper Co. Ltd., Bombay, 1948-49.

*Articles:*

Aiyer, S. P. 'India's Emerging Co-operative Federalism', *Indian Journal of Political Science,* October - December 1960.

Banerjee, D. N. 'The Position of the President in India', *Modern Review,* June and December 1950 and June 1951.

Mackintosh, John P. 'Federalism in Nigeria', *Political Studies,* October 1962.

Maddick, Henry, 'Panchayat-i-Raj', *Journal of Local Administration Overseas,* October 1962.

Morris-Jones, W. H. 'The Exploration of Indian Political Life', *Pacific Affairs,* December 1959.

'Mahatma Gandhi - Political Philosopher', *Political Affairs,* February 1960.

Tinker, Hugh. 'Authority and Community in Village India', *Pacific Affairs,* December 1959.

'A Symposium on Co-operative Federalism', *Iowa Law Review,* Volume 23, 1938.

Poor Students Book - Free Cost Education

## ఆంగ్ల పదాలు - తెలుగు సమానార్థకాలు

| | |
|---|---|
| Accommodation | సర్దుబాటు |
| Ad hoc committee | తాత్కాలిక కమిటీ |
| Advisory Committee | సలహా సంఘం |
| Article | అధికరణం |
| Assembly Party | శాసనసభా పక్షం |
| Case law | కోర్టు తీర్పు |
| Centralizers | కేంద్రీకరణవాదులు |
| Common tongue | ఉమ్మడి భాష |
| Common law | సాధారణ న్యాయ సూత్రం |
| Concurrent Legislative List | ఉభయ శాసనాధికార పట్టిక |
| Concurrent List | ఉమ్మడి జాబితా |
| Confederation | సమ్మేళన రాజ్యం |
| Consensus | ఏకాభిప్రాయం |
| Constituent Assembly | రాజ్యాంగ నిర్మాణ సభ |
| Constituent Assembly (Legislative) | రాజ్యాంగ నిర్మాణ సభ (శాసన సభ)/పార్లమెంటు |
| Council of State | రాజ్యసభ |
| Devolution rules | సంక్రమింపు నియమాలు |
| Direct action day | ప్రత్యక్ష కార్యాచరణ దినం |
| Due process | తగిన చట్ట ప్రక్రియ |
| Electoral Colleges | నియోజక గణాలు |
| Electorates | నియోజకవర్గాలు/ఓటర్ల సముదాయాలు |
| Equity | సమధర్మం |
| Executive authority | కార్యనిర్వహణాధికార వర్గం |
| Expert Committee | నిపుణుల కమిటీ |
| Federation | సమాఖ్య |
| Functional Representation | నిర్వాహక ప్రాతినిధ్యం |
| Fundamental rights | ప్రాథమిక హక్కులు |
| Grants in aid | ఆర్థిక సహాయం |
| Hierarchy | అధిక్రమం |
| Inner Circle | అంతర్గత బృందం |
| Instrument of instruction | ఆదేశ పత్రం |
| Interpretation | అర్థవివరణ |
| Judicature act | న్యాయపరిపాలనా చట్టం |

Poor Students Book - Free Cost Education

| | |
|---|---|
| Language Commission | భాషా సంఘం |
| Legalism | న్యాయశాస్త్ర ఆధిక్యం |
| Legislative list | శాసనాధికార జాబితా |
| Loose Federal System | సరళ/ఒదులైన సమాఖ్య వ్యవస్థ |
| Money Bill | ద్రవ్య బిల్లు |
| Negative Obligations | ప్రతికూల బాధ్యతలు |
| Negative rights | ప్రతికూల హక్కులు |
| Negotiating Committee | సంప్రదింపుల కమిటీ |
| Objective resolution | లక్ష్యాల తీర్మానం |
| Oligarchy | ప్రత్యేక పాలక వర్గం ( నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్, వల్లభ్‌భాయ్‌పటేల్, మౌలానా ఆజాద్) |
| Order Paper | ఆజ్ఞా పత్రం |
| Panel system | జాబితా పద్ధతి |
| Positive Obligations | సానుకూల బాధ్యతలు |
| Positive rights | సానుకూల హక్కులు‘ |
| Preamble | పీఠిక |
| Prerogative Writs | విశేషాధికార రిట్‌లు |
| Preventive detention | ప్రివెంటివ్ డిటెన్షన్ / ముందుజాగ్రత్తగా నిర్బంధించడం |
| Princely States | సంస్థానాలు |
| Privy council | ఆంతరంగిక మండలి |
| Provinces | ప్రావిన్సులు/ రాష్ట్రాలు |
| Provincial Constitutional Committee (PCC) | ప్రావిన్షియల్/ప్రాదేశిక రాజ్యాంగ కమిటీ (పిసిసి) |
| Ratification | అనుమోదం |
| Residuary powers | మిగులు అధికారాలు |
| Revivalist | పునరుద్ధరణవాది |
| Rules committee | నియమావళి కమిటి |
| Steering Committee | సారథ్య సంఘం |
| Temporary Transitional Provisions | తాత్కాలిక సంధికాలిక నిబంధనలు |
| Tight Federation | కఠిన సమాఖ్య |
| Union Constitutional Committee (UCC) | కేంద్ర రాజ్యాంగ కమిటీ (యుసిసి) |
| Union list | కేంద్ర జాబితా |
| Unitary State | ఏకకేంద్రిక రాజ్యం |

Poor Students Book - Free Cost Education